Barcode - 2020010002247
Title - Sri_Tirupathi_Venkateshwara_Kruthulu_Samputam_5
Subject - literature
Author - -
Language - TELUGU
Pages - 675
Publication Year - 1935
Creator - Fast DLI Downloader Tool
http://www.shunyafoundation.com
Barcode EAN.UCC-13

శ్రీ తిరుపతి వేంకటేశ్వర కృతులు

(షష్టిపూర్తి మహోత్సవ ముద్రణము.)

సంపుటము. 5

షష్టిపూర్తి మహోత్సవసంఘము, బందరు.

1934.

ప్రబంధములు.

1. ప్రబంధము
2. ప్రకరణము
3. (భా)షానాటక ప్రహసనము
4. మిశ్రము
5. వీథ్యంకహల్లకము
6. పాఠ్యగద్యపద్యము
7. బొబ్బిలిపట్టాభిషేకము

శ్రవణానందము.

(Scholar's edition)

పీఠిక

నేటి కాలపు రసజ్ఞుల యభిరుచుల కనుగుణముగా నీకూర్పు లోను కొన్ని మార్పు లచటనచట సలుపబడినవి. అంతియేకాక ఒక సీసపద్యముగూడ వదలబడినది. పద్యము వదలిన చోటును, మార్పులొనర్చిన చోటును చుక్కలుగుర్తులుంచితిమి.

ఈ కొలది మార్పులచే గ్రంథస్వరూపము చెడలేదనియే తలంచెదము.

ముఖ్యమైన అచ్చుతప్పులు శుద్ధపత్రికలో జేర్చితిమి. ఇంకను మిగిలిపోయినవానిని యనోచితముగా సవరించుకొందురు గాతమని సహృదయులకు వేడుచున్నాను.

ఆంధ్రవిజ్ఞానసమితి కళాశాల, } కోటూరి వేంకటేశ్వరరావు,
బందరు. 10—4—35 } పరిచరణ కార్యదర్శి.

శ్రీపతిస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రవణానందము

ప్రథమాశ్వాసము

ఉ. శ్రీమణి మంత్రియున్ సులయమీనని జాసురమూర్తి గన్నిచా ల్
మేటి మనుస్మృతిప్రవిమలీకృతమాతృకమాతృపాలనా
ధ్యేయయశోవిశేషమున నింగనమూర్తి త్రిపీఠమూర్తి నొ
ప్పారగ నుండెమూర్తి శ్రీవేంకటరత్నమనాత్మజుండిలన్. 1

ఉ. పంకజకింజల్కభరమును మించినభాసురశీలాధిరాట్టనా
పంకము విస్తుమానసపటంక మనంతపయఃపయోధిరా
పంకజమిత్రతోద్భవలతాప్రకృతి మ్రొత్తగ నా పిరి వాడు సేసు మా
వేంకటరత్న మంత్రికి నవీష్టసుపుత్రుడు లోసంగుచానగా. 2

సీ. ఏనాటి లోకకుబ్జ నానతా స్థిరంబు దండపగుబ్జ సాపితీడుంబరంబు
ఏనాటిపూలు సత్కవిపితానవనంబు దండపయిలు చూపుచాన నానవనుబు
ఏనాటిప్రియవాక్యమొప్పార డానాపనసంబునం డోలుమిరాడు తినువార్తలేక నాక్షసుబాని
ఏనాటిపుత్రులు బాల్యకౌమారయవనులుల దీనమానసుబ్ధ లబ్బుడ చూచ్చిశాతు

తే.గీ. లట్టిచాన సాకి సాత్మజ్ఞ మధ్యగమంది
పిట్ట చేబుని పాటగావించి మగని
గరిగర జోసుడి యవ్వాణి సరము లోసగు
రాజసిలోపుండగు వేంకటరత్న మణిని.

తే.గీ. మొదటి మన్మథు నడుగించబూని పెదివ
గట్టి చెడి మన్మథునకోడి కాంత కర్ధ
దేహం మొసగి సగా రదధీనమ్మతి
నెసగు సాంబుండు గృతిపతి కవ్వ శుద్ధమ్ము.

క. సీలాదమణీమణీయు మ
హాలక్ష్మీయు భువియుఁ దనకు సర్వాంగులుగాఁ
శ్రీకర దేవాడి వేంకట
శైలేశుఁడు సంపదల నొసఁగుఁ గృతిపతికిఁ.

తే.గీ. కలుములకైలంది గాకాపుఁ గడుపుపసంట
నడుగులకైలంది శోఁచిన నోముపంట
జగము లన్నియుఁ గలిగింపఁజాలు దంట
బ్రహ్మ దీర్ఘాయుష్మను గృతిపతి కొసంగు.

సీ. అతిపుట్ మొదలుగాఁగ నాభాష్యపర్యంత మే మహామహుఁడు మా కిచ్చె విద్య
కన్నసంతానంబుకన్న నెక్కుడు గాఁగ నేదయాళుండు మమ్మాదరించెఁ
బెండ్లి నేరంటములఁ బ్రియ మెలర్పఁగఁ జేసి యేగుణనిధి మమ్మ బాగుఁ జేసెఁ
బిండిక్రి యిల్లిల్లు తిరుగనీయక యన్న మేయన్నదాత మా కింటి నిడియె

తే.గీ. సకలదిగ్దేశరాజన్యసభలయందు
డంబు మీఱి శతావధానం బొనర్చి
నిర్వహింపఁగ నెవ్వఁ డాశీర్వదించె
నంబుజభవుఁ డెవ్వఁడు బ్రహ్మయగురుమణికి.

ఉ. నితుపమగ్రంథజాలము లనేకములఁ రచియించి సజ్జనా
వనముగ నాదివాకరసుధాకరతారక మచ్చకీర్తి భా
స్వరులగు కాళిదాసముఖసత్కవిచంద్రులకుఁ ద్రయీవిధిఁ
బరువలితోఁక టేనకవిధీరుల మే మెనరింతు మంజలుల్.

శా. నన్నయభట్టు పెట్టినాఁడుకదా, తిక్కనాదికవీంద్రుల కాదిభిక్ష
శ్రీనాథాదికవిరాజశేఖరుం డల పెద్దనకవిత్వమునకుఁ బ్రాణమ్ము వోసెఁ
బదుకాతఁ గవుల కిందలికు మార్గముఁ జూపఁ దాతగా రచియిన పెద్దన్న గారు

తే.గీ. పేరిలును వీరిమార్గమ్ము గోరి యాంధ్ర
కృతుల నొనరించి బహుబహూకృతుల నలరు
వారలును మాకుఁ బూజ్యులు వారికన్న
నితరకవిసత్తముల జోలి యేల మాకో

తే.గీ. సోమయాజులమార్గంపు సొంపు గనక
పిన్న పెద్దల మర్యాద పేరు గొనక
భట్టుగీతిని వాసోవునట్టి పట్టి
కాకవులుఁ గాకవులు నొక్కఁకడుపువాఁకె. ౧౦

తే.గీ. ఎచ్చుఁబేనియుఁ దప్పుండు లేరికైన
ధర్మమే భ్రాంతి పురుషులధర్మ మగుటఁ;
బుటకు డెబ్బదిచుదొక్కొండు తోటులుండు
వారు వీరును నొకతీరువారు గారు. ౧౧

తే.గీ. తనకు సాల్గు విభూంటుపదములు వచ్చు
ననుచుఁ బదిమందికినిఁ దెలియుంగ మాఱు
మూలపదములు గుప్పిన ముచ్చటగునె ?
ప్రతిపదమ్మున రస ముట్టిపడినఁ గాక. ౧౨

సీ. పాపిష్ఠశాజులపాతి దయ్యమ్మ్ర సంధ్యావందనమునకు బావగారు
పరదేశసంచార కరణమ్మునకు రైలు జపతపమ్మ్రలకెల్ల సవతితల్లి
ముక్తికాంతాసంగమునకుఁ దారుపుఁగత్తె సద్యశోవ్యాప్తికిఁ జాటుడప్పు
ఆనందమునకు దివ్యాంగనాసంగంబు రాజసంబునకు గాలాలకూచి

తే.గీ. భాగ్యభోగ్యమ్ములకు నెల్లఁ బట్టుఁగొమ్మ
యఖిలవేత్తృత్వమునకు దివ్యాంజనంబు
సరసజనులకుఁ గర్ణరసాయనంబు
కవిత యిట్టిది యని చెప్పఁగాఁ దరంబె ? ౧౩

తే.గీ. కవులు సూతను లనియును, గత మనీన
మనియు నాక్షేపణ యొనర్తురంచు మేము
కొంచెమెఱుఁగుదు మైనను "గొత్తక్రొత్త
కొమ్మన" యటన్న సామెత నమ్మినాము.

ఉ. అంచితు లైనవార లిది యూరసి యీరసముఁ గ్రహించి టా
లించినఁ జాలుఁ; గొండ "అవి లే వివి లే" వని గేలిసేయు నా
రంచు తచింప మానుదుమె? యందటినిఁ దనియింప మత్తు ని
ర్మించిన బ్రహ్మకైనఁ దరమే? యిది పెద్ద తెఱుంగ పండదే? ౧౪

శ్రీవేంకటేశ్వరానందము

క. అరి కిష్టాచారంబుల
నొనరించి యొక కృతి నేయ నున్నంతట మ
మ్మును వాడనేవ్రుకులవ
ధూనన వేంకటకవిమ్మథుడు రాఁగాంచి యనెఁ. ౧౬

ఉ. ఎట్టపతివేంకటేశ్వరసుధీమణులార ! కవీంద్రులార ! మ
న్నరపరమబుద్ధిభాక్కులశతావధానవిధానపటిష్ఠులార ! మ
న్నిరము శతావధాన మొనకమ్మునఁ గన్నొన నిచ్చ పుట్టె మీ
కరయఁగ వాన నేర్పు గల దంచు జగద్విదితంబు గావునన్. ౧౭

క. మిముఁ బిలువఁ బంపితిని జే
ష్ఠ మెయిఁ మాయున్న గారి ప్రేరేపణచే
శ్రీమ మెన్నక వచ్చితిరి ము
మము కొనరించితిరి మిగుల ధన్యుఁడ నైతిన్. ౧౮

తే.గీ. కవ్వ లనేకులు జగమునఁ గలరు గాని
శాస్త్రివై త్తలఁ గా; రట్టి శాస్త్రిశక్తి
గలిగి కవితావిశేషంబు గలిగి శతవ
ధాన మొనరింప మీవలెఁ దగ దొరులకు. ౧౯

క. ఊరూరికి నొక్కొక రవ
తారం బెత్తిరఁట శతవధానము చెఱుపన్
గారుపుఁ జూచి నక్కయు
నారూఢిగ వాత లిడిన నట్లగు నేమో. ౨౦

తే.గీ. "రామరాజభూషణుఁడు ధర్మ సుకవియును
మాడభూషి వేంకటకవిమండనుండు
కవులలోపల విఖ్యాతి గాంచి శతవ
ధాన మొనరించి" రనుచు వదంతి గలదు. ౨౧

ఉ. నంతియే కాని చూడ లే వనుచు శతవ
ధాన మష్టావధానంబు దగ నొనర్చి
మీ మహామతు లొనరించి స్నేహకీర్తి
నూర్ధ్వ లోకతతి నంతికోర్చ్యానమందు. ౨౨

వ. వినోదంబుగాఁ గతిపయమిత్రసహితుండై కూర్చుండి యస్మద్విరచితమ్మ్రి లగు ధాతురత్నాకర కాళీసహస్ర శృంగారశృంగాటక శుకరంభాసంవాదాదికంబు లగుసంస్కృతగ్రంథంబుల నచ్చటచ్చటి శ్లోకమ్ములును వేంకటగిరి గద్వాలవిజయనగ రాదిసంస్థానమ్ములఁ బ్రసంగవశమ్మున నొనర్చిన చాటుపద్యమ్ములును ఇని సంత సింపుచు మేదురం బగు నాదరమ్మున మమ్ముం గాంచి యిట్లనియె.

చ. తెలుఁగున' జాటుపద్యములు తీయనవై యలరారఁ జేయు మీ రలు పనిఁబూని యంచమగు గ్రంథ మొకఁ డతినూతనమ్ముగా నలరియు నీతియు క్త మగునట్లు ప్రధానరసంబు చిప్పిలఁ గలయ రచింప రాదె? కృతినాయకుఁగా వనుఁజేసి యొప్పుగఁ. అర

ఊ. తాత కృతీంద్రుఁడయ్యుఁ బినతాతకుమారుఁడు సుబ్బరాయవి ఖ్యాతుఁడునుం గృతింగనె నఖిండయశుండు భుజంగరావు వి ఖ్యాతరుఁడుండు మాకుఁ బినతండ్రి యతండొక సత్కృతిఁ గానెం ఘాతలనాఁటనుండి కృతినాథులు మాదుకులీను లండఱుఁ. అ॥

తే.గీ. రాజులచరిత్రలును గవిరాజచరిత
ములును గ్రంథమ్ములకు వన్నెగలుగఁజేయు;
నందులో నామనమ్మున కరసి చూడఁ
గవులకతలకు రాజులకతలు లొచ్చు. అ౬

వ. కావున నేదేనియొక కవిచరిత్రంబు శృంగారరసప్రధానంబై నీతియుక్తం బగు నటులఁ గల్పించి యొనర్చుట నాయభిమతంబని చెప్పి సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలంబుఁ బెట్టుటయు.

సీ. అతిరహస్యంపుసంగతికిఁ దాళపుఁబెట్టె మంచిచెడ్డలకుఁ జూపించుత్రోవ కాలయాపనకుఁ జక్కనియుపాయం బమిత్రధ్వంసమునకు ఫిరంగిగుండు ఘనకార్యములకుఁ బెట్టినపేరు దారిద్ర్యభంజనమ్మునకుఁ దుపాకిదెబ్బ యాపన్నివారణ కౌషధప్రాయమ్ము తులలేని సుఖదుఃఖములకుఁ దార్కసు

తే. గీ. ఆత్మసంరక్షణమున కైమెనగోటి
సంశయమ్మునకు వినాశసమయ మరయ

సకలలోకోపకారంబుసలుపు సుజన
మైత్రికన్నను వేఱొండు మహినిఁగలదె ? 29

క. అని చెప్పి కృతినాయకువంశావతారంబు వర్ణింపఁ బ్రారంభించితిమి. 29

వంశవర్ణన

తే. గీ. అబ్జసూతి మొగమున నవతరించి
నిగమములతోడఁబుట్టువై జగతి మొదటి
వర్ణమనఁగ బ్రాహ్మణవర్ణమందు
శీర్షలఁ బులఁదూఁగుచుందు రా శ్రోత్రవారు. 30

క. ఆత్రేయులనియోగుల
లో యోగము గర్గి మిగుల లోకోన్నతసు
శ్రేయుఁను విద్యయు యశమును
శ్రీయనిపై వాడభేవ్రవంశం బలరున్. 31

చ. అవనిప్రమంత్రితమై యశోమునందనివాఁడుఁ బరోపకారముఁ
దవులనివాఁడు సంతతవదాన్యత మించనివాఁడు భూసుర
పర్షరుల కన్నదానము నపార మొనర్పనివాఁడుఁ బండితా
శ్యవభుఁడు వాడభేవ్రకులమందు జనింపఁ డదేమి చిత్రమో! 32

తే. గీ. అక్కులక్రమమందుఁ దా నవతరించె
మంత్రిమాన్యుండు కృష్ణయమంత్రిమౌళి
సత్యసంధుండు త్యాగి యాజన్మభోగి
యతులితాన్నప్రదాత విఖ్యాతనేత. 33

క. ఆకారము సౌశీల్యం
బేకాకృతిఁ జెందినట్లు లెసక మెసఁగె ను
శ్లోకుఁడు నతిలోకుఁడు నగు
నాకృష్ణయభార్య పాపమాంబిక సతియై. 34

క. లలితాంగి యగుచుఁ దగుతన
తలునీతిలక మ్మునం దతఁడు గనె ముగురఁ
జెలమయఁ బెదచినసీత
న్నుల లలితాకృతులఁ గృతుల నవనవమతులఁ. 35

ఉ. ఇలఁ గల మంత్రిపుంగవుల కెల్లరకుఁ దలఁ దాఁటి బుద్ధిలో
పల గురు వంతయై కవులపాలిటికల్పనగంబుభాతిఁ గో
ర్కె లొసఁగు రామచంద్రినగరీనరసాధిపుఁగూర్మిమంత్రియై
చెలమయమంతి వర్ధిలె విశేషయశస్సితదిక్తటీకుఁడై. 36

తే. గీ. లీలమెయిఁ బల్లకీలోని కాలు సేలఁ
బెట్టక చెలంగుసంపద నెట్టుకొనఁగఁ
జెలఁగె సత్యవరపుఁదహసీలుదారుఁ
డగుచు ననయము నాచెలమయ్యమంత్రి. 38

చ. చెలమయమంతికిఁ సుగుణసేవధికిఁ దగులేమయుఁ సతీ
తిలకము చారుతావిధికిఁ దేట గుణమ్ములపేట "యచ్చమా
లలనకు సాటి రాఁదగరు లాఁతివెలంగు" లటంచు నెంత్రు లో
కులు, చెలమయ్య యాతరుణికోస మొనర్చినపుణ్య మెట్టిదో! 39

చ. చెలమయమంత్రి కచ్చమకు శిక్షకుఁ డార్యనుతుండు సద్యశో
విలసితదిగ్వితానుఁ డగువెంకటరాయఁడుఁ గృష్ణయాఖ్యుఁడుఁ
గలితగుణాఢ్యుఁడై సొబగుఁ గాంచిచెలంగెడునబ్బరాయఁడుఁ
గలిగిరి పుత్రులై సమధికంబగు బుద్ధిబలంబుడంబునఁ. 40

ఉ. సుజనులయందు రక్తి పెరసుందరులందు విరక్తి దైవత
ద్విజగురులందు సక్తి నిరువేదలయందు సమ్రసక్తి దు
స్త్యజరిపుషట్కముక్తి సరసంబగుభుక్తి మృదూక్తియుక్తి వి
శ్వజనసదానురక్తి సహజమ్ములు వేంకటరాయమంత్రికిఁ. 45

తే. గీ. సకలమతసారసిద్ధాంతసంగ్రహంబు
నొనరిచినమేటి నాచికేతునిచరిత్ర
మల్లికార్జునకవిజనమౌళిచేతఁ
గృతిఁ గనినమేటి యాతని కెవరు సాటి! 48

తే. గీ. మహితసోమేశ్వరస్వామిమనికిపట్టు
గౌతమీపుణ్యతీరప్రకాశితంబు
పూసపాటిమహేంద్రునిపోరిలు కోటి
పల్లెకాణాచ నేలయై ప్రబలెనొరఁదు. 51

తే. గీ. పట్ట కమలకుల యతిస్ఫులపాలియన్న
పూర్ణ సకలపురుణములపట్టినిల్లి
నమ్మకాలక్ష్మిసాటి కామమ్మ తనకు
పట్టపురాణి గాగ నచ్చటతవయుఁ డొలచె. ౫౩

క. జయవత్రక కవయించిరి
ప్రియుకుండు చెలమయమంత్రి ధీరుం డగునా
రాయణమాత్యియు సుజనవి
ధేయుండు భుజంగరాయధీసేవధియున్. ౫౪

ఉ. మేళమెయిన్ బృహస్పతినమిక్మతుఁ డాచెలమయ్యమంత్రి గం
గాధరరామరాయన్మపకాంతుఁడు రావుకులాగ్రగణ్యుఁ డా
రాధితసత్కవీంద్రుఁ డవతీరమ్యుఁడునై తగు పీఠికాపురీ
నాథనిమంత్రితుండై యశమునన్ వెర గట్టె దిగంత మంతటన్. ౫౫

తే. గీ. అతఁడు మంత్రిత్వమవహించి యఖిలరాజ
కార్యముల నిర్వహించెడికాలమందు
రాజురాజసు మాటిమాత్రింబకాని
రాజునెఱుఁగరు పర్జలు చిత్రంబు గాదె? ౫౬

చ. పదునగు నన్నయున్నమును బట్టి వదల్చినఁగాని జిడ్డు కే
ల్వాదలనిమంచి నేయియును బాయసముల్ బలుపిండివంటలున్
మడికి ముదం బొసంగెడిఘుమంఘుమఁ బొల్చెడికాయగూరలున్
బొదలఁ బడియపజ్జ్రఁ దిని పోదురు బ్రాహ్మణు లెంద మొనియున్. ౫౭

ఉ. క్రొగినవేఁడినీళ్లను సుఖంబుగ స్నానముఁ జేసి తృప్తిగా
నోగిరముల్ భుజించి సొగ సొప్పెడిసత్కిపుఁజావడిల్ సుఖ
శ్రీ గణియించుచుల్ నివురఁజెందుచుఁ జెల్మయమంత్రి నెంతు దూ
రాగతు లైనబ్రాహ్మణు లహో! యని సొక్కుచుఁ గత్తిపూడిలోన్. ౫౮

ఆ. వాడరేపువంశవర్ధనుం డగుచెల
మయ్య కత్తిపూడియందు సత్ర
మంచు కారణమున నొక్కింత చోరుల
బాధ తగ్గి నడచు ప్రజలకెల్ల. ౫౯

సీ. చలము మీఅంగ శతుర్బల జయించి పరితాప మార్జించి మించే దిక్కన్నమంత్రి
పైఁడియాకులలోనఁ బండితకవికోటి కన్నమ్మఁ బట్టె విస్సన్నమంత్రి
బలుచమతాక్కారంబు గలగ్రంథములకు నాయకుఁడై చెలంగె సింగన్నమంత్రి
యడుగువారలకు నెక్కుడుగమాన్యముల్‌ిచ్చి యశముఁ గైకొనియె నక్కన్నమంత్రి

తే. గీ. యొక్కొక్కరి కొక్కొక విశేషమున్నపం తె
కాని యన్నివిశేషముల్‌ గలుగ లేదు
కనఁగలేబో ! యివియన్ని యమరుండుఁ డైన
మహితవాగ్దేవు చెలమయామాత్యమణికి. ౨౦

తే. గీ. అన్నిటికి నేమి గాని కార్యార్థి యగుచు
నెచటి కేగిన నేలాటియెడలనైన
వందవందలకొలఁది సదాబ్రాహ్మణులకు
నిత్యమును వంట చెలమయామాత్యుఁ వెంట. ౨౧

ఉ. భావిపురాతనాద్యతనసార్థివులం దల పేరికాపురీ
రావున్నృపాలశేఖరుని రాణకు మించిన రాజచంద్రి, వా
డ్రీవుకులుండుఁ దన్నరవరేణ్యుని మంత్రియునైన చెల్మయా
జేవ నెదుర్చుమంత్రిజనశేఖరునిఁ గనఁబోల దొక్కొఁడఁ. ౨౨

తే. గీ. చతురమతియునుఁ గడుఁ జండశాసనపరి
భావ్రుఁడగు కాచివంచి గోపాలకృష్ణ
మంత్రి గారాపుఁగొడుకుఁడు మహితసుగుణ
యైన కామేశ్వరమ్మఁ బెండ్లాడె నతఁడు.

క. ఆకామాంబిక గుణముల కాకరము సతీత్వమునకు నాలయము శుభ
శ్రీకిఁ గా వై చెలఁగె గమాకాంత యనంగ నయ్యమాకాంత యనఁ. ౨౪

చ. అలచెలమయ్యమంత్రి గనె నాసతియందు మనోజతేజునిఁ
విలసితసద్యశఃకలితు వేంకటరావు ననంతకాంతి జో
బ్బిలు గుణనంతు నపరీతిము వేంకటరత్న సమాఖ్యు నల్వురఁ
గలితరూపశీలవిలసన్మతులై తనరారు కూఁతులఁ. ౨౫

సీ. ఇరువురు నాకృతి యెసకంబు గలవార లిరువురు సమశైలిఁ బరఁగువార
లిరువురు గుణముల నెన్నంగఁ దగువార లిరువురు యోగ్యత నెసఁగువార

[illegible]

తే. శ్రీ. క్షితిపుత్రును భాగ్యభోగ్యముల్ గడుపువారి
క్షితిపుత్రును వాతతండ్రుల సరణివారి
ఘనుడు వేంకటరత్నముల కతనె
యెక్కి గానేర డిది స్వభావోక్తి గాని. ౫౬

తే. శ్రీ. తగు 'కలక్టరు' వ్యాససూత్రములు తెల్లు
నట్ల బోనర్చిన యాజగన్నాథరావు
తనయు వేంకటరత్నమాతరుణిఁ బెండ్లి
యాడె వేంకటరావు ప్రఖ్యాతి యెసఁగ. ౫౭

క. ఆవేలఁడియుఁమ వేంకటరా వొక్కకుమారుఁగనియె రమ్యాకార
శ్రీ వెలయువానిఁ బెలపతిరావ్ను గామేశ్వరియన రంజిలు కూఁతున్. ౫౮

క. ఆ వేంకటరావ్ను పున్శ్రీ వెలయుఁగఁ బెండ్లియాడెఁ బెల్లాయమ్మన్
భావ్రకగుణసంపన్నన్ భావమునకు వచ్చినట్లు పరఁగెడిసాధ్విన్. ౫౯

తే. శ్రీ. వైద్య 'తహసీలుదారుఁడై' పేరుగొన్న
తేజుగల నందివాడ వేఙ్కట్రాజుకూఁతు
నయగుణగుణాఢ్యఁ బద్మనాభమ్మయనెడి
రమణిఁ బెండ్లాడె వేంకటరత్నమంత్రి. ౬౦

శా. ఆపూర్ణాఖిలభోగభాగ్యములచే నాపద్మనాభమ్మయుఁ
డారోగ్యాయురపారసౌఖ్యగుణగణ్యాకారసౌభాగ్యస
న్నారిన్ వేంకటరత్నమంత్రి గనియెన్ గామేశ్వరీనామక
న్యారత్నమ్మును సొంపు పెంపు వెలయన్ గామేశ్వరీసత్కృపన్. ౬౧

షష్ఠ్యంతములు.

సీ. వీరాధ్మజేష్టస్తుతభూతివిఖ్యాతివిద్యాతిశయుద్యోతితాంతరునకు
సంస్మృతాంధ్రకవిత్వసారస్యమారందధారామధుకరాయితశుభమతికిఁ
జెలమయామాత్యసంచితపుణ్యరాశికిఁ గామేశ్వరాంబికాగర్భమణికిఁ
బద్మనాభాంబికాపతికి వేంకటరాయసోదరునకు దాతృతాదరునకు

తే. గీ. వాడకేవుకులాబ్ధిపూర్ణోడుపతికి
బరిథితమాద్దల్యమునిగోత్రపావనునకు
సరసకవిజనపిక పుష్పసమయమునకు
మహిత వెంకటరత్న సన్మంత్రిమణికి. ౬౨

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా మా యొనర్పంబూనిన కేసలకల్పితప్రబంధం
బగు శ్రీకణాదానందమ్మునకుఁ గథాకర్తమం బెట్టి దనిన ౬౩

కథాప్రారంభము

చ. కల దొక పట్టణంబు కలకాల మపారసుధాళనంబుచే
నలరు ప్రసజ్ఞ యన్నమున కాసలుసేయ ధరాతలమ్ములో
పల జనియించి పాఱులనెపమ్మున నుండెడి దేవకోటినాఁ
డెలఁగెడి శిష్టకోటికిఁ బ్రసిద్ధ మనంతపురాభిధానముక్. ౬౪

సీ. అరుణోదయమున నిత్యస్నాన మొనరించి యర్ఘ్యప్రదానమ్ము లాచరించి
నీరాజవిధోపతుల్ నియతిగా ధరియించి పలుమాఱు పిండెపిండెలు ఘటించి
భూతిరేఖలు మూఁడు మొగమునఁ గీలించి భ్రూమధ్యమునఁ జుక్కబొట్టు పెట్టి
నారిచేళకటాసనమ్ములఁ గూర్చుండి జంఘపుసవరణల్ సలుపుకొనుచు

తే. గీ. బ్రహ్మచారులు వేడ్క సంభ్రమముతోడ
ననువదించుచు నుండఁగా ననుదినంబు
వేదసంతలఁ గాలమ్ము వెళ్ళఁబుత్తు
రనుగుణమ్ముగ వైదికు లప్పురమున. ౬౫

సీ. రాజులెల్లరును భార్గవరాములే యనఁ దేజంపుఁ జెంపు నతింపవలెనె ?
కోమటు లెల్ల జక్కులరాజులే యన వైశ్వర్యములపెంపు లడుగవలెనె ?
పాదజు లెల్లను బలరాములే యన హలసంపదలు నొక్కి పలుకవలెనె ?
వెలకాంత లెల్ల రంభలె యన్న రూపసంపద లిట్టి వంచుఁ జెప్పంగవలెనె ?

తే. గీ. ప్రనము లెల్లను నందనవనములె యనఁ
గుసుమసంపత్తులను వేఱె కొనఁడవలెనె ?
యనఁగఁ జెలువారు నవసిలో ననుపమాన
ప్రభవ్యాప్తకీర్తి బసఁ తాత్పర్యపురనిధానము.

చ. చదువుల నన్నియున్ జదువఁజాలిన శిష్యులు చుట్టుముట్టఁగా
నది యిది యంచు నెంచక సమస్తరసమ్ములతోడ నెప్పు డె
య్యది పస్కృతంబొ తదర్హసమయత్వము నొంది వచింపుచుందు రో
ప్పిచముగ నప్పరంబువఁ గవిప్రవరుల్ సరసత్వ మెప్పఁగన్. ౬౭

ఁ. అష్టదికవిప్రుంగవులందు విశిష్టాద్వైతమతమ్మున.

క. మేదురసంపద్యుక్తుఁడు, మేధావి యళస్వి సుకవిమిత్రుఁడు కవితా
మోదామృతాంబునిధి మధుసూదనుఁ డను నొక్క సుకవిసుందరుఁ డొప్పున్. ౬౮

ఊ. చిన్నతనమ్మునన్ గడుఁ బ్రసిద్ధపు విద్యల నభ్యసించి సం
పన్నత గల్గి కుందకుసుమం బనఁ దల్లికిఁ దండ్రి కొక్కఁడై
వన్నెయు వాసియున్ రుచిరచర్తనమున్ జెలువార నొప్పు న
వ్వెన్నిధి, తల్లిదండ్రు లిలు పెత్తన ముత్తమనీతిఁ జేయఁగన్. ౬౯

ఊ. "మానవదేహి కెంత మతిమంతున కింతటిలోన నోనమా
లైనను రావు వానిఁ గనివయ్యమ లెంతటిపుణ్యశాలులో
గాని సుఖమ్ము లిట్టిసుకుఁ గాంచినవారలవే" యటంచుఁ బే
రాని నుతింతు ర్వికేళిసమయమ్ముల దంపతు లెల్ల నాతనిన్. ౭౦

సీ. "నాకళ్ల యెదుట మొన్నటిదాఁకఁ జిన్నతనంపుఁ జేష్టల సంచరింపలేదొ !
నాకళ్లయెదుట నున్నతి లేక వెట్టినా వీధివీధుల విఱ్ఱీఁగలేదొ !
నాకళ్లయెదుట నెంతయునింతరఘువంశమును జంకఁబెట్టుక చనఁగలేదొ!
నాకళ్లయెదుట నున్నతు లెల్ల నవ్వంగఁ జిటిపొటిపద్దెముల్ నెప్పలేదొ !

తే. గీ. ఎంతలో నెంతవాఁడవయ్యె ! నెంత బుద్ధి
వచ్చె ! నెటువంటి సత్కీర్తివచ్చెఁ ! జితరి"
మనుచు నాతని చర్యలే యభినుతింత్రు
పండితవచేణ్య లక్కవి భాగ్య మేమొ ! ౭౨

క. ఎప్పుడు మనమునఁ దలఁచినఁ దప్పక కడుపారఁగన్నతల్లింబాఁ బా
నప్పరమేశ్వరి యాతని కప్పుడె కనవాను బుణ్య మది యెట్టిదియో ! ౭౩

సీ. కవితఁ జెప్పఁగనేర్చుఁ గబురు గీఁజఁగ వేయిగంటూఁకైన నిష్కంటకముగఁ
బదుగురు జెప్పఁగనేర్చు శబ్దశాస్త్రాదికంబది మేలనుచుఁ బండితాళి మెచ్చ

మద మడంపఁగ నేర్చు బదిమందికన్న లొక్కఁ—పై దుష్టవాదమ్ము నందుకొనిన
మాటలాడఁగ నేర్చు మధురమ్ముగా విన్నవార లెల్లరును 'వహ్వా' యనంగ

తే. గీ. 'బాగుబాగ' నియనఁ బాటఁ బాడనేర్చు
నతులితంబుగఁ జదరంగ మాడనేర్చు
గడిపడిగ ముత్యములకీతి వ్రాయనేర్చు
సుందరగుణాఢ్యుఁ డమ్మనసూదనుండు. 23

చ. అతనికవిత్వముఁ విని 'యహా' యని మెచ్చనిబుద్ధిమంతులుఁ
జతురునిఁ జూచి వానిసరసత్వముఁ గోరనిప్రౌఢకాంతలుఁ
సితకిరణానుషంగమును జెంది కరంగనిచంద్రికాంతముల్
క్షితిని "నహిప్రతిష్ఠ" యని చెప్పదు రాతనిభాగ్య మెట్టిదో ! 24

తే. గీ. నుగకు మాధుర్యముఁ బలె, సూర్యునకును
ప్రౌఢ్యముంబలె శశికి శీతలతవోలె
నెంతచెప్పిన నాతనియెడల నతిశ
యోక్తి గాఁజాల దది స్వభావోక్తి యగును. 25

ఉ. పొంకము మీఱు నాసుకవిపుంగవువీథిక నొక్క— వేశ్య మీ
నాంకునిచేతిబాణ మన సందముఁ జందము గన్గి చెఱవా
లంకృత యయ్యు విద్యల నలంఘ్యపటుత్వము గాంచి మించు ని
శ్శంకగ బానిఁ బోలఁగలసారసనేత్రను జూడ మొక్క— తెఱ. 26

క. లీలలలోఁ దగువేశ్యా, బాలలలో మిన్నయగుచుఁ బరఁగినకతనఁ
బాలామణి యందురు తద్బాలామణిలీల లెన్న బమ్మకుఁ దరమే ? 27

* తే.గీ. బాల్యవయసుననుండి యాబాల చాలఁ
గవివరునితోడఁ గ్రీడింపఁగాఁ దలంచి
కృమముగాఁ బార్శ్వమలరార గడుసుదనము
మీఱి పగునాలు గేండ్ల యొయారియయ్యె. 27

సీ. "పొడవైనా ! గంధర్వపోటులాధగల పీనాసినాపంబు చిన్నతేన మూను
ఆడైనా ! గంభీరముఖాప్సగోభ్రమినీవర్గ మెల్లను దల లల్లాడుచుకొనును
కూఁడైనా ! యక్షేశుకోదుపైన బుణవిముక్తికిఁ దగ్గనప మిచ్చి తేలలేఁడు
నేఁగైనా ! వేదాంతవిద్యావిశేషజ్ఞుఁ డైనను మాటనిమూఁ టూడ్చ లేఁడు"

తే. గీ. అనుచుఁ దనుఁజూచుజను లెల్ల నభినుతింప
సాటిబోటులలో నీటుగోటుఁగల్గి
వఱలెనాకారా ! బళిర ! వహ్వా ! వహాప్వ ! !
మేలుమేల్ ! రాజధాని యాబాలసాని.

క. అమ్మృధుసూచనుసారస్యమ్మును విని సోయగమ్ము నరసియు ననురా
గమ్మ మదినూనె దైవకృతమ్మున నబ్బాల దానిదశ యెట్టిదియో ! ౮౧

గీ. వయసువాఁడఁట ! యూమీఁద వైష్ణవుఁడఁట !
సుకవియఁట ! సూక్తినిధియఁట ! సోయగంబు
గలుగువాఁడఁట ! మనములు గఱిచకున్నె ?
ఱాతికైనను నేలాటినాతికైన.

వ. ఇట్లు తదధీనచిత్తయై తన మనమ్మున

సీ. ముద్దుమాటల ముక్కుమొగ మెఱుంగనివాని ధనమేల ? వానిసౌందర్యమేల ?
బంధవ్యవాయసంపద లెఱుంగనివాని ధనమేల ? వానిసౌందర్యమేల ?
చుంబనప్రక్రియాసుఖ మెఱుంగనిహాని ధనమేల ? వానిసౌందర్యమేల ?
సరససంగీత వైఖరు లెఱుఁగనివాని ధనమేల ? వానిసౌందర్యమేల ?

తే. గీ. ఇన్నియును గల్గి జగతిలో వన్నెకెక్కి
సతులఁదేలించు సుకవిపండితుల నతుల
రతులఁదేలింప కతిధనయుతుల నధమ
తతులఁ గవఁగూడు తనువులగతు లవేల ?

వ. ఇట్లుపట్టరానితమకమ్ము చుట్టుముట్ట నెట్టకేలకు గుట్టుచెడి తల్లికి మెల్లనఁ దన మనోభిప్రాయం బెటింగించి సిగ్గువిడిచి యిట్లనియె.

చ. చతురుఁడటంచు సర్వకవిసత్తముఁడంచు మహాత్ముఁడంచుఁ బి
న్నతనమువాఁడటంచును ఘనమ్ముగ నాతనిఁ జెప్పికొందు రే
యతివకుఁగల్గునో యతని నర్మిలిఁగూడి సుఖింపు పొన్న నా
యతివయె ధన్య, జన్మ మన నయ్యదియే ! సొగసన్న నద్దియే ! ౮౯

ఆ. వె. సరసుఁడగుచు సర్వసందర్భములయందుఁ
బెద్దయయ్యు వయసు పేర్మి చేతఁ

బిన్నయైనవాని మన్ననలేకున్న
సానకిందివన్నె దానివన్నె. ౮౭

తే. గీ. కలిమి గలవాఁ డనేకులు గలరుగాని
తెలివిగలవారుకారు; నాతీరు తెలివి
గలుగువారలఁ గూడఁగాఁ దలఁచియుండుఁ
గాని ధనవద్ద్వాపాత్పశుగణముఁగాదు.

క. ధనవంతులు ధనవంతులు, ధనవంతులటంచుఁ బల్కెదవుకాని సదా
ధనమెంత తెచ్చియిచ్చిన, ధనమా ? మతి సౌఖ్యకరము తల్లీ ! చెపుమా. ౮౮

చ. " వెలధనమింత " యఁ చనిన వేగమె యాధనమిచ్చి మచ్చుమం
దులు వెదఁజల్లినట్లు కడు దొంగవిలాసము లూనుకట్టిబో
మ్మలఁ గవఁగూడువారి యధమంబగుజన్మము నొక్కజన్మమా ?
వలచినబాలికఁ గవయువారిది జన్మముగాక తల్లిరో !

* తే. గీ. విత్తమార్జించు పనికిసై వేలకొలఁది
గా నుపాయములున్నవికాని శార
దాకుచమ్ములు గలవాఁడు దక్క నితరుఁ
డింతిఁ గౌఁగిటఁ జేర్చిన నేవినుమము ఫి

తే. గీ. గర్భగతునకుసైనను గల్పనమ్మ
నేయు వృత్తినటంచును జెప్పుచుండ్రు;
పెట్టఁడా ! పట్టెఁడన్నము పృథివిలోన
మనలఁ బుట్టించినట్టి యవ్వనజభవుఁడు.

తే. గీ. అదియునుంగాక నీవు ద్రవ్యంబు వేల
కొలఁదిగా నార్జనముఁజేసి కూడఁబెట్టి
యుంటి; వయ్యదిచాలదే ? యెరులకీయ,
మేమును భుజింప నాశకు మేరగలదె ? ౮౩

తే. గీ. ఇట్లు బాలామణియును గామేచ్ఛపట్టఁ
జాల కాచార్యతనయుండు చాల సరనుఁ
డనుచుఁ దనతల్లితోడ ధనాశ గూడ
దనుచు బోధించిబోధించి యనియెు మతియు.

చ. " వితతయశుండు ధార్మికుఁడు వేలకువేలు గణించువాఁడు పం
డితుఁడు సమస్తరాజమకుటీమణిరంజితపాదుఁ డార్యస
న్నుతుఁడగు సాధరాసుయఁ డనుంగుఁ బ్రియుండగుఁగాత " మంచు ని
న్నతి యొనరింతు నెంతయు నినుఁ, సమకూర్పఁగదే! దయమ్మునఁ. ౬౫

తే. గీ. అనుచుఁ దనతల్లితోడఁ జెప్పినది కాని
తానుతానయి స్వాతంత్ర్యమూనదయ్యె;
నెంతబలపున్న నెంతవలంతియైన
జననిఁ గికురింపలేదు వేశ్యాచ్ఛూటి. ౬౬

చ. అనుతనపుత్రిమాటలు హృదబ్జమూ బిట్టులరింప వృద్ధభా
మినియు మనమ్మలో సుతకువేలు గణింపుచు " మంచిదమ్మ ! నీ
కనుగుణుఁడైన పూరుషు రయమ్మున నే సమకూర్తునమ్మ ! నీ
వనుమితి మానుమమ్మ ! మనమం " దనుచుఁ గడుఁబ్రీతిఁ బల్కుచుఁ.

ఆ. వె. కూఁతు బుజ్జగించి కొనురార దీవించి
చింత వల దటంచుఁ జెప్పి చెప్పి
వానిఁ దెచ్చు టెంత పని యంచు నూరించి
యిట్టు లనియె మరల వృద్ధవేశ్య. ౬౭

ఉ. "చిన్నతనమ్మునందు సమశీలవయస్కులఁ బిన్నవారలఁ
గిన్ననఁ గూడి యల్లరి యొనర్చుచు నుండఁగఁ జూచి పెద్ద లే
మన్నను సర్వదా మనగృహమ్ముల నుండెడివాని కింత యు
త్యున్నతి వచ్చెఁగా ?" యనుచుఁ దోచుఁను నాకు ముదంబు నెమ్మదిఁ. ౬౮

ఉ. స్త్రీలను జూడఁ డెన్నఁడును శిష్యులపాఠము లెప్పుడుఁ విడఁ
జాలఁడు కార్యమున్నను బజారునకైనను రాఁడు భావమూఁ
సోలఁగఁజేయఁ డట్టిమధుసూదనునిఁ వరియించి తమ్మకో !
గోలవు, వాని నెట్లు సమకూర్తుఁగదే ? జగదేకసుందరీ ! ౬౯

తే. గీ. పండితులయొద్ద మాయలు పనికిరావు
మాయ పన్నిన నద్ధరామరుఁడు పిడప
నించుకేనియుఁ దెలిసి శపించె నేనిఁ
దనయ ! యొకగవ్వకైనను బనికి రాము. ౭౦

ఉ. లోకములోన మానవులలో ద్విజులో ఋను, లంతకన్న న
స్తోకకలావిదుల్ ఋనులు, సూరివరేణ్యులకన్న సత్కవి
త్వాకలనమ్మ గల్గెడి మహోత్మ లమోఘవచస్కు లమ్మ! వీ
రేకద? మాపి రెండఱి నరేందుర్కిలనో వచనాశుగమ్ములఁ. ౧౦౨

సీ. సాహిణిమారుండు చచ్చిపోవుటఁ జూడఁ గవివరేణ్యుల కోపకలనఁ గాదె?
రాజకళింగగంగ్రాజు భిక్షుటఁ డౌట కవివరేణ్యులకోపకలనఁ గాదె?
పోతనరేంద్రుండు పాలియు సంగతిఁ జూడఁ గవివరేణ్యులకోపకలనఁ గాదె?
పెద్దాపురశుఁ గోట పెద్దమ్మ కిల్లౌట కవివరేణ్యులకోపకలనఁ గాదె? ౧౦౩

తే. గీ. కరుణ గల్గిన నిల్లు బంగార మౌను
గరుణ దప్పిన నడవియఁ గడియలోన
బ్రహ్మకొడుకైన గవులకు భయముఁ జెందు
మన మనఁగనెంత? యమ్మక్క! మదిని జూడఁ.

తే. గీ. ఐన నొక్క యుపాయంబుఁ ఖూని వాని
మన గృహం బేగుదెంచు న ట్లనుఘటింప
వలయు; నవ్వైష్ణవసుతుండు వచ్చువఱకుఁ
జిలుకవలె నుండు మీవు సొమ్ములు ధరించి. ౧౦౪

వ. ఇట్లు తనతనయ నొప్పించి యిస్పని యెట్లు సమకూర్తునని మనమ్మున యోజించు
చున్నంత నొక్కనాఁడు దైవవశమ్మున నమ్మధుసూదనుండు. ౧౦౫

క. కట్టుక బొట్టుక జుట్టుక బిట్టుపసం బుట్టఁజేయ బిరబిర మనుచుక
నెట్టనఁ దనవీధిం జనుపట్టున సడిఁగట్టి వృద్ధవారాంగనయుక. ౧౦౬.

తే. గీ. ఎదురుచని "సామి! మీదాసి పదములకు న
మస్కరించుచునున్నది మాగృహంబు
చెంత నొకసారియైన వేంచేయువలదె?
మహిఁ బ్రపత్తికిఁ దారతమ్యములు గలవె? ౧౦౭

వ. అదియునుంగాక యేడుమూఁడు భువనాంతరమ్ములనుండి మీపూర్వుల మంగళా
శాసనపరిభావమ్మునను దివమంతోరిపడేశపరిభావమ్మునను నొక్కింతయుఁ గొదవ
లేక నేఁటివఱకు వర్ధిల్లుచుంటివి. మాయర్థప్రాణమ్ములు భవదధీనమ్ములగుటంజేసి,

క. ఒకమాఱు మాదుగేహమునకు దయసేయకయె చనుట న్యాయమె నీకుఁ ?
సకలజనులు భగవంతున కొకచేకద ! పక్షపాత ముండునె ? చెపుఁడీ"

తే గీ. అనుచుఁ బల్కిన పల్కుల కతఁడు మాఱు
మాటఁ జెప్పఁగలేఁడాయె; మహిని బల్మి
చేతఁ బాలైనఁ దార్చినరు స్నేహరీతి
చేత విక్రమైనఁ ద్రావుట సిద్ధమ కద !

తే.గీ. నక్క పొదరిల్లు పంచాననంబు కరణి
వారకామిని యిలు సొచ్చె వైష్ణవుండు;
ఎన్ని చదువులు చదివిన నేమి నీచు
లకు గురుత్వంబు వైష్ణవులకు సతంబు. ౧౧౧

క. మత్యమరాచార్యసమర్పిత్యయసచివాగ్రగణ్య ! పండితసుకవి
స్తుత్యా ! వేంకటరత్నామాత్యమణీ ! సుజనకమలమాన్యద్యుమణీ ! ౧౧౨

చ. చెలమయమంత్రిపుత్ర ! సరసీజశరోపమగాత్ర ! నీరజా
తలసితనేత్ర ! సర్వజనతానుతిపాత్ర ! కవీంద్రదక్షిణా
నిలశిఖుచైత్ర ! దానజితనీరజబాంధవపుత్ర ! రాజతా
చలహరహీరకాశసితసారసతుల్యయశోధురంధరా ! ౧౧౩

కవిరాజ విరాజితము.

లలితసుహృత్కవిబంధుయుతామితలక్షణలక్షితచిత్రితకం
బలయుతదివ్యసభాభవనాంతరపారరసప్రసరత్కవిమం
డలకవితామృతసంతతపానమనఃప్రియకారకభాషణకో
మలతరవర్తన ! తోషితబాంధవ ! మంత్రిశిఖామణి ! ధీరమణీ ! ౧౧౪

గద్య.

ఇది...శ్రీతిరుపతి వేంకటేశ్వరప్రణీతంబైన
కేవలకల్పితంబగు శ్రవణానందంబను
మహాప్రబంధమునందుఁ బ్రథమ
మాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ

---

౭౨ పద్యములో * (నాకర్ణ్ణ) ఇది లోకోక్తి కనుకరణము

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రవణానందము

ద్వితీయాశ్వాసము

క. పంకేజాతవిలోచనపంకరుహభవాదివినతపదకుక్కుటరూ
పాంకితశంకరకింకర ! వేంకటరత్నప్రధాన ! విశ్వజనీనా ! ౧

తే. గీ. అనఘరింపు మనంతరం బతని నుచిత
ప్రేమ మందుండఁగాఁ జేసి వేళ్యమాత
బత్తి దళుకొత్త మిగులఁ బ్రపత్తి దనర
నిట్టు లనియెను గౌరవం బుట్టిపడఁగ. ౨

తే. గీ. వైష్ణవోత్తమ ! మీ పాదపద్మరజము
వలన మాయిల్లు పావనత్వంబు నందె
ధన్యనైతిని మాకన్య ధన్యయయ్యె
నెన్నియో మంగళము లబ్బు నింక మాకు. ౩

ఉ. దాసజనపరిసన్నుడగు తామరసాక్షుని దాసులైన మీ
దాసులకున్ దదంఘ్రియుగదాసులకుం దదధీనవృత్తులౌ
దాసులకుం దదీయపదదాసులకుం గడుదాసురాల వి
శ్వాసము గల్గువారలకు వైష్ణవులే కద ? రంగనాయకుల్. ౪

తే.గీ. చిన్నతనమున మాయింటి కెన్నఁడేని
స్నేహితులఁ గూడి మీరయ విచ్చేయుచుండ్రు
నాలుగైదేండ్లనుండి యెన్నఁడును రారు
దాసి తరియించునట్టి విధం బొకెట్లు ? ౫

చ. అని వినయమ్మునం బలుకఁ నజ్ఞరహవేళ్య కయ్యాచార్యుం డిట్లనియె ౬

ఉ. వచ్చుట కేమిగాని పయివారలు చూచిన లేనిపోనిపె
ళ్ళచ్చులు పున్నఁయీతని గుణమ్ములు మంచివి గా'వటంచుఁ దా
రచ్చటనచ్చటిం బిలికి యల్లరిసేతురు ; లోకు లన్న 'బల్
మిచ్చుట సత్య మెన్నుదురె? లోకము మూయను మూ.కు దున్న దే? 2

ఉ. ఇంతకుఁడప్ప వేల్లోకటి యేదియు లే దిక సందియంబు కా
సంతే యటన్న ; వృద్ధ యను "నయ్యది సత్య మె లోకు లైనవా
రెంతటివారినైన నిటు లెంచుదు రైనను వారివల్ల నా
పంతయు మీకుఁ గార్యమనునట్టిది లేదుగదా ! తలంపఁగన్. 7

ఉ. నిప్పున కంటునే చెదలు ? నీరజమిత్రున కంటునే తమం ?
జెప్పటికైన మీరలిటు లేటికి సందియ మందుచుందు ? రో
యప్ప ! రమానివానునిదయఁ దమ రెంతటివార లైనను
దప్పునె ? దానురాండ్రిపయిఁ దప్పులు వట్టక యాదరించుటల్". 8

వ. ఇ ట్లుచితాలాపమ్ములం బ్రొద్దుఁ బుచ్చుచున్నంత 10

సీ. ముంగాల సింగారముం గార మేలు బంగారు రంగారు లంగా ధరించి
దబ్బకాయలఁ జూచి యుబ్బగారని పిల్చు గబ్బిగుబ్బలఁ గంచుకమ్ము దొడిగి
చందమామ మిటారమొంగు మోమున గంగసిందూరనామంబుఁ బొందుపఱచి
కలువరేకులజాలు గెలువఁజాలెడి సోగచెలువు కందోయిఁ గజ్జలము దీర్చి

తే.గీ. లీలఁ గీల్జెడఁజుట్టి చొల్లెమ్ము వెట్టి
లలితరుచి నొప్పుచున్న బులాకితోడ
మించి ముసిముసినగవులు మేలమాడ
విప్రుఁదరిఁజేరె నప్పు డవ్వేశ్యతనయ. 11

ఉ. పైఁట దొలంగి పాదములపైఁబడ గాజులు బ్రోయ సర్వదే
శాటనపావనంబగు ధరామరపాదసరోజయుగ్మ మూ
బోటి నమస్కరించె నలపుష్పశరానుఁడు బాణపజ్రక్షిత
వాటము గాక తా గిరటనైచినచాప మనంగ నత్తఱిన్. 12

వ. ఇట్లు నమస్కరించినఁ దగుగతి మంగళాశాసనం బొనర్చి చనుట కిద్యుక్తుండగు
నక్కవివర్యుం జూచి వృద్ధ యిట్లనియె 13

క. అమ్మా ! మన యయ్యగారికి నిమ్మా ! తాంబూల మింటి కోగొదరఁటు వే
పొమ్మ్మి కొనిరమ్మ్మి మనపుణ్యమ్మ్మున వారిటకు వచ్చినారు గదమ్మా ! ౧౮

సీ. అయ్యగారి దర్శనం బొచరింపఁగనలె నంచు నెంతయుఁ గుతూహలముతోడఁ
బల్కఁజుందువు నీవు కల్కిగో ! యెన్నాళ్ళనోయుండి వార లీయూరిలోన
దయచేసి యుండియు దయచేయ కెన్నఁడు మనయింటి కటువంటి మాన్య లిపుడు
దయచేసినారు తద్దయు నీదు సుకృతంబు ఫలియించె, నీనోము పండె నమ్మ్మ !

తే. గీ. వారితో మాట లాడ కీవయస నీవు
సిగ్గుగైకొని తలవంచు టెగ్గుగాదె !
వార లేమనుకొంచు రీవరుసఁ జూచి ?
యన్యులా ? వారు మనకుఁ బద్మాయతాక్షి ! ౧౫

వ. అని తల్లి పల్కుటయు. ౧౬

ఉ. చేతను బళ్ళెరంబుఁ గొని సిగ్గొకకొంచెము నెక్కులాగఁగా
వాలెఱియందుఁ జిర్నగవు వాటపుఁబంతము లాడుచుండ మే
ల్మాతల గుబ్బలుక్ బయటలోపల నాఁగురుమాత లాడఁగా
నాతని డగ్గరెక్ వికసితాంబుజలోచన గుండె ఝల్లనక్. ౧౭

ఉ. "ఇచ్చిన నిప్పుడే నెడలు నీయన, నీయక యిట్టు లెంతసే
పిచ్చటఁ గాలయాపనము నే నొవరింతు" నటంచు నెంచుచుక్
ముచ్చట నెక్కుకుక్ మఱియు ముందటికిక్ దిగలాగఁ గొంతసే
పచ్చపలాక్షి*యూరకొనె ; నట్లగుఁగా మది మోహ ముండినక్ ! ౧౮

సీ. కరము కంపమునొంద సరులు తల్లడ మందఁ జెమటచేతను జెక్కు చెమ్మ్మగిల్లఁ
గనులు చాపలమూన మనము గోరికలానఁ దనువు పులకలచే దళముగాఁగ
నవ్వు అవ్వకుఁదీయ ఉప్ప చివ్వునడాయఁ జనులు గందరగోళమనుసరింప
సిగ్గు నెక్కుడుగేయఁ జేటు ముందడుగేయ మోహమ్మ్మతలకెక్కు మురువుఁజూపఁ

తే. గీ. బళ్ళెరము బల్లమీఁదను మెల్ల ననిచి
తమలపాకులు దీసి హస్తమునఁ బూని
పొలఁతి తాంబూలమిచ్చునప్పు డొకవింతఁ
జేసె నావింత యేమని చెప్పవచ్చు ? ౧౯

మ. ఇట్లు తాబూలం బొసంగిన గ్రహించి చన నుద్యుక్తుం డగునమ్మగుసూదనున
కక్ష్యోశ్యమాత మరల నిట్లనియె. ౨౦

తే. గీ. తప్పుగాఁ జూడరేని నేనిప్పు డొక్క
మనవిఁ జేసెద ; దేవర మనవి చిత్త
గింపవలెఁ దప్పయిన క్షమియింప వలయు
దాసరుల తప్పు దండముతో సరికద. ౨౧

తే. గీ. వర్ణములలోన వృత్తినిఁ బట్టిచూడ
మాకులం బెంతకేనియుఁ గాకులంబు
" తగిన యన్నంబు లోనికిఁ దగినకూర
దొరక " దనుసామెతకు మేమె గుఱుతుసుండి. ౨౨

మ. ధనమా ? లోపములేదు ; విద్యయును వినోదాస్యస్థానంజేసి కై
కొనె నీకన్నియ, రూపురేఖలకుఁ దక్కుఁగల్గు మావారిలోఁ
గనుగీటై తగు హెచ్చుతగ్గు, గడువేడ్కఁ నాటి గోబోట్లకీ
తని వర్ణింపఁగఁజేయకుండుటకు నెంతే నెంతు స్వాంతంబునఁ. ౨౩

ఉ. పుట్టిననాఁటనుండి ధనముఁ గడియించుట కిచ్చలేదు నా
కెట్టులనైనఁ గాని ఘనులెల్లరు మెచ్చుటయే ధనంబు సీ !
పొట్టకునై కదయ్య ? పలుపోకలు పోవుట, ధాత పెట్టఁడే
పట్టెఁడుకూడు ? నన్నము నెపమ్మునఁ జచ్చినవార లుండిరే ? ౨౪

ఉ. ఏదెసనైన సత్పురుషు లెల్లరు మెచ్చెడి సత్ప్రవర్తనం
బూఁది క్రమప్రకారమున నుత్తమసమ్మతిగా ధనంబు సం
పాదనఁ జేయు టొప్పగును ; మాన్యులు మెచ్చనిద్రవ్య మేల ? పా
కీది గడింపఁదే ధనము ; కీర్తికిరాని ధనంబు కాల్పనే ? ౨౫

శా. ఏనే కాదు మదీయమైన కులమం దెన్నో తరాలాయెఁగా
నీ నీచుఁ వినఁబోరు, చూడరు ; ధనం బీనీ ధనం బీయకే
పోనీ బ్రాహ్మణజాతిఁ దక్కు నితరుఁ భోగింపఁగాఁబోరు ; కా
డేనిఁ క్షత్రియజాతి, యన్యము 'ముదాకే' మాకుఁ జర్చింపఁగఁ. ౨౬

ఉ. కాసుల నిత్తుమంచు నరకాసుల నిత్తుమటంచు పత్సర
గ్రాసమువచ్చు భూముల నొకానొక నిద్రకె యిత్తుమంచు నా

యీ సుత నెల్లవా రడుగ, నేమొకో ? నామన మిచ్చగింప ; దే
దోసమె కాని నా తనయతోడు సుఁడీ ! యసృతమ్ములాడినఁ. ౨౭

ఊ. అందఱి కన్నివంకలను నల్లుచునుండునెకాని యెవ్వనిం
బొందుట కిచ్చగింప ; దదెపో, యని యేనును నూరకుందు ; మీ
యందున మాత్రి నిచ్చ గల దంచును సూచనఁ జేయుచుండు ; నే
"నందనిశ్రూనిపం డిది" యటందును ; దా "నది కాదు కా" దనుఁ. ౨౮

తే.గీ. కాన దీనిని మీదాసిఁగా నొనర్చి
సంతసము పెరుమాళ్లకు సంఘటింతు
భాగవతులకైంకర్యంబు భగవదధిక
సమ్మతం బని కాదె ? వైష్ణవమతంబు. ౨౯

వ. అన నయ్యాచార్యకవివరుం డద్దాని కిట్లనియె. ౩౦

ఊ. కోరినమాట మంచిదియె కోరఁగవచ్చును గోరినంతనే
నేరము గల్గునే ? వినుము నీదగుమాటకు నుత్తరంబు నీ
కోరిక లేకయే జగతిఁ గోరెడివారలు వేనవేలు నీ
వారసికాగ్రగణ్యులకు నర్పణ సేయుము నీదు పుత్రికఁ. ౩౧

క. రసికతయన నెట్టిదియో యిసుమంతయు మాకు సున్న, యిటువంటి పనుల్
రసికులవి ; మేమయినచో రసహీనము మతియు నిహపరమ్ముల వెలియుఁ. ౩౨

చ. పర మటులుండఁగా వినుము భామిని ! "తానట, సత్కవీశ్వరో
త్తరుఁడఁటఁట, మంచిచెడ్డలవిగమ్మ్ర సమస్త మెఱుంగునట్టి ధీ
వరుఁడఁటఁట, వేశ్యకన్యకకు వల్లభుఁడౌనఁట, యెంతవింతయో !
హరిహరి" యంచు లోకులను నాయపకీర్తికిఁ దాళఁజెల్లునే ? ౩౩

క. "ఎవరికినిఁ దెలియ" దంచును, సవరణఁ జేయకుము ; పిల్లి చయ్యనఁదన క
న్నెప మూసి పాలుద్రావిన నెవరికిఁ దెలియకయ యుండునే ? కనుఁగొనుమీ. ౩౪

తే.గీ. అన్నియు నెఱుంగు ప్రోడపై యగుదువైనఁ
గాని యొక్కటివినుము నిక్కమగు మాట
ఎట్టి సంగతులైనను నిముడుఁ గాని
జారచోరత్వములు దాఁగఁజాల వెందు. ౩౫

తే.గీ. మఱి యిఁకేమన్న, నింకొకమాట వినుము
ఎట్టివాఁడైన నెలయాలి నెనసెనేని
యళము గంగనుబడఁ నపయళముపచ్చఁ
గాన మాబోఁట్ల కిది మంచిగాదు నిజము.

క. అని పలుకుచున్న విప్రునిఁ గని "యీగతి మీరు పలుకఁగా నగునె? యళం
బున కేమి లోపమబ్బెను? కనమే మును కవులయొక్క కతలు మహాత్మా?

సీ. ధనకామినీమణీజనలోలుఁడైనట్టి కాళిదాసున కేమి ఘనత దరిగెఁ?
జింతామణీవారకాంతాయుతుండైన లీలాశుకున కేమి లీల దగ్గె?
విధివిరామములేక వేశ్యకాంతలఁగూడు శ్రీనాథకవి కేమి చేటు మాఁడె?
విత్తకాంతాధరాయత్తచిత్తుండైన ధూర్జటికవి కేమి దోస మబ్బె?

తే.గీ. గ్రంథములయందుఁ దాము శ్రీరంగనీతు
లెన్నియో చెప్పుదురుగాని యెంచిచూడ
వారకాంతలఁ దడవనివారు లేరు
కవులసంగతి సే నెఱుంగనిది కాదు. 3ర

వ. అదియునుంగాక విశిష్టాద్వైతసిద్ధాంతవిరుద్ధం బంటికేని. 3ఴ

క. 'అడియ' నని కోరుచున్నప్పుడు కాదనఁబోరు వైష్ణవులు; తొండరడి
ప్పొడియాళ్వా రొక మా వెలపడఁతిం గొనె; బ్రహ్మరథము పట్టరె? జియ్యల్.

క. రసభరితములగు కావ్యము లసమానమ్ముగ నొనర్చి యఖిలజనులకుఁ
రసికత నొసఁగు నుకవులే రసికులు గా రనుచు మూర్ఖరాలికిఁ జెప్పుఁడీ. ర౧

తే. గీ. సిద్ధమయినట్టి యన్నంబు, చేతికంది
నట్టి పరిపక్వఫలమును, నంగనామ
శ్రీప్రథమయౌవనమును బండితు లుపేక్ష
సేయఁగా రాదు చేసినఁ జెడును మీఁద. ర౨

వ. అదియునుంగాక. ర౩

క. భూదానము కన్యావిద్యాదానమ్ములు పరిగ్రహణయోగ్యమ్ములో
గాఁ దెలియఁజెప్పుదురు మీ భూదేవతలే" యటన్న భూసురుఁ డనిరొక్కఁ. ర౪

క. కులమును దెలివియుఁ జేటయుఁ గలుకులయెడ ముందుఁ జూడఁగావలె నందుం
గులము ప్రధానమ్మగు నది కలియనిచో దానిఁ బొందఁగారాదు కదా! ర౫

తే. గీ. కాళిదాసాదికవులసంగతికి మాకు
హస్తిమశకాంతరంబగు నది యటుండ
వాత లొనరించినట్టి సద్వార్తనములు
చేయవచ్చును జెడ్డలు చేయ రాదు. ౨౬

క. కవులకుఁ గలిగినరసికత కవనమునం దుపచరింపఁగా యోగ్యతరం
బవ్వఁగాక కులవిహీనలఁ గవయుటకా ? యన్న వృద్ధ కనుగుచుఁ బలికెఁ. ౨౭

క. కులభేద మెన్నఁగూడదు ; తేటివియుఁ జేటయును గల్గు తెఱఁగులయెడ నీ
యిలలో " స్త్రీరత్నం దుష్కులాదపి " యనంగ వినమె ? సూకరకేణ్యా. ౨౮

క. " ఏజాతివారిఁగూడిన నాజాతియె యగును వేశ్య " యంచును విద్వ
ద్రాజులు వచింపుమాటలనే జూటానూట లనుచు నెంచితిరి గదా ? ౨౯

వ. అనిన నద్దానియం దనైపుణ్యమున కచ్చెరువడి మాటలచే సంతోషపెట్టి చనువాఁడై
చిఱునవ్వు నవ్వుచు నాతం డిట్లనియె. ౩౦

తే.గీ. యోగమున్నను దప్పింప నొకరివశమె,
యుక్తిపై యుక్తులకు నంతముండదు గద ?
మహిం వినుటలేదె " మాటకు మాట తెవులు
నీళ్లకును సాచు తెన్న " లను నీతిరీతి. ౩౧

క. అని పటికి సొగ్గువోయిన పనియును రేపకడ నత్తునని యును నవ్వే
శ్యను నొప్పఁజేసి చనె నాతనిగృహమున కతఁడు శంకితస్వాంతుండై. ౩౨

వ: అట్లు చని యాతండు తనమనమ్మున. ౩౩

తే. గీ. నిదురఁబోగొట్టుఁ, గర్కిమముగా నెత్తి కెక్కుఁ,
గలుషతఘటించుఁ గుండయుఁ గట్టియుఁ దన
చేతికొనఁగూర్చు నదిగానఁ జెప్పనగునె
వేశ్యకును నస్యమునకును భేదమిలను ? ౩౪

ఉ. రాగములేకయే పయికి రాగముగల్గినరీతిఁ జూపుచున్
రోగముగల్గియున్ బయికి రోగములేదని భ్రాంకులాడుచున్
సాగినయంతవట్టుఁ గడుఁ జల్లఁగ ద్రవ్యము గోచిపుచ్చు నీ
బోగముజాతి నమ్మఁటలు పోలవుగా ! భువినెంతవెట్టికిన్. ౩౫

సీ. మాయమాటలకు నమ్మకమైన వ్యాఖ్యాత తులలేని పచ్చిబూతులకు బంగ
యనుచితవ్యాపారమునకు బెట్టినపేరు స్తుతిపాఠవాక్యసంతతికి వంది
పరమనోభిపార్శ్వహరణమ్మునకు నద్ద మన్మథవాక్ప్రముల కిమ్మైనకొంప
తనయానువిరచితావినయమ్ములకు భత్ర మఖిలదోషములకు నాలయంబు

తే. గీ. పెట్టుసరిమాటలకు నెల్లఁ బుట్టినిల్లు
నిఖిలధనసంతతులకు శనిగ్రహంబు
నెనుకముందును దెలియని పెట్టివెట్టి
విటులపాలిటి యమదూత వేశ్యమాత. ౫౬

ఉ. కావున వేశ్యమాత లనగా మటుమాయలమారిముండ ; లి
ప్తోవగ నైన లాలనము లిచ్చకముల్ పయిపూఁత కూరుముల్
కేవల సత్యరీతిగను గీల్కొ—నఁజేసి ధనమ్ముదోతు ; రీ
తోర్పవ లెఱుంగమే ; బుధులతోడను సాగునె ? యిట్టివేషముల్. ౫౭

ఉ. జారసఖిక్ ధనాంగనను జారునిఁ జోరునిఁ ద్రాగుఁబోతు నె
వ్వారను గీర్తి కానుపడువారలు కొంపకుఁజేర్పరాదు ; త
ద్ద్వారముఁ గార్యముండినను దామును ద్రొక్క—ఁగరాదు ; నిక్క—మీ
తీరు పెఱుంగకున్నఁ గొనితేవలెనే ! యపకీర్తియేరికిక్. ౫౮

ఉ. కావున నిట్టిసంగతులు గౌరవహీనులపెట్టె సొమ్ము లీ
త్రోవలు మంచి పూరుషులు ద్రొక్క—రు, త్రొక్కినవారి మెచ్చ, రీ
తోర్పులఁ గాలువెట్టినిరుండు మహాత్ముడు ; కాలువెట్టినా,
కేవల నిందితుండు నపకీర్తిసతీమణికిం బ్రియుండునౌ. ౫౯

సీ. కొండమాచార్యపుత్రుండు రామామణి నెనసి నిర్భాగ్యుఁడై చనఁగలేదొ
నీలకంఠావధాని కుమారుఁ డలచంద్రిముఖిఁగూడి మాన్యమమ్మ్రికొనలేదొ
హనుమంతరావు చేకొనినదత్తుఁడు సుందరినిఁగూడి కొంపమ్మ్రికొనఁగలేదొ
అల్లకృష్ణయమంత్రి యనుజుండు మణిమాలతోఁగగూడి ముష్టి యెత్తుకొనలేదొ

తే. గీ. వీరలాకలెక్క—యే ! జమీందారులెంద
రెంద అప్పులపాలగు టెఱుఁగబడదు ?
అమరుఁగాక హిరణ్యశ్మంగములు తనకు
వెలవెలఁదిపొందు పలుకష్టములకు విధు. ౬౦

క. అని మనమున ననుకొని, జరగిన సంగతి వలన నెట్టికిఁ ద్రిగలుగునో
యని సంశయించె నాతఁడు ; ఘనులకు నపవాదకన్నఁ గష్టము గలదే? ౬౧

తే. గీ. మనము సెడకున్నకతన నమ్మ్రదనుఁ డతని
యింటిపంచకుఁ జనెను నేగకుండె ;
మనసు సెడఁగొట్టుకొన్న యమ్మ్రగుఁడమిన్న
దా పునను గాఁపురము సెట్టి పట్టకుండు. ౬౨

తే. గీ. అంతఁ గొన్నిదినంబుల కళ్ళలజనుల
కపరిమిత మోదదాయకం బై తనర్చె
సంతతామోదభారవిశాలనచర
సాలకలితమగుచు వసంతబుతువు. ౬3

తే. గీ. 'ఇంట సతులను డించి యిట్లుంట మీకుఁ
బరువు గా ' దని పోర్సిలభర్తృకలగు
నారిపద్మము సహాయించి పాంథజనులఁ
గూఁకటిడె ననఁ గోకిలల్ కూఁత లిడియె. ౬౪

సీ. అత్తతోఁ బోరాటమంది పోయినయట్టిజామాత తనుఁదాన సఖ్యపడినెం
భార్యతోడ విగోపపడి పోయినమగండు మగుడ భార్యను బ్రీతిమాలుకొనియె
సన్న్యసించుటకు నిశ్చయమందిన విరాగి రాగాంధుఁడై తన రమణిఁ గవిసెఁ
గార్యార్థమై దూరగతుఁ డైన సంసారి తత్త్వరమ్మున నూరిదారి పట్టె

తే. గీ. బ్రహ్మచారులు పెండ్లికై పాట్లఁ బడిరి
వేశ్యమాతలతోడను విగ్రహించి
నట్టి విటులాల్ల నద్దాని ననుసరించి
రహహా ! యేమందు నప్పసంతాగమమున. ౬౫

సి. చిన్నారి పొన్నారి చిఱుతప్రాయపు వధూవరుల వివాహములో నెఱపువారు
పచ్చియు రాని గుబ్బలకుల్కు గల గుబ్బెతలకు శోభనములు సలుపువారు
ముడివేయుటకుఁ దడాఖడిసిగల్ గల కుఱ్ఱలకు నుపనయనముల్ జరపువారుఁ
గ్రొత్తక్రొత్తఁగ గట్టుకొనిన లోగిండ్ల గృహప్రవేశమ్ములు నందువారు

తే. గీ. స్వావికళ్యాణమహములు సలుపువారు
గ్రామజేపత్ర జాతరల్ గడపువారు

లలి వసంతోత్సవమ్ముల నలరువారు
నైరి వ్రజకాల్ల నవ్వసంతాగమమున. ౬౬

వ. ఇట్లు వసంతబుతువు చెలంగునెడ నొక్కనాఁడమ్మనుమానసుండు సాయాహ్నం బున శీతవాతహోతనిషేవణమ్మునకై యంతికోద్యానమ్మునకుం జని యచట సుధా నైకతవిలేపనస్వచ్ఛం బగు నొక్కచప్పరం బధ్యాసించి తదారామరామణీయకంబు విలోకించుచు వికసితాంతరంగుఁడై యున్నంతఁ దదుపవంతంబు నొకచెలిమిన్న ఁదీయవివిక్తసందర్శనాభిలాషిణియగునబ్బాలామణికిఁ జెప్పిన నప్పుఁడ్మాక్షియు,

సీ. తనవప్వుకన్నఁ జక్కనితెల్పు గల చల్వకండువా బుజముచక్కటి నటింపఁ
దనమేనికన్న మెత్తని క్రొత్తమల్లెపూవులు వేణినుండి జల్ జలనిరాల
దనకాంతికన్న మించిన నొప్పుబంగారు మొలనూలు కటిమీఁద మెలసియాడఁ
దనమోవికన్న నెఱ్ఱనిరంగు గలగాగరా పదమ్ములమీఁద రంగు లీన

తే. గీ. పలపు చిగురింపఁగోక్కెలు దొలకరింప
మనము పైనఁగొనఁ సందియం బినుమడింప
నతనిఁగనుఁగొనుకేడుక లలరింపఁ
దత్ క్షణమయేగె నంతికోద్యానమునకు. ౬౭

వ. ఇట్లు చని తదాగమనమ్మున కచ్చెరువడి యచ్చెలి కిట్లనియె. ౭౧

తే.గీ. పొగ్గిడ్డుగుంకెను జీకటుల్ పొసఁగనాయెఁ
బొలుపుమీఱఁగ భూషణభూషితాంగి

పగుచుఁ దోడింతలేక యుద్యానమునకు
నేల వచ్చితి ? పనిఁబూని బాలసాని ! ౭౨

వ. అనుచు నొక్కింత స్మితపూర్వకముగ నడిగిన నక్కన్నెమిన్న యిట్లనియె.

ఉ. పెండియు చేవె పగుమని వేగిరపాటున గంటియేనఁ గూ
ర్చుండక యల్లనాఁడు పని యున్నపటంచును నేగి మీరు రా
ఘుండుటఁజేసి మిమ్ముఁగన నొయ్యన నొంటిగ నేగుదెంచితిం ;
బండితులైనవారల కబద్ధము లాడుట భావ్యమే కదా ! ౭౪

తే. గీ. నాఁడు మాయమ్మతోడ మీ రాడు యుక్తు
లకు సదుత్తరములు చెప్పుటకు నొకింత
డలఁచియును మిన్నకుంటి మాతల్లిఁ జూచి,
చెలవెలందుల పొందంత వెక్కసంబె ? ౭౫

చ. కలయుట తప్పటంచుఁ బలుకం దగునే ? మఱి వేశ్యకాంతలం
గలయుట లేదె ? బ్రాహ్మణులు, గానమె వారల, నన్యకాంతలం
గలయుట తప్పుగాని వెలకాంతలఁ గూడుట తప్పు గాదు ; తా
" వలచిన మేనమామసుత వావియు కా " దని యందు రేమొకో ! ౭౬

క. కులకాంతతోడఁ గూడినఁ గలదే మఱి తప్పిదంబు ? గనుఁగొనుఁడి మదిన్
గులకాంతయు వెలకాంతయు నిలలో నొకతీరువార లే మనుజునకున్.

ఉ. పాపమటంచుఁ బల్కఁతిరి పంచశిలీముఖబాణసంభవ
త్తాపముచేత బాధపడుతన్వి ననాదరణం బొనర్చినా
పాపముకన్న నన్యమగు పాపము లెక్కడె ? యట్టిపాపమున్
బాపెడిపుణ్యు లీచిఱుతపాపము గీపము లెక్కసేతురే ? ౭౮

సీ. సంపెంగఁ బోలుపుష్పము గల్గునే ? యొక్కతేఁటి కయ్యది వెనుపోటు గాక
తుహినాంశుఁబోలుపస్తువు గల్గునే ? పద్మతతులకు నైఘనతారగాక
మొగలిఁబోలెడి డళిమ్ములు గల్గునే ? కాలగతినకు షట్పాష్టకంబు గాక
గానమ్మువంటిసత్కళ గల్గునే ? వేఱువిదుల కయ్యదియుఁ జూ కొక్కెదురు గాక

తే.గీ. వలచి వలపింపఁగల్గిన వారముఖ్య
వంటివగలాఁడి గల్గునే ? పనితలందు

తమమదికి వేఱురీతిగాఁ బల్కెఁగాక !
భూమిసురరాజ ! కవితాసతీమనోజ ! 2ఓ

సీ. పండితపామరాపారమోదదము గానమ్మ మాపెట్టెలో సొమ్ము గాదె ?
శుభకార్యములయందు సొంపు సంపాదించువిధి మేము పెట్టినభిక్ష గాదె ?
మన్మహవేదాంతమార్గోపదేశమ్ము లనఁగ మాతలనె పట్టినపిఁ దనము ?
మునిభీతిలో మునిఁగినరాజు నుద్ధరింపఁగ మమ్మ్రఁ జెప్పి చెప్పవలెఁ గాదె ?

తే.గీ. సురతనైపుణ్యముల మదిఁజొన్పరసిక
వరుల కందఱు మాతరువాతఁ గాదె ?
ఎన్నివిధములఁ జూచిన మన్ననలకుఁ
దగుదుమేకాని నిందకుఁ దగము మేము.

సీ. కామాగమాభ్యాసకలన మీకుఁ గవీంద్ర ! కామాగమాభ్యాసకలన మాకు
తత్తదంగస్ఫూర్తిమత్త మీకుఁ గవీంద్ర ! తత్తదంగస్ఫూర్తిమత్త మాకు
నవరసాలంకరణరతి మీకుఁ గవీంద్ర ! నవరసాలంకరణరతి మాకు
సనుమనస్కామోదశయ్య మీకుఁ గవీంద్ర ! సనుమనస్కామోదశయ్య మాకుఁ

తే. గీ. బరవశవిధానకౌశలపటిమ మీకుఁ
బరవశవిధానకౌశలపటిమ మాకుఁ
గాన మీకును మాకు నైక్యంబు తప్పు
గాదు ; వివరించి చూడు మోకవినరేణ్య !

సీ. సరసపద్యవిశేషసక్తి మీకుఁ గవీంద్ర ! సరసపదవిశేషసక్తి మాకుఁ
చిత్రబంధశ్లేషసిద్ధి మీకుఁ గవీంద్ర ! చిత్రబంధాశ్లేషసిద్ధి మాకు
శుచికులోదయకృతస్ఫూర్తి మీకుఁ గవీంద్ర ! శుచికలోదయకృతస్ఫూర్తి మాకు
అభినవపాండిత్యవిభుత మీకుఁ గవీంద్ర ! యభినయపాండిత్య విభుత మాకు

తే. గీ. నన్నిటను మీకుమాకును నరసిచూడఁ
దౌల్యమేగాని వర్ణభేదమొకఁడుండె
నింతమాత్రము భేద మదేరికైనఁ
గలదని యెఱుంగరే ? మీరు కవులుగారె ? 3-ఓ

ఖ. అదియునుం గాక. 3-3

చ. అతికఠినప్రయాసమున నార్జనఁ జేసిన కామశాస్త్ర మే
గతిఁ జరితార్థ మౌను? కులకాంతలయం చది గూడ దంచు నా
రతికలయే వచించుఁ; బరభామల కంతటికాల మబ్బునే?
వితయగుఁగాదె? లక్షణవివేకము లక్ష్య మెఱుంగ కుండినన్. ౨౪

తే.గీ. అనుచు నొకమాట కొకమాట కతుకకుండఁ
బల్కు, దరహాసమొనరించుఁ, జెట్టజార్చు,
మనములోఁగోర్కి వెలిజేయుమనుచు మరుఁడు
ప్రేరణముసేయ నాపఁగా నేరితరము? ౨౫

వ. అను నబ్బాలామణిసయుక్తికమ్మలగు వచనమ్ములకు సంతసింపుచు నతండద్దాని
కిట్లనియె. ౨౬

ఉ. ఎన్నఁడు నేర్చి తీవగల? నెన్నఁడు నేర్చితి విన్నిమాటలన్?
మొన్నటిదాన వీవు సరిపో! యిపు డెంతటిదానవైతి? నిన్
బిన్నటినాఁడెఱుంగుదును "బెప్పెపె మెమ్మెమె" యంచు నుందు వీ
వెన్నట జాణవైతి, విపు డెవ్వనిచేనను బుట్టఁబెట్టవే! ౨౭

వ. అని పలికి. ౨౮

సీ. రమణీమణీవిహార మెఱుంగనట్టిధీవరుఁడౌటచే మది గరఁగ లేదో
ధనకామినీపణీబనతత్పరత మంచి కాదనియే మది గరఁగ లేదో
ఋణనుఖిమ్మునకు యశ్మ గంగను గల్పఁగా రాదనియె మది గరఁగలేదో
మనవీఁది తాత్పర్యమా వెలచెలి? కిట్టి దరుదనియే మది గరఁగ లేదో

తే.గీ. కాని యక్కఱ్ఱె మిన్నకు లోనుగాక
చనియెఁ దనయింటి కాతఁడవ్వనము విడిచి;
కృత్రిమముగాఁ గాని యింతమాత్రమున కట్టి
ఘనుల బుద్ధులు పెడమార్గమునకుఁ జనునె! ౨౯

తే.గీ. అతనిహృదయవినంబు దా నరయకునికి
సిగ్గిలుచు నత్త లోదరి చింతగొనుచు
నాతఁ డేగినమార్గమ్ము నరసికొనుచు
నింటికేతెంచెఁ జిన్నవోయినవిధమున. ౩౦

క. దొరకక దొరకక సమయము దొరకినఁ బైఁబడక నీ మృదుసచనములచేఁ
గరఁగింప నెంచ నగునే! కరఁగునె? నిప్పంచుఁ జెప్పఁగా ఘృణ సుకటా!

క. అని యీగతిఁ దనమనమునఁ దనివారని కోర్కిలతలు చట్టము లై మే
కొనఁగ నిలుపోపమిని గడుఁ గనికర మగురీతి నోఁపఁగా నున్నయెడఁ. ౯౨

చ. కనుఁగొని తల్లి యిట్లను "సుఖమ్ముగ నుండఁగ లేక నెట్టి నీ
తివి నిటు గుంద నేటికిమదిం? గఱవా? ధరణీతలమ్మునం
దున విటశేఖరుల్ పదులు నూఱులు వేలును లక్షలుఁ, ధనాం
గన లిటు వెట్టిఁ బూనుదురె? కాదనరె? సరివారు విన్నచోఁ. ౯౩

ఉ. రమ్మనినంతమాత్రనె కర మ్మనురాగము మీఱ వచ్చువా
రిమ్మహి వేనవేలు గల; రిట్టి విటాగ్రణులం ద్యజించి నీ
విమ్మహి దేవనూను నలయింపఁగ నేటికి? రానివారలఁ
రమ్మని పిల్వ వేడుకనరా? సరివారలు నవ్వకుందురా? ౯౪

ఉ. జనుల కనేకమార్గముల సంపద లేర్పడియుండెఁ గాని యీ
వనమె ధనమ్ముగా మనకు వారిజసంభవుఁ డిచ్చె; నిట్టియీ
వనమున లేనిపోనివలవంతలఁ గాలము వెళ్లఁబుత్తురే?
చినిఁగిన-చీర నమ్మకముఁజేసినఁ గొందురె? యెట్టివెఱ్ఱులుఁ. ౯౫

సీ. చిన్నదా, పెద్దదా? చెప్పు నీకన్న మాణిక్యను వేవేల్ గణించి పోసె
మొదటి కన్నెతికమ్మ తుద ముట్టెనో, లేదో మీనాక్షి గట్టించు మేడఁ బూడు
నీకన్న కన్నె చిన్నెలు గల్లనే? కాంతి యొడలెల్ల బంగారుతొడవులాయె
నందమా, చందమా? యది యదృష్టమొకాక యలివేణి యెంతమాన్యము గడించె

తే. గీ. నేటి కేఁడాదియాయె నీకీడువచ్చి
గవ్వయైనను నీవల్ల గడనయెఱుఁగఁ
బాడి చెప్పిన నీకుఁ గోపమ్మువచ్చుఁ
గట్టసుఖములు నీ వెఱుంగవు గదమ్మ? ౯౬

సీ. చక్కనివిల్కాని సౌమ్రాజ్యలక్ష్మినాఁ బ్రక్కనున్నప్డు చూసట్టివలదె?
కేళికారీతిఁ జొక్కించువేళలను జంత్రపుబొమ్మ పోలెఁ గన్పట్టివలదె?
ఎదురుగాఁ దోఁచెంచునెడ విలాసంపుసంపదల ప్రోవనఁగఁ జూపట్టి వలదె?
తలి పెలచుకొన్న గారంపుకీరంబునా భాషించునప్డు గన్పట్టి వలదె?

తే. గీ. విటుల మోహింపఁ జేసెడి వేళలందు
మచ్చమంతులబొమ్మనా మనల పలఁపె?
సాని సాని యవంగనే సంబరంపె,
వేరుగీతులదాని * సంసారి యనఁగ! ౯౭

శా. ఏయేవ్యానికిసైనఁ గాని హృదయం బీరాగు వాఁ డెట్టివాఁ
డే యగాఁ గాక; యొకం డటంచు మన వేసెఁ, సూత్రముం గట్టెనే?
బోయీవానికి నొక్కఁడే ప్రభువఁటే, బోగాల కొక్కం డఁటే
రాయం, డమ్మరొ? వెట్టిబూని కులమర్యాదల్ విడం జూతురే? ౯౮

క. అనిపలికెడి తనపలుకులు వినియును వినకున్నయ ట్లభినయించుసుతం
గని యిట్లనుఁ గాగ్యమ్మన కనుకూలంబై వర్తింప యూవటిలంగఁ. ౯౯

ఉ. ఏల విచారమంద? వినుమీ! యయువారికి డగ్గ రైనచు
ట్లూలఁట, పెండ్లియంచుఁ గడు డంబుగ మేళము రమ్మటంచుఁ దాం
బూలము నిచ్చి పోయి రెటుఁబోతివొ? నిఁ గన వార లెంతయుఁ
జాలము చేసి రిచ్చట, నెసం జనుదెంచునఁ టయ్యువారునుఁ. ౧౦౦

ఉ. వచ్చట నిక్కఁ మేని యయువారటకుఁ సమయమ్మ్రఁ జూచి నే
నచ్చకబుచ్చకల్ గొలిపి యాదరముం గలిగించి నీయెడం
బొచ్చెము లేనికూర్మిఁ దగఁ బొత్తు లగింపఁగఁ జేతు నమ్ము; నీ
మచ్చటఁ దీర్తు నీవిఁక బ్రమోదముఁ జెందఁగదమ్మ! నెమ్మదిఁ. ౧౦౧

చ. పరిచయ మెక్కు డైనపిదపఁ మఱీ యెంతటివారినైన ము
మ్మరమగు మోహవారినిధిమగ్నులఁగా నొనరింప వచ్చు నీ
వెఱుఁగవు గోల వోట, నిటు లెండయు నెండమి మోసపుచ్చి ర
మ్మరొ? యిఁక దక్కు నీతఁ డనుభానము మానము వానసమ్మునఁ. ౧౦౨

క. నీపాటయు నీయాటయు నేపుగ నొకనాల్గు రోజు లీతండు గనం
గాపాడఁగలఁడె ధైర్యం? బేపా టీతఁ డన? బుశ్శ్వాశ్శంగుఁడె? చెపుమా. ౧౦౩

తే. గీ. మనకు మేళములకు వచ్చు ధనముకన్నఁ
దగినవారలతోడ సందర్భములు గూ
టించుఁ బో ముఖ్యమగు లాభ మెంచి చూడు
మే మెఱుంగుదు మీలాభ మిందువదన? ౧౦౪

ఉ. మేళ మటంచు నేగునెడ మేలిమిసొమ్ములు లేనిదైన బల్
లీలలు లేనిదైన వెలలేమ పసందుగ నెయ్యసొమ్ములం
దాలిచి వేషభాషలఁ గనంబడినంతనె యెంతవారికిఁ
బాళి మనమ్మునఁ మిగులఁ బాల్పడు నే మనుకొంటి వమ్మగో? ౧౦౫

ఉ. ఇంతియకాక యున్నఁ దమయింట నెసంగెడి సుందరాంగులౌ
కాంతలకన్న నెక్కుడగు కాంతలమే మన? మెంత చక్కనౌ
కాంతకుఁ గాంతుఁడైన మనకాంతలఁ గన్గొని మోసపోవు; నౌ
నింతకు ముఖ్యకారణము నెన్నఁగ మేళమునుస్తు కోమలీ. ౧౦౬

క. నవనాగరికులు గొందఱు శివశివ! మన మేమి తప్పుఁ జేసితిమొ "శుభం
బవునెడ మేళమ్ములు పిల్వవల" దటంచును బ్రీతిజ్ఞఁ బట్టి రఁటమ్మా. ౧౦౭

క. "మేళమునకు బదులుగ వీణాలాపమ్ములకు మోదమందఁగ రాదే?
హేలమెయిఁ బాడువైణికు లేలా భోగాలకన్న నెసకం బిడగో? ౧౦౮

క. వీరల కిచ్చెడి ధనమున నాఱవపా లిడిన వార లధికామోఘ
శ్రీరాణింపఁగఁ బాడరె? వారాంగనలేల? పో! వివాహమ్ములకున్. ౧౦౯

ఉ. వారలలో శతాంశమును బాడఁగ లేరది యట్టులుండ సిం
గారము లూని వచ్చిన నెగాదిగఁ జూచి మఱెంతవారలుఁ
ధీరత మాని ద్రవ్యమును దేహమునుం జెడగొట్టుకొందు రీ
వారసఖీసమన్వితవివాహము లేరికి ము ప్పొనర్పవే" ౧౧౦

క. అని సభలు చేసి లెక్చ్చరులనేకములొనర్చి "మేళ మరుదించినచో
జనుదేరము పెండ్లికిమే," మనికొందఱు నిశ్చయించి రని వింటిఁజుమీ. ౧౧౧

క. "కానిండు మానునె? యనూచానాచారము" లటంచు సభ్యులనూటల్
వోనాడి పెండిలికి మేళానకుఁ దాంబూల మిడి రెలమి నీసాముల్. ౧౧౨

క. అని కూఁతునకుం జెప్పిన విని బాలామణియు "నెప్డు పెండిలి యగు" నం
చును నెంచుచున్న నాలోననె వచ్చె వివాహమును ఘనంబుగ నంతన్. ౧౧౩

తే. గీ. చుట్టపక్కాలతో బలుసొబ గెలర్పఁ
దరలి వెడలిరి పెండ్లికందఱును గలసి
ముఖ్యబంధువు లగుకతమునను బెండ్లిఁ
జూడఁగా నేగె నమ్మృధుసూదనుఁడును. ౧౧౪

క. వాఙ్మయవపుసంశభవ! సురరాడ్రమణీయవిభవ! కవిరాజసుకవితా
లిడ్రిసనా ! కల్పావనిరుడాగ్రిజసమానచానగోచిష్ణుమతీ ! ౧౧౫

ఉ. వేంకటరాయసోదర! నవీనసుమాస్త్ర! పురారికామినీ
కింకర! పీఠికానగరకీర్తితమందిర! పద్మనాభమా
పంకజభాస్కరా! సుకవిబాంధవసంయుతసౌభభూమికా!
వేంకటరత్నమంత్రిమణి! విశ్వజనీనకలాగర్భితోమణీ! ౧౧౬

మాలిని. సుకవికమలమిత్రా ! సుందరాకారచైత్రా !
వికచకమలనేత్రా ! విశ్వసోమిత్ర్యపాత్రా !
ప్రకృతసుకృతకృత్యా ! పండితగాగ్రిమనుత్యా !
సకలసచివగణ్యా ! సజ్జనస్తుత్యగుణ్యా ! ౧౧౭

గద్య.

ఇది . . . శ్రీతిరుపతి వేంకటేశ్వరప్రణీతంబైన
కేవలకల్పితంబగు ప్రాసణానందంబను
మహాప్రబంధమునందు ద్వితీ
యాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ

---

(౧౭) వ పేజీలో * తారకొనె – ఇదిగాగ్రిమ్యము.

(౨౭) స పేజీలోని * (సంహారి) యను పదము లోకోక్తికనుకరణమనిగాని అచ్ఛగ్రిత్యయాంతమగు సంహారశబ్దముపై లోపము చేసికొనిన యాపమనిగాని గ్రహింప పలయు.

ఇందుకుఁ బ్రయోగము. వైజయంతీవిలాసములో. 'ఏ మనందునుమసలాపె యేవివేకి.'

శ్రీరస్తు

శ్రీమత్పాదసేవకాభ్యాంనమః

శ్రవణానందము

క. చటులకవితావిద్యాలంపట ! ఆజన్మప్రకృష్టభాగ్యోదయ ! దు
ర్ఘటకార్యసంఘటక ! వేంకటరత్నామాత్య ! సుకవికమలాదిత్యా !

వ. అవధరింపు మనంతరంబు.

చ. జరగె వివాహ మగ్నితటసప్రసరత్కలకంఠకంఠభా
స్వరతరుణీమణీనటనసంగతమంగళవాద్యఘోషవి
స్ఫురితదిగంతరాగతవిశుద్ధచరిత్రధరాసురాధిరా
జరుచిరమంగళశ్రుతిరసపరిధిత్రప్రమదప్రదంబుగన్.

సీ. ఒకచోట సకలవైదికసంతతులగోష్ఠి యొకచోటఁ బండితపరికరగోష్ఠి
యొకచోట సుకవిరాజ్ఞికురంబముల గోష్ఠి యొకచోట మంచివైణికులగోష్ఠి
యొకచోట సరసగాయకవతంసులగోష్ఠి యొక్కచోటను వాగ్యువతిగోష్ఠి
యొకచోట నైతిహాసికకథారసగోష్ఠి యొకచోటఁ బౌరిహాసికులగోష్ఠి

తే. గీ. యొక్కచోటఁ జిరంటికాయువతిగోష్ఠి
యొక్కచోటను భటరాట్సముదయగోష్ఠి
యతిశయిల్లఁ గ్రిమమ్మ్రగా నైదురోజు
లునుఁ జెలంగె వివాహమ్మ్ర ఘనులు మెచ్చ.

ఉ. ఒక్కపు డొక్కవేషము మఱొక్కపు డింకొక వేష మింక నొ
క్కొక్కపు డొక్కవేషమును నొప్పుగఁ దాల్చి విలాసయుక్తమౌ
చొక్కపుఁ బైఁడిబొమ్మయనఁ జూపులు లానను జెంద బాల దా
నెక్కడు నేర్పుగా నభినయించు సభాసదు లెల్ల మెచ్చఁగన్.

శా. ఆనాట్యాభినయమ్ము లాగసకచఃపౌష్కిరంభసంరంభ మ
హాశ్యానందం బొడఁగూర్ప సభ్యజను "లయ్యాకే ! బళీ ! మేలుమే !
లీనారీమణి వేరదేమొ ? యహహా ! యీబాలయూ కెద్దియో
యీ నాఁటం గనఁబోము దీని కెనయా నేణాక్షి నింకొక్కఁ తెఱ." ఓ

ప. అంచు నపరిమితాశ్చర్యానందంబునఁ గొండఱు సామ్రాట్పరివారు.

చ. ఆసమగసాహిత్యలోలో నభినయమ్మును మెప్పఁ సహాయమూని మా
నసములు పోటీ సల్పఁగ మనమ్ములనెంటనె యిందిరాయూని సం
తసమున లేచిపోసఁగ నసూస్యలు రంత్రపుబొమ్మలైరి నీ
పసఁ గనుఁగొన్నమాత్రిన సెబాసు ! సెబాసు ! సగోజలోచనా. ఓ

శా. భోపంబా ! సొగసా ! గసపత్సిరమా ! పాండిత్యసంపర్భమా !
హావంబా ! స్వకపోల కల్పనములా ! వ్యంగ్యప్రధానత్వమా !
నీ వేపండితునొద్ద నేర్చితివొకాణీ నీరజాతేక్షణా !
యీవే రంభవుగాక రంభయన వేఱే లేదు చర్చింపఁగన్. ఓ

ప. ఇదియునుం గాక.

సీ. ఆబాల నసుర క్తినంది మాఁడనివారు చూచి మోహాబ్ధిలోఁ జొరనివారుఁ
జొచ్చి మీరునిబాధ సొక్కి వాల్గనివారు వాల్గి లోపల సిగ్గువడనివారుఁ
బడియును వారలబసకుఁ జననివారుఁ జనియు "మామాట" యంచననివారు
నని విశులత్వంబుఁ గనకయుండినవారుఁ గని మదిలో నీశ్యఁ గననివారు

తే.గీ. నూటి కొకరైన నచ్చటి నీటుకోడె
కాండ్రిలో మందునకునైనఁ గానరారు;
పెద్ద పెద్దల మనములే బిగువు చెడఁగ
వారలకు నట్లులుండు టబ్బిమ్మ గాదు. ౧౧

వ. ఇది యిటులుండ నమ్మేదిత యేసమయమ్మునసైన వీలుగా
నదను తటస్థమైన యపు డమ్మధునూదనుతోడ హాస్య మొ
ప్పిదముగఁ జేయుఁ గన్గొలుపుఁ బ్రేమ ఒలిర్పఁగ గోట గీటుఁ దా
బదు లొనరింపఁ డాతఁ డొకపట్టునసైన నదేమి చిత్రమో ! ౧౨

వ. ఇట్లు వివాహంబు సలక్షణంబుగాఁ జేసికొని పెండ్లిచాలేఁ నయ్యపసరమ్మునం
దత్పురసమీపమ్మున:

సీ. రాజ్ఞదీతరణతంత్రాళుపాంథాహూతనావిక ప్రతిసచో రావకంబు
ఆనీయమానమీనాకులీభవదనేకనాయకరధీన రాపులంబు
అంతకీపాగతానంతగోగోపాలకాయస్రనద్వారికణగణంబు
వికసత్కుసుమపుంజవిహారమాణనవీనమలయమారుతపోత్రయమానితంబు

తే. గీ. అపరగోధోవిహారాగతాసన్నాన
హూణమిథునావలోకనాహూయమాన
హాలికాన్యోన్యభాషణవ్యాకులంబు
చేతము గరంచు నొక్కుథునీతటంబు. ౧౮

తే. గీ. కాననగుటయు వారు భాస్కరుఁడు చరమ
గిరి సమీపమ్మునకుఁ జేరనరుగుటయును
దత్తరమ్మున నాక లందఱును నెక్కి
దాఁటసాగిరి నావికుల్ దాఁటఁజేయ. ౧౯

తే. గీ. "వారకాంతనుగూడ నీరంటివాసి
కర్మమా" యని వారుణి యధికకోప
శోణదృక్కోణయైతన్నుఁజూచుకతన
నో యనఁగ సూర్యుఁ డారుణ్యమొందె నంత. ౨౮

తే. గీ. పద్మినీకాంత యపరదిగ్భామఁగూడఁ
గాఁ జనెడి కాంతుఁ తా బలాత్కారముగను
లాగ, జాఱిన రక్త చేలం బనంగ
సంజకెంజాయ గోఁచె దిక్సంధులందు. ౨౭

తే. గీ. వారకాంతను దవిలి తా వసువిహీనుఁ
డగుచు నిచ్చోటనిఁక నుండఁదగ దటంచు
వ్రీడచే సూర్యుఁ డస్తాద్రి వెనుకఁజేరె
రిక్తులకు వారకాంతలు రిపులు గారె ?

శా. జాఱె సంజ, పతత్రిసంఘములు వృక్షవ్రాతనీడమ్ములఁ
దూఱె, హాలికజాతి యిండ్లకడ కత్యుచ్చైరయం బొప్పఁగాఁ
జేరెఁ, మన్మథుఁ డాశుగమ్ములను నిస్సీమప్రభావమ్మున
న్నూఱె; భర్తలరాఁక చిత్తసరణిఁ గోరెఁ వధూసంతతుల్. ౨౬

సీ. చోరసంస్తుత్యసాధారణాధారంబు జారసాంగత్యకేదారభూమి
ఘూకలోకాలోకచాకచక్యంజనం బేకాకికోకశోకాకరంబు
దీపావళీమహోటోపసంధానంబు నక్షత్రవజ్రిణాణఫలకంబు
చాక్షుషజ్ఞానపరిశమనాధిదైవంబు కృషికృతతతిసముత్కృష్టవిఘ్న

తే. గీ. మఖిలమార్గాపరోధ బర్హిగ్రహంబు
నుచ్చభూనీచభూసమానోపకరణ
మపరిమేయం బఖిండం బనంతమగుచు
నాక్రమించెఁ దమంబు దిక్చక్రిమెల్ల.

తే. గీ. అచ్చటచ్చట నొకటొక్కటై గణింపఁ
దగిన నక్షత్రము లగణ్యదశ సహించి
తమకు నుపకారకంబగు తమము కొంత
పో నడంచెఁ గృతఘ్నుని పోల్కి నపుడు.

సీ. కమలినీముఖవిలాసముల కెవ్వాని దీప్తిప్రచారంబు నుప్తిప్రదంబు
కైరవిణీవక్త్రికలన కెవ్వాని యాగమన మవ్యభిచారకారణంబు
చంద్రికాపక్షితృష్ణాప్తావ్యాధి కెవ్వాని ప్రాప్తి నిర్వ్యాజదివ్యౌషధంబు
కోకీమనోనంతశోకాబ్ధికెవ్వాని యుదయంబు పర్వచంద్రోదయంబు

తే. గీ. మానినీజనమానహీనూని కెవని
రాఁక నళినీమనోనాథురాఁక, వివహీ
జనుల కెవ్వాఁడు ప్రత్యక్షశమనుఁ డాతఁ
డుదయమందెను జంచ్రిఁ డత్యుచ్చుఁడగుచు. ౧౯

తే. గీ. ఇటుల నెన్నెల లెల్లెడ నెసక మెసఁగి
గచ్చు చేసినయట్లు జగంబు మెఱసె
నదిని దరియించి సాము లందఱు నపేక
మార్గముల నేగ సాఁగి రమందగతుల. ౨౦

తే. గీ. అన్నదీతీరసౌభాగ్య మగసికొనుచు
మోదమందుచు నమ్మధుసూదనుండు
తా నొకఁడ యేగుచున్న యత్తటిని బాల
వెనుకఁ జనసాఁగె నిదివేళ యని తలంచి. ౨౧

సీ. ఒక దాటియు బనారసుకండువా దాటి గబ్బిగుబ్బలకాంతి గతు తిడుగ
గాగరా దాటి పైఁ గట్టుపుట్టము దాటి తొడలయందం బడావడి నొనగ్గఁ
గర్ణమ్ములను దాటి గండస్థలము దాటి కమ్మలకాంతి యగాగడముఁ గాంప
దలదాటి మొలదాటి తఱ్ఱుమీ మొడిమేల్మిబంగాయజడ బరాబరులు సేయఁ

తే. గీ. బాళ్వాగతవృక్షగళితపుష్పపర్కీర్ణ
మై శుకపికాళికలకూజితాభిరామ
మై మలయమారుతోపేతమై తనర్చు
నట్టి యాయేటియొడ్డున నరిగి యరిగి. ౩౫

సీ. చెట్టుచెట్టునకు విచ్చినపుష్పజాలంబు వర్షించు వలిపిల్లవాయువులకు
నడుగడ్డునకుఁ బల్లవాంతరమ్ములనుండి కెరలి పైఁ బడు చంద్రికిరణములకుఁ
దేపతేపకు దిమ్మదిరుగ జుమ్మని మోఁదఁబడి హళాహళిసేయు భ్రమరములకు
మాటిమాటికిఁ గామమంత్రముల్ తెనిఁగించి విప్పిచెప్పెడి శుకపికములకునం

తే గీ. గెరలి యన్యోన్యమును రతిక్రీడ సల్పి
కోరికల కీరిక లొసంగు శారికలకు
ధైర్యమును ధారవోసి తత్తటమునందు
మెల్లమెల్లనఁ బరుగిడుఁ బల్లవోష్ఠి. ౩౬

శా. వన్నెల్ గుల్కెడి నవ్వునెమ్మొగముతో వాలారు లేఁజూపుతో
సన్నంబై యసియాడు నెన్నడుముతో జాలైన చన్గ్రోయితోఁ
గన్నుల్ చల్లఁగఁ జేయఁజాలు వగతోఁ గంపించు మైదీవతో
వెన్నాడంగల వేణికాభరముతో వెన్నాడెఁ దా నాతనిన్. ౩౭

సీ. చిన్నివన్నెలమోముచెల్వ వడ్డి కొసంగు చిన్నారిపొన్నారి చెమటదాని
వాయాసమున నొప్ప లల్లనల్లన నార్చుశ్రీయుతంబగు కన్నుఁ దోయిదాని
నొలయు నిట్టూర్పు వాయువులచేఁ దబ్బిబ్బులై యుబ్బు పెన్గుబ్బ లమరుదాని
గరఁగి నీరై నాసికను జాలువాఱుసిందూరంపుతోరంపుసోరుదాని

తే. గీ. గలకలధ్వనుల్ లొలయఁ జొంకమ్ములికొఱి
జాఱు మొలనూలుగల కటిస్థలముదాని
గండియున్నట్టి పాదయుగంబు దాని
గనియె మధునూదనుండు వెన్కఁబను బిరిగి. ౩౮

క. కనిసంతసె తనమనమున ఘనమైన వికారకీతి గనుపట్టుటయుఁ
దనలోఁ దా నిట్లని యనుకొనియెఁ సమస్తంబు నెఱుఁగు కోవిదుఁ డగుటఁ. ఱ

సీ. పగలు భార్యను బట్టి పడఁగొట్టు ముకోఁపి భృత్యుఁడై చరియించు రేయియందుఁ
బగలు స్త్రీ యన శత్రువుగఁ జూచు విజ్ఞాని నిశియందుఁ బరమాత్మనియతిఁజూచుఁ
బగలు సన్న్యాసమే "బహుబా" గనెడి కాంక్షి రాతిరి తనభాగ్యను స్మరించుఁ
బగలు "వివాహంబు పద్ధుస" ద్దుపట్టి పెండ్లికై రాత్రి పేర్మిగొలుపుఁ

తే. గీ. గాన నెటువంటివాఁడైనఁ గాని రాత్రి
యేకతమ్మిన స్త్రీగాఁ జొక్కె నేనిఁ
దత్తరం బంది పగవశాయత్తుఁ డగుదుఁ
గోర్కె లిగురొత్తఁ బైఁబడుఁ గొరకఁన్నె ? 30

తే. గీ. అనుచుఁ బరిపరి విధముల నతఁడు తన మ
నంబులో నూహసేయు, జ్ఞానంబుగల్గు
వారల కొకపుడ్డు వికృతి చేకూరుఁగాక
యితరులం బోలఁ దుందుడు కెనయఁబోరు.

వ. ఇట్లతండు డోలాయమానమానసుం డగుచు మెల్ల మెల్లన చనుచున్నంత నబ్బాలా
మణియు,

క. పిలిచి యిటులనియెఁ ముగ్గులు గులుకఁగ "మీతోడఁ గలసికొనుటకున్నై నే
నలసి చనుదెంచితిని నావలనైనను జూడ రిది సెబాసన రాదే ?

క. మావారలు కడుదూరముగా వచ్చుచునున్నవారు కావున మిమ్ముఁ
నే వేఁడెద నిచ్చోటఁ మావారలు వచ్చుదనుక మనలుటి కొఱకుఁ. 3ర

వ. అనిన నాతండును బ్రియోఁజెప్ప శేరక వల్లెయని యచ్చోఁ గూరుచుండుటయు
నక్కన్నెమిన్న నాతని పజ్జకుం జేరి యిట్లనియె.

చ. నీరనుఁడ వంచు నెంతయును నాతురి గల్గినవాఁడ వంచు నుం
దగుఁడ వటంచు నిఁక గని యయిఁక గదియాఁన్ గమకింప నాపయిఁ
గరుణ యెసంగ బాయె నిది కాముకధర్మమె ? కోరదాని నీ
పగుస ననాదరింపఁ బగవా ? మగవారల కెందు" నాపుడుఁ. 3ఓ

క. "మగువా ! కాముకులగు సమ్మగవారికి నీవు చెప్పుమాటలు సరిగా
దగుఁగాని మమ్ముబోఁట్లకుఁ దగునా ? చెప్పు"మన నిట్లతనికనెఁ జెలియుఁ.

తే. గీ. తత్కరస్పర్శతన్మృదుతరచలచ్ఛ్రీ
వణములను బీజమునఁ బునర్భవము నొంది .
యంతలోవృద్ధిఁ జెంది కొండంతయగుచు
నాతనికిఁ గోరిలోనఁ బ్రత్యక్షమయ్యె. 43

సీ. నడచునేకాని యానడచు మార్గం బేడ కేగునో యాతని కెఱుక లేదు
చూచునేకాని యాచూచు పదార్థము లెవ్వియో యాతని కెఱుకలేదు
తలఁచునేకాని యాతఱిపులో సంగతి యెద్దియో యాతని కెఱుక లేదు
నవ్వునేకాని యానవ్వు నవ్వుట కేమి హేతువో యాతని కెఱుకలేదు

తే. గీ. పలుకునేకాని పిలిచినవార లెవరో
యెంతమాత్రము నాతని కెఱుక లేదు ;
ఏమి సెప్పుదు ! నంతలో నింత యయ్యె
నాతని యవస్థ యా రఘుకేతు పలన. 44

క. వివిధములగు సందియములు వివిధములగు కోరికలును వివిధగతులఁ బెట్
గవిసి కొలువంగ నాతఁడు భవనమ్మును జేరె నిల్లపడిన మనముతోఁ. 44

ఉ. చందురుఁ జూచి యుల్కిపడుఁ, జల్లనిగాలికి నెట్టఁజెందు, నే
చందమొ నందముం గనఁగనైఁపడు, నిద్దురఁజెందనోపఁ డా
సుందరిచందముఁ మదిని జొన్పి యనాగ్యమునైన కోరికల్
సందడిఁ జేయ మందుని పసందునఁ గుందుఁ గవీంద్రుఁ డెంతయున్. 45

ఉ. "వేసవి మల్లెమొగ్గలకు వియ్యపురాలు రదాళి, నాసలో
వీసము గాదు గంధఫలి, వేల్పు విటూరుల తోడికోడ లా
రా ! సఖి, దానిఁ బోల్పఁదగవా ? యితరాంగనలఁ, జెబాసు ! బా
లాసతిఁ బోలఁగల్గు నవలా భువిలో నహి లేదు లే" దనుఁ. 46

వ. అని పట్టరాని తమకమ్మున.

శా. వెన్నఁ జెంపలగొట్టు మైనునుఁగుతో, విందైన కెమ్మోవితో,
సన్నల్ సేసెడి ముద్దుకన్నుఁగవతో, జూపైన పయ్యంటితో,
గన్నేరంబువు గాగరా సొబగుతోఁ గామించి దోఁచెంచు నిఁ
గన్నారం గని ముచ్చటాడఁగల భాగ్యం బెన్నఁడో ? మోములీ. 47

సీ. పలు కొక్కటియె సేయుఁ బదిపందల వరాలు వాలుఁజూపులు రెండువేలు సేయు
నగ వొక్కటియె సేయు నాల్గువేల వరాలు విఱ్ఱివీఁగుట లాఱువేలు సేయుఁ
బద మొక్కటియె సేయుఁ బదివేల వరహాలు లావణ్య మది యొకలక్ష సేయుఁ
బలుసోయగమె సేయుఁ బదిలక్షల వరాలు కులుకుగుబ్బలతీరు కోటి సేయు

తే.గీ. ముద్దుగులికొడి నెమ్మోము మూఁడుకోట్లు
నాససోఁబగెన్న డెబ్భదినాల్గుకోట్లు
నుదుటి సిందూరనామము నూఱుకోట్లు
నీకు వెలఁజెప్ప లక్ష్యమే? నీలవేణి. ౬౦

*కలికిరో! మెత్తనై యలరు నీ మేనొక్కసారి గిల్లినఁ బాలు గారకున్నె!
యబలరో! ×మించులై యలరు నీచూపులు సోకినంతనె మసిచొక్కకున్నె! ×
పొలఁతిరో! మృదులమై యలరునీ కెమ్మోవి నొక్కినంతనె తేనె చిక్కకున్నె!
చెలియరో! నీదుకౌఁగిలి యొక్కత్రుటియైనఁ బడసిన రస ముట్టి పడక యున్నె!

తే. గీ. మగువ! నీతోడ నొకమాఱు మాటలాడ
సరసకవితావిశేషంబు మెఱయకున్నె?
ముదిత! యొకసారి నీకనుల్ ముద్దుగొనిన
బ్రహ్మకైవల్యపదవి చేఁబడక యున్నె? ౬౧

సీ. తడబాటుచేతఁ జే యొడిసి పట్టి 'కటాక్ష ముంచుమా' యన నాలకించనైతిఁ
దుమ్మిన విచ్చు తుందుడుకు గుబ్బలఁ గౌఁగిలించఁ బూనిన సమ్మతించనైతిఁ
గలకండకన్న మిక్కుటమైన రుచిగొల్పు కెమ్మోవి రుచులారగించనైతి
వెడవింటివాఁడు ఱువ్విన బాణములఁ జాల వగలఁ బొందిన జాలిఁ దగులనైతిఁ

తే. గీ. బవలుచెయి వట్టి పిలిచినఁ బలుక కట్టి
చాన నమసస చీఁకటిలోన నీలి
చీరఁ గట్టినతటి సన్నఁజేయు నెట్టి
పగిది నేఁ గోలుపోతి దైవంబ! నేఁడు. ౬౨

చ. కనుఁగవ కింపు గల్గి తగు కామకలాభ్యసనంబు గల్గి యా
వనమున లేత యయ్యు రసభావనములం గడుఁ బెద్దయై తనం
తన వలపున్నదైన వనితామణి యెవ్వనికబ్బుఁ? బాల్యభవం
బునఁ దులలేని పుణ్యములు పూవులు పూచి ఫలింప కుండినన్. ౬౩

చ. జిలిబిలిపల్కులన్ సొగసుఁ జెక్కిడి ముద్దులుఁ దారుమారులన్
వలపులచోద్యములో మిగుల వన్నెలుఁ జిన్నెలుఁ గల్గుకొంగిలిం
తలు బ్రీతిమాలుటల్ కసరి తప్పులువట్టుటలుం దెలంగుకొం
తలరతమే రతంబు ; మఱి తక్కినవెల్ల రసాతిదూరముల్. ౬౮

చ. పలచినలేమఁ గూడుటయె భాగ్యము, భార్యలపల్లఁ బత్నిఖిం
బలవడ ; దన్యకాంత లనఁగా, మఱి తల్లులటంటినారు ; వే
శ్యలకిది సున్న ; యొక్కయెడ సంభవ మంచిన నట్టివేశ్యతోఁ
గలయుటకన్న వేఱొకటి కల్గునె ? స్వగతము నోహ్మముక్ భువిక్. ౬౯

ఉ. తానటె, వేశ్యకాంతయటె ! తానయి తాఁ దనుగోరు నంట ! యొం
తేనియు ముద్దులాడి యటె, యీడును జోడటె ! మానిగ్దొనఁ దా
మానఁ గలాఁడె ? వేయి పయిమాటలు సెప్పఁగ నేర్చుఁగాని ; యే
మైనను దీనిఁ గూడవలదా ? యిలఁ బా గనియించి నంముకుక్. ౭౦

సీ. కలుగనే కలుగదు కలిగె నేనియు ఘాంసిసున కశాస్త్రీగమనము గల్గుఁ
గలుగనే కలుగదు కలిగె నేనియుఁ బండితునకుఁ బరస్త్రీగమనము గల్గుఁ
గలుగనే కలుగదు కలిగె నేనియును రాజునకు బాహస్త్రీగమనము గల్గుఁ
గలుగనే కలుగదు కలిగె నేనియుఁ గవీంద్రునకుఁ బణ్యస్త్రీగమనము గల్గుఁ

తే. గీ. గలుగ దొకవేళఁ గలిగినఁ గలుగు మునుల
కప్సరస్త్రీగమన మని యనుటపలనఁ
గవులకును వేశ్యలకుఁ దప్పుగాదు చెలిమి ;
పొనిలో నపర్యాప్తసిద్ధ మిదికాదె ! ౭౧

ఉ. కోరినదాని మాను టది గొప్పవిశేష, మిఁకట్టిపూరుషుం
డారయ లేఁడు నూటి కొకఁడైనను, గోటికి నొక్కరుండు చే
కూరునొ, లేదొ ? తా నగుచుఁ గోరెడి పూరుషుఁడన్న నెట్టివాఁ
డైన రసజ్ఞుఁడైన జగమునం దపహాస్యతఁ గాంచకుండునే ! ౭౨

సీ. తనకుఁ దానై వండుకొని తిన్న నద్దియన్నంబు గాఁడ్చి సున్నంబు గాని
తనకుఁ దానై వేసికొనిన నయ్యది పీడియమ్ము గాఁదది వడియమ్ము గాని
తనకుఁ దానై పెట్టికొనిన నయ్యది మంచికొప్పు గా దది ప్రాంతచెప్పు గాని
తనకుఁ దానై చెప్పుకొనిన నయ్యది సుప్రతిష్ఠ గా దది యపకీర్తిష్ఠ గాని

తే. గీ. తనకుఁ బానయి పొంద రమ్మనుచుఁ గాంతఁ
గోరునది నోరుగాదు పైజారుగాని
యుపయత్నసిద్ధమ్ముగ నబ్బినట్టి
పొందు లొడఁగూర్చుఁ గాదె పెంపొందు సుఖము ! ౬౯

. కవితయు వనితయుఁ దనయంత వలచి వచ్చిన ముదం బొదవఁ జేయును ; మ
క్కువ లేక బలాత్కారంపు విధమ్మున వచ్చినదియ పో ! దుఃఖమిడుఁ. ౭౦

. ధనకాంతామోహమ్ములు జనులకు స్వాభావికములు జగమున; నెవఁ డీ
ధనకాంతామోహమ్ములఁ గన కుండునో వాని శివునిఁగా నెన్నఁ దగుఁ. ౭౧

. అని మతీయును. ౭౨

. తగునే ? సత్కవిసైన నాకు ధనకాంతాసంగమం, బీపని
న్నగరే ? పండితులైనవారు వినఁ, నాకేమి యగా ? నవ్వినఁ
మగుడ న్నవ్వెద వారి నంచు మది నిమ్మాడ్కిఁ బ్రశంసించు నా !
"తెగితే లింగఁడు రాయి" యంచను జనోక్తి న్నమ్మె నేమో కదా ! ౭౩

. కాంతల నమ్మరాదు నెలకాంతల నంతకు మున్నె నమ్మ రా
దింత విరుద్ధ ముండునె ? ఒహీ ! నెలకాంతకు మోహ ముండునే !
వింత గదా ! జగమ్ములను వేములతీయఁదనంబు, లింతకుం
గొంత మనమ్ములో నరయఁ గూడఁదె ? తుందుడు కింత చెల్లునే ! ౭౪

*. కాంతలమాట నమ్మికొని కంతునికిం గడు లోఁకువై తదీ
యాంతరభావముల్ దెలియ "క్షీరపబొజ్జ" యటంచు నుబ్బుచుం
డెంతవివేకులైన మది నీవిషయంబు పరీక్షసేయఁగా
నెంతయు "కుక్కతోఁకగొని యేటను బడ్డ "విధంబుగాదొకో ? ౭౫

. చేడెలు పిన్నకాలమునఁ జిన్నెలు పన్నెలు లేక యెంతయుఁ
"బూడెదబుస్స"నాకృతినిఁ బొందియు నంతట నీడు వచ్చుచో
బాడుగఁ జేతు రెంత మతిపారగుచిత్తము లైన ; నయ్యయో !
"గాడిదపిల్ల కోమలము" గాదె ? విచారణఁ జేసి చూచినఁ. ౭౬

. "మందులు నెట్టి యెంత మతిమంతుని చిత్తము లైన లోనుగాఁ
గొందురు హారకాంత"లని కొందఱు వల్కుదు రెంతవెట్టులో !

× చుక్కలకొని యేటను బడ్డ ×

మందులు వేఱె యున్నవియే? మాయలమాటలుఁ డొక్కుఁగాఁ జాలక
మంచితరస్మృతమ్ములును మక్కువ చెక్కిలి నొక్కులుఁ బిన్నా. ౭౭

వ. అని మఱియుఁ బశ్చాత్తాపమ్మున.

సీ. గరగరభాడు గాగరవన్నె కుచ్చెలల్ కాళ్ళపై వింతగా గంతులిడఁగ
జిల్లుకంచెలలోనఁ జిక్కి చక్కని గుబ్బలోయి మాటికిని దుంగుడుపు సేయ
మునులనైనను దాసులను జేయఁగాఁ జాలు చూపు లింతనరాని సొబగునీన
గాంగేయసచ్ఛాయ గడతుకొల్పెడి దేహకాంతి చూపులు గుండె గలఁగఁ జేయ

తే. గీ. నెన్నియో వన్నియల గుంపు లీనఁ జాలు
వగవు మొగమున కెంతయో సొగసుఁదెలుప
వచ్చి నాచిత్తము హరింప వచ్చునె గద?
పరువు మరియాదలు దలంప వలదె? కాంత! ౭౬

ఉ. కంతునికేల నొప్పెసగు కమ్మని మామిడి పూలగుత్తినా
నెంతయు నాదు కన్నుఁగవ కింపు ఘటించి యిదేమె? యోసి క
ర్ణాంతవిలోచనా! మనము నర్మ్మిదొంగిలి పాటిపోతి వా
వంతయు శంక లేక, మది నంత యరాజక మంచు నెంచితే! ౭౭

క. ఈవిధమున నతఁ డెంతయు నావేదనఁ జెందుచుండె నన్వనితయుఁ బా
నేవిధి దోఁచక గృహమునకై పగ మొఱఁగిఁ జేరి యాత్మగతమునన్. ౭౮

చ. తలఁచునొకో? మనమ్మున నతండు ననుం గనదానిఁగా, నటుల్
దలఁచిన నేమియౌను? దలిదండ్రుల చాటున నుండువాఁడు నా
చెలిమి గణించి నాగృహముఁ జేరఁగ నెంచునె? యిట్టివానిపైఁ
దలఁపు ఘటించుటే మొదటితప్పిక మాటలు వేయు నేటికిన్. ౭౯

సీ. మొదట నేనన్నచో మొగము నెత్తనివాఁడు క్రమముగా మోమెత్తి కాంచఁదొడఁగెఁ
దరువాత మాట కుత్తర మొసంగనివాఁడు బుజ్జగింతి నుత్తరం బీయుఁ గొడఁగఁగ
బిమ్మట నర్మవాక్యమ్ము లాడనివాఁడు గొంచె మూరిక భాషించఁ దొడఁగె
నటుమీఁద సంస్పర్శ నాదరింపనివాఁడు కేల్వట్టికొనుట కంగీకరించె

తే. గీ. విడె మొసంగిన గ్రహియించి వేసికొనియె
గోటగీటినఁ జాటుగా మాటుకొనియె

మాట లిక వేయు నేల ? నా మాటయన్న
నడుగుడాటు నె ? యిక నగొంత గడచుమీద. ౮-౩

ఈ. అంతకు నోర్వ డాయెఁ బరమాత్ముఁడు, శ్రేయముఁ జెందువారి క
త్యంతము విఘ్నముల్ సలుపు, నంతియకాని యొకప్పుడైన నఁ గా
సంతయుఁ జేయఁబూనఁడు సహాయము, వైరము మూఁకఁ జెల్లు నే?
యింతకు నాకు వానికిని నేర్పడి యుండిన నఁ దప్పిపోవు నే? ౮౪

ఊ. తా నయి కోరు టన్నఁ గడుఁ దప్పిడ మూఁ గది వారకాంత ; కేం
దేనియు నద్దియుం గలిగెనేని సెబా సనిపించుకొన్న మే
లౌ ; నది యట్లుగాక యిటులైనను వే టేఁక జెప్పనున్న దే ?
లేనిది లేక యుండ సరిలేమలు నవ్వుటయుం దటస్థమా. ౮౫

క॥ ఇటుఁ గుటిలాలక మనమున గుటగుటమను, మారు మూఁఱుఁ గువలయమిత్రుం
బెటిలి పడఁ దిట్టు, నళులను గటకట మని పండ్లు గొఱికి కసరు విసువుచే. ౮౬

తే॥ గీ॥ యామినీగోపకామిని యాకసంబ
నెడిఘటమ్మున జ్యోత్స్న యనియెడి పెరుఁగు
దరచి చేర్చినవెన్నముద్దయన నంత
వెడలెఁ దెల్లనికాంతితో వేగుఁజుక్క. ౮౭

సీ. ఏచరణాయుధం బింపు మీఱఁగఁ బాణిని యతికి హ్రస్వాదినియతిఁ దెల్సె
నేచరణాయుధం బాచారివిపన్నిత్యస్నానదైవజ్ఞతను వహించె
నేచరణాయుధపాత్రిచర్యరూపుఁడై హరి నిశీథము వేకు వనఁగఁ జేసె
నేచరణాయుధశ్రీచేత శూలి పితాపురమ్మున నుండెఁ గాఁపురమ్మ్ర ౮౮

తే. గీ. అట్టిచరణాయుధసమాజ మఖిలజార
చోరులకు గుండెలో దిగుల్ బోరుకలఁగ
ఉఉఉఉఊఊ యటంచు నత్యుచ్చరీతి
గూయసాఁగెను దమతమ గూళ్ళ నుండి. ౮౯

సీ. జాతిపోయిన నీవి సపరించి సవరించి కులుకుగుబ్బల నొకఁ గుదుపపఱచి
వీడిపోయిన కొప్పు బిగువుగా ముడివైచి సొగసుదుప్పటి మేల్ముసుంగు వెట్టి
చెలికానితోడను జెప్పలేకే చెప్పి మోహమ్మున మఱొక్కనుద్దు వెట్టి
చనలేక యొకకొంత సాఁగి వెన్కకుఁజూచి మనములోఁ గాఠిన్యమును వహించి

తే. గీ. సంతసం బొక్కపైపు విచార మొక్క
పైపు బెనఁగొన నీలాటిపనుల నోన
రింపఁగా వలెనని నక్క యేలకాయ
రీతిఁ గని చనె జారనారీజనంబు. ౪౯

చ. చనుటకు నుద్యమించుఁ, "జన శక్యముగా" దని పవ్వళించు, నిం
చినతమిఁ గౌఁగిలించు చెలిచేతుల దూరముగాఁగ నుంచుఁ, జ
య్యనఁ దల వంచు, నున్నరని యాత్మ విచారమునంగు ముంచుఁ దా
వనితను బాయునప్పు డొకపల్లవుఁ డుల్లము తల్లడిల్లఁగన్. ౫౦

చ. వలపు దలిర్పఁగాఁ బ్రియునివక్షమునం బవళించి నిద్రచే
నలసత గానుపింప వెలయాండ్రు కలల్ గులుకంగ మేలుకొ
ల్పులఁ దగఁ బాడఁగా నిదురపూనికతో విరుపూని లేచి సం
దులఁ గడుగోప్యమై తనయత్రోనలఁ బోయిరి చాటుపల్లవుల్. ౫౧

తే. గీ. లేపి పల్లవులను బంపి, లేతపాల్యా
మలరు తమకన్నియలఁగూడ మెలఁకువనఁగనఁ
జేసి వీణియశ్రుతిఁ జేసి చెప్పఁ దొడఁగి
రపుడు గీతమ్ములను వృద్ధలౌ గణికలు. ౫౨

సీ. కించిద్వికసదబ్జచంచదంచచ్చంచరీకదంపతుల సస్పృహులఁ జేసి
సమరతావధిఁ బృథక్ఛయాస్వాపద్దంపతుల నొక్కశయ్యపైఁ గలయఁ గూర్చి
యుపరతక్రీడామహోత్సవాలసకామినీకుచస్థలఘర్మనీర ముడిపి
సంకేతితస్థలస్థనవపరిసవతల్పగతపరీమళముతోఁ గలసి మెలసి

తే, గీ. అమితతృష్ణార్దితభుజంగసముదయప్ర
మదవిధానాతికుశలసంపదలఁ బొదలి
మలయనిలయపటీరదుర్గివలయనిలయ
మారుతములు పరిభాతసంపదలఁ జెలిమి. ౫౩

తే. గీ. తత్తదుద్యానవనఫలతతులు మెసవి
యిసుఁడు రాఁబోవుచున్నవాఁ డనియెఱింగి
పరువుపరువున నన్నియుఁబక్షి గట్టి
తమతమ నివాసములకు ఘూకములు నేఁగె. ౫౪

తే. గి. కర్మమునగా జాఱె రాత్రి, సరస్తటపరి
దేశములఁ జేరి రెల్ల వైదికవతంసు,
లరుగఁజొచ్చిరి పాంథులు దురముదనరఁ,
దాగక లడంగెఁ, జంద్రుఁ డస్తగుచియయ్యె. ౯౪

సీ. సంధ్యానీపరి పితాపాసన శౌచయం బాప్తనిత్యాగ్ని పాపోచ్చయంబు
కోపప్రయాగమాస్తోకమూహాత్మ లం సనసీమానికిఁ బెద్దకాసుమెకము
సురతసంతోషవిస్ఫురణమ్మునకు సామ మనఁగ తాపమ్మున కౌసధంబు
ఆవాలముల పన్ను లార్జించు కరణమ్మ్ శోకకటి పాటి చీఁడపురువు

తే. గీ. భూసనజాతంబు లేయెడఁ బ్రోచుపోరిడ,
మూఁడుమూర్తులు నివసించు మేడ, జగము
పాలిటి సులోచనం, బహార్పతి కర్మమ్ము
గా సుదయనుంచెఁ గన్నులకఱువు దీపి. ౯౬

తా స్నానంబుల్ పచరించువాఁడ జపముల్ సంధించువా రగ్నిసం
ధ్యానంబుల్ నెఱవేర్చువారుఁ దరణిం బ్రార్థించువా రాత్మసం
ధ్యానంబుల్ పొసఁగించువారు నిగమధ్వానమ్ములం జేయువా
రానంబాబ్ధినిఁ దేలువారలును నై రడ్డెల్లరుఁ వైదికుల్. ౯౭

తా. పాత్రితకృత్యములఁ యథోచితముగాఁ బాటించి పాత్తమ్ములఁ
జేతం బూని నవీనపాఠమును నిశ్శేషమ్ముగాఁ జూచి తా
మా తాత్పర్యము గొంత కొంత మదిలో నానించి విద్యార్థు లెం
తో తాత్పర్యముతోడ దేశికులఁ గన్గోఁ బోయి రప్పట్టునఁ. ౯౮

క. మాద్దల్యసగోత్రిభవా ! సాద్గుణ్యవిచార ! ధనదసమధికవిభవా !
హృద్దతభవా ! సుకవితావిద్దణ్యప్రౌఢనా ! పరివీణాగ్రభవా ! ౯౯

క. గణనాతీతగుణప్రచణ ! కవితారమణ ! సరససాహిత్యరసో
ల్బణ ! చరణాయుధరూపత్రిణయనపదసేవనాగురీణభుకీణా ! ౧౦౦

స్రగ్ధరా. కామమాంబాలసద్గర్భ హేమమణీదామముక్తామణీ ! ధామభాస్వన్మణీ !
సోమధామోపలస్యూత సౌధాంతరాధామరాజద్ధరిత్రీప్రభాగోదయా !

ఇది.. శ్రీ తిరుపతి వేంకటేశ్వరప్రణీతంబైన కేవలకల్పితంబగు శ్రవణానందంబను
మహాప్రబంధమునందు తృతీయాశ్వాసము. శ్రీ శ్రీ శ్రీ.

శ్రీరస్తు

శ్రీమత్పరదేపతాభ్యోనమః

శ్రవణానందము

చతుర్థాశ్వాసము

క. నూత్నప్రఖ్యాతిజితప్రత్నధరానాథమంత్రిరత్న ! సుకృతకృ
ద్యత్నధృడచిత్త ! వేంకటరత్నామాత్యమణి ! విబుధరాడ్రాజమణీ ! ౧

వ. అచధరింపు మనంతరంబు. ౨

క. వెల్లన మేల్కాంచి యతండుల్లములో నుండు వికృతి యొరుల కెవరికిం
దెల్లము గాకుండఁగ సంఫుల్లపదనుఁడగుచుఁ గాలమును గడపుచుండెడిన్. ౩

క. ఏదియుఁ దోఁచక కడుఁ బెంపేది ముదముఁ దక్కి "యెట్టు లీమోహాజలం
బీదుఁడుఁ గర్తవ్యం బిఁక నేది ?" యని మనమ్మునలోన నెంతయు మగతోఁ. ౪

ఉ. ఈవిషయంబు మానుకొనుటే కడు సౌఖ్యమటంచు నెంచి తా
నావిధిఁ జేయ నిశ్చయము నందిన యంతనె మోహమగ్గలం
బై వెనువెంట నంటు ; నటులైనను జేయుదు నన్నతోడనే
భావము వేనవేలు ప్రతిబంధకముల్ గనఁ జేయు నెంతయున్. ౫

క. మానుదునా ? చేయుదునా ? మానుదుఁ జేయుదు నటంచు మల్లాడి యొగిన్
మానిన విచార మొక్కఁడె, పూనియొనర్చిన విచారములు వెక్కలుగా ! ౬

క. అని తనమదిలో ననుకొనియును బుద్ధినిఁ దిగిప్పలేక యొగి నుత్తర మ
క్కునకాంగికి లిఖియింపుటకును బ్రారంభించెఁ గొంతకొంత తెగుపతోఁ. ౭

మ. రణదుద్యన్మణికంకణక్వణజిత ప్రద్యుమ్నకంఖాణికిన్
గణనాతీతకలాలసద్రమణికిన్ గాదంబినీవేణికిన్
గణికోద్యన్మణికిన్ ప్రశస్తతరరేఖాపాణికిన్ బాలికా
మణికిన్ వక్త్రజితాబ్జశీతఘృణికిన్ మాద్యత్పికీవాణికిన్ ! ౮

క. అనవద్యయాపనోపయ,ఘనరసికసమాగమాధికసుఖోదయసం
దనధనములు గలుగఁగ దీ,వన లిడి నా వ్రాయు వాఁతవల నెట్టి దనఁ ;—

క. కడుమాటలేల ? విను, లోఁగడ మాకుఁ గలానిధిత్వకారణమునఁ జం
ద్రుఁడు బంధుఁడు నీకైకడ ! బెడిసెం బంద్రునకు మాకు విమలేందుముఖీ ! ౧౦

క. కలువలరేనికి వేఁడిని, చిలుకకు విశ్వాస, మగ్నిశిఖికిను శైత్యం
బలపడునుగాక, నెలకాంతలకు వలపు గలుగుటిది వినఁబడదు కదా ! ౧౧

తే. గీ. అట్టి గణికాకులమ్మునఁ బుట్టినట్టి
దానవే కద ! నీపును దరుణి నీకు,
వలపుగలదన్న మూర్ఖునివంటివాఁడె
నమ్మ నేరఁడు ; నేనెట్లు నమ్మ నేర్తు ?

క. నిజమయిన వలపుగలుగని గజగామినిఁ గవయువానికన్న నధముఁడీ
త్రిజగతి లేఁ ; డదియ యనంగరాజను రసాభాస మనఁగఁ గాంతామణిరో !

క. ధనమును గులమును వృత్తంబును రూపముఁ జూతు రెందు బోటులు ; మీలోఁ
బని లేదు తక్కినవి యొక ధనమె ప్రభానమ్ము గదవె దరుణీమణిరో !

తే. గీ. కోరితివి నన్ను ; నాబోఁటి ధీరుఁగోరి
యేమిసంపాదనముఁ జేసిదే లతాంగి ?
ధనము గల్గినవాని నొక్కని వరింపఁ
దగు నదియె కాదె నీకులధర్మ మరయ ?

క. ఇది యంతయు నీమదిలోఁ బదిలముగా నూహ చేసి వ్రాయనలేఁ జుమీ !
తుది నిష్ఠురంబు కన్నను మొదటనె నిష్ఠురము మెఱుఁగు పూర్ణేందుముఖీ ! ౧౮

క. అని వార్సి పంపె నంశుల దినకరుఁ డస్తాద్రి కేగెఁ దిమిరము ప్రబలెన్
వనజాహితుఁ డుదయించె మదనుఁడు పథికసతులమనముఁ దల్లడపఱచెన్. ౧౯

క. ఏమియుఁ దోఁచక యప్పనితామణి యున్నంతఁ గమ్మ తారసిలుటయుం
బ్రేమ దలిర్పఁగఁ జూచి మహామోదముఁ జెంది తల్లి కంతయుఁ జెప్పెన్. ౨౦

వ. తల్లియు సంతసించి "జాగు సేయక వినయపూర్వకమ్ముగాఁ బ్రత్యుత్తరముం
బంపు" మని చెప్పటయు నక్కన్నెమిన్న. ౨౧

క. ఏమని వార్సియిదు నీతని ? కేమని వార్సినను నీత డియ్యకొను ? నటం
చీ మాడ్కిని యోజింపుచుఁ దామెల్లన నిట్లు వ్రాసెఁ దగు నైపుణితోన్. ౨౨

వ. శ్రీమదుభయవేదాంతప్రవర్తకులగు మధుసూదనాచార్యులవారి సన్నిధికి గాను రాలగు బాలామణి సాష్టాంగంబు లొవర్చి కుశలోపరి వారిసికొను మనని ౬౧

క. నిన్నటిరాతిరి నుండియుఁ గన్నులుదీసికొని యెదురు గనుఁగొనుచును నే
నున్నతకీ కిరి లంజిన విన్నాణపుఁగమ్మ మదికి వేడ్క_ గాసంగెఁ. ౬౨

శా. తాపంబాఱె, విచారమా సడలెఁ, జిత్తంబునా మహానందసు
ద్యాపారమ్యముఁ గాంచె, దైన్యగుణమా దొదవ్వులంజేరె, నా
శాపాశం బతిదీర్ఘమై భవదపేక్షక్ వృద్ధిబొందించి యూ
టోపప్రక్రియ నొప్పెఁ బూవిలుతుబంటుల్ నాకు బంధైరిఁకన్. ౬౩

క. ఇందుకు సందియమును మీరండుం బనిలేదు మీరలంపించిన క
మ్మందగఁ గైకొని బ్రిహ్మానందభరితురాల నైతి నానాగతులన్. ౬౪

క. మిముఁగోరినదెందులకో తమ రెఱుఁగుదు, రే నెఱుఁగుదు, ఁపమోఱుంగుఁ
సుమబాణుఁడెఱుఁగు నిది నిక్_ము మీసందియముఁ బాపఁగా నేనుందునే ?

ఉ. నాయెడఁబ్రేమ లేనికతనం దమకన్నియు సందియమ్ములే
పాయక తోఁచుచున్నవి సెబా! సిఁక మిమ్మున నేల? మీమనఁ
బా యరవిందసంభవుఁడె యట్లు లొనర్చిన యప్పు, డింతకుఁ
గాయజుఁ డేమిసేయ సమకట్టెనొ? మీమదిఁ ద్రిప్పనేర్తునే. ౬౫

క. "రవి కెఱుఁగరాని దైనను గవు లెఱిఁగెద" రంచుఁ జెప్పఁగా విందును స
త్కవులైన భవాదృశు లొక యువిద మనస్థితి నెఱుంగు టొకకష్టం బే? ౬౬

ఉ. కోరిన యంతమాత్రమునఁ గోరికతీరు గ్రహించి యెక్కుడౌ
గౌరవబుద్ధిఁ జూచి కనుగందఁగనీక సమస్తరీతులం
జేరికఁ జేసి పంతమును జెల్లఁగఁజేసెడి నాయకుండు చే
కూరఁగ నోఁచినట్టి సుమకోమలి నోము లవెట్టి నోములో ! ౬౭

ఉ. ఏలిన నేలుఁగాక జగమెల్లను, రూపమునందు మన్మథుం
బోలిన బోలుఁగాక ; పలుభూషలు వెట్టిన బెట్టుఁగాక ! యే
కాలమునందుఁ గాని రసికత్వపు సంపదచేఁ గవీంద్రుఁ డిం
బోలెడివార లీ జగతిఁ బుట్టి రటన్న ప్రసిద్ధి వింటిమే ? ౬౮

చ. కవులొనరించు గ్రంథములఁ గాంచిన వారలె యెక్కుడౌ రస
జ్ఞవరులమంచు నిక్కెదరుగా ! యటువంటి పరిబంధములో విలా

సవిధి గచించు నట్టి కవిచంద్రుల కెట్టి రసజ్ఞతావిశే
షవిలసనంబు గల్గునో విచార్యము గాదె స్వతంత్రురాలికిన్ ! 30

చ. ఇదియొక కారణం; బీదియు నిట్లనె యుండఁగ నిండు ; మీకుఁ జె
ప్పఁదగినచానఁ గా, నయినఁ బల్కఁద, నొక్కఁతె కొక్కపూరుషుం
గదిసిన యంతమాత్ర మది గల్గును, వేలొకఁడంతకన్నఁ దొం
బదిపదిరెట్లు లెక్కఁడగు వాఁడయినఁ మదిపుట్టనేర్చునే ? 31

ఊ. కావున నీక్షణంబ తమకమ్మున వచ్చి యనుగ్రహించి నన్
బ్రోవఁగఁ గోరెదం దమకుఁ బుట్టెడి శంకలకున్ సదుత్తరం
బీవల నిచ్చెదం, గడుఁ గృపాకరులై క్షమియింప వేఁడెదన్
దైవము సాక్షి యింతయును దథ్యమటంచును బ్రాసి పిమ్మటన్. 32

చ. రవి మెఱుఁ గాయె నక్కలుపరాయనికన్న, నిదేమి పాపమో
పవనునికన్న నామదికిఁ బావకుఁడే మెఱుఁగాయె నక్కటా !
శివశివ ! వేయిమాట లిఁక జెప్పఁగ నేటికిఁ ! జిత్తజాతసం
భవమగు నాయవస్థ భగవంతుఁ డెఱుంగును నేనెఱుంగుదున్. 33

ము. అని బ్రాసి యంపిన నమ్మృదుసూదనుండును. 34

చ. భయము భయమ్ము సంభ్రమము రక్తి విరక్తి నిరాదరాదరో
దయనయముల్ మదిం గదిసి తత్తదుపాఖ్యులఁ బుట్టఁజేయ నొ
క్కయెడ రహస్యరీతి నది గాంచి పతించి తదీయభావని
శ్చయ మొనరించియుం జదువసాఁగుఁ బునఃపునరాదరంబునన్. 35

క. కను మరలంగను మరలంగను మరలంగను నతండు గాంక్ష దలిర్పన్
వనజాయతలోచన లంపిన వార్త ల వెంతకైనఁ బ్రేమాస్పదముల్! 36

తే. గీ. ఇట్టులాకమ్మ్రఁ గనికని యొట్టకేల
కాసరోజాక్షి పొందు సేయంగ నిశ్చ
యించి తగురీతి నట కేగుదెంచుటకును
బయలునెడలె నిశీథసమయమునందు. 37

ము. ఒకకొంతేగును, సంధి యించును ; సముద్యుక్తత్వముం జెందు, వే
ఱొక కొంతేగు, యథాస్థితింగను ; నిరుద్యోగమ్ము వాటించు ; ని

టికిఁ బోతెంచుట కూహసేయు ; నిటులెంతేఁ గంటిమే వింత ! వి
ద్యకచా, హేతు వతండు సంశయ సముద్రాంతర్గతుం డౌటకుఁ ! :౭

మ. మనుజుండై జనియింప రాదు, జనియింపంగల్గినం బాండితీ
ధనుఁడై యుండఁగఁ బోల, వట్లయినచోఁ దప్పేమి ? యన్యాఁడు పుం
స్త్వనిరూఢిం గనఁబోల, వట్లయిన నవ్వాఁ డంగనాకాముఁడై
చనరా దొండెడ, కట్టులైనను రహస్యస్త్రీక్రియల్ గూడునే ? ౨౮

ఉ. " ఎవ్వరు గందురో మఱియు నెవ్వరు వింతురో యేమనందుగా
యెవ్వరు పల్కరింతురో మఁ తేమొ ?" యటంచును సంశయించు వాఁ
డివ్వసుధం బరాంగనల నెట్టులఁ బొందగ నేర్చు ? బోగపుం
జవ్వని పొందుసేయుటయె సాధ్యము గా దటువంటివానికిఁ. ౨౯

క. కఱచెడిపామును మీఁదం బఱచెడి భూతంబు నెఱుఁగఁబడక మనసు ని
బ్బరముగఁ దిరిగెడి గరకరి బిరుదులె పో ! జారకృతికిఁ బెట్టిన పేరుల్. ౩౦

సీ. చూపట్టునట్టివస్తువు లెల్లఁ దనుఁ బట్టఁగావచ్చు వారంచుఁ గాంచకున్నె ?
వినవచ్చునట్టి నిస్వన మెల్లఁ దనుఁ బల్కరించు పల్కఁ లటంచు నెంచకున్నె ?
ఎడనెడ నడచి పోయెడి వారలెల్లఁ దఁ జూచువారలె యంచుఁ దోఁచకున్నె ?
అగుపట్టు నట్టి గృహమ్ములన్నియుఁ బ్రియురాలివే యని శంక నందకున్నె ?

తే. గీ. అహహా ! కొత్తగ వ్యభిచార మాచరింపఁ
బోవుచున్న రహస్యపుఁ బురుషులకుఁ ప
టష్ఠమగునట్టి యీదురవస్థ శతృ
వర్గమునకైన వలదురా ! వలదు వలదు. ౩౨

వ. ఇట్లు సలశయించుచుఁ దునకుఁ జనఁజాలక కాలయాపనంబునకై యొక సుహృ
ద్గేహమ్మునకుం బోయి యటఁ బరుండుటయు. ౩౩

చ. దొరకిన పెన్నిధానమును దొంగల కిచ్చినరీతి, నాతఁ డీ
వరుసఁ బరుండి యుండఁ, గుణవంతుఁ డనం జను నొక్క మిత్రుఁ " డీ
కరణిఁ బరుండఁనేమి ? " యని గట్టిగఁ దన్నడుగంగ నాతఁ డా
దరమునఁ జేతి కిచ్చె నల తన్వి లిఖించినయట్టి పత్రికఁ. ౩౪

క. ఇచ్చి "భవత్తాత్పర్యం బచ్చొత్తిన రీతిఁ జెప్పనగు" నన నతఁడీ
సచ్చరితున కిది తగదని చెచ్చెరఁ బలపోసి హితముఁ జెప్పఁదొడంగెఁ. ౩౫

చ. "కులమును శ్రీాయమున్ యళమున్ గోవిదభావము భాగ్యవత్తయుం
జెలువమున్ సత్ప్రవర్తనమున్ జేతికి మించినయట్టి యీగియుం
గలిగిన మిమ్ము నొక్క వెలకామిని గోరుటకబ్బురంబె, మి
మ్ముల వినినంత నే చెలికిన్ బుట్టకయుండు మనోవికారముల్ ? ౨౬

ఉ. చిన్నతనమ్మునుండియున్ బ్రసిద్ధివహించి జగంబునందు బల్
వన్నెకునెక్కగల్గు తగువర్తనచేన్ జరియించునట్టి మీ
రన్న, మహానుభావులు గదా ? తమబోంటులె యిట్టులైనచో
నున్నటువంటి వార 'లిది యుక్తమొకో' యని సంశయింపరే ! ౨౭

సీ. తల్లిదండ్రులువిన్నన్ దప్పుగా గణియింతు రత్తమామలు విన్న నాదరింప
రూఢిపెద్దలువిన్న గారవింపరు, మాట వినదగువారును వినరు, తనకున్
బ్రాణమిత్రులుగూడన్ బరిభవింపఁగఁజూతు రాలు చుల్కనఁజేసిగాళుచేయున్
దన నవుకరుఁగూడన్ దన్ను హేళనఁజేయు నన్న నన్యులమాట లెన్న నేల ?

తే. గీ. ధనము చెదుఁ, గీర్తి చెదు, దేహమునకు లేని
పోనిచురవస్థ గల్గును గాన విత్త
కాంతలనుగూడువారి కొక్కయెడనైన
నగుపడదు సౌఖ్యము విచార మడుగవలెనె ?

వ. ఇదియునుం గాక ౨౯

సీ. అర్థ మిచ్చినయప్పు డతిగౌరవము సేయు నర్థ మీకున్న మూడంక వేయున్
గాసు లిచ్చిన గాళ్లు గడిగి నెత్తిని దాల్చున్ గానులేకున్న బింకాల జూపు
లంచ మిచ్చినను లాలించి ముద్దులు వెట్టు లంచ మీకున్న జిట్లించు మొగమూ
నగలు దెచ్చినయప్డు వగ లెన్నియో చూపు నగలు లేకున్న నాపగలు నున్న

తే. గీ. చీర లిచ్చినయప్డు హర్షించి చూచుఁ
జీర లీకున్న యప్డు కుంభీంచి చూచుఁ
గంచుకాగడ వెలిఁగించి కనినఁగాని
వలపు గన్పట్టునే వారవనితలకును ? ౩౦

తే. గీ. వన్నెచిన్నెలుగల గొల్లకన్నెముంత
సర్వజనులును ద్రోక్కు బజారుసంత

అందఱును నేగ నేమించినట్టిపుంత
వంతలకు వింతదొంతర వారకాంత. ౫౧

ఉ. ఏరికినైనఁ గూడవు ప్రపేచ్ఛఁ జరించెడి వారకామినీ
చారుకుచోపగూహనవిచారము లన్నియు మొత్త మొత్త మో
దారయశోవిశేషపరిధానవిభూషితసన్నికర్షతీ
వారు లనంగ నొప్పు తపమంటి మహాభ్యుల కైన మెట్టిగుఁ! ౫౨

ఉ. గుణవంతుండనునోట " మండలమూఁడో " యీరడంచుఁ గుధా
గ్రణు లాక్షేపణఁజేయఁబూనుదురు ; బల్కుం బిసి మూబోఁటులుఁ
గణనంజేయ రటంచు మైత్రినిటుఁ బల్కుంబూనితింగాని వా
గ్రణముంజేసి మరల్తురే ? హరిహరబ్రహ్మాదులైనఁ నిముఁ.

క. ఐనది కాదని యునఁగాఁ గానిది యీ ననిపచింపఁగాఁగల మీతో
నేనా, వాదముఁజేయుట ? యేనూఁఅగు నైన మీకు నెదురఁ ? చెపుడీ" ౫౪

క. అని యాతఁడు పలికిన, నిట్లను, "మీతోఁ జెప్పి మంచియగునో, కాదో
వినఁగోరి యడిగితిని మంచి నిదానమ్మ్రిగను మీరు చెప్పఁదిరిసుఁడీ. ౫౫

క. తనకెంత తెలివికలిగినఁ దనకార్యముపట్టుఁ బాసె తగుఁగనుటయొ
ప్పునిపని ; యోగ్యతగలిగిన తనమిత్రుల నడుగుటొప్పుఁ దగపరికెందుఁ.

ఉ. ఇంతియ కాక మీరెఱుఁగరే ? ననుఁ బిన్నటనాఁటి నుండి యీ
వింతలలోని కెన్నఁడును వేడుకఁ జేసి మనంబుఁ జొన్న ; నీ
కాంత యటేమొ కాని ననుఁ గాసిలఁజేయుచునున్న దందుచే
వంతయు మోఁకుఁ దెల్పి తెలియఁ వినఁగోరితి మంచి చెడ్డలఁ".

క. అని యత్తఁడు చెప్పనీత్తులు విని యప్పనిపట్టి నిత్తఁడు విముఖుం డాయెఁ ;
మిన్నులగు మిత్రులు గలిగిన మనుజులు దుర్వ్యసనములకు మఱుగుట గలదే ?

సీ. 'ఇప్పుడే వచ్చునో, యింకనె వచ్చునో' యంచుఁ బలవాకి లిల్లుగాఁ నిల్చి నిల్చి
'వచ్చువాఁడైన నీవఱి కేల రాకుండ్డు ?' నని మనమ్మున శంక నంది యంది
'నేను వారిసిన కమ్మ నిజముగాఁ జూచెనో, చూడఁలేదొ' యటంచు సొక్కి సొక్కి
'రాకుండునా ? యిట్లు రాత్రి యెంతో ప్రొద్దు పోలే'దనుచుమదిబొక్కి పొక్కి

తే. గీ. యున్న కన్నెను మరుబారి నుంచివైచి
స్నేహితునిమాటలకుఁ బ్రతిఁజెప్పలేక

చనక యచ్చోట నిద్రింప సాఁగె నతఁడు
నిదుర యేరీతిఁ బట్టెనో ? మది యెఱుంగు. ౫౯

ఉ. ఇంతకుమున్నె యవ్వనిత యెంతయు సంతస మంది 'మున్మనఃకాంతుఁడు నేఁడు రాఁగలఁడుగా !' యని భూషణభూషితాంగియై
వింతగఁ గేళికాగృహము వేగ నలంక్రియ లీయఁ జేసి యే
మింతఁగఁ గాలయాపసరు నీకు లొసంగెనొ ? యంచు నెంచుమిక్క. ౬౦

చ. వడివడి వచ్చువానిపలె వార్తను బంపియు నంతరాత్మ లో
గడచినమోదమైన నిటఁ గాలిడఁ, డెంతటి సత్యవాది యీ
తఁడు ! నను నింత చుల్కఁగ నెడిక గణియించునె ? వచ్చెనేని, నే
నడుగక యుందునే ? మనసునందలికోపము దీర్పకుందునే ? ౬౧

క. అని కనులు దీసికొని యా
తనిరాకకు నెదురుచూచుతనయం గని నె
మ్మనమున వినువు దనగ నవ్వనజానన తన్ని యిట్లు వలికెం బెలుచక్క. ౬౨

ఉ. ఓతలిరాకుబోఁడి ! వినవో ! నిజ మొక్కరివంటివాఁడు గా
డాతఁడు, వచ్చునే మనగృహమ్మున ? కాతనియందుఁ గాంక్ష నీ
చేతమునందు గట్టిగ వసింపుచు నుండిన నేను డెప్పు నీ
రీతిగఁ జేయు మాతఁడె పరించి గ్రసించు నినుం గ్రమమ్మునక్క. ౬౩

క. చదువను నొకమిషఁ బూని పరితిదినమ్మును నతని సన్నిధికి నేగినచో
మదిఁజనవు పోచ్చి క్రమముగఁ బదునుచెడు న్నిక్కమిది యుపాయము నుమ్మా.

క. ఇచ్చట కాతనిమదిలో నిచ్చవొడమెఁగాని యిచటి కేతెంచెడి యీ
మచ్చట లన్యులు గన్నను జచ్చినచొసగు నటంచు సంశయపడియెక్క. ౬౫

చ. క్రమముగఁ గొంతకాలము గతమ్మ్ర తపస్యామగ్నుఁడై బ్రివర్తనం
బమరినమోదఁగాని "యెపనైనను గాంచెదరే మొ" యంచు శ
క మొదటఁ దోఁచ నెట్టివిటకాండ్రడుగు నన్నులు, డెప్పు డిట్టి క
ర్మముల నెఱుంగనట్టి జనమాన్యులు సందియమందకుందురే ?

తే. గీ. కర్తిమముగాఁ గొంతసన్నుమ్మ గలిగె నేని
విందురందఱు, నావిాఁడ వినుచు లజ్జ;
"నలువగు వినెడివాఁడ నే గనుగొనస్తు,
నడుము మునిఁగెడిజాడ కలనడుగు జలియు".

తే. గీ. ఇటులఁ దనపుత్రికకుఁ గార్యఘటనకు నడుఁ
పాయ మెఱిఁగించి నిద్రకుఁబడియె వృద్ధ ;
అటుల నొవరింప నక్కఁ న్నె యనుమతించి
యెపుడు తెలవాఁయి నని మది నెంచునంత.

ఈ. కొక్కురకొక్కురో యనుచుఁ గుక్కుటములు పలవించె ; నంతలోఁ
జుక్క పొటుక్కునం బొడిచె ; నుందరమంథరగంధవాహముల్
నిక్కెఁ ; దమంబు సుక్కెక్క ; నళినీసతికిఁ రుచు లెక్కఁ ; నొక్కపై
జక్కవ లార్తిఁ దక్కఁ ; జలజప్రియుఁ డెక్కఁ నుదేంద్రుదిక్కుపై. ౬౯

సీ. కలుము లీనెడి కన్నులఁగవ వీధినల్లడల్ నల్లగల్వాలతోరణములు గట్టఁ
గారుకమ్ములు గ్రమ్మఁగాఁ జాలు వేణికారుచులు తుమ్మెదలబారులు ఘటింప
సహజదరస్మితస్వచ్ఛకాంతులు దంతములకాంతిఁగూడి వెన్నెలలు గాయఁ
దళతళల్ మీఱు గుత్తపుఁ జన్నులఁగవ పొంగు త్రోవఁ గన్పడువారిఁదొంగిచూడఁ

తే. గీ. బ్రతిదినము పూఁట కొకసారి పనినిఁబూని
యతని సన్నిధి కేతెంచు నదిమొదలుగఁ
బుస్తకము హస్తమునఁబూని పొలఁతియొకతె
తనకుఁ జేఁదోడువాఁదోడుగను మెలంగ. ౭౦

చ. తమసుతు నూత్నయౌవనవిధమ్ము నెఱుంగరో ! వారకామినుల్
కుమతు లటుం చెఱుంగరో ! చెలుల్ మతి యెంతటివారిసైన మో
హమయులుగా నొనర్తు రను నంశ మెఱుంగరో ! తల్లిదండ్రి లు
త్తము లన థాదె ? వేఱొకవిధం బయినఁ మతి సమ్మతింతురే ? ౭౧

చ. ఒకరకమైన పోవడ మఱొక్క రకంబగు నైకయుక్తి మతిం
గొకరకమైన పైటయము మఱొక్కరకంబగు భూషలుఁ ధరిం
చుక ముకురంబుఁ జూచుకొని సొంపుగలేదని యెంచి, యంత వే
ఱొకటి మఱొక్క టింకొకటియుఁ ఘటియించు నకేగువేళలఁ. ౭౨

ప. అట్లూపచ్చి

చ. చదువను పేరె గాని యొకసక్కఁ పుమాటల నాడుచుండు, సం
తోదనినయప్పుడెల్ల నెవిరాఁ యొకసంగతిఁ దెచ్చి " ఘండీయ్

మొదలె యబద్ధమాడుదురు, మోసముచేతురు వారినమ్మ టొ
ప్పదు నుఁడి " యంచుఁబల్కి తలవంచి నగుచు మొగమెత్తుఁ గ్రమ్మఱఁ. 20

చ. పలుచని పండుటాకులకుఁ బొగుగ నీనెలుదీసి చక్కఁగాఁ
జిలుకలుచుట్టి దొంతరలుచేసి యమర్చి కరాంగుళీదళం
బుల నిటికించి తెచ్చి వలపుల్ మొలపింపుచు నిచ్చి యంతటం
బులుకును జిల్కపల్కులను వ్యంగ్యపురంగు చెలంగి పొంగఁగన్. 21

కా. ఎంచు న్మర్మము లెత్తి మాటికిఁ, దుటాయించుం గనుల్, బల్మిటా
రించుం జన్గవపై చెఱంగు, వల పూరించుచ, నగించుచ, బ్రీళం
సించుచ, మించు మనోవికారమును నూచించుచ, మరుల్ నెంచు ; న
మ్మించుంబోఁడిస్వభావమో ? యతని నమ్మించఁ బ్రయత్నించుటో ? 22

చ. ఎడపక యెల్లవేళ మఱి యెప్పుడు చూత మటన్నఁగాని య
క్కడనె వసింపుచుండుటయు గాని యొకానొకవేళనైనఁ దా
దడయక యింట నుండినవిధం బది యెట్టిదియో యెఱుంగ ద
ప్పడఁతుక, దానిచిత్తమును బట్టిన భూత మదెట్టిదో కదా ! 23

సీ. ఒకమాఱు మనుచరిత్రకథాంశమున వరూధిని మరుల్ సెందు పట్టునను జదువు
నొకమాఱు నాయికాదికచేష్ట లెఱిఁగించు దశమంజరీరసపరిస్పృతిఁ జదువు
నొకమాఱు నభినయప్రికటీకరణచణాభినయదర్పణరసాభిరతిఁ జదువు
నొకమాఱు గానవిద్యోపయుక్తారసంగ్రహముఖ్యగ్రంథసంగతులు చదువుఁ

తే. గీ. గొత్తక్రొత్తలు జూవళీల్ క్రొత్తకొత్త
పదములును గొత్తక్రొత్తలౌ పణ్యములును
నింపు దళుకొత్తఁగోరి రచింపఁజేయు
నేమి చెప్పఁగవచ్చు ? నయ్యింతిచర్య. 24

ఈ. ఆవగలాఁడి వచ్చువఱి కాతఁ డనంతవిషాదవేదనల్
భావమునందుఁ జెందు ; నటుపైఁ జనుదేరఁ గరిమక్రిమమ్మ్రి గాఁ
జేవ మనస్తునం దగులఁ జేయును గాని మనోవికారసం
భావన పైటఁ బెట్ట డఁట ! బాపురె ! యాతనిభావ మెట్టిదో ! 25

ఆ. వె. ఆసరోజనేత్ర యరుదెంచువఱకె స్థ
ళాప మ్మతని, కాళతామనోజ్ఞ

అరుగునంతవఱకే యీమోద మీగతి
నరిగెఁ గొన్నిదినము లంతలోన, ౬౦

ఉ. వేసవి వచ్చె భాస్కరనవీనగవీనమితామితాచ్ఛగు
చ్ఛాసవవాసనైకచలనాకలనాకులనాయికాసము
చ్ఛ్వాసనశాసనాదికృతిరుంకృతిసంకులషట్పదాసనీ
భాసురశుష్కపుష్పవిటపప్రకరప్రతిభాప్రమోదమై. ౬౧

సీ. సూనబాణునికేళిఁ జొక్కి యక్కున ప్రాలుప్రియురాండ్రఁబైటఁచే విసరునారు
విసరినందులకునై కొసరి యింకొకసారి వెడవెడపనుల కొప్పించువారు
నొప్పించినను నొప్పకున్న క్రొన్ననబోణులను "మాబగులు దీర్పు" మనెడివారుఁ
దీర్చుకొమ్మన్న విదిర్చి శయ్యను డిగ్గి చనువారిఁ గని ముద్దుఁ గొనెడివారు

తే గీ. ముద్దుఁగొని ముద్దులను గొంతప్రొద్దుజరపి
మలయవాయువు లీరువురఁ గలఁకదేర్పఁ
గలయఁదమకించి కోడికూఁతలకుఁ దలఁకు
వార లైరఁట గ్రీష్మ్మవిభావరులను. ౬౨

చ. వదలినఁ జచ్చిపోదు మనువారలు తక్కఁ సమస్తదంపతుల్
పొదలెడి గ్రీష్మతాపమును బొంది సహింపఁగలేక తెల్లవా
ఱుదనుక వేఱువేఱుగఁ బరుండి నితాంతసమీరపోతసం
పద లొలయంగ నైక్యగతి వర్తిలఁ బూనుదు రట్టిపేళలక్. ౬౩

ఉ. వేసవితాప మిట్టి దని వేమరు నొక్కి వచింప నేల? యీ
యాసము నొంది తాపమున కాఁగఁగ లేక రమావిభుండు దా
వాసముఁ జేసె నంబుధి. నివాసముఁ జేసి నుమేశుఁడుఁ గ్రమ్మ హీమా
నీసము పేతపర్వతవనీతటినీతటకుంజమండలిక్. ౬౪

చ. ఇతరుల దాహపుం గతుల నెన్నఁగ నేల! డిసేసు నంతవాఁ
డతితరతృష్ణచేఁ దన సహాస్రికరమ్ములు సాచి నీమపుం
గతి విడనాడి గుంటలనె కాదు, నదమ్ములఁ గాదు, కూపసం
తతులనె కాదు కంటికిఁ గనంబడి నంతయుఁ దాగినె నీరముక్. ౬౫

ఉ. అట్టి బెడంగుకాఁక నలరారి వెలింగెడి గ్రీష్మతాపసం
ఘట్టనకుక్ స్మరాగ్ని యలుకం గని దాఁగి భయింతు నంచు బల్

పెట్టతనంబు పూన కడు నృద్ధినిఁ జెంది వియోగతప్తులం
బట్టి పలార్చెఁగాని పరిపంథినిఁ బట్టి పలార్చ నేర్చెనే? ౮౬

శా. వచ్చెం బోర్గిషితభర్తృకాంగనల తాపం బార్పఁ బెన్గానలం
జిచ్చుల్ మాయఁగఁ జేయ సస్యములకుఁ జేయూఁత గైసేయ వి
ద్యుచ్చంచద్ఘనమాలికానినదభీత్యుద్వేజితస్వాంతయో
షిచ్చారూన్నతమాంసలస్తనభరాశ్లేషంబు వర్షర్తువుఁ. ౮౭

తే. గీ. వాన కేళీగృహాములు వదలనీదు
చలి తమంతనె కౌఁగిలింతలను డార్చు
మబ్బు రాతిర్రిందివముల మాటుపఱచు
వర్ష బుతువంత బేదిరి దంపతులదాది. ౮౮

క. బోరునఁ బడియెడివర్షాసారంబులు వహ్ని నఘ్నదు చల్లార్చంగాఁ
జారుస్త్రీకుచకలశాధారంబై బ్రతుకుఁ గాంచె దంపతిమధ్యున్. ౮౯

వ. అట్టియెడ నింట నెవ్వరును లేని యొక్కనాఁటి రాత్రిసమయమ్మున నత్తలోపరి
మితభూషితాంగియై "అనుగుణంబగు సమయంబు నేఁటికిఁ జేకూరె" నని సంత
సించుచు రహస్యప్రకారమ్మున

ఉ. పచ్చి గృహమ్ముసొచ్చి యొకపైఖరి నాతనిఁజూచి యంతఁ దా
నచ్చపలాక్షి యాతఁ డసహాయత శయ్యఁబయండి గ్రంథముఁ
జెచ్చెరఁ జూచుచుండఁ ధరిఁ జేరఁగ సందియ మంది ద్వారమం
దచ్చపు బంగరుంబ్రతిమ యట్టుల డాఁగిలియుండి కన్మ్రొఱిఁ. ౯౦

క. మెలమెల్లనఁ జని శయ్యాతలనికటమునందు నిలువఁదత్తఱమున న
వ్వెలఁదుకఁ బొడఁగని యాతఁడు నిలువున నీరాయె నదియు నివ్వెఱపడియెన్. ౯౧

క. అతఁడును నదియును నిటు ల, ప్రతిపత్తి విమూఢగూఢభావోదయసం
గతులైయుండిరి క్షణపరిమితకాలం బదియు శక్యమే? వర్ణింపఁ. ౯౨

సీ. తనకు నద్దానిపై ఘనము పుట్టకయున్నఁ 'బొమ్మ పొమ్మ'ని చెప్పఁబోలదొక్కొ!
ఇచ్చగల్గినఁ జనవిచ్చి కౌఁగిటఁ జేర్చి మరుకేళిఁ గరఁగింపు మెఱుఁగఁడొక్కొ!
అక్కన్నెయెవ్వతెయో యనుట కింతకుమున్ను ప్రతిదినమ్మునుగంటఁబడనిదొక్కొ!
పాశమంచును భయంపడుటు కీలోనసే హృదయసంగతులచేఁ బొదలఁడొక్కొ!

తే. గీ. కామశాస్త్రప్రశంసలఁ గనఁడొ, వినఁడొ !
యేమిభావించెనో యాతఁడెవరికెఱుక ?
రమ్మనియుఁ బొమ్మనియు మాటరాదు నోట
" వలపు సానికిఁ బలుపు దెబ్బలు " ఘటించు.

లే. గీ. ఆటులఁ దన్నాదరింపని యతనిరీతిఁ
గాంచి మదిలోనఁ గోపమ్ముగదుర మరలి
పోవుటకు నుద్యమించి యూర్పునిగుడించి
యించుక మనమ్ములోన యోజించి మటియు.

ఉ. దాపువఁజేరి హస్తమునెదం గదియించినయంతమాత్రనే
కాఁపుర మాయె మేను పులకప్రకరమ్ములకుఁ, మనమ్ములోఁ
గాఁపురమున్నజ్ఞానము పికాపికలై చనె ; నెట్టకేలకుం
బాపభీతియుం దొలఁగి పర్వెడె ; నెంతకుఁ జాలరంగనల్ ! ౯౬

శా. ఆరీతిం గని యాసతీతిలక మత్యానందముం జెంది " ని
న్నే రామామణి యిట్లుచేయఁగలదోయీ ? యంగనాయోగ్యమా
గారామెల్లను నీవచేసెదవు పో ! కాకేమిరా ! " యంచుఁ గ
ర్పూరామోదితపూగసంకలితతాంబూలమ్ము నందిచ్చుచుఁ. ౯౭

ఉ. " మంచిదికాని, ' వేశ్యలకు మాయలు మెండొటువంటివారలన్
వంచనఁజేతు ' రందు ; రది వాస్తవమే ; తమవంటి వారికిఁ
వంచన మంచి గాదుకద ? వచ్చెడియట్లనె యుత్తరమ్ము వా
యించియు రాకపోవు టిదియేకద ! ధర్మము మంచివారికిఁ ". ౯౮

తే. గీ. అనిన నతఁడిట్టులను " నింద్యమనియుఁ బాప
మనియు నేమానితినిగాని యన్య మెఱుఁగఁ ;
జేతునని చెప్పియును జెడ్డ సేయరాదు,
చేయనని చెప్పియును మంచిచేయవచ్చు.

ఉ. ఇప్పటికైనఁగాని మన మెంతయు సందియమందుచుండి నీ
తప్పులనెల్ల నేనెఱుఁగఁ దన్విరో ! నీదు కతమ్మ్రనంగదా !
యిప్పటి కిట్టిరీతి ఘటియించె ; మఱొక్కటి విన్మ్ర, నీయెడం
దప్పెఱ తల్చునో యపుడ తప్పుఁజుమీ ! మనస్నేహశాతమా. ౧౦౦

క. అని పరితినవోఁపఁ బలుకుచు ననుకంపాకంపితాంతరంగుండై య
వ్వనితామణికిఁ నఱుఁడై యనుకూలుండై పరవశుఁడై తమిఁ జెందెఁ. ౧౦౧

సీ. అజ్ఞాతగాత్రిభేదజ్ఞానవిలసనం బనతీతరతిరహస్యాగమంబు
అనిరుద్ధదంతచ్ఛదామృతాస్వాదనం బపర్యాప్తబంధానుగమము
అనిమిత్తతాడనాన్యోన్యసంభృతసుఖం బజ్ఞేయపూర్ణమోదానుభవము
అనుపసంహృతవచఃప్రారంభసంరంభ మనివార్యఘుర్ఘోచకావతార

తే. గీ. మవిదితనఖక్షతవ్యధం బప్రమేయ
రసవిశేషపరిసార మరాళచేష్ట
మనియతాలింగనాధ్య మవ్వనజగంధి
పరిభమనిధువన మక్కవిప్రవరుఁ డొనఁగె.

*సీ. [illegible] ఱొమ్ములిడి యొడఁ దెలుఁగమి పోవికారకు బదులు తేర్చఁ జెలుని చేత బట్టు [illegible]
"నాళ్యమిదినాన" యనుంబుగల్పఁ మ్మనులూపు, నుపలతఁ దెనువర్చు వేళ వయ్యువిద

క. కుచకించిచ్చలనంబు కటిచమత్కారంబు మేని తీవి బెళుకుఁజూ
పు చురుకు సారెకు వర్ణింపుచు మెచ్చె నతండు దాని పుంభావంబున్. ౧౦౫

చ. ఎఱుఁగరు కష్టమింత సుఖమింత విలాసవిశేషమింత యుం;
చెఱుఁగరు మోహమింత వలపింత పెనంగిన దింతయంచు నా
సరనుఁడు నాసభీమణియు సౌఖ్యరసాంబుధిలోన మున్గి తే
లిరి ; వివరింపఁ బక్యమె ! బళి ! మఱి వారి వినోదవైఖరుల్. ౧౦౬

వ. అంత

తే. గీ. జారిణీజారసురతపరిసంగభంగ
మంగజానంతతాపశాంత్యౌషధంబు
చోరకృత్యాంతరాయ మాచారివిప్ర
కోటివిజ్ఞప్తి వినయయ్యెఁ గోడికూఁత. ౧౦౭

వ. అంత

సీ. నలిగిపోయిన పుష్పములు కీలుజడనుండి యడుగడ్డునకుఁ దోర్చివయందు రాల
మలయు ప్రాతఃకాలమలయవాయువులచేఁ జెమటబింబువుల మొత్తము లణంగఁ
గురియు నున్మంచుతుంపురులు కేమ్మావినొక్కుల కించుక భరమ్మఁ గలుగఁజేయ
నతిరతిపరవశస్థితి వియ్యమంగు నిద్దుర నెత్తి కెక్కు తత్తఱమునుఁజూప

తే. గీ. ' నెవరుచూచెదరో ' యుంచు నించుకంత
భయముగల్గియు, 'నాకేమి భయము' పుటంచు
దిటము మదిలోననూని యచ్చటులనేల్ప
" టింగురంగా " యటంచు నింటికిని జనియె.

క. దీనజనాదరణా ! శరణానుగతాభరణ ! సంతతాశ్రితతరణా !
నానావిధగుణవరణా ! భూనుతచరణాయు గాంకభూతేట్సృరణా! ౧౦౪

ఆ. ఆగర్భానుగతప్రకృష్టధనధాన్యామూల్యసౌధాదిను
శ్రీగణ్యా! సరసాగ్రగణ్య ! సితనీరేజాతవాతాభనే
డ్నాగాలంకరణాగశీతనగమాన్యస్వచ్ఛకీర్తిప్రభా!
భోగత్యాగసుయోగ ! సత్కవిజనాంభోజాబ్జినీబాంధవా ! ౧౦౫

స్రగ్విణి. శ్రీమదానందవర్షిష్ణుజిష్ణూదయారామ ! కామేశ్వరీప్రాప్తదీస్యద్దయా
సీమ ! సీమంతినీశ్రీతనూజా నయ గ్రామ ! కామేశ్వరీగర్భచంద్రోదయా !

గద్య

ఇది శ్రీ...తిరుపతివేంకటేశ్వరప్రణీతంబైన నారసలక్ష్మీపతంబను
శ్రవణానందంబను మహాపబంధమ్మునందుఁ
జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరమేశ్వరాభ్యాంనమః

శ్రవణానందము

ప్రథమాశ్వాసము

క. శ్రీమహిత లసేవికాపురధామ! నిరుపమానకీర్తిగుణనిలయసకలా
గమసంస్తుత! వేంకటగిరీంద్రమూల్యగణేన్ద్ర! సరిక రాధికగణేన్ద్ర!

తే. గీ. అవధరింపు మనంతరం బంచ సూర్యుఁ
డుదయగిరి నెక్కె; నతఁడు యగ్నోచితముగఁ
గృత్యములు దీర్చుకొని రాత్రికృత్యమునకు
మోదమందు మాకంత విషాద ముండు.

సీ. ఏకాంతఁ గనుఁగొన్న నీసడించెడిబుద్ధి యీకాంతమీఁదఁ జా సోఁకనేల?
సోఁకిన నేమి, యీనుండనీమణి లేనంతనెగ్గిచ్చి నన్నుఁ బైకొనఁగనేల?
పైకొన్న నేమి, చిక్కఁదనం బబ్బఁగ నా కామినీమణితోడఁ గలయనేల?
కలసిన నేమి, యీకామినీమణి పొందు పరిహరత్వమెనర్చి పరఁగనేల?

తే. గీ. పరఁగుఁగా కేమి, బుద్ధి చా మరల నేల?
మరలుఁగా కేమి, భోక్తృగా మరల దేల?
వేయిమాటల ఫలమేమి, విధికిసైనఁ
గామదేవుఁ జయింప శక్యమ్ముకాదు.

మ. ధనమా, పోవును; మానమా, చెడును; నింటా, నెత్తిపైకెక్కు; లో
ననునా నింతురు తల్లిదండ్రులు; కులంబౌ, నష్టమైపుంచకుం; నూ
తనమాంద్యమ్ము ఘటిల్లు; బంధుగులు హర్షాంభోధిలోఁ దేల్చు; నిం
పనయా! వద్దిక నాదు మాట వినుమా, సద్భావనఁగాపాడుమా! ర

మ. 'వినునీబోఁటు లనంగ నెంత? యిను గభీరపరిభావాధ్యులౌ
మునులే ముచ్చటలందు మున్గి; రటనీవెంతా వెడ్డబుద్ధిహ్మాండమా?'

యన రాఁబోకుము వారికి న్మనకుఁ గొండం తంతరం బున్న; దో
మనమా! వద్దిక నాదుమాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౪

మ. 'మను లీలాశుక కాళిదాసకవిరాణ్మాఘ్యుల్ ధనస్త్రీలతో
డను గీర్తింపరె? దాన వారల పరిత్రాణ్మల్ వోయెనే?' యంచు నీ
వనఁ దప్పాఁ జుమి; నక్కయేడ! దివిజాగ్యశ్రేష్ఠులయం బేడ! నో
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౫

మ. 'తనయంత న్నినుఁ గోరి వచ్చినది యీతన్వీమణి న్వీడఁగాఁ
జనునే? నీ' కని బుద్ధిచెప్పెదవు మెచ్చక వచ్చు నీసుద్ది; యీ
తనువే, శాశ్వతమా! పరమ్మ వలదా! తప్పుల్ విచారింపవా!
మనమా! వద్దిక నాదుమాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౬

మ. తనువుల్ బుద్బుదముల్, యశం బనఁగ నిత్య, మ్మట్టి యీ సద్యశ
మ్మును నీతుచ్ఛసుఖాప్తి కై క్షణములోఁ బోఁగొట్టి నుంకించె దీ
వనుమానింపవు లేశమాత్రమయినన్ సహా! యెంత శౌర్యమ్మిదే?
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౭

మ. జననంబంది సమస్తపండితులు మెచ్చన్ దెచ్చికొన్నట్టి కీ
ర్తిని నిష్కారణ మొక్కనాతికయి వాగ్ధిం గల్పఁగానేల? లోఁ
గను, అంకొక్కటి నూఱునోములను మొక్కంబాలు నిక్కమ్ముగా
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౮

మ. 'వనితాసంగమ మెన్నఁ జంచలము, స్వప్నప్రాభవం; బట్లు కా
దని చేయం బరిణామనీరసకరం, బాజోలికిన్ బోకు' మీ
వని వేసారులు చెప్పియుం దుదకు నాహా! యెంత చేయించెనో!
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౯

మ. 'నను నీ వెప్పుడుఁ బాయ వ'ద్దనుచు నా నారీవతంసంబు దె
ల్పిన 'నట్లే' యని యొప్పుకొంటి, నిపు డాలేమ న్వీడంబోప మా
నని యూహించెడ, వెంత సత్యమతికో హా! మెచ్చఁగావచ్చు నిన్
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౦

మ. 'జననంబందిన దానికిన్ ఫలము వేశ్యాకామినీపక్ష్మచుం
బనమే కాక మఱేమి యున్న దిదియే భవ్యం బభవ్యంబు గా'?

పని వాదించెదు, నీచరిత్ర మది వహ్వా! మెచ్చఁగా వచ్చు నో
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౨

మ. జననం బందిన దానికిఁ ఫలము సచ్చారిత్రుఁడై సర్వస
జ్జనులుం దన్ను నుతింప ధర్మపరుఁడై సాక్షాత్పరబ్రహ్మముం
గన నూహించుట కాక, కామి యయి భోగస్త్రీల భోగింపుటా?
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౩

మ. 'తనుఁ దా వచ్చినవేశ్యఁ గూడు సుఖ మింతా! యెంతయో తెల్ప నా
కను వౌనా? యది యట్లు లుంచు మిది బ్రహ్మాదుల్ గణింపంగ శ
క్తిని బొందం గలరా!' యటం చనెదు, నీతీపింత గాఁబోలు నో
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౪

మ. 'అనువయ్యెన్గద! నీకు దీనికిని జాత్యాదుల్ కథాశాస్త్రిరీ
తిని, వహ్వా యిఁక దీనిపైఁ జనెడి బుద్ధిఁ ద్రిప్ప నీ వొప్పుకొ
న్ననుఁ నేనొప్పుదు నే?' యటం చనెద వన్నా! యెంతస్వాతంత్ర్యమే!
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౫

క. అని యీగతిఁ దన మనమున నసేకరీతులుగ నెంచి యనుతాపమ్ముఁ
గను నాలోనన నె యుచ్చలి చనుదెంచె యథాస్థితముగఁ గాదనను మిషచే. ౧౬

క. చనుదెంచేఁగాని యాతని మునుపటిరీతిఁగను జూడ మోమోటముఁ జెం
దును, వెల్వోలఁబాఱును, సిగ్గునుగను; మెతకగుణ మెంత కూరిరపుగుణమో! ౧౭

చ. చదువఁగ సంశయించు, నెకసక్కెము లాడఁగ సంశయించు, సొం
పొదవ బుజుపరికారమున నూరక యుంటకుఁగూడ సంశయం
బెదఁగను, నింతకన్న మును పే కడు మేలని లోనఁ నెంచు నా
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౧౮

సుదతి; పరుల్ గదా! హృదయచోరులు కాంతల కంత దాఁటినన్.

స. పిమ్మట నాతండును నిశీథసమయమ్మున మదనవిధుప్రేరితుండై యద్దాని గృహ
మ్మున కేతెంచుచు హితాత్సంజనితకించిద్వివేకవశమ్మున. ౧౯

మ. ఘనరాజన్యశిరస్తటీమకుటసత్కారమ్ము చే మించు న
న్ననుఁ ప్రేరేపణఁ జేసి ప్యర్థముగ నెంతో పాప మార్జింప నీ
ఘనసారీమణిచెంతఁ జోరిచె, దిదియుఁ ధర్మమ్ము గాఁ దోఁచెనే?
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మర్యాదఁ గాపాడుమా! ౨౦

మ. చనవొప్పఁ జనపాలసేవకనమస్కారమ్ములం గొంచుఁ, ప
ద్మినసౌధమ్ముల ద్వారసీమలను నిత్యమ్ముం బ్రవర్తించు న
న్నును నిర్లజ్జునిఁజేసి వేశ్యగృహమ్ము దూర్పంగ నీకొప్పునే?
మనమా! వద్దిక నాదు మాట వినుమా, మారాట్యఁగాఁనెఱవఁగన్! ౧౯

మ. ఇది దుష్కార్యమటంచు నాతఁడిటు లెంతే లోన నూహించి మదు
దుదకుఁ గూఢముగాఁ దదీయగృహమున దుంచుడుగ్గాఁ బోఁటి, యవ
మ్మనిరాక్షీఁ జనుదెంచు నాగ్రపరిరంభప్రక్రియాభోగమం
పదచేఁ బాసెవరో యెఱుంగఁ; జపలుం గాంతిత్యముల్ సుంఁడుసే! ౨౦

మ. అటులేగెఁ మఱికొంతకాలము రహస్యపరిక్రియల్ సాఁగఁ స
చ్చటి కీతండును నేగు, నిచ్చటికి నచ్చంగాఁగిస్యయుఁ బచ్చ. సె
ప్పటి కేపరిక్రియ వీలు యట్లులగుఁ; జెప్పఁ దరమ్యమే? ధ్రైసుం
ఘటనాపైపుణి! యాతఁడయ్యదియొ? యక్కొంజొక్కిరయో యిగాఁడుఁ? ౨౧

చ. మదిని విరక్తి దోఁచెనో, సమంజస నిశ్చయ మాఁ బడుఁ మ ని
ద్ధి దిరిగి పోయెనో, మఱి పడింబది పెద్ద లొనర్చు నిండుమం
చెదరెనో యేమొకాని, సరవిం బదనంతర మా లతాంగి కం
ర్తిదుఁ డయి యాతఁ డేగెఁ బర దేశ మొకానొకఁడౌ నెపమ్మునఁ. ౨౨

క. శ్రీమంతము సతతహిమానీమంతము నర్జితతటినీ గాహనతో
శీమంతము ప్రబలించెఁ హేమంతము విరహిజనులకుఁ గుంతంబై. ౨౩

క. చలి వెట్టి యుష్ణరుచి కంబలకంచుకరాంకవాద్యపహ్నుతుఁడై యి
మ్ముల మణుఁగఁబోలుఁ; గిరణమ్ముల పసలేకున్నఁ దగ్గిపోవునె? ధరుండుఁ. ౨౪

చ. పగలు కృశించె, రాత్రి విరవాఱెఁ, గుబేరదిగంతరాగతా
శుగము జనాళి కాశుగము సొంపునఁ దోఁచె, ననంగపహ్ని హే
చ్చె, గిరివరమ్ము లన్నియు హసించె హిమాచలముఁ, బలమ్ము పం
డ్లు గొఱుకసాఁగె, వృద్ధులు కడుఁ భయమందిరి పాంథసార్థముల్. ౨౫

తే. గీ. అట్టి హేమంతమున నతఁ డన్యదేశ
వాసి యగుటకు నబ్బాఱు పగలఁ బొగిలి
నూతనవియోగమెంతయుఁ జేత మెరియఁ
జేయఁ దనయంతఁ డా నిటుచింతఁ జెందు. ౨౬

సీ. "గుబ్బలా యివి ? కావు; కుంభికుంభోరోజ ! నాపూర్వజన్మ పుణ్యములు గాని
అధరమా యిని ? కాదు మధురబింబఫలోష్ఠి ! రహిమించు నమృతపాత్రంబుగాని
కన్నులా యివి ? కావు, కమలసన్నిభనేత్రి ! కళలనీనెడి ధేనుక లగుఁ గాని
వదనమా యిది ? కాదు వారిజారిసమాస్య ! నామనోరథనిధానంబు గాని

తే. గీ. బాలికవు నీవు గావహో ! నీలవేణి
లీల నూఁగెడి మయునిడోలికవు గాని "
అనుచు నుపగతవేళ న న్నాదరించు
వాని మేలెట్లు నే మఱపంగ నేర్తు ? 28

చ. నిను విడనాడి నేఁటికి గణింపఁగ నొక్క నెలాయె నోయి ! నిక్క
గనుఁగొను నిచ్చఁ గన్నులును గాయలు గాచెఁగదోయి ! పేర్మి నె
మ్మనమున నెంచవోయి ? యనుమానము మానఁగదోయి ! నాపయిం
గనికర ముంచవోయి ? కడకంటను జూడకు మోయి ! మ్రొక్కెదన్. 30

క. అని చింతించుచు మధుసూదను మిత్రుం డొక్కఁడతని తావునకుం బో
వు నెసకమునన్ విని యవ్వనజనయన తనవంత యతని సన్నిధిఁ జెప్పెన్. 30

తే. గీ. మాటిమాటికిఁ జెప్పి యమ్మగుపమిన్న
చింత గొనుటయు, నాతఁ డచ్చెలియ తమక
మెల్ల మధుసూదనునితోడ నెఱుఁగఁ జెప్పెఁ;
జెప్పినంతనె యాతని చిత్త మదరె. 31

తే. గీ. ఇన్ని దినములనుండి యీవన్నెలాఁడి
తోడఁ గ్రీడించు భాగ్యంబు గూడదయ్యె ;
సౌఖ్యములు పెట్టిపుట్టని సమయములను
సౌఖ్యములు గోర నేరికి సంభవించు ? 33

ఉ. ముక్కఱ ముక్కునం గదిసి ముద్దులు గుల్క, బులాకి మోవిపై
చక్కఁ నటింప, లే నగవు చాయయుఁ లజ్జయుఁ గుమ్ము లాడ నా
యక్కునఁ జేరి నాయనునయమ్ములకుం బ్రతిఁ జెప్ప కెక్కడో
మక్కువఁ గౌఁగిలించుకొను మత్సకృతమ్మును జూచు టెన్నఁడో ? 35

సీ. నామద్దులమిటారి నాపన్నెలకటారి నాపున్నెములకోవ నాదుచేవ
నావలపులదీవి నాయన్యూనపుబావి నాసొగసులతేట నాదుమూట

నాకోరికలయిక్క— నానానైపుణులచుక్క— నారసస్ఫులసీమ నాదుర్లసెము
నాకనుఁగవవిందు నాపెనుపుగమందు నాకల్మి నాబల్మి నాదుచెల్మి

తే. గీ. నాదు రెండువప్రాణంబు నామనోజ్ఞ
నంబు నాగుట్టు నామట్టు నాదుపట్టు
నన్ను విడనాడి యేగతి నున్న దొక్కొ— !
చెప్ప కేగె నటం చేమి చేసె నొక్కొ— !

ఉ. 'నాతిరో ! లాతియూరికిని నాథుని నంపితి వా ' యటన్న ' నే
నాతటి నూర ' లే నని తినంతనె కన్నులనీరు బూటుఁగాఁ
గాతర వైతి వంచుఁ జెలికాఁడు వచించెను ; నాదుకన్నులే
యీతమిఁ జూచెనేని మగువా ! యవి యెంత విచార మొందునో.

చ. కృిమగ మానసంబు కనుగం చె నినుం గనుభాగ్య మబ్బమిన ,
దమకము హెచ్చె, మిన్నుపయి దాఁటినయట్టులఁ దోఁచె, నీదు వై
దములకు వాచెఁ గన్నులు, ముదంబు యథాయథ లై నశించె, శృం
గ్యమయిన స్వప్నమందయినఁ గన్నడుమా ! యొకమాటు నెచ్చటి !

సీ. చిఱునవ్వు మొగమందుఁ జెంగలింపఁగ సిగ్గుపడుట కైనను సిగ్గు వడెడిదాని
భక్తి విశ్వాససంపర్క—మ్ముచే బయల్ పడెడి కించి త్ప్రేమగౌరవముదాని
ఇటు చేయు మని చెప్ప నెట్టకేలకు సమ్మతించి తత్కృతి నాచరించుదాని
సురతమ్మునం బనాదరము గల్గియు నాదరమ్ము లే దని చెప్పరాని దాని

తే. గీ. నుత్తరము చెప్పఁదగనట్టియుక్తులకును
మొగమొకించుక వంచుక మురియుదాని
ముగుదయని మధ్యయని చెప్పఁదగనిదాని
జూడఁదగుసోయగముదాని జూడవలదె !

చ. గరువపుఁజెయ్యిలా ? మెయినిగారములా ? కులుకారుతీరులా ?
పరువమునిగ్గులా ? వలపుభావములా ? రస మొల్కు—నల్కు—లా ?
మఱవని ప్రేమలా ? తలఁపు మర్మములా ? నెలలేని ముద్దులా ?
యఱువదిమందియైన సరియా ? మఱి యాకరియానయానకిటా.

ఉ. బోటిరో ! నాఁడు నేలకులు పొల్పుగ నా కిడువేళ వ్రేలునీ
నీటుగు గోట గీఁటి ; తది నేఁటికి నిన్ను స్మరింపఁ జేసెడిఁ

మాటలు వేయునేల? యొకమాట వచించెద నెంచి చూడఁగా
మాట లడం గుఁ గాని మఱి మచ్చలడంగునె? మానినీమణీ! ౪౦

చ. రతి యన నెట్టిదో యెఱుఁగరాని ననుం గని యాత్మశక్తి చే
నతివరొ! జారపూరుషులయందు మహాత్మ్యనిఁ జేసెనట్టి నీ
చతురత కేమనందుఁ? గడుఁ జాణవు జాణవు జాణ; పింత చి
న్నతనమలోన నింతటి ఘనంబగు శక్తియుఁ గల్గియుండునే? ౪౧

క. ఎన్నఁడు రతి నెఱుఁగనియా మున్నే మెఱుఁ గాయె, నింత మునిఁగె నెఱిఁగినం;
"దిన్నమ్మకుఁ దిన్నంతయుఁ గన్నమ్మకుఁ గన్నయంత" కాదె మృగాక్షీ? ౪౨

చ. చరితమును బాడుచేసి నను వంచనఁ జేసితి వెంతదానవే?
యతివరొ' యన్నమాట కహహా! యని నవ్వుచు 'ముద్రవైచియుం
చితిరె? బిగింపు మాట లిఁక నెప్పకుఁ' డంచు వచించునాఁటినీ
చతురత నేఁటికిఁ మదిని జల్లని వేళఁ దలంతుఁ గోమలీ. ౪౩

చ. అలదినమందు నాస్థలమునం దలకేళిగృహమ్మునందు నా
సలు దనివార నీసురతసౌఖ్యము దేలిననాఁటి నుండియుం
గులసతి మోము గన్గొనుటకుఁ మన సొగ్గదు; "అంకు సాఁగఁ బెం
డిలి యిఁక నేల" యంచును బఠించెడి పెద్దలనోరు కొఱివ్వానే? ౪౪

ఉ. దూరమునంగునుండియును దొయ్యలి! డగ్గఱి నున్న రీతిఁగాఁ
బీరముఁ జూపుచుంటి ఫది బేషు! సెబాను! బళా! యిదేమె? యో
నీరజగంధి! కంటి కొకనిద్దుర పట్టక మున్నె పక్కలో
దూఱెదు, కన్ను విచ్చినను దుట్టిన దూఁటెద వెంత దానవో? ౪౫

ఉ. అన్నుల మిన్న! నిన్నుఁ గని యందురు కొందఱు మూర్ఖు "లెంతయుం
జిన్నెలు వన్నెలుం గలుగు చేడియ గా దిది" యంచు, దాన నీ
వన్నెల కేమి లోప? మది వారలకన్నులలోప మెన్న, నా
కన్నులు వారు పెట్టుకొని కాంచిన నోరులు మూయకుందురే. ౪౬

ఉ. అన్నిటి కేమిగాని మగువా! యొకటే నిజమైనమాట, నీ
చిన్ని మెఱుంగుఁజూపులును జిత్రపుఁ బల్కులు మొల్కనవ్వులుం
దిన్నని భక్తియుం దనివి దీఱని హేర్మియు నెంతతండ్రిలో
నున్నవ నిట్ల దలంపుటకు నోపిక నా కిడఁజాలెదుం జుమీ. ౪౭

చ. మమత దలిర్పఁగా ననుపరిమన్మథ కేళిని గూడువేళ "నో
రమణీరో! నన్నుఁ గూడి యిటు లంతులు సేయఁగ నీకుఁ జెల్లెఁ గా
క మహిని దేని కా" ననినఁ "గాక మ్మే, నిది నాదుపూర్వపు
ణ్య"మని వచించు నీదు వచనంబులు నామది నాట కుండునే? రం

ఉ. రాపిడి గబ్బిగుబ్బల నురమ్మునఁ గ్రుమ్మిచుఁ గోర్కి తీపుచుం
గోపము లేకయే కసరి కొట్టుచు "నొచ్చితి" నంచు వింతలం
జూపుచు ముద్దుపెట్టుచును సొంపుగ న న్మోగ మెత్తి చూచు నీ
చూపుల కీయఁగా వలదె? సోలెడు పవ్యము లంబుజాననా. రగ

చ. సముఖముఁజేరవచ్చి బిగిచన్నులఁగ్రుచ్చి కవుంగిలించి వ్రా
యమితముఁజూపుచుం దమలపాకుల చిల్కలు నోటఁబెట్టుచుం
దమకముమీఱ న న్నుపరతమ్మున సోలఁగఁజేయునట్టి భ
ద్రముగల నాఁటిరోజు లిఁక రా విఁక రా విఁక రాన్ను నెచ్చెలీ! ౩౦

చ. రకముగ ననున్నఁ గూడుటకు రాతిరినెన్నెలవేళ రాఁగ, మె
చ్చి కవుఁగిలించి "నీవెవరో? చెప్పుము నాయికలం" దటన్నఁ, జె
ప్పక నగుఁబా టటించుఁ బొరఁబాటున మెల్లనఁ "జంద్రికాభిసా
రిక" ననిపల్కు నీవచనరీతులు నామది నుండకుండునే. ౩౧

ఉ. 'పావనకీర్తి యీతఁ' డని పండితులెల్ల నుతించి కొల్వఁగా
భూవలయమ్మునఁ యశముఁ బొందుచు నుండెడి నాకు నయ్యయో!
నీవగలే సదామదిని నిల్పి భజించుట లబ్బె నెచ్చెలీ!
దైవము వ్రాయువ్రాత లవి తప్పవుగా భువి నెంతవారికిఁ? ౩౨

చ. సొగసులదొంతియైన యల సుందరిచెయ్వు లవెంత మార్కొనుం
బొగడఁగ రాని వంచనఁడు; పున్నెము లేనిదినమ్మునఁ స్మృతిం
దగులఁగఁజేసి నాకుఁ బరితాపము హెచ్చఁగఁ జేసి నీవునుం
బొగిలిన నేమియో! మఱచిపోయి సుఖమ్మున నుండు చిత్తమా! ౩౩

ఉ. రాతిరి కొంత నిద్ర గదురంగనె దూరమునందు నున్న యా
నాతినిఁ జూడఁబోయి యట నాలుగుజాలును నుండి యిప్పుగా
చేతము! వచ్చి తీ; వెటులఁ జేసిన నిన్నిఁక నేమి నేసినం
బాతక మున్నదే! యిటుల భ్రామల మాయలఁ జిక్కవచ్చునే! ౩౪

సీ. "స్త్రీలఁ గూడినఁ జేటు చేకూరు"నని సదా
ఏలుకు న నా బలఁ గలయ నేల?
కలసిన, నేమి 'లోకులు విన్న మర్యాదలకు భంగ' మని భీతిలంగ నేల?
భీతిల్ల నేమి, యాభీతభీతమృగాక్షి నట డించి యిచ్చోటి కరుగ నేల?
అరిగిన నేమి, యాయంగన కొకనీటిబొట్టు డించక యిట్లు పొక్క నేల?

తే. గీ. గతజలమ్మున కేయాన కట్టదేల?
యెట్టి నేర్పులు గలిగిన దిట్టయైనఁ
బరులకును బుద్ధులనుఁ జెప్పవచ్చుఁ గాని
యాత్మకైనప్పు డాబుద్ధి లడుగుపట్టు. ౫౫

చ. కలిమి చెడంగనిమ్మ, కులకామిని దిట్టినఁ దిట్టనిమ్మ, నిం
దలు గలుగంగనిమ్మ, తలిదండ్రులు గుందినఁ గుందనిమ్మ, సం
కెలలు పడంగనిమ్మ, తనకీర్తికి భంగము గల్గనిమ్మ, దాఁ
గలసినకాంతఁ బాయు టది కష్టము కష్టము కష్ట మక్కటా! ౫౬

ఈ. మారకళావిశేషముల మర్మము లెల్లఁ బఠించి, లక్ష్యముల్
నేరుచు పెట్టొకో యనుచు నేను విచారణ సేయుచుండఁగా
నారమణీలలామ తనయంతనె తాఁగరుణించి నేర్పఁగా
నేరిచినాఁడ; దాని విడనేర్తునె? నేర్చిన పైప మోర్చునే! ౫౭

క. అని యీగతి మోహాబ్ధిని
మునిఁగి మనోరథరథమ్మ్రుఁ బూని యతఁడు వే
గ నిజావాసముఁ జేరెను
మనోరథము నిలుపఁదగిన మానిసి గలఁడే? ౫౮

స. అట్లుపచ్చినపిమ్మట ౫౯

ఈ. అక్కమలాక్షి యాతఁడును నగ్గలమై తనరారు పేర్మి పెం
పెక్కఁగఁ గొంతకాలము యథేష్టసుఖమ్ములఁ దేలుచుండఁగా
నొక్కొఁడ నత్తలోదరియు నొక్క యయోగ్యతఁ జేసెఁ; గంబళిఁ
మొక్కుచు వెండ్రుకల్ వెదుక మేకొనుచోఁ గఱి వాఁ డేరికిఁ! ౬౦

తే. గీ. రాజరాజైన నెంతటి రసికుఁడైన
నెంత గారా మొసంగిన నెంత ధన మొ
సంగినను జూటుని నొనర్చు దొంగసంగ
తుల నొనర్పక మాన దీ తులునజాతి. ౬౧

ధ. ఇట్టిబ్బాల తనవృత్తివై ఖరిం బ్రవర్తింపుచుంటయు. ౬౨

క. ఎఱుఁగక యాతం డెప్పటికరణిన్ వర్తింపుచుండెఁ గామశరుండై
ధర గణికాంగన లొనరుచు దురుపాయము లేరికైన దుర్జ్ఞేయంబుల్. ౬౩

వ. ఇట్లున్నంత. ౬౪

క. అమ్మధుసూదను కష్టనుఖమ్ములకు సమ్మతసక్తి గలగుణవంతుం
డమ్మగువ యైన వృత్తాంతమ్మంతయు నెఱిఁగి యిట్లు తెలపోసె మదిఁ. ౬౫

తే. గీ. ఎన్నివిధములఁ జెప్పిన నితఁడు మున్ను
విసక తుద కాచరించె నవ్వెలఁది పొందు;
ఆచరించుట కేమి, 'యయ్యతివమిన్న
కన్న గుణవతి' లేదంచుఁ గళవళించు. ౬౬

ఉ. 'అందమునందుఁ గాని మరియాదలపట్టునఁగాని నేమపుం
జందమునందుఁగాని వెలచానలలోనన కాదు, దీనికే
చందనగంధులుఁ సవతు సల్పఁగ రా' రని యూఁగుచుండు; గో
సుందరులం దగుల్కొనిన సోమరులఁ బుఱిలింపళక్యమే? ౬౭

తే. గీ. అయిన నిద్దాని యవగుణా బతనితోడఁ
జెప్పి విడఁదీతుఁ గాక యచ్చెటియ పొందు;
పత్నితో భర్త నెడఁబాపఁ బాప మండ్రు
కాని వెలయాలి నెడఁబాపఁ గలుషమనరు. ౬౮

వ. అని నిశ్చయించి యమ్మధుసూదను కడ కేతెంచి తత్కాలసముచితాలాపమ్ములం
గాలమ్మెగడపుచు నబ్బాల దుశ్శీలంబు సకృత్సన్నంబుగాఁ జెప్పి యొప్పించి
మతియును ౬౯

ఉ. మాయలమారులైన వెలమానిను లెక్కడ! నేమపుంగతుల్
నాయకయుండు లెక్కడ! ప్రపంచమునం దెటువంటివారలుఁ
ర్రోయక యుందురే! కడలుద్రొక్కిన దట్టిలతాంగియైన దు
ర్జ్ఞేయము లీధనాంగనల చిత్తము లందు భ్రమింప రుత్తముల్. ౭౦

క. ఇంతకుమును మీతోడఁ మంతనమున జెప్పినట్టి మాటలలో నొ
క్కింతయు నయథార్థముగా కంతయు నిజమాయెఁగా యటంచుఁబలికినఁ. ౭౧

క. ఆతఁడు సెప్పిన మాటలు చేతమ్మున కెక్కి దాని చేష్టలయందుం
బ్రీతి సెడి తనదు ప్రతిన నిరాతంకముగా నొనర్ప నాత్మగతమునఁ. ౭౨

మ. గొనముల్ సున్న, హుళక్కి సత్య మహహా ! కూర్మ్ముల్ నభఃపుష్పముల్
మనముల్ సూడ శతావధానకృతులే, మానమ్ము కుందేటి కొ
మ్మని నీవెల్ల నెఱింగి వారసతి నాహా ! యెట్లు వాంఛించెదే !
మనమా ! వద్దిక నాదుమాటవినుమా, మర్యాద గాపాడుమా ! ౨౩

మ. ధననారీమణు లెల్ల దుచ్ఛమతులే తథ్యమ్ము గాఁజూడ నీ
ధననారీమణిమాత్రి మొక్కఁతె మహాధన్యాత్మ కాఁబట్టి దీ
నిని వర్జింపుటకూడ' దంటి ; విపుడేనిఁ గూడునా , కూడదా ?
మనమా ! వద్దిక నాదుమాటవినుమా ! మర్యాదఁ గాపాడుమా. ౨౨

క. ఈగతి దృఢనిశ్చయుఁడై యాగరితకు వ్రాసె నిట్లు "లకటా ! యశమునఁ
బోఁగొట్టికొంటి నీయనురాగము నిజమనితలంచి రమణీమణిరో. ౨౧

క. చెలికాఁ డాడిన పలుకులఁ గల యర్థం బెఱుఁగలేక కలికిరో ! నీప
ల్కులె వేదము లని మురిసిన కలుషాత్మ్మున కిట్టిఫలముఁ గలుగక యున్నే. ౨౬

ఉ. నిన్ననవేల ! నీదు కులనీతి నెఱింగినవాఁడనయ్యుఁ బే
రెన్నికఁ గన్న సద్యశము నెంచక చంచలమానసుండనై
పన్నెయు వాసియుఁ రుచిరవర్తనముం జెడఁగొట్టుకొంటి నా
కన్నను మూర్ఖుఁ డింకొకఁడు గానఁగరాఁ డిఁక వేయు నేటికిఁ. ౨౨

చ. వలపు నిజంబటంచు మగువా ! మది నమ్మితిఁ గాని యిన్ని మా
యలు గలదాన వం చెఱుఁగనైతిఁ గటా ! సరివారలందు నౌ
దలయును వంచుకోవలసిఁ దన్వి ? వ్రీతంబు చెడెఁ సుఖమ్మునుం
గలుగకపోయె నిట్లగునుఁగా ! వెలకాంతలతోడి కూటముల్. ౨౮

ఉ. ఓవనజాక్షి ! నీదు కులయోగ్యత లెల్ల నెఱింగి నీపయిఁ
భావము నిల్పి పండితులుఁ బామరులుం గడుఁగేలిసేయఁగా
దే ! విధిచోదితుండనయి తేలిక కేలిక నైతి; నేరికిం
గేవల కాలకర్మ్మగతికిం బ్రతికూలమొనర్పఁజెల్లునే ! ౨౯

సీ. పుట్టినాఁడనుకదా ! భువనప్రసిద్ధమౌ వైష్ణవకులమందు వనజనయన !
చదివినాఁడనుకదా ! సకలవిద్యలను సజ్జనులెల్ల మెచ్చంగఁ జందన్వివదన !
తిరిగినాఁడనుకదా ! పరదేశములను విద్వాత్సంగములకై తలిరుఁబోఁడి !
పొందినాఁడనుకదా ! భూమిలో నీపాటివాఁడు వేఁడనుకీర్తి పద్మగంధి !

తే. గీ. అట్టి నాబోఁటి నీబోఁటియైనయొక్క—
కాంత కాసించుటే యొక కానిమూట ;
దానిలోన రసాభాసదశయుఁగూడఁ
గలిగెనేనియుఁ జెప్పనా ! కలికి ! సుఖము. ౬౦

క. ధన మీనో ? మనమీనో ? చనవీనో ? నీదు [illegible] చందము [illegible]
న్నను నొకటి తక్కువున్నదె ! పనిలేదిక నీగుణంబు బయటం బడియెన్. ౬౧

తే. గీ. కర్పపుంబొడి పంకంబుఁ గలిపి కాని
యందుఁ గస్తూరిగూర్చి గోహడము చేసి
చొనిపి పన్నీటితోడఁ జెంచుదురుగాక
యున్న వాసన వాయునే ? యుల్లిగడ్డ. ౬౨

తే. గీ. గతజలమ్మున కిఁక నానకట్టగట్ట
నేమియగు ? నీకు నాకును బుణముదీఱె ;
మంచిపనిఁ జేసితివి, నాదుమాట వేమి,
జగతి కుపకారమగు చర్య సలిపితీవు. ౬౩

చ. వెలచెలులక్ వివేకులగు పెద్దలు పెండ్లికిఁ బిల్వరాదు; వా
రలు గల పెండ్లికిం జనఁగరాదు; జనం గనఁబోల బాటపో
టల; నదిగాక విద్యలఁ గడంగి వచింపఁగ రాదు; దీనికిక్
సొలసినవారికెల్ల మధుసూదను దుర్గతి రాక తీఱునే? ౬౪

తే. గీ. అనుచు నెఱుఁగంగ నేర్చినయట్టివారి
కెల్ల నెఱుఁగంగఁ జేసితి వింపువదన !
యెఱుఁగ నేరనియట్టి సోమరుల కీవ
కాదు బ్రహ్మయు బోధింపఁగాఁ గలుఁడె ! ౬౫

క. నాకొక్కని కపకారము చేకొని యొనరించి తంచు సిగ్గిలఁ దరుణీ !
లోకోపకారకంబగు నీకృతికిక్ మెచ్చ వలదె ! నేర్పరు లెందుక్."

క. అని కమ్మ వార్చి పిదపం దనయంతన విడిచె దానిఁ దగ నమ్మగసుసూ
దనుఁడు ; మనము విఱిగినచో వనితామణు లన్న గడ్డిపరకలు గారే ?

క. వాసవునకైన ధనకాంతాసంగతి వలదు, దానితత్త్వమ్ము రసా
భాసము నిక్కము ; సుగుణవ్యాసంగులు దానిబారిఁ బడ రెప్పట్లన్.

మ. అతఁ డీరీతిఁ బరిత్యజించుటయు నయ్యబ్జాక్షియుం గొంతఁ దా
మతిఁ జింతించి క్రమమ్ముగా నతని ప్రేమ న్మాని పెన్మాయలాఁ
డితనం బూని స్వవృత్తి నెల్లవిటగోష్ఠిం జెంది పెంపొందె నౌ !
"గతిలేనమ్మకు గంజి పానక" మనంగా నిక్కమౌనే కదా ! ౮౫

సీ. తలిదండ్రు లింటిపెత్తన మొకించుక లోటు జరుగకుండెడిరీతిఁ జక్కఁబెట్టి
ననుకూల మగుతీవిఁ దనకాంత తనకెంతయును వన్నె వాసి నార్జనము సేయ
నతిభక్తి గలశిష్యతతు లెల్లవేళలఁ దను గొల్చి బుద్ధిమత్తను భజింప
లక్ష్మీసరస్వతుల్ దమ పరస్పరవైరములవీడి తనగృహమ్మున వసింప

తే. గీ. బాంధవశ్రేణులెల్ల సేబా సనంగ
సకలదిగ్దేశరాజన్యసభలయందుఁ
దనయశమ్ము నిరంకుశత్వము వహింప
సుఖముగా నుండె నమ్మధుసూదనుండు. ౮౦

క. సతతపరశ్రుతభూదైవతమృష్టాన్నప్రదానవర్ధితకీర్త్యం
చితతాదృశజనకయశోవితతీ ! తతజగదతీతవితరణానుకృతీ. ౮౧

మ. పరిపూర్ణాయురపారభాగ్యవిలసద్భావాంచితా! కీర్తిసం
భరితాశాంతర ! సత్కవిత్వకుకవిత్వస్ఫూర్తినిర్భేదత
త్వరహస్యప్రభమానబుద్ధిబలసంతానాధికా ! నిత్యస
త్యరతా ! చెల్మయమంత్రిపుత్ర ! కవిరాడ్డారిద్ర్యవిచ్ఛేదకా ! ౮౨

క. నానాఫలపుష్పాగనిదానోద్యానాంతరస్థితసుసౌధతలా
నూనబుధసుకవిమిత్రవితాన వినోదావధాన ! దాననిధానా ! ౮౩

గద్య.

ఇది శ్రీ కింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వర
ప్రణీతం బయిన కేవలకల్పితంబగు శ్రవణా
నందంబను మహాప్రబంధమ్మునందు
సర్వంబును బంచమాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ

సంపూర్ణము

లక్షణాపరిణామము.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

లక్ష్మణా పరిణయము

ప్రథమాశ్వాసము

శ్రీరామమణి జానకీరమణియై సేవింప డమ్మ్రోల్ సదా
గారాబమ్మునఁగొల్వ నెల్లయెడలఁ గల్యాణముల్ మీఱ సు
శ్రీరంజిల్లునయోధ్య నేలికొను నా శ్రీరాముఁ డెల్లప్పుడుఁ
శ్రీరామాధిపు నాత్మ సామధరు రక్షించుఁ గృపాశాలియై.

1. సత్త్వరజస్తమశ్శక్తులలో సత్త్వశక్తియగు లక్ష్మ్యంశమునఁ బొడమి
యాత్మానుగుణగుణాఢ్యమ్మగువృత్తిఁజెన్నారు విదేహుగేహమునఁ బెరిఁగి
తమను పరిధానమై తనరెడుశివువిల్లు విఱిచిన శ్రీరాము వరునిగఁ గొని
రాజసంబగుఁచి యరణ్యమేగెడి భర్తకనుకూలయై వెంట నరిగి రావ

తే.గీ. ణాదులనుగార్చి జగముల యూర్తిఁదోర్చి
భర్తతోడఁ గుబేరపుష్పకము నెక్కి
మరల సాకేతమేలంగ మరలివచ్చి
సీత శ్రీరామవిభునకు సిరులొసంగు.

2. శ్రీ కెంగేల నెసంగు రాచిలుకఁ బేర్మిఁ జూచి ముద్దాడి "నా
బాకీ తీర్పు" మటంచు మై నిమిరి దుప్పఁ, జిలుఁ "యక్కా! యదే
మో కృష్ణుండనె పిం"టె" యన్న నగు మా మోముఁ విలోకించు నా
శ్రీకాంతుండు కృతార్థుఁ జేయుత యశోర్థిఁ రామభూమీపతిఁ. 3

3. "కల్లలుపన్ని నన్నిడిచి కానలలో నల చెంచుబోటితో
నల్లరి సేయుదే" యని యొయ్యారముగా మగసేఁత సేయుచో
నల్లనఁ జెక్కుగొట్టి "యకటా! కడునొచ్చితి" వంచు నవ్వు మా
పల్లవపాణి యోగ్యునకు భాగ్యము లిచ్చుత రామశౌరికిఁ. 4

ల క్ష్మీ ప రి ణ య ము

మ. నెనపుంజిల్కెడు ముద్దుపల్కులను శ్రీనివాసాచలోష్ణామృతా
దనసారస్యము గానుపింప నిజభక్త శ్రేణి గీర్తింపగా
సనురాగమ్మునఁ బాటికొంచసగరిక్ హాళి న్నివాసమ్ము చే
సిన యిల్వేలుపు వేంకటేశ్వరుఁడు వాసిక్ బ్రోచు రామాధిపుల్.

సీ. ఐదుమోములజంగమయ్యపూవుం బోఁడి యాఱుమోములవానియనుఁగుఁదల్లి
కలిమికోమలి పల్కువెలఁదుల్ గొలుచుదేవి కడిమితోఁట నెనసంగకలికమిన్న
పోతురక్కసునితోఁ బోరాడిన నెలంత జేజేలనరసి బ్రోచెడి పడఁతి
పూఁపజాబిల్లి పూవుందాల్చినవెలంది జగములన్నియుఁ బ్రోవఁబూలుబూణ

తే.గీ. మంచుగుబ్బలి రాచూలు మించుపన్నె
పలువఁగట్టిన యెలనాఁగ చలువచూపు
కోపులక్ జూచి రక్షించు గోకిరెడ్డి
వంశమణియైన శ్రీరాము నల్గుధాము.

శా. "నాకై ఘోరతపమ్మొనర్చి తుద కన్యాయమ్ముగా నా తప
శ్శ్రీకిక్ భంగముకూర్చి కోరి తపు డిచ్చిన్! యింత మాత్రాన చే
లా? కోప"మ్మని దీనుఁడయ్యు సతియల్కక్ బాపి సవ్వించు గా
రీకాంతుండు కృపాళుఁడై మనుచుతక్ శ్రీరామభూమీశ్వరుక్.

మ. పతిచే మున్నగ సామవేదము పఠింపఁజేసి యామీఁదఁ ప
దితి వీణక్ బలికించి నేర్పుమెయి శుద్ధశ్రోత్రియుండైన త
త్పతికిక్ గానరసంబు నేర్పఁ దన గీతప్రౌఢిమక్ జూపు భా
రతి వాక్పాటన మిచ్చి పోషిఁచు గృపమీఱిక్ రామభూనాయకుక్.

సీ. ఒక మోము భారతీ వికచాంబుజాస్య వా తెఱఁదిల్కఁ తీయని తేనెఁగొల
నొక మొగం బావెలందుక తావిఁజిల్కఁ పుక్కిటివీటితమ్మి పుక్కిటపహిం
నొక మొగం బానెలంతుకతోడ రతికలావిషయికోపన్యాసవిధులు దెల్ప

తే.గీ. నొక్కమధురోష్ఠ పానముపక్కఁ దక్కఁ
కృతులఁ బ్రతినేయ నేరని యింతిమిన్న
బిట్టు కొఁగిలి గిలిగింత నెట్టుకొన్న :
వలువ కృతిపతి కాయువు కలిమిఁబెంచు.

తే.గీ. కృతిపతి యొనర్చినట్టి సత్కృతుల కంత
గంత్రకాయమ్ము లొడఁగూర్చి కలసుకొనుచు
మెఱసిపడ్డ సలసిన మొగ్గిపుక్కు నాసఁదీ
వేఁడికొందుము నా బొజ్జవేల్పుదొరను, ౧౦

తే.గీ. కాళిదాస మయూరాంది కవులు నన్ను
యాదులు కవులు చేసిన యట్టి కావ్య
ములఁ జదివి వారి నెప్పుడు మొదలు వెట్టి
నలుపకుందుమె? లేన్నమస్కారమేము, ౧౧

తే.గీ. అన్నపస్త్రీకు లొసఁగి పిద్యలను శిష్యు
లకు ననుదినమ్ము చెప్పు విలక్షణపరి
భావు భావుకభావు మాపాలిదేవు
బ్రహ్మ సురపర్యఁ గొల్తు మహాభక్తి, ౧౨

తే.గీ. ఏచతురు లూర్వలేమి పిసాముతెలమి
సత్కవులవిూఁదఁ బడకుండ సలిపి రట్టి
కవులకు పంచనమ్ములు కోట్లకొలఁది
శిరప్రణమ్మగున్కి గచించపలఁదె! ౧౩

ఆ.వె. గ్రంథనోరులైన కవులార! మాపద్య
ములను దొంగిలింప పలదు వినుఁడు
మూడుకైత కొక్క మాఱుచేసము వైచి
మార్చికొంద మన్న మాఱఁబోదు. ౧౪

ఊ. ఆఁకలిఁ దీర్చికొం దెవరికైసేను ధర్మమ కాన వైటి పు
ల్లాకులవంకఁబోయి యట నాఁకలి తీర్చికొనుండు లోనికిం
బోకుఁడు; పోతిరేనిఁ గడుముప్పగు; మీచిరజీవిభావ మో
కాకవులార! మీకుఁ జిరకాలము పాయకయుండుఁ గావుతఁ. ౧౫

ఆ.వె. పుచ్చరమ్ముచిడిచి మాకఖిర్వారమ్ము, గోఁరలయ్య! వెఁచ్చుకోలుగలిగి
యోర్వలేమి నేడుపొంద మీకన్నిర, పోన్నఁగాని చేమిపోవుమాకు? ౧౬

క. "అపిలే విపిలే" పనిమా, కపనము నిందింత్రుగాక కవులండ్రంటకున్
జపిగల్గుకృతుల నొనరిం, ప విరించిప్రామదక్షిన ఒరువగుఁగాదే. ౧౭

చ. పలువురు సత్కవిత్వ మది పాల్పడకుండిన గొన్ని పుస్తక
ములు రచియించి సిగ్గిలక మోదము నొందుట తప్పుగాదు; పుర
స్త్రీలు తన కుచ్చరించిన "గురూపులు కాగల" రంచు భార్యతో
గలయికయూనునే? సుతులగాంచకయుండునె? యూహసేయుఁడుగా. ౧౮

కే. ప్రియురాలి పాలిండ్లబిగు వెఱంగినవాఁడు జిగికైతయుండలి సొగసెఱుంగు
రుచిరాస్య కేమ్మోవిరుచు లెఱంగినవాఁడు రసకవిత్వంపు సారస్యమెఱుఁగు
పదాక్షి చూపుసోవల నెఱంగినవాఁడు తీక్ష్ణకవిత్వంపుఁ దేటయెఱుఁగు
చలువెలందుకల కాఁగిళు లెఱంగినవాఁడు మిశ్రకవిత్వప్రమితు లెఱుంగు

తే.గీ. నంధతమసాభిసారికాగంధ మెఱుఁగు
వాఁడె యాశుకవిత్వంపు జాడయెఱుఁగుఁ
గాని యన్యుల కెఱుఁగ శక్యమ్ముగాదు
భావవిజ్ఞాన మది చయిపైనిఁ గలనె! ౧౯

క. ల్లలితప్రబంధముల లో, చల యమకముఁదూర్చి రసము పొడమొనరింపఁ
బలదమునె? వెరుగునువడ్డును, గలపోసిన ముచ్చటగునె? కవివరులారా.

చ. మతిగలవారి కేనియుఁ బ్రబంధ మెలర్పక పోదు; పుష్పస
మ్మితకవితాలతాంగిని రమింపుఁడు కేవలశాస్త్రిలార! మీ
మతులకు వచ్చినట్లు రసమాధురిఁ గ్రోలుఁడుగాని వ్యర్థపుం
జతురిమఁజూపి దాని స్తనశల్యపరీక్ష యొనర్పఁబోకుఁడీ. ౨౧

వ. అని శిష్టాచార ప్రశంసలొనర్చి.

మ. ప్రతిసంవత్సరమాఘమాసమున గద్వాలప్రభుం డిచ్చు ను
న్నత సత్కారపు వార్షికమ్ముఁగొని. కొన్నాళ్లచ్చటఁ రాజబం
ధుతతుల్ సత్కవితాదరుల్ మిగుల సంతోషమ్ములఁ దేల్ప ను
న్నతటీఁ దన్నృపుస్యాలకుండు కడుసన్మాన్యుండు స్నేహార్ద్రుఁడై. ౨౨

వ. భక్తితాత్పర్యమ్ములిగురింప నస్మత్కృత సంస్కృత గ్రంథమ్ములయందలి శ్లోక
మ్ములును నాంధ్ర ప్రబంధమ్ముల యందలి పద్యమ్ములను దదేకాయత్తచిత్త
మ్మున సానుజుండును సపుత్రమిత్రుండునై వినుచుఁ జూచువారియున్న
పండితకవిసంఘము దిక్కుఁ మొగంబై. ౨౩

సీ. గద్వాలరాజభూకాంతుని యిల్లాలు గారాపుఁ జెలియ లేఘునయశునకు
సోమితిక్కన్న నచ్చపుభక్తి యుక్తిఁజెన్నారు రాజారెడ్డి యనుజుఁడెవని
కట్టిఁడిట్టిఁ డటంచు ననరానిమేటి తిమ్మారెడ్డి యెవనికి నుత్కృతమ్రఁ
డత్యంతసత్కవితాస్వాదరుండైన లక్ష్మారెడ్డి యెన్నాని మాతులుండు

తే.గీ. చిన్నతనమంచ కృతులకుఁ జేతులొగ్గు
నిపుణబుద్ధి సీతారామనృపతి సార్వ
భౌముఁ డెవ్వానికి ననుంగు భాగినేయుఁ
డతఁడు శ్రీరామనృపతి పండితసహాతుఁడు. ౨౮

క. శ్రీకాటికొండ పురమున
నేకాదృశగరిమ నేలు నీతిపరుఁడు వి
ఖ్యాతుం డతిశాంతుఁడు వి
ద్యాతిశయం బెఱుఁగుజాణ యనుపమశక్తిన్. ౨౯

చ. తిరుపతివేంకటేశ కవిధీరుల మమ్మనుగాంచి వాక్యచా
తురి మెఱయంగ నిట్లనె "బుధుల్ బళిరేయన నీరు గ్రింథముల్
విరచనచేసి యుంటిరి పరీవీణత మై మతియెన్నిదేని, యం
దరయఁగ నాకు భాగవత మన్నిటికిం బలవానికిఁబగుఁ. ౩౦

శా. స్వామీ! మీకవితాపరీవాహము జగచ్ఛ్లాఘ్యంబు మాబోఁటు ల
త్యానమర్థ్యం బిదమిద్ధమంచు వచియించన్నేర్తురే! లక్ష్మణా
భామఁ గృష్ణుఁడు పెండ్లియాడుకత నాపైఁ బేర్మిమోఁపం గృతిం
గా మిమ్మ్రం దయఁ జెప్పవేఁడెదను సత్కారమ్ము తోరమ్ముగఁ. ౩౨

చ. తిరుపతివేంకటేశ్వర సుధీమణులార! కవీంద్రులార! మ
స్తరతరబుద్ధిభాక్కృతవధానవిధానపటిష్ఠులార! భూ
పరహితులార! యెక్కుఁడు కృపామతి నాకుఁగ మాకు లక్ష్మణా
పరిణయమున్ రచింపవలెఁ బండితమండలి కింపుగావలెఁ. ౩౩

మ. కవితాకన్యక లెంచఁజేనిఁ గల రిక్కాఁలమ్మసం చల్ల వా
రు విచారింపఁగ గుర్తిడ్డికన్నగలవారో, కుంటివారో, సురూ
పవిహీనాత్మలొ కాఁగలారు; విచరింపఁ సర్వసంపన్న మీ
కవితాకన్యయటంచు నొక్కి పలుకంగానేర్తు మమ్మాటికిఁ. ౩౪

తే.గీ. చెన్నపురి రాజధానిలోనున్న రాజ
వరులు వైజామలోనున్న నరవరులును
మీ తపస్థాన కృతులకు మెచ్చికొనగ
బంగరు బిరుదులొసగిరి బహుమతులుగ. 30

ఈ. ఏనుఁగునెక్కినారు ధరణీందుర్రులు మెచ్చుకొఁగ నిక్కినారు స
న్మానములందినారు బహుమానములం గ్రిసొయించినార తె
వ్వానిని లెక్కపెట్ట కనివారణ డిగ్విజయంబొనర్చి పం
డ్రానిధులఁచుఁ బేరుఁగొనినారలు మీకు కవిత్వసంపదన్. 31

శా. ఈయాంధ్రావనియందు మీకననిభూమీకుల్, మిముం బూజలఁ
జేయన్నేరని రాజచందుర్రులును నాచే నక్రితుల్; వేయు నే
లా? యీనాఁటికవీంద్రులం దెవరు విద్యాశక్తి రాజన్యసం
జ్యాయత్తంబగు పట్టవేన్నుపయి నాహాపట్టి నూరేగిరే! 32

తే.గీ. హెచ్చుతగ్గులు తులఁచూఁప నెపరికన్న
హెచ్చు మాబావగారు; వారిచ్చినారు
మీకు బంగరుబిరుదు లమ్మేటి మేటి
వాక్షిక మ్మిచ్చు మీకు నెవ్వరికి హెచ్చు. 33

తే.గీ. శ్రీకరుండగు నరసదీక్షితుని సుతుఁడు
సుకవియగు పాపశాస్త్రికి సోదరుండు
అస్మదాస్థానమునకు ధర్మాధికారి
బారయకు మీరనినఁ గడు గౌరవంబు 34

క. మాతండ్రిగారు మును కృతి
కై తామెంతేని యత్న మలరించిరిగా
నీ తగు కవి దొరకమిఁ ద
చ్చేతం బొప్పుకొనవయ్యోఁ జెప్పుఁచుటకుఁ. 35

క. జనకుని కోర్కెందీర్పని
తనయునిఁ దనయుఁడని చెప్పఁ దగవం డర్రిమిగా
వున నీకృతి కారణముగ
వనుఁ గృతకృత్యునిఁగఁ జేయ న్యాయ్యం"బనుచుఁ, 36

ప. వాగ్బహుమాన పూర్వికమ్ముగఁ దాంబూలంబు వెట్టుటయు నేమును నతని యోగ్యతకు సలరి యీవిభుపతంసుండు తక్కు గుణములట్లుండఁ బితృనుజ్ఞాకరణ ధురంధరత్వమ్మునను నిజమ్ముగ రాముఁడే యగునని పరిశంసించుకొనుచు నాతనిసంశ క్రియంబుఁ గొండొక విపరింపఁ బూనితిమి. 32

క. సిరి యే చరణము పరమా
దరమున సేవించు నటు నుపయమందెను శం
కరు తలపూతోఁబుట్టువు
ధర నుత్తమశూద్రకులము తగియెడిపృథ్వికి. 33

తే. గీ. కారణాంతరముల దానఁ గలిగె నెన్ని
యేనిభేదమ్ము లవి చెప్పనేల? నాఁడు
నేఁడు నిఁకమీఁద వికృతులజాడఁ దాఁ జ
ననిదియై యొప్పు నొక పాకనాటికులము. 34

ఆ.వె. క్షమకు సత్యమునకు సత్త్వమ్మునకు రాము
నాఁటివారు పాకనాటివారు
భోగభాగ్యములకు యోగమ్మునకుఁ గృష్ణు
నాఁటివారు పాకనాటివారు. 80

తే. గీ. వారి గోత్రికులెన్నియో పటులు నందు
గోకిరెడ్డియనెడి కాఁపు కులపురుషుఁడు
గాఁగలిగి యతిరాజసకలన మిగిలి
యొక్క తెగవారు బల్ సిరినొప్పుచుండు. 81

చ. భరతునిఁబట్టి యిందుజులు భారతులైరి, రఘుండు హేతువై
పరఁగిరి రాఘువాఖ్య నలభానుకులప్రభవుల్, మహోయశ
స్కరుఁడగు గోకిరెడ్డి యతిశస్తగుణాకరుఁ డిందుఁగల్గుటన్
వఱలెను వానిపేర్గలిగి వంశము వీరి కసంశయమ్ముగన్. 82

క. అతిరాజస గోత్రాప
స్థితిచే నతిరాజసత్వసిద్ధి గలిగెనో?
యతిరాజనులగు వీరలె
గతియగుదురో గోత్రి మట్టిగతిఁ గాంచుటకున్? 83

గీ. తెలియుటెంత దున్నతంబని ఘీరులెన్నఁ
వగిన యవ్వంశమందు ముత్యమ్మువోలె
రంగధాత్రీవతంసుఁ డారంగ నుదయ
మంది పర్రిజనేలె నిరతనిష్పందయశుఁడు. ౫౫

శా. పొంగారంగల కీర్తి కెల్లయగుచుఁ భూలోకదేవేంద్రుఁడై
సింగంబన్నను జేరికొంగొనక విస్తీర్ణపరితాపాప్తి నే
లంగల్లెఁ మతినేల నర్థిజనులెల్లఁ దన్నుఁ గ్లాఘింప, నా
రంగారెడ్డి గుణోత్తరత్వమది వర్ణ్యంబౌట కాశ్చర్యమే! ౫౫

గీ. ఆతనికుమారుఁ డత్యంతశీతలుం డ
నంతధరణీశుఁ డీతఁ డనంతయశుఁ డ
నంతసుగుణాకరుండు ననంతతేజుఁ
డగుచుఁ బాలించిమించె ననంత నెలమి. ౫౬

గీ. ఆతనికిఁ బుత్రిడయ్యెఁ దిమ్మావనీంద్రిఁ
డతఁడు పూర్వులఁబోలి రాజ్యమ్ము రామ
రాజ్యముగనేలి పుత్రికఁ బ్రాజ్యసుగుణఁ
గాంచెఁ గొండమ్మ యను నొక కాంచనాంగి. ౫౭

క. శ్రీరమణు సాటిదగు రా
జారెడ్డికి నామె నిచ్చి సరోవ్యన్నతమా
తీరునఁ బెండ్లి యొనర్చి ధ
రారమణునిఁ జేసెఁ బిదప రాజ్యమ్మడియున్.

గీ. జలధి నిల్లటముండిన శ్రీరిపోల్కి
శ్యామగిరి వసించు నల నగజేశు మాడ్కిఁ
దాటికొండ పురమ్మునఁ దా వసించి
మించి పరిపాలన మొనర్చె నంచితముగ. ౫౮

క. ఆరామయందుఁ గనె సు
శ్రీరుచిదగు రామచంద్రిరెడ్డిన్ మతి ల
క్ష్మీరెడ్డిన్ గొమరులుగా
నారాజారెడ్డి వంశ మతి వృద్ధిదగన్.

క॥ మా తా నుమూకిపులగో లగి
ఖ్యాతులు వీరై ధి భూపాలకన్యకలే
నాతిగ గొనదగుఁ గాదే
నీతీరగువారి నేమనిట్టిది యగుటఁ. ౨౧

సీ॥ ఇరుష్ణపు ర్గిఖ్యాతికెల్ల లై తగువారి లిరుష రాక్ష్మాపాలకే మెనఁగువారి
లిరుష రస్తులకచ్చ నిచ్చఁ బోల్చెడివారి లిమువ్రపు విద్దెల నెఱుఁగునారి
లిరువుపు కవులచే నెన్నికగనువారి లిరుపుపు కనకరం డైనయువార
లిరుపు రగర్మమ్ము నీసడించెడివార లిరువ్రపు రతుర్గిల నోరయువార

తే॥గీ॥ లిరువ్రపును బాతివండుర్గిల నరణివార
లిరువ్రు రన్యోన్యమును మైత్రిఁ బరఁగువార
లొక్క యుగభేద మొక్కటిదక్క రామ
లక్ష్మణులు రాములక్ష్మణుల్ లలిలమతులు. ౨౭

తే॥గీ॥ వీర లాచారపరులు నుశ్రీయచిరులు
వీరు లతిధీరు లత్యంత శూరు లధిక
బంధుపోషణతత్పరుల్ పర్గిబలు లెంత
చెనిఁడగు చేసఁగల వారి లిద్ధయశులు. ౨౩

అ॥వె॥ రాపుచంపర్గిరెడ్డి రమణీమణులు కెల్ల
మేలుబంతి యనెడి మేర్మగన్న
లక్ష్మమాంబికను నలక్ష్మణమ్ముగఁ జెండ్లి
చేసికొనియె మిగుల వాసిరెసఁగ. ౨౪

సీ॥ మునికులగోత్ర సముద్భవుండగు సనంతారెడ్డి యేగుణోత్తరకుఁడండర్గి
తనపేరు సార్థకత్వము పహింపఁ జరించు రత్ననాసాధ్వి యేరమణితల్లి
తిరుగుళ్ల పుర మేలు నరపతి నారసింహారెడ్డి యేసతికన్న గారు
రాజమాన్యుఁడు మేటితేజోయుతుండు లక్ష్మారెడ్డి యేజగన్మాన్యతమ్మునఁ

తే॥గీ॥ డట్టి శర్గిబుచ్చమాంబ గోపాంబ వీర
లిరువురను భార్యలై తనకెసక మెసఁగ
భోగదేవేంద్రుఁడై వృద్ధిఁబొంచినార
శర్గియుతుండు లక్ష్మారెడ్డి ధీయుతుండు. ౩౫

సీ॥ లక్ష్మీసరస్వతుల్ రహినీడనఁగవచ్చు ననోన్యమును మైత్రియుమఁ జేసి
సాహితీగీతులు సరినాఁగఁదగు నేకపురుషాశ్రియత్వంబు పలుఁ జేసి
శాంతిదాంతులతోడసాటిసేయఁగవచ్చుఁబైనొండు లోనొండుఁ బరఁగఁ జేసి
శ్రద్ధామనీషలు సరిచెప్పఁగాఁవచ్చు ననోన్యసైరుధ్ర్య మలరఁ జేసి

తే॥గీ॥ అక్కఁ జెల్లెండుర్నై సమానాకృతులయి
సవతులయ్యును ఖేదమ్ము లవము లేక
క్షీరనీరవిగమ్మునఁ జెలిమిగలిగి
డంబులరు బుచ్చమకును గోపాంఛికకును. ౫౬

క॥ అలమేల్మ రెడ్డియు మఱి
యాలలనలలోన బుచ్చమాంబయును లసి
చ్చీలుర మువ్వురుగొమరుల
బాలిక నొక్కర్తుఁ గని రపారయశస్కఁ. ౫౭

క॥ శ్రీలక్ష్మీదేవియను న
బ్బాలిక తనపేరు సార్థపటిమ వహింపఁ
బాల శశిరేఖయో యనఁ
గా లలివృద్ధిం దనర్చెఁ గళలలరారఁ. ౫౮

తే॥ ఆలలనా లలామ సుగుణాకరుఁడో గదపాలరాముభూ
పాలునకిచ్చి పెండిలి యపారయుదమ్మునఁ జేసి; రాపె స
చ్చీలము తన్మనోహరు ప్రసిద్ధియు నీగియు నిర్ణయింపఁగాఁ
జాలుట మాక కాదు జలజాతభవాదులకే నశక్యమా. ౫౯

తే॥గీ॥ ఈమెకన్నను జిన్నలై యెల్ల సుగుణ
ములను నెవ్వరికన్నను మొదటివార
లగుచు నలరారుచుందుర్ రాజావనీంద్రుఁ
డును మఱియుఁ దిమ్మనృపతియు సనుపమితులు. ౬౦

క॥ ఇరువురు విద్యలలో ఘను
లిరువురు సాకారవంతు లిరువురు నన్నా
గురుభక్తిఁగొల్చు సురయశు
లిరువురు సంతానవంతు లిరువురు-శాంతుల్.

ము. మతిమంతుండయి ధారసీచదివి తిమ్మారెడ్డి ప్యాసయ్యె ను
న్నతమైనట్టి వకీల్పరీక్ష యిదియుండఁ దెల్గునఁ సత్కవి
ప్రతతుల్ మెచ్చఁగ నీతివాక్యపదపూర్వంబైన రత్నావళిఁ
గృతిఁ తానై యొనరించె నమ్మహితునిఁ గీర్తింపఁగాఁ జెల్లఁజే. ౭

క. వీరికినెల్లఁ జ్యేష్ఠుం
డీరాజిలు ననుపమానమగు ధాంతికి ధా
త్రీవే రామారెడ్డి మహా
ధీరుఁడు గంభీరుఁడును నుదీర్ణుఁడు నైనన్. ౮

తే.గీ. ధారసీభాప నెక్కుడు పండితుం డు
దేనియఁ భాషలోన నుల్కృష్టతముఁడు
తెల్గునం దెంతదేనియఁ దెల్విగల్గు
వాఁడు వినయాదిగుణముల వీడితండు. ౯

ఆ॥వె॥ ధర్మసుతునకేనిఁ ధప్పు వెదుకవచ్చుఁ
గాని యితనియెడలఁ గానరాదు
ఇంత ధాంతి దాంతి యింత యనుద్ధతి
యింత యౌగ్యతయు మఱెందులేదు. ౧౦

తే. గీ. కపులతో స్నేహమొనరించు ఘనుఁడతండు
కవులతో స్నేహమొనరించు ఘనుఁడితండు
భేదమిట్టిది యొక్కింత లేదయేని
రామవిభుఁడనవచ్చు నీ రామవిభుని. ౧౧

క. ఆరామముఁ డనఁదాసుత
గారామునఁ బెండ్లియాడఁగాఁ; రాముఁడితం
డారామతల్లి పేరిటి
నారీమణిఁ బెండ్లియాడె సయవినయయుతన్. ౧౨

క. ఎంతేనిఁ డనదు పెద్దలు
సంతసమునఁ బూజల రామజగపతి యాయు
స్మంతుని సుశ్రీమంతుం న
నంతాంబికయందుఁ గనె ననంతారెడ్డిన్. ౧౩

పద్యంతములు.

—:o:—

సీ. పితాపృథగుణాళిచేసఁ బొల్చెడివాని కతులిత ప్రసాదం బలరుమాని
స్త్రీవిచేఁ బ్రఖ్యాతి నెనసి వర్తిలువాని కతిశుద్ధమగు చిత్త మమరువాని
కధికమా రసికత కాధారమగువాని కఖిలవిద్యాకాలి యైనవాని
కెనలేని వినయంపు గనియైనవానికి ధైర్య మెక్కుడు గల్గి తనరువాని

గీ. కభ్యుదయములు గల్గెడు నట్లు మేము
బుగులు ముప్పమందు గతిఁజేయఁబూను లక్ష్మ
ణాపరిణయమనెడి ప్రబంధమ్మునకుఁ గ
థాకర్తృమం దివ్విఘ్నమ్మునఁ బనుపుచుండు.

—: కథా ప్రారంభము :—

సీ. రికెంబట్టు యశోవిభూతిపిడయ శ్రీశోభితాశాంతరుం
డరిరాట్సానపతిహరోక్షుండు చర్మాస్థ్యాదాన్యభాభాసురుం
డపవర్గాకృతిరాజమాత్మ చిత్రతాంగాలంబి సౌఖ్యక్రమ
స్థిరుడుస్తోకకలాధిరాసరుచి బ్బాసు తేనపర్వసు గ్రోవ్వుటన్. ౧

ఈ. రాత మహానుభావ్యుడు రుద్రప్రతతిం గరగించు వాడు ని
ర్జిత సమస్తవిద్యల, కనింద్యచరిత్రుడు పాపాపహుర్యాడు
ద్భూతసమస్తకల్మషుడు దూరవిచారణశీలుడు ధూర్తవ
ఖ్యాతిసమేతుడాన్నపతికాంతుని బోలిన బాల రొండొగుర్. ౨

సీ. ప్రతిలేనిసంపత్తిం బరిస్ఫీతిల్లగ లేకాదు విద్వాంసిశేషములో నలయువాడు
అనుపదసాహిత్యాతి సతిశయిల్లగ లేకాదు విషయాతీతయశము భోగిల్లువాడు
అధికప్రతాపమ్మునంది యుండుగ లేకాదు రాంతి రాంతుడను మెచ్చదగువాడు
అప్రతిమకీర్తి సమగ్రమింపగ లేకాని చక్రిణం బరాభూస్థం బలంచువాడు

తే.గీ. సకలసుకవిచకోరకనికరపూర్ణ
మాతుపాకరాయి రౌమండవిభుడు
ప్రక్రియాగాఢాశా రాజన్యచక్రవాళి
వాగీశపదపద్మయుగము బ్బహా తేనపిభుండు ౩

సీ. సుకవి పచ్చెసటన్నం జూడనంపగ లేకాని పనకేమియని యూరకొనుటలేదు
విద్వాంసుం డనియన్న గారవింపగ లేకాని నాస్థి పొమ్మనుటు మెట్టవెదలలేదు
గాయకుం డనియన్న నాదరింపగ లేకాని యాసడింపటు లొప్పఁజేసిలేదు
యాచకుం డనియన్న నాసరింపగ లేకాని యీసడింపటు లొసఁగఁజేసిలేదు

తే.గీ. ఎన్నిసారైన నడిగిన నిమ్మహాత్ముం
కాని సున్నిడు టొకప్రమా లైనలేదు
అన్యథావాడుటు సంగన లైనలేదు
ఏన్నపులుసాటి యా బృహా తేనపతికి! ౪

క. నయమా ప్రతిపదసంపదు
దయమా యీమోద మత్తతత్తద్రిపురా
జ్జయమా యదియును గాక వి
నయమా వేఱొకపుఁ డిట్టినట్టి దాదృగుఁడే. 1

క. ఆ రాజేంద్రుని కొక్కఁ కు
మారీమణి తనరు సకలమనుజేంద్రతనూ
జారత్నములకు నా పెకు
వార యరయ హస్తిమశక మైఖరి నొప్పున్. 2

తే. గీ. ఆసరోజాక్షి పుట్టినయది మొదలుగ
నఖిలశుభలక్షణముల నలరుకతన
లక్షణ యటంచుఁబల్కి రెల్లరును నత్త
లోదరీలక్షణము లెంత యొప్పునొక్కొ! 2

తే. గీ. ఆమగువ జన్మనక్షత్ర మేమొకాని
పుట్టినదిగోలె శ్రీకృష్ణు పుణ్యకథలు
వినఁగ మది ముచ్చటంబడు వెన్నుఁడన్న
మాట విన్నంతమాత్ర సమ్మదము చూపు. 3

ఉ. ఆ యెలనాగ శైశవమునందున మేల్ రతనంపుఁ దొట్టెలోఁ
బాయనికూర్మినుంచి తగుపాటలు పాడెడివేళ "లాలి కృ
ష్ణా" యన నాలకించి పదనాంబుజ మంకురితస్మితమ్ముగాఁ
గోయని మించి యాడుసఁటి, కోమలి జన్మవిశేష మెట్టిదో! 4

తే. గీ. పలు పలుకులేల, గరుడపక్షులు సంహితము
సహజమగు కూజితమునఁ గృష్ణా యటన్న
నాలకించి వినోదాబ్ధి నోలలాడు
మతులెవరికైనఁ గర్తాను గతులుగానె! 10

క. కేవలలక్షణయయ్యును
నావెలఁదుక సర్వలక్షణాలంకార
శ్రీవెలయ సలక్షణయనఁ
గా వృద్ధిఁజెందె శీతకరరేఖ యనఁగ. 8

క. అలరులకు సౌరభముపలె
నెలకు శరత్సమయముపలె నీరదతతికిం
దొలకరిమెఱుపుంబలె న
న్నెలఁతకు లేజవ్వనంపునిగ్గులు దోఁచెన్. ౫౭

సీ. ముసిముసి నగవులపసఁ బసందుగఁదూఁగఁ మొలక చూపులసొరు తళుకుజిలికొ
నడలందుఁ గడువింత జడిమ నూల్కొ-నసాఁగ నెదవి స్తరించి పయ్యెదనుడాఁగ
నడుము నానాఁటికి నాబూరుగాఁదోఁచెఁ దొడలయందునఁ బుష్టి దొలకరించె
వాతెఱ వేఱొక్క- యైతిరిఁ గనినయ్యెఁ జాతురి పల్కు-ల నూఁతగొనియె

తే. గీ. నంతకంతకు లావణ్యమతిశయించె
వింతవింత పనులయందు వేడ్క-దొడరె
నంతిపురమున నుండు టభ్యాసమయ్యెఁ
గంతునకుఁ గాఁపురంబయ్యె నింతిమేను. ౫౬

తే. గీ. జాఱుముడి వెవఁ గటివెఁ బచారునేయు
జడఘటించిన మడమలఁ దొడరియూఁదుఁ
గొప్పవెట్టినఁ దలకన్న గొప్పగాంచుఁ
జొల్లెమిడుటొప్పదే యట్టి సుదతి కురుల. ౫౮

మ. పరివేషమ్ములుగట్టి పూగగళకలప్రాయమ్ములై యంత బరి
గరుగోలీల నతిక్రమించి లికుచాకారమ్ములై పిమ్మటన్
సరసీజమ్ములమోతి గట్టిపడి విన్నాణంపు బల్కుప్పలై
పరిమాణింప నభేద్యమై యెసఁగె నప్పద్మాక్షివక్షోజముల్. ౫౯

క. రదములను మల్లెమొగ్గలు
పొదలన్ లేఁజన్నులనెడి పూవుంగుత్తుల్
గదియు నునుఁ బల్కు-కోయిల
రొదలొదవఁగఁ బుష్పసమయరూఢిన్ దనరెన్. ౬౬

క. అరిత వసంతము సంతత
దరతరితలతాంత మొప్పె దాంతవిరహిహృ
త్కుంత మతికాంతసకలా
కాంతము సంతోషకరనికాంతంబగుచున్. ౬౭

క. లేమాపగున్న చిగురుల
నామయి మెసవంగ గోకిలాంగనమిని
త్యామోదప్రసుమధుర
శ్రీమెఱయుచుఁగ సంక్రమించెఁ దరులతతిన్.

క. అలకాలమెల్లరకు సమ
కలనక్ర శ్రీసిద్ధి గాంచినట్యాఁడ
గలయికలేక తగు కాం
తులచిక్ర గాంతలకు నిశలు మర్దిలరయ్యెక్ర.

ఉ. మామిడిపండ్లు పానకము మంజులతక్ర చగు నిక్షుమండములో
భూమిసురాగ్రిగణ్యులకుఁ బూర్ణముగానిడి చందనమ్ము మై
నోమియు పీవనల్ విసరియున్ దనియింతురు పుణ్యవంతు ల
య్యామనియందు మాధవున కాదర మెంతయు మేదురమ్ముగక్ర.

క. అట్టియెడ బృహత్సేనుఁడు
దట్టములగు చూతములను దనరారి మణీ
కుట్టితకుట్టిమమై బల్
వెట్టన్నెట్టఁ దగునట్టి విరి లేఁగోటిక్ర.

చ. చరమధరాధరమ్మునకు సన్నిధిలో నొకచుంత దివ్యనక్ర
సరససిజమిత్రుఁడుండ భటసంఘము గొల్వఁగనేగి పట్టికో
ల్లరుచినెసంగి సర్వశుభలక్ష్మితమై యలరారునట్టి చ
ప్పరమునఁ గూరుచుండెఁ దగు పండితమండలి చుట్టువాఱఁగక్ర.

ఉ. గాయక గానములో సెలఁగఁగఁ రమణీయధనాంగనామణీ
గేయవిలాసనాట్యములొగిక్ర మిగులక్ర దగ స్వస్తివాచకా
గ్రియలు వేదఘోష మొనరింప నిలింపులకింపు నింపు న
ట్లాయతమైన సంపదల నాన్నపుఁడంత పదాన్యమూళిధ్రై.

మ. మణులక్ర వజ్రములక్ర మహాంబరములక్ర మధ్వాదులక్ర మేటి ద
క్షిణలక్ర భూసురవర్గమున్ దనుపుచుక్ర గేలొగ్గి చ్చి యవ్వారికిక్ర
బ్రీణతుల్ సల్పుచు వీవనల్ విసరుచుక్ర బాటీరపంకంబు వీ..
క్షణసమ్యరిభుగఁ బూయుచుక్ర సర్వజనులక్ర గంధమ్ములక్ర చైయుచుక్ర ...

ఉ. ఉన్నయెడన్ సమస్తజగదుత్సవకారణమై సమంతతో
భ్యున్నతపన్నగప్రకరపోషకమై ద్రవిడాంగనాకుచ
స్పన్నపటీరసారభవిశేషపరీమళమై యెలర్చె సం
పన్నవిపన్నభూరిసుఖబంధురమై మలయానిలంబొగిన్. 14

క. ఆమలయానిల మొలయుట
చే మహిసురులును నృపాలకేసరిసుడును స్వ
త్యామాత్యాదిజనమ్ములు
నామోదరసాధ్వీదేలు నాసమయమునన్. 15

సీ. కాషాయ వస్త్రమ్ము కటితటమ్మునఁగ్రాలఁ గాయమంతయు భూతి గడలుకొనఁగఁ
ద్రిదశాపగామృత్తు నుదుటిపైఁ జెలువార మస్తకమ్మున జటామకుట మొలయ
దండకమండలుద్వయము కేలనెసంగఁ బాదమ్ములందుఁ బావాలు దనరఁ
బేరురమ్మునఁ బద్మబీజమాలయెలర్వ వీణియ బుజమ్మునఁ గాణనింప

తే. గీ. నంబరమునుండి కృష్ణకృష్ణా యటంచు
సరససంగీతభంగీతసంగతులను
బాడియాడుచు నానందభరితుఁడగుచు
వచ్చె నారదుఁడా నృపపరునికడకు. 16

ఉ. వచ్చినమౌనిఁ గాంచి సభవార లవారణగౌరవంబు పై
పెచ్చుగ లేచి; రంతఁ బృథిపీపతికల్పితపూజకెంతయున్
మెచ్చి మునీంద్రుఁ డాదరము మీఱొనఁ దన్నృపమౌళిదత్తమా
పచ్చలగద్దెపై హరినిఁ బాడుచు వేడుక పిచ్చలింపఁగన్. 17

వ. సుఖాసీనుండై.

ఉ. "నందకుమార! భక్తజననారకతారక! ద్వారకాపురీ
నందనచందనద్రుమ! సనాతననూతనగోపసుందరీ
బృందమిళింద! బంగురపరీమళభూమురంద! నీకకే
వందనముల్ పదింబదిగ పండలువేలు పుగండ్రొగ్గితా! 18

ఉ. ఇందుముఖీమనోజ! జగదీశ! రమేశ! విధీశనుత్య! ని
స్పందయశోవిశాల! పరిపాలితసన్మునిజాల! సన్మనో

నందన! భక్తచందన! కనత్కనకాంబర! కృష్ణ! నీకిదే
వందనములో పదింబదిగ వారిజలోచన! పాపమోచనా! ౨౦

క. చిక్కువు తపముల జపములఁ
జిక్కువు జన్నముల నేమిచేసిరో! నీకా
టక్కరి గొల్లనెలందులు
చక్కఁగఁ జిక్కితివి వారిసందిళులందుక. ౨౧

మ. అలినీలాలక భీష్మకన్య తొడపై నానందముంచెల్ల లీ
లలు చెన్నారఁగ సత్యభామ మధురాలాపమ్ములందేల్ప ని
చ్చలు పైపెచ్చుగ నాసుదంత విడెముక జూనొప్పనందీయు మె
చ్చులకుక మెచ్చులొసంగు నీవిహృతికిక జోహారు జోడించెదుక. ౨౨

శా. కోకల్ చంకనుబెట్టి గూఢగతిఁ దళ్కుఁగొల్ల యిల్లాండ్రబలో
వీఁకక వంచనచేసి పొన్నపయికిక వేంచేసి కూర్చుండి త
ద్రాకాపూర్ణనిశాకరాననల మర్మంబుల్ విలోకించు "నీ
జోకల్ లోకము మెచ్చుపోక" లనుచుక జోడించి కేలొగ్గెదక. ౨౩

శా. రాకాచంద్రికనన్మయూఖతతిమాఱక జేరి కాళిందిలో
నేకాంతమ్ముగ గొల్లచేడియలతో నిచ్చల్ పసాళింపఁ గొ
క్కోకాచారము దప్పకుండ ననుఁగుం గోపాలకుల్ నూడ నీ
చ్ఛాకాంతంబయియొప్పు నీవయిన రాసక్రీడ చేమెచ్చెదక." ౨౪

క. అని మాటివాటికిని న
ప్పీనజాక్షుని చర్యలెల్ల వర్ణించుచు భ
క్తినివాలితలోచనుఁడై
మునివాణియమీఁటె రసము మోటలుగట్టఁక. ౨౫

క. కెట్టికొని నారదుఁడు రస
మట్టిపడఁక జలజనయను నొగిఁబోగడఁగ న
ప్పట్టునను బృహత్సేనుని
పట్టి వినియె బలపుకొంత పయిపయిఁబొంగఁక, ౨౬

వ. ఉమ్మట నారదుండును బృహత్సేనుండును గొంతవడి నుచిత పరిసంగమ్ములఁ
గాలమ్మ్రఁ బుచ్చుచుండి రట్టియెడ నమ్మునిని కెలననున్న లక్ష్మణుండాంది
నృపున కిట్లనియె.

ఈ. "ఛాయెలనాఁగ నొండిలికినీడయి తోఁచెడిఁ బెద్దలెల్ల నా
హాయనఁబొల్చి నూత్నమదనాంచితు నొక్క కుమారకుఁ జగ
ద్ధేయునిఁజూచి సర్వజనగేయముగా నిఁకనైనఁ బెండిలిఁ
జేయక మిన్నకుంట తగునే? నరపాలకులాపత్తంసమా!" 3ర

క. అన జనకుఁడు నిట్లనెను "నో
యనఘా! తనుఁబట్టి నట్టి నరనారాగర్భినీసుతునిఁ
జనునతుని వీరలాఁకొని
వినిచిన సవ్వానికిచ్చి పెండ్లియొనర్తున్, " 3ఘ

చ అనవుడు నూనియిట్లను "నృపాధిప! యీసులమైనమాకు న
చ్చినపురుషుండు పార్శికృతులు సెప్పెడివారలఁబోలె మీకు న
చ్చునొ, యటుగాదొ! నామదికిఁజొప్పడువాని వచింతు నాతఁ డీ
క్కనకనిభాంగికిం దగినకాంతుఁడటంచుఁ దలంతు నెంతయున్, 40

ఈ. ద్వారక నేలువాఁడు సముదారగుణాఢ్యుఁడు మేలువాఁడు నా
కారము చెప్పనేల! రతికాంతునిఁగన్న మనోహరుండు దు
ర్వారరిపుప్రకాండమచభంజనుఁ డాతనికన్న మేటి యీ
ధారణిఁగాము నాకముఖిధామము లందుఁ గనన్ వినన్ జుమీ, 4ఎ

ఈ ఆతని కాతఁడేపరితి సమస్తవిధమ్ములఁ ద్వత్కుమారికా
రీతియుఁజూడ నాతనికరింపఁగ సెంచెడియట్లు తోఁచు మే
లీతరుణీశిరోమణికి నీడతఁ, డాపరిభూతశంబరా
ధాతికి జోడు నీతనయ రాజవరేణ్య! యెఱుంగఁజెప్పితిన్, 4ఆ

క. కాని యొకసందియము కల
దీనరలోకాధిపతుల కెల్లరకును న
మ్మానినిజననుతుఁడు గొల్లఁడు
గాని నృపుఁడు గాఁడటంచుఁ, గలది వచింతున్. 43

క. నారాయణుఁడు ధరణీ
భారము వారింప యదూద్వహకులమున నొ
ప్పారఁగ గృష్ణుండన నీ
కారసి తెల్పితిని గడురహస్యంబైనన్. 44

క. చకితులగు లోకులకు వెఱ
చకతీఱదు గాన నోకయుపాయము కడుఁజె
న్నికయగుగతిఁ దెల్పెద వా
రక చాటింపుము స్వయంవరము జగమెల్లన్. ౧౫

ఉ. నీకొమిరెన్ వరింప ధరణీపతులెల్ల రహంకియామగా
దేర్కిక మెలర్ప రాఁగలరు; తెల్లముగా నఖుడీవు మత్స్యయం
త్రాకలనమ్మునన్ జయమునందిన సుందరుఁడీ కుమారికన్
జేకొనునట్లుగాఁ బ్రితినచేయు ముపాయము న్యాయ్యమైతగన్. ౧౬

ఉ. ఔనికిఁ గృష్ణుఁడొక్కరుఁడు దక్కఁ దదన్య లశక్తు; లాతఁ డ
మ్మానిని జలమ్మునందుఁగని యుప్పరవీదిని మత్స్యయంత్రిమం
బోనరుకంగలాఁ డతని పోడిమి యన్యుల కబ్బనేర్చునే
యీనరరథ్యచోదకునికన్డమె! యెంతటి రాజచందురిలున్. ౧౭

ఉ. జయలక్ష్మీలలనామనోహరుఁడు కృష్ణస్వామి నీపుత్రికిన్
ప్రియుఁడై యొప్పెడి నిక్కమియ్యది నృపుల్ పేరెత్తివైపచ్చినన్
లయమందింపఁగఁజాలకున్నె? శిశుపాలధ్వంసి నీకోల ని
ర్భయుమార్గితి నొనర్పుమిట్లు, శుభముల్ ఘాటిల్లు నాయానతిన్." ౧౮

క. అనుపలుకులు విని వృపవరుఁ
డనుమోదముచెందె మానియరిగెం దనయి
చ్చను; లక్ష్మణకున్ మన మ
మ్మనసిజజనకుపయి మాటిమాటికి ప్రాశల్. ౧౯

తే. గీ. అంత నరపతి పురమునకరిగె; లక్ష్మ
ణాంగనామణి యంతఃపురాంతరమున
కేగెఁ; జెలిక త్తెలందలు నిండ్లుచేరి;
డరుణుఁ డరుణప్రభాంకితకిరణుఁడయ్యె. ౨౦

—: ఆశ్వాసాంతపద్యములు. :—

—:o:—

క. ఘాస్రీభాషాప్రజ్ఞో
త్కర్షార్షితయశోధికా! శంకరసం

కర్షణసమబుద్ధియుత! యమ
ర్షస్వీకృతివిరహిత! మానితచరితా ! ౫౯

ప్రసగ్వణి. పాకనాట్యన్యాయా! బంధురాలంక్రియా!
శ్రీకళత్రాంఘ్రి సంసేవనాప్తోదయా!
గోకిరెడ్డాప్తసంగుప్తకీర్తి! గుణా
లోకనైకప్రియా! లోలుగాత్వాపిర్రియా! ౬౦

పంచచామరము.

ధరామరస్థిరాదరా! వృథావిధోక్తనాచరా!
నిరంతరానురక్తి చిహ్న! నిత్యపోషితపర్రిజా!
పరాభిధేయవస్తుతత్త్వపండితా! యశోన్వితా!
ధరావరేశ్వరా! సమస్తధర్మమర్మభాస్వరా!

గద్య.

ఇది... శ్రీ తిరుపతివేంకటేయ లక్ష్మణా పరిణయంబను
మహాపర్రిబంధమ్మునందు పర్రిభ్రమాశ్వాసము

———:o:———

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః.

లక్ష్మణా పరిణయము

ద్వితీయాశ్వాసము

శ్రీకర! లోకోన్నతసుగు
ణాకర! యాపనకలావిహార! సుకవితా
పాకవివేకయుగల కవి
రాకకలరు వేల్పుగిడ్డి! రామారెడ్డీ!

తే.గీ. అవధరింపు మనంతరంబబ్బబంగ
నందు రాగాతిశయ మెక్కుడై చెలంగ
స్వాగతుఁడగు హరి వరుఁగఁగోర గమకింప
లక్షణకు గల రక్తిఁదెల్పనో యనంగ. ౩

క. అంబుజబంధుఁడు పూర్ణత
రంబై యర్ధమయి కొంతరాణించియు సూ
ష్మంబై తగు బింబమునఁ గ్రి
మ్మంబుగఁదాఁ బశ్చిమాద్రిమాటున కరిగెఁ. ౨

క. హరిదశ్వుఁడు తనగృహమున
కరుదెంచె నటంచుఁ బశ్చిమాంబుధి ఘనులక్
గరమునఁ గానుకొసంగఁ ద
దరుణచ్ఛవిఁ బొల్చెననఁగ నరుణుం డెసఁగెఁ. ౩

తే.గీ. పశ్చిమాచలమునఁ గాంతి పరిఢవిల్లఁ
గాని తూరుప్రఁగొండ రిక్తదశనంచె;
"నొకఁడు చెడిపోవు పైఁగాని యొకఁడు బాగు
పడుటలే" దని జను లాడుపలుకు నిజము. ౪

తే.గీ. వారకాంతనుపదలి యంభోరుహాప్తుఁ
డరిగినంతన యద్దాని నంటుకొనఁగఁ
దపు మరుగుడెంచె, వారకాంతలకుఁ బగిన
వాఁడు వీడిన దురపస్థ పచ్చిటుపడె! ౬

ఉ. అంబుజములఁ చలించెఁ, బతగావళి గూళ్లకుఁ జేరవచ్చెఁ, దీ
రంబులనుండి విపుగ్రిలు కరంబుల డంబుగ నీరుకావివ
స్రంబుల సంపుటంబులు పొసంగ గృహంబుల కేగుదెంచి, ర
భ్రింబున సంజ తగ్గె, విరఁబాఁయఁ దమంబు కగ్రిమంబుగాదెసల్. ౭

తే.గీ. కొండలన్నియుఁ గాటుకకొండలయ్యెఁ
జెట్టులన్నియుఁ జీఁకటిచెట్టులయ్యెఁ
బండులన్నియు నేరెడు పండులయ్యె
నేమనఁగవచ్చుఁ దామసిదీమసంబు! ౮

ఆ.వె. జలజజలజబంధుశరచాభ్రిములయందుఁ
గలుగు రాగమెల్లఁ గలసి జార
జారిణీమనఃపరిచారంబు గావింపఁ
బోలు లేకయున్నఁ బోవుఁబెట్లు. ౯

తే.గీ. గగన మను గని పెకలించి కాలపురుషుఁ
డందుఁగల పజ్రిములఁ బయి నమరఁబెట్టు
చున్నపోలికఁ గ్రిమముగా నొక్కటొకటి
గాఁబ్రికాశించెఁ బారక ల్గములుగట్టి. ౧౦

చ. చెలనెలఁబాఁయఁ దూర్పుదెస వేవిళు లొప్పినమోఁద గర్భిణీ
లలనమొగంబువోలె; శుభలక్షణలక్షితుఁడై దిగంగనా
తిలకముసొంపునఁ దగి పరితిక్షణవర్ధిత కాంతిసంపదల్
చెలఁగఁగఁ జందురుండు వొడిచెఁ సగపాలుతమం బడంగఁగఁ. ౧౧

క. కలుపలపాలిటి పున్నెము
పులుకుంబవరాండ్రిపాలి కోరిక గజదొం
గలపాలిటి మృత్యువు వె
న్నెలరాయుఁడు వెలిఁగె విరహిణీజతుర్థిం డైఁ ౧౨

క. కేరెఁ జకోరములెల్ల; వి
చారమ్మున మునిఁగెఁ జక్రిజంపతులు; జలం
బూరె న్నెలరాలఁ; జే
కూఱెఁ దంపతులకింపు; కొలఁకులు తేఱెఁ. ౦౩

తే.గీ. పద్మినీకాంత తనుఁజూచి పవలు నవ్వ
రాత్రి నగసాఁగె దానిఁ గైరవిణి చెలఁగి;
యేరికేనియు నమవస యేగువాఁడ
రాణనెసఁగెడి పున్నమ రాకపోదు. ౦౪

వ. ఇట్లు చందుర్గిఁడు విజృంభించుటయు.

ఉ. "నారదుఁడేలవచ్చె? జననాయకు మోర్గిలకు, వచ్చుఁగాక తా
మారునిఁగన్న సుందరునిమాటల నెత్తఁగనేల? యెత్తుఁగా
కారమణీమనోహరునియందము నామది కెక్కనేల? "నా
కోరిక దీర్చువారెవరొకో? యిపు" డంచు మదిం దలంచుచున్. ౦౫

ఉ. "అనురాగంబది కన్నఁగానదు, మనంబొ మిట్టిపల్లమ్మ్రిలఁ
గనకెచ్చోటకునైన నేగు, నిఁక వేడ్కలొ మంచియుఁ జెడ్డయుఁ
మునుపే నేరవు, మన్మథుండు చపలాత్మ్రండెంతయు న్మార్ఖుఁ డం
గనలఁ లోకువఁజేసి మీఁదఁబడు శక్యంబే నివారింపఁగఁ? " ౦౬

క. అని పలుఁదెఱఁగుల మనమున
జననాయకపుత్రి పరిబలసంశయడోలా
వినిహితమగు తనహితమున
కనుమతలగు చెలులులేమి నటుచూచుతటిఁ. ౦౭

ఉ. నెచ్చెలులేగుదెంచి ధరణీవరపుత్రికఁగాంచి తద్వ్యథం
బచ్చపడంగనెంచి ప్రియమారఁగ డగ్గఱఁజేరి యెంతయుఁ
బొచ్చెములేనికూర్మి పొలుపుఁ దెలుపఁ విరహాగ్ని పైపయిఁ
బెచ్చుగఁ బచ్చవింటిదొర పెచ్చులనుఁ బయిపెచ్చులెత్తఁగఁ. ౦౮

క. పొదలుటకు సంశయించుచు
ముదితకుఁ దామిట్టులనిరి ముద్దియలు "బళీ
యిదియేమివింత! తాపా
సదమయ్యో లజ్జాంగి నేను తూలాలమున్న. ౦౯

చ. కుచములఁ దారహారములఁ గ్రొంబొగ కేఁగుటయేమి? చందనం
బు చిటులు దేమి? మేను తెలుపుం బలు పెక్కుటయేమి? యింతలో
విచికిలగంధి నీకుఁ గనువేఁడుఱుగల్గిన హేతువేమి? యిం
త చపలతఁ వెసం గను విభంబదియేమొ? రొ యంగఁజెప్పుమా. ౨౦

క. నీవైమిరిచూచిన నీ
భావం బల తుంటపెంటివానికి నిలయా
భావముగనె ననితోఁచెడిఁ
బైవారమె? యేము నీకుఁ బద్మదళాక్షీ. ౨౧

క. కావున నీసెమ్మదిఁగల
యావత్సంగతులు చెప్పు మందుంగల కా
ర్యావసరము గనుఁగొంచము
నీవారికిఁ దెలియకుండ నీరజనేత్రీ. ౨౨

వ. అని గ్రుచ్చి గ్రుచ్చియడుగు నెచ్చెలుల కచ్చెలిమిన్న గ్రిన్నన నిట్లనియె. ౨౩

ఉ. చెప్పెడిదేమి నాకుఁగలచేవయుఁ దోర్విరయు మీరకాదె? మీ
యొప్పనికార్యమందు మదినుంచెడిదానవె? మీకుఁజెప్పుటల్
తప్పునె? తప్పుగల్గునె? విధానమెఱింగిన పోర్విడలైన మీ
రెప్పని సేయఁజాల? రిది యెంతటికార్యము మీరుపూనినన్. ౨౪

ఉ. నారదపూని వచ్చి జననాయకుముందరఁ గృష్ణుచర్య లిం
పార విపంచికారవము హాయిగఁగూర్చి పఠించెఁ, జించె న
మ్మారుఁడు నామనంబు పలుమాఱు శరమ్ములనించినించి, యో
సారసగంధులార! యొకసక్కెము చేసెదనేమొ? నెమ్మదిన్. ౨౫

చ. అవనిపరుండు నమ్మునిపరాగ్రణియాన స్వయంవరమ్ము నే
యవలయునంచు నెంచె నపుడాపురనారి యనుగ్రహించి యీ
యవనికిరాకయున్న మన మావలఁజేసెడిదేమి? వానికొ
క్కవిషయమానె? నాపలపుకాంతలు వేసకునేలు గల్గఁగన్. ౨౬

ప. ఎదుఱొమ్మ్రొదిగక నెమ్మదికెక్కుటలుతిక్కులొదవించు రుక్మిణీయువతి కన్నఁ
దొడఁబేరికడుమీఱి గడిదేరి పోర్విడయై పేర్మిచూపెడి సత్యభామకన్న,

నునుకెంపు కనునింపులను ఁంపునుంకించు ఫాయి పెట్టికిఁబుచ్చి చూంబరాళికిస్నఁ,
జలమూని తలఁపాని పలపే నియతిఁజేసి లీలనోలాయ్చి కొనిండికిస్న ;

తే. గీ. నెచటివోరకీని నచటిన యింద్లకేకపెపు
లాగికొనిపోవు గొల్ల యిల్లాంఁతికిస్నఁ
ఁక్కఁదినముస్న దానినో, చూకచుక్క
ముస్నదానన్నో? యేను దాఁమోఁపునకు. ౭౭

వ. అని పట్టరాని తమకమ్మున నెట్టకేలకు గుట్టుచెడ నెట్టగదురు సేట్టుకొని యిట్టి
నట్టును దోఁపమిఁ దనలో,

సీ. ఆరుక్మిణీదేవి కధరంబవైతేని యధరమా ! తదధరసుధలఁగ్రోంచు
నాసత్యభామకు హస్తంబవైతేని హస్తమా ! యతని లీలంటిఁగల్గు
నాజాంబవతికి ఎఱ్ఱోజంబవేని వఱ్ఱోజమా ! తన్నఖాంకురములు లోలయ్యు
నాసుదంతకుఁ గన్నులై జనించితిరేనిఁ గనులార ! యతనిఁ గన్గొనఁగనబ్బు;

తే.గీ. తుదకు నొక గొల్లసుదతికిఁ బదములైతి
రేని చరణమ్ములార! యీ తేనిపూలి
మానన లభించు నారీతిమాని నన్ను
నాశ్రయించితి రేమి భాగ్యమ్ము గన్నె? ౭౯

ఉ. ఎంతటిసోయగంబొ? మఱియెంతటి చక్కని చూకచక్కమో?
యెంతటి వింతసంతసమొ? యెంతమనోహరతావిశేషమో
యెంతటి తీనియో? మఱియు నెంతకు నెంతయుఁగాక యున్న స
క్కాంతలు నన్యకాంతలును గంతుని మంతనమందు నుంతురే. ౩౦

వ. మదనుం దిట్టఁగరాదు, కోయిలలతో మారొడ్డఁగారాదు, నే
మ్మది వారింపఁగరాదు, కోర్కెలపసక్ మర్దింపఁగారాదు, దు
ర్మదముం గ్రిందుగఁజేయరాదు, తనకామం బన్యులొవారితో
ముఁదలే చెప్పఁగరాదు కష్టమకదా, పూఁబోడియైపుట్టుటల్ ! ౩౧

క. మదనా! నీకిది యెంతయు
నదనా? నీవంటివాని కనఘలమోఁదక్

గదనార్భటి తగునా? యా
గదనాటిన వాతిమోద బాహుబలంబా. 3-1

క. పాలయలుకలుగల కలుకుల
కలక వెలికిగొలుపు తలఁపుగలిగింపఁగ నిఁ
గలిగిఁ చెను జలజాసనుఁ
డిల వైకియగు జలజమ్ములు వేచెదనకటా! 3-2

క. కలసిమెలసి చెలఁరేఁగెడి
తలునీతలునులకు పలపుతలఁపులు పెపెఁ
గొలయించినఁ గలుగును నీ
కిలఁ జలనము లేనికీర్తి లిఖితోరాసా. 3-3

చ. భుజయులు తీటవట్టినను బోరఁగరాఁడె, పురారితోడ? నీ
రజముఖులా? భవచ్ఛితశరమ్ములదాడికిఁ డాఁకువారు; నీ
విజయ మెఱుంగమే? యజుఁడు విష్ణుఁడు రుద్రుఁడు నీకు చానులౌ
ర! జగము లెల్లగెల్చి యొకరామపయిం బగునా? పరితాపములో. 3-4

చా. రాజీవంబ యటించు వైచెదవు లరాజీవముఁ జీవమా
రా జూచేల? యటించు జీవమును గూరిరంబై వెలింజేయు నో
రాజీవాస్త్ర! భవద్వినోదములు మార్జాలంపు సయ్యాటలై
రాజీవాక్షుల నేమచున్న విది ధర్మంబౌనె? నీ కోటికిఁ. 3-5

స. అని చందుర్ని నుద్దేశించి,

తే.గీ. చంద్ర జీవనదారా నీధామమెన్న
జీవనదమార్గ మాకృతితోవి బోస
నస్సరూపమ్ము నీకు ననాథజీప
నాపహరణంబు యుక్తమౌనా? శశాంక! 3-6

తే.గీ చంకజులకు నీకును బద్ధవైర
మట్టి చంకజసాయకు ననుసరించి
చేవచూపెద వార! రాజీపవైరి
పరమశత్రులు గలసినఁ బ్రీతుకఁదర మెఱఁ 3-7

చ. సహజకళంకమంది గురుసామజయానను గూడి యామినీ
విహరణశీలినై దివి భువి న్నిలుపోపకయున్నయట్టి నీ
యహమిక కంగనామణులు నా నొక లెక్కయే? యింతయేల? నే
యిహము పరమ్మనం గనని యెడ్డెల నేమన నేమిలాభమా. 3౯

చ. ఎమటికి వచ్చి పుష్పముల నింపుజనింపఁగఁ జల్లినట్టి యా
మ్మొదను మహోగ్రకోపమున మాపిన యాపురనైరి యెప్పుడుఁ
గడలక నెత్తికెక్కు నినుఁ గాదనఁ డాగ్రహమూనఁ డక్క టా
మది నొకలింగభారి వని చూటికిఁ దా నభిమాన మూనెనో. ౪౦

క. అని చందురుని బలుమలు
గినిసి పలికి చెవులు చించు కీరమ్ముల మిఁ
చినగతిఁ గేరెడి పికములఁ
గను లెఱ్ఱగఁజేసి యనిలుఁ గని యిట్లనియెఁ. ౫౦

క. చలమూననేల? మురయా
చలమారితమా! వియోగచలమూనినులఁ
బలమాఱఁజేయు టిదియొక
బలమా? కలమాట లెల్ల పరికింపులసులమా. ౪౫

ఉ. ఈగతి దూఱిదూఱి యొక యింతయుఁ దాళఁగలేక మూగ్చవో
గాఁ గని నెచ్చెలుల్ చలువగంధము గుబ్బలఁబూసి శీతలో
ద్యోగము లెన్నియేనియును దోఁచినపట్టు నొనర్చి తేర్చి యిం
కేగతి నిర్వహింతు మని యెంచి బలంచుచు నున్నయంతటఁ. ౪౬

తే.గీ. కెలనఁ బంజరమునన్న చిలుక పలికె
"నేల యీలీల యోజింప నేనుగల్గఁ?
గృష్ణు నెఱుఁగనో? ద్వారకఁ గేగలేనో?
కార్యమును బొత్తుపఱిచెడి గతు లెఱుఁగనో? ౪౭

ఉ. మున్నొకనాఁడు చూచితిని ముచ్చటమీఱఁగ ద్వారకాపురం
బన్నగవైరిప్రోలు నగజాధిపవీడు రమేశురాజధా
ని న్నగఁజాలు నన్నగరి నిచ్చలుఁ గాఁపురమున్న భూసుగుల్
జన్నములందుఁ బ్రోడలు విశాలయశుల్ నిగమాంతకోవిదుల్. ౪౮

ఉ. వారల పాండితీమహిమ వారలయోగ్యత వారితీరు న
వ్వారి కులానువర్తనము వారలతేజము వారిసంపదల్
వారి కుటుంబవైఖరులు వారిపరోపకృతిస్పృభావముల్
వారిజసంభవుండయిన వర్ణనసేయఁగలేఁ డొకింతయున్. ౬౬

క. ఆడిదమేమి వింతయో యొక
పదిమోఁదులు పచ్చవఱకె పదముగ నగ్గిముగా
దుదముట్టిఁ జెప్పనేర్తురు
చదువుల కిక్కలగు బ్రహ్మచారులు నగరికిన్. ౬౭

ఉ. కత్తులపైఁ బరీక్షనిడఁగాఁదగు వేదము, శాస్త్రమన్న మీ
చిత్తమువచ్చినంత యిఁక నెవ్వఁడిచేమి, కవిత్వమన్న పే
రెత్తి జయింపశక్యమె మఱెవ్వరికేని, సమస్త విద్య ల
ప్పత్తనభూసురాగ్రణుల పాలనరాదె? మఱొంతయేటికిన్, ౬౮

ఉ. రాజులటేమి? సంపదల రాజిలు వారలులేరె? వత్సరిన్
రాజులు నిర్జితపర్వతరాజులు రక్షితవేదశాస్త్రవి
గ్రాజులు సమ్మదాయితవరాజులు సంపదలంచు పేటి రా
రాజులు కీర్తినిర్మలితరాజులు రాజులు భోగసంపదన్. ౬౯

తే. గీ. కోమటులసంపదలను బేరొక్కనఁగనేల
యాదియంతమ్మునొందియు నాదియంత
మును గనక మధ్యమమ్మలైచను ననేక
ములు మణులు వజ్రములు రత్నములును నెలమి. ౭౦

తే. గీ. విష్ణుపదజులు సదసద్వివేక మెఱిఁగి
తగు ననంతాప్తిచే మహోదయముగాంచి
విధుని సంసేవనముగల్గి విధివిహితగ
తుల నతులవైఖరుల నొప్పుదురు ధరమున. ౭౧

ఉ. అప్పురి వారకామినుల యంచము చంప మఱుండనీఁడు బల్
కుప్పలుగా ధనంబు పదికోటు లొసంగినఁగాని నీచునిన్
మెప్పులు విప్పిచూడరు సరేకదె! విద్యలుసూపి ద్రవ్యమున్
గొప్పగ సంగ్రహించి యనుకూలురఁగూడి సుఖింతురెంతయున్. ౭౨

ఉ. అందమునందుఁ దన్నగరమందలి గొల్లవెలందులే మరు
చ్చందనగంధులం గెలుపఁజాలుదు రన్న ఘనాంగనామణీ
బృందము నెన్న నేల? పురవీథులఁ బూవులనమ్మబోట్లతో
డం దులఁదూఁగ నేర్చుసె పెడఁగున రంగయు గిఁగలేనియూఁ. 13

ఉ. పూవులతోఁటలా, ముదముఁబుట్టుఁగఁజేసెడి మేటితావులా,
బావుల తీవులా, మణులుపన్నిన మేల్మికడాని మేడలా,
మావులతావులా, మధురమంజులకోకిలకాకలీకల
దార్ఢ్యములా! మనోహరము లత్పురమెన్నిఁట నెన్ని మఁచినఁ. 14

క. ఆపురము నేలికొనెడి మ
హాపురుషుఁడుకాఁడె? కృష్ణుఁ డనఁగ, నతనితో
రూపమున నన్యవిధమున,
నేపురుషులు సాటివత్తు రే భువనమునఁ. 15

సీ. పురిటింటనున్నయప్పుడ ప్రూలసనుగొట్టి మేటికిఁభ్యాతిఁ నిం చినాఁడు
అతిబాల్యమైన ప్రాయమున మద్దులఁగూల్చి యందరాని యశమ్ము నందినాఁడు
అంతకింతైన ప్రాయమ్ములోనన కావడపసము మిగిగి పర్వతస్థి చవిలినాఁడు,
అంతకొక్కింత హెచ్చైన పాయమునసే నగమెత్తి సతీర్థ్యు లెనగఁ జేసినాఁడు

తే. గీ. కాళియాహీమదం బడగంగఁదొక్కి
గంసు హింసించెఁ, దనవారి కష్ట ముడిపెఁ,
బెండ్లియాడెఁ, గుచేలుఁ గుబేరుఁజేసె,
నాతఁ డగుఁగాఁక? శ్రీకృష్ణుఁ డతిపలుఁగ! 16

క. పదియాఱువేల చెలులకు
మదనుండై వెన్న పెరుఁగు మఱపించి ముదం
బొదవఁగఁ దిని బలిసిన కో
విదమాన్యుఁ డతండు గుఱుతు వేఱొకనేలా. 17

ఉ. ఆతని చిత్రమేమొ యొకఁడయ్యును నందఱ కన్ని యుఁ ఫ్ఫ్ఫ్

చ. అనుశుకరాజుమాటలు హృదబ్జము బిట్టలరింప నెచ్చెలుల్
విని గదియంగఁజేరి పృథివీవరు ప్రతిక్రఁగాంచి "నీమన
మ్మునఁ గల కోర్కె లింపలరఁ బూర్తియొనర్పఁగఁ బూనినట్టి నీ
యనుఁగు శుకమ్మమాట వినఁగమ్మ! మనఃపరితాప మాఱఁగన్. ౫౯

చ. పులుగుల కిట్టికార్యములు ప్రాణఁడెల్లవటించు నెంచఁగా
నలపడ పల్లనాఁడు దమయంతికి నన్నలుతోడ నేస్తముం
గలుపదె యొక్కయంచ? గనఁగా నివి కొత్తలె? తత్తదున్నత
స్థలముల కేగఁజెల్లునె? వెసన్ మఱియొక్కరి కెంతవారికిన్. ౬౦

శా. ద్వారమ్ముల్ పనిలేదు కోటలనినన్ దాఁటుల్ తదంతస్థినా
గారంబుల్ సొర శంకలేదు పులుఁగుల్ గా కిట్టికార్యమ్ము లె
వ్వారల్ దీర్పఁగలారు? నీ మనమునన్ బాటిల్లు తాపమ్ము నీ
కీరాగ్రేసరుతోడఁ జెప్పఁదగదే? కీరేశ్వరాలాపినీ. ౬౧

ఉ. అమ్మరొ! యిట్టికార్యముల యం దిటు జాగొనరింపరాదు వే
గమ్ముగ నీమనోరథము గాదిలిచిల్కకుఁ జెప్పిపంపు జా
లమ్మొనరింపఁబోకుము విలంబము చెట్టయగున్ "శుభస్యశీ
ఘ్రము" మ్మని చెప్పినన్ వినవుగా, తడవాయె నిశీథమేగెడిన్." ౬౨

క. అని మాటిమఁటికిని బో
ధనచేసెడి చెలుల వినువు దనరఁగఁ గని నె
క్కొని మఱియు మఱియు బోధిం
చిన మెల్లనఁ జిల్కతోడఁ జెలి యిట్లనియెన్. ౬౩

క. రమ్మనుమీ, సైపుట భా
రమ్మనుమీ, విరహ మతిభరమ్మనుమీ, వా
రమ్మనుమీ వ్యవధి, నుదూ
రమ్మనుమీపురి, స్వయంవర మ్మనుమి తగన్. ౬౪

క. చలమనుమీ మరునకు, ని
శ్చలమనుమీ మన్మన, బచలమనుమి ప్రగం
చల మన్యులపై, నిదిచం
చలమానిని గాదటించు శౌరికిఁ జెపుమీ. ౬౫

క. మొక్కితిననుమీ, తనకుం
దక్కితిననుమీ, విశేషతాపభరమునన్
సొక్కితిననుమీ మిగులన్
జిక్కితిననుమీ, స్వయముగఁ జెప్పితి ననుమీ. ౬౯

క. అనుమానమేల? నిక్కము
నిను మాన నటించుఁ బలికె నెలఁతుక పేర్మిన్
జనుమాన మొసఁగుమనుమా
చనుమా కనుమా కృపానుసారిన్ శౌరిన్. ౭౦

క. విరు లరులు, సరులు నురులు, హి
మరుచియు నకర్మిమరుచి, పికనూద్యద్భృంగ
స్వర మురు భీకరతర, మే
మఱి కిదియంతయును దెల్పునా నరహరికిన్. ౭౧

చ. అనియనుపన్ శుకంబరిగె; నంచితసంచితపుణ్యగణ్యస
జ్జనధననందనందనలసత్పదపద్మరజోనుషంగస
ద్మనిభృతవాసభానురమదప్రమదామృదుగానదూనదే
పనిచయమై తనర్చు నల ద్వారకకున్ గకుబంతచారియై. ౭౨

తే. గీ. కుక్కుటములంతఁ గొక్కురుకోయటనియె
దిక్కులం దించుకించుక తెల్విదోఁచెఁ
జుక్కవొడిచెఁ బొటుక్కునఁ జూడఁజూడ
దీపములు తెల్లవారె సంతాపమాపె. ౭౩

శా. చోరుల్ తాటిరి తారకల్ జుణిఁగె గచ్చున్విచ్చఁగా జారిణీ
జారుల్ వాటిరి మారుఁడున్ మరలెఁ గాసారంపుఁ దీరమ్ములం
బాటుల్ సేరిరి దూరమేగు పథికుల్ మార్గంబులంబట్టిరం
భోరుట్కారభపూరపూరితములై పొల్వారె నుందెమ్మెరల్. ౭౪

సీ. అభిసారికాంగనావ్యభిచారములుతగ్గెఁ దమము తూరుపు పర్వతమ్ము డిగ్గెఁ
గువలయమ్ములరంగు దవుదవ్వుల మునింగ నెడవింటివాని యుగడమడంగఁ
బద్మినీకాంతకుఁ బ్రాయంబునిండారె నంబుజారికి వైభవంబుతీఱె
నేకీభవించుచుఁ గోకముల్ చెలరేఁగె గుడ్లగూబలు కొండగుహలడాఁగె

తే. గీ. రంగుమెయి మత్తువస్తుపుల్ క్రమింగమ్మిరింగి
యొడలెఱుంగని రతముల బడలిబడలి
తెలివిఁగనలేని బలుసోమకులకుఁ దక్కఁ
దెల్లముగ నెల్లవారికిఁ దెల్లవాఁకె. ౭౨

ఉ. రంగుగఁ దూర్పుకొండపయి రాజిలు చెట్టునఁబుట్టినట్టి నా
రంగఫలంబనంగఁ గడురమ్యములౌ నరుణప్రభాచ్ఛటల్
నింగినిఁ బర్వఁ బంకజసనీకమనీయత మాటిమాటి కు
ప్పొంగ నహస్కరుండు పొడుపుంగనెఁ జక్కఁప లొక్కఁజైతగఁ. ౭౩

తే.గీ. ప్రాజ్ఞగము సూర్యుఁడనుపుత్రుఁ బడయుకతన
సంతసమ్మున దిక్కుల కంత రక్త
రాంకవమ్ములు బహుమతి రాణనోసఁగె
నాఁగ నీరెండ చెన్నారె నాల్గుదెసల. ౭౪

ఉ. అంతకు లక్షణాసతియు నాబిడ నెచ్చెలులుఁ దిగంతర
ప్రాంతనిషక్తదృష్టులయి పల్మఱు కీరము రాక చూచుచుఁ
గంతు దురంతతాపమునఁ గ్రాఁగెడి రాతనయఁ బ్రిమోదిత
స్వాంతనొనర్ప నేగిరి ప్రసంతునికోటకుఁ బూలతోఁటకుఁ. ౭౫

సీ. గొలలచేఁదూఁగు కదళికల్ ఫలమ్ములఁ గొమరారు నారికేళములగములు
చేయెత్తు నిడుపుపచ్చెడి పూగములు కిసాలయములఁ దగురసాలంపుఁ దరులు
ప్రూలఁబిండెలఁబండ్ల వ్రాలెడి పనసలు పండినచెఱుకులఁ బ్రిబలుమడులు
నడుగడ్డునకును జొప్పడు పిల్లకాల్వలు కంటికి నింపగుపంటచేలు

తే.గీ. చక్కని కొలంకులును మేటి చందకాంత
ఫలకవేదులు కేళికూళులు సుమాళి
మలరు కేళీగృహమ్ములు పొలుపుదెలుపు
వలపుజిలికెడి యుద్యానవనమునందు. ౭౬

సీ. ఉభయపార్శ్వములందు నొప్పారు మల్లికాపరీవృతి సొంపరయంబు పాఱఁజూచి
దూరదూరమ్ముగాఁ గేరుకోయిలలతోఁ దులదూగు మావుల నరసియాసి
జలజలరాలు ప్రుష్పములకుప్పల సౌరభమువొల్చు పొగడవృక్షములు గాంచి
మలయవాయువులచేఁ గలయఁబర్వెడి పరాగముల నొప్పెడి నికుంజములనెంచి

తే. గీ. తమ్మిపూఁదేనెఁగ్రోలి చిత్తమ్మునకు ము
దమ్మునుం దిమ్మునుం గ్రిమ్మ తుమ్మెదల ర
వమ్మ్రలకు నిమ్మయిన తట్టూకమ్మ్రగా నంత
వింతయగు చంద్రికాంతశిలా ప్రపరచున. ౭౭

శా. కాలక్షేపముకోసమై సాగసులే కంసారి సంసారపుఁ
హేలల్ వాడుచు లక్ష్మణాంగనకు నెంతే మోదమున్ గుఱ్ఱచుఁ
వేళాకోళములాడుచున్ నృపసుతఁ బేమాఱు నూరించుచున్
హాళిన్ దేల్చుచుఁ గూరుచుండిరి పయస్యల్ కీరమున్ దూఱుచున్. ౭౮

ఉ. అంతట నేగుదెంచె రయమారఁగఁ గీరము దూరమా పరి
శ్రాంతి నొకింతయున్ గణనసల్పక, పచ్చెడిదాని సంబరి
భ్రాంతమునందుఁజూచి ముదమందుచు "నీకొకసంచయేండ్లు, మ
వంత లడంగె మాకుఁ బదివందలయేం" డ్లని రంపటునఁ బల్లుల్. ౭౯

క. అనునంతట నక్కీరము
వనజేక్షణకేల వ్రాలి పగరుచుచుఁ గృ
ష్ణునిఁజూచితిఁ జెప్పితి వ
చ్చినతండు స్వయంవరమ్ము చూనెడి వేడ్కన్. ౮౦

వ. అని సంక్షేపమ్ముగా ఫలితార్థమ్ము నెఱిఁగించిన నచ్చిలుకకులతోఁ దచ్చిలుకిం
గని మెల్లన నిముఱుచు నిట్లనియె. ౮౧

ఉ. ఏమనెఁజెల్లి? నీవు మఱి యేగతి నేగితి? వేడనుండె నా
రామని సోదరుం, డెటు విరామముగల్గెఁ బదాఱువేల గో
పీమణులన్ భరించు నల వేణువినోదికిఁ? బూసగ్రుచ్చిన
ట్లీ మెయి సర్వముం దెలుపుమీ, శుకరాజకులాపతంసమా! ౮౨

ఉ. రమ్మని గారవించెనో, కరమ్మున నీపయి బోయివాఁగిలితోఁ?
కమ్మలిఖించి యిచ్చెనో? ముఖాముఖిమాటలు నిప్పపఁ బెనో?
నమ్మెనో, నమ్మలేదో? మఱి నా చలపంతయు బూటలమొట్టుగా
నమ్మధుసూదనుండు నిజమంచుఁ దలంచెనె? కూర్మినించెనే. ౮౩

ఉ. పోతి నిశీథమందపుడు భోటులకూటిములందు నమ్మరా
రాతి విలాససౌధముల రంజిలు నాగమయమ్మునందు నీ

కాతని దర్శనంబెటుల నబ్బెనొకో యేగతి విన్నవించితో?
చేతము చల్లనౌనటులఁ జెప్పఁగరాదె సవిస్తరమ్ముగన్. 124

చ. కువలయనేత్రి సారెకును గోరికలీరకలెత్త నీగతిం
దవిలి పునఃపునఃపరికలితమ్ముగు నాదరముం దురమ్ముగా
నవిరళమై రసప్రసరమైతగు వాక్యపరంపరన్ గడుం
బవిపఱుకొన్ఁ బఁ బల్కినచెసన్ ధుకధాజ్ఞపఁ మిట్టిపున్. 125

చ. ఏ నరుగుపుజకుఁ గారణ
మేనెఱుఁగనుగాని యీతఁడెజేఁగినయట్లఁలన్
చానొకఁడు నొక్కఁడై యో
మానిని! సౌధాగ్రిమంబు మసలుచునుండెన్. 126

చ. ఎలమిఁ బచారునేయు జలజేక్షణు డవ్వులఁగాంచి కార్యముల్
ఫలితమగుంగదా యనుచుఁ బక్షములన్ ధ్వనిరేఁగకుండ ని
శ్చలగతి నాతఁడున్న మణిసౌధము పొంతకునేగి తద్గవా
క్షులనడుమన్ దృగంచలముసాచి గృహాంతర మెల్లఁ జూచితిన్. 127

చ. చిలుకలుకొన్ని పంజరవిశేషములన్ గను పట్టె; నంత లో
పలికి వెసన్ జనంగ నొక పద్మదళాక్షియు లేకపోయె; నా
తలఁపున సందియంబగుఁగదా, యపుడేమి యొనర్పఁగావలెన్?
బలసినవల్లకుండ్డైన నొక చందగగంధియు లేకపోవునే! 128

వ. ఇట్లు సంభ్రమించి చనుదెంచియు,

సీ. కారుకమ్ములనేలఁగాఁజాలె నెమ్మేను నెమలిపించయము పెన్నెఱులనొప్పఁ
గరముల శంబచక్రములు చేర్మి నెసంగఁ బనమాల గళమున నెససివ్రేలఁ
గౌస్తుభం బక్కుఁపైఁ గళల నీనఁగసాగఁ శ్రీనత్సమును వింతచెలువు తెలిపెఁ
బీతాంబరంబు విస్ఫీతమై కనుపట్టె వేనువామోవిపై రాణనలరె

తే. గీ. తక్కుఁగల గొల్లవారల బొ మైక్కుఁ లెల్ల
చక్కనగుశక్కిఁ గన్పట్టఁ, గక్కుమిత్తఁడు
కృష్ణుఁడేయని యోజించి కెలననుండి
యెదుటవాఁకితి నాతఁడు నదిరిచూడ. 129

చ. వెలఁదిరో! యేమిచెప్పనగు వెన్ననివింతలు, నన్నుఁజూచినఁయో
చిలుక! భవత్సఖీమణికి నేమమె? పెండిలి యీనఁజెప్పుడా
య్యలికులవేణి కేనృపునియం దనురాగముగల్గెనీకునుం
దెలియకపోదు నాకుఁ దగఁదెల్పుము పెండిలి చేనువచ్చెదన్."

చ. అని చపనమ్మునన్ బలుచనై నను లేనగవంకురింప నన్
గని యొకసక్కెపుంగతినిఁ గంజవిలోచనుఁడాడె నాతఁ డే
యనువున నీమనోరథమునారసె దయ్యమెఱుంగు! నాకుఁగో
చెనపుడు నారదుండరిగి చెప్పినటంచుఁ గురంగలోచనా.

ఛ. అదియునుగాదు నిక్క, మతఁడాతనితో నిసుఁ జెప్పఁగాక, నీ
మదిఁగలమర్మ మెట్లుతని మానసమంచె! నటుండనిమ్ము; నా
కిది కడుఁజెడ్డవింత! నను నీవనుపం జనినట్టిదానిఁగా
నెదనెటు నిశ్చయించె? భగదీశ్వరుఁ డాఁడఁడొఱుంగకుండునే.

జ. అంత నేనును మహానుభావుండగు నతనికిఁ నమస్కరించి వినయోక్తిన
నిట్లంటి.

ఝ. దేవా! నీనెఱుఁగనికత
లేవీటక్ గలుగు? నీకు నేనెఱిఁగింపం
గావలయునె? పునరుక్తము
గావలయునె? యంచుఁ జెప్పఁగా దొరఁకొంటిక్.

తే. గీ. భూసరోజముఖీమణిభూషణంబు
సప్తభూమికహాటకసౌధవరము
సకలసంపద్విభానురజనచయంబు
మధ్యమములకెల్ల తనరారు మధ్యపురము.

క. పాఱులు ధృతనిగమవ్యా
పారులు సమధీతనిగమపారులు జితకో
పారులు సమస్తశాస్త్రా
పార లుదారులు నజాతపారులు నగరిక్.

ఞ. అచ్చటి రాచవారు కలవైనను బోరులనోగగారు, వి
వ్వచ్చనివైన మెచ్చు, రల భార్గవరాముఁడు నేఁడునున్నఁబై

పెచ్చనిపించుకొందుమని భీరము బేరములాడుచుండ్రు; కాల్
గుర్చినఁ బాఁపరాతలలకున్ దలవంపులొనర్తు రెంతయున్. ౬౭

ఈ. తాతలనాఁటి పాతులకతమ్మున నాతని కంపలేముగా
కాలఁడు మమ్ముఁబోలె ధనమార్జనచేసెనెయంచు నూరుపం
జారపుజాతివారిచట జక్కులరాయని లెక్కసేయ కే
పాతులులేకయే ధన మపారముగా గడియించి మించుటిఁ. ౯౮

క. పాడజు లెల్లరు ద్విజసే
వాదరు లత్యంతవిభవు లప్పురియం దా
మోదింపఁ దగనివస్తువు
లేదొక్కటియేనియును నళీకం బేలా. ౯౯

వ. అట్టిపురమ్మున కధీశ్వరుండు

క. కలఁడు బృహత్సేనధరా
తలనాథుం, డతఁడు మిగుల ధర్మాత్ముఁడా
లలితునకు నొక్కకూఁతురు
సెలఁగున్ లక్షణయటంచుఁ జెప్పఁదు రాపెన్. ౧౦౦

ఉ. మాచెలియంచుఁ జెప్పికొనుమాటలుగావివి యామెఁబోల నా
మాచెలి యయ్యుమాసతియు మారునినారియు మాఱుగారు దే
వా! చెలులుందుకొఁగద పదాఱుసహస్రము లిప్పురమ్మునం
దాచెలియందమందలి పదాఱవతీరున మాఱనేర్తురే! ౧౦౧

స. అని వెండియు.

సీ. నీలంపుమణులు మాణెలఁత పెన్నెఱులంటి పడఁతిగుబ్బలు దబ్బపండులంటి
దానిమ్మగింజలు తరుణిదంతములంటి మగువ కెమ్మోవి బింబఫలమంటి
చెలిమిన్ననూఁగారు చీమలబారంటిఁ గలికిచన్నుల్ తరంగమ్ములంటి
పనజాస్యనాసిక కనకపుష్పంబంటి వెలఁదికన్నులు పద్మదళములంటి

తే. గీ. సకియ నెమ్మోము పూర్ణిమాచంద్రుఁడంటి
కొమ్మ పెందొడ లంటికంబమ్ములంటి

నడుము సున్నంటిఁ బొక్కిలి సుడియటంటిఁ
దనుసు నీకంటి రన్మ్మని తగులుకొంటిన్, ౧౦౨

క, కరములు నీరజశోభా
కరములు గళమెన్నఁడరనిగళమను సఖరాం
కురములు హేమకరేఖాం
కారములు పదములును విజితకోకనదమ్ములో. ౧౦౩

ఉ. బంగరుబొమ్మ సంపఁగులపట్టు చొకాటపుటిక్కఁ మేలు మేల్
రంగులకుప్ప మారునిశరంబు రసంబుల తేట ప్రజఫున్
ముంగర నేరుపుండళుకు ముద్దులమూట వరాలపేట నా
యంగన, దానిఁబోలఁగల యంగన లేదని నొక్కిచెప్పితిన్. ౧౦౪

ఉ. నారదమౌనివచ్చి జననాయకునొద్ద నొకింతగా భగ
చ్చారుతరప్రభావముల చుండుమునుండుమునుండుగన్ మనం
బూరఁగఁజేయుచుం దెలిపె నోయదునందన! తరణంబ నీ
పై రుచివెట్టె నూచెలియ, పట్టఁగ రక్యముగాదదేరికన్. ౧౦౫

క. అళులనిన నులికిపడు నె
చ్చెలులన్నన్ గనరుఁ బికవిశేషస్వనికిన్
దలఁకు శశియన్న నులుకున్
జిలుకలకొలికి యళు కేమి చెప్పఁగవచ్చెన్? ౧౦౬

చ. నిను నుతియించు నిన్ గనుల నీక్షణికన్ దలపోయ చిత్తమం గా
నినుఁ బలుమాయనుం దలఁచు నీదు కథాసుధఁ గ్రోలు సంతట
న్నినుఁగను నిన్ను ప్రేమొక్కి మతినిన్ను వినున్ నినుఁబాడు మాటికిన్
నినుఁబలవించు నిన్వోడకు నీమయమంతయు మాలతీ౦గికిన్. ౧౦౭

ఉ. చక్కనివాఁడవీవు నెఱిజాణలజాణ నరేంద్రకన్య; బల్
టక్కరివీవు సొంపగుబెడంగున మేటి నృపాలబాల; నీ
వక్కమలాస్యకుం దగుదు వక్కమలాస్యయు నీకుఁజాలుఁ; గా
ప్రేమొక్కి నుతించె వేఁడికొనె చుంచినఁ డోల్చిన నీవసుమ్మిఁకన్, ౧౦౮

క॥ అని నీచెప్పిన సంగతు
లను శతగుణముగ నొనర్చి లలితగతుల భో

ధనచేసి "వత్తునిట" కని
యనిపంచితి హస్తమందు హస్తంబిడియెఁ. ౧౦౯

చ. అని చిలుకాడుమాటలు హృదబ్జము ఒట్టులరించ చక్షణా
వనజముఖీలలామ ముదివారిజ మంకురితస్మితమ్ముగాఁ
జనవునఁ దక్క కుక్కుటులు చక్కుటులుం దనిపించె; నార్తకా
మినులకు యామలోక్కతఱి మేటిపరుమ్ములొసంగు దైసముల్. ౧౧౦

తే.గీ. అంతనెచ్చెలు లిట్లని రానరేంద్ర
పుత్రితోఁ "నీదు కార్యమ్ము పొత్తుపఱచి
నట్టి చిల్కకు సమ్మాన మాచరించి
చిల్క తేజీదొరను వెలిఁజేయనగునె". ౧౧౧

మ. అనఁ జూచాయల నత్తలోదరియుఁ దానంగీకృతిం దెల్పె న
వ్వనజాస్యల్ నృపపుత్రితోఁ సరసిలో వాలాయమోలాడి యొ
డ్డునకుఁ వచ్చి కురుల్ విదిర్చికొని పట్టుంబుట్టములో గట్టి నె
క్కొని భూషల్ ధరియించి బొట్టులిడి కోర్కుల్ మిన్నుముట్టఁ దగఁ

సీ. కిలకిలమనుచుఁ గోకిలలు గూసెడిచోట నళిదంపతులగాన మమరుచోటఁ
జిలుకముత్తైదువుల్ గలసి యాడెడిచోటఁ గేకులు పురివిచ్చి కెరలుచోటఁ
నల్లిబిల్లిగ లతలల్లి యొప్పెడిచోటఁ బుష్పపరాగంబు వోలయుచోటఁ
బిల్లవాయువులు సంపీర్తిఁ జేసెడిచోట శారికల్ సురతముల్ సలుపుచోటఁ

తే.గీ. బూలఁబిండెలఁ దులఁదూఁగి నేలకంటు
గుజ్జులేనునుమామిడి గులుకుచోట
సపరివారమ్ముగాఁ బుష్పశరుని నిలిపి
యతని వామాంకమున రతి ననువుపఱచి. ౧౧౪

క. ఆవాహనాదివిధుల ము
దావహముగ మదనదేవునర్చించి సఖుల్
ప్రూవుంకోయిలి గొని యా
దేవుని మదినిల్పికొని నుతించిరి భక్తిఁ. ౧౧౫

సీ. మదనాయ తారుణ్యసదనాయ శుభాంశువదనాయ దేవ తుభ్యంనమోస్తు
మారాయ వైరాగ్యచోరాయ భృతకీరవారాయ దేవ తుభ్యంనమోస్తు

కామాయ సహచరత్నోమాయ విరహిణీవామాయ దేవ తుభ్యంనమోస్తు
తరుణాయ సౌందర్యవరణాయ శంబరహరణాయ దేవ తుభ్యంనమోస్తు

తే.గీ. పంకరుహసాయకాయ తుభ్యం నమోస్తు
పద్మజాదినుతాయ తుభ్యం నమోస్తు
పరమపుణ్యకథాయ తుభ్యం నమోస్తు
భార్గవీనందనాయ తుభ్యం నమోస్తు. ౧౧౫

చ. నలు దమయంతితోఁ గలిపినావు సుదర్శనుతోడఁ బేర్మి నీ
లలువొలయంగ నాశశికలాలలితాంగినిఁ గూర్చినావు నీ
విలఁగల యెల్లదంపతుల కేలిక వై జగదాదిహేతు వై
చెలఁగెడివాఁడ వీసతికి శ్రీసహి పొందొడఁగూర్పఁజాలవే. ౧౧౬

చ. అని నుతియించి యావనితలఁదఱుఁ గందళితాంతరంగ లై
యనుఁగు సఖీమణిం గలసి యంతిపురమ్మున నాపె డించి యా
జనుగొని యిండ్లకేగిరి వెసఁ; జలజాప్తుఁడు నంతఁ దీక్షణ
ర్తనుఁడయి మధ్యమాంబరపదమ్మున డంబుగనొప్పె నిచ్చలుఁ. ౧౧౭

తే. గీ. అవనిపతి భోజనాదికృత్యములు దీర్చి
కవులు మంత్రులు పండితుల్ గలసికొలుపఁ
దరుణశరదిందుముఖులు చామరలుపీస
నిండుకొలువుండెఁ గన్నులపండువలర. ౧౧౮

ఉ. నారదుఁడాడినట్టి వచనమ్ములు మంత్రిలతోడఁ జెప్పి మే
లారసి పుత్రికామణికి నాయదునందను పై విరాళియుఁ
బాఱు మెటింగి చారులను బంచెఁ దగఁ శుభలేఖ లిచ్చి పి
స్తారధరాతలేశ్వరుల సంఘములఁ బిలుపంగ నత్తఱిఁ. ౧౧౯

ఆశ్వాసాంతపద్యములు.

క. శ్రీశారదాకటాక్షా
వేశ సమావేశ సంపరివృద్ధఖ్యాతీ!
దేశాయిదేశముఖము
ఖ్యాశాశ్రితబిరుదశాలి! యాత్మగుణాళీ! ౧౨౦

చ. హితమితభాషితాపరిచితీతరహృద్గతభావవేత్తృతే
ప్సితసఫలీకృతిప్రతినివేశితగౌరవబుద్ధినిష్కళం
కితచరితా! కవిత్వరసకేవలతత్పర! సత్పరాయణా!
అతిపరిపక్వచిత్త! పరమాద్భుతవృత్త! మహాగుణోత్తరా! ౧౨౧

సర్గిణి, తాటికొండాఖ్యసద్గ్రామధామ! నిరా
ఘాటసామర్థ్యయుక్తా! మహాశాంత! యు
త్పాటితక్రోధ! సంప్రాప్తబోధా! యస
త్యాటవీచ్ఛేదనాయత్తచిత్తాంచితా! ౧౨౨

గద్య

ఇదిశ్రీ...తిరుపతివేంకటేయ లక్ష్మణాపరిణయంబను మహా ప్రబంధమునందు
ద్వితీయాశ్వాసము

—:o:—

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః.

లక్ష్మణా పరిణయము

తృతీయాశ్వాసము

శ్రీ రామచంద్రపదప
ద్మారాధననియతహృదయ! హరహరగయా
శ్మీరుచిర! నిరుపమదయా
ర్ద్ర! రక్షితపండితేంద్ర! రామనరేంద్రా!

తే. గీ. అవధరింపు మనంతరం బట్లు నంద
నందనుఁడు చిల్క చెప్పిన యందచంద
ములు మనమ్మున నాటి యమ్మృద్దుగుమ్మ
కన్నులకుఁ గట్టినట్లుగాఁ గళవళించు. 2

ఉ. అంతకుమున్న విన్న చెలు వగ్గలమై తలకెక్కి రుక్మిణీ
కాంతుని కంతకంతకును గంతునిదంతి పచించినట్టి యు
య్యింతి విలాసముల్ మరుని కోపుఘటించి తదన్యకాంతలం
దెంతయు నేవగింపు లగియింపఁగఁజేసె నజేమివింతయో. 3

సీ. రుక్మిణితోఁ బొత్తు రుచియింపదాయెఁగా దాయగాఁదోఁచె సుదంతపింత
సాత్రాజితి యటన్న పౌత్రుత్వమాయెఁగా మాయగాఁదోఁచు బాంబుగతి పేర్మి
రాధికాసతి చెల్మి రహిలేకపోయెఁగా పాయెఁగాఁదోఁచె సాభద్రి పేర్మి
నీలపాం చడవివెన్నెల పోలికాయెఁగా కాయగాఁదోఁచె నర్కసుతమమత

తే. గీ. వన్నెగల గొల్లకన్నెల చిన్నెలన్ని
యొన్నికకు రాక మునుమున్న వన్నెదఱిఁగి

చిన్నిచిన్నారి చిన్నెలు వెన్నుదన్న
లక్షణాఢ్యుఁడయ్యెఁ బద్మాక్షుఁడుండు. ౪

సీ. సంచెయంబండె భీష్మకరాజనందన సత్యభామ కొకించ శంకవొడమె
రాధకు మునువోలె రసమెసంగకపోయె భద్రకు నీరసభావ మెదవె
కళలుజాఱుపఁ తప్పెఁ గాళింది కెంతయు ననుమానము సుదంత కినుమడించె
జాంబవతికిఁ బూర్వసారస్య మెరుసాయె నీలకు మునుపటిబాళి తఱిఁగె

తే. గీ. లక్షణాధీనుఁ డైన పద్మాక్షుపొందు
సుందరులకంచఱకుఁ గ్రొత్తచందమాయెఁ;
గాంతులమనమ్ము లన్యసంగతము లైనఁ
దెలివిగల ప్రౌఢచెలులకుఁ దెలియఁబడవె.? ౫

ఉ. తపుకుఁ బరస్పరమ్ముగల తామసముల్ విడనాడి యంపచుక్
గుమిగొని కృష్ణచర్యలను గొంతనడిక్ దలపోసి యంత న
క్కామలదాక్షు చిత్తమధికమ్ముగ లక్షణయందుఁ జిక్కుటల్
క్రమముగఁ గింపటంతిగఁ బగిక్ దెలియంగఁ బలోదరీమణుల్, ౬

ఉ. "మన మనుభవింపఁగా మిగిలిన సౌఖ్యం బనుభవించులే" యఁచు నొకి
ర్తను; "దానికేమి యదియును
మనవంటిదె సొ"మ్మ్మటంచు మఱియొకతె యనుక్. ౭

ఉ. "చాలమటంచు నింక నొక సారసగంధిని గూడ నించెనో!
యాలలితాంగి యందమున కందఱి కెక్కుడటంచుఁ దోఁచెనో!
స్త్రీలు పదాఱువేలుగల చెల్వునకేమని యూసచేసెనో
యాలల నాశిరోమణి, బళా! కలరే; మనవంటి వెఱ్ఱులుక్!

ఉ. తరుణి కొక పురుషునందుం
దిరముగ మదినిల్చెఁగాని తెఱపలయందుక్
దఱచుగఁ బురుషుల కొకచో
గుదినిల్చుట కాన మే మెకో? తరఁతాక్కో. ౯

క. మనచంద మెచ్చటను మే
ధినిఁ గనవినరాదు వింత తెఱువిది లోకక్

మ్మునఁ బురుషులిట్టివారలు
వినఁబడిరె ? పురాణములను వేదములందుఁ. ౧౦

చ. ఇతరమృగాక్షులందుఁ గలసేని మదింపొరనీక సంతతం
బతివయొకర్తగా నియమమందెడి సుందరయైన పూరుషుల్
వెలకిన నెందునేనిఁ బృథివింగలరేమొకో యంచు సంశయా
హతమగు నామనం, బటుఁలనబ్బిన గుబ్బెతపుణ్య మన్య మే." ౧౮

క. అని పలువిధములఁ గృష్ణుని
వనజాననలెల్ల వారివారిమదికిఁ దోఁ
చినభంగి నాడికొని; రం
గన లన్యస్వాంతుఁ గాంతుఁ గని యెోరులు లే. ౧౯

సీ. చిలుకపోయినతోర్పు, పలుమాఱుఁ దిలకించుఁ దిలకించి నిట్టూర్పు వెలికివిడుచు,
విడిచి యించుకసేపు తడఁబాటు మదిఁడాల్చుఁదాల్చి కంపమ్ము లంతలుగఁజేయుఁ
జేసి లోలోన విశ్వాసమ్ముసంధించు సంధించి యచ్చాన చుంబమొందు,
నెంచి ముచ్చటిలాడ నించుకగనుకించు గమకించి తనలోనఁ గళవళించుఁ,

తే.గీ. గళవళించి యపత్రపగాంచి మించు;
మించియోజించు; యోజించి మేలుగాంచుఁ
గాంచి చింతించు; చింతించి కంతునెంచు;
నెంచి "దయయుంచు" మని పలవించు శౌరి. ౨౩

సీ. తా బృహత్తేనుఁడై తనరువాఁడయ్యు బృహత్తేనసుతకునై యాసచేయుఁ
దా బహులక్షణాధారుఁడయ్యును నొక్కలక్షణాతరుణీవిలాస మెంచుఁ,
దా బయోధరపయోధరహారియయ్యు నత్తలునీపయోధరమ్ములకుఁ దలకుఁ,
దా దావఘోరాగ్నిఁ దారివువాఁడయ్యు నయ్యంగనావిరహాగ్నికటమటించుఁ

తే.గీ. దా నసంగునిఁ గన్నట్టి తండ్రియయ్యు
నయ్యనంగుని శిక్షింప నడరుగాంచుఁ
దా జగన్మోహనుండయ్యుఁ దద్దయెక
మోహినీ మోహవార్ధి మునిఁగి తేలు. ౨౪

క. ఈగతిఁ గృష్ణుండెంతయు
వేఁగుచు నుద్యానమునకు వెడలి యచట నా

నాగమవీథికాకలనో
ద్యోగమ్మునఁ బొద్దువుచ్చుచుండెఁ దనంతన్.

ఉ. అంతట నేగుదెంచిరి స్వయంవరలేఖలు గొంచుఁ జారు ల
క్కంతునిఁ గన్నతండ్రి కెనకమ్మున విన్నపమాచరింపఁ, గం
సాంతకుఁ డాదరమ్మున స్వయంవర లేఖ పఠించి లోన నా
కింత దిటమ్ముపూని చనియెన్ పనమేడకు నిశ్చితాత్ముఁడై. 42

తే.గీ. లక్షణాచంద్రిముఖియు విలక్షణార్తి
నలసిసొలసి "స్వయంవరమగుట యెప్డు,
కృష్ణసందర్శనంబగు నెప్డు, నా మ
నోవ్యథలు తీఱు నెప్డు" డనుచుఁ గడంగి. 43

ఉ. ద్వారకయున్న దిక్కునకుఁ దద్దయు దృష్టినిగుడ్చుచున్ నళీ
వారము తత్పురీపథమువంకకు నంపుచు మాటిమాటికిన్
మారుని మూఁకచున్ మలయమండనవిహారకుమారుఁ గేరుచున్
వారిజనాభునిన్ హృదయవారిజమందుఁ బసందు చేయుచున్. 44

తే.గీ. అవధిదినములు పలుమారు నరసికొనుచు
గణనచేయుచుఁ గాలదైర్ఘ్యమునకు న
సూయచెందుచుఁ గుందుచు నాయశోది
కాతనయుఁగూర్చి కాలమ్ము గడపునంత. 45

ఉ. వచ్చిరి రాజపుత్రి లనివారణవారణులై తురంగరం
గచ్చతురంగులై జయదకుండరథోద్ధతులై నిరస్తవి
ద్యుచ్చలనాసిభానురకరోద్ధురసారసనాదిసాదిభా
స్వచ్చతురంతయానవిలసత్పరివారజనానుయాతులై. 46

ఉ. అంగజతేజుఁ డుజ్జ్వలితహారకిరీటమణీవిభూషణా
భంగురకాయుఁ డాయతకృసారసబంధురమానసుండు ప
చ్చెం గమలాక్షుఁ డుత్సుకత చెన్నలరార రథాధిరూఢుఁడై
మంగళసంగతంబయిన మద్రధరాధిపురాజగానికిన్. 47

ఉ. నెచ్చెలు లేగియంత ధరణీపరపుత్రికఁ గాంచి "వచ్చె వి
వ్వచ్చుని బావ" యంచుఁ దెలుపన్ బలపంకురమంది యంతలో

హెచ్చి మనోవికారము లనేకములక్ సృజియించె నేమనక్
వచ్చును, బచ్చవింటిదొరవైఖరు లాఁగఁగ నేరిశక్యమా! ౩౫

ఉ. ఒకతె వచించు నావెనుక నొక్కఁతె నెప్పు ననంతరంబు మే
లొకతెయు మోద నొక్కఁతయు నొక్కఁతె చెప్పినమాట మీఱకా
ర్తుక మదినెంచ కిట్టుపలురూపులఁ జెప్పిరి మద్గిరాజక
న్యకకు మురారిరాక; శుభవాగ్విభవోన్నతి వ్యక్తమయ్యెడన్. ౩౬

సీ. హరివచ్చెనని చెప్పె ననుఁగు నెచ్చెలియోర్తు సిరసిఁ జూడ్కులుండఁగనె నలినముఖియొకతె
పద్మనాభుండనేఁ బడఁతిమిన్నయొకర్తు ఘనమాలియనేఁ జండిగపుటలయొకతె
బర్హభూషణుఁడనేఁ బద్మనేత్రయొకర్తు చక్రహస్తుండనేఁ బ్రానయొకతె
వేణుభాసురుఁడనె నెలఁది యింకొకర్తు కౌస్తుభాన్వితుఁడనేఁ గాంతయొకతె

తే. గీ. కలికియొక్కఁతె శ్రీవత్సకలితుఁ డనియె
నతివయొక్కఁతె పీతాంబరాఢ్యుఁ డనియె
యదుకుమారకుఁ డనె నొక్కయంచయాన
కృష్ణుఁ డనిచెప్పె నెలఁతొక్కకీరవాణి. ౩౭

తే. గీ. ఎచటఁజూచిన రాజన్య లెచట దృష్టి
నించినను గుఱ్ఱములు గజానీకములును
నెచటఁ గనుఁగొన్న రథము లిచ్చిచ్చలయెడల
దంతురంబయ్యె మద్రపురాంతరంబు. ౩౮

క. అంత బృహత్సేనధరా
కాంతుం డెల్లరకుఁ దగినగౌరవములతో
నెంతయు సన్మానించి య
నంతరమున మత్స్యయంత్ర మాసాదించెన్. ౩౯

ఉ. పిమ్మట రాజులెల్లఁ బృథివీపతి పిల్వఁగఁబంపమత్స్యయం
త్రిమ్మ్రి సమీపమందుఁ గల రచ్చనెలర్చెడి చంత్రికాంత పీ
తమ్మ్రిలఁ దారతమ్యము గడల్కొన నూల్కొని రంబుజాక్షుఁడున్
సమ్మతినెక్కి నొక్కవిలసన్మణిసీత మవార్యచర్యుఁడై. ౪౦

ఉ. చూచెడివారు, యంత్రమిది చోద్యమటంచుఁ ఒలంచువారు, "నా
రాచపువిద్దెకుం దగినరచ్చ యిదే" యనువారు, "వారిలోఁ

జూచుచు దీనిఁగొట్టవలెఁ జూచినఁ గా" దనువారు, "వహ్వారే
రాచకొమార్త నేలఁగల రాజెవఁడో" యనువారు భూపతుల్. 29

మ. పయసొక్కింత యతీతమా నృపతులక్ వాలాయ మిక్షించి లే
పయసుక్ రాజకుమారు లందఱును నవ్వక్ జొచ్చి రాశ్చర్యమా
వయసుల్ డస్సినమోఁదఁ గన్నియలపై వాంఛల్ పిసాళించువా
రి యయోగ్యస్థితు లేరికేనియును బూరించుక రసాభాసముల్. 30

ఉ. నందకుమారు రాకకతనం దెలివొందిన మోమునోఁ గన
త్సుందరమందహాసకలతోఁ దులఁదూఁగుచు గండపాళి నిం
పుందళుకొత్తు నుక్ విరహపుం దెలిచాయలతోడ లక్షణా
చందనగంధి వచ్చె సరసంపుగతిక్ మితభూషితస్థితిక్. 30

ఉ. గాదిలి రాచకన్నియ నెగాదిగఁ జూచుచు రాకుమారు "లీ
మాదిరి నుంపకీమణి విమానచరప్రమదాళులందుఁ గా
కోదరరాజసంభవతలోదరులందును లే" దటంచు నా
మోదము సందియమ్మ్మను బ్రిమోదమునుం గని రందఱుంచగక్. 30

ఉ. అంత నృపాలకుం డొకఁడు హస్తమునక్ ధనువుక్ ధరించి యు
త్యంతము నేర్పుగల్గినటు లాకసమందలి మత్స్యయుంత్రి మో
క్కింపగ నీటఁజూచి శరమేసెను బారెడు హెచ్చు తగ్గుగా
"నెంతటి వింటి విద్య" యని యెల్లనృపుల్ దనుఁజూచి నవ్వఁగక్. 31

ఉ. ఇంచుక డుస్సిపోప నొకఁడేసె; మఱొక్కఁడు లక్ష్యమెద్దియో
యెంచక బాణముం జెఱిచె; నేమనవచ్చు! నొకండు లక్షణా
చంచలనేత్రిపై మనము జూటినవాఁడగుటక్ మఱొక్కచో
నించె శరంబు, నందఱును నివ్వెఱఁగంది తనుం గనుంగొనక్. 33

శా. అంతక్ గంతునిఁగన్నతండ్రి సురకాంతానందసంధాయియై
ప్రాంతస్థాపనిపాలకుల్ శిరములక్ వంపక్ సలింపాంబుధ
ర్భాంతిం జెల్వుచు బంగరంబటపు పైపైజాల సంచీపిత
శాంతుండై యవలీలమైఁ దునిసె మత్స్యాకారముక్ యంత్రముక్. 34

ఉ. తుర్పించినయంతమాత్రమున దుందుభ లాకసమందు ప్రేమసె పా
యించి రనేకవాద్యముల నిచ్చట, నచ్చట నచ్చరల్ ప్రశం

సించిరి లక్ష్మణాసతియుఁ జెచ్చెరవచ్చి మఘూకమాల నుం
కించి తగిల్చె సిగ్గిలుచుఁ గృష్ణునికంఠమునందుఁ బొందుగన్. 31

వ. ఇట్లు లక్ష్మణ కృష్ణువరించుటయు నచ్చటి రాజులండటమును

ఉ. గొల్లఁడు రాచకన్నెను దగుల్కొనిపోవఁగ రాజులార! మీ
యుల్లములందు సిగ్గువడ కూరక పోయెదరేల? రండు భీ
తిల్లుట రాచపాడియె? మదించిన వీనిమదం బడంచి యీ
పల్లవపాణికిం దగినవానికిఁ జెండ్లియొనర్తమం చొగిన్. 32

చ. తపతపమీఱఁ గొందఱు కటారులుదీసిరి; కొంతమంది క
న్నవనెఱసంజచాయ లొలుకన్ ధనువుల్ శరముల్ ధరించి "త
క్కువగనలేక గొల్లనికిఁ గూఁతు నొసంగుదురయ్య! యేటిరా
జ" ననుచు మదర్భభూపతిని సారెకు దూఱఁగడంగి రెంతయున్. 33

వ. ఇట్లు రాజులందఱును నొక్కఁ బెట్టి హరిపైఁ గసయుటయు

సీ. బవరమ్మువచ్చె దైవమ! యంచు లక్ష్మణాసారసాక్షికి గుండెజల్లుమనఁగ
రాజవైరంబు సంపాదింపఁ జెనని మదర్భధరణీశునకుఁ గాళ్లుతడఁబడంగ
మీనయంత్రము ద్రుంపలేనిరాజుల కేటి పౌరుషంబని పౌరసరులు దూఱ
నీరాజమణు లెంతయీనుమానిసు లంచుఁ జదల గీర్వాణు లాశ్చర్యమంద

తే.గీ. పట్టుపుట్టంబు నడుమునఁ బిట్టుచుట్టి
హరిణతతిమీఁద దుమికు సింహంబుపగిదిఁ
జక్రి మొకకేల ధరియించి సరసిజాక్షుఁ
డవనిపాలురపై నిర్భయముగ నుటికె. 80

వ. ఇట్లుటకి సంవర్తసమయ ధారాధరమ్ము వడువున శరాసారమ్ములంబఱపి చీకాకు
గావించిన

ఉ. అన్నృప వీరులండఱు స్వయంవరనైపిరు నెంచికొంచు మా
లోనఁ జలమ్ము లజ్జయును లోలతయున్ దలపంపునింప ము
న్నీనినమార్గముంగొని త్వరోద్ధురులై చని; రంత సౌభ్రహ
త్సేనుఁడు గృష్ణుఁ దోడికొని సేనలు గొల్వఁగ నేగఁ గోటకున్. 81

తే. గీ. అంతలక్షణకును జలజాక్షునకును
మంగళస్నాన మొనరించి రంగనాజ
నములు మంగళవాద్యముల్ గొమరుమిగుల
వేదఘోషమ్ము లంచంద విస్తరిల్ల. ౮౩

మ. తలయం టెన్ జలజాక్షియొక్కతె లలత్తెలమ్ము కంసారికిన్
నలుఁగుం బెట్టె మఱొక్కలేమ హరికి స్నానెంపుఁ గాలాగురున్
జలకంబార్చె నిఁకొక్కచాన హిమవాస్సారమ్మునన్ జక్రికిన్
జెలి వేఱొక్కతె నున్ గురుల్ పగ విదిర్చెన్ గోపులన్ దువ్వుచున్. ౮౮

తే. గీ. మురిపెములనొప్పు నవ్వధూవరుల నుచిత
భూషణాంబరముల నింపువుట్టఁ దగ న
లంకరించి యథోచితలక్షణముల
వేదిఁ గైసేయఁజేసిరి పేరటాండ్రు. ౮౪

క. శ్రుతిహితముగ నతులితముగ
ధృతకుతుకస్వాంతులగుచు ద్విజులు శుభసమ
న్వితగతిఁ జెండ్లియొనర్చిరి
సతీపతులకిర్వురకు నెసకమెసఁగంగన్. ౮౬

శా. కట్టెఁ గేలు సెమర్పఁ మానసము పొంగఁ గోర్కి లాకాశముఁ
ముట్టఁ మంగళసూత్రి మంగజకళాపూర్ణుండు గృష్ణుండు మేల్
రెట్టింపఁ దగు లక్షణాగళమునఁ లీలామహావాద్యముల్
ధట్టింపఁ దదుదారదివ్యతరసౌందర్యమ్ము నీక్షించుచుఁ. ౮౮

ఉ. "నాతి చరామి" యన్న వచనార్థమెఱుంగునో, లేదో! యమ్మరా
రాతి పఠించి యచ్చెలిశిరమ్మున హస్తము వెట్టె బిట్టుపే
మాతిశయమ్మునఁ గురుపరాస్తుమతిఁ, బదియాఱువేలపై
చేతులఁ దక్కి భార్యలఁ ద్యజింపఁ దలంచెనో లక్షణార్థమై! ౮౯

తే. గీ. మురిపె మొక్కింత లోనఁ దత్తఱ మొకింత
సందియ మొకింతయును సంతస మ్మొకింత
గలసి యొకవింత పుట్టింపఁ జెలియమిన్న
వల్లవీలోలుపైఁ దలఁబాలువోసె. ౯౦

సీ. మంగళం లక్ష్మణామానినీకమనాయ మంగళం త్రైలోక్యమండనాయ
మంగళం వల్లనీమానసాధారాయ మంగళం యదువంశమానితాయ
మంగళం గోగోపమండలతార్చితాయ మంగళం మానిసంభావితాయ
మంగళం సత్యభామాపదానుచరాయ మంగళం రాధకామన్మథాయ

తే. గీ. మంగళం మంగళం గోపపుంగవాయ
మంగళం మంగళం సర్వమంగళాయ
మంగళం మంగళం మృదుమానసాయ
యనుచు నారదుడాత్తరి పనగముఖులు. ౪౦

తే. గీ. శ్రుతిహితమ్ముగ విప్రులు శ్రుతులు సెప్పఁ
బుణ్యసతులెల్ల మంగళమ్ములను బాడ
వెలవెలందులు నాట్యముల్ విస్తరింప
లక్షణను చెండ్లియాడెఁ బద్మాక్షణుండు. ౪౧

తే. గీ. ప్రమదమొప్పఁగ నైదుదినములు నేగ
నంత నగరోత్సవమ్ము చేయంగఁ దలఁచి
మించు సపలంకృతులను భూషించిరెలమి
లక్షణాచరుణీసరోజేక్షణులను. ౪౨

సీ. మల్లెమొగ్గలువెట్టి మణిసరమ్ములుచుట్టి జడకు సింగారమ్ము గడలుకొల్పి
రతనంపునత్తు విజ్రింపుబులాకీ పొత్తుగలిపి నాసకు వింతచెలువుగొలిపి
పలుహారములచేతఁ బచ్చికస్తురిపూఁత గుబ్బచన్నులకు మేల్ గుస్తరించి
దొడ్డచీర లగించి యొడ్డాణముఁగించి లేఁబసెన్నడుమున తూఁపరయొసఁగి

తే. గీ. పసపు పూసియుఁ బారాణియొసఁగి పదసి
రసిజములకుఁ బసందగు పస ఘటించి
పలుచనగుగతి బాహాలఁ గలప మలఁది
లక్షణ నలంకరించిరి లక్షణముగ. ౪౩

సీ. పలుషలాహారముల్ పలుపపన్నీరు మేలత్తరుల్ చిత్తుల్ హారినోలయు
నెత్తంపుఁబలకవీణియ తమ్మలంపుఁబిల్కలు పూలబంతులు మొలపుదండుప
చిటిచాఁప చెలువునించెడు పట్టుదిండియల్ బంగారుకలళముల్ పసనెసంగ
ముక్కాలిపీఁట బల్ చక్కని కుర్చీలు నేడ్లు గులోబులు చెలువమలప

తే. గీ. దోమతెర జోడు పఱపులతోఁ జెల్లంగు
బంగరుంబని దంతపుఁబట్టెమంచ
మందు సింగారముగ యమునందనుండు
చెలువపై మగి బరుగిడ నలరుచుండె. ౪౬

తే. గీ. అంత లక్షణఁ డాఁకొన్ని యనుఁగుఁజెలులు
పేడికాగాకతోరఁబాలిడఁగిక
హాళిఁ జెన్నారి నాకొక్కయడుగువరుస
వరిగి లక్షణకసరి హాస్యంపుఁగతుల. ౪౭

ఈ. "ఎన్నఁడుగాని కన్నియల హేలలెఱుంగని వన్నెలాఁడు మా
ఇన్నఁడు వెట్టిగొన్న, పృథివీపతిపుత్రిక నీవు పన్నెలుం
జన్నెలు నేర్పుచూడ, వెఱఁ దెల్లుకొ మీకుఁ బరస్పరం" బటుం
చు న్నతనాతఁ డెంచినఁ గసుందర కల్పన నెఱుంగ నట్లుగఁ, ౪౮

క. "చలుపుమపత్రుల చేతులలో
మెలఁగినవాఁ డితని నెట్లు మెప్పించెనో? యీ
కలికిన్" యని వేఱొక చెలి
గలికెఁ గలమాట లెలుఁగుఁగొంగి పొగడఁగఁ, ౪౯

క. "చలుపలుకు లేల, రాధా
లలనయనఁ దుడనశాస్త్రలక్షణగతి యీ
వెలఁదుకకు దానుఁడై కడు
నలరినవాఁ డరుదు మెచ్చునారులు గలనే!"

క. అని పలువినములఁ జెలు ల
వ్వనజాసన గేలినేయ వనజముఖి యొక
ర్తను "నరుఁడు నేర్చికొనె మన
మనతయు నేర్చికొను సరసనలనఁ బనంతఁ." ౫౧

తే.గీ. "నేర్చికొనఁనేల? వన్నెచిన్నె లసఁ గాయసుఁ
డాడుచులకు నెల్లరకును స్వాభిమానికుఁడు"
ఏమఁచుఁ బమలోనఁదమ రాడుకొనుచు నొయ్య
నొయ్య జయ్యకుఁదార్చి రయ్యోవిడ నెలమి, ౫౨

తే.గీ. సిగ్గునను మగ్గుచున్న యచ్చెలియఁ గృష్ణు
దరికి రాఁదీసి యొకపోగ్గిడఁదనపుఁ గలికి
పలుకులం జెంతయును నేర్పు దొలకరింప
నింపులు జనింప వశనతో నిట్టులనియె. ౬౧

సీ. పర్వనాస్మ్ములుగావు పడఁతిపక్షోజస్మ్ము లలరుగుత్తులునువీ యదిగ్భరణ!
కాలసర్పముగాదు కలికికేలుజడ యళికులమాలసుమి కాళీయదమన!
కరికరస్మ్ములుగావు కలికినుందొడ లంటి స్తంభముల్ సుస్మ్ము కంసకరిహారణ!
చక్రిముల్ గావు మాజలజాక్షి పిఱుఁదులు సైకతస్మ్ములు సుమీ సుకర్మిసాస్త్ర!

తే.గీ. మోవి సుమ్మిది పిల్లనగ్రోవి గాదు
రాతనయ సుస్మ్ము చల్లస్మ్మువేర్పిత గాదు
తెలుపుమర్మ్యాద గావునఁ దెలుపుచుంటి
మెఱుఁగవా? రుక్మిణీసతీహృదయలోల! ౬౨

వ. వేఱొక కీరవాణి లక్షణము మెల్లన నిట్లనియె.

సీ. నూటికొక్కటికైన మాటకు త్తరము నీవలెఁగాని యూరకోవలదు సుస్మ్ము
కేమ్మోవియాననుంకించిన నొయ్యనీనలెఁగాని డాఁచుకోనలదు సుస్మ్ము
పుక్కిటివిడెమొయఁబోయిన నందుకోనలెఁగాని వెలిఁజేయవలదు సుస్మ్ము
కాఁగలించుకొనఁగ గమకింప నెఱుఁగొత్తవలెఁగాని వెనుదీయనలదు సుస్మ్ము

తే.గీ. చిత్తమున కనుగుణముగఁ జెలఁగవలయుఁ
గాని యొక్కెడనైన నొక్కత్రుటికన్నఁ
బెనఁగులాడఁగవలదును మ్మనుఁగుకాఁ డ
నంగ దైవమ్మునమ్మ సన్నుత లతాంగి. ౬౩

తే.గీ, ఇటులఁ దగుభంగులన్నియు నెఱుఁగఁజేసి
"యాతఁడున్నాఁడు, నీవుంటి వతివమిన్న!"
యని పయికిఁజెప్పి యొక్కొకపని నెపమునఁ
జనిరి చెలికత్తెలంద ఱా స్థలమువిడిచి. ౬౪

శా. కేలంబెన్ బెరకేలువట్టి మెయి సోఁకించెఁ మెయిఁ గంతమున్
గీలించెన్ గుచసీమ మంజులగతిన్ గేలుంచె గండస్థలిఁ
లాలించెన్ దగఁగౌఁగిలించె మగురాలాపమ్ములన్ దేర్చెఁ గే
ళీలోలుండయి మించె శౌరి కడుబాళిన్ లక్ష్మణాభామతోన్. ౬౫

ఉ. అకృతపరిత్యయ మపర్యుక్తవచనం బపార్థితాలింగనం
బకనద్బంధ మచుంబితాధర మసంపార్తిప్తావకాశం బదృ
శ్యకటాక్షంబగు లక్షణానవరతం బానందముంగూర్చె శౌ
రికి, ముగ్ధారతసౌఖ్యసంపదలు వర్ణింపంగ రా వేరికిన్. ౬౬

*సీ. ఎందటీడ్చిన సెజ్జయిల్లు చేరనిబోటి చేరి వాకిలి యోరఁజేయ నేర్చె
నెంతవేఁడిన మొగంచిత్త నేరనిచాన యెత్తిచిఱ్ఱిగవు పల్లొత్త నేర్చె
నిందమంచును విడెమ్మొయ్య నేరనిలేమ యిచ్చి వాతెఱ యానవీయ నేర్చె
చెయివట్టిలాగిన సెజ్జయుంటనిగోల యంటి తోఁ బన్నుంట యదియు నేర్చె

తే. గీ. ముట్టినంతన భ్రూన్పడు ముద్దరాలు
భ్రూన్పడక వీలూసఁగ నేర్చె రతికొకింత
యూర! యేరీతిమూఁకఁ జేతోంతరంబు
వాతికన్నెరికమ్మ్రి రెండవదినమున. ౬౭

తే. గీ. ఎఱ్ఱగియు నెఱుంగకుండెడి సురతసుఖము
నొసఁగియు నొసంగకుండెడి ధోష్ఠరసము
పలికియును బలుకకయుండు పలుకు తళుకు
కన్నియలకూటముల నెన్నఁగాఁ దరంబె! ౬౮

క. ఈగతి నాగజగమనా
భోగమయుండగుచు మదర్పిపురమునఁ గృష్ణుం
డాఁగె నొక కొంతకాలము
భోగం బెఱుఁగంగనీదు పురుషార్థమ్ములో. ౬౯

తే. గీ. ముగ్ధయై కొంతకాలంబు మురువుసూపె
మధ్యయై కొంతకాలంబు మది గరంచె
ప్రౌఢయై కొంతకాలమ్ము పరిమదమొసఁగె
లక్షణాచందర్మిముఖి సరోజేక్షణునకు. ౭౦

ఉ. ఆ యదునందనుం డిటులు హాయిగ నాయలివేణిఁ గూడి ని
త్యాయితసౌఖ్యముల్ గొనెడి యాసమయమ్మునసైన రాధికా
తోయజనేత్ర యాదిగల తొల్లిటి వేర్తలచెల్మి లెంచు; నే
చాయల నేరికి న్మ్రఱవ శక్యమె, తొల్లిటినాఁటి కూటముల్ ; ౭౧

---

* ఈసీసము, మిత్రమగు, ఆదిపూడి ప్రభాకర కవిచే రచింపఁబడినది.

ఉ. శ్రీయవతారమై పొలుపుచెందెడి రుక్మిణియుండ సత్యభా
మాయత నేతెఱి యుండఁ దగులాటిపునెచ్చెలు లుండ రాధికా
తోయజనేత్రి సంగతులఁ దోయజలోచనుఁ డెంచి మించి యో
హో! యనిసాక్కు; నొక్కయెడ నొక్కనిమానసు మట్లు చిక్కుచున్.

తే.గీ. ఇటుల జలజాక్షునకు "బొంది యిచటఁ, బ్రాఁత
మచట" ననునట్టి సామెత యనువుపడఁగ
నంత నేతెంచెఁ దగ శరదాగమంబు
కలితకాదంబినీకాంతినటిల మగుచు 23

సీ. తెలుపెక్కి మేఘముల్ బలుపెక్కి బుక్కముల్ తఱుచుగ్రక్కఁదారావితానములపుఁ
బొలుపొందెఁ జంద్రుండు తెలివొందె దిక్కులు కాశసూనములు ప్రకాశమునఁ దఁ
బసమీఱెఁ బద్మముల్ జనఁదేఱె నీరముల్ మన్నియల్ గుప్పించి వెన్నెలిరిసెఁ
జెలరేఁగె విరహముల్ తులఁదూఁగె నస్యముల్ గాలికిఁబార్శ్వశాయిఁయైన మేనుమీఁద

తే.గీ. నెండ మెండయ్యెఁ గొండలు పండుఁ యయ్యెఁ
జలి మొలకలెత్తెఁ దూర్పుపగ్గములు మొత్తి
నేఱులు కృశించెఁ దిన్నియల్ తారసించె
సుగతరుచి హెచ్చె దివికి భాసుగత మచ్చె. 24

తే.గీ. అట్టి శరచాగమమ్మునం బంలెకంత
కధిక మగుచు విరాళి రాధాంగనాళి
రోమణీచర్య లెంచి కూరములు పెంచి
కృష్ణు నుంకించి తాల్మి జంకించె బళిర. 25

ఉ. "ఎందఱనైనఁ జూచితి నిఁ కెంపఱనైనను జూడ నుంటి నో
సుందరి! నీదుచందమును సొంపును నింపు బలంపు నింపు నే
మందు నవారవిందవదనా! పద నాయెడ నాటఁబోకు మె
న్నందగుదాన వెంతకయినఁ బయినఁ బయ నంచి చూతునే. 26

చ. మన గిలిగింతలుఁ మనదు మర్మములుఁ మన తొయిమాటులుఁ
మన పొలయల్కలుఁ మన మనమ్ములనుండెడి వింతకోర్కెలుఁ
మనమన నర్మవాక్యములు మన్ననలుఁ మరియాదలుఁ మన
మ్మన నెపుడైనఁ గాని తలపోయుదువే? సరసీరుహాననా! 27

ఉ. పద్దికమీఱి నాఁడు తగు నైఖరిగా మితభూషితాంగి నై
యద్దమరేయివేళ దళ నైతగు నెన్నెలలోన నీవు నా
యొద్దకు వచ్చి కౌఁగిలిడి యొక్కటియే కద ముద్దువెట్టి, తా
ముద్దబుణమ్ము దీర్చుటకు మూఁడుయుగమ్ములు పట్టు నెచ్చెలీ! 52

సీ. అగ్గిక్రుంబోని యంతరాయములేని వింతపంతల కౌఁగిలింతలార!
గుమినెఱుంగక పొంగు రమకమ్మునసెనంగు హద్దుపద్దులులేని ముద్దులార!
తడఁబాటు రకిఁదాసి యొడలు నీరుగఁజేసి పొగరుచూపెడి గుబ్బపోటులార!
లేనిలప్పలు చుట్టి పోనికూరిమిఁబట్టి తపతపఁ దగు చపేటమ్ములార!

తే. గీ. తియ్యఁదియ్యనికెమ్మోవితేనెలార!
నిరుపమానపు దొంతర నిద్రలార!
తమి నెఱుంగని పురుషాయితమ్ములార!
రాధికా కృష్ణులను విడరాదు సుండు. 53

తే. గీ. ఒడలెఱుంగని పేర్మిఁ బైఁబడెడి పడఁతి
పలుకుపలుకునకుం దేనెలొలుకు కలికి
గిల్లినను పాలుగాఁ జెడి పల్లవోష్ఠి
పొందు గలవాఁడె పో పుణ్యపురుషుఁ డిలను. 54

ఉ. ముద్దుల చేష్టలఁ మఱచిపోతి; సుతారపుఁ బూరుపాయితం
బెద్దడియాయె; సోయగపు హేలల కేమి, జగమ్మునఁ మాఁ
ముద్దియ కుండ కుండు; వలపుఁ మొలపింపఁగఁజేయుశక్తి నీ
యొద్దన పుట్టె వేఱొక తలోదరి నీసరిఁజేయ నేర్తునే. 55

ఉ. నేరుపెఱుంగనట్టి నను నీవకదా! కడుఁ బెద్దఁజేసి యీ
యీ రతిరీతులంబలి యొయారములఁ గడిదేర్చి యెంతయుఁ
బారగుఁజేసి యేలితివి పద్మదళాక్షీరో! నిన్నుఁ బాయుఁగా
నేరుచు బల్ కృతఘ్నుఁడను నేరము లెన్నకు మిట్టి సాపయిఁ. 56

సీ. నాఁడుగా! నిరుపమానందంపు టందంపుఁ జందంపుఁ బొందికల్ పొందుపడుట
నాఁడుగా! మిగుల విన్నాణంపు నాణెంపు రాణంది రాణించు రస మెసఁగుట
నాఁడుఁగా! యమునాకన త్తటిన్యుత్తటాత్యుత్కటస్ఫుటకేళు లూఁతపుగనుట
నాఁడుగా! రుచిరఖ్యందావసానేవనాధ్యావనాభావనాధాటి గనుట

తే. గీ. నాఁడుగా, ఘనవేణుగానముల సొగసు!
నాఁడుగా, కీర్తిఁగావించు పోర్తిడతనము!
నాఁడుగా, వేఁడఁగా బొడి నను బనుపుట!
నాఁడు గల చిన్నె లన్నియు నేఁడు గలవె!" ౮౩

చ. అని పలుమారు నెమ్మనమునందుఁ దలంచునకొని లక్ష్మణా
వనజముఖీలలామ విడువం గమకింపఁగలేఁడు శౌరి, యే
మనఁదగుఁ? బల్వాలందులకు నాసలుచేసెడివారి చిత్తన
ర్తన, తరణిద్వయార్పితపదద్వయిచందము గాక యుండునే. ౮౪

తే. గీ. ఇటులు మది రెండు దెఱఁగులై యేఱుగట్టు
చుండినను లక్ష్మణ యెఱుంగకుండఁ గృష్ణుఁ
డనయమును వింతవింతలఁ దనుపుచుండె
నెంతపోర్తిడయుఁగాకున్న నింద్యులీల! ౮౫

క. పయనంబని కృష్ణుం డ
మ్మెయి మామ కెఱుంగఁజేయ మెలతక్ బనుపక్
దయ వెన్కఁదీయ నృపుఁ డెం
తయు నాలస్యంబు చేసె ధర్మమ కాదే! ౮౬

సీ. పోవచ్చునంచుఁ జెప్పుచుఁ గొన్ని నాళ్లు తందరయేమటంచుఁ గొన్నాళ్లుజరిపి
శుభముహూర్తమ్ములఁ జూచుచుఁ గొన్నా ళ్లనంతరంబనుచుఁ గొన్నాళ్లుజరిపి
నేఁడు గాదంచు మన్నించుచుఁ గొన్నాళ్లు నాఁడంచుఁజెప్పి కొన్నాళ్లుజరిపి
విందులపై మిషపెట్టుచుఁ గొన్నాళ్లు తెల్లవారనని కొన్నాళ్లుజరిపి ;

తే. గీ. పసపునకుఁ గుంకుమకుఁ గొంత పసతియొసఁగి
మంచి సుముహూర్తమున బహుమతులొసంగి
కూఁతు నత్తింటి కంపించెఁ గువలయేశుఁ;
డంపుదురె ? యంపు మన్నంత నత్తవారు. ౮౮

తే. గీ. సరసిజాక్షుఁడు లక్ష్మణాసహితుఁడగుచు
నరుగు నంతటఁ బురకాంత లతనిఁజూడ
నేగుదెంచి కనుంగొని రెలమి సప్త
భూమికోన్నతసౌధాగ్రములను నిలిచి. ౮౯

చ. "మదనునిఁ గన్నహాఁ డనెడిమాట నిజం" బనె నొక్కనాతి, "నా
రదనుతుఁడంట నిక్కమనరాదె" యటించనె నొక్కలేమ, "మేల్
యదుకుల మింతపుణ్యదళ నందెఁగదా?" యనె నొక్కసాధ్వి, "యె
ట్లు దగిరి గొల్లలేమ లతిలోకుఁ డితం" డనె నొక్కచానయున్. 47

శా. "గొల్లల్ గొల్లలటన్న గొల్లలకె యీగొల్లల్! తదీయాంగనల్
ఫుల్లాంభోరుహలోచనల్ మృదురదచ్ఛాయల్ కవత్కాంతివి
ద్యుల్లేఖల్ కరిరాజమందగతు లిందు భ్రాజదాస్యల్ సుతా
రల్లీలావతు లేల వేయుపలుకుల్ రంభోర్వశీమేనకల్. 48

క. మనపీటఁ జల్లమ్మెడి
వనితలమా టట్టులుంచు వారసతులు నా
వనితల దాస్యమ్మునకై
నను జాల" రటించు నొక్కనాతి వచించెన్. 49

తే. గీ. ఇట్లు పరిపరివిధముల నెంచికొనుచుఁ
బురసతులు నూడ లక్షణాతరుణిఁ గూడి
ద్వారకకు నేగెఁ గృష్ణుఁ, డాతని యువతులు
తమ్ము వడలుటఁజేసి చిత్తములు గలఁగ. 50

ఉ. ఎన్నఁడువచ్చుఁ గృష్ణుఁ, డిఁక నెన్నఁడు చూడఁగఁగల్గు, వేడ్కఁమై
నెన్నఁడు కౌఁగిలించుకొను, నెన్నఁడు ముద్దిడు, నెన్నఁడేలు, నిం
కెన్నఁడు తాపమాఱు, మన మెన్నఁడు తిన్నఁబడున్, మనోరథం
బెన్నఁడు తీరునంచు మది నెన్నఁగరాని వియోగవేదనన్. 51

సీ. కృష్ణసంగతులు నీకించుకేని యెఱుంగరావుగా? యని సత్యభామ నడిగె
జలజాతుఁడిప్పుడెచ్చటనుండెనో యెఱుంగఁబడెనె? నీ కని రాధ భద్రనడిగె
మఱచెనో మనలనెల్లరఁ గృష్ణుఁడంచుఁ దాపమున్మీఱ నీలతో భద్ర వల్లికె
గర్గశ్మంగఖ్యాతి గనుపట్టె నని నీల పతి చందమెంచె జాంబవతితోడ

తే. గీ. రుక్మిణీదేవికెఱుక యీరూఢివర్త
మాన మనుచు సుదంత జాంబవతి కనియె
నిటులు పలువిధములను వారెల్లఁ దల్ల
డించి పలవించసాగిరి మించుపేర్మి. 54

ఉ. అందఱికన్న నాభ పడునార్తి వచింపఁ దరంబుగాదు కృ
ష్ణుం దలపోసి మండిపడు సోయగ మెంచి తలంకు సారెకున్
గుందుచు "వయ్యపేహిను నెటుకూడితి నే" నని మాటిమాటికిన్
నిందయొనర్చుఁ; గూర్మి పరనీరజనేత్రిల కెక్కుడౌఁగదా! ౬౫

ఉ. "రతియనఁ బెట్టిపో యెఱుఁగరాని తనున్ మదనాగమాంతపం
డితునిఁగఁ జేయు టెల్ల నొకనీరజనేత్రికు నొప్పఁజెప్ప నం
చతఁడు మదిం దలంచెనొ? దయాళునిఁగా నెదనమ్మితిన్ గ్రహ
ష్ణుత లెఱుఁగంగవచ్చునె? కనంబడు నంతటిదాఁక నేరికిన్. ౬౬

ఉ. కప్పుకొనంగ నాపయఁటఁగాని మఱొక్కటినొల్లఁ డెప్పరే
జెప్పినమాట నాకెఱుఁగఁజేయక నిద్దురవోఁ డొకప్పుడున్
గప్పురపీఁడె మొక్కఁడయి కైకొనఁ డామరిపెమ్మ లన్నియున్
దప్పెనొ? యెల్లకాలమొకతాఁకిటను బోదురె జారపూగముల్! ౬౭

ఉ. వల్లభు నొల్ల కన్యాయమువాకిటి లోఁగక లోకు లాడు నా
యల్లరిమాట లాలకించుకొని యన్నిఁటికిం దగ తెంపు చేసి యీ
కల్లరి నేలినమే నతముగాఁ దలపోసి పసన్ వరింప నా
హల్లకపాణికిన్ జెడుట యబ్బినమె? పుణ్యము బూనుసాధ్యముల్. ౬౮

ఉ. రాకాశర్వరిచంద్రరాజమనానూనచంద్రికాఘటితస్మృత్యుమ్మలాగ
వికసత్కుసుమగుచ్ఛవిహారమనాతిగుంజన్మధువ్రతనికుంబమ్ములాగ
వివిధశృంగారభావితహంసతూలికాతల్పపతల్పికాసౌఖమ్ములాగ
మలయుచూతపోతపలనానుకలనావితతయసునాసైకతమ్ములాగ

తే.గీ. మా వినోదంపుఁ జెయ్వులు మంతనములు
కష్టసుఖములు మీరెఱుంగనివికావు
మీరలైనను నాదుపేర్మినిగణించి
పెపకి వేవేగఁ గృష్ణు రప్పింప లేరె." ౭౯

శా. అని పలువిసములఁ దలఁచుచు
వనజానన యుండెఁ; నంత వనజాక్షుఁడు రా
ధ నెపుడు గనుఁగొందునో యం
చుచు నచ్చెఱ దన్ను గొల్లసుదతులు తూడఁగన్. ౮౦

చ. అదె! ప్రియుఁడేగుదెంచె; జలజాక్షుఁడునచ్చె; మనోహరుం డు నా
కదె! కనుపట్టెనంచు వనజాననలందఱుఁ జెప్పికొంచు నీ
రదరుచిభాసురక హరిఁ గరమ్మనుజూచిరి వాచినట్లు, నె
మ్మదు లతివేలహర్షగరిమక భరమూని వశంబుతప్పఁగక. ౧౦౧

హ. పచ్చినకృష్ణుఁజూచి వృషభమ్ములు నాలును గోపబాలురుక
వచ్చినవేడ్క నూరికడకేగిరి ద్వారకయుక బర్హిమోదముల్
పిచ్చిలు నట్లుతోఁచె నిటు వేణువిశారదుఁ జేగుదెంచుచో
నిచ్చలు రాధపైఁ బరుగులెత్తఁగఁ దత్తర మూవహింపఁగక. ౧౦౨

చ. గడియకొ, లేక యొక్క యరగంటకొ కంటఁబడుక బ్రియంబు చొ
ప్పడఁ దగఁ గౌఁగిలించుకొను బల్ వలపూరఁగ ముద్దువెట్టు నె
క్కుడు తమకమ్మునక మరునికూటములక గరఁగించు నింకఁ దుం
గుడుకును మాను మయ్యదియ తొయ్యలి కేళిగృహంబు చిత్తమా. ౧౦౩

క. ఆరాధ్యవేళిసదనము
తారసమగుకొలఁది నిట్లు దనుజహరునకుక
దోరంబగుఁదత్తర, మది
ధారుణి ననుభూతమగు విధం బనరాదే. ౧౦౪

ఉ. ద్వారము చేరుసంత దరిదాపున నారసి రాధికాసఖుల్
గేరుచు లోనికేగి "సఖి కృష్ణుఁడు వచ్చె" నటంచుఁదెల్ప నం
భోరుహనేత్ర నమ్మ్ర కటుఁబో గమకింపఁ దలంచునంతలో
సారసలోచనుండరిగె సారసగంధి గృహమ్ము చెంతకుక. ౧౦౫

ఉ. ఇంచుకగాంచి రాధ జలజేక్షణుఁ గంటి నటన్న మోపమో
పంచనచేయు నిచ్చయొ స్వభావమొ కృష్ణునిమోఁది కోపమో
యెంచఁగరాదుకాని చనియెక జవుజవ్వునఁ గేళికాగృహో
వంచితశయ్యకుక, వడిగఁ దామరసాక్షుఁడు వెంబడింపఁగక. ౧౦౬

క. ఇటుచని యెఱుఁగనిగతి దు
ప్పటి మునుఁగిడి శయ్యపైనిఁ బవళించిన న
క్కుటిలాలక విభమెఱిఁగిన
పటుశేఖరుఁ డరిగె రాధ వెనువెంబడిగక. ౧౦౭

చ. చనిదరిఁజేరి శౌరి పరిచర్యయొనర్చెనో "తప్పులైఁవుమీ"
యని బతిమాలసాగెనో "దయఁ గనుమీ" యని లేనిదైన్యముఁ
గనుపడఁజేసెనో, చరణకంజములంబడి మ్రొక్కెనో, పచిం
పనలవికాదుగాని యలపద్మదళాక్షియుఁ బక్కునన్నగన్. ౧౧౫

ఉ. వారివినోదముల్ మఱియు వారిపరస్పరనర్మవాక్యముల్
వారి విలాసపుంబనులు వారలచెయ్వులు వారికూరిమల్
వారల మచ్చటల్ మఱియు వారల తీరులు నిర్ణయింపఁగా
వ్వారికి శక్యమాఁ? గవులు వర్ణనచేసెడిపాటి వారలే! ౧౧౬

సీ. లక్షణ నీరీతి లాలనచేయుదే? యన, మంచిదానవే! యనియె శౌరి
యాబోటిపై మనంబతికెనే? యీరీతి నన, లేదులేదులేదనియె శౌరి
ఆయింతి కీవింత లన్నియునేర్పితే? యన, వెట్టివాఁడనే? యనియె శౌరి
ఆనాతి కీప్రీతియమరెనే? నీమోఁద నన, నించుమించుగా ననియె శౌరి

తే. గీ. ఆలలన యెన్నఁడేని నన్నడిగెనే? య
న్న, నెఱుఁగునో, యెఱుఁగదో యనియె శౌరి
చెప్పకుందువె? నాతోడఁ జెప్ప వనిన,
నబల! నీకలయిక సాక్షియనియె శౌరి. ౧౧౭

తే. గీ. ఇటులనే తక్కుఁగల సతులెల్లఁ దన్నుఁ
గోపగింపఁగ నందఱికోపములను
రసమెసంగెడిగతి నివారణమొనర్చె
రసికజనశేఖరుం డన రాదె శౌరి! ౧౧౮

తే. గీ. అష్టభార్యల నేలుచు ననవరతము
గోపికలకోర్కె దీర్చుచుఁ గోరువారి
కిహపరమ్ముల నొసఁగుచు నెసకమెసఁగఁ
గృష్ణుఁడు చెలంగె వైభవజిష్ణుఁడగుచు. ౧౧౯

క. ఈలక్షణాపరిణయము
పోలంగా వ్రాసి చదువు పుణ్యాత్ములకుఁ
శ్రీలలనాధవు డొసఁగుత
మేలగునాయువును సిరియు మేటియశమ్ముఁ. ౧౨౦

ఆశ్వాసాంతపద్యములు.

క. ఆఘ్రాతానేకాగమ
నాఘ్ర్యాదినీస్నానపూతపండితసుకవి
వ్యాఘ్రపరిణుతకవీంద్రిస
మాఘ్ర్యాపితకావ్యసార! యలఘువిచారా! ౧౦౫

శా. శ్రీపత్యాదృతశుద్ధచిత్త! పరనాకీసోదకీభూత! దు
ష్పాపాహంక్రియ! గోకికొడ్డికులపారావారరాకాతమి
స్రాపాలా! జయమానదీర్ఘనయనపాఠ్యబల్య! సత్యాదృతా
లాపశ్రీబల! తాటికొండపురపాలా! రామభూపాలకా! ౧౦౬

మంగళమహాశ్రీవృత్తము.

శ్రీకింకరీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకళానిధి బాలసరస్వతీ
శతానధాని తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబగు లక్షణా
పరిణయంబను మహాప్రబంధమ్మునందు
సర్వంబును తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

—♦ లక్షణాపరిణయము ♦—

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
16	18	సరససిజ	సరసిజ
17	24	బంఛుర	బంధుర
20	24	డరుణుఁ	రరుణుఁ
34	22	వతంమా	వతేంసమా
35	20	పించయము	పించియము
39	16	కెరలుచోటఁ	కెరలుచోటఁ
48	17	నడుమునఁ	నడుమున

శ్రీనివాసవిలాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీనివాసవిలాసము

ప్రథమాశ్వాసము



రమణీమణితోడ వి
హారార్థముగఁ గురుమతిమహాగిరి నిత్య
శ్రీరాజితుఁడగు హరి సీ
తారామన్నృపాలు నేలుత న్దయమీఱఁగ.

శా. శ్రీనారీమణికేల నొప్పెసఁగు రాజీవంపుమొగ్గం బర
ధ్యానప్రక్రియఁ దా గ్రహించి మతిసంధానంబు నూహింప న
వ్వీనన్నిగ్గిలు నవ్వొలంది హృదయం బూహించి లో మెచ్చ ప
ద్మానాభుండు కృపాళుఁడై మనుచు సీతారామభూపాలునిఁ. 1

సీ. నిప్పచ్చరముఁబాపు నేర్పుగల్గినచాన జగములన్నియుఁ బోర్వఁజాలుజాణ
గారాపుఁబూవిల్తుఁ గనిపెంచిన నెలంత కరివన్నెవాని చొక్కంపుఁగాంత
పూపచందురుతోడఁబుట్టిన వగలాఁడి పురుడుచెప్పఁగరాని పూవుఁబోఁడి
కడలిరారాజు మొక్కరఁపుముద్దుకుమార్త తమ్మిగద్దియ నొప్పునెమ్మొలాఁడి

తే. గీ. పలుకులవెలందియత్తయా పడఁతిమిన్న
సరసముక్కరవంశసంజాతసోమ
భూపపుత్రు సీతారామభూమిపాలు
నేలుచుఁ బరాకృతులఁగూడ నేలుఁగాక. 3

ము. ఊరమందుంచు టదేమి లెక్క, మొగమం దుంచంగనుంకించు ట
బ్బురమా, యుంచు శరీరము న్సగము తాఁ బూఁబోఁడి కర్పించి త

త్పరుఁడై యొప్పెడు రాజశేఖరుఁడు సీతారామనామాంకభూ
వరునిం దుల్యసుఖోదయం బొసఁగి కాపాడం బ్రియత్నించుతన్. ౪

మ. పతి కైకొన్నభుజంగశేఖరత సంభావించి లోనెంచి బ
ల్కితవుం డీతఁ డటంచు భ్రాంతిపడి చెల్మి న్భర్తృయర్ధాంగసం
స్థితిఁ జెన్నొందిన మంచుగొండయనుఁగుంజిన్నారిమేల్పట్టి సం
తత మైశ్వర్య మొసంగి ప్రోచు నల సీతారామభూపాలునిన్. ౫

మ. చెలులే దుర్మతు, లాపయిం జదువువాసిం బేర్చినం బట్టఁగాఁ
దలమే వారల, నంచు నెంచి తనపక్షింబందుఁ బూఁబోణికిన్
నిలయంబేర్పడఁజేసి తా జగముల న్నిర్మించునప్డైన న
త్తలునిం బాయనిధాత ప్రోచు నల సీతారామభూపాలునిన్. ౬

మ. రసికు ల్నత్కవు లట్టివారలపయిన్ రాణించునీపేర్మి ఛాం
డనుఁడ న్నేనని మేలమాడు తనభర్తన్ లేఁత నవ్వొప్ప ఛాం
దసులే వారలు మీరలే రసికు లాంతర్యమ్మునంజూడుఁ డం
చు సమాధానముఁ జెప్పు వాణి తగ మన్నన్నోమభూపాత్మజున్. ౭

తే. గీ. పార్వతీపరమేశ్వరభాగ్యరాశి
కవులపాలిటి రెండవ కల్పనగము
గజవదనుఁ డంతరాయముల్ కసిమసంగి
కృతికృతిపతులను శుభానుగతులఁ జేయు. ౮

తే. గీ. అన్నపస్త్రమ్ము లొసఁగి విద్యలను శిష్య
లకు ననుదినంబుఁ జెప్పు విలక్షణప్ర
భావు భావుకభావు మాపాలిదేవు
బ్రహ్మగురుపర్యుఁ గొల్తు మపారభక్తి. ౯

తే. గీ. కాళిదాసాదిసంస్కృతకవుల కెరఁగి
నన్నయాద్యాంధ్రకవులకు నతులొనర్చి
కుకవులగువారలకు శతగుణముగాఁగ
మ్రొక్కుకొందుము మాకృతి ముట్టకుఁడని. ౧౦

ఈ. కొండల నోరఁజేసికొని కొంతవడిం బఱతెంచి యంత సు
ద్దండత దారికడ్డమయి తొంకి హుళాహుళిసేయు కొండలం

బిండిగఁజేసి కైలు కడువేగమునం జనుదెంచునట్లు భూ
మండలి మాకవిత్వమును మంకుఘటమ్ములఁ జెండి మీఱుతఁ. ౧౧

వ. అని శిష్టాచారకర్మమ్మున నిష్టదేవతావందనాదికం బాచరించి. ౧౨

మ. కవులం బండితులఁ విశేషముగ సత్కారమ్ములంజేయ భో
జవిభుంబోలిన రాజొకండయిన నీ సామాన్యకాలమ్మునం
దవనిం గల్గునొ లేదొ చూతమని యీర్ష్యాజేశమునఁ చూడ నే
గి విలోకించుచునుండఁ బశ్చిమదిశం గృష్ణాసమీపమ్మునఁ. ౧౩

సీ. దట్టమ్ములైయొప్పు దర్భాసనమ్ములు భుజశిరమ్ముల వింత పొలుపుఁ జెలువ
ఉదయించుచున్న సూర్యునిబోలు రాగిపారీలు చేతులకు మ్రోడ్డాలొసంగఁ
బాలనిగ్గుల నేలఁజాలుడాల్గలమేల్విభూతిరేఖలు మొగమ్మున నెసంగ
గన్నేరుపూవన్నె కల్గిన కట్టుదోవతుల నీర్కావిసంపద నటింప

తే. గీ. 'నాత్మకూరున్నృపాలుని యంతదాత
నహి నహి' యటంచు నుతుల నొనర్చుకొంచు
నాత్మకూరుపురమ్మున కరుగు విప్ర
జనులఁ గని యడుగఁగ నిట్టులనిరి వారు. ౧౪

ఉ. దాత మహానుభావుఁడు బుధప్రతిపంగరగించువాఁడు ని
ర్జేత సమస్తవిద్యలకు నేర్పరి శ్రీకరుఁ డాత్మకూరువి
ఖ్యాతపురాధినేత సుగుణాఢ్యుఁడు భోజునివంటివాఁ డతం
డాతనిఁబోలు భూపతుల నారయ మొక్కొఁడనైన భూస్థలిఁ. ౧౫

క. అన్నరపాలుఁడు విద్యల నన్నింటిఁబరీక్షచేసి యను ఘాల్గునమునఁ
మన్నించి యెల్లరకును మహోన్నతి స్థానమ్ము లొసఁగుచునుండుఁ ౧౬

క. అందులకై చనెదము మేమిందఱు మని పలికి వారి లేగుటయును మే
ము దగుగతి వారలవెనుకం దత్పురపరముఁ జేరి కడుముద మెసఁగఁ. ౧౭

క. లక్ష్మీనివాసమందిర లక్ష్మీనాథచరణయుగళలలచ్చిత్తున్
లక్ష్మీసదృశ్రీమల్లక్ష్మీతనయుఁ స్వయంపలక్ష్మీతనయుఁ. ౧౮

శా. ధర్మాధర్మవిచక్షణక్షణకృతిఁ దాక్షిణ్యగణ్యాకృతిఁ
గుర్మత్యద్రిపతిపరిసేవనకృతిం గూలంకషాలంకృతిఁ

దుర్మత్యస్త్రివిదారణామరపతిక్ దోస్తంభకుంభక్షతి తిక్
శర్మాధాయిమహాకవీంద్రవినుతిక్ సాక్షాత్కృతశ్రీపతిక్. ౧౯

క. కృష్ణాగోదాంతర్వర్ధిష్ణుమహీవలయనిలయు రిపుజనవిలయుక్
నైష్ణవజనసేవాగోచిష్ణుమతిక్ సోమభూపచిరసుకృతతతిక్. ౨౦

క. శ్రీపాకనాటిసత్కులదీపకు నై జాముభూమ్యధీశ్వరనిత్య
ప్రాపకుఁ దోషితసకలపనీపకు సంతాడితావనీపకనికరుక్. ౨౧

క. మక్కగకులదీపకు హిమరుక్కలశాంభోధిసితసరోజశరద్వా
ర్మక్కులపటీరహీరన్యక్కారియశస్సనాథు నానరనాథుక్. ౨౨

మ. కరుణాసాగరుఁ గుర్మతీశ్వరలలాట్కారుణ్యసంప్రాప్తను
ద్ధిరరాజ్యాతిశయుక్ బ్రిమోదలహరీదేదీప్యమానాశయుక్
హరనీహారనరాధరామరవరాహారోపమోద్యద్యశుక్
దరుణీమన్మథు సోమభూపమతు సీతారామభూపాలకుక్. ౨౩

క. కాంచిన నానరపాలుఁ డుదంచద్గౌరవముమీఱఁ దనయాస్థాన
ప్రాంచద్విద్వాంసులలో నెంచి మముం గారవించి యింపెసలారగక్. ౨౪

క. మేమొనరించిన గ్రింథము లామూలాగ్రముగ వినుచు నానందరస
వ్యామోహితుఁడై నిత్యశ్రీమీఱఁగఁ గాల మొక్కరీతిఁ గడపుచుఁగ. ౨౫

మ. ఒకనా డంకమునక్ గుమారుఁడును బంధూద్యోగివిద్వత్కవి
ప్రకరంబుల్ దగుచోటులం దగ సుధర్మామధ్యమందుక్ జయం
తకుమారుం దొడఁదాల్చి యొప్పు డివిషన్నాథుండునా సంతతా
ధికబాభాసిసభాంతరాళవిలసత్సింహాసనాసీనుఁడై. ౨౬

వ. వెండియు నఖండపాండితీమండనుండగు శ్రీనివాసాచార్యుండును సురపురమహా
రాజప్రదత్తకవిసార్వభౌమబిరుదవిఖ్యాతుండగు వేంకటకవియును సకలశాస్త్ర
విశారదులును దత్తద్దేశాగతులునునగు తక్కువిద్వజ్జనంబులును వైద్యవిద్యాపర
ధన్వంతరియగు ధన్వంతరిరామాచార్యుండును సంగీతసముద్రుండగు రాఘవా
చార్యుండును సుగుణసింధువులగు రాజబంధువులును దుర్మంత్రవిచ్ఛేదకుండును
సన్మంత్రోపదేశకుండును సకలకార్యఘటనా ప్రవీణుండును శాంత్యాదినుగుణ
భూషితుండును సుకవిజనవిధేయుండును సచివపుంగవుండునునగు బంకటసింగుమా
త్యుడును సకలరాజకార్యనిర్వాహకులును సతతానువర్తులును విమలకీర్తులును రాజా

నుగ్రహపాత్రులును నగు పెదరాయన చినరాయనప్రభృతులును దక్కినయుద్యోగి జనంబులును బలసికొలువ డెందంబున నమందానందంబు నిండార నిండుపేరోల గంబుండి. 28

మ. మము శ్రీమత్పరదేవతామహిమసంప్రాప్తామృధారాకవి
త్వమహత్త్వప్రథితప్రబంధరచనాపారీణుల న్బండితో
త్తమసంభావ్యశతావధానుల సమస్తప్రక్రియాపారీణుల
ర్గములన్ శ్రీపతి వేంకటేశ్వరులఁ జక్కం జూచి సల్కం గృపన్.

సీ. ఒనరించినారు సరోత్కృష్టఘణితిఁ గాళీసహస్రంబు సైలింపభాష
నిర్మించినారు బల్ నియమంబుతో ధాతురత్నాకరంబు గీర్వాణభాష
రచియించినారు సరసమ్మొయెసఁగ శ్రవణానంద మనుకావ్య మాంధ్రభాష
విరచించినారు శేషీభాగవతమును దిక్కన్నసైలిగాఁ దెల్గుభాష

తే. గీ. నింకఁ దిక్కనగ్రంథమ్ము లెన్న నేల
యుభయభాషలయందు నోహో యటంచుఁ
బేరుఁగొన్నారు మీపాటి వారలెవరు
సరసతిరుపతివేంకటేశకవులార. 29

సీ. బుక్కపట్టణవంశ్యబుచ్చయాచార్యతనూభవుం డురుకలావైభవుండు
నాంధ్రాదికవనమ్ములందు నేర్పుగలాఁడు సకలవిద్వజ్జనసమ్మతుండు
శైశవమ్మునసె విశ్వమ్ము మెచ్చఁగ నాల్గుతంత్రము ల్నేర్చిన ధన్యతముఁడు
బాలసరస్వతీభావమ్ము మైసూరుపురిని గైకొన్న బంధురయశుండు

తే.గీ. నస్మదాస్థానవిద్వాంసుఁడైన శ్రీని
వాసపండితుఁడన జగద్వర్ణనీయుఁ
డాయనయుఁ మీకవిత్వమ్ము నాదరించు
నహహ మీచేతఁ గృతిని మే మందవలదె. 30

తే.గీ. దేవతలు మెచ్చురీతి యుధిష్ఠిరాశ్వ
మేధచంపువుఁ జెప్పినమేటి వెంక
టాఖ్యకవిసార్వభౌముఁ డాహాయటంచు
మెచ్చె సురపురరాట్కవి మీకవితకు. 30

తే.గీ. శ్రీకరుండగు నరసదీక్షితుని సుతుఁడు
సుకవియగు పాపశాస్త్రికి సోదరుండు

నస్మదాస్థానమందు ధర్మాధికారి
బారయకు మీరనినఁ గడుగౌరవంబు. 3

మ. స్మయదూరుల్ బలరామకృష్ణనిభు లస్మన్మఖ్యబంధుల్ పరి
స్తయశుల్ యోగ్యులు రామిరెడ్డియును గృష్ణారెడ్డియున్ మీకవి
త్వాయథార్థస్థితి కుబ్బి మీపలన సద్ధ్యానంబు నొక్కండు మా
కయి చేయింపఁగ నూహఁజేసి రిది మీ రంగీకరింపఁదగునే.

సీ. భోజుండు తానెంత పుణ్యమ్ముచేసెనో కాళిదాసకవిత్వగరిమ మెఱయ
విక్రమార్కుఁ డెంత పెట్టిపుట్టెనో యట్టి భట్టికవిత్వసంపదలఁ గాంచె
రాజనరేంద్రుఁ డే పూజజేసెనో నన్నయకవీంద్రునికవిత్వ మందుకొనఁగ
కృష్ణరాయం డెంత కృతకృత్యుఁడో పెద్దనాదులకవనమ్ములలరఁగు మెఱయ

తే. గీ. ఆంధ్రమునఁగాని గీర్వాణమందుఁ గాని
కవితఁజెప్పెడి వారలే కఱవు, రసిక
విత్వవిదుఁడన్న నెవ్వఁడో వేయికొకఁడు
కాని కలఁ డట్టివాఁ డొక్క కవివరుండు. 3

సీ. ఎవ్వాని వాగ్ధాటి యెంత చూచిన మేటి పాటనంబున గైలుబండిపాటి
యెవ్వానిపదలీల యెంతచూచినఁ జాల మేలనందగినముద్యాలగూల
యెవ్వానిబల్ యుక్తి యెంత చూచిన రక్తినొప్పారు భాస్యక్కగుక్తిశక్తి
యెవ్వాని సాహితి యెంతచూచిన మితిగనక చెన్నారు పొల్కఁటలికిఁ బ్రతి

తే. గీ. యతఁడు నవదుర్గవంశామృతాంబురాశి
చంద్రుఁ డురుకీర్తి సాందుఁగిఁ డతంద్రకవిమృ
గేంద్రుఁ డతిభక్తి పరిచితోపేంద్రుఁ డిలరు
కృష్ణకవిసార్వభౌముఁ డుత్కృష్టతముఁడు. 5

ఉ. భావిపురాతనాద్యతనపండితమండలులందుఁ జూడ మా
చేవయు నాచమత్కృతివిశేషము నాకవితానుభావ మా
భావవిభూతి యాసుగుణపద్ధతి యాబుజుశైలి యామహా
కోవిదరీతి యారసము కోటుల లక్షుల నర్బుదమ్ములఁ. 3

తే. గీ. ఆ సుకవి యాళుకవితామహత్త్వమొప్ప
శాకుఁ గులదైవతంబయి మమ్మ మన్ప

శ్రీనివాసువిలాసమ్మఁ జెప్పె మున్న
రసికు లొనరీతి గీర్వాణభాష. 32

తే. గీ సంస్కృతంబునఁ బండితసాధ్య మగుట
నెల్లరకుఁ దేట తెల్లమై యింపునింప
ధాంధ్రమో దేశభాషయై యలరుకతనఁ
బండితాపండితులకు సంభావ్యమగును. 3౮

క. దానిఁ దెలిగించి మాకు ననూనానందం బొనర్ప నుంకింపుఁడు మా
యానందమె మీకును బరమానంద మొసంగఁజాలు నఖిలవిధములఁ. 3౯

తే. గీ. తనకు నాల్గునిఘంటుపదములు వచ్చు
ననుచుఁ బదిమందికిని దెలియంగ మాఱు
మూలపదములు గుప్పిన ముచ్చటగునె
ప్రతిపదమ్మున రస ముట్టిపడినఁ గాక. ౪0

క. వడియును ప్రౌఢమ్మును బడబడమను శబ్దములుదక్కఁ బరికించిన నొ
క్కెడనైన రసము గురియదు పొడిపొడికృతులందు శబ్దపుంజము లగుటఁ.

క. శ్రవణానంద మొనర్చినకవులు తమరు తమరు రసముగాఁ గవనముఁ జె
ప్పవలయునని బోధించుట భువి వెన్నెల చల్లఁజేయు పోలికగాదే. ౪౨

ఉ. ఈకృతి యెందఁజో కవుల కిచ్చితమింతకుఁ బూర్వ మొవ్వరుఁ
జేకొని మీవలెఁ దెనుఁగుఁ జేసెదమంచు వచింపరైరి మీ
చాకచకిఁ గ్రహించితి నసాధ్యముగా దిది మీకు గ్రంథముఁ
గైకొనుఁ డంచు సంస్కృతపు గ్రంథము చేతి కొసంగె నంతటఁ. ౪౩

వ. సకర్పూరతాంబూలబహుమానపూర్వకంబుగా గ్రహించి దీనిం దెనింగింప
నారంభించితిమి. ౪౪

మ. తెనిఁగింపందగినట్టి వెవ్వియనఁ నెంతేనర్థభూయిష్ఠతఁ
గని యొప్పారు పురాణముల్ మఱియుఁ దత్కల్పమ్ములై యొప్పు చ
క్కనికావ్యమ్ములు నాటకమ్ములును వీకఁ శబ్దముల్ గుర్తిక్కఁ తూ
ర్చిన కబ్బం బది తెల్గునేయఁదరమే? చేయఁ రసంబొప్పునే? ౪౫

ఉ. అందుఁ బురాణముల్ మిగుల నందము లై పొలుపొందుఁ గావ్యమా
ధుందముగా మనమ్మునకు సంతసమీయదు నాటకమ్ములుఁ

విందులుగావు తెల్లనఁ గవిప్రవరుల్ పొసఁగించుపట్లు; నే
యందము జేనియం దొదవు నయ్యది దానన యుంచుటొప్పుగ. ౮౬

ఉ. కావ్యముగాని నాటకముగాని మరొక్కటిగాని తెల్లనన్
కావ్యముగా నెసంగదు, పురాణము తెల్గొనరించినన్ గడున్
కావ్యతగాంచి యొప్పెసఁగి సంస్కృతమున్ గని గేలిసేయు; నీ
కావ్యము శబ్దముఖ్య మటుగాన తెనుంగొనరింపఁగ్యమే. ౮౭

ఉ. ఈకవి గొప్పవాఁడనుట యెల్లరకున్ విశదంబుకాని నే
బ్రాకలనమ్మునం దితని కాదర మెక్కుడు, శబ్దకీతులం
గైగొనువారికబ్బములఁ గన్పడు వ్యర్థములైన శబ్దముల్
చేకొని తెల్గుసేయ నవి సెప్పినయట్లు వినంగ నేర్చునే. ౮౮

చ. పదములు కొంచె మర్థ మతిపారముగాఁ గనుపట్టుకావ్యముల్.
మొదలను గాళిదాసకవిముఖ్యులొనర్చిరి తెల్గొనర్పనె
మ్మది కవి సమ్మదంబిడు శ్రమమ్మునఁ గొందఱు శబ్దసంగతుల్
గదియరచించి రయ్యవి తగం దెనిఁగింప రసం బెసంగునే. ౮౯

ఉ. కేవలశబ్దముల్ దగ లగించి బిగించిన యట్టి సంస్కృతం
బేవగ విప్పిచెప్పనగు? నేమన గుడ్డలు రైకలోపలం
బ్రోవిడినట్టి శుష్ककుచ పొంకము బైటకుఁబెట్టినన్ రసం
బావహిలంగ నేర్చునె? మహాకవులార, యనుగ్రహింపుఁడీ! ౯౦

మ. జతుకాష్ఠక్రియనొప్పు సంస్కృతపుశ్లేషల్ తెల్గుగాఁజేయ మా
మతికిన్ శక్యమటంచుఁ దోఁచ; దిఁకమామాట్లులుండంగ సు
న్నతులై పేరుగొన్నయట్టి యలశీనాథాదు లిప్పట్టునన్
నతులర్పించిరి నిక్కమియ్యది ప్రమాణంబుల్ తదుద్గ్రంథముల్. ౯౧

ఉ. ఒక్కెడఁజక్కనౌ పదము నొక్కటిఁ జేర్చిన ముచ్చటౌ మఱిం
కొక్కెడ నున్న దున్నయటు లుంచిరచించిన ముచ్చటౌ మఱం
కొక్కెడ నున్నదాన సగముంచిన మేలగుఁ దెల్గుసేయుచో
మక్కికిమక్కియున్నటులమార్చిన కావ్యము భ్రష్ట మొట్టిగున్. ౯౨

ఉ. ఒక్కయొడ న్సమానముగ నొక్కొకచోట విశేషరీతిగా
కొక్కెడఁ దగ్గుగా మతియు నొక్కెడ వేఱొకరీతిదోపఁగాఁ

జక్కఁగఁజేసి రెల్లకవిసత్తము లాంధ్రముఁ జేయునప్పు డా
ఘక్కనయె మేముఁ బట్టినది పండితులార ! పెనంగఁ బోకుఁడీ. ౪౩

చ. తెనుఁగునఁ గొన్ని సంగతులు తియ్యనలై యలరారు, సంస్కృతం
బున మఱికొన్ని సంగతులు ముద్దులు మూటలుగట్టఁజాలు, నిం
దును మఱియందును న్సొబగుతోఁ దులదూఁగును గొన్ని సంగతుల్
పనిగొని చెప్పనేల యిది పండితవేద్యము కాక యుండునే. ౪౪

చ: ఇదివఱి కప్రయత్నముగ నేమొనరించిన గ్రంథముల్ రసా
స్పదము లటంచుఁ బండితులు వల్కుదు రట్లనె మాకుఁ బోఁచు ని
య్యది యధికప్రయత్నబల మందినదయ్యును దీనికిఁ రసా
భ్యుదయముకల్గునో కలుగదో యని డెందము తందరించెడుఁ. ౪౫

చ. సరసముగా నెసంగినను సమ్మతమే, యటులుండకున్న నీ
యరసత సంస్కృతంపుఁగవియం దిడఁబోకుఁడు, దానిదెచ్చి మా
శిరమునఁ బెట్టుఁ ; డియ్యది రుచించును సంస్కృతమందుఁ, దెల్గునం
దరయఁగ నీరసంబగుట కాతఁడు బాధ్యతగాంచ నేర్చునే. ౪౬

క. అల్లితిమి తోఁచుగతిఁ గవితల్లజు లొనరించు గ్రంథతతి కిది సమమా?
'ఢిల్లికిఢిల్లే, పల్లికి పల్లే' యని చెప్పునట్టి పలుకులు వినరే. ౪౭

ఉ. నేరిచినట్లొనర్చితిమి నేరనిదిప్పుడు నేర్తుమే? మఱొ
వ్వారలుగాని దీని రసవంతముగాఁ దెనిఁగించిరేని య
వ్వారికి మేమొనర్చెదము వందనము ల్పదివేలు, దీనిలో
సారసి దిద్దువారలకు నట్లనె మే మొనరింతు మంజలుల్. ౪౮

వ. అని పరోపకారాసక్తులును యథార్థబుద్ధులును నిర్మత్సరులునగు బెద్దలం దద్దయుం
గొనియాడి కృతిపతి వంశావతారం బభివర్ణించెదము. ౪౯

—♦ వంశవర్ణనము ♦—

సీ. కలుములీనెడు పాలకడలి రాకూతుర నునుఁదొడఁ దాల్చు రతనపుఁదొడవు
పాతకమ్ములు పంచబంగాళముగఁజేయునట్టి గంగాదేవి పుట్టినిల్లు
స్వారాజునకుఁ ద్రిలోకీరాజ్యభారమ్ము పట్టమ్ముగట్టిన పట్టుఁగొమ్మ
ప్రాఁబల్కుకల్క గారొపుచెయ్యాలకు నిదానమైయొప్పు నుద్యానవనము

తే. గీ. నేప్యమై యొప్పు నలగయా క్షేత్రమను కొ
లంకునం దింపుమీఱు మేల్పంకజంబు
బ్రహ్మారుద్రాదిదేవతా ప్రభుశిరముల
మెలయు మన్వంపుమకుటంబు విష్ణుపదము. ౬౦

తే. గీ. దాన నాలవజాతి యుద్భవమునందె,
దానిలోన ననేకభేదములు గలవు,
అందు శ్రేష్ఠులు సచ్ఛూద్రు లందులోన
మేటియని చెప్పఁదగుఁ బొకనాటికులము. ౬౧

సీ. సమదశత్రున్నృపాలసంఘమ్ము కొనగోట మీటనేర్తురు పొకనాటివారు
తుదకు సింగమునైన నెదిరించి బల్లెమ్ము నాటనేర్తురు పొకనాటివారు
హరికైన వెరఁగంది శరణుఁజొచ్చినవారి మాటనేర్తురు పొకనాటివారు
తురగవిద్యాధురంధరతఁ గోటలనైన దాఁటనేర్తురు పొకనాటివారు

తే. గీ. ఘాటిఁజెన్నారుదురు పొకనాటివారు
మేటిసిరిమించుదురు పొకనాటివారు
సాటిలే కొప్పుదురు పొకనాటివారు
ఏటి కెదురీఁదుదురు పొకనాటివారు. ౬౪

తే. గీ. మేటియగునట్టి యీపొకనాటికులము
నందు ముక్కఱకులము పెంపొందుచుండు
సొగసుగల నగలం దెల్ల మిగుల వన్నె
గలిగి యింపెసలారు ముక్కఱయుఁబోలె. ౬౫

క. ఖరకరకులమును హేమశీకరకరకులమును బ్రతాపఘనవిమలయశో
గరిమ న్నిరసించుచు ముక్కఱకుల మెక్కుడగుసృద్ధిగలిగి యెసంగెఁ. ౬౬

సీ. బుద్ధిగరిమ మహోవృద్ధిగరిమను వాక్పతితోడ దీటు ముక్కఱకులంబు
కీర్తిచేఁ దేజఃపరిపూర్తిచేఁ బుష్పవద్గరిమనోప్పెసఁగు ముక్కఱకులంబు
ధైర్యమ్మ్మచేత నౌదార్యమ్మ్మచే సురాగము మేరమీఱు ముక్కఱకులంబు
భూతిచే నాకృతిస్థితిచే నసమాంబకఖ్యాతిసెసఁగు ముక్కఱకులంబు

తే. గీ. అట్టి ముక్కఱకులమునం దనఘు లతుల
మతులు రాజన్యకోటీరమాన్యులును మ

హోత్కులును నైన వారలే యవతరింతు
రఁట, తదన్యులు జనియింపరఁట యదేమొ ! ౬౫

తే. గీ. దోసతోఁటయుఁబోలె నెంతోవిశేష
వృద్ధిగరిమ నెసంగి ప్రసిద్ధికెక్కు—
నక్కులక్రమమందుఁ దా నవతరించె
శ్రీయుతుఁడు తిమ్మరెడ్డిదేశాయి విభుఁడు. ౬౬

మ. మహిమఁ శ్రీశుఁడు, దానమందు శిబి, ధర్మంబుచు ధర్ముండు, దు
స్సహతఁ సూర్యుఁడు, సూన్యతంబున హరిశ్చందుర్యిండు, శేషూహా దు
ర్వహభూభూర్వహనమ్మునందు, హరి సంపత్తుం దులందూఁచ ని
మ్మహినాథుల్ గిహినాథుఁ వన్నరియె తిమ్మారెడ్డిదేశాయికిఁ, ౬౭

తే గీ. దిక్కులయశమ్ము చేఁ గడుఁ బిక్కటిల్లి
చక్కఁదనమున మిగులఁ బ్రజస్తి కెక్కి—
చొక్కపుసతీత్వమునకుఁ దా నిక్కయగుచు
నాతనికి భార్యయైన సోమక్క— దనరుఁ. ౬౮

క. సోముని యక్క—యొ వాణియొ హైహవతియొ రతియొనా మహైశ్వర్యకలా
భూమాకృతుల నెసంగెడి సోమక్క—ప సాటివచ్చు సుదతులు గలరే ! ౬౯

సీ. అప్పులలో మున్గునట్టి గృహమ్ములో వసియించు పంకజావాసయొకతె
గర్భదారిద్ర్యమ్ము గలవారి యిండ్లలోపల నెప్పుడును నొప్పు వాణియొకతె
కొండగుహల భర్తఁగూడి యెల్లప్పుడు కాఁపురం బొనరించు గౌరియొకతె
విటవిటీజనులతో నటియించు పతిఁగూడి సేవచేసెడి రతీదేవియొకతె

తే. గీ నలువురనుగూడి తమకు నానారతంబు
గలుగు నీదోషములు దీర్పఁగాఁదలంచి
సకలసౌభాగ్యసంపద్విశాలయగుచు
వెలయు సోమక్క—గా సంభవింపఁబోలు. ౭౦

తే. గీ. ఆతఁ డీతరుణీమణియందుఁ గాంచె
శ్రీయుతుని సోమనాద్రిదేశాయివిభుని
నాతనిచరిత్ర మతిచిత్ర మతిపవిత్ర
మయి జగమున మిగులఁ బ్రఖ్యాతికెక్కె. ౭౧

సీ. తాటియాకులయిండ్లఁ దవిలియుండెడి కవిపత్నతికెల్లను సోధవితతులబ్బె
రాగిజారీల కార్యముదీర్చు సోమయాజులకెల్ల బంగారు కలశాలబ్బెఁ
గాశ్మీరకంబళాల్ గప్పుకొనెడి బుధేశులకెల్ల నన్నెసేల్ జోడులబ్బె
నీరాజవిద్వత్తుల్ నియతిఁ గట్టెడి వైదికులకెల్ల మేల్ జగీ వలువలబ్బె

తే.గీ. మానమగ్ర్యాచలకుఁ బడి మగ్గిన రాజ
బంధువులకెల్ల నిరపాయబహుళసుఖద
సంపదల నీను మేల్ ముఖాసాలు గల్గె
నతఁడు సామాన్యుఁడే సోమనాదిక్షివిభుఁడు ! ౭౨

క. ఆసోమనాదివిభునికిఁ దా సతియై సకలధర్మతత్పరమతియై
భూసురపూజారతియై శ్రీసతియన డీకమాంబ చెలువుగహించెఁ. ౭౩

చ. పతి కెదురొమ్మికుంపటిగఁ బాల్పడకుండని లక్ష్మి, పల్వారఁ
బతులుగఁగోరనట్టి యలపాఁడవభామిని, చుక్కయై నిశిఁ
గుతుకమునఁ బయల్పడుటకుం గమకింపని యయ్యయంగతీ
సతి యన డీకమాంబ కిఁకసాటియు గీటియుఁ జెప్పనేటికిఁ. ౭౪

చ. ప్రియము నయమ్మ, నొప్పుఁ బెదవేంకటరెడ్డియుఁ బిన్న వేంకటా
హ్వాయుఁడును వీరికిఁ దనయులై జనియించిరి, వీర లాజిదు
ర్జయులు పరోపకారులు విశాలయశుల్ నయకోవిదుల్ మహో
దయులు దయాస్వభావు లతిధర్మపరుల్ శరణాగతావనుల్. ౭౫

ఉ. తమ్ముఁడు యౌవరాజ్యమును దాల్చి సమస్తవిధమ్ముల న్సహా
యమొమ్మునరింప ధర్మపరుఁడై పెదవేంకటరెడ్డి శత్రుసా
ధ్యమ్ముగ లోకమెల్లను పశమ్ముగఁ బండితకోటికెల్ల సౌ
ఖ్యమ్ముగ నెల్లవారికి సుఖమ్ముగ రాజ్యము నేలె నిమ్ముగఁ. ౭౬

ఉ. తమ్ముఁడటంచు నీతనినిఁ దక్కఁ మఱొక్కనిఁ జెప్పరాదు పొం
కమ్ముగ నన్నగారిని సుఖమ్మునగనుండఁగఁజేసి శత్రులం
జిమ్మ లదీయరాజ్యములఁ జేకొని యన్నకు నొప్పఁజెప్పు నిం
కిమ్మహి నిట్టివాఁడు గలఁడే ! భళి ! యొక్క కిరీటిదక్కినఁ. ౭౭

మ. దయయుఁ సత్యము శౌచముం గలిగి విద్వాపంతుఁడై సంతతో
దయుఁడై కేవలభక్తియుక్తహృదయుండై యొప్పు నా డీకమా

ప్రియపుత్రుండగు పెద్దవేంకటధరిత్రీభర్త సద్వర్తనా
దియుతక వేంకటలక్ష్మమాంబను సుబుద్ధిం బెండ్లియాడెం దగన్. ౭౮

సీ. హరుని యర్ధాంగమై మురువుమీఱనెసంగు నన్నపూర్ణాదేవి నవఘళించి
హరి కురోభూషణంబై యింపుమీఱు సౌఖ్యోన్మహాలక్ష్మితో సవతుగాంచి
బ్రహ్మదేవుని ధర్మపత్నియై చెలువారు వాణీమహాదేవి వాసిగాంచి
దేవేంద్రునికిఁగూర్చు దేవేరియై పేర్మి గాంచు శచీదేవి గరిమగాంచి

తే. గీ. భర్తకనుకూలవర్తనఁ బరిఢవిల్లి
సతులలోపల విఖ్యాతి సంతరించి
మిగులసౌభాగ్యగరిమచే నెగడెఁ దగ ల
లద్గుణకదంబ వెంకట లక్ష్మమాంబ ౭౯

తే. గీ. వీరలకు నాత్మజాతుఁడై వీరవరుల
లోనఁ గడునగ్రగణ్యుఁడై లోకు లెన్న
బ్రబలవిఖ్యాతి నలరారి బాలకృష్ణ
రెడ్డిదేశాయి మిగుల నుర్వీ వహించె. ౮౦

సీ. తన నిర్మలయశోమృతపరీవాహమునకుఁ గలశాబ్ధి యొక చిన్న కలశ గాఁగఁ
దనదు పూర్ణవదాన్యతానల్పకల్పగుచ్ఛమున కర్థులు తేఁటిగములు గాఁగఁ
దనదు నిర్దిష్టపరితాపోజ్జ్వలాగ్నికి నీరేజబంధుండు నెరుసుగాఁగఁ
దన ధైర్యవజ్రాయుధమునకుఁ దృప్తశాత్రవవర్ణములు పర్వతములు గాఁగ

తే. గీ. నవనిఁ బాలించెఁ గమఠశేషాహిదిగ్ద
జావనీధరింబులకు భార మనదుగాఁగ
సత్యభామాప్తి గలిగిన సరనుఁ డగుటఁ
గృష్ణుఁ డో యన నబ్బాలకృష్ణవిభుఁడు. ౮౨

ఉ. స్థైర్యము సాహసమ్మును వదాన్యతయుక్త సుజనానురక్తి చా
తుర్యము నపరిమత్తతయు దోర్బలదర్పము నుత్తమత్వముక్త
శౌర్య మవార్యతేజ మనిశం బగునట్టి యశంబు సంతత
స్థైర్యము బాలకృష్ణవసుధాపతికిక్త సహజమ్ములైతగుక్త. ౮౩

సీ. పలుగురు తనునవ్వఁ బనులఁ గాచినవాఁడఁ బరికింప నిదియొక పయవుగాదు
పాలీయవచ్చిన పడఁతిఁ జంపినవాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు

గొల్లకొంపల పెన్న గొని తిట్టఁబడినాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు
గోపాలకుఁడనయ్యు గోవుఁజంపినవాఁడఁ బరికింప నిదియొకపరువుగాదు

తే. గీ. ఇంకను గొన్ని యకృత్యమ్ము లేయొనర్చి
యుంటి నీలోపములు దీర్చ టొప్పఁగాదె
యనుచు నుగుణంపుఁ బ్రోవయి యలరు బాల
కృష్ణుఁడై పుట్టఁగోలు శ్రీకృష్ణమూర్తి. ౮-3

సీ. సురవంద్యుఁడయ్యును నరునికొక్కనికి సారథ్యమ్ము చేసిన రట్టువోవ
శూరుఁడయ్యును నొక్క సుందరి ప్రాపంది రణమొనర్చిన యపగుణము వోవ
విజితేంద్రియుండయ్యు విధివిరామములేక జారుఁడైనట్టి నీచతవోలంగ
బశుపతీడ్యుండయ్యుఁ బనులగాచుచు నలుగురనోళ్ళలోఁ బడ్డ గుటుతువోవ

తే. గీ. నొక్కయెడ జన్మమంది వేరొక్కయెడకుఁ
బ్రాణిరక్షకుఁ జనినలోపమ్ము వోవ
సరసముక్కరవంశాబ్ధిచంద్రుఁడగుచుఁ
గృష్ణుఁడిప్పుడు శ్రీబాలకృష్ణుఁడయ్యె. ౮-౮

తే. గీ. ఈమహామహుభార్యయై యెసక మెసఁగ
సాధ్వియౌ కృష్ణమాంబదేశాయి, యామెఁ
జెప్పి చెప్పంగ నింకొక్కచెలియ గలదె?
యిందు నందును మతియు నింకెందుఁగాని. ౮-౫

ఉ. ఋతువులలోఁ వసంతమును, వృత్తులఁ గైశికి, సూరులఁ బృహ
స్పతి, కృతులందు దైవకృతి, సర్వనిలింపులఁ బాకవైరి, స
ద్గతులను ముక్తి, యెల్ల కవితల్లజులందును గాళిదాసు, స
త్పతులను కృష్ణమాంబయని సన్నుతిజేయుదు రామె నెల్లరుఁ. ౮-౬

సీ. మగనిశరీరంబు సగమునేయని గౌరి చాసలం బెఱుఁగని జలధిపుత్రి
పదిమందినోళ్ళలోఁ బడని సరస్వతి యవరపరునిఁ బెండ్లియాడని గతి
తనయంత మగనింజెఁదని రుక్మిణీదేవి సమరంబుచేయని సత్యభామ
కొనవేలిఁ జూపించుకొనని యరుంధతి వనవాస మెఱుఁగని జనకపుత్రి

తే. గీ. కలిభయ మొకింతయైనను గనని భైమి
యైదుగురఁ బెండ్లియాడని యట్టి కృష్ణ

యనఁగఁ జెలువారె జగమున ననుపమప్రఁ
కృష్ణసుగుణావలంబ యా కృష్ణమాంబ. ౮౭

ఆ. బాలకృష్ణవిభుఁడు బడసె నాకృష్ణమా ధర్మపత్నియందుఁ దనయు వినయ
ముఖగుణాలవాలుఁ బూజితకవిజాలు సోమభూమిపాలు సుభగశీలు. ౮౮

సీ. కట్టించినాఁడు చక్కనిరీతిఁ గుర్మాద్రిపర్వతమ్మునకు సోపానములను
బెట్టించినాఁ డాత్మపట్టణంబునను నచ్చటనచ్చటను నన్నసత్రములను
మట్టించినాఁడు దుర్మదమెత్తి పైకెత్తివచ్చిన శత్రునృపాలవరుల
రెట్టించినాఁడు పేర్మిఁ గొన్నిబిరుదముల్ రాజ్యమ్ముతోడఁ బూర్వమ్ముకన్న

తే. గీ. నతఁడు రాజాసవాయిబహాదరముఖబి
రుదవిరాజితుఁ డచ్చనీరదపటీర
శారదానారదామృతపారదాబ్జ
భానురయశుండు సోమభూపాలకుండు. ౮౯

శా. తత్తద్దేశనివాసులై తనరు విద్వాంసుల్ కడుఁ వేడ్కఁ ద
ల్లోకత్తఁ దన్ననుఁ జూడవచ్చుటయుఁ దానూహించి యవ్వారికిఁ
వృత్తుల్ పెక్కుగ నిచ్చి కాఁపురములఁ బెట్టించి దట్టంపు సం
పత్తిఁ జెందినదానికిఁ ఫలము సంపాదించెఁ బూర్ణమ్మ్యగఁ. ౯౦

మ. పరమేశోత్సవ మెంతయుఁ సొబగెలర్పఁ ఫాల్గునమ్మందు మిం
చురుచిఁ జేయఁగఁజేసి యప్పుడు తనుఁ జూడంగ నేతెంచు భూ
నురులఁ విద్యఁ బరీక్షఁజేసి తగ నిచ్చుఁ వారికిఁ భూములుఁ
గరు లశ్వమ్ములు నగ్రహారములు పైఁగప్పించు సేల్జోడులఁ. ౯౧

మ. అరయఁ గార్తికమాసమందుఁ గురుమత్స్యద్రీశుఁడౌ వేంకటే
శ్వరు నంబాపురమందు నుత్సవముచే సంతుష్టుఁగావించి త
త్పరులైవచ్చిన పండితోత్తముల సంభావించు మాద్యత్కరీం
ద్రరథోద్యత్తురగాగ్రహారమణిహారస్వర్ణహారమ్ములఁ. ౯౨

శా. తా వేఱొక్కఁడఁ దెచ్చియిచ్చు టదియఁట దానంబె? ముందిచ్చి యా
పై వీలానెడ లాగికొంట యది గొప్పా? మేల్ కళామాత్సర్యా
నీవిఁ మెచ్చుఁగవచ్చునే? ప్రతిఫలంబీయఁ గొనఁ బాడియే?
సీ! వీరిఁ గడుమెచ్చు, మెచ్చెదఁ గడుఁ శ్రీసోమభూపాలునిఁ. ౯౩

సీ. శ్రీసుధాంశునిఁబోల్చఁగా సరియకా సుధాంశుఁడు దాఁ గళంకితాశూన్యుఁడౌని
ధర్మజుం డీడనఁదగు ధర్మజుఁడు ద్రోణతనయునియెడ బొంకఁదలఁపఁడౌని
భార్గవుం డీడనఁబడఁగు భార్గవునకుఁ గ్రోధాపవాదంబు గూడదేని
అచలేందుఁ డెనయననగు నచలేంద్రున కల వజ్రిభీతి దాఁజెలఁగదేని

తే.గీ. సరసముక్కఱవంశాబ్ధిచంద్రుఁడగుచు
నవనిపాలించి మించు సోమావనీశు
విమలయశమునకును సత్యవిలసనమున
కమితదానంబునకును ధైర్యంబునకును. ౬౮

సీ. ఉరుయశస్కరుఁడు యోగ్యుఁడు సింగవరపువెంకటరెడ్డి యేనాతిఁగన్నతండ్రి
సకలసంపత్కరం బకలంకసౌభాగ్యపూర్ణ మేయెలనాఁగపుట్టినిల్లు
నిరుపమానఖ్యాతి నీతిపాతివ్రత్యమహిమ లేవిరిబోణి మందిరములు
వాదాన్యకము దైవభక్తి సౌందర్యప్రసన్నత లేకొమ్మ సహజగుణము

తే. గీ. లుభయకులపావని యనంగ నొప్పి పొల్పె
సంగు నాలక్ష్మమాంబదేశాయి బెండ్లి
యాఁడె నభినవమన్మథుం డనెడిపేరు
వడసి చెలువారు సోమభూపాలవరుఁడు. ౬౯

క. ఆలక్ష్మమాంబ గుణముల కాలయము సతీత్వమునకు నాకరము కృపా
వాలత కిరవునునయి నుశ్రీలక్ జెన్నారు నల శచీదేవియనక్. ౭౦

సీ. భూదానగోదానములు పెక్కుజేసె నేపడఁతి మహోదయపర్వమందు
శ్రీరంగముఖ్యదక్షిణయాత్రలెల్ల నేవనిత సేవించె సద్భక్తిగరిమ
ఉత్కృష్టమగురీతి నొనరించె నేనాతి ప్రీతియై లక్షవర్తివ్రతంబు
వరకాలయతివర్య భక్తియై సేవించి మంత్రోపదేశ మేమగువ జెంది

తే.గీ. ఎన్నియో నువ్రతంబు లింకెన్నియేని
పుణ్యకార్యమ్ము లొనరించి భూమిసురుల
కతులితాన్నప్రదాన మేయమ్మ చేసె
లలిత సుగుణావలంబ యాలక్ష్మమాంబ. ౭౧

క. ఆ కామయందు సోమక్ష్మారమణుఁడు వడసె నొకకుమారమణి నీ
కాకామవృపాలునిఁ బెంపారక్ రాజేశ్వరమ్మయను నొకకూఁతుక్. ౭౨

క. ఆకూఁతుక దేశాధి శ్రీకలిత నోసంగి పెండ్లిఁజేసెను సోమ
ధ్వాంకాంతుఁడు రాజా దుబ్బాక యుమాపతికి రావుబహదూరునకుఁ.

క. హితులను బుధతతులను సంశ్రితుల నతులగతుల నేలు శ్రీసోమధరా
పతిసుతుఁ డాతఁడు పితుశ్శతగుణయని పల్కఁ బల్కఁ సత్యముగాఁగఁ. ౧౦౦

సీ. తనయుదారత కల్పతరుకామధేన్వాదులకు నీవి మెలఁకువల్ గఱపుచుండఁ
దనప్రతాపము వికర్తనవీతిహోత్రాదులకు హీనతరదశల్ గడపుచుండఁ
దనకీర్తి కుముదబాంధవశారదాభ్రాదులకు శుచిత్వపుగతుల్ బఱపుచుండఁ
దనధీరభావంబు కనకభూమిధరాదులకు నచలస్థితుల్ సలుపుచుండఁ

తే.గీ. దనపరిజాపాలనము పురాతనబహుమహీ
విభుల యూర్పేరులను మఱపించుచుండ
భూమి నేలుచునున్నాఁడు సోమభూప
పుత్రుఁడైన సీతారామభూవరుండు. ౧౦౧

శా. సప్తాహం బొనరించి విప్రులకు లక్షల్ సొమ్ములుగాఁజేసె, సం
తృప్తుంజేసెను శ్రీశుఁ గోటితులసిక, దీవ్యన్మణీమంటప
ప్రాప్తుంజేసెను గుర్మతీశ్వరుని, సోపానమ్ము లక్కొండకుఁ
వ్యాప్తిం జెందఁగఁజేసి పుష్కరిణికిం గట్టించె నూత్నమ్ముగఁ. ౧౦౨

చ. ఇడు, నీఁకనొక్కసారి యిడు, నింకొకమా టీడు, నింక నొక్కమా
టీడు, మునుగొన్నయట్టి జనులే గొనుచుండు రొకింతయే నెఱుం
గఁడనివచింతు ఛాందసు; లఖండవదాన్యుఁడితం డెఱింగియే
యిడు ననుమా టెఱుంగరు భళీ భువి నింతటిదాత లుందురే! ౧౦౩

క. రతనంపు సొమ్ములను గురుపతిపతి కర్పించె భక్తిపరవశుఁడై భూ
పతి సీతారాముండు తరతమత్వం బెఱుఁగుదాతరా! యితఁడు భళీ! ౧౦౪

ఉ. అబ్బురమా మహత్త్వము నుదారత ధీరతచారుతాదులుఁ
జొబ్బిలు సోమభూవరుని సూనునియందని నిబ్బరంబుగా
దబ్బఱలేని కృష్ణకవి తల్లజుఁ డల్లన నల్లినట్టి యీ
కబ్బమె సాక్ష్యమిచ్చు ననఁగాఁ దినుచో రుచు లెన్న్ను నేటికిఁ. ౧౦౫

సీ. పాపమంచనక స్త్రీవధ యొనర్చినవాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు
రాజ్యమ్ము విడచి యరణ్యమేగినవాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు

అన్యాయముగ వాలి నని వధించినవాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు
కోఁతులతోఁ జెల్మి కోరిచేసినవాఁడఁ బరికింప నిదియొక పరువుగాదు

తే. గీ. అనుచు నీలోపములుదీర్వ ననుదినంబు
నాత్మ నెంచి సీతారాముఁ డపనియందుఁ
దివిరి నిడివెల్లగోత్రివర్ధిష్ణుఁడగుచుఁ
బుట్టఁబోలు సీతారామభూపుఁడగుచు. ౧౦౬

సీ. వరయశోనిధి సింగవరపువంశోద్భవుండగు గంగిరెడ్డి యేయతివ తండ్రి
సౌశీల్యవాత్సల్యసౌందర్యగాంభీర్యములకు నేయెలనాఁగ పుట్టినిల్లు
దేవతాభక్తిభూదేవతాసక్తు లే తరుణీశిరోమణి తానకములు
అనిమిత్తజాయమానానూనకరుణాకటాక్షపరిసార మేయమ్మ సామ్మ

తే. గీ. అమరు దేశాయిబిరుద మేయబల కట్టి
రామలక్ష్మమ తనకు ధర్మసతిగాఁగ
రాయవేంకటకృష్ణమారామభూమి
పాలకులఁ గనె సోమభూపాలసుతుఁడు. ౧౦౭

క. ఆకూఁతు దేశాయి శ్రీకలితం బెండ్లిఁజేసె సీతారామ
శ్లోకాంతుఁడు రాజా దుబ్బాకవిభుశ్రీనివాస బహదూరునకున్. ౧౦౮

క. ఆసీతారామసుతుం డాసీతారామనుతుని యట్లనుపమవి
ద్యాసౌశీల్యగురయశశ్రీసౌందర్యములు గలిగి చెలఁగుచుమండున్. ౧౦౯

సీ. మాటలాడఁడుగాని మాటలాడినయప్డు విచ్యాపరిసంగ మేవేళఁజేయుఁ
జేతులెత్తఁడుగాని చేతులెత్తినయప్డు ధరణీసురులకు వందనమొనర్చుఁ
గోపగించఁడుగాని కోపగించినయప్డు దుష్టజనశ్రేణి దునియఁజూచుఁ
గోర్కెలూనఁడుగాని కోర్కెలూనినయప్పు డర్థికోటుల లేమ లణఁపఁగోరు

తే. గీ. ఇతని రక్షింపలేఁ గుర్మతీశుఁ డంచుఁ
బెద్ద లాశీర్వచింపఁగా వృద్ధిఁజెందె
వృద్ధిఁజెందుచునున్నాఁడు వృద్ధిఁజెంద
గలఁడు శ్రీరామభూపాలకాంతుఁడెపుడు. ౧౧౦

క. చిలుకూరివంశసంభవుఁ డలఘుఁడు శ్రీరామదా సహార్నిశముఁ వి
ద్యలు గఱపఁ వన్నెకెక్కిన సలలితుఁ డారాచగున్న శక్యమెపొగడఁ. ౧౧౧

మ. తరుణీమన్మథుఁడై చెలంగు నలసీతారామభూపాలుఁడుఁ
మరలం గొనె రామసాగరపుఁగృష్ణారెడ్డిదేశాయికూఁ
తు రమాభాసుర నుత్త మోత్తమగుణస్తోమాభిరామఁ మనో
హరలావణ్యనిధిఁ సమగ్రకరుణాఢ్యఁ రాజలక్ష్మ్రిసతిఁ. ౧౧౨

క. ఆరాజలక్ష్మ్రిమకు సీతారామన్నృపాలసంచితధనమ్మునకుఁ
పారావారతనూజాకారకు నేరాజసతులు గా రుపమింపఁ. ౧౧౩

సీ. మృదుక చీరెలుగట్టు బుధులభార్యలకెల్ల వెలలేనిపట్టుచీరెలు లభించె
నగలెఱుంగని కవీంద్రిసతీమణులకెల్ల నొడలెల్ల బంగారు తొడవులాయె
పండ మంచములేక యుండు శ్రోత్రియుల యిల్లాండ్రికుఁ గేళీగృహమ్ములబ్బె
బొన్నయన్న మె సన్నయన్నమా గర్భరిక్తాంగనాతతికి శాల్యన్నమబ్బె

తే. గీ. లక్ష్మి నిర్లక్ష్యభావ మలరఁగ నెవ్వ
రెవ్వరికి సంపదలనీయ కీసడించు
నట్టివారలకెల్ల భాగ్యము లిడునట్ట
లక్ష్మ్రిప్రతిగాదె యీరాజలక్ష్మ్రిమాంబ. ౧౧౪

క. సీతారామన్నృపాలుం డీతరుణీతిలకమందు నిందిరకెనయా
కూఁతుంగనె, నాకూఁతుఁ సీతారాముండు కరుణచే రక్షించుఁ.

షష్ఠ్యంతములు

క. ఏతాదృశైశ్వర్యస్ఫీతునకుఁ సోమభూపచిరకృతనుకృత
ఖ్యాతునకుఁ ముక్కరకుల సీతారామునకుఁ బ్రేయసీరామునకుఁ. ౧

క. శారదనీరదనారదపారదసమయశునకుం గృపావివశునకుఁ
ధీరున కల ముక్కర సీతారాముని కత్యుదారతారామునకుఁ. ౨

క. శ్రీమండితాత్మకూర్పరధామునకుఁ గోటిసూర్యధామునకు మహో
ద్దామున కభిన్నసీతారామునకుఁ ధారుణీధురారామునకుఁ. ౩

క. అనుపమలక్ష్మ్యంబోచందనవల్లీనుమమునకు మదనగూఢునకుఁ
ఘనముక్కరసీతారామునకుఁ స్మితవిజితచంద్రిమోధామునకుఁ. ౪

క కురుమతిపతిపదసేవాస్థిరమతికి నకేంద్రిమకుటవీప్యద్రత్న
స్ఫురదంఘ్రియుగళునకు ముక్కరకులకలశాబ్ధి శీతకరున కరునకుఁ.

క. ప్రతిపదవృద్ధ్యున్ముఖసంతతలక్ష్మీనిలయునకు సుపంచదివ్యా
న్వితునకు శుభగుణవిభ్రాజితునకు రాజితునకు మతిజితగీష్పతికిన్.

ఉ. అభ్యుదయపరంపరా భివృద్ధిగా మే మాంధ్రీకరింపంబూనిన కృష్ణకవిసార్వభౌమ
విరచితంబగు శ్రీనివాసవిలాసంబునకుఁ బ్రారంభం బైట్టిదనిన.

కథా ప్రారంభము

మ. తొలికూటమ్మున మెల్లమెల్లన చటుూక్తుల్ గొల్పి తన్నాథుఁ
కలనాపత్రిప మాఱుమోమిడు రమాకాంతన్ గృహాంగనా
కలితంజేయఁ దదేకచూచుకహతిం గాఁబోలు నీమచ్చనాఁ
డెలుఁవున్నించెడు వేంకటాచలపతిశ్రీవత్స మేలున్ మఱున్.

తే. గీ. ఎద్ది తెల్లనికాంతితో నెసకమెసఁగు
మాలియను రక్కసునిఁ బరిమార్చె నెద్ది
అట్టి శంఖచక్రమ్ముల ననపరతముఁ
బాల్చు కురుమతిసతి నన్ను ధన్యుఁజేయు.

క. చిరకాలము రవిబింబాంతరమున నెలకొన్నయట్టి తాపమణఁపఁ జం
ద్రుబింబంబున నెలకొను తురగముఖున కెంతయున్ వసు ల్పచరింతున్.

తే. గీ. జలదసంతతి బావాగ్నిఁ జల్లఁజేయు
పగిదిఁ బ్రతివాదిపండితపటలి సభల
నెవనివాగ్ఘాటిచేత జయింపఁబడియె
నట్టి పరకాలగురువర్యు నాళ్వారియింతు.

క. ఎవని యశం బత్యంతపవిమలమై యెల్లదిశల వ్యాపించెనో యా
మవిమలుఁడగు తాతాచార్యవరుఁడు నాతాత జయమునంది చెలఁగుతన్.

సీ. శరదర్కకరవికస్వరవారిరుహకనన్మధురసుకీమోదసుకీమానితములు
అంబరాపతదంబుడంబరారంభభృద్దేవధునీవినీతిపర్వదములు
షడ్దర్శనీసారసారభోదారచాతుర్యధైర్యస్థైర్యదోహదములు
ప్రతివదావదవాదఘక్కికారంభనిర్వాపణప్రక్రియాభావకములు

తే. గీ. నయిన వాచాభరమ్ముల నఖిలపండి
తుల జయరిచినయట్టి యతులయశుఁడు

సార్థకాభిఖ్యుఁడగు సజ్జయార్యపరుఁడు
సిరుల దయచేసి మమ్మ్మ రక్షించుఁగాత. ౬

మ. కవితావాసనలేని మచ్చరులు 'సత్కావ్యమ్ము లెన్నెన్ని యో
భువినుండంగ నవీనమైనకృతు లింపున్నింపునే' యంద్రు, వా
రి సుచోగుంభము వేదమే ? కవుల వారింపందరంబే ? కృతుల్
కవియౌవాఁడు రచింపఁడే ? యొకుల వకర్తృత్వంబు లెక్కించునే ? ౭

తే. గీ. అట్టికవనమ్ము దనకబ్బదనెడి దుఃఖ
మునఁ గుకవి సుకవికవిత గని హసించు,
నందమగుభార్య లేనివాఁ డన్యసుంద
రీమణినిఁ గాంచి నగినంత నేమిపోవు. ౮

క. అతిసరసము లతికఠినము లితరములగు పద్యములును గృతితతులం దా
రతుకుట దోసమె వానాగతి విధికృతసృష్టియంద కనఁబడునుగదా! ౯

తే. గీ. మృదులమగుఁగాక కఠినమై యిసఁగుఁగాక
సరసమగుపద్యము ముదం బొసంగు మనికి
రసికుఁడగువాని కొకయనర్ఘం బె మోద
మిడునె, కుచయుగమది మోదమిడకయున్నె ? ౧౦

తే. గీ. పెక్కుగుణములచే వన్నెకెక్కు కృతుల
నల్పదోషంబు విద్వాంసు లరయఁబోరు
ద్రాక్ష దిను నేర్పుగల్గిన రసికుఁడైన
నుమిసివేయునె తద్బీజమొక్కఁడైన? ౧౧

చ. సరసకవిత్వతత్త్వగతిసారవిదుల్ దలలూఁచిమెచ్చు నా
దరమునఁ దాల్చు మాలిక వృథాగతిఁ గోఁతులచేతఁబడ్డయ
ట్లనసికులైన దుర్మతులయగ్రమునఁ నటియింపకుండుతఁ. ౧౨

ఆ. వె. చిన్నివన్నెలాఁడి చిన్నారిపొన్నారి
గంటలొలయు కాంచికారవమ్ము
పగిది సుకవికవిత పండితహృదయముల్
వినినయంతమాత్రమునఁ గరఁచు. ౧౩

తే. గీ. అప్రయత్నోక్తమైనదియయ్యు సుకవి
కవిత పండితహృదయముల్ గరఁగఁజేయు
సహజలావణ్యనిధియైన చాన నగలు
చాల్పకున్న నొయారంబు తక్కువౌనె ? ౧౮

క. గుణహీనమయ్యు నీకృతి గుణఖనులగు నిష్కపటులకుఁ ముదమిడు, ని
ర్గుణపరిపాటిని శిశువులు గొణిఁగెడిపలుకు లవి ముసము కొసరి యొసఁగవే. ౧౯

మ. ధరణీచంద్రిముఖీమహేంద్రమణిముక్తాహారదూర్మిచ్ఛటా
సరసాపారజలప్రవాహయుతకృష్ణాగౌతమీమధ్యవ
ర్తిరమావాసవిలాసభాగ్యనగరీదేశత్తుమాసఖ్యలం
కరణం బొప్పగు నాత్మకూరుపుర మొక్కం డిందిరావాసమై. ౨౦

క. ఆరాజ్యమేలుచుండు ధరారమణవరుండు సత్యరతుఁ డుపమితసీ
తారాముఁడు ముక్కరసీతారామనృపాలుఁ డమితధర్మప్రౌఢిన్. ౨౧

సీ. నిజభుజాయుగసమున్మేషసంవర్ధితాఖిలధర్మకర్మరాశిలజనుండు
అతిలోకనిజవిక్రమతపనోరుస్థాయియమునాయమానవియత్తలుండు
కామినీజనమనఃకైరవానందసంధాననిర్వ్యాజచంద్రాయితుండు
కరుణాతరంగరంగత్కటాక్షచ్ఛటాపాలితాఖిలరాజబాంధవుండు

తే.గీ. సకలరాజన్యసంఘాతమకుటతటను
ఘటితరత్నవినూత్నపరీకాశమాలి
కానవీనార్కఘృణిగణకలితదివ్య
పాదకమలుండు సోమభూపాలనుతుఁడు: ౨౨

సీ. మారాహితక్షీరవారాశిహీరామృతైరావతపరిభాచోరకములు
సీరాయుధవిరించిదారతారాళరద్ధారాధరప్రభావారకములు
స్వారాట్కృపాణమందారకర్పూరనీహారాగరాట్పరిభాదారకములు
హారాగమల్లికాహారసుధాహారచీరాంబరపరిభామారకములు

తే.గీ. సకలదేశాగతబుధేంద్రసముదయావ
నక్రియాబుద్ధమణికంకణవితరణను
కృతపరీపాకజన్మసంగతము లతని
కీర్తులన నద్ధరాపతి కేవలుండె ! ౨౩

శా. ఏతాదృక్షయశమ్ముచే విమలుఁడై యిందుండు చేతస్సము
ద్భూతానందము విన్నవించుటకునై దోతెంచి నానామణి
వ్రాతస్థాపితతన్నిపాలమకుటీప్రాంతస్థిదేశమ్మునన్
శ్వేతచ్ఛత్రవిభూతి నొప్పునఁట! తద్విఖ్యాతి సామాన్యమే. ౨౦

చ. నిజభుజవిక్రమజ్వలననిర్జితు మిత్రుని మన్నుమంచు నీ
రజములు వైరిరాణ్మకుటరాజితృతాంజలులై తను న్నుతిం
పఁ జనినసంగతిం దెలుపు ద్వాస్థులమాటల నాలకింప న
క్కజముగ వక్త్రిచంద్రుని సగం బటుదిక్ప్ర నతం డతండుఁడై. ౨౧

వ. వెండియు న్యక్కృతరిపుచక్రకనద్విక్రమమదఘక్కికశుభముక్కురకులకలశాంబుధి
చంద్రుండును, సుగుణావళిసాంద్రుండును, శ్రీకురుమూర్తిగిరినిలయశ్రీనివాసకరు
ణాకటాక్షవీక్షణలబ్ధాఖండ సామ్రాజ్యనయవినయసౌశీల్యవాత్సల్యముఖగుణగణైక
తానాస్థానాయితకౌసల్యాదశరథసామ్యసీమాసమారూఢలక్ష్మ్యంబాసోమభూపా
లచిరంతనా నల్పసుకృతపరిపాకకల్పతరుపరిపూర్ణఫలాయమానుండును, మానాధిక
కవిజనకలితానఘలలితాద్భుత కవితాలతావితాననసమున్మేషణస్ఫీతారామాయితుం
డునగు సీతారామభూపాలవర్యుండు. ౨౨

సర్వలఘుసీసము.

లలీతతురగతతీకకికలభవృషభపృథురథమహీపపరిచరణచణమనుజగణము
కనకమయదశకమ్యగతసురహవసనమరతకక్షుచితరుచిరుచిరసుకటకగణము
థళథళదనుపమమణితరళితరసరభతరసరసఘృణిమస్పృణితసురవిసరము
సకలఘసురభిసుమసమనుగతతరులసదుపవననికటకలితసుభవనగణము

తే. గీ. లును నొసఁగు తనవితరణ మనుపదమును
సరసిజగళితమధురససమకవనఘ
ణితులఁ గవులు నుతిసలుప మితహసితవ
దనసితకిరణుఁడగుచు ముదము బొందలఁగ. ౨౩

వ. నీజవదనసీతకిరణక్షీరణాయమానాపాంగభంగీదివసాంగీకృతకనకాంగీజననిచయాంగీ
కృతమంగళతరమృదంగనినదసంగతసంగీతభంగిబహువిధారోహణావరోహణచాతు
రీశ్రీవణసముదంచదమందానందసోమరోచిశ్చామరోద్వేజనోద్వేల్లితభుజవల్లికింకరీ
నికరమందస్మితగర్భితధళధళత్కపోలరుచినిచయవిలోకనసంజాతలజ్జానతవదనం

బులునాఁదగు స్తంభోపాగ్ర కీలితకాలాయసఘటితమూలఘనతరకులాధ్రోదేశాధ్రో
ముఖబద్ధముకురనికరంబుల నిగనిగల మిగిలి ద్వాదశాత్ముండగుపంకజబాంధవుండు
తపనీయశరీరుండగు భగవంతుండు నాయంచ వసియించుచును గర్వంబునొందు
టకు సహింపక తదధికగౌరవంబు సంపాదింప నుంకించి నానాయత్నంబులు
దాల్చి యంతర్గతస్వర్ణవర్ణభగవత్స్వరూపుఁడై నలుదిక్కులఁ జుక్కలుగొలువఁ
దోతెంచిన తొగలవగకాని ననుకరించు సదీపస్ఫటికమణిఘుటికాఘుటితసరవిసర
వలయితస్ఫాటికసముద్గకనికరంబును, నంతఃపరితిఫలితతపనబింబంబును, బుద్బు
దనికరవిరాజితమ్మునగు కడలి సడలించు నిండుపేరోలగమ్మున.

సీ. పరితిభాలతాథ్యకల్పాయమానమనోభవమనోహరస్వరూపంబువాఁడు
అతులచాతుర్యధైర్యస్థైర్యవిభాగిరాజనీతిపరిచారంబువాఁడు
అఖిలజనగుణగ్రహణచణసౌజన్యరమ్యపరోపకారంబువాఁడు
తత్తత్కృతిప్రశస్తతరప్రచారనిర్వ్యాతకళంకాంకురంబువాఁడు

తే. గీ. సకలసుకవిచకోరకనికరచంద్రి
కాయితామితవితరణప్రౌఢివాఁడు
మహితవెంకటరెడ్డిసమాఖ్యసచివ
వర్యుఁ డాత్మీయవామపార్శ్వమునఁ జెలఁగ. 31

సీ. కళ్ళుబెళ్ళుల తేల్చు కయితనెవ్వగలాఁడి జిల్లుకోఁగిటిలోనఁ జిక్కువాఁడు
తనకన్నఘనులైన జనులఁ గన్గొని యోర్వలేమి యొక్కింతైనలేనివాఁడు
పద్యమ్మునకు నొక్కపదమైన రసవంతమయిన నద్దానికే యలరువాఁడు
తురగవిద్యాధురంధరభావమున మాదిరి తోలిచూలి నవలీల గెలుచువాఁడు

తే. గీ. సైన తిరుమలరాయసమాహ్వయుండు
కుడికెలనఁ జెన్నుమీఱు నల్లడల సుజన
కార్యఘటనాదికృత్యచాతుర్యమతుఁ
ఘనులు వెంకటరాయాదులును జెలంగ. 32

తే. గీ. అతులమణిమయసింహాసనాంతరమునఁ
గొలువుదీరిచి మర్యాద కొమరుమిగుల
కన్నఁ బిలిపించి పలికె విన్నాణముగను
మధురకమృదులగభీరసరభాషణముల. 33

సీ. అలమహీశూరమహారాజకృష్ణరాట్పరిభూనిసన్మానంబు వడసితీవు
రసతరంగితరంగరాజవిలాసచంపూప్రబంధము కృతిఁ బొందువేళఁ
గర్ణాటభూమ్యలంకరణమానేగొంది యనుపేరఁ బరఁగు విద్యానగరము
నకు రాజు కృష్ణరాణ్నరనాథమానితాచ్యుతరాయవంశపయోధికల్ప

తే. గీ. కంబు వీరప్రతాపవిఖ్యాతనరప
తిబిరుదాంకిత తిరుమలదేవరాయ
నామకుఁడునగు నృపుచేత వాగకనక
మంటపారోహణంబు గైకొంటి వీవు. 20

వ. అదియునుంగాక,

క. బహుళకుకవిజనమిహికామిహిరుఁడవై నుకవిజనులు మేల్ మేలు భళీ
వహావాయన బహుప్రశ్నులు బహుమానము గొంటి వీవు బహుమాన్యుఁడవై. 21

తే. గీ. బహుమతివి నుకవిరాట్సార్వభౌమబిరుద
కలితుఁడవు నిన్ను వర్ణింపఁగలనె ? కురుమ
తిగిరిపతియను మా కులదేవుఁడునగు
శ్రీనివానువిలాసంబు చెప్పుమయ్య ! 30

క. కురుమతిగిరిపతిచరితము సరసముగాఁజెప్పి మాకు సంతోషంబుక్
గత మొనరుపుమని వేఁడిన బరమావందానుబంధబంధురమతినై. 31

సీ. పరకాలయతివర్యపాదపంకేజాతకరుణావిశేషంబు గలుగు వాఁడు
కవిసార్వభౌమవిఖ్యాతిచే దశదిశావలయమ్ములను బేరువెలయువాఁడు
నవనవోన్మేషవై భవముగల్గిన బుద్ధిపాటవంబున గురుప్రతిమవాఁడు
సర్వవిద్యావిశేషప్రచారప్రభావప్రకాశమ్ము జొప్పడినవాఁడు

తే. గీ. నిరుపమానుండు విమలుండు నీతిపరుఁడు
నైన శ్రీవేంకటార్యుఁ డేవ్వానియన్న,
వసుధ నవదుర్గపురము నివాస మెవని
కట్టి శ్రీకృష్ణకవినామములరు సేను. 32

ఊ. 'ఏగినరాత్రిఁ గుర్మతిగిరీంద్రుఁడు నాకలలోనవచ్చి మీ
రేగతిఁజెప్పినారొ యటులే సెలవిచ్చెఁ బ్రబంధమొక్కఁ డిం

పొగతి జెప్పుమంచు, భవదాజ్ఞయు దేవునియాజ్ఞతోడ సం
యోగముఁ జెందె నానుకృతయోగము మంచిదికాదె భూవరా'. 33

వ. అని వినుతించి హృద్యానవద్యగద్యపద్యాత్మకంబగు నీప్రబంధంబు జెప్పం దొరం
కొంటి. 34

మ. కరుణాసాగర ! కుర్మతీశ్వర! లలత్కల్యాణవాచాపరం
పరలక్ష మున్నతిబాలకుక్ష ఘుర్విపునిఁ బోర్విసక్ బూనినాపంచు నా
తురతన్ సాహసమూని తావకగుణస్తోత్రంబొనర్పంగ నే
దొరఁకొంటిక్ శుభవాక్పరంపర ననాఘు న్నన్ను రక్షింపవే. 35

మ. కురుమత్స్యద్రిశిరోవతంసుఁడగు నాగోవిందుఁ డస్మత్కృతీ
శ్వరుఁడైనక్ మటికొన్ని వస్తువులసౌభాగ్యంబు వర్ణింతు, నె
వ్వరు రామాయణముఖ్యకావ్యకలనాపారీణు లవ్వార లా
దరముక్ జూపినఁజాలదే ? యొరుల నిందం దందరం గొందునే. 36

చ. పలుకులకల్కికేల నొక భంగిఁజెలంగు విపంచికాస్వనం
బులఁ గిలికించితంబుల గుబుల్కొనఁజేయఁగఁ జాలి, శత్రులం
గలకలపాటునం బొదలఁగా గమకించుపరాక్రమం పుని
గ్గులుగల కృష్ణసూరిపదగుంభనకుక్ జగ మున్సహింపదే. 37

క. కురుమతియనఁ గుర్మతియనఁ గురుమూర్తియనంగ మతియుఁ గుర్మూర్తియనక్
కురుపతియనఁగాఁబరఁగెడు ధరణీధరరాజమొకఁడు ధరణిక్ పతిలుక్. 38

వ. మతియుఁ బురాంతకామరపరాదిమాఖిలసురావళిజేగీయమాననిజమహిమంబగు న
గ్గిరివరంబు దానవకులంబువడువునఁ బరికంపితసుపర్వవంశాతిబలమనోహరంబును,
హరుని తెఱఁగునఁ బ్రతిక్షణము నగజాననప్రక్కరచుంబితవిమలగండాభిరామంబు
ను, రాముని మాడ్కి సమాశ్రితచిత్రికూటకాననజాతంబును, జాతరూపగిరిపగిది
నాశ్రితనుమనశ్శిలాకందరంబును, దరంబుపోలిక ఘనవనమాలికాంతశయవిలసితం
బును, సితకరునివలె మహానీలసహితంబును, హితజనంబుడంబున నుజ్జీవనానూపదే
శరంజితమానవంబును, యువరాశివిధంబునఁ గృష్ణసాగరమహితతాభివృద్ధంబును,
వృద్ధునిచందంబున బహుతరప్రవాతకంపితపంచశాఖాకలితాగమమ్మునై కొని
యాడఁ బడుచుండు. 39

సీ. హరిహతద్విరదకుంభాంతరాగళితముక్తామణీసాందర్శికందరతలంబు
కందరప్రాంతసంగతచమరీవాలచాలనవ్యాప్త నిర్ఝరకణంబు
నిర్ఝరకణసంజనితశీతవాతనిర్ధుతరతాయాసాప్సరోగణంబు
అప్సరోముఖచుంబనాలింగనాదిసంభోగసాదరజీవతాగణంబు

తే. గీ. దేవతాకరసంగ్రహణావధూత
కబరికాస్రస్త నవమల్లికాసుమంబు
మల్లికాసుమగంధసంభ్రమవిలోల
మత్తమధుపారవంబు కుర్మతినగంబు. రం

సీ. మధుపారవవిపంచిమధురస్వరాకర్ణనాకులీకృతహరిణీకులంబు
హరిణీరవిసుతాకరణాయమాననితంబవృక్షశాఖావ్యాప్త వీక్షణంబు
వీక్షణాళీజంబువిభ్రాంతవితతహస్త తడలాభాయాసితవటుగణము
వటునిశామనభృశాపహసదృమేశసేవాలోలనగరీయువతిచయంబు

తే. గీ. యువతివశగతతరుణసంస్తవవివశిత
తచ్చతురమధురవచనతతిసమనుక
రణచణశుకప్రకరతారరవముఖరిత
సకలదిక్కుంబు కుర్మతిక్ష్మాధరంబు. రం

వ. వెండియు నద్ధరణీధరంబు హరీశ్వరాశ్రితశిఖరంబయ్యు నహరీశ్వరాశ్రితశిఖరంబును, వనప్రియద్విజకలితంబయ్యు నవనప్రియద్విజకలితంబును, నగకేసరకుసుమమస్పృణితంబయ్యు నాగకేసరకుసుమమస్పృణితంబును, రంకుశశాడనకులేష్టావనీరమ్యంబయ్యు నరంకుశశాదనకులేష్టావనీరమ్యంబును, వైణవరాజితంబయ్యు నవైణవరాజితంబును, సప్తపర్ణతరుశోభితంబయ్యు నసంఖ్యాతపర్ణతరుశోభితంబును జంభవిజృంభణపదంబయ్యు దేవవల్లభప్రియంబును, ద్విపారిభద్రాంచితంబయ్యు నసంఖ్యాతపారిభద్రాంచితంబును, పటసహస్రకలితప్రాంతంబయ్యు నఖటసహస్రకలితప్రాంతమ్మును, ద్విజపావనావనీకలితంబయ్యు బహుజపావనావనీకలితంబును, నిరంతరైకవిష్ణుకాంతావనీయుతంబయ్యు సదామహాదేవసమాక్రాంతావనీయుతంబును, తాళీరక్షణనిపుణంబయ్యు నతాళీరక్షణనిపుణంబును నై యొప్పుచుండు.

సీ. ఇనకరకాంతుల నెనసి విస్తృతకాంతిరమ్యంబులగు పద్మరాగమణుల
చే జెలువారెడి శిఖరమ్ములఁ దనర్చి రతనంపుప్రాణేంపు రహిఁజెలంగు

పర్తకుల్ తమకుం గావలసినన్నియు వజ్రములందగు నాకరమ్ములను దర్శిం
కొనిపోవ, నటమిగిలిన వజ్రములకాంతి నలుదిక్కులను బాఱి యలముకొనఁగఁ

తే. గీ. బడగలను రత్నకాంతులు పరఁగ, నాలు
కలను వెలిగొల్పి భూమిప్రక్కలుగఁజేసి
శ్రీనివాసునిఁ గొలువవచ్చి యటఁ జుట్ట
గొనిన శేషాహినాఁగ నక్కుఁజర మొప్పు. ౮౩

సీ. పైభాగమున రసప్రపఱచేఁజెన్నారు శారదాభ్రమ్ము, సమితిచెలఁగ
నాసన్నభూమియం దతిఫుల్లచంపకప్రసవచయపరిభాపటలి దనర
సలలితంబగురీతి జాలువాఁకెడి మేటి సెలయేర్లు నలుదెసల్ గలయఁ బర్వ
హరసమాలింగనవ్యతికరభస్మాంగరాగసంఛన్నాగరాజితమును

తే. గీ. గవకకుంభోపమము మౌక్తికసరయుతము
పైఁ చెలంగెడి శంకరార్ధాంగియైన
సర్వమంగళ యున్నతస్తనమనంగ
నొక్కతఱి నద్ధరాధర మొప్పుచుండు. ౮౪

సీ. నానావిధప్రసూనానీతమకరందపానప్రమత్తాళిగానములును
గానశ్రవణమానమానినీకుచయుగాధీవహస్తశయానదేవతలును
దేవతానుప్తసౌఖ్యాపహావనిలసన్నారికేళాదిసుందరతరులును
తరురాజదుద్యానతలకేకినీనాగకంఠోదితారవాకలనములును

తే. గీ. కలనముల కనుగుణమ్ముగ లలితనటన
ములను సల్పెడి నెమ్మిచెలులునుగల్గి
కన్నులకుఁ బండువుగను నాపన్నశరణ
ముగను జెలువారుఁ గుర్యాద్ధి నగవరంబు. ౮౫

తే. గీ. గగనగతులందు నటఁ గీటకములు నోటఁ
గఱచు వేణులఁ బడిన రిక్కలను ముత్తి
యము లటందురు, కాకున్న నచ్చటచట
వాకసం బుడుశూన్య మెట్లయ్యెనొక్కొ! ౮౬

తే. గీ. సుహలఁ జరియించుసింగముల్ బహుళభయద
రావములొనర్చి విని కాళ్ళురాక డిల్ల

పడిన యేనుంగుగున్నల దడములనఁగ
గండశిల లన్నగంబునఁ బ్రాలుచుండు. ౫౩

మ. రతనంపుఁగనులొండి గౌరపముచే రాణించియు న్భూధర
స్థితిచే మించియు పంచకప్రచురమైత్రిఁ జెందుటఁ బ్రోజ్వల
త్కృతపత్వమ్మున మించు నన్నగమురీతిం బారు యోజించి కు
ర్మతిభూభృంబిని యప్రమాణమని సంభావింప్రు లోకుల్ దగఁ. ౫౮

మ. చనుచోఁ జందురు లేడి తన్నగమ్యగీసంగేచ్ఛచేఁ దూటిపో
యినఁ దత్సన్నిటికాంతిరంధ్రమది తా నేర్పాటుగాదయ్యె, మీఁ
దను నయ్యాదిని నతిక్రమించుటయుఁ దదర్థంధారిసలంబద్యుకాం
తి నతండయ్యెఁగళంకవంతుఁ, డపకీర్తిఁ దోరియఁగాశక్యమే. ౫౯

చ. చిరతపముఁ బొనర్చుటను జేసి హృదబ్జమునందుఁజిక్కినీ
హరి, కనుఁగొంతవిప్పిన గతాయనుఁడై చనుదేమెయఁచు న
గ్గిరి మును లక్షిమీలనము గీల్కొవఁజేసి జపించునుంము, రె
వ్వరికిని గష్టలబ్ధములు వ్యర్థమొనర్పఁగ బుద్ధిపుట్టునే. ౬౦

వ. మఱియు నగ్గిరివరంబున విచిత్రతరంబులగు గుహాముఖంబుల ననుంగుకాంద్రంగూడి
విహరించుపాపపూపజవరాంద్రువలుదవటుర్వియిరుకునిబ్బరపుగబ్బిగుబ్బలురమ్మున
హత్తి గోఁగిలించుకొనం గమకింప నెయ్యంపుకాండర్చిచే బలాద్గృహీతైకహస్తలగు
చు సిగ్గుదఁ బ్రమగ్గుచు నెట్టకేలకుఁ గేలువదల్చుకొని గుహాంతరమ్ములకుం జని నిజశిర
స్థలగళధ్వాయమానమణీష్ణుణీనివారితాంధకారంబగునయ్యెడకు వచ్చి ప్రియులు
సిచయాంచలంబులంగ్రహింప విఫలితాంతఃప్రవేశప్రయాసలగుచుఁ గ్రమ్మరఁ దమ
కరమ్ములు శిరమ్ములఁ గీలించి మణికాంతిపరంపరల మాటుపరుపనుంకింపుడు స్వ
కీయ కరతలాంగుళీవిపరప్రసరన్మణీష్ణుణీచ్ఛటావలయమ్ములం గనుపట్టియుఁ గను
పట్టని మైదీవలం బొల్చినకతమ్మున నిస్ప్రతిబంధకానుభూయమాన ప్రియాంకపాళీ
ధురంధరలై చేయునదిలేక సలజ్జాభరస్మితాంకురంబులు వెలుంగ నిజశిరోమణివి
ధాతయగు విధాతం దిట్టుచు నిరతిశయసుధతసుఖంబు లనుభవించుచుండుర్రి. ౬౧

శా. దూరస్థంబగు శేషభూధరమునందున్నే వసింపక నను
జేరక లేక మదీయభక్తతతి గాసింజెందునంచుం గృపా
పారావారుఁడు వేంకటేశ్వరుఁడు దా బద్మాలయంగూడి వెం
పారఁగ నుర్మతిధారణీధరము నధ్యక్షించి మించెన్ వెసన్, ౬౨

సీ. కాచినాఁడెవ్వాఁడు కరిరాజుప్రాణమ్ము కఠినచక్రమునఁ ద్రుంచి
చూచినాఁడెవ్వాఁడు శుభదృష్టి కురుధరాపతియైనభరతుని వరములొసఁగి
పోషించినాఁడెవ్వాఁడు పూర్వాధ్వతేయడింభకుని వేవేగఁ గంబమునఁబొడమి
దాఁచినాఁడెవ్వాఁడు ద్రౌపదీమానమ్ము సభలోనఁ జెక్కువస్త్రములొసఁగి

తే. గీ. అట్టిహరి తనపేరున కనుగుణమగు
నెడ వసింపఁగ మనమున నిచ్చగించి
కురుమతిగిరీంద్రకందరాంతరమునందు
నిందిరాదేవితో వసియింపఁబోలు. 13

క. వారణభీతినివారణకారణతయుఁ బుండరీకకనదక్షియుగ
శ్రీరుచినీలత గల హరి నారసి జను లభయమొందు టబ్రమునాదే! 14

ఉ. శ్రీలనెసంగుకుర్మతిగిరిక్ గుహలోన మురారియక్ మహా
నీలము పుట్టి, నిద్ది గణనీయమె కాదొ యటంచు నెవ్వఁడో
లోలత క్షీరవారినిధిలోఁ బడవైచి పరీక్షజేసెఁగాఁ
బోలును, గాకయుండిన సముద్రమునం దెవఁడుండఁ జేగెడుఁ! 15

సీ. కలసి కఁగవనించు కారుకమ్ములతోడ నెపనిమేనిహొరంగు లెదిరిపోరుఁ
దళతళత్తళమించు తమ్మిరేకులసంచు లెవనికన్గవతీవు లీసడించుఁ
దొలిపల్కుచివరపల్కులచేత జడదారు లెఱుగనిపేరులు జపియించుచుండ్రు
నిప్పచ్చరముఁబాపు నేర్పుగల్గినబోటి యెవనిపేరురమునం దెసకమెసఁగు

తే.గీ. నాతఁ డుపకారపరుఁడు దివ్యావతారుఁ
డనఘుఁ డతులుం డనంతుం డఘాపహారి
హరి వసించెను గుర్మతిగిరివరమున
భక్తసంరక్షణైకతత్పరతఁదవిలి. 16

ఉ. ఈగిరికూటమందుఁ జరియించుఘనమ్ములు పిల్లనంతఁ దా
మేగుచు డించివోవఁ దన కేగ సహాయములేక గహ్వరం
బేగతిగా నసింప జను లెల్లరు శ్రీపతియుంచుఁబల్కఁ, దీ
లాగునఁగాకయున్న నెటులక్ హరియించు నితండు తాపముల్? 17

క. హరి తనదక్షిణకరమున ధరియించినచక్రమున్ బుధతతి గని గుహాం
తరగతతిమొఱ మడఁపఁగ మిహిరు ధరియించె నతఁడనుచు సంచు నుతింతుఁ: 18

తే.గీ. తరుచు కలియుగమందుఁగాంతలను శిరము
లందుఁదాల్తురు పురుషు లటంచుఁదెలుప
శ్రీనివానుండు తనకూర్ధ్వశిఖరమందు
సిరిని వసియింపఁజేసి రంజించుచుండె. ౫౯

చ. సిరి తనపెండ్లివేళ మునిసింహులు భర్తృశిరమ్మునందు నా
దరమెసఁగఁ వసింపుమని తద్దయుఁ బల్కినమంత్రముఁ హృదం
తరముననుంచి సార్థకమొనర్పఁ దలంచియ కాదె! కుర్మతీ
శ్వరునకు మోదిభాగమున వాసమొనర్చుచునుండె నెంతయుఁ. ౬౦

తే. గీ. విపులమగు వక్షమునఁ గొంతవిడిది తనకు
హరి యొసఁగినంతమాత్రనె సిరి క్రమమ్మ్ర
గా శిరముమోద నెలకొనెఁ, గమలనయన
లించుకేనియు మదిసంశయింప రహహా. ౬౧

తే. గీ. అందమైనట్టిభార్యలయందుఁ గడు పు
రాణపురుషుల కత్యాదరంబు గలుగు
ననుచు సూచింపఁ దనశిరమందు శౌరి
యించువిల్కానితల్లి నెక్కించుకొనియె. ౬౨

ఉ. లాతిసరోజనేత్రల విలాసము లెక్కడ! నిందిరావయ
స్మీతతనూవిలాసముల బింకము లెక్కడ! మున్నుదా జగ
న్మాతృకయయ్యు మేరుపటిమందగు గుబ్బలనొప్పుటఁగదా
యాతరుణిఁ ధరించె శిరమందు ముకుందుఁ డమందరాగుఁడై. ౬౩

ఉ. శ్రీయును నీళయుఁ ధరయుఁ జేసెడికయ్యములఁ నివారణఁ
జేయఁగ నేర్పుగల్గియును జీటికిమాటికిఁ బంతగించున
త్తోయజనేత్రలఁ విసువుతో విడనాడఁగఁబోలుఁ, గానిచో
స్వీయపదమ్ముమీఁడి నివసించునె శ్రీహరి కందరస్థలిఁ? ౬౪

మ. హరివక్షోమణి దన్నుఁగాంచి సిరి యన్యభ్రాంతిచేఁ గోపగిం
చి రహిఁ స్వీకృతహస్తుఁడైనయతనిఁ జింతింప కయ్యద్రిపై
కరిగెఁ, గేలుదెమల్ప నూర్మికలసొంపారుఁ మణుల్ డుల్లెనాఁ
గరమొప్పారుఁ బదంతికస్థలగతాఖండప్రదీపావళుల్. ౬౫

మ. మననాథుండగు శేషభూధ్రిమెపుడుక్ మన్నించునావిష్ణువి
చ్చ నిటక్ గందరమందు నుండెననుచుక్ సస్నేహాలై నాగకా
మిను లత్యచ్ఛదశామిషమ్ముగొని పేర్మిక్ దమ్మెరక్ దూగుదీ
పనికాయంబను శీర్ష రత్నముల సంభావింతు రశ్రాంతముక్. ౬౬

ఉ. ఇందిర యేకతంబ వసియించుట కేమి కతంబటంచు గో
విందునిగన్గొనంగ శశి వేగిర పెట్టగ బోయి యచ్చటక్
బొందుగనున్న తారకల పోలిక దీపములొప్పు బేర్మిమై
నందఱకు న్విశేషమగునట్టివ పుట్టినయింటిస్నేహముల్. ౬౭

చ. ఇట వసియించునీతఁడని యిచ్చితి రత్నముతోడఁబుత్రికక్
గటకట! యేడకేగెనొకొ? క్రక్కగొనుఁడీయని యబ్ధి పంప న
చ్చటి కరుదెంచినట్టి మణిసంఘమునాఁజెలువారుదీపపుక్
బటలను, లెన్నఁడేని దళమగ్రహముల్ కృతముల్ దలంతురే. ౬౮

క. చిరకాలం బగ్గిరికందరమున వసియించుచుక్ ముదమ్మున హరి ని
ర్జరులును నరులు నొనర్చెడి పరమోత్సవములకుఁ దృప్తిఁ బొల్పడియుండెక్. ౬౯

చ. తిరుమలయంబుఁజెన్నలరు దేవుఁడె తానిటఁ బేర్మిఁగుర్మతీ
శ్వరుఁడయి యుండెనంచును బ్రజల్ కడుభక్తిదలిర్ప ప్రొక్కు ల
క్కురుమతిపర్వతేంద్రమునకుక్ జని యర్పణజేతు, రాతఁడుక్
వరములనిచ్చి మన్ను ద్విగుణంబుగ సంతసమొప్ప వారలక్. ౭౦

క. హరిచరణాంభోజములు నఖరవిధురేఖికల నేమిగతిఁజెందెనో రా
తిరియంచు నుదయమున రవి కరముల లాలించుచుండు గారాబమునక్. ౭౧

వ. అంతే.

తే. గీ. దిఙ్ముఖంబుల మేఘముల్ తేజరిల్ల
నీపసర్జకుళములు నివ్వటిల్ల
విరహిజనులకు తాపముల్ విస్తరిల్ల
ఘనసరములయ్యె వర్షర్తువాసరములు. ౭౩

క. ధరణీఁబయోధరముల కంబరమాచ్ఛాదనము సర్వమతమైతగు, నం
బరమునకుఁ బయోధరములు కరమాచ్ఛాదనములగుట గడుఁజిత్రమగుక్. ౭౪

ఆ. ఎచట నగ్నియుండు, నచటనే తాపంబు సంభవించు టఖిలసమ్మతంబు
మెఱుపు మేఘమందు, నోఱపు వియోగుల యందు సంభవించు టరుదుగాదె. 21

క. ఘననీలాశ్వములఁ బ్రిభంజనుఁడను సాదిపతికేలఁ జంచలలను చ
క్రిని కనకకళలఁ గొని ప్రేరణజేయుఁగ ధాగ లంబరమున నొనర్చెఁ. 22

ఆ. ఘనము లంబురాశిఁ గలము త్తెములు గొని కరకమిషమునను జగమ్ము ముంప
వాని నన్నిఁటిని జవంబున ప్రిమింగినకరన భూమి రత్నగర్భయయ్యె. 23

ఆ. జలధిజలమ్ము ద్రావి జలదముల్ వర్షించు టుచితమగునుగాని యొకట జలము
ద్రావినట్టి విరహితతిలోచనములు నీరమ్మునించు టనుచితమ్ముగాదె. 24

క. అబలాపయోధరములఁ గవఁబడు ముఖాగ్రములయంద నైల్యం, బిది చి
త్రిబహుళ మెల్లెడ నైల్యము ప్రబలెఁ బర్షాపయోధరమ్ముల కేలమిఁ. 25

తే. గీ. అరుణకిరణాత్తగర్భయై యంబుదాళి
యింద్రగోపమ్ములను గనె నెసక మెసఁగ
నెవఁడు గర్భంబొనర్చునో యింతి వాని
కనుగుణమ్ముగ పుత్త్రిని గనుట యసదె. 26

తే. గీ. ఇంద్రచాపమ్ము బూని ఘనేంద్రుఁడు శర
సమదయమ్మున భూధరసమితిఁబొదువ
విరహిజనమానసమ్ములు విదళితంబు
లయ్యెనను మెంతయు విచిత్ర మనఁగరాదె. 27

క. ఘనతరగర్జానినదంబునఁ దగుకాలాభ్రిపటలముల జలము పురా
తనవాపీకూపనదీఘనసరసీతతులఁ బూర్తి గావించె వెసఁ. 28

తే. గీ. అనుగతతృణాంకురమ్ముల నలరి గిరులు
పులకితశరీరులగుకామకులను బోలె ;
భువి పయోధరసంపర్కమున మఱెంతే
కఠినుఁడైనను మోదసంగతుఁడుకాఁడె. 29

తే. గీ. నభమునందు విధుండు ఘనచయసంకు
చితమహాస్కతఁగాంచె నా ఋతువునందు
నభమునరిద విధుండు ఘనపరిచితమ
హాస్కఁడైయొప్పెఁ గుర్మార్తియందు బళిరె. 30

తే. గీ. కోటితులసిదళార్చనగొని కురుమతి
పతి యతులమోదగరిమచేఁ బరిఢవిల్లె
విపులసంతర్పణములచే వేనవేలు
బాపనయ్యలు సంతోషభరితులైరి.

ఇది శ్రీకింకవీంద్ర ఘంటాపంచానన విద్వత్కవి బాలకళానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
నాంధ్రీకృతంబగు శ్రీనివాసవిలాస
మ్మునఁ బ్రథమాశ్వాసము.



శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రీనివాసవిలాసము

ద్వితీయాశ్వాసము

లి సీచాలకు నేలెద
నలయ కెపుడు నేన నేన యనియెడి లక్ష్మీ
లలనాకుర్మత్స్యద్రీ
శులపల్కులు సోమభూపసుతు రక్షించుగా. ౧

క. కరిరాజగమనలగు నిర్జరదాననసిద్ధమర్త్యచలనేత్రలకుఁ
మరుమురిపెములఁ గఱపెడి శరదృతు వేతెంచె నంత సంతస మెసఁగఁగ. ౨

చ. మొదల రజన్నగాంచి, జలముక్నఖు లంతట నీరుకోయ, నా
పిదప శిఖిద్విజోచ్చరితవేదవిధిఁ శుచియై, కృషీవలుల్
గదిసి యొసంగు బీజగతి గాంచి, యొసంగెడిగర్భమంది, భూ
మదవతి గాంచె సస్యశిశుమండలి నెల్లెడ నింపుమీఱఁగఁ. ౩

మ. సరసోజ్జృంభితసప్త పర్ణకదళీసారభ్యగర్భాపత
ద్మరుదుజ్జృంభణనుందరంబగు శరత్సంపత్తి వ్యాదీనవో
త్కరముఁ దన్పెను శుభ్రతారకను రాకాచంద్రివక్త్రిఁ సదం
బరరాజీపయోధరఁ గనిన నెవ్వాఁడైన నానందియో. ౪

తే. గీ ఏడుదళములుగల్గు చెల్గే వికాస
మంద, పంధయు వేయియు నమరుమనము
కుట్మలాకృతి గాంచఁడగునె యనుచు న
సహనమునఁ దమ్ములుఁ వికాసమునఁ బొలిచె. ౫

క. శారదనీరదవారము స్వారాట్కిరాజశాబచయమునఁ బరఁగెఁ
చారలు తన్మృఖవిడళితనీరపృషన్నికరములన నెగడె నిశలఁ. ౧

తే గీ. వయనసభగతి గాంచె మానసనివాస
మైన హంసగణంబు మర్త్యతతికెల్ల
సారసంబులు ఒగ సరసములనగుచుఁ
దనరెనను మెంతయును విచిత్రమ్ముగాదె. ౨

తే. గీ. కలితకాదంబినీసమాఖ్యను దనర్చె
నాకసం బంతదనుకనటంచు నెంచి
మత్సరంబొందినదివోలె మహియు నపుడు
కలితకాదంబినీసమాఖ్యను దనర్చె. ౩

శా. గాలిం దూలిన సప్తపర్ణకదళీకర్పూరరాశిఁ శర
త్కాలాభ్రప్రకరంబటందురు, తదుగ్యత్సౌరభీచారుధా
రాబోలాళికదంబకంబు సురమార్గంబండుర్వి, కాకున్న నే
లా, లాభించు సితాభ్రిమాము, ద్విరేఫాభిఖ్యయుఁ గాంటికిఁ ? ౪

చ. లలితవనీకదంబముకుళంబుల నీశరదాగమంబు మ్రి
చ్చిలి నిశలందుఁ బ్రొటుఁబడఁజేసినఁ దారకలండుర్విగాని, ర
క్కలయిన నొక్కఁడేని దివిఁ గ్రాలదె వార్షికరాతుర్విలందు ? దొం
గలు ఘనులైన నేమనరు గాని బయల్పడకుండ శక్యమే. ౧౦

సీ. శ్రీలీలఁదగు వానకాలమ్మునందు మేఘములెల్ల వాఁడిఁ చక్కటికిఁబోయి,
కడుపార నచట ముక్తామణీజాలంబుతోఁగూడ నీరమ్ముద్రాగి, పిదప
నీరమ్ముమాత్రిమే నేర్పుమైఁ గురిసి, ముత్యమ్ములు కడుపులో దాఁచికొనినఁ
గడుపులోనున్న చక్కని ముత్యములకాంతి శరదాదిభవళిమ సంభవించె

తే. గీ. గాలిచే లోనిముత్యము ల్గదలి వాల్గు
ప్రక్కలకుఁ బర్వ, వానిని రిక్కలండుర్వి
దానిచేతనకాదె యబ్దములకెలమి
సర్వతోముఖముక్తాప్తి సంఘటిల్లె. ౧౧

తే. గీ. డంబుమీఱెఁ శరదాగమంబు మేది
నీతలంబు సదాకాశనిర్మలంబు

సలిపి శ్రీరాజహంసర్తు చంక్రమణము
దగ ఘటింపగఁజేసెఁ జిత్రమిదికాదె. ౧౨

క. శరదృతుపురుషుండు ఘనాకరముం బెకలించి యుష్ణకరరత్నవు నం
బరమను సాన నొఱపి వాసరలక్ష్మీవదనమున కొసఁగెఁ దిలకముగఁ. ౧౩

క. ఘనధూమేగమ్మదవహ్నిని మెఱుపను పైఁడికణిక నెఱి కరఁగియ యీ
యినకలశ జేసెను శరత్కనకకరుఁడు ; దానఁ గాదె కనఁబడదియుఁ. ౧౪

సీ. తామసీముఖమరుద్ధళితసప్తచ్ఛదచ్ఛదధూతకర్పూరసంచయంబు
ఖండంబులై నలుగడలఁబర్వినఁగాంచి తారకాగణముగాఁదలచుచుంద్రు
సంధ్యానలపరిభ్రాజ్వలీతమ్ములై న తత్ఫండమ్ములవి యుషఃకాలమందు
సాంచర్చిదీప్తులచే నెసంగఁ దచ్ఛిఖిలను బాలార్కరుచులుగాభ్రమియుచుంచు

ఆ. అట్లుగాకయున్న నాప్రభాతంబు నంబరమునందెసంగు భసముదయము
నందు నొక్కరిక్కయైనఁ మందునకై నఁ బట్టపగటఁ గానఁబడకయున్నె. ౧౫

తే. గీ. నష్టమైనట్టి శాదముల్ నదులయొడ్డు
నందుఁ బ్రబల గఁజొచ్చె నాయూవదులను
దాఁటు నరులఁనుదాఁటింప దాశవరులు
తత్తటమ్ములనుండి రెంతయుముదమున. ౧౬

తే. గీ. హంసపుష్పంబు ఫుల్లపద్మాఢ్యమునగు
రుచినెగడునట్టి సారసనిచయ మొకఁడు
కరముజెలువారె సరసీనికరములందు
ననుభవించె సుఖం బచటచట నొకఁడు. ౧౭

తే. గీ. పొలములం దెల్ల మొలచి యింపునుఘటించు
దూర్వ లమరమణీరుచుల్ దొంగిలించెఁ
గాకయుండిన నల తృణగ్రాహిమణులు
పట్టిపాలార్చనేల దూర్వలనుదవిలి. ౧౮

చ. మనమగఁడైన వారిధి సమంబుగ నందఱఁ జూచుచుండె, వీ
నిని వశుఁజేసికోవలయు నేనతివేగమ పోయి యిప్పు డం
చును బలువానలం జని వశుఁబొనరింపఁగలేక తక్కి, పె
ల్చినఁ జనసాగె నేరులు పరిసన్నుతయొప్పఁ బ్రియుం గనుంగొనఁ. ౧౯

క. ఘనసమయయామినీముఖమునఁ దటినులు జలధికాంతు మొనసితనుత్వం
బెనసియు నింపునఁ దగె రతమున నలసినముగుద తనిమునుదమొసఁగుఁ గదా ౨౦

తే. గీ. అరసిచూడుము వరసారసారసంబు
నెదురుచదివిన పాగీతి వదలదనుచు
నెంచి దంపతులైల యోజించి మించి
యెంతయును సంతసమ్మున నెసఁగి యపుడు. ౨౧

క. కడు వెలిమబ్బులుగలతఁ బుడమించొప్పడు కురుమతిభూధర మల పా
ల్కడలిం ద్రచ్చెడుతఁబెఁ బుడగలఁ దనరారు కప్పపుందరిబోలెఁ. ౨౨

తే. గీ. తెల్లమబ్బులు దివిఁ గొన్ని నాళ్ళు జెలఁగి
పేరుమాసిన రాఁబోవుకారుకమ్మ
లకును విత్తులు గూర్చె కాలం బవంగఁ
గళ్ళముల మాపములరాసు లుల్లసిల్లె. ౨౩

తే. గీ. ఎసఁగఁ దిలరాశి రా నభోనృత్తమగుచుఁ
బూతమగుచును గుంచితముఖమునగుచుఁ
గాంతమగుచును ఖిలభువి గానుసింపఁ
దిలకసమమని గ్రహియించి రెలమిజనులు. ౨౪

మ. లలి ననోన్యముఁజూచునిచ్చ నిదురల్ రానీక రాగంబు క
న్నులలోజొత్తిల శయ్యలంబొరలుటఁ గన్మ్రుంగురుల్ జాఱి రా
ణులుగావించిరి నూత్నదంపతులు పుణ్యంబైన యభ్యంజనం
బలరారంగఁ జతుర్దశీముఖమునం దత్తంటి కత్యంతముఁ. ౨౫

మ. 'అనుసంవత్సర మేగుదెంచు కురుమత్స్యదీర్ఘాహం బేగుదెం
చెనో, లేదో' యని చైత్ర మాదిగ నెలల్ చేవేగిభుఁజి పాచి 'యే'
డని భూకామిని లెక్కవెట్టి కపురం బాస్యామి కర్పింపఁబూ
నెనోనాఁ జొప్పడె సప్తపర్ణముల నన్నింటన్ సితాభ్రిచ్ఛటల్. ౨౬

సీ. స్వాతితారాభ్యంజనాతినిర్మలములై మేనికాంతులు మిఱుమిట్లుగొలుస
నొకరి నొకళ్ళు చూచుకొనుతలంపునఁ గులుకుచూపులసొరు మొలకలెత్తఁ
బడియార్చి కొనలందు ముడివైచిన శిరోజముల జారుముడి మేలిచెలువుఁజూపఁ
గరమసిగ్గునఁ బరస్పరలోచనాంతప్రసారమ్ము లొకకొంత సంశయింప

తే. గీ. క్రొత్తదంపతు లెల్లరు నత్తవారి
యిండ్లలోపల సంతోషమినుమడింప
జెలఁగి రెంతయు సంతతశ్రీల సొబగు
దనరు దీపావళీమహోత్సవమునాఁడు. 29

సీ. విత్తనంబులు నాటి యుత్తమభూమియంతయుఁ బంటపండి యుదమ్ములఁగూర్చి
గోవులన్నియు నీని కొమరారు తమతమ తర్ణకమ్ములఁ బాలఁ దనుపుచుండె
వర్షానిలములేక వఱలు భాస్కరకరకాంతు లత్యంతతీక్ష్ణంబులయ్యెఁ
దమ్మిపూవుల తావిఁజిమ్మ తెమ్మెరలచేఁ గొలఁకులన్నియు మంచికులుకుఁబూనె

తే. గీ. రాత్రియంతయు రత్యుపరతుల ఁదనిసి
యుదయమయినను గ్రొంగిలి వదలలేక
త్రిదశగణములకైన వారింపరాని
వితతసుఖములఁ గనిరి దంపతులతతులు. 30

ఈ. క్షీరజలంబు ద్రావిన రసజ్ఞులసొ రుడివోవుఁ బెంచి, త
న్నీరములం ద్యజించి, యవనిఁ దగునాలకుఁ బట్టి, తత్పయః
పూరము గ్రోలు భారమునఁ బూర్వనివాసముఁ జేరలేని త
ద్వారిధరమ్ములో యనఁగఁ దర్ణకముల్ చెలరేఁగె గంతులఁ. 31

తే. గీ. మాలతులయంద వర్షాగమమ్మునందు
సితిమ జెలువారె, నిఁక శరద్ఋతువునందు
జలదజలజ్ఞాబ్జకాశహంసమ్ములందుఁ
దొగలయందును వేయిరెట్లుగఁ జెలంగె. 32

సీ. వలవానధళధళ్రభమొయు మురిపెంపుటంబుదావళి దుకూలంబుగాఁగ
వికసత్ప్రసవగుచ్ఛవితతవల్లీవిశేషములు చక్కనికంచుకములుగాఁగ
సంపూర్ణహిమరశ్మిచంద్రికాసారంబు దనరారు మంచిగంధంబుగాఁగఁ
దారకాపద్మ్మాలుదారమ్ములైన బజార్లఁ జెన్నారు హారములుగాఁగ

తే. గీ. సప్తపర్ణపరీమళసరసకాశ
సూనశయనీయముల దిశామానవతులు
మమతమొఱఁగ శరదాగమంబుతోడఁ
గ్రీడసల్పిరి మఱుని సాక్షిగనొనర్చి. 33

వ. ఇట్లు శరదాగమంబు సమస్తజంతుసంతోషకరంబై చెలఁగునెడ సమస్తరక్షశ్శిక్షణ విచక్షణుండును, మానాధికనిజమహామరశ్మిపరితానసమాకృష్టసమస్తధరామండల నరవరుండును, విశ్వంభరుండగు న్యానేతు హైమాచలాయాతమనుజకృతసపర్యల నువ్వెత్తుగా గ్రహించుటయం దసమర్థుండునుంబోలెఁ గొండొక దివ్యమంగళవిగ్ర హంబు ధరియించి కురుమూర్తిధరాధరకందరాంతరాళమ్మున విహార మ్మంగీకరించి భక్తజనకృతసపర్యలం గ్రహించుచు మహావరమ్మ్ లొసంగువాఁడును, శేషాచల భూషామణియు నైన శ్రీమన్నారాయణు సంవత్సరదివ్యపాదుకాస్వీకరణమహో త్సవసమయంబు సంప్రాప్తంబగుటయు నలుప్రక్కల హృదయాంతరసము ద్వెల్లదు ల్లోలకల్లోలకుతూహలజలధులగు భక్తనివహములు పరివేష్టింప సుధావిలేపనప్రభా భూషితంబగు నక్కురమతినగంబు. ౩౨

క. వెన్నునకుఁ దానకంబై పన్నగగిరి జగతి యశమువడసెనను ననూ
య, న్నారాయణు నెలవై యున్న తుహినశైలరాజమోయనఁ దనరెఁ. ౩౩

వ. మఱియు నంతరాంతరావిరచితమ్ములగు ధాతురాగశిలామయపట్టమ్ముల దట్టమ్ము లగుగండశైలమండలంబుల మండితమ్మగునకొండ కొండల నూడు తనసోదరుం డగు పుండరీకనయను నుత్సవంబున కనుప నలంకృతోపయవతనయమండలసహితం బై వచ్చిన సురగజంబునాఁ దనర్చె.

సీ. నలవైరికరబృందములఁగేరు చామరద్వయముచే సేవింపఁబడెడువాఁడు
జలజాప్తమిత్రమై చెలువారు పైఁడిగొడుగు మూళి గైసేయనెగడువాఁడు,
గిరికిఁ గ్రిందను మీఁదఁ జరియించుచును నుత్సవమునేయఁగాఁ బొందుపఱచువాఁడు
నిజపరాక్రమసరసిజమిత్రశిఖయనఁ బైఁడిబెత్తము చేతఁ బట్టువాఁడు

తే. గీ. నైన శ్రీహరిసేనాని యద్భుతంపు
బుద్ధిమెఱయఁగఁ గార్తికశుద్ధపక్ష
ప్రథమదినమున శ్రీశోత్సవంపుఁ బనుల
నలవరింపఁగ గిరిక్రింది కరుగుదెంచె: ౩౫

వ. ఇట్లు పఱతెంచి భగవదాజ్ఞానుసారంబుగా భగవంతుండగు నావిష్వక్సేనుండు కురుమూర్తిశైలస్వరూపదర్శననిశ్శంకసమంకురితానందంబును దూరోద్భూతవినతా ఖిలజనతాతంకంబగు భగవద్దివ్యోత్సవంబున కభిముఖంబునగు భక్తగణంబుం గనుంగొని యిట్లనియె. ౩౬

తే. గీ. ఈదినము మొదలుకొని మీరేడుదినము
లాదరాయత్త చిత్తులై యలరవలయుఁ
గురుమతిస్వామియుత్సవం బరుగుదెంచెఁ
గాన జాగ్రత్తసుండు భక్తవరులార. 32

సీ. మృత్కూటములుద్రవ్వి యెసఁగఁజేయఁగవలె విషమోపలము లేతి వేయవలయు
పుష్పోపహారముల్ పొసఁగఁజేయఁగవలెఁ గంటకంబుల నేర్చి కాల్పవలయు
తోరణమ్ములసారు మీఱఁ జేయఁగవలె జెండాలచేఁ గొండ నిండవలయు
ధరణియంతయు సరాసరిజేయఁగావలె లలి మంటపముల నింపొలయవలయు

తే. గీ. ననుచు శ్రీహరిసేనానినైన నేన
యానతిచ్చుచున్నాఁడ నఖిలజనుల,
కెవ్వఁడేని మదీయాజ్ఞ కెదురువాఁడొ
వానికై వేత్రమిది పనిబూనియుండె. 35

వ. మఱియు దుందుభులఁ దాడింపవలయు, జయశబ్దమ్ము లుద్ఘోషింపవలయు, రంగ
వల్లికల సింగారింపవలయుఁ, బర్ణశాలలం గైసేయవలయు, భగవదాగమనమార్గ
మ్ములు తడిపి బాగుజేయవలయు, నగురువత్తు లంటింపవలయు, సేసలు చల్లవలయు,
నుత్సవసంభారమ్ములు సన్నద్ధపఱుపవలయునని చెప్పిమఱియును. 36

సీ. కలవానికన్నఁజుక్కలరేనికన్న నగ్గలమైనసిరిరూపు లొలయువాఁడు
కురుమూర్తిగిరినాథు కరుణాకటాక్షంపు నిగ్గులకై చేతులొగ్గువాఁడు
అమరావతినిఁ గేరనగు వైభవముమీఱు నాత్మకూర్పర మేలనైనవాఁడు
తనకొల్వు నొనరించు జనులపైఁ గరుణ నిగ్గులుదేఱు శుభదృష్టిఁ జిలుకువాఁడు

తే. గీ. సురలయెడ భూసురులయెడ సరసమయిన
భక్తి గలవాఁడు ముక్కరవంశపర్ధి
మానుఁడైన సీతారామ మానవేంద్రుఁ
డనుపమానగుణశ్రీఁ దలరువాఁడు. 80

సీ. ఏరాజు ధారుణీభారంబు వహియింపఁ జిల్వారాయనికిఁ బైచేయియయ్యె
నేరాజు వితరణస్మృతిలోనఁ గర్ణున కవల నేడాకు లెక్కఁపఱించె
నేరాజు సంగ్రామవారాశిలోన నోలలనాడ గాండీవి తలకుదాఁటె
నేరాజు కవులచే గౌరవంబువహింపఁ గృష్ణరాయలకు దుష్కీర్తివచ్చె

తే. గీ. నతఁడు తనరారు సేవాసమాగతామి
తావనీపాలజాలశిరోవిరాజ
మానమాళిపరిభారవిమహితలలిత
పాదకమలుండు సోమభూపాలసుతుఁడు. ౪౧

క ఆనరపతి కీయుత్సవ మే నెటేఁగించితి నటుంచు నెటేఁగింపుఁడు మీ,
రేనరిగెదనని విష్వక్సేనుఁడు శ్రీకాంతుదరికిఁ జేరినపిదప. ౪౨

వ. భక్తనరు లా యుత్సవోదంత మానరపతికి విన్నవించి తదాజ్ఞావిరచితశ్రీనివాస
మహోత్సవసంభారధురంధరులై నిఖిలజనతోషణంబగు మహోత్సవోన్మేషణంబున
కెదురుచూచుచున్నంత. ౪౩

తే. గీ. హరికరసతతవసతిచేఁ బొరసిన జడ
తను విడువఁదలఁచి హరిభవనమునుండి
వెడలి చక్రిము నరతతి వెలయు కురుమ
తిగిరి శిరమునఁ దిరిగెనాదినమునందు. ౪౪

ఉ. నాసిరి దొంగిలించి శరణంబగు శ్రీహరికేల వాసముం
జేసి మదించేఁ, జేకుఱక చేకుఱె నేఁటికి నాదుభాగ్యముం
జేసి యటంచుఁ జక్రమును శిక్షయొనర్ప నహస్కరుండు వేం
చేసినరీతి నొప్పె మణిచిత్రితమైతగు ఛత్ర మత్తటిన్. ౪౫

చ. నెలనెలకుం గలావితతి నించి ననుఁ బ్రీదికించుచున్న నె
చ్చెలియని చక్రిముం దలఁచి శీతకరుం డరుదెంచెనాఁగఁ బె
న్నలరెసుఛత్రి, మట్లు కుముదాప్తుఁడు రాకయెరుంగు నాఁడు మ
ర్త్యుల కెటు గానరావు దివిఁ దోయజశత్రివిబింబసంపదల్! ౪౬

శా. తేజశ్శాలియొకాని చుస్సహకరాప్తిం జూడనీయండు నీ
రేజాప్తుండని లోకులెన్న నపకీర్తింబాయఁగానెంచి నీ
రేజాప్తుండు సుదర్శనత్వమును బేర్మిం గాంచె; లోకంబునం
బేజం బెన్నరు దోష మెంతురుగదా తేజస్వులందున్ జనుల్! ౪౭

తే. గీ. హరికరప్రాప్తి లేక సౌఖ్యంబుదక్కి
చక్రిములు వంతఁగొనఁగ నీచక్ర మొకఁడు

హరికరప్రాప్తి లేకయు నతులగతులఁ
దనిలి చెన్నారుటిది విచిత్రమ్మ గాదె. ౬౬

మ. గురుదుర్గ్రాహబలాతిభారకలనాక్రూరంబులౌటం బర
స్పరముఁ భేదములేక చెన్నలరెడుం జక్రంబు నక్రంబునం
చు రహిఁ లోకులు వల్కఁ నీచసమతాసూయామహత్త్వమ్మునం
గరిరాజుఁ బ్రబికింపఁ జక్రమిది వేడ్కఁ జంపె నానక్రియుఁ. ౬౭

సీ. పరిచారకులు భక్తిగరిమచే మెల్లమెల్లనఁ జామరలు వీవ లలితమగుచు
రమ్యంబులగు గిరి ప్రాంతమ్ములను గాంచి కాంచి యానందసంకలితమగుచు
వందవందలమంది వచ్చి యిచ్చుసపర్య గొనఁగఁ బంద్రాసమాకులితమగుచు
నీరేజబహుళమై నెగడుపుష్కరిణి చెంతలను బునఃపునశ్చలితమగుచుఁ

తే.గీ. గొంతవడి భక్తజనులకు సంతసం బె
సంగ విహరణమొనరించి చక్రమంత
సకలసజ్జనఘనమనశ్చారియైన
మురుమతిశ్రీనివానుని గుహకుఁజేరె. ౬౯

చ. హరిదివినుండి చక్రరుచికై చనుదెంచి హరింపఁ బైపయిం
దిరిగియుఁ జాలలేక యది నీరజనాభుకరంబుఁ జేర నా
హరివలనఁ భయమ్మున గుహఁ జొరఁజాలక బైట నిల్చి రు
ద్ధురణములేమి సంకుచితుఁడయ్యెనఁ దగె చక్రమత్తటిఁ. ౭౦

తే.గీ. ఏనుబ్రాణమ్ముతో నుండఁగానె నాదు
శతుర్వగు చక్రము గని సచ్చక్రములు మ
హారుచిం గాంచి చెన్నారె నారయంచు
మిహిరుఁ డసహనమున నస్తమించె నంత. ౭౧

సీ. కరిరాజు మున్ను నక్రముచేత గాసిఁజెందిన జాలిఁజెంది కాచినఘనుండు
ద్రౌపది మును ధృతరాష్ట్రాత్మజుల బారిబడినఁ బోర్చిన దయావారిరాశి
కాకంబు మును తనకాంత కెగ్గొనరించి శరణన్నఁబోర్చిన సత్తముండు
అసురపుత్త్రిని మున్ను కసిదీఱ బాధఁజెందింపఁ గాచిన జగతీకుటుంబి

తే.గీ: యయిన కురుమతిగిరినాథుఁ డాదరమున
గుహవెడలి రమ్మనుచు వేఁడుకొనెడి భక్త

లోకవిజ్ఞాపనంబు లంగీకరించి
పల్లకీలోనఁ దనపదాబ్జంబువెట్టె. ౪౩

చ. బిసరుహలోచనుండు సరవిం జిరకాలమునుండి నాయెడఁ
వసతియొనర్చి వేడుక నెపమ్మున నన్నుఁ ద్యజించెనంచు మే
ల్పసిఁడిచెరంగులు న్నగలు పైని ధరించి గుహామతల్లియుఁ
బసగొనివచ్చెనా శిబిక భాసిలె హేమవితానయుక్తమై. ౪౪

తే.గీ. ఉపనిషత్కాంతమూళిపై నొప్పు నీల
మును గొని యెవండో హేమసంపుటమునందు
దాఁచెనన నీలనీరదధాముఁడైన
శ్రీహరి చెలంగె బంగారు శిబికలోన. ౪౫

క. బంగారు పల్లకీలోనం గాలపయోదసముఁడు నళినాక్షుఁడు స్వ
ర్ణంగాహేమసరోజమునంగల భృంగంబునాఁ గనంగానయ్యెఁ. ౪౬

క. లలనలకరముల నటనము సలిపెడి వింజామరలు లసత్తన్నిఖవ
జ్రీలలితధారాయితరోచు లనెడుభ్రాంతిం దనర్చెఁ జూచుజనులకుఁ.

తే. గీ. పసిఁడిగుబ్బలిసామియం దెనక మెసఁగు
జలదము శిఖావళములకు సంతసం బొ
సంగుగతి పైఁడి శిబికలో రంగుమీఱు
హరి నరులకెల్ల సంతోషగరిమనించె. ౪౭

తే. గీ. మదధినాథకమై తగు నుదినమందుఁ
గురుమతిస్వామియుత్సవం బరుగుదెంచె
నంచు మదినెంచి సన్నేహుఁడగుచు దీప
రూపములు గాంచి యనలుండు రూఢిమెఱసె. ౪౮

ఆ. వె. శ్రీత్తరెల్లుఁబువ్వు తొమరుగల్గిన చామ
రములగాలి యుంబరమునుదొలఁగఁ
జేయ శిబికనుండి శ్రీహరి దిగె నంత
భక్తకామదానపటిమమెఱయ. ౪౯

తే. గీ. జగతియను వార్ధియందు భుజములను తరఁ
గలయొఱపుచేతఁ బ్రైకిఁ దెమలిన మణు ల

నంగ దీపంబుగములు గావంగనయ్యె
నక్కు-రుమతిగిరీశ్వరునగ్రిమంగు. ౬౧

వ. తదనంతరమ్మున.

మ. : గగస్వామిహయుండు భవ్యదశమీవేదిక్ సపర్యాపరి
గ్రహసంతుష్టమనస్కుఁడై ముదము భక్త శ్రేణికింగూర్చుఁగ్
గహకుంజేరెఁ బునఃపునఃకలితదుందుభ్యాదితూర్యధ్వని
పరిహతంబై ధరణీకటాహ మసమగ్రపౌర్ణిభేదిల్లఁగన్. ౬౨

వ. ఇట్లు ప్రథమదినం బతిక్రమించుటయు మఱునాఁడు,

మ. జలధిం జూతఫలంబటం చొకమణిం జర్చించి చర్చించి చేఁ
పలు దానిం గొనఁ బోయి వాలములతోఁ బల్మాఱు పోరాడఁ దోఁ
కలసమ్మర్దము పైకి మీట, నది యాకాశంబు గై సేసెనా
బలభిద్దిక్కున సూర్యమండల మదభ్రశీల నొప్పెందఁగన్. ౬౩

తే. గీ. ఉదయపూజల నర్చకుండొదవఁజేయఁ
గొనుచు భక్తులిడు కానుకలనుగొనుచు
సరసగాయకసంగీతసారవిశుఁ
డగుచు గుహలోన విహరించె నచ్యుతుండు. ౬౪

చ. మదహితరోచియైన మురమర్దనుచక్రము వచ్చు నింక నం
తదనుకనుండి తచ్చిరమునఁ వసియించెద వంచు ఖంబుపైఁ
గదిసి యహస్కరుండు క్షణకాలము జూచియుఁదన్మహోత్సవం
బెదకు భయంబొనర్పఁ జనియెం జరమాద్రిసమీపభూమికిన్. ౬౫

క. హరి మును మకరాకులపుష్కరిణీసంరక్షణంబుగావింప దయా
కరుఁడై పనిచినచక్రం బరిగెం దత్తటమునకు రయంబున నిపుడుఁ. ౬౬

తే. గీ. మిత్రమగు రవి పశ్చిమమేదినీధ
రమున కేగఁగ నేనుంట సముచితంబు
గాదనుచుఁ బంకజాక్షుచక్రంబు గుహకుఁ
జనియె భక్తు లొనర్చు పూజలను గొనుచు. ౬౭

తే. గీ. కురుమతీశు చకోత్సవం బరసి విఫళ
చిత్తమైయున్న దినలక్ష్మిచేతినుండి

జాజిపోయిన మేల్మిబంగారుతార్కిళ్ళ
బంతియోయన భానుబింబంబు మెఱసె. ౬౮

తే. గీ. తపనబింబంబు గని తనతనయుఁడైన
కౌస్తుభ మటుంచుఁ జరమాబ్ధి కొఁగిలించు
కొనియె వీచీకరమ్ములఁ గోర్కె దీఱఁ,
దల్లిదండ్రులు తనయవత్సలులు గారె. ౬౯

చ. పడమటికొండపై తరులపైఁ గలచిల్కలు నోట చాడిమో
ఫలమని భానుబింబమును వ్రక్కలుసేయఁగఁ జిందినట్టి శ్వే
క్కులనఁ జెలంగెఁ గావితళుకుం గులుకారెడి మేఘముల్, తదు
జ్జ్వలతరకాంతిఁ దారలు నెసంగెను బండిన గింజలోయనఁ. ౭౦

తే.గీ. సోమబాలున కత్యంతసుఖము లొసఁగి
ప్రత్యహము వృద్ధినొసఁగు కుర్మతినగేంద్రి
డంచు నద్దేవు సేవింపనెంచి యంబ
రమున నాసోమబాలుండు రహి నెసంగె. ౭౧

సీ. జనులందఱును సంతసమున నగ్నిమునకుఁ దఱుమఁగాఁ జని యత్యుదారమగుచుఁ
గుర్మతీంద్రునిసేవకొఱకు వచ్చుచుఁ దోఁక బుజువుగా నొనరించి యెదుటఁబడిన
పువ్వంపుఁ జెలి మణిమయమయి యున్నతమయి యెత్తఁబడిన ఫణాంచలమును
దాదృశంబైయొప్పు తనఫణాగ్రమున ముద్దాడుచుఁ దనతోఁక నటులసాఁచి

తే.గీ. యున్న యహిపతియన మణినన్నె కలశ
శిరమునఁ దగ రజతకవచితసువంశ
దండమున నొప్పి రజతవితానితమగు
శిబిక పై నెక్కెఁ గుర్మతిశ్రీవిభుండు. ౭౨

క. సితరుచి కీఁదగిన కళాతతులఁ హరి యస్తమించుతఱి హరియను నా
దృతిచే బాఁచెనను గుర్మతినాథునియొద్దఁ జామరములు చెలంగెఁ. ౭౩

సీ. తనసేతయగు ధాత దినమునఁ గుర్మతిగిరినాథుతిరునాళ్ళు జరుగుచుండె
నని యెంచి నీరజాసనునంచ సత్యలోకమునుండి దిగివచ్చి కాంచువేళఁ
దనరెక్కలను విప్పెననన్నొప్పు సితతరచ్ఛత్రంబు తనపక్కఁ సరసమైన
పచులచేఁ దనరఁ జందుర్మిం దుదయించి కించిద్దూరగతుఁడయి చెలఁగువేళ

తే.గీ. నుదయగిరి యుండుకీర్తి నెన్నఁదగు దివ్య
మైన చతురంతయానంబునందుఁ దనరెఁ
గురుమతి శ్రీనివాసుండు సరసలలిత
దివ్యభూషణరుచి దశదిశల వెలుఁగ. ౭౮

సీ. చిరకాలముననుండి కరుణించి మనకు నిరాబాధమగు సౌఖ్యమిచెలంగు
కురుమూర్తిగిరియందు వఱలు రమేశాను దివ్యోత్సవప్రభ తేజరిల్లు
చున్నది, మనమూర కుపలభావము నొంది కానకుండుట మంచి గాదటంచు
గనినుండి వెడలి వికస్వరనూతనదీప్తుల రతనముల్ దీపములయి

తే.గీ. మెల్లమెల్లన సోపానమేదినీగ
తంబయిన యంధతమసంబు దరలఁజేయ
స్వారివేంచేసి కుర్మతిస్వామి కొంత
తడవు వేదికపయిని ముదముననుండె. ౭౯

సీ. అప్సరఃకాంతల యందమ్మగల వారవంద్రాననలు నాచుసలుపుచుండ
బ్రహ్మాండభాండమ్ము పగులఁజేయఁగఁజాలు భేరీరవమ్ములు బోరుకలఁగ
వారాశివీచికాధీరారవముగల్గు రంగజీవులపాట చెంగలింపఁ
బూజాపురస్కారములతోడ భక్తమానవులెల్ల వేడ్క నుత్సవముజూడఁ

తే, గీ. గొంతకాలము వేదిపైఁగూరుచుండి
సంతసముమీఱఁ గుర్మతిస్వామి యంతఁ
బల్లకీనెక్కి లోచనపర్వముగను
గుహకు వేంచేసె జనులకోర్కెలు ఫలింప. ౮౬

వ. అంతట రుక్మిణీయు సత్యభామయు మొదలగు నెనమండ్రుభార్యలతో నిత్యనుఖం
బు లనుభవించిన కృష్ణునియవతారంబగు శ్రీనివాసుండు మహోత్సవకలితయు
నద్వితీయయయు నగు నేను జూచుచుండ దశమీవేదిక నాశ్రయించెనను నసూయం
బోలె ద్వితీయయయుఁ, జపలులగు పురుషులయెదుటి నుండఁదగదని తృతీయాగమ
సకారణంబై చనుటయు. ౮౭

చ. ఉరగగిరీంద్రకార్తికమహోత్సవకాలము వచ్చినరతేఁబోలి
గ్గిరియనుకంబపుంగొనఁ దగిల్చిన రశ్మ్మలయం దుపోషరుం

డరుణతరపరిభాలలితమైతగు దీపము వెట్టె నాఁగ భా
స్కరుఁ డుదయాచలంబున నెసంగెను మూఁడవనాఁటిపొద్దుటన్.

సీ. నతులొనర్చెడి మహామతుల కగ్రాంతమ్ము మేలుగూర్చెడిసామి! మేలుకొనుము
కురుమూర్తిశైలరాడ్గుహలోన వసియించు లీలజూపెడిసామి! మేలుకొనుము
స్వారాజుఁబోలు సీతారామమేదినీపాలు నేలెడిసామి! మేలుకొనుము
ఎదయందుఁ గలుములు వెదఁజల్లు కడలిరాచూలిఁ దాల్చినసామి! మేలుకొనుము

తే. గీ. అనుచు వైతాళికజనం బుదారమధుర
వచనరచనలఁ గొనియాడ వారిజాక్షుఁ
డనుపమానుఁ డనంతకళ్యాణగుణుఁడు
కురుమశిగిరీశ్వరుఁడు మేలుకొనియెనంత.

చ. తనతలలో జనించిన యుదారమణిం దలపై ధరించి వే
చని గజరాజరక్షకుఁడు శౌరికిఁ గానుకనీఁదలంచెనో
యన నొకవెండికుండ శిరమందు ధరించి సరోజనేత్రిమ
జ్జనమున కేగి తెచ్చెను గజమ్మది పుష్కరిణీజలమ్ములన్. ౬౦

చ. రజనికుమారు నొక్కనిఁ జరాలున నేగుచు డించిపోయె నీ
రజనిమగండు, దీనికిఁ గరం బహితుం డతఁ డేచునంచుఁ దా
గజమును జూచి భ్రాంతివడి కల్వలరాయఁడు ద్రోవ వచ్చెనా
రజతఘటం బెసంగెఁ గరిరాజుశిరమ్మున మేల్ హొరంగునన్. ౬౧

క. కించిద్వికసితనవకలికాంచత్తులసీదళముల నర్చకతతి గా
ఢించెను లక్ష్మీశులనో దంచితపదకమలముల కనంతసపర్యల్. ౬౨

చ. చరమధరాధరంబునకు సన్నిధిలో నొకయింతెదవ్యునన్
సరసజమిత్రుఁ డుండఁ దిరునాళ్లకు వచ్చినభక్తకోటిపైఁ
గరుణదలిర్పఁగా దితిజకాలుఁడు తత్కృతపాపయామినీ
చరులను ద్రుంపనంపెననఁ జక్రము తద్గుహనుండి వెల్వడెన్. ౬౩

క. ధూతసహస్రారంబు, సమేతసహస్రారమునయి యెసఁగెడిచక్రం
బేతెంచె యథాపూర్వపు రీతి న్వేవేగఁ బుష్కరిణియొడ్డునకున్. ౬౪

క. హరికరసంగతిచేత విధురమై చక్రంబు వితతతోషం బల పు
ష్కరిణికిఁగావించుట యబ్బురమే చూడంగ నిది యపూర్వమె జగతిన్. ౬౫

తే.గీ. శ్రీనివాసకరాబ్జమైత్రిని సమాను
లయ్యుఁ జకోరశతామరసాప్తు లెలమిఁ
దగ నపశ్చిమపశ్చిమనగవరేశ
సన్నిధుల కేగుదెంచు టాశ్చర్య మరయ. ౮౬

చ. హరికరవాసభాసురతనంది చెలంగెడి చక్రరాజముం
గరము పరిత్యజించి ననుఁ గాంతురెయంచు నసూయచేత నా
హరిపదవాసమంది యధమాత్మతఁ గాంచిన చక్రిరాజు దా
నరిగెను బశ్చిమాద్రికి; బలాఢ్యులు దుర్బలబాధకుల్గదా ! ౮౭

చ. అరియగు చక్రముం గని యహస్కరుఁ డేగెన నేగుఁగాక, నే
దరమును గాంచనేల తదధస్థితవర్ణమనోహరాకృతిఁ
బొరసియునంచుఁ జందురుఁ డపూర్వదిశాతరుణీలలాటభా
సురతరహీరభూషణము సొంపునఁ దా నుదయించె నింపుగఁ. ౮౮

చ. కనుఁగొని ధాత యభ్రఫలకమ్మునఁ దా సితపద్మమఁ శలా
కనుగొని యెంతయుఁ దనదు కౌశలమొప్ప సుదృగ్వితానముఁ
దనుపఁగఁ గామవృత్తము గణక్రమముం గొని పర్యటింప వా
సిన గురురేఖయోయనఁగ శీతకరోజ్జ్వలరేఖ రాజిలెఁ. ౮౯

సీ. చతురాననుండు మేచకరుచిఁడగు వియత్పత్రమ్మునం దంధతమసమషిని
గొని వేడ్కమెఱయంగఁ 'గుమూర్తిగిరినాథసరసనఖరజిత శ్చంద్ర'యనుచు
వ్రాయఁగా, నాద్యక్షరములపై మసి యాఁపిపోయెను, జిగురున వ్రాయఁబడిన
వ్రావడికిని విసర్గకునుపై మషి యధికమ్ముగాఁ బడి తడిగాఁజెలంగ

తే.గీ. నంత నభ్రికరజము పై నదిమె ననఁగఁ
బ్రిక్కలో రెండు చిన్ని తారకలు దనర
బొలసితకరరేఖ యభ్రమ్మునందుఁ
గన్నుఁదోయికి సానందగరిమ నించె. ౯౦

తే.గీ. చిలువరావారువము నెక్కు శ్రీనివాసుఁ
డనుచు సంతోషదంతురితాంతరంగు
లగుచు నంగజసములైనయమరు లదిరి
శృంగముల నల్లడల నధిష్ఠించి రెలమి. ౯౧

వ. అట్టిసమయమ్మున 'నపారకృపాకరుండగు నక్కురుమతిస్వామి మదీయగిరివరశిరో మణియగు శ్రీనివాసు దివ్యోత్సవంబు భవ్యంబగుచుండ గాఢాంధకారబంధు రంబగు పాతాళమ్మున వసింపనేల? యచటికిఁ జని తదీయమహోత్సవరీతిని రీతిగా నవలోకించి భక్తావళీగీయమానంబులగు తదీయదివ్యస్తుతు లాకర్ణించి నయనసహస్రతయ యుగళంబు సఫలంబొనర్తు'నని తుషారగిరినిందాకరమ్ములగు నిజదీప్తి పరంపరలు దశదిశల వెలుఁగ ధరణీతలంబు పగుల్చుకొనివచ్చిన శేషాహి యనఁదగు శేషవాహనమ్మునఁ బరివారజనమ్మ్ర నిజభవనద్వారావనీ తలమ్మునకుఁ దోడ్కొనిరా నది యధిష్ఠించి నిజభగినియగు హేమవత్తనయవాస రమ్మున దివ్యోత్సవసంగతుండైన యల్లుండగు సింధుజాకాంతుండు నిఖిలజగదా నందవాదాన్యకంబు వహియించెనను వాత్సల్యంబునఁ దుంగతరాంతరంగయగు గంగానది యప్పనంబుగాఁ బంపిన వీచీద్వయంబనఁదగు చామరద్వయం బిరు ప్రక్కలఁ దనర, నిజాధినాథశేషవాహనోత్సవంబు విలోకింప రసాతలమ్ము నుండి వచ్చి విలోలఫణామణీరుచులగుచు నటునిటుఁ దిరుగు దర్వీకరంబులనఁదగు కోఁగడలు ధరించి పరిచారకులు పరివేష్టింప, మున్ను మన్నామకుండగు వనుదే వున కపకారం బొనర్చిన కంసుం జంపిన పురుషోత్తముఁ డితఁడని పరిశంసించు చందమ్మున సానకదుందుభి బృందమ్మ్ర లమందారవంబు సంధింప భక్తబృందమ్ముల సానందకందళితుల నొనర్చుచు మందమందగిరినిర్ఝరశీకరకిశోరకితమారుతకిశోరసేవ నపరిముషితవ్యాయామాయాసుఁడగుచు గిరిశిరమ్మునుండి దశమీవేదికడకు వచ్చి యచటఁ గొంతదడవు సపర్యలం గ్రహించి మరల గిరిశిరమ్మునకుం జని వదన జితచందిరయుఁ గచనిర్జితేందిందిరయునగు నిందిరాదేవితో జగత్సుందరుం డగుచు నిజమందిరాయితకందరాంతరాళంబు ప్రవేశించుటయు.

తే.గీ. ననుఁ గృపారసగరిమఁ బోవనముఁజేయు
తోయజాక్షుం డటంచుఁ జతుర్థదినము
వచ్చె, శేషావనీధరవల్లభునకు
శూద్రకృప యొక్కుడని మునీశులు వచించ్రతు. గ-కే

మ. అరికాంతిక్ గరముక్ దిరస్కృతుఁడనే సైయుండి రాకున్న వా
సరసాధత్వము పోవుఁగావున నపశ్యంబుక్ స్వకార్యంబు త
త్పరులౌవారలు వీడరంచు రవి యర్థంబర్థమైయొప్ప బిం
బరుచిక్ గన్పడఁజేసె లజ్జయు మనోవైక్లబ్యముంజొప్పడక్. గ-శ

తే. గీ. గజముఖుని వాసరంబిది గాన దీని
గజవదనుఁ డుత్సవమ్ముచే గారవించు

ననెడి సంతోషమునఁబోలె నపుడు గజము
మజ్జనఘటంబు గొనితెచ్చె మాధవునకు. ౯౫

చ. తన కరులైన మత్స్యములు దాల్చెడు నీకరికుంభమంచు నీ
ష్యానుగొని యాకసంబు డిగి చయ్యన దానిఁ బగుల్చనిచ్చ ప
చ్చిన పెనురిక్కయోయనఁగఁ జెన్నలరారెడు వెండికుండ గ్ర
క్కున ధరియించి వచ్చె వరకుంజర మాహరిమజ్జనార్థమై. ౯౬

క. కురుమతిశిఖిరాగ్నిము ద్భాస్వరభాస్కరకరనికరవిభాభానురమై
కరమలర హరియు నర్చకకరకృతపూజలను మోదగరిమ వహించెక్క. ౯౭

ఉ. శ్రీనిలయోత్సవమ్మ నిటు చెన్నలరార నుమాళిరుద్ధమై
యీనగ మొప్పెనంచు జనులెంచ రుషత్ గమలాక్షుఁడంపె నా
గా నరిగెక్క గుహక్ విడిచి గ్రిక్కునఁ జక్రవరంబు, సూన్యతా
సూన్యతవాగ్విచేచనము చొప్పడ నీయదు కోప మక్కటా. ౯౮

చ. మునుపు సమాహితార్థమును బొందమి రోషముఁజెందియున్న యం
జనతనయుండు నేఁడు విలసద్గతినొప్పఁగలాఁడు నన్ను ద్రిం
గునో మటియేమొ పండనెడి కోరిక లీరిక లెత్తనంచు నో
య్యనఁ జరమాబ్ధిలో మునిఁగె నంబుజనీపతి భీతిగ్రిమ్మఁగన్. ౯౯

తే. గీ. మిత్రుఁడగు భాస్కరుం డస్తమించె వైరి
యైనచంద్రుండు పచ్చనటంచు భీతి
పుష్కరిణినుండి హరికరపుష్కరంబుఁ
జేరి చక్రింబు మోదంబుఁ జెందుటరుదె. ౧౦౦

వ. తదనంతరమ్మున హనుమన్మహోత్సవసూచకంబులును, వర్తులతరపుష్కరఘటిత
ధవళాజినంబులును నగు దుందుభులు స్వకీయరూపసౌభాగ్యహరుండగు శీతక
రుండు నేఁడు తనుత్వంబెనసియుండెనని సంగరమ్మునకుఁ బిలుచుభంగి నభంగురా
రవంబులఁ జెలంగ, మున్నంజనాచలకూటమ్మున భవద్వికీర్ణంబగు వరంబునం బొడ
మినబాలుం డితఁ డితనిం బరిపాలింపుమని యంజనచే సమర్పింపఁబడిన భంగి
నున్నవాఁడును, బురస్సముచ్ఛ్రితవర్తులాపాటలనాసికోష్ఠాధరచుబుకమండలుం
డగు కతనఁ దనశైశవంబున నపాస్తమనోరథుండగుటచే నిపుడు తదవమానంబు
డలఁచుకొనిబాలభానుం గబళించుభంగినున్నవాఁడును; హరీశ్వరత్వంబుఁ బ్రకటిం

పనోయనఁ బింగళతరంబులగు లోచనంబుల మనశ్శిలాపాటలశిఖరప్రభూఢ
వైడూర్యద్వయం బగు గిరిం బురణించు వాఁడును, దారాధిపనిగ్రహప్రముదిత హృ
దయుండనగు నాయెదుట నీ తారాధిపుఁడన నెంతవాఁడని యీసునఁ జంద్రుని
గబళించు తతి నధరప్రాంతవినిర్గతంబులును వికలంబులునగు తచ్ఛకలంబులునాఁ
దగు కోఱలును, రమణీయ ప్రవాళచాయాదంబగు వదనంబును బొప్పడుకతన నుభ
యతోదృశ్యమానశృంగచంద్రికాభాగపిధాన కృత్సంధ్యాంబుదాలంకృతం
బగు గిరి ననుకరించువాఁడును, జలనిధిం దాఁటునెడ నాకసంబున సరభసగతి
వశంబునం గళమ్మునఁ దగులుకొని యిప్పటికిం జొప్పడు నక్షత్రమాలికనాఁదగు
నక్షత్రమాలికచే మందప్రసరనిర్ఝరరమణీయంబగు ధరణీధరంబు నీసడించువాఁ
డును, నిజనందనుఁడగు సుగ్రీవుకార్యంబు నిర్వహించెనను వాత్సల్యంబుచే
శిరంబు మూర్కొనుచున్న సహస్రకిరణుం డనఁ దగు కిరీటమ్మును గ్రొఁగిలించు
కొనుచున్న యతని కరంబులనఁదగు హారంబులును గలిగి యలరువాఁడును, సమర
సమయమ్మున నిరంతరదురితభరితచరితనిశాచరచరణవ్యతికరంబు సయితము
సంభవించెఁ దద్దురితంబు శ్రీనివాసశరదుదితదినకరకరనికరవ్యతికరపరిఫుల్ల సరసిజ
తల్లజదౌర్లాక్ష్యనిర్లోడనమల్లచరణపల్లవయుగళసంసేవనమ్మునంజేసి పాపపద
మనుభఁగిఁ బురఃప్రసారితంబులగుకరతలంబుల నాభాగ్యం బింత యొప్పనేయని
యభినయించుభంగి నెసంగువాఁడును, గాంచనవసనపరికలితసంవ్యానుండగుకతన
నితండు మన్నాగుండు కాఁగలాఁడని కుతుకమ్మున సరస్వత్యంశభవయగు నదిచేఁ
గ్రొఁగిలింపఁబడినభంగిఁ జెలంగువాఁడును,బశ్చాన్నికుంచితపురఃప్రసారితాకుంచిత
సవ్యదక్షిణజానువుల నూనుకతన వామభాగం బపురస్కరణీయంబు, దక్షిణభాగం
బు పురస్కరణీయంబని తదౌచిత్యానౌచిత్యచాతురిం బ్రికటించు భంగి నొప్పువాఁ
డును, మామకీనజీవనంబగు సమీరుని కుమారుం డీతఁడని వాత్సల్యంబున శరీర
పశ్చార్ధంబు నామస్తకంబు పరిమృశించు వానుకీయోయనఁ దగి స్నిగ్ధేశాలవాల
నిరంకుశోజ్జృంభితోపఘ్న సమాశ్రియకాతుకోజ్జృంభితానివార్యశౌర్యలతాశంక
నంకురింపంజేయు వాలధిమండలమ్మునఁ బ్రికాశించువాఁడును, వలయీ
భూతవాలాగ్రరాజితమకుటాగ్రమ్మునంబొల్చుకతనఁ గురుమూర్తి శిఖర శేఖరమణి
యగు శ్రీనివాసు నాశ్రయించిన వారికి భయం బెన్నఁటికిని నెచ్చోటనైన సం
భవింపనేరదని చక్రంబు శిరంబునం దిడుకొని ప్రమాణంబొనర్చుభంగిఁ దనర్చు
వాఁడును, మూర్తిమంతంబగు పరితాపరాశినాఁ దగువాఁడును, భగవంతుండును
నగు హనుమంతు నధిష్ఠించి మదీయకులతిలకుండగు శ్రీరామునకు సాహాయ్యకం
బొనరింపఁ బోరావారంబు దాఁటిన మహామహుండితఁడని తదుత్సవంబుఁ జూచు
టకు నిజరుచినిగ్రహణవిగ్రహచణంబగు భగవద్విగ్రహంబు విలోకించి జూ
తావమానయుం బోలె నధప్రసారిణియు నిజతనూజయు నగు కాళింది తోడను
దదుద్వహనవత్సలయుంబోలె వెన్నంటివచ్చిన ఛాయతోడను జనుదెంచిన సహ

సర్వికిరణుండునాఁదగు నిందర్వినీలమణిమయయష్టివిరాజమా నసచ్ఛాయమణిమ
యాతపత్రంబు శీర్ష భాగమ్మునం దనర, మున్ను రామకార్యనిర్వాహత్వరాయత్త
చిత్తుండగుట నంతరవస్థానం బనుచితంబని హనుమంతుండు మత్కృతసపర్యలు
గ్రహింపక చనియె నాతనియుత్సవంబు నేఁడు సంప్రాప్తంబయ్యెఁగదా యని
సాదరుండై రత్నాకరుండు పంపిన మౌక్తికపుంజంబులు నాఁదగు చామరం
బులయుఁ బృథులరత్నంబులునాఁ దగు దీపంబులయుఁ గాంతులు యామినీకళిం
దవందనకు గంగాసరస్వతిసంగమంబు సంపాదింప గిరిఁ శిఖరంబునుండి దిగి
యపారకృపారసబంధురుండగు నాశ్రీనివాసుండు కొంత తడవు దశమీవేదిక
యందు యథాపూర్వంబుగా నంగీకృతసపర్యుండయి మరల నగ్గిరివరం బధిష్ఠించి
బహునుందరంభగు నిజకందరాంతరాళంబున్నకు వ్వేంచేయుటయు.

తే. గీ. తెలియనేరక రోఁ జతుర్థినమున
విధునిసంసేవనంబు గావించియుంటి,
నేమి యపవాద మూఁడునోయింకఁ నాక
టంచు ఛత్రింబు సంకోచమందె నంత. ౧౦౨

తే. గీ. తారలను నభ్రవార్ధిడిండీరచయము
లవి యుషఃకాలమారుతహతి నడంగెఁ,
గాకయుండినఁ బ్రత్యూషకాలమందు
నొక్కఁడేనియుఁ గనుపడకుండుఁ బెట్లు ౧౦౩

ఇది శ్రీకింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
నాంధ్రీకృతంబగు శ్రీనివాసవిలాసమ్మున
ద్వితీయోల్లాసము సంపూర్ణము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రీనివాసవిలాసము

తృతీయాశ్వాసము



చమిఁ దదధినాథసర్వవిభుశిరము
వంచెసంగెడి మణియన నర్క-మండ
లం బుదయమంది యుదయాచలమునకుఁదగు
నవమణికిరీటభూషణోన్నతి వహించె. ౧

మ. కరికుంభద్వయిఁ జీరనట్టినను లోకంబేలొకో యూరకే
హరియించు న్వచియించునంచు శశి తత్సార్థక్యసంప్రాప్తికై
పరఁగన్నెల్లెనొనాఁగ సద్రజతకుంభమ్ముక్ దలంద్రాల్చి యు
క్కు-రుమత్యాలయ మజ్జనమ్మునకునై కుంభీంద్రమొప్పెన్ వెసన్. ౨

మ. హరిఁ బూజించుటకై సురేంద్రమణిదీవ్యత్కాంతినొప్పారు పు
ష్క-రిణీనీరముపంపఁ బెన్బుడగ శీర్షమ్మందునందాల్చి యు
క్కు-అమై పచ్చ తరంగమోయనఁగ నాగస్వామిశీర్షమ్మునన్
వరచంద్రోజ్జ్వలపూర్ణకాప్యకలశన్ దాఁదాల్చి తెచ్చెన్వెసన్. ౩

వ. అంతఁ గురుమతిగిరిపతికరుణాకటాక్షసుధారుచినిరంతరపరిపూర్ణముక్కరపంక
పయఃపారావారరాకానుధాకరాయితుండును సోమావనీపాలబాలుండును నగు
సీతారామభూపాలుండు భక్తజనపరికల్పితౌషసికసపర్యాచర్యామర్యాదాపర్యా
ప్తాశ్చర్యుండగుచుఁ గురుమూర్త్యాహార్యధుర్యుండగు శ్రీనివాసుండు గురువిహారం
బంగీకరించుటకునున్న మదీయకులదైవతంబును దేవతాచక్రవర్తి యయినగు కురుమూ
ర్తిస్వామి మహోత్సవం బవలోకింపవేతెంచిన జనంబులకు భోజనంబులకుఁ

దగు సత్రంబు పరివర్తనీయంబనితలఁచి పురుషోత్తమక్షేంకర్యమ్మునకుఁ దదుచి
తుఁడై ప్రేషణీయుండని యూహించెనోయనఁ బురుషోత్తమరామాభిధుండగు
నొక యధ్యక్షు నియమించుటయు నతండు. ర

సీ. తదుపత్యకాప్రాంతతలభాసమానంబు దివ్యవాపీసరోదీపితంబు
నింబజంబీరకదంబాదితరుయుతోపవనంబుసైన యంబాపురంబు
నందు సత్రిపార్శ్వంతమం దనేకులు లేఖకులు చుట్టువారఁగఁ గూరుచుండి
ఆరసి నియమింప నంతటఁ దగుభృత్యవర్గమ్ము లెల్ల నవారితముగ

తే. గీ. గోనులను విప్పి బియ్యంబు కొంతవట్టు
రాసులనుజేయ నవి తుషారగిరికిని సు
తులో యనంగను సెంతయుఁ జెలువుమీఱి
కనుఁగొనెడివారి కానందగరిమనించె. ఱ

వ. మఱియుఁ బిటకమ్ములచే నెత్తి తత్తద్రవ్యంబుల ననేకభాండంబులం బోయుచు
ముద్దదళమ్ములం దెచ్చుచుఁ జణకదళరాసు లపనయించుచు రాజమాషంబు లున్న
యించుచు సర్షపమ్ముల నొసంగుచు లవణరాసులం గ్రహించుచు మరిచమ్ముల
సంగ్రహించుచు గుడరాసులు స్థాపించుచు మరిచకాటవవికృతమ్ములుగాకుండ
గోధూమపిష్టరాసులు దూరమ్మునం బెట్టుచు దర్వ్యాంతరపూరణమ్మునకై రిక్త వ
సనప్రసేవికాకదంబంబుల నావల కందిచ్చుచు రిక్తకుతూహతులం దెచ్చి వంచి
కొన్నింటి నాజ్యపూరంబుచేతను, మఱికొన్నింటిఁ జైలంబుచేతను నిండించుచు
ననేకు లనేకపరికారమ్ములం జెలరంగుచున్నంత. ఓ

తే. గీ. మాకు వేగ మొసంగుఁడు, మాకు వేగ
మీయుఁడని కొంద ఱుద్ధతి నేగుదేర
నాకుఁ దందరయున్న దెంతయును నాకు
ముందిదుమటించు నొక్కఁడు మొత్తివెట్టు. ఙ

తే. గీ. అంత వేఱొక్కభూసురుం డరుగుదెంచి
యెంతకాలము తాళుదు, నేల సమయ
మీరు తరతమభావమ్ము లెఱుఁగ, నేను
భూపుతోఁడఁ బెప్పనటించు భుజములూఁచు. ఞ

ఁవందబార్హిహ్మణులకుఁ జాలు పాతర్కికుఁ దగినతండులములు దగినవ్యంజ
ఐలతో మునుమున్న నాకి' మ్మనునొకండు వేఱొకఁడంత నవ్వి ప్రక్కఁజూచి
ఏందఱకన్న నీయతిశయంబే' మని ప్రతికూలభాషలు పలుకునంత
ఎదటివాఁ 'డొకారొర ముందునువెన్కయుఁజూడ కుద్ధతి నిట్టులాడ నీకు

తే. గీ. నెవ్వఁ డధికారమిచ్చె, నన్నెవనిఁగాఁ ద
లంచితివి నోరుమూయింతు' నంచు లేచు
నంత, 'నుభయులు మాన్యులే పంత మేల'
యంచుఁ గొందఱు వారల ననునయింతు. ౬

తే. గీ. మరలఁబ్రోలుచునున్నాఁడు మూనఁడీ దు
రాత్మకుఁడు మీరలెల్ల నన్ననునయింప
నూరకుంటినిగాదె వీఁడూరకుండె
నేయని మొదటియతఁ డను నింతలోన. ౧౦

ాజేంద్రునికిర్తి మేము విని పేర్మించూడ గోదావరీ
ప్రాంతమునుండి వచ్చితిమి మాదేహమ్ము శుష్కించె తీ
ర్థరంబుం గడుఁజెందియుంటి మశనార్థంబిత్తురో యీయరో
రం డిండని రందుఁ గొందఱు రుషావేశోద్ధతుల్ బార్హిహ్మణుల్. ౧౧

తట వారించూచి మీరెందఱని దాక్షిణాత్య లడిగిన మే మేఁబదిమందియని
ప్పి మీరెందఱనియడిగిన దాక్షిణాత్యులను మేము మూఁడువందలమందియని
ప్పటయు మొదటివారు 'చూడుఁడిది యసత్యము వీరు ముప్పది మందివచ్చి
ూఁడువందలమందియనిచెప్పెద'రని వారిమర్మంబు బైటఁబెట్టి, దాక్షిణాత్య
ోదురార్తులారా! మీరుమాత్రము నిజముగా నేఁబదిమందివచ్చితిరే' యని
ాక్షేపింప గోదావరితీరస్థు లిట్లనిరి. ౧౨

ందఱు గేహమందు మరికొందఱు పుష్కరిణీతటమ్మునం
ందఱు కుర్మతీర్థునికొవెలలో నరపాలుసన్నిధిన్
ందఱు మూటలున్నకడ కొందఱునుండిరి మిమ్ముఁబోలి మూ
ం దన్యతపస్విచోరుఁ డొకఁడైనను నుండఁడు నిక్కమిక్కథల్. ౧౩

ఆ. వె. అనిన దాక్షిణాత్యుఁ లహాహా! మీమాటలు
సమ్మతమును నసత్యసరణులనిన

సయిత మనుటనే యసత్యాలు దాక్షిణా
త్యులని మధ్యవారు పలికి నగిరి. ౧౪

తే. గీ. నిక్కమగుఁగాక యన్యతమై నెగడుఁగాక
విప్రుల కొసంగుటయె మన విభునిసెలపు,
గాననొసఁగుఁడు స్వేచ్ఛాప్రకారముగ న
టంచుఁ గొండొకయధికారి యూనతిచ్చె ౧౫

వ. ఇట్లానతిచ్చిన పడేను పదాఱు యిరువది ముప్పదియటంచుఁ గుంచన్ములు లెక్క వెట్టుచు భృత్యులు విప్రులకుఁ గొలిచియిచ్చుచుండఁ గొందఱు విప్రులు 'మేము బ్రాహ్మణులము కుంచన్ము లనుకూలమ్ముకా నిండింపుఁ'డని భృత్యులం బ్రార్థించుచుండిరి. భృత్యులును 'వేవేగఁ గైకొనుఁడు, గైకొనుఁడింకను వచ్చువార లనేకులుగల'రని యొసంగుచుండునెడఁ గొందఱు తండులాన్యయనమ్మున కేమియుం దెచ్చుకొనలేదని యటునిటుంజూచుచుండ మఱికొందఱు 'మీరు చాందసుల రటుండుం'డని వారి వారించి, తమయుత్తరీయంబులు పఱచి తండులమ్ములఁ గ్రహించుచుండి, రంతలోన మఱికొందఱు భటరాజులువచ్చి 'మోదకార్హంబగు సామగ్రి మాకొసంగుటకు రాజుగా రానతిచ్చిరిగావున మాకట్లనుగ్రహింపుఁ'డని నుతించుచుండ వారింజూచి విప్రు 'లో దుర్మార్గులారా! బ్రాహ్మణులకుం బోలె మీకును మోదకంబులా! మీతాతముత్తాతల నాఁడెన్నఁడేని మోదకమ్ము నొసఁగుమురే? సూపాన్నలాభమాత్రమ్మునకె బ్రతికినవా'రని ధిక్కరించు చుండి రట్టిరొడ. ౧౬

శా. ఆయావస్తువులఁ గ్రహించుటకునై యందంద వారాంగనల్
డాయంబోవుడుఁ గొంపఱగ్రజవిటుల్ 'దొడవ్వుల న్నిల్వుఁ డీ
లా! యీలాగున మీఁదికేగు టిదిమేలా'యంచు వారించున
ట్లాయజ్ఞాతులగుబ్బలఁ దడవి మోదాయత్తులై రెంతయున్. ౧౭

తే. గీ. మఱియుఁ గొందఱిదేమి సమ్మర్దమనుచు
మూగఁ మేర్పడఁజేసెడి మూఢ్కి వార
నళిననేత్రుల నాలింగనంబొనర్చి
సంతసించిరి జన్మంబు సొంపులమను చు. ౧౮

చ. 'అసమయమందువచ్చితి రహో మఱుఁ బోలియు మీరుఁగూడ నో
బిసరుహనేత్రలార ! యిటఁ బేదరికమ్మున కాటపట్టులై

పసఁజెడఁగొట్టుకొంట తగవా'యని లాలనజేయుభంగి దు
ర్వ్యసనమెసంగఁ దచ్చుబుకపాళి గ్రిసిఁంచిరి గొంచఱిగ్రిఱుల్. ౧౯

ఊ. ఆయతమైన యాసరసిజాక్షులవేణినిఁగాంచి యొక్కఁగాళి
మేయకుఁ డెంతయుఁ భయముమేకొన 'నల్లఁ దె నల్లతాళ్చిఁచు బో
బో'యని కోఁతిగంతులిడుపోలిక దూరము పాఱిపోయి 'య
మ్మా! యిది నీదు కడ్పుచల'వంచు నుతించెను గంపమానుఁడై. ౨౦

ఊ. నూటలువేయు నేల యొకమాటకు మూటలుగోరునట్టిగో
బోటుల కొక్కఁగవ్వయును బోకడవెట్టక రెంతయుఁ నిరా
ఘాటముగాఁ బదీయకుచఘట్టనమాదిగఁ దత్ప్రసంగసం
గాటనవుబ్బె నచ్చోటను గాటముగా విటవిప్రకోటికిఁ. ౨౧

వ. అంతట రాజతురంగంబుల కభ్యాసార్థంబు కుఱుద్దంబులు తేతెమ్మని రాజభటులు
నిర్లక్ష్యంబుగఁ దత్తఱపెట్టుచుండ 'నిప్పుడ వచ్చితిమి మన్నింకించుక చూడుఁ'డని
జీర్ణవస్త్రకలితకేశులగు వృషభాజీవులు చర్చరీవాద్యమ్ములు వాయించుచుండ, నం
తటనధికారియొకండు కింకరులంబిలిచి 'యిదియిట్లుండుఁ గాక వేళవారముంజూ
డు' మనిన వాఁడును వల్లెయని భుజమ్మ్యుల బనసంఘమ్ము వెలువరించుచుం బోవు
చుండ మరలఁ బిలిచి 'యోరి పిచ్చివాఁడ! యేడఁబోగెద'వని యడుగుటయు, వాఁడు
వేశ్యాజనానయనమ్మునకై వేళవారమ్మునకుం బోయెదనని పలుకుటయు, నధికారి
నాసికాగ్రిమ్మునఁ గేలుంగీలించి 'యద్దిరే! లోకమ్మున వేశ్యలయెడ మనుజుల
కింతటిప్రీతియొప్పునే చాలుఁజాలు రామభద్రకాద్యుపస్కరముంజూడుమని
యాజ్ఞాపించిన నెగిరియెగిరిపడుచు వేశ్యాజనానయనమునకుం బరుగెత్తుచుం
టివా?' యసనిన డిల్లపోవునవ్వానింగాంచి నవ్వువారునుసై చెలంగి రట్టియెడ
మఱికొందఱు. ౨౨

సీ. ఆర్ద్రికంబడుగ ఘుర్మార్ద్రికంబగు జనసంచయంబనుచు భ్రమించువారు
శృంగబేరమ్ము నాకిమ్మన గంగాతటినియొడ్డునకు నేగుమనెడివారు
విశ్వ మిమ్మన నున్నవిపుర్లగతియేమి యంతయు నీకీయ ననెడివారు
విశ్వభేషజమన్న నశ్వీను లిచ్చెద రమరావతికి నేగుమనెడివారు

తే. గీ. నాగరంబిమ్మనిన నిటఁ నాగరంబ
యఖిల మారణ్యకంబులే దనెడువారు

భుంజియిమ్మన నింతేల కంభశోష
పుచ్చుకో మిమ్మ చ్చెదనటంచు నిచ్చువారు. ౨౩

తే. గీ. ఇచ్చి 'నీదగుపాండిత్య మిచటఁజూప
వలెనె, మెఱపలనె యీకీర్తిఁబట్టికిత్తె
యష్ట నినుఁ బంపుదుముగదా యనుచు నిట్లు
ప్రైన' నని పంపువారలు నైరి, మఱియు. - ౨౪

సీ. తండులమ్ములు ప్రూగఖండంబులు గుడంబు చణకముల్ పేరకసర్పపములు
పసుపు బియ్యముపిండి ఫాణితంబుగు నాకకోశఖండమ్ములు ఘృతము రాజ
మాషమ్ము లాదియశేషపదార్థముల్ కొంద అచ్చటివారు కొల్లఁగొనుచు
పడుచు లేచుచు మేను దుడుముకొంచును డిల్లపడుచు నెంతయుభీతి పరగులిడుచు

తే. గీ. నేటి కేఁడాదిసరిపడు నివియటంచు
సంతసించుచుఁ దమతమ సదనములను
నిండఁగాఁజేసికొన్నను నిలిచియున్న
తత్తదమితపదార్థముల్ తఱుగవాయె. ౨౫

సీ. చెవులు చిల్లులుకోవఁజేయఁజాలెడు చర్చకీవాద్యరవ మొక్కఁకేవఁ దనర
నంతరంగము పరిమోదాబ్ధిముంచెడి మృదంగధ్వాన మొక్కచక్కటిఁ జెలంగఁ
జీకాకుపుట్టింపఁజేసెడి డమరుచ్ఛటచ్ఛటధ్వని యొక్కటను నెసంగఁ
బండితపామరాపారమోదదమైన వాంశికస్వన మొక్కవంకనొలయ

తే. గీ. మఱియుఁ దాళాదికధ్వాన మహితమగుచు
నధికకోలాహలమ్ముగా నమరునచట
నొకరినొకటి లొకళ్ళకుఁ బ్రికటకేతి
వినఁబడకయుండునట్టి యవ్వేళయందు. ౨౬

వ. ఒకటి చేయుమన వేఱొకటి యొనర్చువారును లవణంబిమ్మన గుడంబిచ్చువారును
దైలంబిమ్మన నావాల్చిచ్చితిమే యనువారును రమ్మనిన దూరముగా బోవువారు
ను బొమ్మనిన దగ్గఱకు వచ్చువారును రామకంబిమ్మనఁ గమకంబు తటాకంబునఁ
గలదనువారును గుడమిగుడమన్నఁ జడుంజప్రు నీవేయని కలహించువారునైరి
మఱియు. ౨౭

[illegible] కొంతున వాటిదాని : [illegible]
బంత యెసంగుచుండి యుచిత [illegible]
భ్రాంతముజేసి చూపఁ జనుబంతులు మాకడలేవు పొండు రో
యింతులయిండ్లకంచు వచియించుచు నవ్వరి కొండయొయ్యెడన్. 29

చ. ఇట్లనేకు లనేకప్రకారమ్ములఁ జెలంగఁ బంచని మెసలు సస్తనిసఖుకు ననుప
ఖ్యాంతకోలాహలమ్ముగా నాసత్రప్రజేశంబు మనోకవివచనమ్ములకు సయితము
వర్ణింప నలక్ష్యంబయ్యె, వేయేల యయ్యెడ కరుదెంచిన వారలలో నమానితుం
డుగాని యలాలితుండుగాని యధిక్షిప్తుండుగాని యలబ్ధసామ్రగికుండుగాని య
సంపూర్ణమనోరథుండుగాని యసుదితానందుండుగాని లేఁడయ్యె. 30

చ. శరణనువారిఁబ్రోచుటకు శంకయొకింతయు లేకయొప్పు స
త్కృయణనెసంగి కుర్మతివగమ్మున భూసిలుశ్రీనివాసు న
బ్బురపుమహోత్సవంబు సురపూజ్యముగానిటులొప్పె, నద్భుతా
కరుఁ డురుకీర్తి దివ్యమతికాంతుఁడునౌ నరపాలుఁడుర్వినెఱ. 31

క. శ్రీరుచిరకురుమతీశ్వరకారుణ్యాకరుఁడు సుకవిగణమిత్రుఁడు సే
వారామన్యపాలుఁడు దానారయ నుంకించె నమ్మహామహుమహుఁడ్.

సీ. తనకరంగెడిభక్తజనుల కెంతయు సంతసం బిచ్చి కాపాడఁజాలువాఁడు
అనుపదమ్మును విబుధానీకములచేత బహుగమ్యముగ నుతింపఁబడువాఁడు
అహితభావమ్ముచే నాదరింపనివారిఁ బనిఁబూని క్షుణములోఁ దునుమువాఁడు
కడునపారంబైన కలుషపాథోరాశి దధియింప నావయ్యె ధనరువాఁడు

తే. గీ. ఎదురులేక జగమ్ముల నేలువాఁడు
కురుమతిగిరీంద్రమున నెలకొన్నవాఁడు
హరి ననుంభోరిచుఁగాకయటంచు మదిని
నతులొనర్చి నుతించె భూనాయకుండు. 32

మ. కవినాథార్చితసత్కృతిచ్ఛలలలత్కైన్యకనాభత్వనై
భవముంగాంచిన భోజరా జిపుడు దీప్తత్సత్కవీజ్ఞానన
ప్రవణత్వమ్మున సోమభూపసుతుఁడై ప్రాదుర్భవించె న్నిబం
బవునంచు న్నుతిఁజేసి రందఱు గుణైకాలంబు నాభూపతిన్. 33

మ. తదుదారత్వముచే జయింపఁబడి తత్కల్పాగ మస్రిమ్మ్రులన్
పదలున్ దా మకరందమన్నెపమునం, గంపించు మట్టు, న్మ్రరు

త్పదము ప్రాడదు, భీతిచే నెచటకేఁ బాఱంగనుంకించునో
యిదియంచుఁ హరి తాల్చె నేత్రముల వేయింటికిఁ దపోర్థమై.

సీ. సకలక్షితీశానసమ్మాననార్హుండు వనుమతీఖండధూర్వాహనచణుఁడు
శ్రీనివాసోల్బనశీర్షీక్షణాదరుం డత్యంతవిమఁకీర్త్యంచితుండు
ధర్మజ్ఞుఁడైనసీతారామనరపాలశేఖరనాజ్ఞఁబూజించుమంత్రి
సత్కము లొనరించు శాసనమును శిరంబులఁదాల్చి ఘటనర్గములఁ సముత్సు

తే. గీ. కత్వ మెుప్పార దివ్యమహత్త్వగరిమ
నెసఁగ భూలోకవైకుంఠమిదియనంగఁ
దనరు కుర్మతిగోత్రీయత్రకయి బయలు
వెడలి రొకపెట్టఁ దగ షేనవేలసంఖ్యఁ. :24

వ. ఇట్లుకదలి కురుమతిగిరిపతినిలయశ్రీనివాససేవాహేనాకభావాతిముదితఖ్యాతావా
మానఘమతి యగు సీతారామావనిపతి దుర్లంఘుంబగు నానతింజేసి ముచ్యమాన
తురంగమ్ములును, బద్ధ్యమానపట్టాణమ్ములును, న్యస్యమానఖిలీనమ్ములును, భూష్య
మాణమదానళంబులును, నుద్ధ్రియమాణ నళికంబులును, బ్రవిశ్యమానకంచుకంబు
లును, బ్రతిముచ్యమానసారసనంబులును, నాముచ్యమాన గైర్వేయకంబులును,
నుత్క్షిప్యమాణకాక్ష్యేయకంబులును, గృహ్యమాణాసిధేనుకంబులును, సహ్యమాన
శిరస్త్రాణాభరణంబులును, నారుహ్యమాణ రథంబులును, మహ్యమానఖేటకం
బులును, నర్త్యమానఘూటకంబులును, సజ్జీక్రియమాణోష్ట్రిమ్ములును, నుద్యమాన
రథమ్ములును, నుత్కంప్యమానకుంతమ్ములును, నుద్ధూయమానోత్కంపవసనమ్ము
లును, గ్రియమాణసింహనాదమ్ములును, గార్యమాణకరిగర్జితమ్ములును, జాల్యమాన
కశమ్ములును, వల్గ్యమానాజానేయమ్ములును, నిరుద్ధ్యమానవనాయుజమ్ములును,
నాస్ఫోట్యమానారట్టజమ్ములును, నాఘట్ట్యమాన జయదుందిభిచయమ్ములును
నాచ్ఛోట్యమానహస్తమ్ములును, నట్యమానకాంభోజమ్ములును, నావేష్ట్యమాన
శీర్షణ్యపటమ్ములును, విచేష్ట్యమానకలభమ్ములును, నున్నట్ట్యమానక్రమేళ
కమ్ములును, ధిక్కృతప్రతిభటకరటిఘటమ్ములును, నుజ్జృంభితప్రతాపచ్ఛటమ్ము
లును, యుద్ధరంగోన్నటమ్ములును, బహుధైర్య స్ఫుటమ్ములును, దుర్వారమదో
త్కటమ్ములును, యశోధనతదేకోత్కటమ్ములును, మదారుణాంతగ్మక్ప్ప
టమ్ములును, నత్యుద్భటమ్ములును, జటిలమ్ములునునగు ఘటపటలమ్ము లన్యోన్యం
బును వచించుకొను నట్టి ధమ్మ సొమ్మమ్మ తాగిను ముంచుము చేయుము
చెప్పుము రక్షింపుము గుర్తెఱుఁగుము విహరింపుము పరిపాలింపుము పర్యహరింపుము
హరింపు మనుమోదింపుము బయింపుము ధరింపు మెచ్చటికేగెదవు నిలువుము

భూపాలుం డెప్పుడు బయలువెడలు నేమిచేయుచున్నాఁ డెచ్చటనున్నాఁడిప్పుడ
బయలువెడలె నవకాశంబులే' దను నానావిధవచనంబుల ధిక్కృతామరపురమ్మగు
నాత్మకూరుపురమ్ము కరమ్మ నినిడీక్షితంబయ్యెం.

మ. తను మున్నర్కసుతుండు మెచ్చుటకు సీతారాముఁ డంగుష్ఠమున
దనయంగమ్మునఁ బొన్పి మీటికను దత్కార్యంబొనర్పంగ లే
కిని దాఁబొందని యీమరాత్మ్మఁ డిట కేతేరం గతంబేమి యం
చును దాడించిరి దుందుభి న్బలుఁబు తత్ప్రక్షోణీశునాజ్ఞాపింపగన్. 32

సీ. మదయూక్షశాత్రవమండలదుర్మకర్దమభాస్కరైకపర్దనంబు
నిర్దయభటవర్గమర్దితఘనతరమర్దలనర్దనమానితంబు
పటుపటహపటలచటురావసమ్మేళనాంగీకరణనిధానాధిక్యతము
మేరుమందరముఖ్యధారుణీధరదరీగర్భనిక్షేపనగుర్భరంబు

తే. గీ. నైనమందుభినిధ్యాన మంత వినియె
దుర్మదారాతిసంఘసంనుక్షణుండు
వితతకార్యైకనిజపర్మభృత్సఖుండు
నైనశ్రీసోమభూమిపాలాత్మజుండు. 33

వ. తదనంతరమ్మున మారధిక్కారవ్యాపార పాకీనాకారుండును సంతోషితనిఖిలజన
వారుండును సంశ్రితకామప్రదాతయును సర్వాంగసుందరుండును నగు
సీతారామభూపాలుండు సింహాసనంబు డిగి, పరిజనంబు కరానలంబంబొ
సంగ, లంబమానబాహుండును గరకలితనుకుమారవస
నుండునగు నొక భృత్యుండు సవినయంబుగ దారిదెలుపఁ బ్రతి
పదమ్మునంగన్పట్టుహారల నెఱింగియు భటులెఱింగింప నెఱింగినవాఁడునుం
బోలె మానాధికగాంభీర్యంబునఁ దత్తద్దర్శనజనితకుతూహలంబు బయల్పడనీక
యవ్వారలం దగుకీర్తి మన్నించుచు మత్సనామకుండగు సోమభూపాలునందనుం
డితఁ డని తారకామకుటోపరిస్పృతుండై శిరంబు మూకొన్కొన మకుటోపరిభా
గంబున కేతెంచి సౌకుమార్యసౌందర్యవిలోకనవిపశితహృదయుండై కొగిలించు
కొన నొకకేలు గ్రిందికిసాచియున్న చంగుమండు నాఁదగు గజతమయదండహీర
ణ్మ్మయకలశమూక్తికగ్రథితపట్టసూత్రపర్యంతమాలకవిభూషితంబగు విశదాత
పత్రంబు మకుటోపరిభాగమ్మునం దనరఁ దత్తాదృశసౌందర్యానమానితుం డగు
కందర్పుఁ డప్పనంబుగాఁ బంపిన తురీయ బాణంబులగు నవమల్లికాకునుమపుంజం
బులు నాఁదగు చామరంబు లిరుపర్శ్వంబులఁజెలఁగ మజ్జనకుండగు రత్నాకరంబున

జనించిన బహువిధరత్నంబు లాత్మకూపుపురభూపాలాంతఃపురమ్మునం గలవు వానిం దెండని చంగుమం డానతీయ నిశాసమయంబుల వేవేగ జాలమార్గంబుల నచ్చటికింజని మ్రిచ్చిలి బహిఃపరికాశితంబులైనచో భటులు దండింతురను భయమ్మున లోనం దాఁచికొనియు, ముకురసదృశస్వచ్ఛకాంతులగుకతన నుదరాంతరదృశ్యమానాపహృతరత్ననికరంబులై పరికుపితకంచుకిబృందమ్ములచే నిగళితమ్ములగు సూక్ష్మతరతారకాపరివృతపృష్ఠులతారకాగణంబులు నాఁదగు నంతఃప్రకాశితదీపకోరకస్ఫటికఘుటికాసరవిసరపరికీర్ణవర్తులస్ఫటికపాత్రికలచే మనోహరమ్మును జతుఃపంచషడ్డళఘటితంబులగు దర్పణకమలంబులఁ బ్రతిఫలించిన మనుజుల ముఖంబు లనేకంబులు గలుగు కతనఁ జతుర్ముఖి పంచముఖి షణ్ముఖి ప్రముఖులందఱు నాయందయుందు, రే నీ నిఖిలలోకోత్తరసంపదంబోలుచుదాన నని ముకురనికరవిస్మరశుచిరుచివ్యాజమ్మున సకలలోకసంపదల నపహసించునది వోలె నెసంగునదియు, సర్వతఃప్రతిబద్ధవిపులముకురనికరంబుల నలరుకతన నంతఃప్రవిష్టులగు జనంబులకు మనముసయితము విశ్వరూపుల మైతిమొకోయను నాశ్చర్యంబొనర్పంజాలు నానేకవిహారగృహంబుల నిబిడీకృతంబును, శ్రేణీభూతరత్నఘటితంబయ్యు నిశ్రేణీభూతరత్నఘటితంబును, లసద్ద్వారలలనంబయ్యు విలసద్ద్వారలలనంబునునగు నాస్థానమంటపంబు గడిచి, రామునింబోలె పరశుభవచ్ఛ్రిధరంబును ధరణీధరచక్రవర్తింబోలె సానుగతకాంతనురమణీబృందంబును బృందారకేంద్రుంబోలె గారుత్మతపక్షకాంతస్థగితవజ్రింబును వజ్రింబునుం బోలె స్వరూపలావణ్యాభిఖ్యానుందరంబును సత్పురుషునిం బోలె ననంతరూపదర్శనానందిత సచ్చిత్తంబునునగు రాజమందిరపరిదేశంబు విలోకించుచుఁ బ్రభుమకక్ష్య నతిక్రమించి పురోవిరాజితంబును 'జనులారా! చూడుఁడతికర్కశతరంబగు నిద్దాని తోడనే కోమలాంగులయొక్కయు నూరుస్తంభంబులు తుఱితంబులగుచున్నవి మదీయభాగ్యంబింతయొప్పునే' యని సకలజనులకుంబ్రకటించుభంగి వివిధచిత్రశృంగారితంబగు శుంఢాదండంబు మాటిమాటికిఁ గదల్చుచున్నదియుఁ, గరపుష్కరాంచలనీరంధ్రనిష్ప్రీవ్యమానవిమలజలశీకరనికరంబులం బొల్చు కతనఁ దానును జామరాందోళనంబొనర్చు భంగింగాని లేక నిషాదికరకలితనిరంకుశాంకుశఘట్టనవేదనకుఁ సహింపక నిజజన్మభూమింగూడఁ బరిత్యజించి యెటకేనియుంబోవునిచ్చ నాసికావివరమార్గంబున బయలువెడలినముత్తియమ్ముల నాత్మజవాత్సల్యమ్మునంజేసి రాజసమీపమ్మునకు బొండని చిమ్ముచున్న భంగిం గాని యెసంగునదియు, వక్త్రిఘటితబాలచంద్రశృంగమ్ములు నాఁదగు దంతమ్ముల నలరునదియు, నిషాదిహస్తోదస్తసృణిఘట్టనసమయంబున మందమందధూయమానంబగు శిరమ్మునంబొల్చు కతన నవయౌవనోద్ధతవనితోషునతరకుచయుగళతౌల్యంబు మదీయకుంభయుగళంబులకుఁ జేకు రాఁగదాయని యనుమోదించు భంగిఁగన్పట్టుచున్నదియు, శశ్వదాందోళ్యమానకర్ణయుగళంబునంబొల్చు కతన నాజన్మశ్రీమంతుండగు సీతారా

మభూపాలుండు మదుపరివిద్యమానకనకమంటపనిషేవణంబొచరించిన తదీ కొం
చెమైన రవికరనికరవ్యతికరంబు గలిగినఁ బరిశ్రాంతి నొందుఁగదాయని తన్నివా
రణాధఁబు తాళవృంతచాలనం బభ్యసించు భంగినున్నదియుఁ, జకచకితకనకపరి
స్తోమభూషితపశ్చార్ధంబగు కతన శరత్సమయంబగుటంజేసి నిజపయిలగ్నునాఁగు నా
దర్శనజనితంబగు విరహంబున వికలాంతరంగంబులగు విద్యుల్లతాసముదయంబు
లచేఁ దమపల్లభుండనుభ్రమచే నాలింగింపఁబడిన పోలెఁనున్నదియు, పర్తులాగ్ర
లంబమూనపుచ్ఛంబుగ కతనఁ గటకభాగవల్మీకవినిర్గతవితతఫణాలంబమూనకృష్ణఫణి
సుందరంబగు మందరంబుం బురణించుచున్నదియు, సంతోషదంతురితంబును నగు
దంతీంద్రముంగాంచి పంచషంబులగుసదంబు లతిక్రమించి నంచెబ్బంచదంబు లమం
దారవంబున లలితరాగావళీకలితంబుగా జయజయశబ్దంబు లుచ్చరింప నాశీఃపూర్వ
కంబుగా భూసురప్రదత్తంబులును నక్షతజయంబులునునగు నక్షతచయంబులు కర
కంజంబున మంజులకింజల్కపుంజరుచి సంపాదింప, వినయవినమితోత్తమాంగుం
డగు కతన వదనచంద్రసాన్నిధ్యంబునంజేసి సంకుచితంబును భక్ష్యాన్నమితంబును
నగు నంజలిపద్మంబున నాభూసురుఁడు దగునీతి మన్నించుచు నధ్యక్షుల నీక్షిం
చుచు సైనికుల నాలోకించుచు నిజవిరోధియగు గజరాజు నీక్షించిన భయంబునం
బోలె సంకుచితంబులగు వాహినీసమున్మీలదంబుజముకుళంబులునాఁదగు వాహినీ
సమువంచితాంజలిపుంజంబుల నిజవదనచంద్రికాటూక్షచంద్రికాపరిసారంబున గా
ఢమకుళితంబులుగానొనర్చుచుఁ, బరిజనదత్తకరావలంబుండైదంతీంద్రనికటంబున
కేతెంచి కురుమూర్తిశ్రీనివానుని మనమ్మునం దలంచుచు, సుగుణసాంద్రుండును
మంత్రిచంద్రుండును శుభచర్యుండునునగు వెంకటరెడ్డిపర్యంగాంచి నావెను
వెంట నీవ యధిష్ఠింపనలయు ననియానతిచ్చి దంతీంద్రోపరినిబద్ధంబును మరక
తపరిచితశిఖరంబును మహానీలమణిజాలకజాలలాలితంబును శుంభచ్ఛాతకుంభస్త
భాగగుంభితజంభరిపుమణిరుచిసంభృతాంభోధరకదంబపరిభాడంబరంబును గలిత
రుచిమండలంబును నగు కనకమయమంటపమ్మును రజితనిశ్రేణికామార్గంబున
నధిష్ఠించె. ౫౯

క, పంకజనయనపదాంబుజ సంకలితమతియును గృతియు సరనుఁడునగు నా
వెంకటరెడ్డి గజంబును బొంకముగా నెక్కె భూమిపుంగవుఁవెన్నె. ౬౦

సీ. బ్రహ్మాండభాండమ్ము పగులఁబేయఁగఁజాలు నట్టి యుద్దండదండాభిఘూర్ణ
మున నతిస్ఫీతమ్ముగను భేరికాపటహచయమ్మువలన నత్యద్భుతముగ
బయలుదేరిన మహోధ్వానం బనూనహాహాఘోషయుక్తహస్తప్రశస్త
కరటిఘటానంతగర్జితాశ్వాభ్రితాతిస్థైర్యవైభవాతిప్రకృష్ట

తే. గీ. మై యఖండోదయంబయి యప్రమేయ
మై యవార్యమై యనంతమై సమస్త
హరిదశేషాంతరంబులయందు నిండి
మెండగుచు గండుమీఱి ప్రచండమయ్యె. ౮౦

సీ. అత్యుజ్జ్వలత్కాశాతికృతిపరివిధానప్రతిపదలసన్నాటకములు
విలసితాత్మీయనిశ్చలబలశాత్రవప్రకరమహామకోత్సాటకములు
సుస్థిరాకారభాసురఖురాహతిపరిపాటీధరాతలాస్ఫోటకములు
నిర్జరేశ్వరమహాదుర్జయోచ్చైశ్రవోధాటీవిశేషచపేటకములు

తే. గీ. అతివిచిత్రప్రకారకగతియుతములు
వివిధతరరత్నభూషణావేష్టితములు
స్ఫుటసటాచ్ఛటాత్యంతభాసురతరములు
సైనఘోటకములు నృత్యమాచరించె. ౮౨

చ. కటుతరదంతకుంతపరిఘట్టనకుట్టనముల్ ఘనాభముల్
చటుతరదండకుండలనశౌండతరంబు లతిప్రభాఢ్యముల్
పటుచతురంబు లుద్ధతశుభంబులునౌ తదిభప్రకాండరా
ట్పటలము లెల్లెడం బురినిఁ బర్వి హళాహళిఁజేసె నత్తఱిన్. ౮౩

తే. గీ. శ్రీనివాసునకుఁ బ్రొక్కసేనయన్వె
లఁదుక సాచిన తనభుజలతయనంగఁ
జెలఁగుసిడమును దాల్చి చెన్నలరునొక్క
కుంజరము ముంటనడిచె బల్కుతుక మెసఁగ. ౮౪

వ. దానివెనుక సాదికరకలితకనకకోణాహతిజనితటాంకారప్రశస్తయశఃపటహాయు
గళఘటితపల్యాణంబును జవవిజిత విహంగంబునునగు నొక్క తురంగంబు మదుప
గ్రీజాగ్రదవ్యగ్రహృద్య వాద్యనినదాటోపంబ భూపాలకీర్తిపూర్తిపరికాశకంబను
సంతసంబునం బోలెఁ గులుకుచు నడిచె. దానివెనుక రక్తోష్ణీషంబులును, నీలకం
చుకంబులును, గుంతంబులును ధరించి కళాత్రయవిశారదమతులగు సాదిపతు
లధిష్ఠింప నిర్మితోర్మిగతివిశేషమ్ములును, సతోషమ్ములును,ద్వారాపరాకృతగంధవా
హమ్ములును నగువాహమ్ములును, వాని వెనుక నొక్కగజరాజమ్మును, దానివెనుక
సేనాలలనాధృతశరదుత్ఫుల్లహల్లకతల్లజమాల్యసంశోభావహంబులగు పాటలోష్ణీ
షంబులు శిరంబుల మెఱయ నుభయనితంబలంబమానాంచలచంచదరుణపారపట్టా

వనద్ధకటితటమ్ములతోడను, ధవళితరకంచుకాంతరీయకవచమ్ములతోడను, గండ
మండలయుగలంబమానకచమ్ములతోడను యథాక్రమమ్ముగఁ బంక్తిగట్టినడుచు
భటపటులమ్మును, వారివెనుక నొక వాద్యేంద్రమ్మును, దానివెనుక నిఖిలజనరంజన
ఘననినదహృద్యతూర్యవాద్యవాదనచతురకోణాఢ్యరామపాణులగు పాణిఘ్నేర్
ణులును పైణికులును, వారివెనుక నొక మదావళంబును, దానివెనుక పైన్యలక్ష్మీ
పృష్ఠములుక్తాహారాయమాణరాజత్ఘుటికానీరాజితాగ్రశీర్ష ణ్యాశేఖరి తు లు ను,
పాటలతరపర్మ్యలును, బరాక్రమమైకధర్మ్యలును, నిర్మితపోషకశర్మ్యలును, నిరం
తరకృతజయవర్మ్యలును, విచిత్రికర్మ్యలును, వివిధపరికర్మ్యలును, ప్రోక్షిప్తనళ
కులును, ధృతకరవాళకులును, నసితాంతరీయకంచుకనిచోళితాధఃప్రదేశులును,
బహుపర్వికాశులును నగుపదాతీశులును, వారివెనుక చంద్రిమండలపాండు
రాఖండడిండిమకుండలజర్జరితనిర్జరనిర్ఝరగర్జనఝర్ఝరనిర్ధ్యమర్దితమర్దలప ణ వ
గణవరతాళజాలమంగళతుంగశృంగసుముఖిగోముఖి పటపటాత్కారచటులపట
హచటులనిర్యద్ధ్వనితూర్యకలితహస్తులును, సమూళిమస్తులును, ప్రశస్తులునగు
భటులును, వారివెనుక వాద్యమానవాద్యవిశేషనిస్సరట్టుంకార సహచరకుం
కుంకారవులును, ఘటోత్కచసహచరులో, కబంధసనాభులో, అతికాయు
సచ్ఛత్రులో, కుంభకర్ణసబ్రహ్మచారులో, నరాంతక సగోత్రులో యనఁదగి
సీతారామభూపనామమాత్రశ్రవణజాతదృష్టాంతరభక్తులగుచు విభీషణపాలితంబగు
లంకాపురంబు వదలి చనుదెంచిన రాక్షసులో యనఁదగి యెసఁగువారును, బాల
కులను కరుణ వరుణునిచే విడుపంబడిన తమశ్శిబునులో నాఁదగువారలును, కుతు
కంబున నవలంబితమనుజరూపమ్ములగు గజంబులో యనఁదగువారలును,
మహాకోపాటోపులును, బలీనులును, నిలీనులయ్యు యూథశతసహస్రిమ్ములతో
నెదురొక్కను వారును, ప్రతాపవంతులును, నళికసంతులునగు కాలయవనులును,
వారలవెనుక నస్మద్భూపతి సరూపవైభవుం డన్న, నీవు కానని సంక్రందను శిర
స్థిరశ్చాలనపూర్వకంబుగానిందించుపగిదిఁ గింకరకరనిశ్శంకకంపితములును సకిం
కిణీరవమ్ములును, నత్యున్నతములును, నామూలాగ్రచిత్రరజకపల్లీవేల్లనమ్ము
లును నగుచు కామినీతనులతాసమాశ్లిష్టకాముకాకారంబు ధరించిన శృంగార
భల్లపటిలమ్ములును, వాని వెనుకఁ బార్శ్వద్వయంబున నిరునూరు పురుషు లతి
రభసోల్లంఘనసదౌర్లాలిత్యంబు నివారించుటకునై ఖిలీనంబు నాకర్షించుచున్న
కతన నున్నమితనిగాళంబును, న్యుబ్జీభూతపదనంబును నగుచు నిద్దానిచే
నాకును నిరోధమాయను నీసున దంతస్మ్రులచేఁ బిగిడఁజేయు తెఱంగున ఖిలం
ఖిలధ్వానంబొప్ప ముఖిలీనంబగు ఖిలీనంబును నమలుచున్నదియును, వైష్ణవాగ్ర
గణ్యుండగు నస్మద్భూపాలుండు శ్రుతిద్వయంబు మన్నించమనని తెలుపుభంగిఁ
దానును శ్రుతిద్వయంబు నెసంగఁజేయు నదియు, నిజాధినాథరూపసౌభాగ్య

సర్వస్వనిర్వాపణధూర్వహుండగు నుర్వీపతి వాహనంబై జనింపంగోరి యేతత్తు
రగావరోహణసమయంబున మునుమున్న యారాజన్యుని నయనపదవింబడిన
నాయం దధికానురాగుండగునను నిచ్చ మూర్ధమధ్యభాగం బధిష్ఠించినదియుఁ
బరిచుంబితదాడిమీబీజంబును నగు మఱినవాహనకీరమ్మునాఁదగు మరకతరచితపక్ష
పరిచుంబితపద్మరాగమణిచంచూపుటాంతరాళంబగు భూసాకీరంబుచే రమణీ
యంబును, నిజాధీశ్వరు తురంగంబుకన్న నివె యధికతరంబను నౌత్సుక్యంబున
వచ్చి ముద్దిడుకొనుచున్న శకధిసున్నతనాఁదగు రత్నఖచితంబగు భూషాముఖ
రజ్జువుచేఁ గమనీయకపోలయుగళలలాటభాగంబును, అతిజవంబుగల నన్నణు
మాత్రింబగు మానసంబుతోఁ బండితులుసైతముఁ బోల్చెద రివె యొట్లు సహింతు
నను నసూయుంబోలె ననుక్షణంబును పంస్ఫల్యమానకోమలప్రోథపుటంబగుచు
సూత్కారంబులు విడుచుచున్నదియును, మనకిరువురకును నుచ్చైశ్శ్రవస్త్వ
సామ్యంబు స్ఫుటతరంబైనను నాకన్న నూర్ధ్వస్థితి నీకేలయని యింద్రతురం
గంబును సంగరంబునకుంబెల్చుభంగి శశ్వదుత్క్షిప్యమాణాగ్రపాదద్వయంబును,
నిద్దాని పశ్చార్ధంబు వాలియను వాత్సల్యంబున నిర్జరపతి యప్పనంబుగానంపిన
హైహామాంబుజమాలిక నాఁదగు పృష్ఠభాగభాసమానసౌవర్ణకలశమాలికాగ్రథిత
సువర్ణనద్ధిచే వలయితంబగుచు నంతరపర్యాప్తబహిరుచ్చలత్తేజోధారాసారపుం
జమోయనఁ దగు వాలహస్తంబుచే నుపంచితంబును ననవకప్రైకక్రాంతావస్థానంబును
సుధాంశుసామంతదీప్తియునగు కతనఁ బారదనిర్మితమోయనఁదగినదియుఁ ననుక్షణ
పదనాగ్నిసమున్మీలద్ధిండీరఖండపరికీర్ణధరాతలంబగు కతన మదావళిస్పర్ధచేఁ
బానును మృత్తియమ్మలఁ గ్రక్కుచున్నదియుఁబోలెఁ జూపట్టునదియు, వివిధమ
ణిగణఖచితకనకపల్యాణపరిష్కృతపృష్ఠభాగంబగు కతన విద్యుల్లతాపరిరబ్ధం
బగు శారదాభ్రముం బురణించుచున్నదియునగు నుర్వీపతి యర్వంబును, దానికి
నలుదెసలఁ బజ్జ్ఞాభూతంబులగు తురంగములును, వానివెనుక రత్నఖచిత
రుచిరకనకమంటపాంతరంబున మహోర్ఘ్యమణింబోలెఁ జెలఁగు సీతారామభూపా
లుండును, దత్పార్శ్వనతత్పరంబగు శుద్ధసువర్ణంబుపగిది శుద్ధసువర్ణుండును, పశ్చా
న్నిషణ్ణుండును. మంత్రిసత్తమ్యుండును నగు వేంకటరెడ్డియు నధిష్ఠించిన దం తా
వళసార్వభౌముండును, దానికి నలుపార్శ్వంబుల నానేకగజంబులును, ఆవెనుక సౌశీ
ల్యంబును దయాళుత్వంబును బాల్యాజ్ఞాపరిపోషణంబును భగవదాయత్తచిత్తత్వం
బును దాక్షిణ్యంబును నౌచిత్యంబును మహౌదార్యంబును మొదలుగాఁగల సు
గుణమ్మ్రలకు సంతసించి సరస్వతి యప్పనంబుగానంపిన హంసలునాఁదగు ధవళ
చ్ఛత్రచామరంబుల విభూషితశిరఃపార్శ్వభాగంబును పరివారశతాంతోళికాసం
ఘపరివృతమ్మునగు నాంతోళిక నారోహించిన భూపాలాంబయగు లక్ష్యంబ
యును; నావెనుక నాంధ్రకనితాగంగాతరంగంబనఁదగు తుంగంబగు తురంగం

బధ్నించి వాజిధీరుండును నవాజిధీరుండును ప్రవిమలకాయుండును నగు తిరుమల రాయుండును, నాతనివెనుక సమారూఢగంధర్వుండగు వేంకటరాయుండును, నా వెనుక నాకాశపదము నాక్రమించుపగిదిఁ దారకల రాల్చుపోలిక నంబోధింబౌనం బొనర్చుభంగి రిపుచ్ఛలఘూసంబుల నమలుపడువునఁ బర్వతంబులం జూర్ణంబొనర్చు విధమ్మున దిగ్గజమ్ములం జలింపఁజేయుచందమున హేషారవమ్ములు సలుపుచుఁ బదాగ్రమ్ములెత్తుచు సాదికరాంచలప్రగ్రహమ్ముల నాకర్షించుచు నాస్ఫాలితస్కంధ భాగులును వామకరతలాకృష్టఖీనరశ్మ్ములును దృఢతరగృహీతపల్యాణముఖులును వలకాంతనిరహితవామచరణులును నగు సాదిపతులు కదాచలనమాత్రమున నడి పింప నడుచుచున్న యుద్ధరంగాఖేటకమ్ములగు ఘూటకమ్ములును మహాసేనాజ నితపారావారభ్రమావతీర్ణసగర్జనపర్జన్యశంకావహచతురరిపుతర్జనస్ఫూర్జ దూర్జ స్వలఘూర్ణమానచక్రనేమిసముదీర్ణశ్యేనఖుల ప్రకోపకారసకలవీరజనహృదయానంద మ్ములగు స్యందనమ్ములును మదబంధురసింధురోపరిశ్యేనఖులతాడ్యమానభేరీ భాంకారరవమ్ములు దశదిక్తటమ్ము లద్రువఁజేయ మందమందమ్ముగా నవారణంబగు నగరీతోరణంబునుండి బయలు వెడలుటయు. ౮౫

శా. ఉచ్చండమ్ములు హిండమానము లతిప్రోద్దండనాగేంద్రశుం
డోచ్చైశ్చర్వితవిభీతముల్ వియదభిప్రోల్లంఘనాధ్యమ్ము లు
ద్యచ్చంచద్వివిధాగేంద్రచిత్రగతు లత్యంతత్వరావిష్టముల్
తచ్చారిత్ర్యము లాకళింపఁ దరణిక దండోపతండమ్ములగ్గ. ౮౬

శా. ఉత్క్షిప్తాయుధధాళధళ్యకలనాత్యుద్దీపితాశాంతరుల్
దక్షుల్ రూక్షులనైన సాదిపతు లుద్యన్నాళికారావసం
ధుక్షోభాతవిచిత్రలాస్యకలితానూనాపసర్పక్రియా
విక్షేపోత్సవములక ఖలీనఖిలనాప్తిం బట్టి రొక్కమ్మడిక, ౮౭

శా. భేరీరావముచేతఁ గొన్నిహరు లుద్భీతమ్ములైయుత్క్షిప
ద్ధారాళాగ్రపదాంచితమ్ములయి స్తబ్ధశ్రోత్రియఁగమ్మమ్ములై
రారాజద్విషమత్ఖురమ్ములయి యూరర్ధాపసర్పమ్ములై
యూరూఢాచరితేరణమ్ములయి నేత్రానందరీతిం దగెక. ౮౮

వ. కటుతరచండభానుకరకాండమహాపరితాపముక సహిం
చుటది మదీయనాథునకుఁ బొప్పడదంచుఁ దలంచి లోన న
క్కటికముఁబూని భూమి దివిఁగట్టిన చాందినిఁగాఁగ ఘూటక
స్ఫుటఖురఘట్టనోద్ధమగు భూరిపరాగభరంబు వెల్వడెక:

క. తురగవరఖురాహతిఁ బరాగ మంబరమునందుఁ బరఁగె న్వీరము
క్కురసోమభూపతనయుని వరూధిని ధరించు నాతపత్రంబనఁగన్.

క. నిజనాథాధికవిభవప్రజాధినాథావలోకపరిమిళితమరు
ద్వ్రీజసంతోషవిషాదప్రజననశౌండమయి దివి పరాగ మెసంగెన్. ౧౧

చ. లలి నదె నీలకాహళములన్ ధరియించె గజచ్ఛటల్ కర
చ్ఛలమున వ్యత్యయంబుగ నెసంగుట కేమినిమిత్త మో! ప్రమ
త్తులకు వివేకముల్ మదినిఁదోఁచునె, దానన యూరవంబు కా
హళరవభిన్న మై యెసఁగె నంచుఁ దలంచిరి కొంద ఱంతయున్. ౧౨

చ. ఖురపరితాడితంబయిన కుంభిని వే బతిమాలునిచ్చలన్
గరమును సాదిపాదచలనంబుల వేగుచుఁగౌఁగిలింతలన్
బొరసినరీతి నెంతయును భుగ్ననిజావయవమ్ము లై జవో
ద్ధురగతిఁ గొన్ని గుఱ్ఱములు తుందుడుకొప్పఁ జరించె నయ్యెడన్. ౧౩

చ. హరియిటనుండువాఁడటఁ మహోత్తుఁడుగాఁడె యితం డటంచు భూ
ధరములు స్తోత్రపాఠములు తద్దయు సల్పుచు సేవఁజేయ న
క్కురుమతిసన్నిధానమునకుం జనుదెంచెనో నాఁగ నేగె ను
చ్చరథము లుచ్చలత్పృబలచక్రవిరావభరంబు లై తగన్. ౧౪

చ. తగుగతి సాదివర్ణము లదల్పుగఁ బొల్పగుమండలప్రచా
రగతు లొనర్చువేళ నిరుపక్కల నచ్ఛము లైన పుచ్ఛముల్
నెగడఁగఁ గాశనూనచయనిర్మలచామరవీజనంబొన
ర్చుగతిఁ దనర్చె నెంతయును సొంపు జనింపఁగఁ గొన్ని గుఱ్ఱముల్. ౧౫

మ. తతమాద్యద్ఘనగంధసింధురచలత్పాదాతపాదాహతి
క్షుతభూజాతపరాగసంకలితదిక్కాంబై ప్రహేషావిధూ
ణితశతుర్క్షితిపాలసైన్యపరితోన్నృత్యత్తురంగాళిసం
గత మై సైన్య మెసంగె రంగుగను రంగన్మంగళోద్వేత మై. ౧౬

మ. బలమాతంగపదాభిభూతమున సంపార్జింపుకాలుష్య మి
మ్మల మందాకినిలో మునింగి శుచియై పోనాడనుంకించి యు

ల్లలదుచ్చధ్వజవాయువుల్ తనకు నాలంబంబుగాఁగఁ వియ
త్తలముంజేరెడి భూమినాఁడెలఁగెఁ దత్తాత్సైన్యసూచిచ్ఛటల్. ౫౭

చ. ఉరుగతి శ్రీనివాసునిమహోత్సవముఁ దిలకింపవచ్చి సి
స్ఫురితపరాగపుంజపరిపూరితమైన నభస్థనంబు సం
చరణమొనర్చుచున్న దివిషచ్ఛయముఁ దనియించెఁ దద్ధ్వజో
త్కరము నిజోద్భవత్పవనఖండితభూరిపరాగజాలమై. ౫౮

సీ. తాళారవమ్ము లుద్ధతి మీఱు తురగఖురధ్వానమున విమిశ్రమ్ములయ్యెఁ
గాహళీధ్వానముల్ ఘనానాగరాజఘీంకృతుల నెంతగానసు నేకీభవించె
శంఖసంఘధ్వానరంఖణం బశ్వహేషావిశేషములతో సంగమించె
గజకంతనిర్యదుత్కటరానముల్ భేరికారవమ్ములతోడఁ గలిసికొనియె

తే. గీ. ఇన్నియును గూడి యేకమైయేపుమీఱి
యఖిలదిక్ప్రాంతముల నొప్పునట్టి పర్వ
తగుహలంబున వ్యాపించి తత్ప్రతిస్వ
నములతోఁగూడి కోలాహలముగ నెసఁగ. ౬౯

మ. ఘననిస్వానరవంబులెల్ల రథచక్రధ్వానమం దైక్యముం
గనుఁడుం దత్క్షణమందు సేనయది రంగద్రంగభూమీసమం
బన నొప్పారెను మీఁద నెంతయును వేగాయత్తమై తత్క్షణం
బున రత్యంతవికీర్ణరూపయగు పూవుంబోడిఁబోలెం దగన్. ౭౦

మ. మనుజుల్ కుంచితలోచనంబయిన తన్మత్తేభవిక్రీడితం
బును జిత్రంబగు నత్తురంగగతియున్ మోదమ్మునం గాంచి మీఁ
దను నున్నత్రమకాధ్యమా కరభమున్ బౌబౌవ్వుల న్నవ్వి, రెం
దును సౌందర్యముగల్గువారికడ నన్యు ల్మాన్యతంగాంతురే. ౭౧

మ. నను సర్వంసహాయంచు స్తోత్రముల నానందింపఁగాఁజేసి తా
డనముంజేసెద రీజనుల్, క్షమయె కట్టా యింతకుందెచ్చె, నా
కును నీస్తోత్రముచేత నేమి యనుచుం గోపించి భూదేవి త
జ్జనసంఘమ్ములమీఁదికెక్కి ననఁగా సైన్యాగ్రిమూళుల్ దగన్. ౭౨

చ. ఇది నృపునేన వేగముగ నేగెడు దీనిపథమ్ములోపలం
బొదలకుఁడీ మనుష్యులని ముందుగ నూచనఁజేయుభంగి నొ

ప్పిదముగ నుజ్జ్వలప్రమదవేల్లితమూగజరాజుపై ధ్వజం
బొదవెను మాటిమాటి కనిలోద్ధతికంపితమై యెసంగుచుఁ. ౬౩

చ. పటుతరకోణతాండవముపైనెసఁగంగ నఖండకీర్తి ను
త్కటకరటీంద్రిసంగసముదంచితదుందుభినిస్వనంబు ప్రా
కటముగఁబర్వ 'నాశిశువుఁ గాంచితె? నాశిశుఁ గాంచితే' యటం
చటమటఁజెంది తల్లులు మహోకులతఁ నెమకంగడంగిరా. ౬౪

తే. గీ. గజరథతురంగములు నలుఁగడలఁదనర
నొప్పునాసేన రధ్యయంబొగిఁ బ్రవేశ
కలనఁ దనరారె వియదాపగారుణరంబు
కుల్యయందుఁ బ్రవేశించుకొమరుదోఁప. ౬౫

తే. గీ. రమణ గోమయగోముఖరంగవల్లి
కైరికద్రవరేఖల ఁగ్రాలువీథి
దనరె హరిదంశుకంబు ముక్తాసరములు
శోణమణిసరములుగల సుదతిమాడ్కి. ౬౬

క. భుజనాళాంచలవిలసన్నిజకరపంకజవిగళితనిబిడబిసలతా
ప్రజమోయన నటకాంతాప్రజకల్పితదివ్యరంగవల్లిక లొప్పెఁ. ౬౭

ఉ. బాలరొ చూడుమా నృపుని బల్రయమొప్పఁగ రమ్మ నెచ్చెలీ
తాళుమొకింత పల్కవుగదా సుదతీ యిదె వత్తునంచు నీ
లీల విశృంఖిలమ్ముగ లలిం దమలోఁ దమరాడుకొంచు న
క్కాలమునం జెలుల్ నృపునిఁ గన్గొన మేడలనెక్కి రందఱుఁ. ౬౮

సీ. తనచెలికత్తె హస్తము కేలఁగీలించి నిలిచి భూపతిఁజూచె నెలతయొకతె
తనమొగంబు మఱొక్కతన్విమూఁపున మోపి నరపాలు నీక్షించె నాతియొకతె
చాలమేలగునట్టి జాలాంతరమునుండి విభుని నాలోకించె వెలఁదియొకతె
అదియేమి యని సారెనడుగుచు నబ్బురంబుగ రాజుఁ దిలకించె బోటియొకతె

తే. గీ. శ్రీమహితుఁడైనభూపాలశేఖరుం డె
చట నెచట నెచ్చ టెచ్చ టెచ్చటియటంచుఁ
గుతుక మొప్పార వేఱొక్కయతివఁజూచి
పలుకుచు నృపాలుఁగనె నొక్కపడఁతిమిన్న. ౬౯

చ. 'కనుఁగొనుమీ నృపాలకునిఁ గన్గొనుమీ నృపుమీఁదనేమి గ
న్గొనెదవు రమ్మ ముందఱ కనుంగు.జెలీ మగవారు లేరు ల
జ్జనుగొననేల భర్తృభయసంగతు లిడ్డఁటె! యత్త లోన ని
న్ననుకొని యేమినేయు' ననె నంగనయొక్కఁతె కొత్త కోడలిఁ. ౨౦

చ. కనుఁగొన నాకునుండెఁ గుతుకమ్మధికమ్మగ నత్త గారి తి
ట్లను బడలేక నెమ్మది తడంబడుచున్నది బాల్యమందుఁ దా
మును మనరీతి నిట్లనె సముత్సుకతఁ గనలేదొ, కోడలం
చనినను మచ్చరంబిటుల నత్తల కుండుట కేమిహేతువో. ౨౧

మ. ఇది యెల్లప్పుడునుండుఁ జూడు మిటులేలే బాల నీనెమ్మదిఁ
ముదమెప్పారదు మోమువాడె నదియేమోయంచు నూహింతునౌ
విదితంబయ్యెఁగదే చెలీయనుచుఁ దా వేమాఱు దత్ప్రాలమం
దొదవుఁ ముంగురులంటఁదోర్చెను మఱింకొక్కర్తు పేరిమార్చిరై. ౨౨

సీ. ఓమత్తరాల నాకొక్కింత చోటిమ్ము చెలియరో యిచ్చోట నిలువరాదె
ముద్దియరో కొంతమోమెత్తరాదఁటే కనుఁగొంటిసేను గన్గొనుమునీవు
అచటరాజున్న నీవిచటఁజూచెదవేమి యిటనీకుఁ జోటుండు నిట్లురమ్మ
ఓయమ్మ చోటు నాకీయవా యొక్కింత నీకెంత కోపమే నీరజాక్షి

తే. గీ. మొగము మటమటలాడింపఁదగదు నీస
మీపమున నుండ నిచటికి మేమువచ్చి
నారమే భారమేల యోనాతిమిన్న
చూతు మేమును నీవును జూడరాదె. ౨౩

చ. ఱువిదరో! గుబ్బలఁబయఁటి నుంచఁగదే యివి నీక పుట్టినే?
శివశివ యంబరంబు కటిచెంత నమర్చును వీరలందఱుఁ
యువతులుగారె నీవలెనెయుండిరె? వామభుజంబు నెత్తఁబో
కు వివశురాల! వామకుచకుంభము బైటికి వచ్చు నచ్చుగఁ. ౨౪

ఉ. సారెకుమొట్టఁబోకుమని సందడిఁజేసెడి నీవుసంఘమున్
జేరఁగనేల నేమమును జెందితివేని దిదృక్షయేలయం
చీరహినొక్కరొక్కరి నెంచుచుఁ బౌరసతుల్ విలాసముల్
మీఱ నృపాలకుం గనుచు మేలుగఁజూచిరి రాజసైన్యముఁ. ౨౫

ఉ. మక్కజ వామకర్ణమున, ముద్దులుగుల్కెడికాంచి కంఠమం
దొక్కలతాంగితాల్చి నృపునొప్పుగఁ జూచుచుఁ దన్నుఁజూచు బల్
చక్కనికోడెకాండ్రను వెసఁగరఁగించెఁ; దమంత సోయగం
పెక్కుడుగల్గువారు నగ లేగతిఁ దాల్చిన నేమితెక్కఁవా? ౭౬

ఉ. ఈతనిఁగన్నదే జనని, యీతఁడు బాలకుఁడయ్యు నిప్డ్రు నా
చేతము గొంగిలించె నిఁకఁజెప్పఁగనున్నఁ జి. ఒప్పనమ్మునం
దీతనివంటి మంచిమగఁడే దొరకఁవలె నాకటంచు వి
ఖ్యాతిగ వృద్ధులుఁ దరుణకాంతలు నెంచిరి కన్నెమిన్నలుఁ. ౭౭

తే. గీ. ఎవనిసామ్యముగనఁ దపమెనసి తా ర
మాకుమారుండెదిరియు రమాకుమారుఁ
డయ్యె నీరాజపుంగవుఁ డాతఁడెయని
యాదరమ్మున నొకకోమలాంగి జూచె. ౭౮

తే. గీ. మేడతుదనున్న వెలఁదుకమిన్న బాహు
లతచిగురునుండి పేలములో రమణ న్నృపుశి
రమున జలజలఁబడియె దరదళితవిమ
లములయిన మల్లెమొగ్గలక్రమముదనర. ౭౯

చ. క్షితిపతి గన్నకన్నులనె చెన్నుగ నన్యునిఁ జూడనోప నం
చతివ యొకర్తు పల్క, నొకయంగన తా నిటుబల్కెఁ 'సత్యమే
యతివరొ! రాజుమోమునఁ గనినట్టియొయారమెసంగుకన్నులఁ
మెతకమొగంబు గల్గుమగనిఁ గనినంతనె మొట్టబుద్ధియా' ౮౦

చ. స్మరుఁ డతినుందరుండని ప్రజల్వచియింతు రతండ భూమిపైఁ
బరఁగినచో మనోహరత పైటఁబడుఁ దదనంగభావమే
కరము యశమ్ముదెచ్చె, నటుగానియెడఁ మనభూమిపాలుముం
దఱ నతఁడేమి లెక్క యని తన్వి యొకర్తనె మన్మథార్తయై. ౮౧

క. కవిమిత్రసోమబాలక భవదుచ్చక్షేత్రమగుచుఁ బరఁగెడికన్యఁ
గవిసియుఁ ద్వల్లగ్నాత్యంతవిభవముఁడవగుమని యొకతన్వి వచించెఁ. ౮౨

క. ఏతత్సదృశవధూటీస్థితకుచద్వయము కనకచిత్రితచోళం
బై తగెనని కనకపటసమేతోన్నతకుంభములయి మెలఁగెఁ గలభముల్. ౮౩

తే. గీ. సైంధవుండీతఁ డేమునుసైంధవులమ
యితనియూర్ధ్వస్థితికి సైతుమే యటంచు
నబ్ధిఁ బడలాగుటకుఁబోలె నళ్వతతు లు
దగ్రచరణమ్ముతగుచు నత్యుత్యమ్ముసలిపె. ౮౪

క. ఈరీతి యువతిరమ్యంబై రాజిలు నాత్మపురము నరయుచు మోద
శ్రీరాజితుఁడగుచును సీతారామన్నృపాలకుండు దరలెఁ వీథిఁ. ౮౫

తే. గీ. మఱియు నయ్యాత్మకూర్మపురమహితరాజ
సౌధములయున్నతి వచింపశక్యమగునె ?
గగనచుంబినిజాగ్రజాగన్మణిప్ర
కాండరుచిమండితార్యమమండలములు. ౮౬

శా. ఆరాజావసథాగ్రభూముల గవాక్షాంతర్గతుండైన యా
నీరేజారిని గాంచి యామికులు బల్ నిద్రాలసత్వంబు చే
న్నారఁ ఘంటయటించు దండమున నత్యంతంబు తాడింపఁ జే
కూరెఁ మండలమధ్యమం దలకిణాంకూరంబు తోరంబుగఁ. ౮౭

తే. గీ. ఆపురోపవనోపమ్యమందఁ దపమొ
నర్చు నవనందనవనమ్మునకుఁ దదాప్తి
యెంత తలకిందుఁబడినఁ దానెసఁగదాయె ;
నలవడునె కార్యసిద్ధి నురాశితులకు ? ౮౮

క. ఆపురినాత్మపురంబని కాఁపుర మొనరించువారు గణియించుట యొ
ప్పే ! పరదేశీయులునుం బొపురె యాత్మపురమనుట బహుచిత్రిమగుఁ. ౮౯

మ. కోమరుంజుక్కలు తత్పురాంగనలతళ్కుఁదోంగిలఁ జాలమో
ర్ధములఁ హర్మ్యగతంబులై శయెడ నిద్రంబోని భృత్యుల్ మహో
ద్యములై సంకెలలన్ దగుల్ప శశి తద్వక్త్రిత్తభీతిన్ వద
ల్పమిఁ దత్రత్యులచేతఁ బాల్పఁబడు లీలాతారహారాళిఁగఁ. ౯౦

వ. అట్టిపురవీథిఁ దరలి లోకేశుండగు శ్రీకేశవునకు నతియొనర్చి, శ్రీనివాససేవార్థఁం
బేగు నాకు వారుణీసమ్ముఖీనంబగు గమనం బనుచితంబని తలంచియో యనఁ బల్చి
మదిళాగమనంబు మాని కుడికేలనికిం దిరిగి వీథిని వదలి హరిదిళాగమనంబుచితంబని
కొంతతడవు నడచి సూర్యోత్తరుండగు శ్రీనివాసునిసేవకై యుత్తరదిగాశ్రయణంబ

మంచిదియని యొఱింగినదియుంబోలె నుత్తరాభిముఖంబుగా నడచుచున్న సేన మహోత్సవసేవాకుతుకంబున నుప్పొంగివచ్చిన కృష్ణాభిధానవాహినినా స్వాధిష్ఠి తకరిరాజపార్శ్వభాగమ్మునం దనరఁ, గనకరత్నమంటపమ్మునం బధిష్ఠించియున్న సీతారామభూపాలుండు కుడివై పున జలధిపీతంబులగు తోయంబులు జలధియందు దశభాగమ్ములును ధరణియందు స్వల్పభాగంబును సుభిక్షకాలమ్మునఁ బె వర్షించు నీపర్జన్యుండును స్వార్జితదౌర్జన్యంబుఁ బోఁగొట్టుకొననుంకించి గగన తలంబు డిగివచ్చి సముద్రభ్రాంతిచేఁ దనలోనంబడి యుచ్ఛిష్టంబుగ మధురజలమ్ము లాస్వాదించి యచటఁ గొంచెము మాత్రమే వర్షించుచు నధికాంశమును సస్యా భివృద్ధికై భూతలమ్మునందొదవఁజేయు మేఘుద్వయమోయనఁజొప్పి, హాలికులు పీనాహగ్రిభాసమానంబగు త్రికాచకమ్మునుండి డింప గృహీతజలమ్ములగుచు వృషభద్వితయస్కంధావనద్ధయుగమధ్యమ్మునం గట్టఁబడిన రజ్జు వాకర్షించు చుండ వివరాంతరవినిర్గళత్ఫూత్కృతరజలధారాసారంబులగుచు యంత్రిఘో మధ్యభాగవిరచితంబగు కుల్యాముఖమ్మునఁ దజ్జలమ్ములు చిమ్మితటి నటునిటు జెలఁగు జలశీకరమ్ములు జీవనప్రదానమ్మున నారామమ్ము బ్రతికించుచుంటి వే యని పుష్పాంజలు లొసంగుపోలికం దెలుప, సశుండాదండవేదండతుం డంబుల బురణించుచున్న మోటలచేఁ జెలువారు రాజవాపికను రాజసంబంధ వాత్సల్యంబునఁ బోలెఁ జూచుచు, నాగరికకుచంబులచే జయింపఁబడిన మనసు నగాగ్రమ్మునకుం బోవుదమని యెంచియుంబోలె నారంగనగశాఖిల శ్రేణించి యంత నగమ్మును నక్కచమ్ముల కోడినదియే యను సాధ్వసమ్మునంబోలె ననిలకంపమానమ్ములై కిందికిం బడుచున్నవియు, నారామలక్ష్మీక్రీడాకనక తంతుసంతతిదంతురితకందుకంబులఁ బురణించుచున్నవియు నుపవనలక్ష్మీ పరికల్పితరసభరితమంగళతుంగభృంగారనిచయమ్ముల ననుకరించుచున్నవియు, హరిద్రాపరిలిప్తకర్ణాటీవక్షోజమ్ముల నీసడించుచున్నవియు, నుద్యద్దినకరబింబ దాస్యదానశౌండములునునగు పరిపక్వసారంగఫలమ్ములచేతను, మత్స్యామిక యగునొక్కతె యూధ్వభాగమ్మున నెసంగుచుండ సిగ్గులేక దానికెదురుగా నెట్లుందుమను నసూయంగాని, యంశుమత్ఫలాభిఖ్యయు శుభచ్ఛాయయునగు నే నుండ ననుదినమ్ము నీయంశుమంతుం డుదయించినతోడనే సభ్రమరకమ లినీసద్యస్స్నానకుట్మలంబులఁ గరముల మన్నించుచుండు నీతనిం జూడఁదగ దను క్రోధమ్మునంగాని వ్యాపర్తితవదనంబులును, రంభ వారవనితయాయెనను లోకాపవాదమ్మువలని యవమానమ్మునంబోలె నధోముఖంబులును గర్వదు ర్విదగ్ధయు నుపరివిహారమాణయు నస్మదభిఖ్యయునగు గణికం జయించి వచ్చెద మమ్మా మమ్ము విడువుమని జననియగు భూమిని యాచించుటకు నవనమితాంజ లిపుటమ్ములై నవియుంబోలె నానమ్రఫలభరితశాఖాగ్రకుట్మలమ్ములును, నైకటిక నగరవిలసల్లలనాజననిజజైత్రోర్వరయుగళస్మరణజనితభయమ్మునఁ బోలె మందా

నిలకంపమానదళికదంబమ్ములను నగు రంభాకదంబమ్ములచేతను, నస్మద్భూపాలు నాశ్రయించినవారి కుదగ్రఫలసిద్ధికాఁగలదని సూచించునవియుంబోలె నత్యున్నతశాఖాంచలపరిదర్శితబహుఫలమ్ములును, మాక్తికహారగుచ్ఛపరివృత పద్మరాగకలశఘటితమూలమరకతశుకాసీనమనోహారమ్ములగు నారామలక్ష్మీ దివ్యభవనవజ్రిమయస్తంభమ్ములనాఁ దనరారునవియు, లంబమానప్రసూనగుచ్ఛ పరికీర్ణ పరిపాకారుణఫలోధ్వ్వభాగామూలాగ్రహరితతరపత్రిశాఖారమణీయ శిరోభాగమ్ములును, మారుతాందోళనావసరపరస్పరాభిసృష్టనవీన్ణ సరిపూర్ణఫల నివహనిరర్గళవినిర్గళత్పృక్కలరసధారాసారసంశయాపహమ్ములు నగు నారికేళ పరికాండమ్ములచేతను నిబిడితమ్మును, పగరంగస్థానంబయ్యు నాగరంగస్థానం బును, నముక్తకుసుమాభిరామంబయ్యు నతిముక్తకునుమాభిరామంబునునగు నారామంబు విలోకించుచుఁ, గించిద్దూరంబతిక్రమించి యచ్చట భగవంతుండగు నుమాకాంతునకుఁ గృతనీరాజనపూర్వకమ్ముగా నమస్కరించి యచ్చోటు గదలి ఆశ్రయానంబగుకతనఁ బద్మకర్దమంబగు తటాకకచ్ఛపప్రాంతమార్గమ్మున నడచు చున్నదియు, పృష్ఠగృహీతకిరీనరజ్జువులును, గించిదవనమితపూర్వకాయులునగు సాదులచే సావధానప్రేరితంబులై ఘుర్ఘురశబ్దంబులుచెలంగఁ దటాకసేతువు నారోహించు గుఱ్ఱమ్ములచేతను, నస్మదతిభారమ్ము నీసేతువు సైచెనో లేదో యని యూహించినవియుంబోలె మందమందగమనమ్మున నాగోహించు వారణ మ్ములచేతను, నిబిడితంబునగు సేనచే ననుగతుండగుచుఁ బార్శ్వభాగమ్మున నాస హధర్మిణియగు గంగానదిని సర్వాత్మండయ్యు నీశిన్నుండు పరమేయుంగాఁ దలపుక తన జటాజూటమ్మున నెట్లు ధరియించెనో యేముబోయి యడుగునాఁడనని కోపమ్మున వచ్చి తత్పరమేశ్వరు దివ్యభవనంబు నరికట్టియున్న సముద్రుఁడో యనఁదగినదియు, సేతుకైతవమహావ్యాళపరిరంభణం బాచరించుకొఱకు శతి చపలాయమానాంతరంగలై శిరోరత్నంబులతోఁ గూడ నహమహమికతోఁ జనుదెంచు నాగకన్యకలు నాఁదగు ప్రతిబింబితాంబుజబంధుబింబంబులగు తరం గంబులఁ బరస్పరసంఘట్టనంబున నుత్కీర్యమాణశీకరనికరంబగుకతన నాకును రత్నాకరసామ్యంబు గలదు, నన్నవమానింపకుమని తనకు ముక్తాంజలు లొసంగు చున్నదియుఁ బోలె నెసంగుచున్నదియు, మహోత్సవదర్శనకుతూహలంబునం బోలె పైకినెగురుచు సర్వంబు నీక్షించి యెంతతలక్రిందుఁబడినను, నస్మత్కీర్తి నుండగు మదనుం డీభూపాలుని రూపంబులో శతాంశమ్మునుం బోలఁడని సూచించుభంగిఁ దలక్రిందుగాఁ బొరలుచు జలమ్ము లతిస్వచ్ఛమ్ములగుకతన నెంతలోఁతునకుఁ బోయినం గన్పట్టుచు సంచలనచాపలరహితనివ్యాపరిస్థితాంగ కాయమ్ములగు కతన మెఱుపులుంబోలెఁ బ్రతిక్షణప్రసర్పితధాళధళ్యమ్ములగుచు గగనమునుండి జలరామణీయకంబాలోకించు నిర్జరాంగనల లోచనప్రతిబింబం బులలోయిన నలరుచుఁ, బరస్పరగృహీతపదార్థంబులం బరస్పరముఁ గ్రహించుచు,

గ్రహించినదానిం జిందరవందరజేయుచు మరల నద్దానిక్ ముఖాగ్రమ్మునం
బొడుచుచు, నతిచాపల్యమ్మునం దిరుగుచు, జతరాంతరం బనవకాశంబగుకతన
బహిఃపరిస్పృతంబగు ముక్తాఫలమ్మ్రి నాఁదగు బుద్బుద
ముక్ ముఖనిస్వానంబున వెడలంగ్రక్కుచు, భగవంతుం
డగు శ్రీనివాసుండును నస్మదవతారం బెత్తెనను సంతసంబునంబోలె గంతులిడుచు
డింభీరమండలమ్మ్రింగాంచి బకవధూటీభ్రాంతింజేసి పిల్లలతోఁగూడ నధఃప్ర
దేశంబునకుంబోవుచు, దుర్జనులంబోలి స్వజాతిం గబళించుచు, నానాపక్షికారం
బులఁ జెలంగు ననుకామీనమ్మ్రిలచే మనోహరమ్మ్రిను, నాత్మ్రప్రతికూలదం
తావళవిలోకనసాధ్వసంబునంబోలెఁ దరంగభంగసంఘసంఘర్షణ్రపేంఖిత
మ్మ్రిలగుచుఁ గదలు తామరసంబులచే నత్యంతభాసమానమ్మ్రిను, బృహస్పతిం
బోలె శ్రీమద్గురుతాంచితంబును, సంగరరంగముంబోలె సముచ్చలత్పృషత్కిం
బును, ఘనాఘనముంబోలె శతహ్రదాంచితంబును, నుషస్సమయముంబోలె
నారక్తసంధ్యంబును, మృగయునింబోలె నుత్పలాసక్తంబును, మృగరాజుంబోలె
నాకాంక్షితకుంభికాంతంబును, సకోకనదంబునగు తటాకరాజముం దిలకించు
చుఁ, గించిద్దూరం బతిక్రమించి, విశ్లథీకృతముఖరజ్జున్రుమును, నుత్తంభితవక్ష
స్కులును నగు తురగారోహకులు మందమందమ్మ్రిగా తటాకవరణమ్మ్రినుండి
యవతరింపఁజేయ డిగు తురంగమ్మ్రిలతోడను, నిమ్నస్థలావతరణమునకై సంశ
యించుచు నిషాదికరకలితాంకుశఘట్టనవేదన సయితము గణింపక శిరంబుల
వటు నిటు గదల్చుచు నెట్టకేల కేకైకచరణవిన్యాసపూర్వకంబుగా డిగుకతన
శ్రీనివాససేవాకుతూహలాగతజనకోపపాత్రమ్మ్రిలును, గంభీరవేదులును, ఘనో
రమమ్మ్రిలునునగు స్తంబేరమమ్మ్రిలతోడను, మహోత్సవదిదృక్షోచలితభూపాల
బలభరభుగ్న ఘణభుజంగపుంగవసాహాయ్యకమ్మ్రినకై భూధరత్వాభిమానమ్మ్రిన
భూమిని వక్రిక్రిలుజేసికొని రసాతలమ్మ్రిన కేగు శైలజాలమ్మ్రిలు నాఁదగు
న్యుబ్జీభూతపూర్వభాగమ్మ్రిగా డిగు పుష్యరథమ్మ్రిలతోడను, దత్తటాకపర్యంత
మ్మతిక్రమించి భగవత్సన్నిధిగమనకుతూహలం బున్నతంబుగాఁ జెలంగ వడివ
డిగా నంబాపురస్థితరాజమందిరసమీపంబునకుం జనునంతలోఁ దురంగమమ్మ్రి
లం బాటించుచుఁ, గ్రమేళకమ్మ్రిల నదల్చుచు, వారణమ్మ్రిల ఘూషింపంజేయుచు,
వాదిత్రిమ్మ్రిల ప్రమోయంజేయుచు, దుందుభిభాంకారమ్మ్రిల విస్తరింపఁజేయుచు
బిరుదుపద్యమ్మ్రి లుద్ఘోషించుచు, శరీరమ్మ్రిల విఱుచుకొనుచు, సారసనమ్మ్రిలఁ
గటితటమ్మ్రిలం గీలించుచుఁ, పురస్థితగాత్రిమోణుల నివారించుచు, సరభస
గమనమ్మ్రి నాజ్ఞాపించుచుఁ, బళాచ్ఛిద్రశ్లిష్టమాత్రమ్మ్రిలగు పర్వతమ్మ్రిల దూరంబు
లుగా నొనర్చుచు, హర్షాతిశయమ్మ్రినం బొదలుచు, నుత్కంఠితకేతనంబుగా
నుచ్ఛ్రితచామరంబుగా నున్నద్ధతజాలకాతపత్రిమ్మ్రిగా నుష్ట్రోత్కంపవస

నమ్మగా నున్మస్తకఘంటారవమ్మగా నున్మాలితధూళిపాళికమ్మగా నుద్దామ
శ్రీపాషూషమ్మగా నుద్ధూతాలస్యమ్మగా నజ్ఞాతబహుదూరమార్గాతిక్రమ
మ్మగా నుదంచితాందోళికావహనధురీణజనవివిధనాదమ్మగా ననన్యమానసమ్మ
లగు తత్సైన్యంబు లన్నియు నంబాపురమధ్యభాగవిలసితంబును నికామకాంతం
బునునగు రాజమందిరప్రాంతంబున విడిసె. ౯౧

తే. గీ. బలములన్నియు నిట్లు లంబాపురంబు
నికటమున కేగి మోదవార్నిధి మునింగ,
నెలమి నంబాపురప్రాంత మెపరికేని
యధికతరమైన సంతోషమందఁజేయు. ౯౨

తే. గీ. గుఱ్ఱముల డిగి కొంద, ఏన్గులను డిగియుఁ
గొంద అతిరభసమ్మును జెంది యంత
రక్షివర్గమ్మ్రతోఁగూడ రాజసర్వ్య
గజసమీపమ్మ్రవకు వచ్చి కలసికొనిరి. ౯౩

తే. గీ. అంత గజశిక్షకునియాజ్ఞ ననుగుణముగఁ
గుంచితాంఘ్రిక మై యొప్పు కుంజరంబు
నుండి యొకభృత్యునికరంబు నూఁతఁగొనుచు
మంత్రితోఁగూడ డిగియె తత్క్షమావిభుండు. ౯౪

తే. గీ. యోధుల శిరస్సులమ్మ్రీల నొప్పుమీఱు
నంజులఫుంజములఁజూచి యాదరించి
యత్యనర్ఘమణీరుచు లమరు హర్మ్య
రాజమున జేరె నంత నారాజసుతుఁడు. ౯౫

తే. గీ. ఎంతదూరమ్మ్ర మనరాతు లేగువారో
యనుచు ననుకొంటి మిచటనే యాఁపినార
లనుచుఁ జుల్కనఁజేసి నవ్వినవిధమున
హారులు ప్రాహసలొనర్చు నురుఁగుఁగ్రక్కి. ౯౬

తే. గీ. జీనులనుదీసి మీద ఖలీనములను
జారవిడిచి పురస్థలిఁ జేరఁజేయ
హరికిశోరము లంబాపురాంకమున మ
దంబుచేనొప్పె ననుటి యుక్తంబకాఁగ. ౯౭

తే. గీ. ఇద్దియొంతయు చారణాకృతి భజించె
నను భృత్యులు కటక భూమ్యంతరమున
శంఖులను గొట్టసాగి రశ్వగజబంధ
నములొనర్చుటకై లగుడముల నూని.

మ ఎసఁగక సోలుచుఁ గొన్ని, బంధముల నాకృష్టమ్ములై కొన్నియుఁ
వనుధన్ మూర్ఛిని డెక్కలన్ జొనిపి యుత్పాటించుచుం గొన్నియుఁ
వెసమై ముట్టెలఁదిప్పకొంచును వడి న్నిట్టూర్పుల న్నించుచుం
బసమై మేయుచు గాత్రముల్ దులుపుచుం బాటిల్లె నాయశ్వముల్.

గద్య.

ఇది శ్రీకింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవిబాలకలానిధి బాలసరస్వతీ
శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే నాంధ్రీకృతంబగు శ్రీనివాస
విలాసమ్మునం దృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రీనివాసవిలాసము

తిరుపతివేంకటీయము

చతుర్థాశ్వాసము

సీ. కందోయినించుచక్కదనమ్మ్మగల్గి యచ్చెగుపాటుసేయుచిత్తరువు లొకట
బలవైరిమణిభిత్తికలఁ జెలువారు నిద్దపుపెద్దనిల్వ్యాటద్దమ్మ్మలొకట
దర్పణచ్ఛవిఘనాంతరతటిద్భ్రాంతి నాట్యముసల్పు నీలకంతమ్మ్మలొకట
నెమిలికొమ్మ్మల పించియముల తెమ్మెర గ్రిమ్మి శ్రమవాయుపండితాగ్రణులునొకటఁ

తే. గీ. దనర రక్షివిచక్షణాధ్యక్షకాభి
రూపభౌరికనైష్కికగోపసావి
దల్ల వాంశికసంచయమల్ల ముఖ్య
సుందరంబగు నరపాలమందిరమున. ౧

క. పరిజనకరసరసిజయుగవిరచితబహుచందనోదబిందువ్యజనాం
తరమురుదర్భకసంచితపరమానందానుబంధబంధురమతియై. ౨

వ. ఆసీతారామ భూపాలుండు యామమాత్రావశిష్టంబగు దివాభాగమ్మున సకలా
ధ్యక్షులుం బరివేష్టింపఁ దల్లికి నమస్కరించి తదనుమతిఁబడసి నిజమందిరాంగణ
నిర్ణిద్రింబగు భద్రగజంబుం బరిజననికరంబు కవరాలంబం బొసంగ నమాత్యశ్రేణి
వుండగు వెంకటరెడ్డితోఁ గూడ నధిష్ఠించి చనుచెడ. 3

చ. అరుణనివారువమ్మ్మలు తదద్భుతజైత్రవరూథినీలల
త్తురగకదంబకంబుగతితో సరిదూఁగ మదిం దలంచి స
త్వరగతి మించెనాఁగ నొకదాఁటున దాఁటెను బశ్చినూదనీ
భరమునసమీపభూమికి సదాగతి దాల్చినరూపులోయనఁ. ౪

వ. ఇట్లరుణుండు చరమాద్రిసమీపభూమికింజేరఁబోవుటయు యథాపూర్వముగఁ జతురంగబలమ్ములు గలిసి కొలువ వానరపాలుండు కురుమతిగిరిసరిసరపుష్కరిణీ తటమ్మునకుంజేరి యచట నిజాజ్ఞాప్రవర్తితంబగు బ్రాహ్మణాన్నసత్రమునుండుచున సుఖమ్ముగనున్నంత. ౫

సీ. భుంజానులైనవిప్రులు గోరుశాకాదు లెంచి వేర్వేఱ వడ్డించువారు
వచ్చికూర్చున్న విసర్పియంబులకు భుక్తి భాజనంబుల నేరుపఱుచువారు
భాజనంబుల నేరుపఱుచినంతనె వస్తునికరంబుచేత నిండించువారు
ఆపోశనంబెత్తునంతనే జారీలు వంచి నేతినిగ్రుమ్మరించువారు

ఆ. వె. భక్ష్యలేహ్యచోష్యపానీయములు చేతఁ
బట్టి వేయిసార్లు పంక్తిపంక్తి
కరిగి 'మీకు మీ' కటంచును వడ్డించు
వారలైరి వంటవార లచట. ౬

సీ. నేయిరాల్చవదేమి నీతాతసొమ్ము యంచఱచి యొక్కని చేతఁ జఱచెనొకఁడు
పప్పు తెమ్మనఁ దేకపరువెత్తె దేమి రోగమని యొక్కనిఁ దిట్టఁగడఁగెనొకఁడు
ఔత్తరాహులు వీరలనియెఱుంగవెయంచుఁ దెగువ నొక్కనిఁ జేతఁదిగిచెనొకఁడు
ఔత్తరాహులకన్న నధముండనే యంచుమించి యొక్కని నిరసించె నొకఁడు

తే.గీ. తెమ్ము తెమ్మని కుయిలెట్టి తెచ్చినంత
వలదుపొమ్మనె నొకని నవ్వులకు నొకఁడు
నృపునితోఁజెప్పి నేఁడు నీనిక్కు మాని
పించెద నటంచు నొకని వేధించె నొకఁడు. ౭

క. దొన్నెలలోఁగలఘృత మొకచిన్నమ్మును మిగులకుండఁ జెంబున వేవే
గ న్నెలకొలుపుచు లేదని దొన్నెలు బోర్లించె నొకఁడు దుండగమెనయఁ. ౮

చ. నను నుగుణాయటంచు స్తవనంబొనరించె నితండు మంచివాఁ
డని మఱికొన్నిభక్ష్యముల నాయవనీసురభాజనమ్మునం
దునిచెను వేగ నంసయుగ ముబ్బ నిరక్షరకుక్షియైన యా
దనికుఁడొకండు సూదుఁడని తత్పదవాచ్య మెఱుంగకెంతయుఁ. ౯

క. నవనీతము తెమ్మని యొక యవనీసురుఁ డడుగ నొక్కఁడన్నం బిడిగో
నవనీతం బని యొసఁగెను నవనీతంబొసఁగ నొకఁడు నవ్వుచు మరలఁ. ౧౦

వ. మఱియు నొక్క పాచకుండు నిష్ఠానత్వవిఖ్యాతంబగు తేమనంబిదిగోయని పరీ
వేష్టింపఁ గేవలవైయాకరణుండగు నొక్క ధరాసురుం డీతేమనమిదమ్మునకే
నూత్రిమ్మున నిష్ఠానత్వంబుగలిగె నని ఖసూచియగుచు భోజనమ్ము వదలి పరి
శీలించుచున్నంత సరసతరసాహితీసాహితీధురీణులగు కవులెల్ల నాతనింగాంచి.

ఉ. చూచుటకేమి 'క్రోయణచి' సూత్రముగాదది బుద్ధి కేన కా
ణాచినటందు వర్భకగణంబులకైన సుసాధమైన యీ
వాచక మెన్నఁడేనిఁగనవా ? యమరంబునలేదు పాప మీ
పాచకుఁడైన మేలని యపస్మృతముంబొనరించి రెంతయున్. ౧౨

క. ఇవి చూర్ణాపూపిక లీయవి మూద్గము లివి లవణము లవి చాధికములో
చవిఁజూడుఁ డంచుఁ బాచకు లవిరళగమనమ్ముసల్పిరటు నిటు పంక్తిన్. ౧౩

మ. సురసాలాళినొసంగుఁడంచు నొకఁ డౌత్సుక్యమ్మునంబల్క ని
ర్జరలోకమ్మున కేగ మానవులకున్ శక్యంబె మేమెట్టు లా
సురసాలమ్మును జూడనోపుదు మటంచున్ బాచకుల్వల్క భూ
సురులున్ మార్జికలంచుఁ దెల్పిరి తగన్ సూదాళికిన్ స్నిగ్ధమ్మఱికి. ౧౪

సీ. మోదకమ్ముల నాసలేదు పొమ్మ్మనువార లాజ్యమ్మునకు దండమనెడువారు
చించ నెప్పటికి వాంఛింపఁబో మనువారు తమకడ్పు లాకచేత నిమురువారు
సురభినీరముదార్చి సొమ్మసిల్లెడువారు తక్రపానమొనర్చి తనియువారు
పద్యము ల్లదివి బొబ్బలువేయువారును బొబ్బట్లచవి తలపోయువారు

తే.గీ. అన్నవితరణనుకృతము నెన్నువారు
పొట్టఁజూచుచు బ్రహ్మను దిట్టువారు
పాలకుండగు సోమభూపాలసుతుఁడు
పృథివి నేలుతమంచు దీవించువారు. ౧౫

వ. మఱియును జగ్ధార్ధకబళులు నజగ్ధకబళులును జర్వితమనోహారులును, భోజ
నాయత్తమ్మున లేవనళక్తులగు వారింజూచి నవ్వువారును నవ్వువారల నాక్షేపిం
చువారును, దృప్తులయ్యును నాసదీరక భక్ష్యమ్ములవంకఁ జూచువారును నర
పతికులాభరణంబగు సీతారామభూపాలుం డనుదినంబిట్టి సంతర్పణం బొనర్చు
చుండ వలయు మేమునుం దినుచుండవలయు మీకేలయని నవ్వువారింగాంచి
కోపించువారును నగు ధరానురోత్తములం గని డెందమ్మున నమందానందంబు

కందళింప నటనుండి వెడలి తద్దివరపరిసరతటమ్మున మణికుట్టిమంబగు నొక కనక మంటపాంతరమ్మున రత్నకంబలప్రాంతకల్పితంబగు నొక్కభద్రాసనంబున సుఖాసీనుండై కాంతతరవారకాంతాకలితనర్తనవిలోకమ్మునం గాలక్షేపం బొనర్చుచున్నంత.

చ. తతమగు నంబరీషపరితాప మితఁపర ముద్భుకంబుగాఁ
బ్రతివిపణిం జనించునను పల్కులు విన్నదివో లెనంతఁ గు
ర్మ్మతిగుహనుండి వెల్వడియె మాధవుచక్రి; మవక్రవిక్రమో
ద్యతుల కనుగ్రహంబు శరణాగతులం దధికంబగుంగదా. ౧౭

చ. సరసులకుఁ విరోధులగు క్ష్మాప్రతియేనుఁగులెల్ల నాత్మపు
ష్కరిణిఁ గలంచునో యనుచు సారసలోచనుఁడూహఁజేసి పు
ష్కరిణికిఁ దోడుగమ్మనుచుఁ జక్రమునంపెనో నాఁగ నుల్లస
త్త్వరగతివిూఱఁ జక్రపతివచ్చె సరోవరతీరభూమికిఁ. ౧౮

చ. అనుదిన మేగు నియ్యది మహోత్వర నెచ్చటికోయటంచు దా
గనుఁగొను వేడుకఁ వెడలు కంజవిలోచనుచేతిశంఖమో
యన రజనీమనోహర మహాప్రతిపక్షిమహామహోదయం
బునఁ దగుచక్రమందనరెఁ బొల్పుగఁ జక్రముమీఁద నెంతయుఁ. ౧౯

ఉ. పామలకుఁ విరోధియగు పక్షివిభుండిఁకఁ గుర్మతీందుర్నిసే
వామతిఁ గాఁగలూఁ డతఁడు వచ్చిన మద్రథరజ్జుసర్ప మే
మేమి యవస్థఁ జెంది మటి యేమయిపోవునొకోయటంచుఁ ద
ద్భీ మదినెంచెనా రవియు వేగ మునింగెను బశ్చిమాంబుధిఁ. ౨౦

తే. గీ. శంఖచక్రంబులివిరెండు సరసిజాక్షు
చేతులందుండునని జనుల్ చెప్పుచుందు
రిచట నే నొంటిగానుంట యుచితమగునె
యంచుఁ జక్రము గుహలోనికరిగెనంత. ౨౧

తే. గీ. ఎపుడు దుర్మతిసంబంధమెనసియుండు
యుగవిగమమందయిన దానినుడుగఁబో ద
టంచు హరిపరిజనము లహంకరించి
మోదిరోయన దుందుభి మ్రోయవేసె. ౨౨

క. ఆదట ఖగరాడాగమనాదరసూచకములగుచు నత్యద్భుతభే
రీదంధణనాదంబులు రోవఁకుహరంబు కరమద్రువఁ బిక్కటిలెఁ. ౨౩

క. కృతతాత్కాలికపూజారతుఁడై కుర్మతిధరాధరస్వామి దయా
మతి ఖగరాడ్వాహోద్భృతమతియై గుహ వెడలె భక్తమండలి వొగడఁ. ౨౪

వ. ఇట్లు వెడలి చనుదెంచునెడ ద్వారసన్నద్ధంబును, శిరస్సమాటోపకమానగత్నకోటీ
ఖచితకోటీరమ్మును, నుత్ఫుల్లపత్రమ్మును, గాంచనాంచితపర్ణమ్మును నగు
గరుడవాహనంబు కురుమూర్తిగిరి శ్రీనివాసనివాసం బగుటంజేసి యఖిలకులగిరి
శేఖరం బగుఁగానఁ దదనుగ్రహంబువడసి నీవును దాదృశంబగు కీర్తి సంపాదింపు
మని హేమాచలంబు పనిచిన సరత్నశృంగపక్షుండగు హేమాద్రితనయుఁడో
యనఁ జెలువారె. మఱియును నిఖిలదితినుతమండలఖండనోద్దండుం డగు పుండ
రీకనయనుం డుభయపార్శ్వలంబమానమేచకవైజయంతీపటవిరాజమానంబగు
నిజవిజయస్తంభాగ్రంబునం దెత్తిన పద్మరాగమణికలశంబునాఁజెలఁగు నాసా
మూలసమారబ్ధభూర్యఁ గాంతరోజ్జృంభితకుంకుమతిలకంబును, నిఖిలలోకభీకర
నాగరాజశిరఃపాటనోచితంబగు కృణియోయన నొప్పు దఁభోళికాటవ సమపాటవం
బగు చంచూపుటంబును గలదియు, నావంటి ద్విజరాజగునీతని వదనంబునంగూడ
ద్విజరాజోదయంబు కలిగెనని జనులు వచించుచుండు రవి నాకంటె నధికశ్రీ
కంబులో న్యూనశ్రీకంబులో చూచెదనని బాల్యచాపల్యంబునం జూడపచ్చి
యాజన్మకఠినశీలమ్ములగు నామధారణమాత్రమును సయిపని తడ్రిదమ్ములచే
నుభయధాఖండితుండైన బాలచంద్రుని శకలంబులు వికలాంగమ్ములగుటంజేసి
పోనేరక సెలవులఁ దగులుకొనియెనోయనఁ దగుకోరలచే శ్వేతాతసీకోరకయు
గళభానురంబగు బంధూకకుసుమగుచ్ఛరాశింబోలునదియు, ద్విజరాజను నను
రాగంబున వచ్చి గ్రిచ్చి కవ్వఁగలించుకొనిన తారావళులు నాఁడగు తారావళు
లచే నెసంగునదియు, జేజేరాజుకన్న నోజమునం బదిరెట్లు పెద్దయని తెల్పుభంగి
బాహుయుగళదశాదశావతార భానురంబగు కులిశంబునా నహి గోత్రిపతు
విదళనచణంబగు నఖరనికరమ్ముచేఁ జంద్రకాంతిం ద్విగుణమ్ముగాఁజేయు
పర్శితకరతలమ్ములచే బ్రహ్మాండమండలంబెత్తి యొక్కసారి బంతిభాతిఁ
గ్రీడింతునని చెలుపుభంగి నున్నదియు, నికుంచితపాదయుగళంబగు కతన మత్స
దృశుండగు వలీముఖశిశువున కళక్ష్యంబగు చండభానుమండలనిగళనంబు నేనో
క్కపదమ్మునంజేసెద జనులారా చూడుఁడని యెగురుచున్నభంగి నున్నదియు.
మునుపొకకొంతకాలము సురాశ్రియంబు నాకు దూరీకృతంబుగా నొనర్చితి
వట్లు కలకాల మనుగ్రహింపుము నిన్నాశ్రయించెదనని వేఁడుకొను నుభయో
త్తరీయమ్ముచేఁ దనతనదియు, రుద్ధ్రికాసక్తంబయ్యు నారాయణ

నైకభక్తంబును శ్రీతిద్వయమనోహరాంగంబయ్యు ననంతశ్రీతిమనోహరాంగంబును బన్నగోచ్చాటనపక్షవాతంబయ్యు విపన్నగోచ్చాటనపక్షవాతంబును నిఖిలజగద్విజయాయతనంబును నఖిలతేజంబుల కాధారంబును నఖండనయమ్మ్రవకగారంబును రెండు దెఱంగుల సుకీర్తినవలంబించుచున్నదియు వినతానందకరమ్మునునగు నాగరుడవాహనం బధిష్ఠించి మత్స్యనామకుండును ద్రయీశరీరుండును, భగవదాశ్రితుండును, నగునీపతగేంద్రున కెంతతేజంబుకలదో చూచెదనని యంబరతలమ్మునుండి యుపరిస్థలమ్మునకు వేలుచు నిజరుచిధిక్కరణచణతత్తా దృశతదీయతేజోవిలోకనసముద్భూతసాధ్వసవిగళత్తేజోధారాసారంబగు భానుమండలంబునాఁ దనరారు కనకదండాగ్రిభాసమానకనకాతపత్త్రంబును, వద్దానితోడ మైత్రింజేయు భంగిఁ దనరారు మణిమకుటంబును దాల్చుకతన నిశయందొక్కసారిగా భానుమండలయుగళోదయం బొడఁగూర్చి నిజశక్తిం బ్రకటించువానిభంగి నొప్పుచు, సుధాహరణప్రస్థానసమయంబున ఖగపతిచే సమానీతంబులగుచు నిజావాసభేదకుండగు నతనింగాంచి భయంబున ముహుర్ముహుఃకంపమానంబులగు మౌక్తికపుంజంబులో నాఁదగు కింకరాందోళితహంసవర్ణకచామరంబు లిరుపక్కలఁదనరఁ బక్షిరాజముఖనిష్ప్యూతచర్వితానేకదర్వికరధూర్వహమహత్తరశిరోరత్నంబులోయన జాజ్వల్యమానంబులగు ప్రదీపబృందంబుల యమందప్రభచే గిరిప్రాంతంబులు పల్లవితంబులునాఁజెలువారుచుండ మందమందమ్ముగా బయలువెడలి భక్తవాత్సల్యంబుం బ్రకటించుభంగి సీతారామాస్థానమంటపమట్టిమంబునకుం జని సరభసకృతప్రణామండును, పాంజలిబంధుండును, సగద్గదరవుండును, సానందబాష్పుండును, సపులకాంకురుండును బొలుండయ్యు భగవద్దివ్యముఖారవిందమరందాస్వాదనస్తిమితమధుకరాయమాణలోచనుండగు కతన దూరీకృతచాంచల్యుండును, నగు నాసీతారామభూపాలునిచే సేవింపఁబడి కొంతతడవు దశమీవేదికయం దుపచితపూజాపురస్కారుండగుచు నాకురుమతిగిరీశ్వరుండు నిజావాసగువాంతరంబుం బ్రవేశించునంతలో నతిశాంతుండగు నా మహీకాంతుండును యథాపూర్వంబుగా సముచ్చలచ్చతురతురగకడిపరరథకులనిబిడీకృతపార్శ్వుఁడగుచు మంజులంబగు కుంజరేంద్రంబు నధిష్ఠించి నిఖిలజనకదంబాకరంబగు నంబాపురంబుంజేరి బహువిధదర్పణస్ఫారంబగు నిజాగారంబున సుఖమ్ముగఁ గుముదినీవిటకామినియగు నయ్యామినిం గడపెనంత. 84

ఉ. శౌరికి నాగమాఘ్యకలశంబిడి సమ్మతిఁగాంచగాఁ దదా
కారనుమాత్ర వేఱగునగంబను నేనెటు లూరకుండు బం
గారుపయోధరంబొకటి కానుకొసంగెదనంచుఁ బాల్చెనాఁ
గా రుచిమీఱెఁ దూరుష్ణునగమ్మ్ర శిరోగతనీర్యచింబమై. 85

మ. తనకాల్వెట్టినమాత్ర లోకమునసమస్తంబున్ శుచింజేయు న
బ్జుని దోషాకరుఁ డం డ్రనెఱుంగక కరంబుల్ సాఁచి కోయంచుఁ బా
యని నిశ్శ్రీకమలిన్యుపగ్రహణసౌఖ్యంబందుచున్నట్టి సూ
ర్యుని దోషాకరుఁడంచుఁబల్కెదము చందుర్ంబల్కఁగాఁబాడియే. 29

తే. గీ. తేజుగలవానియందు వర్తించునట్టి
దుర్గుణంబులు బైటికి దొరలనకట!
కువలయధ్వంసమొనరించు రవియు లోక
బాంధవుండంచు నుతియింపఁబడుటలేదె! 30

చ. రవికిరణప్రభాపటలరంజితమౌ మహిభృన్నికాయ మె
క్కువ రహిగా నిజాధిపతి కుర్మతిభూధరనాథునుత్సవం
బవునని దిక్సరోజముఖులందఱితో నవకుంకుమాంగరా
గవిలసితాంగకంబగుచుఁ గన్గొనవచ్చెననంగ శోభిలెన్. 31

తే. గీ. అగు నితఁడు నన్నుఁబోలి కంజారి, యిర్వు
రకు సుహృద్భావమున్న గౌరవముగల్గు
ననుచుఁ జందురుఁ దలఁదాల్చె ననఁగ రజత
కలశతో శ్రీశుదరికి నాగమ్మ్య వచ్చె. 32

తే. గీ. లచ్చికుచములతోడఁ బోల్పంగవచ్చు
దీనిననుపేర్మిచేఁబోలె.ద్వీపసమావృ
తంబయిన కలశగల జలంబుచేత
బాద్యమును గొని హరి మోదభరితుండయ్యె. 33

తే. గీ. మెల్ల మెల్లనఁగొందఱు మిగులవేగ
గరిమఁ గొందఱు జనములు గలసి మెలసి
కురుమతిగిరీంద్రికందరాకరుని హరిని
గొలువ నరిగిరి కరముల ఫలము లమర. 34

ఉ. చరమధరంబుసన్నిధికి సారసబాంధవుఁడేగునంతలో
నరపతివారువంబుల స్వనంబున మించిన దుందుభిధ్వనుల్
కరముఁజెలంగుసైన్యములుగ్రమ్మ మదావళ మెక్కియేగె న
క్కురుమతిశైలనాయకునకుం బ్రణమిల్లి ముదంబులందఁగన్. 35

తే. గీ. నాకుఁగలపేరు ధరియించి నాకు దాస
చర్యలొనరించుచున్న యాచకరాజు
వచ్చెనో లేదో యని చూడవచ్చెనో య
నఁగ వెడలెఁ జక్రరాజంబు నగమునుండి. 30

తే. గీ. మాకుఁ దనదర్శనం బిచ్చి మమ్ము ధన్య
తములఁ జెన్నఁడొనర్చునో దానవారి
యనుచు మంత్రులు కవులు చుట్టును జెలంగ
మహివరుఁ డుండె మణిమయమంటపమున. 31

సీ. వలలోఁ బడిన జక్కవలునాఁగఁజిందోయి దుడుకుమీఱఁగఁదొంగితొంగిచూడఁ
బడగవిప్పిన నల్లపామునా వెన్నుపైఁ బైని గీల్జెడ బరాబరులునేయ
పట్టిపిండినఁదేనె పట్టునా గానంపుఁజెలువువైఖరి తేనె జిందఁజేయఁ
దేనెసోఁపలు నివేదించుచాడ్పునఁ గాళ్ళగజ్జెలు ఘుళుఘుళ్ళు ఘుళ్ళురనఁగ

తే. గీ. వారకాంతలు మిగులశృంగారగరిమ
నభినయము కొంతదనుక నాట్యమ్ముకొంత
దనుక గానమ్ముమఱికొంత దనుకఁజూపి
మించి భూపాలకుని గరఁగించి రచటి. 32

క. కదలక మానసవికృతిం బొడలక నలకుసుమళరులఁ బోలెడి తేనుసం
పదలఁబొదలునానరఱుతి వదలకనటియించు వారవనితలఁజూచెన్. 33

ఈ. తమ్మనకుఁ బయోసిధిగతమ్మయి యింపెసలారురత్నజా
తమ్మును దెచ్చియిచ్చి లసితమ్మృగటింపఁదలంచియోయనన్
దమ్మలరేనిలో నతిదుర్లితమ్మగ వచ్చిమవారిరాశిపా
తమ్మొనరించెఁ గాళ్యపి; సతమ్మాలుగావె సగర్భ్యభావముల్. 34

ఈ. నింగినివీడి వారిధిమునింగినభానుని మీనపాళి నా
రంగఫలభ్రమఁ గదియరాఁ దదపారగభస్తిరాశి కాఁ
కం గడునోష్మభాగములు కాలఁగఁబోలును, గాకయున్న దే
నిం గబళింపఁబోయియును నేటికి భీతిమెయింజలించునే. 35

తే. గీ. సరపియొడ్డునఁజేయుపూజలను గొనుచు
భేరికారావమంతట బోరుకలఁగ

హరి గుడుసువాలు కుగ్మతిధరణిధరగు
హాంతరంబున కంత రయమునఁజనియె. ౬౦

తే. గీ. ఖగుఁడని పతంగుఁడని తన్ను జగము లెల్లఁ
బల్కు-పల్కులు నిజముగా భాస్కరుండు
పతగభావము గానెననఁ బక్షిరాజు
లచ్చిమగనింటిగుమ్మ మలంకరించె. ౬౧

తే. గీ. కుండలిత్వంబు రెంటికిఁ గొమరుమిగులు
గానఁ బన్నగమును బతంగమును సమము
లనుచుఁ బన్నగతల్పకుండయ్యు శౌరి
చెలఁగుచుఁ బతంగమును నధిష్ఠించెనపుడు. ౬౨

ఉ. ఇవమువిరోధికిం దనయసేనని నల్లనియేరు గర్వముఁ
దవిలిన నాసరస్వతియుఁదా నిజసాదిసగర్భ్యనెక్కు-మా
ధవుమహామఁ గనఁ భువికిఁ దారినసూర్యునకుఁ జనించెనాఁ
గ వెలసి ఛత్రముఁ బసిఁడి కామయు శౌరిశిరస్థలంబునఁ. ౬౩

వ. ఇట్లు విచిత్రంబగు పత్రరథతురంగమం బారోహించి మించురుచి పహించియున్న
య క్కు-రు మ తి గి రి పతిఖగనాథమహోమహామహీయస్తాజనితఘనతరసంతోష
నటనచటులంబులగు మరాళంబులు నా డంబమీఱు చామరంబులు వీవ సోపానం
బులకు నెట్టమొదటినుండి చిట్టచివరవఱ కిరుదెసలఁ బనమీఱఁ బజ్జీభూతం
బులగు భక్తజాతంబుల యుదస్తంబులగు హస్తఁబుల శస్తంబులగు గంధకబంధుర
దీపంబు లంతరాంతఃపరితఫలితపరస్పరరేఖాభిరామంబులగుటంజేసి నిజాధినాథ
శ్రీనివాససేవార్థంబుగా నిజఖనీజనితమణీగణపరిష్కృతపద్మరాగమణీగుంభిత
లంబమానై కావళిభూషితంబునాఁ దనరు నక్కు-రుమతిగిరీంద్రంబు నిర్యత్న
నిర్యత్తౌర్యత్రికారావమిళితసేవాహేవాకజనకోలాహలదంతురితభేరికారావము
రితంబులగు గుహాముఖంబుల నుదంచితంబగు ప్రతిధ్వానంబను నెపంబున నిజ
మహోత్సవంబు నుతించుభంగి నెసంగఁగదలి చనుదెంచునెడ. ౬౪

ఉ. దంతిక బోరిచినాఁటిధాటిచెలువొందఁ వేఁడు మూఁకోఁడు శ్రీ
మంతంబైన పతత్రినాయకభుజామధ్యస్థలంబెక్కు-మా
చెంతంజేరుచునున్న వాఁడని తలం జేదోయి సంధించి య
త్యంతమ్మ న్నతియించె భక్తతతి తత్పావిణ్యముల్ బాడుచున్. ౬౫

సీ. బత్తి గల్గినవారి నెత్తి పెంచెడి పేర్మి గలుగు దేవర ! నమస్కారమయ్య
పాపరాబువ్వఁజొప్పడుముక్కు గలపక్కి సామి సాహిణి ! నమస్కారమయ్య
పాఁబల్కి పాపటివేల్పురారాతి నగయైనవేల్ప ! దండంబులయ్య
జడదారులమది నెప్పుడుం కాఁపురము సేయు నల్లమైసామి! దండంబులయ్య

తే. గీ. మేము నీవార మిదియెల్ల నీమహత్త్వ
మనుచు నానందబాష్పమ్ము లినుమడింపఁ
దలల దోసిలులొగ్గి యెంతయును ననుస
రింపసాగిరి వేఁకటరెడ్డిముఖులు. ౮౬

చ. గిరిపతిపైకినెక్కి యిరుకేలును నొక్కటిఁజేసి యాదలం
దిరముగ మోడ్చి తద్వదననీరజరమ్యరుచిప్రవాహభా
స్వరఘుపదంపతీభవదపారవిశాలవిలోచనప్రభన్
నరపతియున్నమస్కృతులొనర్చె ఖగేశవిహారిశౌరికిన్. ౮౭

తే. గీ. రౌతుదినమందు మహిము చేరంగవచ్చె
నంచు నేనాని నెమిలి యూహించి వచ్చి
పించమును విప్పినోయన వెలసెనపుడు
పించమయమగు గొడుగు భూవిభుశిరమున. ౮౮

సీ. రతనముల్ చెక్కించి పతిసేవకై వనుఁధర కానుకిచ్చిన ముదమనంగఁ
దపనీయమణిగణస్థగితమైయెసఁగు కాననలక్ష్మిరతనంపు నత్తనంగ
క్షిప్రాపతన్నిర్జరప్రమదాకనద్భిష్టకాంచీకలాపంబనంగ
వేల్పురోవెలఁదుల విటులచండలనుండి తరలిన పొగడపూదండయనఁగఁ

తే. గీ. గటకవిధమునకునికియె కర్జమనుచు
భాసమానప్రదీపముల్ పంక్తిగట్టి
పలయురూపమ్ముగాంచి చెన్నలరెఁ గటక
శబ్దవాచ్యమ్మ భూపాలసైన్య మచట. ౮౯

సీ. అజచేత లోకమ్ము లాడింప జీవమ్ము గ్రమ్మివచ్చిన పేఁడిబొమ్మలనఁగ
జగము లెల్ల జయించి జయపత్రమువహింప స్మరుఁడు పంపినమంత్రశక్తులనఁగ
శృంగారరసము జేజే పెద్ద గరఁగించి కరువుగట్టినయంత్రకాంతలనఁగ
వైరాగ్యమును జంపివైవఁగా రతి పంప వచ్చిన మృత్యుదేవతలనంగ

తే. గీ.. వారకాంతలు చెలులతో వచ్చి రాగ
మాలపించుచుఁ బొడుచు నభినయచ్ఛ
లమున శుకపికరవనిందలనుసలుపుచు
హరియెదుట నాచుసలిపి రత్యద్భుతముగ. ౫౦

వ. ఇట్లుమంగళధ్వానపురస్సరంబుగా నూరేగి.

తే. గీ. దీపరేఖలతో నిరుదెసలయందు
వాహినీనామ మది సార్థకపటిమఁచనరఁ
బజ్జ్రగాఁబ్రసరించుభూపాలసేన
చేరిగొలువఁగ వేదిఁ గైసేసె శౌరి. ౫౧

వ. ఇట్లుదశమీవేదిక నిషీదనం బాచరించి యర్చకకృతసపర్యలం గటాక్షప్రసారమ్ములం బరిగ్రహించుచు భవద్వదనారవిందసుందరశ్మశ్రులహరీపరాభూతుండగు నస్మద్వల్లభు ననుగ్రహింపవేయని వేఁడు స్వాతియనఁదగు కర్పూరదీపమ్మునఁ గృతనీరాజనుండై కదలి మరల గుహాగృహప్రవేశంబొనర్చునెడ. ౫౨

ఉ. నాకు వయస్యయైన దివి నావలెఁగాక సమగ్రిబుక్కర
త్నాకులమంచు రత్నములు హస్తమునంగొని రత్నగర్భ యా
యాకసమందఁజేయ నవి యందక జాఱెననంగనొప్పి బా
కాకృతిగంధకజ్వలనయంత్రిగళద్ధూటికానికాయములో. ౫౩

శా. శౌరిశ్రీఁగనఁచ్చి చూచియుఁ బునస్స్వస్థానముఁజేరుచోఁ
దారాసంతతి తుష్టిభారమునఁ గిర్రింపఁ రాలెనా రాజిలెం
బారామండలగంధకజ్వలనయంత్రప్రోచ్చలద్ధూరచూ
ర్ణారధ్వానవియద్గతాగతచలన్వహ్నిస్ఫులింగచ్ఛటల్. ౫౪

సీ. భగవంతుతిరునాళ్ళు భక్తిమెఱుఁజూచి సంతసముపాలై యున్న తల్లితోడ
మాటిమాటికుఁ దేనె పోటురా నుతిసల్పు కఅవుదీరిన మహాకవులతోడఁ
జతురుపాయోపాయమతి రాజకార్యముల్ నెఱవేర్పఁగల మంత్రివరులతోడఁ
బులిలైన మీసాలు మెలివెట్టిపెకలించు చిరుతచేష్టలుగల్గు సేనతోడ

తే. గీ. రాజు కురుమతిధరణీధరమ్మువదలి
కదలిచనుదెంచె జగదంబ కరుణకలిమి
సకలసంపత్సనాథమై సరసతతికి
బాపురేయనన్నోపు నంబాపురంబు. ౫౫

తే. గీ. సప్తమీపతియైన భాస్కరుఁడు నాఁటి
కురుమతిగిరీశునుత్సవం బరుగుదేఱ
భక్తి మై సేవఁజేయఁగ వచ్చెననఁగ
నుదయగిరిమీఁద రుచిమీఱ నుదయమందె. ౫౬.

క. భగవత్సేవయొనర్చిన జగములరాగంబు లడఁగు జనులకనుచుఁ జె
ప్పఁగనెంచెనొయన నంతట ఖగరాజు ప్రణష్టరాగగరిమఁ గాంచెఁ. ౫౭

క. అరుణుం డుదయింపఁ గరాంకురపానముచేసె ననఁగ గ్రొఁకలనెల్లన్
సరసీజము లరుణచ్ఛవిఁబొరసి జలజరాగమణుల పొలుపుమహించెఁ. ౫౮

చ. సిరిచనుదోయితోడ సరిఁజేయుదు రందఱు కూడియున్న యి
క్కరివరకుంభయుగ్మము నొకండని వన్నన, రొక్కకుంభముం
బరిగొనినంత నిర్ఝరసమంబుగఁ జూతురఁటంచు నెంచెనాఁ
గరము కరీంద్రకుంభయుగిఁ గ్రాలె రమాపతితీర్థకుంభముఁ. ౫౯

తే. గీ. నాకుఁ గుంభయుగంబు నున్నయడికాని
మలినమైయొప్పునంచు నమ్మత్తగజము
శుచియయినకుంభమొకఁడు దానిచెనఁగ
రజతకుంభంబు గొనుచుఁ దీర్థంబుఁదెచ్చె. ౬౦

క. కురుపతిధరణీధరమున మురవైరి యుషస్సపర్య పూజకులెల్లం
గరమాచరించునంతటఁ బరివారముతోడ ధరణిపతియుం దరలెఁ. ౬౧

సీ. దుందుభిధ్వని మహీద్యోభాగములు నిండె మర్దళారవము సమ్మర్దమయ్యెఁ
గాహళధ్వానంబు కర్ణంబులు పగిల్చెఁ గయిసేఁతగనె భద్రగజచయంబు
వారువంబులు వల్గువలనముల్ గావించె ఖేటకమ్ములు మేళగింపుగాంచెఁ
జామరమ్ములు కరాంచలచాలితములయ్యెఁ గటక మెంతయు లసద్గతులమించె

తే. గీ. ధ్వజము లెత్తిరి వీథులు తడిపి మల్లె
పూలు చల్లిరి కత్తులు పొసఁగఁజేసి
రక్షిలసైనికులప్రభు నయ్యవనివరుని
యాజ్ఞ తమతమయాదలలందుచాల్చి. ౬౨

తే. గీ. పాగ్విధమ్మునఁ జతురంగబలముగొలువ
నశ్వమందు యశఃపటహాములు జెలఁగఁ

జూపరులు సంతసమ్మునఁ జూచుచుండ
భద్రిసంతాళము నెక్కెఁబాగఁ వుండు. ౬౩

చ. ఒడిసి మదీయవంశభవు నొక్కని బాలుని రామనాము నె
క్కుడుతమి లోబిగించుకొనఁగూడునె నీకని కైరవాహితుం
డడుగఁగవచ్చె నాఁగఁ జెలువారెడి శత్రము తోడఁగూడ న
య్యొడయునివెన్క నెక్కె కరి నొప్పుగ నెంకటరెడ్డి ధీరుఁడై. ౬౪

ఉ. దుందుభిరావముల్ నృపునితోఁజెలఁకేఁగుట లాలకించి చే
యందగుకృత్యముల్ మఱచి యందఱు మంచిగతి న్వోలందు లా
నందముతోఁ నృపాలకుఁ గనంజను దెంచుచుఁ జూచునంతలో
నం దగనేగె వేగ మహినాథుఁడు చామరవీజ్యమానుఁడై. ౬౫

తే. గీ. వారువమ్ములు సెన్కఁజెన్నార నృపతి
యంతరానందకలితుఁడై యఖిలబలము
చెలఁగికొలువఁగఁ గురుమూరి శిఖరిచెంతఁ
గలసరసుఁ జేరి యచ్చటఁ గరిని డిగియె. ౬౬

ఉ. స్నానముఁజేసి పుండ్రములు జక్కఁగఁదీర్చి భృత్యసత్తములో
మానుగఁదోడరాఁగ నగమధ్యఁ బితామహుతండ్రి వేంకటే
శానుఁడు నిల్పినట్టి కపిచంద్రుని మారుతపుత్రుఁగాంచి యెం
తేనుతియించి యంతఁ జనియెం గురుమూర్తి గుహాగృభూమికిఁ. ౬౭

సీ. గోవిందయని పెద్దగోలఁగొప్పెడువారు బలజనేత్ర యటంచుఁ బాటువారు
దేవదేవ యటంచుసేవజేసెడువారు, మురవైరియనుచును బ్రొక్కువారు
శ్రీనివాస యటంచుఁ జెలఁగియూడెడువారు ఫణిశైలపతియంచుఁబల్కువారు
కరిరక్షక యటంచుఁ గరమునోమెడువారు, నిందిరాధవనయంచు నెరఁగువారు

తే. గీ. నన్నురక్షింపుమని వేఁడుచున్నవారు
పరిజనరక్షింపుమా యనిపల్కువారు
ప్రోవకున్నను నొట్టనఁబోవువారు
వైనభక్తులఁగనియె నయ్యవనిభర్త. ౬౮

ఉ. కొందఱు పూలదండలను గొందఱు దివ్యమణీగణప్రభా
సుందరభూషణంబులను సొంపుగఁ దాలిచి క్షితిసేవ కా

నందరసమ్ము బెటుఁబడె నాఁ జెమటల్ రుషిఁగట్టఁ దొందరఁ
ముందఱి నారికేళఫలముల్ గొనియుంకేరి దుస్థులైత్తగఁ. ౬౯

క. జనులహళాహళిఁజూచుచుఁజనె సీతారామనృపతిచంద్రుఁడు భగవం
తునికందరాగ్రభాగంబునకుఁ సపరిజనుఁడగుచు ముదమెసఁబొదలఁ. ౭౦

వ. నిజశిరోవిరాజమానసగోజలోచనచరణాంగుష్ఠమ్మునం జనియించి నికటతలపటు
తరశీర్షిచూర్ణ రేఖాంచలపోటకగరాగనఖరఖండంబు తాఁకునం ద్విధాభూతమై
యధస్థలలలమ్మొక్కిటియమునమధ్యభాగమ్మునం గలసి పదనఖపరిభూతలావణ్యా
సాగరసంగమంబు గనిన గంగాలహరీయుగంబునాఁదగు పరికాశితతీక్ష్ణనాసికా
మూలమిళితస్వర్గోర్ధ్వపుండ్రయుగమ్ము మెఱమ్మనం దనర వకుళమాలాసౌరభ్యా
సమాస్వాదనవివశీకృతంబగు మధుకరనికరంబనఁదగు సరసీజబీజసరం బురంబునం
జెలువార నిరంతరలవణజలనిధిసమాలింగనవైరస్యయగుటంజేసి యిందిరాసుందరీ
సుందరకరారవిందస్యందమానమరందమాధుర్యంబును విజ్ఞానప్రదంబును నేతద్విరచి
తంబును నగు ద్రావిడాగమసాగరంబు కరంబు కచంబులం గౌఁగలించుకొని నేవిం
చుచున్న గంగానది నాఁదగు శిరోత్తంసీయవల్లిక దివ్యదేహంబునం దనర, భగవ
ద్గుణంబులను బంగారుదారంబుల నిగమయంత్రింబులం గ్రుచ్చి ధరించిన దివ్య
సందంశికాయంత్రికయునఁదగు వ్యాఖ్యానముద్రచే నారాయణపారమ్యంబునకై
నఖాగ్రస్థభూమిమాత్రంబైన సంశయంబులేదని సూచించుభంగి నెసంగుచుఁ బ్రతి
హోయనకు దక్షిణభాగమున నిపుణుండును జ్ఞానగరయత్త్వప్రిదర్శనసముత్తారితానేక
భవపన్నగవిపన్నజనుండును ధరణీతలంబును నక్షీణ బనిపించవచ్చిన ద్యుమణీ
యోయనఁదగువాఁడగుకతన సంసారసాగరతరణియని నుతింపంబడువాఁడును
ప్రపన్నజనకూటస్థుండును శఠారియు శఠారినామకుండును నిఖిలవైష్ణవకులాభర
ణుండును భగవంతుండునునగు వకుళాభరణున కెరఁగి, మఱియు నుభయవిభూతి
ప్రదానమ్మునం జనియించిన యశోరేఖాయుగళంబనఁదగు సితోర్ధ్వపుండ్ర
ద్వితయమును దురితపిశాచాపసర్పణంబునకై ధరించిన కనకవేత్రింబనఁదగు
తిరుచూర్ణరేఖయును నిటలతలంబునం దనర, నిజసుచిత్వద్యోతకంబగు శిఖి శిరం
బునంజెలఁగ, ఫణిపతిభావంబు మనుజావతారసహితంబయ్యెను హృదయంబునం
దిముడక వెలుపలికి వచ్చు తరళతరతత్ప్రణామణీయచియనఁదగు కాషాయ
శాటిక కటితటంబునఁ దనర హృదయస్థపద్మాక్షసూచకంబు నాఁదగు పద్మాక్ష
మాలిక యురంబునఁ గరంబుమెఱయ, నిజాధీనమోక్షలక్ష్మ్యాకర్షితకమలకుట్మల
మునియు జగదభయరత్నసంపుటంబనియు నెన్నఁదగు నంజలితో విశిష్టాద్వైత
మతస్థాపనంబునంబడసిన సధ్వజవిజయస్తంభంబునాఁదగు సజలపవిత్రదండత్ర
యంబుతో భవళతరమ్యఫాలసూత్రవిభాసితం బెలుపు నుపవీతంబుతోఁ దనరు

నుజ్జీవితశ్రీవైష్ణవచర్యుండగు రామానుజాచార్యుం బ్రణుతించి పరిచురసత్వ్వ
లగు వేంకటరెడ్డిముఖులతో, 'క్షుంతవ్యోమేపరాధ' యని ధ్యానించుచు వెల్లి
గొను సంతోషబాష్పముల నతిమందప్రసారితైకపదవిన్యాసుండగుచు భగవ
న్మందిరకందరాభిముఖుడై చనునవసరమున. 20

తే. గీ. బెత్తములుచేతఁబూని 'భూవిభుఁడుపచ్చె'
నంచురుళిపించి జనుల వారించుకొనుచుఁ
వనకుఁ గొండఱు భృత్యులు దారిదెలుప
నరిగెఁ గురుమతిపతిగుహాద్వారమునకు. 21

తే. గీ. 'ఇచటనుండుఁడు రాజు గారేగుదెంచి
నారు లోపలఁ జొటులేమి నిగ్గొదలను
మానుఁ'డని పటులు జనులను మాన్పుచుండఁ
గురుమతీశ్వరుదరికేగె శరణివిభుఁడు. 22

క. మితపరివారముతో సంతతము న్విచ్ఛిత్తిలేని నానాదీప
పరితతిఖితతకాంతితిరస్కృతగాఢతమస్కమయిన గిరిగుహలోనన్. 23

సీ. పదునాల్గులోకములో బహునిష్ఠచే నహర్దివమొనర్చినభాగధేయమనఁగ
ముడుపుమూటలుగట్టి ప్రొయిక్కువారల రోగతతులు పాపు మహౌషధంబనంగ
కురుమతిక్షోణీధరిగుహాలోనఁబుట్టిన లలితమహేంద్రనీలంబనంగ
ముక్కారాన్వయమందుఁ బుట్టుభూపాలకు లార్జించుకొన్న పుణ్యమ్మనంగఁ

తే. గీ. గారుకమ్ములకెనయు నాకారగరిమ
గలిగి దయచిమ్ముకూపంబుఁ గలిగి చెలఁగు
విశ్వంభరు దివ్యమంగళవిగ్రహంబు
గాంచె వేడుకఁ గన్నుల కలవుదీఱ. 24

వ వెండియు సోమబాలపాలనచతురంబగు నిది నన్ను మాత్రము పాలింపదేయని తలపోసి శరణాగతంబగు సోమబాలరేఖమో యనఁదగు నఖరేఖచే మనోరమం బును సంపుటీకృతంబును నగు పాదయుగంబును ఖగనాథోరస్థల మహానీయై కావళీహారాయితంబును, హరిచరణంబు మజ్జన్మశరణంబని గరుసంబుగాంచిన సురతటిని యతిశయంబు సహింపక పాదజాతయగు నద్దానికన్న నుత్కృష్టం బగు వైశిష్ట్యంబు సంపాదింపఁ గటీతటంబునం ద్విజన్మత్వంబుగాంచిన యనూన

నాఁదగునదియునగు నూరుయుగళంబును, దానిం గాళిందీభ్రాంతింజేసి చెలియని
కొఁగిలించికొనిన సరస్వతి నాఁదగు పీతాంబరంబును, మదీయధరణీధరభూష
ణంబీమహామహుఁ డని సంభ్రమంబునం బరతెంచి కొఁగిలించుకొనిన శేషాహి
నాఁదగు వ్రజకవచితకటిసూత్రంబును వినిమయకలనంబునందును నామ వ్య
త్యాసంబులేని మధ్యమమునకుఁదగిన భూషణమోనాఁగఁ దాదృశంబై మనోజ
మహారాజమణీవరణసందోహోషహాయగు కాంచికచే విరాజమానంబగు మధ్యమం
బును, మత్స్యహాజంబగు నీకరంబు వామంబయ్యు భగవద్విజయశంఖాలంకృతం
బగుచు నన్నీసడించుచున్నదను నమమానంబునంబోలెఁ గటీతటంబుం జేరి యధో
ముఖంబగు వామకరంబును, సంసారచక్రిచంక్రిమణమ్మున ఖిన్నమతులరయి
యేలకృశించెద రయ్యాయ్యో యీగిరినున్న మదీయచరణయుగళసేవ యొనర్పఁ
డని సూచించునదియోయన నధఃకృతాగ్రంబుగా జినుల కభయమొసఁగు నభయ
హస్తంబును, జిరకాలము తన బింబాంతరమున నెలకొనియెనను సౌహార్దంబునఁ
బరిరంభణంబాచరించుకొనిన భానునికరనికరమో లేక యురోవిరాజమానలోక
జననీకరారవిందస్యందమానపరాగరేఖయోయను సంశయంబొందవఁజేయు నుత్త
రీయాకృతపీతాంబరంబును, వియత్తలంబు జననియగు తననాభికుళలంబు తెలియఁ
బుత్తెంచిన వచ్చి నిజోరఃకృతనివాసంబులై మఱలఁ జనని తార్కకలో నాఁదగు
నానాభీలంబమానతారానాయకముక్తాస్రజంబులును, నిసర్గతేజంబును ద్రయీశరీ
రంబునుగల నావలెఁ గళంకియగు నీచంద్రుండును భగవన్నయనంబ యగుటంజేసి
మత్స్యముండనఁదగె నేనిపుడ తదురంబునం జనియించి తదౌత్కృష్ట్యంబు సంపా
దించెదనని జనించిన నభోమణియో యనఁదగు కౌస్తుభమాణిక్యంబును, దనకుం
గల చంద్రోపదర్శనంబు తద్భగిని యగు రమకుం దెలిపెదనని యూరస్థలం బాక్ర
మించి యచటఁ గౌస్తుభంబను దీపుంబువలన భయంపడి సమీపమునన్నున్న నాభి
గుహం డాఁగఁబోయి యచటను హారీయనాయకమణిం గని సూర్యుండనుకొని
జడిసి పార్శ్వంబునఁ దారావళీభీతంబయి యటుచనలేక కృశించియున్న తమో
రేఖయనఁదగు రోమరేఖయును, బాల్యచాపల్యంబున వనమాల నతిక్రమించి
యచటఁ దమయూథమునుంగానక తొఁగియున్న తిమిరశిశువనిగాని లేక దివ్యని
గ్రహాలవణిమాహాస్కరతనయాసముద్బద్ధంబగు నుడి యనియుంగాని పులుకంజడం
పుట్టుపుచ్చయును, వేను విత్రరూపముగలదాన నే నబ్జరూపంబుగలదాన నీకేల
యహంకృతి నీకేల కోపమని కొంతెదనుకం గలహించునవియుంబోలెఁ బ్రత్యేక
మబ్జమిత్రరూపంబు లవలంబించి చెలఁగు శంఖచక్రంబులచే విరాజితంబగు
దోర్దండాంచలంబులును, పార్శ్వద్వయస్థితలగుచు సవతులగు రమయు, భూమియు
నిజవదనసౌందర్యావలోకనంబునకై కలహించుచుండ నిరుపురను ననునయించు
టకై యిరుప్రక్కలం గట్టుకొనిన ముకురంబులు నాఁదగు కపోలంబులును,

గరిరక్షకా మమ్మనుగ్రహింపుము పిల్లలమని కర్ణంబులందగులుకొని వేడుకొను చున్న నిజవదనలావణ్యాజలనిధిం జనియించిన మకరశిశువులో యనఁ దగు నిందనీల మణిఖచితంబులగు మకరకుండలంబులచే మనోహరంబగు గండయుగళంబును, నిజవదనలావణ్యాజలధింబడి విహరించుతటి నచట నించువిలాఁకాని రాకపోకలకుం గట్టినగట్టనఁదగు నాసిక కిరుపక్కలఁ జెందునుఁబడి యొకదాని నొకఁడు మూచు కొనమిఁ జలితంబులగు మీనదంపతులనఁదగు లోచనయుగంబును, సగ్వస్తోభద్రం బను పేరు తనకుగల్గినను వేదగు తసయాకులకు లోకనాథసుపనారవిందమకరంద సేవనంబునం దీపి కఱపింతునని పిచుమందంబు మొచటఁ బంపిన పర్ణ యుగమునాఁదగియు, ముఖరుచి యను మడుఁగునఁ గస్తూకీతిలకమును చేఁపపిల్లలం గ్రసియింపవచ్చి పరస్పరలిప్సాజనితకోపమునం గలహింప నుద్యమించి మొగం బులు వంచియున్న నీటిపాములో నాఁదగియును, మేము సద్వంశప్రభవులము మీరు గోత్రిభిదుపలంబులరని కర్ణమూకిక్తకంబులు పరిహసింపఁగ సైఁపక నాసా వంశంబున జనియించి యెగిరిపైఁబడి కర్ణమూకిక్తకంబులతోడం గలహింపుటకుఁ జాలుగట్టి యెదురొక్కిను నింద్రనీలంపుమణులునాఁదగు కనుబొమ్మలును, మదన వీరస్థాపితత్రిభువనవిజయనూచకాగ్రిభాగోధయతోవ్యాలంబిభూపత్రినాసికోత్థు స్తంభాగ్రశుంభత్తద్ధ్వజచిహ్నమీనశాబకంబనిగాని లేక కందర్పవీరభూలతా చాపసమారోపితనాసావంశాంకురబాణాగ్రిఫలకంబసి గాని పలుకంబడి ఫాల బాలచంద్రుం గళంకిఁగాఁజేయు కస్తూకీతిలకంబును, నిరుపమానసౌందర్యంబు ఘనీభవింపఁజేయుచుండ నిమ్మహామహనుత్తమాంగంబు కర్ణాధిష్ఠితం బగుచుం డఁగఁ గర్ణజనకుండనగు నే నేతత్పథంబున పసింతునే యను ననుయాయచే దానును నుత్తమాంగవసతి యొనర్చిన సహాప్రకీరణుండు నాఁదగు కిరీటంబుచే నుదితరవిమండలాగ్రచుంబితంబగు ఘనాఘనంబుం బురణించుచున్న నక్కుర మతీశ్వరు నాపాదమస్తకం బవలోకించి తనిని దీరక గద్గదస్వరం బొనర నానందబాష్పములు గ్రమ్మఁ బులకాంకురములు వొడమఁ గుతూహాలం బుప్పతిల నమస్కరింపుచు నుతియింపుచుఁ గదలని యవయవంబులతో, వ్రాలని కను మొప్పలతోఁ, జలింపని మనంబుతో, నద్దేవుపాదారవిందంబులు మనంబున నునిచి ధ్యానించుచు దివ్యాభయవస్తసరభసవిగళత్ప్రిసాదకుసుమసముదయుం డగు కతన భక్తాగ్రిగణ్యాత్మకూరుపురభూపతిరాజ్యలక్ష్మీశిరంబునం బుష్పాభి షేకం బొనర్చుపగిదిఁ గాని లేక తదీయపుష్పఫలబీజావాపం బొనర్చుచున్న భంగిం గాని చూపట్టునప్పరమేశ్వరునకు మరల మ్రొక్కి సబాష్పగద్గదులగు కతన నేమియు ననేరక ధ్యానించుచున్న వేంకటరెడ్డి ప్రముఖులతోఁ గూడ నిట్లని వినుతింపం దొడంగె.

సీ. కురుమూర్తిశైలకందరవిహార మొనర్చు ఫణిశైలనాథ తుభ్యంనమోస్తు
కుర్మతిక్ష్మోణిభృద్గుహాలోనవసియించు హస్తిశైలేశ తుభ్యంనమోస్తు
కురుమతిజ్యాభృద్ధరి రమించుచున్న నీలాచలాధీశ తుభ్యంనమోస్తు
కురుపతిక్ష్మాధ్రికందరనున్న శ్రీరంగపట్టణాధీశ తుభ్యంనమోస్తు

తే.గీ. భవ్యకరుణాసముద్ర తుభ్యంనమోస్తు
పద్మభవముఖ్యవినుత తుభ్యంనమోస్తు
పరమపురుష రమేశ తుభ్యంనమోస్తు
భవ్యకరిరాజవరద తుభ్యంనమోస్తు. 2 -

సీ. చతురంగబల మేకగతి సమగ్రప్రభావంబుగైకొంట నీవలనఁగాదె
కాళిదానునిఁబోలు కవ్రులిచ్చుకావ్యకన్యలనుగైకొంట నీవలనఁగాదె
నవజాతిమణుల విన్నాణంబుగల కోశములనుగైకొంట నీవలనఁగాదె
ఘనమణిపాత్రిసాదగణములొప్పారు సంపత్తిగైకొంట నీవలనఁగాదె

తే.గీ. పాత్రిభవముగల్గియుంట నీవలనఁగాదె
బంధువిస్తృతిగనుట నీవలనఁగాదె
బహుళముక్కరవంశభూపాలకులకు
శేషశైలేశ కుర్మతిక్షినివాస. 22

తే.గీ. నిన్నుశరణంబువేఁడెద నిన్నుఁదప్ప
నితర దైవములను నెన్న నేనెఱుంగ
నన్ను నెప్పుడు సంరక్షణంబొనర్ప
శీతలంబగు నీదయఁ జిలుకవలయు. 23

తే.గీ. తతమతినిగాక నే నింతదనుకఁ జేసి
యున్న పాపంబులన్నియు నున్నజేసి
యింక నే పాపములుచేయనీక మించు
గతి ననుంబోర్చివుమయ్య కుర్మతినగేశ ! 24

తే. గీ. నిన్ను నుతియింప నేరని చీన్నివాని
నన్నుఁ జపలుని రక్షింతువన్నధైర్య
సాహసంబులు గొనుటకు సాక్షిగాదె
రక్షితకకీంద్ర నీ ధుర్వరక్షణంచి॥

మ. రవితనయాచరభ్రమరరాఁడవిరాజితదేహా దేవదా
నవనుత శంఖచక్రధర నాకుభవాదికపేంద్రనుత్య భూ
భువనధరప్రసిద్ధకురుమూర్తిగిరీంద్రిదరీకుటీరమా
ధవ యమృతోపమామితకథావిమలాసమలాలితాఖిలా. ౯౦

మ. మరుదన్నప్రభుమౌళికోటివిలసన్మాణిక్యచారుప్రభా
కిరణాళీచపలాకులారుణకలాకీలాలదాయాదనుం
దరనేత్రద్వయ నూతనద్యుమణిరుగ్దాయాదధామచ్ఛటా
ధర పక్షీశనుతా నతాఖిలజగత్సంరక్షణక్షీరతా. ౯౧

తే. గీ. రాజశేఖరదేవతారాబరాధి
రాణ్ముఖామరవినుతా ! పరాత్పరమవిజి
తామరాహిత ! భక్తస్థిరానురాగ
రాధితపరాత్పర ! వరకుర్మతిగిరీశ ! ౯౨

క. మందరగిరిధరకిటివరనుందరవామనన్యసింహ శుభకరవదనా
నందకహస్త ! యశోదానందన ! కరిహరణ ! నందనందన శౌరీ. ౯౩

ఉ. తారలఁ గేరుగోరులు నుతారముఁజూప రమాననుంధరో
దారసుకంకణారవ మనంత ముదాపహాపైఁ జెలంగ నా
కారము నీరజంబుల వికారముఁబైటకుఁ బెట్టుచుండఁ జె
న్నారు భవత్పదద్వయ మనారతముఁ మదిలోఁ దలంచెదఁ. ౯౪

సీ. ప్రాఁబలు,—జవరాలిరాణివాసముగన్న మునులు గన్గొనఁజాలుగనివి సీవ
పదితలల్ గలసోఁకుఁ బగసోఁకఁదెగటార్చి ప్రజలఁగాచిన మగరాజవీవ
రాచయేన్గుల నేలరాచి వారలనల్ల చెరువుగట్టిన జగాజెట్టివీవ
పదియాఱువేలయెన్మిదిమంది చెలులపై భుజమునాచిన పెద్ద బొజ్జగవీవ

తే. గీ. మంచుమలచూలుపల్కాటాల్ మరులమగల
కొలువుగనునట్టి వేలుపుతలవునీవ
యిపుడుమాపాలివేల్పవై యెసఁగితయ్య
గుడునువాల్దాల్ప ! పాపరాగుట్టవేల్ప !. ౯౬

చ. అని నుతియించి శ్రీహరికరాబ్జమునం దిడి యర్చకుండు కో
డనుచు నుమ్రప్రసాద మభయఁడ బోసఁగం దలమోఁదఁ దాల్చి యు

య్యనఘుపదద్వయంబు హృదయంబునఁ దాల్చి భక్తిపారవ
శ్యనియతచిత్తుఁడై నయనసారసముల్ ముకుళించియుండినఁ. ౮౩

చ. తనపతి సోమభూపతి ముదంబున శీఘ్రహరిఁ జేరువేళఁ జె
ప్పినవిధమంతయుఁ విడిచిపెట్టక పుణ్యమునంద బుద్ధియుఁ
జనులయెడం దయామతియు సజ్జనులందుఁ బ్రపత్తియుఁ దనం
తన దగియున్నలక్ష్మమయుఁ దన్నుతిసేయఁదొడంగె నత్తఱిఁ. ౮౪

మ. మిగులఁ నీవు దయాస్వభావుఁడవు లక్ష్మీపుత్రుఁడో నాఁ బ్రసి
ద్ధగుణోపేతు భవత్కుమారకుని సీతారామభూపాలు బ్రో
వఁగదే శ్రీపతి! పోరివకున్న సిరి కోపస్వాంతయౌఁజుమ్ము; పె
ద్దగడా భర్తలకన్నఁ గాంతల కపత్యప్రేమ లోకంబునఁ. ౮౫

తే. గీ. జిలజలోచన! మున్ను రక్షఃకుమార
చంద్రహాసధ్రువాదిరక్షకునినిన్ను
దివిరి మాబాలు నేలుమా దేవ యనుట
నాతి నగుటనుగాని యన్యంబుగాదు. ౮౦

వ. అని నుతియించి పిమ్మట జగన్మాతయగు లక్ష్మినుద్దేశించి.

తే.గీ. సోమునకుఁ దోడఁబుట్టిన నుదితపేవు
సోమభూపాలవరునకు నుదితి నేను
గానఁ జుట్టాలమగుమమ్మఁ గరుణఁజూచి
యిందిరాదేవి మాబాలు నేలుమమ్మ. ౮౭

సీ. వలరాజునందుఁ గల్వలరాజునందుఁ గల్గినకూర్మి వీని రక్షింపుమమ్మ
కలవాని వేల్పుమాకలవాని నిరసించు సిరియిచ్చి వీనిఁ బోషింపుమమ్మ
తులలేమియును నరాతులలేమిగల రాచరికమిచ్చి వీని భరింపుమమ్మ
కనికరం బర్థిరాఁగని కరంబర్థిఁగాఁజేయించి వీనిఁ నీ నేయుమమ్మ

తే. గీ. సకలనరపాలవందితచరణుఁడైన
నీతనూజుని కెసఁగు లక్ష్మీతనూజ
నామమది సార్థకముజేసి నామనంబు
మోదరత్నాకరమ్మున ముంచుమమ్మ. ౮౮

సీ. భయములేదని యొక్కపల్కు సల్కినఁజాలు బాకారిసిరి తృణప్రాయమనఁగ
అతిభక్తిగలదంచు నాదరించినఁజాలు ధనదునిసిరి యదెంతటిదనంగ

నావాఁడవని పేర్మిచేవఁజూపినఁ జాలుఁ బశుపతిసిరి గడ్డిపరకయనఁగ
మునసుదీరఁగ నొక్కమాఱు చూచినఁజాలుఁ గురురాజుసిరి గోటికొనయనంగ

తే. గీ. విశ్వజనయిత్రి నీకు నాబిడ్డయందు
గరుణగల్గుటకావలెఁగాని నీబ
లంబుగలవాని కేమిలోపంబు తల్లి !
భార్గవీ ! నీకుఁ బదివేల వందనములు. ౯౩

వ. అని నుతియించుచున్నంత.

క. ననుఁజూచెను ననుఁజూచెను ననుఁజూచెను నన్నుఁజూచె నాభాగ్యంబే
మని యందఱుఁ దామనుకొనఁగనె నందఱి శౌరి కరుణ గలచూపులతోఁ. ౯౪

క. నీరాజనంబునకుఁ గర్పూరము వెలిగించి తెచ్చి పూజారియుఁగైఁ
వారమొనరింపుఁడన సీతారామనృపాలముఖులు దద్దయుఁ భక్తిఁ. ౯౫

ఆ. వె. కనుల నద్దుకొనిరి కన్నులు చల్లగాఁ
జేసి (పోవుమయ్య శ్రీసతీశ!
సకలలోకరక్షణకలాచతుర ! కుర్మ
తిగిరివాస ! దేవదేవ ! యనుచు. ౯౬

వ. ఇట్లు నీరాజనంబునకు నమస్కరించి.

సీ. భృత్యవర్యులు కొందఱీదిదారి యిదిదారియంచు మార్గమ్ముసూచించుచుండ
అడుగడ్డునకు మాధవావతారంబు కన్దోయిఁగట్టినయట్లు తోఁచుచుండఁ
గరితురంగమసటాకలితభూరజ మభ్రమణిహాయంబుల రంగు మాన్పుచుండ
'జయమహారాజరాజ్యంశాధి'యని వందిజనులు కైవారంబు సలుపుచుండ

తే. గీ. ధన్యజన్మయైన తల్లితో బాంధవ
వ్రతతితోడ సుకవివితతితోడ
సోమభూమిపాలసుతుఁడు కుర్మతిగిరీం
ద్రమ్మ డిగియెఁ గడుముద మ్మెలర్ప. ౯౮

తే. గీ. ఇట్లు డిగి భక్తజనముల యెసక మెల్లఁ
బరఁగనరయుచు నరిగి యంబాపురంబు
నందలిభవనమున్న కేగునంతలోన
నభ్రమధ్యంబునకు వచ్చె నభ్రమణియు. ౯౯

తే. గీ. భోజనముచేసి యారాజపుంగవుండు
గాయకులగానములు సుహృద్గణముతోడ
వించు హృదయాంబుజము పల్లవింప రమ్య
హర్మ్యతలమున విహరించె నతిశయముగ.

గద్య.

ఇది శ్రీకింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకళానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
నాంధ్రీకృతంబగు శ్రీనివాసవిలాసమ్మునం
చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః

శ్రీనివాసవిలాసము

తిరుపతివేంకటీయము

పంచమాశ్వాసము

తే.గీ. వాయువేగమ్ముగల్గెడివారువముల
నెక్కి యిర్వారు సాహిణు లెసక మెసఁగ
నలచుభరణీనవునకు నంజలిఘటించి
పలికి రిట్లని సంతోషభరితులగుచు. ౧

వ. దేవా! సావధానమనస్కుండవై యాలకింపుము. భవదాజ్ఞాప్రకారంబున నుత్స వాగతజనంబుల నరసివచ్చితి మస్మన్మత్యానుసారంబుగాఁ జూచినంతవట్టు విశేషం బు లెటింగించెద మెట్లనిన, శ్రీనివాసచరణారవిందసందర్శనంబునకై బృంద బృందమ్ములుగా నానేకదేశమ్ములనుండి వచ్చిన పౌరజ లాకరిమొగ మొక రెఱుంగనికతనఁ బరదేశభాషాగుల నిందించుచు స్వదేశపాభాదులం బ్రశంసించు కొనుచుండిరి. మఱియును భవభోత్తరీయపాన్నృతమస్తకులును వసనగ్రంధికలిత వామకటులును బ్రహ్మవర్చసవిప్రులునగు విప్రు లనేకులు వచ్చుచుండిరి. మఱి యును గొందఱు తాము ముందువచ్చి దిగినచోటు మఱికొంద రాకర్షింప నచ్చలంఖిలమ్ములుగాఁ గలహించుచుండిరి. మఱియు నొక్కబజారునఁ గొందఱు పద్మినీవల్లభకరంబులు భుండరీకంబులంబోలెఁ బటమంటమ్ముల విస్తరింపఁజే యుచు నుద్యోగు లుద్వృత్తవిపక్షులంబోలె ధాన్యపరిపూరితమ్ములగు గోనులను వృషభమహిషమ్ములనుండి పడఁదోర్చియుచుండిరి. కొందఱు తండులమ్ములు రాసిగాఁ జేసికొని 'యోహో జనులారా! ఇటురం డిటురం డంతకన్న నే నెక్కుడుగా నిచ్చెదనని చేతులెత్తి పిలుచుచుండ మఱికొంద ఱంతకన్నను మేమెక్కు డిచ్చెదమని బొబ్బవేయ మరికొందఱు క్రొయికులను మొదటివా రంతకన్నను నెక్కుడుగా నిచ్చెదమని పిలుచుచుండిరి. మఱియొకచోట మీకుఁ బృథుకాకృతిం గాంచెదము మమ్ము మర్దింపకుఁడని యాకోశించుపగిది సద్యోభర్జితంబులగుకతన నులూఖలాంతరములలోగర్జిఘట్టనంబునఁ జుంకారగతి

బొనరించు వీర్యిహాలను నివియుఁగూడ మనలఁబోలెఁ బృథుకంబులేయను సంతస
మ్మునంబోలెఁ జలించుచున్నస్తనంబులంబొల్చు శృంగారవతులు మర్దించు
చుండిరి. వేఱొక్కయెడ నాపణికాంగన లీహరిమంథకమ్ములు కఠినస్వభా
వంబులను గోపమ్మునంబోలె వేచి విసరుచుండిరి. మఱియొక్కచోటఁ గొంద
ఱిక్షుపాకంబీయుఁడని యడుగఁ గొంద ఱాపణికు లాబాల్యాశిక్షితచాటువచనులగు
వారిం గాంచి వృథులగుడంబు కాపలయు నేయని యడుగఁ దద్వచనశ్రవణమాత్ర
పలాయమానులగు నవ్వారింగాంచి సహస్తతాళమ్ముగా నపహసించుచుండిరి. 3

సీ. ఒకచోట శర్కరనొసఁగుమంచును గొందఱడుగ శర్కరలేనియట్టియొక్క
వర్తకుం 'డిదియేమివైఖరి యిసుము కావలెనే' యటంచునవ్వంగ వారు
'కాదోయి సిత మాకుఁగావలె' ననుటయు, గోధూమపిష్టాళి గొని 'సిత యిదె'
యని చూప వారును 'నౌరౌర యిటు మోసపుత్తువే యిప్పని భూపుతోడఁ

తే. గీ. జెప్పెద' మటన్న, నవ్వాఁడు 'సితయొ కాదొ
కనుఁగొనుఁడు పార్శ్వులయ మీరు కనులులేక
యున్న వేఱొక్కరికిఁజూపు కొన్నఁడెలియు'
ననుచుఁ గలహింపసాగె నోయవనిపాల. 3

సీ. ఒకచోటఁ బణ్యవీథిక నెన్నఁడెఱుఁగని ఛాందసుండైనట్టిక్ష్మానురుండు
వచ్చి హింగువు గోర, వర్తకుండొకఁడు రమ్మనుచు సురామతమైన మా దు
కాణమునం దేదికావలెననఁ గర్ణములు మూసికొనుచు విప్రుఁడు కటకట
యనుచు నిష్ఠీవనంబాచరించుచు జండె మును నివీతముఁజేసికొనుచు నెన్నఁ

తే. గీ. డేని రాని బజారునకేల వచ్చి
తిని సురామతమఁట యిది, దీనికేమి
నిష్కృతియొ యంచు దాని నిందించుచున్న
నతని నాడింపసాగి రోయవనిపాల ! 4

వ. మఱియొక్కచోట మహాజనసంఘపారావారతురంగతరంగకౌతుకసమాగతరంగ
దుత్తరంగగంగాయమునాసరస్వతీభ్రాంతివల్లి కామతల్లికోపఘ్నాయితకీర్తివికీ
యికానీతసముద్వేల్లన్మాంసలతరభవళనీలశోణవర్ణమాహోక్షోధ్యక్షుంబులు లతు ల
కొలఁదిగ నక్షీణాక్షితృణదానదక్షష్మ్మలై తనరారుచుండె.

సీ. ఒకచోటఁ బటమందిరకలితమ్ములగు సంచులను విప్పుచుఁ గట్టుచునుజెలంగు
నట్టి వర్తకు లిచ్చునట్టి మాంజిష్ఠాదివస్తువుల్ గొనుచున్నవారిరోదయు

సౌవర్ణతంతువిస్తారితశాంకవాదికపటపటలమ్ములకునయి తగ
వందలకొలఁదిగా వచ్చెడిజనముల కోలాహలమ్మునుగూడి కొండ

తే.గీ. దరుల వ్యాపించి యటనుండు తపసులకును
గర్ణనిర్భేదనమొనర్పఁగా బయటికి
వచ్చి వారు మహాశ్చర్యమచ్చపడఁగఁ
దలలనూచుచుఁ జూతు రత్నవము నధిప. ౬

సీ. కొండనెక్కెడివారు కొండనుదిగువారు దేవున కెరఁగి నుతించువారు
పరుగెత్తువారును బడువారు తమయంత లేచువారును వారిఁజూచువారు
ఘోషించువారు సంతోషించువారు రమ్మనువారు నటనుండుఁడనెడివారు
ఫలములు గొనువారు పంచదారను గొనువారు కీర్తనములఁబాడువారు

తే. గీ. దానములొసంగి సుకృతమ్ముఁబూనువారు
శ్రీనివాసాన్య మెఱుఁగక చెలఁగువారు
సైనజనసంఘములచేత వ్యాప్తమగుచుఁ
గొండ కన్నులపండువై యుండెనధిప. ౭

సీ. పటమంటపములు ముప్పదివేలకెక్కుడు వృషభంబులవి వేనవేలసంఖ్య
నళ్వమ్ము లొకలక్షయయిన నుండకపోవు చేలముల్ లెక్కింపఁజాల మేము
రూప్యరాసులను నిరూపింపఁగారాదు భక్ష్యపుంజములఁజెప్పఁగఁదరంబె
తండులరాసులు తండోపతండముల్ రసవస్తువుల లెక్క రాదు చక్క

తే. గీ. నెచటఁజూచిన వర్తకు లెచటదృష్టి
నించినను వస్తుజాతమ్ము లెంచఁదరమె
చనికనినదేవరకును విశదమకాదె
భూమి యీనినయట్లుండె భూపతిలక. ౮

క. కల్లలుగావు నవోదన ముల్లసిలఁగ భాండములు మహోన్నతగతిజొ
బ్బిల్లఁగ నద్రిప్రాంతము చుల్లీమయమయ్యె భూప ! నుందరరూపా. ౯

సీ. మార్దంగికధ్వానమాననీయంబులై తాళారవానుబద్ధమ్ములగుచు
వల్లకీనాదసంపత్తిరమ్యమ్ములై తానప్రతానచిత్రమ్ములగుచు
మానసీయానూనగానగమ్యమ్ములై ఘటవాద్యరవసముత్కటములగుచు
ముఖవల్లకీనాదముఖరవయుతములై బహుళమై దేశికస్వనములగుచు

తే. గీ. తత్తదనుగుణరీతిఁజిత్తమున కతుల
గతుల సంతసమొసఁగుసంగతులనెఱిఁగి
పాడి యాడంగ నేర్చిన పోఁడలున్న
వేశవాటములవి వేనవేలు భూప! ౧౦

చ. ఎవఁడవు నీవటంచు వచియించెడివా, రెవఁడఁచుఁబల్క నీ
కవసరమేమి పొమ్మనుచు నాడెడివారును, దారి యిమ్ము మే
మవలకుఁ బోవఁగావలెనటంచు వచించెడివారు, నాపయిం
గవయకు మద్రి పెద్దదియ కా యటుపొమ్మనువారు భూవరా! ౧౧

చ. నగలివి చూచుచుండుఁడని నమ్మికచేఁ దమ కిచ్చిపోవ నా
నగలను గొంచు వారు చనిన న్నగలిచ్చినవారు వచ్చి మా
నగలని యేడువందొడఁగినం గని ముచ్చులఁబట్టి తెచ్చి యా
నగల నొసంగుచుందుము జనమ్ములు నిన్ను నుతింప భూవరా. ౧౨

చ. పనిగొని యట్టిలక్ సెనగపప్పు నఘృతములక్ సుసంభ్రమం
బునఁ దినువారు కొంద, ఱనుమోదమునక్ సుర క్రొవి క్రొవి భూ
మినిబడి మాటికిం బొరలి మేనులెఱుంగక కారుమాటలక్
వినఁ గొఱగానిరీతిఁ బలవించెడువారును గొంద ఱోనృపా! ౧౩

సీ. మల్లెపూల్ సిగనిండ నల్లిబిల్లిగఁజుట్టి విడెము పుక్కిటనిండఁ గడలుకొల్పి
తనువెల్ల మంచిగంధమ్ముగాఁ గయిసేసి చలువబట్టలు పొల్పెసంగఁదాల్చి
యొకరికే లొకరికే లొకటిగాఁగీలించి సుందరీమణులపైఁ జూపునించి
యన్నికార్యములు నట్టడవిలో దిగడించి చాంచల్యమును చిత్తసరణిఁబెంచి

తే. గీ. కులకుగుబ్బలజవరాండ్రిగుంపులోని
కరిగి యారాటుపోటుల కాగి నిక్క-
నీల్గి విహరించుచున్నట్టి నీటుకాండ్రి
వర్ణనముసేయ మేమెంతవార మధిప! ౧౪

చ. కురుమతిపర్వతేంద్రమునకుం బ్రణమిల్లుకతమ్మునం దమో
కురములు వీడుభంగి మతికొందలు ముండితమూర్ధమొప్పఁ బు
ష్కరిణి మునింగి "పాహి మునిసన్నుతదేవ ముకుంద" యంచు ను
స్థిరమతులై భజించుచును జేరిరి కొండకుఁ బార్థికోత్తమా. ౧౫

చ. నరవర యేమిచెప్పుదు మనారతసంఘవిధుక్షితంబు పు
ష్కరిణి తదంబుపాన మవగాహనము న్నిరసించువారి క
క్కురుమతినేత శాస్తియొడఁగూర్చు 'నెఱుంగము పాహి నో' యనం
గరము ననుగ్రహించుఁ గరుణావరుణాలయుఁ డాతఁ డెట్టిఁడో! ౧౬

ఉ. దేవునిఁ జూచువేడ్కఁ జనుదెంచినవారు సహస్రజిహ్వాలం
దేవరవారిపుణ్యము గణింతు, రదేమన నీదృశత్వసం
భావితుఁడైన శేషగిరివానుఁడు కుర్మతినాయకుండు సం
భావనఁజేసి మిమ్మ్రఁ బరిపాలనఁజేయుటఁగాదె భూవరా. ౧౭

చ. పలుకులు వేయునేల, రవి పశ్చిమదిగ్ధరణీధరావని
స్థలనికటమ్మ్రఁజేరెడు లసద్గతి శ్రీపతిపాదుకోత్సవం
బలవడువేళయయ్యె సెలవంచు సలామొనరించి యేగి రు
జ్జ్వలతురగాధిరూఢులయి సాహిణు లాహరిసేవఁజూడఁగన్. ౧౮

చ. సనకసనందనాదిమునిసత్తము లెవ్వని పాదుకాద్వయ
మ్మును బనిఁబూని చేరి భవమున్బెడఁబాయఁగ నెంతు, రట్టిదే
వుని వరపాదుకోత్సవముఁబొల్పుగఁ జూడఁగ నిచ్చ పిచ్చలిం
ప నృపతి కుర్మతీశ్వరుని పర్వతసన్నిధి కేగనెంచుడున్. ౧౯

క. కరులును హరులు పదాతులును రథమ్ములు మెఱయఁగా ననూనపరిమదా
కరమై నరపాలకుని చతురంగబల మేగుదెంచెఁ దుందుడుకు మెయిన్. ౨౦

క. లలితమ్ములు సాదికరోచ్చలితమ్ము లురశ్మిగప్రసారణవిలస
ద్వలితమ్ములు కలితమ్ములు బలితమ్ములుసైన కరులు బహుముదమొసఁగెన్. ౨౧

క. ఖురగోపనమా మనకని శిరమున్ దగవంచి చింతచే సూత్కృతులం
బరపు చయశమ్ము విడుచుగతి ధరఁద్రవ్వెఁ గులీనతురగతతులు ఖురములన్. ౨౨

క. అంజనగిరిసమ మరికరిభంజనమున్ మంజులమును భద్రమునగు మే
ల్కొంజరము నెక్కి భూపతి కంజనయను జూచువేడుకఁ జనె గిరికిన్. ౨౩

తే. గీ. కరివరములు పదాతులును రథములును
గురుమతిగిరీంద్రపతిసేవ కరుగుచున్న
నరపతికి ముందు నడచె సుందరతరముగ
నచ్చపుచ్చమ్ములైనట్టి హరివరములు. ౨౪

తే. గీ. అగము చనుదెంచుచున్నదో యమ్మ్రోల
యనుచు గజమునుజూచి భ్రాంతినివహించు
నొక్క గార్హమాంగనను జూచి, యొక నిషాది
వాగ యని పల్క నగియె విన్నాణముగను. ౩౪

క. సరసిజనయనోత్సవమున బరికింపగ వచ్చినట్టి బహువిధజనులం
బరికించుచుఁ బుష్పితగిరివరనికటమ్మునకుఁ జేరెఁ బార్థివుఁ డంతన్. ౩౬

చ. సలలితరీతి నాట్యములు సల్పుచుఁ బాడుచు నీలలోలదృ
ష్టుల నిగుడించుచు న్నెగడు సుందరలౌ వెలయించయూనలం
గలయుఁ గనుంగొనెన్ నృపతికాంతుఁడు కుర్మతిసన్నిధిన్ మహో
జ్జ్వలతరమంటపోపరిలసన్మణిపీఠసుఖోపవిష్టుఁడై. ౩౭

వ. ఇట్లు భూపాలప్రముఖులు నిర్భరానందదంతురితాంతరంగులై యట నుండునెడ.

చ. అల కురుమత్స్యశేషుమహిమాతిశయం బది యావహింప ని
మ్మ్రోల మటికొంద మాడుచును మొక్కుచుఁ జేతులనూచుచున్ గిరి
స్థలమున గండశైలముల సారసలోచనునొద్దఁ బణ్యవీ
థుల మటియచ్చటచ్చటను దోరముగాఁ దిరుగాడి రెంతయున్. ౩౯

క. ఎతఁగియు నెఱుఁగనిగతిఁ గొందఱు బంధుల విడచి రాజు దర్శింపక మై
మఱచియుఁ బలుకక గౌరవ మెఱుఁగక తిరుగాడసాగి రేమనవచ్చున్! ౪౦

సీ. విడిపోయి మాటికి వీపుపైఁ బొరలాడు కురులజార్ముడి వైచుకొనుటమాని
దిగజారి కాళ్ళకుఁ దగులుకొనెడి పైట కులుకుగుబ్బల వైచుకొనుటమాని
చిందరవందరై క్రిందుమీఁదునుబోవు హారమ్ములను జూచుకొనుటమాని
చెమట యేరైపాఱఁ జెదరి కాలువగట్టు బొట్టును సవరించుకొనుటమాని

తే. గీ. నర్తనం బభ్యసించుచందంబుదోఁప
గులటలనుబోలి లజ్జనుగోలుపోయి
యధికతరమైనయావేశ మావహింప
నెనసియాడిరి తగుకుటుంబినులుగూడ. ౪౧

వ. ఇట్లుభగవన్మహామహిమావేశంబున నొడలెఱుంగక పొరలాడు జనులం గాంచి యొక రేని వీరలు విడంబనార్థమ్ముగా నిట్లొనరింతురుగాని యిట్టిభగవన్మహిమ కలుగునా దబ్బరయని తమలోఁ దమ రనుకొన్నయంతమాత్రన వారును భగవన్మహిమా
వేశంబున.

చ. నెనుకటివారికన్నఁ బదివేలమడుంగులు గొప్పగాఁగ న
ర్తనమొనరించుచు న్మృదపరాధము సైఁపు మటంచు గండతా
డనమొనరించుకొంచు నకటా యిటులెన్నఁడు చేయుమంచు న
య్యానఘుని మ్రొక్కసాగిరి తదద్భుతదివ్యమహత్త్వమెట్టిదో! 33

తే. గీ. కొంద ఱిలుపీడినది మొదల్మ్రొక్కి నిఁగు గంతు
లిడుచుఁ బుష్కరిణింజేరి, యేదియో మ
ఱచినటుల వెన్కకేగి మరలయు వచ్చి
యుబ్బుచును నొక్కక్షణకాల మూరకొండ్రి. 3౪

ఉ. పాపములార! మాపయికిఁ బాఱఁగఁబోకుఁ డటంచు మీఁదికిక్
రేపెడుభంగి బేతులను నింగికిసాచుచుఁ గొందఱున్, జగ
ద్వ్యాపకుఁడీతఁ డీయనఘుడాఁటినవేలుపులేఁడటంచు వే
చూపెడుభంగి శీర్షములు చొప్పడఁదిర్పుచునుండ్రు కొందఱుక్. 3౫

ఆ. శ్రీనివాసుసేవఁజేయ నుచ్చైర్గతి యెసఁగునెడిభంగి నెగురువారు
శ్రీనివాసునిందఁజేయ నధోగతి బరఁగునెడిభంగిఁ బడెడువారు. 3౬

తే. గీ. కురుమతిగిరీశుసుత్సవం బరయవచ్చి
నట్టిజనములవ్రేగున కాగలేక
యిల యొడలు కదలింపఁగా నెగిరి పడిన
భంగిఁ గొందఱు పొదలిరి భక్తులపుడు. 3౭

తే. గీ. శ్రీనివానుని భక్తులమైనకతన
దండపాణికిసయితము దండపాణు
లమగుదు మనుచుఁదెల్పెడియట్ల చేత
దండములు పూని రందుఁగొందఱుజనములు. 3౮

వ. మఱియు నిశ్వాసశ్వసననిగళమ్మునకై శ్రవణవల్మీకమ్ములనుండి బయలువెడలి
గరుడధ్వజమహిమావేశజనితసాధ్వసమ్మునంబోలెఁ గంపించుచున్న కృష్ణాహికన్య
కలువాఁదగు పరితిక్షణకంపితభూరిలతలచే జనులకు భయహర్షంబులంకురింపంజేయు
చు భక్తు లిటునటు నిరుగునంతట నలుదెసల దృష్టి ప్రసరించునంతవఱకు గుంపు
గుంపుగా భగవన్మహిమాతిశయమ్మున నెగిరిపడుచున్న జనులచే నిబిడితమ్మగుకతన
శ్రీకాంతుమహిమ నూహించి యూహించి భూమియం దొహోఁచంబుగ

బొదలెనో నాఁ జెలువారుచుండ, నీదృశోత్సవసందర్శనమ్మునఁ దామును నావేశి
తమ్ములోయన భేరీపటహపణవహూణవాద్యకాహళాదులు సింహనాదంబులం
బోని సమగ్రిధ్వానంబుల నెసంగుచుండఁ దామును నావేశితమ్ములో యనఁ
జామరోత్కంపవసనపతాకాపటలమ్ములు గంధవాహోద్ధూతంబులై కదలు
చుండ, సర్వంసహాయయ్యు జగదీశదివ్యావేశంబు సహింపనేరక మోఁదికెగిరి
పోవు వసుమతియోయన ధూళికాపాళికలు ప్రబలుచుండ, మునుముందు కురు
మతిగిరిదనుకం బరుగిడి శ్రీనివాసపాదుకాసమాశ్రయణంబుదక్కఁ ధరణీభృదా
శ్రయణం బనుచితంబని తలంచియోయన మరలి పాదుకలదనుక పరుగిడివచ్చు
నావేశితజనమ్ములచేఁ బరివృతంబును, శ్రీనివాసదివ్యపాదారవిందయుగళీసమర్ప
ణమ్మునకై తదనుగ్రహావధరమానమ్మగు వధరమానాఖ్యగ్రామమ్మునకుండు భక్త
వరునిచే యథావిధినిర్మితంబును, తచ్ఛిరోధృతంబును, సమగ్రిజనభవపాశజడి
మవిదళనచణుండగు మదాచళవరదుని పదారవిందయుగళంబును నిరంతరభవపాశ
సమాఖ్యయును జడాధినాథత్వంబునుగల నన్నుఁబరిపాలించుమని నిరంకుశవిశ్వా
సమ్మున వరుణుం డభ్యర్థనోపాయనమ్ముగా నంపిన నిష్కశాశియుగళంబనఁ
దద్దివ్యభాగానీయమానంబును, జలనిధిసుతాతనులతానితాంతకాంతి నపహరించి
ఘనదుర్గంబాశ్రయించి బలరిపుమణిసచ్ఛాయ రమానివాసదివ్యవిగ్రహరుచిప్రాప్తని
గ్రహఖేదబహుధవళంబగు నద్దానితోఁగూడ నేతత్పదారవిందయుగళంబుకన్న
నన్యశరణంబు లేదని ద్వైధాభూతంబై శరణుజొందిన విద్యుల్లతామండలం బనఁ
దగికాని లేక నన్నజస్రవిష్ణుపచాభరణమ్ముగాఁ జెప్పుచుందురు తత్పదారవిందం
బాశ్రయింపని నాకిది యుచితంబుగాదని నిరంతరతత్పదయుగళోదగ్రభూష
ణద్వంద్వరూపంబు ధరియించి యిదియేమో కనుఁగొందునని శంకితుఁడై యూ
ర్ధ్వభాగమ్మునసరించి వచ్చు చంద్రునిచే రమణీయంబగు సహస్రకిరణమండ
లంబు నాఁదగిగాని, ధవళతరవితానరమణీయోర్ధ్వభాగకాంచనసూత్రికలితంబు
ను, శ్రుతియుగళీమకుటీద్వితయాలంబితమ్మునగు శ్రీనివాసుపాదుకాయుగళం
బును విలోకించుచున్న మానవులయు, వసుంధరాధురంధరప్రముఖులయు హృ
దయంబులు సురకార్యం బాచరించి వచ్చిన జానకీహృదయానందనుండగు దశ
రథనందనుదివ్యపాదుకాయుగళంబు బురస్కరించుకొని యెదురొక్కనుచున్న
సాకేతనగరవాసులయు, దానింజూచుచున్న విభీషణామాత్యయు హృదయంబులం
బోలె నానందబంధురంబులై చెలఁగె; నీ యూనంబు వర్ణింప మావాక్కవివచన
మ్మ్రులకును నసాధ్యంబైయుండు. 3౯

౩౯ వ్యాసోద్దాలకశౌనకప్రముఖు లేపాదూద్వయిం జూడఁగా
నాసతో చెంది తపమ్ముఁజేసి యుదకుంభాపింతురో యట్టిశ్రీ

వాసాంఘ్రిద్వయరక్షుల న్సురవరాప్రాప్యమ్ములం గాంచి యెం
తోసంతోసముఁజెంది రందఱును దత్ స్తోత్రక్రియాధుర్యులై. ౪౦

శా. పాతివ్రత్యముపట్టుఁగొమ్మ కరుణావారాశి బుద్ధిక్షమా
చాతుర్యంబుల కెల్ల సోమధరణీశానార్ధదేహంబు తా
నోతల్లీ! హరిపాదుకా! సదయవై యొక్కింతరక్షింపుమా
సీతారామనృపాలునంచు వచియించెం బేర్మినిండారఁగన్. ౪౧

శా. ఓతల్లీ! హరిపాదరక్షవని నిన్నాహింత్రు లోకంబు లీ
వేతన్మాత్రమకాక మానవనుపర్వోక్షానముఖ్యామర
వ్రాతంబుల్ దయఁబ్రోచుచుండు వతిచిత్రంబంచుఁ గేలోగ్గడ్చి యా
సీతారామనృపాలకుండు నుతియించెం బేర్మిదై వాఱఁగన్. ౪౨

చ. భరతుని శౌరిపాదయుగబద్ధమనస్కుని రాజ్యనిచ్చి ముల్
గరుణదలిర్పఁబ్రోచినపరీకారమునన్ మనుచేలు సోమభూ
వరసుతు సర్వభూమిపతివంద్యు నొనర్చుఁబ్రోవుమా దయా
భీరతినటంచుఁగేలోగ్గిచి వెంకటరెడ్డి నుతించె నెంతయున్. ౪౩

తే. గీ. కురుమతీశ్వరపాదపుష్కరనుహృత్వ
గరిమ గను ధామనిధిని నిల్గాంచి జనులు
హృదయగుహాఁగల తమమునునీసడింత్రు
చిత్రమని పాదుక నుతించెఁ జెలఁగియొకఁడు. ౪౪

తే. గీ. అహహా మహాదాశ్రయంబు నీ కబ్బుకతనఁ
గాదె బ్రహ్మాదిదేవతాగ్రణుల మకుట
తటము లెక్కుచునుండు నిత్యమునటంచు
శౌరిపాదుక నొక్కఁడు సన్నుతించె. ౪౫

చ. హరి యటులుండుఁగాక మమునారసిప్రోవఁగ నీవ దిక్కును
మ్మరయ జగత్త్రయావనమహామహిమమ్మునఁబొల్చుశౌరి త
చ్చరణయుగావనమ్మునకుఁ జాలినమేటివి నీవటంచు న
త్తిరుమలరాయఁ డంజలివిధించి నుతుల్పచరించెఁబాదుకన్. ౪౬

కవిరాజవిరాజితము.

అనుదినముఁ హరిపాదయుగమ్మున నంటిచెలంగుచుఁ గంటకబా
ధను నిరసింపుట యుక్తమకాని సదా నినుఁ గొల్చెడివాఁ డవనిం

బునఁ గలకంటకముల్ హరియించి సమున్నతిఁగంటకముల్ తనువె
ల్లనుబొసఁగించెదు పాదుక! బల్వీరలంబిది యంచొకఁ డెంచెనొగిఁ.

తే. గీ. అంబ! నీచే సపదరక్షుఁడైన జగద
ధీశ్వరుండు వరదుఁడయి యెసఁగుచుఁడ
దైత్యులెల్ల విపదరక్షతనుభజింపఁ
బాదుకా! హేతు వేమని పలికెనొకఁడు. ౨౮

తే. గీ. ఇట్లు తన్నెల్లరును నుతియించుచుండఁ
గలితతూర్యస్వనమ్ములు గడలుకొనఁగఁ
బ్రార్థనారక్తులయినట్టిభక్తులెల్లఁ
దోడఁరా గిరికేగెఁ బాదూయుగంబు. ౨౯

క. కురుమతిగిరిపతివరపతిచరణాసక్తుఁడగుభక్తసత్తముఁ డొకఁ డా
హరిపాదుకలను శిరమున ధరియించి రయమునఁ దెచ్చెఁదత్స్థలమునకుఁ. ౩౦

వ. సనకసనందనాదిమునిసత్తమసేవ్య మనంతకాంతియుం
గనకమయంబునుఁ బుజనకామదముఁ బరమక్రౌన్వ్యా
గ్నిణియగుసోమభూపసుతుఁ గామము లిచ్చి యనుగ్రహించుక
ల్పనగము పాదుకాయుగము పర్వతమం దొగి నిల్పెనాతఁడుఁ. ౩౧

శా. ఆవేశమ్మును జెందియాడుచు మహోద్యద్భావముల్ సేయుచుఁ
దేవేశాంఘ్రులనెంచు భక్తజనులెంతేనెల్లెడఁ మీఱఁగా
సావేశమ్మును జెంది వారివలె నాట్యప్రక్రియ నొబ్బిల్చె నా
శ్రీవాసాశ్రియమైనభూమిధరముఁ జెన్నారె విన్నాణమై. ౩౨

క. శక్రాదివినుతమగు హరి చక్రము పుష్కరిణిఁజేరి చయ్యనఁ బూజా
ప్రక్రియలనొప్పఁగా గ్రహచక్రాధిపుఁ డరిగెఁ జరమశైలమ్మునకుఁ. ౩౩

తే. గీ. అలసుదర్శనముంజూచి యఖిలజనులు
ముందుగా మోదవార్ధి మునిఁగి రంత
నరుణుఁడు నపాస్తతాపుఁడై చరమవారి
రాశిలోన మునింగెను రయమెలర్ప. ౩౪

మ. మును మన్నామకు సైంధవుందునుమ నంభోజాప్తునిం గప్పి తా
ననుకూలక్రియ నొప్పెఁజక్రమిది కట్టాయంచు లోనెంచి దా

నిని గెల్వ్ గమకించియోయనఁగ నెంతే నగ్రపాదవ్యయ
మ్మును బైకెత్తి చెలంగె సైంధవము కుర్మ్యార్తిశుద్వారమ్మునన్. ౫౫

క. అరియను నామంబూనియు నరికర్ణనమయి చెలంగు హరిచక్రము నుం
దరమగుకురుమతిగిరికందరమునకుంజేరె భక్తతతి నుతియింపన్. ౫౬

ఉ. యామినియన్వెలంది యుడుహారముల న్మెడఁదాల్చి కౌముదీ
శ్లేమముగట్టి శౌరికి రకమ్ముగఁ దాఁ దిలకమ్ముదిద్దఁగా
రామగు నర్ధచంద్రుఁడను రాజతపాత్రిఁ గళంకముఁ గురం
గీమదమూని వచ్చె హరికిం బరిచర్యయొనర్చుటబమే. ౫౭

క. తాదృగ్రక్షోగణశత్రూదారోత్సవమునందునొగి దుందుభి నా
నాదగ్వ్యాప్త నిజధ్వని మోదంబొనరించె జనసముదయంబునకున్. ౫౮

క. మానుగఁగోణాహతి నెంతేనిఁ మధ్యస్వరాభివృద్ధింగని యా
యానక మాయుత్సవమున నానాకఖ్యాతమయ్యెనఁట యేమందున్. ౫౯

శా. భేరీభాంకరణమ్మునం జనుచు లుద్వేలమ్ము గాఁబోరివ్రుల్లై
చేర న్వెన్నెలనల్లడల్ దనర నాశ్రీనాథుగుట్టింబు పై
న్నారెన్ మందరపర్వతేంద్రి చలితంబైయొప్పు క్షీరాబ్ధి స
ద్వీరమ్యంబగుకాంతినొప్పెసఁగునాయుచ్చైశ్రవంబోయనన్. ౬౦

మ. తగుడోలాకనమ్మున న్వివళలౌతన్వంగులన్ శ్రీలలం
దగవఱించించి జనారవాకలితమా ద్వారమ్మునన్ మాధవుం
డగళత్కుండను జన్మవత్సలతచే నంపింప నుచ్చైశ్రవం
బొగిఁ దావచ్చెనొనాఁగ నొప్పెసఁగు నశ్వోత్తంస మెక్కెన్వెసన్. ౬౧

మ. సరవి న్వొబల్చె సపద్మరాగకలశచ్ఛత్రంబు పాపాపహా
ర్తృవరమేశానమహోత్సవంబు గన స్వాతీతారతోఁగూడి చం
దురుఁ డేతెంచినభంగి నీలమణులన్ నూల్కొన్నదండంబు త
ద్ధరిసందర్శననిర్గళచ్ఛశికళాంకాంకూరమో నాఁదగెన్. ౬౨

క. హరిహారినిర్మలతరపుచ్ఛరుచిన్ విజితంబులగుచుఁ జామరములు త
ద్ధరికి సపర్యయొనర్చెడి కరణిం జెలువారె లలితకంపితగతులన్. ౬౩

తే. గీ. హరిహయంబయ్యె ధనళోమమైయలరె దీప
దీప్తినరుణమయి చెలఁగెదేవదేవు
నీలనీరదకాంతిచే నీలమయ్యె
లసితగంధకదీపరుచి సితమయ్యె. ౬౪

తే. గీ. తనకును సనాముఁడైనట్టితార్క్ష్యునెక్కి
నితఁడనుచు వైనువస్యంబు నెనసియున్న
వాజిపతి నతిసంతోషవార్ధి ముంపఁ
జనె నధిష్ఠించి కుమతిష్ఠాధ్వనేత. ౬౫

తే. గీ. రత్న సానువటన్న పేరఁదనర్చి
గర్వమునసొప్పు మేరువుగర్వమడఁప
దీపపఙ్క్తులు నల్గడల్ జేజరిల్లఁ
దాదృశంబయ్యె సుర్మాతిఁ ధరణిధరము. ౬౬

తే. గీ. ఇచటనుండిన నీధరాభృత్తనీజ
నితమణుల కోడితిమటంచు నిందవచ్చి
సవతుజెందఁగవలెనంచు సచ్చయంబు
లటఁ బడినరీతి నొప్పె దీపాళులెల్ల. ౬౭

మ. లలి నస్మత్పతియైనచందుఁభగినిఁ లక్ష్మీమహాదేవి ని
మ్ముల సెజ్జఁ దగమోసపుచ్చి యెటకేఁబోనున్నవాఁ డీతనిఁ
గలయంజూచెద మంచుఁ దారకలు సన్నాహంబుతోనుండెనా
నెలవొందెఁ గిరినుండి క్రిందిదనుకఁ దీపంబు లిర్వంకలఁ. ౬౮

తే. గీ. ఎద్దియోకోర్కెఁ దనమది నెనయుకతన
గండశిల పేర్మి దీపమొక్కటి శిరంబు
నందు ధరియించి చెలువారె నాకతమున
నందఱును గండదీపమటంద్రు దాని. ౬౯

తే. గీ. మున్నహల్యానుబ్రోచిన పుణ్యమూర్తి
పాదరజమునఁ దనదృషత్వంబుఁబాపు
కొనఁ జిరతపంబుసేయ నెకొ్కనియె మంట
దీనికనియెంచిరి శిరస్థదీపశిలను. ౭౦

తే. గీ. అరుణగరుత్మంతు సోదరు, లందు గరుడ
మణి శిలాగర్భయై మహామంబుఁగనియె
నని యరుణమణియును వేడ్క నశ్మగర్భ
మయ్యెనన గండదీప మొప్పారెనచట. ౭౧

మ. ప్రతిబృందమ్మున మాధవాయనుచు బాష్పమ్ము ల్లలిగ్రమ్మ భ
క్తతతుల్ సేవయొనర్ప మెల్లన నగాగ్రమ్మ్మ్రగ దగ డిగ్గి భూ
పతి వాసష్ఠలి కేగె శౌరి; యతఁడుఁ భక్తిప్రణామాంజలి
వ్రతిపత్తుల్ దగఁ జూచె నాకురుమతిస్వామిఁ హయారూఢునిఁ. ౭౨

చ. అవనిపునాజ్ఞ సేన వలయాకృతిఁజెంవఁ దదగ్రమందు ర
త్నవితతి రత్నగర్భఁ దమతల్లిని వఁచనఁజేసి యేగు మా
ధవు నరికట్టఁగాఁదలఁచి తద్దయు మాత్రుదరాంతరంబునుం
డి వెడలి చుట్టువారుకొనుఠీవి నెసంగెను దీపమాలికల్. ౭౩

శా. రాణఁ స్థూణలపేరిబాహువుల నారాచాంగుళుల్ మోడ్చి యా
క్షోణీకామిని రక్తచామరములఁ జోడించి శ్రీకుర్మతి
క్షోణీభృత్పతి వీచెనాఁగ నెసఁగెఁ సొంపారునిర్వ్యంకలఁ
శోణశ్రీకమరుద్విలోడితజగజ్యోతిఃప్రదీపద్యుతుల్. ౭౪

క. ఓలి నయస్కాంతంబిది కాలాయసముఁ గ్రహించి ఖ్యాతింగనఁగా
నాలీలనె శోణమణుల్ గ్రాలెనసం జెలఁగె నాజగజ్జ్యోతులొగిఁ. ౭౫

క. నైకవిధగంధకకృతప్రాకారవిచిత్రపృక్షబహుచక్రకృతం
బై కడు నెసంగె లంకాఖ్యాకము యంత్రింబు నేన కావలిప్రక్కఁ. ౭౬

సీ. భుజము ల్లలనాడ ముఖము చిర్నగవూనఁ జెమటచేతను జెక్కు చెమ్మగిల్లఁ
గనులు తల్ తళనింపఁ గనుబొమ్మ్రలు చలింపఁ జనులు గందరగోళమనుసరింపఁ
గాంచి ఘుల్ ఘుళ మోర్యి గజ్జ ల్లరిసేయఁ జిన్నారితిలకంబు చెదరిజూడ
నొయ్యార మెసఁగంగఁ బయ్యెదల్ దూలంగ మేనికాంతులు మిరుమిట్లుగొలుప

తే. గీ. నలసట జనింప నిట్టూర్పు లలవరింపఁ
గనుఁగొనెడివారి కానంద మినుమడింప
నెట్టుకొని కుర్మతిస్వామి కట్టెదుటను
మేలమాడిరి వాతకామినులు చెలఁగి. ౭౮

మ. జగతీమోహనరూపి మొప్పు తదురోజద్వంద్వముంచాఁకి పె
ల్లుగహారమ్ములు సాట్యమాడె నుగుణాలుల్ గల్గుఁ గాకేమి హృ
ద్యగతుల్ మించిన నేమి సన్మణిచయాపూవాప్తిఁ బ్రవర్తింపనే
మగు, గుబ్బల్గనినంత నేరికిని సాహాకారముల్ పుట్టవే. ౭౯

తే. గీ. బుద్ధిమత్తముఁడగు రాజపుంగవాగ్ర
గణ్యుచేఁ గొంతవడి సేవ గాంచి, పిదపఁ
దూర్యఘోషము లెంతయుఁ దోరముగను
జెలఁగఁ గుర్మతిపతియు వేంచేయఁదొడఁగె. ౭౯

క. పుష్కరివరదుండని నను బుష్కరిణియు నాశ్రయింపఁ బూనెదునని తాఁ
బుష్కరిణిఁ బ్రోవనోయనఁ బుష్కరణికినేగెఁ బురుషపుంగవుఁడంతన్. ౮౦

వ. ఇట్లు పుష్కరిణీతీరమ్మున కరిగి యటఁ గల్పితంబగు ననల్పసపర్యం గ్రహించి సేన కుత్తరదిక్తటమ్మున నసేకముఖాధ్యాయగు లంక గన్పట్టుచున్న దిదియేమో యని యనుకొనుచున్న జనులకోలాహలంబు విని రోషంబునంబోలె శీఘ్రముగానటనుండి కదలి యుభయపార్శ్వముల సైన్యంబు శ్రేణీభూతంబై చెలంగ నేమికతమ్మున నిటకిది వచ్చెనో యనురోషమ్మున గిరిశిఖరంబునుండి సాక్షాదుత్ప్రతుండునాఁదగు నరపేరితకృత్రిమమారుతతనయుఁ వాలాగ్నిచే నంటింపఁ బడినదియుఁ, బ్రదీపరూపమణినిబిడితమహాకోలాహలజనకదంభాంబుధిమధ్యభూస్థితంబునునగు నాకృత్రిమలంకయం దస్మదధినాథుండగు భగవంతుం డనంతావతారుండగుచుండఁ దత్కరాలంకారంబున కేనును నసేకరూపంబు లాశ్రయింపఁ దగినదియే యని యసేకభావతీర్ణంబగు నుదర్శనంబునాఁదగి యభ్రీపరిభ్రమణనిరవకాశనిష్పీవ్యమాన న్నుల్లింగసంఘనిబిడితప్రాంతంబులగు చక్రరూపయంత్రబృందంబులు కోట్లకొలఁది పరిభ్రమించుచుండ, నొక్కెడ సమున్నతస్తంభామూలాగ్రపార్శ్వద్వయగుంభితగంధకభరితేంగుదీఫలరేఖా సముదయంబులు భూమిమొదలుకొని క్రమముగాఁ బ్రజ్వలించుచు నగ్ని స్వస్థోర్ధ్వస్థితంబగు ఫలంబు నాకర్షించె నింక విడిపొండు విడిపొండు విడిపొండని చెప్పుపగిది విశరణార్థకఫలధాతులోణ్మధ్యమపురుషైకవచనప్రయోగంబు సేయుచుఁ దాపసశాఖిజాతంబులైనను గంధపూర్ణంబులైనయెడల విశీర్ణత్వం బలవడకమానదని బోధించుపగిది విశీర్యమానంబులగుచుండ, నింకొక్కయెడఁ దిర్యగ్గుంభితదారూభయపార్శ్వాలంబమానగంధకయంత్రపిటకయుగ్మంబులు గిరిశిఖరంబు దనుకఁ బ్రజ్వలించుచుండఁ దదధోగళత్ప్రజ్వలనధవళగంధకఘుటికామాలికాంచితశరణాకాంతులు గగనంబునంజడించుచు, మహోత్సవవిలోకంబున వివశలైన సురకాంతలు పరస్పరహారావలోకనసైసర్గికస్త్రీస్వభావంబునంజేసి హారవినిమయంబొనర్చుకొనుచున్నతఱి రెండురెండుగా స్థూలవజ్రఘటితైకావళీహారంబులు ప్రమాదవశంబునం జారివోవ డిగి, వానిని మరల గ్రహించుచుండిరో యనుపగిది క్షణకాలంబు మాత్రిను జూపట్టి నశించుచుండ, వేఱొక్కచోటఁ జక్రికారయంత్రశతాంతరాళంబులు పార్శ్వద్వయసముద్దీపితంబులై పరిత్యేకముగా నేకమార్గంబునం

బయలువెడలి మార్గమధ్యమ్మునఁ బరస్పరసమ్మోహీనంబులగుకతన నివృత్తములగు చుండ, మఱియొకచోట నభిముఖమ్ములగు కతన మరలుచు నట్లనె చిరకాలము పరిభ్రమించు గంధకయంత్రవిశేషద్వయంబులు సమానబలమల్లయుగ్మమండల చంక్రమణరీతింజూపుపగిదిఁ బ్రజ్వలించుచుండఁ, గొన్ని నక్షత్రంబులు ముందు వచ్చి మహోత్సవం బాలోకించి నభస్థితంబులగు తక్కిన రిక్కలంగూడఁ బిల్చి కొనివచ్చుకొఱకు సశ్లాఘావచనరభసమ్ముగా నెగురుచున్నవో నాఁదగు యాం త్రికజనదీపితాకాశబాణాఖ్యయంత్రంబులు శ్రీంకారశబ్దపూర్వకమ్ముగా గగన మ్మున కెగయుచుండ, మఱికొన్ని యంత్రంబులు శ్రీనివాససేవాసమాగతజనతా పాతకసముదాయంబులం బటాపంచలై పొండని చెప్పుపగిదిఁ బటుపటుపటయని ఘటధాతులోణ్మధ్యమపురుషైకవచనపర్యాయంబు లొనరుచుండ, మఱికొన్ని యంత్రంబు లియ్యవి సకలజనులకుఁ గురుమతిగిరిపతియంగు దృఢభక్తి నుంచుఁ డని సూచించుచున్నయవి మహాజనకోలాహలమ్మున నెక్కుడగు భేర్యాద్యా రవంబు దిఙ్ముఖమ్ములఁ బరితంబగు కతన నల్పప్రాణమ్ములగు దద్వర్ణమ్ములన్నియు వినఁబడక మహాప్రాణంబగునొక ధ్వామనుపర్ణము మాత్రము వినఁబడుచున్నదని జనులనుకొనునట్లు ధ్వాంకారం బొనరుచుండ, లాజనికరంబులపగిదియుఁ దెగిపో యిన మౌక్తికహారంబులపగిదియుఁ బద్మరాగశకలంబులపగిదియు నింద్రనీల మ్ములపగిదియు సువర్ణకుసుమమ్ముల పగిదియు యంత్రబృందమ్ములనుండి అగ్ని కణంబులు రాలుచుండఁ గొన్నిగంధకదీపమ్ములు సంపూర్ణచంద్రమండలమ్ముల పగిదిఁ జెలువారుచుండ జగదుత్తమోత్తమంబగు నమ్మహోత్సవంబు వీక్షించుచు నక్కురుమతిగిరిస్వామి సకలభక్తగణస్తోయమానుండగుచు నద్రిశృంగం బధిష్ఠింప నుంకించుచున్నంతలో నుత్సవావలోకనసంతుష్టాంతరంగయు శుభ గుణకదంబయు నిజాంబయు నగులక్ష్మ్యంబం బురస్కరించుకొని మంత్రి వరుండగు వెంకటరెడ్డితో నరవరుండును కరివరంబధిష్ఠించి పుండరీకదళాయతే క్షణుండును, గరుణాపరుణాలయుండును, శరణాగతభరణోదరుండును, నఖిల నిగమాభరణుండు, నిఖిలజగద్విపత్తిహరణుండును, శుభకరస్మరణుండును, ఘనాఘనరుచిసుభగంకరణుండును, గరివరప్రియంకరణుండును, సమగ్రదేవతా పరివేదస్థూలంకరణుండును, సకలకలికంటకోద్ధరణుండును, నఖండజగదాశ్చర్యం కరణుండును, ప్రఫుల్లజలజతల్లజసదృశచరణుండును, నిత్యతరుణుండును, భవాం బుధితరణకరణుండును నగు నక్కురుమతి శ్రీనివాసు ధ్యానించుచుఁ, బ్రిపన్నుల మయిన మాకు నీవే శరణంబగుచు మమ్ము రక్షింపుమనుచు ననేకవాద్యారవం బులు బోరుకలఁగ సమగ్రభూదేవకుటుంబాకగంబగు నంబాపురంబుఁ బ్రివేశించె నిఁక నిచ్చట.

మ. నను వంచించి మహోత్సవంబుగనఁగా న్యాయంబె నీకంచు న
వ్వనజాతాలయ నన్ను నేమనునొ కోపస్వాంతయైయుంచు లో
ననుమానింపక కుర్మతీశ్వరుఁడు తానద్రిస్థలంబెక్కి చ
క్కని రోయింతు లొనర్చునృత్యమును వేడ్కంజూచుచున్నంతలో. ౭౧

చ. మగఁ డొనరించినట్టియవమానము సైఁపక లక్ష్మి యాతనిం
దగ నవమానముంబరుపఁ దద్దయు లోనఁ దలంచి యొక్కదొం
గఁ గడురయమ్మునంబనుపఁగా మఱివాఁడును సింహనాదమొ
ప్పఁగ నరికట్టె నాత్మపరివారముతో నలకుర్మతీశ్వరున్. ౭౨

తే. గీ. ఆత్మకచచయముంబోలి యతికుటిలను
లైనపుండ్రమ్ములొప్పెడి యతనిభటులు
మెల్ల మెల్లన నొదుఁగుచు నల్లభుజగ
పర్వతాధీశుఁబొదినిరి వక్రగతుల. ౭౩

చ. గొడుగునుగొట్టి చామర లకుంఠితవిక్రమలీలఁజిమ్మియున్
సిడములు పాడుసేసియును శ్రీకరమావనమాల లాగి యె
క్కుడురుష భేరికాదికము గొబ్బునఁ గొని వార లెంతయున్
గడభిడఁజేసి రుత్సవము కంజవిలోచనుఁడున్ దడంబడెన్. ౭౪

శా. భేరీరావము దిక్తటమ్ములను గంభీరమ్ముగామోగియ సిం
హారావమ్ములెసంగఁ జామరము లొప్పారన్ సితచ్ఛత్రియున్
దారానాథునిపోల్కిఁ జెన్నలరఁ బద్మాగేహసాన్నిధ్యముం
జేరన్ రెండవకుమ్రతీశ్వరుఁడునాఁ జెన్నారుచున్ జోరుఁడున్. ౭౫

ఆ. వె. చిన్ననాఁడు గొల్లకన్నెల వంచించి
వెన్నదిన్నయట్టి వెకలితనము
కట్టికుడిపె నేఁడు కంజాతనేత్రిన
కితరచోరగతుల నెన్న నేల, ౭౬

క. అతిఖిన్నుండై కుమ్రతిపతి తనగృహమేగు నాయవసరమ్మున శ్రీ
సతియును భూపతితోఁ దనపతి కెదురుగవచ్చెఁ దోట్రుపడుసరములతోన్. ౭౭

సీ. తన సితచ్ఛత్రంబు తన చామరయుగంబు తనదు బంగారుచక్కనిసరములు
తనరత్నమాలికల్ తన హేమవసనంబు తనియొద్దనుండు దీపనికరములు

తన మదావళీములు తన తురంగమములు తన భేరికాదివాద్యనిచయములు
తనయుగ్రమందునృత్యమునల్పి యానందమునునించినట్టి రోపూవుబోండ్లు

తే. గీ. సర్వమును భార్గవీధరాసతులయొద్ద
నున్నసంగతిఁగనుఁగొని వెన్నుఁడపుడు
సంతసముకొంత యొక్కింత చింత కొంత
యబ్బిపాటొప్ప నిదియేమి యనితలంచె. ౮౮

క. భూమియు లక్ష్మీదేవియు నామెయిఁగనుచుండ శంకనందక లజ్జా
భీమ హరి గౌఁగిలించెను; గామినులకు సాహసంబు గలదెంతైనన్. ౮౯

తే. గీ. సవతులమొగంబుఁ గనుఁగొన్నఁ శౌరి తన్ను
వదలునేమొకో యనుభీతి పొదలుకతన
నో యనఁగ లజ్జ మొగమెత్తనీయదయ్యె
నిందిరానాథుఁడును దలయెత్తఁడయ్యె. ౯౦

చ. ఇది సతమా యటంచు హరి హ్రీసతి నోసరిలంగఁజేసి య
మ్మృదితలవంకఁజూచి కరముల్ ముకుళించి మనమ్ములోపలన్
బెదరుచు మెల్లనన్బలికెఁ; బెండిలియైన సరోజనేత్రిలం
దొదివురసంబు వేఱొక తలోదరులం దొదపంగనేర్చునే. ౯౧

ఉ. దానుఁడనైన నానాయెడలఁ దప్పులుగల్గిన నైఁపరాదె నేఁ
జేసినసేరమేమి? దయఁజిల్కొడిచూపుల నన్నొకింత నై
నేసినదోసమూనెనే? ననుఁజిక్కులఁబెట్టిరి దొంగ లింత వి
శ్వాసము దప్పియుంట తగవా మగువా పగవాఁడనైతినే. ౯౨

వ. అనిన లక్ష్మీయిట్లనియె.

శా. నీ చాటూక్తులకేమి నేనెఱుఁగనే నీసంగతుల్ క్రొత్తలే
యీచాతుర్యముఁజూచి సంతసిలువారెవ్వారలిచ్చోటనీ
న్నీచోరుల్గని కొట్టి పుచ్చుకొనిరో యెవ్వారి దండించెదో
కాచంబైనను నేనెఱుంగనుజుమీ కాంతా! భుజంగాగ్రణీ! ౯౩

వ. అనిన కురుమూర్తిస్వామి యిట్లనియె.

శా. నీసాన్నిధ్యమునందు భాస్కరునివన్నెంజెన్నుగన్నట్టిబల్
వాసింబొల్చెడి భూషణంబు లవిరోల్లక్ లోననూహింపఁగా

నాసామ్మేయగుఁగాని యన్యమగునా నాయంబు నూహిం పుమా
హాసశ్రీప్రకటీకృతాత్మగతవామ్యాలంకృతీ! శ్రీసతీ! ౬౮

వ. అనిన శ్రీదేవి యిట్లనియె.

తే. గీ. మామకీనకటాక్షసంబంధభాగ్య
మునలభించెఁగదా లక్ష్మ్రి మున్ను దాని
నే హరించితిఁ జాపల్యమేల నీకు
దానినడుగుము పంచాయుధా! ముకుంద! ౬౯

వ. అనిన శ్రీనివాసుం డిట్లనియె.

తే. గీ. అట్టిలక్ష్మ్రివి నీవకాయనితలంచి
యడుగుచుంటిని దయసేయు మబ్జపుత్రి!
వామలోచన! కోపమ్మువదలు, మేమి
తప్పుగల్గెవృథాపవాదమ్ముగాని. ౭౦

వ. అనిన నిందిర యిట్లనియె.

తే. గీ. తగినయుత్తరములులేని తప్పులందుఁ
బురుషులకుఁ జతురోక్తులు పొసఁగుచుండుఁ
దావకాపరాధముల కంతంబుగలదె
త్రాదుబారెదు ధాష్ట్యంబు దవులుకతన. ౭౧

వ. హరియిట్లనియె.

తే. గీ. లేదు నాయెడ నపరాధలేశమయిన
నెపతె కల్పించిచెప్పినో యిట్లునీకు
భవదధీనుండ దానుఁడఁ బంకజాక్షి
యే నెచటికేగినాఁడ నిన్నెరసుఁజేసి. ౭౨

వ. అబ్ధిపుత్రి యిట్లనియె.

క. చనలేదని బొంకెదు భూవనజాక్షిని నన్ను వదలి వడి వేదవధూ
టినిఁగూడఁగఁజనలేదో? వనితల కెఱుఁగంగఁబడవె వల్లభులమతుల్. ౭౩

వ. శ్రీనివాసుండిట్లనియె.

క. వనితా! నిను వదలి యనేకనగమ్యగాఢిలమైనకాంతారమ్ముక్
గనవేగితి భీతిలెదని నిను విడిచినతప్పు సైఁపు నేర్మెయెక్కుడుదుక్. ౭౪

వ. పద్మాలయ యిట్లనియె.

తే. గీ. పలుకులిక వేయు నేల యోపంకజాక్ష!
యంతయును నాదులోపమే యగుటనిజము
నీకువలపైనయెడ కేగు, నేను ముద్ద
రాల నద్దానిఁబోలు గయ్యాళిగాను. ౧౦౧

వ. కురుమతిపతి యిట్లనియె.

ఆ. వె. నాకు నీవుదక్క నలినాక్షి! వేఱొక్క
పడఁతి లేదు; కష్టవచన రచన
పాలుజేసి రవ్వపాలొనరింతువే
పలుక వేల? ముద్దుపలుకొకండు. ౧౦౨

వ. భార్గవియిట్లనియె.

తే.గీ. నిపుణవాక్యమ్ము లొకకొన్ని నేర్చు కతనఁ
దప్పులొనరించియును నన్నుఁ దనిపెదీవు
నిన్ను నలయింపుటకు నిది పన్న లేదు
తుదుక మిదిసుమ్ము నమ్ము కుర్మితినగేశ. ౧౦౩

వ. జలజాక్షుం డిట్లనియె.

తే.గీ. అందఱునుగూడ నన్ను రమాధివాసుఁ
డర్థిగడ యిట్టినాయం దొకప్పుడైన
నీకు కోపావకాశంబు నెగడు నెట్లు!
సకియరో! నాకు మోదమ్మొసంగఁగదవె. ౧౦౪

క. ఇటుబల్కుబల్కులకు నక్కటిలాలక కలఁకదేరి కోర్కెదలిర్పఁ
దటుకున హరినెనసెను; నొకచిటుకగదా ప్రియులయందుఁ జెలులకుఁ గలఁకల్.

తే.గీ. లక్ష్మి దన్నెనసినంత విలక్షణమగు
కాంతిచెన్నారె నబ్ధిజాకాంతునకును
సుగుణవతియైన భార్యపొందుఁ గనఁడేనిఁ
ద్రిజగదీశునకైనను దేటగలదె? ౧౦౫

తే.గీ. కూర్మితో సిరి తన్నెఱ్ఱగూడె నపుడొ
యొప్పె నఖిలవిభ్రమము దామోదరునకు

శ్రీమహాలక్ష్మి యొక్కింతసేపు మొఱఁగి
యున్న దేవునకును సిరి సున్న గాదె. ౧౦౭

తే.గీ. ఏతరుణి యాగ్రహింప దేవేశ్వరునకు
వైభవంబెల్లబోయె నావైభవంబు
మఱల నేదేవి కరుణింప మటువడియె
నాజగన్మాతఁ బ్రణుతింతు నతులభక్తి. ౧౦౮

క. సుందరదుందుభిరవముల్ మందగఘనరవము నెసఁగమందముగ జనుల్
బృందములుగట్టి మాధవు కందరమందిరముఁజేరఁగాఁ జనిరంతన్.

సీ. మదపుటేనుఁగఁబోలు మందంపుగతివాఁడు తులలేనిమహిమఁజెన్నలరువాఁడు
పూర్ణచంద్రునివంటి ముఖవిలాసమువాఁడు కారుకమ్మలనేలు కాంతివాఁడు
దయజిల్కునట్టి హృదయము చొప్పడువాఁడు ప్రతిలేక జగములఁ బరఁగువాఁడు
నుజనులపైఁ బెద్దిరిజూపు చూపులవాఁడు హెచ్చైనకోరిక లిచ్చువాఁడు

తే.గీ. భక్తులొనరించునతుల నాసక్తిఁగొంచు
పనము వెల్వడి కుర్మతిస్వామి దేవ
దుందుభుల్మోయ మోదమ్ము దొలకరింపఁ
దురగమునుడిగ్గి కందరాంతరముఁజేరె. ౧౧౦

తే గీ. కింకిణులుమోయఁ జామరల్ పంకజాక్షు
లిరుగడలవేయ శ్రాయాసమెల్లఁబాయఁ
గుర్మతిస్వామి వేంచేసెఁ గొమరుమిగులు
వేలుబంగరు తూఁగుటయ్యాలకడకు. ౧౧౧

తే.గీ. బోలికల్ చామరాంచితపాణులగుచు
లీలమై వీవ వారాశిబాలతోడ
డోలికాకేళి నవ్వనమాలి సోలి
చాలమేలగు సౌఖ్యాబ్ధి నోలలాడె. ౧౧౨

క. నీలాంబుజవనమాలాలీలాభృదపాంగలమితలీలాకమణీ
మాలలు శుచిచేలలు బెలబాలలు మేలమ్ములాడి పాడిరి ప్రోలన్.

క. ఘనతరమగునజ్ఞోభిక్ష్యను సార్థకమొనరుపం గరాబ్జమనం గై
కొని ముక్తామణులవిధంబునఁ జల్లిరి సుమములు పెలపూవుంబోఁడుల్.

క. జలధిసుతాధరసుధతో దులదూగగగ వనగుణములతో నెగడగ భ
క్తులు పాడునట్టిగీతంబులు విని సంతోషమునొదె బురుషోత్తముడుక్. ౧౧౫

తే. గీ. జయవిజయులార ! చండప్రచండులార !
ధాత ! యోయి విధాత ! భద్రి ! సుభద్రి !
భక్తులెల్లరు చనెదరు ద్వారమందు
భద్రి మీకమీఁదఁ గాలాతిపాతమయ్యె. ౧౧౬

తే. గీ. దివ్యసుమశయ్య శౌరి నిద్రించుచుండు
సార్వభౌముని ననుచరసమితివోలె
నఖిలరక్షకుఁడైన యీయంబుజాక్షుఁ
గావవలెఁజుండి యష్టదిక్పాలులార ! ౧౧౭

తే. గీ. వైణికాగ్రిణులార ! సువైఖరులను
హృద్యముగ మీరు వీణ వాయింపవలయు
సుత్సవపరిశ్రమంబొందియున్నహరికి
పటుమృదంగాదివాద్యములొసగి కీరావు. ౧౧౮

తే. గీ. ఇటుల వేత్రింబుచేఁబూనియెల్లరకును
దెలియఁగాఁజేసి సూత్రవతీప్రియుండు
శౌరి కిట్లనె 'నల్లదె సజ్జితమగు
శయ్య యద్దాన శయనింపఁజనుము దేవ ! ౧౧౯

తే. గీ. దానికంగీకరించి మందగతిమీఱఁ
గడలిరాపుద్దుకూఁతుతోఁ బుడమితోడఁ
గోటిసూర్యప్రకాశమై కొమరుమిగులు
రతనపుఁ జెజ్జఁగూర్చుండె రమణ శౌరి. ౧౨౦

ము. నతు లెంతేఁ బచరించి భక్తజనులంతంబోవగేహారర
ద్వితయమ్మునఁ ఘటియింపుడుఁ సొబగుమై దేదీప్యమానోదయ
స్థితి నొప్పారెడు కేళికాగృహమునఁ శ్రీవాసుఁ డాసప్తరా
త్రతాయాసమునఁ శ్రమాపధిగ నిద్రాముద్రఁ నొప్పెన్వేసఁ.

అ. వే. అంత మేటుకాంచి సంతస మొప్పారఁ
బుడమితోడఁ గీలిమిపడఁతితోడ

స్వేష్టభోగగరిమ లెనయుచు విహరించె
నజహరాదినమ్యుఁడైనశౌరి. ౧౨౨

సీ. మిసమిసల్ దేఱు క్రొమ్మించుమించుపసిండి డాలెసంగెడిమేటిచేలములును
అత్యుదారమ్ములైయనవద్యకాంతులై యలరారు ముత్యాలహారములును
నిర్దిష్టనవరత్ననిర్మాణమునగాంచి పొలుపారు బంగారు వలయములును
అత్యుజ్జ్వలమ్ములైయత్యనర్ఘమ్ములై సారుమొగిడి చంద్రహారములును

తే. గీ. చాలమేలుజకీయంచుసేలువలును
గొనబుగల నడగల మంచిగుఱ్ఱములును
శ్రీనివాసోత్సవాగతులైన కవుల
కిడియెఁ బేర్మి సీతారామనృపవరుండు. ౧౨౩

ఉ. ఆమఱునాఁడు గుర్మతినగాధిపు సేవను ధన్యులై మహో
ద్దామరయమ్మునూఁగ యథాస్థితిసంగతులైనసైనికుల్
సేమమెలర్పఁ గొల్వ నృపశేఖరుఁ డాత్మపురమ్మునేఁజెఁ నెం
తో ముదమొప్పఁ దన్నుఁ బురతోయజనేత్రులు చూచి యుబ్బఁగన్. ౧౨౪

సీ. తిరువులకెనయైన కురుమూర్తిశైలకందరము వాసమ్ము గాఁదనరువాని
ప్రావృణ్ణవీనాభ్రపటలకాంతుల గెల్వఁజాలు చక్కనిమేని డాలువాని
కలుములీనెడిపాలకడలిరాపట్టి యెల్లప్పుడు వక్షమందొప్పువాని
కరుణామృతరసమ్ముదొరఁగి పాఱెడి విశాలములైనకందమ్ము లమరువాని

తే. గీ. హృదయనీరేజమందుఁ దా నెల్లవేళ
నిలిపి భజియించి తద్దయాకలితుఁడగుచు
రాజ్యమొనరించుచున్నాఁడు రమ్యగతుల
సోమభూపాలసూనుండు సురుచిరుండు. ౧౨౫

తే. గీ. కురుమతిశ్రీనివాసుని కరుణచేత
భూపమాళి సీతారామభూమిధవున
కాయురారోగ్యసుఖసంపదాత్మజవిజ
యాదికం బెంతయును వృద్ధినందుఁగాత. ౧౨౬

శా. ఈరీతి న్నతతమ్ము నుత్సవము లెంతేనొందుచున్ బేర్మి, సీ
తారామపృథు వృద్ధిజేయుటకు నుద్యద్భక్తిచేనార్చి ను

శ్రీరమ్యంబయి వేంకటాచలసమశ్రీనొప్పు నక్కుర్మతిం
బేరొప్పార వసించె శౌరి యధికప్రీతిం బ్రియాయుక్తుఁడై. ౧౨౩

ఉ. బాలుఁడనయ్య నీకృపకుఁ బాత్రుఁడనైనకతమ్మునఁ గుధీ
జాలము మెచ్చ నెంతయు రసమ్మగ నీకృతిఁజెప్పి సంతత
శ్రీలనెసంగు నీపదముఁ జేర్చితినయ్య కృపాలవాల ల
క్ష్మీలలనామనోహర క్షమించి గ్రహింపఁగదయ్య మ్రొక్కెదఁ. ౧౨౪

ఉ. ఇంచుక సేర్పుగల్గిన కవీశ్వరులందు నొకండనైన నా
కించెపుబుద్ధియేఁడఁ ! గవికుంజరులెల్ల నుతింపలేని నీ
యంచితసద్గుణవ్రజమహత్వముదేడ ! యధామతిం బ్రీక
ల్పించితి నాదు గ్రంథమును బేర్మిమెయిఁ గ్రహియింపుమోహరీ. ౧౨౫

తే. గీ. అర్థమునకైనఁ బదములకైనఁగాని
యించుకేనియు యత్నంబు నేనొనర్ప
నెట్లుచేయించుకొంటివో యిట్టినన్నుఁ
బ్రేరణముఁజేసి యీ కృతి శ్రీనివాస. ౧౨౬

ఉ. లెక్కకు నొక్కెఁడఁ సుగుణలేశము నొందక బల్చమత్కృతిం
బొక్కక మన్మఖోద్ధమయి చొప్పడు నీకృతి నాదరింపఁగా
నొక్కివచింతు నోపరమనూతనులార, కవీంద్రులార ! నా
మ్రొక్కులు గైకొనుండు కృతి మోదమెలర్పఁగఁ జేకొనుండొగిఁ. ౧౨౭

క. పాత్రీచీన మగు కవనమె సమీచీనమె ? నూతనము సమీచీనముగా
దే ! చవిచూడుఁడు నూతనమై చెలువలరారు తేనె యతిమధురంబౌ. ౧౨౮

మ. కవి ప్రాజ్ఞుండగునేని సొంపుగఁ గృతిం గల్పించి ప్రాచీనమి
క్కువనంబించు వచింపఁగావలయు నక్కావ్యంబు దోషైకదృ
క్పరివర్తుల్ గాంచి ' పురాతను ల్నుకవుల ప్రాజ్ఞుల్నవీను ల్బలీ
కవనంబిట్టిది లే ' దటంద్రు స్వకృతింగా వారలూహింపనిఁ. ౧౨౯

ఉ. కొందఱు ప్రాక్కృతిఁ ముదముఁ గొందురు ; దానికి నెంతమాత్రము
జ్జేంద నసూయ దాని శులఁజెందిన నూత్నకృతిఁ గణింపరే
మందును ! దానలేని గుణమైనను గాంచెద, రిందుఁగల్గుదా
నేం దిగఁదీతు రక్కట మనీషుల్ కియ్యది సహ్యమెట్లగున ? ౧౩౦

తే. గీ. ప్రశ్ననూత్నవిచారము ల్పనికికావ్య
సుగుణమండిన గ్రహియించుదగు సుకవుల
కహహా యిచ్చోటఁగాని ద్వీపాంతరమునఁ
గాని మణి పుట్టి గ్రాహ్యంబుగాకయున్నె. ౧౩౫

చ. కుటిలమనీషులార ! కవికుంజరులార ! వినుండు మిమ్ము న
క్కట కదుదూరినాఁడ నిదికర్జముగా దిట మీదుదోష మె
క్కటియును లేదు మీమదినిఁగ్రిలెడి యోరువలేమియు న్నుదు
ర్ఘటమగు దయ్య మయ్యది వికారపుఁజేష్టలు మీకు నేర్పెడిక్ష. ౧౩౬

క. కవితారసమెఱుఁగని దుష్కవులు గభీరమగు సుకవిసత్కృతి గుణదో
షవివేకమెనర్పఁగ బుద్ధివిశేషముఁ జెందలేమి తెల్లమ జగతిక్ష. ౧౩౭

ఉ. చాలు నతిప్రసంగ మొకసంగతిఁజెప్పెదఁ బ్రశ్ననూత్నతల్
చాలవు కావ్యముందొదవు చాతురిరూపణఁజేయ, సద్గుణా
వాలత యొక్కటే కృతి కవంధ్యత నేర్పరుపంగఁజాలు స
చ్ఛీలురు భక్షిపాతమును జెందక దీని గ్రహించుటొప్పుగుక్ష. ౧౩౮

క. కవిసార్వభౌమబిరుదప్రవరుఁడు శతమర్షణకులభవకృష్ణం డే
వయల్లాసమ్మును శ్రీనివాసునివిలాసమందు నేర్పుగఁజెప్పెన్క్ష. ౧౩౯

సీ. పరకాలగురువర్యపాదసేవామహిమప్రాప్త కావ్యనిర్మాణచణుఁడ
పరిత్యగ్నిదుర్గంబు వాసమైతగువాఁడఁ గవిఘటాసార్వభౌమవిభవుండఁ
గృష్ణనాముఁడనై నయేను భవ్యంబైన యీకావ్యరత్నమిం పెసఁగఁజేసి
శ్రీరాట్సవై బహరీబహదర్థబిరుదసీతారామనరవరునకుఁ

తే. గీ. గృతియిడ నతని విద్వాంసులెల్ల చేన్గ
వైని నెక్కించి తూర్యరవములు సెలఁగఁ
గవిఘటాగండభేరుండ గరిమనొసఁగి
వీధినూరేగఁజేసిరి వేడ్కమెఱయ. ౧౪౦

సీ. ఎవ్వాని మతిలత మవ్వమూనిజతాతపూర్ణకృపారసస్ఫూర్తి మొలిచి
గురుతరరంగార్యనరసింహతాతసద్విమలకృపాస్ఫూర్తి వేరుబాతి
సజ్జయదేశికాచార్యకృపామృతభరముచే సఫల్యమై పరిఢవిల్లె
నతఁడు కృష్ణాంబికాసుతగర్భకనకసంపుటరాజమానవేంకటకవీంద్ర

తే. గీ. లసదరుణమణిసహాజనీలమ్మ చనరు
మహినిశ్రీపత్సగోత్రీరామయమనీషి
కన్న చౌహిత్రుఁడగుచుఁ బ్రపన్నతిలకుఁ
డైనరంగార్యునకు మేనయల్లుఁడగుచు. ౧౪౧

సీ. ఫణిశైలపతికృపాప్రాప్తమహైశ్వర్యపరిచితవైష్ణవభక్తివరుఁడు
ప్యాపలిగారిమనివాసుండు రంగాంబకును బొజ్జకృష్ణునకును దనయుఁడు
శ్రీనివాసార్యుఁ డెవ్వానిమాతృష్వసేయుఁడు వెంకటార్యఘనుఁడు నెవనికిఁ
బంక్తితండ్రియగు శ్రీధరణీధరారాత్రికాన్వయుండగుకొండమార్యుఁ డెవని

తే. గీ. కిచ్చె శబ్దాగమం బతికృపదలిగ్న
నట్టినానిరుపమితవాక్యప్రపంచ
ములకుఁ దలఁకి కుకవులెల్ల మూలఁబడిరఁ
టన్న సాకీర్తి పలుమాటి నెన్న నేల. ౧౪౨

సీ. అమలరామానుజార్యమతరక్షకములౌ మార్తాండముఖమహామహితకృతులఁ
దతకుదృష్టిచయసంతతతమస్సంతతు లణఁచుచు నపరవేదాంతదేశి
కాచార్యుఁడన భూమినలరెడి గంగాలహరిమచహారవరప్రౌఢవాగ్వి
భవుఁడు శ్రీకరబుక్కపట్టణవంశసంభవుఁడు శ్రీవాసాఖ్యపండితునకు

తే. గీ. నప్తయగురంగనాధార్యనకుఁదనూజుఁ
డైనశ్రీబుచ్చివెంకటార్యవరుఁడు నుర
పురమహారాజ వేంకట భూపుగురుఁడు
శాబ్దికుఁడు కార్యవేత్త ప్రశస్తినలరు. ౧౪౩

సీ. ఆచార్యదీక్షితాఖ్యకవంశాంబుధికల్పవృక్షమ్మ దుష్కవికులాగ్ర
గణ్యగర్వహరుండు కలితమోచాఫలోపమితవాచావిభవపరిధితుఁడు
కవితామహత్వరత్నవిచక్షణనిరుపమవత్సలత్వసంభావితుండు
గద్యాలసంస్థానకవియుఁ బురాణదీక్షితపండితుండు నీక్షితి వెలయుత

తే. గీ. యుక్కరకులమ్మునఁ బ్రసిద్ధికెక్కుచున్న
భూపమాళి సీతారామ భూపుఁడెలమి
మన్ననలుజెయుచొప్పు నీమహితు లిర్వు
ఱును గణింపఁగ మత్కృతి దనరుఁగాత. ౧౪౪

తే. గీ. శాలివాహనశకమున శైలదంతి
శైలభూసంఖ్యగలయేండ్లు జనినమీఁదఁ
దనరు రక్తాక్షియందున తపమున సిత
పక్షమున ధాత్రితిథిఁ జేయఁబడియె నిదియు. ౧౪౫

తే. గీ. ధాత్రిసంపద జగమునఁ దనరుఁగాత
సరసకవితావిలాసంబు మెఱయుఁగాత
కుర్మతీందోత్సవము వృద్ధిగొనెడుఁగాత
వేంకటాద్రీశ్వరుండును వెలయుఁగాత. ౧౪౬

చ. ఆరయఁగశాలివాహనశకాబ్దములందున రత్నచంద్రికా
స్థిరలుపాసంగ నిక్కువమతిప్రభుదివ్యచరిత్ర భవ్యమై
పరగఁగ హేమలంబియనువత్సరమందు శతావధానులౌ
తిరుపతివేంకటేశ్వరులు తెల్గొనరించిరి శాశ్వతంబుగన్. ౧౪౭

ఉ. సన్నుతవాడరేవుకులచంద్రుఁడు వేంకటరత్నమంత్రి మృ
ష్టాన్నమువెట్టుచున్ సవినయంబుగ గౌరవధీతిజూపుచున్
మన్ననఁజేయఁ దద్భవనమంజులసౌధమునంజరించుచుం
బన్నతి మీప్రబంధమును బండితమండలి కింపునింపఁగన్. ౧౪౮

గద్య

ఇది శ్రీకింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకళానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
నాంధ్రీకృతంబగు శ్రీనివాసవిలాసమ్మ్రనఁ
సర్వమును పంచమాశ్వాసము
సంపూర్ణము.

—♦ శ్రీ నివాస విలాసము ♦—

శుద్ధపత్రము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
3	19	భూస్థలిక్	భూస్థలిక్
7	15	తమరు తమరు	తమరు తమకు
,,	25	వీకక్	వీడక్
8	9	గైగొనువాణి	గైకొనువారి
,,	16	గైక	గైఱొక
9	16	పల్లికి పల్లే	పల్లికిఁ బల్లే
,,	24	రాకూతుగు	రాకూఁతురు
,,	27	గారావుచెయ్వాల	గారాపుఁజెయ్వాల
12	10	యనడీకమాంబ	యనఁడీకమాంబ
14	10	బనులగాచుమ	బనులఁగాచుచు
,,	25	మగనిం	మగని
22	26	బుద్ధ	బద్ధ
23	17	మహీప	మహీష
,,	19	సరభతర	సరళతర
24	1	యసఘటిత	యసకీలఘటిత
,,	,,	కులాధో	తులాధో
28	19	కనుగుణమ్మగ	కనుగుణముగ
29	16	యిరుకు	యిఱుకు
,,	19	మణిఘృణీ	మణిఘృణి
31	1	తరుచు	తఱచు
,,	13	గడుపు	గడుఁ బు
32	3	దూగుదీ	దూఁగుదీ
33	6	వన్నిఁటిని	వన్నిటిని
,,	16	సమదయమ్మున	సముదయమ్మునఁ
,,	23	భువిపయో	భువిఁబయో
37	5	నెతికరఁగియ	నెతోఁగరఁగియ
38	27	జారుముడి	జాఱుముడి
39	18	జెలువారె	చెలువారె
41	12	పనిబూని	పనిఁబూని
41	15	బాగుజేయ	బాగుఁజేయ

43	9	గొనఁగఁదంద్రా	గొనఁగరభస
44	28	యొఱపుచేత	యొఱపుచేత
48	16	రజని	రజిని
49	24	కన్నఁదోయి	కన్నదోయి
51	9	నిటు	లిటు
51	16	నంబుజనీ	నంబుజినీ
52	33	నధపర్సిసారిణి	నధఃప్రసారిణి
55	2	తుఁడై	తుఁడె
56	22	గోదావరి	గోదావరీ
57	9	ననుకూలమ్మకా	ననుకూలమ్మగా
,,	29	బేదరికమ్మి	బేడతికమ్మి
60	8	సామగ్రికుందు	సామగ్రీకుండు
61	22	దుందిభి	దుందుభి
,,	24	నున్నట్యమాన	నున్నట్యమాన
63	16	గడిచి	గడచి
64	25	నధిష్టించె	నధిష్ఠించె
65	2	యవార్యమై	యవార్యమయి
68	2	రాయుండు	రాయండు
76	13	ఆశ్చార్యినం	ఆశ్చర్యనం
77	8	మీనమ్ములచే	మీనమ్ములగు మీనస్తులచే
,,	27	దాటించు	దాఁటించు
78	26	మీద	మీఁద
,,	27	జార	జాఱి
82	5	కేమి ' కోయణచి '	కే ' మికోయణచి '
,,	7	యమరంబునలేదు	యమరంబున, లేదు
,,	18	జ్జదివి	ల్చదివి
87	21	రేనితో	శ్రీనితో
90	11	భృణీలహరీ	భృణీలహరీ
,,	25	చిరుత	చిఱుత
91	28	జెలఁగఁ	చెలఁగఁ
93	14	శిరోత్తరీయ	సితోత్తరీయ
,,	19	నత్పథం	సత్పథం
94	11	జనులను	జనుల
95	32	నిరుపురను	నిరువురను

బుద్ధచరిత్రము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

బుధచరిత్రము

ప్రథమాశ్వాసము

శా. శీర్షధామం బగు నీలభూధ్రమున సుశ్రీమించు వారాశివీ
చీధావళ్యముమించు దేవళమునం జెన్నారు రూపంబు, లో
కాధారంబు, హలాయుధప్రణయి, నిత్యానంది, శ్రీమజ్జగ
న్నాథస్వామి కృపాళుఁడై మనుచుఁ గృష్ణారాయవిద్వత్ప్రభున్. ౧

మ. 'నటుచందంబున వేషధారియఁట నీనాథుండు లక్ష్మీ! నిజం
బటవే?' యం చుడికించు నెచ్చెలుల 'సర్వాత్మకత్వంబుం జూప న
ట్టటు లౌ' నంచు వచించుచు న్నగు సరోజాగార దాఁ గోరి వేం
కటకృష్ణప్రభు నాఱువేలధరణీకాంతాగ్రిణిం జేరుతన్. ౨

మ. హరినాభీకమలమ్మునం బొడమి విద్యల్నేర్చి విద్వాంసురా
ల్తరుణీరత్నముగాఁగ దేవతలకెల్లం బెద్దయైమించు దే
వర దీర్ఘాయురపారభాగ్యసుతసంపత్కీర్తులం బెంచి భూ
సురునిం బోలవరప్రభుం గరుణఁ బ్రోచుం గృష్ణభూపాలునిన్. ౩

మ. శతలేఖిన్యవధానపద్యరచనాసంజాతభాస్వద్యశో
వితతాశేషవరాంధ్రిభూపతిసభావిఖ్యాతనామాస్మదు
న్నతికిం గారణ మైనదేవి ఘనవీణాపాణి యవ్వాణి సం
తతము న్వేంకటకృష్ణరాయవిభువాగ్ధామంబుఁ గామించుతన్. ౪

చ. శిరమున గంగ, దేహమున శీతగిరీంద్రికుమారి, పక్క భృం
గిరిటియు, నంకభాగములఁ గేకిహయుండు గజాననుండు, ముం

దర బుషు లిట్లు వెండిమలఁ దత్పరుఁడై కొలువున్న రాజశే
ఖరుఁడు కృపాళుఁడై మనుచుఁగావుతఁ గృష్ణనృపాలకాగ్రణిక్. ౫

మ. సకలోర్వీధరనాథుఁ డైన యచలత్ఖ్యాభర్త చే శుద్ధభి
క్షుకు నాసప్తబుషు ల్ధరాధిపతి యంచుం జెప్పి యిప్పింపఁ గొం
కక యా త్మేశ్వరు నీశ్వరేశ్వరునిగాఁ గావించుకొన్నట్టి య
ద్రికుమారీమణిపుణ్యరేఖ మనుచుక్ శ్రీకృష్ణభూపాలునిక్. ౬

మ. కడియెద్దం జనియించి విద్య లెలమిం గాశీపురి న్నేర్చి యొ
ప్పెడురీతిం భవశేశ్వరంబున మహావిద్వాంసులౌ శిష్య లె
ప్పుడుఁ గొల్వ న్వసియించి సతి మొకఁ డప్పుణ్యస్థలిం బెట్టి యొ
క్కఁడుకీర్తి న్విలసిల్లు బ్రహ్మగురువాక్కు ల్మాకుఁ బోడయ్యెడుక్. ౭

మ. నలినాక్షుప్రభృతు ల్త్రిమూర్తులు 'గవర్నర్లై,' సుర ల్క్రిందఁ వ
ర్తిలు సుద్యోగిజనంబులై, ఘనమణిద్వీపంబును 'న్లండనై,'
యలరం దా నొకరాణియై జగము లేయంబామహాదేవి ని
చ్చలుఁ బాలించుఁ గృపాబ్ధి యాజనని కృష్ణారావు మన్నించుతక్. ౮

తే. గీ. కాళిదాసాది సంస్కృతకవుల కెరఁగి
నన్నయాద్యాంధ్రకవులకు నతులొనర్చి
కుకవులగు వారలకు శతగుణముగాఁగ
మ్రొక్కికొందుము మాకృతి ముట్టకుఁడని. ౯

క. తనచేసిన కబ్బముచేతన కాకవి ననుచుఁ దెల్పు ధన్యాత్మ్మల స
త్యనిధులఁ దలఁచుట కబ్బంబను తోఁటకుఁ జంచ యుంచి నట్లగుఁగాదే. ౧౦

చ. ఒకటియు రెండుఁ బద్యముల కొక్కొక గ్రంథమటంచుఁ జేరుపె
ట్టుకొని మహాకవీంద్రులకు డొంకక 'మాకవనంబు చూడ సా
ర్థక' మనుకొంచు 'మాకు సరిరా రొరు'లంచును దమ్మ్రోఁదామ మె
చ్చుకొనుచుఁ బొంగు వ్యాకరణశుంఠల కంఠముఁ గట్టుటొప్పదే? ౧౧

ఉ. ఊరును బేరులేని యొక యుప్పనిచప్పని కావ్య మల్లు సిం
గారపుఁ గైతగాండ్రి పరకావ్యములం గని తప్పు లంచు సం
స్కారములేమిఁ బ్రేలుదురుగాక మహాకవి కేమిలోటు! ల
జ్జారహితుల్ స్వశక్తి పరశక్తి లెఱుంగక పొంగు టబ్రమే. ౧౨

వ. అని శిష్టాచారంబు నిర్వర్తించి కృతినాయకవంశావతరణపూర్వకంబుగాఁ గృత్య
వతారంబుఁ బ్రశంసించెదము. ౧౩

మ. కల దార్వేలనియోగిశాఖ యొకఁ డక్కుంజాతభూవర్ణమం
దలఘుత్వంబునఁ బొల్చు నయ్యెడ నమాత్యశ్రేణి లుక్కోగులుం
దెలుఁగుంబాస కవీంద్రులు న్మతియు నెందేనిం ధరాపాలురుం
గల రానాఁడును నేఁడును న్మిగుల యోగం బిందుఁ గానంబడున్. ౧౪

తే. గీ. కల్మిఁ దనరారు నీశాఖఁ గాశ్యపమున
గోత్రమునయందుఁ గొచ్చర్లకోటవంశ
మలరు విద్దెయు నసమును గలిమి బలిమి
సాజములు దీనఁ గల సత్యసంధులకును. ౧౫

తే. గీ. ఎందఱో పుణ్యపూరుషు లిక్కులమ్మి
నందు జనియించి ప్రఖ్యాతినంది రందు
మిగుల సత్కీర్తి గని కవ్రు ల్మేటి యనఁగ
నలరు శ్రీరామచంద్రుఁడే యన్యనఘుఁబోలి. ౧౬

తే. గీ. వియ్యనయుఁ బెద్దిరాజు జగ్గయ్య రామ
రావు నాఁగ జనించి రా రామచంద్ర
మూర్తి కాత్మజు, లిందఱుఁ గీర్తిధనులు
దాతృతాశూరు లధికారధన్యతములు. ౧౭

శా. అందుం జగ్గయ్యగారి నెన్నఁదరమే! యప్పుణ్యుఁడే శ్రీమహా
నందీశుండు వసించు పట్టసగిరిక్ నవ్యస్థితిం గట్టఁజే
సెం దీవ్యచ్చిపకేశవాలయము లాశ్రీ చూచి తీఱన్వలెం;
బొందుం బున్నెముఁ బూరుషార్థ మటకుం బోనెంచు పుణ్యాత్ములక్. ౧౮

సీ. మొదటినుండియుఁ దుట్టతుదదాఁక నేరాజ్యమునకు గోదావరి మొనసియుండుఁ
బ్రిజల పాపము పంచబంగాళముగ వీరభద్రేశుఁ డేసీమఁ బ్రిబలియుండుఁ
గొండకాల్వలవాలు నిండించు పెంజెర్వు లేమండలను ఫలియింపఁజేయు
రత్నగర్భాఖ్య భూరమణి కెచ్చటఁ బ్రతిపదమున సార్థకత్వము వహించు

తే. గీ. నెందుఁ ద్రిదశుల కంటికి విందుజేయు
ఫిలువగల్గిన పాపికొండలు చెలంగు

నట్టిమండల మార్జించె నసఘుమూర్తి
మహితగుణశాలి జగ్గయామాత్యకులాబ్ధి. ౧౯

తే. గీ. అతని కుదయించెఁ గేవల మనఘుమూర్తి
ధీరుఁడు నుదారుఁ డద్భిగంభీరుఁ డలఘుఁ
డాత్మనిర్వ్యాపకారదుఁ డతని పేరు
రామచంద్రవేంకటకృష్ణరా పటంద్రు. ౨౦

తే. గీ. భవదీకాళీపదద్వయీభక్తి కపన
శక్తి శివసక్తి తనకివి సహజములుగ
నయ్యనఘు నాత్మజుండు మహోయశస్సు
నాథుఁడై యొప్పె శ్రీజగన్నాథరావు. ౨౧

మ. అవనిం గౌతమియొడ్డున స్మిగుల భాగ్యాయత్త మా రెడ్డిపో
లవరగ్రామము రాజధానిగఁ జిరాలంకారమైపచ్చు రా
జ్యవిశేషమ్మును నేలె నీయనఘుఁ డుద్యత్ప్రాభవం బొప్ప శీ
లవయశ్శాలిని కామమాంబ సుగుణాలంకార దేవేరిగన్. ౨౨

ఉ. చక్కని చుక్క యయ్యు నిమసంబును దాఁ దనభర్త పక్కఁ గా
ల్గొక్కక రాత్రులం బయలు దొక్కు నరుంధతి యంచు నామెనుం
గ్రక్కున వేల్పఁజూపుదురుగాని మహాసతి కామమాంబకు
న్నిక్కము దోస మంచును గణింపరుగా బలుగాకు లేనియున్. ౨౩

సీ. దైవతభక్తి విద్యాసక్తి జనరక్తియను నివి సహజమ్ములైనవాఁడు
ఆపాదుకాంతదీక్షాపారమైన నాలవవేదమున సిద్ధుఁడైనవాఁడు
ప్రజలకష్టము కంటఁబడెనేని మితిలేని కరుణ చిత్తమునందుఁ గలుగువాఁడు
తనవారు పెఱవారలను భేద మరయక తగురీతి జగమేలఁ దగినవాఁడు

తే. గీ. నయవిదుం డగు నాజగన్నాథమూర్తి
కొలఁదికాలములోన లోకుల యదృష్ట
వైపరీత్యంబునన వీరభద్రు భజి
కాళి సేవించి తత్పాదైక్యంబు గనియె. ౨౫

సీ. ఎంతమందికి నేని నింగ్లీషు చెప్పించి పెండ్లిండ్లు చేయించెఁ బ్రియ మెలర్పఁ
బటసహ్యేతరిసపర్వతసోపానములు బాగుచేయించి ముదముగొలిపెఁ

గోటిపల్లెను నెల్లబొటసారుల కుపయోగించు సత్రంబు నొకటి పెట్టి
నన్ని యిన్ని యనంగ నలవిగాని గతి నెన్నేఁజెర్వులును నూతులెలమినించె

తే. గీ. లక్షవర్తివతం బొది లక్షనుకృత
కార్యము లొనర్చె లోకోపకారబుద్ధి
నాజగన్నాథమూర్తి కర్ధాంగి యైన
కామమాంబిక నెన్నని కవులు గలరె! ౫౫

చ. ప్రతిశివరాత్రికాలమునఁ బట్టసమం దనఘాత్మ లైన వి
ప్రతతుల కెల్ల మొల్లముగ భక్ష్యము లెల్లెడ నొప్పఁ గొల్లగా
మితికి నతిక్రమించుగతి మేడిని యాజ్యముచేత నామన
ట్లతితరభక్తి భక్తు మిడు నయ్యమ పున్నెము నెన్నశక్యమే! ౫౬

చ. ప్రతిదిన మాత్మగేహమున బ్రాహ్మణు లెందఱికేని పండ్రస
ప్రుతముగ నన్నదానమును బొంపిరివో నొనరించుటే మహా
వ్రత మని యెంచి తాన ప్రతిపద్ధ్రుకి వచ్చు నటంచు విందు మా
సతి కొక యన్నపూర్ణయగు సాటి; యెరు ల్ప్రితి నాఁగఁ జెల్లునే. ౫౭

సీ. గౌతమగోత్రవిఖ్యాతు శ్రీపెద్దాడ వంశజుఁ బెద్దవిద్వాంసుఁడై ది
గంతవిశ్రాంతమాగత శ్రీశకుంతలాపరిణయ మనెడి ప్రబంధ మెలమిఁ
జేసిన నాగరాట్పేళ్ఖురు మున్మనుమని మల్లికార్జును మనుమని ఘనుఁ
దన చెల్లెలగు తిర్పతమ్మకు నకలంక కనఘుఁడౌ నాగరాజాఖ్యునకుఁ ద

తే. గీ. నూజు విద్యలభోజు మనోజతేజుఁ
గలితకవిరాజు యాచకకల్పభూజు
రామచంద్రవేంకటకృష్ణరాడ్బిడౌజు
దత్తు గాఁ గొనెఁ గామాంబ ధవుని యాజ్ఞ. ౫౮

తా. దత్తుం డయ్యును గన్న పుత్రువలె నాతం డామెయం దెక్కుడౌ
బత్తిం బేర్మియుఁ జూపుచు న్యశమునం బద్ధాదరుండై కళా
వత్తం బాల్యమునంద కైకొని సుధీవర్య ల్నుతింపఁ లస
ద్వ్రత్తాధ్యుం డయి సత్కవిత్వగతి నెంతే వృద్ధిఁ జెందె న్వాసక్త. ౫౯

చ. అతిసుకుమారుఁ డయ్యుఁ బ్రభువయ్య శ్రమంబు గణింపఁ బోక చి
న్నతనమునుండి విద్యల మనం బిడి వేగ 'బి యే' పరీక్ష సం

గతముగఁ జేయు యిక్కతన 'గౌర్నరు' చేఁ గడుగౌరపంబు నొం
ది తనరు కృష్ణరాట్ప్రభు నుదీర్ణయశంబు వళంబె యెన్నఁగన్. ౩౦

క. జననీజనకులు మునుచేసిన ధర్మమ్ములను వృద్ధిఁజెందించి తనం
తన కొన్ని ధర్మకార్యము, లనూనముగఁ జేసె నన్యులాతని కెవయే. ౩౧

చ. మరుని జయించు రూపమున, మాధవుఁ బోలుఁ గృపాపరిపక్తి, నా
దరమున మేటి, యోర్పున నుదారగుణంబున నేయ సాటి? శ్రీ
పరులకుఁ గల్పవాటి పరిపాటి నెలర్చెడు కృష్ణరాయభూ
సురవిభుధాటి కెయ్యెడలఁ జూచిన మేల్పరితికోటి కల్గునే! ౩౨

క. నిరతాన్నదానరక్తియు, సరసకవిత్వప్రసక్తి, శాంతి, గుణమహో
త్తరపూర్ణశక్తి సహజస్ఫురణమ్ములు కృష్ణరాయభూమీందునికున్. ౩౩

క. ఇతఁ డతికవితాలోలుపమతి యని వర్ణింపనేల మాటికి నీసం
గతి పరితిమానమున సరస్వతియే ప్రతిదేశ మేగి చాటుచు నుండన్. ౩౪

క. ఇంతకు నెక్కుడువారలు నింతకుఁ దక్కు డగువార లెందఱు లే కీ
ప్రాంతముల జనిందారులు; శాంతమ్మున నింతవారు జనియింప రికన్. ౩౫

చ. కవి యనునంతమాత్రమునఁ గా దొకపద్యము నేనిఁ జక్కఁగా
నవరసభావము ల్సెలఁగ నాణెముగా రచియించి తన్నుఁ జూ
డవలయు నంచు వచ్చినయెడ న్మతి వాని దరిద్రితాభరం
బవలకుఁ దోర్చియఁజాలిన యుదారుఁడు వేంకటకృష్ణుఁ డల్పుఁడే! ౩౬

చ. ఎవరికి నేని నిచ్చుపనియే మనవృత్తి యటంచు నెంచి స
త్కవులను బండితోత్తముల గాయకులం దనియించుఁ గాని పో
లవరవిభుండు రక్షితకలావిదధీశుఁడు కృష్ణరావు మె
ప్పు వడయునంతపాటి బుధపుంగవులుం గలరే జగంబునన్! ౩౭

తే. గీ. మేను బలి యను, నాకర్ణమితిని దెల్పు
నయనయుగళమ్ము, శ్రీకరాననము సెప్పు
రామభావము, శీకృష్ణరాయచంద్రుఁ
డితఁడు వితరణీయని వచియింపవలెనె! ౩౮

ఉ. పాఱులయందు విద్యల నపారులో గల్గిరి గాని బల్జమిం
గారులు లేరు, గల్గిన నుదారులు గా, రటులేని దుర్లభా

కారులు కాకపోరు, కవికారుల కీ, రిది యెల్ల మన్మథా
కారుని కృష్ణరాడ్విభునిఁ గారుణికాగ్రణి నాశ్రయించెఁగా. ౩౯

ఉ. శ్రీ రంజిల్లెడు వాడరేవుకులవార్ధిం బుట్టి శ్రీపావమాం
బారావు న్నతిగాఁగఁ జేకొని జగన్మాన్యంబు గాఁగం జమిం
దా రై యేలెడు వేంకటేశ్వరు నపత్యం బైన గారంపు బం
గారమ్మం గొనెఁ గృష్ణరాయధరణీకాతుండు దేవేరిఁగన్. ౮౦

క. బంగారమ్మ తనకుఁ దనువుం గాఁ దగు కృష్ణరాడ్విభువరేణ్యునకున్
బంగారమ్మ యెలమి నర్ధాంగం బై యొప్పు టొక్క యబ్బుర మగునే. ౮౧

మ. ఘనుఁ డాతం డొకనాఁ డనూన మగువేడ్కం గొల్వు గూర్చుండి మ
మ్మును శ్రీమత్పరదేవతామహిమసంభూతాశుధారాకవి
త్వనితాంతప్రతిభావిశేషరచితాపారప్రబంధానుబం
ధనులన్ దివ్యశతావధానధనులం దర్కించి పల్కెం గృపన్. ౮౨

సీ. తగ నాత్మకూరుసీతారామభూపాలుఁ డేర్గు నెక్కించి యూరేగఁ జేసె
గద్వాలరామభూకాంతుండు గౌరవస్థితికై బంగారు బిరుదు లిచ్చె
నానందగజపతిత్క్ష్మాధవేతయును దగిన కవీంద్రులంచు మన్ననయొనర్చె
శ్రీరాజగోపాల కృష్ణయాచన్నృపాలుఁ డవధాను లంచు గౌరవము చూపెఁ

తే. గీ. జెన్న పురిరాజ్యమందు వసించు రాజ
వరులు మిము గారవింపని వారు గలరె
జగ మెటేఁగినబ్రాహ్మణునకు జందె మేల!
సరస తిరుపతి వేంకటేశకవులార ! ౮౩

వ. అని బహూకరించి మీరచించిన ధాతురత్నాకర కాళీసహస్ర వీథీరూపక శుకరంభాసంవాదాది సంస్కృతభాషాప్రబంధంబులును శ్రీవాణానంద దేవీ భాగవత శ్రీనివాసవిలాస లక్ష్మణాపరిణయోన్మాహాత్మ్యాదులగు నాంధ్రప్రబంధం బులును నసేకమ్ములు నసాధ్యతరమ్ములునగు శతలేఖిన్యవధానాష్టావధానాది కవితావైచిత్ర్యంబులును మీయశమ్మునకు సాక్ష్య మొసంగు నని మతియు నిట్లనియె. ౮౪

తే. గీ. ఇద్ధతేజుఁ డైన బుద్ధదేవుచరిత్ర
నవ్యభూమికముఖుల ననుసరించి

యస్మదంతముగ నాంధ్రికావ్య మెనర్పఁ
డనుచు వీడ్య మిచ్చె నాదరమున. ౪౫

క. ఇచ్చినఁ గైకొని మనమునఁ బొచ్చెము గనరానికూర్మి పొసఁగఁగ నెంతే
హె చ్చగు సంతసముం గని సచ్చరితుం డితఁడు కృతికిఁ జాలు నటంచున్. ౪౬

చ. అనువుగఁ గృష్ణరాయలు జయాంకుఁడు మున్నల తుంగభద్రయె
డ్డునఁ దనరాజ్య మేలుచుఁ గడుం గవిరాజుల నాదరించియుం
దనపరిచారికాతనయతం దిగఁ(ద్రావఁగ నెంచి కృష్ణరా
డ్డునుఁ డయి పుట్టె విప్రుఁ డయి గౌతమియొడ్డున నంచు నెంచుచున్. ౪౭

సీ. ఎవని పూర్ణాగమాతివిభూతి తెల్పుఁ దత్ప్రాపకం బైన బియే పదంబు
ఎవని భాషాభిమానవిభవంబు వచించు నెంచి చేయించు సత్కృతిచయంబు
ఎవని కవీంద్రిగౌరవము చాటించు ముద్రాపిత(ప్రాక్కవిగ్రంథపటలి
ఎవని యగణ్యపుణ్యవిశేష మెఱిఁగించు నత్త కోడండ్ర యన్యోన్యమైత్రి

తే. గీ. యతఁడు కొచ్చెర్లకోట వంశాంబురాశి
చంద్రుఁ డురుకీర్తి సాంద్రుఁడు శాంతిపరుఁడు
రామచంద్రివేంకటకృష్ణరామచంద్రుఁ
డనితరప్రతిభాశాలి యనియుఁ దలఁచి. ౪౮

వ. విద్వజ్జనమనశ్చకోరచంద్రాయమానుండును సత్యభాషాహరిశ్చంద్రుండును భోగ
దేవేంద్రుండును నాశ్రితరక్షణోపేంద్రుండునునగు నాభూసురేంద్రున కభ్యుదయ
పరంపరాభివృద్ధిగా మారచింపంబూను బుద్ధచరిత్రంబునకుఁ గథాక్రమంబు.

కథాప్రారంభము.

మ. ఇల సాకేతపురాంతికంబునను గోహిణ్యాపగాతీరమం
దలఘుపారిభవ మైన మంచముల కత్యంతంబు చాపాపునం
బొలుచు వ్వి డొకఁ డెల్లనిర్యలు యశమ్ము న్నాఖ్యము న్సంపదా
దులుఁ ద న్నెప్పుడుఁ గొల్వఁగాఁ గపిలకస్తుభ్యాతి సంధిల్లఁగన్. ౫౦

చ. అమితసితోన్నతంబు లగు హర్మ్యములం గని చెండికొండ నె
త్తము లను భ్రాంతి నొంది జలదంబులు నిచ్చలు విశ్రమించుచున్
భ్రమదమున న్నయంబునఁ బ్రభానమున వ్రజతాద్రితోడఁ ను
ల్య మని తలంచు పౌరుల యథార్థమనీషులఁ జేయుఁ దత్పురిన్. ౫౧

ఉ. చౌకము గల్గు తన్నగరసౌధములన్ రతనంపుఁగ్రొంజిగిం
జీఁకటివోలె లేమియును శేర భయంపడుచుండు నుత్తమ
శ్లోకులు పౌర లఁచు మదిలో ముదమందుచు నున్నదో యనన్
జోక యొనర్చుఁ దత్పురము చూపఱకు న్నడిరేయి నేనియున్. ౫౨

చ. ఫణముగ సింహకర్ణములపై రతనంబులు దాపినట్టి తో
రణముల రామణీయక మరంగులరంగులు నేపురంబు తో
రణముల కిండ్లకెంగును సరాసరిచేమి బరస్పరంబుగాఁ
బణమున మీఱుచున్నగతి భాసిలుఁ దత్పురమెంత మానవుల్. ౫౩

మ. తనపై నేస్తము గల్గు తమ్ములకు సంతాపంబు గావింప వా
రని కాంతాముఖచంద్రులం జెనక నిత్యంబుం బతంగుండు త
ద్ఘనసౌధంబుల త్రోవఁ బోవుమఁ గడుం గాంక్షించియుం జూచి కా
వనిచింతం బడుచుండుఁ బ్రత్యగుపధిం దాఁ గోపరక్తాంగుఁడై. ౫౪

చ. 'శతమఖుఁ డౌనుగాక మనశాక్యనృపాలురతోడఁ దుల్యుఁ డే
గతి నగు? నల్పు లిచ్చిన ప్రకారముగా బిరుదంబు చెల్లునే!
యితనికిఁ గల్గు నా బిరుదమేఁ దుడిపించెద' నంచుఁ దత్పురీ
సతి పయికెత్తు కే లన ధ్వజంబుల పెల్లలరారు నప్పుడెక్కటన్. ౫౫

తే. గీ. పిట్టఁ బొడవైన చపలంపు కోటనోడ
హరిపదము ముట్టె నన్నను నగును గాని
కడలినలె లోఁతు గల్గు నగడ్తగూడ
హరిపదము ముట్టె ననుట మహోద్ధతంబు. ౫౬

తే. గీ. గజములో యని తలఁప నగజను లగుచు
నాగములె యని తలపోయ నగములగుచుఁ
గొండపొడుగుగఁ బురిచుట్టు నిండియుండుఁ
దొండములు గల్గునట్టి జంతుప్రజంబు. ౫౭

తే. గీ. శాక్యపరిపాలకుండు విస్తారయశుఁడు
విక్రమక్రమవంతుఁడు చక్రవర్తి
యేలు నప్పట్టణం బనురేశ్వరుండు
నాఁగ శుద్ధోదనుండు సన్మార్గధనుఁడు ౫౮

తే. గీ. సకలసామంతమూర్ధాభిషవనగలిత
కలితజలబిందుదలదిందుఖండమండి
తోజ్జ్వలాంగుఁడు నైన శుద్ధోదనునకు
ధర్మమునఁ దుల్యుఁ డొక్క పృథాసుతుండు. ౫౯

చ. జవనహయంబు నెక్కు రభసంబును రౌతులు మెచ్చులాడఁగా
నెవఁడు కరాసిచే నటుక నీల్గిన శాత్రవికద్విపేంద్రము
ల్పవిలిన నెత్తులం బలకఁబాఱిన ముత్తెపుఁజేర్లు గ్రక్కుచుం
బువులను దోయిలించుగతి బోరగిలంబడు సంగరస్థలిన్. ౬౦

మ. ఉపరాగంబులు నిష్క్రమించి రవి లోకోన్మీలనమున్ జేయు న
ట్లుపకారం బొనరించు శాత్రవులఁ జక్కాడించి శుద్ధోదనుం
డుపకారం బొనరించుచుం బ్రజలపై నుల్లాసమున్ జూపుచుం
గృప నీలోకము నేలెఁ బెద్దగడల యంగీకారము ల్దోడుగన్. ౬౧

వ. భూభృద్వరుండయ్యు సపత్నుపాతుండు, నీశ్వరుండయ్యు సమదృష్టిపరిపారుండును, బ్రివృత్తదానుండయ్యు మదానుపేతుండును నగు నాశుద్ధోదననృపాలుండు సకల సామంతనృపాలసనుర్వ్యమాణమదాసళమదధారావాహినీపంకిలభసనాంగణుండై రాజ్యంబు సేయుచు మాయాదేవియు గౌతమియు ననుఁ నిరువురు నెలంచుకలం బెండ్లియాడి సుఖం బుండె. ౬౨

సీ. తానకం బేకాంత ధైవభక్తికి సాధుగురుజనాసక్తి కేతరుణి కుదురు
పరిజలపాలింటి కేభామిని జనయిత్రి చుట్టాల కేసాధ్వి పట్టుఁగొమ్మ

పతి కేసరోజాక్షి పంచప్రాణంబులు పరిశుద్ధి కేతల్లి పాలవెల్లి
కరుణానివాస మేకలికి భృత్యుల కెల్ల గులకాఖినులకు నేలలన యొజ్జ

తే. గీ. నిజముగ గటికిదీకటి నియతి గలుగ
కలికికొలముల చేదేవి వెలుగుగుడ దెచ్చు
మణి యగుచు నట్టి పతికథ మాయనంటి
నెలతుకలు ముగ్ధగంబున నిండుసున్న. ౬౩

ఊ. ఆరమణీలలామ యొక యామినియం దొకకంపు కేళికా
గారమునందు మంజులతరాగాలెడు చాన్పున భర్తగూడి స్వే
చ్ఛారతుల న్మెలంగి యొక స్వప్నము గాంచెను నిదర్శనం
భోరుసహామిత్రమండలము ఘా డ్పరజామున కొప్పునప్పుడున్. ౬౪

తే. గీ. షట్కిరణయుక్తమైన నక్షత్రి మొకడు
పాటలపర్భ దిక్కుల దీటుకొనగ
నాకసమునుండి కుడిప్రక్కదాకి తనదు
గర్భమునగ జొచ్చినట్లు లక్కలతెఱంగు. ౬౫

వ. ఇట్లత్తలోదరి కలగాంచి యల్లన మేల్కొని యక్కల నిక్కము తనపతికిం జెప్పి పదపడి బంధుజాతమ్మున కెఱిగించిన శుభసూచకం బనుచు నెల్లరు నానందించి రదియునుం గాక.

౬౬

శా. యావద్భూపరిపాలకుండయిన శాక్యాధీశురాజ్యంబు తా
నై వర్తించు పరిజ్ఞిమక్రమముగా నవ్వార్త యందంద యెం
తేవేడ్కన్వని చావుపుట్టుకల మాయింపించు నిర్వాణమా
త్మావిర్భావము చెందినట్లు గని రత్యంతప్రమోదస్థితిన్. ౬౭

చ. వెనుకటికన్న నెల్లపృథివీవలయంబును బాడిపంటలం
దనరుట యాదిగాఁ గలుగు తత్తదశేషవిశేషము ల్గనుం
గొనుచు నృపాలురాణి కల కుంభిని కెల్లను మోదమొయి య
య్యె ననియసారమైన సుఖమెంతును జెంది రనేకసంగులన్ ౬౮

చ. పదపడి రాజునానతి సభాస్థలి స్వప్నఫలప్రదీర్ఘకు
ల్మున మలరంగ స్వప్నఘనము న్వచియించిరి 'దేవ! యెంతకే

నీఁ దగిన స్వప్నమీయది గణింపఁగ శక్యమె నీదు భాగ్యసం
పద! జగదేకరత్నము నపత్యముఁ గాంచెదు నిశ్చయంబుగఁ. ౯౯

శా. ఆపుణ్యాత్ముఁడు సార్వభౌమపదవిం బ్రాపించి సామంతభూ
మీపాలు ర్దనుఁగొల్వ నెల్లరును మేల్మేలంచు శ్లాఘింప నా
శాపాలేఖనిభంగి యీభువనము న్నాసింగుఁ, గాదేని వి
ద్యాపూర్ణుం డయి సర్వలోకులకు నిశ్శ్రేయంబు మిచ్చుం గ్రుపఁ.' ౨౦

క. పదపడి యమ్మానిని దౌహృదలక్షణము న్వహించె హృదయేశుఁడు స
న్మదమందఁ బ్రభుమగర్భం బది భర్తకు మోద మిచ్చుటబ్బం బగునే. ౨౧

ఉ. ఈరుచిరంపుహార్త వినునెల్లరి నెమ్మది మోదమట్లి వి
స్ఫారతఁగాంచె గర్భ మలసాధ్వికిఁ జానఁ బ్రశిక్షణంబున
న్నోరుకు లీరిక న్గలిషేఁ గోమలికి న్మ్రొగ మెల్ల వెల్లనై
యూరయ నయ్యోఁ జూచుకములం గోడివె న్నలు పంతకంతపుఁ. ౨౨

తే. గీ. ఉదరమునయందు భగవంతుఁ డుంటఁజేసి
యధికశోభ వహించె నయ్యధిపురాణి
వెన్నెలల కన్ని చెప లొక్క విత్తమైన
వెండిమలనెత్తములపోచ్చియుండుఁగాఁ. ౨౩

తే. గీ. మించుఁ గడుపున ధరియించు మేనుమాల
పోల్కిఁదనలోన బోధిసత్వుని ధరించి
ధరణి దీనాళి దారిద్ర్యతాపహరము
మాయ ధనవృష్టిఁ గురిపించె మాయ యపుడు. ౨౪

క. పరిపూర్ణగర్భవతియై సరసిజముఖి ప్రుట్టినింటిచాయకు సెంటం
బరివారము రాఁ బను నవసరమున గారి నుపవనముచక్కటి నొకటఁ. ౨౫

చ. అనయముఁ బూలఁ బిందెల ఫలాఢ్యులం చులఁదూగుచుండు లం
బినియను చెట్లతోఁపుఁ గడువేడ్క యెలర్పఁగఁ జేరునంతఁ గ్రి
క్కినఁ బ్రసవంపుభంగి యొకకొంత కనంబడ నాపె యూన మొ
య్యున నిలువంగఁ జేసి డిగి యల్లసఁ గొండొక యేగి యొక్కెడఁ. ౨౬

న. నిలువంబడి యొక్కపలాశవృక్షశాఖ చేతుఁ బట్టికొని ప్రసవవేదనాపర
వశయై యయుండుపట్టున వప్పులాశవృక్షంబుఁ ౨౭

మ. తనకొమ్మల్లిగవంచి యెల్లెడలఁ బత్రివ్యాప్తిఁ గావించి సూ
ర్యనిరోధం బొనరించె గొడ్డుగతి నారా : ఏంత, యాసాధ్వ ని
ల్చినచోట న్యయనీయ మట్ల మొలచె న్లేజోంపము ల్వాలు, మీఁ
దను నేఱొక్కటి వచ్చెదాపునకు నేత్రక్రీతి సంధించుచుఁ. ౭౮

ఉ. ఇట్టి విచిత్రచర్యలకు నెల్లను నెల్ల సమస్తవిద్యలం
ఘట్టుఁడు కాఁగలాఁడు పరతత్త్వవిశారదుఁ డార్యసంతతు
లట్టినభాగ్యరేఖ యలకాంతకుఁ బుత్రకుఁడై క్షణంబునం
బుట్టె సమస్తలక్షణసముజ్జ్వలమై తనమూర్తి యొప్పుగన్. ౭౯

తే. గీ. మొగిలు తెర దాఁటి రవి వచ్చుపగిది మాత్ర
కుక్షి వెడలిన యాజగద్రక్షమూర్తి
యొడలి సంచులు వన మెల్లయెడల నిండి
పండు వొనరించె బాలాతపంబుమాడ్కి. ౮౦

క. చందనయూపముతో సరియండముగల శాక్యభూవరార్భకు మీఁదఁ
న్మంబారపుష్పవర్షము బృందారకు లెల్లరుఁ గురిపించిరి నేర్మిన్. ౮౧

ఉ. అల్లలనాడె వాతహతమూ తరిలాగు భరిత్రి యంతయుం
జల్లనిగాలి వీచె, రవిచంద్రులు మున్నటికంటె హెచ్చు భా
సిల్లిరి, దిక్కరుల్ మదముచెన్నున మించెను, బొల్చె వార్ధులున్
మొల్లము పల్లవించె నగము ల్మహనీయుని జన్మవేళలన్. ౮౨

మ. అహహా! యెంతమహానుభావుఁడొ కదా యాతండు దిక్పాలకు
ల్మహి కేతెంచి పరిసూసమేతముగ భర్మస్నేహత్వై యెక్కుడొ
రహి నొప్పారెడి యానమం దునిచి గర్వం బింతయు న్లేక తా
ర్వహియింపం దగువారలై నగరికిం బ్రాపించి రప్పట్టునన్. ౮౩

తే. గీ. సురలు మోయు కలాచికోపరితలమున
జనని యొడికట్టు లోపలఁదనరునిసువు
సంజకెంజాయచాటున జనులచేతఁ
జూడఁబడు బాలశశిరేఖఁజాడఁ జెండె. ౮౪

వ. ఇట్లు దిక్పాలకానీతం బగుయానంబు కపిలవస్తుప్రవేశం జనుదెంచుసమయంబున
నబ్బారంపడు పౌరు లంద ట్లాకస్మికఁ బగు తెఱుఁగింతంబు సొంతంబుగా విని
యుందుఁ జని శుద్ధోదనున కెఱింగించిరి. ౮౫

క. కని శుద్ధోదనుఁ డానందనిమగ్నుం డయ్యె దేవతలు మనుజులు నాఁ
గను భేద మించుకయు లేక నియతమోదాతిశయము నందిరి పౌరుల్. ౮౬

ఆ. వె. పుడమి యెంత పెట్టి పుట్టెనే యనియు శు
ద్ధోదనుని దలిండయోగ మనియు
నతనిభార్య కెవ్వరైనను లొచ్చని
యు సురలెల్లఁ బొగడిరెసక మెసఁగ. ౮౭

చ. మును గలనాఁడు పండితు లమోఘవచస్కులు చెప్పువాటి లీ
దినమున లక్షణాఢ్య మగుతేజము వొల్చెడు పుత్రుచందము
న్మనమున నెంచి యీతఁడు సమస్తనృపాలశిరోవిభూషణుం
బనఁదగు రాజచంద్రుఁ డవునో నని సంతస మందెఁ దండ్రియున్. ౮౮

తే. గీ. అంతియే కాని సంసారమపలఁ ద్రోచి
జ్ఞానియై జ్ఞానులకునెల్ల జ్ఞానబోధ
మొలవఁజేయుచు సన్యాసమును సహించు
నని యెఱుఁగఁ ; డేరికెఱుక భావ్యార్థగతులు ! ౮౯

సీ. ఐరావణమునైన నక్కుఁ దన్నఁగఁజాలు చేనగల్గు నసేకపాదములును
నుచ్చైశ్శ్రవసముతోనొఅపుఁ జూపెడి చక్కనైన వేగమువొల్చినశ్వతతులు
పవితోడ నెదిరించి బవరం బొనర్పఁగఁ జాలిన యాయుధసముదయములు
చింతామణికి సిగ్గుచేయఁజాలెడి మంచి నిగ్గు గల్గిన రత్ననికరములును

తే. గీ. బునుఁగుఁ గస్తూరియు జవాజియును నసర్ఘ్య
మైన ముత్యాలహారమ్ము లట్టినేలు
వులు నుపాయనముగ నృపావళులు చూడఁ
దరలి వచ్చిరి తండోపతండములుగ. ౯౦

ఉ. వెండియు నాఁడు సంతసమువెల్లిగొనంగను బౌరులెల్లఁ బూ
ర్ణుండన మాచరించి మృదుమంగళనిస్వనవృత్తగీతము
ల్మెండుగ నెల్లచోటులను మేకొనఁ గేవలసౌఖ్యమగ్నులై
కొండొకసంగతు ల్తలఁపుగొల్పక వర్తిలి రేకరీతిగన్. ౯౧

చ. చిరముననుండి తాఁ జపమునేయుచు యోగసమాధినున్న స
త్పురుషుఁడు వృద్ధమూర్తి యసితుం డను నొక్కమహానుభావుఁ డు

దుర్గుణుఁ డైన బుద్ధుఁ డొకతొయ్యలికిం జనియించె నంచు నం
బరమున నొక్కవార్త విని పట్టఁగరాని కుతూహలంబునన్. ౯౨

క. అమరుగతిఁ గపిలవస్తుపురమునకుఁ జనుదెంచి వేగ రాజన్యుని సో
ధము చొచ్చి యచ్చటిప్రజాసమూహయముతోడ రాజసన్నిధి కరిగెన్. ౯౩

ఉ. వచ్చినమౌనిఁ గాంచి జనవల్లభుఁ డల్లన లేచి మ్రొక్కి లో
మెచ్చుచుఁ బాద్యమిచ్చి మది మెత్తని బత్తియుఁదత్తఱింప నీ
యిచ్చ యొనర్తుఁ జెప్పఁగదవే' యని చేతులు దోయిలింపఁగా
నచ్చపుఁబేర్మి నిట్లనియె నమ్మని తేనియ లొల్కుపల్కులన్. ౯౪

ఉ. ఈవినయంబు కొత్తయగునే కులపూర్వులపోల్కిఁగాకనీ
కీవి నయంబున న్బ్రిజల నేలుటయందు సమాను లెవ్వరో
కోవిదమాన్య! నీవు జనకుండవుగా నుదయించె బుద్ధుఁ డన్
దేవుఁడ టంచు వింటి విని దేవరఁ జూడఁగ నిట్లు వచ్చితిన్. ౯౫

ఉ. నావుడు రాజచంద్రుఁడు మనంబున నుబ్బుచు లేచి వెంటఁగొం
పోవఁగఁ బోయి కాంచె ముని ముద్దులబాలు దయావిశాలు నీ
రానసితాంగుఁ జక్రికమలాంకితపాదుఁ గళావినోదు దం
తావళవస్తి కేశు జనతానుతరూపు నిరస్తపాపునిన్. ౯౬

తే. గీ. గౌరితొడమోఁద నున్న కుమారుపగిదిఁ
దల్లియొడినున్న పాపనిఁ దనియఁ గాంచి
మరలె యతియుమ గన్నులదొరలునీరు
వంచి యెప్పలచే నప్పళించుకొనుచు. ౯౭

తే. గీ. తనయుఁ గని కంట నీ ర్వెట్టుతపసిఁ గాంచి
యేదియో కత మంచు శుద్ధోదనుండు
కాలు చేయి వడంకఁగ గద్గదస్వ
రమ్మతో నిట్లనియె దైన్యరసము గదుర. ౯౮

క. కడునద్భుతజన్మము గల కొడుకుం గని దేవుఁడనుచుఁ గొనియాడియు నా
కడుపు పగులంగఁ గన్నులఁ గడుకొల్పితి నీ రి దేమికతము మహాత్మా! ౯౯

మ. పలితాత్ముండను ముప్పువాఁడను మృతప్రాయుండ నాకుం జలా
జలి యిచ్చుం దరియింపఁజేయు నని యుత్సాహంబుతో నున్న యా

హలపా పెల్లనుగంగలోఁ గలియ దీర్ఘాయుండు కాఁ డేమి, కాఁ
గల కార్యం బెటోఁగింపఁగావలె నమస్కారంబు గావించెదన్.

క. కన్నులు తెఱవని పాపఁడు చిన్నారిమొఱుంగు గల్గుచిఱుతఁడు పెంపుం
జెన్నుగను నంచు నున్నాఁడ నెన్నఁ దురదృష్టపంతుఁడను గాను గదా !

మ. గుణదూరుం డగునో ! సదా పరిజలబాగుం గోరఁడో ! శత్రిమా
రణభీరుం డగునో ! కరంబుఁ బరదారావిత్తముల్ గోరునో !
పణవీరుం డగునో ! నయంబుగను విద్వాంసుండు గాఁడో !దయా
చణభారుం డగునో ! విరాగమున సంసారంబు వర్జించునో !

తే. గీ. అనుచు నశ్లీలమునకు భయంబుఁ జెందు
కపిలవస్తుపురీందుఁనిఁ గాంచి మౌని
'భయముఁ జెందకు మయ్యా, నృపాల !" యనుచు
భావిగతిఁ జెప్పఁబోవు నవసరమందు.

శా. అంతంతం గని యమ్మహామహుని మాయాదేవి లో నెంతయు
న్సంతోషం బిగురొత్త నమ్మునిపదాబ్జాతద్వయిఁ వైచె శ్రీ
మంతుండుం గుణవంతుఁడు న్మిగుల ధీమంతుండు నాయుర్యశో
వంతుండు న్సుతుఁడౌ నటంచు ; నటువైన న్యోగి దొడవ్వులన్.

చ. తొలఁగి భయమ్ము భక్తియును దోరముగాఁ గనుపట్టఁ నవ్వారో !
తెలియఁగలేవు గా కితని తేజము సర్వజనాభివంద్య మి
య్యిలఘుఁడు నమ్యుఁడెల్లరకు నారయ నీతని కెంత పెద్దవా
రలును ననమ్యులంచును గరమ్ములు మోడ్చి నమస్కరించుచున్.

క. ఆతనిపాదము లుంచిన భూతలమున ధూళి హస్తమునఁ జేకొని యు
ద్యాతతభక్తి న్నిరమున వేతాలిచె నతఁడు తత్ప్రవేత్తలత నెగడన్.

చ. ఎనిమిదిసార్లు ధూళి గదియించి శిరమ్మున నంతఁబోక య
య్యనఘుని యంఘ్రులందుఁ జెలువారెడు చిహ్నములెల్లఁ జూచి యిం
తని యనరానిమోదమున నమ్మహనీయు గుఱించి దైవభా
వన దనరంగ నిట్లనె నవార్యములై పులక ల్జనింపఁగన్.

క. బుద్ధుఁడ వై జగముల కవిరుద్ధ బగుజ్ఞాన మిచ్చిపోర్చుచును నసం
బద్ధపుమతముల ద్రుంచుచు నిద్ధచరిత నెగడఁ బుట్టితీవు మహాత్మా !

క. ఏ నతివృద్ధుఁడ నగుటఁ జ్ఞానము నీవలనఁ బొందఁగా నోఁచఁగ లే
దైనను జగ మెల్లను నిన్నాని తరించుటకు శంకయుండదు దేవా. ౧౦౯

క. తన కపాత్యం బైనది కొనవచ్చునె, దాని కేమి ? గుణిని వగు నిం
గనుఁగొనఁ గర్తెను సంతసమును బొందితి నింతకన్నఁ బుణ్యము కలదే. ౧౧౦

వ. అని శుద్ధోదనుడిక్కు మొగం బై యిట్లనియె. ౧౧౧

క. జర తరగలుగా, మరణము ఝరముగ, రోగములు నుఱుఁగుచందముగా దు
స్తరమగు సంసారాబ్ధిం దరియింపంజేయు తరి యితండు వరేంద్రా ! ౧౧౨

క. వ్రతములు చకర్రింబులుగాఁ, బ్రతిథి జలంబుగ, సమాధి పారంబులుగా
విహితమగు ధర్మనది నీ రితఁడే ప్రాపించువాఁడు తృష్ణార్దితులక్. ౧౧౩

క. విషమం బగుచును దత్తద్విషయావృత మైన తప్పు తెరువునఁ బడు కి
ల్బిషవంతుల కీతఁ డకిల్బిషమోక్షపదంబుఁ జూపుఁ బృథ్వీనాథా. ౧౧౪

తే. గీ. విషయశుష్కేంధనమ్ముల విస్తరిల్లు
మోహదావాగ్నిలోఁ బడు మోఱకులకుఁ
బ్రాణిదానం బొసంగి కాపాడుకొఱకుఁ
గారుకర్మిమ్మన ఘనఘనాఘన మితండు. ౧౧౫

మ నరపాలైకశిరోవతంస ! కడుధన్యం బయ్యె నీపుట్టు ; నె
వ్వరు నీకు న్నరి గాదు ; నీగృహముసౌభాగ్యం బగణ్యంబు ; జ్ఞా
నరసాయత్తత నెల్లలోకముల యజ్ఞానంబు వోకార్చ ని
ట్టిరు తా మెచ్చటనో జనింత్రు చిరరూక్షఁ దేవతాంశంబునఁ. ౧౧౬

వ. అని వెండియు. ౧౧౭

చ. నరవర ! యొక్క కారణమునఁ భవదీయగృహం బద్భుతవ
త్తర మనియు న్వచించుట కెదం గడు సందియమందుచుంటి ; నె
వ్వరికిని జన్మ మన్నది ప్రపంచమునం గడు దుఃఖిదం బ టం
చరసినవారికి స్మరణమన్నను జంకు జనింపకుండెడిఁ. ౧౧౮

వ. అని మాయాదేవివంకఁ జూచి కనుఁగొనలం జూపు నీ రత్యధికంబై నరేంద్రు
హృదయంబు పగులం జేయుచు నిట్లనియె. ౧౧౯

శా. ఏతాదృక్షమహానుభావునకు మాతృత్వంబు చేకొన్న స
ద్ధాతివ్రత్యగుణాభిరామ వగు నీబాము ల్చ్యుతిం బొందు నే

ఁగా తప్పక ? విను, నేఁటి కేడవదినంబందుఁ భవత్కాయసం
పాతంబౌ ; నిఁక సౌఖ్యదుఃఖముల సంబంధంబు నీ కేటికిఁ ? ౧౨౦

మ. అని యయ్యోగి తనంతఁ దాఁ జనియె; మాయాదేవియుఁ యోగి చె
ప్పినకాలంబునకుఁ మృతిం గని జగద్వంద్యంబుఁగా దేవతాం
గన లెల్లం దనుఁ గొల్వ స్వర్గమున వేడ్కఁ లీలఁగానొప్పె; స
త్యనిధుల్ యోగులు సెప్పువాక్యము లవంధ్యమ్ము ల్గదా యేరికిఁ ! ౧౨౧

వ. పదంపడి రాజును గొండొక విచారించి గతంబునకుఁ గర్తవ్యంబు గానక యతనిం
బెంచుటకుఁ దన ద్వితీయకళత్రంబగు గౌతమి నేర్పఱచిన నామెయుం దన
కన్నకుమారుంబలె నొడియం దిడుకొని నంత. ౧౨౨

క. జ్ఞాని యగునీతఁ డితరుల జ్ఞానం బిడి యిట్లు పోర్చివఁగలఁ డనుగతి న
ద్దాని చనుఁబాలు బాలుని ప్రాణంబులు నిలిపి పెనిచె బలుపు మిగులఁగఁ. ౧౨౩

వ. శుద్ధోదనుండును బదియవదినంబున సర్వార్థసిద్ధుండను నామం బొనరించినఁ
బొరు లందఱును నీతనిపుట్టువుకతన సర్వార్థసంసిద్ధి కాఁగలదు గాన నప్పేరు
సార్థకం బగు నని సంతసించి రంత. ౧౨౪

సీ. నెల మూఁడువానలు నియతిగా వర్షించెఁ బుడమి సదా సస్యపూర్ణ యయ్యెఁ
గుంభస్థలతిగఁ బొలుగురిపించె గోవులు చతురంగబలము విస్తార మయ్యె
నరిరాజులకు భయంకరమయ్యె రాజ్యంబు దుర్మార్గులకుఁ బ్రోలు దూరమయ్యెఁ
గులకామినులయందు గోడాలు లే దయ్యె జారచోరులబాధ సమసిపోయెఁ

తే. గీ. పాపము నశించె ధర్మంబు పాదుకొనియెఁ
గఱవు కఱవయ్యె లేమికిఁ గలిగె లేమి
కపిలవస్తుపురేంద్రు నగారమందుఁ
బిన్న నెలమాడ్కిఁ బుత్రుండు పెరుఁగుచుండ. ౧౨౫

చ. అడిగిన నీనివాఁడు వ్రతమన్నను జేయనివాఁడు కల్లనా
జడియనివాఁడు బందుగుల సఖ్యము గోరనివాఁడు కొండెము
ల్నొడివెడువాఁ డసూయ మదిలోఁ గలవాఁ డొకఁ డైన భోధిస
త్వుఁడు గలరాజ్యమం దరయఁబోయిననుం గనరాఁ డొకప్పుడుఁ. ౧౨౬

క. పూవుందోఁటలు నూతులు బావులు సత్రములు దేవభవనంబులు పెం
జావడులును గట్టించిరి భూవరతనయుండు వృద్ధిపొందం జనముల్. ౧౨౭

క. ధనముం చాఁపఁడు కామమ్మునకై, ధనమునకు ధర్మముం జేయఁడు, ధ
ర్మనిమిత్తము ప్రాణులపైఁ గనికరముం బాయఁ బోఁ డొకండైనఁ బురిక్.

వ. ఇ ట్లభ్యుదయోన్ముఖుఁడై కర్మకర్మంబుగా వర్ధిల్లు కపిలవస్తుపురీంద్రుని
రాజ్యంబు పగిది సర్వార్థసిద్ధుండును వృద్ధిఁ బొందుచుండె. ౧౨౯

తే. గీ. అంత నెన్మిదియవయేఁట నవనిపతియుఁ
గొమరునకు విద్యలను గడలొక్కనఁగఁజేయ
నెంచి మంత్రులతోడ యోజించెఁ దగిన
దేశికుం డెవ్వఁ డీరలు తెల్పుఁడనుచు. ౧౩౦

ఉ. అంతియె కాని యీతఁడు మహాత్ముఁడు వీనికి నిట్టివిద్య లా
వంతయు జ్ఞానదాయకత నందమి నిక్కము భూతపూర్వమై
యంతయు నిమ్మహామహునియం దలరారు నటం చెఱుంగఁ ; డౌ
సంతతియందు వత్సలత సర్వమును న్మఱపింపఁ జేసెడిక్.

వ. ఇ ట్లొడయం డడిగినఁ బ్రొగ్గడ లంద ఱి ట్లనిరి. ౧౩౨

శా. విద్యావంతులకేమి యెల్లయెడల న్విచ్చేసి యున్నాఁడు; సం
సద్యోషామణిభూషణాయితుఁడు విశ్వామిత్రుఁ డాధీరుఁ
తద్యోగం బొనరింపఁగాఁ దగిన విద్వాంసుండు నీ వాత్మజున్
సద్యం బాతని కొప్పగింపు మణివాసశ్రీల నర్చించుచున్. ౧౩౩

చ. అనవుడు నట్లకాక యని, యాన్నృపుఁ డాబుధుఁ బిల్వఁ బంచి, పు
త్రుని శుభమాముహూర్తమునఁ దోరపుటుత్సవ మాచరించి, య
య్యనఘున కొప్పగించె మణిహారపరంపర లగ్రహారముల్
ధనమును ధాన్యము న్సముచితంబులు వస్త్రము లిచ్చిపుచ్చుచున్. ౧౩౪

చ. కరమున రత్నపుం బలకఁ గైకొని మేటివిసీతి యొప్ప నా
దరమున నగ్రిభాగమునఁ దన్నృపపుత్రుఁడు నిల్వ నాసుధీ
వరుఁ డిది వ్రాసికో'మ్మనుచు వ్రాయఁగఁజేయుడుఁ బూర్వమంద తా
నరసినవాఁడువోలె నషియల్లన వ్రాసి పఠించు నంతలోన్.

ఉ. ఆతఁడు చెప్పుటే కొదవయౌ గతి విద్యలనేర్చి నాజగ
న్నేతకుమారుఁ డొక్కొ డగు నేర్పులరం గ్రహియించె నెన్నఁగా

భాగ్యతియె వానిసంఖ్య ! నొకభాషయొ, యొకొక్కపుస్తకంబొ ! యీ
రీతి గణింపవచ్చు ! విసకే, మును ప్రాక్తనవిద్య లబ్బుటల్ ! ౧౩౬

తే. గీ. ఏది చెప్పినఁ దనకన్న నెక్కుడుగను
దిరిగి చెప్పుటఁ జూచి యాజేశికుండు
మనుజమాత్రుండు గాడని మదిఁదలంచి
పడియె సాష్టాంగముగను దత్పాదములకు గళి. ౧౩౭

వ. అంతం బోక మఱియు నిట్లనియె. ౧౩౮

క. ఏ నీశిష్యుఁడ, నాకు ననూనంబగు మతివిశేష మొదవఁగ నీవే
ధీ నెగడఁజేయ నొజ్జవు నానేర్చిన దించుకయయినను జే దనఘా ! ౧౩౯

వ. అని చెప్పి యతండు తద్వృత్తాంతంబు శుద్ధోదనున కెఱిఁగించి యతనిచే నుపా
యనంబుగఁ గాంచనాంబరాగ్రహారాదికంబులు గ్రహింపించి తన యిచ్చం జనియెఁ;
బదంపడి నృపసూనుండు. ౧౪౦

చ. కలల నఱిండుఁ డయ్యు మదిగర్వము బాల్పక, బల్పరాక్రమం
బలవడియుం గృపాపరతనంది చరించుచు, నశ్వశిక్షయం
దఖిలుతఁ గాంచి, స్యందనవిహారములం గడిదేఱి, చాపవి
ద్యలఁ బ్రిబలత్వ మూని, వితతప్రతిభం జెలువారె సామునక్. ౧౪౧

వ. ఇట్లు పూర్వజన్మసంస్కారవిశేషంబునం గలిగినవిద్య లన్నియు నేర్చి సవయస్కు
లగు బాలురతోఁగూడ నాడువాఁడు. ౧౪౨

ఉ. వేఁటకు నేగి తద్విపినవీథులఁ గుర్మ్మరుచు న్మృగాళి నే
పాటియు గాసివెట్టక యుపాయమునం గ్రహియించి చంపక
మ్మేటి కృపాళుఁడై విడుచు ; మించినవేగమునం జరించుటన్
నాటక మార్తిఁగూరఁ గృపగొల్పి వ్యథాగతి మాన్పు నిల్పుచున్. ౧౪౩

క. శోకము బాధయుఁ గన్నీ రాఁకలియును నిబ్బములన యతఁ డెఱుఁగుం ; ద
ద్వ్యాకులత యించు కేనియు నాకరుణాకరున కెఱుకయానఁదగ దొకటన్. ౧౪౪

వ. ఇట్లు దశాహాయనుం డగు నాసర్వార్థసిద్ధుండు కృపైకగుణావలంబియై కాలయా
పనం బొనర్చుచు నొకనాఁడు జేఁదత్తాదు లగు తనమిత్రులతోఁ గూడి. ౧౪౫

చ ఉపవనసీమలందు సొబగొప్ప విహార మొనర్చుచు న్మనం
బపరిమితప్రమోదమయమై యలరార సుమాద్రిచెంత శే

గి- పులుఁగులం గనుంగొనుచుఁ గేళి యొనర్చుచు నున్నయంత వో
మపథమునందు నంచలసమూజ మొకం డొకచక్కఁ గన్పడెన్. ౧౪౬

ఉ. కాళులతీరు ముక్కులచొకారము ఱెక్కులసొర నెమ్మదిఁ
హోళి యొసంగఁజేయ నృపుఁ డంచలబంతిఁ దదేకదృష్టిగా
లోలుపతం గనుంగొనుచు, లోఁ గడు మెచ్చుచుఁ, బజ్జ నున్న మి
త్రాళికి వానిచిత్రముల నారయఁజేయుచు నున్నవేళలన్. ౧౪౭

తే. గీ. దేవదత్తుం డలుఁగొకండు దీసి వింటి
యందు సంధించి కరుణ యింతయిన లేక
యొక్కయంచను గొట్ట, నాపక్కి ఱెక్క
లాఁగలేక భువిం బడె నాక్షణంబ. ౧౪౮

క. నెత్తురు ఱెక్కలఁ దోరఁగఁగ నత్తెఱఁగున గిలగిల మని యాహంసము పే
నెత్తిన శోకభరంబునఁ గుత్తుక తడియాఁజూ బడుటకు న్నృపుఁ డెడఁదన్. ౧౪౯

క. కడలేని కనికరము గని తొడ నిడుకొని నల్ల నల్లఁదుడుచుచు మేనం
గడులోఁతుగ నాటిన యలుఁ గెడలించిన నంచ మతీయు హెచ్చినయార్తిన్. ౧౫౦

క. గిలగిలఁ గొట్టికొనఁగ నయ్యలఘుం 'డిది యేల యిట్లు లార్తిం గను? న
మ్మ్మలికిం బుచ్చితిఁ గాదే, కలిగెనె వే ఱొద్దియేనిఁగారణ?' మనుచున్. ౧౫౧

క. తనకాయమునం దయ్యలుఁగును గుర్చిచ్చియుఁలబుచ్చియునుబుగుల్కొను నార్తిన్
దనలో నెఱిఁగి యనుభనమునకుం దెచ్చుకొని మిగుల మొనసిన కరుణన్.

ఆ. వె. అనఁటిమొవ్వువంటి యయ్యంచ ఱెక్కల
నేర్పుకొలఁదిఁ గేల నిమురుచును వ
నౌషధీరసముల నద్దాని క్షతి కొంత
యుపశమింపఁజేసె నృపసుతుండు. ౧౫౩

వ. ఇట్లు సహజపాశ్రితహింసాదూరుండగు సర్వార్థసిద్ధుం డయ్యంచ కిట్లు నైక
విధోపచారంబు లొనర్చుచుండ దానిం గొట్టిన దేవదత్తుని భృత్యుండు చనుదెంచి
'మాదొర యంచను నాచేతి కి' మ్మనుటయు. ౧౫౪

క. నృపసుతుఁడు నల్కఁ,' బ్రాణవ్యాపేత మగునేని వాని కగుఁజు మ్మ్రిది, పా
పపరీతమగుట నటు కా; దపమార్గం బేది కైన నర్హం బగునే'? ౧౫౫

వ. అనవుడు భృత్యునిచే నివేదితుండగు దేవదత్తుండును నయ్యెడకు వచ్చి 'నాయంచ నీవు గైకొను టనుచితం' బన రాకొమరుం డిట్లనియె. ౧౫౬

ఆ వె. ఆకసమున నిద్దియల్లన నెగురు నే
శక్తి కతన నట్టిశక్తి మాత్ర
మీవు సంహరించి తిద్దానిజీవంబు
నెడప వైతి నీది యెట్టు లిద్ది ? ౧౫౭

ఆ. వె. దైవవిహితమైన దయ కల్మి నాకు నీ
యంచ బ్రతుకఁజేయునంతపాటి
యవసరంబు గల్గె, నక్కారణమున నా
యదియె యిద్ది యొరుల దగుట యెట్లు ? ౧౫౮

వ. అనవుడు దేవదత్తుండును 'నిట్టియన్యాయోక్తు లాడం బాడియె? మదీయబాణనిహతం బగు హంసంబు నాది యనుటకు సందేహ మేమి' యనుచుఁ గలహింపం దొడంగిన యమ్మృత్యునిమనంబు నొప్పించుటకు నొడంబడని మనంబుతోఁ బలుకులననునయం బుట్టింపడ నయంబుగా నాభూవరతనయుం డిట్లనియె. ౧౫౯

క. ఇందులకు నొల్ల వేని గనందగు సభవారు చెప్పు నాయంబును జే
రందివ విద్వాంసులు సభయందుందురు పోయి వారి నడుగుట తగదే. ౧౬౦

క. అన, నతఁడీకొన నిరువురఁ జని సంస్థానస్థవిబుధసత్తములం బ
ల్వినయమున నడుగ నొకరుం జన రుచితంబైనత్రోవ సందియపడుచున్. ౧౬౧

వ. అట్టియెడ భగవంతుం డగు నొక విద్వాంసుఁడు నిష్పక్షపాతంబగు మతంబుతో నిట్లనియె. ౧౬౨

క. ఈనిఖిలజంతువులకును బ్రాణము ముఖ్యంబు. దాని రక్షించిన య
వ్వానిది తదాధిపత్యం, బీనాయము నొప్పవలయు నెల్లరు సభ్యుల్. ౧౬౩

తే. గీ. అంతియే కాని ప్రాణిహింసాచరణము
కరుణలేక యొనర్పఁగఁ గడఁగువాఁడు
తగునె దానికి నాధిపత్యము వహింప
ననుభవవిరుద్ధ మిది ధర్మ్మమగుటయెట్లు ? ౧౬౪

క. ఈసిద్ధార్థుఁడు దీనిఁ గృపాసహితుం డగుచుఁ బ్రోచువాఁడై యలుఁగుం
దీసి తనయొద్ద నిడుకొని గాసాదిక మిడుట నితనిఁ గా దనఁ బరమే. ౧౬౫

వ. మఱియు 'మృగయావినోదంబునం బాణహతంబగు ప్రాణి యేదేనియుఁ బ్రాణి యున్నంతదనుక నాహతకునిది గా' దనున్యాయంబు సర్వసమ్మతంబు గావున నీ యంచ సర్వార్థసిద్ధుని దే యని నొడివిన, రాజును విని యానందించి కుమారుని కృషావళత్వమునకును విద్వాంసుని నిష్పక్షపాతబుద్ధికిని మిగుల సంతసించె.

ఆ. వె. నాఁటఁగోలె నెల్ల నరులకు నేపార్శ్వి
నేని హింసచేయు టెగ్గ టించుఁ
దేట తెల్లముగను దెలియంగ నయ్యె; న
హింసఁబోలు ధర్మ మెందుఁ గలదె! ౧౬౭

క. పదపడి యయ్యంచను బూర్వదళకుఁ దాఁదెచ్చి దివికి వడలిన నది స
మ్మద మందుచుఁ జనె; నాతఁడు సదయత నొనరించు నిట్టి సత్కృతు లెపుడుఁ.

వ. ఇట్లు సకలపౌరస్తూయమానుం డగుచు నాసర్వార్థసిద్ధుండు సమానశీలవయస్కు లగు బాలురతోఁ గూడికొని క్రమక్రమంబుగ వృద్ధిఁ జెందుచున్నంత.

సీ. ఆజానులంబంబులై కరంబులు ప్రాలె వక్షంబు తులితకవాట మయ్యెఁ
గందోయి కర్ణాంతకమనీయకమ్మయ్యె నారవం బబ్దగంభీర మయ్యె
బలము సింగముతోడితులన కెక్కువయయ్యె ధైర్యంబు మదిలోనఁ దా వొనర్చె
మొగము శ్మశ్రులమయి ముద్దుఁ జూపఁగసాగె ఫాలంబు మిగుల విశాలమయ్యె

తే. గీ. దేహమున నొక్క లక్షణమ దీటుకొనియె
జంఘులకుఁ బాటవంబు విస్తారమయ్యె
నతులనుగుణాబ్ధియైన సిద్ధార్థునకును
నిండుజవ్వన మది మేన నిండునంత. ౧౭౦

వ. ఇట్లు సంపూర్ణయౌవనుం డగుచు నాకుమారుండు సంసారదూరంబగు విచారం బునఁ బ్రవర్తించు చున్నంత. ౧౭౧

క. ఋతువులకు రాజు, తతదుర్గతులకు ధనికులకు నొక్కగతి సౌఖ్యమ్ముఁ
జతకూర్చు జాణ, కుంజవసతుల యదృష్టం బొదవె వసంతం బంతఁ. ౧౭౨

సీ. పండుటాకుల నూడ్చి పాదపంబులు నాఁడునాఁటికిఁ జివురుల దీటుకొనియెఁ
నిగనిగ నెగడెడి చిగురులలోనుండి పసరుమొగ్గలు సముత్పత్తిఁ జెందె
నామొగ్గ లంతలో నతిశయించుచు నొకించుక సౌరభమ్మును జూఱగొనియెఁ
నంతలో నలువిచ్చి యవి పూవులై సమగ్రపరీమళంబునఁ బ్రాలఁగొఱకఁగఁ

తే. గీ. బదసడి రజఃపర్యంగంబు పరిష్ఠవిల్లె
నంతఁ దుమ్మెదద్రిమ్మరీం ద్రావరించె
మలయవాయువు లామోద నలముకొనియె
నెల్లదెసల సుగంధంబు నెల్లివిరిసె. ౧౭౩

తే. గీ. పట్టణముకన్నఁ బల్లెయుఁ బల్లెకంటె
నుపవనంబును మటియు నయ్యుపవనంబు
కంటె వనమును మేటిసౌఖ్యంబుఁ గూర్పఁ
గలవియై యొప్పె నామని బలియుకొలఁది. ౧౭౪

చ. నదులతలంబులం దుపవనంబులచాయలయందు దీర్ఘికా
వదనములందు వారినిధిపజ్జలఁ గట్టిన మేడలందుఁ ద
త్తదుచితకార్యభారములఁ దద్దయు లోఁగినవారు సంజ పెం
పొదవినవేళల న్మ్రదము లుప్పతిల న్నివసింతు రొప్పుగన్. ౧౭౫

ఉ. ఎల్లెడ వృక్షజాతముల యేపుననో సరసప్రచారమై
చల్లనిగాలి వీచుటనొ షట్పదకోకిలకీరశారికల్
కొల్లలుగాఁగ శ్రావ్యగతిఁగూయుటనో మటి యేమొ తద్వసం
తోల్లసనంబు సంజలన యున్నత మై కనుపట్టు నెంతయున్. ౧౭౬

సీ. లతలన్నియును బుష్పవతులై నగంబుల నంచితంబుగఁ గౌఁగిలించుకొనియె
మందంబులై మంచిగంధంపుఁ దావితో జెలరేఁగి నునుగాడ్పులలముకొనియె
దోరమున్గినపండ్లు త్రోటిచేఁ గొఱుకుచుఁ గొదమచిల్కలదండు కూయఁదొడఁగెఁ
బండుటాకులమోఁదఁబడిన పూవులజాలు పండువెన్నెలకంటెఁ బండు వయ్యె

తే. గీ. వాలుమగ లెల్లఁదెల్లనిపూలఁజూల
లీల లొదవఁగఁ జేయు నీరాలలోన
నించువిల్కానిచెయ్వు లగ్గించుకొనుచు
సంతసింపఁగ సాగె రాసమయమందు. ౧౭౮

క. పొగడలుఁ దమాలములు మోదుగులుం దిలకాగములు మధూకంబులుఁ గేం
జిగురుంబూవులతోడ న్నగముల నింపుం దనర్చె వయనంబులకున్. ౧౭౯

సీ. అరయరక్తాశోకకరియుఁ బలాశాంశ్ఫుకయును నీలాశోకకచయు నీల
నీరజనయనయు వారిజవదనయుఁ గుందద్విజయు బిల్వకుచయు మంజ

కీకర్ణయును జపాశ్రీకాధరయు నీపవసనాన్వితయు సింధువారసక్తయుఁ
గోకిలాలాపయుఁ గేకికలాపయు సారసస్వనసూత్రాన్వితయును

తే. గీ. రమ్యవాసంతికాబద్ధరశనయు మధు
హంసగమనయుఁ బుత్రదీవాభిధాన
లోమలతయును నగుచు నెంతే మనోజ్ఞ
సరసులకునెల్లఁ గూర్చె వసంతలక్ష్మి. ౧౭౯

చ. క్రమముగ శైత్యబాధ తొలఁగం బ్రజ లంచకు నిద్దెమూలలం
బ్రమదలతోఁ బరుంట దిగఁబ్రావియు మిఁదివిలాససౌభగకు
ట్టిమముల లేఁతగాడ్పులకు డెందము లూరఁగ సన్న సన్న వ
స్త్రమములను గప్పుకొంచు నిదురం గొనసాగిరి వేగుఁబోకలన్. ౧౮౦

మ. మలయాంగబునఁ జందనాగముల సంపర్కంబునం బుట్టి సం
చలదూర్మిప్రికరంబులై కమలసంసక్తంబులై యొప్పు వా
గుల నయ్యెయెడ నేదఁ దీర్చుకొనుచుం గుంజమ్ములం దూఱుచుం
గలయం బ్రీమఁదొడంగె నెన్నెలల సఖ్యంబొంది నుద్దెమ్మెరల్. ౧౮౧

తే. గీ. సదృశమగు వేఁడి సదృశమౌ చలియుఁ గాగి
పవలు నిశియును విషమభావంబుఁ గనక
త్రాసునం దూ గుగతి సమత్వంబు దాల్చి
తనరుచునట్టి యవ్వసంతలంబునందు. ౧౮౨

వ. శుద్ధోదనుం డవ్వసంతర్తువిశేషంబులం జూపి కుమారుని మనంబు సంసారసక్తం
బుగఁ జేయఁ దలంచి రాజమార్గంబు సర్వంబు పంగ్వంధవికలాంగబధిరరహితంబు
గావింపించి కుమారుం గాంచి 'తండ్రీ యీవసంతర్తువు మిగులఁ జక్కనిది, దీనం
గల విశేషంబు లాశ్చర్యజనకంబులు గావున నీ వొకసారి యీ సమీపహిమాచ
లోపాంతంబుల కరిగి చూడు' మని శిరంబు మూర్కొని మఱియు ని ట్లనియె.

తే. గీ. 'తండ్రి నినుఁ బాసి గడియైనఁ దాళఁజాల
వేగ రాఁదగు' నంచుఁ దెప్పఁపఁ బనిచెఁ
గింకిణీమేఖలాసమాకీర్ణ మగుచుఁ
గాంతశృంగారమైన బంగారుతేరు. ౧౮౪

సీ. కమనీయతపనీయకలితసూత్రంబు లై వరుసఁ బూంచిన నారువములతోడఁ
ఒరిమళ్లనసూనపసమానపోతమై చుట్టుముట్టిన పూలకట్టుతోడఁ
గౌశేయపరిధానకంబై విరాజిల్లు ననఁగంటి సింహాసనంబుతోడఁ
జిఱుముత్తియములు చేర్చినచేర్ల గట్టి విన్ననువు చేసిన వితానంబుతోడఁ

తే. గీ. వెలయు నొక్కరథంబుఁ దెప్పించి సాది
'దేవదేవ! పరా' కంచుఁ నెలుపఁ దెలుప
జనకునకు మ్రొక్కి యా రాజతనయుఁ డేగ
నంత మిత్రులతోడ నాహ్వానికొఱకు. ౧౧౩

క. తారాగణంబుతోడం దారానాథుండు మింటఁదరలు విధముగా
నా రాజసుతుఁడు మిత్రులతో రాజపథాంతరమునఁదోఁచెం వెసఁ. ౧౧౪

క. సిరికొమరునిజిగి జేజేదొరకొమరుని సొబగు రిక్కఁదొర చెలువంబుఁ
దొరయు తమదొరకుమారుని నరయంగా నేగుదెంచి రందఱు కాంతల్. ౧౧౫

మ. తవులం జాటిన కేశపాశ మొకచేతం దాల్చి డాకోల గ
త్యవరోధం బొనరించు కాలినగ లల్లల్లార్చుచు న్వచ్చి నుం
దవనీనాథకుమారు నొక్కసతి జాలాంతఃప్రవిష్టాస్యయై
యవలోకించెఁ గరంబు సాచి నిజకన్యాపాళికిం జూపుచుఁ. ౧౧౬

సీ. ఒడిఁ గ్రాలుపసిబాలువిడిచి యొక్కఁడుగున నచ్చి భూపతిఁ జూచె వనితయొకతె
మొలనూలి పైఁడిమువ్వలు జాఱుచైనఁజూడక వచ్చి విభుఁగాంచె సకియయొకతె
పతినియోగించు నానతియును జనదాఁటి పోయి రాజుం గాంచెఁబొలఁతియొకతె
తననిశాసైపథ్యమును మార్చుకొనుటయు మఱచి తానిం గాంచె మగువయొకతె

తే. గీ. యత్తగారొక్కదిక్కున కరయఁబోవ
నామె కను ననుభయ మెదఁ జొత్తుకొనఁగఁ
బాను వేఱొక దెస కేగి ధారుణీంద్ర
తనయుఁ దతనయుఁ బొడఁగాంచెఁ దన్వియొకతె. ౧౧౭

ఉ. గోడలు మేడలుం గుడులు గోపురములొక్కటలైన నెక్కి యా
చేడియలెల్ల రిట్లు తమచిత్తము లేలికమీఁద వ్రాలఁగాఁ
జూడఁ దొడంగి రయ్యనఘుఁజూచిన జారిణి యైన నెమ్మదిం
బాడి దొరంగి విక్రియకుఁబాలొనరింప బడేమహాత్ములో! ౧౧౮

క. పరిణయ మొనరింపం దగు తరుణవయోధామ లైన తమ తనయల ముం
బఱ నిడుకొని కొందఱుచెలు లరిగిరి భూవరకుమారుఁ డరయు నటించుచ్.

మ. 'కమనీయాకృతి యైన పుత్రకుని సౌఖ్యంబుఁ గనుంగోఁగ న
య్యమకుం దుల్యధరాత్మజారమకు మాయాదేవికిం గొంతకా
లము దీర్ఘాయువొసంగఁడాయెఁ దన కేలాశ్చంబు? చండాలచై
వ' మ టంచుం జరతీనికాయ మొకఁ డేవం జూచె నాపోవుచున్. ౧౯౫

క. జాలాంతర్గతలగు నాలోలాక్షుల మొగము లెల్ల లోలశ్రమకే
లీలాకరసరసీభవమాలాసౌందర్యమఁ జిమంబు వహించెన్. ౧౯౩

వ. ఇట్లు సకలపౌరజనవిలోచననిపీయమానుం డగుచుఁ బుణ్యాంగనలు నేసలు చల్ల
వృద్ధబ్రాహ్మణు లాశీర్వదింప నిరుదెస వందిమాగధులు కైవారంబులు చదువ
సాదిజనసంచార్యమాణంబు లగు నుత్తమాశ్వంబులు ముందు నడువ రమణీయతరం
బగు రాజమార్గంబు గడచి చనుచున్న సమయంబున. ౧౯౪

సీ. అతిథి కాయలుగాయ నవనిదున్నుచుఁ గష్టపడుచుండు కాసరద్వ్యయము నొకటఁ
జెన్నుగా దున్నిన చేలలో విత్తులు నైచుచుండెడు కాఁపువాండ్రఁ నొకట
ఫలపుష్పవితతులఁ దులఁదూఁగి నేలకు నంటు చున్నట్టి వృక్షాళి నొకట
పాని ఫలమ్ములఁ భక్షించి సుఖియించు కీరాదికపతత్రివార మొకటఁ

తే. గీ. బట్టి చీమల మ్రింగెడు బల్లిని, మఱి
దాని మ్రింగెడు పాము, నద్దానిమ్రింగు
వైన తేయుని, జిన్న చేఁపలను మ్రింగు
పెద్దచేఁపలఁ దిను సక్షిబృంద మొకట. ౧౯౫

తే. గీ. వానిఁ బట్టి భక్షించెడి శ్వేనములను
నొకట వే ఱొక్కయెడ మనుష్యులనుదిను న
ఘోరులను జూచి యొక్కింతకుతుకమును మ
ఱింత సంతాపమును జెంది నృపసుతుండు. ౧౯౬

చ. తన మనమందు నెన్నియొ విధంబుల నెంచుచుఁ 'దండ్రి చూపఁ బం
చిన వివియొక్కఁ! డిచ్చటి విశేషము' లం చొకయింత నిల్చి, లోఁ

గని 'యొక్క డన్యజీవమును గాసిసముగాఁ గొను టెల్లనంగి హిం
సను నెగడించుచున్న దిది నైచితి నే డయగల్గువాఁడనే!' ౧౯౭

వ. అని చింతించుచుఁ గొంతొకనేల పోయి ముందు నడచినను నిట్టిదుర్న్యాయంబు లై
కస్పట్టు ననుభయంబునం గుందుచు జగం బంతయు హింసాపరిహారం బగుటకు
విచారించుచుఁ బత్రత్యం బను నొక్క నేరెడుచెట్టుకింద గూర్చుండి మిత్రులు
పిలిచినను బలుకక ధ్యాననిశ్చలుం డై యుండు నెడ. ౧౯౮

ఉ. ఉప్పరవీది నేగు రమగోత్తము లేగుచుఁ బుష్పకంబు దో
నెప్పటియట్ల నయ్యెడల నేగమి కించుక శంకనంది చూ
పప్పురుషాధ్యుఁ డున్న భువియందు నిగుడ్చుచునున్న యంతలో
నిప్పలుకు ల్వినంబడియె నేరును జెప్పకయే దివంబునన్. ౧౯౯

క. ఈతఁడు పరసంరక్షణ
కై తా జన్మంబు నెత్తి నట్టిఁడు సుగుణా
న్వీతుఁడు మహానుభావుఁడు
చేతమ్మునఁ గరుణఁ దక్కఁ జేర్పఁ డితరమున్. ౨౦౦

వ. అను నంబరవాణిపల్కు లాలించి వారలాసర్వార్థసిద్ధున కచ్చటి నుండియె నమ
స్కరించి తమయిచ్చంజనిరి; నిటప నితం డయ్యెడ సంజకాలంబుదనుకఁ గదల
కుండుటయు. ౨౦౧

క. జంబూవృక్షము రవికిరణంబులు పయి సోకకుండ నరనాథతనూ
జం బేర్మి గాచుచుండెఁ; సుఖించుటలు తమయుంతఁ గల్గుఁగా భూములకున్. ౨౦౨

శా. ధ్యానైకాగ్రమనస్కుఁ డై నృపసుతుండట్లుండఁగాఁ దక్కుభృ
త్యానీకం బొకయింత లేప, దివి తానవ్వారితో ని ట్లనున్
'వీనిఁ లేపఁగఁబోకుఁ డీతఁడు మహావేత్తృత్వధుర్యుండు తా
నే నేమం బగునంత లేచు' నన నాభృత్యు ల్భయభ్రాంతు లై. ౨౦౩

క. జననాథసుతుని లేపక
కనుఁగొనుచుండంగ, నతఁడు కమలాప్తుఁడు గ్రుం
కినతోడన ధ్యానసమా
ప్తిని జేసి పురంబునటను విచ్చేసె నొగిన్. ౨౦౪

—♦ ఆశ్వాసాంతపద్యములు. ♦—

క ఆంధ్రకవితాస్వీకర! నీరంధ్రయశోవిజితరాజరజనీగరభర
త్కాంధ్రసరసీభవభవపురంధ్రీహారేశ! కృష్ణరాయమహీశా! ౨౦౫

మ. కవితాలోలమతీ ! వికస్వరకృతీ ! కల్యాణభూభృత్పతీ !
యవిగీతప్రకృతీ ! మనోహరగతీ ! యాంధ్రాభిధక్ష్మాచల
త్పవిహస్తానుకృతీ ! ధరాసుధవిద్వన్నుత్యనితోజ్జ్వస్తుతీ !
యవనీమండనకృష్ణరాయసుధాశ్యాకృతిశ్రీపతీ ! ౨౦౬

మాలిని.

సరసతరవిహారా ! సాధుచేతోజ్జసూరా !
కరవిలసితధీరా ! కామకామాంబాకుమారా !
తరుణవయఉదారా ! ధర్మ్యగోదాతటీరా
జ్యరమణధృతభారా ! జాగరూకప్రచారా. ౨౦౭

గద్య

ఇది శ్రీ.. తిరుపతి వేంకటేశ్వరప్రణీతం బగు బుద్ధచరిత్రం బను
మహాప్రబంధంబునందుం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

బుద్ధచరిత్రము

ద్వితీయాశ్వాసము

క. నిటలాక్షచరణసేవాఘటనాచర ! సత్యవాక్యకల్పక ! గోదా
తటనికటరాజ్య ! శ్రీవేంకటకృష్ణారాయ ! విబుధకవిజనగేయా ! ౧

తే. గీ. అవధరింపు మనంతరం బవనిపాల
కాత్మజాతున కష్టాదశాబ్దముల వ
యస్సు నిండుటయును దండ్రి యయ్యవసర
మునకు ననుగుణ మైన రీతి నెదనెంచి. ౨

తే. గీ. సీతునకు వేసవికిని వర్షించుకాల
మునకు నుచితంబులై సుఖంబును ఘటించు
శుభ, సురమ, రామ యను పేర్ల సొంపునింపు
మాడువులఁ గట్టఁబనిచె నాత్మజునికొఱకు. ౩

శా. ఆసౌధమ్ములచుట్టుఁ దోఁటలును వార్యంత్రింబులుం గాల్వలు
న్వాసార్హమ్ములు చప్పరమ్ములును గూపమ్ము ల్దటాకమ్ము లెం
తేసొం రొప్పఁగఁ గూర్పఁజేసి మఱి యెన్నేలోఁగిళ్ళు ల్గట్టఁగాఁ
జేసెం దత్ప్రితిసోదరాజమునఁ బల్చిత్రావళు ల్మ్రొచ్చపడఁగ. ౪

తే. గీ. గడియ కొకరీతిఁ గీడ్పడలఁ గైకొనంగఁ
బగుగతిని సౌధముల నొట్లుతండ్రి కట్టఁ

జేసి కొమరుని నందు నివాసమునకుఁ
బనుచుటయు నాతఁ డా యీ భవనములందు.

ఉ. వాసము సల్పుచు న్నిమలవాఃకలితంబు సరోవరంబు మ
బ్బేసరణిం గలంచు నటు లెంతయు మానసము న్వికారము
ల్గాసిలఁజేయ నెయ్యెడ వికాసము దక్కినవాఁడు వోలెఁ దా
నేసుఖముం గ్రహింపమికి హెచ్చినదుఃఖమున న్విభుం డొగిఁ. ౬

వ. రాజకార్యవిశారదులగు మంత్రులం బిలిచి కొమరుని విషయపరాఙ్ముఖత్వంబు
వారల కెఱింగించి వీనికిం దగిన కలదలు గఱపఁ గఱుదు నుపాయంబును
నుడువుఁడని మఱియు నిట్లనియె.

గీ. స్వప్నఫలము వచించు నప్పట్టునందుఁ
బండితులు రెండురీతులఁబలికి రందు
మత్స్యతుమనంబు రెండవమార్గమంద
నడచుచున్న దిఁ కేమి యొనర్చువాఁడ. ౭

వ. కావున రాజ్యపాలనాదివ్యాపారంబునం దీతని మనంబు మరగునట్లు చేయుఁ
డనిన వృద్ధమంత్రి యొకం డిట్లనియె. ౮

మ. మదిరాక్షీపరిరంభము ల్మఱియు నమ్మానిన్యపాంగంబులుఁ
హృదయంబు ల్గరఁగించు నేరికిని; మత్తేభేంద్రకుంభస్థను
ల్గదియఁ ధ్యానము జ్ఞానము న్నిలుచునే? కాంతాశిరోజంబున
న్బదము ల్గట్టఁగవచ్చు సంకెలలకుం బద్ధుండు గాఁడేనియుఁ. ౯

కా. హేలావత్యధరామృతంపుఁజవి యింతే నీతని నోఁక వే
హేలా యయ్యది మిమ్మ మ మ్మితర మెడ్డపేనిఁ స్మృతిం బొన్పనీ
కాలావణ్యరసామృతమ్మున నిమగ్నాత్మం బొనర్చు న్నృపా!
హాలాపానము గాదె స్త్రీనుతము వేఱం చెందుఁ గన్పట్టునే. ౧౦

ఉ. మాయలమాటలు న్వగలు మంచితనమ్ములు టక్కులు న్హొయ
ల్పాయక యిల్లు గట్టుకొని పాపముఁ బుణ్య మెఱుంగనీక నా
పాయము లై సతీమణుల బంటుగఁ బూరుషుఁ జేయుఁ గావునఁ
వేయును నేల పుత్రునకుఁ బెండ్లియొనర్పుము సత్వరంబుగఁ. ౧౧

వ. అని పెండియు. ౧౨

చ. ఒకనికి నింపుగానిసతి యొక్కని కన్నుల కందగత్తె వే
ఱొకనికి రంభయే మఱియు నొక్కనికిం గొఱగాకయుండు దీ
నికి మదియే ప్రథాన; మదినీ కొకఁ, డన్యుల కొక్కఁ; డింత యే
టికి మన మెంత యేరిచి ఘటించిన నయ్యది వేఱు తీరగున్. ౧౪

క. అది గాన నితని మనమే మదిరేక్షణయందుఁ దవిలి మరగునో మన నె
మ్మదికిం దెలియదు; దానికి నిది యొక్కయు పాయమదియు నెఱిఁగింతు నృపా!

క. అగుఁగాదె శాక్యులకుఁ బండుగు, మన మానాఁడు తగు పడుచుఁగన్నెల సో
యగపుగనుల రప్పింపందగు బహుమానముల నోసఁగెద మనునెపమునన్. ౧౬

మ. ధనమం దిచ్చనుగాని యుత్సవపు సందర్భమ్ము వీక్షించు కో
ర్కినిగానీ నృపునాజ్ఞ యేగతి నివారింపంగ నో నంచుఁ ద
ప్పని యిక్కట్టునఁ గాని వత్తురు కనత్పద్మేక్షణల్; చాకచ
క్యనిరూఢిం దగు దాని నం దొకసతిం గామించు నీపుత్రుఁడున్. ౧౭

వ. ఇట్లు కోమించిన నక్కన్యాజనకుండును దనకొమరిత నీకుమారున కిచ్చి పరిణయం
బొనర్చు; నిట్టిదంపతుల దాంపత్యంబున కెన్నండును నెడగలుగ దని మఱియు
నిట్లనియె. ౧౮

క. చతురబ్ధిపరీతంబగు క్షితి యెల్లను నేలు నృపతిశేఖరునకు నీ
సుతునకు నుత నీ నెంచని మతిహీనులు గలరె శాక్యమునుఖాగ్రిశా! ౧౯

క. అన, రా జొకొని చూటించినఁ గన్నెలు మిగులఁ జెన్ను చెన్నారెడి భా
గ్యనిధులు తన్నగరంబునకును వచ్చిరి వేలకొలఁది కుతుకం బలరన్. ౨౦

వ. పదపడి శుద్ధోదనుండును దత్కన్యాజనంబునకు బహుమతు లిచ్చుచుఁ దగిన
కన్యను వరియింపు మనియుఁ గన్యాస్వయంవరంబునకై యిది యొక్కయుపా
యంబు ఘటించితి ననియుఁ జెప్పి కుమారుం దోడ్కొనివచ్చుటకై యతని
కాబాల్యమిత్రంబగు పురోహితనందను బనిచిన వాఁడును సంసారంబు కష్టబహు
శంబనియు యౌవనంబు జరాదూషితం బనియు మృత్యుననివార్యం బనియు
వ్యాధు లనుభవనీయంబు లనియు విచారించుచుఁ బరిణయేచ్ఛం దిగఁదార్చి సన్యస
నోన్ముఖంబగు మనంబున నున్మత్తునిపగిది జడునిరీతి నున్న సర్వార్థసిద్ధు నొద్దకుం
జని. ౨౧

క. హితమార్గము గఱపుటయు నహితమార్గమునందు నడుకనీకుంటయు దు
ష్టస్థితి గతియును దుర్వ్యసనావృతియును మరలించుటయు సుహృల్లక్షణముల్.

వ. కావున నీయెడం గలుగుచనవునం జేసి నీకొక విన్నపంబు విన్నవింపఁగ వచ్చితి భవదీయపరిణయంబునకై యొక నెపంబున సకలదేశరాజకన్యకలఁ బిలిపించి యొక పండుగుఁ గావింపనుండి వానికిం దగిన బహూకృతులు నీచే నిప్పింపవలయు నని నిన్ను రమ్మనియెఁగావున నీతండ్రిమాట వృథసేయక వచ్చి యక్కన్నియలయందు భవదీయమనోగతంబునకుం దగినదాని నొక్కతెం బరిణయంబు గమ్మనిన నతండు సవినయమ్ముగా నప్పురోహితసూతి కిట్లనియె. 31

క. పరిణయ మొల్లక నేనస్థిరమగు సంసార మనెడు తెరువునఁ బడ కాం
తరమగు తత్త్వజ్ఞానాంతరమునఁ జరియింతు నన నతం డి ట్లనియెన్. 32

క. తరుణవయస్కుండవు సుందరుఁడవు నృపపుత్రికుఁడవు తగువాఁడవు ధీ
వరుఁడవు వంశము నెగడఁగ బరిణయ మొనరించుకొనుట పాడి కుమారా. 33

క. కామము పురుషార్థంబులలో మహనీయంబు దానిలోపల గృహినెం
దేమన్నింతురు గావున నామాటలు వినుమ, రాజనయమునం గనుమా. 34

క. పరతత్త్వాదరమగు మదిఁ దిరమయ్యును దొంటిమునులు ధీమంతులు న
స్థిరమని యెఱిఁగియు భార్యాపరిగ్రహము మానిరే, తపంబుఁ జెడెనే ? 35

చ. కొడుకులఁగొమ్మలం బడసి కొండొకకాలము ధాత్రియేలి మే
ల్నడవడిఁ జేసి మీకుల మలంకృతముం బొనరించి తండ్రికిం
గడుముద మేదఁజేయవలెఁగాని నరేంద్రులు చేయరాని యీ
వెడఁగుఁదనంబుఁ బూనఁదగవే, భగవంతుఁడు నైన మెచ్చునే ! 36

చ. అదియునుగాక కామపురుషార్థము దెచ్చు నుపద్రవంబులం
జదువులు సంధ్యలు న్నిలువఁజాలవు ; రేఁబవ లేండ్లకేఁడులు
న్నిదురయు నాకుపంటకము నేనియు మానిన వారికైనను
న్జెదరక నిల్చునే తపము నిష్ఠలు గిష్ఠలు స్త్రీలముందఱిక ? 37

క. ఒకనాఁడు విరాగము పాయకపర్తించినను దత్పదాంతరమునసే
సకల సుగుణంబులకు మారక మగు మది ; దాని నమ్మరాదు కుమారా ! 38

సీ. జడదారిసకితోడ జతగూడె వేవేలు వెలఁదులు గలవాఁడు వేల్పు మీఁడు
జాబిల్లిపడఁతితో సరసంబుఁ గావించె దపసిలోపాముద్రధర్మభర్త

వైదవతగురుని కాంతాలలామముతోడఁ గవగూడె శిష్యుఁడైకలువఁదోఁడు
జాతధ్యబుషిపత్నియగు మరుత్ప్రతితో సావాస మొనరించె దేవగురుఁడు

తే. గీ. దాశపుత్రికతోడఁ బరాశరుండు
పట్టపవలు నదీతటీభాగమందుఁ
దగులుగావించె ; నిన్ని వింతలును దలఁప
గామమును గెల్చినవా రలోకమునఁగలరె !

వ. మఱియు మునిపరిష్కృండగు పసిష్ఠుం డచ్ఛమాలయను మాతంగకన్యకయందుఁ గపింజలాదుం డను కుమారుం గనియెను. యయాతియను రాజర్షి ముచుసలియైన పిదపను విశ్వాచి యను నచ్చరపుచ్చెకంటితోఁ జైత్రరథంబునం గ్రీడించెఁ; గౌరవుండగు పాండురాజు మృత్యువు నైనఁ దలంపక మాద్రీసాంగత్యంబున కొడంబడియెఁ ; జిరకాలోపార్జితంబగు తపంబు భగ్నం బగుననియైనఁ దలంపక విశ్వామిత్రుండు మేనకామధురాగారంబు చవిచూచెఁ ; గరాలజనకుం డనువాఁ డొకవిప్రకన్య నపహరించి చావునకైన నంగీకరించెఁ గాని చానివదలుట కొడఁ బడఁడయ్యెఁ ; నిట్లనేకు లనేకప్రకారంబులం గామపురుషార్థంబునకు లోఁబడిన వారుకలరు ; వేయేల, యనుభూతకాంతాసంగమసుఖాతిశయము లగువారి కేనియు నిట్టి ప్రమాదంబులు గలుగుచుండ ననుభూతవిషయోపభోగులగు నీవంటి తరుణ విరాగుల కది యడుగవలయునే ! యనుమిత్రుని జూచి పరశ్శతజన్మసంసిద్ధార్థుం డగు సర్వార్థసిద్ధుం డిట్లనియె. 32

తే. గీ. మైత్రికిం దగుగతి నయమగుర మైన
సదుపదేశంబు నాకయి సలిపి తీవు
తప్పులన్నియు సైరించి దయదలంచి
మదికి నచ్చించి సాచేయుమనవి వినుము. 33

తే. గీ. ఏను విషయసుఖంబుల నెఱుఁగఁగాని
యెఱుఁగుదు విషయసుఖముల నెఱుఁగువారి
జగ మనిశ్యమటన్న సంశయము కతనఁ
దత్సుఖంబుల నామది తగుల దనఘ. 34

చ. ముదిమియుఁ జావు రోగమను మూఁడును ప్రాణులకుండవేని యీ
ముదితల కెల్ల జవ్వనము ముందునఁ నీగతి నుండునేనిఁ గ

పదశలు మాటిమాటికిని సంసరణంబున మాఁడవేని నా
మదికిని నచ్చవే విషయమార్గపు సౌఖ్యము లెల్ల నెచ్చెలీ ! 31

క. నీ నుడివినవా రెట్టియకానీ కామాంధులనియ గణుతింపఁదగుఁ
మానసము విషయమగ్నం బైన మహత్త్వంబు నిలుచునా ? చెలికాఁడా ! 32

తే. గీ. పద్మదళమున జలముండుపగిదిఁ గూటి
మంటి యంటని విధమున నుంట మేలు
గా గణింతురు గాని యాకామినులను
మోసపుచ్చుటకాదె, యామోఁదు చెలిమి ? 33

క. కావున ముదిమియుఁ దెవులుం జావును గలయట్టి పాడుసంసారములో
నాఁటివానిఁ దోర్కియుటకై విజ్ఞానంపుఁదెరువుఁ గడతేర్పకుమీ. 34

వ. అనుచు నసేకప్రకారంబుల సంసారనికారం బొనరించు కుమారుం గని పుర
హితనందనుండు తిరోహితతమపదేశుండై మరల నిట్లనియె. 35

చ. జనకుని కోరికఁ వృథగఁజల్పకు మయ్య ! వివాహ మీవు మా
నినను భవన్నిషంబున నసేకనరేంద్రకుమారికాచయం
బు నగరి కేగుదేరఁగఁ బ్రభుండు నియోగము నేసెఁ గావున
న్నని, తగవారికిం బసదనంబు లొసంగఁగదయ్య మిశ్రిమా ! 36

క. కొడుకులు కొడుకులటంచుం గడుకొను పెనువంతఁ దపము గావించి తుదిం
బడసిన కొడుకులు తండ్రుల నడలం గాఁజేయు టుచితమగునె కుమారా. 37

ఉ. ఈవు విరాగివై తివనియే మదిఁ గుందుచు నన్నపానము
లోవిడియున్న నీపిత కపూర్వము లైన భవత్ప్రిసంగము
ల్నే వినిపింతునేని నళనిజ్వలితంబగు కొండమాడ్కిఁ జిం
తావశచిత్తుఁడై మడియుటబ్బురమా పృథివీంద్రపుత్రకా ! 38

క. కావున నే నుడివినగతిగా వచ్చి నరేంద్రకన్యకలకు బహుమతు
ల్గావింపును నావిన్నప మావలకుం ద్రోయవలవదయ్యా, నరేంద్రా ! 39

వ. అనుచు నన్నేకతిహాసికగాథలు బోధించియు గారవించియు నెట్టకేల కురకీకా
రంబు గావించి నృపకుమారుం డోడ్కొనివచ్చి యేకతంపుం గొల్వుకూటంబునం
దగిన పరివారంబుతో ఘనకనకరత్నచీనిచీనాంబరశ్రేణి యిరుదెసలంగల యొక్క
ఘనప్రగద్దియపై వసియింపంజేసె నంత. 40

ఉ. చేరెఁడు కన్నులుం దళుకుఁజెక్కులుఁ గుల్కుఁ బిసాళిగుబ్బ ల
బ్జారిని నేరుమోము కనదంభ్రములు వింతగుచాయ నీన శ్యాం
గారరసంపు దీవియనఁగా నొక కన్నియ గచ్చెఁ దత్సభా
స్తారులు తేటిచూడఁగ మితస్థితిభూషణభూషితాంగి యై. ౫౫

మ. చలువంజేసిన మంచుకన్నను గడున్ స్వచ్ఛంపు మేల్ముస్తుఁజెం
గులు పాదమ్ముల జీరువాఱి నును నిగ్గుల్దేఱు నెమ్మోమున ప
న్నెలు మైచిన్నెలు శారదాంబుదతతి న్నిర్లీనమై యొప్పు వె
న్నెలనాఁ గొండొక దోఁప నొక్కచెలి తన్నే చూడఁ జొచ్చె న్సభన్. ౫౬

చ. గరగరలాడు గాగర ధగద్ధగితప్రభ లీన మేల్జరీ
హారు వలరారు రైక యొకయంపముఁ జూపఁగ సన్నమైన బం
గరుపనిపైఁట యొక్కఁ డగుకాంతి నెసంగ మణీవిభూషణో
త్కరమయ యై సభాస్థలికిఁ గన్నియ యొక్కతె నచ్చె నచ్చుగన్. ౫౭

మ. 'అధరం బొక్కటిసేయు నెంతకయినన్ హా! వేణి సొ! రద్దిరే
మధురంబౌ గమనంబు! మేనిపసకు న్మాటల్తొనే బంగారు? మే
ల్ముఖరంబు ల్గదలించు గుబ్బ'లని కోయ్కల్ మిన్ను ముట్టంగఁ ద
న్ను ధరాపాలసభాసదు ల్దమినిఁ గన్గొ నోర్తు వచ్చెన్ననన్. ౫౮

సీ. కడియంబు లందెలుగజ్జెగొల్సులు గూడి యడుగడ్డనకు గల్గురంచు ప్రమోయ
జీరాడు మేల్జరీచెఱఁగుఁ గుచ్చెళ్ళ చక్కఁదనంబు మీఁగాళ్ళకడల రాయ
మడఁచి యొడ్డాణంబుమధ్యఁజేర్చినపైఁటయంచు తెమ్మెరలు దూఁగాడఁజేయఁ
గబరీభరంబుపైఁగడలుకొల్పిన పూవుల దరిఁ దావులకుఁ దుమ్మెదలు గోయ

తే. గీ. విడెమునాలవియు రగనచ్చవియునుగలసి
యోష్ఠకాంతికిఁ గొంత చేయూఁతయొసఁగఁ
జూపఱల్లరునుం దనసొగసె చూడఁ
గరిగమన యోర్తు వచ్చెనక్కజముగోడ. ౫౯

తే. గీ. మోహమున నిట్లు రాసుతు మొంతు నన్ను
పగిది నొక బొడ్డుమల్లెఁ గబరి ధరించి
చెలువు మించెడు నల్లని చీరఁగట్టి
తెలివ సారసగమన యేతెంచె నొకతె. ౬౦

ఉ. నున్నగఁ జెక్కుటద్దముల నూల్కొన దువ్వినకాకపక్షము
ల్సన్నని వంకగా నుదుటఁ జందన మద్దిన చంద్రరేఖయుం
జెన్నగహింప ముత్యములచేరు శిరంబునఁ దాల్చి వేడుకం
గన్నెయొకర్తు వచ్చెఁ గనకపర్భ మేనఁ దురంగలింపఁగన్. ౪౧

క. కుస్తీ చేసినగతి నతిశస్త్రమ్ముగు మేనిపస పసందుగఁ బైకిం
గస్తూరితావి నింప వయస్సుత యగు నొక్కచందిరానన వచ్చెన్. ౪౨

మ. నెనరుం జూపులు హారమధ్యముఘవన్నీలాశ్మరశ్మిచ్ఛటా
ఘనభాస్వజ్జనితాపగం గలసి వేడ్కం బైటపైఁ బర్వ లీ
లనుదాని న్నవరించుకోఁ గదలు కేల్వాయుభర్మిమత్తత్రిజా
తనలభ్రాంతి యొనర్ప నొక్కరిత యంత న్వచ్చె బల్మెచ్చుగన్. ౪౩

క. కులుకుచుఁ జూపఱు దృష్టికిఁ దలఁకుచు నృపసుతుని గాంచితద్దయుఁ దనలో
నులుకుచు నొకకన్నియ వన్నెలకుప్ప యనంగ వచ్చినిలిచెఁ బ్రోలన్. ౪౪

న. ఇట్లు స్వయంవోచితభూషణమ్ములు ధరియించి తత్ద్వేశనరేంద్రికన్యకలు సభామంట
పమ్మ్ర దరియంజొచ్చుటయు నంతకుమున్న శుద్ధోదనుండు వారలకు బహుమా
నంబులొసంగఁ గుమారు నియమించెఁ గావున. ౪౫

శా. ఆ సిద్ధార్థుఁడు తండ్రియానతిని శాంతాకార మేపార మే
లౌ సింహాసనమందు సొరలర నధ్యాసీనుఁడై, వచ్చు క
న్యాసంఘంబులవంకఁ గన్గొనకయే యద్దాని నొక్కొక్కతెం
దా సత్కారము చేయుఁ జీరలును రత్నాల్మున్నుగా నిచ్చుచున్. ౪౬

ఉ. ఆతనియొద్ద కేగి వినయమ్మున భీతకురంగులో యనం
గాతరరీతి సత్కృతులు గైకొని వెన్కకు నేగు కన్నెలం
జేతము పల్లవింప నృపు చెంత వసించు జనుల్నుతింత్రు గా
నీ తనచిత్తమందయిన నించుక రాసుతుఁ డెంచఁ డొక్కతెన్. ౪౭

వ. ఇట్లు తండోపతండంబులుగా వచ్చి కన్నియలు బహుమానమ్ములు గైకొనునెడ.

సీ. భ్రమరసమూహంబుపజ్జ్రగట్టినరీతి జడ నుడమల దాఁక సాగియాడఁ
బద్మ్రేషుచాపంబుపై మణుల్దాఁపిన సొరుద మేన భూషలు చెలంగ
నిసుము తిన్నియలపై నివము వొల్చినభంగిఁ గటిసీమఁ బావడఁ కళలనీనఁ
జకోరిమ్మలకు నిత్యసంగతికై యుపాయ మెన్నఁ చ్చె నన రైకయిటు నెసంగ

తే. గీ. మోమునఁ బతివ్రతాత్వంబు మొలక లెత్త
సభ్యులకు మాతృభావంబు చొకళింప
ధ్యాననిశ్చలుఁడైన యతని యెదుటకు
వచ్చి నిలిచె యశోధరావారిజాక్షి. ౪౯

ఉ. కన్నియ నంచయాన నవకంజవిలోచనఁ గోమలాంగి న
త్యున్నతసీనవర్తులకుచోజ్జ్వలఁ జంపకగంధి వ్రీడసం
పన్నముఖి న్యగ్రోధర లసన్మృదులాధరఁ గాంచె రాసుతుం;
డెన్నఁగరాదుగా మఱియు నేరికి నేరికి ధాత వ్రాయునో! ౬౦

వ. ఇట్లు పురాకృతసంస్కారవశంబునంజేసి యక్కన్నియయందు బద్ధానురాగుం
డగు నయ్యెడ. ౬౧

చ. వెనుకొనులజ్జ లో నడఁచి, భీతి యొకింతయులేక, రాజనం
దనునిమనం బెఱిఁగిన వితంబున, నందఱుకంటె నెక్కుడౌ
చన వెసఁగంగఁ 'గానుక లొసంగినఁ గైకొని యేగుదాన'నాఁ
గ, నతఁ డొకింత లోన నగి కానుక లయ్యెడ లేక యుండుటన్. ౬౨

మ. 'వనజాతేక్షణ! కానుక ల్మగిసె నీవామాక్షులం దేరికీ
యని దీకానుక చూచితే' యనుచు నయ్యబ్జాక్షితో నొక్కభం
గిని మాటాడుచు నెల్లరుం గనుఁగొనం గ్రీవాగతంబైన చ
క్కనిమేల్పచ్చలహార మచ్చిగిపలగ్నంబందుఁ జుట్టె న్వెసన్. ౬౩

ఉ. పచ్చలహారమిట్లు నరపాలసుతుం డవలగ్నసీమపై
నచ్చపలాక్షి కిం బొదవునట్టులు చుట్టిన యంత నామెకున్
హెచ్చె నృపాలసూతిపయి నింతనరాని మనోరథంబు; నే
రచ్చెరువంది రందఱు నరాధిపుఁడు న్వినిసంతసింపఁగన్. ౬౪

వ. ఆబాల్యవిజృంభమాణవిరాగచేతస్కుండగు సర్వార్థసిద్ధుం డక్కన్నియయందు
బద్ధానురాగుఁ డగుటకుఁ గతం బెట్లంటేని. ౬౫

మ. యమునాతీరమునందు నొక్కెడ సునందాభిఖ్య చెన్నారు నొ
క్కమహాళక్తి వసించు నాదరిని వక్కానం గనద్దేపదా
రుమహీజంబులనీడఁ గ్రీడలు పొనర్చు న్వన్యకన్యాజనం
బమలాత్మ్యం డొక పేటకానికోడు కత్యంతంబుఁ దోడై తగన్: ౬౬

ఉ. వాఁడొకనాఁడు మేలు గలవస్తువుల న్మఱిఁకొన్ని దెచ్చి త
తీ్కఁడుల నారితేటిన సతీతతికిఁ బహుమాన మిచ్చుచుఁ
వేడుక నందు నొక్కయరవిందదళేక్షణ కిచ్చి డెంద, మ
చ్చేడియఁ బెండ్లిచేసికొని చెల్మి యెసంగఁగ నుండి క్రమ్మఱిఁ. ౬౭

వ. కొండొక కాలంబు సుఖంబు లనుభవించి తత్సహితమ్మగఁ గాలమ్మునకులోఁబడి కేదారంబున నప్పు డప్పుడెఱుంగక పడిన బీజంబులును వానకాలంబున మొలచిన పగిదిఁ బూర్వజన్మార్జిత సుఖదుఃఖంబు లుత్తరజన్మంబున ననుస్యూతంబు లగుటఁ దదనుభవంబున కై సర్వార్థసిద్ధుం డయ్యెఁ; దత్సతియుఁ బురాసంభృతా త్యంతసంబంధంబున నిట్లు జనియించె; నియ్యది యియ్యిరువుర యన్యోన్యానురాగంబునకుం గతంబు. ఇది యిట్లుండ. ౬౮

శా. ఆసిద్ధార్థునకు న్యశోధరకు సౌహార్దంబు నన్యోన్య మెం
తే సిద్ధించుట గాంచి కొందఱది పృథ్వీశానుతోఁ దెల్ప 'నే
మీ సిద్ధార్థుఁడు నుత్ప్రబుద్ధునుతపై మే లుంచెనే! యత్న మి
ట్లే సాఫల్యము చెందె సంతసము వేఱెం దింతకుం గల్గునే. ౬౯

క. శ్రీమ మెంతచేసినను సాధ్యముగాని పత్త్రి పట్టఁదగు వలతాఁ నై
యమరిన దిఁకేమి?' యని మోదమునఁ శుద్ధోదనుండు తద్దయు మునిఁగెఁ. ౭౦

వ. పిదప నయ్యశోధరతండ్రియగు సుపరిబుద్ధుండు విదితవృత్తాంతుం డై సార్వభౌముఁ డగు శుద్ధోదనుని యొద్ద కిట్లు వార్త నంపించె. ౭౧

క. మన శాక్యులలో విలువిద్యను దక్కిన విద్యలను సమధిక ప్రజ్ఞఁ
దనరెడు వానికి మత్కన్య నొసంగెద దేవదత్తుఁ డట్టిఁ డగుఁ గదా. ౭౨

క. విలువిద్య నర్జునునితోఁ దులఁదూఁగెడు సామునం దతులుఁ డశ్వములఁ
మెలఁకువగ నెక్కఁ బెఱిభూతలనాథులసుతులు దేవదత్తున కెనయే! ౭౩

క. కాన నతనికిం గన్యక నీనెంచెదఁగాని యన్య మెఱుఁగక నిత్య
ధ్యానాసక్తుండగు నీ సూనునకు నొసంగనొల్లఁజుమ్మ్ర మహాత్మ్ర. ౭౪

క. అనువార్తను విని శుద్ధోదనుఁ డేమియుఁ జెప్పలే కెదంగడుఁ జింతం
గొనుటయు సిద్ధార్థుఁడు తన జనకుని కిట్లనియె ధైర్యసంపన్నుం డై. ౭౫

క. జనకా! మత్ప్రియవస్తువుగ నున్న యిచ్చాన్న యొరులకడ కరుగునె? నా
కును నేర్పగలదు విద్యల మనమున ననుమాన మింక మానుము తండ్రీ ౭౬

తే. గీ. అనుడు నరపతి సంతోషమం దెఁ; బిదప
సుపర్బిబుద్ధుఁడు నిద్యల శూరుఁడైన
వాని కిచ్చెద మత్సుత వరగుణాఢ్య
ననుచుఁ జాటించె నెల్లెడ ఘనులు మెచ్చ.

ఉ. అందఱు రాజపుత్రులు స్వయంవరమంటపమందుఁ జేరి రా
ణ్ణందని నిందు విద్యలఁ గనంబడఁజేసి పరింతు మంచు నా
నందముఁ జెందుచుండ జననాథుఁడు యంత్రిమొకండు పన్ని 'దీ
నిం దెగఁగొట్టి మత్సుత ననింద్యగుణ న్గ్రిహీయింపఁ గావలెఁ.' ౭౮

చ. అనవుడు రాజపుత్రులు తదర్థమున న్గ్రిచిత్రప్రయత్నులయ్యును నటుచేయలేమిఁ దలలొయ్యన పంచిరి; యీతఁడంత నా
నన మలరంగ సింహహనునామకచాపముఁ గేలఁ బూని య
ల్ల నటీకె యంత్రముం దనదులాఘవ నృపాలకు లెల్ల మెచ్చఁగఁ. ౭౯

వ. పదపడి సుపర్బిబుద్ధుం 'డొకవ్రామని నొకవ్రాటునఁ గత్తిచే నఱుకపలయు' ననుడు
నరేందుర్బి లందఱును యథాపూర్వ్ వైరి, కొందఱు నటీకి రంత. ౮౦

తే. గీ. అసికరంబునఁ బూని సిద్ధార్థుఁ డితర
కృత్తమూ పాదపముకన్న నెక్కు డైన
లావు గల్గిన యొకచెట్టు నోవనేయ
నది తెగియుఁ దెగనిపగిది నట్లెయుండె.

చ. అది కని యెల్లవాఁడుఁ 'దెగ దయ్యది యీతనిచేత, నెక్కు డై
పొదలెడి సాము నేర్పుగల పూరుషుఁ డిప్పని నేయ నేర్చు' నం
చెద ముదమొందుచు న్మిగుల హేళనము ల్పచరింప దేవత
ల్పదపడి తెల్పుచుం గుసుమవర్షము పైఁ గురిపించి రత్తఱిఁ. ౮౨

వ. అంత ఖురళియందు నితం డత్యధికుం డని కృతనిశ్చయు లై యశ్వారోహ
కత్వంబుఁ బరీక్షింపం దలంచినంత సిద్ధార్థుండు. ౮౩

తే. గీ. కంటకాభిఖ్య నొప్పు నొక్క హరి నెక్కి
యెక్కుడగు గర్వమునఁ గడు నుక్కుమిగులఁ
దక్కుఁగల రాజతనయుల తక్కులడఁచి
జయము గైకొన వార్ లీర్ష్యకుఁ గడంగి.

వ. ఈగుఱ్ఱం బీతనిది కావున నీపం డెకు మేమెప్ప మని విన్నవించుచు. ౯౫

తే. గీ. మిగుల నవలక్షణంబుల మేటియైన
దాని నొకవాజిఁ దెచ్చి, యద్దాని నెక్కి
తనపటిమ చూపెనేని యొప్పనగు ననుడు
నట్లుచేయఁగ సిద్ధార్థుఁ డమమతించె.

వ. ఇట్లంగీకరించి యతండద్దాని నెక్కుటకు మున్న దాని మంచిచెడ్డలు పరీక్షించు టకై యర్జునుండనువాఁ డయ్యశ్వంబు నెక్కుటయు.

క. అది యెయ్యెడ నిలువక దుర్మదమున నవ్వానిఁ గఱచి మహిఁ బడవైచెఁ
గదిసి యొకకొంద అయ్యాపదఁ దొలఁగించుటయుఁ గొంతభరమై తోఁచెఁ.

మ. అది సిద్ధార్థుఁడు చూచియు న్భయము లో నావంతయున్లేక దా
నిఁ దగఁదువ్వుచుఁ గళ్లెమైన నిడకే నేర్పొప్పఁగా నెక్కి పూ
ర్వదళం బందెము లెల్ల గెల్చె; మిగుల న్వారందఱు న్నన్నుతు
ల్పొదలింపంగను సుపర్బుద్ధుఁడు మహామోదంబుమైఁ బొంగఁగన్. ౯౬

చ. 'మతి మును గోరినట్టి కృతిమంతుఁడె నాప్తుఁడుగా లభించె; నే
మతిసుకృతాత్మ'నంచు ముదమంగుచు వేగ మఘూకపుష్పసం
గతమగు మాల కేలఁగొని కామునికిం బయిపెచ్చువచ్చు రా
సుతు గళమందు వైచెను యశోధర యాదర మేమరంబుగన్. ౯౭

తే. గీ. అమరు లతిమోదమునఁ గుసుమములు గురిసి
రచ్చరలు నాటపాటల మెచ్చుగొలిపి
రనిలము సుఖప్రచార మై యతిశయిల్లె
నలయశోధర సిద్ధార్థ ననుమతింప. ౯౮

వ. ఇట్లు యశోధర సర్వార్థసిద్ధుని వరించిన పిదప జీలుఁగు బెండులు చెండు దెచ్చి పాలలోఁ బడవైచి యవి తమంతటఁ బాము కలసికొనుదనుకఁ జూచి సుసంగ తంబులగునంతఁ బెద్దలగు వార లవ్వధూవరులం గూర్చి 'మీర లివ్విధమున నెడ తెగని చెలిమి గలిగి యలరుదురు గావుత' మని యాశీర్వచించి పరిణయం బొనర్చిరి. ఈక్షీరపరీక్షణంబు శాక్యుల వివాహంబునకుం బ్రధమలక్షణం; బిట్లు సలక్షణంబుగా వివాహంబు గావుటయు శుద్ధోదనుండు.

సీ. తేటిచూచినమాత్రఁ బేరిన మంచునఁ దగుమాలి చూపట్టఁదగినచోటఁ
గృత్రిమనృక్షసంకీర్ణమౌ క్రీడాకుధరము దాపాపునఁ బరఁగుచోట
నుత్కృష్టమగు గంగ కుపనదియైన గోహిణి యెడనెడఁ బ్రవహించుచోట
నేకాలము సుమమ్ములె న్నేనిఁ బుష్పించు పొంపిరిండ్లు నల్దెసఁబొదలుచోటఁ

తే. గీ. బండి తమయంతె రాలిన ఫలములు గల
వృక్షజాతు లల్లెడలను బయలుచోటఁ
బంకజాదినునుమ్ములఁ బరిఢవిల్లు
నమలములగు తటాకమ్ము లమరుచోట. ౯౩

వ. కన్నులపండువగు గతి నొక్క యారామంబుఁ గల్పింపంజేసి. ౯౪

శా. ఆరామమ్మునఁ గేలికాభవన. మాహార్మ్యంపు గుడ్యంబునం
దారఁ వ్రాసిన బంధచిత్రములు, నాయాచోట్ల మారాగమ
శ్రీ రాణింపఁగఁజేయు కీరముఖపక్షిప్రేక్షణముల్, నృత్తగే
తారూఢిం గడు నాటితేఱిదగు వేశ్యల్గల్ల సంధింపుచుఁ. ౯౫

క. అందుం గొడుకుం గోడలిఁ బొందుగ నసియింపఁ బనిచె; ముసలితనము, నా ౯౬
నందాభావము, రోగ మనందగు నిమ్మాట లటఁడనక యుండంగఁ.

క. పదిలపఱచి తగిన భటసముదయముఁ గాపుండఁజేసి మొగి సుతుఁ డెందేఁ
గదలకయుండఁగఁ గారాసదనం బేర్పఱచెఁ గేళిసదన మను మిషఁ. ౯౭

సీ. లలనయొనర్చు విలాసమ్ములట్టిటుఁ జననీని సంకేలలనఁగరాఁదె?
కను గానరీక పైకొను ననురాగంబు గాఢాంధకారంబు గావ టెరుఁదె?
పంజరస్థములైన పక్షులు తనసాటి బందుల దుస్థితిఁ బడయు టెరుఁదె?
చందాన్నిలాంగఱుల్ జముదూతలంబోని యదియయిలా బంధ్రాతులనుట తప్పె?

తే. గీ. పరిణయకోపపరాఙ్ముఖిఁ బడఁతిఁదేర్చఁ
బడెడి పలుపాటు లచ్చటి పనులకంటె
నల్పములె? యెన్నివిధములనైనఁజూడ
బంధనాగారతుల్యంబు పడుకటిల్లు. ౯౯

క. ఆకేళీసదనమునకుఁ బ్రాకారము లొక్కమూఁడు పచరించి యయిన
శ్రీకరకవాటదృఢగ్వారాకలితోమ్మలుగఁ జేయునట్లొనరించెఁ. ౧౦౦

వ. మఱియు నవలీవాకేవలకు, నీవలీవా రక్షలకుం జనకుండఁ గాపాడుఁడని సేవకులకు నియమించి త్రిలోకసుందరులగు పరభృతకుట్టినుల నెప్పగిదినైనఁ గుమారు మనం బు లోఁగొనుఁడని నియోగించె; నిట్లు పిత్రుపదిష్టుండై సర్వార్థసిద్ధుం డక్కో-ళీ గృహంబున యశోధరతో ననవరతసంభోగంబు లనుభవించుచుఁ బురావృత్తాంతం బులన్నియు మఱచి యాపదార్ద్ర కలనైన నెఱుంగక సుఖాతిశయంబునం బొవలు చుండి యొక్కనాఁడు. ౧౦౦

సీ॥ వికసితపరిసవగుచ్ఛకదంబసంభృమభ్రమమధుభృమగణిభార్జితంబు
పల్లవగాఢసంపల్లశీతారావవాచాలకోకిలాభానురంబు
తుహినపాతంపతత్సుమమరందాసారపంకిలీకృతనవ్రప్రసవరజము
శుకముఖ్రతుటితకంచుకపక్వఫలబీజదర్శితాంకురనగాధస్థలంబు

తే. గీ. కిసలయాంతరపతితార్క్కకిరణజాల
వర్తులాకారముదిక్కావలయితంబు
నైన పూఁదోట క్రొక్కనాఁ డవనిపాల
పుత్రుఁ డరిగె ననుంగుఁబూఁబోఁడితోడ. ౧౦౧

క. చెలువయుఁ జెలువుండును బూవులతోఁటం గ్రీడసేయఁబోయినఁ గని కా
వలివా రెడసనుటయు నెచ్చెలు లందఱుఁ గోడుసనిరి చెలునం బొలయక. ౧౦౨

క. సరసిఁ గరిణీవృతం బగు కరిపగిది పరస్సహస్రీకాంతలనడుమఁ
ధరణీంద్రకుమారుండును గరము ప్రకాశించెఁ బుష్పకానన మందుఁ. ౧౦౩

క. కడుకొని విరక్తిఁ డగు రాకొడుకుం గడెలోనఁ బుష్పకోదండునికిఁ
బడిపిల్లనిగాఁ జేసిరి పడఁతులు చేయింపలేని పనులుం గలవే. ౧౦౪

మ. అటులాకృత్రిమకాననంబున నచేంద్రాదిత్యుఁడుం గాంతలుం
జటులంబైన మనోజరాగమునఁ బుష్పక్రీడ గావించునం
తట శుద్ధోదనపాలితాఖిలధరోదారప్రదేశంబులం
బటుహర్ష్యానము నాల్గుదిక్కు లద్రువ న్వాయించెఁ బూవిల్తుఁడుఁ. ౧౦౫

వ. ఇట్లు తారాపరివృతుండగు ప్రాగ్దిగ్గచంద్రునిపగిది నాకీపరివృతుండగు రాజచం ద్రుండు నిరంతరోత్సాహసంపన్నుండై క్రీడించుచెడ. ౧౦౬

క. పదములు తడఁబడెనని యొక ముదిత భుజాలతలు సాఁచి భూవరు నురమున్
గదియించెం గాకి న్యాస్పదవర్ణలపీనమిళితవక్షోజములఁ. ౧౦౭

క. మొగమున నాసవక్రుం బుగబుగ లొలయఁగ రాజుకర్ణమున నూర్పుచ్చె
న్మ్రగుదనొక గ్రహణాగగ 'తగవిను మిది యొక్క యేకతం' బంచు వెసఁ.

సీ. సహకారశాఖి హస్తంబులు గీలించి వలుదగుబ్బలు చూపె పనితయోర్తు
మొలనూలు పెక్కు సాగులుకదల్చుచుఁ బీనజఘనంబు గనిపించె సఖియయొకతె
యొకతమ్మి చేతఁబట్టుకొని పద్మాలయపోలెఁ బజ్జకు నచ్చె బాలయోర్తు
నెఱిగాణవోలె వన్నెలుగుల్కఁ బొడుచుఁ ఢాళంబు వాయించెఁ దన్వియొకతె

తే. గీ. యెంద ఱెందఱు కామిను ల్తందరించి
నను జలింపకయున్న మానవునిచేత
లభినయించుచు నెదుట నాట్యంబు సలిపేఁ
జెమ్మటలు మేన దిగఁజూఁచుఁ జెలియయొకతె.

ఈ. రాజకుమారు నొక్కతె సరంబులఁ జేతులుగట్టిపెట్టె; 'నీ
రోజగణింపఁ జిట్టులయయో' యని వాయిబిగించె నోర్తు; 'కాం
తాజననిర్జితుఁడ' వని తా నెకసక్కెము లాడెనోర్తు; 'నీ
వ్యాజము నేనెఱుంగ నదియా ?' యని నవ్వె నొకర్తుపక్కునన్. ౧౧౦

వ. ఇట్లనుక్షణోజ్జృంభయిష్యమాణమదనోన్మాదులగు సుందరులు చేయు వికారం
బులకుం జొకారంబు గల్గినవాఁడుంబోలె నుండియు నాసక్తార్థసిద్ధుం డొక్క
యశోధరయందు మాత్రము బద్ధానురాగుండై కొంతతడవున విగ్రహానవిహారంబు
చాలించి తెఱపలతోఁగూడ మరలి నిజసౌధంబుఁ జొచ్చిన యుదంతం బంతయుఁ
బరిచారకులవలన విని శుద్ధోదనుండు సపౌరరాష్ట్రీయప్రజుండు ముదంబునం
బొందలు చుండె. ౧౧౧

చ. ఎలమి యశోధరాసరసిజేక్షణయు న్సహజంబులు న్వీలా
సలలితభంగులు న్వితతసౌఖ్యకరంబులునైన క్రీడలం
బలుకుల ముద్దుల న్మ్రరువుఁ బాటల తేటల నీటుల మ్మోదం
బొలయఁగఁ జేయుచుం దనుపుచుండెఁ ప్రియు న్భయభక్తియుక్తయై. ౧౧౨

మ. అతఁ డీరీతి యశోధరాకృతవిలాసాలోలుఁడై యుండి దే
వత లప్పప్పు నిశీథమందుఁ దన స్వప్నంబందుఁ గన్పట్టి వి
జ్ఞతకై యాత్మ గుటించి చెప్పు పలుకుల్ స్పష్టంబుఁగా నిద్దుఁ బ్ర
బ్రతివారం బొకభంగిగాఁ గలఘరింపంబూను నచ్చెర్గతిన్: ౧౧౩

వ. అట్టియెడ యశోధర యుల్కిపడి యతని లేపి 'యియ్యది యేమి' యని యడిగిన 'నేమియు లేద'ని యూహను మఱపించుచు మరల నెడనెడ నొలయు వేశ్యా వీణాలాపాదికమ్ముల మైమఱచి మోహమ్మునం బడుచుండు. మఱియు నట్టియెడ దేవత లయ్యెడకు వచ్చి తదేకగోచరులై. ౧౦౮

ఈ. ఎందులకుం జనించితి, మఱేమి యొనర్చుచునుంటి, వీ జగం
బందు నహింస యెల్లెడల వ్యాప్త మొనర్పుము, రాజ్యపాలనం
బందును నిట్టి సౌఖ్యములయందును మున్నక వ్యర్థమైన వే
డ్కలుం దిగఁద్రావి వైళ ముపకారము లోకులకుం బొనర్పుమా. ౧౦౯

వ. అనుచుఁ బ్రతిపదంబును బోధించుచుండ సిద్ధార్థుం డొక్కనాఁడు ప్రపంచవిశే షమ్ముల నెఱింగి తదుపక్రతికి యత్నింపఁ దలఁచి చిత్రయను నొకదాసి నడిగిన, నయ్యది 'మహాత్మ! యీయవి వచింప నాబోఁటి బోటి కెట్లు సాధ్యం? బా యీవి శేషంబులు దేవర చని కనినఁ దేట తెల్లంబులగు' ననుడు నతం డట్లకాక యని చెన్నొఁడను సారథిం బిలిచి. ౧౧౬

క. 'ఊ రంతయుఁ గనుఁగొనవలెఁ దేరాయత్తం బొనర్చి తె' మ్మన, నూరీ
కారం బని వాఁ డడిగిన మహారాజునకు న్వచించె నది యెల్ల నడిఁ. ౧౧౭

తే. గీ. రాజు విని కొడుకున కది రాజ్యకాంక్ష
గాఁ దలంచి పురమ్మధికమ్ము గా న
లంకరింపంగఁ జాటించెఁ బొంకముగ న
లంకరించిరి పౌరు లీలాధవాజ్ఞ. ౧౧౮

తే. గీ. గుర్డివాండ్రును గుష్ఠరోగులును గుంటి
వాండ్రు రిక్తజనులు శోకవంతులాది
గాఁ గలుగు వార లెయ్యెడఁగాని వీథు
లందుఁ గాన్పింపకుండ రాజానతిచ్చె. ౧౧౯

ఉ. కన్నులపండువౌ గతిఁ దగం బురమిట్లు లలంకరింప, నా
చెన్నొఁదుఁ దేరనాయితము చేయుఁదు, రాసుతుఁ డంతఁ బట్టినం
బు న్నలువంకలం గనఁగఁ బూర్ణశరోత్సవ మొప్ప నేగి కాం
చె న్నరులంగుఁ గల్గెడు విశేషముల న్మది కెక్కునట్లుగఁ. ౧౨౦

వ. ఇట్లు కొంతవడి వీక్షించి మరలి స్వస్థానంబున కరిగి నుండుండె; నాఁటి నిశీథమ్మునన శుద్ధోదనునకు స్వప్నమున నిట్లు కననయ్యె. ౧౨౨

తే. గీ. భానుఁడును నింద్రచాపంబులోనఁ గల్గు
నొకపతాక యనిలమున నొరగి నేలఁ
బడినఁ గొందఱు సన్యాసివరులు దానిఁ
గొని చనిరి తూర్పుదిక్కునకును గడంగి. ౧౨౩

క. దక్షిణఘంటాపథమున నక్షతగతిఁ బరిగజమ్ము లరుగఁగ నంగుం
దక్షతగల తోలియేస్గుఁ శిక్షించుచు నెక్కి చనియె సిద్ధార్థుండుఁ. ౧౨౩

క. హరు లొకనాలుగు గడుసత్వరమున లాగంగఁ జను రథమ్మునఁ బా సు
స్థిరుఁడై సిద్ధార్థుఁడు సుందరమూర్తి ముదమునఁ జనియెఁ దనయంత నెసఁగ.

తే. గీ. సొబగు చిత్రిమ లెందు నంచలను దనరు
గనకమయములు మాణిక్యఖచితములును
నగునరము లొప్ప నలరు రథాంగ మొక్కఁ
డొక్కయెడ నొప్పెఁ గన్నులకక్కజముగ. ౧౨౪

తే. గీ. ఒక గిరివరంబునందుఁ బొల్పొందు నొక్క
భేరిక నయోమయంబగు పెద్దకమ్మి
గరమునంగొని ధ్వంకృతిగడలుకొనఁగ
నట్టె కొట్టుచునుండె సిద్ధార్థుఁ డెలమి.

తే. గీ. పొడవునఁదనర్చునొక్కగోపురపు శిఖర
మందుఁగూర్చుండి పదములు హస్తములును
జూఁచి యొకఁడు రత్నమ్ములుచల్లఁ గ్రింద
నేటికొనుచుండి రొకకొంద తివలనవల.

క. ఒకయార్యుఁడు జను లొకచో వికలత్వము మొగములందు వ్రేలాడఁగఁ బం
డ్లుకొఱికికొంచు నజసాత్రికలుషితాత్ములయి యేగ సాగి రనదలై. ౧౨౮

వ. ఇట్లే యేడుకలలంగాంచి మేల్కాంచి శుద్ధోదనుండు దనకుం గీడు మూఁడునని శంకించుచుఁ గొల్వుకూటంబునకు వచ్చి సభాసదుల నవలోకించి స్వప్నవృత్తాంతంబు వచించిన నందొక విద్వాంసుండు 'రాజా! నీస్వప్నంబులకు ఫలంబులిట్టివి' యని కృతాంబుగఁ జెప్పుండొడంగె. ౧౨౯

తే. గీ. సూర్యబింబమువంటి సంశుద్ధుఁడొకఁడు
పెక్కెమునుబోలి నల్లెస నుక్కుమిగులుఁ
బ్రాక్ష్మిత్రాచార మడఁచి ప్రబలఁగఁజేయు
మంచి యాచారమును భువి నంచితముగ.

తే. గీ. ఆ పదిగజమ్ములన బుద్ధికగు తెరువులు;
మొదటికరి నెక్కియేగు టప్పది తెరువుల
యందు సత్యమార్గమ్మునయందుఁదవిలి
యేగు నొకసిద్ధుఁడనుట యుర్వీశమాళి.

క. అరదమును లాగు నాలుగు హరులం గనుఁగొంటి వధిప! యవి జ్ఞానపు వె
ల్తురుఁజూపు చతుర్వర్గము; పరిపాటిగఁజూడు దీనిభావంబెల్లన్. ౧౩౨

క. నానాచిత్రీయుతము రత్నానీకస్థగితమువగు నలచక్రం బెం
తేనీతిరీతికిఁ బ్రపంచానూనవిశేషములకు వ్యంజక మధిపా. ౧౩౩

తే. గీ. నీకొడుకు భేరిఁగొట్టుచు నీకుఁ గానఁ
బడుట కర్థంబుఁదెల్పెదఁ బార్థివేంద్ర!
లోకములకెల్లఁ దెలియంగ 'నేకమేవ'
యనెడి శ్రుతిని జాటించుట యరయుమెడఁద.

తే. గీ. గోపురము జ్ఞానశాస్త్ర, మగ్గోపురమ్ము
నుండి రత్నములం జిమ్ము టొడ్డ కెల్ల
దాని నుపదేశ మెసఁగు విధమ్ము, రత్న
నికర మేఱుట గ్రహియించు నియతి యధిప. ౧౩౪

క. మొగములు వాడఁగ నార్గురు పొగులుట తమ మతము వోవఁ బూర్వాచారా
నుగతి జగతికిం దెల్పుచు నెగడు గురువు లేడుచుటయని యెఱుఁగు మధిపా.

వ. అని చెప్పిన నప్పలుకుల చందంబు విని యీయేడుస్వప్నంబులకుఁ బర్యవసితా
ర్థంబు తనూజుండు సన్న్యసించుటకా యని కృతనిశ్చయుండై. ౧౩౫

క. మునుపటికన్నను నెక్కుడు జనులం గాపుంచి పూర్వసదనంబున నం
దను నుండఁజేసె; నెంతయుం జనకునకుం బుత్రు విడువ సమ్మతమగునే. ౧౩౬

కా. ఆ సిద్ధార్థుఁడు పూర్వరీతి మఱునాఁ డాచెన్నునిం గూడి ప్రో
లాసం గన్గొనుచు న్మృతింగను జనుం, బ్రాణంబు శేషంబుగా

గాసిం జెందెడు వానిఁ, బెక్కులగు రోగంబు ల్వ్యాధం గూర్ప సం
త్రాసం బొందెడు వాని దాఁగని మనిం దాపప్రకోపంబునఁ. ౧౩౯

తే. గీ. కెలననున్న చెన్ను నడిగి కీడు మేలు
లాత్మఁబట్టించుకొనుచు నట్లరుగ నరుగ
వేఱొకటఁ జుట్టు బందుగు ల్వెక్కిరెక్కి
యేడ్వ వచ్చెడు సబ మొక్కిఁ డెనుపడియెు.

తే. గీ. కొమరుఁ డగ్గియుఁ గుండయుఁ గొని నడుపఁగ
వక్త్రిమొక్కింత గన్పట్ట వస్త్రిసంవృ
తంబుగాఁజేసి పాడెపైఁ దగఁబరుండఁ
బెట్టి నల్వారు వహియింప వెడలె శవము.

చ. పదపడి కంకగృధ్రముఖపక్షిసమాకులము న్నివారవా
స్పదము ననేకవాహకశవప్రచురంబును నైన వల్లకా
టి దరినిబెట్టి యాశవము డెప్పరమైచను వహ్నిఁగాల్ప బూ
డిద యగుడు న్నృపాలసుతు డెందముచందము భిన్నభిన్నమై. ౧౪౨

క. వివశంబగుటయుఁ జెన్నుని నవలోకించి 'మనపిట్టులగుదుమె?' యన. వాఁ
డు వలుకు సిద్ధార్థునికిఁ గలవిధం బిప్పగిదిఁ దాఁగలంగెడి మదితోఁ. ౧౪౩

తే. గీ. పుట్టుటయుఁ గిట్టుటయు మఱిఁ బుట్టుటయును
దిరిగికిట్టుట యనునది దేహధర్మ;
మేల తప్పింపనగుఁ? జక్రమెట్లు లట్లు
లీప్రపంచమ్ము తిరుగు భూమీశమౌళి. ౧౪౪

వ. అనిన విని యది యంతయు మనంబునకు గోచరంబు చేసికొని యారుద్రభూమి
విడిచి మరలి నగరఘంటాపథంబున వచ్చుచుండ. ౧౪౫

చ. సిరిచెడి బిట్టువంగిన కనేరుకయుం గను మొప్పలుం బర
స్పరము గదించు మైవళులు పాతరలాడు శిరంబు సర్వము
న్నురసిన కర్ణలోమము లణంగిన పిక్కలబల్మి మోమునం
దొరఁగెడి లాల గల్గు ముదితోక్కను గాంచెఁ గుమారుఁ డొక్కఁడఁ. ౧౪౬

క. వడవడ వడఁకుచుఁ బదములు తడఁబడ హస్తమున నొక్క దండము గొని యె
వ్వఁడు వచ్చుచుండు వీఁ డని యడిగిన నృపసూతి కిట్లులనె సారథియుఁ. ౧౪౭

ఉ. రూప మడంగు బుద్ధియును రూపము దేహబలంబు క్రుంగు సం
తాపము మెచ్చు నాశలును దామరతంపర లై జనించు వి
ద్యాపటిమంబు తగ్గు విషయంబులుఁ బొల్పము దేనిప్రాపునం
దాపరమయ్యె నా జరయనందగు రోగ మొకండు వీనికిన్. ౧౮౮

క. చవి యెఱుఁగమి యింద్రియపాటవమును లేకుఁటి పండ్లడంగుటయును ము
న్నవు విధములు దలఁపఁగ రెండవబాల్యము సుమ్ము ముదిమి యవనీంద్రసుతా.

క. అన విని బుద్ధుఁడు చిత్తంబునఁ గూరిన పంత మేర్మి బోరఁబోఁ నాలో
చన మొనరుచుచుం జనియె సదనమునకుం బనివి పనివి తత్తఱ మెలయఁగ. ౧౮౯

♦ ఆశ్వాసాంతపద్యములు. ♦

క. సంతతరవికాంతియుతానంతధరామండలావనాసక్తమృదు
స్వాంతాంగ్లేయపృథుసామంతధరాపాలలోకమానితశీలా ! ౧౯౦

ఉ. రాజతరంగిణీప్రముఖరమ్యతరాంధ్రవచఃపరిబంధక
ర్తా ! జయశీల ! ముద్రితపురాతనకర్తృకసత్పరిబంధపా
లీజనితాతికీర్తిధవళీకృతసర్వదిగంతరాళ ! స
త్తేజ ! భుజాలసద్వసుమతీ ! సుమతీ ! వరకృష్ణభూపతీ ! ౧౯౧

♦ భుజంగపరిణామము. ♦

జగద్దీతకీర్తీ ! భృశప్రేమమూర్తీ !
నగాధీశధీరా ! ఘనత్వప్రచారా !
యగోద్ధర్తృమానా ! సదాభ్యస్యమానా
పరిగీర్వాణభాషాచరాకృష్ణవేషా. ౧౯౨

గద్య

ఇది శ్రీతిరుపతివేంకటేశ్వరప్రణీతంబగు బుద్ధచరిత్రం
బను మహాపరిబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

— బుద్ధచరిత్రము —

తృతీయాశ్వాసము

క. శ్రీయుత! హూణకళాధీరాయిత! శాంత్యాదిసుగుణరత్నాకర! కీ
ర్త్యాయత! వేంకటకృష్ణారాయమణీ! సుకవికమలరాజ్యాభ్రిమణీ! ౧

తే.గీ. అవధరింపుము పిదప సర్వార్థసిద్ధుఁ
డట్లు గృహమున కేతెంచి యంతరంగ
మెంతయు విరక్తిపథమున గంతులిడఁగ
న్యాయముగ నెట్టకేల కారేయి గడపి. ౨

వ. మఱునాఁ డుదయంబునం గతిపయమిత్రిసహితుండై యకృత్రిమవనవిహారంబునకు
మనంబు పేరికెపఁ గింకిణీశతసమాకులంబును దంష్ట్రాఖాద్యమానఖిలీనఖిలఖిలా
రావంబును సన్నద్ధపల్యాబంధంబునగు కంటకంబును వారువంబుఁ జెన్నుండాయి
తంబు గావించిన బాని వధిష్ఠించి యెడ్డనెడ గిరినదీకుల్యానిర్ఝరారామణీయ
కంబుఁ గనుంగొనుచుఁ జనువాఁడు. ౩

సీ. పంచాస్యనఖిముఖాపాద్యమానకరీంద్రదలితకుంభస్థముక్తాఫలంబుఁ
గందరాముఖచగద్గంధేభఘీంకాగవిత్రస్తశార్దూలవిభ్రమంబు
శార్దూలఘోరదంష్ట్రాపిడ్యమానవన్యగవీమహిష్యాదిమృగకులంబు
వన్యకాసగశ్యేంగసధ్యమానోదారభసవిభ్రాగతశుగంగమంబు

తే.గీ. వభయభిల్లకుమారవాస్తాగ్రవిహిత
వైణవాశుగహన్యమానైణచయముఁ

గ ణినహిమఖండమండితగండశిల మ
యిన తుహినభూధరంబుఁ గన్గొనియె నెదుట. ౪

వ. కని తత్ప్రాదంబులం జొరంబడి ముందటి దారులు నాయాధిరోహణసమీచీనం
బులుగా వని వారుపంబు నటనుండ నియమించి కాలివడన నెడలి జడియకుండుఁ
డని తనచెలికాండ్రికు ధైర్యంబు చెప్పుచుఁ బ్రాణిహింసాఘోరంబగు నమ్మృ
హారణ్యంబుం దరియంజొచ్చి సృష్టియందలి వైచిత్ర్యంబున కచ్చెరువడుచుఁ
జనిచని ౫

క. ముండితశిరస్కుఁ డై యొకదండము కేలఁ గొని యేకతముగా వనమం
దుండిన మునిని గనుంగొనియెం డెందమునందు వింత యిఁ పెసలారఁ. ౬

వ. కని 'నీవెవ్వండ వేమికతంబున నిట్టి వేసమాసాదించితి, వేమిచేయుచుంటి' వని
యడుగ నుద్భవిష్యమాణమహాప్రబోధోదయుండగు సర్వార్థసిద్ధుంగని యతం
డిట్లనియె. ౭

క. నే నొకసన్న్యాసి నరణ్యానిం దపమాచరింప నరుదెంచితి నా
ధ్యానము మోక్షము చెందుటకై నావుడు రాజసుతుఁడు క్రమ్మఱఁ బలికెఁ. ౮

సీ. తల్లిదండ్రులు నీకుఁ దపమాచరింపఁగ నిందుఁ బొమ్మని యానతిచ్చినారె?
వా రేమియైరి? నీపరిణయం బైన యిల్లాలి నెచ్చట డించితయ్య? యనుచు
నడుగ, 'నయ్యా! వెట్టిపడుచుండ వెందేనిఁ బరిణయం బాడిన బంధముక్తి
నెనయునే! తలిదండ్రులెవ్వరైనఁ గొడుకు సన్న్యాసంబుఁ గొనుమనియంపువారె!

తే. గీ. యవని మోక్షేచ్ఛ గలవార లఖిలబంధు
పుత్రమిత్రకళత్రాదిబుపూరితమగు
సంసరణవార్ధిఁ బడకయే చనఁగవలయు
నుగ్రకాంతారములవంక కూరు విడిచి. ౯

వ. కావున నేను మోక్షార్థినై పరిణయపాశంబునం దగులక తలిదండ్రుల కన్మో
అంగివచ్చి యీఘోరారణ్యప్రదేశంబునం దిట్టివేసఁబునం దపంబు చేసికొను
చుంటి' ననవుడు నరేంద్రనందనుం డిట్లనియె. ౧౦

మ. తరుణీపాశమునం దగులొక్కనక సత్యజ్ఞానసంపన్నుఁ డై
తరణోపాయమునఁ బాడఁగావలయు దత్త్వాం బితియేకాని యు

క్కొరణిం దండముఁ గావిచేలములు నేకాలంబునంచాల్చుచుఁ
శిరముం బోడియొనర్పఁ గారణ మెయిం జెప్పంగదే నావుడుఁ. ౧౯

సీ. 'సాంసారికులతోడి సావాసము ముముక్షుజనులకుఁ దగదు, సాంసారికులకు
సన్యాసులగువారి సహవాసమునుగూడ, దటుల్లైన నిరుదగలడఁగు నిజము;
కావున మోక్షేచ్ఛగలవారి కడవియు, సాంసారికుల కెల్ల జనపదంబు
వాసంబుగా నేఱుపఱిచిరి తొల్లింటి పెద్దలు; వేషంబు వేఱుగాఁగఁ

తే. గీ. బుట్టములఁ గావిరంగును బోడితలయు
యోగులకు నిర్ణయించిరి యుక్తి చేసి
కాని ముక్తికి నిదియొక్క కారణంబు
గాదు, ప్రతిబంధకంబును గాదు తలఁప.' ౨౦

తే. గీ. అనుచు నెఱిఁగింప మొక్కిన్ని వీడ్కొనుచుఁ గదలి
స్నేహితులుగూడ వెంట వచ్చిన కతమున
వన్యకరిరాజు ప్రోలికి వచ్చుపగిది
మరలి నగరునకుఁ గురంగమంబుతోడ. ౨౧

వ. ఇట్లు సర్వార్థసిద్ధుఁ డానాఁటిపగ లెల్ల నగణ్యంబునం బాచ్చి నగరికిం బ్రవేశించు
నెడ భువనబంధుండును. ౨౨

శా. సిద్ధార్థుం డిఁక నేఁటిరాత్రిమొద లాసింపండు సంసార మా
నద్ధజ్ఞానమునం జగం బఖిలమున్సంధింప సన్న్యాసమ
న్నద్ధర్మంబు వహించు నంచుఁ బృథివిం జాటించి యాపైఁ బద
న్వద్ధామస్తులకు న్వచింపఁ జనెనా వారాశిఁ జేరె న్వడిఁ. ౨౩

తే. గీ. ఎల్లినుండియు నితఁడింక నెపుడుఁ గట్టు
నట్టి వస్త్రంబులను గట్టి కిట్టి పుట్టు
మలు ధరించు నటించుఁ జెప్పు లనిదోఁప
నేయొడలఁ దోఁచె సంజకెంజాయ దెసల. ౨౪

తే. గీ. పంకజాత యగుటఁ దన్నుఁబాసి యరిగె
రవి త్రయీమయుఁ డని సనీని నగ నిగుడ
మగుడఁ దలయెత్త నేరని మాడ్కి నొప్పె;
నకట! దొసఁ గేర్పఁకైన లజ్జావహంబు. ౨౫

తే. గీ. పుష్పవతియైన పద్మిని పొందుచేసి
తనదు తేజంబు క్రమమునఁ దఱిఁగిపోవఁ
బశ్చిమసముద్రమున మున్గేఁ బాపమడఁగ
ననఁగ రవి క్రుంకెఁ దద్దిశాభ్యంతరమున. ౧౪

క. ఎల్లెడల మనపతంగుఁడు బల్లిమఁడై క్రుమ్మరు నెటఁ బట్టుపడెనో యా
పల్లేనుఁ డగుచు నమగతిఁ గొల్లలుగఁ బతంగకులము గూయఁగఁ దొడఁగెన్. ౧౫

తే. గీ. సూర్యుఁ డనుజ్ఞాన మెండేసి జొచ్చుటయును
నలమె దమము బ్రిహ్మాండమునందుఁ బ్రబలి;
దానిఁ గని సైఁపలేని నుజ్ఞాను లనఁగ
మిగుల వాపోవఁ దొడఁగెఁ బక్షిగణ మపుడు. ౧౬

సీ. ముల్లోకములఁ జొని యిల్లాలు తనయింట వెలిఁగించుకొనిన దివ్వియ యనంగఁ
బాఱిచి తేళీశయ్యపయిఁ గొల్పఁడిన నిగ్గుగల యొంటితేఁ బ్రొద్దికమ్మ యనఁగ
నాకాశడోలాంతరాకాశమానకంతుకరవిలాసకంబుక మనంగఁ
దెఱగంటివొరపట్టి పఱపుటయ్యెల మంచమునకుఁ బైఁగట్టిన నుకుర మనఁగఁ

తే. గీ. జంద్రికాపతిఁ దుదయించెఁ, జక్రము ల్సంచరించెఁ,
జంద్రికాపతిఁ దెలమిమై సంచరించె,
సరసకైరవసంతతి సంతసించెఁ,
బద్మినీకాంత తలవంచి పవ్వళించె. ౧౭

తే. గీ. అంబరము తనమణి వోవ నార్తిఁ గూరి
యెన్నియో దివ్వెలను బెట్టి యెందు వెదకి
విసివి పెద్దదీపమ్మును బెట్టి నఁగఁ
దారలును జంద్రుఁడును గ్రమదళ నెసఁగె. ౧౮

ప. మఱియు. ౧౯

సీ. తంజాపురీనీలకంజాతనయనల రెండుచెక్కులు పుల్కరింపఁజేసి
కాంచీపురీదేశఘనసారగంధుల పాలయల్క పెక్కుసారులు హరించి
కర్ణాటకామినీఘనశిరోరుహముల కసమానమైగనిగ్యంబుఁ దెచ్చి
కుంతలప్రాంతకర్ణాంతాయతాక్షుల చెలువలికూర్మి పెంచింపఁజేసి

తే. గీ. యమితతృష్ణార్దితభుజంగసముదయ
పర్శిమదవిధానార్హకుశలసంపదలఁ బొదలి
మలయనిలయపటీరద్రువలయనిలయ
మారుతంబులు చెలరేఁగె మాసరమున. ౭౮

న. అట్టిసమయంబున సర్వాగ్గసిద్ధుండు విశ్వామనామకంబగు శ్రేళికోద్యానంబునఁ
దొల్లింటిపగిది యశ్శోధరాసహితుండై యనర్ఘమణికుట్టితంబును నసేకచిత్రాలం
కృతంబును గృతిమద్రాక్షావల్లీసుమహితోల్లోచభాసురంబును మాక్తికసరసము
జ్జ్వలద్బిత్తివ్రజంబును బహిస్థితగాయన్నానాగాయనీజనసంకులంబును గమ
నీయపరిచారికాబహుళంబునునగు సౌధంబున. ౭౯

సీ. జాలమార్గప్రవిష్టమ్ములౌ వెన్నెల ల్వాజ్యభిత్తుల సుధాభ్రాంతిఁజేయ
నవరత్నరుచిరపాతవిశేషభాస్వత్ప్రదీపమ్ము లొండొంటితేఁ మిగులఁ
దులలోకతగు హంసతూలికాతల్పంబు పఱచినయద్దంబుభాతి మెఱయ
నుల్లోచ మయ్యెడనుండు నలంకారముల కన్నిటికి వింతసొంపు సెఱప

తే. గీ. నలుదెసల కుడ్యముల నొప్పు నిలువుటద్ద
ముల గుణించి పదార్థసముదయమును బ్ర
బృద్ధముగఁ జూప నెల్లెడ వేడ్కలొదవఁ
జాలు ననవద్యశ్రేళికాసదనసీమ. ౮౬

క. శ్రేళీలోలతఁ గొండొకకాలము వర్తించి తత్సుఖపరవశుండై
లీలమెయి నిద్రవోయెడివేళకు యామద్వయంబు నెడలం జొచ్చెఁ. ౮౭

వ. అయ్యెడ. ౮౮

సీ. కలలోఁ బనిటిసంగతుల న్మృత్యాదుల నెంచి సారె కలపరించు నొకతె
కంకణారావమ్ము గానమ్ముగా నిటునటుఁ గదలుచు నిద్రనందు నొకతె
వీణ మీటుచు రసవివశయై యూరీతిఁ గదలక నిద్రింపఁగడఁగె నొకతె
శృంగము ల్స్వాకుచసంసంగమ్ముగన లేటి తనపక్కఁ నొలయ నిద్రగను నొకతె

తే. గీ. పొలఁతు లిర్వు రొక పొగడపూలమాల
గ్రుచ్చుచుండంగ నందొక్క కోమలాంగి
యలసి యూదండ యుపధానమగు గతిఁ బవ
ళింప నద్దానిపైఁ బళించె నొకతెఁ. ౯౫

తే. గీ. ఒక తె వెంపుడు లేటిపిల్లకు గులాబి
పువ్వు దినిపింప నది కొంతపూవు దినియుఁ
గొంత తినుచు నిదురగొనఁ గువలయాక్షి
తాను దినిపించుచునె నిద్ర తగవహించె. 30

ము. అలన లొక్కొందఱు కేళికాసదన ముల్లంఘించి పైపెచ్చు దీ
పలసత్కాంతులు రోహిణీమరుదభిపర్భింశితాచ్ఛాదనో
జ్వలదాత్మప్రయవాలికి న్మిగుల దృశ్యత్వంబు సంధింప వె
న్నెలబైట న్నిదురింప సాగిరి మదాంధీభూతచేతస్కులై. 3౧

తే.గీ. ఇట్టు లొకరీతిఁ గాక యెన్నేనిగతుల
నతుల నిదాగ్నిభరాలసలైన యావె
లందు లరవిచ్చుచున్న గులాబిపువ్వు
లనఁగ నెంతయు శోభ నొప్పారి రపుడు. 3౨

వ. ఇట్టు లక్కేళీగృహబహిస్థ్సితులగు తత్తజ్జనంబు లెల్ల గాఢనిద్రానుగతులైయుండ
వెండియుఁ దత్సదనద్వారసంగతమ్మును గనకలతాచిత్రితంబును నీలవర్ణమ్మును
జందనకాష్ఠావలంబితంబునగు తెర యొద్ద గంగాగౌతములను పరిచారిక లిరు
వురు పన్నుండియుండ నమేయంబును నిశ్శబ్దంబునగు నయ్యర్ధరాత్రంబున. 3౩

తే. గీ. ధవునిభుజదండమనెడి యుపధానముగ ని
దురగొనుచునున్న యల యశోధర కల గని
తగని వగ నిగుడఁగ లేచి మగనికేలు
మూఁడుసార్లము ద్దిదుకొని మొనసి లేపె. 3౪

క. కన్నీరు కొల్వ గట్టఁగ నన్నెలఁతుక పైట గుబ్బలం దిదుకొనుచున్
సన్నపు టెలుఁగున నాథుని మన్నన దనుపార లేపి 'మనవి వినుఁ' డనన్. 3౫

తే. గీ. ప్రార్థనాపూర్వమైన యప్పడఁతిపలుకు
విని యపరిపాటు మై లేచి విహ్వలాత్మ
యైన సతిఁ గాంచి పల్కె సిద్ధార్థుఁ 'డబల!
యేమికారక, మిందుల కెఱుఁగఁ జెప్పుము. 3౬

క. నావుడుఁ జెప్పలి కాసతి భీతిం బెడతెగక మిగుల ఎగలం బొగలం
గా విభుఁడు పలువితమ్ముల నావెలఁదుక నతనయించె నది చెప్పింపన్. 3౭

తే. గీ. అటు లనునయించు పతి కిట్టులను మృగాక్షి
"నాథ! నెవ్వేడిదేమి, యీనాఁడు నాకు
వేఁకటియొదవె నద్దాని వెర వెఱింగి
మించుముదమున నేను నిద్రించుచుంటి. 3౮

మ. అకటా! యియ్యది యెట్లు చెప్పనగు నాథా! నిద్రలో నొక్కపా
దుకలం గంటి, న దెట్టి చన్ను. నిటులట్టు ల్కొన్ముకులం జిమ్ముకొం
చొకయాఁబోఁతు మణీప్రభోజ్జ్వలితమై యొప్పారు చిహ్నంబు వి
తకు వింత న్మొగమం దెలర్ప నెదుటం గన్పట్టె శైలాకృతిన్. 3౯

తే. గీ. 'విచ్చలవిడిఁ దిరిగెడి యీవృషభరాజుఁ
బట్టలేకున్నఁ బోవు మీభాగ్య' మనుచుఁ
బలికె నంబరవాణి; యప్పలుకు వినియు
నెవ్వరును బట్టలేకుండి రించుకేని. ౪౦

ఉ. ఎమ్మెయిఁ బట్టరాక కడునేపునఁ బొల్చుచునున్న యమ్మహో
క్షమ్మును హస్తయుగ్మమున గట్టిగఁ బట్టితిఁ, బట్టినంతనే
హుమ్మని యార్చి పర్వతసమున్నతమౌ తనువు న్వెదిర్చి పం
తమ్మున నన్ను మీఱి చరణంబుల భూమితలం బదల్చుచున్. ౪౧

క. లెంకల నెల్లరఁ బొడిచి నిరంకుశగతి వరణ మొక్కయంజగఁ బ్రబలా
హంకార మెసఁగదాఁటి తలం కెల్లర కొదవ నేగె లావు మెఱయఁగన్. ౪౨

తే.గీ. ఇద్ది యొకకల; యిఁక నొక్కఁడెట్టు లనిన:
దేవదూతలు నల్వురు తివిరి సపరి
వారముగ నిప్పురమునకు వచ్చి వైజ
యంతిక నొకండు నాటిన యంతలోన. ౪౩

క. రవి యుదయమందె, మఱి వాయువు వీచెన్; వాన నద్దియు న్వారఁబాసెన్
వివిధగతి నక్కరము లున్నవి దాన" ననంగ సతికి నయ్యనఘుండున్. ౪౪

క. పలుకు నిటు "లబల! విను మిక్కల నిక్కల శుభద, మేడ్వఁగా నగునె?" యనం
గ, లలన ధవునకు నిట్లను బలుకులలో విన్నఁదనము ప్రబలింపంగన్. ౪౫

తే.గీ. "ప్రాణనాథ! మూఁడవకల యవధరింపు,
'కాలము సమీపమయ్యెఁ నింకఁ దడవేల?

యనుచుఁ బలు కొండు వినఁబడె నంతట నుప
ధానముదెస నిగిడ్చితి నేను దృష్టి. ౮౬

తే.గీ. అచట దేవర ధరియించునట్టి వస్త్ర
ములు గనంబడెఁ గాని మిమ్ముఁ గనలేతి
మున్ను మీరు నాకిచ్చిన చిన్నిమూల
నడుమునం జూడఁబాముగా నాకుఁ బోఁచె. ౮౭

క. అండెలుఁగంకణములు జాఱెం, దెలకింపంగ శయ్య పృథ్విం బడె, నే
మందు న్మర్యాదాపట మొందె న్నిధిలత్వ, ముక్కు మొక్కిం డఱచెఁ. ౮౮

తే. గీ. మోద గుండెలు జల్లన మేలుకొంటి;
నిట్టి చెనఁటి కలపు ఫలమెన్నిగతుల
మన యిరువురందు నొక్కరికిని మృతియగు
నంచు నెంచి శోకించెదఁ బ్రాణనాథ. ౮౯

క. అంచితగుణాభిరామా, పంచాస్త్రుని బోలురూప, పరమేశ్వరి వల్కలనిచు సిద్ధార్థుండు తా నవ్వి, నీ
కును నాకుం దోసఁ గిక్కలం గలుగ, దర్కుం బోలుపుత్రుండు నీ
కు నొకం డుద్భవ మందు, నెన్నటికి నీకు నాకు సంబంధ ముం
డు నిటుల్మద్వచనంబులఁ హృదయమందు న్విశ్వసింపం దగుఁ. ౯౦

క. అని యనునయించి మఱి యి ట్లను సిద్ధార్థుండు 'దుఃఖమందు మునుఁగు భూ
జనుల కుపకారములు నా కొనరింపఁగవలసి యున్నవో గజగమనా! ౯౧

క. ఏ నేమార్గంబునకై పోనుంటినొ యట్టిమార్గమున కీవును రాఁ
గా నయ్యెడ శోకింపంగా నేటి' కటంచుఁ బేర్మి గడలుకొనంగన్. ౯౨

ఆ. వె. కోఁగిలించుకొని మొగమ్మున మొగమిడి
ముద్దుపెట్టుకొని సుముఖిని జేసి
కంటినీరు దుడిచి కాంతకు సిద్ధార్థుఁ
డిట్టులనియె మరల నెసక మెసఁగ. ౯౩

క. 'జ్ఞానోపదేశమును నా చే నెందఱు గాంతు రట్టిశిష్యులలో ని
న్మానినంతు నగ్రిగణ్యగ నీ నా సంబంధ మెందు నిక్కుఁబ మువిూ'.

తే.గీ. అని యనేకగతుల నాపె ననునయించి

మఱల నిదిగింపఁజేసి యమ్మానఘుఁడు
తగని యాలోచనమునఁ జిత్తము కలంగ. ౫౫

తే.గీ. ఉండునంత మున్ను సుపదేశ మగుగతి
నమరవరులు పల్కఁ, బట్టి పల్కఁ
లపుడు వినఁగనయ్యె; నయ్యెడఁ జందుర్గిండు
కర్కటస్థుఁ డగుచుఁ గాలుచుండె. ౫౬

మ. అపు డద్దేవత లాడువాక్యములు సిద్ధార్థుండు యోజించి స్వ
ప్నపుభంగిం దిలకించి లోకులను విజ్ఞానౌషధిం బాపరో
గపథాపాకృతులం బొనర్ప మతి సంకల్పించి పోనెంచి స్నే
హపు సంబంధము ద్రెంపలేక కడు మోహాయత్తుఁడై కర్మ్మఱఁ. ౫౭

క. వెనుదీయు మనము జ్ఞానమ్మునకుం దానకము చేసి పూర్ణస్థైర్య
మ్మునుజెంది యశోధరవంకను దృష్టినిగిడ్చి మిగులఁ గరుణార్ద్రుండై. ౫౮

తే.గీ. ఆపె యవయవసౌష్ఠవ మరసి యరసి
తనివిఁ జెందఁగలేక నితాంతరాగ
గాఢవిజ్ఞానములు మదిఁ గదిసి పోర
దుదకుఁ బోనెంచి తద్రదచ్ఛదము గాంచి. ౫౯

మ. మృదులం బంచు నెఱింగియు న్ని ను సమున్మీలన్మనోజాగ్ని దా
హదళ న్నిర్దయబుద్ధినై పరితిపదం బత్యార్తి నొందించు నా
యదయత్వంబు సహించి స్వీయమగు రాగాఢ్యత్వము న్వీడ కో
యధరంబా! సెలవిచ్చి పంపుము కృపాయత్తైకచిత్తంబునకా. ౬౦

తే. గీ. మది నహింసయ పరమధర్మం బటంచు
గుఱు తెఱింగియు నినుఁ గొన గోటిపోటు
లం గలంచితినన్న చలంబు విడిచి
సెల వొసంగుమ యోకుచసీమ! నాకు. ౬౧

తే. గీ. ఎప్పు డేరస ముచితమై యెసఁగు నప్పు
డారసమ్మున నా హృదయమ్ముఁ గరఁచు
నీకు నాకు ఋణము తీఱె నేఁటితోఁ గ
నుంగవా! యానతిమ్ము వనుటకునాకు. ౬౨

క. అని తత్తదవయవమ్ములఁ గనికర ముట్టిపడ నడిగి, కాంత విడిచి, శ
య్యను డిగ్గి ప్రదక్షిణముం బొనరించె న్మ్రాఁడుసార్లు పూర్ణాభిరతిఁ. ౬౩

వ. అ ట్లొనర్చి వెండియు దానింగూర్చి. ౬౪

క. నెయ్యంబునఁ దగు మాఁటా కయ్యములం బొదవ్ము గాఢకష్టంబులు నీ
వెయ్యెడ నోర్చితి వీక నో శయ్యా! నిను వీడెదను నొసంగుము నెలవ్రఁ. ౬౫

వ. అని వెండియు.

సీ. అనవరతంబుఁ దియ్యని పల్కులం బల్కి ముదముగొల్పెడి కీరముఖ్యులార!
గాఢాంధకారంబుగలఁచి సంతతదీప్తిఁ బరఁగించు రత్నదీపంబులార!
యనుపదంబును మమ్మ్ర నంతరమ్మున దాల్చి తలతల నిల్వ్యాటద్దమ్ములార!
పరిచారికలభంగిఁ బరిచర్య సల్చుచుఁ బొల్వారు జంత్రంపు బొమ్మ్రలార!

తే,గీ. యరమఱ యొకింత లేక కాయమున మైత్రి
దనర వాసించు మేల్సుగంధమ్ములార!
తక్కుఁగల్గిన యోపదార్థమ్ములార!
పనివి దయయుంచి నన్నింకఁ బంపుఁడమ్మ! ౬౬

వ. అని బయలువెడలి యతండు

మ. ఒకకొం తేగును, సంశయించును; సముద్యుక్తత్వముం జెందు వే
ఱొకకొం తేగు, యథాస్థితిం గను; నిరుద్యోగమ్ము వాటించు; నె
న్నఁకుఁ దోఁతెంచుట కిచ్చగించునట! సన్నాహ్యసార్థియే యౌను గా
కకటా! యెవ్వనికేని శక్యమగునా? యర్థాంగి వర్జించుటల్. ౬౭

వ. పదంపడి యెట్టకేలకు నిద్రించుచున్న కాంతాజనమ్ముల మధ్యమ్మునుండి నిశ్శబ్ద
మ్ముగ నడిచి మందవాయువులు గమనానుకూల్యంబు సూచింప మెల్లనఁ జెన్నుని
లేపి కంటకంబు నాయితంబు గావింపుమని కలతెఱంగు వచించిన వాఁడిట్లనియె.

చ. మిసిమి నెసంగు ప్రాయమును మేటిసిరుల్కడలేని రాజ్యము
న్నసికతయుం బసందొసఁగు రాకొమరుండవు సాధ్వియైన నీ
దుసతి నకారణంబ విడి దొంగతనమ్మున రాత్రివేళ న
న్నవ్యసనము పూనఁ నెంచె దకటా! సుఖమానె వీఁగ మేరికిఁ. ౬౮

చ. స్థలమునఁ బండఁగావలెఁ బ్రసాదమటంచును సాధ్వ లిచ్చు భి
క్షలు గ్రహియింపఁగావలెఁ బొసంగదు వేళకుఁ దిండి తిన్నచో
నిలువఁగరాదు నిల్చినను నిల్చినచోటఁ బరుండరాదు నీ
తల మగునే యతిత్వమును డాల్చుటయు న్నరపాలబాలకా. ౭౦

మ. అడవు ల్వావులతోఁటలే? గుహలు క్రీడాగారవారంబులే?
మఱుఁగు ల్వాఁబులె? క్రూరసత్వములు నమ్మన్వచ్చు బంధ్రౌతులే?
నడిప్రాయంపుఁ దలోదకీమణిని నన్యాయంబుగా డించి పో
యెడువాని న్నిను నే మనంగలదు? మేలే పాపియమం దిప్పనుల్! ౭౩

చ. కొడుకులఁ గూఁతులం గనియుఁ గొండొకకాలము వారిప్రాపు మే
ల్గుడిచియు వార్ధకం బొదవఁ గోరికలం దిగఁబ్రావి రాజ్యముం
గొడుకుల కప్పగించి కయికోఁదగు సన్న్యసనంబుకోస మి
ప్పుడ ప్రయతించె దక్కటి! నృపుం గడు దుఃఖపరీతుఁ జేయుచున్. ౭౪

క. అని పలువితముల బోధించిన చెన్నునిమాట విశ్వసింపక తగుభం
గిని వానికి జ్ఞానమ్ము బనుపడఁగాఁజేయ వాఁడు భయభక్తులతోన్. ౭౫

ప. కంటకమ్మను జేనియశ్వమ్మి నాయిత మ్మొనర్చిన నద్దాని నధిష్టించి దేవతలు
ఖురధ్వానంబున కస్ఫుటత్వంబు సంధింప నవలీలఁ బ్రాకారంబులు దాఁటి
శీఘ్రగమనమ్మున నొకమహారణ్యమ్మి చొచ్చి దేవతాప్రభావమ్మునంజేసి
వారువంబుతోడ నడచివచ్చిన చెన్నునిం గాంచి యిట్లనియె.

తే.గీ. గాలి కెనయగు నీకంటకంబుతోడ
నడుగు వెనుకకుం బడకుండ నడిచి వచ్చి
రాజభక్తియు నీదు పరాక్రమంబుఁ
దెల్ల మొనరించి తీవు నాయుల్లమునకు. ౭౭

తే.గీ. రాజ్య మేలఁగఁ దలఁచిన రాజతనయు
మీద భక్తియు విశ్వాస మాదరంబు
భృత్యులకుఁ గల్గుఁ గాని రాజ్యేచ్ఛలేని
వానిఁ గొల్తురె నీవంటివారు తక్కి! ౭౮

వ. మఱియు శోకత్యాగంబునకై చనుచున్న నన్నుంగూర్చి శోకంబు వదలుము; పురుషున కర్థదాయాదులుదొరకుట సుకరంబుగాని ధర్మ్మదాయాదులు దొరకుట దుర్ల్లభంబు, ధర్మ్మంబు సమయ మపేక్షించునది కాదు. అశాశ్వతమగు దేహముల మతిమంతు లాస్థయొనరింపఁ దగదు. కావున నీ వీకంటకంబుతోడఁ బురంబునకుం బోయి మజ్జనకుండు నన్ను మఱచునట్లు హితోపదేశంబు లొనరింపుము.

క. వగవఁగ వల దని నొడుఖ్ఖము, యుగములు గతియించినను వియోగము మాన్పం
దగువారు గలరె? నిత్యంబుగ మృత్యువు వెంట నంటి మొగియుచునుండఁ. ౯౦

వ. కావున జననమరణరాహిత్యంబున కై సన్న ద్ధుసించి యిక్కా-నలయందుఁ గంద మూలాశనుండనై జీవయాత్రనడపుదు నని పెక్కు-భంగుల నుపదేశించు రాజ కుమారుం గాంచి సంతాపవిక్లబుం డగుచుఁ జెన్నుండి ట్లనియె. ౯౧

తే. గీ. 'నరవరాత్మ్రజు నొకనిఁ గానలకుఁ బంపి
చెప్పవచ్చితివా? యోరి! చెనఁటి' యనుచుఁ
జుట్టములు నన్ను బెనువంతఁ దిట్టుకొఱకుఁ
బట్టణమునకు నిపుడేల పంపె దయ్య. ౯౨

క. నామనము నాకు వశముం గామికిఁ జింతింతు ఘోటకముతోడ నినుం
గామించి ఘోరకాననసీమకుఁ బంపం దలంపుసేయునె నాకుఁ. ౯౩

ఉ. దీపములేక పాడుపడి దీప్తి దొరంగిన యింటిమాడ్కి ను
ద్యాపితచంద్రబింబమయి యూఱడిపోయిన మింటిమాడ్కి నీ
పార్శ్వపును బాసి కీడ్పడిన పాడుతురంగముతోడ నేగతిం
బాపిని బోదు శాక్యపురపాలకుపాలికి రాజబాలకా. ౯౪

సీ. తండ్రినేగతి వృద్ధుఁడ్యజియింపఁగాఁదలంచితివి ధర్మ్మమును నాస్తికుఁడువోలె
వనిత నేగతిఁ బతివ్రత వీడి మఱపుఁగై కొం టుపక్రీయ కృతఘ్నుండువోలె
బాంధవం బేరీతిఁ బార్శ్వపుఁగోరినవారి వదలితి యశము దుర్వ్యసని వోలె
దాది నేపగిది గౌతమిని వర్జించితి నిండువిద్యను బ్రమత్తుండువోలెఁ

తే. గీ. జావుపుట్టువు గల్గు సంసారచక్ర
మునకు భీతిల్లి యివి యన్నియును వదలఁగఁ
దలఁచితివి గాని నీదు పాదములె గతిగ
మనెడు నన్నేట్లు వర్జింప మనసు వచ్చె! ౯౬

క. అనుచుఁ బెనువంతఁ బడు చెన్నుని గని శౌద్ధోదనియు మనోగతి ధైర్య
ప్రణయంబుఁ జేసికొని యిట్లనియెం గుతుకము విరాగ మనుసంధింపఁ. ౮౬

వ. పృథగ్జాతులగు దేహులయందు నానాభావంబు నియతంబని యెఱింగితేని మద్వి
యోగంబునకు విచారింపకుము. ఎన్ని జన్మంబుల నెం దెందఱితో నిట్టిసంబం
ధంబు లెన్ని యెన్ని వహించితిమో యెఱుంగుదువే, ఏను ముముక్షు మెయి
సన్న్యసించితిఁ గాని యిష్టబంధుద్వేషంబునం గా; దన్యోన్యవివశులగు బాంధ
వుల నెన్నఁటికే నెడవాపుటకు మృత్యుదేవత వేచియే యున్నది; నాతోడ
నిన్నుం గొంపోయిన ఫలంబు లేదు. నేను విజ్ఞానం బార్జించిన పిదప నందు
నీకు నొకపాలొసంగువాఁడ నీవీతురంగంబుతోడం గపిల వస్తుపురంబున కరుగుము
విచారింపకు మనికంటకంబుం గాంచి యిట్లనియె.

చ. అడలకు ముష్ణవారి నయ నాంచలపూరిత మూచుఁ జెక్కులం
బడి దిగజాఱి నాల్కదిగ వంచిపదంబులు నాకఁబోకుఁ గీ
డ్వడకుము నీకు నాకు ఋణబంధము తీఱెను నేఁటి కింక నీ
పడినపరిశ్రమంబు పరిపక్వఫలప్రదమౌ హరీశ్వరా. ౮౮

వ. అనుచు శంఖచక్రగదాదిరేఖావిభ్రాజితం బగుకేలఁ జెక్కుసొ ర్లొడలంతయు
నిమిరి నాయపరాధంబు సహింపుము పొ మ్మని యానతిచ్చి తనమేని సొమ్ములు
దులిచి వేర్వేఱ నభినుతించుచుఁ జెన్నునిం గని యిట్లనియె. ౮౯

ఉ. ఈవలయమ్మ లెంతకును హెచ్చు లనం దగదే! పరిశ్రస్తను
శ్రీ వెలుఁగొందు నీమణులచేరులు గాంచితె, వేయునేల నా
నావిధభూషణంబు లివి నా కిడె మజ్జనకుండు పిన్ననాఁ;
డీవు ధరింపు మీ యిఁక మఱేటికి నా కిట సన్న్యసించితిన్. ౯౦

క. ప్రాణమునకంటె హెచ్చిది దీనిం దీసికొని వేగఁ దెరలిచను మటం
చానృపనందనుఁ డశ్వముపై నెంతయుఁ బేర్మిఁ జూపి పదపడి యనియెన్. ౯౧

శా. చెన్నా! మజ్జనకుండు నాకయి కడుం జీర్ణించు శోకంబు నా
పన్నేరం డెటులేని శీఘ్రముగ నేవత్తున్ బరిజ్ఞేయమై
యెన్నంగాఁ దగు వస్తువుం దెలిసి నీవీమాటలే తెల్సి త
ద్భిన్నక్లేశము సంతసంబుఁ గనున ట్లై ట్లేని సంధింపుమా. ౯౨

వ. అని యనిపిన వాఁడును గరధృతఖలీనం బగు కంటకంబుతోడఁ జనలేక చనలేక వెనుకఁ జూచుచు రాజపుత్రుని చెయ్వుల కచ్చెరువందుచు వచ్చినతోడ్వ యెయుంగక కపిలవస్తుపురాభిముఖుండై చనియె. 53

మ. అటు లాచెన్ననిఁ బంపి చేరె నట సిద్ధార్థుండు స్వర్గంబు మా
ఱుట నాఁ జె న్నగు బింబిసారపురికిం బ్రాంతంబునందుం గురు
ట్పటలీపక్వఫలప్రసూననిచయప్రచ్ఛాయధారాలల
త్తటరమ్యాన్నతరత్ననామకకుభృద్దర్యంతరాళస్థలిన్. 52

వ. ఇట్లు ప్రపంచపరమార్థజిజ్ఞాసాకందళితంబగు డెందంబున నమ్మాయాదేవీనంద నుండు సకలరాజ్యభారంబు పరిత్యజించి యతివేషమ్మున నారత్నగిరి కెలంకులఁ దిరుగు చున్నంత. 51

తే. గీ. తమమునకుఁ బ్రాణిపోక కాంతలకు జోక
పదనుమాన్పించు నైకపాపపరిపాక
మాకులత్వవిలోలైకఘూకలోక
మేగుదెంచెను నలవోక వేగుఁబోక. 50

చ. తమి యను గోపకాంత భపథంబనుకుండను జ్యోత్స్న పేరి ఱే
రమలను దోడువెట్టి ఖగరావము కవ్వపుమోతఁగా నిశాం
తమున దధిన్మథించి గళితంబగు వెన్నను ముద్దచేసి త
త్కర్మునకు మధ్యఁ జేర్చె ననఁగాఁ దగె వెన్నెల వేగుఁజుక్కయున్. 49

తే. గీ. ఒడ్డు విఱిగి లోనఁబడ్డ గంగావారి
తిరుగఁ బంక మెడలి తేఱునాఁటి
చెలువు గలిగె వెన్నెలలకుఁ బ్రాభాతిక
ప్రభలు మెల్ల మెల్ల బలియుకొలఁది. 48

క. మానితమగు వేసమునఁ గళానిధియు నిశీథినీవిలాసినిని దమో
మానం బుడిపి కరంచిన పానుష్ణుపై వలువ యనఁగ భాసిలె నభమున్. 47

చ. పడమటికొండ శేటిచెలువ ల్తమమూతులు సాఁచి నాకఁగా
నుడుపతిబింబమందు నెలవుండిన యిట్టి సుఖించెఁ; బ్రాచి యు
న్నడఁతుక భాస్కరప్రసవబాధకుఁ దాళక మూల్గుచుండెనా
వెడలెఁ గపోతహుంకృతులు వీనులకుం గడుసొంపు నించుచున్. 46

సీ. ఎంతవానికి వచ్చె నెంతదుస్థిత్వము కటా! యను వెరగంగున వెల్లనయ్యె దెసలు
ఇవి రాజసుతులఁ చేయవలసినపనులు గావు కావంచుఁ గాకంబు లఱచె
జగములం దున్న యజ్ఞాన మింక నశింపఁగల దన్న పగిదిఁ జీఁకట్లు విరిసెఁ
దొలఁగు నీగతి సర్వదుర్మతంబు లటంచు నొడువుపోలికఁ జుక్కలడఁగిపోయె

తే. గీ. దుష్టు లీగతి వాపోవుదు రనుకీతి
నెసఁగె నుప్తోద్ధితక్రూర మృగరవంబు
జ్ఞాన ముదయించు నింక నీకరణినఁజుచు
వింట నుదయించెఁ బిచ్చుక కుంటువేల్పు. ౧౦౧

సీ. భూసురార్ఘ్యపరిదానాసివిచ్ఛిన్నమందేహపుణ్యాసృక్ప్రదీప్తి యనఁగ
నుదయించుచున్న సూర్యుని నెదురొక్కనఁబోవు కమలినీగాఢరాగం బనంగఁ
జక్రవాకీ హృదబ్జమునుండి పైకి వెలలిపాఱు శోకానలం బనంగఁ
బ్రసవవేదన పడు ప్రాచిపై దిగఁదుడ్చి పాఱఁబోసిన రక్తనీరమనఁగ

తే.గీ. నబ్జవైరికి నిసికిఁ బెండ్లినచోట
జంపతులకైన డేగాటసమయమందు
భూమిపైఁబడినట్టి బుక్కామనంగ
బొలుపువహియించెఁ జక్కఁగాఁ బూర్వసంధ్య. ౧౦౨

చ. కలువలు నిదర్శింప రతికాంతుఁడు తూపులు మూల వైవఁ జు
క్కలనడత్రోవ రక్తతరకాంతులఁ జక్కనగా వలాహకం
బులకుఁ గుసుంభచేలముల పోలిక రా వెలసెం జగంబు క
న్నులకు వచింపనేరని వినోదముగా ననుసంజ తూర్పునన్. ౧౦౩

సీ. హరిహరబ్రహ్మాల యాకార మగువేల్పు వేదత్రయీస్వరూపోదయుండు
ఘూకైకదృష్టిసంకోచప్రదకరుండు కోకకాంతల పుణ్యకోరకంబు
పద్మినీకాంతకుఁ బ్రమదమిచ్చు బొజ్జంగు పండ్రెండురూపులఁ బ్రబలుజాణ
కాలచక్రమునఁ ద్రిప్పఁగలనేర్పు గల మేఁడు గగనలక్ష్మికి వింతగలుగుతొడవు

తే.గీ. ఏకచక్రరథంబునఁ నేగుజోడు
చీఁకటులగొంగ కలువలసిరికి దొంగ
వేవెలుంగులదొర ప్రభవించె లోక
బాంధవుండగు నాసప్తవైంథవుండు. ౧౦౪

చ. తననిసి నేఁచఁబో నిరులు దయ్యముఁ దాన వదల్చి దాని ప
ద్మినివిరులం దళిచ్చలము మీఱఁ బగం దగిలించి లేచిపో
యినశశి కోపరక్తి నలినీంద్రకరాహతిఁ గ్రాఁగి వెల్లనై
మునిఁగె నపత్రపం దుదకు మూఁడిన యాపద వార్ధిలోపలన్. ౧౦౪

సీ. నలినకుట్మలశయానమ్ములైన మధువ్రతములు లేచి శుభధ్వనములు సేయఁ
బతులఁ గూడిన జక్కవలు విలాసరసంబుతోఁ గృశ్ణుతమై నెదురొక్కనంగఁ
జేదోయి నొదలఁజేర్చి భక్తులు శుభస్తుతులు వాడుచు నమస్కృతులు సేయ
వారాంగనానురాగారూఢి పగిది నస్థిరమైన నీరెండ దెసలఁ బ్రాఁక

తే. గీ. నొక్కతేజినిగట్టి రయోద్ధతముగ
నొంటికాల్తేరు పిచ్చుకకుంటు దోల
అస్తభూధరసందర్శనైకదృష్టి
భాస్కరుఁడు మింటి తెన్నున బైలువెడలె. ౧౦౬

సీ. పద్మరాగప్రభాపటలిచేఁ బూయంగఁబడిన పోలిక నొప్పెఁ బర్వతములు
అరుణపల్లవచయవ్యాప్తంబులైనట్టి పగిదిఁ బెంపెసలారెఁ బాదపములు
రక్తచందనసమాసక్తనీరంబుల నియతిగాఁ దనరారె నిర్ఝరములు
శోణాంబరగ్రామ శోభాయమానంబులైన భాతిఁ దనర్చె నఖిల దిశలు

తే.గీ. తపనునారాధనము చేయఁదగినవస్తు
వులను సమకూర్చుకొనియె నీభూపురంధ్రి
యనఁగఁ దనరారె నివి యన్నియును దలంపఁ
బ్రబలి నీరెండఁ దిక్కుల బలియుకొలఁది. ౧౦౭

వ. ఇట్లు జగద్బాంధవుండు సర్వలోచనానందకరంబుగా వెడలుటయు సర్వార్థ
సిద్ధుండునుఁ.

క. దండంబుఁ గావిచేల కమండలువుం దైవమహిమ మార్గంబునయం
దుండం గని తనకై సురతండము పంపె నని వానిఁదాల్చి కడంకన్. ౧౦౯

చ. వెడలిన చిత్రభానురుచివీచిపరంపర మేనిపై వెసం
బడుటకు గాని తద్గిరికిఁ బార్శ్వమునుండియు రాజుపీటికై
యడవిఁ గలట్టి యేకపదిసారయుచుం గని వీడు సొచ్చి దో
సేఁడు యవలం గ్రహించె నొకయింటిక యేగి యముద్గకంబుగన్.

సీ. సరిగంచు నెఱిమించు చల్వావల్వాలు దాల్చు లలితుండు కొవిశాటులు ధరించెఁ
బ్రైఁడిపాత్రికలందుఁ బరమాన్నము భుజించు రారాజు మాధుకరంబు గుడిచె
దూదిపాన్పులమీఁదఁ దూఁగుటయ్యెలనూఁగు భోగి తృణాంకురంబుల శయించెఁ
బొలుపారు క్రొత్తపూఁబొదరిండ్లఁ విహరించు భాగ్యశాలి యరణ్యపటలిఁ దిరిగె

తే. గీ. నెండకన్నును వానకన్నెఱుఁగ కతుల
రత్నసౌధంబులఁ జరించురాచగున్న
శీతవాతాతపంబులవాతఁ బడుచు
బడుగు జడదారిరాయని పగిదిఁ దిరిగె. ౧౧౧

వ. ఇట్లు సన్యాసియై ప్రతిదినంబును రాజగృహపురంబునకుం బోయి యొక్క-
గృహంబున యాయావరంబుఁ గొనుచు రత్నగిరిగుహాముఖంబున వసియించు
చున్నంత నటఁ గపిలవస్తుపురంబున. ౧౧౨

తే. గీ. తన్ను వంచించి పతి నిశీథమ్మునందు
నెచటి కేగుటయును నిద్ర నెఱుఁగనట్టి
సతి యశోధర యెప్పటిచందమునను
వేగుఁబోకకు మేల్కొంచి వెఱఁగుపడుచు. ౧౧౩

సీ. జగమెల్ల సుప్తికాశము చేయఁగాఁజాలు చందిరిఁ బాసిన యాకసంబుమాడ్కిఁ
బనివానితనము తోఁపఁగ బిగించిన రతనంబు జాతీన వలయంబు పగిదిఁ
బ్రతిబింబమును జూపు పటిమంబుగల మించుతళ్కు గోల్పడిన యద్దంబు భాతి
సెంతైన విలువ చేయింపఁజాలు నీరంబుఁ గోల్పడిన హీరంబు రీతిఁ

తే. గీ. ప్రాణనాథుఁడు లేని తల్పంబు చూచి
'కలలు నిక్కలలా ? యంచుఁ దలఁచు నాకు
నేఁడె సిద్ధించె నీనాఁటి పాడుకల
ఫలం'బనుచు నెంచి గుండియ ల్లుల్లరనఁగ. ౧౧౪

క. చేలులఁ బీలిచి యడిగిన వారలు 'మేము నెఱుంగ' మనుదు రమణీమణి యు
గ్గలమగు శోకభరంబున నలమటఁ గొని.మగుడ ధైర్యమంది కడంకన్. ౧౧౫

క. మందురలోనికిఁ జని యందుం ద్రుగగము లేక యుంట తోడ్తోడ నతం
డెందేని జనుట యొఱిఁగింపం దారుణదుఃఖభరము పరవళఁజేయన్. ౧౧౬

శా. సంసారంబు పరిత్యజించి యెటకే సన్యాసిగాఁబోయె రా
జ్యసంబంధమును నిశ్చయించుకొని యాయబ్జాక్షి మూర్ఛిల్లె ; ను
త్తంసీభూతములైన పూవు లుపకృత్యం బాత్మలోనెంచి మే
హింసం జెందక యుండఁ దల్పగతిఁజెందె న్నేల నల్పర్కిక్కులక్. ౧౧౭

క. కర్ణాకర్ణికగా నాకర్ణించిరి పౌరులెల్లఁ గలగతి, సతియ
భ్యర్ణమున నుండ నృపసుతపూర్ణశశాంకుండు లేచిపోయె నటంచున్. ౧౧౮

తే. గీ. చందుర్కిఁ డస్తావనీభృత్తు చాఁటువడిన
కాలమున భంగములు గను పాలకడలి
రీతిగా నల్లకల్లోలమై తనర్చెఁ
గపిలవస్తుపురంబు తత్కాలమందు. ౧౧౯

వ. పిదప శుద్ధోదనుండును దదుదంతంబు సేవకముఖంబుగా విని సహామాత్యపురోహి
తుండై కుమారాంతఃపురంబు సొచ్చి యచ్చటి కావలివారల వడిగిన వారును
కుమారబహిర్గమనంబున కచ్చెరువందుచు నిట్లనిరి. ౧౨౦

శా. ద్వారంబుల్ బిగియించి యున్న వెటు లీప్రాకారముల్ దాఁటెనో !
యేరీతి న్మముఁ గన్గ్రొమ్మిఁగి చనెనో ! యేమందు మో దేవ ! డై
వారంభంబుల కడ్డులే దనుట సత్యంబయ్యెఁ ; నాకాశసం
చారంబుం గొని యేగె నంచు మదిలో శంకింతు మూర్ఖ్యాత్మ. ౧౨౧

వ. అనవుడు శుద్ధోదనుండును నమానుషకృత్యంబుగాఁ దలఁచుచుఁ బురోహి
తామాత్యుల వంకకుం జూచి 'మీరిరువురుం దగినపరివారంబుతో సకలదేశంబులు
వెదకి కుమారుం దోడ్కొ ని రండు, మీవచ్చువఱ కేనును నన్నపానంబులు విస
ర్జించి యీశ్వరాలయంబునం దగిన భల్యాదిశాంతికక్రియ లొనర్చు చుందు '
ననిన. ౧౨౨

క. వారుం జనిరి నృపాలకుమారాన్వేషంబునకు సమస్తదిశలకున్
ఘోరారణ్యంబులకు సమీరజవంబులగు హరులమీఁదఁ గడంకన్. ౧౨౩

తే. గీ. ఒడ లెఱుంగక మూర్ఛిల్లియున్న యయ్య
శోధరకుఁ దెల్విరా నంత సుదతు లెల్ల
నూఱడించిరి మది తాల్మి నోసరించి
పడునవస్థకుఁ దగిన సంభాషణములన్. ౧౨౪

సీ. నృపతి యన్పిన యమాత్యపురోహితులు తోడికొని రాకయుందురా యనెడునారు
శాక్యవంశం బింక సరియగుఁ గాఁబోలు నంచు లోలో విలపించువారు
నింత తండ్రియై కాని యిత్ఁడు రేపో నేఁడో మరలివచ్చునటంచుఁ గెరలువారు
నఖిలరాజ్యముఁబీడి యకట సన్న్యాసి కాఁబోవునే యని మదిఁ బొక్కువారు

తే. గీ. అతిసుకృతవంతుఁడైన శాక్యనరపతికి
రాఁదగినయట్టి దురవస్థ కాదటంచుఁ
జెనఁటిదైవముఁజేత దూషించువారు
నైరి యాబాలగోపాల మఖిలజనులు. ౧౨౫

వ. ఇట్లు కపిలవస్తుపురం బల్లకల్లోలంబుగాఁ గుమారవిరహాయాసంబున నన్నపానాదులు మఱచి చింతించుచున్న దివారాత్రంబు లెఱుఁగఁబడకుండ సప్తదివసంబులు గడచె; నట్లు రాజకుమారునిచే నింటి కనుపంబఁడిన యా చెన్నుండు. ౧౨౬

క. మును పాక నిమునంబున కేగిన మూర్ధము మిగులవంతఁ గీడ్వడుచుం దా
నెనిమిది దినములకు న్నడచెను దురగశిలీన మొక్క చేతం గొనుచుక్క. ౧౨౭

ఉ. పూరియు ఖానముం దిన కపూర్వముగా సకిలంచుచుం దదా
కారము లోఁ దలంచుచుఁ జొకారను వాసినమోము సారెకు
న్సారెకుఁ దత్తపోవని దెస న్నిగుడించుచుఁ జేరె సాదితో
వారువ మర్కవర్జితనభంబన నొప్పు పురంబులోనికిక్క. ౧౨౮

సీ. కలనైన జంతుహింసలఁ దలంపనివాఁడు వేఁటాడఁ బోవునే విపినములకు ?
నున్నరాజ్యం బేనియును నొల్ల ననువాఁడు వెడలునే రిపురాజ్యవిజయమునకు ?
నందంపు మేడలయందు వర్తిలువాఁడు వసియించునే రిక్తవసతులందుఁ ?
దలిదండ్రులందు మెత్తనిబత్తి గలవాఁడు రాకుండునే యిన్ని రాత్రులకును ?

తే. గీ. ననుచుఁ బలుపలువితముల నాడుకొనుచుఁ
దొలఁగుకన్నీరు పెక్కుకాల్వలుగ సాది
కరధృతఖలీనమగు కంటకంబుఁ జూచి
పౌరులందఱు నొకపెట్ట బారు మనిరి. ౧౨౯

వ. అంత నారాజపుత్రవిరహితంబగు కంటకంబు రాక యొకరి మొకంబున నొకరు విని, ౧౩౦

తే. గీ. వెనుక రాఘవు నడవి కొరిపించినట్టి
స్యందనమువెంట సాకేతజనము పుగిది

'రాజపుత్రకుఁ డేమాయెరా' యటంచు
నడుగుచును సాది వెనువెంటఁబడిరి జనులు. ౧౩౧

తే. గీ. 'ఏరికేనియు నపకార మెన్నఁడేనిఁ
జేయఁ దలఁపేనిఁ బుట్టని సిద్ధమూర్తి
దేవతాసన్నిభుండు వర్ధిష్ణు వతని
నెచట వసియింపఁజేసితివేమి చెపుమ'. ౧౩౨

మ. అనుచుం దన్నతితండ్రియై నడుగుపౌరానీకముం జూచి 'హా'
యనుచుం జెన్నుఁడు గద్గదస్వరముతోడ్డై మాట తొట్రిల్లఁగా
'మనరాచూలియె కంటకంబు గృహిధర్మంబు న్నునుం గూడ వీ
డెను చాఁ జేములు తూఱరాని వనవాటిం గూర్చిరచిత్తంబునన్'. ౧౩౩

ఉ. నావుడు నెట్టకేలకు మనంబులు కుంగఁగ వానిపల్కు ల
ట్లే వినినట్టి పౌరులు వెడిల్లు మనన్ హృదయంబు వ్రయ్యలై
పోవఁగ మూర్ఛ చెంది పడిపోయిరి; తక్కిన పౌరు లట్లె వా
పోవుచు వానివెంటఁ బడిపోయిరి శూన్యతరేంద్రియంబుగన్. ౧౩౪

ఉ. 'ఎచ్చోటు రాజసూతి వసియించిన దయ్యదియే పురంబు సు,
మ్మెచ్చట రాజసూతి వసియింపని దయ్యదియే వనమ్ము మా,
కెచ్చట నుండెనో యిచటి కేదెస పోయెద' మంచు వేడఁ గాఁ
జొచ్చిరి దారికడ్డమగుచు స్మృతిలేనిగతిం దురంగముల్. ౧౩౫

వ. ఇట్లు సముద్రింబు వెల్లివిరిసినగతిఁ దండోపతండంబులుగా నిండినపౌరమండలం
బెడమీక యుండు రాజమార్గంబునం బోవుచుండ గవాక్షమార్గంబులు తెఱచి.

తే. గీ. రాఁగలం డనునాస నిరాశగాఁగ
రాజపుత్రుండు లేని వార్వమును జూచి
యట్లె వాపోవు తరుణుల యాననములు
పట్టపగలింటి చంద్రులభాతిఁ దనరె. ౧౩౭

చ. తనయుఁడు రాగలందులకు దైవగృహంబున నొక్కదీక్ష గై
కొని తపమాచరించుచు సగోత్రులతోడఁ బురోహితుండు చె
ప్పినగతి శాంతికక్రియలు వేయువిధంబులఁ జేయుచుండె వ
ల్కని పెనువంతతోఁ గపిలవస్తుపురీంద్రుఁడు మోఖిన్న చిత్తుఁ డైన. ౧౩౮

క. తఱచైనిం భగ అనిఁజంపిన వాజిం గొంచు సాఁది వీటికిఁ జనుదెం
చివగతిఁ గన్నీ రొలుకుచుఁ జనియెం జెన్నుండు రాజసద్మంబునకున్. ౧౩౯

ఖ. ఇట్లు రాజగృహంబుం బ్రవేశించి కంటకంబు న్నిజాస్థానంబునం గట్టిపెట్టించి
నంత నదియుం బృష్ఠదేశం బదల్చుచు రాజపుత్రవిరహవేదనాసూచకంబుగ బిట్టు
సకిలించినఁ దదారావంబునకుం బంజరస్థంబులగు శుకపికపారావతాదిపక్షిగణం
బులయుఁ దక్కిన హయంబులయు హాహారవంబులు విని యంతిపురిపారికలు తమ
కాంతుండు చనుదెంచె నని వచ్చి యతిప్రహర్షంబు గుఱిఁబుగాఁ బరిణమింప
మూర్ఛిల్లిరి. ౧౪౦

చ. తొలకరి వారివాహములతోయము వెల్వడి యేగుదెంచు చం
చలలతేఅంగునం గృహము చయ్యన వెల్వడి చెల్వ లందఱున్
బిలబిల నేగుదెంచి ధరణీవరసూనుని రామి మోములున్
వెలవెలఁబోఁ మూర్ఛిరి వేఁడికిఁ గందినతీవ లట్లుగన్. ౧౪౧

చ. బుడుత నరేంద్రుఁ డిల్వాడనిపోయినఁగాదిగ సంస్కరింపమిం
జడముడి వీడిపోయియును జందిరరేకలు కన్నుమూసియున్
గడిఁది వెడంద కన్నుఁగవకాటుక మాసియు నందమైన య
ప్పడఁతుల మోము లన్నియు: బ్రిభాతసితోత్పలకాంతులం దగెన్. * ౧౪౨

సీ. సహజారుణములైన చరణంబులకుఁ బాసి దోరలు బంగారునూపురము లూకట
నచ్ఛంబులగు చెక్కుటద్దంబులకుఁ బాసి గళితంబు లైన కుండలము లూకట
గుత్తంబులైన వక్షోజంబులకుఁ బాసి భ్రిష్టంబులైన హారంబు లూకట
నందంబులైనట్టి హస్తంబులకుఁ బాసి స్ఖలితంబులైన కంకణము లూకట

తే. గీ. సైకతంబుల కెనయైనజఘనములకుఁ
బాసి జాఱిన మొలనూల్బిరణము లూకటఁ
బడఁగ విలపింపసాగి రప్పడఁతులెల్ల
మేల మాఁబోతు విడచిన యాలపగిది. ౧౪౩

మ. జననింబాసిన నాఁటిఁగోలెఁ గడువాత్సల్యంబుతోఁ నెత్తి పెం
చిన యా రెండవరాజపత్నియు సితాసిచ్ఛన్నమైపడ్డ లే
యనఁటింబోలెఁ బడెం గుమారవిరహాయాసంబుచే లేఁగకుం
డఁకుం గూడిక లేని యావుగతి వేతాళ్ళ యంచు వాపోవుచున్. ౧౪౪

తే. గీ. తొలఁకుఁ గన్నీరుగల వెలందుకల యాన
నముల కతమున నా రాచ నగరమపుడు
వానచినుకులు రేకులపైన జాఱు
తమ్మిపూలున్న కొలను చందమునఁ బొలిచె. ౧౪౩

చ. ఎడమఱి చందిరంబులయి వృత్తము లై పొలకండగట్టి క
న్నడని నరంబులుఁ నగలుబాసిన వ్రేళ్ళులు గల్గు చేతులం
దడఁబడ ఱొమ్మ్రి బాఁదుకొను తామరసాక్షుల రీతిఁ జూడఁ జొ
ప్పడెఁ బవమానధూతనిజపల్లవతాడితవల్లికాకృతిఁ. ౧౪౪

తే. గీ. మారుతాహతకమలకుట్మలళయాన
చక్రిమిథునంబు లైన నిర్ఝరిణులట్లి
పరఁగి రిరుగేల ఱొమ్ములుబాఁదుకొనుచుఁ
గదలు చన్గవకలిగిన కాంతలపుడు. ౧౪౫

వ. ఇట్లంతిపురివారందరు వందురుచుఁ జింతాక్రాంతలై మందిరంబులు విడిచి మం
దురకడ కరుదెంచి కంటకంబుం జెన్నునింగాంచి పరిపరివిధములఁ గుమారుని
వృత్తాంతం బడుగుచున్నంత నాయశోధరయు ౧౪౬

సీ. కుచములమోఁది కుంకుమపూఁత బురదగాఁ గరఁగించి కన్నీరుకాల్వ గట్ట
నిష్కారణక్రోధనిర్వాహకము లైన కొలికికన్నులు నల్లఁగన్నీమ్మరింప
వెనుదీయఁగారాని వేఁడినిట్టూర్పుల వలుద చన్నుందోయి వాడుదోఁపఁ
బొంగుపొంగున వచ్చి పొరలు వల్వనివంత గదియించి కంతగద్దదికఁ జూపఁ

తే. గీ. గంపమునఁ గాలుచేయు గడ్డడ వడఁక
నిమిస మెనను నొకచోట నిలువలేక
కాంత లందఱు విలపించు కడకువచ్చి
కంటకముఁగాంచి యిట్లనేఁ గరుణ మొలుక. ౧౪౮

తే. గీ. ఒడ లెఱుంగని నిదురలోనున్నవేళఁ
జనియెఁ నాపోనిణసాథుండు నను మొఱంగి;
యీవుఁ జెన్నుండు వచ్చితి, రేలరాఁడు
నాప్రియుఁడు చెప్పుమమ్మ? కంటకముకాన ! ౧౪౯

చ. నడినిశఁ బొన్పువిూఁదఁ గరుణామయుఁడై నిదురించువాని రా
బుడుతను బుద్ధిలే కడవి మోకలపా లొనరించి పచ్చియుం
బుడిబుడియేడ్పు లేడ్చుచును బొంపిరికోవు విచార మున్నత
త్తడివలె నిత్తఱిం బ్రతిపదంబును బొత్తున మోసపుత్తువే. ౧౫౧

క. పతియెడ విశ్వాసముగల మతిగలదానవని నిన్ను మన్నించితి దు
ర్మతి నెచటికిఁ బంపిన సంగతియును నాతోడఁ జెప్పఁగదవే వాజీ. ౧౫౨

క. సకిలింపకు కన్నీరికఁ బ్రకటింపకు నీదుకోర్కె పండెంగద ! నా
యకునెడపితి వింతటి కంటకమా ? నామీఁద నక్కటా, కంటకమా !

ఆ. వె. తెలివిలేని స్నేహితులు గల్గుటయకంటెఁ
దెలివిగల్గు శత్రుకులమ మేలు
మిత్రరూపమైన శత్రువవై శాక్య
వంశ మంతరింప వచ్చితీవు. ౧౫౪

చ. అవిరతబాష్పపాతగమితారుణభావములైన కన్నులఁ
రవణము లుజ్జగించి నునురాణకుఁ బాసివమేనుఁ గల్గునీ
యువిదలు నీకతంబున నలోయని యేడ్చుచు భర్తయుండియుఁ
ధవుఁడు గతించియుండిన యనాథల చందముఁబొంది రర్వమా. ౧౫౫

చ. మగఁటిమి లేని యీతెలివిమాలిన కృత్యముఁజేసి యిప్పుడి
ప్పగిది నరేంద్రిసద్మ మద్రువన్ సకిలించిన నేమిలాభ ? మ
మ్మగల విభూషణంబు ధృతిమంతునిఁ దోడ్కొని పోవ్రవేళ నీ
దగడలు కూలిపోయెనె ? తచా సకిలించిన మేము లేవమే ?. ౧౫౬

క. తేఱవలుఁ బరిచారికలందొఱుఁ గూర్చినవేళ నామనోరథమును నొ
ప్పరికించి మ్రుచ్చిలఁగ నేడ్తెఱ నీమది కెట్లు సంఘటిల్లెను బాబా. ౧౫౭

క. అని యిట్లు గుఱ్ఱిముంగని కనికర ముట్టిపడఁ బల్కఁగాఁ జెన్నొం డ
వ్వనితామణితో నిట్లని వినిపించెం గతము వినయవినమితముఖుఁడై. ౧౫౮

ఆ. వె. నేను గంటకమ్మ నిందింపఁగాఁ దగ
మమ్మ! కేవలము నిరాగసులము
ప్రభువుదెసఁ గృతజ్ఞభావంబు గలవార
మఘముఁ జేయనోపమమ్మ ! యెపుడు. ౧౫౯

క. అద్దమరాతిరికడ నాయొద్దకుఁ జనుదెంచి తేజికొగ్గు మటుంచుకొ
మద్దేవుఁడు పల్కఁగ నే మొద్దుగతిన్ మాఱుసుద్ది మొఱ్ఱపనైతిన్. ౧౬౦

వ. పదంపడి వల దని నాకుం దోఁచిన పల్కులు సక్కనను వినని యమ్మహీరాజు శాసనం బుల్లంఘింపఁ దగ దని యెంచి డైవశ్రేష్ఠణంజేసె తురంగమం బాయి తెంబుఁ గావించితి, నదియు విశృంఖలంబుగా ఖురంబులం బుడమి నచల్చేనను హానుస్వనంబుల నాకాశంబుఁ బూరించినను దవారావంబులు డైపబలంబునం జేసి యెవ్వరికి నశ్రుతంబులయ్యె నంత నారాజపుత్రుండును. ౧౬౦

శా. ఉల్లాసంబునఁ దేజినెక్కి సుర లోహూహో యంచుఁ బైఁ బుప్పముల్
చల్లఁ, నన్నె నొకచెంతఁ బోపఁగ, ఖురస్వానంబు లేకుండ ను
ద్యల్లీలం ద్రుటిలోనఁ జేరె నొకగాఢారణ్యదేశంబు ; నా
తల్లీ ! యే మని విన్నవింపఁగలఁ దద్దివ్యప్రభావమ్ములన్. ౧౬౧

చ. పదపడి మేనఁ గల్గు తనబాహుపురుల్ మొదలైన సామ్ములన్
విదిలించి నాకొసంగి యడవిం జనుచు న్ననుఁజూచి పల్కె 'నే
పదలితి నోరి! యింక గృహీవర్తనము, న్ననుఁ, గంటకంబునుం
బదిలముగాఁగఁ బొం' డనియె, మాటలవెంబడిఁ గన్మ్రొఱంగుచున్. ౧౬౩

వ. అని తదీయ భూషణవ్రాతంబుఁ బైఁ బెట్టిన నత్తలోదరు బుత్తలపాటుమాని తత్ప్రీ భావంబున కచ్చెరువందుచు సన్న్యస్తుం డయ్యె నని నిశ్చయించి; రంతఁ జిరకాల పరిపోషణానుయాత్రప్రేమావేశంబు మరల్పలేక గౌతమి యనురాజపత్ని యిట్లు విలపింపం దొడంగె. ౧౬౪

ఉ. నీలము లై సమంబు లయి నిగ్గులుదేటి దళంబులై పృథ
గ్మూలములైన నీకురులకున్ న్నలపనందన ! మంచి గంధపు
ష్పాలము రాచి దువ్వి పువుదండలు దాల్చి మేలుసేయఁగాఁ
బోలును గాని యిప్పగిది ముండనముం బొనరింపఁ బోలునే. ౧౬౫

ఉ. మేలికడాని బోలు ననుమేని హారంగు, వెడందలొమ్మ్రి, మో
కాళుల కంటు చేతులచొకారము, సింగమువంటి లావునుం,
గీల నడంచు కుత్తుకయు, గిత్తకనుంగవ పంటి కన్నులుం
గ్రాలు నరేంద్రసూతి కటరా ! విధి వ్రాసె వనప్రచారముల్. ౧౬౬

తే. గీ. నీవు పోర్చివంగఁదగిన పున్నెంబులేమి
వసుధ నిక్కము దురదృష్టవంతురాలు
జగతి నెంతటి పున్నెంబు సలుపకున్నఁ
బ్రజకు బొరకునె నీవంటి రాజు కొడుక! ౧౬౭

చ. హిమరుచిఁ గేరు గోరులును వృత్తములై తగుప్రవేళ్లు గూఢగు
ల్ఫములును లేఁత కెంజిగురు వంటి మృదుత్వము నిప్పపూవుతో
సమమగు నాకృతు ల్గలిగి సర్వనఖేంద్రనతంబులైన పా
దములు సహించునే యుపలదంతురభూరవనపరిచారముల్! ౧౬౮

క. కులమును వయసును రూపును బలమును దేజమును బౌరుషాటవమును లోఁ
దలఁచిన నీఁదగు నీకుం గలనైనను బిచ్చమెత్తఁగాఁదగు నయ్యా ? ౧౬౯

తే. గీ. సర్వశృంగారితంబైన సౌధ మందుఁ
బఱపుగద్దియ మంచంబుపై సుఖించు
రాజసము గల్గునీమే నరణ్యమందుఁ
జలికి వానకు నెండకు సైఁచునయ్య ? ౧౭౦

తే. గీ. అనుచు నెల్లెత్తి బిట్టుగోదనముఁ జేయు
గౌతమిం గని తక్కిన కాంత లెల్లఁ
దుంగిలచ్యవమానమరందబిందు
భరితకుసుమంబు లైనట్టి నృతతులైరి. ౧౭౧

తే. గీ. చక్రివాకంబుఁ బాసిన చక్రివాకి
పగిది సారెకు గద్గదస్వరము తోడ
గౌతమీగోదనంబునఁ గడుపు పగిలి
మరల విలపించె నాయశోధరయు మిగుల. ౧౭౨

తే. గీ. అగ్ని సాక్షిగఁ బరిణయమాడినట్టి
ధర్మపత్నిని వదలిన తపము తపమె ?
ధర్మమునఁ గామమునఁ దాఁటఁదగ దటంచుఁ
బలుకరే మున్ను పెద్దలు పోరినాథ ! ౧౭౩

క. మీవంగడంపుఁ దొల్లిటి భూవరులను వినవె ? రాజ్యమును విడిచి యర
ణ్యావాసముఁ జేయంగాఁ బ్రోవ్రతజన్ సతులతోడఁ బోయి రనుటయున్. ౧౭౪

శా. శ్రోత్రస్మార్తములైన కర్మముల భార్యాయుక్తుఁడై గేస్తు దీ
క్షాతంత్రంబు లొనర్పఁ బాడి యని శాస్త్రంబుల్ విధింపన్ భవ
చ్ఛేతం బెట్టు ననుం ద్యజించె గుణరాశీ ? నాకు రా మానుచే,
నీతోఁ నుండని యంతమాత్రిన భవన్నిష్ఠాతపోలాభముల్? ౧౭౪

చ. తెలిసినవాఁడ వౌదువు, సుధీమణి వౌదువు, ధర్మచింతయుం
గలిగినవాఁడ వౌదువు, మనఃప్రియకృత్కుఁడ వౌదు వైన నా
తలఁపునఁ గల్గుసంది యము డాఁపక చెప్పెద ; నిఁ క లోకమం
దలి విరిఁబోండ్లఁ చెల్వముఁ గనం జనినాఁడవు ప్రాణనాయకా. ౧౭౫

తే. గీ. అప్సరస్త్రీల సౌందర్యమరయు నించ్రి
లోకమేగితి నంచు నాలోచనంబుఁ
బూనఁ దగ ; దేల యన, వారలైన నస్మ
దాదివనితలకంటె సౌందర్యవతులె ? ౧౭౬

క. తపమున కేగితి వనునొక నెపమును నీయెడ విచారణీయంబు చిరా
దుపచితమగు నాయందలి కృపయుం బేర్మియును నేనగింపందరమే. ౧౭౭

క. త్రిదివోపభోగముల నా మదిఁ గోరఁబోదు సులభమార్గం బగుటన్
బదివేలకుఁ గోరెద నీముదిత నగుట నెన్ని జన్మముల నేని సఖా. ౧౭౮

సీ. తమ్మిపూరేకుచందము గల్గి చెవి దాఁకు వెడఁదకన్నుం దోయి దెడఁగు తోడ
నిండుజాబిల్లి వెన్నెలవంటి చిఱునవ్వుఁ దొలకించు కెమ్మోవి కులుకుతోడఁ
గొదమచందురుఁబోలెఁ గొమరారు కుదురైన చదురు గల్గిన సోగనుదురుతోడఁ
గండుఁదుమ్మెద యొక్కగమి చెల్వమును బిల్వ సాగు నూనూఁగుమీసములతోడఁ

తే. గీ. జక్కఁదనమున కిక్కరియై చంద్రబింబ
మునకు సహపాఠియైన నీమొగము నింకఁ
బడయనేరని పరమనిర్భాగ్యురాలి
తనము నేయునె దయమాలి తమ్మిచూలి ? ౧౭౯

ఉ. భాసురశీలునిన్ మగని భావజతుల్యవిలాసరూపవి
న్యాసుని బాసి యీసరణి నాకు ఘటించిన శోకవహ్నికిం
బాసటగాఁగ నామనము ప్రయ్యలు గాక మచింతఁగాలఁగాఁ
జేసెను రాతనో, యిసుము చేతనొ ? గాత దయానువేతుఁడై. ౧౮౦

మ. అనుచుక్ మూర్ఛిలు నేడ్చుఁ బ్రజేలు వితతాయాసంబునం బొక్కు 'హా'
యనుఁ, 'గట్టా మగవారికిం గరుణలేదా?' యుంచు యోజించు, 'న
న్ననదంజేసితె దైవమా?' యను, 'దయాస్వాంతుండు గాకెంతలో
మనముం దిర్పుఁగనేర్చునో!' యను, 'మహాత్మ్రపోవరాదా!' యనున్. ౧౨౨

చ. కలికితనంబుఁబాసి యిటు కంటికి మంటికి నేకధారగాఁ
గలపరమందుచున్న నృపకాంతను గన్గొని చెంతనున్న కాం
తలును మఱింత గద్గదఘనంబుగ నూరడఁ బెక్కు రేడ్చుచున్
దొలకరివాన తాఁకుఁగని తూలిన తమ్మలఁబోలు మోములన్. ౧౨౩

ఉ. ఓచన ముజ్జగించి పగయున్ విడనాడి నుతుండు రాఁగ ను
ద్యోదనుఁ డెంతయుం జపము హోమము సేయుచు దేహళింబునం
గాదిలిచూలి రాక తన కంటకముం పనసాది నింటికిం
బోఁదరలించె నన్న సుతి పొల్పుమిచు న్వాని నేల మూర్ఛిలెఁ. ౧౨౪

వ. ఇట్లు మూర్ఛిల్లి కొంతతడవునకుఁ దెప్పిరిలి యొనర్చుచున్న పూజాపురస్కారం
బులు మఱచి చింతాక్రాంతకాంతాశతయుతంబుగఁ గంటకఁబుం జెన్నుండు
నున్నచోటికిం బరివారపరివృతంబుగఁ జని యాచెన్నునివలనఁ గలతెఱం
గెఱింగి ప్రపన్నశంబునకుఁ జింతించుచు వంశక్షయంబునకు వందురు చున్నంత
నాకాశవాణివలన యశోధరాగర్భంబున నొక సుతుం డుదయింపఁగలఁ డను
పలుకు జీవితాశం బుట్టింపఁ దత్కాలంబు ప్రతీక్షించుచుఁ గపిలవస్తుపురంబున
నుండె; నచట రాజగృహపురంబున ౧౨౫

చ. ప్రతిదినమట్లు భిక్షకయి వచ్చు యతీంద్రు మహానుభావయో
గ్యతలను బౌరకామినుల కందఱకుం దగఁ జెల్పు ధ్యానని
ష్ఠత గుఱిచూపు నేత్రములసౌష్ఠవమున్ భగవద్ధ్యానాంశర
క్షితనవరోచిరాగమవిశిష్టమనోహరవక్త్రిభాగమున్. ౧౨౬

ఉ. శాటికఁ గన్నులద్దుకొని చాఁగిలి ప్రొక్కుఁడటంచుఁ బుత్రులం
బోటులు కొంద అంపె యతిపుంగవునిం ప్రణమింపఁజేతు; రే
నాఁటికిఁ జేటురాకునికి నారులు కొంద ఱొసంగుచుందు ర
వ్వీటికి వచ్చువేళఁ గనుపెట్టి తమంతటఁ దాము బిచ్చమున్. ౧౨౭

మ. పురకన్యాలలామ నెట్టిప్రాయపు నురూపు ల్వచ్చి కాంక్షించినఁ
జిరకాలంబుననుండి డెందమున కాచెల్వంబు సంధింప, గ

టిరు బిచ్చమ్మున కప్పురిం దిరుగు శాటీధారునిం జూచి సుం
దరుఁ డంచుం బతిఁగాఁ దలంతు రఁట! తత్తోన్నంచర్య మింతింతయే. ౧౮౬

శా. బత్తిం బెంపునఁ బేర్మి గౌరవమునం బల్మాఱు దన్నుం చదా
యత్తత్వంబునఁ బూజసేయు పురికన్యాసంఘముంజూచి త
చ్చిత్తం బేకగతిం జరింపకయ భాసిల్లుం జగద్వంద్యసం
పత్తిం బొందుట కేమియబ్బురము తత్పైరాగ్యచారాలతల్? ౧౮౭

క. ప్రత్యహ మీ లెఱుఁగునఁ బ్రత్యచిరంబీజనైకదత్తయవ్రకా
సాత్యంతవారితక్షుత్కృత్యుండై మఱల రత్నగిరి దరికకుగుక్ష. ౧౮౦

సీ. అశనాయ నిరసించి యాహారములు త్యజించి శరీరము కృశింపఁజేయువాఁడు
రక్తమాంసంబుల రహిమించు దేహ మాత్మకు విరోధియటంచుఁ దలఁచువారు
మనమున నెద్దియో మనన చేసెడిభంగిఁ దెలుపు దైన్యంబునఁ గలఁగువారు
మాంసము జ్ఞానసంపత్తికై బాధింపఁ దగిన వస్తువటంచుఁ బొగులువారు

తే. గీ. నైనయోగులఁ గొందఱ నవనిధరణి
రీముఖంబుల నుండువారిని మహాత్ము
లైనవారినిఁ గనియె నొకప్పు డచట
నట్టిటుఁ జరించు ఋద్ధోదనాత్మజుండు. ౧౮౧

క. అవయవములు కృశియింపం జివికినకిల్లోలయ చెందుచేతులు జోడిం
చి వినుదెస మొగంబగు యోగివరులఁ గనుఁగొనియె నొండు కెలన నతఁ డొగిన్.

సీ. ప్రేళులు మడఁచి కేల్బిగియింప నఱచేత గోళ్లుఁదూటినవారుకొంద, బాయ
సములైన నూదుల నమరు పావాలపై నడుగుల నెలకొల్పి నడుచువారు
కొందఱు, వాఁడిరా ల్గొని ముఖోరూరస్థ్నలముల మోఁదికొని గాయములు నేసి
కొనువారు కొందఱు, గొంతునఁ బాములఁ దగిలించుకొని కేళినెగడువారు

తే. గీ. కొందఱు శ్మశాన మంచున్నకువసనంపుఁ
బేటికల మెడధరియించి పీనుఁగులను
జేతు లరచాఁచి కాఁగిలించికొనువారు
కొందఱందురై రి యారాజనందనునకు. ౧౮౩

వ. మఱియుం గాయమ్ములఁ గంటకంబులు గ్రుచ్చుకొనువారును శివశివా యని
యఱచుచుఁబాఱును దండులమ్ములు జొన్నలు మొదలగు పదార్థమ్ములు చేదగా

వనపత్రములతోఁ గలపి నమలువారును నయనమ్ములఁ గంటకంబులఁ బొడిచి
కొనువారును నాలుకలు తెగఁగోసికొనువారును గాళ్ళులు బంధించుకొనువారును
గర్ణంబులకుం జెవిటితన మాపాదించుకొనువారునైన యోగుల ననేకులఁగాంచి
డెందం బాశ్చర్యరసనిమగ్నం బగుడు నికటమ్మునకుం జని యందొకవృద్ధుం
గాంచి సత్కారసిద్ధుం డిట్లనియె.

మ. బహుకాలమ్ముననుండి యీగిరిదరీభాగంబులందుండి స
న్నహనంబుం బొనరించుచుంటి ఘనవిజ్ఞానాప్తికై మీరు నీ
గుహలో దేహము గాసివెట్టుటయుఁ గన్గొందు న్మునీంద్రా ! మనం
బహహా యొందఁగఁ జేయుచున్నవిట మీయూరబ్ధదుష్కృత్యముల్. ౯౫

క. మానవదేహము కడుదుఃఖానుభవం బనుభవింపనగునది, మీర
ద్దాని మఱియింత మఃఖరసానుగత మెనర్పఁ బాడియగునె మహాత్మ్రా. ౯౬

క. అని పల్కిన సిద్ధార్థునిఁ గని తన్మ్రొక్కిరోచిరాప్తిఁగనుఁగొనుచు మహా
త్ముని నిఁగా నెఱింగి యిట్లనియెను మెల్లన యోగివరుఁడు మృదువచనములన్.

ఉ. "ఇట్టి శరీరము న్మృగుల నీగతిఁ గష్టముపాలు సేయుటం
బట్టి పరంబున న్నరకబాధల నన్ని సహింపవచ్చు నాఁ
డట్టిపరీయాసము ల్మనకు నబ్బఁగఁజేసెడి వేల్పు లబ్బురం
బుట్టిపడంగ నేఁడ మన కొయ్యననిత్తురు పుణ్యలోకముల్. ౯౭

క. బాధించినఁ గాయము వడు బాధలు మానవుల పాపపటలం బడఁచుట
బాధ యనుకొఁటివిఁ బడిన సుఖాధికలోకముల కాత్మ్రయరుగుం బిదపట. ౯౮

తే. గీ. అనుచు మామత సిద్ధాంత మదియె మేము
నాచరించుచు నున్నార" మనఁగ ; రాజ
నందనుఁడు కటకటఁబడి నగుచు యోగి
వరున కిట్లనేఁ దత్త్వంబుఁగఱుప నెంచి. ౯౯

మ. వెలకుం గొన్నపదార్థ మెయ్యదియు నుర్విం దగ్గిపోకుండ, దీ
రలు స్వర్గమ్మును దేహకష్టమను సద్ధ్యేయమ్ము చేఁ గొన్నఁ ద
త్ఫల మెల్లన్వ్యయ మైనచో మరల నేతత్ప్రాప్తి చే ముఃఖభా
క్కులు గాకుందురె నశ్వరంబులగు కోర్కల్లోరఁగాఁ జెల్లనే. ౧౦౧

సీ. యోగీంద్ర! యెవ్వఁడే నూర్ధ్వలోకంబులు పొగిడించు మనుజుఁడు పడకమానఁ ;
డిందులకై యేను దృష్టాంత మొక్కటి వాక్రుత్తు నవధారు: వార్ధిలోని
సలిల మంతయును బాష్పస్వరూపమున నూర్ధ్వంబున కేగ మేఘుం బటందుర్వి
దానినే కద, గాలితాఁకుచే నదియ చెల్లాచెద రగుచు జలముగఁబుడమి

తే. గీ. మీఁదఁబడి యేఱుగట్టుచు మిఱ్ఱుపల్ల
మేకముగఁజేసి బురదతో నేకభావ
మంది వారాశిలోనిక యరుగు పగిది
నూర్ధ్వగామికి స్వస్థాన మెఱవు మరల.

సీ. అన, విని యోగి యిట్లనియె, 'మహాత్మ ! నీవనినసంగతి నిజమూనో యేమొ
నేనెఱుంగను ; మాకు నిశ్చయజ్ఞానంబు లేమి నిట్లయితిమి మే; మయినను
గుదికట్టవలె నాత్మకును బైకెగిరిపోవ నీకుండఁ బ్రతిబంధ మెసఁగఁజేయు
నీశరీరము మాకనిష్టంబు ; రాత్రివోయినవెనుఁ బవలు వచ్చిన విధమున ;

తే. గీ. రొదచనినమీఁద నిశ్శబ్ద మొదవు పగిది
దేహ మీరీతి మిగుల బాధింతుమేని
గష్టమెడలి పదపడి సుఖింప యాత్మ
కొదవు నని మాయభిప్రాయమిది నిజంబు'. ౨౦౩

మ. అని యోగీందుర్వీడు వల్కుపల్కులను సిద్ధార్థుండు యోజించి యి
ట్లనియె, 'నీర్మరనినట్టి సౌఖ్యమదియు నాస్సంతం బగున్; లక్షహా
యనము లొవ్వియనఁ బోవ్వుఁగాక యెపుడే నంతంబు లేకుండు దా
నిని లోకంబునఁ జెందువార్ధలిగిరేనిం జెప్పుఁడా యొప్పుగన్'. ౨౦౪

వ. అనుడుఁ, బరమాత్మ యొక్కండు నశ్వరుండు గాఁడనియుఁ దదానందం బొక్కటి
శాశ్వతం బనియుఁ దదితరమ్ములు సాంతమ్ములనియు నొడివిన జడదారి కమ్మ
యా దేవేయుం డిట్లయె. ౨౦౫

మ. అకటా, యోగివరేణ్య ! తెల్వియును ధైర్యమ్మున్నబ్విత్రత్వమున్
బ్రకటత్వంబును గల్గుమీర లిటు స్వప్నప్రాయమై యస్థిరా
త్మకమై యొప్పు సుఖమ్ముఁ గోరి పరతత్త్వజ్ఞానసంపత్తి సా
ధకమై యొప్పు శరీరమున్ బ్రబలబాధాయుక్తిఁ గారింతురే. ౨౦౬

తే. గీ. ఆత్మయందలి వేర్మి దేహమ్మునందుఁ
గల యనిష్టత్వ మీకేతిఁగా నొనర్చుఁ
గాని మీ జీవయాత్రకుఁ గారణంబు
దేహ మెడలినఁ దత్వంబుఁ దెలియఁగలరె ? ౨౦౭

క. ఈదేహం బీయాత్మకు నేసియొ యొక కారణమున నిల్లై యుండెఁ ;
న్మీఁదనిఁక నొక్కఁయింటం బోఁది యొనర్చుటకుఁ గూలఁ ద్రోతురె దీనిన్ ౨౦౮

వ. అని యుపదేశించిన యారాజపుత్రున కాయోగు లిట్లనిరి. ౨౦౯

క. ఈమార్గము మంచిదియని యే మనలంబించినారఁ మిదికానియెడన్
నీమదికి న్నచ్చిన మఱి యేమార్గంబైనఁదెల్పు మెఱుకగలిగినన్. ౨౧౦

వ. నీకుం దెలియదేని మిన్నక పొమ్మనిన సిద్ధార్థుం డచ్చోటువాసి మనమ్మున నిట్లు వితర్కించె.

ఉ. ఏలొకొ వీరు కష్టముల కిల్లగు దేహ మెగిన్ మఱింత క
ష్టాలకుఁ బాలుచేయుటకు సన్నహనం బొనరించుచుండి యీ
కీలక మింతమాత్రఁ బరికింపరు బాధలువెట్టి దేహముం
గూలఁగఁ ద్రోచియు న్బ్రతుకఁ గోరెద రక్కట బుద్ధిహీనులై. ౨౧౧

సీ. మనుజులసుఖము గన్గొనలేని వేల్పులఁ బేర్మిమై సంతోష మెట్టుకొఱకొ
యిహలోకకష్టమ్ము లెనసి నారక బాధలను సహించుట నేర్చుకొనుటకొఱకొ
తనువు చిక్కినతఱిఁ దప్పించుకొనిపోవు టాత్మకు సుఖమను నాశకొఱకొ
దయలేని తప్పువార్తల మత్రగ్రంథంబులందుఁ గృతజ్ఞతఁ జెందుకొఱకొ

తే. గీ. తనువులను రోయుచున్నారు తపసు లకట !
మీకుఁ గలతెల్వి వీరికి లేకపోయె
వృక్షతతులార ! పువులార ! పక్షులార !
రోయుచున్నారె మీరు మీకాయములను. ౨౧౩

చ. పరివిమలచిత్తు లండుర్వి పశుపక్షిమృగాదులకంటె సర్వమా
నవులును, దేహ మేలొకొ వినాశముచేయఁగరా దటంచు యో
గివరులు డెందమందుఁ బరికింపరు పక్షులపాటి యైన నం
చు వికలచిత్తుఁడై తిరుగుచుం గిరిపై వసియించెఁ బార్గ్గతిక. ౨౧౪

చ. సనితయు నచ్చటం గపిలనస్తపురంబున జూలునిండె ప
ట్టినమునఁ బల్లెలం జను లెడందల సంతసమందుమండఁగాఁ
దనకు సుతుండు లేనికొఱఁతం దిగదార్చివుచు శాక్యవృద్ధు నె
మ్మనమునఁ బొంగ నొక్కనిఁ గుమారునిఁ గాంచె శుభక్రియంబునన్. ౩౧౫

తే, గీ. పెద్దయగు పుత్రుఁ డిప్పుడు పిన్నయయ్యె
నంచు శుద్ధోదనుఁడు పేర్మిఁ బెంచుచుండఁ
బిన్నజాబిల్లి వితమునఁ బెరుఁగుచుండె
రాహులుం డనుపేర నారాజసుతుఁడు. ౩౧౬

—♦ ఆశ్వాసాంతము. ♦—

క. పెద్దాడవంశజాత ! సముద్దామయశస్సమేత ! బుధదారిద్ర్య
కుద్దాలీభూతసముద్యద్దయ ! కవిమిత్ర ! తిరుపతంబాపుత్రా ! ౩౧౭

మ. ధరణీదేవకుమార ! భూవర ! సముద్యద్ధౌతమౌతీరసు
స్థిరరాజ్యాతిశయా ! పరిమోదలహరీదేదీప్యమానాశయా !
తరుణీనూనశరా ! పరివీర! పరకాంతాసోదరా ! కీర్తిభా
స్వర ! కార్తస్వరసన్నిభాపఘన ! కృష్ణరాయభూమీశ్వరా ! ౩౧౮

—♦ విద్యున్మాలావృత్తము ♦—

విద్యాభ్యాసోపేతశర్ధ్దా
విద్యుత్కాయా వీతాపాయా
సద్యోమిత్రా సాధుస్తోత్రా
హృద్యశ్రీయా కృష్ణారాయా. ౩౧౯

గద్యము.

ఇది...శ్రీ తిరుపతి వేంకటేశ్వరప్రణీతంబగు బుద్ధచరిత్రంబను మహా
పరిబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

బుద్ధచరిత్రము

చతుర్థాశ్వాసము

క. కొచ్చెర్లకోటకుల సంపచ్చతుర కవీంద్రచంద్రవాగమృతలల
ధృచ్చాతక ! నిర్మలతరసచ్చరితా ! కృష్ణరాయ ! సాధువిధేయా ! ౧

వ. అవధరింపు మనంతరంబ.

ఉ. రాజగృహాభిధాననగరంబుఁ గరంబు స్వధర్మపద్ధతిం
దేజము తప్పకుండ నవనీపతియై తగు బింబిసారుఁ డెం
తే జనము ల్మెచ్చుచుండ లలి నేలుచునుండెఁ గులీను లైనరా
రాజులమాడ్కి మంత్రులు తిరమ్ముగ సుస్థితి దెల్పుచుండఁగన్. ౩

తే.గీ. రత్నగిరి కందరమ్మున రాజపుత్రుఁ
డొకఁడు రాజ్యమ్ము విడిచి భిక్షుకునిపగిది
నణఁగి యున్నాఁడు, డతండు మహానుభావుఁ
డనియెడు వదంతి రాజగృహమునఁబ్రబలె. ౪

చ. అనఁడ యొకర్తు తన్నగరమందు వసించుచునుండు, దానికిం
దనుజుఁ డొకండు, వాఁ డుపవనంబునఁ గ్రుమ్మరువాఁడు చిల్వకా
టునకు గతానుఁ డై చనినటు ల్చెలికాండు రయంబ యేగి య
వ్వనితకుఁ దెల్పి ; రా పె పెనువంత మరల్పఁగలేక యెంతయున్. ౫

తే. గీ. కొడుకు పాము కతనఁ గూల నచ్చోటుఁ జేరఁ
బోయి నోరునెత్తి మోఁదుకొనుచు

'నన్ను విడిచిపోతె నాకులాధారంబ
నాతనూజ' యని మనమునఁ బొగిలి. ౬

వ. వెండియు దురంతచింతాభరం బాపలేక యప్పాపనిసబంబుపైఁ బడి యిట్లు విలపించె. ౭

చ. కటకట! యెన్నఁ డేని నొకకష్ట మెఱుంగక నీవు నాకుఁ గ
ల్గుటకు ననేకదైవములఁ గొల్చి జగమ్ములు మెచ్చఁ గంటి నీ
చిటిపొటిమేను గాడఁ గఱచెం బెనుభూతము వోలె నెంత య
క్కటికము లేకపోయెఁ గొడుకా! కడ కెక్కడి కాలసర్పమో. ౮

తే.గీ తోడి బాలురతోఁ గూడి నేఁడు పేర్మి
గేళిమై నున్నవేళ నిన్నేల కఱచె
నట్టినడి పూలతోఁట ఫణీధరంబు?
పాము గాదది నాతొలిబాము గాని. ౯

క. కొడుకు కళేబరము పయింబడి యిటు లెల్లెత్తి యేడ్చుపడఁతిం గనఁగాఁ
దడఁబాటునఁ జనుదెంచిరి వడివడి నాయిరుగుపొరుగు వాడజనంబుల్. ౧౦

సీ. గొణగొణ నేదియో గొణఁగుచుఁ గేలుసారించి మార్జనుల మంత్రించువారు
విషమువో మందులు విషవస్తువులె యంచు నూటి కల్కము కంటఁగూరువారు
వనపత్రములు దెచ్చి పసరు గిన్నెలఁదీసి ముకుఁజెవుల నొకింతపోయువారు
పురవైద్యశాలకు నరిగి భేషజనీరములు దెచ్చి గళమున నొలుకువారు

తే.గీ. 'నెచటిప్రాణము! లేచిపోయిన' దటంచు
నొరులకొరులకుఁ బెదవులు విటీచికొనుచుఁ
దుటదుట స్రవించు కన్నీరు దుడిచికొనుచు
నరుగువారును నైరి తత్వరజనంబు. ౧౧

వ. ఇట్లనేకు లనేకప్రకారమ్ముల విషనివర్తనోపాయమ్ము లాలోచించి యొనర్చుచు మృతపుత్రయగు నాయమ్మ నోదార్చు చున్నంత మటికొందఱు.

క. ఈనగరసమీపారణ్యాని స్రవన్నగిరికందరాంతరమున న
న్యానాసుభావుఁ డొక్క యతీనుం డున్నాఁడతం డతీంద్రియుఁ డెందుఁ.

క. ఆయునయొద్దకు నీమృతకాయము గొనిపో మ్మతండు కరుణాభరణుం
డాయువొసంగ సమర్థుఁ డుపాయంబిని యనుచుఁ దెలుప నాపెయుఁ గడఁకఁ

కవిరాజ విరాజితము

బుజముపయి వ్రాతపుత్రకళేబరముం దగ బర్వ్యనమోయుచు మే
నిజగజలూడఁగఁ గన్నుల బాష్పపుఁగాల్వలు భోరునఁగాఱఁగ న
క్కజ మెద నించు వికారమునం 'గొడుకా! కొడుకా! కొడుకా!' యనుచుం
గుజములనీడలకుం జనుచుం జనెఁ గారినరంబే దిగుల్వడుచున్. ౧౫

సీ. కుసుమపేశలమైన పసిపాపమూఁపుపై జలజలఁ గన్నీరు జార్చుదాని
'నిట నన్ను విడిచి నీవేగితే హాపుత్రి హాపుత్ర' యంచు బిట్టడలుదాని
'నాపాపఫలము ఫణాధరమై నిన్నుఁ గఱచెరా, కొడుక!' యంచొఱలుదాని
'నపకార మేమి నేనాచరించితి మూలదేవుని?' కనిసారె దిట్టుదాని

తే. గీ. 'నాసుతుని బ్రతికించు పుణ్యప్రచారు
జెప్పఁగదరన్న వేగమో చెట్టులార!'
యనుచు నాయీనగంబుల నడుగుదానిఁ
గనియె సిద్ధార్థుఁడెంతయుఁ గరుణమొలయ. ౧౬

క. కని 'నీ వెవ్వఁతె, వేకతమునఁ దనయుం డీల్గెనే, గహనమునకుం జనుదెం
చిన కారణమే'మని యాడిన నామెయుఁ బెల్లుగ దురటిల్లుచుఁ బలికెన్. ౧౭

క. పసివానిఁ బాము వనమునఁ గసిమసఁగె న్నాకు వీఁడొకండ సుతుం డీ
నిసువుం బ్రతికింపఁగల తపసి కలఁ డిగ్గిరి నటంచుఁ బల్కిరి పౌరుల్. ౧౮

వ. తదర్థంబ నావచ్చుట, యమ్మహాత్ము నెఱింగితివే నానతిమ్మని నందనశోకమున
నలందురుచుం దన ముందఱి వ్రాలు నాతిం గాంచి భూతదయాపారీణుండగు
నాతం డిట్లనియె. ౧౯

ఉ. పౌరులు నీకుఁ జెప్పిన తపస్విని నేనచుమీ, మనోహరా
కారు భవత్కుమారుఁ దుర్నిటికాలమునం బ్రతికింతుఁ గాని మీ
యూరికిఁ బోయి సర్షపములొయ్యనఁ దెమ్మికకొన్ని, పుత్రు ని
ద్ధారణి నుంచు మేను సవిగ్రమున నీవయి కాచుచుండెదన్. ౨౦

వ. మఱియు నొక్కవిశేషంబుఁ గలదు వినుము, జననీజనకపతిపుత్రాదుల మరణ
మున నెన్నండును నాపన్నులుగాని పౌరులయింటికిం జని యావలు యాచించి
తేవలయుఁ జుమీ! యను సర్వార్థసిద్ధుని వచనంబు లమందానందసందోహంబు
డెందంబునం దుదయింపఁజేయుఁ గుమారు నటఁ గుతలశాయిం జేసి మరలి రాజ

గృహమ్మున నొకగృహమ్మున కరిగి కలతెఱంగు నోడివిన నాయింటి ముత్తైదువ
తనయోజ్జీవనత్వరాయమానమానసయగు నాపె కిట్లనియె. 81

మ. జననంబు న్మరణంబు జంతువులకు న్సాధారణ, మ్మేర్పరి కె
ట్లి నిజం గానె? సుఖంబు లెక్కడివి తల్లీ ! యేటి కేడాదిరో
నను గాఁజేయు ప్రయోజకు న్సుజనమందారంబుఁ జెట్టింతవా
నిని బుత్రుం బిగఁబట్టుఁగా నొయికరణిఁ న్జేవించి యిట్లుండఁ జే. 82

క. ఆపలకు నేమి భాగ్యము, కావలసినఁ గొను మటన్నఁ, గన్నీరు కుచ
ప్రావారము దడుపఁగఁ జని యాపేక్షిఁ గలట్టి గృహిణులంవఱు నడిగెన్. 83

సీ. కన్నఁబిడ్డలనెల్ల గంగపా లొనరించి బ్రణికినపరమనిర్భాగ్యురాండ్రుఁ
చారుణ్యమంద భర్తలు పెద్దనిద్దుర వడసిన దురదృష్టవంతురాండ్రుఁ
జిరకాలమునకు వచ్చినచూలు గోల్పోయి వంతచేఁ గుందు చూలెంతరాండ్రుఁ
బసితనమ్మున మారికసిమసంగిన తల్లిదండ్రుల కడలు స్వతంత్రురాండ్రుఁ

తే గీ గాని యెందును నడిగినకరణిఁ దనకు
వలయు సిద్ధార్థము లొసంగువారు పురము
నల్లడలఁ గానరారైరి నాతి కాత్మ
శిశుమరణదుఃఖవార్ధి శుష్కింపఁజేయ. 84

క. తనకై యావల నిమ్మంచు నడిగిన వెలంది పుత్రశోకాగ్ని రవి
ల్చెను బ్రాక్తనపౌరీహృదయనలకగు ప్తఘనశోకపాతచూర్ణంబుక్. 85

క. తన్నగరనికేతనముల కన్నింటికి నరిగి నుతుసకౌషధ మని యా
పన్నులు తా మెన్నఁడుఁ గాకున్న కుటుంబినుల నెదక నొకరును లేమిక్.

వ. ఖిన్నయగుచు రాజపుత్రాధిష్ఠితంబగు గిరికందరంబునకుం జని కని మొక్కి కథ
చిన వృత్తాంతంబుఁ దెల్పిన నాతం డల్లన నగుచు నమ్మగునఁ కిట్లనియె.

సీ. మరణంబు సర్వసామాన్యంబు దుఃఖంబు గాంచనివారు లోకమున లేరు
నిజ మిదియనుమాట నీయంత నీకు గోచరముగా నీయుక్తి సంపినాఁడ
నీదృశదారుణఖేదమ్ములకుఁ గత మెద్దియో తెలియఁగ నెంచి నేను
దిరుగుచునున్నాఁడఁ దెల్లియుటకై ప్రాణమైనను విడుచు సాహసము కల ద

తే.గీ. టంచు బోధించి పురమున కాపె నంపి
రత్నగిరి సానువులయందు రాజసుతుఁడు

పార్శ్వగతి వసించుచును నొక్కపరి నజాని
పటలివెంబడిఁ జనెడు గోపకులఁ గాంచె. 29

ఉ. అందొక మేఁకకూన తనయంఘ్రి శిలాహతిఁజేసి గాయముం
జెందినఁ గుంటుచు న్నిగతజీవముమాత్రము గాక యుండ, లో
నం దలపోసె నాన్యపతినందనుఁ డిచ్చిటికూనప్రాణిఁ బ్రో
వం దలకొంట యమ్మనులవంత లడంచుటకంటె మేలుగ. 30

వ. ఇట్లు తలపోసి యక్కొండచఱియలనుండి డిగి చిఱుత మేఁకదరి కరిగి తనయొగ
ఱుజంబున నెక్కించుకొని గోపకుల కిట్లనియె. 30

తే. గీ. పార్శ్వు బారెఁడు గ్రుంకకమున్న మేక
మందలను దొడ్డివెట్టుదురెందు గొల్ల,
లకట ! యీవేళ మట్టమధ్యాహ్నమంద
తోలుకొని పోవుటకును హేతువు నుడువుఁడ. 31

వ. నావుడు గోపకు లిట్లనిరి. 31

క. నూఱంటి నేడకమ్ముల నూఱంటిం బస్తములఁ ననూనప్రీతిన్
మాఁతోఁడు నేఁడు బలి జేజేతోఁడులకొసఁగునఁటి ససిగ జన్నమునన్. 33

ఉ. కావున మేమొ మేఁకలను గ్రన్ననఁ దోడ్కొని పోవుచుంటి, మా
దేవరయానతి న్వ్యథగ దేవునికైన నొనర్పరాదు, వే
పోవలె నంచు మార్వచనమున్వచియింపక యేగు గొల్లలం
గావిమెఱుంగు కన్గొనలఁ గ్రమ్మఱఁగ శాక్యకులీనుఁ డిట్లనెన్. 34

క. ఏనును వచ్చెద నిల్వుం డానరపాలకుని పాలికనుచుం గూనం
దాన మెడమీఁద నిడుకొని పైనంబై చనియె గొల్లవాండ్ర పిలుంద. 34

క. చనిచని సాయమ్మృళిమునకు నగరమున కజపటలియు గొఱ్ఱెలపిండుం
దనముందఱ నడువఁగ నొయ్యనఁ జనియెం బౌరులెల్లనచ్చెరువంద. 35

ఉ. మేఁకలపిండుతోఁ జిఱుతమేఁక నొకండు భుజద్వ్యాభిధా
నోకహశాఖికాయుగళి నూలొనఁజేసి పురంబుఁదేరు తం
ద్రాకృతికి న్యతీంద్రునకు ద్వారనివాసులు దారి యిచ్చి, రా
ఢాకకు నొత్తిగిల్లె శకటంబులు రాజపథంబు చెంతకున్. 32

లయగ్రాహి—అమ్మని రయమ్మునఁ బురమ్మున కరమ్మునఁ గుపి
త మ్మగునిఘమ్మునఁ బథమ్మునఁ జనం బో,
నమ్మికొను కోమటిజనమ్మలు మనమ్మల ఘు
నమ్మగుచు నచ్చెరువు గ్రిమ్మఁగఁ దులాదం
డమ్ములు త్యజించిరి; ముదమ్మలరఁగాఁ గ్రయికు
లు మ్మదిఁ దడంబడుచుఁ దమ్ముఁ దమవారల్
తెమ్మనిన వస్తునికరమ్ములను గైకొని గృ
మ్మలకుఁ బోరు వికల మ్మయినబుద్ధిఁ. 3౮

సీ. సామితక్షితదారుసన్నద్ధమైన చే బాడిత తివియక చూడ నేగేఁ
దక్ష యయ్యతివరుఁ ; దంతువాయుండు మగ్గము వెట్టి తురిలోనఁ గండెలునిచి
తగ నేసికొనుచు నోతపోత్రితముల సపరించి వేమమున ఘట్టించుకొనుచు
మగ్గమ్ము విడిచి యమ్మహనీయుఁ గన్గొన నరిగెను ; పశ్యతోహరుఁడు వైఁడి

తే. గీ. తీవ కమ్మచ్చు పటకార్లు దిగవిడిచి య
తీంద్రు సాక్షాత్కరింపఁ బోయెను ; గులాలుఁ
డొక్కకరమున గూట మింకొక్కచేలఁ
బచ్చిపంటియు ధరియించి పరుగు వెట్టె. 3౯

తే. గీ. ధాన్య మమ్మెడివా రద్భుతమ్ము గాఁగ
నెచటఁబోసినరాసుల నచట డించి
భిక్షుకుని జూడనేగ నాఁబెయ్యలేగి
పట్టి తినఁజొచ్చె నిష్ప్రతిబంధకముగ. ౪౦

తే. గీ. సుత్తి యొత్తిన తనచేయి సుత్తియొత్తి
నట్టి యుండఁగఁ గమ్మరి యతనిఁ జూచె;
ధనము లెక్కించుకొనుచు నత్తపసిఁ గాంచి
లెక్కమఱచెను వైశ్యకులీనుఁడొకఁడు. ౪౧

క. యతివరునిం జూచుచుఁ బాల్పితికెం గోపాలుఁ డొకఁడు విచ్చలవిడిఁ ద
న్మతి లోటా నిండిన సంగతి యెఱుఁగనికతన నవియుఁ గాల్వలుగట్టెఁ.

ఊ. కన్నులు చేరఁడేసి సుముఖంబు ముతుచ్ఛవి కంతుమేని శ్రీ
కన్నన మిన్నగాఁ గల దఖండ తనూరుచి కేలుదోయి యు

త్యున్నత మంసయుగ్మము సమున్నత మీతనిజాతి యేమెయుం
చు న్నగరాజ్ఞగంధు లఱచూడ్కులఁ జూడఁగనాగి రయ్యెడన్. ౮౩

ఉ. పంచశిలీముఖాకృతిఁ బ్రిపంచము సర్వము నేలఁగాలు న
భ్యంచితతేజుఁ డీయనఘుఁ డడక్కట గొల్లలు వోలె నెమ్మదిం
గొంచక మేఁకమందలను గొఱ్ఱెలమందలఁ గామ తేలొకో
యంచుఁ బరస్పరంబుఁ గడునచ్చెరువందిరి కొంద ఱంగనల్, ౮౪

వ. ఇట్లనేకు లనేకప్రకారంబులం గనుంగొన యతేంద్రుం డతిత్వరితగతిం జను
దెంచుటఁ గాంచి కొందఱు బలిదానత్వరాయమాణమానసుండగు బింబిసార
నరపాలు పాలికిం జని యిట్లనిరి. ౮౫

క. ఈ వాలభింపఁదగిన యజావికదంబంబుతోడ యతివరుఁ డొకఁ డో
దేవర! వచ్చెడిఁ గంటె భుజావితవికలపదబస్తకాంకుం డగుచుక్. ౮౬

సీ. హోమకుండాంతరాహుతహృతజ్వలితవైశ్వానరజ్వాల లభ్రమున కెగయ
నాలభ్యమానైకాజమేదోవసారక్తము లాపగ రహి వహింప
నైకకంఠీరితర్గ్యజుషమంత్రిధ్వానపటిమ నజాండకర్పరము వగుల
బలిపీఠికావోఢకులదేవతావిగ్రహచ్ఛవిచ్ఛటి దెసలలముకొనఁగ

తే. గి. సోమపానంబుఁజేసిన సోమయాజి
సంతతులు గూడి స్వస్తి వాచనము సలుప
బింబిసారధరాపాలుఁ డింబుమీఱ
వితతబలియాగ మొకటి గావించుచుండె. ౮౭

మ. మఱియు నొకబుత్విజుండు దీర్ఘశృంగంబులుగల యొక పశుస్రుతల నులపమయం
బగు తాగిట నొకయూపంబునకుఁ గట్టి యేతదర్థములగు నర్థర్చములు చదివె. ౮౮

సీ. 'ఇది బింబిసారపృథ్వీశుజన్ముననఁ బ్రిధానంబు దీని రక్తమును జూచి
యగ్నికుండమ్మునయందు హోమముసేయఁబడు దీని సంపక్వపలలగంధ
సార మాఘ్రాణించి సంతసమందుఁ డో దేవతలార! యీభూపరేంద్రు
పాపమ్ములను దీనిపై వైచితిమి గాన వానితోఁ గూడ వైశ్వానరుండ!

తే.గీ. పశువు నశియింపఁజేయు', మిప్పగిదిఁ బల్కి
నఱికఁబోవుట దవ్వులనరసి వేగ

నరపతి సమీపమున కేగి, 'నఱకనీకు
మయ్య!' యని కేకవైచె సిద్ధార్థుఁడపుడు. ౯౯

వ. ఇట్లొనర్చి సమీపమ్మున కరిగి యప్పుణ్యపాశం బూడ్చి విస్మయమయుఁడై యూరక చూచుచున్న బుత్విక్కులం గాంచి మృదుమధురమ్ములగు వచనమ్ముల నిటనియె.

తే.గీ. ప్రాణహాననంబు గడుసులభంబు గాని
ప్రాణ మిచ్చుట మనకు సాధ్యంబుకాదు;
ప్రాణరక్షణకై పాలుపడనివారు,
ప్రాణిహింపఁ బ్రమేమలేని వారలును గలరె. ౧౧

తే.గీ. జీవములయాతఁ సంపూర్తిచేయకుండఁ
జంపువారికిఁ బాపంబు సంభవించు
జీవహింస యొనర్పెడిచేత నేయు
వారలకుఁ బాపముక్తి చేకూర దెపుడు. ౧౨

సీ. దయఁగోరి వేల్పులఁదనియించు మనుజులెపో దేవతలు జంతువులకు; జంతు
వులపైఁ గరుణ మనుజులు పూనకున్న వారలపైఁగరుణ దేవతలకు రాదు;
ఇలఁగల జీవరాసులు పరస్పరము సంబంధమ్ము గలయవి; పరమనిర్ద
యతఁబూని మారిప్పుడాలభించెడి పశుప్రాతమ్ము లన్నియుఁ బాలునొసఁగి

తే. గీ. మానవులయంద విశ్వాసమూని యున్న;
వెవ్వఁ డేనియు మృతిఁజెంది మృగశరీర
మైనఁ బక్షిశరీరమునైనఁ దాల్చు;
నవియు హరియించుచుండు మానవత మరల. ౧౩

క. మతిహీను లెవ్వరే నీగతి లంచమువెట్టి తుష్టిగావింతురె దే
వతల, కయోగ్యుల దుర్వ్యాపృతులివి సంతోషమిడునె వీసం బేనిన్? ౧౪

క. తనకావించిన కర్మ్మంబున నింతయు నన్యజంతువులపైఁ బడవే
య నశక్య; మేరికేఁ దగ్గునె తమ కర్మ్మబు తార కుడుపక యెందున్? ౧౫

తే. గీ. వాఙ్మనఃకాయముల దేహవంతుఁ డెలమిఁ
జెట్టచెద్దియు యొనర్చినఁ జెట్టఫలము,
మంచిచెద్దియు యొనర్చిన మంచిఫలముఁ
జెందుఁ గాని తదితరము చెందఁబోఁడు.

మ. మతియు న్నేరుప్రఁ బేర్మియుం గృపయు సన్మానంబునుం జంతుసం
తతిపైఁ జూపక హింస మున్నయిన దుస్తంత్రంబు లెన్నేనియున్
గతకాలంబునఁ జేసికొన్న నవి యక్కష్టాత్ములం బట్టి యా
యతియందు న్వెతఁ గుడ్పు నంచు మతయోగ్యగ్రంథము ల్చెప్పవే. ౫౭

తే. గీ. అనుచు నందతిడెందంబులందుఁ గరుణ
యనుగుణం బుదయింపఁగ ననుగుణముగ
విమలబోధ మొనర్ప బుత్విక్కు లెల్లఁ
దలలు వంచిరి సిగ్గునఁ దపసిఁజూచి. ౫౮

వ. రాజును ముకుళితకరకమలుం డగుచు సాష్టాంగనమస్కారంబు గావించిన నతని దిక్కు మొగంబై యెల్లరకుం దెలియ మరల నిట్లనియె.

సీ. ప్రాణులెల్లను బరస్పరమైత్రి గనవలె మాంసభక్షణమును మానవలయు
బంగారురంగుమైఁబరఁగు చక్కని రాజనాలధాన్యము క్రింద రాలినట్టి
తీయనిఫలములు తేటయౌనీరును శాకములొ మ్మొదలగు సకలవస్తు
వులచేత క్షుద్బాధ తొలఁగింపఁజేసి యీతనువును గాపాడికొనఁగవలయు

తే.గీ. నీగతి నొనర్ప లోకమ్ము బాగుపడు న
టంచు బోధించుచున్న సిద్ధార్థ వచన
యోగమున మనముల సత్త్వముదయమందెఁ,
దెల్వియును వచ్చె నచటి బుత్విజులకెల్ల. ౬౦

వ. ఇట్లు తదుపదేశంబు మనంబులకెక్కి యాజకులు పశుహింసాకరమ్ములగు నాయు ధమ్ములు పాఱవైచియు హోమకుండంబులు చల్లార్చియుఁ దమయంత నరిగిరి. బింబిసారుండును స్నాంద్రంబగు సంతసంబునం బొదలి జీవహింస చేయఁగూడ దనియు మాంసంబు తినరాదనియు భూతదయ ప్రధాన మనియుఁ దనదేశ మందలి సకలజానపదమ్ములఁ జాటించియు శిలాఫలకమ్ముల వ్రాయించియు బలియాగమ్ములు మాన్పింపఁ దగువారి నియోగించెఁ; బదంపడి యెల్లయెడల జీవ హింసాప్రచారంబు శశవిషాణప్రాయమై, పశుపక్షిమృగాదులు నిర్భయముగ మెలఁగఁదొడఁగె. ౬౧

ఉ. రాజకులంబునం బొడమి, రాజ్య మొనర్చుట మాని, తత్త్వవి
ద్యాజితమైన చిత్తమున ధర్మగతిం జరియించువానిఁగా
నాజటిలాగ్రగణ్యు మొగమందళికాంతి యెఱుంగఁజేయ స
త్తేజుఁడు బింబిసారుఁడు నుతించుచు నిట్లనె భక్తిపెంపునన్. ౬౨

చ. యతివర! రాజ్య మేలఁదగినట్టి మహామహిమానుభావసం
గతి గల మీకు బిచ్చమనఁగా నొకవృత్తియె; నాకుఁ బుత్రసం
తతి కఱవయ్యెఁ, గూఁతు నొకతం గనియుంటిని; దాని నిచ్చి నా
యతులవిభూతి నిత్తు ముదమంచుచు రాజగృహంబు నేలుమీ. ౬౩

వ. అనవుడు బింబిసారుం గాంచి సర్వార్థసిద్ధుం డిట్లనియె.

సీ. రాజేంద్ర! విను, మేను రాజవంశమునంద పొడమినవాఁడఁ బ్రభూత మైన
సౌఖ్యంబు తొల్లి సంసారంబు సేయుచు ననుభవించినవాఁడ నగుము నిజము;
మునుపు వల్దని త్యజించిన సౌఖ్యమిపుడేల? సన్న్యసించితిని విజ్ఞానలబ్ధి
మనమునఁ నెంచి, రంభయవచ్చి కామించినను నింద్రపదవి వచ్చినను గొల్లఁ;

తే. గీ. దనువు గృశియింపఁ జేసెడి పనులకతనఁ
గాని శాస్త్రములకతనఁగాని యిచటఁ
గలుగు తాపసజనముల కతనఁ గాని
జ్ఞాన మబ్బ దటంచు నిశ్చయము గలిగె. ౬౪

వ. కావున గయాప్రాంతదేశంబులం గల చల్లని యడవులకుం బోయి జ్ఞానసంపా
దకంబగు యత్నం బొనరింతు; నట్టిజ్ఞానంబు నాకు లభించునాఁ డయ్యది నీకుం
దెల్పి కృతజ్ఞుండ నగుదు నని మఱియును. ౬౫

తే. గీ. పాములకు నైన నే భయంపడను, బిడుగు
లకును భీతిల్ల, చావపావకున కైన
భీతివడ, గాలి కైనను భీతిఁ జెంద
విషయహాతకమ్ములకు బిట్టు నెఱచినట్లు. ౬౬

క. కామము లనిత్యములు మా
యామయములు వానిఁ గోరినంతన విద్వ
ద్ధామణులకైన నొక మో
హోమయము ఘటిల్లు సంతతానర్థదమై. ౬౭

శా. ఆశం బోలఁగఁజాలు శాత్రవుఁడు లేఁ డాసాగరాంతం బిలన్
దా శాసించెడివాని చిత్తమునకైనం దృప్తి గానీదు, ల
క్ష్మేశుం గొల్చుగ దంధనంబగు ధనంబే కోరఁగాఁ జేయు, నా
కాశస్త్రీక్కుల నల్లుఁ దన్మాయున కింకం గల్గునే నిర్వ్యథుల్. ౬౮

తే. గీ. నేల నాలుగుచెఱఁగులు నేర్పఁ, జేత
దోవరేణ్యుని యురగద్రిపై వసించె,

వలసి కురిపించుకొనెఁ బైఁడివానఁ, దృప్తి
దనరెనే యట్టివాఁడు మాంధాతకైన! ౭౦

సీ. అమరాధిపతియు దైత్యకోర్కిధమునఁ దొల్లి యజ్ఞాతవసతి చేయంగవలసె
మునులచేఁ బల్లకి మోయించిన మదంబునన కొండచిలుపయ్యె నహుషన్నృపతి
స్వర్గంబుఁ జేరి లోభమున నిరాబారి పైఁడిఁగోరి నశించె నేడన్నృపతి
గురుని వేసంబు శుక్రుఁడు దాల్చి మాత్సర్యమున దేవతలనెల్ల మోసగించె

తే. గీ. గురుని యిల్లాలితోఁగూడి కువలయేశుఁ
డప్రతిష్ఠ వహించెఁ గామాతిరక్తిఁ
గాన నెంతటివారలకేని విషయ
నిగళనము శక్య మగునయ్య మగధనాథ! ౭౧

క. ఆకలము లేకొనిన తమ యాఁకలిఁ బోఁగొట్టుకొనుచు నంబరములకై
మోకపొర లడ్డెడు ముసలే కామముఁ గెల్వఁజాలలేరు నరేంద్రా. ౭౨

వ. మఱియు దుఃప్రతీకారనిమిత్తభూతంబులై దగఁదీర్చుటకుఁ దోయంబును నాఁకలిఁబాపుట కన్నంబును శీతాతపవారణంబునకు గృహంబును గుహ్యప్రదేశ శైత్యవారణంబునకు వస్త్రంబును నిద్రావినోదార్థంబు తల్పంబును మార్గక్లమాప నోదంబునకు యానంబును స్థానపారిశుద్ధ్యంబునకుఁ బీఠంబును శరీరారోగ్యం బునకు స్నానంబును నిర్ణీతంబులైన; వివి సుఖానుభూతికొఱ కుపయోగించు నరుండు కేవలమూఢుండు. ౭౩

తే. గీ. మంచిగంధము శశియుఁ గ్రీష్మమున సుఖముఁ
గలుగఁజేసియు దుఃఖంబుఁ గలుగఁ జేయు
శిశిరమునఁ గాన నిజము యోజింపఁ గలదు
సుఖము దుఃఖంబు సర్వవస్తువులయందు. ౭౪

తే. గీ. సుఖము దుఃఖమ్ము నా కేకముఖములగుట
రాజ్యదాస్యంబులును సమభోజ్యములగు;
ధరణిపతికిని సుఖము నిత్యంబు గాదు,
దానునకు దుఃఖమును శాశ్వతంబు గాదు. ౭౫

తే. గీ. ఒక్కపుట్టమ కట్టఁగ బన్నెండు నొకట
కొక్కయింటన వసియించు నోకమింత

మాత్రమే తినుఁ గాని శ్రమంబ యొక్కఁ—
డీజగం బేలు రాజాధిరాజునకును. ౬౬

తే. గీ. అనుభవము తుల్యమైనను నవనిపతికిఁ
దుష్టి హో చ్చనరాదు; సంతుష్టి లేదె,
కనకలోష్ఠంబు లొకరూపుగాఁగఁ బుడమి
సర్వసంగంబుఁబలిన సంయములకు? ౬౭

వ. కావున నన్నుఁ గామపురుషార్థంబునకై పురికొల్పక న్యాయంబుంగల మైత్రికిం దగినఫలంబుగ శివమార్గానుసంధానంబునకై హెచ్చరింపుము. కుటుంబకలహాం బునం గాని శాత్రవకృతతిరస్కారంబునం గాని దుర్భరాకార్యాతిచేతం గాని వనప్రవేశంబుఁ జేసినవాఁడఁ గాను. దైవవశంబునంజేసి కనుదప్పి పాఱిన కూరభుజంగంబు బారింబడెడు కుబుద్ధి చందంబున నెవ్వఁడు విసర్జించిన విష యంబులం గర్మ్మఱఁ గైకొనువాఁ? డని మఱియు. ౬౮

క. అంధు నసంఖ్యుఁడు, నిర్ధనునిం ధని, యున్మత్తచిత్తునిం దృఢమతియుక్తిం
సంధింపనిగతి దుర్విషయాంధులతో మైత్రిఁ జేయు ప్రాజ్ఞుఁడు గలఁడే? ౬౯

క. కావున దుర్విషయములప్రభావము నాతోడ నుడువవలదింక; మనో
భావములు వృష్టిభూతలతావలయంబులుగఁ బలఁపఁదగు నరపాలా. ౭౦

వ. అని బహుమానపూర్వకంబుగా నమ్మగధనాథుని వీడ్కొని యరాడుం డను నొకమునీంద్రుం డట కనతిదూరంబున నున్న యాశ్రమమం దున్నవాఁ డని విని యతనివలన విజ్ఞానంబు వడయు నభిలాషం జనినంత. ౭౧

ఉ. వచ్చిన రాజపుత్రుని కృపాపరిపూర్ణ విలోచనాంచలుఁ
హెచ్చినభక్తితోడ నెదురేగియు నింటికిఁ దెచ్చి యాసనం
బిచ్చి యనామయం బడిగి యెంతయు నమ్రత పెచ్చుగాఁగ నే
తచ్చరితంబు మౌని విదితంబుగఁజేయ నరాడుఁ డిట్లనెన్. ౭౨

ఉ. సంకెల లూడ్చుకొన్న మదసామజముంబలె స్నేహపాశ మూ
తంకము లేక కోసికొని దారుణకాననభూమిఁ జేరి ని
ష్పంకవిముక్తిరాజ్యపరిపాలనఁజేయఁదలంచి నైజరా
జాంకము వీడి భిక్షుకుఁడపైతివె మేలు, నరేంద్రబాలకా; ౭౩

క. కడు నుఖములు గుడిచి పదంపడి రాజ్యభరంబు సుతులపై నిడి యొకమిాం
ద్రడవులకుఁ జనిరి గానీ, విడచిరె నినుఁబోలి రాజ్యవిధి బాల్యమునన్? ౮౪

క. మూన్నాళులయ్యె నేటికి నివ్వరయుఁగ వచ్చినట్టి నీమంత్రిలు 'మీ
యున్న తపోవనమునయం దున్నాఁడా' యంచు నడిగి, యుత్తరదిశకున్ ౮౫

క. పోయిరి; నీచుట్టంబు లలో యని నినుఁగూర్చి వగచుచున్నారఁట; నీ
చేయఁగలచుక్తిమార్గోపాయం బేమిటికి? నెఱిపడుచుఁడ వకటా! ౮౬

క. ఎన్నాళ్లనుండి తపమున నున్నారము మేము, నేటికొక కించిత్తుం
గన్నది లే; దిఁక నీవా! విన్నాణపుఁబదవిఁగాంచు వీరుఁడ వగుటల్. ౮౭

వ. అని యుపదేశించు నరాడుని వాక్యంబు లాకర్ణించి, 'దేవా! విరక్తుండ వయ్యు
నాకిట్లుపదేశించుట న్యాయ్యంబుగాదు; భవాద్యశులగు మహానుభావులు జరా
మరణరోగగ్రస్తంబగు మానవలోకము నుద్ధరింపఁ దలంపవలయుఁగాని శరణార్థి
లగునం తేవానుల నిరాకరింతురే!' యని మఱియును

క. 'భునిఁ దరియింపఁగ వేపోయిన తఱిఁ దరి దొరకుపగిది, నినునివెలుంగుం
గనువానికిఁ దోడగుఁగతి నినుఁ గనుఁగోఁగలిగె నాకు నేఁడు మునీంద్రా! ౮౯

క. నీయుపదేశము నాకుం జేయందగునేని నేను జెందఁదగుదునే
నాయనువు నొడువువమేగతిఁ బాయు జరామరణరోగభయము యతీంద్రా?' ౯౦

క. అనుఁడు, నరాడమునీంద్రుండును రాజసుతుని వినయపటుత్వంబునకున్
మనమలర నిట్లునొడివెను దన తెలిసిన శాస్త్రనిశ్చితములగు పలుకుల్. ౯౧

వ. ప్రకృతివలన జన్మమృత్యుజరావ్యాధిపీడితంబగు నీప్రపంచం బుత్పన్నం బయ్యె;
నది చతుర్వింశతితత్వాత్మకంబు; పంచభూతంబులును బంచతన్మాత్రలును బంచక
ర్మేంద్రియంబులును బంచవాగింద్రియంబులును మనోబుద్ధిచిత్తాహంకారంబులఁ
నుం గలసి చతుర్వింశతి తత్వంబు లనంబడు; దీనిం దెలిసి ప్రకృతికిం బరుండై
సాక్షీభూతుండగు పురుషునిం గనుఁగొన్నవారికి జరామరణరోగభయంబులు లే;
విది కపిలమహాముని ప్రోక్తంబగు మార్గం; బింక బ్రహ్మమతప్రకారంబు నినిపింతుఁ;
బుట్టుటయుఁ బెరుఁగుటయు ముదియుటయుఁ గిట్టుటయుం గలశరీరంబు వ్యక్తం
బనియు, నట్లుకాని దవ్యక్తం బనియు ననంబడు.అజ్ఞానంబును నాశయుఁ గర్మం
బును సంసారమునకుం గారణంబు; లీమూఁటం దవిలినవాఁ డెన్నండును దత్వం
ఱుఁ దెలియ నేరఁడు; విపర్యయాహంకారసంజేవాభిసంక్లవావి శేషానుపాయసం

గాభ్యవపాతంబులను నీయెనిమిదియు నజ్ఞానకారణంబు; లంగుఁ గర్త్తవ్యమన్యథా చేయుటయు, మంతవ్య మన్యథాతలఁచుటయుం మొదలగునది విపర్య్యయంబు; నేను నాది యను నభిమానమహంకారం; బేకపదార్థ మనేకధా తలఁచుట సందేహంబు; భేదాభేదశూన్యంబగు జ్ఞానం బభిసంప్లవంబు; జ్ఞాన్యజ్ఞానిభేదం బెఱుంగమి యవిశేషంబు; నమస్కారవషట్కారప్రోక్షణాభ్యుక్షణాదికకర్మతంత్రం బనుపాయంబు; మనోవాక్కాయబుద్ధుల దురాలోచనంబు సేయుచు విషయసంగంబు లేనిపగిది సంచరించుట సంగంబు; నే నతనివాఁడ, నతఁడు నావాఁడనుకొనుటభ్యవపాతంబు. తమోమోహమహామోహతామిస్రద్వ్యయరూపంబున నా యజ్ఞానంబు పంచవిధం; బం దలభ్యచింతనంబు తమంబు; జననమరణపరివాహమున నిత్యత్వభ్రాంతి మోహంబు; స్త్రీవాంఛ మహామోహంబు; క్రోధంబు ప్రథమతామిస్రంబు; విషాదంబు ద్వితీయతామిస్రం; బిట్టియజ్ఞానంబునకు లోపడ కవ్యక్తపదార్థంబు నెఱుంగువానికి జరామరణశూన్యంబగు నక్షరపదంబు లభించు; నిది బ్రాహ్మమతంబని వక్కాణించు నరాడునకుఁ గుమారుం డిట్లనియె. ౯౨

సీ. ఎవ్విధి నెచ్చట నెంతపర్యంతమ్ము జరపంగవలె బ్రహ్మచర్య మనఘు!
ధర్మంబునకుఁ బరస్థాన మెయ్యది యెఱిఁగింపవే మదికి లగింపఁజేసి
యనవుడు, మానియిట్లనె, 'మొట్టమొదట గృహంబు వర్జించి సన్యాసియగుచు
నింటింటికిని బిచ్చమెత్తుకొం చొకచోట నుండక వనినొండె నూరనొండె

తే. గీ. దొరకినది కొంచు, దాన సంతోషపడుచుఁ,
దనకు వాసంబుగా వివిక్తపరిదేశ
మొకటి దొరకొని, యింద్రియప్రకరమునకుఁ
బట్టువడకుండువాఁడెపో బ్రహ్మచారి. ౯౩

వ. ఇట్టి బ్రహ్మచర్యంబున సంచరించుచు వివేకజన్యంబగు నిదిధ్యాసనంబున సులభంబగు పరబ్రహ్మసాక్షాత్కారంబుఁ జెందుటయ మోక్షంబని ఖండ ఱిచ్చగింతురు. అహింసయ ధర్మంబునకుఁ బరస్థానం, బిదియవేదోక్తపరికారం, బింతకంటె మనుజుండు గ్రహించుట దుస్తరంబని యుపదేశంబొనరించు నరాడుని పల్కులు మనంబునంబట్టి. ౯౪

క. చనిచని యొరువేలాకాననమున వసియించుఁ గొన్ని నాళులు తనవ
త్తనమును వదలినది మొద ల్చనినప్పటి కెన్న నాఱు సంవత్సరముల్. ౯౫

తే. గీ. రాజపుత్రకుఁ డయ్యు నరణ్యమందు
నాళువత్సరములనుండి యనుభవించు

ఘనపరిశ్రమమున ముఖకాంతి తఱిగె,
నంగకబలంబు నుడిగె సిద్ధార్థునకును. ౯౬

వ. ఇట్లతికృశంబగు దేహంబునఁ బరిభ్రమించుటకుం దగనివాఁడై మెల్లమెల్లఁ జను
వాఁడు ముందట. ౯౭

సీ. పితరులు తరియింపఁ బిండప్రదాన మార్యులపగ్గంపర చేయుచున్నచోటు
నురువలయ మ్మను నొకకంటకారణ్య మినుము కొండలతోడ నెసఁగుచోటు
మిన్నంటుపొడవున మించు మోకల ముండ్లపొదలు తీవలుఁబ్రాఁకఁగదియుచోటుఁ
బూరికొంపలచేతఁ బొలుపారు సేనాని యను పేరలరు పల్లె దనరుచోటు

తే. గీ. వెలయు నేయేటియొడ్డునఁ, గలయు మోహ
నయు, నిలాజనియను గొప్పనదులురెండు
నేనదీవార్ష్ణ్యరంబున, దానిఁ గనియె
ఫల్గునీనామకంబగు భవ్యతటిని. ౯౯

క. కని యాదఃపరికంపితవనజపరాగములు గలయఁగ బర్వినగాడ్పుల్
తన మేనిచెమటఁ దుడువఁగ బనియెను సేనాని యనెడి జనపదమునకున్. ౧౦౦

క. చని యాలఁగాచుకొను నజ్ఞనపదచరులైన గోపజనములఁ దగఁ గ
న్గొనె వారియమాయికవృత్తి నితాంతము సంతసము మదికి నొసఁగంగన్.

వ. ఇట్లు సంతసించుచు నటఁ గొండొకతడవు నిలిచి తత్ప్రాంతమ్మున నున్న మహా
రణ్యంబునకుం బోయి యచ్చట ౧౦౧

సీ. దైవవశమున నొదవు విపత్తి గుఱించి మనుజుల దుఃఖమర్మములగుఱిచి
యడవిజంతువుల మర్యాదచొప్పునఁ దాను దెలిసికోఁదగిన నీతినిగుఱించి
యపరిమితమతసిద్ధాంతమ్ముల గుఱించి సర్గమరణరహస్యములగుఱిచి
చిత్రచిత్రాభ్రప్రచితశక్రచాపతుల్యంబుగ బ్రతుకు కాలమునుగుఱిచి

తే. గీ. మనము యోజింప ధ్యానసమాధి నూని
యొంటిపాటున నేరికిఁ గంటఁబడక
యుండుశౌద్ధోదనికి దాఁటుచుండె మాస
ములకు మాసమ్మ్ము లవ్వనభూములందు.

తే. గీ. దైవవశమునఁ దనకుఁ దాదాఁపునందు
మ్గ్గి రాలినఫలముల భుక్తిఁ గొనుచు

నిరుణు నుదయాస్తమయములనైన నెఱుఁగ
కట్టె ధ్యానించు, నిస్తంద్రుఁడగుచు నొకట. ౧౦౩

వ. నిరంతరజిజ్ఞాసావళంబగు చిత్తంబున నాహారంబు మఱచి యున్నసిద్ధార్థుని శరీరంబుమిగులఁ గృశించె, మొగంబునఁ గాంతియుఁ గనుమాసెఁ; బడంపడి యొక నాఁ డతనాయాసావళంబున స్మృతిఁదప్పి మృతునింబోలి మూర్ఛనొందిన నొక గోపబాలకుండు తత్పథంబునం బోవుచు నతనిం గనుంగొని వడఁదాఁకినవానిఁగా నెఱింగి. ౧౦౪

క. నగలం బొగులుచు, జంబూనగశాఖలు నఱకి పాఁతి నాలుగుదెసలఁ
మొగముపయి నిడరా నొక్క— గృహం బొనర్చి కల్పించెవెసఁ. ౧౦౫

వ. ఇట్లు సహాజభూతదయాపాకీణుండగు నాచిఱుతగొల్లం డొకపర్ణపుటీరంబుఁ గల్పించి తాను బాఁకినఁ బాతకం బగు నని యెంచి మేఁకలనతనిపాలికిం దోలి కొని పోయి దుగ్ధంబు లమ్మహానుభావునినోటన పిదుకుచుండె; నిట్లు కొండొక కాలంబు చనుడు జంబూనగశాఖలన్నియు నిగిరించి పొదచాడ్పున నల్లిబిల్లిగ నల్లుకొనియె; నతండును దైవంబుగ నతనిం బూజించుచునుండ నొక్క— నాఁడు తెలివొంది తననికటమ్మున నున్నగోపబాలునిం జూచి తత్క్షణస్థితఘటీగతంబు లగు దుగ్ధంబు లిమ్మనుఁడు వాఁ డిట్లనియె.

క. ఈపాలు నేను బాఁకితి గోపాలుఁడఁ గాన నీవు గొనఁగాఁదగ దో
శాపాయుధపర యను నప్పాపనిఁగని నగుచు భూమిపతిసుతుఁ డనియెన్. ౧౦౬

సీ. నీశరీరమునందు నెత్తురు నాశరీరమునందు మంచిదుగ్ధములు గలవె
నాతల్లిదండ్రులు నన్నుఁ గాంచినకీతి నీ తల్లిదండ్రులు నిన్నుఁగనరె
నా కున్నరీతినిగాక నీకఖిలావయవనముల లోప మెంతైనఁ గలదె
నీకంటె నుప్పని నీరుండి నాకంటఁ జప్పని రుచిగల జలము గలదె

తే. గీ. మోముపయి బొట్టు, జందెంబు బుజమునందు
వర్తి లైనె జన్మమంద యెవ్వరికిఁగాని
యీవు తాఁకినమాత్రన యేల పాలు
నేఁగొనం దగ దంటివి నిజము చెపుమ. ౧౦౭

చ. అన విని గోపబాలుఁ 'డీవియన్నియు నిక్కమ్మ కాని నన్నుఁ బే
ర్మిని గహనస్థలంబునకు మేఁకలఁ గావఁగ నంపునాఁడు మ

జ్జనని వచించె నిప్పగిది, స్వామలు భార్గిహ్మణు లడ్డిరేనిఁ బొ
ల్తనివిగ నిమ్మ్ర తాఁకకుము తాఁకిన వీకు మటంచు' నావుడున్. ౧౦౯

వ. సిద్ధార్థుండును సుకృతకర్మంబు లొనర్చువాఁడై ద్వేజుండును దుష్కృతమ్ము
లొనరించువాఁడై చండాలుండుఁగాక వర్ణభేదంబు గలదే యని వానికి బోధించి
తద్దత్తమ్ములగు నజాదుగ్ధంబులు గ్రోలి యచ్చోటు విడచి యొక్కవృక్షచ్ఛాయ
నధిష్ఠించి యున్నంత. ౧౧౦

సీ. రదనమ్ములయు వాతెరలయుఁగమ్ములయు నవ్వులయుఁ గాంతులుగండములనుగలసి
యీరెండఁ గాయఁ గొరికొఱుకమ్ముల పరువము గల్గి బారకు బారెఁడైన
కురు లీఁగ దిగజాఱు కరణి నున్నఁగ దువ్వి గడలుకొల్పినకేలుజడలు చొళ్ళె
ములయము దీరైన తుర్మ్రులయుఁ బైనున్న క్రొన్నెల గంధము దిగంతములఁ బర్వ

తే. గీ. సరము లల్లలనాడఁ గుచములమీఁది
పయ్యెదలు జాఱి రంగు పోవడలు మీఱ
గళ్ళుగళ్ళని గజ్జెలు కాళ్లగ్రమ్మోయ
నడుము లసియాడ వారాంగనాజనంబు. ౧౧౧

వ. కొంద అచ్చటికిఁ బాఁపుననున్న యింద్రుని దేనాలయంబున మేళమాడఁగ
మృదంగంబు వీణియ చితారు లోనగు సాధనంబులు ధరియించి యూదారింబోవు
చుండ నం దొక్కతె వేఱొక్కతె కిట్లనియె. ౧౧౨

ఉ. కామిని యీచితారు సరిగా స్థితిచేయుము చేసితేని మ
న్నామము వాసిఁజెందఁగలనాట్యము సల్పియుఁ బాటపాడియున్
దామరపూవులంబలె సదస్యులఁ డెందములం బ్రమోదకం
ధామమునందు నాపగిది నాట్యమొనర్పఁగఁజేతు నెంతయున్. ౧౧౩

క. బిగువుగ సారించితివే దెగుఁ దంత్రులు, వదులు చేసితేనిని సరిగాఁ
దగదు శ్రుతి గాన సమముగఁ దగుగతి సాఁకెంపుమీ చితారు లతాంగీ. ౧౧౪

క. అనుచుం బ్రశంస యొనరిచి కొనుచుం బమయంతఁ బొడుకొనుచుం జను కా
మినుల వచనములు సిద్ధార్థుని చెవిఁబడెఁ గాని వారెఱుంగరు తపసిన్. ౧౧౫

వ. అతండును దలయెత్తి యగ్గలికం గనుఁగొని మనమ్మున నిట్లు తలపోసె. ౧౧౬

ఉ. నీచులనుండియుం బగిన నీతులు కొన్ని గ్రహింప చమ్పఁ బం
త్రీచయముం బిగించె తెగఁడీసినచో ప్రతిమోప్రభంగిఁ గా
ర్యాచరణంబు దేహమున కబ్బినవేళలఁ దత్త్వచింతయుం
గోచునె? యేనెఱుంగ కిటుతోరముగా మెయిఁ జిక్కఁజేసితిక్. ౧౧౭

వ. అని తలపోయుచుఁ బదరణ్యాస్థంబున నొకనవడేవతాలయంబునకుం బోయి యట
నిస్త్రంద్రుఁడై యున్నంత. ౧౧౮

సీ. తనచేరఁ బల్లునీతటమునఁగట్టించుకొనిన సేనానియుఁ జనపదమువఁ
గాఁపరిఁబుండు నొక్కఁడు ధనవంతుండుఁ బరుషతి ధర్మతత్పరుఁడు బుద్ధి
మంతుండు విబుధసమ్మతుఁడు;వానికి రూపవతియు సాధ్వియు దయావతియుసత్య
సంధురాలును మృదుసంభాషిణియు సుజాతయు నగు నొక కళత్రంబు గలదు

తే. గీ. సకలజనములు చాన సుజాతయండ్రు
మాయయను మాటయెఱుఁగ దమ్మగుణ తమకుఁ
గాన్పు లేదనువంత యొక్కటియుఁదక్క
నన్యదుఃఖిం దెఱుంగ రత్యాలుమగలు. ౧౧౯

వ. ఇట్లు కొడుకులు లేమిం గడుఁగొను దురంతచింతాభరంబునఁ గర మ్మిలంచుచు
వానుజాతయు. ౧౨౦

క. రాకారాత్రులయందు నుత్తైకోదయవాంఛఁజేసి యేకాశీతి
ప్రాకారప్రదక్షిణములు తేఁకువఁ గావించు విపినదేవతగుడికిన్. ౧౨౧

సీ. ధ్యానంబుఁగావించి యావాహన మొనర్చి సింహాసనం బధిష్ఠింపఁజేసి
యర్ఘ్యం బొసంగి పాద్యమ్మిచ్చి స్నానంబుజేయించి నెమ్మేను జేలఁ దుడిచి
యజ్ఞోపవీతవస్త్రాదులను నొసంగి కస్తూరియును మంచిగంధ మలఁది
ధూప మాఘ్రాపించి దీపంబుఁ జూపించి పదపడి మది భక్తిఁ బాదుకొలిపి

తే. గీ. వన్యఫలములు వడపప్పు వన్యమాక్షి
కంబు శాల్యోదనంబు శాకములుఁ దెచ్చి
వేడుక నివేదన మొనర్చి పాడి యిట్లు
లనుదినము సేవకావించు నానుజాత. ౧౨౨

క. కొడు కొక్కఁడేని నాకుం జూడని రుచిగల్గి తగినభోజ్యమ్ములు నేఁ
గుడుపం జాలైన నీకుం బడిబడి మాయమ్మ పైఁడిపళ్ళెరమందుక్. ౧౨౩

వ. అని మ్రొక్కికొని తదేకతాత్పర్యనుసం బూజించు నానుజాతకు. ౧౨౪

క. నెలతప్పి క్రమంబుగ వేవిళ్లు లొదవెఁ నడుము ప్రబలె వెలవెలమనెఁ గ
న్నులు మెఱుగును జన్మోనలఁ నలుపొదవెఁ నీరుమోయ నానాఁటి కొగిఁ.

వ. ఇట్లచూ్పలెంతరాలు పదినెలలు నిండి యొక్కశుభముహూర్తంబునఁ గుమారుం
గనినంత సేనానినిపాను లందఱును సంతోషసాగరంబునఁ దొప్పదోఁగిరి.

క. సేనానియు డెందమున ననూనానందంబుఁ జెంది నూఱులకొలఁదిఁ
బానంబుఁ జేసె గోవుల మానితమర్యాదులైన మహిదేవులకుఁ.

వ. సుజాతయు నన్నిసువునకు మూఁడవమాసంబు చనుదెంచుటయుఁ దనమ్రొక్కి
కొనిన మొక్కుఁ జెల్లింపఁ దలంచి తత్తత్పదార్థంబులు శిరంబుమీఁద నిడుకొని
యొక్కకేలం గుమారు నెత్తికొని విపినదేవతాలయంబునకుం బోనుచుండఁదదా
యాలంకారార్థంబుగ మున్ను నుపంబడిన రాధయను దాసి పచ్చి యచ్చెరువుగ
నిట్లనియె. ౧౨౭

క. వనదేవత మనపుణ్యమ్మున నట సాక్షాత్కరించె; ముఖసౌష్ఠవ మే
మనవచ్చు, సుజనభావం బెనయించు విలోచనంబు లింతలు తల్లీ. ౧౨౮

క. అనుచుం దత్తనయునఁ గడు వినతశరీర యగుదాసి వితమంతఁగ ను నె
మ్మనము వికసింపఁజేయఁగఁ జనియెం గుడిచెంత కానుజాతయుఁ బేర్మిఁ.

వ. చని యటమున్న దేవళం బధిష్ఠించి యున్న సిద్ధార్థుం గాంచి దేవతాభ్రాంతిం
జేసి తత్తత్పదార్థంబు లతనిచెంత డించి నినువుం బొనిసచేతి కందిచ్చి సాష్టాంగ
ప్రణిపాతం బొనర్చి యిట్లనియె. ౧౩౧

ఉ. శీర్షికల గేస్తునింటికిఁ బ్రసిద్ధివహింపఁగ వచ్చి వంధ్యనై
వేఁకటి రాక దానఁ బలవించుచు నీకయి మ్రొక్కుకొన్న యీ
నాకు మహోపకారము నొనర్చితి వీవు దయోదయమ్మునన్
లోకనుమమ్మ నాయిడిన గవ్యఘృతంబును బొయసంబునుఁ. ౧౩౨

వ. అని వేఁడికొనిన నళినాయావివశుండగు సిద్ధార్థుండు మాఱాడక యవియన్నియు
భుజించి తద్దత్తమ్ములగు పరిమళద్రవ్యంబు లాఘ్రాణించి తత్త్వవిచారార్థం బింత
కమున్ను గడపిన దివారాత్రంబు లన్నియు స్వప్నానుభూతంబులపగిదిఁ గన్పట్టు
డు నిరంతరోత్సాహబలసంపన్నుఁ డగుచు, నాసమర్పించిన మ్రొక్కు యథో
క్తముగఁ జెల్లెఁగదా యను నానుజాత కిట్లనియె. ౧౩౩

క. ఈ విభుడు నాకొసంగిన యీవస్తువు నే రజేమి యెఱిఁగింపుము నీ
కావించిన విధమే యని నావుడు నిట్లనియె సతివినయమున సతియున్. ౧౩౪

సీ. మామండఁ గల వండ మంచి గోవుల సుదుగ్ధము లేఁబదింటికిఁ బ్రోవఁబోసి
వానిక్షీరమ్ములు పంచవింశతిగోవులకుఁ బోసి వానిపాల్పదియుఁ దొండు
ధేనువులకుఁ బోసి వాని పాల్తోషడ్డవమునకుఁబోసి యవ్వానిపాలు
పరిమళద్రవ్యసంభారమ్ములతోడఁ గలసి పైఁడిగిన్నెఁ జొనిపి పదపడి

తే. గీ. సరసచందనపటసికాష్ఠములమంటఁ
బ్రాఁగఁగాఁజేసి యందు ముక్తాఫలములు
వోని తెల్లనిబియ్యమ్ము వోసి పంచ
దారతోఁ వండినట్టి యోదనము తల్లి ! ౧౩౫

వ. ఇట్టిదియ మున్ను నాప్రొయ్యికొనినయది; నిక్కంబుగ వనదేవత వైతివేని దాసు
రాలనగు నాప్రొయ్యిక్కు లందికొని ననున్నం గృతార్థత్వమొందింపు మని కలతెఱుం
గెఱుంగక భక్తిపరవశయై ప్రార్థించు నాసుజాతం గాంచి యతండు. ౧౩౬

క. ముసిముసినగ వొలయఁగ నన్నిసువు శకీరఁబుఁ గేల నిమురుచుఁ దలపై
ముసుఁగుం దీసి 'చిరంజీవ సుఖీభవ' యంచుఁ బ్రియముపడి దీవించెన్. ౧౩౭

వ. ఇట్లు దీవించి 'తల్లీ! యేను వనదేవతను గాను; శుద్ధోదనుండను నొకరాజకుమా
రుండ ననుచుఁ దనవృత్తాంతం బెల్లఁ దెలిపి వెండియు. ౧౩౮

తే. గీ. క్రమముగా నైకజంతుసారంబుకతన
నీపదార్థంబు రుచ్యమై యెసఁగినట్లు
నైకజన్మంబు లెత్తి యనంతరంబ
జీవుఁడును ముక్తియను ఘనస్థితికి వచ్చు. ౧౩౯

వ. అనుచు నీవలనం దెలియనయ్యెఁ; నిట్లూరకయ జన్మంబు లెత్తుచున్నంతన జన్మసా
ఫల్యంబు గలుగునో, లేక జీవించియుండియు భూతదయ మున్నగు ధర్మంబులు
కలిగియున్నం జాలునో యనియు నీవలనం దేటపడఁజలసిన యంశంబు లియ్యవి
సావధానంబుగా నానతీయవలయు ననుడు సుజాత యాతని కిట్లనియె. ౧౪౦

తే. గీ. నేను మూర్ఖురాల నీయడిగిన యర్థ
ములకు నుత్తరంబు మొద లెఱుంగ

నాయెఱిఁగినంత నాచేయునంతయుఁ
జెలియఁజేతుఁ దేట తెల్లముగను. ౧౪౧

తే. గీ. అనుదినము వేగ లేచి, సత్యస్నాపూర్వ
దేవ్ర నెదలోనఁదాటించి, తివిరి పతికి
నలయు నప్రమత్త సల్పుచు పస్త్రీవినుల
నిరత మెనరింపఁజేతు బానిసలచేత. ౧౪౨

వ. వాపీకూపతటాకమ్ములు త్రవ్వించుటయు శివాలయంబు గట్టించుటయు నగ్రహా రంబొసంగుటయు ధననిక్షేపంబును వనప్రతిష్ఠయుఁ గృతిగ్రహణంబును బుత్ర ప్రాప్తియు ననువవి స్వర్గప్రాప్తి సాధనంబు లని యాగమంబుల నొడువంబడు నట్లగుట మత్పతికి స్వర్గప్రాప్తి సాధనీభూతుండగు నిక్కుమారునిం గాంచుటకు ననేకదేవతారాధనంబులు గావించితి; పరలోకసౌఖ్యంబులకెల్ల కుమారుండు మూలం బని యాగమరాద్ధాంతంబు; దేవతలతోడ సంభాషణాదులు గలిగి మంత్రములు నేర్చిన మహానుభావులకన్న నెక్కుడుగఁ దనియుఁడానఁ గాని కతమ్మున నాకుఁ దత్కృతంబులగు గర్భమ్ములయందు విశ్వాస మధికంబు;మంచి చెట్ట లొనరించిన వారికి మంచిచెట్టలు గలుగు నని నాయెఱిఁగిన తెఱంగు. ౧౪౩

క. యాదృశబీజము నాటినఁ దాదృశవృక్షంబు వొడము తప్పు; కటు లసూ
యాదయలవలనన యసూయాదయ లుదయించు నేరికైనం జగతిఁ. ౧౪౪

క. దైవము ద్రోసిన పగిదిం జూవున్నదియే సమస్తజంతువులకుఁ గాఁ
గావించు పుణ్యపాపము లేవానికి నేని నూరకేపో వెపుడుఁ. ౧౪౫

న. ఒక్కయవబీజంబు భూమిపై నాటిన నయ్యది నశించియు ననేకయవబీజమ్ముల నుదయింపంజేసిన పగిది నీ జన్మంబు నశించియు ననేకజన్మంబులకుం గారణంబు గాఁగల; దదియుం గాక జీవించియున్నకొలఁది దుర్భరంబులగు కష్టపరంపరలు తండోపతండంబులుగా వచ్చుచుండెడి నని మఱియును. ౧౪౬

క. పతిమున్న బొంది విడచినఁ జితిలోఁ బడి యేను మేన్ త్యజించి యతనికిఁ
గతిఁ గావించెద నుత్తమగతికిం బతులకును సాటి లెగతులు దలంపఁ. ౧౪౭

క. మాకన్న మున్ను చిడ్డఁడు చాకుండఁగ వలయుఁగాని చచ్చిన యెడలఁ
మాకొచవు దుఃఖవారిధి కేకరణిం దరణిగల్గు నిద్ధచరిత్రా. ౧౪౮

క. కావున నామన మెన్నఁడుఁ జావునకై వెఱువ వనఘ! సరిగా జన్మం
బీనరున దుఃఖి మేది సుఖాపిర్భావమున నరగ వయ్యెడు నాకున్. ౧౧౯

క. రిక్తులపై దుర్భిషయూనక్తులపైఁ గష్టపడెడు సంనాడులపై
నక్తందివంబుఁ గపణాసిక్తత జాలినడు నాదుచిత్తం బనఘా. ౧౨౦

క. అపకృతి యొనరించినయపనియును సుపకృతి యొనరించుచుంటియును సత్కృతులం
దపియింపుట గోనగు పుణ్యాపరంపర నాయొనర్చెఁబ్టిది తలఁపన్. ౧౨౧

వ. కావున నాకు వచ్చెడిదంతయు ననుకూలంబుగనె పరిణమించుచున్నదని నొడువు
సుజాతం గాంచి సిద్ధార్థం డి ట్లనియె. ౧౨౨

క. నీయుపదేశము గడుభద్రాయితమై మదికినచ్చెఁ దల్లీ పెరిమన్
నీయంతవాని నన్నుం జేయుము దీవించి గృద్ధిఁజెందెద వీవున్. ౧౨౩

వ. నావుడు నట్లు దీవించినంత నమ్మాయాదేవీనందనుండును నాయమ్మను వీడ్కొల్పి
యచ్చోటు కదలి శలనిటపసమాకులమ్మును నిరంతరచ్ఛాయావలితంబునగు నొక
వటవిటపి చెంతకుం బోయి తచ్ఛీతలచ్ఛాయ నధిష్ఠించి యున్నంత. ౧౨౪

మ. లతలెల్లన్ వెదచల్లె నొప్పుగతిఁ బూలన్ వన్యసత్వంబు లా
దృతి ననోన్యవిరోధముల్ విడచి మైత్రింబూని సిద్ధార్థు స
న్నుతికిన్ వెచ్చి మహానుభావుఁ డితఁడే మాన్యుం డటంచుం గడుం
గుతుకంబొప్పఁగ నేవఁజేయుఁ దొడఁగెన్ గూర్మిత్వమున్ మానుచున్, ౧౨౫

వ. ఇక్కారణి సిద్ధార్థుం డుండునెడ. ౧౨౬

క. ఆకాశ మెఱ్ఱవడియె, దివాకరుఁ డస్తంగతించెఁ, బక్షులు వృక్షా
నీకములఁజేరెఁ, గ్రమముగఁ జీఁకటియు న్నేల నాల్గు చెఱఁగులు మూసెన్. ౧౨౭

క. తనకున్ లోఁగక భూవరతనయుఁడు నిర్వాణకాంక్షఁ దపియించుచు నుం
డినఁ గన సైఁపని వెడవిల్తునకుం గడుకొనియె బిట్టుమఖుం బంతన్. ౧౨౮

వ. ఇట్లు చింతించుచున్న మదసునికడకు విభ్రమచర్వహర్షాభిధానులగు నతని కొడుకు
లును బ్రీతితృష్ణారతులను గూఁతులును వచ్చి సీవికారంబునకుఁ గతం బేమని
యడుగ నాతం డిట్లనియె. ౧౨౯

మ. అకటా! యీమని ధైర్యమూని మన భృత్యనాథితముం గెల్చి మా
మకకీర్తిం దఱిగింపఁబూనె; నితఁ డిమ్మాడ్కిం గురుజ్ఞావన

ర్తకుఁడై లోకమువాఁ డుక్తితరుణీరాజ్యంబు నేలించినన్
వికలంబై మనవంశమే యడఁగు నానిం గూర్చి చింతించెదన్. ౧౨౦

క. ఈతండు జ్ఞానియయి లోకాతీతుఁడు కాకయున్న యడఁపన్నాలయమున్
ఖాతాస్మదీయబాహాపాతంబున నేతదీయపటుధైర్యంబున్. ౧౨౧

వ. అని సాహసిక్యంబుఁ దెచ్చుకొని. ౧౨౨

మ. రతిపార్శ్వంబునఁ, గేల నిక్షుధనువున్, రాజీవముఖ్యాశుగ
ప్రతతుల్ కక్షమునం జెలంగఁ, దరుణీవారంబు కీరంబులుఁ
శతసంఖ్యంబుగ వెంటరా, సొబగుటంచల్ నెమ్మొలున్ నాట్యసం
గతులం జూపఁగ నేగుదెంచె నట కక్కాముండు రామాకృతిన్. ౧౨౩

క. చనుదెంచి ధనువు సజ్యం బొనరించి కరంబునం దొకుగార్శుగమున్
గొని మునినిం గని యిట్లనియెను నేత్రము లెఱ్ఱఁబాఱ యింతింతలుగన్. ౧౨౪

శా. ఓరీ, క్షత్రియపోత! ముక్తిఁ గనఁబో నుద్యోగమున్ మాని యిం
పారం గోరు మభీష్ట మిచ్చెదను ధర్మాసక్తి వర్జింపుమా
నారాచం బిది మేనిమీఁదఁ బడెనే నాశంబుఁ గావించు నీ
ధీరత్వంబును నైష్ఠికత్వమును ఖ్యాతి న్నీతియున్ జాతియున్, ౧౨౫

ఉ. పుట్టితి వార్యపూజ్యమగు భూవరవంశమునంగు ముష్టిఁజే
పట్టుట ఖ్యాతియా! ప్రజల పాలనఁజేయుట ఖ్యాతిగాని; యి
ప్పట్టున నైన నాపలుకు పల్కులు సుంత శ్రవోయుగంబునం
బెట్టుము, పెట్టవేని మదిబీరము ధైర్యముఁ గాచుకొమ్మిఁకన్. ౧౨౬

క. అనుచుం బాణముఁ జాపంబునఁ దొడి కన్యలును సుతులు ముందఱి నల్లా
డ నిభృతలక్ష్యుండై వదలెను బ్రత్యాలీఢపాదలీనుం డగుచున్. ౧౨౭

క. వదలినశరమునకుఁ ధృతిఁ జెదరక కీడ్వడక వికృతిఁజెందక లోనం
బదరని శాక్యకుమారుని మది కచ్చెరువంది కుంది మదనుం డంతన్. ౧౨౮

చ. వలిమలరాచబిడ్డయగు పార్వతికై మును శూలిచిత్తమున్
గలఁచిన బాణమున్ సరకుగైకొనఁ డక్కట, నేను శంకరుం
గెలిచినవాఁడఁ గానొ! యిది కీడ్వడఁజేసినయమ్మ్మ గాదొ! నా
బలము కృమింబుగాఁ దఱిగి పాడ్వడెనో! యని లోఁ దలంకుచున్. ౧౨౯

తే. గీ. కుసుమశరములు సరకుగాఁ గొనఁడితండు
రతియుఁ జాలదు వీని సంకంపమునకుఁ
గాన భూతగణమునకు లోనుజేయ
గెలుచు నవి యంచుఁ దన భూతకులను దలఁచె. ౧౭౦

సీ. తలఁచినయంత గదాప్రాసవగశర్ప్రముఖనైకాయుధాళి లగుచు
నైకంబులైన యాననములు నైకంబులైన చేతనులుచు నైకములగు
రూపులు గల్గువాకునునగు భూతభృత్యులు వేనవే ల్గచ్చి యుత్సుకులయి
క్రూరమృగంబులై కొందఱు వడగండ్ల కొండలు గురిపించి కొంతమంది

తే. గీ. కొండచిలువలుగా వచ్చి కొంతమంది
కుంభభృష్టులు గురిపించి కొంతమంది
కుజములఁ బెఱికి వైచుచుఁ గొంతమంది
యేఁచి బాధించి రా శాక్యనృపతినూఁజు. ౧౭౧

తే. గీ. ఇట్లు భూతగణంబు లనేకగతుల
బాధ నేయఁగ శాక్యనృపాలసుతుఁడు
భయముఁ గాంచక ధైర్యంబు పాటుచెడక
సంచలింపకయుండెఁ గాష్ఠంబుపగిది. ౧౭౨

క. తనచేయు కితనమార్గంబునఁ బడని మునీంద్రుధైర్యమున కెటు భంగం
బని యెంచు మన్మథుఁడకున్ వినఁబడె నాకస్మికముగ వింటిం బలుకుల్. ౧౭౩

శా. ఓకీ, మార! యిఁకేల మానుమురా, నీయుద్యోగ మీమాత్రమే
చారంబుం దెగఁదీయ నీతలఁపు? విజ్ఞానంబు నానాభవో
దారంబై ఘటియించె నీతనికి; సూర్యాచంద్రమోవహ్నులుం
బారావారము లాఱుఁగాని చలియింపం డీతఁ డింతేటికిఁ. ౧౭౪

సీ. అజ్ఞాన మనియెడి యంధకారంబేర్చు రత్నప్రదీప మార్పం దలంపె
దుర్బోధమను రవికోత్యంబుఁ దొలఁగించు పారిజాతంబుఁ గూల్పం దరంపె
కుమతంబులను గరాజములను బెకలించు భద్రనాగంబుఁ జంపం దరంపె
జీవహింసాదావపావకంబు హరించు పటువారిదంబు రేపం దరంపె

తే. గీ. నీ తలకు మించిపోయినకీర్తిఁ జేయఁ
బూనుకొంటివి, నీబుద్ధి బూదెగాను!

భాగ్యగతంబగుకీర్తియు భంగపఱుపఁ
డగునె, చాలింపు మీపాడు తెగువ మార ! ౧౭౫

శా. అంత న్మారుఁడు, బుద్ధుఁ డీజగమునం దజ్ఞానముఁ మాపి తా
నెంతే జ్ఞానలతఁ నిగుడ్చు, నిఁక నేనేరీతి నిం దెందు ప
ర్తింతుఁ ? జ్ఞానుల కీపరిచారములు విందే ? దీనికి న్మాఱు గా
వింతుం గాక యటంచు శత్రుగణముం బ్రేరేఁపెఁ ; బ్రేరేఁపినఁ. ౧౭౬

క. చెలరేఁగెడి యీర్ష్యల నిమ్మలఁ గామక్రోధలోభమోహాదులు ధీ
లలితుఁడగు బుద్ధునకు నాసలుగొల్పి కలంపఁజొచ్చె స్వస్వోచితిగఁ, ౧౭౭

ఉ. కోరికవుట్టుఁ, గోపిత మొనఁగూడు, దురాశ జనించు, లోన నే
పారు మదంబు, ఖేపొదవు, నంతన పంతము హెచ్చు ; దుస్థితిం
జేరఁగనీని యమ్మహితు చిత్తమునం దిటులై న నన్యు లె
వ్వారు జయింపనేర్తు ? రరివర్గ మెదిర్చి కలంపఁ జొచ్చినఁ. ౧౭౮

క. పదపడి యీతం డిది నెమ్మది నెఱిఁగినవాఁడుగాన మఱుపుఁ గనక దు
ర్మదమగు నరివర్గంబుం బెదరించి కలంప నదియు భీతిలి యేగెఁ. ౧౭౯

వ. పిదప నహంకారమ్మును మాయయు సాహసికత్వంబును జిగీషయు గర్వంబును
నవిద్యయు లోనుగాఁగల దుర్గుణమ్ములు స్వస్వరూపంబుతో నెదుటంబొడకట్టి
బుద్ధిం గాసిపెట్టినను నతండు నిర్వికారుండై యుండి. ౧౮౦

సీ. అంధకారముభంగి నావరించెడి మాయ కినుమంతయైనఁ జోటీక కలఁచి
పృథ్వీధరముభంగి పెచ్చుపెరుఁగు నహంకారంబునకు లోనుగాక మిగిలి
కారుబెబ్బులికీతిఁ గదియు గర్వమున కావంత యేనియు లోఁగ కట్టె తఱిమి
కడలి పోలికఁ బొంగుఁగను జిగీషాపిశాచము కంటఁబడక వంచన ఘటించి

తే. గీ. యధికవిజ్ఞప్తి నెసఁగు సిద్ధార్థు నెదుట
నంగనల రంగులును నయ్యనంగదేవు
సంగతులుఁ గోకిలాలాపభంగులును బె
డంగుఁ గనలేక యూరక డంగువడియె. ౧౮౨

వ. అంత మగనుండును. ౧౮౩

చ. నుచిరకృశాంగియౌ నల యశోధర పుత్రునిఁ గట్టుమందుఁ దా
లిచి, 'నను వీడు టొప్పగునె ? లేమ, ననాథ ననాదరింతురే ?

విచికిలగంధు లీవిరహావేదనకుం దగువాఁ,' యంచు నే
డ్చుచుఁ దనుఁ జెంచుభంగి నృపసూనుని కట్టెదుటం గనంబడెఁ. ౧౨౩

క. కనుపట్టిన నివియెల్ల మఱునిచెయ్యాఁ యంచు లోనరోయుచు బుద్ధుం
డనుమాన మొకించుకయును గనకుండెఁ; వికార మెట్లు ఘనులకు నొదవున్ ! ౧౨౪

వ. ఇట్లు మదనోద్యోగంబు విఫలం బగుటయు. ౧౨౫

ఉ. మాయ యఁ దెంతకేని నపమానముగాఁ దన కెంచి మోఁప నా
త్యాయతమైన వృష్టి భయదమ్ములు గర్జితముల్ చెలంగఁగాఁ
వాయు వమేయమై విసరఁ, బాదపముల్ ధరఁగూలఁ గల్పనం
జేయుడు నాతఁ డెయ్యెడ వసించునొ యయ్యెడ కెక్కఁ దద్దియున్. ౧౨౬

క. పదపడి దిక్కులు తెల్విం బొదలెన్ ధర నిర్మలత్వముం గనెఁ గడు మే
లొదవెన్ సత్వములకు దివ్యదృష్టి యుదయించె నంత నయ్యనఘునకున్. ౧౨౭

వ. ఆ దివ్యదృష్టికతన నతని కెదువందలయేఁబది జన్మమ్ములందలి తనవృత్తాంతం బెల్లఁ
గన్నులకుం గన్పట్టుటయేకాక పూర్వపూర్వకృతసుకృతదుష్కృతంబు లుత్తరో
త్తరసుఖదుఃఖ కారణంబు లని తెలియంబడియె; నంతఁ బ్రతిమనుజునకు యోగా
యోగంబులకుఁ బురాకృతంబ కారణం బని యెఱింగి సంసారంబు కదళీగర్భని
స్సారం బని తలపోయుచు ననంతమ్ములగు లోకంబులును సూర్యాదిగ్రహమండల
విశేషంబులును వానిగతులును వీచీతరంగన్యాయంబునం బొదలు ననియుఁ, వీని
కన్నిటికి నొకమహాశక్తి పట్టుఁగొమ్మయై యలరు ననియు, నయ్యది యిచ్ఛా
మాత్రంబునఁ జీఁకటినుండి వెలుతురును మృతినుండి ప్రాణమ్మును శూన్యత నుండి
పూర్ణత్వంబును నరూపంబునుండి రూపంబును గల్పింపఁ జాలు ననియుఁను, నీయ
ర్థంబున కొ ననువారలును గా దనువారలును లే రనియు, నిదియే సర్వోత్కృష్టం
బనియు, వికారశూన్యం బనియు, సృష్టిస్థితిలయంబులకుం గారణీభూతం బనియుం
దెలిసికొని ప్రతిమనుజుండును బ్రతికినన్నాళ్లు చిన్న పెద్దలను భేదంబును జా
తిగుణక్రియాభేదంబును దలఁపక ప్రాణిహింస పర్జించి సర్వసమత్వంబుఁ గాంచిన
నుత్తమజన్మంబు లభించి క్రమంబున నిర్వాణమను నుత్తమపదంబు నొందునని
యుం గనిపెట్టె. ౧౨౮

క. నాలవజాముఁ ధరోర్మిన్మాలన మొనరించు పాపమున దుఃఖిభరం
బేలీలఁ జెలఁగునో తా నాలోకముఁ జూచె నిశ్చలాత్మ్యం డగుచున్. ౧౨౯

సీ. పెరుగుట తఱుగుట ప్రీతి యసూయయుఁ గర్ప్పత దుఃఖంబు గారకత్వ
మాదియౌ సంగతు లలవమునంతకు జన్మరాహిత్యంబు జనుఁడు గనఁడు;
మఱియును సుఖదుఃఖమయమగు సంసృతి యా నాఁ యని తెలియంగలేని
వారికి ముక్తి చేకూరదు; మాయావిలసనంబు మొదటికిఁ గసిమసంగి

తే. గీ. జీవితేచ్ఛఁ ద్యజించి యాశించు ముక్తి
నెవఁడు వాని కొదవు దివ్యదృష్టి; దానఁ
జేసి యఖిలంబుఁ దెలియు సుస్థితియుఁ గల్గు
నింత నిజమని బుద్ధున కెఱుకపొడమె. ౧౯౦

వ. ఎంతదనుక మనుజుం డీమాయ జయింపకుండు నంతదనుక వాంఛామూలం బగు తృష్ణయు భోగమ్మ్రను స్తోత్రిపేర్మియత్సంబు యశోలిప్సయు నధికారశూరతయు జిగీషయు నహమికం మమేచం అను నహంకారంబును బర్మితుపెరువున్నకై పడు పాట్లును లోనుగాఁగల విషయాభిలాషంబు మెడఁబడుచు నసయుచుండు. బుద్ధిమం తుండు పరిభ్రమింప, కనంతంబులగు జన్మబంధనంబులను పడుగుతో మనోవాక్కాయ క్రియలను మేకను గలిపి యల్లఁబడిన జన్మపటంబు శుద్ధం బొనరించుకొని, పూర్వ పూర్వాహనావళంబగు నుత్తరోత్తరజన్మంబులను బొందుచుఁ, దుదకు జన్మసం పూర్తిఁ గావించుకొని, మాయాతీతుఁడై, శరీరస్కంధమ్ములకువేఱై, యుపాదాన బంధంబులం బట్టువడక, కాలచక్రాసర్తంబునందిరుగుడుపడక, సుస్థుండు మేల్కొను తెఱంగునఁ దెల్వొందించి, యనిర్వాచ్యంబును నానందమయంబును బాప రహితంబును నిర్వికారంబునగు నిర్వాణపదవిఁ బొందునని కృతనిశ్చయుండై పరమానందంబగు నిర్వాణపదవి యధిష్ఠించి యున్నంత. ౧౯౧

తే. గీ. అరుణుఁ డుదయించె, నాతని కిరణములకుఁ
దారలన్నియు వెలవెలఁ బాఱిపోయెఁ,
గొండలం దెల్లయెడల నీరెండపరిబలెఁ
గమలకుట్మలములకు వికాసమొదవె. ౧౯౨

సీ. పచ్చికపట్టైనవేబడు నుంచుబిందువుల్ వజ్రికకలపరిభ్రాంతిఁ జేసెఁ
బృథ్వి నెల్లెడఁ గాంతి విస్తరింపఁగఁబోచ్చెఁ గెంజాయ వేఘపజ్జ పయినెగడెఁ
దాళద్రుపత్రిమల్ తళతళమీఱు బంగారు చామరములసొరుఁ దాల్చె
హరిణంబు లాదిగా నతిసాధుశాంతువుల్ కృత్రిమముగామేల్కాంచఁగాఁ దొడంగ

తే. గీ. శుకపికాదికసర్వపక్షులును నిదుర
లేచి సూర్యుని వినుతి సల్పెడు విధమునఁ
గూయ మొదలిడె నంత నర్కుండు వొడిచె
దిక్కులం దంశకంశకుఁ డెల్లఁ జెచ్చె. ౧౯౩

క. అనాఁటి సుకృత మేమనఁ గానఁగ, మది నెల్లరకు వికాసము ప్రబలెన్
శ్రీనెగడి రెల్లవారును జ్ఞానోదయ మతని మదికిఁ గలిగిన కతనన్. ౧౯౪

సీ. వర్తకు లొక్కొ సంబు వర్జించి తూఁచిరి వస్తువెల్లను దొంగతెనము మాని
రనిసేయువారు తా మంతతో విరమించి రాధివంతులబాధ లడఁగఁదొడఁగె,
గటికవాండ్రును గత్తిఁ గడకొత్తి గ్జ్ఞానులకునెల్ల జ్ఞానవిలసన మొదవె
రోగులెల్లరును నీరోగులై చెన్నారి రెల్లజంతువ్రులకు నెలమి వొడమెఁ

తే. గీ. జచ్చిపోయెడి వారలు సయిత మతని
జ్ఞానలవ మింత సోఁకిన కతననో య
నంగ విస్మితవదనులై యులరి రది; యి
ది యనఁ నేటికి సర్వంబుఁ జేటపడియె. ౧౯౫

క. ఆకాశమునం దమరులు మాకార్యము ముగిసె ననుచు మఁటికి సంతో
షైకస్థితి వచియించుచుఁ బ్రాకటముగఁ బూలసోన వర్షించి రొగిన్. ౧౯౬

క. చిరవిరహవేదనాభర పరవశయై పగలఁ బొగులు పావనికి యశో
ధర కానాఁడు హృదబ్జాంతరమున నామోదరసము తానై వొడమెన్. ౧౯౭

మ. పులులున్ లేళ్లను నొక్కఁజో మసలెఁ, బామ్‌ల్ క్రొర్యముల్ మాని యా
డలలన్ వంచి చరించెఁ, గొంగలకు మత్స్యంబుల్ భయంబొంద కెం
దు లలత్తుంగతరంగరింగణములందుం గంతులన్ వైచె, నో
క్కఁగతిం దోఁచెఁ బ్రపంచ మెల్లరకు వక్రిప్రక్రియాశూన్యమై. ౧౯౮

వ. అట్టియెడ సిద్ధార్థుండు బుద్ధుండై.

శా. ఎన్నేఁ జన్మము లెత్తి యెత్తినను నేఁ డంతేసి నీకీర్తిఁ గా
నన్నేర; న్నిను నేఁటికిం దగినికొన్నాఁడన్ భవద్భక్తినో
యన్నా! మామకజన్మకారణ మమాయాచాకచక్యక్రియా
సన్నుండైన శరీరలబ్ధి కిఁక నేసంధింతు నంతస్థితిన్. ౨౦౦

వ. అని యనుకొనుచు నిర్వాణపదారూఢుండై యావటవృక్షంబు క్రిందన ధర్మాసనం
బున నాలుగుసప్తాహంబులు గడపి నానాదిగంతసమాగతులగు నంతేవాసిజనంబు
లకు నిర్వాణసాక్షాత్కారంబు నడుపుచు నాపరిదేశంబు కదా సతతసంసేవ్య
మానపరస్సహస్రజనసమాకులుండై యెడనెడ నగరసల్లీవనపర్వతప్రదేశంబులం బో
ధిసత్వం బుపదేశించుచు విజ్ఞాత లగు నంతేవాసిగణంబుల నుపదేశకులఁగా లాఁతి
దేశంబుల కంపుచుం జనిచని. ౨౦౧

క. మన నగరంబున కెన్నఁడు చనుదెంచునో, తమకు నెపుడు సమయించునొక్కో ?
యని తలఁచు బింబిసారావనిపతిపురి బుద్ధరజనిపతి యుపయించెన్. ౨౦౨

—♦ ఆశ్వాసాంతపద్యములు ♦—

క. ప్రకృతపురాతనకవిరాజకృతాంధ్రకృతిప్రపంచసారస్యమిళ
త్ప్రీకృతీ! సుకృతీ ! మదనానుకృతీ ! కృతిమాన్యకవినోదితసుకృతీ ! ౨౦౩

మ. కవిరాజానుమతప్రచార ! లలితాకారా ! గుణాపార ! సం
దివరాభీష్టుతసైజసార ! స్వకథానీతామృతాస్వాదిమా
నవరాణ్మౌళినుతా! నతార్తిజన! ధన్యప్రాభవా ! రెడ్డిపో
లవరాధీశ్వర ! కృష్ణరాయనరపాలా ! సత్యశీలాగ్రణీ ! ౨౦౪

—♦ సుగంధి ♦—

ధీరధీర! గర్వదూర! ధీవిశాల! శాంతిశూ
రా! రమాకుమారతుల్య! రాజనూయమానవి
ద్యారసప్రసన్నతాంధ్ర తత్కవిత్వకర్తృవా
రా! రసాబుధేంద్ర! కృష్ణరాయభూమిపాలకా. ౨౦౫

ఇది...శ్రీతిరుపతివేంకటేశ్వర ప్రణీతంబైన బుద్ధచరిత్రంబను
మహోపబంధమ్మునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

బుద్ధచరిత్రము

పంచమాశ్వాసము

క. శాంతరసాపూరితహృదయాంతర! కాంతస్వరూపయశఆనీతా
శాంతకృతాకించనతాకృంతన! కవిరాజగేయ! కృష్ణారాయా! ౧

వ. అవధరింపు మనంతరం బట్లు బుద్ధుండు రాజగృహపురంబుం జేరియుండె; నిచటఁ గపిలవస్తుపురంబునఁ దండ్రి శుద్ధోదనుండు. ౨

మ. ప్రతిదేశమ్మును జారులం బనిచియుం బైరాగులం గాంచిన
ప్పు తనూజాతుఁడు వారిలోఁ గలసినాఁడో యంచు వీక్షించియుం
బ్రతివారమ్మును యత్న మెంతయయినంబాటించి పాటించి త
త్థ్సితి యొక్కింతయుఁ గానరామి మదిఁ జింతించుం దివారాత్రముల్. ౩

వ. వెండియు సిద్ధార్థభార్యయును బరమపతివ్రతామణియునగు యశోధర సారె
సారెకుఁ బ్రాణనాథు గుఱించి విలపించియుఁ దూరాగతులగు సార్థవాహుల నడి
గియు నచ్చటచ్చటికి వార్తలు పంపించియుఁ దరువాత నించుకేనియుఁ దదు
దంతంబు గానరామి నిట్లు చింతించు. ౪

ఉ. ఇంటికి నెంత దవ్వయితో, యేగతి మార్పును జెందినాఁడవో,
కంటికి నింత బర్వయితె కట్టిడిమాలవిధాత కక్కటా!
చంటికుమారునైనఁ గనఁజాలు నదృష్టము నోఁచవైతి, వే
వెంటఁ జరించుచుంటివొకొ? వేదన నే నెటు లోర్తు నాయకా! ౫

క. బ్రతికియె యుంటివో? లేదే మృతియేఁ గన్నాఁడవో? మతోమైతివో? నీ
స్థితి దెలియదాయె; నే నేగతిఁ బ్రాణము నిల్పుదానఁ గతినాథ్మకాన్తా. ౬

క. ఈ కపిలవస్తుపురమం దేకచ్ఛత్రాధిపత్య మెనయుక సన్యా
సాకులత శోకమందుట నీకెటు తగునయ్య? ధాత నిర్దయుఁడు గదా. ౭

క. మాయయ్యకన్న వెండియు నాయాసుతుకన్న మఱియు నాకన్న నృపా
లా! యెంతపుణ్యవతియో మాయమ్మకు ధాత మున్న మృతిఁ గల్పించెన్. ౮

వ. అని మఱియు దుఃఖావేశంబు సైఁపఁజాలక, ౯

తే.గీ. శాక్యవంశసంభవుఁడగు చక్రవర్తి
ననఘు నేమంచు నెంచి సన్యాస్యఁ జేసి
యడవి నిడుములు గుడిపించె దకట, ధాత!
యుచిత మనుచితమును మంత యుండవలదె! ౧౦

క. ఇట్టిఁ జింతించుచుఁ గడు నక్కటికం బొలయంగఁ గల్పకల్పను గాఁగన్
గ్రుటిఁ గడపుచు నొకనాఁడెక్కటిఁ జనెఁ బూఁదోటకు మధుకాలమునందున్.

మ. అలరు ల్నారెకు నించు పూఁబొదలయం దందంద విశ్రాంతికై
మలయుం, దానును భర్తయు న్మనుపు సన్మానించు వృక్షాళికిం
దలఁకున్, లోనులుకుం, దిటంబు గను, వంతం గాంచు, శంకించు, లోఁ
బలవించుం జెలికాని చెయ్యులకు నప్పద్మాక్షి విభ్రాంతయై. ౧౨

మ. పదము ల్రోటిల నెమ్మనం బవియ బాష్పపాన్వృతంబై వసం
తదశం జూడఁగనీక కన్నుఁగవ వంతం గూర్చి నెమ్మో న్వడం
కఁ దదాయత్తమనస్కయై యొకట నక్కాంతాలలామంబు గ
ద్గదకంఠంబున నొక్కకాలువదరిం గాలూఁది యూలోలయై. ౧౩

క. మొగమునఁ బడు జడలం దగ నెగఁ ద్రోయుచుఁ గాంతి దక్కియెంతయుఁగృశమై
పొగిలెడి చెక్కుఁ దాదృశమగు కేలం గీలుకొల్పి యవనతముఖియై. ౧౪

సీ. ఉత్సవం బనుచు శాక్యులఁ బోఁడు చాటింపఁ బాటించి నన్నేల పంపెఁ దండ్రి?
పంపుఁగా, కందఱు పడఁతులవలెఁగాక యతనిమానసము నన్నంటనేల?
యంటుఁగా, కాత్మవిద్యాసక్తుఁ డని యెఱింగియు నమ్మహాత్ము నెనయు టి దేల?
యెనసిన నేమి, నన్నెంతేని గారవమ్మునఁజూచి తుదకిట్లు చనఁగనేల?

తే. గీ. చనిన వారలు లేరె, యీసరణి నార్త
లైనఁ దెలియంగ నీతని యట్టివారు
గానఁగారారు గాని; యే గడచు పెట్టు
లీవియోగాబ్ధి? దుర్యోగ మెట్లు తప్పు? ౧౫

చ. అనీ పలుమాఱు నెమ్మనమునందుఁ దలంచుచు మిమ్ను మన్ను నో
క్కొ నియతిగా నఱుందురుచుఁ గాంతుఁడుఁ దానును మున్ను పేర్మి నె
క్కొనఁగ వసించినట్టి సుమకుంజములం గనుఁగొంచు 'నక్కటా'
యనుచుఁ బురాకృతం బనుభవైకవినశ్వర మంచు నెంచుచున్. ౧౬

వ. పశ్చాత్తాపాతిరేకమ్మున మణీమయమ్మును సిద్ధార్థుండు తనకిచ్చినదియు నగు,
మేఖల కేలం గొని పతి లేచిపోయిననాఁటి రాత్రి నుద్దేశించి. ౧౭

మ. అకటా! కృతఘ్నమ మింతయే నెఱుఁగ కన్యాసక్తుఁడుంగాక ని
ర్వికలంబైనమనంబుతోఁ ననుఁ గడుం బ్రేమించి నిద్రించు నా
యకుని న్నాదగు పర్యంకనుండి యెడసేయం జాలి తో రాత్రి! జా
లికి దూరంబగు టేరికేనియును మేలే, చాలు సుశ్లీలినీ. ౧౮

వ. అని నిందించి యంతంబోక కొమరుం డగు రాహులుం గూర్చి ౧౯

మ. కొడుకా! యెంతటి గుర్భ్మహూర్తమున నాకు నీవు గర్భంబునం
బడితో, నాఁటి నిశీథమంద జనకుం బైరాగిఁ గావించి పె
క్కొడుమ ల్పొందఁగఁ జేయుచుంటి వకటా! యేమందు నీచంద, మె
వ్వఁడు తండ్రి న్సుఖపెట్టు వానికిఁ గదా వర్తించుఁ బుత్రుం డనక! ౨౦

చ. అని పలుమాఱుఁ గల్లి వడునార్తి యొకించుకయేని బాల్యవ
ర్తనుఁడగు రాహులుం డెఱుఁగరాని సమీపమునం దెలర్చు పూ
లను దగఁ గోసి తెచ్చి మిగుల వ్యగలం దగులంగఁ జేయఁ గే
ల నిడుచుఁ గేరుచుం దుముకులం గొలుపుక, శిశు వే మెఱింగెడుక. ౨౧

వ. అట్టియెడ వెండియు నయ్యశోధర శోకావేశంబున నలుగడలం దిలకించి. ౨౨

చ. అనని సమస్తముం దిరుగు హంసపతంసములార! మేటి జ
క్కవకవలార! నా యెఱుకఁగాంచి చరించు పికమ్ములార! కో
రవరములార! యెంగ దయిన రానుతు జాడ లెఱుంగఁబచ్చెనే
నవసరముం గ్రహించి ననునాతనికి న్వచియింపుఁ డొప్పుగన. ౨౩

మ. నుతుఁ డేడేండ్లవయస్సువాఁ డనియు నింజూడ న్మనంబందు బ
ల్కుతుకంబారఁగ నున్నవాఁ డనియుఁ గోర్కిల్మిన్ను ముట్టంగ నీ
సతియై నట్టి యశోధరాతరుణియుం జాలేక పాణ్యావశే
షితయై యాగతి నిల్చియున్న దనియు న్వీక్షుంబ సంపందగున. ౨౪

వ. అని యిట్లు పరిపరివిధంబులం బలవించుచుఁ గొందలమందు నయ్యశోధరపాలికి నెచ్చెలు లరుదెంచి యిట్లనిరి. ౨౪

తే. గీ. హస్తిపురినుండి యియ్యెడ కరుగుదెంచి
నార లిరువురు వర్తకు, ల్వారిపేర్లు
త్రిపుషభల్లూకులఁట, సర్వదేశములు చ
రించునెడఁ గాంచిరఁట శాక్యనృపతనూజు. ౨౫

వ. వార లిరువురు మన కోట దక్షిణద్వారంబున విడిసియున్న వార, లో దేవీ! యంద మగు సరిగంచు దుప్పట్లును మంచికత్తులును బిత్తలపాత్రములును దంతపుసస్తువులును నుగంధద్రవ్యములును జిత్రచిత్రమ్ములగు పటములును నమ్మఁదెచ్చి రని మతియు నిట్లనిరి. ౨౬

ఉ. దీనికి నేమి గాని విను దేవి! భవత్పతియుఁ నృపాత్మజు
న్మానుగఁ జూచి వీరలు నమస్కృతి సల్పితి మంచుఁ జెప్పి, రా
జ్ఞానధనుండు జ్ఞానులకు సైతము జ్ఞానము దెల్పుచుం గృపా
నూనతఁ బూని పూజ్యుఁడయి యున్నవిధమ్మును జెప్పి రచ్చుగన్. ౨౭

క. ప్రకటగతి బుద్ధుఁ డను సార్థకనామము పూని యిద్ధరన్ దానెంతే
నకలంకబుద్ధి లోకోపకృతికిఁ జరియించుచున్నవాఁ డఁట, తల్లీ! ౨౮

క. అని నెండియు నాపెకు నిట్లని 'గోవనజాయతాక్షి! యతఁ డిచ్చటికిం
జనుదెంచు నై శ్వళమ్మనియును జెప్పిరి యెంతనిక్కమోయది' యనుడున్. ౨౯

మ. పరమానందపరీతయై మనము డాఁపనాఁగి వేగ న్యశో
ధర 'యీవర్తకుల న్నగౌరవవిధుల్ దైవాఱ నాయొద్దకు
న్నరవిం దోడ్కొనిరండు, రాకొమరు సచ్చారిత్ర మాలించి, వం
దురుకర్ణమ్ములకున్ రసాయన మొనర్తుం, జింత లిం కేటికిన్. ౩౦

క. వారలు కోరుకొనిన బంగారము రత్నములు గాన్కఁగా నిచ్చెద, మీ
కోరినయవియును మీకుం గారవమున నిచ్చి పుత్తుఁ గా చెలులారా.' ౩౧

వ. నాపుడు నెచ్చెలు లేగి యాసార్థవాహుల రావించుటయుఁ దెరచాటుగ నిల్చి యుండి యాయశోధగయు. ౩౨

ఉ. ఓయనఘాత్ములార పరమోపకృతిం బొనరించుచుం జగం
బేయెడ నిల్లుగాఁ దిరుగు నీనృపనందను చందమెల్ల నా

యాయెడఁ గాంచి యాయెడకు నమ్మహనీయుఁడు వచ్చునంచు మీ
రే యిటఁ దెల్పినార లఁట, యాయది సత్యమకా వచింపుఁడీ. ౩౩

వ. నావుడు నందుఁ దిగ్విపుషుండమవాఁ డిట్లనియె. ౩౪

శా. తల్లీ! యయ్యమలాత్ముఁ జూచితిమి, తత్పాదద్వయి న్యక్తి సం
ధిల్ల న్మ్రొక్కితి, మగ్గురం డఖిలపృథ్వీనాథమాళిస్థలా
తుల్లక్ష్మీచితాంగుఁ డై సుఖముగా బోధ్యాహ్వాయమ్మ న్నము
ద్యల్లీలమ్మను నైన మట్టికడ బుద్ధత్వంబుఁ జెందెం దగన్. ౩౫

వ. అవ్వటవృక్షంబు మగధదేశమ్మున ఫల్గునీనదియొడ్డున గయానికటమ్మున నున్నయ
ది; యమ్మహానుభావుం డెల్లరకు విన్నాణంబు తేటతెల్లంబుగ బోధించుచు వనేక
జనానుగమ్యమానుం డగుచు మహోన్న తానందపదవియం దున్నవాఁ; డింతయేల,
గాలివెంట జీర్ణపత్రంబులకేనియు గోపాలునివెంట గొఱ్ఱెలమంద కేనియు యుగ
పద్గమనం బలవడకుండుఁ గాని యమ్మహాత్ముఁ డెనువెంట నెల్లజనులకు యుగపద్గ
మనం బలవడకుండ దని మతియును ౩౬

క. తొలకరినానలకు న్మ్రుంగల నాతం డిటకు వచ్చుఁ గలకంఠీ! నా
పలుకులు సత్యము లింపుం గలుగ దసత్యంబు నీవు గాసిలకు మిఁకన్. ౩౭

చ. అనుఁడు యశోధరాబ్జముఖి యంపనిమ్రోనిఫలంబు చేతికం
దినగతి సంతసించుచు మది న్మతి కోరకు లెన్నియేని నిం
పున ఘటియింపఁ దన్మయతఁబొంది పొరింబొరి మూర్ఛచెందె; నం
గనలకు నింతకంటె సుఖకాలము వేఱొకఁ డెందుఁ గల్గునే. ౩౮

వ. ఇట్లు పరవశయై తనంతన తెలిసి వారలఁ గాంచి మేదురం బగు నాదరంబున
నిట్లనియె. ౩౯

క. అనఘాత్ములార! జ్ఞానము జనియించె నతనికి ని వెనం జెప్పితి, నే
యనువున నాసంగతి మీకు నెఱుంగంబడియె నాకుఁ గొంచక చెప్పుఁడా. ౪౦

వ. నావుడు భిల్లూకుండను వాఁ డిట్లనియె. ౪౧

చ. ధరణి వడంకె వాయువులు తద్దయు భీతియెసంగ వీచెఁ బె
వ్వాఅదలు వచ్చె, నన్నియును జ్ఞానము నీపతి కబ్బుటోర్వ క
మ్మరుఁ డొనరించు చెయ్యు లని మాకు వినంబడెఁ; దానఁ జేసి మే
మురిగి సమాధినిశ్చలు మహామహుఁ గంటిమి మట్టిచక్కటిన్, ౪౨

వ. వెండియు నమ్మహాత్ముఁడు పరిభాతమ్మునఁ బూర్వమ్ముకంటె శతగుణమ్మగు తేజ మ్మునఁ బద్మబంధుం డుదయించె; సమస్త జనులహృదయమ్ములు నమందానంద కంద ళితమ్ములయ్యె; నిది యిట్లుండ నాకాశవాణి, 'యోబుద్ధా! నీ వెలిసిన విజ్ఞానంబు జగంబున కుపదేశించి యందఱం గృతార్థులఁ జేయు' మని పల్కుడు బుద్ధుండు నమ్మాటకుఁ జిఱునగ వంకురింపఁ దత్రత్యుల కిట్లనియె.

చ. వినుఁ డొకమాట దెల్పెద, నవీనులకుం బరిపాకశూన్యులై
తనరెడివారి కెక్కుడుఁ దత్త్వము తేటపడుం ? దినేంద్రుఁ గ
న్గొనియును బూలచందమునఁ గుట్మలము ల్వికసించునే ? పురా
తనపరిపాకవంతులగు తాత్త్వికులం గరఁగింతుఁ గావునన్. ౪౫

వ. అని కొండొక యుపన్యసించి యచ్చోటు గదలి వారణాసికిం బోయి యయ్యెడఁ గౌండిన్యభద్రకాశ్యజిద్బసవమహానాము లను నేగురకు శిష్యులకు జననమరణమ్ములు నశింపఁజేయు నుపాయమ్మును, సర్వమ్మునకుఁ బురాకృతం బగుసుకృతదుష్కృతరూప ధర్మంబు గాని వేఱొండు దైవమ్ము లే దనియు, నరకం బనవారు వా రొనర్చికొనెడి బాధయే యనియు, రాగద్వేషాదు లడఁపనేర్చినవారికి నిర్వాణంబు కరతలామలకం బనియు, నహింసయు భూతదయయుఁ గలవారలా నిర్వాణపదవి కధికారులనియు నుపదేశించె ; నందుఁ గౌండిన్యుండు చక్కఁగ సంగ్రహించి ప్రజల కందటికిఁ దాను నుపదేశం బొనర్ప నెంచి దేశసంచారమ్మునకు వెడలెఁ ; దక్కంగల నలువురును గొంతకాలంబునకుఁ గౌండిన్యుని యట్ల విజ్ఞానులై లోకోపకృతికై పాటుపడుచు దేశమ్ములు చరియింప నేగిరి. ౪౬

క. పదపడి యశోదనృపుఁ డేఁబదినల్వురభృత్యులు దను బలిసికొనువ న
భ్యుదయార్థి యగుచు నేతదుపదేశమును బడసి తత్ప్రచారగుఁ డయ్యెన్. ౪౭

వ. శుద్ధసికతాప్రదేశంబునందు జలపరివాహంబునంజేసి తృణోదయంబగు పగిది బుద్ధుని యుపదేశంబున నారాజభృత్యులకును మనంబుల జ్ఞానాంకురమ్ములు వొడమి ముక్తికారణమ్ము చేకూరెననుసంతసమ్ము బలిసె ; నిట్లు జితేంద్రియులైన యాయయువదిమంది శిష్యులును నానాదేశంబుల కేగి బౌద్ధమతం బిప్పటికి నుపదేశం బొనర్చుచుండి ; రేము నమ్మహానుభావునెంటఁ గొంతదూరము చని పూర్వజన్మసంస్కారంబు లేమిఁ దదుపదేశబు మనంబున కెక్కక యథాపూర్వంబగు సార్థవాహవృత్తిం జరించుచు నిట కథదెంచితిమి;

తే.గీ. బుద్ధుఁడును బింబిసారుఁ డన్నుడమి యేని
నరసి బోధింప రాజగృహాభిధాన
నగరమున కేగి యతనికి జ్ఞాన మొసఁగె
నచటివారెల్ల జ్ఞానులై రతనికతన. ౪౯

వ. పిదప బింబిసారుండు గురువయుండగు బుద్ధున కధికంబగు సపర్య యొనర్చి. ౫౦

క. గురుదక్షిణగా ధరణీధరకందరసవిధచలదుదారసుధా
మ్యరసప్రపర్ధితనగోత్తర మగు వేణువన మొకటి దానముచేసెన్. ౫౧

వ. మఱియు నవ్వనంబున విశాలంబగు శిలాఫలకం బొండు స్థాపించి యం దిట్లు వ్రాయించె. ౫౨

క. " జన్మములకుఁ గారణమును జన్మమ్ములవలనఁ గల్గుసంసృతిదుఃఖిం
బున్మూలించు విధంబును సన్మతి బుద్ధుండు తెల్పె సదయత నాకున్." ౫౩

వ. వెండియుఁ బూర్వోక్తంబగువనంబున నొక్కనాఁడు గొప్పకూటంబు గాఁచి యందు బుద్ధుం డతిధారాళంబగు వాక్ప్రపంచం బనేకులచిత్తంబుల కెక్కునట్లు రసవంతంబుగ నొకయుపన్యాసంబు చేసె. ౫౪

తే॥ గీ॥ ఆయుపన్యాసమును విని యందలి జను
లందుఁ దొంబదివందలమంది బుద్ధు
నివలె సన్న్యాసులై నీతి నెగడఁజేయ
నేగిరి జగమ్ముఁ గుర్వ్మర నితనియాన. ౫౫

వ. పూర్వోక్తంబగు నుపన్యాసంబు ముగించుచు నందు సారభూతమ్ములగు వాక్యమ్ములు కొన్ని వచించె నయ్యవి వివరింతు. ౫౬

తే. గీ. ఒగి నసత్కర్మములను జేయునరు లెన్న
టికి విముక్తిని గనరు, యోగ్యకృతు లాచ
రించు వారలు వైశిమ కాంచుదురు వి
ముక్తి నీయది ఫలితార్థముగ నెఱుఁగుఁడి. ౫౭

వ. కావున నెల్లవారును సన్మార్గావలంబకులును జితేంద్రియులునై యుండవలయు నియ్యది మోక్షంబునకు ముఖ్యమార్గం బని విరమించెనఁట. అని చెప్పిన యశోధరయుఁ బరమానందభరితయై వారలకుందగు బహుమతు లొసంగి 'యమ్మ హానుభావుం డిపు డెచ్చట నున్నవాఁడో యెఱుంగుదురే' నావుడు వార లిట్లనిరి.

తే. గీ. రాజగృహ మను నప్పుర రాజమంద
బుద్ధుఁడున్నాఁ, డిచటికి నప్పురమునకును
యోజనము లొక్క యఱువదియుండు మధ్య
శోణనదమును మలలును జూడనగును. ౫౯

వ. అనవుడు నప్పతివ్రతామణియు వాయువేగంబునం బోవు గుఱ్ఱపురాతులఁ గొంద
ఱం బిలిపించి వాగలచేతి కిట్లొకకమ్మ వ్రాసి యిచ్చి పంపించె. ౬౦

సీ. కుముదిని శశిరాకఁగోరెడి క్రియ నశోకలతయుఁ బ్రోడయౌకలికి కాలి
తాఁకు వాంఛించు విధమ్మున నీరాక చింతించు నామది సంతసం బొ
లయ నిట కొకసారి దయచేసి భవదవలంబితంబైన మతంబు నాకు
నుపదేశ మొనరించి కృపచూపఁదగు మహాత్ముల కనదలఁ బ్రోసఁ దలఁచుకంటెఁ

తే. గీ. గలదె సుకృతంబు? వైళమ కదలి చర్య
నం బొసంగి కుమారుని నన్ను జనకు
నసదృశానందవార్ధి నోలార్చి మరల
నేగు నవసరమేనియు నేగు మనఘ. ౬౨

వ. అ ట్లుత్తరమ్మ గ్రహించి వార లతిత్వరితగమనంబున రాజగృహపురంబునకుం
బోయిరి, శుద్ధోదనుండు నింతకుమున్న పూర్వోక్తులగు నర్తకులవలన నీవార్త నె
ఱింగి తానుం గొందఱ నంపుచు వారితో ని ట్లనియెఁ. ౬౩

మ. ఒక యేడేండ్లరిగెఁ ననుఁ విడిచి తానొక్కండునుం దేశయా
త్రికుఁడై యేగి, శరీర మింతదనుకం బ్రాణావశేషంబుగా
నొకభంగిఁ ధరియించి యుంటి, నిఁక నే నోపఁ ధరింపంగఁ; దం
డ్రికి శోకం బొదవించు పుత్రికునికంటెం దుష్టు లెవ్వారిలఁ. ౬౪

వ. అని యతనికి బోధించి యె ట్లయిన నన్నుం జూచునట్లు సంధింపుఁడు మఱియుం
బురిలోఁ గలవార లాబాలగోపాలంబుఁ దనరాక కెదురుచూచుచున్నా రని
వచింపుఁడు, పొండు నావుడు వారును శీఘ్రగమనంబున నరిగిరి. ౬౫

క. ఈరౌతులు నారౌతులు నా రాజకుమారు నొద్ద కరిగెడి వఱి కా
ధీరుఁడు బుద్ధుఁడు శిష్యుల కారసి బోధించుచుండె నమ్మతమయముగఁ. ౬౬

వ. రౌతులును నదీయమ్మగు బోధామృతపరివాహమ్మున కలరుచుఁ గర్తవ్యంబు
మఱచి యిది వృష్టిసమయం బిదే రాత్రిసమయం బని యెఱుంగక ప్రసన్నాగతి

మరందాభిలాషమ్మునఁ జిక్కిన తేనెటీఁగల చందంబునఁ దదేకాయత్తచిత్తంబునం బొదలుచుఁ దదంతేవాసిగణంబునం గలసిరి. ౬౬

తే. గీ. ఏడప శుద్ధోదనుఁడు పుత్రువిధము నరయ
నరిగి రాతులు రాకుంట కాత్మనెంచి
తనకు విశ్వాస్యుఁడును గుమారునకు బాల్య
హితుఁడునగు నుదయను ఓల్చి యిట్లు వల్కె. ౬౭

క. మును పంపిన రాతులు పుత్రునివార్త యేక యెటకుఁ బోలఁగి చనిరో, నా
కనఘా! తెలియఁగరా దయ్యెను, నీ వరిగి యెటులైన నిది తేరఁదగుఁ. ౬౮

వ. అనవుడు నుదయనుండు వైశంబ రాజగృహంబున కరిగి యట బుద్ధుం గని తత్కాలంబున నతండు శిష్యులంగుఱిచి యుపన్యసించు విధంబు కొండొకవిని తనచిత్తంబును దన్మయం బగుట కచ్చెరు వంది తత్సమీపమ్మున సన్న్యసించియున్న నార్తాహారులం గాంచి తానును నతని వాగమృతంబు గ్రోలిన నట్లి యగుదునేమో యను భయంబునం గర్ణపుటంబున మధూచ్ఛిష్టంబు గూరుకొని యతని సమీపంబునకుం బోయి శుద్ధోదనుండును యశోధరయుఁ బల్కిన పల్కులన్నియు వచించిన నతండు కరంబులు ముకుళించి సభ్యులు వినని ట్లనియె. ౬౯

క. జనకుండును నర్ధాంగియు ననుఁ గనుఁగొను తలఁపు మిగిలి నాయనుఁగు న్మి
త్రుని బంపిరి కావున నేఁ జను టుచితము తడ వొనర్పఁ జన దిఁక మీఁదట్. ౭౦

తే. గీ. ముక్తికారణమగు దేహమునకు హేతు
భూతులగు తల్లిదండ్రులచేతములకుఁ
బ్రీతిసల్పుట పెద్దయు నీతిపథము
నాకకా దీయది సమస్తలోకులకును. ౭౧

తే. గీ. ధర్మ్మగతని జరించుచుఁ గర్మ్మఫలము
ననుభవించుచు భూతమ్ములను సమస్త
విధములను దుష్టిచేయు వివేకధనుల
కబ్బు నిర్వాణపదము నిరర్గళముగ. ౭౨

వ. అని యుదయను దిక్కు మొగంబై, 'యే నతిత్వరితగమనంబున వచ్చుచున్నాడఁ బోమ్మన నతండును గపిలవస్తుపురంబునకువచ్చికడచినవృత్తాంత మెల్ల విన్నవించుటయుఁ బౌరు లెల్లరు సంతోషదంతురితాంతరంగులై తమ గృహద్వారంబులం

కరింపఁజేసిరి. శుద్ధోదనుండును గోటకు దక్షిణద్వారంబున నొక్కవితానంబు గట్టించి రంభాస్తంభంబులు నారికేళపత్రంబులు నాటించి నానావిధచిత్రపటమ్ములు సంఘటించి గాయకవందిమాగధగణికాబృందంబు లందంద నుచితముగ మెచ్చు లొనర్ప నియమించి పరమానందంబునఁ గొమరు రాక కెదురుచూచుచుండె; నట్టియెడ యశోధరయు నొకపాలకి నెక్కి యా కాయమానమ్మ్ర దాదాపున ధవునిరాక నిరీక్షించుచుండెఁ; బౌరులును నతఁ డెప్పుడు వచ్చునో యను తమ కంబున నెదురుచూచుచు. 23

క. కొందఱు గోపురములు మఱికొందఱు మాడువులు మఱియుఁ గొందఱరంగుల్
సందడి నెక్కొరి కన నానందసముద్రాంతరమ్మునం దడఁబడుచున్. 24

క. వచ్చెడి పాంథుల నందఱ నచ్చపు భక్తిమెయి 'బుద్ధుఁ డగపడఁడు గదా?
యెచ్చట నేనియు దారి న్వచ్చెడిచో' ననుచుఁ బేర్మివడ్డికిఁ బొఱిన్. 25

క. అడుగుచును, గొంతదనుక న్నడచి కనుంగొనుచు, వచ్చునా యని లోలో
నుడుకుచుఁ బలవించుచుఁ నప్పడఁతి యశోధరయు నట్లపాల్పడి యుండెన్. 26

వ. ఇట్లక్కపిలవస్తుపురం బంతయు నాబాలగోపాలంబుగ నిందూదయంబునకు మున్ను గల్లోలితంబగు పాల్కడలి తెఱంగున నల్లకల్లోలంబై యుండె; నచట సర్వార్థసిద్ధుండును రాజగృహంబు వదలి యిరువు రంతేవాసులు దక్కఁ దక్కిన వారిం దనతోడ రావల దని నివారించి కపిలవస్తుపురాభిముఖుండై చనియె నంత.

చ. అమలు డొకండు హస్తమునయం దొక మృణ్మ్మయపాత్రఁ బూని బి
చ్చమునకు ని ల్లిలుం జనుచుఁ జక్కఁగఁ బెట్టినవారిఁబోలె బి
చ్చ మిడనివారినేని నయసంగతిఁ జూచి నమస్కరించుచున్
గ్రిమమున రాఁగనుంగొనియెఁ గాంత యశోధర యాదరంబునన్. 27

వ. మఱియు నిరువు రాతనింబోలెఁ గాషాయాంబరధారులై వెంబడి వచ్చుచుండిరి గాని మృణ్మ్మయపాత్ర ధరించి బిచ్చమెత్తుకొను సన్న్యాసి మునిసౌష్ఠవంబు మహానుభావత్వసూచకంబుగాఁ గన్పట్టుటంజేసి యాతనిదర్శన మాచరించినతోడఁ బ్రతి మనుజునకు నితనికి శుశ్రూష చేయవలయు ననునిచ్చ వొడముచుండె. 28

ఉ. ఆతని గాంచినంతన భయమ్మును భక్తియు నొప్పఁ బాదకం
జాతము సోఁక మ్రొక్కి పరిచర్య యొనర్చు మనంబుతోడ 'న
య్యో! తగువస్తు వీతనికి నొక్కటి యిచ్చిననుం గ్రహింపఁ డీ
ట్లీతని వెంట నేనిఁ జరియించినఁ బుణ్యము గల్గు' నం చొగిన్. 29

వ. స్త్రీలును బురుషులును నొకరినెంట నొక్క 'రిమ్మహాత్ముఁ డెవ్వ రొక్కో'యని లోలోఁ బ్రశంసించుకొనుచు నరుగుచుండిరి గాని యిట్టిఁడ సర్వార్థసిద్ధుం డని యొకండును గుర్తింపలేఁడయ్యె ; నట్లమ్మహానుభావుండును రాజమార్గంబునం బోవుచు రాజద్వారంబు సమీపించునెడ యశోధరయు. రాని

సీ. సహకారకిసలయచ్ఛవితోడఁ దలనిండ జడలుగట్టినచక్రోజములతోడ
రోహిణీసహితార్కరుచితప్తసుమలతాగర్భంబుఁ బోలిన శరీరంబుతోడ
దినకరచ్ఛన్నుఁడై తేజుఁబాసిన పూర్ణచంద్రునిబోలిన ముఖచ్ఛాయతోడఁ
జిరదృష్టపతిరూపపరిపుష్టవైవర్ణ్యదైన్యసంతోషఖేదములతోడఁ

తే.గీ. గూడ నేడేండ్లరోహిలుం 'డేడ కేగె'
దంచుఁ జెలరేఁగుచును జీరయంచు లాగ
నెడఁద నేవేళ భావింపఁబడుచునున్న
జీవితేశ్వరు గుర్తించి చేరఁబోయి. రాని

క. హా సిద్ధార్థా! యని కడు నాసమెయిం గనుల నశ్రు లత్యధికతర
శ్రీసృష్టినేయఁ బదములు కైసేసెఁ మిగుల నెగడు కచభరకాంతిఁ.

ఆ.వె. అతఁడు లేవనెత్తునంత కమ్మహిళ వి
వశమనస్కయగుచు బగ నిగుడఁగఁ
గౌఁగిలించుకొనియెఁ; గాంతలు కాంతుల
గారవించు టిట్లకాఁ డయెందు. రాని

వ. పదంపడి సిద్ధార్థుండును మొదట నొక్కయంతేవాసినిగాఁ దలంచి తత్కృత్యం బునను దదీయముఖసౌష్ఠవంబునను బ్రియురాలిఁగా గుర్తించి యోదార్చి జ్ఞాన దాయకంబులగు వచనంబులు కొన్ని వలికి యాపె మనంబు కలఁకదేర్చునప్పటికి గుంపుగూడి వెంటివెంట వచ్చుచున్న పురజను లందఱకు నితండ సర్వార్థసిద్ధుం డను చిహ్నంబులు వొడసూపె ; నంతట మృదుమధురగంభీరసంభాషణమ్ములఁ బ్రియ యనివర్తనవిషయంబులగు నుడువులు నుడువుచున్న కుమారు నవికారు మారా కారు దవుదవ్వులం గాంచి యాతని వేసంబు మనంబు గలంప శుద్ధోదనన్నృపా లుండు కోపంబు పట్టఁజాలక వారుసం బటు డిగి డగ్గఱకుం జనుదెంచు నయ్యెడ.

క. అనఘాత్ముండగు బుద్ధుండును దండ్రికిఁ బేర్మి ప్రమొక్కుడుం గోపము గ్రన్నన మాయమయ్యెఁ; బుద్ధుని గనుఁగొనియుం గోపనుండఁగలదే యచటన్. రాఁ

తే. గీ. అఖలరాజాధిరాజపూజ్యప్రభావ
మహితమై యొప్పు తనదు కుమారు మహిమ
మరసి యాశ్చర్యమంది యయ్యానఘుఁ డిట్లు
లనియెఁ బుత్రునితోఁ బేర్మి యనువుపడఁగ. ౮౭

చ. ధర సకలంబు నేలుచు నుదారుఁడవై యశముం గడించి యె
ల్లరు నృపతల్లజు ల్పరిణతులం బచరింపఁగఁ జుట్టలెల్ల వ
హ్వారె యనఁగా సుఖింపఁదగు నంతటివానికి నింతవచ్చెఁ; నె
వ్వరి నెటు సేయనేరవు కృపారహితమ్ములు ధాత చెద్దయుల్. ౮౮

సీ. ఆపన్నసత్వయౌ నర్థాంగి కోర్కులఁ నింపుమైఁ దీర్చి మన్నింపవైతి!
పురుడు పోవకమున్న పుత్రు నెమ్మోమును వీక్షించుభాగ్యంబు గాంక్షింపవైతి
నాకుమారుగ ని న్మనమ్మునఁ డలఁచు ప్రజలసమ్మతిని బొందఁజాలవైతి
ముదుసలివై రాజ్యము నొనర్పలేని నాదగు నశక్తతకు లోఁ బొగులవైతి

తే. గీ. వకట యింతటిరాజ్యంబు నడవిపాలు
చేసి సన్న్యాసివైతి కాశ్మీరగర్ద
భము విధమ్మున నీజాతకము వృథాఖి
శేషభాజన మింకేమి సేయఁగలదు. ౮౯

క. నావుడు బుద్ధుం 'డిది నాకేవేళ నె పట్టుపడియెనె? పరంపరగా
నే వచ్చుచున్న' దనుటయు, భూవరుఁ డిట్లులను నలుకవొంపిరి పోవఁ. ౯౦

క. ఎలమి మహాసమ్మతముఖ్యులు నూర్వురు నృపులు శాక్యకులసంభవు లీ
యిల నేలి రందు నీవలెఁ గలసెనె బైరాగులం దొకండైన నుతా. ౯౧

చ. అనవుడు బుద్ధుఁ డిట్లను, మహాత్మ! మదుక్తి మదీయజన్మవ
ర్తనపర మేను మున్నును బరంపరగా నిటు సన్న్యసించుచుం
జనకుని కుందు దీర్చితిని జ్ఞానధనం బిడి పెక్కుసార్లు కా
వున నిపు డట్టిదే ధనము పూర్తిగ నీ కిడువాఁడ శాంతికై. ౯౨

వ. నే నీజన్మంబున విజ్ఞానలబ్ధి వడసి పునరావృత్తిరహితశాశ్వతనిర్వాణపదవీసమా
రూఢుండనై యజ్ఞానులకు విజ్ఞానం బొసంగ జన్మించితిఁ గాని శాక్యరాజ్యం
బేలుటకుఁ గా దనుచుఁ బల్కుచుఁ దండ్రికరంబు పట్టికొని జనసంకులమ్ములగు
వీథులపెంటఁ దిరుగుచు జ్ఞానప్రదమ్ములగు వచనమ్ములు బోధించుచుండ యశోధర

యు రాహులసమేతయై సమీపవర్తిని యగుచు నాదరమేదురంబుగ వక్తవ్యంబు
మఱచి వినుచుండెఁ; నట్టియెడ నంతేవాసు లిరువురియం దొక్కఁ డిట్లనియె. ౯౩

చ. అడుగఁగఁ గొంకుచుంటి నొకయర్థము, దేవర సన్న్యసించియుం
బడఁతిని బిగ్గఁ గౌఁగిటను బట్టుట దోసము కాదె ? జ్ఞాను లీ
యెడఁ గడు సంశయింపరె ? సతీచ్ఛ యతీంద్రుల కొప్పనే, కటా !
వెడఁగుదనం బి దెట్టు లొదవె న్వచియింపుఁ డటన్న నిట్లనున్. ౯౪

ఉ. కోరినమాట మంచిదియె కోరఁగవచ్చును గోరినంతనే
నేరము గల్గునే, వినుము నీదగు మాటకు నుత్తరంబు, ని
ష్కారణ మేరి నేనియును గాసిలఁజేయుట పాడిగాదు, చే
కూరునె యింతమాత్రమునకు న్నియతాత్మ్యులకుం గళంకముల్ ! ౯౫

వ. అదియునుంగాక తదాలింగనంబు తత్కర్తృకంబు గాని యస్మదారబ్ధంబు గా;
దిఁక నొక్కవిశేషంబు వచించెద వినుము. ౯౬

ఉ. తాను విముక్తిఁ బొందిన విధమ్మున నొడ్డను డేర్పఁ జెంచు న
వ్వానికి నేరికేనిఁ బరిభావము సూపుట మంచిగాదు స
న్మానము చూపి వారిని క్రమమ్మున బోధనుదారసప్రసా
రానుభవజ్ఞతావిధురితాత్మ్యులఁ జేయఁదగున్ స్వశక్తిచేఁ. ౯౭

వ. ఏను గృహంబు విసర్జించి పోవునాఁ డీమెకు నానేర్చిన విజ్ఞానంబునం బా లొ
సంగుదు నని వాగ్దానంబు చేసినవాఁడ, నీమెయు సంసారవాంఛఁ గ్రుంపలేక
పూర్వసర్వార్థసిద్ధుఁడ నని యనురాగమ్మునం జేసిన పనికి నివాతించితినేని
యంతే వానిని యగుట తటస్థింపదు. ౯౮

తే. గీ. ఎన్ని యోజన్మములకు మున్నేను సింహ
లమ్మనెడి ద్వీపమున జననమ్మునొంది
రాముఁడను పేరనుంటి, నీరమణి యపుడు
లక్ష్మియను పేర నాకుఁ గళత్రమయ్యె. ౯౯

వ. అయ్యెడ మే మిరువురమును బీదలమై యుండుకతన నెటకేనియుం జని ధనమా
ర్జింతు నని యోజించి దేశంబు గుర్తిమ్మరఁ దలంచిన నమ్మగున యిట్లనె. ౧౦౦

మ. సదయా ! నన్నిట డించిపోవుటకు నిచ్చం జేయఁగాఁబోకు నా
మది యెల్లప్పుడు నీయధీన మిడి సంక్షోభంపు మత్యంతక

ష్టదశాపాదకమైన సీదు పరదేశవ్యాప్తి కే మంచు నొ
ప్పెద, సాంపత్యవియోగ మేరి కయినం బ్రీతిం బొసంగించునే. ౧౦౧

క. అని యంగీకృతి చూపని వనితను విడనాడి కడలిపై నొకామా
ర్గనియతిఁ జనిచని పవపడి యనేకకష్టములు గాంచి యట నొక్కయెడన్. ౧౦౨

క. విలువయుఁ జెలువము దళుకునుగల యొక ముత్తియము దొరకఁగా నది కొనియే
నెలమిం దేశంబునకు మరలి చనుదెంచితిని మిగుల రయమలరారన్. ౧౦౩

వ. అప్పటికిని మదీయదేశం బత్యంతక్షామపీడితంబై యుండినకతన నన్నంబు లేమిఁ
గడుఁ గృశించి మద్వశచిత్తయై మూర్ఛవోయి యున్న జాయం గాంచి యేనును
దుఃఖాక్రాంతుఁడనై, 'యిప్పుడంతి నెవ్వ రన్నం బిడి బ్రీతికింతురో వారల
కీమృత్యం బిడువాఁడ' ననునంతట నొకండు తనయొద్దనున్న సక్తు వొసంగి
యాముత్తెముం గొనియె ; లక్ష్మియు నాపేలపిండి తిని లబ్ధసంజ్ఞయై నన్ను విశ్వా
స్యునిఁగ శ్లాఘించె. ఆజన్మము మొదలు ప్రతిజన్మంబునను మేము దంపతులమై
జనియించుచుంటిమి. కావున నీమెంగూడ నిర్వాణపదారూఢం జేయుటకు
నుపాయంబుగాఁ బదాలింగనంబు నివారింపనైతి నని మఱియు ని ట్లనియె. ౧౦౪

క. జ్ఞానం బొరుల కొసంగినఁ దా నెగడుం దీపమువలె ; దర్శ్యంబిడ న
వ్వానికి లేకుంటయుఁ జెఱువానికిఁ గలుగుటయుఁ దొడరు వ్యయ మగు కతనన్.

క. వెనుకన్ లక్ష్మికి నాచేసిన దానముకంటె నిపుడుచేయు వితరణం
బనఘ శతాంశాధికమగు, ననుపమ మనరాదె జ్ఞాన మన్నిటికంటెన్. ౧౦౬

క. తా నింద్రియనిగ్రహముం బూని యబలలకు నితాంతమును విజ్ఞానం
బానఁగఁ జేయుట పురుషుల కీనెంచుటకన్న మిగుల హెచ్చనవచ్చున్. ౧౦౭

వ. కావున నియ్యశోధరకు మోక్షసాధనంబగు విజ్ఞానం బుపదేశింతు నని భార్యం
గాంచి తండ్రిదిక్కు మొగంబై యి ట్లనియె. ౧౦౮

సీ. వినుఁ డొక్కసంగతి ఘనుఁ డొండె నీచాత్మకుం డొండె నుద్దండపండితుండు
నొండె నెవ్వండేనియును నాలుగంతరమ్ములు దాఁటి యష్టవిధుల కనుగుణ
ముగను జరించుచు మొదల నెనిమిది ధర్మముల నెఱిఁగి తత్త్వమార్గమందు
దశబలంబులు గల్గి తనర నెప్పటికేని జన్మరాహిత్యంబు సంభవించు

తే. గీ. ననుచు బోధించు సిద్ధార్థ హస్తమం దె
సంగు మృత్యుత్ర యాత్మహస్తమునఁ దాల్చి

కోప మెడచేసి శాంతమ్ము కుదురుపఱచి
తా ల్చె శుద్ధోదనుఁడుఁ దన తనయు మతము. ౧౦౯

క. అంత యశోధరయును నత్యంతానందమున మోము డైవాఱఁగ న
క్కాంతుని మతమ్ము నమలస్వాంతయగుచుఁ దార్చి మిగుల శాంతి వహించెఁ.

—♦ ఆశ్వాసాంతపద్యములు. ♦—

క. శ్రీమత్కవితాకాంతావ్యామోహితహితమతానుయాతస్వాంతా!
ధీమణినికరనియంతా! కామందకకుటిలశాస్త్రకర్తోదంతా! ౧౧౧

శా. శ్రీరామాకరుణాకరస్వగుణరాశీ! దూరదూరీకృత
క్రూరా! చారుకథానకా! కృతినుతా! కోచ్చర్లకోటాన్వయ
క్షీరాంభోధినిశాకళత్ర! గుణలక్ష్మీభూతదీవ్యద్దయా
పారావార! యుదార! కృష్ణధరణీపాలాగ్రిణీ! ధీమణీ. ౧౧౨

—♦ పంచచామరము ♦—

పరిమోదబంధురా సుధీవిపశ్చిదావృతోదరా
ప్రమాదదూర ధీర శిక్షికరా యజాతశత్రవా
పుమగ్రిణీ మహాకవీంద్రపోషకా లలత్తురం
గమాధిరోహణప్రసక్తిగణ్యగుణ్యసంస్తుతా. ౧౧౩

—♦ గద్యము. ♦—

ఇది...శ్రీ తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబైన బుద్ధచరితగ్రంబను మహా
ప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాభ్యోనమః

— బుద్ధచరిత్రము —

ప్రథమాశ్వాసము

క. యాచకచయవిబుధద్రుమ ! మోచాఫలవిపులమదవిమోచనచణవా
చాచతుర ! తులితసుమనారాచా ! శ్రీకృష్ణరాయ ! రసపట్టేయా ! ౧

వ. ఆవధరింపు మనంతరంబ సతీపితృసమేతంబుగ సన్న్యాసియగు సర్వార్థసిద్ధుండు తన పురంబునందలి విజ్ఞానాధికారంబుగల మనుజుల కందఱికి భిక్షువేషం బాపాదించి తక్కిన పౌరుల కధిపతిగా రాహులునకు శాక్యరాజ్యపట్టాభిషేకం బొవర్చి యచ్చోటుఁ గదలి యశేకాంతేవాసిజనపరివృతుండై. ౨

చ. తగుగతి శీతమారుతపదంబయి పాఱెడు కోహనాభిధా
పగకు సమీపమందు సుమపాదపభూషితమై మనోజ్ఞమై
మృగముఖజంతుసంతతిసమేధితమై ఫలభారవిన్నుర
న్నగయుతమై యెలర్చెడి వసమ్మున కేగె మనమ్ము పొంగఁగన్. ౩

వ. సాగరమ్మును పురమ్మునకు సమీపమ్మునం దనరు నవ్వనమ్మున హిమవత్పాదనికట శిలాకుట్టిమంబున నొకనాటి సంధ్యాకాలంబున నానందదేవదత్త పరిభృతులగు శాక్యప్రభువులు వెనుకను, యశోధర పాదనికటంబందును, శుద్ధోదనుండు వామ పార్శ్వంబునను జెలంగ ధర్మాసనం బుండి తన మతంబు సకలదేశాగతాంతేవాసి జనంబులకుఁ జక్కగ బోధింప నారంభించె. ౪

చ. అమృతరసంబు వెల్లివిరియంగ మహాత్ముఁడు బుద్ధుఁ డెల్ల లో
కములకు జ్ఞానబోధ మెసకంబునఁ జేయుచునుండ సూర్యుఁ డ
స్తమితుఁడు గాక భూధరనితంబసమీపతలంబు లంద ని
క్కువ వసియించుచు న్వినియోగాని తలంపఁడు కాలదైర్ఘ్యమున్. ౫

క. పితృదేవతలును దేవత లతిముదమున నాకసంబునంద నిలిచి యయ
మ్మతిమంతు నుపన్యాసం బితరేచ్ఛాశూన్యబుద్ధి నెనసి విని రొగిన్. ౬

తే. గీ. అతఁడొనరించు నయ్యుపన్యాసము వినఁ
గనో యనంగఁ దమంబు చక్కటికిరాఁగఁ
దాను నయ్యది వినుచుఁ బోఁదలఁపనిగతి
సంజకెంజాయ కొంత మసలఁ దొడంగె. ౭

తే. గీ. తారకావళి హారవిధమునఁ దనర
నిండుజాబిల్లి తిలక మై నెగడ నీర
దములు తల దువ్వు చెలుల విధమున మెఱయ
సంజయను పోఁడికన్నియ చదల నిలిచె. ౮

క. తనభర్త యైన సూర్యుఁడు చనుచుండం గొంతదవ్వు సారెకుఁ గని సం
జ నిగిడ్చెదు నిట్టారుపు లనఁగ మలయమారుతమ్ము లలమఁదొడంగెన్. ౯

ఉ. జ్ఞానము నెల్లవారల కొసంగెడి బుద్ధిని బుద్ధుఁ డాత్మభా
షానుగతి న్వచించు వచనావళి యాదట నాలకించు నా
నానరజాతికిం దగవినంబడుచుండె స్వకీయదేశభా
షానియతి న్మహాత్ముల కసాధ్యములుం గలుగంగ నేర్చునే. ౧౦

వ. అయ్యెడ బుద్ధుం డిచ్చిన యుపన్యాసం బనేకాదృశం బగుటంజేసి యిదమిద్ధ మని యస్మాదృశులకు వివరింప నలవిగా, దైనను దిఙ్మాత్రప్రదర్శన మొనర్చెద మది యెట్లన్న, నతండు తనచుట్టునుం బలసికొలుచుచున్న నానాదేశీయులగు ప్రజ లం గాంచి 'యోయన్నలార సావధానంబుగ మదీయోక్తు లాలింపుఁ డని యి ట్లనియె, ౧౧

క. ఎయ్యది యమేయమై చను నయ్యది వివరింపఁ దరమె ! యది యడుగక ఱ
ల్నెయ్యమ్మున నా వినిచెదు తియ్యని పల్కులను మీమదిం బెట్టఁదగున్. ౧౨

వ. అట్లు వినిరేని యయ్యమేయపదార్థంబు మీయంత మీకుఁ గోచరం బగు. ౧౩

క. తెలియని దేనియు మాకుం దెలియంగాఁ జేయుఁ డనుచుఁ దివిరి యడుగువా
రలును న్వారికిఁ దెల్పం దలకొను వారలును దెలివితక్కువవారల్. ౧౪

తే. గీ. అజుఁడు సృష్టికిఁ బూర్వమం ధంధకార
మందుఁ దపమొనరించుచున్నట్లు కొన్ని

గ్రంథములు సెప్పఁగాని యక్కృతల నిజము
తెలియఁగారాదు తెలిసిన ఫలములేదు. ౮౫

క. పొడముట గిట్టుట సుఖములు నిడుములునుం గాలగతియు నెడతెగక సదా
పొడముచునుంటయు ననునివి కడఁగాంచెడు దనుక మనకుఁ గలుగుచునుండున్.

తే. గీ. నదులు జనియించి పిదప వననిధిఁగలసి
బాష్పరూపమ్మ్రగాంవి యాపయి ధరాస్థ
లిని బడి యథాస్థితిని గాంచు లీల నెపుడు
జననమరణమ్ములకును విశ్రాంతిలేదు. ౮౭

క. ఇల మొదలుగ నా యీ మండలములు విశ్రాంతి నెయ్యెడం గనక సదా
చలియించు పగిది జన్మమ్ములునుం భ్రమణంబు నెపుడు పొందుచునుండున్.

మ. ఉపవాసంబులు ప్రార్థనల్ జపములున్ హోమంబులున్ వ్యర్థముల్
కృపమై నీయవి తా నెవండు గొను? మీరీ లంచముం జేసి పా
పపథంబుం గడ ద్రొక్కనేర్తురె? కడుంబ్రాపించు నిద్దాన దే
హపరిశ్రాంతి, వృథాసరిశ్రమమునన్ ప్రారబ్ధము ల్వోవునే. ౮౯

క. మన జన్మపరంపరయును ఘనతయు నీచతయుఁ గర్మగతికారణమై
పనుపడుఁ గావున సత్కర్మనియతిఁ జరియించు టొప్పు మనుజుల కెల్లన్. ౯౦

చ. మునుపటి జన్మమందు నృపముఖ్యతఁ గాంచియు నందుఁ బాపపుం
బను లొనరించెనే నతఁడు పొల్పడు నేఁడొక భృత్యమాత్రుఁడై
వెనుకటి జన్మమందొకట భృత్యత గాంచియు నందుఁ బుణ్యపుం
బను లొనరించెనే నతఁడు పార్థివుఁడై జనియించు నిత్తతిన్. ౯౧

వ. కర్మంబునకు జన్మపరంపరకును నానంత్యంబ యేని జన్మం బెల్లరకును వ్యసన కరంబకాని యొండుగాదంట సరిగా, జేమనఁ గర్మం బనివార్యం బయ్యును దనకరంపె బలీయంబగు సంకల్పశక్తికి లోసడు; నట్టి సంకల్పంబు సమంజసం బేని నానాఁటి కుత్తమజన్మంబులు దొడరు; న ట్లుత్తమజన్మంబులు కొన్ని గతించుడు దివ్యజ్ఞానంబును దివ్యదృష్టియు నుదయించు, దానజేసి నిర్వాణపదంబు కరతలామలకంబగు నని వెండియు, ౯౨

క. ఇది వఱకు దారి దెలియమి నెద లోకుల దుఃఖములకు నెంతేఁ దాపా
స్పదముగ నొనరించెడి నాకిది ఘటదవె నుపాయ మొకఁ డాసీతావృశ్యై.

క. తనచేసిన కర్మమ్ములు తనకుం భోజ్యమ్ము లగుమఁ దనకొ, న్మఱి యన్యుని నీయెడఁ బ్రీరకుఁ డని యనవలవదు తత్ప్రావిధము నారయుఁ డింకన్.

సీ. ఆద్యంతములు లేక యజలోకమునకంటెఁ బై నొప్పు నక్షత్రపటలి దాఁటి
నెలుఁగుచుం డెడు నొక్కవిమలాత్మయగు శక్తి యది యెల్ల వస్తువు లందుఁ దత్త
దనుగుణగుణముల ననుఘటించుచు నెల్ల యెడలను వ్యాపించి యెల్లరకును
మంచిమార్గమ్ము నేమఱక సూచించుచు నుచ్చైస్థితికిఁ దెచ్చుచుండు నిదియు

తే. గీ. చిన్నిచీమలు మొదలగు చేతనముల
కును ననుఘటించు సంతానమున వనూన
రాగ, మీయదియ పయోధరములు సార్థ
కములుగాఁజేయు నిసువులు గలుగునెడల. ౨౫

క. అవనిఁ రత్నాదిక ముద్భవ మొందుట దందశూకదంష్ట్రీల విషము
ద్భవ మొందుటయును నీశక్తిపలన నలవడు నటంచుఁ దెలియంగఁ దగున్. ౨౬

వ. వెండియు నిమ్మహాశక్తియ పెరుఁగుటకుం దఱుఁగుటకుం గారణంబగు, జీవితము ప్రేమము ననుదారములతో మరణము బాధయుననుతుది ప్రారబ్ధాదికర్మపటంబు నల్లుచుం బోవు, నీయది మనకు గోచరమ్ములగు పదార్థమ్ములంచును నగోచరమ్ము లగు వస్తువులయందును ప్రబలియుండు.

తే.గీ. మనుజుల మనమ్ములును వానిమార్గములును
దలఁపులును నిక్కతనఁ బ్రవర్తనము చెందు
నాచరించును మనకు సహాయ మిద్ది
యించుకయు గోచరముగాక యెల్లవేళ. ౨౭

వ. మఱియు నియ్యది యిట్టిదియని చెప్పటకు నొక్కరూపంబు గల్పింపంబడెఁగాని సత్యముగ దీనికి రూపంబులేదు. సర్వపదార్థంబులందు సంపూర్ణంబుగ నిండి యుండునది. దీని విశేషంబు లనంతంబు లిది యిట్లుండ మీకుఁ బ్రధమోపదేశ్యంబగు నుపదేశంబు వినిపింతు, జన్మంబులందు మనుష్యజన్మంబ యుత్కృష్టంబు మనుష్యజన్మ మెత్తినవాని నిర్వాణసౌధంబునకుఁ గల సోపానంబు లెక్కువానిఁగా నెఱుఁగ వలయు; నీభవమున భూతదయ యావశ్యకంబు దీని నెవ్వరును దిరస్కరింపఁ దగ దట్లు పరిభ్రమించినవారలు మరల నధమజన్మబులం బడుదు రని వెండియును.

క. ఎవ్వరు ఘటాటోపమ్మునఁ దవులక మంచితన మూనఁదలఁతురో యమ్మా
నవులు మనశ్శాంతికి సౌఖ్యవిధికి భాజనములగుచు వలరుదు రెందున్. ౨౮

క. ఎవరు రహస్యమ్మున ద్రోహవిధుల నొనరించి పైకి ననఘులగతి దు
ర్వ్యవసాయప్రకియఁ దామ వహింతురో వారి కొదవు ముప్పున బాధల్.

క. వినుఁ డొక్కటి తెల్పెద, మన మనుకొనియెడి యముఁడు బాధలందింపక యు
న్నను శక్తి సర్వసాక్షిణి తనంత నొడఁగూర్చు కష్టదశ దుష్టులకున్. 30

ఉ. దానికిఁ గోపముఁ క్షమయు దబ్బఱ, నిబ్బరమైన దృష్టి నెం
తేనిఁ బ్రమాదముం గనక యెల్లర కర్మములందు న్యూనతా
న్యూనతలం గ్రహించి నయమొప్పుఁగఁ ద్రానునఁ దూఁచినట్లు లె
వ్వానికి నేడి భోగ్యమది వానికిఁ దానొసఁగు న్నిర్మంబునన్. 33

తే.గీ. ఆమె తీర్చెడి తీర్పున కవలఁ గాల
దోష మనుమాట లేదు నిర్దుష్టముగ స
మస్తకాలములందును మసలుచుండు
వినుఁడు మఱియొక్క సంగతి వీను లలర. 34

తే. గీ. ఒరుల నఱకుట పరధనం బొడిచికొంట
యొడ్డ వంచింప దుస్సాత్మ్య మొసఁగుటయుఁ ద
నకు నొనర్చికొనెడు కీళ్ళులకట శక్తి
కతనఁ బరమునఁ దన కివి కలుగుకతన. 35

వ. మఱియు నీశక్తి యెల్లపుడును న్యాయమార్గంబు వదలదు, శుద్ధప్రేమం బిద్దాని స్వరూప మిక్కతనఁ దుదకు లభియించు ఫలము శాంతియు నిర్వాణంబును గాన నోయన్నలార ! యెట్టివిత్తనము చల్లిన నట్టిపంటయె పండునట్లు తనకర్మము నను సరించి యుత్తరజన్మం బలవడుచుండు.

తే.గీ. పనికిమాలిన కలుపు నవ్వలకుఁ ద్రోసి
మంచివిత్తనములు చల్లు మానవునకు
ఫలము నిరవద్యముగఁ గల్గుభంగిఁ బాప
కృతు లెడపు వారలకుఁ బుణ్యగతి లభించు. 36

సి. తన పురాకృతదుష్కృతమ్ముల నెఱిఁగి యాయాఫలమ్ములను దాననుభవించు
చును సాధ్యంతుఁడై యనవద్యుఁడై దయావంతుఁడై యెల్లర నంత లడఁప
యత్న మొనర్చు నపకారులకున్నైత ముపకారమ యొనర్చుచుండి వాంఛ
మొదలంటి మన్మూలముగఁజేసి కాలంబు తగుగతిఁ గడపెడి ధన్యతమున

తే.గీ. కాలఁ బ్రాక్కృతపాపకర్మానుభవము
తీఱి సత్కర్మఫల మొకిం తేని మిగులు
నిక్కతమ్మున జన్మరాహిత్య మొదవు
దాన నిర్వాణ మనెడి పదమ్ము దొరకు. ౩౮

ప. పుణ్యకర్మంబు మిగిలిన నయ్యది జన్మాంతరమున ననుభవింపక జన్మరాహిత్యం బెట్లుపడయు నని శంకింప బలవ, దేజన్మంబునఁ బనచేసిన దంతయు సుకృత కర్మంబగునో దానికి ఫలంబు నిర్వాణపదంబ కాని జన్మాంతరంబు గా ; దీయది కర్మసిద్ధాంతం బని వెండియుఁ ౩౯

ఉ. దారిని బోవు పాంథులకుఁ దద్దయు మేల్బన యొక్కచోటఁ జే
కూరు, నిఁ కొక్కచోట సమకూరు నసౌఖ్యదమైన తా, విదే
తీరుగ జీవుఁ డొందు సుగతి న్మఱి యొండుగతిం దనంత ని
ష్కారణ మబ్బు నంట సరిగా, దది యే మన నాలకింపుఁడీ. ౪౦

క. మును పొనరించిన పాపమ్మును సుకృతమ్మును గణింప మొదలిడ నవి హే
చ్చునొ తదనుసరణమునసే జననంబులు గలుగుమండు జనులకు నెపుడుఁ. ౪౧

తే. గీ. పట్టుపురువు దాను బచరించు కాయంబోఁ
దగులుకొనెడుభంగిఁ దా నొనర్చు
కర్మజాలమునన కట్టఁగఁబడు జీవుఁ
డింత కొండుహేతు వెందుఁ గలఁడె. ౪౨

చ. అరయఁగ జన్మ్మవిత్తు లనిలాహతి దూరము వోయి యొక్కెడం
బురదను బ్రింగి కాలమునఁ బుట్టువెలర్చెడురీతి జీవుడుం
ధర నొకచోట నెయ్యెడనొ తా జనియించి కర్మమ్ముగాఁ గనుం
గరమును గర్భతాగరిమ కారకతాగరిమమ్ము లాదిగఁ. ౪౩

తే.గీ. హత్య లోనగు కూరకృత్యము లొనర్చు
వార లేతత్ఫలమ్మును వడయుపోంటె
హీనమగు యోని జనియింతు, రింత నిజము
కర్మఫలు మేరి నేనియుఁ గట్టి కుడుపు. ౪౪

ఉ. ఏఱు జనించి కొంతవఱకేగి యటు న్మఱి గానరాక యెం
తే ధరిం కొంతభూరమున నేర్పఱి పాఱెడుభంగి యోగ్య లొ

వాగలు మేను వీడియును వచ్చెడు జన్మమునందుఁ బూర్వసం
స్కారవిశేషకారణవశమ్మునఁ జెందును రుత్తమత్వముఁ. ౪౫

తే. గీ. ఉత్తమభవంబు నొందుచునుండి కొంత
కాలమునకు భవవిరతిఁగాంచి పొంద
వచ్చు నిర్వాణమును; దుష్టవర్తనులకు
నీచజన్మంబు లెన్నేని నెగడుచుండు. ౪౬

వ. అట్టి నీచజన్మంబు లెత్తెడి వారికి జన్మసంఖ్య హెచ్చును గాని యెన్నటికిఁ దగ్గదు. లోకులు తమకు మంచికర్మంబులయందు శ్రద్ధ దగులనీక నిర్వాణప్రాప్తికి విఘ్నమొనరించు నజ్ఞానాంధకారమునఁ బడి యీ ప్రపంచసుఖమ్ములు శాశ్వతమ్ములని తలంచుచు దురవస్థలకుఁ గారణమ్ములై కాంతాకనకమూలంబు లగు కామకోపాదులఁ జిక్కి నవయుదురని వెండియు, ౪౭

తే. గీ. అమలినమనీషచేఁ జెలియంగఁ దగిన
యట్టి నిర్వాణపదమున కాసచేయు
చున్న నాయన్నలార! యభ్యున్నతిప
దమ్మ్ర లీతత్వములు నాల్గుఁ దగ వినుండు. ౪౮

వ. ప్రతినరజీవితమ్ముఁ గడు బాములపా లని నమ్ముఁ, దుచ్ఛవ
స్థితిఁ బొంద లెన్నియో కలుగు జీవునకుం దురవస్థ, లెన్నఁడే
నతితరసౌఖ్య మబ్బినను నయ్యది పక్షివిధమ్మున ప్రనయో
ద్గతిఁ గనుఁ గాని శాశ్వతముగా దది మీ కనుభూత మాఁ గదా. ౪౯

తే. గీ. శైశవంబునఁ గొన్ని కష్టములు యౌవ
నమ్మునం దొకకొన్ని కష్టములు వృది
మిని మతియుఁ గొన్నికష్టము ల్పనుపడు మృతి
సమయ మందలి బాధ వశమె వచింప. ౫౦

క. అది గాన జన్మమెత్తినయది మొదలు మరణమునందునంతదనుక దుఃఖ
మదశయ కన్పడు సుఖమనునది కల్ల యటంచుఁ దెలియనగు నెల్లరకుఁ. ౫౧

ఉ. అనురాగమ్మునఁ బొల్చు దంపతుల కత్యంతంబు సౌఖ్యంబు గ
ల్గును గానీ యిదియు న్నశింపఁ బనిచు నాకుం దోఁప్ప దే మన్న శ

ప్వనితోరోజములేని భర్తృరదనపాత్రివారమేనిం జితా
ఘనవవ్యాహుతి గాంచుచోనిలువళక్యం బౌనె యొండొంటికిక్.

క. కదన మొనర్చెడి వీరుల కదనముగా మదము గల్గు, నదియును సత్తై
పొదలదు క్షణమునఁ బ్రాణము వదలుక దేహంబు పక్షివర్గము పాల్గాక.

చ. నరులును బక్షులుం బశుగణమ్ములు వృక్షవిశేషము ల్మనో
హరగతి నింకుఁ జొప్పడుట నందఱికిం ధర మోదధాత్రియై
కరమును సౌఖ్య మిగ్గలుగుఁగాని క్షుధర్థము పార్శ్వులం బర
స్పరహననం బసూయయు నసహ్యములై పెనువంతఁ గొల్పెడున్.

వ. కావున నెన్నివిధమ్ములఁ జూచిన సౌఖ్యంబుకంటె దుఃఖం బధికమ్మని యనుభవ
సిద్ధమ్ముగఁ గన్పట్టినను వ్యాధిపీడితుల నొండె వృద్ధుల నొండె 'మీకు జీవనేచ్ఛ
కలదా' యని యడిగిన జీవనంబు హేయ మను వాఁడొక్కఁడు నుండఁడక్కటా!
యీపాడు సంసారమాహాత్మ్యం బిదమిద్ధమని వచింప నలవికాదు. నిసువ్రలు
సైతము జీవనంబు కష్టభాజనం బనికదా పుట్టినతోడనె యేడ్చుచుండురు.
ఇట్టి జీవనంబు కష్టభాజనం బని నిశ్చయంబు వడసిన వారందఱు రెండవ
తత్త్వం బాలింపుఁడు.

తే. గీ. సర్వదుఃఖమ్ములకును దృష్టయై పరిధాన
కారణంబు తనంతనకల్గు దుఃఖ
మెయ్యదియు నెందుఁ గానరా దింద్రియమ్మ
లర్థమును మనోవృత్తి నలమఁజేయు.

సీ. ఆకాశహర్మ్యంబు లల్లింపఁగాఁ జేయు గగనమంబులు గలుగఁజేయు
ననోన్యవైరంబు నందించు మోహాదులను బ్రతిక్షణము వృద్ధిని బొనర్చు
ద్రోహ మీర్ష్య యసూయ దొలకరింపఁగఁ జేయు స్వప్నమ్మువోలె నసత్యమైన
మిథ్యాప్రపంచంబు తథ్యం బనెడు భ్రాంతి గలిగించు నీతృష్ణ; కాన దీని

తే. గీ. బొలఁగారాదు దీని సందర్భమునన
భూమి పాపభూయిష్ఠమై పొలుపు దఱుఁగుఁ
గలుపు బలిసినపై నవకాశమెట్లు
మించివిత్తనమునకు లభించుఁ జెప్పుఁడుఁ

తే. గీ. జీవితాంతంబునం దాత్మ చెడుగులైన
తృష్ణయను చెట్టువిత్తుల నెనయుకతన
మరల జన్మించునట్టి జన్మంబునందుఁ
బ్రిబలుఁ బృష్ణాకుజంబు లీపలుకు నిజము. ౫౯

వ. కావున నింద్రియనిగ్రహంబును బృష్ణావశ్యత్వంబును గల యోయన్నలార! మూఁడవ తత్త్వంబు విన్నవించెద. ౬౯

తే.గీ. ఇంద్రియముల జయించియు వృత్తులడఁచి
శాంతి వహియించి మృదులభాషణము చిత్త
శుద్ధి భూతదయయుఁ గల్గునుజనులకుఁ గ్ర
మమ్మ్రగా జన్మరాహిత్యమమరు నిజము, ౬౦

తే. గీ. స్వచ్ఛముగ వెల్గి దీపంబు చమురుతోడ
నశమియించెడి చందమ్మునఁ గర్మముగఁ బొ
సంగుఁ గర్మరాహిత్యంబు జన్మరహిత
తయును సమకాలమున నింత తథ్య మరయ. ౬౧

వ. మఱియు నింక నాల్గవతత్త్వంబు నిర్వాణమార్గంబు. అయ్యది యెల్లరకు ననులభం బని వెండియు. ౬౨

సీ. చదలంటు నొక్క రసాధరశ్యంగంబు నెక్కఁగ నుంకించునెడ విశేష
దార్ఢ్యమ్మ గల్గెడి ధన్యులు మార్గ మదెట్టిది యైనను నేగఁగలరు
గాని యశక్తులు కడుదూర మైనను సహాయించి మార్గమ్ము చక్కని యది
గాఁ జూచి నడుమను గా లూఁది విశ్రాంతి వడయుచు వారలు వడసినట్టి

తే. గీ. పదము కొంచెము వ్యవధిగాఁ బడయుదురు ప్ర
పంచమున నిట్లు నిర్మలభావులును ద
దితరులును గాంచుచుందు రొకింతకాల
పర్యయమ్మున నిర్వాణపదవి నెందు. ౬౩

వ. ఇమ్మార్గంబున విశ్రమించుచు మెల్ల మెల్లనఁ బోవువారికిఁ గొన్ని సోపానమ్ములు గల వవి వివరింతు. ౬౪

తే. గీ. నిర్దయ దురాశ కోప మనియెడి దుర్గు
ణమ్ముల నడంచి సర్వభూతమ్ములందుఁ

గరుణగల్గి యెపుడు సుసంకల్పులగుచు
మలయమారుతములభాతి మలయవలయు. ౬౫

తే. గీ. భూపతి వసించు కోటతల్పుల విధమునఁ
దమ వెదవు లెల్లపుడు మాయఁదలఁపవలయు
నెప్పుడేనియుఁ దెఱచిరయేని వచ్చు
పల్కు లన్నియు శాంతిమైఁ బరఁగవలయు. ౬౬

చ. తన యొనరించు కార్యము లుదాత్తములై యలరన్వలెఁ విశే
షనియతి నెందు మంచియొ యసత్కృతివారణమో తదంతర
మ్మున మెలఁగన్వలె, నటికపూసలపేరున నుండు వెండితీ
వను బురణించుచుఁ గృపయ భాసిలఁగావలె నెందుఁ జూచినఁ. ౬౭

క. వెరిచికొనఁగోరెడి సాధారణు లన్యాయ్యకృతులఁ దవులక జనన
ప్రారంభకారణము కర్మారంభము నెటేఁగి నడచు టభిమత మెందుఁ. ౬౮

వ. ఇయ్యవి నాలుగు నాలుగు మెట్లు, పారిశుధ్యంబును సచ్చింతయు నేకాంతత్వం
బును సదానందంబును ననునీనాలుగును బూర్వోక్త సోపానంబులకుం బైనుండు
సోపానంబులు. ౬౯

తే. గీ. ఆత్మ పరిశుద్ధి గనక యూర్ధ్వాభిగామి
గాఁ జన, దదేమనఁగ వెనుకఁ జిరకాల
మనుభవించిన సంసారమునకు మనము
కాంక్ష చేసినయేని విఘ్నంబు దొడరు. ౭౦

సీ. దారపుత్రాదుల దయగల్గుటయు నాటపాటల ననురక్తి బరఁగుటయును
మనమున కతిసుఖమనుఘటించుట యెల్ల వారల కిది యనుభవము, యీ తె
అఁగున భూతమ్ములఁ గ్రమముగ సమదృష్టిఁ గాంచి హృదయము పక్వంబొనర్చి
సత్యమ్ము దెలియ సత్సంకల్పమున యత్న మాచరింపఁగవలె నట్లు కొన్ని

తే. గీ. జన్మములు వోవఁ బోవ నిస్సంశయముగ
మనము నిర్మలమును విషయనిగళగళి
తమ్ములై యుత్థ్సితిం గని తత్వసిద్ధిఁ
గాంచుఁ బదపడి నిర్వాణగమన మెదవు. ౭౧

తే. గీ. తత్వసిద్ధిని బొందు పిదప మనంబు
తా్రిదుపాఱుచు విషయనిగ్రహా మొనర్చు
నేసహాయమ్ము గనక తా నెత్తు స్వచ్ఛ
మైన జన్మము జీవుఁ డాపై ననువుగ. ౭౨

క. పదపడి యీజన్మంబునఁ బొదలుఁ భూతదయ పిదప బుద్ధులనెడు వే
రొదవెడు వీరలు క్రమముగఁ దుదియగు నిర్వాణపదవి దొరకొందు రొగిఁ. ౭౩

తే. గీ. శత్రులను జంపి విజయమ్ము సంతరించు
యోధు చందంబున నసూయయును నహంక్ర
తియును నజ్ఞానకామసంశయనుఁనును జ
యించి యమ్మూఁడు మెట్టుల నెక్కఁవలయు, ౭౪

తే. గీ. ఆద్యసోపానములు నాల్గు నల్లనల్ల
నిట్లు తరియించి పై జీవితేచ్ఛ స్వర్గ
వాంఛ యాత్మస్తుతియుఁ బొరపాటు గర్వ
మనెడు దుర్వృత్తులను వీడనగుఁ గ్రమమున. ౭౫

చ. ఆటుపయి వాఁడు దేవతలకన్నఁ బ్రభస్తతఁగాంచి యెట్టిసం
కటములఁ జిక్కఁ, గా ప్రలయకాలమునందును హానిఁజెందఁ, కే
ప్పటి కొకరీతి నొప్పెసఁగుఁ బైపదనుం గనుఁ; గర్మసూత్రసం
ఘటితము దేహగేహము నిఁకం గొనఁగాఁ బనిలేదు వానికిఁ. ౭౬

క. నేనను శబ్దంబున కొక తానే వాచ్యంబు గాక తక్కఁ సకలముం
గాఁ నగు భేదం బెందును బూనక చరియించు హేతువున వాని కొగిఁ. ౭౭

వ. మఱియుం గొందఱు నిర్వాణమ్మున నాత్మ నశియించు ననియుఁ గొందఱు నిర్వాణమందును నాత్మ జీవించి యుంఁదు ననియుం జెప్పుచుందు, రిది సరిగా దే మనఁజన్మరాహిత్యమ్ము నొడఁగూర్చునట్టియుఁ గాలావధిశూన్యం బగునట్టియు నానందమయమగు నట్టియు నిర్వాణమును సౌఖ్యపదవి యిట్టి దని వచింపఁగ రాదు. కావున జ్ఞానమార్గం బవలంబించితిరయేని యది తనయంత గోచరమగు నని వెండియు. ౭౮

గీ. మన కసూయవంటి మనఃక్షోభకారణం,
బరిగణింపు కంటె నధికదుఃఖ

హేతు, విందిర్రియముల కెక్కుడు మోసగాం
డ్రెందు జే రటంచు నెఱుఁగు టొప్పఁ. ౭౫

క. ఒకొక్కక్క పాపహేతువుఁ జక్కఁగఁ దనకాలఁ ద్రొక్కఁజాలు నతఁడపో
యొకొక్కక్క మెట్టుపంతున నెక్కంగా నేర్చు మెట్టు లెల్లఁ గ్రమమునఁ. ౭౬

ఆ.వె. జ్ఞానమార్గమందు సమకీతిఁగఁ బ్రాజ్ఞ
మఱ్ఱి నేనిఁ దృష్ణ యబ్బఁజేయు
దాహ మెల్ల నడఁగుఁ దన్మార్గమున నెవ్వ
సుమచయఁబువంటి సుఖము దొరకు. ౭౭

తే.గీ. కర్మమోక్షసిద్ధాంతాఖ్యునికి నజ్ఞి
పుంగనులు సాటిరా, విది పొలుపునందు
నట్టి దిట్టిది యని చెప్పనలవికాదు
దీనఁ గల్గు నానందం బుదీర్ణమెందు. ౭౮

వ. పూర్వోక్తజ్ఞానమార్గానుసరణంబునకు నాచెప్పఁబోవు నీయైదుసూత్రంబు లావ
శ్యకంబులు. ౭౯

క. ప్రతిజంతువు మీవలెనే మితిలేని భయంబు లెత్తి మేటిదళను బొం
ది తరించుఁ గానఁ గరుణాన్వితులై యేప్రాణినేని హింసింపఁకుఁడీ ౮౦

చ. కలిగినచట్టు నొట్లఁ గొనఁగందగు, వార లొసంగిరేని వి
చ్చలవిడిఁ గొనంగఁ, నెసం గడునాసను నేరి ద్రవ్యముం
బలమున నొండె మోసములు పన్నుచు నొండె హరింపరాదు, చం
చలమగు దేహముం బెనుపఁ జక్కని ధర్మము వ మ్మొనర్తురే. ౮౧

తే. గీ. కూటసాక్ష్యం బొసంగుట కూడ, దేరి
నేనియుఁ బరోక్షమందు నిందించు టొప్పఁ,
దన్మృతమాడుట తగదు, సత్యమ్ము చిత్త
శుద్ధిఁ దెలియంగఁ జేసెడి సూటిగాఁడె. ౮౨

తే. గీ. మతినిఁ జెడఁగొట్టు గంజాయి మద్యరసము
దరికి రానీకుఁ; డెందు శుద్ధమగు దేహ,
మనులీనమనంబు గలవారి కధ్వరంబు
లనవసరములు గానఁ దత్త్యాగమొప్పఁ. ౮౩

క. పరదారగమనము మొదలు దురితమ్ములు సలుప కెపుడు దూరవిచార
స్థిరుఁడై యన్యాయమ్మునఁ జొరపడక చరించు టొప్పు సుగతికిఁ దెరువై. ౫౫

కే. అని యిట్లు బుద్ధుండు జననీజనకదారపుత్రిభృత్యాదిసమూహమందు
నడచు తెఱంగునఁ, దనవలె నువ్వెత్తుగా సంసారపు సుఖంబు చాగ మొనరు
పఁగ లేనివారు నిర్వాణమ్ము క్రమముగా నుత్కృష్టసంచార యుక్తిఁజేసి
కనియెడి తెఱఁగును, దన జీవితము నరుఁ డెవ్విధమ్మునఁ బుచ్చ నెనఁగు సుకృత

తే. గీ. మత్తెఱంగును గరుణార్ద్రిఁడగుచుఁ దెలిపి
మఱియు నిట్లను, నుపకృతి యొరులకు నొన
రించు నారికి విసు వొక యించుకేనిఁ
గలుగ దాయాస మింతయుఁ గడలు కొనదు. ౫౬

ఈ. తాదృశులైన వారలకుఁ దద్దయునుం గురుభక్తి భూతస
మ్మోదకమైన చిత్తము సమున్నతమై తగు నోర్పు నిప్పు డెం
తేఁ దనివారె నేనిఁ బయినేర్పడు జన్మ మపారయోగ్యతా
పాదకమై యితోధికకృపాయితమై పొలుపొందు నిచ్చలున్. ౫౭

వ. అని యనేకవిధమ్ముల బోధించి యానాఁటి కాసభఁ జాలించెఁ; బనంపడి యొక
నాఁటి యుదయంబున సింగళకుఁడను నొక గేస్తు స్నాన మాచరించి యూర్ధ్వ
వస్త్రిధారియై దిక్కులకు సాష్టాంగనమస్కారంబు లొనర్చు రక్తమ్ములును
శ్వేతమ్ములునగు కొన్ని యక్షతలు తత్తద్దిశల వెదచల్లుచుఁ గన్పట్టుటయు నతనిం
గాంచి, 'యిదియేమి యిట్లొనర్చెదు' నావుడు, 'మహాత్మ మా పెద్దలునింగినుండి
యు భువినుండియుఁ దెసలనుండియుఁ దొడరు నరిష్టంబులు వారిం-చుపొందకో
బ్రత్యూషకాలమున నిట్లొనరింపవలయు నని నా కానతిచ్చి రన, బుద్ధుం డిట్లన
నగి యిట్లను, 'నాహా యిట్లూరక నక్షతలు చల్లుకతన నరిష్టపరిహారంబు గానేరదు
సర్వజంతువులకును గోర్ధంబు లేక దయగలిగి తత్సూచకమ్ములగు కార్యంబుల
వర్తింపవలయునని మీ పెద్దల యభిప్రాయ'మని యిట్లు చెప్పం బొడంగె. ౫౯

తే. గీ. ప్రాచి నక్షతలను జల్లవలయు ననుట
తేజ ముదయించుటకుఁ దూర్పుదిక్కువోలె
నీకు జన్మకారణ మయి నెగడు తల్లిఁ
దండ్రి నెప్పుడుఁ బూజింపఁదలఁపు మనుట. ౬౦

తే. గీ. శమను దిక్కున నీగతిఁ జల్లు మనుట
తగు మలయమారుతము నిచ్చు దక్షిణదిశ
పగిది విజ్ఞాన మొసఁగుచు సుగతికిఁ దెరు
వైన గురువును బూజింపు మనుట సూవె.

చ. సరసిజమిత్రు రాకఁ గని సాంద్రతరంబగు రాగమూను న
వ్వారుణుని దిక్కునం దనుట వాసి మెయిం దివసావసానమం
దరయుచు నిన్నెదుర్కొని రయంబునఁ గౌఁగిటఁజేర్చు నెచ్చెలిం
గర మనురాగయుక్తి గనఁగాఁ దగునంచు వచించు టొప్పుగన్.

క. ఉత్తరదిక్కున నక్షత
లిత్తెఱఁగునఁ జల్లు మనుట యెంతే విజ్ఞా
నోత్తర మది యగుగతి దయ
సాత్తింపఁగవలయు ననుట యందఱియెడలన్.

తే. ఁ. భూమియందున నక్షతల్ వోయు మనుట
తద్దతాశేషజీవులఁ దనుపు మనుట,
నింగిపైఁ జల్లుమనుట యడంగి యున్న
తస్థితినిఁబొందఁ గోరఁగాఁ దలఁపు మనుట.

వ. అని యి ట్లుపదేశించి బుద్ధుండును నిదిగృహస్థధర్మం బనియుం జెప్పి కాషాయ
ధారులు వర్తింపఁదగు కీర్తులుం దగు ధ్వంగిం దెలిపిన నా సంఘుంబు వా రెల్లరును
వదాచారంబు వదలి ; కిల్బిషకుల దురాచారంబులు మాన్పించి జగం బంతయుం
సదాచారప్రవర్తకంబుఁ గావించె.

ఉ. ఈగతిఁ బుద్ధుఁ డీజగతికెల్ల మతంబు హితంబుగాఁగ వి
ద్యాగరిమన్ వచించుటయు నందఱు నింద్రియశాత్రవాళికిన్
లోఁగక మోదవారినిధిలోఁ దలమున్కలుగాఁగ మున్ని యా
యా గతు లెల్ల నెమ్మదికి నంటుగతిం జరియించి రొప్పుగన్.

వ. సర్వము నెఱింగినవాఁ డగుటచే సర్వజ్ఞుం డనియుఁ బునరావృత్తిరహితంబగు
నిర్వాణపదం బధిష్ఠించిన వాఁడగుట సుగతుండనియు నహింసాధర్మంబులకు రా
జగుటచే ధర్మరా జనియు దేని నపేక్షించి తనపురంబు వదలెనో దానిం గైకొని
మరల వచ్చినవాఁ డగుటఁ దథాగతుండనియు ధైర్యము మాహాత్మ్యము యశము
సిరియు జ్ఞానము వైరాగ్యము నను షడ్వర్గము గలవాఁడగుట భగవంతుండనియుం
స్కంధమార క్లేశమార మృత్యుమార దేవపుత్రమారు లను మారచతుష్టయజేత

యగుట మారజిత్తనియుఁ దపంబున లోకంబు జయించినవాఁడగుట లోకజిత్తనియు సంసారవిజయి యగుట జినుండనియు దివ్యదృష్టియు దివ్యశ్రోత్రము పూర్వజన్మశ్రుతియుఁ బరచిత్తవిజ్ఞానంబును నప్రత్యక్షవిషయజ్ఞానంబును వియద్గమనాదిలాఘవంబు ననునీ అభిజ్ఞలు గలవాఁడగుటచే షడభిజ్ఞుండనియు బుద్ధియు ధ్యానమును క్షాంతియు వీర్యంబును జ్ఞానంబును గృపయును శీలంబును బలంబును దానంబు నుపేక్షయు ననుపదిబలంబులు గలవాఁడగుటచే దశబలుఁడనియు బోధిసత్వసంపన్నుండగుటచే బుద్ధుండనియు సర్వార్థసిద్ధి గలవాఁడగుటచే సిద్ధార్థుండనియుఁ బలుకంబడు నమ్మాయాదేవీ నందనుండు తనతండ్రికి బోధించిన దినము మొదలు పంచషష్టవత్సరంబులు తదేకదీక్షగ సర్వభాషలయందు సమస్తజాతులకు సకలదేశమ్ములఁ దనమతంబు బోధించి వ్యాపింపఁజేసినఁ బంచాశత్కోటిసంఖ్యాకంబగు జనం బమ్మతం బవలంబించిరి. ౯౯

క. ఆమత మిప్పటికిని నెం తే మెయి నెక్కుడగు భంగి నెసఁగుటకుఁ గతం
బే మెయిఁ జూచిన భూతదయామతి యందలరుట యని యూరయుటొప్పుఁ.

మ. అలుకఁ లోఁగొని శంకరార్య లతిజీర్ణావస్థ నొందించినఁ
బలిమిం జెన్నగు నేమతంబు భువిఁ దత్ప్రాచుర్య మింతింతనాఁ
దలమే ! సర్వమతావలంబులగు మర్త్యశ్రేణితో నెంతయుం
దులఁదూఁచఁ బులు నూపఁగాఁ గలరు బౌద్ధుల్ నేఁటి కింతేటికిఁ. ౧౦౧

తే. గీ. బుద్ధునకుఁ గల యొక్కుఁడు భూతదయను
గూర్చి మా నేర్చుగతి నిట్లు గొంతదనుక
బ్రవాసినారము తద్గుణవై భవంబు
సారెసారెకుఁ బ్రేరణం బారఁజేయ. ౧౦౨

♦ ఆశ్వాసాంతపద్యములు ♦

౧. గోదాతీరస్థితరాజ్యా ! దానీయజనశరణ ! శాంత్యాభరణా !
భూదేవపక్ష ! ధృడసత్వా ! దక్షా ! కృష్ణరాయ వసుధాధ్యక్షా.

౨. హైమదలాభవర్ణ ! వసుధామరవర్ణకృతావతారక్షీ
రామ ! నుహృత్సమేతనిజధామ ! శుభాకృతిసోమ ! సోమతీ
రామ ! వదాన్యతావిజితరామ ! దయాతతభూమ ! పాపహృ
న్నామకకృష్ణరాయనరనాథమణీ ! కృతినాయకాగ్రణీ !

—♦ సంగ్రహ ♦—

శ్రీమత్కౌచ్చర్లకోట క్షితివిభుధకుల క్షీరవారాశిచంద్రా
ధామోదారా జగన్నాథ నృపకుముద శీతద్యుతిద్యోతరాజ
తామ్రాంబాదత్తపుత్రా కలితగుణగణా గణ్యపుణ్యప్రచారా
శ్రీమత్వేంద్రాడషంక శ్రితరసకవితా ! శ్రీయుతా ! కృష్ణరాయా ! ౧౯౫

—♦ గద్యము. ♦—

ఇది తిరుపతివేంకటేశ్వర ప్రణీతంబైన బుద్ధచరిత్రంబను
మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము
సమస్తసన్మంగళానిభవంతు.

—♦ బుద్ధచరిత్ర ♦—

శుద్ధపత్రము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
3	5	వింధరా	నిర్ధరా
,,	19	జగ్గయ్యు	జగ్గయు
4	18	బలుగాకు	పలుగాకు
,,	27	మొలగ్ప	మెలగ్ప
5	3	వర్తవతం	వర్తవ్రతం
6	13	దక్కుడగు	దక్కువగు
9	1	దంతముగ	సంకితముగ
10	9	షవన	షవణ
12	10	సాధ్వికిఁ	సాధ్వికి
13	6	ధట్టుఁడు	దట్టుఁడు
19	15	డాధీరుఁ	డాధీరుఁడో
25	11	మలయాంగబు	మలయాగంబు
,,	18	చుట్టి	చున్నట్టి
36	10	ైక	ైఅక
39	7	చినిపగిది	చినపగిది
40	10	లయ్యాను	య్యాను
44	4	సఖియ	సకియ
47	2	మిగులుఁ	మిగులు ;
,,	3	భ్రాక్నితా	పార్శ్వితా
48	17	పుట్టుటయుఁ	పుట్టుటయు
,,	18	కిట్టుట	గిట్టుట
54	15	ములు గు	ములు గు

54	23	గడఁగె	గడఁగు
55	5	పైపెచ్చు	పైపచ్చు
58	4	గట్టిపల్కు	నట్టిపల్కు
60	9	ప్రాపు	ప్రాపు
,,	15	నధిష్ఠించి	నధిష్ఠించి
62	7	నెన్నఁటి	నెన్నటి
65	28	సముద్రకంబుగఁ	సముద్రకంబునఁ
66	3	నూఁగు	లూఁగు
68	14	సకిలఱచు	సక్కలించు
70	6	పారికలు	పాలికలు
,,	24	విడచిన	విడిచిన
,,	26	సితాసి	శితాసి
78	1	గలపి	గలిపి
80	4	దత్వంబు	దత్త్వంబు
85	2	త్వరాయమాన	త్వరాయమాణ
87	8	మ్మిలకు	మామ్మిలకు
89	17	బాలు	బాల
93	5	లోష్ణంబు	లోష్టంబు
94	1	యొక	యొకి
95	11	లోపడ	లోఁబడ
,,	28	చనినప్పటి	చనె నప్పటి
96	14	బనియెను	జనియెను
98	9	జడలు	జడల
99	2	బిగించె	బిగించి
108	11	మమేదం అను	మమేదమ్మను
109	8	రాధివంతు	రాధిమంతు
111	10	యుఁదూ	యుఁదూ

119	22	ధర్మగతని	ధర్మగతిని
120	18	మృణ్మయ	మృన్మయ
,,	28		
123	2	లిరువురి	లిరువుర
126	12	నొకనాటి	నొకనాఁటి
127	12	నిట్టూరుపు	నిట్టూఁపు
128	6	గాంచి	గాంచి
128	25	కాంన	గానం
131	1	బ్రాకృత	బ్రాకృత
131	13	నవి	నవి
,,	24	వడయు	బడయు
132	21	కష్టములు	కష్టమ్ములు
133	2	వన్యా	వహ్యె
,,	3	మదము	ముదము
135	27	మెదవు	మొదవు
136	23	దేమనఃి	దేమన,
138	14	కృపాయిత	కృపాయుత
,,	22	నక్షత	యక్షత
141	2	విభుధ	విబుధ

72 వ పుట 20 వ పంక్తి ఇట్లు మార్చుకొనవలెను.

మొగమున ముల్లునాటెనె? ప్రబోధమొనర్పకపోతి మమ్ములన్

ఏలాపవాహాత్ప్యవు.

శ్రీ మత్పరదేవతాభ్యోనమః

లీలా మాహాత్మ్యము

పీఠికా న్యాసము



శ్రీ మరునల్కఁ బాప నడిఁకొయి శశిఁ గనుఁ గప్పి యూఁపెకెం
దామర మేడఁ దుమ్మెదవిధమ్మునఁ జొచ్చి కుమింప్రమంచు నా
రామపదమ్ములం బడి కరంచు లసద్రసరాజవల్లభ
స్వామి దయాళుఁడై మనుచు సజ్జనఁ గేయుని సర్వరాయనిఁ. ౧

ఉ. పొందుగ గబ్బిగుబ్బలకుఁ బూసిన కస్తురిపూఁతగా నుపేం
ద్రుం దలపోసి నెచ్చెలులు "తొయ్యలి భర్తకు మున్న లేచు టీ
చందమకా" యటంచు నెకసక్కెము లాడఁగ లోన నవ్వువా
ర్నందని సర్వరాయని నిరంతరమున్ దయఁజూచుఁగావుతఁ. ౨

శా. శ్రీరాంభోనిధిమధ్యభాగవిపుల శ్రీయుజ్మణీద్వీపక
ల్పారామాంతరచంద్రికాధవళపర్యంకం బధిష్ఠించి ను
స్త్రీరూపామరశక్తిసేవ్య యగుచుం జెన్నారు శ్రీదేవి స
ర్వారాయాభిధు నెల్లవేళ సుఖసంపన్నాథునిం జేయుతఁ. ౩

మ. "సతి నక్కుఁ గదియించి మోయఁదగునే సంసారి దామోచరుం
డతిలోలుం" డని నేలినేయుపతి గర్వాటోపముం జూచి యే
గతి నేవేళనొ దేహమందు సగముఁ గైకొన్న బల్ జాణ పా
ర్వతి భార్యాద్వితయీసమేతు నలసర్వారాయనిం బ్రోవుతఁ. ౪

మ. "వలరాజుఁ హరియించియుం దుపకుఁ బాపం బాఁపఁగా లేక యా
వ్వలలోఁ జిక్కితి నేనకాదె" యను నాపార్థిలేయగోత్రాత్మజఁ
గిలిగింత న్నగఁజేసి "యూఁ" ననుచు నంగీకారముఁ జూపు గు
బ్బలిరాయుం డలరాజశేఖరుఁడు సర్వారాయనిం బ్రోవుతఁ. ౫

మ. చతురాస్యుండు కలాకరుండు జగదాశ్చర్యప్రభావుండు సం
స్కృతభాషోదయుఁడు త్తమాభినుతకీ ర్తిప్రాభవోపేతుఁడ
ర్పితభక్తోచ్ఛ్రియుఁ డార్ద్రచిత్తుఁడు గురుశ్రీకుండునౌ బ్రహ్మపం
డితుఁ డెల్లప్పుడు సర్వరాయనికిఁ బాటించుఁ జిరాయుష్యముఁ. ౬

మ. "అనయమ్ముఁ దనయత్తగా రొసఁగు నాయైశ్వర్యముఁ శోభిలం
గనుజేయఁ సమకట్ట దెయ్యోడల వాక్కుంజాక్షి" యఁ దుర్యశం
బును వీడంగఁదలంచె నెవ్వనియెడఁ బుణ్యాత్ముఁడీసర్వరా
ష్ట్రనుఁ డద్దేవికిఁ బ్రీతి గొల్పుతఁ గవీట్సత్కారపారీణుఁడై. ౭

తే. గీ. కాళిదాసాది సంస్కృతకవుల కెరఁగి
నన్నయాద్యాంధ్రకవులకు నతులొనర్చి
కుకవులగువారలకు శతగుణముగాఁగ
మ్రొక్కికొందుము "మాకృతి ముట్టకుఁ" డని ౮

వ. అనిశిష్టాచారానుసరణంబుగ నిష్టదేవతాభివందనాదికంబాచరించి యుండునెడ.

క. వీరవరగ్రామణి కే దారము లాభామములును దగువాఁడు మహో
దారుఁడు తోఁటకులుఁడు సర్వారాయుఁడు పేర్మి మమ్ము రావించి యనెఁ౯౦

ఉ. తిరుపతి వేంకటేశ్వర సుధీమణులార ! కవీంద్రులార ! దు
ష్కరము శతావధాన మెసకమ్మునఁ జేయుటకుం గవిత్వముఁ
సరసముగా రచించుటకుఁ జాలినవారలు మీకుఁ దక్కఁ నొం
డొరులకు సంస్కృతాంధ్రకవితోచితపద్ధతి గల్గియుండెనే? ౧౧

క. వ్యాకరణము తెలిసినఁ గవితాకల్పనలేదు సుకవితావిదుఁడైనఁ
వ్యాకరణము రా దీరెం డీకాలమునందు మీక యెసఁగెఁ దలంపఁ. ౧౨

క. శ్రవణానందము నిజముగ నవ్య వేంకటరత్నమంత్రి కంకితముగ మీ
కవ మును రచియించినయా కవనమ్మొక్కిఁంత వినిన కవయితలకహో. ౧౩

తే. గీ. ఆత్మకూరు నృపాలున కంకితముగ
శ్రీనివాస విలాసంబు చెప్పికాదె
నాఁడు జోడుమషాల్చీలతోడఁ బవలు
నాగమండప మెక్కి యూరేగినారు ! ౧౪

వ. ఇదియునుంగాక. 11

క. గద్వాలపురములోపల విద్వాంసుల నెనిమి రామవిభుమన్ననే
తద్వాచకాక్షరాళీమద్వాచకలక్షితవిరుదమాన్యతఁ గనఁడే ! 12

క. వేదసమానము పుణ్యాపాపక మఘనాశకంబు భాగవతం బ
ష్టాదశపురాణములలో నైదవయది తెల్గునేయు టబ్బురముగదా. 13

చ. మఱియు నసేక భూవరులమన్ననమైఁ దగు వృత్తులంది బం
గరుబిరుదమ్ములం బడసి కానుకలం గ్రహియించినార లో
తిరుపతివేంకటేశ్వరసుధీమణులార, కవీంద్రులార ! చా
తురి నెఱిమాఱు మాకవిత తొల్లిటివారలఁ బోలు టబ్బమే ! 14

వ. అని పెద్దయుం బొగ్గిడ్డు ప్రశంసించి. 15

క. ఏఁగానదివేలాభువి నీలీలల నిఖిలసుఖము లెనసెడి నా క
య్యేలమహత్త్వమ్మును వినఁగా లోలత మించె సుకవికల్పితకృతిగన్. 16

క. ఏలానదితోఁ బెఱనది లేలా తులఁదూగుఁ ? నొక్క యింతజలమ్మున్
దా లో దాఁపక జలనిధి పాలుం గానీక పంటపైరుల కిచ్చున్. 17

ఉ. కావున నన్నదీమహిమ గా నొకచిన్నికృతిఁ రచించి యం
దేవియు నేనిఁ బుణ్యకథ లేఱిచి కూర్చి మదంకితమ్ముగాఁ
బావను నన్నుఁ జేయఁగలభారము మీయది యంచుఁ గవీంద్రుం
దావి నెసంగు వీటి కలభాతపుఁ బల్లెరమందుఁ బెట్టినన్. 18

వ. ఏమును దదీయవినయసౌజన్యాదిగుణమ్ముల కలరి విద్వత్తామాన్యమ్ములగు వచనం
బులకు సంతసించి యార్ద్రాంతఃకరణుల మగుచుఁ దదంకితమ్ముగఁ దత్కథాకథ
నమ్మున కంగీకరించి కృతివతివంశం బభివర్ణింప నారంభించితిమి. 19

అ.వె. గయుని తలకుఁ దొడవు, కలుముల జవరాలి
తొడకుఁదొడవు, వేల్పుదొరకు సిరియు
మేలుఁగూర్చు దాత, మిన్నేఱు జన్మించి
నట్టిచోటు వెలయు హరిపదంబు. 20

క. తాదృశమగు హరిపదమునఁ బొదిదుర్భావమ్మునొంది పరిబలెన్ శాఖా
భేదముల నొక్కవర్ణం బాదిన్ సచ్ఛాస్త్రి లాద్యు లందుఁ దలంపన్. 27

తే.గీ. అవనిఁ బెద్దాపురమ్మున కర్ధయోజ
నముగలుగు మేర వీరపర మనునూరఁ
బాఁడిపంటయు సిరియు సంపదయుఁ జగువు
కొదవలేకుందు రందొక్కఁ కుదుటివారు. 28

క. ఆకాఁపువాండ్రిఁ దోఁట లనేకముగా నాటి జగతి నిర్మలయశమున్
గైకొనిన వారి నందఱు నాకతమునఁ దోఁటవారటందురు జనముల్. 29

క. మానితధనుండు మర్యాదానిధి భూవరహితుండు దాత ఘనుఁడు వి
జ్ఞాని యుదయించె వెంకన నానాఁటికిఁ దత్కులమ్మునం దతయశుఁడై. 30

క. కృషివృత్తిగ నాతండొక ఋషిగతి సత్యంబుఁ దప్ప కెంతయు నతకి
ల్బిషహరులగు భూసురులే వృషవాహనులనుచు మది జపించుచుఁ బేర్మిన్. 31

క. సంతానార్థంబుగ నొక, యింతిన్ సీతాభిధాన నెంతయు సాధు
స్వాంతన్ గైకొనె సీతా కాంతన్ శ్రీరామమూర్తి గైకొనినగతిన్. 30

శా. తాదృక్కోటికులాబ్ధిచందుఁగ నసేతాచ్ఛృగ్యశోరాశికిన్
భూదేవాదృతదత్తచిత్తునకు ననూనక్షమాకారుణీ
యాదోనాథుఁడు వేంకనాంఘ్రిజున, కయ్యబ్జాక్షికిం బుట్టెఁ దా
యాచుం డొక్కఁడుఁ డాత్మవంశమున కుద్యత్కీర్తి సంధింపఁగన్. 30

వ. అట్టి కుమారరత్నంబున కావంపతులు వృద్ధానుమతంబున సర్వాయం డను
నామం బిడిరి.

క. సర్వాయఁడు సర్వం తర్వాణిహితుండు చనవు దగఁ బెద్దాపు
ర్యుర్వీపతి నికటమ్మున సర్వప్రాభవము తాన సవరించె నొగిన్. 33

క. శ్రీరుచిఁ దగు వేంకమయను నారిన్ బరిణయము చెంది నానాఁటికి స
ర్వాయఁ డతఁడు గనె నింపారఁగ నొకతనయు వేంకటాచలనామున్. 34

క. విద్వాంసుల కాతఁడు సం విద్వర్యుఁడై యొసఁగె ధరణి బెల్లుగ విభ్రా
జద్వర్తన యగు వెంకమ నుద్వాహము చేసికొనియె నొగి శుభలీలన్. 35

క. ఆయుమయుం బాతఁడు విపు లాయుర్భాగ్యముల నొప్పు ననఘుల సర్వా
రాయని, నచ్యుతరాముఁ, డేయగుణుం డుమ్మనాపనికి గనె ముగురన్. ఁ

సీ. తనతోడ జైనంబు గొనినమాస్తర నేల రాచినాఁడు భవమ్ము దాఁచినాఁడు
ఆర్యయించినవారి కష్టలసంపదలిచ్చి కాచినాఁడు పరితెష్టచూచినాఁడు
తనవారి భునత నెంతయుఁ బ్రోచి సుఖిశోల కూఁచినాఁడు యనంబు వోఁచినాఁడు
మహనీయులకుఁ దొక్కు మాన్యుల నొనంగ నోఁచినాఁ డపకీర్తి త్రోచినాఁడు

తే.గీ. రావు వేంకటసీలా త్రిరాయన్నపతి
తరుణీ శిరిభావయాంచిక తనకుఁ దగు ని
యంత్రి గా నెల్లయెడల స్వతంత్రిఁడగుచు
సర్వరాయఁడు ప్రఖ్యాతి సంతరించె. 32

క. పేర్వాసికెక్కి యెల్లెడఁ బర్వఁగఁ, దనయున్న వీరవరమునయందున్
జెర్వొక్కటి త్రవ్వించెఁ సర్వారాయండు పరిజలు సమ్మదమందఁ. 3౮

మ. కవియై పండితమండలీమృదుమనఃకంజాతకంజాతభా
భవుఁడై యచ్యుతరాముఁ డెంతయు దయాదాక్షిణ్యముల్ గల్గి భా
భవవిశ్వాసము నొంది యెన్నఁదగు నాణాదారుఁడై మించి వీ
రవరగ్రామము షేరుగాఁ దగుమురా రక్షించె నిర్వారియై. 3౯

సీ. ఏనాఁడు చూచిన నానావిపశ్చిత్పరిసంగసంగత మగారాంగణంబు
ఏవేళఁ గనుఁగొన్న శ్రీవల్లభశుభాభిధానపారాయణంబౌ ననంబు
ఏకాల మరసిన సాకల్యముగ వనీపకకోటుల కొసంగు పాణియుగము
ఏక్షణం బీక్షింప నిందిరానాభసత్కథల నాకర్ణించు కర్ణయుగము

తే. గీ. గలిగి పండితమండలి "లలితపాండి
తీవిభవమున్న వాఁడవు సీవు శాస్త్ర
నాఁదగుదువోయి" యనుచు విజ్ఞానమహిమ
వొగడఁగ యశస్వి పద్మనాభుండు తనరె. ర౦

క. ఒకయాత్మబోధమను పుస్తకమున్ గృతిగాంచి యతఁడు జనియించెను న
య్యకలంకుని సుబ్రహ్మణ్యకవీంద్రున్ సాహితీరసాంబుధిచంద్రున్. ర౧

ఉ. ఏఁబదిమాటలేల వినుఁ "డేఁబదివేల వరాలమోటు వి
ద్యాబలమున్న వారలకు దానముచేసినమేటిదాత" నాఁ

గా బహుపండితుల్ వొగడఁగా వినినారము మేమకాక యిం
కేఁబదిమందియైన నుతియింపఁగ నేర్తురె? పద్మనాభునిన్. ౮౩

క. ఆసర్వారాయఁడు కరుణాసౌశీల్యాది లక్షణంబులకున్ గుం
భీసుతసుతయగుచెల్లాంబాసాధ్విన్ బెండ్లియాడె భాసురలీలన్. ౮౩

తే. గీ. అసతీరత్నమందు నయ్యనఘుమతికి
సంభవించిరి వేంకటాచలము పద్మ
నాభమూర్తియు నరసింహ నాయఁడనఁగ
నాత్మజాతులు కూఁతు రమ్మాయి యనఁగ. ౮౪

క. వరహాలను వెంకయకున్ దరుణీమణియైన యమ్మనకుఁ గూఁతురు ము
ద్దరగడకులభవ నాగమఁ దరుణీరత్నంబుగా నతఁడు వరియించెన్. ౮౫

తే. గీ. పేర్మి నాగమకాంతను బెండ్లియాడి
వేంకటాచలనాథుండు వెలసినట్లు
పేర్మి నాగమకాంతను బెండ్లియాడి
వేంకటాచలనాథుండు వెలయకున్నె. ౮౬

క. తాతయగు వేంకటాచల మేతీరునఁ బేరుగాంచె నేతీరున భూ
దాతయను యశమునించెనో యాతీరునఁ బ్రబలె వేంకటాచల మితఁడున్. ౮౭

క. ఆరమణీయం దతడు సర్వారాయని దాత పేరివరహాలను ను
బ్బారావున్ గనెఁ గూఁతుల నారసె నమ్మన్నయనఁగ నమ్మాయియనన్. ౮౮

క. ఆయ్యేవురపత్యమ్ములు నెయ్యముఁదియ్యమును నెఱప నెఱిఁగాంచిరి యా
య్యయ్యమలిరువురు పెంచిన యయ్యన్మాయియను మేనయత్తయు మిగులన్. ౮౯

క. దూలము తిమ్మయకూఁతు సుశీలన్ బ్రహ్మాంబ యనెడి చెలువన్ గవితా
లోలుఁడు సర్వారాయఁడు కేలంగొని సుఖముచెంది కీర్తివహించెన్. ౯౦

క. చక్కనిసాహిత్యము నుతి కెక్కిన వాదాన్యకంబు నెఱుకయుఁ గలఁడై
యెక్కువ సర్వారాయం డక్కొమరులలోనఁ బ్రబలె నతినయగతులన్. ౯౧

క. నిగమాంతవేత్త కవియును నగు సింహంపూషి కామయాంతర్వాణిన్
దగఁగొల్చి సాహితీపారగుఁడై యలరారె సర్వరాయఁడు పేర్మిన్. ౯౨

క. వరహాలు సహజభావముఁ బొరయుఁగ జనియించినట్టి పుణ్యాత్మునకుఁ
నిరతాగర్భశ్రీమత్తరసికులు వచించుటయును దబ్బఱయగునే. ౫౩

సీ. విద్వాంసుఁడనుమాట విన్నంతమాత్రన మనమున నానందమునతఁ జెందుఁ
జెంది యాతఁడు తన్నుఁజేర నెప్పుడు వచ్చునో యటించును మది నూరుచుండు
నుండి యాతం డూర దండకేతెంచిన నెదుర్కొగాఁజను మూర మెంతయేని
చని తోడితెచ్చి వచ్చినవారితో శాస్త్రముల సందియమ్ములు ముచ్చటించు

తే. గీ. ముచ్చటించి మనమ్మున లొచ్చుగాని
సంతసముమీఱు వారల శక్తికొలఁది
సత్కరించి వినయమున సాగనంపు
సర్వరాయండు పినతాత సాటిగాఁడె! ౫౪

తే. గీ. తాతతండ్రులమర్యాద దప్పనీక
సర్వరాయండు సోదరసహితుఁడగుచు
భూసురాశీర్బలమ్మునఁజేసి వృద్ధిఁ
జెందెఁ జెందుచునున్నాఁడు చెందఁగలఁడు. ౫౫

షష్ట్యంతములు.

సీ. ఏతాదృశస్ఫీతిభూతివిఖ్యాతివిద్యాతిశయద్యోతితాంతరునకు
నాగమోదరపయస్సాగరచంద్రోదయునకు వాదాన్యకకనకఖనికి
ననుజద్వితయమనోవనజభాస్కరునకు వేంకటాచలపుణ్యవిభవమునకు
నేరువాకలగోత్ర వారాశిభవునకు దేవతాద్విజభక్తిపావితునకుఁ

తే. గీ. బుండకీకాక్షుపాదసంభూతమణికి
భూవరహితున కాచారపావనునకు
సరసకవిరాజపిక పుష్పసమయమునకు
సంచితాజస్రభాగ్యవిస్తారునకును. ౫౬

క. వీరవరగ్రామణి కతిధీరున కతిసాహితీకధీశాలికి గం
భీరునకు శాంతునకు సర్వారాయని కనఘతోఁట బంకేశవ్రనకున్. ౫౭

వ. ధనకనకవస్తువాహనపుత్రపౌత్రాదిసర్వాభ్యుదయపరంపరాభివృద్ధిగా మా
యొనర్పంబూనిన యేలామాహాత్మ్యమ్మునకుఁ గథాక్రమంబు: ౫౮

కథాప్రారంభము.

తే. గీ. నైమిశాఖ్యనెసఁగు నరణ్యమ్మునందు
శౌనకాదిమహాముని శాంతిధనులు
వ్యాసశిష్యుండుఁ బౌరాణికాగ్రణియగు
సూతుఁ గన్గొని హర్షసమేతులగుచు. ౯

చ. తెలిపితి రైవతమ్ములగు తీర్థను, లందును గౌతమీనదీ
కలితములైన శాఖలప్రకారము లానతియిచ్చి, తింకఁ ద
ద్విలసిత మేల నాఁజననదీమణిరై యొకశాఖ కొంతమం
డలము పవిత్రితం గొలిపె నా మునినింటిమి రౌమహాగ్నికి. ౬౦

క. ఏవేవి చానఁగలతీర్థావను? లెందుండి యెచటి కానది చనె? నా
యావిధమంతయు నానతి యీవే, మాపాలిదైవమీవే! యనఘా. ౬౧

శా. "ఏలా భుక్తివిధాయినీ" యనుచు ముస్నైనన్న భీమేశ్వర
శ్రీలామండలవర్ణనావృతి మతిన్ హెచ్చింపఁగా మాకుఁ ద
ల్కాలంబందుఁ దదాపగామహిమ వక్కాణింపుమన్నంత వా
చాలాత్మ్యము లేకపోయెను దదిచ్ఛన్నేఁడు తీర్పందగున్. ౬౨

క. అని శౌనకాదిమును లడిగిన సూతుఁడు గురువునకెఱఁగి కడఁగి కలహా
శనమునికి నజుం డెఱిఁగించినవిధమునఁ దద్విధంబు చెప్పఁదొడంగెన్. ౬౩

శా. కిమ్మీరుండను రక్కసుం డొకఁడు వేగీదండకారణ్యమ
ధ్యమ్మున్ జేరి సుఖమ్ము వీడి కడుముక్తాహారుఁడై యొక్క పా
దమ్మూర్ధ్వస్థలి మోపి చేసె నయుతాబ్దమ్ముల్ తపంబోలిఁ జి
త్తమ్మున్ దా ఁదరుణేందుశేఖరపదాద్వైతమ్ముగాఁ జేయుచున్. ౬౪

క. కులగిరులు గ్రక్కదలె నబ్ధులు ఘూర్ణిల్లెన్ దిగంతములు భీటాయెన్
దలకడచెన్ జ్వాలనము చుక్కలురాలెన్ దత్తపోనుగతమగు వేడిన్. ౬౫

సీ. తలమోఁదిగంగ కడలిరాచపసిబిడ్డ యగుచందురుని ముద్దులాడుచుండఁ
జేతిలోఁ దనరారు జింకకొమ్మలు తూఁగి జీరాడుజడలలోఁ జిక్కువడఁగఁ
బులితోలుపై వ్రేలు పున్కదండలచాలు చిలువరాతలలమణులను నొరయఁ
గందోయిఁ దొరఁగెడి కరుణామృతపువెల్లి మిసిమినాఁ దెల్లనిమేను మెఱయఁ

తే.గీ. గొండరాచూలు తనకొక దండగాఁగ
గిబ్బతత్తడిపై నెక్కి కెలన నడచు
భృంగితోఁగొన్నిముచ్చట లెంచికొనుచు
నమరవైరాకుఁ బ్రత్యక్షమయ్యె నిట్లు.

తే.గీ. ఇట్లుచనుదెంచి మహేశ్వరునకు
సాగి సాష్టాంగముగ నమస్కార మాచ
రించి కృపమీఱఁ దన్నాదరించు నతని
యెదుట నిలిచి స్తుతించె నిట్లెనక మెనఁగ.

మ. కరుణాసాగర ! బాలశీతకరరేఖాలాలిజూటాల ! ని
ర్జరగంగాతటినీమనోహరణ ! సూర్యచంద్రోమోహిన్నే
త్ర! రమానాథముఖామరప్రణతపాదా! నీకు జోహారు పా
మరునిఁ బ్రోవ్రుచు నన్ను శీతనగజామాతా ! దయాఁచోనిఁక్ ! ౧౬

క. అజగవ్యాళయ ! నగశయ ! యజగవశయ ! విమతమర్దనాశయ ! నీకుఁ
ద్రిజగత్పానధుర్యున కజరామరణునకుఁ బ్రణతి యర్పింతు శివా! ౧౯

క. ఘాతవు ముముక్షుజనులకు నేతవు భూతముల కధయనేతవు నగజా
మాతవు మాతవు భూమికిఁ ఘాతవు మాకెల్ల నీవ తరుణేందుధరా ! ౨౦

సీ. పోతుతత్తడితోడఁబోరాడి జడదారిబుడుత కాయువొసంగి ప్రోచినావు
బాణాసురుని యింటఁ బడి వానిమొగసాలఁ గాల్బంటుచేతిగాఁ గాచినావు
పాలమున్నీటఁ బాల్పడినవిసము ద్రావి సోఁకుమూఁకల డయఁజూచినావు
నినుఁగడ్పులో నుండుమని వేఁడు ఘానవుతమవున నెమ్మేను చాఁచినావు

తే.గీ. నీకు భక్తులయెడఁ గల్గు నిరుపమాన
కరుణ యేదేవతల కైనఁ గలదె శీత
గిరిసుతాకలితాంగ! చంద్రరసితాంగ!
రాజకలితోత్తమాంగ! ధరాళతాంగ! ౨౮

క. అనివినుతించిన హరుఁ డాతనిఁ గనుఁగొని "నీ యభీష్టమంబగు వరమున్
గొనుమిచ్చెద" నన వాఁ డిట్లనియెఁ ముఖమార ముకుళితాంజలియగుచున్. ౨౯

వ. "దేవా పన్నసేక్షునారికేళకర్మికరసాలాదికారామములును ముక్కారుంబండు
కేదారమ్ములును నేనధివసించు నీవింధ్యారణ్యభాగమ్మునందు సంపూర్ణమ్ములగు

టకు నిమ్నగత్వమ్మును సాగరసంగతత్వమ్మును లేక సలిలజలపరివాహ యగు నొక్కధునీలలామఁ బ్రవహింపఁజేయఁ గోరెఁ"ననుఁ మందస్మితసుందరవదనార విందుం డగుచుఁ జంద్రశేఖరుం డిట్లనియె. 23

తే.గీ. నీవుకోరినవర మిది నీక కాక
జగములకు నెల్ల సంతోషసాధకంబు
గాని యొండు వచించెదఁ గడఁగి చాని
నాలకింపుము సావధానాంతరమున. 24

క. ఏలామని నాకై యీ లీలం దపమాచరించు లేఖాపగతోఁ
బోలునొక పాపహారిణిఁ, గూలంకషఁ గడలి కిచ్చికోలున కెలమిఁ. 25

వ. అతని కా వరంబు ప్రసాదించుతఱి భవదధిష్ఠితప్రదేశంబుమీఁదుగాఁ దీసికొని పో నానతిచ్చి యేదేని నొకకపటోపాయమ్మున సాగరసంగమం బొనరెద ననుడుఁ గిమ్మీరుండు పురవైరి కిట్లనియె. 26

క. దేవా ! యేలామునియుఁ దేవాపగవోని యొక నదీమణి నప్సా
రోవారమున కొసంగంగా సలసిన కతము సెప్పఁగావలె నాకున్. 27

క. అనుడు గిరిశుండు నేలామునివరుని తపంబు లోకములకెల్ల వినా
శనకర మగుగతి నున్నది, చనఁగావలె నతనివర మొసంగుటకొఱకున్. 28

వ. అని యానతిచ్చి నీవడిగిన ప్రశ్నమ్మున కిట కనతిదూరమ్మున నీకెదురగు వృద్ధ మునీంద్రుం డుత్తరంబిచ్చునని యంతర్ధానంబు చెందుడుఁ గిమ్మీరుండు నచ్చోటు కదలి వృద్ధుంగాంచి కడచినవృత్తాంతమ్ము చెప్పి యడిగిన నతని కతం డిట్లనియె.

సీ. పులికశేరుకమీఁదఁగలతీఁట నేచోటఁ గొమ్మలతో జింక గోఁకుచుండు
నచిరప్రసూతమ్ములైన లేళ్ళిచోటఁ దపసులవీఁపులు దడవుచుండు
మొదవులేఁగలకైనఁ బులియాండ్రు చేచోటఁ జనవుగాఁ బాలిచ్చి సాఁకుచుండు
నేవేళ నీవారతృణరాసు లేచోటఁ జిఱుతవేళ్ళులతోడఁ జివుకుచుండు

తే.గీ. లతలు నగములతోడ షడ్ఋతువులందు
నేకరీతిగఁ బుష్పఫలైకతాన
గతులఁదనరారు నేచ్చోట గౌతమముని
యాశ్రమం బది యొప్పారు నశ్రమంబుఁ 29

చ. అచట వసించు గౌతమమహాముని శిష్యగణమ్ముతో బళా
పచ్రితకుటీరభాగమున భాసురవృత్తులు మౌనిసంఘ మా
డ్యచరితు లేచికొల్వఁగ నయమ్ముగ వారల కాగమాంతవా
గ్విచిరకథామృతమ్మున నకుంఠితమోక్షపదమ్ము చూపుచున్. ౮౧

వ. అటు లమ్మునీంద్రుండు తదాశ్రమమ్మున సర్వోపనిషదుద్ఘుష్యమాణ బ్రహ్మా
నందపరాయణమానసుం డగుచుఁ గాలంబుగడపుచున్నంత నొక్కనాఁడు
కలహాశనుండు,

శా. కైలాసమ్మున కేగి యచ్చట సుధాకాంతామణిం గాంచి "యో
పార్వతీలేయాచలకన్యకామణి! కృపాపారీణుఁడై నీమగం
డాలేఖాపగ నుత్తమాంగమున నిన్నర్ధాంగమం దుంచినాఁ
డౌలే" యంచు సపత్ని లిప్సురకుఁ బోరాటంబుఁ గల్పించుచున్. ౮౨

క. కలహాశనమునిఁ గని యక్కులపర్వతరాజపుత్రి కోపన యగుచున్
"దలమోదనుండు సవతిని నిల దెంపునుపాయ మొకటి యెఱిఁగింపు" మనన్.

వ. అత్తండును నల్లెయని "జయావిజయలను నీనెచ్చెలుల రప్పింపుము, వారు కృతఘ్ని
మగోరూపధారిణు లగుచు గౌతమాశ్రమమ్మునకుం బోయి తత్రత్యనీవార
సస్యభక్షణం బొనర్చినంత భవదభీష్టంబు చేకుఱు" ననుడుఁ బార్వతి చెలులం
బిలిపించి కలతెఱుం గెఱింగించిన. ౮౩

సీ. కప్పువోయినయింటఁ గల వాసములచేవ బక్కఁ జ్రేవులతోడి ప్రక్కలమర
నీ రెండిపోయి వన్నియ దక్కఁ బెన్నాయి పోలఁగాఁ దగు వాలమూలమొలయఁ
జిరకాలభుక్తమై చివికినపొలికట్ట భాతిగా నీరోమవాల మెసఁగఁ
బ్రాగంధపట్టెలపై నయశ్శంకులబొగడలునా ఖురములు చెలంగ

తే.గీ. గడియ కొకనూఱుసారులు కదలి జాఱు
గోమయస్రుతి యొడలిపై దోమపిండు
ముసరఁ జేయఁగఁ బెంపేదు ముసలియాల
యాకృతి వహించి రంత జయావిజయలు. ౮౪

వ. ఇట్లు భీభత్సమ్ములగు గోరూపమ్ములతోడఁ గౌతమాశ్రమమ్మువకుంజని తదుపస్థమ్ముగు
నీవారసస్యమ్మునంబడి చెల్లాచెదరు గావించిన గౌతముండును,

క. హుమ్మని కసరుచు దక్షాధ్వరమున నడరింప సదయు కతముగ నొకయా
"వమ్మా" యని యార్చుచు బుడమిమ్మళి గని పడియె మునికమితభయమొదవగ

వ. కైంకవయావును బలాయమానయగుచు నిటకుఁ బంచసయోజనదూరస్థిమ్మగు నేలే
శ్వరమ్మను నేలామున్యాశ్రమమ్మునం బడి మడియుటయు. ౯౯

తే.గీ. నెట్టపంటగ నాశ్రమనికటమునకు
వచ్చిచచ్చిన మొదవును జెచ్చెరుఁగు
దుఃఖభరమునఁ గాంచి తుందుడుకుఁ జెంది
నివ్వెఱఁగుపడె నేలాముని పర్యవరుఁడు. : ం

వ. పదంపడియొకశిష్యునిఁబిలిచి "యిట్యాదియెందుండియిందేతేంచెనో, యేమికతమ్మున
నిట మృతిఁగనెనో సవిస్తరమ్ముగఁ దెలిసికొ" మ్మని పంచిన వాఁడును గౌతమా
శ్రమంబుదరికిం బోయి యట మృతగోవిషయంబగువిచారమ్మున బ్రమ్గుబుషితండ
ముంగాంచి కలతెఱఁ గెఱిఁగి సమస్తమ్మును దనగురువునకు విన్నవించె. ౯౧

క. "బుషులును గోహత్యాకిల్బిషయుతు గౌతమమునిని వెలిఁబెట్టుచు నా
వృషహాయశిరస్సనకూలఁకషనిలకుం దె" మ్మనిరి యషు మెడలుపొంఁ దెఱ. ౯౨

వ. అనవుడు గౌతముండును నేలామున్యంతేవాసికతమున ద్వితీయగవీమరణమ్మును
నిమటంజేసి "తద్గోహత్యాజనితంబగు కలుషం బెవ్వరిది" యని యడుగుడు బుషు
లిట్లనిరి.

క. "ఎవని వనాఁతమ్మున రెండవయాఖును జచ్చియుండె నతఁడ తదేనో
ర్ణవపతితుఁడు కాఁగల" డనుచు వినిచెఁ దదుదంత మతఁడు సొంపుగవినియెన్

వ. విని "తదఘనిష్కృత్యుపాయం బానతిం" డనుచు నేలామునియు గౌతముం బోలె
బుషుల నడిగిన వారును నతనికిం బలె నొడివి రిట్లిరువురును గోహత్యాసమా
కాంతులగుచు బ్రిహ్మాద్రికడకు గౌతముండును వింధ్యగిరికడ కేలాముని యు
నరిగి యచట ఘోరమ్మలగు తపమ్మలొనర్చుచుండి రంత, ౯౫

క. దేవేంద్రుఁడు తన్మౌని తపోవిభవమ్మునకు దిగులువొంది తనంత
భావజుఁ బిలిపించి మనోభావము తెలియంగ వినిచెఁ బదపడి యతఁడున్. ౯౬

వ. "ఇంతమాత్రమ్మున కింతచింతయేల" యని యచ్చరలయందుఁ బోడిమలగు

ఉ. అచ్చరలార! మీ రతిరయమ్మున బ్రహ్మనగమ్మునందు మై
మచ్చికయైన లేక నియమమ్మున వర్తిలు గాతెముక్త జగం
బచ్చెరువంద వింధ్యనగమందుఁ దపంబొనరించు తాపసిక్త
బొచ్చెము కొల్పి యిర్వురను మోసమొనర్పుఁ డటంచుఁ బంచినక్త. ౯౮

శా. కొంగుల్ జాఱఁగఁ గట్టి యాచిగురుటాకుంబోఁడ్లు నెమ్మేను లు
ప్పొంగఁ భూషణభూషితాంగులగుచుఁ భూపామణీపాళి బ్రై-
యంగఁ జన్నులు పైటలో నొదిఁగి పైయుంచెత్తి వోబూచులా
డంగఁ డగ్గఁటి రమ్మనీంద్రులను గాఢప్రేమలో ముంపఁగఁ. ౯౯

వ. అం దూర్వశి గౌతమమును యెదుట హావభావోచితమ్ములగు నృత్యమ్ములు
సల్పియుఁ గర్ణపేయమ్ములగు గీతమ్ములు పాడియుఁ మరులుగొల్ప నవశయగుచు
మరల నమరావతి కరుగుదెంచి తదీయగాఢతపోనిష్ఠాగరిష్ఠత్వంబు దేవేంద్రునకు
విన్నవించెఁ; దిలోత్తమయు నేలామునిపాలికింబోయి, ౧౦౦

ఉ. భ్రూఁకులు మోసులెత్త నెలపాలు చెమర్పఁ బటీరకోటరా
నీకనివాసమైతగు ఘణిప్రకరంబు కరంబు వేడ్కఁమై
నూకొనఁ గోకిలల్ ప్రతిరవోదయముం బొనరింపఁ బాడె న
వ్యాకులలీలఁ గట్టెదుట నమ్మునిఁ యచ్చెరువందఁ చూడఁగక్త. ౧౦౧

సీ. ఘస్రాంబుబిందుప్రకాండంబు మేనెల్ల ముత్యాలచేతుల నురువు నెఱపఁ
గాళ్ళగజ్జెలమ్రోఁత గళ్ళుగళ్ళని పజ్జఁ గల యంచలకుఁ బ్రోదిగఱపుచుండఁ
జలితాంగుళీదళీకలితాభినయము వాక్యపరంపరకుఁ డీక గాఁ జెలంగఁ
గలితకంకణఝణత్కారంబు వనదేవతల వీనులకు నమృతంబు వోయఁ

తే. గీ. గులుకు క్రేగంటిచూపుల నలుక కొంత
నేపు సింగారమొకకొంతనేపు కొంత
నేపు కరుణము మఱికొంతనేపు హాస్య
మొలుక నాట్యంబు సల్పె నప్పలుగుసాని. ౧౦౨

తే. గీ. హరిహరబ్రహ్మ లెవని దాసానుదాసు
లెవని యావేశ మెట్టిజితేంద్రియులకుఁ
గనుళు పొరఁగప్పజేయు నక్కమలశరుఁ డ
ప్రతిఁగఁ బోనీక కలఁచె నేలామునీంద్రు. ౧౦౩

ప. ఇట్లు కుసుమపరిమళవిదళితమానసుండగుచు నమ్మునీంద్రుండు తేటిచూచి
యారామ రామణీయకమ్మున కచ్చెరువంది తపమ్ము సాలించి మనమ్మున నిట్లు
వితర్కించె. ౧౦౪

శా. ఓరా! యీచెలి దేవతాతరుణియో, న్యాంగనారత్నమో,
చారస్త్రీమణియో, పడేనగరీచారస్త్రీంగియో, కిన్నరాం
భోపుణ్ణోత్రయొ, నానవాంగనయొ! సమ్మోదిమ్ముమై నస్మదీ
యారామమ్మున కేగుదెంచెను మదీయమ్మైన పుణ్యమ్మునన్. ౧౦౫

సీ. వికసదిందీవరప్రకరమ్మునకును నోనామాలు చెప్పు నీనాతికనులు
చక్రవాకవిత్రిచక్రమ్మునకును మంత్ర ముపదేశించు నీతరుణిచనులు
పదియాఱుబన్నె హరొంబట్టుబొమ్మకు నైన వెలఁదిపట్టనీయు నీ వెలఁదియొడలు
మదవంతిగమనచామరంధ్రమునకైన లెక్కరా నీయు వీలేమనడలు

తే. గీ. కోటి చంద్రుల నొకసారి గొన సమర్థ
మైన నీ రామ ముఖకాంతి యతులకేని
మాన్య మీ భామ కంకణోమందరవసు
స్థలంగముల బారు మీఱు నీ యింతి యాపు. ౧౦౬

ఆ. వె. అంచు లేచి ఓర్గ నత్తిలోత్తమ మహా త్తి
కొగిలించుకొనియె వేగ మునియుఁ
గనుల కింపుగల్గు కాంతఁ గన్గొనినంత
మారుబారిఁ బడనివారు గలరె! ౧౦౭

కం. అనఁజేసినమ్మ పట్టసి నేర్పుమిఁబాతెఁ గోమరాంగి కిరాస్త్రీజనహాలయందుఁ
గమనీయనేర భీకరతలదజ్జ్ఞే రేజమండమండితనర స్తుతులయందు

తే. గీ. గిరినదీసైకతమ్ముల కేలఁకులందుఁ
జంద్రశాలాయమానరసాధరోన్న
తశిరతలములందు నతఁడు సుఖించె
నత్తిలోత్తమతో హత్తి యనుదినంబు. ౧౦౮

వ. ఇట్లు తిలోత్తమైకతానచిత్తమ్మున నత్తపస్వి యయిండె; నటి గౌతముం డపూర్వ శిక్షి యగోఁబడక తనయెఱదపు బొనర్చికొనుమన్నంచఁ బుట్టెడి సాహాత్కరించి "నాయు నరమ్మునఁ గోరికొమ్ము" మన్న ఒక్కాఁబటిప్రకటు డేగుదెంచి నమస్కరించి యిట్లనియె.

తే. గీ. ఒక్కనాఁడార్ద్ర మయ్యని వొక్కనాఁడు
నెట్లుపంటొ నన్నిచ్చి చుట్టికొనిదెమ్ము
" తపఃఫలాజూటు దేమనం బిమ్మటిని
నీ " మ్మనిరి మహాను భావాంఘ్రి తోయజాంచే. ౧౦

క. కావున భూతలమున నీ దేవేరిఁ బాఱఁజేయఁ బిదికితె నాతో
దేవర! యచ్యుగ్రహింపు మిదే వర మని వేఁడినంత నీకుఁడు నేర్కొనఁగ. ౧౧

వ. ఒక జటాకుహరమ్మునుండి ధారాముఖంబుగ నద్భేషజసీలామంబు మహిత సయ్యది సహస్రముఖముల నుద్ఘుషించుచు మింటికి మిటికి నొక్కపై బ్రహ్మర్షి పయికిం బర్వుడుఁ బురారి గౌతమున కిట్లనియె.

క. "వెనుకకుఁజూడక వేగమ చను మీ వాగ్ధరము నెంటఁజనుదెంచును వా
ర్ధినిఁ గలుపు మెవ్వరేనియు నిను నడిగిన నక్కశాఖ నివార్య మనుచున్. ౧౩

వ. గౌతముండును నతిత్వరితగమనమ్మున స్వాశ్రమతటమ్మున వేగుదెంచి యటనుండి యడిగినబుషులకెల్ల నొక్కొక్కశాఖ నిచ్చుచు రత్నాకరమ్మునం గలిపె; నదియ యిటు కనతి దూరమ్మున గోదావరియను నది యని మఱియు నిట్లనియె. ౧౪

క. ఏలామునియుం దపముం జాలించి తదంగనావిచారవివశుఁడై
యాలీల సంచరింపఁగ నాలేమయు విడిచి స్వర్గ మరిగెఁ దనంతన్. ౧౫

వ. ఇట్లు చనినంతఁ దద్గతచింతాక్రాంతుండగు నమ్ముసీంద్రుండు గోహత్యాసంభూ తంబగుపాపమ్ము తక్షణమున బాంతుకోగాకా మ్ము పహరించుచుఁ దపోనిష్ఠితుఁడై మును మునులు నోడివిన గంగావతరణం బొనరుకమున్న గౌతమకల్పితంబని యెఱింగి యతని పాలికిం జని సవినయమ్ముగ నిట్లనియె. ౧౮

తే.గీ. అక్షుపాదమునీంద్ర ! త్రైయక్షమైన
వరము నెంపున గోహత్య బరిహరింతు
దివిజగంగను భూమికిఁదెచ్చి నాకు
నిమ్ము తచ్ఛాఖఁ బాపనివృత్తిపొందె. ౧౯

వ. అనిన గౌతముం "డింతకుమున్న యడిగితేని బుుషులకట్లనీకునునొసంగువాఁడ సాగరాధీనమొనరించితిఁ గాన నిఁక నిందొకబిందువేని నాకీరా" ఁడనిన నేలా ముని యుఁ గోపించి యిట్లనియె.

తే.గీ. పుడమినెల్లడ భూాణులె యొడయులైన
కాలమునయందు నీనది కట్టఁబడును
తావకీనాశ్రిమంబుచెంతను నటంచు
శాపమునొసంగి తనయంతఁజనియె నతఁడు.

వ. ఇట్లు చని గోదావరికన్న మిన్నయగు నొకతటినిం దెచ్చునిచ్చ మరల వింధ్యాద్రి గహ్వారమ్మున ఘోరాగ్ని తపమ్మున నున్నవాఁ డతం డచిరంబున భవదభీప్సితంబు చేకూర్చుఁ దదర్థంబ యీశ్వరగమనం బని చెప్పి వృద్ధయతీందుర్ఁడు యథేచ్ఛం జనుటయుఁ గివిూరుండును దన్నదీపరివాహాన్ముఖీనమనస్కుండగుచుఁ గివిూరపురమ్మున నుండె; నట నీశ్వరుఁడును నచ్చోటు కపలి యేలాముని కి సాక్షాత్కరించి యిట్లనియె.

క. ఎందులకై నీవు తపం బుం దగుగతిఁ జేయుచుంటి వో యెఱుఁగుదు దీ
నం దీఱు నీదుపాతక ముం దరలు నదిన్ గ్రహించిముదమునఁ జనుమా. ౧౨౧

వ. అని చెప్పి జటాకుటీరమునుండి యొకవారిధార ననుగ్రహించి మఱియు నిట్లనియె

తే.గీ. ఎచట వెన్కకుఁజూచిన నచట నాఁగుఁ
గాన వెనుకకుఁ దిరుగక కడలు మినుఁడు
పొడుపుగిరిమోఁదఁ బొడుపకమునుపె వేగ
వారినిధిలోనఁ గల్పు మవారణముగ. ౧౨౩

వ. మఱియు నిట నుండి భవదీయాశ్రమంబగు నేలేశ్వరమునకుఁ జని యట నేతదీయ వాఖ్యరమ్మున నేలేశ్వరు నభిషిక్తుం జేసి యట నుండి కివిూరసీమఁ జొచ్చి పీఠీపుర మ్మ్రచెంతనుండి సముద్రిమ్మునకుం గొని పొమ్ము పొమ్మని యానతిచ్చి యంతర్ధా నంబుచెందిన నమ్మునియు హగోపదిష్టంబగు మాగమ్మునఁ గదలి చనుచున్నంత.

క. మును కివిూరానురునకుఁ దనయిచ్చినవరము పెంపు దలఁచి హరుఁడు చ
య్యనఁ గోడియగుచు నది కొసినగతిఁ బీఠీపురమ్మ్రచెంతం గూపెఁ. ౧౨౪

క. ఏలామని యూరావం బాలించి నిశావసాన మాయె నటించుక్
గాలోచితకృత్యమ్ముల కాలోనన వెనుకఁ జూచె నాశ్చర్యమునక్. ౧౩౬

క. మని నిలిచిన నయ్యోలా ధునియునునట నిలిచిపోయెఁ దోయధికిం దో
డ్కొనిపోయి సంగమింపం జనవైతి నటించు మునియు సంశయపడఁగక్. ౧౩౭

వ. ఇట్లాపగారుకంబు నిలిచిపోయిన మునియు నిశ్చేష్టితుండగుచుఁ బ్రభాతసూచక
మ్ములగునిమిత్తమ్ములు మఱియవ్వియుం గానక యిదియెవ్వరిచియో యొకకపటో
పాయంబని తలంచుచు గయపాదాధారంబగు కాసారంబు తీరంబున నటునిటు
తిరుగు చరణాయుధమ్ము గాంచి మెల్లన నిట్లనియె. ౧౩౮

మ. చిరకాలంబు తపమ్ముసల్పి తుద కా శీతాంశుజూటాలు మే
ల్వారముక్ గాంచి ముముక్షువై నఘహరైలానామకేతన్నదీ
తరుణిక్ వారిధి గూర్ప నేగుతటి నంతర్విఘ్నముం జేసి పెం
పఱ నాకుం బరమాపకారమొనరింపం బూడియే నీకొగిక్. ౧౩౯

వ. హరుఁ డీధునీలలామంబును నావెంటం బనుచుతటి వెనుకకుం జూడకు మనియుఁ
బ్రభాతమ్మునకు మున్న సముద్రముం బ్రాపించునదియనియు నానతిచ్చిన నేనును
నతిత్వరితగమనమ్మునఁ జనుచెడ భవదీయారావం బాలించి ప్రభాతాశంకి
నగుచు వెనుకకుం జూచినకతన నీనది యిట నిలిచిపోయె. ౧౪౦

క. కొక్కొరకోకో యని నీ విక్కరణి నకాలమంచ యిటు గూసి ననుక్
ధిక్కారి మొనర్చితి నీ నిక్కపుఁగత నెప్పవేని నిను శపియింతుక్. ౧౪౧

క. పారావారములోనక్ జేరనినది ద్విజవరసమచితశుభకర్మ
ప్రారంభమునకుఁ దగ దని నీరసముగ నెంతు రెంతనీరు గలిగినక్. ౧౪౨

క. నిటలాక్షున కుల్లాసము ఘటియించి కళింగదేశగతికై నది నొ
క్కటి వెలయించిన దానిం దుర్నటికాలగులోనఁ గూల్వఁ దొడఁగితి వకటా. ౧౪౩

వ. అనుచు నిరంతరచింతాక్రాంతుఁడగుచు వందురు నమ్మునీంద్రునకు నిజస్వరూప
మ్మున సాక్షాత్కరించి పురారి యిట్లనియె.

క. మున్నొక దోషాచరపతి నన్నుగుఱించి తపము చేసినన్ దానికి "నీ
వెన్నఁగ నొనరఁ మొసంగెద నన్నా" యనే నాతఁడిట్టులడిగె వరమ్మున్. ౧౪౫

క. పేరాక్షసుండ మా కివిమ్మార్కపుకీమంపలంబు మేల్ మేలుగ ము
క్కారుం బండఁగఁ జేయఁగ నేలొక్కఁ డనుగ్రహింపవే పురహైకి. ౧౩౯

సీ. కడఁగి మద్దేశం బచ్చపుగాఁచేయు నిక్కువగాని గ్రామలక్ష్మి
మొండు పాఁతఁగఁ జేసి నిండారి ముక్కారుఁ బండఁజేయుము ధరామండలమ్ము
సాగరసంగమ మాఁగఁగాఁబోవు దారి లాఁగోపకి ముపోటు దవుల కెక్క
వారామములు వృద్ధిఁ బొందఁగా నీఁ బనచాగమాఁపులు గసాలాగములును

తే గీ. నారికేళకర్జికుకములు నాగఁబ్లి
కలును మొదలగు మంచి నగములు లతలు
మిగులఁ జెలువారు కతమున జగతి నెగడి
మీఱుఁగాఁబోలె నయ్యె కివిమ్మా సీమ. ౧౪౪

చ. అనుచు వరమ్మ్రఁ గోరుకొనునంతట నేసుఁ డ్డాయమంమ నా
నిని బరిత్యక్తుఁ జేసి యొకనిమ్మగఁ జేసి చనుఁ బాచరించు నీ
కును వర మిచ్చి రాక్షసుఁడు గొన్నఁ డాఁబు ఫలింపఁ జేయ నీ
ధునికి సముద్రసంగమము చూఁపు చేసెఁ గుక్కుటంబనై. ౧౪౫

వ. కావునఁ గొండొకవిచారంబు దక్కుమవా జ్ఞంజేసి. ౧౪౬

క. ఈకల్లోలినిఁ బాదగయాకాసారమునఁ గలుఫ్ర మచ్చట నే నీ
యాకారముతోనుండు నిరాకులగతిఁ గుక్కుటేశ్వరాంకం బొప్పన్. ౧౪౭

తే. గీ. గౌతమీసాగరమ్ములు కలియుచోట
నభిషవమ్ము లొనర్చినయంతఫలము
దీన స్నానంబుచేసిన మానవులకుఁ
గల ఫలంమ వరం బిత్తుఁ గరుణ నీకు. ౧౪౮

క. ఏనరుఁ డైనను నిత్యం దీనదియంచేని లేక యీమడుగునయం
దేనియుఁ గృతాభిషేకుం డైనంత మదీయపసుపు యనని కొనఁగుదున్. ౧౪౯

వ. అదియునుంగాక నొండొకకాలమ్మునకు గౌతమ్యుపనది యగు శబరినుండి వెడలి
యొక శాఖ దీనం గలియు దానంజేసియు నీయ్యది భుక్తిముక్తిప్రదాయిని
యనంబరఁగునని నర మొసంగు ననఁగఁ జంజనుంగాంచి యేలామునియు నాలీగా
కల్పితంబగు కుక్కుటాకారం బప్పాదగయాకాసారతీరమ్మునం బ్రతిష్ఠించి
యాశ్రీమమ్మునకుం జని సుఖింబ్రుండె నని విరించి నారదునకుఁ జెప్పిన తెఱం
గున సూతుండు శౌనకాదులకుఁ జెప్పుటయు.

ఆశ్వాసాంతపద్యములు.

క. నిరుపమసాహిత్యరసాభరణ ! వితరణప్రవీణ ! పండితకవిరా
డ్వరుణాలయచంద్రోదయ ! చరణోద్భవ పంచరత్న ! సఫలితయత్నా. ౧౮౪

చ. పరతరుణీసహోదర! విభాతవిభాసితసహోపచారవరా
వరహిమభూధ్రకైణధర తారక తారకభూధ్రగోవర
స్ఫురదురుకీర్తిహార! పరిపూర్ణతరప్రతిభావిహార! భూ
సురచరణాబ్జరేణుపరిభూషితహర్మ్యనివాసభాసురా ! ౧౮౫

మాలిని. నయవినయవిహారా! నాగమాంబోకుమారా !
స్మయనిరతవిమారా ! సాధునుత్యప్రచారా!
నియతసుక్షతక్షత్యా! నిత్యసంహృష్టభృత్యా!
ప్రియవిలసితసత్యా! ప్రేణితార్థిపర్ణిత్యా!

గద్య.

ఇది శ్రీ * * * తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబగు
నేలామహాత్మ్యమున్నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ మత్పర దేవతాయైనమః

ఏ లా మా హా త్మ్య ము

ద్వితీయాశ్వాసము

క. ధరణీసురపాదాంబుజపరిచర్యానిరత ! పాదభవవర్ణాగ్రే
సర ! సాహిత్యవిశారద ! సరసకవివిధేయ! తోటసర్వారాయా ! ౨

వ. అవధరింపు మనంతరంబు శౌనకాదులు సూతుంగాంచి యిట్లనిరి.

క. ఈయేలానదియొడ్డున నేయేతీర్థములు గలవో యెటిఁగింపుము మా
కాయాతీర్థమ్ములు మఱి యాయాతీర్థముల ముక్తినందినవారిఁ. 3

వ. నావుడు సూతుండు బ్రహ్మ నారదునకుం జెప్పినతెఱం గిట్లు సెప్పందొడంగె నఁ

సీ. సోమయాగము మొదల్ గా మన్ననలుగన్న జన్నమ్ము లొనరించుచున్నవారు
అతిథు లభ్యాగతు లరుదెంతురే వారికన్నదానము చేయుచున్నవారు
అన్యతంబు లేక విద్యల గోష్ఠిచే సర్వకాలంబు సుఖలీలఁ గన్నవారు
కొడుకులు మనుమలు కూఁతులు మొదలుగ బహువృద్ధిగను కుటుంబములవారు

తే.గీ. ఆయువు శతాధికమ్ముగ నలరువారు
భూసురోత్తము లెపుడుఁ గాఁపురము సేయఁ
దనరు నేలానదీయామ్యతటనిఖాత
యూపభానురమగు శాల్మలీపురంబు. ౪

వ. అప్పురమ్మున. ౬

తే.గీ. సోమయాజి యొకం డుండు సుదతితోడ
నతని నామంబు గణపతి యండ్రు భార్య
పేరు నరసాంబ యందు రా పెయును నాయ
నయును సంసక్తు లన్నదానమ్మునందు. ౭

సీ. ఉదయమ్మునన లేచి యుదధిజాతకళత్రి నొండె నిటలవీతిహోత్రి నొండె
ధ్యానించి యేలానదీనిర్మలారంబుపర్వాహంబులోఁ గ్రుంకి వార్చి ప్రాత

కాపాసనమున యథాగమోక్తమ్ముగ నగ్నులఁ బూజించి యంబికామ
హామనూపాసనమాచరించుచు ధర్మపత్ని పాక మొనర్ప వైశ్వదేవ

తే.గీ. మాచరించియు గృహదేవతార్చనంబు
చేసికొని బలియిడి గృహాజిరమునందు
లీఁ నిదిరించు నతిథుల లేపి వారి
తోడఁ గుడుచు మ్మటంచన్న మాబాపడుఁడు. —

వ. ఇట్లు భుజించి వారికిఁ దాంబూలం బొసంగి దక్షిణ వెట్టి తీర్థయాత్రా మాహాత్మ్యక ధనాదికమ్ము లగునల్లాపంబులఁ గొండొక నేపు గడపి వారును భోజనాయాసజని తనిద్రాపరవశాత్ము లగుడుఁ దానును గొండొక విశ్రమించి యంత నంతేవాసిజన ము లేతెర నాసాయంబు సకలశాస్త్రార్థ పరిసంగమ్ము లొనర్చుచు సంధ్యాకృత్య మ్ములు దీర్చికొని యగ్నికార్యంబు నిర్వర్తించి సూర్యోపులం గలసి భుజించుచు ననుదినం బిట్లు యుక్తక్రమమ్మునఁ గాలము గడపుచున్నంత నొక్కనాఁడు. ౯

ఉ. అయ్యవనీసురోత్తమునియంగన భర్తకు వేడ్కమీఱఁ దా
నొయ్యన శయ్యపైఁ బడములొత్తుచు మెత్తనియెల్లుతోడ సా
హాయ్య మొనర్చి కంకణరుణారవ మైక్యముఁజెంద నిట్లనెన్
దియ్యఁదనం బపుత్రగతి దెల్పెడు పంతకు వింతగొల్పఁగన్ ౧౦

క. "సంతానము లేదను బలువంతన్ జిత్తంబు మిగుల పందుర దేవా!
యెంతటిసంపద గల్గిన నింతికి సంతానవాంఛ యొక్కుడు గాదే. ౧౧

సీ. సురభితైలము దెచ్చి శిర సంటి యొడ లెల్లరాసి సున్నెయు హరిద్రయును జేర్చి
నట్టిమైపూఁతచే నలఁది నల్దిడి మంచినులివెచ్చనీరొవ్వసి జలక మార్చి
తనరుపయ్యంటచేఁ దడి యార్చి చెవిలోనఁ దిరివెట్టి మేల్మికస్తురితిలకము
జాఱుగా నుదుట సింగారించి కన్నులనిండఁ గాటుక వెట్టి నెఱులు దువ్వి

తే.గీ. సరిగఁ జేయుచుఁ గడుపార స్తన్యమిచ్చి
తూఁగుటుయ్యెలనుంచి సంతోష మెసఁగ
నిసువులను నల్ల నూఁచుచు నిద్రవుచ్చు
నువిద లేనోము మును నోఁచిరో మహాత్మ్య.

శ్లో. తోలిచామునందు నోములునోఁచనిసతికిఁ గలుగునే తేనయుమొగమ్ము గనుట
ఘూళిచేఁ బోరయుపక్షిని మేను దుడుచుటఁ సుకృతంబుఁ జేయని సుదతి కగునె

యుద్వాహాపేక్షపై నొలయు పుత్రుని జూడ వలులు నే దురదృష్టవతికి నెందుఁ
గోడండ్రతోఁ గూడి కొడుకు సుఖించు సౌభాగ్యంబు గనునె నిర్భాగ్యురాలు

తే.గీ. కొడుకులను గూఁతులను ఁనకొడుకు గనిన
వారిఁ దొడమీఁద నిడికొని వార్ధకంబు
నడపనేర్చునె కోటిజన్మములనుండి
యైనఁ బున్నె మార్జింపని యంబుజాక్షి." ౧౩

క. అనుచుం దన సాధ్వీమణి కనుఁగొనలం జాలు నీరు కాలువయై చ
న్నొనలం బడఁ జింతించినఁ గనుఁగొని యాసోమపీథి కలఁగినమదితోఁ. ౧౪

క. "జన్నము లెన్ని యొనర్చిన సన్నుతగతి వ్రతము లెన్ని సల్పినఁగానీ
పున్నామనరక మేదఁగఁజన్నే యోసాధ్వి ! యకృతసంతానునకున్. ౧౫

ఉ. మానిని ! యేలయే డ్చెదు కుమారుని నొక్కనినేని గాంచఁగా
లేని గృహస్థులందఱు మలీమనులై తొలిజాములందు నే
డేనియుఁ జేయలేదనుట తెల్లము నీబలుసంతకంటె నా
లో నిరపత్యతావిధికి లొచ్చినశోకభరంబు కల్లనే. ౧౬

సీ. ధనములేకున్న విన్ననువుగా సంపాదనముచేసి మిగుల నానందమొసఁగు
వయసంత కంత పోవఁగ మూఁడుకాళ్ళ ముసలు లైనతఱిఁ బరిచర్య సేయు
కనుమొఱంగినఁ బ్రేతకార్యమ్ము నెఱవేర్చి పలుగు పైశాచరూపమ్ముఁ బాపు
గయకేగి పుణ్యలోకమ్ము రా విష్ణుపాదంబుపైఁబండదానంబు సల్పు

తే. గీ. సుతులు లేకున్నఁ బరలోకగతులు సున్న
యనుచు ఘోషించు ధర్మమ్ము లనుపదంబు
కొడుకులకుఁగాని సేబ్రసెంచడఫుఁజేత
నేసిన యధన్యులకుఁ బుత్రసిద్ధికలదె. ౧౭

సీ. దశరథుం డనురాజు తనయులకై పుత్రకామేష్టి యను నొక క్రతువు చేసె
సత్యసంధుఁడు హరిశ్చంద్రుండు సుతునకై వరుణుని గుఱిచి తపంబొనర్చెఁ
బరశక్తి నెదలోనఁ బాటించి వ్యాసుండు సంతుకోసము పురశ్చరణసలిపె
సంతానవాంఛ హెచ్చఁగ మృకండుఁడు మున్ను పశుపతిగుఱిచి జపమొనర్చెఁ

తే. గీ. గాన నెంతటివారలకేనిఁ బూర్వ
జన్మకృతపాపపరిపాకజాతనిస్త

నయత పాయునె నీరజనయన ! యింత
వంత నీవంటిదానికి వింతగాడె. ౧౯

క. కావున మనమును దపముం గావింతము మనికి ధైర్యగతిసేఁచుము ప్రా
గావేశితకర్మక్షతి గావ్రటై కుముదినీసఖుతులితప్రభవుఁడా". ౨౦

మ. అని యోదార్చుచు బిగ్గఁగౌఁగిటికి డాయంజేర్చి యూహామయా
జనికిన్ దొట్టిగాఢశం దెలుపుచుఁ జేలంబు చేఁబూని క
న్నీరులం గాఱెడు నీరమం దుడుచుచుఁ శోకంబు వారించెఁ; గా
మిని కేశోకము పోమ భర్త తగునెమ్మిన్ జూచి లాలించినన్ ? ౨౧

క. ఈగతి మృదుసల్లాపవచోగాథల గారవించుచో రాత్రియుఁ దా
నేగె నలయవ్వారియుఁ గల్యాగమము నెఱింగి యభిషవాహ్వరమతియై. ౨౨

వ. కాలకృత్యములు దీర్చికొని సాంతేవాసిజనుం డరుదుఁ గదలి. ౨౩

సీ. మలయమారుతపోతచలితశాఖాజాతపతితపర్ణసజాలభాసురంబు
చికోర్ణడంత్రప్రచితనారికేళక్షుతక్షరదిక్షురసోక్షితంబు
శుకముఖక్షుతరసచ్యుతరసాలాలోలవలయితగోపాలకలకలంబు
ఫలితపనసభూజపాచజాతఫలపరిసారసౌరభయుగ్ధశాతటంబు

తే.గీ. హాలసమాకృష్టతరరసాతలనిపతిత
వికసితపర్ణసచ్ఛదప్రకటపుటని
పతదమితహిమజలపృషద్వితతదళిస
మేతరంభానగవన మేలాతటంబు. ౨౩

వ. చేరి తీర్థముఖంబు సొచ్చి కృతాచమనుండై శిఖాబంధంబు బంధించి గ్రుంకులిడి
యఘమర్షణ బుక్కులు జపించుచుఁ జటమ్ము చేరి పిత్యప్రీతిగ వాసోదకశిరోజోద
కతర్పణంబులు గావించి శరీరసమ్మార్జనంబు నిర్వర్తించి ౨౪

క. క్రముకపర్ణసదళీగత విమలతరాంశుకము డిసి విధివిహితవిధా
నముగ ధరియించి తగుకృత్యములం దీర్చికొని వే గృహమ్మున కరిగెన్. ౨౫

క. అరిగి జాతవేదారాధనం బొనర్చికొనుచున్నంతఁ.

సీ. కాషాయపరిధానకలితకటీభాగ మర్కబింబస్ఫూర్తి నపనయించు
జాలు నరుణశిరోజజటాభరమ్మును గౌపినబద్ధదండోపరిష్ఠ
పుటితహస్తం బలాబూశలాటుకకమండలుగతేతరహస్త మళికపట్టి
కాసంగతైలాపగామృత్తిలకము సర్వాంగీణమగుభూతి యంఘ్రియుగళి

తే. గీ. మంచిపావాలు దయకనమానమైన
నయనయుగళంబు దర్భాసన ప్రశస్య
మానకక్షాంతకాలంబమానభస్త్ర
గలుగు జడదారి యొకఁడింటికడకు వచ్చె. 29

ఉ. వచ్చిన మస్కరీంద్రుఁడను వార్తను శిష్యులెఱుంగఁ జేయ లో
హెచ్చిన మెప్పుతోడ నెదురేగి తటాలున సోమయాజియుం
దచ్చరణమ్ములం బడి పరిణామ మొనర్చుచు మద్గృహమ్మునకు
బిచ్చ యనుగ్రహింపఁ గదవే యని వేఁడెను సోమిదమ్మతోన్. 30

వ. ఇట్లువేఁడి యత్యుచితంబగు సత్కారంబు నెఱవేర్చి కుశాసనోపవిష్టుం జేసి మీ
యాడనితీర్థమ్ములును మీగ్రుంకని నదులును మీ చూడనిప్రదేశమ్ములును లేవు గా
యనుచు మృదుమధురసవినయసరససల్లాపమ్ములఁ గాలమ్ము గడపుచున్నంత, అ

సీ. సోమిదమ్మయు వేగ సామి మాయింటి కేతెంచినా రనుచు నెంతే ముపంబు
తో రాత్రినాఁటి పుత్త్రులులేనిదుఃఖమ్ము మఱచి యేటికిఁ జని మడువు లుతికి
పస పైదువులకెల్లఁ బంచి తా మొగమునిండఁగఁ బూసికొనుచు స్నానంబుచేసి
టెంకికిఁ జనుదెంచి టెంకాయడొక్కల నంటించి యొక్క క్షణార్ధమునకుఁ

తే.గీ. బాయసాన్నంబు మాషంపువటకములును
మున్నుగాఁ గలిగినభక్ష్యములును నాల్గు
కూరలును నాల్గుపచ్చడుల్ చారు శాలి
కోదనము సూపమును వేగఁబ్రోదిఁజేసె. 30

వ. ఇట్లుగావించి పాకసమాప్తిం దెలిపిన నతండును నమ్మస్కరీంద్రునకు నైకవిధోప
చారమ్ముల నత్యాచారానుగుణమ్ముగ భోజనమ్ము నెట్టి పిదప భుజించి పాదసం
వాహనాదికమ్ములం దానును గులసతియు నతని శుశ్రూషింగావించుచుఁ దదీ
యముఖోదితపుణ్యకథామృతపరివాహమ్మున నోలలాడుచు మెల్లమెల్లన నయ్యతి
తల్లజున కిట్లనియె. 32

క. "జన్నము లెన్నఁ జేసితి నెన్నికగల వ్రతము లెన్ని యే నొనరించితిఁ
బున్నామనరకనీరధికి న్నావ లభింపదయ్యె గృహినగునాఁటన్. 31

వ. కావునఁ దదర్థమ్ముగ నేతీర్థమ్ములు నేవింతునో యేనదులఁ గ్రుంకుదునో యేచేపు
నారాధింతునో తగినయోజ యోజించి నన్నుం గృతార్థుఁ జేయవే"యనుసోమకీ
కయ్యతి యిట్లనియె.

క. ఏఖానది కెన యగు నొక కూలంకష గలదె! కోరికొనుకోర్కుల నీఁ
జాలినది పెరటిలోచె ట్లేలా మంచునకు దప్పు? గృహికులతిలకా. 32

వ. అనిపెద్దయుం బ్రీతి తత్తటినీమహత్త్వంబు వాక్రుచ్చి మఱియు నిట్లనియె.

క. ఒకదినమున కొకవేయిగ సికతాలింగములు కోటి చేయించి నదీ
సికతామయదేశమ్ముల సకియును నీవును బ్రతిష్ఠ సల్పుఁడు వానిన్. 34

తే.గీ. కోటిసూర్యప్రకాశిఁ జేర్కొనఁగఁదగిన
కోమరుఁ డుదయించునీకిఁక గొన్నియేండ్లఁ
కిచట స్నానంబు చేసిన నేరికేనిఁ
బుత్రి లుదయింతు రయ్య! యపుత్రికులకు. 35

వ. పదంపడి యీశాల్మలీప్రదంబు కోటిలింగక్షేత్రం బనఁబరఁగు నని చెప్పి తన
యిచ్చంబోయిన, నయ్యాల్మగ లిరువురును దదుపదిష్టప్రకారమ్మున ననుదినం బేలా
నదికిం జనుచు దినమ్మున కొకసహస్రిమ్ము వంతునఁ గ్రిమమ్ముగఁ గోటిలింగమ్ము
లును బ్రతిష్ఠించునంత. 36

క. శతలక్షపరిమితిగ నైకతశివలింగప్రతిష్ఠ గావించిన యా
క్రతమునఁ దనూజవాంఛాన్వితయగు నా సోమిదమ్మ వేఁకటిఁ దాల్చెన్. 37

క. నలుపెక్కిఁ గుచాగ్రమ్ములు బలుపెక్కెన్ మధ్యసీమ పాల్పడె నంగ
మ్ముల వైవర్ణ్యము గర్భము బలిసె న్నానాఁటి నెలలు పదియు నిండెన్. 38

వ. పదంపడి యొక్క శుభముహూర్తమ్మున సోమకీక్షిని యొక్కకొమారునిఁ గనియె
నన విని బుషు లిట్లనిరి. 39

క. అర్థియు విద్వాంసుండు సమర్థుండును బుత్రవంతుఁ డపలితమూర్ధుం
డర్థిన్ జన్నము నేతకు నిర్ధారితుఁ డందుఁ గాక భువి మునిపక్రరమ్ముల్. 40

క. ఈసోమయాజి పుత్రుల కోసము శివలింగములను గోటి ప్రతిష్ఠం
జేసె నని చెప్పితివి మా కాసంశ మేడఁ బోయ సయ్యా ! సూతా. ౪౩

వ. అనిన సూతుం డిట్లను మహాత్ములారా ! నన్నొకఁ డెవ్వఁడు జేసి యడిగితిరి గాని యు
య్యది తమకుం దెలియని యదియే? పుత్రులయందు నొడువంబడిన యగ్న్యాధాత
కుం దగిన లక్షణమ్ములందు సమగ్రత్వమ్మును గృష్ణశేశ్వమ్మును బుత్రవత్తయు ననుు
నివి శరీరదార్ఢ్యపాటకమ్ములు గానినేచోఁ దమగాప్రు ధరాసురమాత్రునకు నగ్న్యా
ధానంబుదౌర్బల్యనిష్ప్రత్యూహకై యావశ్యకంబు గావున నీసోమయాజి యపు
త్రికుఁ డయ్యు నాయాకర్తువులొనర్చె;నిటు లేలాసైకతమునఁ గోటిలింగప్రతిష్ఠ
గావించి పుత్రసిద్ధి వడసినకతమున నచ్చోటు కోటిలింగక్షేత్రంబనియు నపుత్ర
గతిక్షేత్రంబనియు నొడువంబడు నని మఱియు నిట్లనియె. ౪౪

సీ. అచటికర్ధక్రోశమగుచోట నమృతపుష్కరం బనునొక్క తీర్థంబుగలదు
తదధినాథుం డమృతసుతేశ్వరుం డనుశివుఁ డెల్లవేళ రక్షించు దాని
నమ్మహాదేవున కర్ధాంగియై యట భార్గవి యనుశక్తి ప్రబలుచుండు
నచట స్నానము చేసి శుచియయి మృతసంధ్య యగునతి యమృతసుతాభిధాను

తే.గీ. నేశ్వరుని మ్రొక్కి భార్గవి నెదఁ దలంచి
భక్తి గొలిచిన జీవనూల్వము గహించు
నట్లు తత్ఫల మందినయట్టి యొక్క
చెలువ చరితంబు వినిచెదఁ జిత్తమలర. ౪౫

తే.గీ. బ్రహ్మపురమను నొక జనపదము గలదు
బచ్చువాఁడొకఁ డుండు నప్పల్లెయందు
వానిపెండ్లము రూపసి వయసుకత్తె
పాటలాధర పలుగు పెల్లాటకత్తె. ౪౬

ఉ. కాముని యాజ్ఞగంబన దుకాణమునం జది గూరుచున్న "సు
తార్థమునివీటనైనఁ గనరానిది" యంచు నుతించుచున్ జల
ద్వామకటాక్షపాతముల వ్రచ్చుచుఁ దన్నికటస్థవేదికా
సీమలఁ గాచి యుండుదురు చేరుచుఁ గోరుచుఁ గోడెకాం డొగిన్. ౪౭

చ. మగఁడు సమీపమందుఁ గనుమాయక యుండినవేళ సాధ్వీరీ
తిగఁ దలవంచు-లాతిపయి ; దృష్టి నిగుడ్వదు · మాటలాడ ద

మ్మగఁ డొకకొంత మాటువడ మానిని చంచలలోచనాంతఁ
తగతి బొజుంగురాయల యెదల్ వగులన్ వమిఁ జూచు నిచ్చలున్. ౨౨

మ. ఇటులానీపిసాఁజంత మడి నెఁతోఁ బ్రకాశోకటం
పటయై గాటపుటిచ్చ మార్మగల కొంపల్ మాటేయుచున్ వారి నె
క్కటి నాత్మీయగృహంబుఁ జేర్చియును నకాఁ్యవగమాఛ్యాస మా
దటఁ జేయన్ ఒ్రియతించు పత్రినొక వేతాఁబుఁగాఁ జూచుచున్. ౨౮

శా. పప్పుం బియ్యము నుప్పు మున్నయిన సంభారమ్ములం బెచ్చి పెన్
గుప్పల్ వోయుచు విక్రయించుచును నందున్ వచ్చు లాభంబుతో
నప్పాపాత్మయుఁ దానునుం బ్రబుకు బ చ్చాయీ యెడన్ బోవు నాఁ
డప్పాపాత్మిక యింట నుండును విటవ్యాసంగసంసక్తయై. ౨౯

క. తనమగఁడు కష్టపడి తెచ్చినద్రవ్యము మాయుమగలఁ జేర్చుచు వారిన్
దనియించుచు నకొ్కమటి వనజానన తిరిగె నిహముఁ బరమున్ వెలిగాన్. ౩౦

తే. గీ. తరుణి యిల్లాల యని లోనఁదలఁచుగాని
తిరుగుఁబోతని యాబచ్చు తెఱియఁ డకట
తనదు నోటివాసనయును తనవెలంది
అంకుతనమును జెలియువారలు గలాఁ ! ౩౧

వ. అంతఁ గొండొకకాలమ్మునకు. ౩౩

మ. ఒకనాఁడమ్మగనాలు మార్మగనితో నుత్సాహమేపారఁ గొం
డికవాఁడంచు సుతుం దలంచి యెద వానిన్ లెక్కగాఁ జూడకే
చకితస్వాంతయుఁ గాక మన్మథరహస్యప్రక్రియం దేలెఁ ; గాం
తకుఁ బూవిల్తుసివమ్ము గ్రిమ్మతఱి నన్యం బెద్దియుం దోఁచునే. ౩౪

ఉ. పెల్లఁడు చూచుచుండఁ దన పెన్మిటి నేని వెలంది కూడ ది
ట్టల్లరిచేఁత నేయఁ గనకాంగికి నెమ్మన మెట్టు లొప్పెనో !
తల్లి యొనర్చు నప్పనియుఁ డప్పని యొప్పనియే నెఱుంగ లేఁ
డుల్లమునందుమాత్ర మొకయుమ్మలికం బుదయించె వానికిన్. ౩౫

ఉ. కామముదీర్ప యప్పలుగుకామిని కామునకు న్నంపి తెల్వి రా
నేమియుఁ దోఁచ కీకొమరుఁ డింటన యుండఁగ సిగ్గు మాలితిన్

జీమ చిటుక్కుమన్నఁ బెఱచెల్వునికూటమి మాట దక్కఁ ద
క్కోమటితోడ నిచ్చియుతకూళ వచించునో యేమొ యం చొగిన్. ౫౬

తే. గీ. మనము భయసాగరాంతర్నిమగ్నమగుము
నతని నొక్కఁ కరాసిక నతితఁగోసి
ప్రాతివేశినియింటికిఁ బజ్జ నొక్కఁ
దరము గావించి యంతరస్థగితుఁ జేసె. ౫౭

తే. గీ. కన్నకొమరుని గాసంత కరుణ లేక
పైసిమాలిన పరమనిర్భాగ్యురాలు
గొంతు తెగఁ గోసి చంపినవింత యింటి
యతఁడు పెంచిన సారమేయంబు చూచె. ౫౮

ఉ. కోమటియున్ నిశాంతమునకుం జనుదెంచు పథమ్మునంద ల
బ్ధిమయమట్ల నాల్క నసయమ్మును సాచుచు మాటిమాటికిన్
గోమటిదాని కృత్యమునకున్ బెగడొందుచు నోరు లేని య
క్కోమలసారమేయము దిగుల్ వడి చూడఁ దొడంగె నాతనిన్. ౫౯

వ. వాఁడును సంభారమ్ము లమ్ముకొని యింటి కరుదెంచుచు మధ్యేపథమ్మున మతి
భ్రష్టుండునుం బోలె ననుదినాగమ్యమానంబగు మార్గంబు వదలి మాఱుదారి
నూరు సేరినంత.

ఉ "బాలుని కేల యీనగలు? ప్రాణము సైతము దక్కనీని దు
ష్కాలము వచ్చె" నంచుఁ బలుసార్లు వచించుచు మొత్తికొంచు "నీ
పాలికి నీదుసామ్మ్రలె యపాయము దెచ్చెనురా కుమార! యే
పాలసునింటి కేగితివొ? పార్శ్వకశీతకరోపమాననా! ౬౦

తే. గీ. రాకుమారులకైన నీరాపణీయ
కంబులోన శతాంశమ్ముఁ గలుగఁబోదు
మరల నీనగుమొగ మొక్కపరి గనుంగొ
నంగల యదృష్టముండునే నాకుఁ గొడుక! " ౬౧

తే. గీ. అనుచు నెల్లెత్తి యింట రోదనమునేయు
చున్న భర్త్రీభ్రువం జూచి కన్నఁగొనల

నీర మొకయేఱుగా బచ్చు బారుమనుచు
దాను రోడన మొనరించె దనయుఁగుఱిచి. 63

వ. ఇట్లు గొంతవడి చింతించుచున్న యయ్యమాయికున కమ్మాయలాడి యిట్లనియె.

ఉ. పొద్దిట్టుఁ జక్కొంత దిని పోయెను రాత్రికైన రాఁడు నీ
ముద్దులమూట యే తులువ మోసము చేసెనో సొమ్ముకోస? మే
సుద్దులు రానివాని కిటు చూరలుగా నగ లుంచిపుచ్చ నీ
గర్దభి యూరివాండుర్రి మనకాఁపురమిఁక దుదమొట్ట నిత్తుచే. 64

తే. గీ. తోడిబాలకు లాటల వాడ రమ్మ
టంచుఁ బిలిచినఁ దిన్నఁగా నన్న మైనఁ
దినక పరువెత్తె వాండ్రు గుర్తింప రెరి
మాయమాటల మనయిల్లు మాయ నయ్యె. 65

వ. అనుచున నేకభంగుల నిజమ్ముగవిలపించునదియుంబలె దుఃఖించుచు నమ్మగనితోడఁ బ్రితియింటికిఁబోయి యడుగుచుఁ గృష్ణవేణీతటమ్మునకుం బోయి యచటి కాశవనమ్మున నరయుచుఁ గుమారకా! యని తద్గుణమ్ము లుగ్గడించుచుఁ బూర్వ జన్మ సంచితంబగు పుణ్యావశమ్మునం జేసి. 66

తే. గీ. పతితపావన మను పేరఁ బరఁగునట్టి
కృష్ణవేణీనదీగత క్షేత్రమందు
నొయ్య నొయ్యన నడుచుచు నొడ్డువిరిగి
బోరగిలఁబడి తర్ఘురంబున మునింగె. 67

వ. ఇట్లు పడి మృతిచెందిన కులటం జూచి యక్కొరాటుండు గోరుచుట్టుమీఁది రోకటిపోటు చండమ్మునఁ బెచ్చుపెరుఁగు శోకభరమ్మున వందురుచున్నంత సారమేయంబు చిరకాలంబు తన్మార్గమధ్యమ్ముననుండి బచ్చుపాకుంటకు విచారించుచు నింటికిం జనుదెంచి యెచ్చటనుం గానక కృష్ణాతటమ్మున నున్నవాని జనకోలాహలమ్మున గుఱుతెఱింగి చని యర్థసూచకమ్ములగు శిరఃకంపమ్ము లొనరించిన వాఁడును దానివెంటవచ్చి ప్రతివేశినీగృహానికటగర్తాంతరస్థగితంబగు కుమారక శేబరముం గాంచి మఱల సంజ్ఞాముఖమ్మునఁ దన్నడిగిన నాసారమేయంబు.

క. తనయింటికిఁ జేరిచి శయ్యను విటపరిభుక్తమైన యంబరమును బా
లుని కంతము దునిమిన కత్తినిఁ జూపెఁ జనములెల్లఁ దెలిసి నుతింపఁగ. 70

క. ఇతని వెలందుక యొక యుపపతితోఁ గీర్తిడించె; దాని బాలుండయ్యున్
సుతుఁడు గనె నంచు వాని యటితిఁ గోసెనటంచు నిజమెఱింగిరి జనముల్.

వ. ఇట్లెఱింగి యతనింజూచి యేల శోకించెద వియ్యదియంతయు నీభార్య యొన
గ్చిన దుష్కృత్యంబనుచు నోదార్చుటయు. 23

క. అమ్మాటలెల్ల నమ్మి నమ్మక యూవర్తకుండు నాతివడినట్లే
త్రమ్మునఁ బడి మృతిఁగనె శ్వానమ్మును విశ్వాసమును గనంజేసి నొగిన్.

వ. ఇట్లమ్మువ్వురుఁ బతితపావనక్షేత్రమ్మునంబడి మృతిచెంది రందుఁ గిరాటుండు సార
మేయంబుతోఁ బరమపద మలంకరించె; నక్కులటామాత్ర మేలాతటభూషణమ్మగు
భస్త్రికపురమ్మును జనపదమ్మున మాధవశర్మయను నొక్క భూసురాగ్రణి కడు
పునఁ గణ్యకామణి యై జనించె నన మును లిట్లనిరి. 24

తే.గీ. పతితపావనతీర్థసంపాతమృతుల
కెల్లఁ బరమపదం బున్న దేని మురర
యందు నిర్వారు మోక్షమ్ము చెంది వైశ్య
తరుణి చెందని యానిమిత్తంబు చెపుమ. 25

వ. నావుడు సూతుం డిట్లను; నాగామిసంచితప్రారబ్ధమ్ములు నాఁ గర్మమ్ములు మూఁడు
తెఱంగు లందుఁ దీర్థయాత్రాదికమ్మల నాగామిసంచితమ్ములు నశించుఁ గాని
ప్రారబ్ధం బనుభవైకనశ్వరంబ యని మఱియును.

క. మును చేసిన దుష్కృత్యమ్మునకుం బారంబు గనక పూర్వముకన్నన్
ఘనమగు భూసురకులమునఁ బునరుదయము చెందెఁ దీర్థపుం బుణ్యమునన్.

వ. ఇటు భూసురయోనిం బుట్టిన యక్కులాటి కపవిత్రంబగు శ్విత్రంబు పురాకృత
కర్మపరిపాకంబునంజేసి మేనెల్ల నలముకొనె నట్లు దశహాయనంబులు గడచు
టయు.

క. పరిణయమగుటకు నే భూసురుఁడును నొడఁబడకపోయె సుకులీనుఁడు, దు
ష్కర మీ తనూజ కింకన్ బరిణయ మని తండ్రిమదిని వంతయుఁ బ్రబలెఁగా.

క. ఇహపరముల నెలియఁట యుద్వాహము లేకుంట యదియుఁ దగఁ గా దఁట శ్వి
త్రహతి గలిగె నేనియు దుస్సహ మగుఁగడ దేహ మెంత చక్కని దైనన్.

వ. పదంపడి జాతమాత్రస్వేషణమ్మునకుఁ బాటువడుచుఁ బడుచునకు వివాహంబు సేయలేమిం దన కేలానదీప్రవేశంబ శరణంబని విచారించుచు మాధవశర్మ యొక నాఁటియుషఃకాలమ్మునం గుష్ఠగోగ్రగ్రస్తుండును షోడశహాయనుండును నగు నొకధరాసురకుమారునిం గాంచి నీవెందుండి యిందు వచ్చితి వెవ్వరివాఁడ వని యడిగిన నతం డిట్లనియె.

సీ. మాది బ్రహ్మపురంబు మ శాఖి యాజుషి కులము భూమిదేవకులము పేరు
కులశర్మ కౌశికగోత్రంబువాఁడ నాతలిదండ్రు లటుఁ జిన్నతనమునంచ
స్మరణీయు లైరి; యీమయ మిది ఘటియించెఁ బ్రారబ్ధ మైనకర్మంబుకతన
ననోన్నదకమ్మల కాసించి మీవంటి భూతిథేయులయిండ్లఁ కరిగి యచట

తే.గీ. వారు పేర్మినొసంగినవంటకంబు
దైవసంప్రాప్తమనుచు దద్దయు భుజించి
భవనముల నొండె రచ్చసావడుల నొండె
నధివసించెద మదుదంతమంత యిదియ.

వ. బ్రాహ్మణుండును దనకన్యక నతని కీఁదలంచి గృహమ్మునకుం దోడ్కొని పోయి పుత్రి నేకతమ్మునఁ బిలిచి యిట్లనియె. 3

క. ఋతుమతియగు కన్యకయున్కి తగదు బ్రాహ్మణులయింట, గృహినగు నాకో
గతిగఁ బదియేండ్లు దాఁటిన సుతకుం బరిణయము లేమి చూచుట తగవే. 4

క. శ్వ్రితిణి వటంచు నిను సుచరిత్రులు ధనవంతులే దరిద్రులునే నో
పుత్రి! ధరిత్రీనిర్జరపుత్రులు వరియింప రేమవుదువో తలఁపఁ! 5

క. ఇతఁడు న్నీవలెఁగుష్ఠాన్వితుఁ డగుటఁ బరిణయంబు నేరఁడు నాకై
మతిమంతురాల యితనిఁ బతిగా వరియించి వంశపావని వగుమా. 6

వ. మనోవాక్కాయకర్మమ్ముల నితనియెడఁ బతిభక్తి నెఱపితివేని యిహకాముష్మిక కమ్మలు రెండును నీకు సమకూరు నిదియునుంగాక.

క. పతినొక్కని వరియింపక సతి యతిగతి నుండి సర్వసంగమ్ములు వీ
డి తనరె నని యెచ్చటనుఁ గత లెఱుఁగుదుమే పురాణగాథలయందుఁ 7

క. బలవంతము లింద్రియములు, పలుగు సుమీ మదనుఁ డెంతవారగు విద్వాం
సులకేని లోఁబడఁడు, కాంతలకుం దల మాసె, మితి తల్లీ? యెండుఁ! 8

క. పాతివ్రత్యమహత్త్వము చేతఁ సావిత్రియనెఁ జిన్నది మును దాఁ
బ్రీతయగు నాయకునకుఁ బరేతాధిపునలన నాయు విప్పించెఁ జుమీ. ౯౦

వ. కావున నీసతీత్వమ్మ్మకతన నితండును నిర్గతరోగుం డగుచు నీ కనుకూలుండైన
సగునని చెప్పిన విని జనకున కక్కుమారి యిట్లనియె, ౯౧

తే.గీ. తగిన మగవానితోఁ బొందు తగునుగాని
తగని మగవానితోఁ బొందు తగదు సతికిఁ
గాన శ్విత్రిణి నగు నాకుఁ గమలజుండు
కుష్ఠరోగిని బతిగాఁగఁ గూర్పకున్నె! ౯౨

వ. అని యట్లుండె.

ఉ. చెండవబ్రహ్మ వీవని యెటింగి భవన్మ్మతు నిమ్మహాత్మ్మ నే
నిండుమనమ్మ్మతోడఁ బరిణేతగ నిక్కము చేసికొందు న
న్యుం డిఁకఁ గాముఁ డైన మది నొల్ల నటంచు వచించె, సోదరీ
మండలి నవ్వ నొవ్వక సమాప్తతదన్యవరాభిలాషయై. ౯౩

క. అనుఁగునుతపలుకు లన్నియు విని ధరణీసురుఁడు మిగుల వేడుకపడి యా
తనిఁ గనుఁగొని యల్లన నిట్లనియెఁ మదిఁ బాదుకొనుభయం బెడలంగఁ. ౯౪

క. శ్విత్రహతావయవయగు సుపుత్రిక గల దొకతె నాకుఁ బూర్వకృతైనఁ
పాతీత్రికృతకుష్ఠామయగాత్రిని కిచ్చెదను నీకుఁ గైకొనుమ తగఁ. ౯౫

క. సుతకు వివాహము సేయక ఋతుమతి యగు దానితోన యేలాతటినీ
పతనము మాకును, దిరిపపు గతి నీకును దప్పు దీనిఁ గరుణింపఁగదే! ౯౬

వ. అని యథార్థమ్మ్మగఁ బ్రార్థించు బ్రాహ్మణున కప్పరదేశి యిట్లనియె. ౯౭

క. శ్వితిత్రిణి యగు మత్పుత్రిక నత్రత్యుఁడవై గ్రహింపు మంటివి మృతిభీ
తిత్రస్తుఁడఁ గుష్ఠామయగాత్రుఁడ నా కేటి పెండ్లికతలు మహాత్మా! ౯౮

ఉ. కాటికిఁ గాళ్లు సాఁచికొని కాలుపురమ్మున నిల్లు గట్టు నా
కేటి వివాహ, మేటిసుఖ? మేటికి నిచ్చిన మేలుఁ గాక, నా
బోఁటికిఁ గన్యనిత్తురె? బహిభూతరుజాన్వితమైన మేనితోఁ
గూటికి గుడ్డకుఁ బరుల కంటకుఁ బోయెదమాని కక్కటా, ౯౯

క. మీ యావజ్జీవమ్మును మాయాయతనమ్మ నంద మన్నించుచు నే
యేయెడ నైనను బోషణ చేయుము నని నంత నొప్పఁ జెల్లునె నాకున్? ౧౦౧

సీ. సంపాదకుఁడు గాక శ్వశురగృహమ్మున వసియించువాఁడు జీవచ్ఛవంబు
వెలఁది ఱంకుతనంబు చెలిసియు దానిఁ జేపట్టువాఁ డొక్కఁ జీవచ్ఛవంబు
సంపాదకుండయ్యు సతికిఁ జొత్తనమిచ్చి వఱలువాఁ డొక్కఁ జీవచ్ఛవంబు
పూవులమ్మినచోటఁ బుల్లలమ్మఁగఁ బోల్పడినవాఁ డొక్కఁ జీవచ్ఛవంబు

తే. గీ. రసికులగు భూపతులు గానరాని కాల
మందు సరసంపుఁ గవియయి యలరునట్టి
పండితుం డొక్కఁ జీవచ్ఛవం బటంచు
బుగ్గలు వచియింతురుగాఁ డె యోభూనుచేంద్రి! ౧౦౨

ఉ. అంటిమి మున్నటించు మరియాదకు లోఁబడి గాని, లేక నా
వంటి కురూపి కామయికిఁ బాతకి కామయరోషమేల మె
నంటిన పుత్రినిచ్చితి మటంచును గాని భరింత్రు పిమ్మఁ, జే
యంటును సొంటు లేని భవదాలయగామిను లాదరింతురే. ౧౦౩

ఆ. వె. ఎచట నేని బిచ్చమెత్తుచు దొరకినఁ
దినుచు దొరకకున్నఁ దిండి మాని
పొదలు ననద కకట, గుదిగోల నాకేల!
గొంతు నందుఁ గట్టికొనుట చెపుమ. ౧౦౪

వ. అనుచుఁ బ్రిత్యాఖ్యానంబొనర్చు భరాసురకుమారు మాటలకుఁ బ్రిత్యుత్తరం
బీఁజాలక పురాకృతపాపపరిపాకమ్మునకై వందురుచు నప్పుడమివే ల్పతని కతిథి
సత్కారంబు సెఱపి యానాఁటిరేయిదనుకఁ దనయింట నుండుమనిన
నాతండును వల్లె యని యంగీకరించె; నప్పలుకు లన్నియును నక్కన్నియ
యేకాంతమ్మున విని తనలోఁ దానిట్లు చింతించె.

తే. గీ. కుష్ఠరోగిని సైతము కోరికొనినఁ
గూళవిధి గూర్పలేఁడు గాఁబోలు నాకు
నెన్ని భవములనుండియొ యేను జేసి
కొనిన పాపమ్ము నేఁటికిఁ గుదువఁ బలసె.

శా. తల్లిందండ్రియు నానిమిత్తము మనస్తాపమ్మునఁ బొక్కఁగా
నుల్లాసం బొక యింత లేక వితతాయుర్దాయనై యేను సం
పల్లాభం బొడఁగూర్తునే జగతి? కీపార్ణమ్ము లేలానదీ
వేల్లద్వారిపురంబు పాలుగ ముదావిర్భావముం జెందెదన్. ౧౦౭

క. అని మనమున నిశ్చయముం బొనరుచుకొని రాత్రిసచ్చుపాంఁ దఁ దపింపఁ
ఘనతరగర్జేరమ్మదనినదంబై మబ్బు మూసె నింగికిఁ దొడవై. ౧౦౮

క. జలధార లేన్గతొండంబులకెక్కుడుగాఁగ నొక్క మొగిఁ గాలాభ్రం
బులు గురిసె జలమయంబుగ నిలాతలము వెల్లివిరిసె నేలయుఁ బొంగెన్. ౧౦౯

సీ. నీరదధారాఘనిర్భిన్న భూధరసానుదస్ఫుక్స్రవార్ఝరంబుతోడ
నాకాశవాహిన్యుపాలంభనాట్టహాసస్ఫుర త్ఫేనపుంజములతోడఁ
జిరకాలరోధఃప్రచితతాభిమానానుయాతభూజపరిచయమ్ముతోడ
స్వాంబుప్రవాహసంవర్ధితారామభూజసమగ్ర్యమాణపుష్పములతోడ

తే. గీ నుభయతీరస్థజనపదక్షుభితజాన
పదసమారోహితోన్నతవసుమతీవి
రచితపరసౌధభూమికానిచయమగుచు
మింటికిని మంటి కేకమై మించె నేల. ౧౧౦

వ. ఇట్లు జగదుపద్రవకరంబుగ నయ్యాపగార్ణురంబు విజృంభించు నంత నన్యుల
కెఱుంగఁబడకుండ దానంబడి తత్ప్రవాహవేగమ్మునఁ జనిచని. ౧౧౧

చ. అటకొక కోసనుదూరమునయం దలరారెడు తద్ధనీమణీ
తటగత మాదితేయరచితం బులిమేశ్వరు నాలయంబు మీఁ
దటఁ దగుపైఁడికుండ దన దాపుగ దానికిఁ గేలు సాఁచి సం
కటపడుచుఁ గ్రహించె నల కన్నియ పున్నెముసేఁతపెంపునన్. ౧౧౨

క. అట మూన్నాళ్ళొకగతిఁ దన్నిటలాక్షునియందు మనము నిలుపుచు నవిళం
కటగతి జలముంగోసలుచుఁ బటగతమగు బొమ్మకీతిఁ బాల్పడియుండెన్. ౧౧౩

వ. ఇట్లు మూఁడు దినమ్ము లయ్యుత్తరవాహినీమధురోదకపానతత్పరభిషవతదధినా
థారాధనమ్ములం జేసి. ౧౧౪

క. బంగారుం బురణించుచు సింగారముఁ గుల్క-జేయు సిరి గలిగి సహా
స్రాంగజసతులకు నెనయగు నంగనయై మిగుల విస్మితాంతర యయ్యెన్.

వ. ఇట్లు దివ్యమంగళం బగు విగ్రహంబు ధరియించి యక్క-న్నియ యటనుండ నేలానదియుఁ గ్రమమ్మున జానుదఘ్న ప్రవాహమ్ము మిగిలి చెలువారె. ఇట

క. ఆనాఁటన తమ కన్నెం గానక తలిదండ్రు లిండ్లు గాలించిరి; యెం
తేనియుఁ గురూపమగు సంతానమ్మ్రాను ప్రేమ కాస్పదంబగుఁ గాదే.

వ. ఇట్లు గాలించి యెటయుం గానక యేటం బడిపోయెనని వందురుచున్న జంపతులం గాంచి వేదికాసుప్తుండగు ధరానురకుమారుండు "తనయనాదరణంబు కతంబుగ నక్క-న్నియ కేలాపాతంబు ఘటిల్లె" నని విచారించుచు నవ్వారి నొక్కిం-త యోదార్చి మఱునాఁ డుదయమ్మున లేచి యేలానదీతరణమ్మునకు సాధనంబు గావక యాయొడ్డునన చనిచని యొక్క రసాలభూరుహచ్ఛాయం బథిశ్రీమాపని సీషక్ ప్రక్కకునొరిగి కనుమూయుటనంతఁ గాలప్రేరితంబై యొకమహాసర్పంబు వానింగఱచినఁ దదీయాయాసవిషశీకృతుండగుచు నాయురుపాలంభనావరత్వమ్మున నయ్యేటంబడి తచాలయమ్మున కొక పక్క-కుం జేరి యట రెన్నాళ్లుండి తన్మాహా త్మ్యమ్మునంజేసి వినిర్ముక్తకుష్ఠుండగుచు నద్భుతంబువడి యయ్యాలయం బల్లన డిగి యటనుండు జనపదమ్మున కరిగి యొక యాతిథేయున కతిథియై తనవృత్తాంతంబు సవిస్తరం బానతిచ్చిన నాగృహమేధి యిట్లనియె.

సీ. త్రేతాదియందుఁ బ్రభవిష్ణుఁ డైన నీలింగ ములిమేశ్వరుండను యోగివర్యుఁ
డిచట నర్ధక్రోశ మేలానదియును నుత్తరవాహినీత్వంబుఁ దగ భజించెఁ
గాశికతోఁ సాటిగల తీర్థ మిదియు విశ్వేశ్వరుఁడే యులిమేశ్వరుండు
ప్రేతోపవాసంబు సేయుచు నులిమేశ్వరస్వామి భక్తి నెరఁగినయేని

తే. గీ. యెట్టియామయ మేనియు నెడలిపోవు
ననుచుఁ బెద్దలు వచియింతు రక్క-తమునఁ
బ్రాగ్భవార్జితమైన పాపమున నీకు
సంభవించిన కుష్ఠును సడలె ననఘ. 108

వ. అనుచుం ద-త్తీర్థమహత్త్వంబు సవిస్తరంబుగాఁ జెప్పిన నాధరానురకుమారుం డును నట సంతుష్టాంతరంగుం డగుచుఁ గొన్ని నాళ్లు వసియించె; నిట దేవాలయ శృంగంబున బంగారుం బొమ్మవోని, దగ్గరి కవర్షీయయగు నక్క-న్నియం

జూచి పూజారి నిశ్రేణికామార్గమున డింపి "నీవెవ్వరిదాన వెందుండివచ్చితి వేకతమ్మున నేపళంబధిక్షించి" తనవుడు నక్కన్నెయుఁ గల తెఱం గెఱింగించి నంత నతండు భస్త్రాపురమ్మున కొక్కశస్త్రిం బంపించిన మాధవశర్మయు సంహృష్టాంతరంగుం డగుచు నట కరిగి బంగారుప్రతిమవోని కూఁతుం జూచి కౌఁగిలించుకొని యిట్లనియె.

క. అమ్మా! వేగమ్మున గేహమ్మున కేతెమ్మ సంచితార్థమ్మగు పు
ణ్యమ్మున నీదేహమ్మిఘనమ్మగు రోగమ్మును వృజినమ్మును బాసెఁ. ౧౨౧

వ. అని తోడ్కొనిపోయి సుందరాకారున కొక ధరాసురకుమారునకిచ్చి పరిణయం బొనర్పసమకట్టిన నక్కన్నియ యిట్లను. "మున్నొక కుష్ఠిగోగియగు ధరణీసుర కుమారకునకు నన్నిచ్చదలంచినతఁ డి మన్మనమ్ము తదధీనంబు గావించినదాన నతండు నన్నొల్లమింజేసి యేటఁ బడిపోయినకతమ్మున నులిమేశ్వరుండు నాకు శరణంబయి మరణంబు మాఱుగ దివ్యదేహం బనుగ్రహించెఁ; గావున నెప్పటికేనియు యతండ నాకుం బతి" యనిన మాధవశర్మ డిల్లవడి యిట్లనియె. ౧౨౨

క. బంగారుబొమ్మవగు నీకుం గుష్ఠియతండు కేలఁగొన నర్హుండే
నిం గొనుము నాగవల్లికకుం గాదంబరికిఁ బొత్తు కుతుకం బిడునే! ౧౨౩

వ. అను తండ్రిమాటలు విశ్వసింపక యచ్చాబలికాచూళికారత్నంబు తండ్రి కిట్లనియె.

క. దొడ్డవ్వల నుండును నతఁ డేదెనకుం జనఁడు మీర లేగి కడంకన్
దోఁదోడితెచ్చి పరిణయ మాదట నొనరింపుఁ డతని యనుమతి గొనుచున్

వ. అనిన మాధవశర్మయు నొండాడక తవ్వేషణమ్మునకై కదలియులిమేశ్వరమ్మను జనపదమ్మునకుం జని యేలాతీర్థమ్మునఁ దానమాడు బొడబు నొక్కనిఁ గని యడిగిన నతం డతని కిటనియె. ౧౨౪

క. నేఁటికి నాలవనాఁ డొక పూఁట భవత్సదనమందు భుజియించితి నా
నాఁటితమి మీ కుమారిక యేటం బడిపోయె ననుచు నేడ్చితి రనఘా! ౧౨౫

వ. అని యభిజ్ఞానంబు సెప్పి మఱియును. ౧౨౬

క. వీనును స్వస్థత మీకుం గానక యటనుండి కదలి కాననసర్వా
నూనవిషదగ్ధదేహుఁడనై నదిలోఁ బడితి జీవితాశ వదలుచున్. ౧౨౭

వ. ఆనదీప్రవాహం బొక్కొ క్రొటికాలమ్మున కీయుల్లిమేశ్వరు డెనళమ్ముపై వెట్టినఁదదా
ధారంబు మరల జీవితాశం బుట్టింప వటు వెన్నాపట్టు నాంతకీయకతాసిద్ధమ్ముగు
నుపవాసం బొనర్చుచుఁ దన్నదీజలంబు పాణింబులు నిలుపఁగ నిటనుండిన
కతన నాకామయంబు వడసి యిట్టి రూపం బంతటిం చెట్టిదనుచే మీరును భూత్కృత్య
కోడంతం బెఱింగితిరే నావుడు భూసురుండు ప్రహ్వాష్టాంతరంగుం డగుచు
నక్కొమారున కిట్లనియె.

క. మీవలె మాకన్యకయుఁ జావున కాసించి యేటిపొరమునఁ బడి యీ
దేవళునకుం జేరి శుభావహమగు రూపుఁగాంచె నా భృగుకరుణఁ. ౧౩౦

క. మీరిరువురు నుల్లిమేశ్వరు కారుణ్యము వడసి యొడలి కలుష మెడలి మే
ల్తారుణ్యము గాంచితి రిఁక భారుణికిన్ మేలుగాదె దంపతు లైనన్. ౧౩౧

వ. అని ప్రార్థించి యింటికిం దోడితెచ్చి శుభముహూర్తమ్మున నల్లునిగా నొన
రించుకొనియె; నంతఁ గొండొక కాలమ్మునకు నక్కొన్నియ బుత్తుమతి యగుడు
గర్భాధానంబుసేసి యద్ధరణీశ్వరకుమారుం డుల్లిమేశ్వరమ్మునన వసించుచు
సుఖములు కైకొనుచున్నంత నబ్బాలామణియుఁ జూలాలై యొక్కబాలునిం
గనియె. ౧౩౨

క. చేరెఁడు కన్నులు, ముద్దుం గారెడు నెమ్మోము, సొబగుగల యురముఁ, జెం
పారు నెఱులును దనరఁగఁ గుమారుఁడు వెన్నప్పము వలె మలయుచు నుండెన్.

వ. ఇట్లు శుక్లపక్షశశిచాడ్పున దినదినపరివర్ధమానుం డగుచున్నంత. ౧౩౪

క. నాలవసంవత్సర మాబాలునకున్ వచ్చె మరల బార్హస్మ్రాణసతియుఁ
జూలాలై పదినెలలకు బాలునొకనిఁ గనియె విమలభాభానుయనిఁ. ౧౩౫

వ. తత్కొమారశీర్షోదయకాలంబునన పర్వతమపుత్రుండాకస్మికంబగు వాతరోగం
బున మృతిఁజెందెఁ; బిదప ద్వితీయుండును ద్విహాయనుండయి నంత నామె యిం
కొక కుమారుం గనియె; నంత ద్వితీయుండును మృతిజెందె; నిట్లొక్కొక్కని
జన్మదినసం బొక్కొక్కని మరణదినసంబుగ నెనమండుగ్గి మడిసిరి. పదంపడి
నవమపుత్రోత్పాదకంబును బశిమపుత్రసంక్షయంబునగు గర్భంబు సంక్షయించె. ౧౩౭

క. పదినెలలు నిండ్చు నప్పూర్ణదినమునం బర్వసవేద్యనావళియగు నా
సుదతి ప్రసూతవించెఁ బార్థిణము నదలిన యొక నిసువుఁ బాపపరిపాకమునన్.

వ. తత్క్షణంబ నవమకుమారుండును మృతిచెందిన నిరువుర నేలానదీవేలాసీమకుం
గొంపోయి బ్రాహ్మణుండుశోకం బాఁగరామి నిట్లు చింతించె. ౧౩

మ. అకటా ! పుత్రులఁ బద్మరక్ గుసుమబాణాకారులక్ నిర్దయా
త్మకుఁడై యేటికి నప్పగించె విధి, యీఁదక్ రాని సంసారదు
ర్గకరాగారమునక్ మునింగితి వృథా, మాయామహత్త్వమ్ము యా
గికులేనిం దెలియంగలేరు గుణరక్తీభూతచేతస్కులై. ౧౪

క. దశసుతులు గల్గియు నసుతదశ సంప్రాప్తించె నింకఁ దనయులకొఱకై
పశువుల గతిఁ "బతిమేకాదశం కృధి" యటన్న చదువు డాఁటందగునే. ౧౫

తే.గీ. మఱియు నింకొక తరుణినిఁ బరిణయించి
తనయులను గాంచవలె నని తలఁచికొనినఁ
గాఱుపులివలెఁ బెనువార్ధకమ్ము దొడరె
ముసలికిం జిన్ని పెండ్లము మొసలి యనఁగ !

వ. అనియింటికిం జనుదెంచి బాలెంతరాలగుపత్నికిఁ బుత్రశోకంబు మఱపింప వివి
ధాగమేతిహాసంబు లుపదేశించుచు నాదినమ్ములు గడపి పిదప నేలాతటినికిం
బోయి స్నానం బొనరించి తత్తీరగతుండగు నీశ్వరునకుం బ్రణమిల్లి నుతియించె;
బ్రాహ్మణియు నేలానదిం గుఱించి నుతించి యీశ్వరునకు మ్రొక్కుచు
నిట్లనియె. ౪౪3

అ.వె. కడుప్రవగుల నింత కాసుపు గంటి నా
కొకనినేని నిడక యకట ! మంటి
పాలుగా నొనర్పఁ బోఁడియె యందఱి
మహితతేజ ? యో కుమారజనక. ౧౮౪

వ. అనుచు విలపించుచు మనంబు తదేకాయత్తం బొనర్చినంత మహాదేవుండును
దయాంతఃకరణుఁడు డగుచు నెదుటఁ బొడసూపఁ దన్నికటవర్తిని యగు
నేలానదియు దివ్యరూపమ్మున నిట్లనియె. ౧౮౫

తే.గీ. నీవు తొలిజామునందు గణించినట్టి
పాతకమ్మున నింతటి పనులు పుట్టె
నవనిఁ బ్రారబ్ధ మనునది యనుభవింప
కేరి కెవను లీఱు దోనీగజాక్షి. ౧౮౬

క. ప్రారబ్ధకర్మమునన కుమారులు పదుగురును గూడ మడిసిరి నీ వ
వ్వారలకై వగవకు మ త్కారుణ్యం బొకని నీకుఁ దగ బ్రతికించుఁ. ౧౮౩

వ. నీవు మరల నిచటికి సార్ధకోర్వీశమ్మునఁ నున్న క్షేత్రంబునకుం బోయి యచట స్నా
నంబొనరించి యొక్క శివలింగమ్మునఁబ్రతిష్ఠించి యార్ద్రవస్త్రమ్ముతోన మృతకు
మారగర్తాంకితంబగు నీభూమికేతెంచి తదాస్పోదకం బీగర్తమ్మునఁ జిలికిన వాఁడు
బ్రదుకు ; నిది మొదలీకలమ్మున నాక్షేత్రం బమృతపుత్రంబనియు నమ్మహాదేవుం
డమృతసుతేశ్వరుండనియు నొడువంబడు నచట స్నానంబొనర్చి యద్దేవు నారా
ధించిన వారెన్నఁడును బుత్రశోకంబు గాంచరనియు నొడివి యయ్యీశ్వరు
తోడన యంతర్ధానంబు చెందుటయు. ౧౮౪

క. ఆ విపశ్చితియు స్నానము గావించి మహేశు నిల్పి కడు ముదమున నీ
రావసితం బగు వసనముతో వెడలెఁ బ్రాణనాథుతో వేగమునఁ. ౧౮౫

వ. వెడలి మరలఁ జితాభూమి కరిగి పతినిర్దిష్టమ్మగు గర్తమ్మునఁ దదాస్పోదకంబు
చిలికిన మారసదృశాకారుండగు నొక్క కుమారుండు బ్రదికె ; నిది యమృత
పుత్రక్షేత్రమాహాత్మ్యం బనిన విని శౌనకాదు లక్కథకున కిట్లరి. ౧౮౬

సీ. కోటిలింగక్షేత్రపాటవం బమృతపుత్రక్షేత్రమహిమంబు తదధినాథుఁ
డమృతసుతేశు మహత్త్వంబు వినిపించి యులిమేశ్వరస్వామియునికిపట్టు
నలకేశదిక్పాలవాహము గల్గుచోటును నగు సర్వరోగాపహాభిధాన
తీర్థ మందలి విశిష్టార్థంబు వినిపించి సలిపితి కర్ణరసాయనంబు

తే.గీ. మఱియుఁ దత్తటినీపూజ్యమానతీర్థ
రాజములమహిమమ్మును బూజనీయు
లగుచు నటముక్తిఁ జెందిన యనఘమతుల
సుచరితలు సెప్పవే యన నూతుఁడనియె.

సీ. శృంగారవల్లభశ్రీశుండు వారాశిపుత్రికతో నుండు పుణ్యభూమి
కల, దటకొక సార్ధగవ్యూతి దూరమ్మునందు నుత్తరతీరమందు మఱియుఁ
దత్పాలకుండు చంద్రపరిష్ఠితుఁ డగు శంకరస్వామిభద్రంకరుండు
తిరుపతియండుగ్రి తత్క్షేత్రనామము నూటయెనిమిది తిరుపతులను ఘనంబు

తే.గీ. నిరతమాదేవులను గొల్చు నీతిపటిన
కాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి

గలిగి తామరతంపరగా నెసంగు
సంపదవటింపఁ దుదకు మోక్షంబు దొరకు. ౧౫౨

తే.గీ. ఆమయాపహతీర్థ సమక్షమందుఁ
గాంద్రకోటయునెడి పురి కలదు మున్ను
తత్పురము రాజధానిగ ధర్మకేతు
వేలెఁ గిమ్మీరమండల మెసకమెసఁగ. ౧౫౩

వ. ఆధర్మకేతున్నృపాలుండు చంద్రవంశభవుం డతండు మణిద్వీపాధివాసిని యగు పరశక్తి నర్చించి తత్ప్రసాదంబున నూకాంబయును శక్తింగొని యాపె సహాయుగఁ గిమ్మీరమండలంబుఁ జొకొనియె నని మఱియును.

తే.గీ. మఱియు నొక్క విశేషంబు మఱచిపోతి
నామయాపహతీర్థమ్మునందు భానువారమునఁ గుంకేరేనిఁ దత్ఫలము శతగుణం బగు నటంచు మహానిజనంబు లండ్రు.

కే. శృంగారవల్లభక్షేత్రమ్మునకు నాల్గుక్రోశములు గలయెడఁ గుంతిమాధవస్వామి, కుక్కుటేశ్వరుఁడును, బురుహూతికాశక్తియును, బాదగయ యనునవి గలుగుక్షేత్రము పీఠికాపురి యలరారు దానికిసరియగు స్థలము లేదు పితరులు తరియింపఁ బిండపప్రదాన మార్యులపరంపర చేయుచున్నచోటు

తే.గీ. పాదగయయన గయుఁ డనువాని మున్ను
జలజనేత్రుఁడు వరమిచ్చి సమయఁజేయఁ
ఖల మగధదేశమందుఁ, బాదమ్ము లిచటఁ
గాఁబడియెఁ గాన నిది పాదగయ యటండ్రు. ౧౫౬

వ. కుక్కుటేశ్వరుని యుత్పత్తిప్రకారంబింతకుమున్ను వివరించితి, నింకఁ బురుహూతికామహాత్మ్యంబు వినిపెద ననిన విని బుషు లిట్లనిరి. ౧౫౭

క. మును గుష్ఠరోగియయిన యవనిసురపుత్రకు చరిత్ర వచియించితి వా
తనికాయామయ మడిప్రబ్బినకారణ మెఱుఁగఁజేయవే యనఘమతీ. ౧౫౮

ఖ. నావుడు సూతుం డిట్లను మత్కథయిష్యమాణపురుహూతికా మహాత్మ్యమ్మును
మీ ప్రశ్నమ్మున కుత్తరమ్మును నొక్కటియు వినుఁడని యిట్లు పెద్దం దొడంగె.

సీ. పుత్రఘాతిని యైన పూఁబోఁడి చరితఁ జెప్పితి మును న ద్దానివింటిరి కద
నాఁటిదినం బలనాతితోఁ గ్రీడించినట్టి నాఁడొక్క ధరామరుండు
నదిలోనఁబడి బచ్చునాతి మ్రగ్గినవిచారమున నతండు దేహములుఁ దిరుగఁ
జని మంగళాఖ్య రసాఖ్యమునకేగి ఘనుఁడైన నారసింహునకు భక్తి

తే.గీ. మొక్కి యటఁ బొనకను వోసి ముక్తిపగు
విజయవాటిక కేగి యప్పటనున్న
కనకదుర్గాంబ కెరఁగి యావెనుక ధరణీ
సురవరాగ్రహారమ్ములు చూచికొనుచు. ౧౬౦

వ. క్రమక్రమమ్మునఁ బురహూతికాధిష్ఠితమ్మగు నీపికాపురమ్మున కరుదెంచి యట
నొక సభాపతి భవనమ్మున విడిదిసేసె. ౧౬౧

తే.గీ. ఆసభాపతి కలరారు నమలమతికి
వెకటిగుణములు గలుగు పుత్రకుఁ డొకండు
చిన్నతనమునను౦డి యచ్చెనఁటి చదువు
సంజలను వీడి లంజెలకుం జనించు. ౧౬౨

తే.గీ. వాని కప్పరదేశి కనూనమైన
మైత్రి వాటిల్లెఁ దొంటికర్మంబుకతన
దాన మటయింత పర్బలె నవ్వానికుమతి
దుర్జనస్నేహ మేరికి దొసఁగొసఁగదె! ౧౬౩

మ. ఇటు లా పాపి ఘృతాభిషిక్తమగు బర్హిష్కుష్మ చందమ్మునన్
విటవర్యుఁ బరదేశి భూమిసుర నేవేళన్ విసర్జింప నే
ప్పటికీతిఁ నెలయాండ్రయిండ్లకు మదిఁ బార్పించుచున్ గాను ము
న్నటికంటెఁ గడుపెచ్చఁబుచ్చు చొగినుండఁ జూచి పౌరుల్ వెసఁ.

క. "పరదేశి నవ్వులఁ బంపి కొమరునకుఁ గల్గిన యవస్థ మాన్పింపుము భ
ట్టకకా" యని తెల్పినను గర మాతని భూసురుండు గపటోపృష్టిఁ ౧౬౫

ఉ. చూచుచునుండుఁగాని తనసూనుఁడు నాతనితోడఁ బోవఁగా
జూచునొకో యటంచు నొకసుంతయుఁ గోపమునేయఁ డెవ్వరే
నీచునిఁగానీ యోగ్యకరణిఁ జరియించెడివానిఁగాని పో

శా. అమధ్యాహ్నము స్వస్తివాచనమునేయక గ్రామమందున్న యు
య్యెమాన్యాత్ముఁ యిండ్లకేగి యటఁ దా నాజ్ఞించు ద్రవ్యంబు వే
శ్యామానిన్యఘరావృతంబులకునై యప్పించుఘ్రక్కి మరా
యాముక గాదనఁ డేకపుత్రపిసయుఁ డై మించు ప్రేమమ్మునక. ౧౬౭

ఉ. చిన్నతనమ్మునుండియును జేసెడి చేష్టలు నన్నుఁ జంపుచుఁ
మన్ననఁజూచు తల్లియుఁ గుమాయని కబ్బిన పాడుబుద్ధికిఁ
గన్నులనీరు కొల్వులకుఁ గాలునలై చన నేడ్చుఁ గాని యే
యున్నతిఁ డేక కూళగతి నున్నను వీడ దదెట్టిపేర్మియో ! ౧౬౮

వ. ఇట్లక్కులపాంసనుండప్పరజేశంగూడి యిహపరమ్ములకు వెలియగుభంగి సంచ
రించుచు నచిరంబునుండి తన తండ్రి యార్జించిన ద్రవ్యం బొక వత్సరమ్మునకు
వమ్మొనర్చియున్నంత. ౧౬౯

తే.గీ. తనభనముతిన్న గణికలంచయుఁ గృతఘ్ను
లగుచుఁ దమతేమబరఖల కప్పగింప
సాగఁ దోలిరి యమ్మ్రుదిసాను లతిక
ఠోరగద్గదవాక్కులు బోధకలఁగ. ౧౭౦

వ. ఇట్లు వృద్ధవేశ్యాపరిభూతు లగుచు నయ్యిరువుర ధనాగ్జనోపాయంబు గానక
తీర్థాటనమిషమ్మున నెటకేనియగుం బోఁదలఁచి యొకనిశీథమ్మున నేరికిం దెలి
యనిగతిఁ గదలి రాజవీథిం జనుచున్నంత. ౧౭౧

సీ. కదళికాసుమచళీకల్పమైన నయనద్వయము రక్తపరిభాపటలి నీనఁ
బైనుండి కిర్రిండెకిఁ బడు మజ్జీయూడల బోలిక నిరువనిభుజము లొలయ
నానాభి వేర్చిచున్నట్టి పుక్కిలదండ రత్నహారముల నొరయుచునుండఁ
దారకాపాళీయుతం బైన మిన్ననాఁ జెలువారు గుపకన్నుచీర మెఱయ

తే.గీ. శాకినిలు డాకినిలును శాచములును
దోడఁ జనుదెంచు చతులనుతుల నొనర్ప
నుత్సవ్యయము మీఱు నూరేగుచున్నచానిఁ
గనిరి పురుహూతికానామిక యగుశక్తి. ౧౭౨

మత్తకోకిల. కాంచి యెంతయు జంకులేని వికాసమొప్పఁగ నిర్భరో

నెంచి శేల్వన నాదలక్ గవియించి నైకటికశ్వాముక్
గాంచి యిట్లని సన్నుతించి నఖండవాగ్ధారిమించఁగన్, ౧౭౩

ఉ. తల్లి! జగత్త్రయారణదక్షకటాక్షకలాపిలాస! యు
త్ఫుల్లసముల్లసత్కమల తుల్యముఖి! ప్రకృతాపరూపిణీ!
పల్లవపాణి! నిత్యశుభభాగ్యనిధాయిని! దివ్యరూపసం
పేల్లితదేహ! దివ్యపదవీపదభాసిని! మత్తకాశినీ! ౧౭౪

వ. ఇట్లు నుతించిన దేవియుఁ గరుణార్ద్రహృదయంబు "మీకెవ్వ రెందుండి యేటికేగెద" రని యడిగి కలతెఱుంగెఱింగి "యేను మరల నచ్చటనుక మడియాలయమ్మున నధివసింపుఁ" డని యానతిచ్చి తనయిచ్చంబోవ్రటియు వారలను వదాలయమ్మున కరిగి యమ్మహాశక్తి నుగ్గడించుకొనుచుండి రంత ౧౭౫

తే.గీ. ఎచట నుండెడిపరివార మచటికేగ
మరలఁ బురుహూతికయుఁ దనమందిరమ్మునఁ
జొచ్చి కూర్చున్న యట్టి భూసురులఁగాంచి
యిటనియెఁ మేదురాదర మెసక మెసఁగ. ౧౭౬

వ. ఏనూరేగువేళ నెవ్వరేని నాకేదురై మద్భీషణాకారమ్మున కడలి గతానులగుట నిక్కం బట్లుగాక మీరలుచిర్భయులై యంతఁబోకనన్ను నుతించితిరనివెండియు.

క. కావున వైశ్యమ మీకుం గావలసినవరముఁ గోరఁగాఁ బగు నని యెం
తేవేడ్కఁబొక్కశక్తి దయావసితమనస్కత కెద నద్భుతపడుచున్. ౧౭౭

క. ధనకాంతల కెల్లరకుం దనిపిగ ధన మిచ్చి పొందఁ బలఁచుచు వా ర్ధం
ధనముఁ ధనముం గోరిరి తనతనపాపములు సమయుతటి యంటైనన్. ౧౭౮

వ. ఇట్లు కోరుకొన నప్సరహూతికయు "నేతన్నగరీయాయ్యదిశాభాగమ్మున నొక నిక్షేపమ్ముగల దదిమీకు దొరకుఁబో" ండని దానింగాచు పిశాచికొకకమ్మ లిఖించి యిచ్చిన నదిగైకొని పరిహృష్టాంతరంగు లగుచు నచ్చోటుచేరి తద్రక్షకి యగు దయ్యమ్మున కాశక్తియిచ్చినకమ్మ నొసఁగి యానిధినిఁ దత్సమ్మతిం గైకొని యిరు వురకుం దేయఁదగిన యొక గోప్యస్థానమునండాఁచి యెప్పటియట్ల రోవెలందుల పొందుపట్లపుం జనుచుఁ బూర్వాచారంబు నిర్వర్తించుచున్నంత.

సీ. అప్పుడప్పుడు కొంచె మర్థమిచ్చుచు దియాపరుఁడైన యాధరామరకుమారుఁ
డనుపఁగ వెలయాండ్రు ననుభవింపఁగరామి ఘటచేటికలతోడఁ గలయునట్టి

పరదేశియును గరువంబు హెచ్చి ధనంబదంతయుఁదా దెచ్చినట్లు నెచ్చఁ
బుచ్చుచు నతనికిఁ బుచ్చినవ్వైశ్యుఁడు నుపాయమొకటి

తే.గీ. చేయఁ దలఁచియు నూరవసించుసట్టి
పాటు లఁబడు నతనికిఁ బట్టు గాఁగ
లా రనుచు నెంచుకొంచుఁ గాలంబుగడపు
చుండె మూషకమార్జాలయుక్తి తవర. ౧౨౧

క. "ధనమెక్కడిదిర! మీ" కనుచునాగరులు తమ్మడిగినచో "సానులె మా
కనయమ్మ ధనమొసంగుదు" రనుచుఁ జెప్పుదురు వార లవ్వారలకుఁ.

సీ. కూర్చుండి తిన్నచో గుళ్ళు గోపురము లాగ వటన్న సామెత గాఁగ వార
లాధనం బంతయు నాయూరి వెలయాండ్రిపా లొనరిచి పదంపడి ధనంబు
లేమి లంజెలు నుంతమోమోటమియు లేక యిలు వెడలంగఁ ద్రోయింపఁ గ స్థి
పడుచు ధనముగడింపఁగఁ గొండొక యుపాయ మేమియుఁగానక యెన్నఁడేని

తే.గీ. గలదు ద్రవ్యంబు దొంగతీకమ్మునంద
యంచు యోజించి ధనవంతుఁడైన యొక్క
గేస్తు గృహమేగి తద్భక్తి నొకటను సు
రంగముం ద్రవ్వివేగఁ దదంగణంబు. ౧౨౩

వ. చొచ్చి లోనికిం బ్రవేశించి చతుస్సహస్రరూపికా పూర్ణమ్ములగు నాల్గుసంచులు
దొంగిలించి మరలి యమ్మార్గమ్మునన వెలికివచ్చి యథాపూర్వమ్ముగ నాధనమ్ము
డాఁచి యుండునంత. ౧౨౮

క. ఒరులధన మిట్టులు హరింతురె యనుకోపమునఁ బోలెఁ దూరుపు దెసయం
దరుణుండైకనఁబడె నంబరమణి యగు సర్వసాక్షి పర్భ భైవాఖిక్. ౧౨౫

తే.గీ. నాఁటిదినమున నచటికి నాల్గుక్రోసు
లందుఁ జెన్నారు తిరుపతి యనెడి యూరఁ
బరఁగు శ్యంగారవల్లభస్వామియుత్స
వంబనుడు నేగి రాయూరివార లెల్ల. ౧౨౬

ఖ. అయ్యెడ.

క. పరదేశితోడ ధరణీ, సురసుతుఁ డిటు పల్కెఁ "గొంతసొమ్ము మనము రో
తరుణుల కొసఁగినచో వా ర్తరణాళ్ళకుఁ బోవుదు రఁట తిరుపతి" కనుడుఁ.

వ. అతండును గొన్నిదినమ్ములదనుక సీధనంబు మట్టితిమేని యీచౌర్యంబస్మత్కృత మ్ముగాఁ బరిణమించెడినని చెప్పియాధనంబు మట్టుపెక పచంపణి చేయి నిదుర మానినకతన నిదురించు నవ్వాని నవలోకించి పీని నియ్యెడంజంపితినేని యీ ధనంబెల్ల నాయదెయ యగునని తలంచి. గూ

క. మితర్షిఘ్నుఁడు పరదేశి ధరితీర్సురుఁ డధముఁ డత్యరిత్వము సోఁపఁ
బ్రత్రముగ గృహచ్ఛాదకపత్రముల న్నిప్పువెట్టి పదపడి భీతిఁ. గం

వ. తిరుపత్యుత్సవంబు కనుఁగొను నెపమ్మునఁజనియె; నంతఁ దద్గృహమ్మును క్షీణా ర్ధమ్మునకుఁ దద్ధరణీసురకుమారుతోడన భస్మ్రంబగుడు నిరుగుపొరుగువా రుత్సవ దిదృక్షాగతుండగు సభాపతికి నయ్యుదంతంబుఁ జెల్పి రతండును జయ్యనఁ జను దెంచి పోయిన యింటికై వందురుఁ గాని కుమారునిమృతి యెఱుంగఁ డిది యిట్టుండ.

ఆ. ఇంటి కగ్గివెట్టి యేగినపరదేశి చంద మెల్ల నొక్కఁ డస్తి చూచి
వెంట నేగి వాని విచీచి కట్టించె గారాగృహమునఁ గల తెఱంగుఁ దెలిపి.

క. తనయింట నుంచుకొని మే పినకతమున వాఁడె నేఁడు విషమై యంటిం
చెను నిప్పు భూమినురునింట నటంచుఁ జెప్పికొనఁ గడంగిరి పౌరుల్. గఁ3

సీ. భూసురోత్తముఁడును బొగులుచు నవ్వార్త దెలిసి యాతనిఁ బట్టి తెచ్చి కలిత
కారాగృహాచారు గావించి రనియును నెఱిఁగి పుత్రినిచంద మెఱుఁగరామి
నచ్చోటి కరిగి 'మదాత్మజాతుం డేఁడ'నని యేడ్వ సాగిన నతఁడు మొగము
వంచి 'యే నెఱుఁగ నవ్వాఁ డలవారకాంతలతోడ స్వామియుత్సవము చూడఁ

తే.గీ. దిరుపతికి నేగెనని యేను నరుగుచుండఁ
బొంచి యాభటుఁ డొక లేనిపోని నింద
మోపి తోడ్తెచ్చెఁ గాని యేమోస మెఱుఁగ'
నంచుఁ గన్నీరు కాల్వగా నట్టియేడ్చె.

క్ష. కరములఁ గళలం గొని భీకరమగుగతి భటులు పొడువఁగా నొగి నతఁడే
నెఱుఁగనను మాటదక్క నితరవచనము పలుకఁ డెంతధైర్యము గలఁడో. గఁ4

తే.గీ. భటుని సాక్ష్యమ్మ్ము కతమునఁ బ్రౌడ్వీవాకుఁ
డాతతాయితయును నద్ధరామరనుత
ఘాతుకత్వమ్ము నెఱిఁగి యక్కడనె మరణ
దండనమ్ము విధించె నా గుండగునకు.

క. పురుహూతికకుం బ్రతిపత్సరమగు నుత్సవమునందుఁ దగ నొక్కరుని
నరుని బలియిమ్మచుండెడి మరియూప మొకండు గలదు మనుజుల కందున్.

క. పురిఁ బ్రౌడ్వీవాకుఁ డెవ్వరి కురిశిక్ష విధించు వారినొకచో నిడి యు
ప్పురుహూతికకున్ బ్రతివత్సరమున్ బలియిత్తు రచటి ధర్మ్మ మ్మొగిన్. ౧౯౮

వ. తదర్థంబ యప్పరదేశింగూడఁ దాదృశులగువారుగల యొక తమోగృహమ్మున రక్షిం
చుచుండి; రిట్లు కారాగృహమ్మునందుండి యతం "డత్యుత్కటైకపుణ్యపాపైరిహై
పఫలమశ్నుతే" యను వచనమున్ దలపోసికొనుచుఁ బురుహూతికాబలినిమిత్తక
ప్రాణత్యాగంబునకుం గొంత సంతసించుచు మనంబున నామె నిట్లని నుతించె.

పద్మనాభప్రభృత్తమ.

రాజాధిరాజోత్తమాంగస్ఫురద్రత్న రాశిప్రభాప్రాజితాంఘ్రిచ్ఛాయా ! నీ
తేజం బనేతాదృశంబై జగంబందు దేదీప్యమానంబు మూఢుండను మ్మే
నీ జన్మమం దించుకేఁ బుణ్యకృం జేయ నీ నన్ను నీవెట్లు రక్షించెనో! దే
వీ ! జాగ్రదుగ్రప్రతాపా ! మునీట్సిత్తవీథీనివాసా ! నమస్తే నమస్తే ! ౨౦౦

క. అనుచు నుతించుచుఁ బురుహూతిని హృత్ప్రీతమున నిల్పి తిన్ననిభక్తిన్
దనియించుచు నతఁడుండఁగఁ జనుదెంచెన్ బలియెుఁసంగు శక్త్యుత్సవమున్.

వ. ఇట్లుజగదేక నేత్రపర్వంబుగఁ బురుహూతికామహోత్సవంబు చనుదెంచె నంతఁ
గారాగారనివాసియగు నయ్యపరాధిందోడితెచ్చి హరిద్రాకుంకుమాదికంబుల
నలంకరించి నింబపత్రంబులు మెడకుంగట్టి యూరేగించి పదంపడి యహరవసానం
బగుదు ధూపదీపనైవేద్యంబు లయ్యంబ కర్పించి పౌరులందఱును దదాలయ
గర్భాగారంబునం బెట్టి కవాటంబులు ఘటించి తమతమయిండ్లకుం జని రంత

క. తనబలికై నాగయు లిచ్చిన వానిన్ భక్తుఁ గాంచి చేతమ్ము దయా -
ఘనముగఁ బురుహూతికయు నతని కిట్లనె మోమునన్ స్మితం బొలయంగన్;

వ. నీచేసినదుష్కృత్యంబులు నిన్నింతకుం దెచ్చె నేరికేనియుఁ బ్రారబ్ధం బనుభవైక
నశ్వరంబుగాని యూరకపోదు కావున నీవు త్తరజన్మమునఁ గుష్ఠామయచ్ఛలమ్మునఁ
గొండొకకాలం బేతజ్జన్మకృతపాపఫలం బనుభవించి పవంపడి సుందరాకాయుండ
వగుమఁ గొంతకాలంబు కడపటి యుత్తరజన్మమ్మునఁ జంద్రవంశమ్మునఁ బుట్టి
మత్సాహాయ్యమ్మున నీకేరం బేలఁగల వని మఱియు నిట్లనియె. 3౦౯

క. అవిముక్త క్షేత్రంబున నివసించుమఁ గొన్నినాళ్ళనూనమహిమ నీ
వచ్చటికి నేఁపుము కొంతవఱకుఁ బ్రారబ్ధ మంత వఱియింపు నొగిన. 3౧౦

వ. అని చెప్పి యొక్కక్షణార్ధమున నతని వారణాసిం జేర్చిన నతండును నచటఁ గొన్ని
నాళ్ళనివసించియుఁ బురాకృతమ్మునంజేసి కాలధ్వేకితుండై తనయవూకికిచ్చి యు
య్యోడ నొకనిమిత్తమ్మున దేహంబువిడిచి మరలనాబ్రహ్మపురమ్మున నొకభరాసు
రున కుదయించి తనకుం గులదేవ్యయను నామం బిడకమున్న తలిదండ్రులు నతిం
నొడ్డచేఁ బెనుపంబడి కొండొక కాలమ్మునకుఁ గుస్తామయంబు సంప్రాప్తంబగుటు
దిక్కులేక దేశాటనకర్మంబున నేలానదీతీరమ్మునకుం జనుదెంచి యయ్యోడఁ
బూర్వోక్తక్రమమ్మున నిర్దతరోగుండును సుందరాకాయుండునునై యక్కన్నియం
దెండ్లియాడి సుఖంబుండునని చెప్పి మఱియును. 3౧౧

క. ఇటు లెండు లెంచుఁ జూచినఁ
బుట్టుటమగు పాపములు వాసి కోర్కులుగొని దు
ర్ఘటమగు మోక్షము గొని రిత్తటిని మహత్త్వంబుఁ జెప్ప; నెర మేరి కగున్.

క. ఈయేలామాహాత్మ్యము
వ్రాయుజనులకున్ వినించువారికి మోక్షో
పాయము ఘటించు నానాపాయములున్ వీడు యశము భాగ్యము గలుగున్.

క. అని చతురాన్వ్యుఁడు కలహాశనునకుఁ జెప్పిన విధమున సరసంబుగ శాం
తినిధి యితిహాసఖని యయ్యనఘులు మానులకు సౌమహర్షణి తెలిపెన్. 3౧౩

ఆశ్వాసాంతపద్యములు

క. సర్వాంతర్వాణిహృదంతర్వాసితశారదా ! పరిధానతర శుభా
శీర్వాదప్రాప్తయశా ! శర్వపదాంబుజవిశ్వేయ ! సర్వారాయా ! 3౧౫

మ. కవిరాజానుమతస్వభావ ! సుమనఃకారుణ్య ! సంప్రాప్తభా
రవిమాఘాదికపీంద్ర కర్తృకకృతిద్రాఘిష్ఠ నారస్య! వా
ధవసంఘప్రవరా! సదానుజనతా తాత్పర్య సంస్తుత్య! పీ
ఠవరగ్రామనివాస! తోటకుల సర్వారాయధీరాయితా. 3౧౬

భుజంగపర్యాతము. సదాభోగశాలీ ! భృశత్యాగశీలీ !
హృదుప్తాబ్జమూళీ ! కవీంద్రాబ్జహేళీ !
గదాహస్తనామప్రకాండాదరా ! వి
ద్వదీశాదృతిపాప్తిభాస్వద్యశస్కా. ౬౧౭

గద్య. ఇది శ్రీకింకవీంద్ర ఘటీపంచానన విద్వత్కవి బాలకలానిధి బాలసరస్వతీ
శతావధాని తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబైన
యేలామాహాత్మ్యమ్మునందు సర్వమ్మును
ద్వితీయాశ్వాసము
సమస్త సన్మంగళాని భవంతు.



—♦ ఏ లా మ హా త్మ్య ము. ♦—

శు ద్ధ ప త్ర ము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	10	సూర్య	సూర్య్
9	14	త్రిజగత్ప్రా న	త్రిజగత్ప్రా ణ
11	26	తోడఁగొత	తోడుగొత
22	31	జేత	జేఁత
24	7	నూన	మూన
38	12	యతంప	నతంప
40	13	నేత్తుర్ఁడు	నేతుర్ఁడు
45	20	డేఁడ” నని	డేడ” నని
47	17	కెప్పు;	కెప్పఁ
47	23	కారదా ! ప్ర	కారదాపి
47	25	కారుణ్యా ! సం	కారుణ్యాసం

పాణిగ్రహీత

శ్రీ మత్పరమహంసాయనమః

పాండిత్యగర్వపరిహారము

పరిచయమాత్రమును

శ్రీ మదుం డాప్రౌఢుడు, గౌరి భార్య, యచలశ్రేష్ఠమ్ము వాసమ్ము, వి
ఘ్నాదుల్ వాఁడెడివాఁడు పుత్రుఁడు, శుభం బర్పించు శబ్దమ్ము నే
నై నై వాఁడెడివేల్పు, నిత్యకరుణావ్యాప్తుండు ప్రచ్ఛన్నయుఁ
డాఁడాత్పర్య మెలర్పఁ బ్రోచు నల సీతారామనామాంకితుఁ. ౧

చ. గురువగు బ్రహ్మపండితునకు న్నతిసల్పి జగత్ప్రసిద్ధవా
గురులగు సంస్కృతాంధ్రకవియోగుల మ్రొక్కియు నేఁటి మేటులఁ
గరము బహూకరించి యిఁక గాకవితాభువనైకరాజ్యభా
స్వరులగు నామమాత్రకవిచంద్రులకుఁ బొనరింతు మంజలుల్. ౨

తే. గీ. లజ్జగల్గిన పూర్వకాలమ్మునందుఁ,
గోటి కొక్కఁడు గల్గెఁబో ! కుకవి, నేఁటి
కాలమందేమికర్మమో కవుల నూటఁ
దొంబదులు కువదమ్మునఁ దూఁగుచుండు. ౩

ఉ. కైత యొకండు గాదిపుడు కాలము సర్వము మాఁప; వ్యర్థపుం
జాతురి హెచ్చె; నల్పమగుసాహితితోఁ బెదపెద్ద పాత్తముల్
చూతురు, తప్పుదిద్దుదురు; శూరత చచ్చెఁ గవీంద్రులందు ; సీ !
మూతులు గట్టి వైచికొనఁ బోలదె? సత్కవులైనవారికిఁ. ౪

చ. తగుదుమొ లేదొ యంచు మదిఁ దత్తరపా టొకయింత లేక "మీ
దగు కయితమ్ము నూచితిమి యం దది యిం దిది" యంచుఁ బద్దెముల్
దగులుతు; రందుకోసమె మొదల్ దమ రంప్రదు రిక్కువల్ ; వృథా
యగుఁగద వీరిసమ్మతు, లహా! తగువారి కివేల, కాల్పనే? ౫

తే. గీ. అన్ని పా త్రముల్కులకు మొద లెన్ని పుటలో
నిండు నభినందనములతో దండుగకట !
యొక్కఁడేనియు నిజమగునూహ వ్రాయఁ,
డట్లువార్సిన నద్దాని నడఁతు రొకట.

తే. గీ. భారతము పై నెవరి యభిప్రాయముండె?
మనుచరిత మొద లేరిసమ్మతులునిలిపెఁ?
దీపిలేని ఫలమ్ము పైఁ దేనె చిలుక
నేమియగుఁ? దీపిగలదాని కేమిపలయు?

తే. గీ. చేతఁగాని శతవధాని చేతినిండ
'సర్టిఫిక్కెట్ల' కట్టలే, సహజశక్తి
గలుగువారల కవియేల కాల్పనే స్వ
తఃప్రకాశుఁడు గోరునే తనకు దివ్వె?

క. "సంగీతసాహితులు వాగంగనకుఁ గుచము" లనుట "హాస్యాస్పద" మం
చుం గన్నులుగా దిద్దెడి శృంగారవిదుల్ కవీంద్రు లిక్కాలమునఁ. ౯

ఉ. ఇంతకు నింత మాఁత్రమె నిఁక నిన్నయనంబులుగాఁడఁ జుంబనా
క్రాంతము లౌట మో టనుచుఁ గాళ్ళుగ మార్తురో, వేగి శ్లేటందురో !
తింత్రిణికాఫలమ్ము లనఁ దీఱదె? పూర్వకవీంద్రు లక్కటా,
యింత వివేకముం దెలియరే? యది దిద్దెడిపాటివారమే! ౧౦

క. స్తనశల్యపరీక్షకుఁ బో యిన ఫలముం గలదె! వాని నిటుపోల్చిన య
య్యనఘునిభావము నెటిఁగిన జనుఁడేగతి దిద్దు? నది రసం బెటు లిచ్చుఁ?

తే. గీ. ఇంతమార్దవ మెటిఁగియు నిహిం! వీరు
బాలకుల కంచుఁ జేసిన పాఠపుస్త
కమున సుఖరోగములగాథ నిముడఁజేసి
రట నుపాధ్యాయు లెటు చెప్పనగునో? యకట.

ఉ. కంకురుకుంకలైన పలుగాకికలార్థుల కెట్లు పాఠ మీ
అంకపురాణముఁ నయభరప్రచమంచు వచింపనొప్పు? నా

శంక యొనర్పకే? నగకే? "సర్వము నీతికే" యందుకేని మీ
నాంకునిఁ జెల్సి నా రతిరహస్యము పాఠమునెట్లి రావొకో! ౧౩

తే. గీ. తగినసామగ్రి కొరకిన భార లేదు
భారగర్భిన సామగ్రి దనరఁబోదు
రెండుజీవిన వారితో నొండుగలుపు
వాసు నీకొక నది నయుఁగాలు గాదె?

ఉ. కొంచెము గొప్ప సంతసము గొల్పినఁ జూచుఁడు చించిసేయుఁ డే
మంచియు లేనిచో, నివియె మా నమనమ్ము లనుగ్రహించి మ
న్నించుఁడు; కాశినాథబుధసేతవిధాన వృథావివాచముల్
పెంచకుఁ డాగ్రహించకుఁడు "పెప్పెపె" యందురు మే మెరుంగ్కినఁ. ౧౪

చ. పరిణతశక్తులైన యల భారతపుం గవ్రు లట్లులుండ ము
ష్కరుఁ డనిపించుకొన్న కవిసామజసింహము రామకృష్ణు వా
గ్విరచనగూడఁ జూడుఁడు, పర్యేశఫలమ్ములు చిన్నచిన్న వ్యా
కరణపుఁ బొత్తముల్ గొణిగి కయ్యముఁ బెంచకుఁడయ్య, వాగ్వదుల్! ౧౬

క. తొలిబాసయందుఁబలె నీ తెలుఁగుంబాస నెలయించుచీపము లేమిఁ
బిలువ గల కవుల లక్ష్యమ్ములె తా మీభారమెల్ల మోయుఁగ ఫలయుఁ. ౧౭

క. ఈభాగము మే మల దేవీభాగవతమ్మనంచ వివరించితి మీ
క్షోభ యిట మరల నేల? పరాభవ మందకుఁడు, పైకిరాకుఁడు కుకవుల్! ౧౮

ఉ. కాలముఁబట్టి దేశమునుగాంచి ప్రభుత్వమునెంచి దేశభా
షాలలితాంగి మాఱు టది సత్కవిసమ్మత మాట, నన్యదే
శ్యాలును నాంధ్రభాషఁ గలవోటను నౌచితిఁబట్టి మేము క
బ్బాలను వాడుచుంటి మవి పండితు లేగతి నొప్పకుంచుగో! ౧౯

మ. అగుఁ గావ్య మ్మిది, యైననుఁ బ్రీహసనసహ్యమ్ము; హాస్యంబ మా
దిగ దీనఁ బుచ్చోటులఁ బొసఁగు నెంతేనిఁ గసాచ్ఛాస, నో
మనుచఁ నాయికచేత, దుర్నీటుల నిర్మర్యాదవాక్యమ్ము లీ
ప్పుగ దానిఁ బలయించుఁ బండితులు తప్పుల్ దీతురే మోక్ష దా? ౨౦

తే. గీ. కవితయన్నపు డెవరి వాగ్విచనయెట్లో
చాని కనుకృతినేయుటే తగిన ఘణితి;
అంతియేకాని యెల్లెడ ననునుగుణపు
శైలి గల్పించు టది యేటిచండ మగునో!

తే. గీ. మాలపల్లె వర్ణించుచో మహీసురులను
జెప్పుగతి దుర్విటులువాడు తప్పుకూఁత
లెంతమృదువుగా మార్చినఁ గొంతయైనఁ
బచ్చియుండక నూనదప్పట్ల నిజము.

క. అనరాదుగాని యప్పకవిని "గనులుఁ జనులు మొదలు వేయఁబగని"వం
చనియె; నివి భారతాములఁ గనుఁగొనెనో, లేదొ శతము గన్నడు నకటా. 13

ఉ. తా నొనరించు కట్టునకుఁ బట్టినపొత్తము లెన్నియెన్నియో
మానుగ లక్ష్యసంగతుల మన్ననచేసి యదేమిపాపమో!
మానెను బోతరాజకవిమండను వాగమృతంబు గోర్కిలే,
కే నను దోసముల్ గలవె యయ్యెడఁ జక్కఁగఁ జూచువారికిఁ? 14

ఉ. లోకును రేఫకుఁ జెలిమి రాదని పెద్దవివాదపెంచెఁ; దా
నేకళనుండివార్చెనొ కవీంద్రుఁడు నన్నయ! కల్పమూనినా
రే, కవులొక్కరే? నుభయరేఫలెయవ్వి? నణల్, శసల్, లడల్,
గాక యభేదమొయెకటి కా తగకుండుట? మేలు మేల్! బళీ! 15

కా. శిరినాథానుల లేనిలోపములు వర్ణించెఁ, జలాభేద సం
ధానంబుఁ బెగఁడించె దిద్ది, యదిగన్నఁ నప్పరే! శాబ్దికుల్,
తా నేయేయవి లేవనెఁ దనకు నంతర్వాణులౌ సత్కవీ
శానుల్ వాడిరి; విస్తరించుటకు శాస్త్రంబెట్లు వీ లియ్యెడఁ. 16

క. ఎటులఁగి ప్రయోగించినదో, యెటులఁగనిదో తెలియవలయు; నిచ్చో నలవ్యా
కరణపు భాష్యములో వ్యాసిరి చీవాట్లిడిరి లక్ష్యసిద్ధి దెలుపుమఁ. 17

క. ఎన్నెన్నిపొత్తములు కవు లెన్నెన్ని విధాలఁజెప్పి రెన్నెన్ని నిజే
పోన్నతు లయ్యెడఁ గన్పడు, నన్నియుఁ దెలియంగ శక్యమా, యొక్కనికిఁ?

తే. గీ. వాదిదౌర్బల్యమేకాని లేదు వాద
దుర్బలత్వము, లక్ష్యముల్ దొరకవనుట
జూ త్తిగాఁదప్పు, తెలుఁగున బొంకిరిట్లు,
సంస్కృతమ్మున నింతగా పాగడాటు.

ఉ. ఇంతకుఁ బోత్తరాజకవి నీతఁడు వాఁ ఒహోజెట్టి దానిచే
నింత లిఖింపఁగావలసె నిందుకుఁ దెమ్మకపిం(ద్రుఁడేమి, సు
శ్వాంతులు తక్కలాక్షణికు లందఱునేమి, యెఱిర్చి యకాఁవిక
గాంతికిఁ దెచ్చి; రప్పకవి కాఁడను మాత్రములోనఁ బోదెనే. ౩౦

మ. యతియెో పాస్సయెు తప్ప జేరికిని రాదా? దానఁ బొండిచ్చెవి
స్మృతికిక లోపమె? భాస్తిని పండితులకే, "యేవార్థమప్యవ్యయ"
మ్మితి పూర్వోక్తి ఒలంపుఁ, డెంచఱును దా మిాపూర్వాపుం జూ త్తములో
మతిమన్మఖ్యులు దిద్దకే కలిగెఁ బ్రౌఢాణ్యమ్ము, యెోజింపుఁడీ. ౩౧

ఉ. వారికి నిచ్చవచ్చుగతి వారును వారును దిద్దఁదెని యా
భారతమాదిగాఁ దెలుఁగు జాసను సంస్కృతమందు నొక్కఁజే
దారినిబోవు పాఠములు, దానికిఁ గారణమేమి? యిప్ర ము
ద్రారచనాలయమ్ములను దప్పుల కుప్పలు కొన్ని చొప్పడున్. ౩౨

వ. అని శిష్టాచారచ్ఛలమ్మున సూత్రిప్రాయమ్మున నించుక చర్చించి
యొక్కెడఁ గార్యవశమ్మున బృందావనపురమ్మున కరుగుటయు నయ్యెడ నా
బాల్యమిత్రుండును ననాది పవిత్రేతర పుచ్ఛావంశసంభూతుండును గానరసకోవి
దుండును గవితామాధుకీధుకీణుండును నగు సీతారామనామకవిప్రధనదతనూజుం
డొక్కనాఁడు. ౩౩

ఉ. తానొక 'హార్మనిక్' శ్రుతిసుతారముగాఁ దగుదాని నూని డెం
బానకుఁ బ్రీతి గొల్పుగతిఁ దానముఁ బల్కఁగఁ జేయుచుక్ మఱీక్
చానికి వేఱుగానిగతిఁ దంబుర మీటుచుఁ గొంద, కొల్ల "కా
సా" ననుకీతిఁ బాడ నది హాయిగ వించుఁ వజేకచిత్తుఁడై. ౩౪

న. కొండొకనేపు విస్మృతసకలప్రపంచుండై కాలక్షేపమొక్కరకించి చిఱునవ్వు
నవ్వుచు భోక్తిపురస్సరమ్ముగా నిట్లనియె. ౩౫

చ. "తిరుపతి వేంకటేశ్వరులు తియ్యనిమాటలతోడ సూరిపా
మరులకు మెచ్చుగాఁ గవిత మంచిగఁ జెప్పెద" రంచు వించు సం
బరపడుచుంటె కాని యొకపాటి పరిబంధమునైనఁ జేకొనఁ
జిరముననుండి యత్నమును జేసియుఁ గానయితిఁ గృతార్థుఁడఁ. 3౬

తే. గీ. ఆత్మకూరున్నపాలునియట్లు నిమ్మ
నేనుఁగంబోరి నెక్కించ నేమొకాని
తక్కువమ్మాన మొనరింపఁ దగినపాటి
సిరిగలదుసుండు నాకు లచ్చిపతికరుణ. 3౭

చ. అన విని "నీకొసంగు టొక యబ్బురమే! మఱి నిపుర్శలందు మేల్
ధనమున దాత్మతాగరిమఁ దక్కుపరిశంసల నూటనాఁటఁ ద
క్కిన గలరే? నినుఁదొరయు కీర్తిపరుల్; కయికొ మ్మనశ్యముఁ
మనమున కిష్టమైన కృతి మాన్యతకుఁ దగుదాని" నావుడుఁ. 3౮

ఉ. ఇప్పటి కెంత లే చనిన నిర్వదికిఁ బయినుండు మీకృతుల్
తప్పక నేయు నాశతవధానపుఁ బద్దెములుఁ నృపాళిపై
గుప్పిన పద్యముల్ గలవు కొల్లలు, భాగవతంబు దీనిలో
గొప్పది, దాని నేను మును గోరితి, నీయకపోతి రెందుకో? 3౯

మ. ఋతువుల్ పర్వతముల్ సముద్రములు నీరేజాకరమ్ముల్ శత
కృతుముఖ్యామరసంస్తుముల్ తఱుచుగాఁ గబ్బమ్ములం జెల్లెడఁ
శ్రుతులఁ దన్పుచునుంటఁజేసి యిఁక నేఁ జోద్యమ్ముగా నూత్నపుం
గృతి నిర్మింపఁగఁగోరెదఁ నయమునుఁ శృంగారముఁ మీఱఁగఁ. 4౦

చ. మనుజున కేద్దియోయొకతె మానినియుండుట యొప్పునో? కుల
మ్మున కనుకూలమైన విరిబోణియె యంచొక నేమమో? యిటఁ
మనమున నెంచిచూడ నెట మంచి యిహమ్ము బరమ్ము వాయదో?
వినవలె దీనికెంతయును వీలగుగాథ రచింపుఁ డొప్పుగఁ. 4౧

న. అని సకర్పూరతాంబూలమ్ము వెట్టి యంబరాద్యర్పణముల సంతుష్టిగావించు
టయు నలరి యతని డెందమ్మ చందమ్ము గుఱుతెఱింగియు మఱింత విశదీక
రింపఁదలంచి యతనిఁ గూర్చి. 4౨

ఉ. పాణిగృహీతి యందును వివాహితయైన సతిక్, దనంతఁ దాఁ
బాణిగ్రహించి యుంచుకొను ఁానిసతోత్తను శాబ్దికాగ్రణుల్
పాణిగృహీత యందు రొక వర్ణమునందునెకాక యెన్నియో
పాణిగృహీతికిక్ గలవ్ర పాణిగృహీతకునుక్ బ్రభేదముల్. ౪౩

ఉ. దున్నయు నేనుఁగుక్ సరిగఁ మూఁగునె? యుంచయుఁ గొంగ యెందునే
నెన్నఁడుగాని సాటిగను నే? మఱియొక్కఁడె కెక్క్, డక్కటా!
వన్నెయు వాసియుక్ నుపధవర్తనముక్ జెలువారు భార్యకున్
మున్నటికంపుఁ బొత్తునకు మూఢు లెఱుంగఁగ లే రహో! వీటుల్. ౪౪

వ. అన నతం డిట్లను.

చ. వీటులకు బుద్ధివచ్చుగతి వేశ్యలకున్ దలవంపుగా విశం
కటపదగుంభనమ్ములను గాక కడున్ సులభంపుశైలి నొ
క్కటి రచియింపుఁడీ కృతిని గైకొనఁ జిన్నటనాఁటనుండి మి
క్కుటముగ నన్ను నెక్కొలుపుకోరిక లిప్పటి కీరికల్ గనన్. ౪౫

వ. అనుటయు.

ఉ. ఇందుకు గ్రంథజాలము లనేకము లున్నవి; దుష్పరివర్తనం
బందుఁ బురాకృతంపు సుకృతాతిశయమ్మునఁ గాలువెట్టకే
డెందము తక్కియుండవలె డెప్పరమై యటుగాక తక్కినక్
విందుమె? యెందునేనియును వెక్కసుఁ దీయఁగఁ జేయుకబ్బముల్. ౪౬

చ. సుకృతపుబుద్ధి మూలఁబడు, సుందరియే గురువంచుఁ దోఁచు, దు
ష్టకృతులె యాగమమ్ములగు, జావళులే నయబోధకమ్ములౌ
నకటకటా! యొకానొకని కగ్గలమై తగు జవ్వనమ్మునం,
దొకనికి బుద్ధిమార్పడకయుండుఁ బురాకృతపుణ్యసంపదక్. ౪౭

వ. అయినను బొటించువార లసదని నీతి బోధింప మానఁదగదుగాన నీ మనోరథంబు
చొప్పున నట్లన చెప్పెదమని యంగీకరించి యాచారమ్మ్ర కతనఁ గృతిపీఠిక
యగు నతని వంశమ్మొక్కింత వర్ణించెదమ్.

బ్రహ్మముఖోత్పన్నుండై యెక్కుడు ప్రశస్తి కెక్కు నాదిమవర్ణంబునం దొక యవాంతరశాఖియగు వెలనాటి వంగడమ్మునందు గౌతమసగోత్రమ్మున పుచ్చానామకవంశమ్మున ననేకులు మహామహు లుద్భవించి యశమును గాంచి మించిరి. అందుఁ గాలక్రమమ్మున విశ్వనాథభొట్లను ధన్యుం డుదయించె, నియ్యనఘునికి విశ్వేశ్వరసోమయాజులు జనించి యఖండపండితుఁడై ప్రశస్తి నందుటయేకాక దంతులూరను నొక యగ్రహారంబు సంపాదించె. ఈమహనీయు కొమరుండు లక్ష్మీనారాయణశాస్త్రి. ఈతనికి వెంకటసోమయాజియు, విశ్వేశ్వరసోమయాజియు, సీతారామసోమయాజియు, లక్ష్మీపతిసోమయాజియు, కామేశ్వరసోమయాజియునను నేగురు సార్థకనాము లుదయించిరి. అందుఁ గనిష్ఠునకు సీతారామశాస్త్రి, రామయ్య, రాజయ్య అను నుత్రితయ మావిర్భవించె. వీరిలో రామయ్యకుఁ బూర్ణయ్య, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, శ్రీరాములు, విశ్వనాథమునను నేగురు సుతు లుదయించిరి. ఈయైదుగురును నుప్రసిద్ధులేయైనను నిందు ద్వితీయుండగు లక్ష్మీనారాయణాహ్వయుండు స్వార్జితాఖండసంపత్సంపన్నుండును నిరతాన్నదాన నిరతుండును మహావదాన్యుండునునై మిగుల యశమునందె, ఈయన్నదాతయే బెజవాడలో సత్ర ముంచిన పరోపకారి. ఈతని యన్నదానమహత్త్వముంగూర్చి యేమి యితర యోగ్యతలను గూర్చియేమి యెంతయైనను వ్రాయవలసియే యుండును. ఈతఁ డనపత్యుం డగుకతనఁ దన పిన్నతమ్ముఁడగు శ్రీరాముని కుమారుని దత్తుఁగాఁ బిన్నటినాఁడ గైకొనియె. ఆతని పేరు సీతారామయ్య, యీయనకుఁ గన్న తల్లి జోగాంబ, పెంపుడుతల్లి లక్ష్మాంబ, ధర్మపత్ని లక్ష్మీదేవి, వీరలందఱును సద్గుణసంపన్నులు. ఈవంశము వేదవేదాంగాది విద్యలకు నాకరమనియుఁ దద్విహితకర్మానుష్ఠానమునకుఁ గుదురనియు నిందలి మహాపురుషుల నామములే కొన్ని సహస్రముఖముల వ్రాకుచ్చుటంజేసి యీవిషయమును మరల విస్తరించుట పునరుక్తియని యీజోలికిఁబోక యీయన్వయమునందెల్ల నెక్కుడు త్యాగభోగరాయుఁడని లోకులచే నెన్నఁబడు సీతారామాహ్వయుండీకృతికి నధినేతకావున నా రసికునకు నభ్యుదయపరంపరాభివృద్ధిగా మాయొనర్పఁబూనిన పాణిగ్రహీతయను కల్పిత ప్రబంధమ్మునకుఁ గథాక్రమంబు.

——:o:——

కథారంభము.

——:o:——

ఉ. పట్టన మెయిక్కడో పల్లె "హరిపాపకథాశ్రవణైకలోకనం
పత్తులకెల్ల నొక్కయెడ బద్మ్రహవ్రం బీరణోత్సవం చేయుఁగాఁ
బిత్తమునఁ బలంచి యిది చేసె నిజ" మ్మని యెల్ల పాండితీ
వేత్తలు మన్నింప నరపేందసమాఖ్యుఁ బరీమళించుచున్. ౨౯

మ. నదికిం దాఁటి చుట్టుపట్టులను నానందమ్ము పుట్టించు చె
ల్వావహ వర్తిలు తోఁటలొప్పునటు, వాయుప్రేరణ సౌరభా
భ్యుదయం బెప్పటికప్పు డుండునటు, యే యుద్యోగము ల్లేక సౌ
ఖ్యదశ జీవనమయ్యెడఁ గలవఁ టన్యం బట్టి దొం డుండునే? ౩౦

ఆ. వె. లచ్చి యెల్లవేళలను నంచుఁ గాఁపుర
మ్ముండుకతన చాని కొదవునట్టి
నేపు సార్థకంపుఁ బెంపునఁదగి నేతి
బీఱకాయయీతి నీరసిలక. ౩౧

తే. గీ. పెండ్లికొండలు మాపిరి పెల్లదివ్వ
లపిధమున మల్లెప్రాలరాశి వడువునను
సంతలసుధామహోల్లసత్సౌధపటలి
కనులపండువ్రఁ జేయుఁ నక్కోటికసీమ. ౩౨

మ. కనకమ్మున్నను లోష్టమన్న సఁగాఁ గన్గొంచు నన్యాంగనఁ
జనసంగాఁ దలపోయుచున్ నిగమవిశ్వాసమ్ము పోనీక నె
మ్మనమెల్లప్పుడు విరాగమంచ యిడి ధర్మప్రక్రియన్ బోల్చి తా
మనసూయాపరులౌట సత్రులునుమీ! యాపోర్లి విప్రోత్తముల్. ౩౩

చ. ఆదిమదభంజనమ్మ్రనన యాగ్రహా, మాగ్రహా మబ్బినప్పుడున్
శరణనువారిఁ బ్రోచుట యశమ్మను జ్ఞానపు మేలిగుర్తు, సం
సరణ మసారమం చెఱుక, క్షత్రియజాతికిఁ దెట్టిసామ్య్ర ల
ప్సరమున, నేల శూన్యమయి పోవు నిహమ్ముఁ బరమ్ము వారికిన్. ౩౪

తే. గీ. సాధుసజ్జన నామముల్ సంతరించి
నట్టి తమపూర్వ పురుషుల యశమిఁ చూఁచి

కాని క్షత్రియకన్యల్ పాణిగ్రహీతలుగా
నడుము రప్పురికోసుటుల్ ధనమునుము. ౪౬

ఉ. ఎండలవేళ దున్న రది యెద్దులగాసికి హేతువంచు, బ్ర
హ్మాండము కిందుమూడయిన నాడినమాటకుఁ దిర్గులేదు, ష
ట్ఖాండలు రామసచ్చరిత గాక యనేకపురాణజాలముల్
మెండుగఁ జూపెచేంగిన సుమేధసు లప్పురి నున్న పాదజుల్. ౪౭

తే.గీ. పూవులమ్మిటఁ గని పుష్పలావికలని
గుఱుతు పట్టునురే కాని గొనబుదనపుఁ
బలుకులును మేనితళుకులుఁ గలుకుఁజూపు
లేర! వారాంగన లటన్న యూసగొలుపు. ౪౮

మ. ఎలనేటికి బురణించు నీర్ష్యగి తా మేకాలమం టింక, క
ప్పలతోనిండియు నూరకే యెవరినిఁ బోనీక, పంకమ్ము లో
పలనుఁ బాల్పుక దెూగి-చిత్తములజేవఁ బొల్చు నవ్వీటి బా
వులు గన్నొన్న నుఁ బెట్టి వాంఛలకుఁ బోవున్ మేని యాయాసముల్. ౪౯

తే.గీ. శాంతియార్జించుపాంథు వేదాంతములను
వినుట నేటికిఁ? జెప్పుకుఁ బై జపతపమ్ము
లన నేటికిఁ? నప్పరినున్న మత్త
గాములు పరిపక్వమగన్నఁ గలుగవొక్కొ. ౫౦

మ. లమహాఁ కఁ బుచ్చపడిఁ గొమరాయటి తామకిందఁ గ్రమ్మరుటయు సై
పమి నచటి సైంధవములు నశము పయికిఁ దుముకు దవుడువాడిపట్లఁ.

ఉ. తాఁ బొయికండు లేదనుడి తప్పద మొక్కటిలప్ప గేహినీ
లీలలఁ దమ్ముఁడేకొనిన లేతబొజంగులఁ దన్పుచుఁ గళా
శాలిను గాటకుఁ గల వనత్యము దూరముచేయు తద్ధన
స్థ్రీలను గొట్టిపోవ్ పడఁజేలఁ బడ్రక్తి లన్న సుశ్లోమి దోసమిలా. ౫౨

ఉ. అందొక భూనుయండు సకలాగమవేత్త యనాదిసుప్రసి
ద్ధిం దగువంశమున్ మఱియు దీప్తికిఁ దెచ్చెడి సద్గుణవ్రజం
బంది చెలంగువాఁడు నిరతాన్నవితీర్ణికి నాటపట్టు న
స్ఖండితచిత్తనర్తనుఁడు భాసిలు శంకరుఁ డన్న పేరునఁ. ౫౩

మ. పరకాంతాపరకేయవిత్తహరణప్రారంభముల్ సేయు ము
ష్కరులన్ పీనులఁజెట్టఁ దొక్కయెడఁ బాపైకర్మమున్మానఁజేసి ప
ర్వతినన్ విన్నను హా! శివా! యనుచు లోఁ గంపించుచే కాక యు
ద్ధరితంబున్ జెడఁబాపఁ జేసికొను నెంపున్ లేని సత్కర్మముల్. ౬౮

ఉ. లైదికుఁడవ్యవస్థ లౌకికప్రవృత్తినమందుసఁ బ్రకాశనీ
వాదనచేసి లక్ష్మలకుఁ బ్రీఁ గడు మోచ్చుగపించ్చు, బిరీ
శ్రీవత నిట్టు కాంచియును జిత్తజుబారికి లోఁగుమోఁడఁ, నే
మేదియుఁ జేని దుర్వ్యసన మేర్పడియుండఁ గ నయించఁ డీవనుఁగా,

సీ. కట్టించె మిగులఁ జక్కనికీఁతి వన్నదానము నల్వనట్టి నరియూరువులలు
చేయించె నెందఱో చేసాఁచి యడిగిన బ్రహ్మకాపాలకి కిచ్చి యూరి
శివకేశవులకు మోచ్చినభక్తి నూరూర నమరఁగాఁజేసి దేవాలయములు
వేయించె ధర్మార్థమై యింపుసొంపారునట్టి తోఁటలు నాటికన్న మోఁటి

తే.గీ. యజ్ఞములు సేయఁజేసి బ్రహ్మండమెల్ల
నగ్రహారమ్ము లొకకొన్ని యాసఁదీఱ
ఁకుమ్మడింకలేదు సప్తసంతానములను
నొక్క సంతానమే లేకయుండెఁ గాని. ౬౬

ఉ. ఆతనిభార్య యంచులకె యాత్మ సదా దిగులొందుచుఁ బురా
రాతికి గౌరికిఁ సిరికి రాక్షసహారికి వాణికిఁ సదా
ధాతకుఁ దక్కుపేల్పులకెదఁ ముదమిచ్చునర్చలమ్మ లెన్నియో
చేతికొలంది దానములు సేయుచుఁ జేసెఁ బ్రియముండు మెచ్చఁగఁ. ౬౭

వ. ఇట్లప్పతివ్రత యనేకకాలమ్మ్ర నానాపవిత్రమ్మ్ర లొనర్చియు వివిధనదీనదమ్ములఁ
గ్రుంకులిడియుఁ దుదకు వినుస్రటియు నతఁడు ౬౮

క. "అన్నతనూజానకును దాఁ గన్నతనూజానకు భేదగతిగల్గునె?" యం
చున్నతరూపవిశాలు లసన్నయుఁ దనయన్న కొడుపు పాఁకఁ నెంచెఁ.

తే.గీ. ఎంచి తనభార్యఁ గన్నాఁడి యిట్లులనియెఁ
"గలికి! యెన్నాళ్లకైనఁ గష్టగతిక నోర్చి
కల్పములనున్న వర్షములు కడఁగిచేతు
విధి ప్రరాకృతకర్మమ్ము నెట్లులడఁగుదు? ౭౦

వ. సంతానమ్ము లేకయుండుట యిహలోకానందమ్మునకే కొఱంతగలిగించుఁగాని పరమ్మున కించుకయు భంగకమ్ముగా నేరదు. "అపుత్రస్య గతిర్నాస్తి" యని కేవలకర్మ్మకుబు లెవ్వరుఁ జెప్పరుగాక యట్లాని జ్ఞానులొప్పరయ్యు.

తే.గీ. ముక్తినిండెడి వానికి ముఖ్యమొక్క-
జ్ఞానమగుఁ గాని యితరమ్ము గాదు; దాని
కెనయులేకుండు నొకపాటి హీననరుల
కియ్యకియు నొక్క-కైరుకని యెఱుఁగు మబల!

వ. భీష్మున కెందరుబిడ్డలు పుట్టిరి? శుకయోగికెందఱు సుతులుపొడమి? రల యాంజనేయున కాత్మజు లెందఱు? గణపతికేపాటి కాన్పుగలదు? వైవారలందఱు పడిరె దుర్గతుల? సంతానమ్ముగల్గు నెందఱు మనుష్య లిహుడు ఔచాదిహీనజన్మమ్ముల నెన్తుటలే దింలయేల? పుత్రి

తే. గీ. డెంతయును యోగ్యుఁడగునేని యిహమునందుఁ
దమకుఁ బరిచర్య సలుపుట దక్కఁ బరము
నందొకించయుఁ గాఁడు సహాయుఁ డొక్క-
యెడల నగునందువేని నీవిదియు వినుము. 23

వ. పుత్రినివలన ముక్తికలుగునని చెప్పెడి పురాణమ్ములే వారు పది తెఱుంగులనియు నందు దత్తుండును బరగతికి సాధనమ్మగుననియు ఘూషించుచున్నయవికావున

క. నాయన్నకు సుతులెందఱో శ్రీయుతులున్నారు మొన్న చిన్ననుతుఁడొకం
డాయుర్భాగ్యసమన్వితుఁడై యుద్భవమందె వాని నగుఁ గైకొనఁగన్. 24

వ. ఉదారుండను పేరున నొప్పు వానికిప్పుడు వయస్సు మూఁడు నెలలగుటయుఁ గర్మ
వశమ్మునఁ దలిదండ్రి లిరువురు గతించుటయు నీవెఱుంగనిదికాదుగదా! అట్టి
శిశువుఁ బోషించుటయె మనకు నిహపరలోకమ్ములకు సాధనంబగునప్పు డవ్వా
నికి మన సకలసంపత్తునుంగూడ నొసంగుట యెట్టి సుకృతం బొనఁగూర్ప
నేరదు? మఱియు నొక్క-విశేషంబు గల దాకర్ణింపుము.

చ. కనుఁగవతీరు నెమ్మొగము కాంతియుఁ జెక్కు-లసారు నాసయొ
ప్పును నళికంబు చందమును ముద్దులుగు క్కు-డి లేఁలనవ్వు పొ
ల్పును వెడఁ దైన పేరురము పొడిమియుఁ మిసిమిఁ జెలంగు మే
నును గన వానిఁ బ్రాకృతజనుండనఁ బోల దొకించుకేనియుఁ. 25

ఆ. వె. ఎచట రూపమబ్బు నచటిన గొనములు
సంభవించు' ననుచు శాస్త్రవిదులు
పల్కుచుందు రింక బనిలేదు దోషింప
వాని స్వీకరింపవలయు ననుచు"

చ. పతిగని యిట్లుపల్కి నలపావని ఁ యోయనఘాత్మ్ర! మీకు లా
సతియిడినప్పుడే యడియు నాకును సమ్మతమైన నింములో
వెతకిన దోసముల్ గలవు వీజుడుతై యొసపాఁకి వాచిచే
సతమును గుందుచున్న మనుజస్త్రీల నెంచఁగ జూడ మిష్టరక్. ౬౫

చ. కలిగినవాఁడు యోగ్యుఁడగుఁ గాక యయోగ్యుఁడె యౌనుగాక తా
మలుగరు తల్లిదండ్రి, లతఁ డాడిన చాటుగ సాఁగఁజేతు ర
న్యుల నిసువన్న భేదమొకఁ డుండుటచే మఱియెంతమంచియో
కలిగినవాఁడనైనఁ దమ కానుప్రనుక్బలెఁ జూడరెవ్వరుక్. ౬౬

చ అమలినబుద్ధితోడఁ దను నత్యనురాగము మీఱఁ జూచినక్
గ్రిమముగ నత్తువాఁడొకఁడు గన్పడఁ డేఁతినేని యేఁకిలో
పమునకో భేదమబ్బుట ధ్రువం, బటుగాప్రన దత్తప్రత్రశో
కమునకు నగ్గలం బగుటకన్నను వేఱొకవెట్టి యున్నదే. ౬౭

ఊ. వాఁడొకవేళ నత్తినను వానితలోదరి యత్త దేగతిక్
గూడెడిసాఖ్య ? మెట్టులొనఁగూడెడి ? సంసరణమ్ము, లేనిచో
లేఁడనువంతయొక్కటియె లేదితరం, బిటులైన సంస్కృతుల్
పాడగుఁ బెల్లుగల్గెడి వివాదలు ప్లీడరు లుబ్బి యార్వఁగక్. ౬౮

తే. గీ. ఎందఱు జమీనుదారులు హీనులైరి
యెంద ఱగ్రిహారస్థులు కుందువోంది
రెందఱు ధనాఢ్యు లియ్యెడ నింపుచెడిరి
గాన దత్తుని గొనుట దుఃఖింపుఁ జెరువు. ౬౯

మ. కులవిభ్రింశకు లెందు, ముండల ముటాకోరుల్, స్వకర్మస్థితుల్
దెలియక్ జాలని మాఱుబాసమొఱఁగుల్, నీచులుచుఁ బన్నారు ప్ర
తుల్రిలు కాలస్థితిఁబట్టి, యిట్టి వెడఁగుందోకమ్ముతో నేమి ? వీ
రలు సేవల్ పొనరింతురో! మఱి గయాశ్రాద్ధమ్ములక్ జేతురో!

ఉ. ఈకతికాలమంచు " నుతులే పరసాధన " మంచు నెంచు వా
రేకదు మూర్ఖచిత్తు, లదియే మొకో యెవ్వని నోటఁజూచినఁ
జాకు ఁఁమతోల తద్దినము? వైదికకర్మము లెందు?" కంచునే
సోఁకు; నెవండొ యొక్కరుఁడు చూడఁబడుఁ శుచియుఁ మహాత్ముఁడుఁ.

చ. ఖితరులసద్ధతిఁ గుటీచి నెంచుకొనం దగునెవ్వఁడని నీ
టి తుంబవనాలకుల్ సలుపు తీవ్రల నేడుతరమ్ముల్ పట్టబుల్
గతిచెడి ఘోరమైన నటకమ్మునఁ గూలుట నిక్కువంబు, నం
తతికిఫలమ్మ్ వోవ్రతతి డాపరమయ్యె నిఁకేటి సద్గతుల్" ౧౬

చ. ఆన నతఁడిట్లనుపల్కుఁ "నెప్రుడైనను గొందఱు యోగ్యులన్యదీ
తిని మటికొంద రుండు టది ధీరహితం బిపుడంచు నెన్ఁకఁజో
కనగను దుష్టపద్ధతులు, కాదగు కార్యము కాకతీఱ దా
వ్వని వళవకా యుగానుగతి వచ్చెడి చెట్టతనమ్మ్ నాఁగఁగన్. ౧౭

తే. గీ. ఇంతసందియమేల? యే నెప్రుడు మన కిపు
లమ్మునం దెన్నియేని గడమ్ములాచేయఁ
గాని నేఁటి కధికాన్యాయపుఁజొక్కుఁడును బుట్టి
నట్టువిన నిప్పుడిట్లైలయగునఁకొ, చెప్రుమ? ౧౮

చ. మనుజుఁడు మంచికార్యమును మానుగఁజేసెడి చట్ట మానిప
చ్చు నసుచు జంకఁగూడ; దొకచో నయినఁ జెడుకార్యమూని చొ
న నగును మే లటంచును మనంబిడ రా "దిది శాస్త్రకోదిరం"
బని మన మూచరింపుదము హాని యిటన్ సమకూర దింతయున్." ౧౯

క. అని పలువిధములఁ బోధించిన నామెయు నొప్పె నంతఁ జిన్ని శిశువుఁ గై
కొని తల్లిదండ్రులై పెంచిన ప్రేమము మీఱఁ జెడ్డఁజేసిరి, కడఁకన్. ౨౦

తే. గీ. ఎనిమిదవయేఁడు దాఁటకమునుపె యుపన
యనము గావించి బ్రాహ్మణజనములకును
నిత్యమును గావలసినంత నిగమభాగ
మభ్యసింపఁగఁ జేసి రయ్యాత్మజాతు. ౨౧

తే. గీ. అగ్ని కార్యమ్ము సల్పు సంధ్యానొగివార్చు
బడికిఁజని లౌకిక పుపేయ్యఁ బఠననేఁచుఁ

"పెంచుకొన్నను నిటువంటి పిల్లవాఁడు
వొరకవచ్చె" నంచుఁ దన్ను నెల్లరు నుతింప. ౯౩

క. ఆకారము, వైద్వగ్యము, శ్రీ కలయును నొక్కరూపు చెందిన కరణిన్
లోకోత్తర గుణగణముల కాకరమై పొల్చు నయ్యువాకుం డెందున్. ౯౩

ఉ. పెద్దలయందు భక్తి మఱి పిన్నలయంచనురక్తి నేమఱక్
సుద్దులయందు నక్తి వెడనోయగమందను విక్తి యెంతయున్
హద్దు నతిక్రమించు కృతులందు నజక్తియుఁ గల్గి యెందునున్
ముద్దునుతారపుర గొనపు మూలధనంబయి యాతఁ డొప్పెడున్. ౯౪

ఉ. అంత వయస్సువచ్చుటయు నాకృతికిన్ సమమైనదాని ర
వ్వంతయు నేని లోటు నొకయందునులేని సుశీల బంధుతా
క్రాంతఁ గులాభిజాత ననఘమ్మగు లగ్నమునన్ వివాహమున్
సంతసమొప్పఁ జేసిరి పసందని యెల్లరుఁజూచి మెచ్చఁగన్. ౯౫

ఉ. నాఁటి సదస్యపున్ దినమునన్ వెల వోచ్చగు నేలుజోడులున్
నూటపదాఱులున్ మణియు నూతనవస్త్రములున్ వరాలు నే
పాటికలాధ్యుఁడేనియును బంచె నుదారుని తండ్రి, ద్రవ్యమున్
గోటులు నేర్చుఁగాక బుధకోటికి నీగతి నీయవచ్చునే. ౯౬

ఉ. ఆపయిఁ గొంతకాలమున కౌనతికిన్ వయసంకురింప నా
యేపున నిర్వురన్ గలిపి యింపులు సొంపులుఁగుల్కు దంపతుల్
గాఁపుర మాచరించుగతి గాంచి కుతూహల మంది "వీరికిన్
బూఁపలు గల్గఁగా వలయుఁబో!" యని నెమ్మది నెంచుచుండఁగన్. ౯౭

మ. తనకుం గాలము చేరువౌటయును నాతం డంత నాత్మీయమా
ఘనపుణ్యమ్మున నాత్మసామధరు లోకంబైన కైలాసముక్
గనజేగెన్ దదనంతరంబునను దత్కాలోచితంబుల్ క్రియ
మ్మునఁ గావించి యుదారుఁడెంతయును సొమ్మిక్ వెచ్చఁబెట్టెన్ వెసన్. ౯౮

చ. పిదప నొకింతకాలము వివేకులు మెచ్చెడి సత్ప్రవర్తనం
బొదవఁగఁ "దండ్రికన్న నితఁడొక్కటలోఁగఁ" డటన్న ఖ్యాతికిన్
గుదురయి తల్లిగారి కనుకూలుఁడు నై సతికిం గుతూహలా
స్పదుఁడయి జాగరూపుఁడయి సంస్కృతిఁ జక్కఁగఁబెట్టె నొవ్వుగన్. ౯౯

సీ. అగ్రహారమునుండి యూరుదెంచు రైతులఁ గని వారి కష్టసుఖమ్ము లడుగు
నడిగి వారలు చెప్ప నాయాయి నఁగతుల్ విని శిస్తులోఁ గొంత విడిచిపెట్టుఁ
బెట్టి యింకను గని పెట్టుఁగావలసినఁ బెట్టుఁబడికిఁ గొంత విత్తమిచ్చు
నిచ్చి యయ్యో పంట పచ్చు కారున నొండొరులను బంపక తాన రూఢి నరుగు

తే. గీ. సరిగి దాదాపు భూమి లేమైన నమ్మ
కచునకరుదేరఁ దప్పక కర్రియమొనర్చు
నిచ్చు నార్జించుసకలమ్ము "నిజనికన్న
జాగరూకులు లే" రని జనులు మెచ్చ. ౧౦౦

తే. గీ. ఎవ్వరెవరికిఁ దండ్రి యేయేవిధమున
వార్షికములిచ్చుఁదాఁ బ్రతివత్సరంబు
మఱియు నెవ్వరి నేరీతి మనుచు నితఁడు
నంత కెక్కుడుగాఁ జూచు నన్నియెడల. ౧౦౧

మ. వ్యవహారమ్మును జక్కఁబెట్టుకొను, భృత్యవ్రాతముఁ బోషించు, న
భ్యవహారమొమ్మనరింపఁ డెన్నఁడును దేవార్చావిహీనమ్ముగా
సవముల్ సేసెడివారికిచ్చు, మఱియుఁ సత్క్రియ్మలంగల్గు లో
పవిధుల్ దీర్చుఁ, బురాణముఁ విను మదభ్రాగ్భరదూరాత్ముఁడై. ౧౦౨

శా. "ఐశ్వర్యమ్మధికమ్ము గల్గియును గర్వాంధత్వముఁ లేక యీ
విశ్వమ్మెల్ల నుతింపముఁ బ్రియవరుఁ డావిర్భూతసత్కీర్తియై
శశ్వత్కర్మవిధాతయై నెగడుఁ దత్సామ్య మ్ముదారుండు దా
విశ్వాసమ్మునఁ గైకొనంగలఁడు" నా వేత్తల్వ్యపర్యాప్తుఁడై. ౧౦౩

చ. మెలఁగెడి యయ్యుదారునకు మేటిగఁ జిన్నతనమ్మునుండి యిం
పులు గులుకంగఁ బాడునెడఁ బూరుషులైన వెలందులైన మి
క్కిలిగను నాదరించు టది కేవలముఁ సహజప్రీచారమై
యలవడి యంతకంత కది యంతునుబంతును లేక వర్ధిలెఁ. ౧౦౪

సీ. "బెంగుళూరున నుండు భీమసానికొమార్త వీణలో నెంతేని జాణ" యనుచు
"మచిలీపురమునఁ బెమ్మాసానిమనుమరా లభినయమ్మునఁ గడునధిక" యనుచుఁ
"గర్ణాలిలోన వెంకాసాని చెలియలు సాహిత్యమున మేటిచతుర" యనుచు
"బళ్ళారిలోనఁ బాపాసాని ఛదరంగమున ఖాదమునఁ బేరుగాంచిన" దనుచు.

గీ. "కామశాస్త్రోపదేశయు గాత్రపుష్టి
చెన్నుప్రకాసములకు పన్నెచిన్నె" లనుచుం
డుచు నాభాసరసీకు లాతని సమీప
మున జొగడుచుంద్రు గానప్రవీణకిం జెలిసి. ౧౦౬

చ. వినివిని నాడునాటికిని నెజ్జి శిరమ్మునకెక్కి యేవియో
పనిసెపఱాని వాండ్రు గలపట్టినపుల్ గనకూహనేయ, వం
తన "చనసేల యియ్యెడకె తాఁ బిలిపించిన రాఁడె" యంచు నె
మ్మనమున నెంచు "నట్టియన మాత్ర కరిష్ట" మటుండు భోగమున్. ౧౦౭

మ. అతఁడీరీతిని గానమందు ఘనమూ నాసక్తి దీపింప నా
త్మ తదీయంబుగ నానికై యధికమూ పర్యాప్తమ్ము నెచ్చించుచున్
గుతుక మ్మొప్పఁగ నభ్యసించుచును వక్కాఁగల్గు కార్యమ్ములన్
మతి పోనీయక తన్మయుండగుచు నున్మత్తాత్ముఁడై వర్తిలున్. ౧౦౮

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర పరిణీతం
బైన పాణిగ్రహీతయందుఁ
బరిచ్ఛేదావతారము.

—:0:—

శ్రీ ముక్కు రి చే ప తో ప్రే ర ణ ము

పా ణి గ్ర హ ణ ము

ద్వితీయాశ్వాసము

పుచ్చాకులడిపక!
కోపాదికదూర! గానకోవిద! సుయశ:
పాత్రిపక! దాత్మతత్వగుణ
శీర్ష్రారిత్ర! నిత్యసుదయ! సీతా రామా!

తే.గీ. అ: సరిచ పు మనంతిరం ఒంత సకల
కుసుమసంపత్తులకు మేలికోర్కె యగుచుఁ
బసిగలుగు ఎంపతుల నాశి పంట యగుచు
నలనె నెల్లయెడల వసంతాగమమ్ము.

శా. అక్కాలమ్మున నాతఁ డెయ్యదెదుఁ కార్యం బుండుటంబట్టి తా
నక్కార్యమ్మును దల్లికిం దెలిసి యా యంగీకృతిం బొంది యే
ప్రక్కుఁ బాయక ముద్దరాలిఁ దనభార్యన్ మేల్మినొప్పించి తా
నొక్కండుఁ నే భాగధేయపుర మత్యుత్సాహపర్యస్తుఁ డై.

ఉ. ఆపురిలోన నాటకము లాడెడిశాలలు పెక్కులుంటఁ దా
నేపని కేగె నట్టిపని యెల్లను దీరినమీఁదనైనఁ బో
నోపక నాటకమ్ములను నొప్పుగఁ జూచుచు గానపుం జవుల్
శ్రీపురై! యంచు మెచ్చుచును బాడెడివారలఁ గూడిమాడుచున్ ౪

మ. తనయూరన్ దనయిల్లు వాకిలియు నాత్మదర్శ్యసంపత్తియున్
దనయిల్లాలిని దల్లినిఁ దనసు భృత్యవ్రాతముఁ జిత్తమం
దునసైనన్ దలపోయ కెల్లపుడు సంతోషప్రపంచైన గీ
తనినాడాహ్వతవార్ధిలో మునిఁగి యీఁదన్ జొచ్చె నశ్రాంతమున్. ౫

క. గానంపువినికి నెపమున మానసము మర్యాద యనుచు మతి నించుక యూ
యానీచులతో వేశ్యలనైన గృహమ్ములకు నేగు నహరహ మతఁడున్. ౬

మ. ధనవంతుండటఁట! యూనవంతుఁడటఁట! విద్యావంతుఁ డౌనాఁడఁ బై
ధననామేమణి వానిఁ జూచి యిటులోఁ గాత్పేర్మియైనాన! మై
నను నాలం డొకకొంతకాల మటు గానం నానుకొనని యు
క్తనకాంగీకుచకుంభసంస్పృతులకుం గాఁడయ్యె నీ భూమికిన్. ౭

సీ. "ఎతఁడబ్బిచో నాదుసంతకు నెల్లుండిపే చేయుము సేనా? కాంచేకాట
మితిపురాతన మైనయట్టి నాయిలు మేడ గాకుండునే? యిటండు కన్నెకైన
నీ యమాయికుఁడు మాయేణాక్షి నెనసిన మఱునాఁడు గొనవచ్చు మాన్యభూమి
ధవమునకేమి యీతం డొప్పుకొన్నచో నారకనాకూఁకు కాఁగలదాన"

తే.గీ. నిట్టు ప్రస్తావవేద్యాలం బనయెడయలంచు
"నెవ్వఁ డెగ్గహమ్ము నోఁచెనో యిట్టిపాస్త్ర
మున" కటించు మాటికిఁ బ్రసంగము గొనవ్చి
దిరుగఁ నాత్రఁదు మిట్టుల్లిలఁ దడవఁ గొఁకి. ౯

ఉ. మున్నటికమ్మకుఁ వయసుమర్మను మేనికిఁగొంగు వేసపుం
జెన్నును గాంచి యెంతయును జిన్నెలు వన్నెచు పొల్చుబోగపుం
గన్నెలు "వీనివంటి యెసకమ్మునఁ బొల్చెడి కోడెకాంప్రమే,
రెన్నఁగ దేనికబ్బినొకొ యిట్టి బొజుంగులఁగూడు భాగ్యమ్!" ౯

ఉ. పాడుకొలమ్మునఁ బొడమి పైక మొసంగినవాఁడెట్లఁ దా
నూడిగముల్ ఘనర్చుచు నయోమయ మైనమనమ్మునఁ బాల్పగో
చేడెల పుట్టువుల్ ఫలముచెందఁగ నెక్కుడనో యొకంపు చే
కూడు విటాళిలోఁ గొలము గొప్పసిరుల్ గల యిట్లనేవాఁ డొగిన్. ౧౦

సీ. గానమ్మునం దింతకాంక్షగల్గిన వాని కేల లేకుండుఁబో యింతులంగు!
లేకేమి, యేలేమలీల లాతని మదియందు నచ్చెనో యెట్లు లరయవచ్చు?
ముందేమొకాని యేపూవుఁబోఁడికిని నిప్పటికిఁ జిక్కినటించుఁ బలుకఁడాదు
గానాభినయము లాకాంక్షించినంతనే వ్యభిచారి యగుటయు బలనుఁడదు

తే.గీ. ఇల్లలికినంతనే పండు వెన్నెలగునా?
నావగింజను నర్ధాగమైనఁ గాదు

విందుమో, కందుమో! వీనివిధను నేఁట
రేపటను, డాఁగునే? లంజెకాఁపురములు."

క. అనుచుఁ బ్రసంగించుకొను చుందురఁట. ఇది యిట్టులుండ,

చ. "నిను మదిఁగోరి యుంటి నిదినిక్కము నమ్ము" మటంచు నెన్నియో
తనమదికోరికల్ మృదుపదమ్ములతోడ లిఖించి యంతలో
నన తెఱవొంచి "యేకొలము నాతికి నియ్యది గొప్పతప్ప, నా
నను జెడఁబుట్టి రిక్కొలమునంగల యంగన లిట్టిపట్టునన్. ౯౭

ఉ. నా కితఁడే వసుండయిన నాకొలపుం గొనముల్ త్యజించి యీ
పోకడలెల్లఁ బోకడచి పూవిలుకాని ఋణమ్ము దీర్చుచున్
రాకలు పోఁకలున్ మఱచి రాణిగఁ దద్గృహమంద యుందు నీ
చాకలి మంగలిన్ దనుపు చావునకున్ దుది గల్గఁజేయుచున్." ౯౮

ఉ. ఈగతి నుల్కినట్టి తరళేక్షణయున్, మది నుల్కి యాతనిన్
లోఁగొను నట్టిమార్గమును లోఁ దలపోయని చారుగాత్రియున్,
సాగ దటంచుఁ జింతిలని చానయు నొక్కతెయేని లేదఁ బే
రాగము లేనిమానుల ననురాగము గాంచరె? యొక్కపట్టునన్. ౯౯

ఉ. అం దొకసుందరాంగి జలజాక్షి యనన్ జనువన్నెలాఁడి తా
నెందు స్వవిద్యలందుఁ గడు నెన్నికగాంచిన యెమ్మెలాఁడి వా
నిం దనవీథి నేగుతటి నిక్కినుంగొని లోఁగొనంగ నెం
చెం దననీచజన్మ మది శ్రేష్ఠత కాకరమై చెలంగఁగన్. ౧౦౦

తే.గీ. ఎంచి తనమదిలోన యోజించి తనకుఁ
దగినమేటి యుపాయ మొదవమి జాణ
గానఁ దనకెంతయును వశుఁడైనయొక్క
విటునితో మంతనమునఁదా నిటులుపలికె.

ఉ. కన్నెతీకమ్మ గాకనును కామ మొకించుక లేనియప్పుడే
పిన్నతనమ్మునన్ మిగులఁ బెంకెతన మ్మలరారుననన్ను లోఁ
గొన్న విటాగ్రగణ్యుఁడవు కోటు లొసంగియు నాఋణమ్ము నీ
వెన్నఁడు దీర్పనేర, విటు లెవ్వరితె నిన్ను గణింపఁగలే జెప్పుమో. ౧౦౨

క. వగలా! నాజెమలా! యే వగలాఁడికి నైనఁగాని వలపు నిలుచునే?
మగనాలికన్న హీననె? నగరే నను నాకోలమ్మునం గలకన్నెల్? ౧౪

ఉ. పిన్నటనాఁటి నన్నుఁగొని పెంచినతల్లి ఋణమ్ము దీర్చితో!
కన్నెటికమ్మనాఁడు నాకకాసును గోరుచుఁ గట్టినేర్చితో!
పన్నెలుఁ జిన్నెలుఁ గలుగ వచ్చెనె భాగ్యము? తోఁకాఁడ! నీ
వెన్నఁడు బాసెమి? నాదుమనసే కడుమెత్తని చెన్నిఫంబులఁ. ౧౫

ఉ. తల్లియుఁ దల్లితల్లియును దజ్జనయిత్రియు నెన్నికొంపలో
గుల్లలుచేసి గుట్టి లిడికొన్న ధన మ్మది యెల్ల నల్లముం
చెల్లముగాక నీకతన మెల్లఁగ డొల్లఁగఁజొచ్చె; నింతకున్
దల్లికిఁగాని పోకిళ్ళులఁ దాఁ జను రోచెలి పేరుదెచ్చునే! ౧౬

శా. "అమ్మా! ఉంకుమగండు వీపుమను దా నావంతయున్ మల్పఁడే
నమ్మంబోకుము రాజునైన నొరు నైనంగాని నీచేతిలో
సొమ్ముం జెట్టినవాఁడు దక్క మొగమున్ జూచెట్టకో" యంచు నే
చ్పె మ్మ్రాయల్ చెవి నిల్లు గట్టుకొని పోకన్ వల్లి నిన్బాపఁగన్. ౧౭

ఉ. అయిన నదేమొ నీ వనిన నావల వేలకువేలు వచ్చినన్
గాని వృథాప్రయాస మిటఁ గన్పడినన్ మన మింద చచ్చుఁ, బో
నీ నెల కొక్కరూపికయు నీ విడనెంచ వీఁకెన్ని నాళ్లు ని
న్నాని చరింతుఁ? దల్లియును నున్నకుటుంబముఁ దిట్టిపోయఁగన్. ౧౮

ఉ. ఈపురిలోని మాకులమునింతులయం దొకవిద్దెఁ గాదుసూ:
రూపమునందు నేరుపున రూఢిగనా కెనయైన చాన నీ
వే పరికింపు మందఱును వేలకువేలు ధనమ్ము గూర్చి రే
నే పదడైతి నీకతన, నీవును రావిఁక గొన్ని నాళ్లకున్. ౧౯

తే.గీ. జనని నానంద మొనరింపఁ జాలనైతిఁ
గొలమువారలలోఁ బెద్దకూళ నైతి
బేలనై సరివారలఁ బోలనైతి
నేల వేయును? నీకె యిల్లాలనైతి. ౨౦

చ. ఇతరకులమ్మునం బొడమునింతులఁ జిన్నటినాఁడ తెచ్చి పెం
చి తగిన విద్ది బుద్ధియును జెప్పియు నొండొకజాతిపుర్వ ముం

కృతుల నళుల్ స్వజాతి నలరించినభంగిని సానిఁ జేయ నా
సతి తమ కత్త డెంతయును సానులకుఁ దలవంపు నింపుచుఁ. ౩౫

చ. అనుచు నొకప్పుడుఁ వినని యప్పలుకుల్ చెవి సోఁకినంత న
వ్వనితకు రాసుఁడైన విటవల్లభుఁ డల్లన గుండె జల్లనఁ
గన లుదయింప నాఁచికొని కా దని యా నని పల్కఁజేక లో
ననుకొనె నిట్లు "నీ! పడపుటంగన లిట్టిరె యేరికేనియుఁ. ౩౬

చ. ననుఁ గనికాని భోజన మొకర్పదు న న్వినికాని యన్నపుఁ
విన దొకవేళనైన నను వీడి యెఱుంగదు గర్వ మన్న మా
టన వినరాదు దీనిహృదయం బిపు డెంతటిఁగోన మాఁ, "రో
వనితల వేర్మి కల్ల" యనువార్త లసత్యము లెట్టులౌ భువిఁ?

చ. జనని యొనర్చు బోధములచందము రా దలకెక్కి యుండునా?
తన చెలికత్తియల్ సలుపుతంత్రిము లాత్మఁ గలంచి యుండునా?
ననుఁ దలదాఁటు నింక నొకనాయకునిఁ బరియించి యుండునా?
కనికర మింతలేక యిటు కొట్టులు ద్రోపులుటఁ కేమి హేతువో! ౩౮

చ. తన పసిపాప్రియమందు విటు ప్రైవముగాఁ గనునవ్వెలందియే
చనఁ జన మోటువాటి యొకచందమునఁ గనుఁ, జుల్కఁజూచు, లో
గిన కొలఁదిఁ మటింత పణఁకించుచు, నేపకుకన్న హీనుఁగాఁ
గను నిది తుచ్ఛజాతులకుఁగాక మహోక్కటఁ గల్గ నేర్చునే" ౩౯

వ. అని యచ్చెలి నుద్దేశించి.

తే.గీ. అడిగినను వచ్చు ద్రవ్యమ్ము లడుగకున్న
రాకపోవునె? మర్యాద రాదుగాని
మగున! "యేడ్చినదానికి మగఁడువచ్చి
యేకులొడికిన దానికి రాకపోఁడు." ౪౦

తే.గీ. మొదలఁ దా నెంతచేసినఁ దుదకునొక్క
మాటతో నదియెల్లను మట్టుపడును
వినవె? యీసామెతను నీవు వనజనయన!
"నూఱునోములు అంక్షతోఁ దీర్చిపోవె" ౪౧

చ. ధన మనుమాట వేశ్యయనుదానికిఁ బోడన సీతవోలె సుం
డినయదియే నయంబుగ గడింపఁబడెన్ సమయమ్ము చూచి, యీ
నినయప్ర డావ్రు పాలిడఁదె? నీటి నొసంగవె వర్ష కాలమం
దున జలదమ్ము? లింత మదిఁ బోఁచని దానికిఁ జెప్పనేటికిన్? 3ఒ

క. అన జలజాక్షియు మోమున నునుసగవ్రు నెలంగ "నో యనుఁగుబొజ్జఁగా!
నిను ధన మివ్వ్రనుటకు హట్టిన! యెక్కడఁదాఁచెద్వు? ఇది యెఱిఁగింపు మెఱిఁగి. 3ఓ

వ. ఇట్టిపట్టునఁ గృష్ణునకు నొక గొల్లచేడియ చెప్పిన సమాధానమ్ము గల దా
కర్ణింపుము.

మ. జనన మ్మాదిగఁ బొట్టనించితివిగా చౌర్యమ్మె కార్యమ్ముగా!
ధన మెక్కిం తయు నీయకే వ్రజసతీదాంపత్యముల్ గొన్న నీ
జననంబుల్ పదికోటు లీబుణము దీర్చన్నేర్చునే? యట్టి నీ
కును నేమున్నది? యేమెసంగెడ? వహో! గోపాలచూడామణీ." 3ఔ

వ. ఆని యాజలజాక్షి యతనిఁ గొంతబుజ్జగించి మఱియును.

మత్తకోకిల. "గాన మఁ మిషచేతఁ గొందఱఁ గన్నెలఁ వలపించి యా
పైని నాట్యమటించుఁ గొందఱ బాలలఁ గిసరించియిఁ
సూనబాణకళాప్రవీణతఁ జూపి కొందఱఁ బోరిడలఁ
మానభంగ మొనర్చి నీవును మా కొసంగెడి దేమిటో! 3ఴ

ఉ. కావున నిన్ను నేను ధనకాంక్షమెయిఁ జినవాటనుండియుఁ
బూనిలుకానిమచ్చటలఁ బొందఁగలే దిది నిక్కువంబు, నే
నేవిధినైన జన్మ మిది యెంతకు నుండునో యంతపట్టు నీ
తో విడకుండుటే నిజము తొంబదివిఘ్నము లిందు వచ్చినఁ. 3ఘ

క. మనచెలిమికి భంగ మ్మొందును గల్లకయుండువట్టి తోవను ద్రవ్యం
బును నార్జింపఁగవఁ; నేమన, ద్రవ్యము లేమి నెట్టులగుఁ బోషణముల్?

ఆ.వె. "కూరుచుండి తినిన గుల్లగోపురములు
నాటి"; నెన్ని నాళ్ల కగును నింట
నున్న ద్రవ్య? మింక వొండొక్కసదుపాయ
. మెద్ధియేనిఁ జూచుటే హితంబు. ౪౦

క. ధన మెంత నీవొసంగినఁగొన, నది యేమంటివేని, గూఢమ్మగు వ
క్షనగల్గు ప్రియునిపై మన మెనసినగతి నుండుకొనిన నెనయుదు విం టే.

ఉ. ఎంతధన మ్మొసంగినను నెన్నిసగల్ మెయినిండ నైచినక్
గాంతుఁ డొకండు వేఱొకఁడు గావలె నిష్టుఁడు రోవెలంది కీ
యింతుల మర్మకర్మము లొకింత యెఱుంగ రహో! జవినానుదా
ర్హంతిపురస్త్రులం బెడుచు రందును మానసపు మాత్రప్రవర్తనల్. ౮౨

తే.గీ. అభినయమటంచునో గానమనియొ వైద్య
మనియొ మఱియెద్దియోనిష యనుపుపఱిచి
తనకుఁ బ్రియుఁడగువాని నంతఃపురమున
కశ్రమమ్మున రప్పింతు రబ్జముఖులు. ౮౩

క. అది యేమికర్మమో! తొంబదిలక్ష లొసంగెనేని మదనుండేనిన్
గుదురదు మన మిక్కాంతల కద నెఱిఁగినయట్టి విటునియందుం బోలెఁ.

మ. ఇదియే నిక్కముగాకయున్న విను మీ వీయూరనేకాదు తొం
బదియూళ్లఁ గనుఁగొమ్మ దివ్యమహితుల్ మాజాతి పూఁబోణులఁ
బదిల మ్మార్గతి నుంచుకొంటయును నప్పద్మాక్షు లింకొక్కనిఁ
గదికిఁ జూతిక నంపి తెచ్చుకొనుటే గన్పట్టు నీ కెల్లెడఁ. ౮౫

ఉ. కొందఱువెఱ్ఱు లయ్యెడల గొండొకనూనిసి ద్వారమందుఁ గా
పుం దగుజీత మిచ్చి యిడిపోదురు; వాని కొకింత యిచ్చినఁ
జందనగంధికిఁ విటునిఁ జయ్యన వాఁ డొనఁగూర్చుఁ; గొన్నిచో
ట్లం దగ వాఁడె యేఁ విటుఁడు; లంజెలనైజము లెన్న నేటికిఁ. ౮౬

ఉ. నమ్మవుగాని నీకు నొకనాతి చమత్కృతి చెప్పుదాన మా
యిమ్మున కావలఁగల మృగేక్షణ నాథుఁడు శయ్య నుండఁగా
నమ్మకచెల్ల! యింకొకని నచ్చటనే రతిఁ దేల్చె; నిట్టి వో
డమ్మహితుండు దీపమును నాఱుచు కాంతల కెంత లిప్పనుల్. ౮౭

చ. ఒక వెలచానలేయనుచు నూహయొనర్పకు స్త్రీలజాతికే
సుకరము మాయ, యందు వెలనుంచరు లిందులకై జనించుటఁ
బ్రికటనకెక్కినేనియును బాధయు నంతగలేమిఁ జేతు రి
ట్టి కుటిలకృత్యముల్ విటు నటించుపగఁ జేతురు కీలుబొమ్మగఁ. ౮౮

ఉ. నాపుడు నాతఁ డీట్లులను నాతిరొ! పిన్నటినాఁటనుండి మీ
రోపెలఁదుల్ పూనరు పలురోఁతలు సేసి నెఱుఁగుపాటఁ జే
వేసి బోధఁచేసెదవో యేర్పడఁ జెప్పుము దీర్ఘ మాగతం
బౌ టఁ, వద్ది యెట్టిదియు నైనఁ బోనవ్వెద శంకఁ పడ్కుచున్."

క. అన జలజాక్షియుఁ మఁమునఁ దనకోరిక నెల్లనని ముదం బంపుచు నే
ర్పున నిట్టులనియె దాని రసన నేమిటి నభ్రికాల్ ఒకొ!

చ. "తరసితిఁగాఁటె! నీ వలపుఁదారుస, నాతఁడు మేటిసంపదఁ
భరణిపునంతవాఁడఁట! యుదారత నామమె చెప్పఁచుండ నొం
డొరులు వచింపనేల? యతఁ డొక్కొకనాఁ డొకనాతియింటి నే
గి రహిని గానముఁ బాసెకే కీలని నీవు నెఱుంగ కుందువే.

తే. గీ. ఇప్పటికి దేనియందు నయ్యో మ్మొకాని
మది లగింపమి నిక్కువం బదియు నొక్క
నిముసమున నేను లోఁగొందు నీకు నాకుఁ
దగినదర్శ్యమ్ము నార్జింతు దానఁజేసి.

క. కావున నాతనితోఁ జన వేవిధమునఁనైనఁ జేసి యియ్యెడ కతనిఁ
దావింపుము తక్కినపని నీ వేమియుఁ జేయవలదు నేనయెఱుఁగుదుఁ.

ఆ. వె. అపనితగులు గాంచి యామోద నీమోది
పేర్మి విడుతు నఁచు భీతి నీకు
లేశమైన వలదు లేఁ బ్రాయమునఁ దగు
ల్కొన్నవాని విడుచుగోల గలదె!

చ. అతఁ డొకవేళ నన్నుఁ చన యంతిపురమ్మున నుండఁజేసి భృ
త్యతతులఁ గాపుఁబెట్టినను దప్పక నాదగు నేర్పుకల్మి నీ
కుతుకము నెట్టులేని సమకూర్చెద వేయును నేల? వాని "నా
ప్రితి" ననిపించెదఁ వలపుఁ బెంచి క్రమమ్మున నీదురాకకున్."

క. అనవుడు నాతఁడు తనదు వదన మించుకఁ జేసికొనియు ధన మీలేమిఁ
దన కది యాగతికిఁ జిక్కినఁ దక్కఁదలంచఁ నెంచి కీ లెఱిఁగి యొగిఁ.

ఆ. వె. అది యకృత్యమగుట వాత్మ నెటెంగియు
. బానివలనఁ గలుగు తగులు త్రిప్పి

తొనఁగఁజేక "వల్లె" యని యొప్పుకొనియె నే
వనికిఁ దుచ్ఛపిటాలు పాలుపడరు! ౫౬

తే. గీ. రాణి నొరయఁగూర్చి మున్ను భళ్ళాణన్యవతి
తపసకిఁ దాన పూతరయై చనియె నలుఁడు
పరుఁ గవయఁ జాండుఁ డిడె నాజ్ఞాభార్య, కంత
కన్న ఘనుఁడనె? యిది భార్య గాదు నాకు. ౫౭

క. అవి మనము సమాధానంబును బొందఁగఁ జేసికొని నుముఖుఁడై మెలమె
ల్లనఁ జని యొకదివమున నిట్లనియె సుదారుఁ గని మైత్రియలవడుకతనన్. ౫౮

ము. "తమ రియరాకికి వచ్చుకార్యమది పొంతం బాయెనే? లేవిఁకే
సమ లీప త్తనమందుఁ గాంచితిరి? వాసమ్మిచ్చటన్ మీకు సౌ
ఖ్యముగా నున్నదియే! యిటన్ దమరు నింకన్ గొన్ని నాళ్లుండురే?
తమ రేగన్ మమబోంటి మిత్రులకుఁ జింతన్ పెప్పుఁగా శక్యమే. ౫౯

శా. గానమ్మున్ వినుచుంటి కాఁగద! సమగ్రపరిజ్ఞాయద్దాన వే
దా సాక్షిమణి కొవ్వు? నాట్యమువనేమో యన్యమందేమి యే
యే వాశీకముఖుల్ నుతింపఁ దగువా రీపీట! మీతీటిలో
నీనాట్యాభిపయాదికమ్మ్రులకు హాయిన్ జెందువా రుందురే?" ౬౦

చ. అనవుడు "గానమందుఁ గల రంగన లయ్యెడ నెంద మందలో
యనుకృతికైన లే వభినయమ్మ్రున కొక్కఁ డె మాపురమ్మునం
దున నన నేల, చేళమని దుర్గతిభాజన; మొక్కఁ డీనికే
పనికియొకాని యియ్యెడ వివేకిని గన్నడ దందు వెందునన్. ౬౧

క. నెలకుండి యెంద మందలో యెలనాఁగలఁ జూచుచుంటి నించుక గానం
బలవడుఁ దె కాని యభినయ మెలయదు మాదేళ మిదియు నొక్కఁ దె తలఁపన్.

క. పినియుంటేఁ బ్రసంగముఁ గమున మును నీపట్టణమున ముగుద యొక్క తె చ
క్కనిరీతి నభినయమ్మ్రునఁ బనిసేయు నటించు దాని వలయున్ జూడన్.

తే.గీ. దాని పాదమ్ము మటిచితీఁగాని యంత
నుపసిద్ధకుఁ జేరెల? సాగసునకును
వడియె తగినదియంట, యించుకంత కవవ
కున్నటి, యెంతనీజెము యీయుంళములను? ౬౪

క. మారపుఁ గొండలు నునుపను తీఱో మటీయోపెఁ యూసరికిఁ నభీనయముం
దేరామలు సరిసారని, వేరు గలదు జానికనటుఁ దెల్పగ నయ్యెడుఁక.

క. విని మెదకఁ బోవు తివియ డన కాళ్లకుఁ దగికిన ట్లుత్తుఁడు సంతోష
మ్మును గని యయడి యొక్కఁ కెయే చను నీ పృథిలోని సానిఁబాలికిఁ దొడవై.

తే.గీ. అందమునకిక్కఁ పతియూడలందు శక్తఁ..
యభీనయపుదీవి వడివయునమునీఁ
గానమునవీణ మేల్కఁపనానజాణి
సంపచకుమేటి దాని కేచాన సాటిఁ?

క. చిన్నప్పటినుండియు పక్కన్నియ నెఱుఁగుదును నేను గలకిలఁగవ్రం
జెన్నగు నెమ్మోమున కొక వన్నెయిదుఁ మ్మనులమఁపుఁగవనపైరవనిల్.

తే.గీ. బాల్యమును మొట్టి మెడఁబట్టి శైటఁగొట్టి
యీవనమురా భయమ్మున ననఁగఁకైలికి
వనులు చంకలమూఁపెను గనులు చెవుల
దూఁపి నడుఁ మొటుకేగెనో తోఁచ పహూఁ!

సీ. మనసుదీఱఁగ నొక్కఁమాఱు చూచిన గండశిలలుకైనను గుండఁబలు జివిఁచుఁ
జనవుమీఱఁగ నొక్కఁసారి ముట్టిన నుక్కుఁకంబాలకును బులకలు పొసంగుఁ
గులుకుచు నొకసారి పలుకరించినఁ బిచ్చవానికైనను గచ్చ పడలిపోవుఁ
బదనుగా నొకమాఱు భావమ్మసూచింప జమ్మకైనను బుట్టు దివ్యశైవ్రలు

తే.గీ. మురుపుమురిసిన ముద్దులు మూటగట్టుఁ
బలుకుపలికినఁ దేనెలవాన గురియు
నవ్వునవ్విన నోట రత్నాలు రాలు
కలితలావణ్యవేటి యక్కఁముఖుఁడీ. 29

సీ. నిబ్బోకవతి గబ్బిగుబ్బదోయినిఁ జూడ మతిమాలి బతిమాలు యతియు రతికిఁ
ఉదురాజముఖి కంటిఁబడి దానిజడఁజూడ జడదారి పెడదారిఁ జనఁగఁ దిప్పుఁ
కన్నెమిన్న పెడంగుకన్నసన్నలుగన్నఁ గన్నవాఁడును దాల్మి సున్నఁదేయుఁ
గల్కిముద్దులుగుల్కి చిల్కపల్కులకుక్కి పల్కఁింపఁగఁజూచుఁ గల్కిదైన

తే.గీ. నొంటిపాటునఁ జెలి కడనుండెనేఁ
దత్తరమ్మున వేదాంతి మెత్తపడును

జలజకేరమ్ము కొకపరి చేస్పృశింపఁ
బుంస్త్వ మొదవింపఁజేయు నపుంసకునకు. 23

ఉ. చామనచాయయుక్త మిగులఁ జక్కనిచర్చప చేజిగూళ్ళ ల
కొమ్మునసీనతిన్ వికృతి గల్పనఁజేసెడి గోయిగమ్మ్ర లీ
లామధురోక్తిచాతురి కలాకలనమ్ము బెడంగుఁ బాయముక్
మోము కయూరముక్ భువనమోహనమై తగు నవ్వొలందికిక్. 24

తే.గీ. వేయు జలజాక్షి యది నేతిబీఱకాయ
గాదు జలజమ్ములనుదెచ్చి కమలసూతి
తాపడమునేయు శిల్పివిధమ్ము దోఁప
నతికె మోమున ననుటొక్క యక్కజంబె." 25

తే.గీ. అన నుదారుండు నల్క "నీ యక్షరములె
మున్ను నేవిన్న యవియు నక్కన్నె కడకు
మనము పోవచ్చునో? దాని ఘనుఁడెవఁడును
బెట్టికొనియుండఁడో? వాని కట్టులేదో?"

చ. అన నతఁ డిట్లనువల్క "నది యాకొలమందునఁ బుట్టిదగ్గజ
ప్వని యని యెంచఁబోకుఁడు ధ్రువమ్ముగఁ బూరుగుతోఁటలోని చం
దనలతయుక్ గలంజపువనమ్మున నాతులసీమతల్లి, దా
ని నడతచందముక్ వినుతు నిక్కము మీమన మక్కజంపడక. 26

ఉ. కన్నెటిక మ్మొక్కానొకఁడు నైకొనె వాని యదృష్ట మెట్టిదో
చెన్నఁటివాదుతప్ప నలచేడియ యెవ్వరొ వాఁడెఱుంగఁ; డా
చిన్నెయొయారి యాపయిని సీ! యని యెందులకో విరక్తి లోఁ
గొన్నదివోలెఁ నైకొనదు కోటు లొసంగెడివాఁడు వచ్చినక్. 27

ఉ. దానికిఁ బాయ మియ్యెడల దగ్గఱిదగ్గఱి నిర్వఁజేఁడు లే
మానిని యుండు నిట్టికిరియ మానవలోకమునందుఁ? దన్మ్రనం
బేనరనాథసూనుపయి నేర్పడియుండెనొ? యెందుకోస మీ
మానము తాల్చెనో? యొరులమాటల మేగతిఁ గాసనయ్యెఁడిక్. 28

సీ. ప్రార్థనరీతిగాఁ బద్యమ్ములనువాగి, "పాయమీ బా" బంచుఁ బంపువారు
యుత్తరమ్మును వ్రాయకుండి యెచ్చటనైనఁ గనుపడ్డఁ "గథ్థం భే" దనెడివారు

లేనిపోనిపని గల్పించుక యింటిచుట్టును బడి తిరుగాడి చనెడివారు
అంగీకరింప లేదనెడి కోపముచేత గోడకుఁ గాకిఁతాల్ గొట్టువారు.

తే.గీ.- ఇంటిపై పెడ్డలనుజిచి యేగువారు
గొట్టివలెనంచు లోలోన గొణుగువారు.
నై తునకు దానిపొందుఁ జూమంచలేక
విసివి వచలిరి యాజోలి వీటెవిమిలు. ౭౯

మ. ఎవనిక్ ధన్యునిఁ జేయనున్నదియొ, తా నెవ్వాని తారుణ్యముక్
గవిపగ్ణ్యం బొసరింపనున్నదియొ, యేఁ కాంతాశిరోరత్నముక్
సవతాఁతై యుడికింపనున్నదియొ, యేసారజ్ఞు సంసారసా
రవిహీనత్వము వాపనున్నదియొ! నేరంబోలఁ దూహింపఁగన్."

క. అనవుడుఁ "దాదృశగుణగణ మునిఁ గనుఁగొనుటయును గొంత గణనీయమె నీ
వెనువెంట నెప్పుడేనియుఁ జనుదెంచెదఁ బిల్పు తగిన సమయ" మ్మునుడుక్.

క. "కనుఁగొని తెల్పెద" నని యా జనపంచకుఁ దరిగె; దాని చక్కఁదనము నె
మ్మనమున నాటుకతన నూతనమాంద్య మ్మయ్యుదారు దరి కరుదెంచెన్.

క. దానియిలు నేరినట్లద్దానిక్ గనుఁగొనినయట్లు దానిచతురతక్
దా నోడినట్లు మనమున దానింగను చానినెంచు దాని నుతించున్.

తే. గీ. మనుపు వినినప్పుడే కొంత మొలకగనిన
వాని యనురాగవృక్ష మివ్వానికతన
నిపుడు తిరిగియు వింటచే నెదిగి వింత
సరణి నొక్కింత శాఖోపశాఖ లలమె.

వ. అట్టియెడ నింతకుమున్ను జలజాక్షి గుటిచి పర్యంసించిన పంచకునఁ గొక్కింతే
శతుర్విగు మతియొక్క వింయం డిట్లను.

తే. గీ. "ఎవనితో నెవ్వఁడేనిఁ దన్నించుకంత
యడుగకున్నప్పు మంచియే యగునుగాక
చెట్టయగుఁగాక తనయంతఁజెప్పఁదొడఁగ
నానికన్నను బేల యెంతైన గలఁడె?

క. అయినను మీ కోర్కియన్ను ప్రధానముగాఁ గోరి మీదుతలఁ బెక్కుంగా
నానేర్చినంతలో మీ కేనొక సంగతినిజెప్ప నెంచితినిజుఁడీ. ౯౩

క. విటవర్తనలోఁ జిన్నప్పటినుండియుఁ దిరిగి దానఁ బడుపాటుల నో
క్కటియును దక్కక యెటేఁగిన ఘటుమతి నని నన్నెఱుంగవలయును మీరల్.

క. విధవలనేకులు గల రా విధవలలో నధమయైన వేశ్యఁ దగులు దు
ర్విధము గలవాఁడె మొదలిటి విధవ మదీయానుభవము వినిచెదఁజుండీ!. ౯౬

క. ప్రేమ మొకించుక లేకయె కామముగల వనితపలెనె కాసునకై తా
నోమునుతునైనఁ గూడెడి సామాన్యం గూడువాని జన్మము ఘనమే! ౯౭

తే. గీ. ఇహపరమ్ములనెఱుఁగని హీనమతులు
కష్టసుఖముల నెఱుఁగని కఠినమతులు
మానమర్యాదలెఱుఁగని మందమతులు
తక్కఁ వెలవెలఁదుల పొందు దలఁపరెందు.

ఉ. దండుగక్రోహమూది నిజధర్మములుక్ విడనాడి భోగపుక్
మండలతోడఁ బోవుటకు బుద్ధిని ప్రేరణ చేయుచున్న యా
రండలకొడ్కు దానికి సరాసరిగా ధనమీయకున్న బ్ర
హ్మాండము మున్గిపోయినటు లాపయి నేడ్చును సర్వశూన్యుఁడై.

ఆ. వె. ఉండఁ గొంపలేక, పండఁ బొనుపులేక
మండకీచ్చటకును ముడుపు లేక
మొండితనముపూని దండివార మటంచు
బండవిటులు దిరుగుచుండఁ గనమె!

శా. వేసారుల్ పచరించినక్ మనము తృప్తిం జెందఁగాఁ బోదు, వ్యా
కాసమ్ముల్ ప్రబలించు, బుద్ధి చెడు, నాయాసమ్ము మెండౌను, వి
శ్వాసమ్ముక్ జెడిపోవుఁ, గోప మొదవుక్, వాంఛల్ తుదల్ ముట్టఁ; వీ
స్త్రీసాంగత్యముకన్నఁ బాడుపని వేఱేలేదు చర్చింపఁగక్ ౯౮

శా. వైకుంఠమ్మయి శంభులోకమయి దేవజ్యేష్ఠనావాసమై
నాకంబై నరలోకమై నరకమై ణానాఁటికిం దోఁచు నీ

రాకాచంద్రిముఖీ సమాగమమునఁ బ్రాజ్ఞేతరుల్ వోలె ను
ల్లోకుల్ పండితులుఁ బ్రభమింతు రిది యిట్లుపాఖ్యా మూహింపఁగఁ. ౬౫

తే. గీ. మొదల పంసారమే కడుమోహామయము
గాన దానికె యొప్ప రఖండమతులు
దానిలో లంజెపలని యం దైన నుమము
చెప్పనా! శత్రునకును నీచేటు పలదు.

క. తలిదండ్రులు మోదింతురొ! కులమునను బ్రతిష్ఠగలదొ? కులకామిని లో
నలమట గాంచదొ? యేమిటఁ గలుగుఁ సౌఖ్యమ్ము లంజెకాఁపురమందుఁ?.

క. తనువుచెడు మానమడఁగుఁ ధనమందుఁగుఁ శుచికిఁ దనకు దవ్వగుఁ బాన
మ్మున నబ్బు జూద మెనయుఁ ధనకాంతలు సేర్పనట్టి తప్పులు గలవే?.౬౬

క. 'మనతలన పుట్టెనే? యిప్పను' లని యొకవేళ మీరు పరిశ్నింతురు, నై
జానపరి నటులేనియుఁ దాఁ దనకన్నఁ జిన్నదానిఁ దగియెడిదానిఁ.

క. "వచ్చియు రాని కుచమ్ములు వచ్చియు రానట్టి ముద్దుబోలుర పలుకుల్
మోచ్చను మోదమునిచ్చును" నచ్చను రసికులకు నవియె నవనవగరిమన్.

క. ఒఱఁగిన చనుఁగవ గలిగిన తరుణిం గవగూడుకన్నఁ దఱచై కడుఁ గిర్రి
క్కిఱిసిన చనుఁగవ గలిగిన తరుణుల పదతాడనము శతగుణము మెఱుఁగో.

ఉ. గిల్లినఁ రాలుగాయ కలికిఁ గవఁగూడిన సౌఖ్యమబ్బుఁ గా
కెల్ల బిటాగ్రగణ్యులును నెత్తరతత్తఱ చేసినట్టి యా
యల్లరిబోటిఁ గూడ సుఖమబ్బునె! మాటలతేట దక్కి మీ
యుల్లమునందుఁ జూచికొనుఁ దూరకవాఁగెడివాఁడఁ గాఁజుఁడీ. ౬౯

ఉ. పున్నమసాఁటి చందురుని పోఁడిమి మంచిది గా దటంచు నే
నెన్నఁడుగాని యిక్కనిక నేమన, వద్ది కృమికృమమ్ముగా
సన్నగిలుఁ; ద్వితీయ నగు చందురుఁ డన్నఁ! గ్రమక్రమమ్ముగా
నున్నతి చెందు భేద మిదియొక్కటి ప్రౌఢకును న్నవోఢకుఁ. ౭౦

తే.గీ. అందులో మీర లెద్దానిపొందు సేయ
సంచుమంటిరో యదియు మీకిదుగాదు

చానికిం గూర్చి వాఁడిట్లు బారి వేసె
బోటి యద్ది యిత్తొవాకులనాఁటి పనుర! ౧౦౪

తే,గీ. ఇపుడు మితోడఁజెప్పిన యీపరిబుద్ధుఁ
డెలమి నివ్వన్నెలాఁడికి నలపుమగఁడు
వేరుగుర్చంగనేల? యీయయూర దీనిఁ
జూడకున్నట్టివార లెచోట్ల లేరు. ౧౦౫

క. ధనవాంఛలేకయే యివ్వనితామణి యీడు వచ్చువఱకే వీటులఁ
గని పిల్చి కూడఁజొచ్చెను దన కొలమున కన్నెలెల్లఁ దను నవ్వంగఁ. ౧౦౬

ఆ.వె. "మాఱుమనువు చానిఁ జేరంగఁదీసిన
మొదటిమగని సోఁజె మొదలుపెట్టె"
నన్నరీతి నిది రసాభాస మందును
నెక్కుడనుచు మీర లెఱుఁగవలయు. ౧౦౭

క. చాతుర్వర్ణ్యములలో యతు లీతీరున భోంకొదరో యదే తీరున వే
శ్యాతరుణులు వయసు గడుఁ బాఁతురు తలక్రిందుచూడఁదగు పటి నిజటఁ.

ఆ.వె. తనకుఁ బెద్దయైన తరుణితోఁ గూడుట
యాయు వణఁగఁజేయు టట్లులుండ
"దాని శేటి వీనితగు! లేడచే!" డందు
నగుదు రెల్లవారు బగదుచేసి. ౧౦౯

తే.గీ. కడఁగి "కడవరిత గుమ్మడికాయ కట్ట
కీఁటకగు లోఁకు"వని యట్టి బోటి నొప్పు
టొప్పిదంబేనియును దీని నొప్పఁబోకుఁ
డింతకన్నను జపలురా లెందులేదు." ౧౧౦

క. అన నలఁడిట్లనును "నీమములును గలవే? చెప్పవచ్చు లోఁబడియుడి యు
జ్జనములు దొరకరుగా వేశ్యాజనులకుఁ గలదొసఁగు లితరజనులకు లేవే? ౧౧౧

తే.గీ. జేనియంచైన వనుభూతి దీఱుపిదప
దాని నిరసించువాఁడంత జ్ఞానిగాఁడు
మొట్టమొదటన నిరసించు నట్టివాని
నెన్నఁగాఁదగుఁ బారలు నున్న జగతి. ౧౧౨

క. అనిపలుకక నాతఁ డంతటఁ గనియె నుదాత్తుఁ డెల్లలోనఁ జర్చించె "నొకం
డనుమోదించిన వస్తువు జనుఁ డింకొకఁ డొప్పఁ డేది యసహజం బెందుఁ.

క. చందురుకాంతిం గని లో నెంచలు సంతోష మింప నెయ్యెడలను? దా
మందునె పంకజములు? జగమంఁటఁజీకిఁ ముప నొందఁగనునె లేదెందుఁ. ఁఁర

ఊ. చాని పరిష్వంగిక గుఁరిచి తద్దియ నాతఁఁకు సచ్చఁదెప్పఁ న
పేనరుఁనైన నయ్యతివ యేలికొనఁ గమకింప జన్న మా
డ్రో నిజ, పుక్కఁతమ్మునన యీతని కాతరుణీపతంసమం
దూనె నసూయ నిక్కఁమది; యొక్కఁడు నెప్పెడిబుద్ధు లొప్పనే? ౧౧౫

ఆ.వె. దాని వినినచాటి తస్మయుంబయి చిత్త
వృత్తి విస్మృతాన్యవృత్త మయ్యెఁ
గనిన యప్స డేమి గానున్నదో
బుద్ధి కర్మ మనుసరించుఁగాదె! యెందు.

సీ. కాంతలతోఁ బొందఁగారామి నిక్కఁమా! యటులైన నేల పెండ్లాడవలయు?
అన్యకాంతలఁ గూడు టనుచితంబందుమా! యటులైన నిదియుఁగా దన్యకాంత
వెలయాండ్రఁ చెల్మి తప్పిదమూనటఁదుమా! యటులైన వీండ్రెందు కపనియంచు?
సత్కఁవీనులకు నాచారంబు గా దందుమా! యింతలోన నేమూఁ గులమ్మె?

తే.గీ. కలియుగమ్మున నీరీతి కట్టుఁబాటు
గాని మున్ను శకుంతల గాదె? వేశ్య
యూఁపెఁ గొన్న దుష్యంతున కందునిందు
నేమి లోపమ్మె గల్గె? నిందేటిశంక?

చ. పలువురు నొక్కఁచేడియకుఁ బాల్పడు టొప్పదుగాని నేమముఁ
వెలసెడి యిట్టియుగ్మలిని వీధిమొగమ్ము గనంగ నీక తాఁ
గులసతిఁబోలె నుంచుకొనఁగూడఁదె? దీన మటేమిలోపమూఁ?
గలిమికి నెందునుఁ ఫలముగావె, మహోన్నతభోగభాగ్యముల్?

ఊ. భోగమునందు నిచ్చలను బొందనివా రిల లేరు; దానికిఁ
ద్యాగము ముఖ్య, మందులకు దర్వ్యము గావలె; దానిలేమి న
య్యాగమవేత్త లీనుతుము నందఁగలేక స్వరీతి నెల్లరఁ
భోగవిహీనులఁ సలుపఁ బొత్తము లీక్రియవాసి రీనునఁ. ౧౧౯

క. ఒకని ధనమాటచేఁ బరకీకచాంభోజాక్షి సెనయువిధ మది దోసం
బీక సకలజనులకును బా నొకగతి ధనమగుట వేశ్య నొందందగదే. ౧౨౦

క. ధననాశన తనునాశన భూసతీనాశనము లిందుఁ గలుగుట ధ్రువమై
నను నెల్లరకును నయ్యవి పనుపడు ననరాదు భాగ్యవశమగుకతనఁ.

తే.గీ. ఎదుఁ జేసినయుఁ నందియు మెనయకుండ
మనుజుఁడు పర్యవర్తనమ్మును గొనఁగఁలయుఁ
గాని దీర్ఘయోజన కొఱగాదు "సంశ
యాత్మనశించు" నని పెద్ద లండ్రుగాదె.

ఉ. సారవిహీనమైన భవసాగరమందుఁ గురంగలోచనల్
సారము, తెల్వితేటలును జాణతనమ్మును నందుముఖ్యు, మీ
తీరు స్వతంత్రులైన సుదతీమణులందుఁ బొసంగు, వాఁ డర్హుఁడో!
జారిణులంచు మానుకొనఁ జాతురి యించుకటఁ జూడఁ గల్లెడిఁ.

ఆ.వె. దొసఁగు లెన్నియేనిఁ బొసఁగుఁగా కెందును
గలలఁ గానవిద్య కన్న లేదు;
అంగనాజనమ్ము నందు రూపాజీవ
కన్న మనము దనుపుక న్నె నున్న.

చ. అదెయునుఁ గాక వస్తుగుణ మూరయనెంచిన జేనికెందు నె
య్యని సహజంబొ దానిఁ గనశౌనట, వేఱొకచోట నించుమిం
చు దనకు నట్టిసంగతియె చొప్పడినఁ సహజపరిచారమై
యొదవమిఁ దెచ్చిపెట్టినటు లుండకమాన ద దెన్ని భంగులఁ. ౧౨౫

క. ఆమనిఁబొడమును రసాలము తో మతియొక బుతువునందుఁ దొడరునదియ తా
నాసాగురిపు మిడఁజేఁగు పా! నుహా నది మేనమామపోలిక యగుటఁ."

క. ఇటు పలువిధముల యోజిం
పుట కారంభించునంత మొట్టమొదటి యు
ష్టుఁ డేగుదెంచి "యటకే
గుట రే" పని చెప్పుటయు రగుల్కొనుకోర్కెఁ

తే. గీ. అందులకె సిద్ధమైయుంట నతఁడు "ప్లా"
యనియె; నంతట మఱునాఁడు నపుగుడించె
నర్మసఖుతోడఁగూడి యన్నాతిమిన్న
సదనమునకేగె నభినయాసక్తి నతఁడు. ౧౨౮

౪ వ్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర కవీంద్రవిరచితం
బైన పాణిగ్రహీతయను
ద్వితీయాశ్వాసము.



పరిగ్రహీత

తృతీయాశ్వాసము

సరసతరరుచిరగీత
స్వరసాదర! లక్ష్మణాగ్రజన్మగృహీతా!
గురుతరభాగ్యసమేతా!
చిరకీర్తిపార్థికామ! సీతారామా!

తే. గీ. ఉప్పొంగు మనంతరం బాలతాంగి
యెప్పుడును గనుమాయక యెసక మెసఁగు
తనదు దేహమ్ము గేహమ్ము దదధికమగు
సొంపుగులుక నలంకృతుల్ చొనిపి పిదప. 1

క. తత్తదుపాంగమ్ముల నత్యుత్తమగతి నలవరించి యొక్కొయెడఁ దదా
యత్తమ్మగు చిత్తమ్మున నత్తరుణి గవాక్షనిహితమగు చూపొలయఁ. 2

తే. గీ. ఎదురుచూచుచు నున్నంత నిరువురచటి
కేగి రేగుటయును దరుణేందువదన
దవ్వులన కాంచి కేళీసదనములోని
కంతలోఁ జనె సిగ్గున్న యబలవోలె. 3

తే. గీ. అయ్యుదారుని నొక యుచితాసనమున
నుండఁగాఁజేసి నర్మసఖుండు లోని
కరిగి "యిదియేమిపాపమో యబల! యతని
దీసికొనివచ్చినప్పు డీతీరు తగునె?" 4

ఉ. అన నా టక్కరికరిగమన యత్తని కిట్లను.

ఉ. దూరమునందు నున్నయెడఁ దోయజనేత్రుల కెంతయేని చా
గ్గోరణి యుప్పతిల్లు మదిఁ గొం కొకయించుకయుఁ జనింప దా
ఛ్చరతయుఁ గభీరయుఁ దెంపును దెంపును డగ్గొనిన యు
ప్పూరుషుమెాము గన్గొనిఁ బోవు పదంపడి పోడిదేనియున్. ౬

క. నమ్మెదవో, లేదో! యీతని నెఱిఁగిమ్మగము గనిరయంతనే మఱిలో నో
ట్కుమ్మడిగ లజ్జవోడమెుఁక జిమ్మన నిఁ కటకీ చనదు చేవడగులుటకున్. ౭

క పసితనమునుండి నన్నుఁ గుసుమశరవిహారములఁ దనుఁ గ్రొన్నీ
దు సమీపమ్మున నితరుని దెస మొగమెటు తిర్పఁ నిలువఁ దేఁకువగలుగున్. ౮

క. పుఁవువుర పిర్రియురాండ్రొక్కట గలసభఁ బుకుపసండు నిలువఁగలఁ డవిరసమున్
దొలఁగింపదు; కామిను లటు నిలుచుటకున్ దగరు రసము నీరసము నగున్. ౯

వ. అను నక్కలికి ప్రసంగమ్మున కడ్డుగా నతం డిట్లనును.

క. "అతఁ డచట నే నిచట నుంట తగదు నే నెఱుఁగనట్టి టక్కరితనమా?
యతివ! యిది, సిగ్గు మీజాతి తరుణులకు నున్న యింత తెల్లం బెన్నున్." ౧౦

తే. గీ. అని యతండనుగుటయు నయ్యతివమిన్న
యల్లనల్లన వారుండునట్టియెడకు
నరిగి యటుఁ గంబ మెుక్కింత యడ్డుగాఁగఁ
నోరగానిచ్చి కొంచెమునుండునంత. ౧౧

క. తనమది నద్దానినిఁ గనుఁగొను దెప్పుడటంచుఁ గోక్కె గుబ్బతిలఁగఁ జిం
తనసేయు నయ్యుదారుఁడు వనితబెడంగంతఁగాంచి వహ్వారె! యనుచున్. ౧౨

తే. గీ. మెచ్చి "యిచ్చపలాక్షి నామేడనుంచ
నేర్చితినయేని నాకు వన్నెయును వాసి
కలుగు జవ్వన మిది సార్థకత్వమందుఁ
గలిమిగలుగుటకును సుంతగలుగు ఫలము. ౧౩

క. తగు కాంతతోడఁబొందుఁ దగులని మనుజునకునైన ధనధాన్యమ్ములో
సొగసును జాణతనమ్మును భగవద్వంచితము లధికపాపాస్పదముల్. ౧౪

ఉ. ఈతరుణీమణిన్ గలసి యించుక భేదము లేక యుండఁ దా
.నేతరుణుండు కామకల లెప్పుడు చింతనసేయుచున్ అన

దీతవినోదములో గనుచుఁ గేవల మోదమయాత్ముఁడై పయ
స్వినతికి సార్థకత్వ మొదవించునో, వాఁడుగదా! గృహార్థుఁడా." ౧౫

క. అని యూహసేయు దానిఁ బునరాలోకన మొనర్చి మఱియు మఱియు న
వ్వనిత కిలసాటి లే దని తనలో నానందమందుఁ దనియు నెడంద. ౧౬

తే. గీ. అట్టియెడ నర్మసఖుఁడిట్లు లను "జగాన
నభినయమ్మున నీపాటి యందకత్తె
గానఁగారాదు, గానమ్ముఁ గవనళ క్తి
దానికిఁ దోడు దీని కేతరణు లీడు? ౧౭

క. ఎదుటఁ జెప్పిన నుతియని మది నమ్మదవతికిఁ దోఁచు మాటలిఁకేలా?
గుదిగూర్చె నన్నిసంగతు లిది తావుగ నెంచి ధాత యిం పెసలారఁ." ౧౮

క. అని జలజాక్షిం గనుఁగొని "ననఁబోణిరొ! సిగ్గు వారనాతికిఁ దగునే?
కనుఁగొన వచ్చినవారల మనమెక్కఁ జెలఁగకుంట మరియాదటవే? ౧౯

క. సిగ్గుగల వారకాంతయు సిగ్గెడలు కులాంగనయును జెడుదురు; నీవీ
యెగ్గెఱుఁగ నేర విదియొక యెగ్గేయనుచు గునిసె దిందుఁ బెంపుగలుగునే. ౨౦

తే. గీ. "సగముచచ్చి యంతయుఁజచ్చి జగతి గాన
హాస్యములు నేర్చికొనవలె" నందు రందు
నభినయమ్మును నట్టిద యదియుఁగల్గి
యింత సిగ్గుండఁజనునె? యో యిగురుఁబోణి. ౨౧

క. నీ తెలివితేటలకు సంగీతాభినయప్రసక్తికిఁ గైతకుఁ బ్ర
ఖ్యాతిఁ జెడఁగొట్టెఁగద! లోకాతీతంబైన లజ్జ యలవడి యబలా." ౨౨

క. అనుమాటకుఁ బ్రత్యుత్తరమును జెప్పక యంతకన్న మొగ మించుక వం
చి నగుచు నా జలజాక్షి యభినయపుఁ బాండిత్యమెల్ల వెల్లడి చేసెన్. ౨౩

తే. గీ. తెచ్చి పెట్టిన సిగ్గయ్యు ధీర యగుట
సహజమైఖరిఁ గనఁజేసి చలదపాంగ
వీక్షణమ్ముల నొక్కింత వెల్లిగొలుప
నిండుమరులెక్కి యయ్యుఁదారుండు పలుకు. ౨౪

తే. గీ. "ఏటి కిద్దాని నీవలయించె దింక?
నీవు చెప్పిన దంతయు నిక్క-మయ్యె;
'వఱలు లంజెలలోఁ బతివ్రత, కులాంగ
నాజనమ్ముల లంజెయు' నాఁగవినమె. 27

తే. గీ. నీవు చెప్పినయట్లన యీనెలంది
యేదియోకారణమ్మున నిక్కొ-లమునఁ
బొడమెఁగాఁబోలు వయసునఁ బ్రోడయుయ్యొ
నింతబిడయు మిక్కు-లమున నెందుఁగలదె! 28

తే. గీ. అభినయమ్మది చూచినయట్టులయ్యె;
గాన మీరీతి చక్కనికాంతి గలుగు
పలువరుస గలకలుకుల కొలయు టరుదె!
కవన మీరెంటికన్నను గష్టమగునె?" 29

క. అను నాతనిపలుకులు విని తనపై నవ్వానిమనము తగులుట నిక్కం
బని యెంచి యంతలోఁ దీఱని చింత వహించి యిటు కరమునూహించున్. 30

ఉ. చక్కనివాఁడు మేటి సరసమ్ముగు వర్తన మొప్పువాఁడు బల్
టక్కరి గానముఖ్యకలలన్ గడు నేర్పరి దివ్యవంతుఁ డ
మ్మక్క! యితండు నాకుఁ బ్రియుఁడౌట పురాకృతపుణ్య, మైనచో
జిక్కినపూర్వపుంబ్రియుని స్నేహము నేగతి మాన నేర్చెదన్? 31

క. ఇతనిన్ గాంచిన దాదిగ మతి నీరై యంతు లేనిమరులున కెరయై
సత మైన చింతఁబడి విస్మృతసకలం బయ్యె ముందు మెలఁగుట యెట్లో! 32

చ. ఇతని పరించి యెల్లపు డహీనసుఖమ్ముల నందుచున్ రమా
న్వితుఁడగు కాముకాగ్రణి నవీనమనమ్మునఁ దన్ దలపెట్టనేని నన్
మతిఁదలపోసియున్ విసివి మాటికి దూతియుఁ ద్రోవగాన క
చ్చెతురుఁడు కాయమున్ విడి యశో . మ్మొటువంటిది నాకుఁ గూర్చునో. 33

మ. ఎపుడో యేమగునో యటంచు మదిలో నెంచంగ నేలా! యితం
డిపుడే తా మొగ మింత చేసికొని యేదేఁ బెద్దయాపత్తు నె
త్తిపయిన్ వాలినయట్లు చింతగొనుచున్ ధీరత్వముం బూనుటన్
గపటానందము పైకిఁ జొప్పడుగతిన్ గన్పట్టుచున్నాఁడహో. 34

సీ. ఏకర్మమెఱుఁగని యెలబాల్యమున నేను కసరికొట్టి నొకింత వినువఁడయ్యె
నెఱిఁగియు నెఱుఁగని చిఱుతగుబ్బలనాఁటి పరుసదనానకు నెఱుఁగఁడయ్యె
నెట్టకేలకు నాదుగుట్టు కెక్కొని వృష్ణి యూడిపోసినదాని కలుగఁడయ్యె
నాకారణమునఁ దనకుటుంబమునఁ గల్గుకలహమ్ములకు భీతి గాంచఁడయ్యె

తే.గీ. నన్నిటికినోర్చి ననుఁబ్రియముగాలో లేక
దైవమో యనుబుద్ధి నెవందలంచు
చున్నవాని వృథా ద్రవ్యమున్న కార
ణమున విడనాడు నాకు జన్మమును గలదె? 33

తే.గీ. దౌత్యమంగీకరించె నాతనిఁగరంచె
నంతఁబో కియ్యెడకుఁదెచ్చెఁ జింతగలిగి
యును మదుపకారమునకు దాని నెడఁజేసి
యీను దిగ్రమింగె నింతవిశ్వాసి గలఁడె? 34

చ. ఇటుపయి నీతనిఁ మఱువకే యొకభంగిని గారవించి యక్కటికము చూపి నేను గలకాలము సౌఖ్యము నందఁజేసినఁ గటకట! తానెదఁ మఱుచుఁగాక యిదెల్లను గామియకాట, నాకెటు మఱువంగవచ్చు నిది యెన్నిభవమ్ములకైనఁ బాలదే. 35

చ. "తనప్రియుఁ డైనవాఁడఁ టొకదోషమ్మును నాతనియందు లేదఁ టే పనియు నొనర్చువాఁడఁటె! సెబాసు! ధనమ్మున కాస చెంది యయ్యనఘుని నీచకృత్యమున కాస్పదుఁగా నొనరించె నొక్కరో వనిత" యటన్న దుర్యశమువాయఁగ నాకు నుపాయ మున్నదే. 36

తే.గీ. పెండిలిని నాడకుండిన నుండెఁగాని
వార కామినియైనను వరు నొకానొ
కని వరించి తదనుగతిగా మెలంగ
వలయు ననుకట్టుఁబా టుండవలదె జగతి. 37

ఉ. మాలెతకన్న హీన లగుమానవతుల్ వ్యభిచారవృత్తికిఁ
జాలక కట్టుఁబాటునకు జంకుచు నొక్కొకనిఁ వరించుచుఁ
గాలము పుచ్చుచుండ గణికాజనమంతకు నెంతహీనమో!
కూళతనమ్మునఁ బడుచుకొంటకు రోయ దొకించు కేనియుఁ. 38

తే.గీ. ఒకడు వోయినవీఁడవే వేఱొకనిఁ గట్టి
కొంటి యాచార మెఱుకొన్ని కొలముఁదు
నందులోనను జేరఁడీ యధమకులము
ధాత వంచించె నీజాతి చరితఁ దోఁప్ప. 37

క. అని తనమనమునఁ జింతిలు వనితామణి సారెసారెఁ గారఁ దీపవ్రుయక్
దనతన కనుగుణ మగుకీర్తిని డింపం గాంతు కాంక్షయుఁ బెనుపక పశమే?

తే.గీ. పుగురు నిగతి నొఁడొరు మొగముగనుచు
నెపఁతెగని చింతయను సందర్భి మీఁదుమంటఁ
బరణి యంతట వారికిఁ బరణీయగుటఁ
కో యనఁగఁ బచ్చివాఁబుధి డాయఁజనియె. 38

క. అంత నుదారుం డచ్చెలి చెంత న్నిలుపోపలేక చేలోజాత
శ్రాంతికి వశుఁడై చనియెడి చింతక లేచుటయు నతని చెలికాఁడనియెక.

ఉ. "గానమువింటిమో కవనకౌశలముక దిలకించినారమో
మానమునందుఁ గల్గు నసమానపుఁజాతురి దక్కఁ బంకజా
తానన యించుకే నభినయంపుఁ బ్రిసక్తియుఁ జూపదయ్యె మీ
కీ నలినాక్షిపై నలిగి యిక్కరణిక జను టెట్లు లొప్పగుక?" 39

ఉ. నావుడు నాతఁ డిట్లులను "నాదుమనమ్మునఁ గోప మంచు నీ
వేవగ నిశ్చయించి తిది యెక్కడిచాతురి? యింతమాత్రనే
యాపగలాఁడి నమ్మునె? సఖా! యొకవిద్దియుఁ గాదు దీని కే
తోవల నే లతాంగి సవతుం గనఁజాలు? నెబాసు! వహ్వారే! 40

క. కనుఁగొనినమాత్రనే మనమున మోహం బుప్పతిల్లె మమ్మాటికి నీ
కృనకాంగి కింక శ్రీమమిచ్చిన దానంజేసి మనకుఁ జేటగుఁజుమ్మా. 41

చ. ఇదిమొద లిత్తలోదరికి నెవ్వరియొద్దను విద్దెచూపు నీ
చదశఁ దొలంగఁజేయ సుమచాపుఁడు యత్న మొనర్చఁగాక! యి
మ్మదవతి సిగ్గునం దిటులు మక్కిడుచునుండుట చూచి యాత్మసం
భద నెగడింపఁజేయకు చెలీపట్టిన నాతఁ డనుగ్రహింపఁడే. 42

తే.గీ. మరలరావచ్చుఁ గనవచ్చుఁ ద్వరయదేల?

మఖీనయం బెందుఁ గొచ్చు? నెంపడఁగుఁగాన
మగుసె యూరంఘశూరత జగతి నెందు." ౪౭

క. నావుడు నర్మసఖుం డప్రావుంబోఁడిఁగని ఫల్కుఁ "బొలఁతిరో నీపైఁ
గాపలసినంతకోరిక చే పచ్చినవారి నిట్లు సేయం దగునే? ౪౮

క. సుమగాతి! వారి మంచితనమున న్నీలోటు చాఁ గనంబడదయ్యెఁ
బమలప్రటాకులకుఁ జోఁదమె? యెఱుఁగవె? యిదియు సానిచంద మ్మగునే?"

మ. అన నచ్చెడీయ భూషణధ్వనుల పొల్పవ్వారిగా నల్లఁ గ్రి
క్కుఁవఁ గేళీభవనమ్ముఁ జెంతఁ జని యాకుల్ పోఁకలుఁ దక్కుఁగ
ల్గిన మేల్ పస్తులుగూర్చి పళ్ళెరమునఁ గీలొక్కుఁల్పి యొయ్యారమె
ల్లను రూపై చనుదెంచెనో! యనఁగ మెల్లఁ వచ్చి యచ్చెరువఁ. ౫౦

తే.గీ. వినయభయసంభ్రమ్ములు వెల్లిగొనఁగ
నిలుపఁబడునంత నద్దాని నీటొకింత
యడ్డులేమిని గనులార నతఁడుగాంచి
నిలువునీరయి యట్లున నిలువఁబడిఁగాని.

తే.గీ. అంత నచ్చెలినిన్న కరాగ్రికీలి
తమ్ములగు నాగపల్లీదళమ్ము లతని
హస్తిముననుంచి పళ్ళెర మచట డించి
చని యథాస్థానమున నిల్చెఁ జవులుగులుక. ౫౩

ఉ. అంత నుచాయఁ డొక్కఁగతి నచ్చోటువీడి తదేకచిత్తుఁడై
యింతివిలాసముల్ మగుస యెమ్మెలు పైదలి మేల్ హారంగులుఁ
గాంత యొయ్యారముల్ కనులఁగట్టిన యట్లెదుట న్నటింప న
క్కాంతుఁడు లేనిమేళ మటుఁ గల్పనసేయఁగఁ జూచుచుఁ జనెఁ. ౫౩

ఉ. ఇ. చనుదెంచు నర్మసఖుని గని యిట్లువల్కుఁ "నీ
చెలిమికాఁడ! జగతిఁ గలుగు పట్ట
ణముల మాపురమ్మునంగల చోద్యముల్
గానరావు వేరొకంట నెందు. ౫౪

చ. అటుఁ గులకామినుల్ పడపుటంగ్రనలుఁ మతీవేనవేలు మీ
మ్మోటమగు రూపముఁ హారాయలు కొల్లలుగాఁ గలవారలుండుచ్చి చూ

కెట నిటువంటిచానఁ గను టెన్నఁడునుఁ బ్రభేయింపదయ్యెఁ; ని
చ్చట భవదీయసంగతివశమ్మున నింతటి భాగ్య మబ్బెఁగా! ౫౫

క. నాతోడ నీవుసెప్పిన యాతరుణీమణియె యిది? ప్రభా! యది గాదో?
యీతీరెక్కడ? నీవను నాతీరెక్కడ, భక్తిగాక మునుపెరఁగుదురా. ౫౬

ఉ. చూపకచూచు నేర్పు వినుచుఁ వినకుండెడికౌశలమ్ము గా
టూడకయాడు జాణతన మన్నిటికేమి? యొకింత లోనఁ బో
రాడుట కమ్మనోభవు విటాళిపయిఁ బుచికొల్పుచొల్పు ప్రౌఢ
బోడికి దేనికిఁ గలుగఁబోలదు దీనికిఁ గలుచాలనివఁ. ౫౭

తే.గీ. గుబ్బలబెడంగు పిఱుఁదుల గొప్పతనము
మేని తళతళలును మోమువిసవిసలును
గలికియైనంతమాత్రిన గల్గు నిక్క-
తమున మెచ్చితి నం చెదఁ దలఁతువేమొ. ౫౮

చ. పలుకులువేయు నేఁ? పరభామ లనఁ గను ద్రొత్తిచూడఁ; నే
వెలవెలఁదుల్ సుఖమ్ముగను వీనులుచల్లఁగ నెంతపాడినఁ
గలఁగదు మానసం; బిచట గానమటుండ మఱొండటుండఁ బ
ల్కులును వినంగలే దకట! కోరికలీరిక లెత్తసేటికిఁ? ౫౯

చ. తరము లవెన్నియో జరిగెఁ దాతలతాతలు వారితాతలుఁ
మతియును వారితాతలును మాకొలమం దిటువంటి కోర్కెలఁ
మరగరు, దానికేమి, కడు మన్ననకెక్కిన పాండితీధురం
ధరు లటువంటివారి కిఁక నాకతనఁ ద్రిదినస్థితుల్ చెడెఁ. ౬౦

తే.గీ. ఏమయినఁ దప్పదింక నీయింతిచెలిమి
యయ్యదియు నీయధీనమై యలరుకతన
నచిరకాలలభ్యంబని యాత్మ నెంతు"?
ననుడు నతఁడిట్టులను సుధారునికిఁ బేర్మి. ౬౧

ఉ. చెప్పితిఁగాదె! మున్దరసికశేఖుర! యాలలితాంగి చంద, మ
య్యొప్పను గొంత మీ కనుభవోచిత మయ్యెఁగదా! తనంత న
యొప్పులకుప్ప యొప్పికొను టొక్కటిదక్క- నుపాయ మింయుకొఁక
జొప్పడ ధన్య; మేమయిన సుందరి డెంభము చూచిచెప్పుదఁ. .

చ. ధనమన లెక్క-లే దొకటి డానికి లోఁగిన వేలసంఖ్య నే
చ్చును, నదియేనిఁ దజ్జనని చూపునకుఁ ద్రిమగొల్పు నేమొ, యా
వ్యానజముఖీలలామమును వంచనసేయఁగ నేయుపాయముం
బనుపడ, దైన యత్నమును మానఁగరా; దెపు డెట్లు లుండునో! ౬౩

చ. నినుఁ గనుఁగొన్న మాత్రమున నే వెలచేడెలు లెక్క-లేలఁ? యే
వనజముఖీలలామములు వాంఛ యొనర్పక మాన నేర్తు? రై
నను నిట యత్న మేల యన, నాయనుభూతినిఁబట్టి చూడ ని
క్క-నకనిభాంగి యోగినిగఁ గాలముపుచ్చెదుసంచుఁ దోఁచెడిఁ. ౬౪

ఉ. కాని సమంజస మ్మనుచుఁ గన్నడ దిప్పటి యూహయుఁ సదా
గానమునందురక్తి జెలగల్గు నలంకృతులందు సక్తియున్
సూనశరప్రిచారములఁ జొప్పడు కబ్బములఁ బ్రిసక్తి య
చ్చానకు మెండు, తద్వ్రిషము చంచలతం గనఁజేయు నియ్యెడన్. ౬౫

తే.గీ. మునిఁగిపోయినదేమి, యమ్మ్రగుద తల్లి
తోడ విూమది నున్న సంతోస మెఱుఁగఁ
జేసి యూమీఁద దానికిఁ జెప్పఁజేసి
యేనునుం జెప్పిచూతు నిం దేటిచింత?" ౬౬

ఊ. నాపుడు నుత్సుకత్వ మెదనాట నుదారుఁడు పల్కు- "నెప్పుడో
నీ విటు నేతు నన్న నెటు నే నిలుపోపుదు? నేఁటిరేయి నా
కావగలాఁడి, యాయతిన, యాచెలి, యాచిగురాకుఁబోఁడి, యా
కావరపుం జనుంగవ జొకాటిపుటిక్క, వళమ్మ్రగావలెన్. ౬౭

క. రేపేమో మనమేమో యాపూవుంబోణియేమొ యన్యమదేమో
వే పొ మ్మిప్పుడ నాసంతాప మ్మెడఁబాపు మింకఁ దడయకు మిచటన్. ౬౮

తే. గీ. చందురుం డర్ధముదయించెఁ జదల వెన్నె
లయును బర్వఁగఁజొచ్చెఁ దోలంగెఁ దమము
మందమారుత మదె చూడు కుందముల ప
రీమళమ్మ్రను వెదఁజల్లెఁ జేఁగె మరుఁడు. ౬౯

ఊ. తల్లికి నేమిచెప్పెదవొ? దానికి నేమని విన్నవించెదో?
పల్లవపాణి తోక్షియుఁ గృపక గలిగించెదొ? నన్నుఁ దన్మ్రనో

వల్లభుఁ జేయు భారమది పైనిడికొ మ్మెటు నీ వొనర్చినఁ
జెల్లు నటం చెఱుంగు, మొకచేడియ వానిఁగ నఁ దలంపుమా. ౭౦

చ. కలదు ధన మ్మనంతముగఁ గంటికి మింటికి నంటుమాడుగుల్
గలవు సమస్తము గలదుగాని యొకించుక లేనివారిలో
పల నొకరుండ నిర్ధ్యులఁ బాణిగ్రహీతగఁ జేయనేరి, గో
ర్కులఁ గెనగాని సంపదలు కుంకుమలేని కులాంగనామణుల్. ౭౧

ఉ. ఏ నని తా నటించు నొకయించుక భేదము లేకయుంట న
చ్చానకుఁ జెప్పఁగాఁ దగినసంగతు లేమని బోధనేతు నీ
చే నెఱిఁగింపఁగావలయునే? యదిగాక, ప్రరోక్షతంపుఁ బు
ణ్యానఁగదా! లభించితివి నాకొకదూతగ నీవు నెచ్చెలీ." ౭౨

చ. అన "నిదె పోయి వత్తు" నని యాతఁడు వెక్కసనేగె, మోద మె
ల్లన బసకేగి మిక్కిలి యలందురు నెమ్మదితోడ భోజనం
బొనరించి మితుర్రాఁకకయి యొక్కెడ నొక్కఁడుఁ గూరుచుండి తా
గనుఁగొనుచుఁ దృప్తిఁ యుగముగా గణియించుచు మారు చూఱుచున్. ౭౩

ఉ. చెప్పఁగరాని వేదనలచే నలచేడియ చాల్మ నెంచి "నీ
గొప్పపిఱుందులున్ వలపుగొల్పెడి మేల్ పలుచాలు లక్ష్యముఁ
దప్పని చూపుకోపులును దామరతంపర లైన లీలలుఁ
ముప్పిరిగొన్న మోహమున మించెఁగదే? జగదేకచుందరీ. ౭౪

ఉ. చందురుబాధకే సయిపఁజాలుదునో, మదనాగ్ని కాఁకకే
కందకయుందునో, పరిభయకాలునిజో దలచల్లగాలికే
వందురకుందునో సకలవాంఛలకుఁ గుదురైనమన్మన
శ్చందనవల్లి! నీదయిన సంస్మరణాళయె మ్రానుకొందునో? ౭౫

మ. అకటా! నే నెటు తాళువాఁడ, నట నీవాకంబపుం జాటునఁ
వికచాబ్జమ్ము లిరుంగెలంకులను నోవిర్భావముఁ జెంద మి
న్నక పీక్షించుచు లజ్జ కొజ్జ వయి యానందింపఁగాఁ జేయు నా
పరికృతిఁ లోనఁ దలంచినంత మది నీరంబోఁ గురంగేక్షణా! ౭౬

క. అని తన్మయమగు మనమున ఘనతర మగు రాగ మెదిగి కాలూన నతం
డనిమేషత్వమునుఁ బ్రొద్దునియమ్మ సురతౌత్సాహికంబు నూహించు నపుడో! ౭౭

తే. గీ. అట్లు లోకకొంతనేపు మిన్నరసి యచటఁ
గలికి గోరులసొంపు నచ్చెలియమోము
పెంపు నొకకొంత గని యంతఁ బెదవి విటీచి
నర్మసఖు నాత్మ నెంచి తన్నాయకుండు. ౭౮

మ. "ఇదిగో! వచ్చెద" నంచు నేగి చనుఁదేఁ, డేణాక్షి యేరీతి మ
న్మృదముగ గాంచెనో? యెట్టియుత్తరము నన్నుంగూర్చి తానంపెనో?
యదనుగ వమ్మొనరింప నెంచదుకదా, హా! దైనమా! యిట్టి క
ష్టదశాపాకము మితుర్కిడొప్పికొనునే, చాతుర్యముగ జూపఁడే? ౭౯

ఉ. ఎక్కడిమిత్రుఁ! డేనచటి కీతని నంపుట గొప్పతప్ప "తా
నక్కనకాంగి కీతఁడు ప్రియంపడువాఁ"డని వింటిఁగాదె? సీ!
మక్కువ యెంతచేసె! ననుమాన మొకించుకయేనిఁ గాంచ కా
దిక్కున కట్టివాని వెనుదీయక పంపితి నెంత వెఱ్ఱినో! ౮౦

తే. గీ. తెలివితేటలు గలవాఁడు ధీరుఁడితఁడు
చనినచోఁ గార్యసిద్ధియౌ ననిఁ దలంపఁ
గూలిపోలి సామెతయొనఁగూడ దాని
నొగి నధమనాయికఁ జేయుచుండె నేమొ! ౮౧

ఉ. "కుంతెనకాఁ డొకింత కొనగోటనుసైనను మీట కెందు వా
ల్గంటిని నాయకుఁ గలుపఁగా గమకింపఁ" డటంచు మున్ను నే
వింటిని వేయిసార్లు, విధి! వీఁ డిఁక నచ్చెలిమిన్నతోడ నా
యంటును సొంటునుం దెలుప కాడుచుఁ బాడుచుఁ గూడుచుండెఁ బో! ౮౨

గీ. తనదుచిత్తమ్ము నేనియుఁ దగినసొగసు
గలుగుచెలిమిన్నకడ కంపఁ గదలిరాదు;
అట్టిచోఁ గేవలాన్యుల నంపనగునె?
దౌత్యమునకన్న సతిపొందు తప్పిదంబె? ౮౩

క. పురుషుఁడు పురుషుని దరుణియుఁ దరుణిని బంపంగఁదగదు, తరుణి పురుషునిం.
బురుషుండు తరుణి దౌత్యము విరచింపఁగఁ బంపుటయు వివేకము తలఁపన్. ౮౪

మ. అని మిత్తుర్కిం గడుదూఱుచుఁ మనమునం దాలోచనల్ సేయుచుఁ
వనితఁ లోఁదలపోసి యుల్కిపడుచుఁ వైరాగ్యముం గాంచుచుఁ

దనకే తానటకేగ నూహగొనుచుఁ దర్కించుచున్ దాపముఁ
గనుచుఁ గుందుచు నుండునంత హితుఁడుఁ గన్పట్టి దౌడవ్వులఁ ౮౫

క. కని "యతఁడగునో కాఁడో", యనియును "కార్యమ్ము సఫలమయ్యెనో లేదో"
యనియును "నిష్కారణ మియ్యనఘాత్ముని దూఱినాఁడ" ననియును వగచుఁ.

తే. గీ. అంత డగ్గఱకే తెంచి "యనఘ! నీదు
పనుపునఁ జని యాశతపత్రినేత్రఁ
గాంచి మెలమెల్ల నీప్రసంగమున డించి
తెలిసికొంటిని మదినున్న తెఱఁగుకొంత. ౮౭

క. అంగీకృతి నూచింప దనంగీకృతి తెలుపదెందు నతివలు లేరే!
రంగైన మిమ్మువంటి భుజంగుల పిలుపంది యిట్టిచందము కలదే! ౮౮

చ. అయినను నాలతాంగిహృదయం బొకకొంత భవత్సమాగమ
ప్రియమని కొన్ని చెయ్వుల నెఱింగితి; నంతఁ దనంత నెమ్మిఁద
ద్దయుఁ గఠినాత్మ యయ్యతివతల్లియు వయ్యెడ కేగుదెంచె నా
శయమొకకొంత దెల్ప నది సమ్మతి గన్పడఁజేసి యిట్లనెన్. ౮౯

ఉ. ఏయెడనైన "నీయతివ యెవ్వరిసాని?" యటన్నచో "ఫలా
నా" యని చెప్పికోఁదగిన నాయకుఁ డబ్బిన మాకుఁ గీర్తియా;
"నీయనసాని యెవ్వతయొ, యెట్టిదియో?" యని నప్పుడో "ఫలా
నా" యని చెప్పికోఁదగిన నాయిక గల్గిన మీకుఁ గీర్తియా. ౯౦

తే. గీ. ఎట్టులేనియు మర్యాదయే పరిధాన
మనుచు వర్తింతునేకాని ధనమదెంత
వచ్చినను వేఱురీతుల కిచ్చసేయ
నెఱుఁగరే? మీరు నామనోవృత్తిరీతి. ౯౧

చ. ధనికుఁడు రూపశాలి గుణధన్యుఁడు మాన్యుఁడునుఁ బదాన్యుఁడుఁ
జినవయ సొప్పువాఁడు నెటుచేకుఱుఁ? చాదృశుఁ డెట్టికేలకుఁ
దనకు లభించె మీకృపకతమ్మున, నియ్యెడఁ దక్కఁజెల్లునే?
యనుపగువాని మానఁదగునా? మనకెల్లపు డిట్టిఁ డబ్బునే? ౯౨

ఉ. కావున మీరు చెప్పు రసికప్రవరుఁ గని శంకఁదక్కఁ నే
నీవిధిఁ జెప్పినట్లు వచియింపుఁడు "నాదుతనూజపైఁ గడుఁ

భావము మీకుఁ గల్గు టది భాగ్యమ కాని సదా కళత్రిసం
భావన దీనిఁజూడఁదగుఁ; బొ్రియము శాశ్వత మూనె? యేరికిఁ. ౯౩

ఁక. విడువవలసివచ్చిన లోఁగడ నిచ్చిన చట్టులుండఁగా దానికి ము
మ్మడు గధికమిచ్చుటకు నిప్పుడ పత్రిము వాసి కొనుఁడు పూవుంబోఁడిఁ.

క. మోమోట మించుకయు లే కీమునలిది యిట్టులనియె నే యనకుఁ డహో!
కామునకు లెక్కఁడ? సత్యము లేమాడ్కివి? నాకుఁ గొత్తలే! యివియెల్లఁ. ౯౪

తే. గీ. మొదల నేర్పాటొకం డిట్టులొదవెనేని
మేమె మీరయి మీరలే మేమునగుచు
నుండఁగావచ్చుఁ; గూడునే! తిండిపట్ల
మతియు వ్యవహారపుంబట్ల మాటకుఱుచ. ౯౫

గీ. అందఱింబోలెఁ బలుపుర నాశ్రయించి
యొకరికనుఁ బ్రాము యొకరితో వికవికలకుఁ
బోవుటలు నాగృహమ్మున పూవుఁబోండ్లు
నేర రిదిమీకుఁ బదపడి నిక్కమగును. ౯౨

చ. వలపు గలన్ని నాళ్లు మగువా! చెలియా! సకియా! తలోదరీ!
చిలుకలకొల్కి! యంచుఁ గడుఁజేరిక చేసి సమస్తవస్తువుల్
పలుమఱు తెచ్చియిచ్చి యటుపై నది కొండొక తగ్గెనేని య
క్కలికి మొగమ్మ చూడ; రిది కామకధర్మము నేనెఱుంగుదుఁ. ౯౯

చ. కలసిన కొన్ని నాళ్లొకటిగాఁ గనుపట్టెడి మేనులై దినం
బులు చనుమోద రెండునయి పోవఁగఁ బోప మగండు నాలుసై
వలపు క్రమమ్మ్రగా నుడుగుపట్టున పానియవస్థ చూడఁగా
వలయు మఱొక్కఁ డట్టియెడ వచ్చునొ! యిచ్చునొ కామితార్థముల్. ౯౯

చ. వదలినఁ జచ్చిపోదు మనుపైమిరి యిర్వురయందు నెందుఁ దా
మొదలఁ గనంబడుఁ బిడప మోహముతగ్గియొ; జ్ఞానమబ్బియో
మదపతికన్నఁ బూరుషుని మానస మొండొక చుల్కఁబాటునన
య్యది గనిపెట్టలేని వెలయాండ్రికు నీగతి ముప్పునెగ్గడిన్?

చ. తగినవిటుండు చేకుఱఁడు తారసమైన ధనమ్ము నీఁడు సో
యగమును నీగియుఁ గలుగు నట్టిఁడయేని యతండు నిర్ధనుం

డగు మన మిచ్చువాఁ కఱవా? ధనమిచ్చెడి వాఁకెకాని, యే
మగువకు నేని సౌఖ్య మనుమానము మా గణికాకులమ్మునన్. ౧౦౧

తే.గీ. "సానులను జేయుటుడిగి లోకానుగతిని
బెండిలి యొనర్చుకొనవాడె మేల కాలంగు"?
లంచుఁ గొందఱు బోధింతు రనియు నంత్ర
మంచిమోర్వ యటంచు నా మదికి రాదు. ౧౦౨

శా. తాగిగుంబోతులు జూపగాండ్రు పనితార్థప్రాప్తికుల్ సోమరుల్
బోగంపుంగొలమందుఁ బుట్టుపురుషుల్, పూఁబోండ్లు విద్వాంసతుల్
యోగోద్రేకిను లుత్కలార్యా లెటు లీయోపామణుల్ నీచులన్
భోగింపం దగువార లిట్టులయినన్ బోకున్నె? మర్యాదయున్. ౧౦౩

ఉ. సానిఁగ జేసె సేనియును శాస్త్రులుఁ బంతులు మంత్రులున్ ధరే
శానులు వైశ్యరత్నములు సంపద గర్దెడి యెల్లవారు సం
స్థానము గాచుసేవకుల చందమునం దనయిల్లు గాతు, రిం
కేనలినాక్షికిం గలవె? యిట్టి మహోన్నతభోగభాగ్యముల్. ౧౦౪

సీ. "ఏకలెక్చరుకు లేదింత వా" ర్కనుభంగి నుత్తరమ్ములును బ్రత్యుత్తరములు
"ఏడాక్టరుకును లేదింత యల్లడి" యన్న చందాన నిలుగాచు సారటులును
"ఏజసాసాకు లే దీచంద" మనుభంగి నూడిగం బొనరించు చేడియలును
"ఏదేవతకును లే వీకాన్క" లనుతేవ ఫలపుష్పముఖవస్తుపటలములును

తే.గీ. తనకొలమ్మునఁ బొడమిన మనుజు నొకనిఁ
గట్టికొని కాఁపురముసేయు కలికి కెట్లు
గలుగ నేర్చును? సానియై వలచి వలపు
గలుగఁజేసెడి కలికిమిన్నలకుఁ దక్క. ౧౦౫

తే.గీ. జగతి "వాణిజ్యకృషికర్మ్మజనవర్ణ్యా
సేవనమ్ముల పంపదల్ చేకుఱు" నని
చెప్పుదురుగాని తగినట్టి యొప్పుగలుగు
సానిగడనకు నవి కతాంశములుగావు. ౧౦౬

తే.గీ. నీచ మిదియుంచుఁ గొందఱు నీతివిదులు
నల్కుదురు కళ్యకేమి; యట్లల్కువారు

సలుపవృత్తుల సట్టిసైచ్యం బొకింత
లేదా? యొక కొండొకరి నెంచలేకపోరు. ౧౦౭

శా. ఉద్యోగం బని ప్లీడరీ యనియు నెంతోమంది శ్లాఘింతు రా
యుద్యోగంబు శ్వవృత్తి, రెండవది తా నొక్కొక్కడున్ మాపనిన్
హృద్యంబౌ ననిపించు, లాభపది యెయ్యేఁ గల్గు నావృత్తి సం
పాద్యం, బయ్యది పూజ్య మెల్లరకు, నీచానీచతల్ చూచిరే! ౧౦౮

క. ఏకాకైకారము లొక
కే కడవోటను స్వవృత్తి నేతద్యుక్తిఁ
దాఁపు నసత్యమ్మిది వే
శ్యాకాముకులైన రసికు లూరయరు మదిఁ. ౧౦౯

క. ఏవృత్తిఁ బలఁచి చూచిన
నావృత్తికిఁ దగినకష్ట మందుండొడు వే
శ్యావృత్తికి సెజ్జపయిఁ
గావలసినయంత పసిఁడి గలిగెడిఁగాదే? ౧౧౦

తే.గీ. అయిన నే, మిట్టి మేలైనయట్టి వృత్తి
కిప్పు డెన్నెన్నియో సంఘటించె ముప్పు;
లక్కతమ్మునఁ దగినంత యట్టికట్టు
దిట్టములు చేసినన్ గాని దీఱదింక. ౧౧౧

తే.గీ. అనుచు నేమేమియో చెప్పె"నన నుదారుఁ
డాననము వికసింప "నో యనఘ! వృద్ధ
గోరు టది తప్పుగా దిది కొత్తయగునె?
యెవరుగోరరు కూఁతుల నిచ్చుపట్ల?

క. వారలు గోరిన నది యొక
తీరుగఁ గనుపట్టుఁ దగమతిఁ దలపోయఁ
ధీరులకు, నదియు నితరము
నారూఢిగ నొక్క విధమయుగుఁ దుద కెన్నఁ.

తే. ఇంతకు నేఁటికేయి నను వేణవిలోచనతోడఁ గూర్ప నా
యింతి యనుగ్రహించెనో? మఱియయ్యదియే నిదిగాక యొడ్డు నో
క్కింత వచించెనో? వొడువు మిచ్చుట కెన్నఁడు నెక్కుఁదీయ నీ
యింతికి నేనిఁ దప్ప దిది యేటికి నాకడఁ జెప్పఁగావలెఁ" ౧౧౪

క. అనవుడు నతఁడిట్లను "నే
నును విట్లన చెప్పి తన్మనోగతిఁ గల వ
ర్ణన చెయఁగితి వంగీకృతి
కనుపట్టెఁ గనుపట్టుగా మన మింకఁ."

ఆ.వె. అనుచు నయ్యుదారు నచ్చెలిమిన్న చే
నీ గృహమ్మునకుఁ జెలిమిదలిర్ప
వెంటఁ బెట్టుకొనుచు వేఁ డేగికొనియె నె
వర్ధనసఖుఁడు కామవర్ధనవేది.

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర కవీంద్ర విరచితం
బైన పాణిగ్రహీతయందుఁ
దృతీయాశ్వాసము.

పాణిగ్రహీత

చతుర్థాశ్వాసము

ఆ

గర్భశ్రీసుంఫిత
శోగాంబారామయార్యసుచిరకృతతపో
యోగపరిణామ! లలిత
శ్రీగాంధర్వాభిరామ! సీతారామా!

తే. గీ, ఊహపఠింపు మనంతరం బత్తలోద
రీమణి నుదారుఁ గల్పి యరాకాముకుండు
చిన్నగోయినమోమునోఁ జెలియ మునము
నందుఁ దలఁచుచుఁ దనయింటికరిగి పిదప. ౨

ము. అకటా! పిన్నటినాఁటనుండియును నాయానంద మానందమై
వికలత్వమ్మును దాదృశంబయి దయావిర్భూతిమై నెందు భి
న్నకృతుల్ నేరకయున్న నెచ్చెలికి నన్యత్వంబు నేఁ డబ్బి నఁ
బెరలిఁ జేసెఁగదా వృథా వెలచెలిఁ బ్రేమించి కామించితిఁ. ౩

ఉ. నావలనఁ గ్రహించె లలనామణి బాహ్యరతాదిసర్వసం
భావన లక్కటా! యది సెబా! సని యన్యుఁడు మెచ్చనయ్యె; గో
దావరి పుట్టుటొక్కటయెడ దానిప్రయోజన మింక నొక్కచో
నీవిధి గ్రొత్తయే! యితఁడగి యియ్యెడ నేఁదపియింప నొప్పునే? ౪

కా. నాకన్నఁ గడుఁజేఁతప్రాయమును విన్నాణమ్ముఁగుఁ దేజముఁ
శ్రీకులంకషభోగభాగ్యములు వాసిఁ బొల్చు నవ్వానితో
నేకీభావము నంది యియ్యబల నన్నే మించుఁ గామించు? నే
నీ కాంతామణి కింక నీర్ష్యపడుచున్ రెచ్చంగి యుక్తమ్ముగున్. ౫

ఉ. అరమరలేక చిన్నతనమాదిగ నొక్కటిరొ్ పరస్పర
స్మరణముదక్క వేఱొకవిచారము దూరముఁజేసి విపర్యలం
భకసము వెళ్ళఁబుచ్చుచుఁ బ్రపంచమెఱుంగని యట్టియుగ్మముక్
విరహముషాలు నేయు నకపేకికి ధాత్రికిఁ జన్మమున్నదే! ౬

ఉ. సానులుదేరె. యీబగతి? జాణలు గారె? మనమ్మ్ర నీకరా యే
సానికి నేబొజుంగునకు సఖ్యము లీగతిగల్గెఁ? గల్గుఁబో!
యీవియతిక్ర మట్టొక్కనికి నింతిని దానయి కూర్చి పొక్కునో?
భూనము దక్క డెందు నెలమానిని నమ్మిన యొమ్మెకాండ్రకున్. ౭

సీ. కలికి యింతకు వానికొలన నల్లనినీళ్ళ యొయ్యారముగ వీడె మియ్యకున్నె?
యబల యింతకు వాని యక్కు చక్కఁగఁజేరి ముద్దునుద్దులుమించ మురియకున్నె?
కెలఁది యింతకు వానితలఁపులూరఁగఁ జెక్కుఁగొట్టి నెట్టన ముద్దు వెట్టకున్నె?
గరిత యింతకు వాని మరుకేళిఁ గరఁగించి గరువంపు బిరుదంబు గాంచకున్నె?

తే. గీ. ఆలలన లేనిపోనిదైనట్టి యలుక
గాంచి యింతకు నాయొమ్మెకానిచేత
ననునయమ్మ్ర లవెన్నియో గొనకయున్నె?
చెనఁటిదైవమ్మ్ర నన్ను పంచించె నకట. ౮

మ. పలికెంబో! చెలినన్నుఁగూర్చి "యొరునిక్ ప్రాణేశుఁ గావింపు" మం
చలుకక్ లోఁగొనియున్ వెలిం దెలియనీ కంగీకృతిన్ జూపి ని
ష్కలుషంబౌ మదినూని వాని నతివన్ గల్పంగ నా కొప్పునే!
తెలియంజాలక మోసపోతి నిట నీతిన్ బూనఁగాఁ జెల్లునే. ౯

చ. చెలచెలిఁగూడు టొక్కయవివేకము కూడినవా రసత్యమం
బలుకమి గొప్పతప్పిదము, పామునెడన్ బుజువర్తనమ్మ్రలా
సలుపుట? దేవుఁబట్టి సదృశంబగు పత్తిరిగూర్చు; టొప్పు హా!
వలపున ముంచి మించి విటు వాతులు గోతు లొనర్తు రక్కటా! ౧౦

తే. గీ. అనియెఁబో! లంజెయాటఁ దానట్టిమాట
నాదుయోగ్యత యెయ్యెడఁబూదగలిసె!
పేయు నేటికిఁ? వెలయాండ్రి డాయువారి
కంతకన్నను దుర్వృత్త లబ్బ నిజము.

ఉ. దానునిరీతి దాని పదతామరసమ్ములనాశ్రయించుటం
జేసికదా, మఱెవ్వారును జేయని దుష్కృతి నేర్పుకల్మి న
వ్వానతి చేయఁజేసె నకటా! యిటు లెప్పుడు చెప్పె నప్పుడో
శోసిన నేమిపాప మగుఁగా గోమలినాలుక యింతయింతగన్. ౧౨

తే. గీ. నన్నుఁ బినసాఁటనుండియు నమ్మఁ జేసి
తుదకు నీగతి దుర్గతిఁదోర్చి రెయురునిఁ
గలసి కులుకుచున్న యక్కలికిమిన్న
కేల తగులదు? గాయును రిహాయునండె. ౧౩

ఉ. ఇంత యపాతుర్యరా లగుట యెల్ల నెఱింగి యదేమి పాపమో
యింతిపయిన్ ఘనంబు పరువెత్తెడి, నుత్తలపాటు జెందెడిన్
గాంత దలంచి, యూర; "విటకాండ్రకు నెక్కడిమాన" మంచు సి
ద్ధాంతముగా వచించు కవితల్లజు లూరక వాఁగువారలే? ౧౪

ఉ. వె. నిష్కళంకులైన నీటు కాండ్రికు మనం
బీయ, కిచ్చినట్టులే నటింతు
రకట! వారకాంత; లద్దన్ములలో మోము
దెట్టులుండు నిదియు నట్టులుండు. ౧౫

తే.గీ. ముచ్చిబంగారమున కాదిమూర్తియైన
వెలవెలందులప్రేమ లోనలముకొన్న
యట్టివిటులకు ద్రవ్యక్షయం బటుండ
బలువురును నవ్వ టియ్యది హైనికొసరు. ౧౬

తే.గీ. తనువునందలి సారమంతయు సయితము
నల్లనల్లన లాగి వారాంగనాజ
నంబు తమవిటులను, గుబుసంబు భుజగు
లును వెడలఁదోర్తు రిదిగనుఁగొనరు విటులు. ౧౭

చ. కులమునఁ బుట్టినట్టియొకకోమలిఁ బిన్నటనాఁడ పెండ్లియై
కలిగినయంతలో సుఖముగాఁ దలిదండ్రులు నత్తమామలున్
బలుమఱు దన్ను మెచ్చఁ గులపావనుఁ డన్న యళమ్మ లోకమం
దలవడఁ జరింపువారివిధ్ధ! నిజమైన సంఖమ్ము తెమ్మెయిన్ ౧౮

క. అని యీతఁడు పలువిధముల మనమునఁ దలపోయుచుండె మానినియు నుదా
రునిఁ గలసి కులుకుచును నొయ్యన నాలో నితనిఁ దలఁచి యాత్మగతమునన్.

మ. అకటా! నన్నెడఁబాసి యొన్నఁడెఱుగం డవ్యాజరాగాశ్రయుం
డొకరిం బోలెడివాఁడు గాఁడతఁడు నన్నుల్లమ్మునం దెంచి యే
మికతల్ నేయఁగ సాహసించెడినొ? నామేలెల్ల వమ్మయ్యెఁ; న
మ్మిక నాపై నిఁకనైననుం జెడదె? యేమీ, వాని తప్పెట్లగున్? ౫౦

ఉ. వేదుకఁగాఁడఁటంచు మది వెక్కసమించుక లేక "యొండొరుం
గూడఁగఁ దెమ్మ" టంచు ననఁగూడునె? విత్తము కారణమ్ముగాఁ;
జూడనిచూడ్కిగా మఱి బొజుంగులఁ గూడినఁ గొంతఁ గూడుఁగా
కేడవి యిట్టివర్తనము? లేమనిచేసితి? నేరు, మెత్తురో? ౫౧

శ. నాకారణమునఁ గులమున కే కానికళంకుగల్గె నిహీహీ! యిటుపై
నాకత విన్నను రోయక యేకాముకు లిచ్చగింతు! రిల వెలచెలులన్. ౫౨

ఉ. ఎంతటి మానహీనులలా! మఱియెంతటి యేవము లేని పందలా!
యెంతటి బుద్ధిశూన్యులలొ? మఱొట్టిరొకో? విటకాండ్రు, భోగపుం
గాంత లొనర్చు హేయములు కన్నులనిండఁగ నెట్టు చూచుచున్
బంతమొకింత పూన రిది బాలిశవృత్తిగఁ జూడ రక్కటా! ౫౩

శా. తార్కిగుంభోతుల బుద్ధిహీనత గదా! దర్విద్యమ్మ సారాయికిన్
రాఁగా హేతువు, పదెంత కట్టుచెడినన్ రాకుందురే? వా రహో!
భోగంపుంగొల మట్లనే విటులదుర్భోగాప్తి దుశ్శీలమై
భీగం బూడ్చినపెట్టెయై యిటుచెడన్ బెంపేది నానాఁటికిన్. ౫౪

క. ఇక్కరణి నన్యయోజనఁ జిక్కియు నవ్వానిమనము చెయ్వులఁ ద్రిప్పకుం
దక్కించికొనియెఁ; విటులకుఁ దక్కిన సంగతులపైని దలఁపుం గలదే? ౫౫

ఉ. పువ్వులవిల్తు పోరఁ గలపోఁడుములెల్లను నొక్క రాత్రికే
యవ్వీటుఁ డవ్వేలందియును నాని సుఖించి, ర విట్టి వట్టి తం
చెవ్వగఁ దెల్పనొప్పగు? నదేమిటి, కింత కెలుంగనట్టి వా
రెవ్వరు? పక్షులున్ బహువు లీనులు మందవె? యంతకెక్కుడే? ౫౬

ఆ.వె. తుక్కుటమ్ములంత గొక్కురుకోయనె
నిలమఁదొడఁగఁగఁ జల్లనైవగాలి ౫౭

చుక్కలొడిచెఁ దక్కులిక్కులు తలిగె
నబ్జారి వెల్లనాయె జాబిల్లి రేయి. 31

ఉ. అంత నుదారఁ డచ్చెలి యొయ్యారముగాఁ దను సాగనంప న
య్యింతివిలాసముల్ హృదయ మెల్లెడ వేళ్లు ఘటింప నంతటన్
ధ్వాంతమడంగియున్ దనయెదం గలధ్వాంత మనంతమై తగన్
జింతమటొండు లేక యలచేడియ నెంచుచు నింటికిం జనెన్.

తే.గీ. సారసమ్ములు వికసింపఁ జక్రవాక
జంపతుల కింపు జనియింప జగము లెల్ల
నంధతనుబాసి మోదింప హాయిఁ బెంప
రవి యుదయమందెఁ గుముదినీచ్ఛవులు డిందె. 32

చ. అటు లొక కొంతకాల మలయబ్జముఖీమణి పొందు నందుచున్
విటకులశేఖరుండయి వివేక మొకించుక లేక స్వీయమా
కటికము మాటయే తలఁపఁగానక యుండెను; నంతఁ దల్లి య
ప్పటి చరిత మెమ్మెకింత విని పంపెఁ దదానయనార్థ మాప్తులన్. 30

ఉ. పంపిన నెట్టులో చెలియఁ బాయఁగలే కెడఁబాసి "యుత్తరం
బంపుచునుండుమీ?" యనుచు నాదర ముట్టిపడంగఁ బల్కి నై
లింపనివాసముం దొఱఁగలేక యలందురు నష్టపుణ్యకా
ర్శ్యంపుటవస్థయెల్లఁ దనదై చనె నీగతిఁ జింతనొందుచున్.

ఉ. "ఆయబ్జాననఁ గన్నకన్నులనె భార్యన్ జూడ నే తెంచుటల్
నాయజ్ఞానమె రాజుఁగన్న కనులన్ నాథున్ విలోకించినన్
హేయప్రక్రియఁ దోఁపకున్నె? యదిగా కీలోకమందెన్న నే
స్వీయారత్నము వారకామినులవాసిం జెందఁగా నేర్చునో? 34

ఉ. అడుగున్ వెన్కకు లాగివేయుటకు న్నయ్యబ్జాక్షి సాంగత్యమే
కదు సామర్థ్యముఁ జెందియున్నపుడు వెన్కన్ దోడు నీవేల? యో
గొడుగా! యీనుడిగాలిఁ గూడి ననుఁ జిక్కుల్ వెట్టుటల్ మాని ముం
దడుగున్ సాఁగగనిమ్ము, నామనవి నీవాలింపు మిప్పట్టునన్. 33

ఉ. తీవును గాలియుం గలసి "యేణదృశన్ విడనాడి యేగు టో
ప్పే? వలొ దంచు న న్నిపుడు వెన్కకుఁ ద్రిప్పఁ దలంచినా రహో!

దైవబలమ్ము చాలదది తల్లిగఁ దా నవతార మంది న
న్నీవిధి లాగుచున్న దిపు డేమియు సేయకు మాతపత్రమా. 36

మ. జడ మీ వయ్యు, జగమ్ము లెక్కఁతన నుచ్ఛ్వాసమ్మునం బొల్చు న
ట్టిఁడు నీకుఁ సహాకారి యీఁటి నను బోటిఁ జేర్పనుంకించి నా
యడుగుఁ దెన్కమఱి చ్చి డీ వొరుల తాపాఁ్తఁ హరింపఁగఁ దా
పుడమిఁ బుట్టితి వాలపత్రమ! నినుం బోలుఁ దలఁ బాల్నఁగఁ. 37

ప. పడపడి భూమకెకటం బారోహించి యాత్తండు.

ఉ. తల్లిని దుష్టురా లను చెడఁ దలపోయుచుఁ దండ్రి యోగ్యతా
భ్యుల్లసనంబు నూరక యహో! యని మెచ్చుచు సారెసారెకఁ
బల్లవపాణిఁ చెయ్యుల జపం బొనరించుచు నేగి నున్నవా
రెల్లరు నంతరాయమగు టెంతయు శతుర్గిలు కోడెకాండర్గికుఁ. 38

క. ఱై లేదేఁగారణమున జాల మ్మొనరించి వెనుక జరగినచో నా
వ్యాలోలుఁ డదియుఁ దన కనుకూలించెడి జాలి యనుచుఁ గొండొకయెంచుఁ

ఉ. చిక్కినమేనితో వగపుచెందెడి డెందముతో స్వతఃపర్గిఁ
దక్కినమోముతోఁ దనదుదాపునకుఁ జను పుత్తుర్గిఁ దల్లి దా
మిక్కిలి గారవించి మునుమించిన దెంచక, పై నొకప్డు పెం
పెక్కినఫక్కి నీతి జనియింపఁ బ్రసంగ మొనర్చె నీగతిఁ. 39

చ. మను పెటు లైనను గృహము మోపిక నీకిఁకఁ గాలసంకే లో
టను దెలియంగదన్న! కడుఁడక్కరులఁ దరిఁజేరనీకు మ
న్న, నయముచందముఁ దెలిసి నాయనకుఁ యశ మబ్బఁజేయు మ
న్న, నెనరుగల్గు మన్న, ద్రవిణంబు వ్యయింపకు మన్న, వమ్ముగఁ. 40

ఉ. ఏపని కేడకేనియును నేగిన నయ్యెడ గేహవిస్మృతిఁ
గాఁపుర మాచరించు టది గాదు గదన్న, కళత్ర మెంతయుం
దాపము నందు దుష్కృతులఁ దారకుమన్న, యొకింత పూర్వులఁ
దాపసచర్యలఁ దలఁచి తద్గతి నిల్పఁగదన్న! మేటివై. 41

ఉ. వచ్చెడి ఱై తులఁ గని జవా బెవరిత్తురు? సాహుకార్లకు
న్నచ్చెడిరీతిఁ జెప్పఁదగు నాయకు లెవ్వరు? తండ్రినాఁడె తా

నిచ్చినసొమ్ము, ప్రచ్ఛకొను జెప్పరు? కోకెడివారి కప్పు లి
ప్పించుటడ్డా? యిక్కు...కేకనేగిన నక్కడ కాఁపుర మ్మిలా! ౪౨

తే. గీ. ఎన్నిజన్నమ్ములంజేసి? రెన్ని యుగ్ర
హారములు తెచ్చి చెంపఱి కన్నమిడిరి
భూము లందఱి కిచ్చిరి? పూర్వ
లందు గర్వ్యాయంబింతలేదు తుఁగుడుకు చనునె? ౪౩

తే. గీ. ఎట్లదర్శ్యాంబ ముందు నీవింటనుండి
తీసికొనిపోతి? వామీఁదఁ దీఁగెకతన
మరులఁబంపినయిదియెంత? యిట్టిగుడే, కు
మార! యిది యెల్ల నెయ్యెడ మణఁగిపోయె. ౪౪

ఉ. ఈగతిఁ జెల్లజేయ మన మెక్కడిలెక్క! భరాపురందరుల్
బోగములుగాకె? యీన్నృపులఁ జూచుటలేదె? యి దిట్టులుంచు మే
నాగు సహింతురా! సకలలక్షణముల్ గలభార్య యుండఁగా
బోగపుఁదొత్తులన్ మురగఁబోయెడి నీకత లాలకించుచున్.

ఊ. పల్సరమైనఁగాదు జనవంద్యుఁడు తండ్రి గతించి, నీకు నే
తత్సమయస్ఫుర్తి నిష్ఠమెయిఁ బార్చ్చటమాని యయోగ్యతాశినుల్
కుత్సితి లగ్గిబాతులకుఁ గూడనిచీడలు లంజెముండ లం
దుత్సుకతాధిరంబు గొనుటొప్పునె? కర్మము కాలిపోవఁగన్.

ఊ. నింటిని నీదుపెద్దలులు వీనుల సూచులు సూడినట్లు లే
యంటును సొంటు లేని కొల మక్కటి! గంగను గల్ప నిన్నుఁగై
కొంటిమే? కొంటె మొప్పెలను గూడుక గాడిదకేతి బోగపుం
గుంటలయిండ్లు దూఱెదవె? కూళఁడె, గోలఁడె, బేలవే సుతా!

కా. అన్నా! నైనఁటి బ్రౌందియంట విసికేయం టక్కటా! నీకు నీ
విన్నాణం బెటులబ్బెరా? ద్విజకులావిరుద్ధాతియున్ బానమున్
మున్నెచ్చో వినలేదు నీదుతలనే మున్నెన్ మహాపాప, ము
చ్చిన్నంబయ్యెఁ గులమ్ము నీకతన చీ! చీ! గోత్రవిధ్వంసకా!

చ. నయము భయమ్ము నెమ్మదికి నాఁటఁగ దల్లి యొనర్చుబోధ యా
మ్మెయి విని మోమువంచి పదిమిక్కిలి యుత్తరమీక "యెవ్వఁ డీ

ప్పయనములోని చెయ్యూలను బాయుక యియ్యోడఁ దెల్పె" నంచుఁ ప
ద్దయుఁ దనలోన సిగ్గిలు నుదాత్తుఁడులో మతియొందు మోదమునఁ. ౮౯

తే.గీ. అట్టు వినయంపుగనియయి యున్నచాఁ
పులకు సయితేములేని ముగ్ధఁ గాంచి
లోన నించుక చించించి లోలహృన్నయు
యుగుచు నాసతి దానిట్టు లనియెఁ బలికెఁ. ౯౦

చ. ఎఱుఁగక చేయుకార్యముల నేమి యుఁకేనియు నుద్విగ్నచి
త్తరితము వాయుపాంకే గురుగోషవిహీణి నంగ కెగి చ
క్కఁజుమెయిఁ చండిక్రికిం గతులు కల్పనచేసి పురమ్ముఁ జేరు శ
త్వరమును గాకమున్న యిటుసల్పుట యెప్పగునంచుఁ బల్కెఁఁ. ౯౧

చ. ఒపవిన సిగ్గడంప నిది యొక్క యుపాయము గన్న నంచు నో
ప్పిదముగఁ బల్లియాజ్ఞ గొని పెద్దలఁగొంచఁ బ నామె తోడుగా
నుపమలబుద్ధులక్ బనుప సాయముగాఁ గొని యాచఁజేగ న
మ్మదనహరాలయమ్ము పరమప్రథితార్థపురాశి గాశికిఁ. ౯౨

సీ. అడుగడ్డునకు వింతలై స్వాంతమును దన్ను డేవకేమ్ముల దీప్తు లాపహ్నిం
నిరుపర్కక్కలను నభోంతరము దాఁటిన మేటి మేడలసారు నిర్మిట్లుగొలుపు
నెటఁజూడ నచటనే యింత యాచ్ఛాదనంబును లేని లింగాల పొలుపు లెసఁగ
నాఅుశాస్త్రములు నభ్యసనంబు నొనరించు విద్యార్థి లెల్లెడ వేర్కొ నింప

తే.గీ. నెన్ని యో దేశములనుండి యేగుదెంచి
నట్టి తార్కిక జనము లెప్పట్టునఁదగ
నూతర్కిపట్టినగతిఁబోల్చు సురనది పరి
సరమునందొప్పుఁ గాశికాపురవరంబు. ౯౪

తే.గీ. ఎన్ని యో ఘట్టములు, నట్ట నెందఱెందఱ
రోమహాత్ములు సన్నాళ్యను లామహాను
భావులను గొల్చి జ్ఞానమ్ము వడయు నేస్తు
లెల్లయెడనొప్ప నప్పురం బింపు నింపు. ౯౫

శా. గంగాస్నానము నాచరించి పిదపం గాశీశు సేవించి మీఁ
దం గామారకల్పవృక్షు మగు తద్భార్యన్ విశాలాక్షి భ

క్తిం గేలోమ్మడించి మొక్కిక్కి మానవముఖాదిత్యార్చనల్ సల్పు పూ
తాంగుల్ వేలకువేలు వొల్తు రట నిత్యాబుక్ విముక్త్యర్థులై. ౫౩

ఉ. తాదృశమైన యప్సరముధన్యత నెవ్వఁడు సెప్పఁజాలు? బ్ర
హ్మాదులు లోకజాలము లయంబగునప్పుడుఁగూడ దాని గౌ
రీవయినుండు సాల మలరించి తదగ్రమునంగు నిల్పు నిం
కేదగు దాని సాటి? నుతియింపఁగఁ జెల్లదె కాశికాపురిక్! ౫౪

ఉ. ఆపురిఁజేరి యాతఁ డట నాచరణీయము నైనకృత్యముల్
నే పచరించి దానములు వేలకువేలుగ నిచ్చి భూమిచే
భాపలఁ గొందఱిక్ దనిపి పైగయకేగి యటిక్ బితృపిత్రా
శాపరిపూర్తిజేసి యట సాఁగి స్వదేశము వోనదెంచుచుక్. ౫౫

చ. తిరిగియుఁ గాశికేగి యట దేవళముల్ మఱికొన్ని చిత్రముల్
పరిపరిగాంచి గంగ నటఁ బట్టఁ బ్రయాగకు నేగి తత్సరి
త్సురసముఁబట్టి యప్సరిని సొంపగు కోటఁ గలట్టి మేటియ
బ్బురమలు సూచి యేగెఁ దనపోలికి నాప్తులతోడ వేడుకన్. ౫౬

తే.గీ. జనని కభిషేక మొనరించి సతియుఁ దాను
నమ్మహాగంగఁ బూజించి యుగణితముగ
విప్రులకు నన్నదానంబు విస్తరించి
తల్లి సంతసమంద నుదారుఁ డంత. ౫౭

శా. సంసారస్థితిఁ జక్కఁబెట్టుకొనుచున్ జాయన్ దగన్ జూచు చా
శంసాపాత్రిముగాఁ బ్రవర్తనము మెచ్చన్ జేయుచున్నంగ మీ
మాంసన్ జేయక తల్లి యాతనియెడన్ మర్యాద నీక్షించి "ప్ర
ధ్వంసప్రక్రియ తగ్గె" నంచుఁ దలఁచెన్ దత్త్వంబు నూహింపమిన్. ౫౮

ఉ. "అచ్చెలిఁజూచు టెట్లు? లీక నయ్యెడ కేగు నుపాయ మెద్ది? యే
యొచ్చెముచేసినన్ జనని యొప్పెడి?" నంచుఁ దలంచునంతలో
నచ్చపలాక్షి యయ్యెడకు నాత్మపురమ్మును వీడి మున్నె తా
వచ్చుటఁజేసి కమ్మఁ దగవ్రాసి తనంతన యంపె దూతికన్. ౫౯

ఉ. వచ్చిన దూతచేతి "కిదె వచ్చితి" నంచు లిఖించి యిచ్చి పో
నిచ్చి మనమ్మునన్ బెరుఁగు నిచ్ఛలు మోమునఁదోఁప నంతలో

హెచ్చెడి యుత్సుకత్వమున కెద్దియుఁ బారము గాక యేగెఁ దా
నచ్చపలాక్షిఁ జూడఁగ నుదారుఁడు లోన భయమ్ము గ్రిమ్మఁగన్.

ఉ. "ఉత్తరమైన(వాయ విది యుక్తమె? నీ" కని యింతి వల్కఁగో
నుత్తర మేమి చెప్పదు నహహా! మది నెంతటిశౌర్మి లేనిచో
నత్తరళాక్షి తాన యిటకై చనుదెంచునె? యెంతమూఢ మ
ప్పుత్తన! మంబహేతువునఁ బంకిలచిత్తుఁడనైతి నక్కటా! ౬౧

ఉ. అంబయుఁగాదు హేతువు రహస్యమునం దొకయుత్తరంబు నే
నంబుజనేత్రకున్ బనుప నాపె నివారణచేసెనే? నిమి
త్తం బిట వేఱుకా దొకస్వతంత్రత లేమియె; కాదు కాదు డెం
దం బదియేమొ! యెప్పనికిఁ దార్చిన నేగదు నాఁటనుండియున్. ౬౨

చ. కలికియె కారణంబిచటఁ గాఁదగు నత్తరళాక్షి వీడి నే
వెలికరుదెంచు టాదిగ నవీనవిధం బొడఁగూడె; నేమియుం
గలఁపదు చిత్త, మేమిటికతం బని చింత యొనర్పఁ దాను నం
దుల జొరఁబాఱి దిప్పటికిఁ దోఁచె నిజ మిమ్మది" యంచు నెంచుచున్. ౬౩

ఉ. నేరము సేయుమానవుఁడు నేతకడన్ జనుపోల్కి మోమునం
దీఱని దైన్యమున్ మఱి మదిన్ గడుభీతియుఁ గొంతలజ్జయున్
వారక తోఁప నచ్చటులవారిజలోచన యున్నచోటికిన్
దారి నుదారుఁ డట్లయగుఁ దన్వులపట్లఁ గృతాపరాధికిన్. ౬౪

క. నలుగడలుగాంచి పదపడి జలజముఖి వసించుగృహముచాయఁజని యటన్
గలకలికిఁ గాంచినంతన పులకలు గనుపట్టె మేను పొంపిరివోయెన్. ౬౫

చ. తనుఁ గని మాటలాడ దొకదండము వెట్టదు మోము నెత్తదా
వ్వనరుహనేత్రి యంచు మది వంత యొకింతయుఁగాంచ కల్లనం
ల్లనఁ బ్రియురాలి డగ్గటి విలాసగతిన్ జెకు గీఁటి మోము నె
త్తిన శతపత్రనేత్ర యొకతీరున నశ్రులు జాలువాఱఁగన్. ౬౬

ఉ. కొండొకనేపు నేర్పు మెయిఁ గొంతెతనమ్మున మిన్నకుండి "నీ
నిండతనంపుఁ జందమిది మేలుగనున్నది, యిట్టివాఁడనా!
నెండియు రేపె నత్తునని నెల్లినదే యొకసందు చేసి రా
కుండుట నీకుఁ జెల్లె నిటు లొండొరు లెప్పిరి నేర్తురే బళీ!... ౬౭

చ. ఇరువదియేండ్లపార్శ్వ మదియేగెడునంతకు నిన్నకుఁడి పై
"నరువదియేండ్లయప్డు చదు" వన్నటు లే నినుఁ గట్టికొంట యి
క్కఁరణి విచారమందుటకె కాక సుఖమ్మునకా? నిజమ్ముగాఁ
బాడుషులనమ్మువానినికిఁ బోక్కఁటదక్కఁ మఱొండు గల్గనే. ౬౦

మ. మఱు లేకీకరణమ్ము గాంచకయె, నమ్మన్నిమ్మికల్ చాలకో,
కుతుకంబుల్ నెఱవేఱికో, సిరులు లేకో యేదియో మూఁడియో,
సతికిఁ భర్తకు నర్థ దోక్కఁయెడ నీసఖ్యమ్ము చేకూఱు దు
ర్మతియై దానికి దైవ మెయ్యదియె సంపాదించుఁ బ్రోత్సాహమున్. ౬౧

చ. నినుఁ గనుఁగొంట కిక్కఁరణి నేనయి వచ్చితి నన్నమాట యే
వనితయు నేని మాకొలము వారలలో వినె నేని నట్లకుం
డునె! యెటనేని సానుల కిటుల్ చను టొప్పునె? దానికేని, ప్రీ
తినిగనఁజేసి తిట్లపుగుదెంచు శ్రమమ్మున కోర్చి యెమ్మెయిన్. ౬౨

ఊ. "లంజెగడా!" యటంచు మది లక్ష్యమొకింతయు లేని వీడితే
నిం జనుగాని యొక్కఁచెలినీతి యొకొక్కఁకపుక్కఁ నొప్పు "నీ
మంజులవాణి యిట్టి" దనుమాదిరి నిర్ణయ మాచరింప నం
క్కఁంజభవుండు నేరఁ డనఁగా నొకపాటి బొజ్జం గెఱుంగునే! ౬౩

చ. వెలచెలియై జనించి కనువేఁదుఱు చెందినపట్ల దానికిఁ
గలుగుట యబ్బురంబె పలుకష్టము,! లొడ్డ ననంగనేల? చం
చల మగు నాదు నెమ్మనముచందము నించ యొనస్తఁగాక యే
లలనలు గాంచిరో సుఖములఁ? వలపుల్ తలకెక్కఁపిమ్మటఁ" ౬౪

చ. అని పలుమాఱు దూఱు చెలియఁ దగుమాటలుసెప్పి కొంత సి
గ్గున కగు చెయ్యులఁ గొలిపి కొంత క్రమమ్మున సుపర్శన్నఁగా
నొనరించి నించు వేగ్మి దళుకొత్త "సఖీ! నినుఁ బాయు టాదిగా
మనమని యేమొకో! పనికిమాలిన దయ్యె నిజమ్ము నమ్మువిూ. ౬౫

ఊ. ఇంతియకాకయున్న నీఁక నేపని నేనియు మాను టొప్పఁగా
కింతిరొ! నీకు నుత్తరము నేనియు వార్యనె! యంత పందనే'
కంతునిసాక్షి నేఁడు నినుఁగాంచితి నెమ్మన మెప్పటట్లు ని
శ్చింతతగాంచె నింతయును సిద్ధము నమ్మిన నమ్మకుండినఁ. ౬౬

ఉ. వచ్చిన తత్ క్షణంబ మగువా! యలకాశికి నేగినాఁడఁ బై
నచ్చుగఁ యాత్రఁజేసికొని యక్కడనుండియు మొన్నవచ్చితిఁ
బచ్చనివింటిజోదుకృప వచ్చితి వంతన నీవు, యాత్రికుఁ
వచ్చెఁఘలంబు, నిక్కమిది వంచనసేయఁడు దైవమెవ్వరిన్. ౭౫

ఉ. ఈవును నేనునుం గలసి యియ్యెడ హాయిగ నుండవచ్చు నౌ
ఖ్యావహ మీపురంబు, మనకన్నియు మంచివెకాని తల్లిగా
రీవిధమొప్ప, దామె కిది యించుకయుఁ దెలియంగరాదు క్రో
పావిలయైనచో మనకు హాని ఘటించుట నిక్క మెమ్మెయిఁ. ౭౬

ఉ. కావున నీవు గోప్యగతిగా వసియింపుము నాదునామ మెం
దే వచియింపఁబోకు వచియించినమాత్రిన యేమిగాని యే
యేవిధికైన గోప్యగతియే కడుశ్రేయము, డాఁగునంచునుఁ
గేనల మెంచఁగూడ దపకీర్తియుఁ గీర్తియు రెండు నట్టివే. ౭౭

ఉ. పేరగుదాన వీవు కడుఁబెంపుగఁట్టిది మాకుటుంబ, మీ
కారణమై రహస్య మది గావలసెఁ మఱియొండురీతియే
నే రెటు సంచరించెదరో యేరికిఁ గావలె! నింతవీటిలో;
నూరనుగాని యిట్టిపురి నొక్కని కొక్కనిజోలి గల్గునే. ౭౮

క. మీపురము లొక్కపదియకా మాపురి విడఁదీసి కట్ట మానిని! దీనఁ
గాఁపురము సేయుఁగేస్తులు దాపునఁ గలవారిపేరె తా మెఱుఁగరునూ! ౭౯

తే.గీ. అట్టిసంగతిలో నిట కధికదూర
ముండు మావీధి, యియ్యెడనుండు నిన్ను
నెవఁడుగుర్తించి మాతల్లికెఱుఁగఁజెప్పు?
నట్లయిన భయమేలన, నదియు వినుము. ౮౦

ఉ. మీపురిలోన నే సఁబపు మిక్కుటపుం బను లట్టు లుంచు మే
యేపను లేను నీపడకయింట నొనర్చితి వాని నన్నిటిఁ
దాఁపక చెప్పినారెవరో, తల్లి కిదెక్కడివింత! జారతా
వ్యాపృతి తానయై జగముపై కరుగుఁ నిజ మింత కోమలీ." ౮౧

క. అనవుడు జలజాక్షియు బగ్గున మండిన వగిదిదోఁపఁ "గులవనితగ న
న్నును జూచెదనను టది యెల్లను బోయెనె? యెంతలోఁ గులటనైతిఁ గటా!

క. జారుఁడను దుర్వ్యశము పరనారుల జోరగతిఁ గూడు నాయకునకు నా
మారమణిఁ గొనిన నీయప కీరితి లేదిపుడు నీదుకృప వింటి నిటుల్.

క. ఏలంజె వచ్చుఁ? చానై వేలకువేల్ మైథులున్న వీటికి నీ కి
ల్లాల ననుకొంటి "గలదే రై" లను మల్లెనఁ దనకు రానేల? యిటుల్. 3౫

క. యోగినిగతిఁ గాలమ్మును నే గడపుచునుండ నీవు నేరుపు మై నన్
భోగినిగఁ జేసి చింతాభాగినిగాఁ జేయనుంటి పాడయితిఁ గటా! 3౬

తే.గీ. మొదిల మాతల్లిమాటల మోసపోక
పురుషసాంగత్యమున బుద్ధి పోవనీక
యుండ నామండ యొక్కనికొప్పఁజెప్పి
వాని నానాఁడ పోఁగొట్టి వ్రతముగొంటి. 3౭

ఉ. దానికి నంతరాయమయి దాపర మైతివి దానికేమి నా
మాన మెఱుంగకే కడుసుమాళమున దగునిన్నుఁజూచి మా
యానిధిగా గణింప కకటా! తుద కెందుకుఁగాని పందనై
బానిసతొత్తనై చెడితి భారము నీకయితిన్ వృథాగతిన్. 3౮

ఉ. ఎందుకు సృష్టిచేసెఁ బరమేశ్వరుఁ డీచెడుగుంగొలమ్మ్రి? పై
నరదమునఁ జందమున్ గలుగునట్లు లోనర్చుఁగ నేల? చేసెఁ బో
పందల కెల్ల విందొనరుపన్ విధియింపఁగ నేల? యూరకే
కుందఁగఁజేసి యిక్కరణిఁ గుత్తుక గోయఁగ నేల? యక్కటా. 3౯

ఉ. అందమునఁ జందముం గనియె యాదరము న్నిజమంచు నమ్మియో
వందలు వేలు నీయఁదగు వాఁడనియో యొక మాయకానికిన్
డెందము నమ్మి వానికిఁ గడిందిగఁ బ్రాణయము ధారవోసి యం
తం దనువీడ నేడ్చెడి యనాథకులమ్మునఁ బుట్టఁ జెల్లునే?

ఉ. కలుగుట దుర్లభం బొకఁడుకల్గినఁ బెద్దరహస్య మందుకున్
దలరక యొప్పుకొన్నఁ దుదిదాఁకను నెగ్గదు వానిచెల్మి యే
వెలఁచెలియేని యొక్కయెడఁ బ్రీతియొనర్చుట తప్పిదంబు పం
దలయిన్నఁ దప్పనొండుగతితన్వులు దీన జనింతు రొప్పునే. 4౦

చ. కలిమిని లేమి నొక్కగతి గారవముగ బచరించుచుగ దళ
త్తళ గల జవ్వనమ్ము దిగఁ దార్చిన పిమ్మటనేనిఁ బూర్వపుం
జెలిమి యొకించుకేని యొడసేయని నెమ్మిటి గల్గునింతి కం
జలి యొసరింప నొప్పు దివిషత్పతి యుంచిన నానయేనియున్. 49

సీ. తగినసంతాన మ్మొదయమంద "నాయనా!" యని పాఁ లెవ్వాసి ననఁగవలయు?
అన్నదమ్ములు గౌరవార్హా లుండిన వారు తల లేమనంచు నెత్తఁగవలయు?
తనుఁ గన్నతండ్రి యుత్తముఁడేని యతని మొగ మ్మేమిగతినిదాఁగాంచవలయు?
ఏదేని శుభకార్య మేతేర నెవనితోఁ గాఁక్షమైఁ బీత మెక్కఁగవలయు?

తే.గీ. నక్కటా! తాను బొడగు లట్లులుండ
వెనుకముండటివారల వెలికిఁ దార్చు
రోఁపెలందుల పుట్టువుల్ నోఁతగావె
యెఱుఁగనేర రీయర్థమ్ము హీనమతులు. 50

ఊ. అట్టికులమ్మునం దెటులనైన మఱేమి పురాకృతమ్మునఁ
బుట్టినదానికిఁ బగపఁ బూనిన లాభము గల్గఁబోదు, తాఁ
గట్టినకర్మముల్ కుడుపుగాంచక తీఱునె? యిప్పుడేని యీ
గుట్టు నెఱింగి యొక్కొరునిఁ గూడి దినమ్ములు పుచ్చఁజెల్లదే? 51

ఊ. ఒక్కనిఁగూడి కోఁపురము నొప్పుగఁజేసెడి చానపొందు లే
ఫక్కని జారుఁడన్న దురుపదర్శిముగ గలిగించు, వింటి నీ
చక్కనిగాక సర్వజనసమ్మతమై మళయాళమందుఁ బే
రెక్కిడి నగ్రజాతులకు హీనకులాంగనతోడి కూటముల్. 52

ఊ. కావున నన్ను జారగతిగాఁ గయికొందువయేని నొల్ల "భా
ర్యావిధిఁ జూచుకో" మ్మనుచు నప్పుడచెప్పె మదంబ, దానికి
న్నీవెటు లొప్పికొంటి? వదినేఁడిటులఁ గికురింతెగే? మాకొలం
బేపగ దైన మాసరణి యేపము సైఁప దదెన్నిభంగులఁ." 53

క. అనవుడు నుదారుఁడచ్చెలి కను "నే లోకోక్తి నంటి, నది నీకింతన్
మనము నలయించెనే! యే మని భార్యఁగ నిన్నుఁ జూడననుకొంటి? చెలీ. 54

ఊ. చక్కఁదనమ్ము లేదొ? గుణసంపద లేదొ? వయస్సు లేదొ? బల్
తక్కలమారిగావొ? వివిధమ్ముగు విద్దెలు లేవొ? నినుఁ

జిక్కని కాంగిటన్ జనన్ చేసినపిమ్మట భార్య గీర్యయున్
మక్కువనాన్ నె? యేల యనుమానము? మానసు మానినీమణీ. ౯౭

ఉ. నమ్మువుగాని నీవు మదినాటినదాదిగ భార్యఁ జూడఁగా
నెమ్మది నమ్మితిం గనదు నేరము, లూరక తోఁచు దానిపై
నెమ్మది యుఁ బూచు నీగుణములేకద! యింతకు కారణమ్ము, నీ
సొమ్మనుకొమ్మి నన్నును దిగ్భుద్ధిగ మాటలు వేయు నేటికిన్. ౬౮

గీ. విప్రులకు నాల్గుజాతుల నెలఁదులందుఁ
గలదు స్వాతంత్ర్య మది నేఁటి కలియుగమునఁ
గాదనుచుఁ గొంద అడ్డిరిగాని యింత
మాత్రమునఁ బోయెనే? పూర్వమతము సకియ. ౯౯

సీ. బ్రాహ్మణుఁడైపుట్టి పరమచండాలితో సంసారియైన విశ్వాసి యొకఁడు
నుగుర ముక జంపినమండమోపిని గట్టికొని గృహస్థయిన నుగుణుఁ డొకండు
ఐకమత్యమున కియ్యవి ముప్పనుచుఁ గులాచారములో వదలినజాణ యొకఁడు
"ఏంగాళిచిప్పకు వెండిగిన్నెకు భేదమున్నదే!" యనియెడి యోగ్యుఁడొకఁడు

తే. గీ. పీరలేకద సభలలోఁ బెద్ద లిపుడు!
మనకు మర్యాద పీరలేమని యొనర్పఁ?
కింతకును పర్యవసితున కెవనితోడ
నేమిపని? వెలి యూతని నేమి సేయు? ౧౦౦

చ. జనని గతించుదాఁక నొకచందమునన్ జననిమ్ము; మోద ని
న్నును స్వగృహమ్మునం నిడుచు నూతనబుద్ధి యొకింతలేక నా
జన మటియెల్ల నీకు నుపచారము సల్పెడు నట్లొనర్తు; న
న్ననియెడి వాఁడొకండు గలఁడా! మటి తల్లి కొకింత జంకెదన్. ౧౦౧

ఉ. దాఁపఁగనేల? విన్మ్రి, మును తండ్రి గతించెడువేళ ద్రవ్యమున్
జూపి మదంబతో "నిది త్రిశుద్ధిగ నీ మరణంపువేళ నీ
వీపసివాని కిమ్మిచట నించుకయేని వ్యయింప కందులో
నోపినమాత్రముం గలిప యుచ్చగతిన్ బొనరింపఁగాఁదగున్. ౧౦౨

తే. గీ. యౌవనము ధనసంపద యాధిపత్య
మవల నవివేక మియ్యఖి యడఁచు నొక్క-

టొక్కటియె మానవుని నివియొకట నన్ని
యునుబొసఁగెనేనిఁ జెప్ప నేముండు సాధ్వి! ౧౦౩

చ. నవనవయౌవనుండయిన నందనుఁ డొప్పుగఁ బ్రాఁగి చల్లనా
ది వెలయుపాలసంగి నొకకేతికి వచ్చెడునన్క జాగసూ
కవిధిని సర్వముం బయినిగాంచుచు దివ్యము చేతి తక్క పై
వ్యవహృతిశాలి యైనయపు డంతయుఁ వానికిఁ జెంపఁజేయుమో." ౧౦౪

చ. అని పలునీతులఁ దెలిపి యూపెకు సర్వము నప్పగించెఁ; గా
వున మన కామెసమ్మతిని బూనకచెల్లదు; దానఁజేసి నీ
న్ననిచెద వేఱుగాఁ, బిదప నోపిక వెట్టితివేని యెల్లరఁ
బనిఁగొనుదానవై మెలఁగవచ్చును బొచ్చెములేనితీరునఁ. ౧౦౫

చ. అనవుడు నవ్వోలఁది యను "నక్కట, యెందుఁకింతసోఁకి? నీ
జనని శతాబ్దముల్ సుఖవశమ్మున నుండెడుఁగాక, నీషనం
బును సుఖముండుఁగాక, నను మోసముచేయక భార్యగాఁగఁ జే
కొను టది చాలు; వచ్చెఁ బదికోటులు దానన నిక్కమింతయున్. ౧౦౬

చ. ధనము గడించియుంచి యది తాము గతించెడివేళ నెవ్వరే
నినిఁ గొనిపోయిరే? జగతి నీతి యనీతియుఁ గీర్త్యకీర్తులున్
దనచనువేళ వెంటఁబడుఁ దక్కినదంతయు దూరదూరమై
పనుపడు; దీనికేమి, పదిపాళ్ళులు నీకృప గాఁచఁగల్గితిన్. ౧౦౭

ఉ. పిన్నటనాఁటనుండి కడుఁజెంకెతనమ్మున నుంటకాని మా
కన్నెలఁబోలె నెల్లరకుఁ గాళ్లకు బ్రమొక్కఁడి దానఁగాను; నా
మున్నరికంబు సాగుటకు మూలమవై ననుఁగొంటివీవు; లే
కున్న మఱేమిలే ధనము, లుల్లము చల్లఁబడె న్నిజమ్ముగన్. ౧౦౮

ఉ. ఏమనఁ, దెల్పుదాన విను మే మొడ లీకొలమందుఁ బుట్టలే;
దేమనుజుండు నన్గనెనొ యెవ్వఁతె తల్లియొ యే నెఱుంగ న
న్నే మెయిఁ దాను గైకొనెనొ! యియ్యది పెంచియుఁ బెద్దఁజేసి బల్
నేమము లోలి నేర్పుఁ; గులనీతికిఁ దావలమై చెలఁగఁగన్. ౧౦౯

క. ఆనీతులు నామది కిం
తేనిం జొఱఁబాఱు; వేగతిన్నేర్చును? చి
క్కై నెగడనిపక్షికి భా
షానియతి న్నేర్పరీ, గులము ఘను మఖ్యంబై. ౧౧౦

క. సంగీతము సాహిత్యమ్మ్రం గొమరగు నభినయమ్ము ముగుదలకెల్లన్
సంగతములగుట నాకుఁ బొసంగుఁ దగుపాటిపర్జి జగదీశుకృపఁ.

ఉ. ఇంతకు నాకొలమ్ము మొద లెయ్యెదియో వినసేతిఁ బల్లితోఁ
బంతము వట్టికోరినను "బ్రాహ్మణకన్య" పటంచుఁ బల్కఁ; నే
వింత విధమ్మున న్నను వివేకవిహీన మదంబ గాంచి ని
శ్చింత మెయిఁ ద్యజించెనో, యిసీ! పడుపుంగొల మాశ్రయించితిఁ.

ఉ. కోపముఁచ్చు మీకనుచుఁ గొంకక పల్కెద మీకొలమ్మునం
దేపగుచున్న దీయధమవృత్తి యదేమనఁ, బెద్దవృద్ధు తా
నేపసిపాపనో ధనమునిచ్చి కొనుఁ గనునంత మృత్యు, వా
పాపిని మమ్మ్రఁబోఁటుల నపారముగాఁగని యిట్లొనర్చెడిఁ. ౧౩

శా. పోనీ, స్త్రీలు పునర్వినాహమునకుఁ బోరామి వాదించు వి
జ్ఞానుల్ పండితు లేమిపాపమొ! ఛనాశఁ గూఁతు వృద్ధాహ్మఁడో
వానిఁ జేర్చునపాతుర్ఁ 'గూడ' దన; రవ్వాఁడిచ్చు ననోన్నదఁ
లానం దమ్మ్రమెయిఁ భుజింతు రిది యన్యాయమ్ము గాకుండునే. ౧౧౪

శా. కన్యావిక్రయ మాఁగలేని యల విజ్ఞానుల్ పుఁజేమంచుఁ దా
మన్యాయమ్మ్రగ స్త్రీ పునఃపరిణయవ్యాపార మాఁపంగ వే
డ్క నోజింతురు! రెండునుం దగనివే కాఁబట్టి యందొక్కటఁ
మాన్యత్వమ్మ్ర మఱొక్కటఁ దొఁసగ దేమాడ్కిఁ బొసంగింతుగో.

మ. పతితోఁ గొండొకకాలముఁ సుఖములఁ బ్రాపించి పై వాఁడు వో
వుతటిఁ మేటివిరక్తిమై సకలమా భోగమ్ములఁ వీడి బో
డితలఁ దాల్చి యతిస్థితిఁ గనుట పాటింపఁ దగుఁ గాని చి
న్నతనమ్మందన నాలుగేఁడులపుడేనా, యిట్టివై రాగ్యముల్? ౧౧౬

ఉ. అట్టివయస్సునఁ విధవయై యది యించు కెఱుంగనప్పు డా
బొట్టెను గాంచి కొంద "తీది పూర్వమునం దిటు పెట్టిపుట్టె" నం
చెట్టులొ పల్కఁదుర్; మతి యదే పయి నొక్కనిఁ గట్టుకొన్న నాఁ
డిట్టులు పల్కఁరాఁబో? యపు డెక్కడికేగెఁ బురాకృతం బహో! ౧౧౭

తే.గీ. స్త్రీపునఃపరిణయములు సేయవలయు
నంచుఁ దర్కింపఁగాని యీన్యాయబలము లైన

బాలవిధవలపట్లనా, పండితులకుఁ
గల్గు పాండిత్యమెల్లఁ జక్కఁగనడపచుట! ౧౦౯

శా. సంజక్ మొక్కిరు కాళ్ళనేఁ గడుగఁ శౌచం బటుండంగ లో
నం జంకర్ మన మిట్టులుంటి మిది యంతర్వాణు లీక్షించిరే
నిం జాలక్ వెలియా నటించు నొకనిన్ వారి వారింప రి
క్కిం బాత్తుల్ తమధర్మశాస్త్రములకుక్ గన్నట్టి రెప్పట్టునన్. ౧౧౮

ఉ. మాలల నంటుకోని జనమాన్యులు, త్రుంపుర్లు చేసి తెచ్చు భ
క్ష్యాలు భుజింపనట్టి గుణగణ్యులు, మీకులమందు నేఁడు లే;
రీలలి సంచరించు ఘనులెల్లరుఁ బంక్తి కి నప్పు లై పతుల్
గూలఁగఁ బెండ్లిచేసికొను కోమలు లాట్టు లనర్హా లౌదురో! ౧౨౦

శా. ఆయాస్కూళ్ళను బండితుల్ గలరుగా! యందెందు విద్యార్థు లే
మీ యేర్పాటుగ నుండిరే? యచట లేరే? దుర్కులున్ మాలలుక్
సీ! యీయెల్లర కందు వేదమయినన్ జెప్పంగఁ దామెప్పు వి
ద్యాయత్తుల్ కులవంతు లై విధవ పెండ్లాడక్ గులంబూడెనే? ౧౨౧

ఉ. కావున నేను నీపిదపకాలమునందలి విప్రజాతిలోఁ
బావనురాలనై మెలఁగవచ్చును సంశయమేల? భార్యగా
నీవు పరిగ్రహించుటకు, నీతులు జాతులు నానకట్టకుక్
గావలెఁ బూర్వమం,దిపుడు కైకొనువారెవ రాపద్విచారముల్?

తే.గీ. ఎవరు పూర్వపుటాచార మెఱుఁగువారొ
వారలకు శాస్త్ర ముత్తరవాది యిచటఁ
దక్కువారల కీజోలి తగుల దెవ్వ
రేని నడిగిన నోరెత్త రిట్టులనిన."

ఉ. నావుడు నవ్వి "మాకొలమునంగల వైఖరు లిట్టులుండుటక్
నీ పిటు లగటి తప్పిదమె? నీచులి మాన్యత గాంచఁబట్టి యా
యీవిధు లిట్టు లయ్యెఁ; నిదియే మన పూర్వపుఁగాలమైనచోఁ
బావనపుం గొలమ్ము లిటుపాడయినన్ బుధు లూరకుందురే! ౧౨౪

మ. సరసంబౌగతిఁ బట్కతీవు బలవత్సన్న్యాస మన్నట్లు ని
ష్ఠురమా జ్ఞవ్యనమందుఁ గాంతలకు నెట్లుల్ గూడు వైరాగ్య? మె

వ్వరికో జంకి యొనర్చు నేమములు నిల్వ న్నేర్చునే? జన్మమే
బరువైతోఁచెడు భర్తలేనిసతికిఁ, బైమాట లింకేటికిఁ. ౧౨౪

మ. పతివోవఁ బలవద్గతిఁ సతిని దద్భర్తృంగమందుంచి వే
చితి నంటించెడు ఘోరప్రంగృతిని వాసిఁ గట్టిపెట్టెఁబి గె
మతిమంతుల్, తగవార లియ్యబలలఁ "బాల్యమ్మునందే వివా
హితలం జేయఁగరాదటం" చనిన నీహీనస్థితుల్ తగ్గెడిఁ. ౧౨౫

మ. "పదిరోఁడుల్ చనువిూఁదఁ జేయఁదగు నాపై రెండు నాఁటంగరా
దిదివో! స్త్రీలకుఁ బెండ్లికిం దతి" యటం చేర్పాటు గావించుచో
ముదితల్ వృద్ధుల ఁ బెండ్లియాడుటలు తప్పుఁ; గానిచోఁ దగ్గుఁ దొం
బదిపాళ్ళీ దురుపద్రవం, బదియు విద్వత్సమ్మతిఁ గాఁదగున్. ౧౨౬

తే. గీ. ఈడువచ్చినకన్నియ నెవ్వఁడేని
వృద్ధునకు నమ్మఁజూప నెవ్విధినిసాగు?
నక్కటా! యెన్నివృత్తులో యననినుండఁ
బంద లీప్పత్తికథన జీవనముగొందుఁ. ౧౨౭

తే. గీ. అప్పుదీక్షితు లొక్కప్పు డాత్మజాత
కిట్టి దురవస్థగల్గఁ దానెఱుకకల్మి
స్త్రీపునఃపరిణయములు సేయఁబూని
యూను వెనుకదీసెనఁట తల్లి యొప్పకునికి. ౧౨౮

ఉ. అప్పటికాలమందు నెటులైనను నిప్పటి విప్రజాతికిఁ
దప్పని దోఁచ దిప్పని, వృథాగతి వారలగోడు వోసికో
నొప్పుటకన్నఁ బండితుల కొండొకదోసము లేదు; పెక్కులౌ
తప్పుల కొప్పి యీయొకటి తాము సహింప రదేమి పాపమో! ౧౩౦

తే. గీ. అరయఁగాలేక మిము నెలయ్యాఁడటందుఁ
గాని యీయర్థమది నేఁటికాలమందు
దివ్యమిడి పెండ్లియాడిన ధన్యతమల
భార్యలకు నెల్లఁ జెల్లఁగావచ్చుఁగాదె. ౧౩౧

సాంకర్యమ్ము తటస్థమానసుచు విశ్వస్తావివాహమ్ము వి
ద్వాంసుల్ పెద్దలు గాదటం చవిరి సత్యంబే, యిదొక్కండె యీ

పంకంబున్ ఘటియించుచో నిటులనక్ బాగౌ; దనంతక్ జగం
బింకం బాఁపెడిపట్ల నీనియమ మిం దెవ్వాఁడు పాటించెడిక్. ౦౩౨

ఉ. భూతి మొగమ్మునంగలుగు పుణ్యుఁడు ప్రొద్దుట స్నానసంధ్యలక్
జేతము జొన్ను వైదికపుఁ జెయ్వులమానిసి నూటి కొక్కఁడే
నీతఱిఁ గానరాఁ, జిపు డివేటికిఁ? బూర్వపుగాథలేల? వి
ద్వాతిశయంబు మాని బుధు లందఱు దీనికి నొప్పరాదొకో. ౦౩౩

శా. వ్యాసాదుల్ బుషులై నిజమ్ము లయి తద్వాక్కుల్ భవిష్యద్గతిక్
బూసక్ గ్రుచ్చినకీతిఁ జెప్పుటదియుక్ బోకుండి యాకార! వీ
రే సారజ్ఞులు? వీరికయ్యెడల లేనేలేదు విశ్వాస, మీ
యీ సచ్ఛాస్త్ర మెటు లుండు? భ్రిష్టులగుటారే తన్మతోద్ధారకుల్." ౦౩౪

తే. గీ. అనుచు నాయాయిగోష్ఠిని నతఁడు నదియుఁ
గొంతతడవు వాదమ్ము దమంత సల్పి
"మనకు నీగొడవేటికే? ఘనులు దీని
విందు" రని విరమించి పై వేడ్కఁ దనర. ౦౩౫

తే. గీ. తమకు ననుగుణమైన వర్తనలఁ గొంత
తడవు గడపి యామోద నుదారుఁ డింటి
కరిగి పర్యితిదిన మీరీతి నతిరహస్య
మైనగతి దానిపొందు దా నందుచుండె. ౦౩౬

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బైన పాణిగృహీతయందుఁ
జతుర్థాశ్వాసము.

పాణిగృహీత

పంచమాశ్వాసము

సరసాంతఃకరణా! సు
స్థిరగానాభరణ! నిత్యచింతితభగవ
చ్చరణ! కవితాదరణ! సురు
చిరవితరణ! కీర్తికామ సీతారామా!

తే.గీ. అవధరింపు మనంతరం బట్లు కొంత
కాలము రహస్యవర్తన గలుగుమోఁద
వారినోటను మటియు నవ్వారినోటఁ
బల్లి యెల్లసంగతి విని తల్లడిల్లి. ౧

మ. అకటా! పుట్టినరోగముఁ మొదటనే యంతమ్ము గావించి పు
త్రకు యోగ్యం బొనరించి నాననుచుఁ జేతంబందు నూహించి యీ
సకలమ్ముఁ వెసఁ జేతికిచ్చితి నిసీ! చండాలుఁడై వీఁడు దు
ష్టకృతిఁ మానఁడు సైఁచు కెట్లు లీక? నింటఁ వంట లే విప్పసుల్. ౩

తే.గీ. వేదశాస్త్రమ్ములందు వివేకులైన
రాజమణుల మెప్పించి మర్యాద మిగుల
నార్జనముచేసి రీయగ్రహారములను
బూర్వ లివి పీనికతమున బూఁదిఁగలియు. ౪

వ. అని చింతించి యొక్కనాఁటి భోజనసమయమ్మున కొమరున కిట్లను.

శా. అన్నా! చిన్నతనమ్ము నుండియును సంధ్యావందనాసక్తి నీ
కెన్నంగాఁ గడునెక్కు డివ్వుగుది తా నేమయ్యెఁ? బ్రాహ్మణ్యపుం

జెన్నే ని న్వీడుచున్న దేమిగతి? నీచెయ్యిల్ వినఁ గొత్తలై
నన్నుఁ గాల్చుచునున్న విట్టిపనులుఁ నాయంబె? నీబోఁటికిఁ. ౪

చ. ఎఱిఁగి యెఱుంగకో, మొదట నేఁపగ్రఁ గార్యము సల్పితీవు పైఁ
దిరిగియు శుద్ధిఁబొందితి సతీమణియౌ కులకాంతయుండ నె
ఱ్ఱటికమునూని యప్పుడుపుబిత్తరి నిత్తఱి గుత్తగొందువా?
సిరిగల కొంపకుఁ గలిగెఁ జేటిఁక మాటలు వేయునేటికిఁ. ౫

ఊ. ఎవ్వరిఁ బంపినా వచటి కీచ్చెడుముండకునై తసంతఁ దా
నెవ్వగవచ్చు? "నెయ్యెడల కెందుల కేగెదో?" యంచు నెంచితిఁ
అవ్వగదా, దినమ్మునన రాతిరి చెయ్యిలై! సీమవర్తనల్
నవ్వరె యెవ్వరేనియు? వినాయకుఁ జేసినఁ గోఁతి యయ్యెనే! ౭

క. ఏమేమి నగలు నాణెము లామాదిగముండ కిడితి? హాహాకారా!
సీ! మూర్ఖ! నిన్ను నీపయి నేమియెనర్చినను బాప మించుక గలదే?" ౯

క. అని యేమేమో యెఱుఁ లుడికినగతి కనుగుణముగాఁగఁ గెరలి పలికినఁ
దనుఁగానియట్లు వినియును వననిగతిఁ జెవి నొకింత పెట్టక యతఁడుఁ.

ఆ.వె. భయముడీఁ పట్టుపగలును రేయును
దాని యింటనుంటఁ దక్కఁ నన్య
మించుకయును లేక యిల్లాలి మాటయే
తలఁపకున్నఁ దల్లి తల్లడిల్లి. ౧౦

తే.గీ. "అంతకంతకు మొరడయ్యె నహహా! వీఁడు
భార్యఁజూడఁడు వ్యవహారపరతఁగాంచఁ
డేమిగతి?" యని యెంచి తా నేమియనక
తగినవారిచేఁ జెప్పింపఁ దలఁచె నపుడు. ౧౧

చ. అరమరలేక యింటివ్యవహారము లన్నియుఁ జక్కఁబెట్టుచుఁ
జిరముననుండి స్వీయగృహసీమకు నాశ్రితుఁడైన యోగ్య నో
క్కరుఁ గని "పుత్రి నీతిపరుఁగా నొనరింపు" మటన్న నాతఁ డు
ద్ధురమతి యొక్కనాఁ డతనితోఁ దగ మంతనమందు నిట్లనుఁ. ౧౨

ము. కులవిధ్వంసకమైన కార్యము వివేకుల్ సేయఁగాఁ బోరుగా!
కులమన్నఁ, గులమా, ద్విజాతి! యది చేకూరఁ బళంబే? తదు

జ్వలతక్ బార్హిణ్యనిభాగధేయమున సంపాదించి పార్యంపు దు
శ్చలముంబూని యనిోగతిం బడు టిదే చందంబు? నీబోంటికిక్. ౧౩

ఉ. మన్నములక్ బొనరుర్చటో! విశాలయశమ్ము గణించుటో! సదా
మన్ననకెక్కు పండితుల మన్పటో! చుట్టుల నాదరించుటో!
పిన్నదనమ్ము రాదె? సువివేకము పోదె? పురాకృతంపు భా
గ్యోన్నతి మన్ను గాదె? యిటు లుంపుడుకత్తెలఁ గూడఁ బాడియే. ౧౪

సీ. ముక్తికామినితోడ ముచ్చటించిరిగాని నెలనెలందులఁ గాంచి కులుకరైరి
ఉపనిషత్కాంతల నుంచుకొనిరిగాని పడుపుతొత్తుల యాసఁ బొరలరైరి
సాహితీసతితోడ సరసమాడిరిగాని కులవిహీనలఁ జేరఁ దలఁపరైరి
కీర్తిభామినులకు మూర్తినిచ్చిరిగాని గుత్తలంజెలపొందు గోరరైరి

తే.గీ. తరతరమ్ములనుండి యిందనుక మీ కొ
లమ్మువారలు నేఁటి కీలలనకతనఁ
గొలమునకు నీకు నిహపరమ్ములకు నొక్క-
రెట్టఁజెడఁదగినంత యిక్కట్టువచ్చె. ౧౫

తే. గీ. ఇహమునం దట్టులుండ మీయింటిపూర్వ
లసూ! పరమున నేని వారాంగనాజ
నమ్మునకు నేపపడియె జన్నములు కోర్కె-
యించుకయులేక చేయుట యీవు వినవె? ౧౬

ఉ. నీవెకజాతిలోఁ బుడమి వారనికల్మికి నెల్లనై యని
శ్వేదమనమ్మునో నిటు వివేకము దక్కి కళత్రయావన
శ్రీదిగులొందఁ జాటు నెలచేడియ నుంచెడి నిన్ను బోంటికిఁ
మాదిరిసేయ నీ భువనమండలి నొండొకఁ డుండఁ బోలునే? ౧౭

మ. తిరుగుబోతులు లేరె! వారిఁ గనియుఁ ధీజాడ్యమే లేనిచో
నరుఁడెవ్వాఁడిల వాగకామినుల సౌందర్యమ్ము నాసించు? నీ
పరుషం బెట్లగు? నేఁటి నీసతత కేపార్జ్ఞుండు లోఁగుండఁడే? డొ
ప్పరికింపందగునే? కనుంగొనుచు మీప్రాపందు మాబోంట్లకుఁ. ౧౮

శా. దారిద్ర్యమ్ము జనించు, మై సిరి వృథా దైన్యమ్ము పాలౌ, సదా
చారం బాఱడియౌ, యళమ్ము మొదలే సన్న్యాసముం గాంచు, సం

సారంబెంతయు నాఁటు, నెల్లెడల నిస్సారత్వమే తోఁచు, నీ
వారస్త్రీసురతప్రశంస దగునే? వర్ధిల్లు సంసారికిన్. ౮౯

క. అని యేమేమో తా నేర్చిన విధమున బోధనేయఁ జెవినిడక యతం
డనయము ననయంపుఁ బ్రవర్తన మానఁడ వీఁ డలమనము తరమే త్రిప్పన్? ౯౦

వ. ఇట్లు పలువురు చెప్పందొడంగుటయు.

మ. ఇదిగాఁడంచు మనమ్మునం దలఁచి యయ్యేణాక్షితోఁ "గార్యము
ట్టిది" యంచున్ దగఁదెల్పి "మంచి" దనుడున్ డెందమ్ము వొంగాఁ జొ
క్కఁదినం బాపురి వీడి యిర్వురును దుర్గాపట్టణం బేగుదెం
చి దిగుల్ దక్కి యటన్ వసించిరి ఘనశ్రీ మించు సౌఖ్యమ్మునన్. ౯౧

ఉ. ఆపురి వీరి పూర్వులకు నాకరమూటను దండ్రి యచ్చోటన్
గాఁపుర మాచరింపఁ దగఁ గట్టెను సౌధము, దానిలోనఁ బా
నీపురుషోత్తముండు వెలయింతి నొకర్తుక నుంచెఁ; జచ్చెఁగా
కాపురుషుండు సైఁపఁగలఁడా? యిది దాఁగనులారఁ గాంచియున్. ౯౨

ఉ. జ్ఞాతులుఁ దక్కుఁబందుగులుఁ గాంచి "యహా! యిది యేమివింత! దు
ర్నీతి సహింపఁగా వశమె? నేరుపుమై మరలింత" మంచుఁ బో
నాతఁడు వారి వచ్చుటకె యాజ్ఞనొసంగఁడు లజ్జ పుట్టకు
న్నే! తగు బంధువర్గ "మిహిహీ!" యని యగ్గిమునంద నవ్వినన్. ౯౩

ఉ. నవ్వుదు రెల్లవా రని మనమ్మునఁ దా నెఱుఁగండొ? యెక్కుఁడొ
అవ్వకు నాకరంబగుట పాణిగ్రహతపం దగదం చెఱుంగఁడొ?
యవ్వకుఁగాక భార్యకును నంతకుమున్నె పరుండునై బుధుల్
ప్రువ్వగఁ దిట్ట దుశ్చరిత రోయని యాయన నేమనన్ దగున్. ౯౪

శా. ఆనీటున్ వెడగుంబొజుంగు భవనమ్మం దెల్లెడన్ గాయనీ
గానానూన రసమ్ములా! యభినయత్కాంతా వినోదమ్ములా!
నూనాస్థాగమ చర్చలా! మిగుల మెచ్చుంగల్గఁగాఁజేయు లా
స్థానందానుభవమ్ములా! యెలయు నీయూహేళనా కెప్పుడున్. ౯౫

ఉ. తిట్టఁగనిమ్ము తల్లి, సుదతీమణి బోరున నేడ్వనిమ్ము, బల్
అట్టు జనింపనిమ్ము, ధనరాసులు గవ్వలుగాఁ జెల్లని

వట్టి యఖండ సౌఖ్యముల నందుచుఁ గష్టమెఱుంగనట్టి యా
పుట్టువుకన్న మిన్నయగు ముక్తి విరక్తి యొసంగ నేర్చునే? ౨౬

శా. ఇచ్చుక మడ్డిలగొట్టువారలకుఁ, దా నిచ్చుక ఒగక బాడుచోఁ
గాచ్చెంబింతయులేని స్నేహితులకుక బూఁబోండ్లరో యిచ్చు; రా
నిచ్చుక బంధకికి నెంతమంది నయినక, పీక్షింపఁ డావంతయే
నిచ్చక "ఖర్చిది యాయమింత" యని, వాఁ డేమింకఁ గానుండెనో? ౨౭

ఉ. తల్లికిఁ జిక్కు దర్పిష్య మది చక్క సమస్తము నాలుగేండ్లలో
డొల్లఁగఁజేసి యాపయిఁ గడున్ విలుసై తగు నగ్రిహారపుం
బల్లల సైస్తు' చాల కవి బంధకమునుంచి ఋణమ్ముఁజేసి తాఁ
జెల్లఁగఁజేయుఁ బల్కగల జేతికి నెమ్మొక యింత యుండమిక. ౨౮

తే. గీ. తనచపంక్తని నన్నసత్రిమ్ము బరుగఁ
గామసత్రమ్ము గణికలకడఁ జెలంగ
నయ్యుదారునిఁ గొల్చుచు నెయ్యురెంప
నెంపతో సోమరులు కొల్తురెసక మెసఁగ. ౨౯

ఉ. గాయనగాయనీమణు లొకానొక వేళను బాయకుండుటక
జేయని చేరికై యతని చేతికి నాటనెలందివోలెఁ దా
హాయిగ జంత్రిపుం గల యొయ్యయూర మెసంగఁ బొసంగి లొంగె నా
తీయఁదనంబు మెచ్చు వెనుదీయక గాయకుఁ డెట్టిఁడేనియుక. ౩౦

తే.గీ. గాయకుఁడు వచ్చెనేని యక్కలికిదాను
శిష్యభావమ్ము నైకొని జెలిమికలిమి
దానఁగలుగు విశేషముల్ తగినకొలఁది
నార్జనముచేసి కాని యయ్యునఘు విడరు. ౩౧

క. దాతృత్వమ్మున మించియుక మిగుల విద్యాసక్తి రాణించియుక
మాతృద్వేషము దారదూరగతియుక మాన్యేతరుంగా నప
ఖ్యాతుంగాఁ దనుఁజేయ నాతఁ డుది లోఁగాంచంగ లేకెప్ప లీ
లాతాత్పర్యపరీతుఁడై కడపుఁ గాలంబెల్ల హేలాగతిక. ౩౨

క. ఆకలికి వర్తనంబది లోకుల కాకరీతినైన లో నతనికిఁ చ
ద్వ్యాకులచిత్తుఁడగుట నాహా కలిగించి "యది భార్యయగు" ననిపించెక.

తే.గీ. "వీనితోనవ్వె మొన్న, నవ్వానితోడ
నొక్కతేళయ్యఁ గూర్చుండె నూరకుంట
తగనె?" యని యెవ్వరేనియుఁ దనకుఁ జెప్ప
వినఁడు వినెనేని నమ్మఁడప్పుడధము సుంత. 36

తే.గీ. గాగరా గట్టిమాని యఖండనీతి
కాకరంబగు కులకాంత యట్లన వ్వె
లంది వేషభాషాదుల నంది పైకి
సంచరింపుఁ గులాచార సరణు లుడిగి 37

మ. ధనమందిచ్చును గాదుగాని యల కాంతారత్న మప్పప్పు నం
థునిఁజూడఁ గవిగాయకుల్ చనుడు నందుఁ నచ్చువానిఁ దనం
తన యేవేళనొ వశ్యఁ జేసికొని విత్తంబిచ్చు భర్తఁ జయిం
పనొకో నాఁగను జిత్తమిచ్చి కడు సంభావించు గూఢస్థితిఁ. 38

ఉ. ఆచెలి చేమిపాపమొకొ హాయిగఁ బాడెడి వానికన్ననుఁ
వాచవిగాఁ గవిత్వ మొక వైఖరి సుంత రచించు వానిపైఁ
బూచు మనంబు తాదృశుని పొందునకై మది నూరుచుండు నా
లోచనసేయుఁ దన్మయత లోలవిలోచన సారెసారెకుఁ. 39

తే.గీ. రాజు సంతసమందిన గ్రామమిచ్చుఁ,
బద్దెమిడుఁ గవి, బచ్చు దా వైచు ముష్టి,
యెవని మెచ్చునొ కాంత యయ్యెమ్మెకాని
కతనుపట్టాభిషేకమ్ము వాచరించు. 40

ఉ. ఈగతి నప్పుడప్పు ప్రియుఁ డెవ్వరి మన్ననసేయుచుండుఁ దా
నాగజయాన వారలకె యాత్మసతీత్వము వెల్లడించు నా
బాగదియెల్ల నల్లరిగఁ బైవినువారలు నవ్వుచుందురోహో!
బోగముదాని నుంచుకొనఁబోలునె? యెంతటి పందకేనియుఁ. 41

ఉ. పోయినఁ బోవ్వుఁగాక వెలబోటిపయిఁ మరులూన నెన్నఁడే
నీ యది యంతగాఁ దనకు నెగ్గు ఘటింపదుగాని యొక్కతె
"న్నా" యని యుంచుకొన్న వెఱ్ఱినాయనకన్ననుఁ హీనుఁ డున్నెనే? యే
హాయి సహింపనేర్చు నది అంకులొనర్చి యమర్చు నేపముల్! 42

మ. వ్యభిచారంబన వారకామినుల కాపంతేని లజ్జాకరం
బభిమానమ్ము నంచుఁ బోఁచ, దది గోప్యంబేల కావింతు"
మ్మ భృతిక్, దెచ్చియొసంగు నాగఁ డొదిగిన్నక్ జీవనంబూడు నం
చు భయానక్; గులకాంతకీతు లెటువచ్చుక్? నాఁడొ నెట్లుంచినక్.

చ. సరసతగల్గువాఁడు గడుసఁపస వొల్చెడివాఁడు నూతన
స్మృయుఁడన నొప్పువాఁడు మఘమత్తుఁడు నౌ విటుఁ డబ్బియుక్ చరి
ద్రితికి నాస చేయునఁట తా నెలయా! ఈది స్త్రీలజాతికే
పరిచితి గన్నదోస మొకబొనిసలక్ నెలిఁజేయనేటికిక్? ౮౨

మ. "ధనమేలా? సొగసేల? చక్కని కవిత్వం బెవ్వఁడే నేర్చు వా
నిని మెచ్చక్ దగు మాటలాడఁ దగు వానిక్ బిల్చి యవ్వానికిక్
జనవీయక్ దగు వానితోడ విధిగా సఖ్యంబు గూర్చక్ దగుక్
వనితాచిత్తహరుండు వాఁ" డనుచు నవ్వామాక్షి లో నెంచెడిక్. ౮౩

ఈ. ఏగతినైన మేటి సుకవీంద్రునిఁ గొల్చి కవిత్వ మల్లు నా
యాగతిఁ జక్కనేర్చుకొను నాస దినమ్మ్మును వృద్ధిఁబొంద నా
బోగముచాన పూనిక్ మెయిఁ బొత్తము లెల్లను జూచుచుండు నా
లోఁ గననయ్యె నాత్మకులలోలవిలోచనలక్ గవిత్వముల్. ౮౪

తే.గీ. రాధికాసాంత్వనమ్ము్మను రచనఁజేసి
పేరుగను ముద్దుపళని తెల్గియును, విజయ
నగరభూపాలుఁ డుంచిననాతి చాటు
పద్యములు గాంచి యాకీర్తి వడయనెంచి. ౮౫

మ. ప్రియునిక్ గాంచి కవిత్వపుం గరిమముక్ వేనోళ్ళ శ్లాఘించి త
ద్దయు నావిద్దియయందు నెమ్మనము శ్రద్ధాబద్ధమై యుంటఁ జె
ప్పియు "వారిం బిలిపించి నాకు నటి చెప్పింపక్ వలె" న్నాఁగ నా
దయితుం డాపియురాలి కిట్టులను విద్యావిత్త్వ మొప్పారఁగక్. ౮౬

మ. కవనంబన్నను మాటలా? యదియుఁ జక్కఁజెప్ప శాస్త్రాదికం
బవలోకింపవలెక్ బురాకృతపుఁ బుణ్యంబున్నపైఁగాని యా
చవి శాస్త్రజ్ఞులకేనిఁ గల్గ దడియాసక్ బొందఁగాఁ బోకు మే
వివరింపక్ గలనా; యటక్ గలుగు నాభేదమ్ము లెల్లక్ వెలీ? ౮౭

సీ. చదువఁగావలె శబ్దశాస్త్రాదికమ్మును వీక్షింపఁగావలె విద్యలెల్లఁ
జూడఁగావలె రాజచూడామణుల సభల్ పొందఁగాఁగలె మహాభోగములను
దిరుగఁగావలె దేశదేశాలనెంబడిఁ బడపలెఁ బడరానిపాటులెల్ల
వినఁగావలెను బూర్వవిద్వచ్ఛరిత్రముల్ దర్శింపవలెను ఛందఃప్రశంస

తే. గీ. కవులు కవులన్నమాత్రాన కవులుగారు
ఎంతభారమ్ముగలదో కవీశ్వరులకుఁ
దెలిసికొంటివె? యిదియ విద్దెలకునెల్ల
ఫలము; దీనికి యత్నించు టలఁతియగునె. ౮౯

క. అన నదియిట్లను "నంతటి ఘనమగు కష్టమ్ము చానఁ గలదేనియు నె
క్కొని యిపుడు కవిత నెఱపెడి జనులకు మీచెప్పినట్టి శక్తులు కలవే? ౯౯

తే. గీ. దేవభాషాకవిత్వవిధికి విశేష
శాస్త్రవిజ్ఞాన మది యవసరముగాని
దేశభాషాకవిత్వవిధికి నిదేల?
యెఱుఁగనని చెప్పటో? నాకు నిదియునెల్ల. ౯౦

చ. మునుపటి నాటకమ్ములును మున్నటి మేటిప్రబంధముల్ తెనుం
గొనరుచు నేఁటికైసరుల కున్నవె? శాస్త్రపరిశ్రమమ్ము ల
య్యనఘుల సత్ప్రబంధముల నందలు మెచ్చుటలేదె? ధారయుం
డినయెడఁ జెప్పనొప్పగుఁ గడిందిగఁ గబ్బము లెవ్వరేనియున్." ౯౧

ఉ. నావుడు నాతఁడిట్లులను "నాతిరొ! నన్నయభట్టుఁ డాది వి
ద్యావిదులెల్ల నాంధ్రమున యందుఁ గవిత్వము చెప్పి రాఁగదా,
యీ విదితాత్మలొక్క తెలుఁగా! తమ రభ్యసనం బొనర్చు, టా
దేవవచఃకలాపములు తెల్లము సేయవె వారిపాండితిన్? ౯౨

తే. గీ. తెలుఁగు తెలుఁగని యుద్దాన దిగుటొకాని
సంస్కృతమ్మునకన్నఁ గష్టమ్ము హెచ్చు
ఒక్కదానఁ బరిశ్రమమున్నఁ జాలు దాని,
కిద్దానికో! రెంటఁ దగులవలయు. ౯౩

ఉ. ఇప్పటి కైతగాం డ్రహహ! యింగిలిపీ సొకయింత నేర్చి పైఁ
జెప్పెద, రాంధ్రపుంగయిత, సీ! యవి పండితు లాదరింతురే?

తప్పులకుప్ప లక్కృతులు తంపటపెట్టుట కేనినెవ్వరే
నొప్పిరె? వీరిఁజూచియొకొ, యూరక నీకుఁ జనించె వేఁదుఱుల్? ౨౪

ఉ. తప్పని యెవ్వరేని విదితం బొనరించిన నొప్పుకొంటయే
తప్ప నదెంచుకో యెఱుఁగు దాగ్ధ్యము లేకొక ధార యూఁతగాఁ
జెప్పఁగ నొప్పునే కవిత? చెప్పినచో నది మూసిపెట్టుటే
యెప్పును గాని పై విడుచు టొప్పునె? లజ్జ గలట్టివారికిఁ. ౨౫

చ. మునుపు మహాకవీంద్రులు సముజ్జ్వలఘక్కి నొనర్చు కబ్బముల్
వినుతికి నెక్కఁగాని యవివేకుల కూఁతలు తాటియాకులం
దునె నశియించె; నోటఁబడు తుంఫురు లేనియు నిప్పు డచ్చు వ
చ్చినకతనఁ జగాన విలసిల్లెడి మేటికృతుల్ నశించెడిఁ. ౨౬

ఉ. ధార వృథారసమ్మునకు ధారయిడఁ మనసెట్టులొప్పునో
వీరికి! నెక్కఁడేనియు వివేకులు గల్గిన వారిఁగొల్చి త
ర్కారము గుర్తెఱింగి తగు శాస్త్రము నేనియు నభ్యసించి యూ
హాపె రచియింపరాదొకొ! ప్రబంధము, లేటికి వెట్టి యల్లికల్? ౨౭

తే. గీ. కాలమహిమమ్మ్ము గాని యేకాలమందు
వచనము రచించువారు కననమునందుఁ
బేరుగాంచిరి, యెంతటి ఖేదతనము
వచ్చెఁ గవితాలతాంగి కివ్వారికతన! ౨౮

క. అపశబ్దమ్ములతో వచనపుఁగవితలు మొదలువెట్టి నారాయణ! మూ
ర్ఖపు మనుజు లక్కటా! కవితపదమ్ములు విఱుగఁగొట్టెదరు నిర్దయులై. ౨౯

తే. గీ. సంస్కృతాంధ్రమ్ములందు వచనకవనము
మున్ను రచియించువారలు నున్న వార
ని ఘ్నమగు పాండితియును బద్యకవనమ్ము
గలిగి విద్యావిదుల మెప్పుగాంచువారు. ౩౦

తే. గీ. పాలనుభవించువారు లయవాగు వొక్క
యపుడు దార్చిన రిక్తులంచనరు వారి;
నేరికదా, వారి కదియు యశము ఘటిం చ
భేమి నది దార్చినవారి కాలీలయెట్లు? ౩౧

చ, ఇపు డిఁకనొక్క కర్మము ది యేమన? నేర్చినయంతలోనఁ గ
బ్బపుఁబను లాచరింప నది పండితులౌ కవులొప్పఁజూచి "యీ
కపితము సెప్ప నేల!" యని గాఢముగాఁ దలవాయఁ దిట్టి దా
నిపయి విమర్శనం బొకఁడు నింపుదు రంతకు ముమ్మడుంగుగన్. ౬౨

తే. గీ. కుడిచి కూర్చుండి యొక్కచో నడఁగియుండ
లేక నీకేల యీనెట్టి? లేమ! యంత
వలసె నేనియు గానమందలి పరిళ్ళి
మమ్మ హెచ్చించి యటఁ బేరుఁగొమ్మ, కొమ్మ." ౬౩

చ. అన నది యిట్లుపల్కు "నిజమాడితి, నైనను గానవిద్యలోఁ
బని యది యెంతచేసినను బాడెడి శక్తియె తక్క నర్థముఁ
గనెడి తెఱుం గొకింతయును గల్గదు దాని విధమ్ము లేనిచో
జననము వ్యర్థ మయ్యది పొసంగెడి విద్యయె విద్య యెమ్మెయిన్. ౬౪

తే.గీ. అన్నివిద్యలఁ గలుగు సారాంశములును
గవితలో నలరారెడిఁగాన వచ్చుఁ
గాక, రాకుండుఁగాక యక్కలకు యత్న
మును బొనర్చెదఁ బ్రీతి మెట్లనువుపడునో.

క. పదకవిత మొదల నేర్చితి నది నామది కంతకష్ట మనిపింపవ యే
రొదవింపలేరు వచనము! గదియింపఁగ నెంతుఁ బద్యకవన మిమ్మెంకన్. ౬౬

క. "ముదివిటులు విధవలంజలు పదకవిత" లటంచుఁ దిట్టె బహుళాంధ్రవచో
భ్యుదయుఁడు శ్రీనాథుం డది చదివితి నాపైనిఁ గోర్కె చదికిలఁబడిరెమ్మిన్.

తే.గీ. కడుపు చెక్కలుగా నవ్వుగలుగు నకట!
వేణుగోపాలశతకమ్ము వింటిరికద!
"ద్విపదకావ్యమ్ము ముదిలంజె దిడ్డిగంత"
యనుచుఁబడఁదిట్టె నతనినేయమ్ముగనెనో! ౬౮

ఈ. కావున మీర లొక్క కవికంజభవున్ బిలిపించి యాయనన్
జీవనసేవనాదుల వశీకృతుఁగా నొనరించి నన్ను వి
ద్వాపతిగా నొనర్చు టది తప్పదు; మాకులమందు ముందు వి
ద్వావతు లాంధ్రిపుం గవిత లల్లు యుశస్వినిం లుం దెమ్మురంగకే." ౭౦

చ. అన మనమందు దానిదగు నాస్తకు సంతసమంది "మంచిదే"
యని కడుబుజ్జగించి తగునట్టి కవీంద్రుని రాక గోరుచున్
దినములు పుచ్చుచుండ నుదతీమణి యొక్కడ గోరె నాతనిన్
దనపురిఁ దత్సమేతముగఁ దాఁ జనఁగా నతఁడొప్పె నందుకున్. ౭౦

వ. పదపడి యప్పాణిగృహీతతో సపరివారమ్ముగ భాగధేయపురమ్ముచని యయ్యెడ
నొక్క చక్కని బాడుగుమాడుగున వసియించి నిరంతరసుఖమ్ముల నోల
లాడుచు సంగీతాది వినోదమ్ములఁ దేలు నవసరమ్మున. ౭౧

చ. కన్నడసీమనుండి యొక గర్భదరిద్రుఁడు సుంత కైత దాఁ
బన్నఁగ నేర్చువాఁడు నొకపాటిగ గాన మెఱుంగువాఁడు రూ
పోన్నతి లేనివాఁడు వయసొప్పెడి వాఁ డొక బ్రాహ్మణుండు వ
చ్చె న్నిజశక్తిఁ జూపి సిరిఁజెంద నుదారునిఁ జూచు వేడుకన్. ౭౨

మ. పదపద్యమ్ములు కొన్ని చెప్పి తనచాపాల్యమున్ జూప "నే
మిది నీవున్ గవనమ్ము చెప్పఁగలవా? యెందెందుఁ బాండిత్య ము
న్నది?" యంచున్ శ్రుతపాండితీగరిమ నాయాయీవిశేషమ్ములన్
గదలింపన్ నెఱిఁగంది యక్కుకవి రిక్తత్వమ్ము సూచించుచున్. ౭౩

ఉ. "స్కూలున నింగిలీషు నొకకొంత పఠించితిఁ దెల్గు దానితో
లీలగ నభ్యసించితిని లేమి మెయిన్ బయిరెండు సాగమిన్
జాల విచారమంది వెస ఛంద మొకించుక చూచి గానపుం
జా లది పూర్వమే కలిగి సాయ మొనర్పఁ గతల్ రచించితిన్. ౭౪

చ. హరికథలల్లుచున్ గృహసుసంపది రిక్తత వాసికొంచు నే
దిరిగెద దేశముల్, తగు సుధీమణి శిక్షయొకింత లేమి సు
స్థిరగతిగాఁ గవిత్వ మది చెప్పఁగఁజాలఁ గటాక్షముంచి మ
త్పరిచితమైన యట్టికతఁ బాడఁగ నాజ్ఞయొసంగ వేఁడెదన్." ౭౫

చ. అన జలజాక్షిఁ గాంచి "చెలియా ! కనుఁగొంటివె యీతనిన్? గుటుం
బ నియతికై ధనాఢ్యులను వంచనసేయఁ గవిత్వమంచుఁ గై
కొని వెసమెట్టి పద్దెములుకొన్ని రచింపఁగఁ జొచ్చె నేను జె
ప్పినయదియెల్ల సత్యమనిపించుట కీతని రాక యుగ్మలీ! ౭౬

తే. గీ. ఎందులోఁ జేరకుండెడి హీనులెల్లఁ
గవులలోపల నియ్యెడఁ గలియుచుండ్రు
ఎల్ల వర్ణమ్ములునుగూడి యించుకంత
యంతరములేక తురకలయంగుఁ గాదియు. 22

ఆ. వె. ఇంగిలీషు చదివి యీకవిత్వముసెప్ప
నేల? డానఁ జెప్ప నేల రాదు?
ఉభయభ్రష్టు లిట్టులొనరింతు రీనాఁటఁ
గవుల కింక నేటి గౌరవంబు:" 23

చ. అన సదయాంతరంగయయి యచ్చెలి పల్కు "విశేష పాండితీ
గను కవిచందురీ లిక్కరణిగాఁ జనుదెంతురె యెల్లచోట్లనీ? కి
య్యనఘుని వాక్యమాధురి సహస్రముసేయఁగఁ జాలు మీకు న
చ్చిన కవి కాకపోయినను జెప్పఁగనేర్చుఁ గవిత్వమెప్పుగన్. 24

చ. చదివెడిశైలి గానపుఁబసం దనరారుటఁజేసి చక్కఁగా
మదికి ముదం బొసంగఁదగు మంజులమైన పదమ్ములుంటచేఁ
బొదలు రసంబు, నేరుపును బొల్చెడిఁ, దప్పులకేమి? రక్తిసం
పద నడఁగింపనేర్చునె? చమత్కృతిమత్కృతియందు దోసముల్. 25

తే. గీ. దోషములొగల్గుఁగాక నిర్దోషమయగుఁ
గాక రసహీనకృతికన్న ఘనరసాస్ప
దంబగు కవిత్వమెందు ముదంబొసంగు
నంకయుతుఁడయ్యు జాబిల్లి హాయినిచ్చు." 26

శా. ఆమాటల్ విని యయ్యుదారుఁడును దా నంగీకృతిం బూని న
ర్మామాత్యాదులలోనఁ జేర్చికొని యాయావేళఁ బాడించు చే
మేమో యన్నిక లల్లఁజేయుచును నాయేణాక్షియుం దాను ని
ర్వ్యామోహమ్మునఁ గాలముం గడపుచున్నంతలో దుర్దినమ్మానికిన్. 27

చ. ఎరు సొకయింత లేక చరియించుటచే నలకాంతపై మనం
బరిగి యదెంత దిర్పిపినను నట్టిటు తా నెనుదీయదయ్యె; న
త్తరుణికి నంతకున్ మునుపెఁ దన్మయమయ్యె మనంబు, దాన నా
యిరువుర లోపమేమిటి యట నీతనిదే యపరాధమెమ్మెయిన్. 28

క్ష. దానిక భార్యగ నుంచుకొన్న యతఁ డంతస్థాపితక జేయ క
వ్వానిక వీనిని గోప్యమం చెఱుఁగ కవ్వామాక్షి తోఁగృహం
బేనిక జేర్చునె? యిట్టులైన నదిగాడే, సత్సతీరత్నముక్
కూపం బూడ్వదె? నిత్యసంగ ఘడి 'యున్మాదంబు గల్పింపదే? ౮౮

ఈ. "స్త్రీలకు గోప్యతాగరిమ చెప్పిడినారలు పెట్లు" లంచు మూ
ర్ఖాళి వచింతు రిప్పు డిటు లంగనలక సభ కెక్కి నిచ్చి యా
మూలమునక జెడక మొగము మూసుక మిన్నక లోనఁ గుందు జా
ఖాలసు లెందఱో యిల స్వయంకృతాగసు లుండి రక్కటా. ౮౯

క. మును పూర్వ లెంతయనుభవ మునఁ జేసిరో! కట్టు బాటు; మూర్ఖులు దానిక్
గనఁజేరక యిహిహీ! యనఁ జనునే? తమకంతకన్న శిక్షలు కలవే? ౯౦

మ. కలుదార్వక జన దంచుఁ జెప్పటకునై కన్గిచ్చు నాచెట్టునా
కులుగూడక గలుషమ్మ్ము లంచుఁ చమవాక్కుల్ శాస్త్రములు గా జగం
బులకుక బోధ యొనర్చినట్టి సుమహాత్ముల్ కడ్పు కైలాసమా
ఖిలులక బోలఁగఁ జాలరో? వళ మొకో ఖండింప నక్కట్టులక. ౯౧

తే.గీ. తమరు విధిలేక చేసెడి తప్పులన్ని
కడుపున కటం చెఱుంగరే ఘనులు, వాని
నొప్పులని చెప్పనొవ్వుట యొక్కతప్పు
పూర్వులను దూఱుటిదియుఁ దప్పుపయితప్పు. ౯౨

తే.గీ. స్త్రీకి స్వాతంత్ర్యిముండుట చెల్లదంచుఁ
జెప్పు మను పంతవెట్టియే! చెడి కొలమ్ము
నెల్ల గంగను గల్పదే? యెఱుఁగనేర
కూరకయ శాస్త్రకర్తల మీఅనగునె? ౯౩

ఈ. భోగముదాని కింత తలపోయఁగనేటికిఁ? గుక్క గోవునుం
గాఁగ నొనర్ప శక్యమె? యగాధము లేగతి నుంచెనేనియుక
స్త్రీగతు, లందులోఁ గఱుకు చేయనివాఁడు ధవుండు గల్గఁ దా
యోగిని వంటిదైనఁ గను నొక్క క్షణమ్మున భోగినీగతిక. ౯౪

ఈ. ఆగతి నిర్వురక మరుని కగ్గలమై మనమంద మగ్గిచ్చుక
సాగమిఁ జొక్క "చించుకయు సందగు నేగి?" యని దేవు వేఁడుచుక

రాగమె రోగమై తగఁ గరమ్ము నలందురుచుండి రంతలో
నాగజయాన సాహసము నంది కృతార్థునిఁ జేసె నాతనిన్. ౯౧

క. సామాన్యయయ్యుఁ బరకీయామాన్యతఁగాంచి వాని నహమో నిళయో
యేమూలనో చరితార్థంగా మన్ననసేయు నతని కనుఁబ్రొమి యొగిన్. ౯౨

ఉ. నాయకు పర్యంకంలో నిమిడి నాతి యొటుల్ కనిపెట్టునో యతం
డాయతమైన నిద్రగను నయ్యెడ మెల్లనలేచి "రాదుగా?
ప్రేయసి" యంచు లో నొగులు ప్రేముడికాని యురమ్మ్ము చేరు నా
మాయలమారి, యయ్యతివ మానస మేమిట ధాత చేసెనో! ౯౩

ఉ. రూపవిహీనుఁ డవ్వీటుఁడు రూపసి, చీఁకటి నెల్గు, స్థండిలం
బే పటు, పూరకుండుటయె యింపగు పల్కులు, ధూళి గంద, మే
చాఁపయునేని దుప్పటిగఁ జాన కృతార్థతఁ జెందు; నేవముల్
దోఁప వొకించుకేనియును దొయ్యలికిన్ బ్రియుఁ డబ్బుపట్టునన్. ౯౪

మ. తనకై భార్యఁ బరిత్యజించెనఁట! మాతఁ డీఁడి యవ్వాసమై
నను గాదనుచును రోసెనంట! యొకఁడై జ్ఞాత్యాబంధువర్గిం
బునకున్ దూరగుఁడై వెలిఁబడిన చొప్పున్ గాంచె నం టట్టివా
నిని దా నిట్టులొనర్ప న్యాయమగునే? నీచాత్మ కాకుండినన్. ౯౫

ఉ. ఆతనియందుఁ బ్రేమ మొదలంట నశించియొ? కాదు; లేక ద్ర
వ్యాతిగమైన చిత్తమున నాశ జనించియొ? కాదు; రూపసం
ప్రీతియొ? కాదు; కొండొక కవిత్వ మదింతకుఁ దార్చునొక్కొ! దు
ర్జాతికిఁ గల్గు చంద మనరాదె? వికల్పము లిన్నియేటికిన్. ౯౬

మ. మగనిన్ రూపమునన్ ధనమ్మునను సమ్మానాతిరేకమ్మునన్
దగు విద్వత్తను దక్కు భంగులను మందప్రజ్ఞుఁగాఁ జేయు మేల్
సుగుణుల్ లేకయె యొక్కరీతి మెయి నించున్ మించు గాకుండ మే
టిగుటిన్ గొల్చునె సాధ్వి? మానవతు లీతీవ్రల్ పరిశ్రంసింతురే? ౯౭

ఉ. "వీఁడగు వీఁడు గాకునికి వేఱొకఁ డెవ్వఁడొ" నను నట్టి బుద్ధిఁ దూఁ
గాడెడి యందకత్తెఁ గొని యంతటఁ బోవక పంజరంబునన్
గీరిడకుఁ గాకి నుంచుగతి గేహమునం దిడ గేహినీగతుల్
ప్రాధుకొలమ్ము కొమ్మలకుఁ బట్టునె? వైపయి నవ్వి యున్నవే! ౯౮

మ. తనకుఁ బ్రొద్దుట లేచుటాదిగ నిశీథంబైన యంబాఁక న
మ్మ్రను బిన్నమ్మలఁ బెద్దయమ్మలను బై మాతృష్వస్రాస్తోమముఁ
దన తోఁబుట్టువులఁ మరుల్ గొలిపి విత్తమ్మిచ్చి భోగింపఁ దు
గ్గనులఁ బుట్టినదాని చూమ చెఱికిఁ సాధ్వీత్వ మెట్లబ్బునో?

ఈ. ఊంచికొనంగ నేల? వెల యూడిగపుం జెలులఁ జనుల్, నయో
దంచితమైన వర్తనకుఁ దార్వఁగ నేల? పయిఁ బడన్యధా
భ్యంచనమైన వారలకు నల్గఁగ నేల? కటా! భుజంగులఁ
వంచనఁజేసె ధాత, యొకపాటి వివేకము గల్గఁజేయమిఁ. ౧౦౦

ఊ. ఆచెలి వానిఁ గూడి యిటు లాఁటడిపోకలు వోవుచుఁ బ్రియా
గోచరమైన భక్కి నటు కొన్ని దినమ్ములు వుచ్చె; నంత నా
యీ చతురత్వమెల్ల దరి నెయ్యెడలఁ వసియించు నెయ్యురే
చూచి క్రమమ్మునా "నిజము ను" మ్మిది యంచుఁ దలంచి యొండొరుల్. ౧౦౧

చ. కలసి యొకానొకప్పు "డిది గాపది యా" యని నిర్ణఁజేసి "యీ
తులువ కిదేమి మూఁడెనొకో? తోఁచదు, శుద్ధపరిభ్రమ డిక్కఁతల్
తెలిసినఁ గోపదారి వెనుదీయునె? చంపుట కాలఁ డక్కటా!
కలిగెనొకో? దురాత్మునకుఁ గాలము డగ్గఱి యిట్టి దుర్మతుల్. ౧౦౨

ఊ. విప్రులలో జనించియును వీరుఁ డితండు దుపాకులఁ గటా
స్మ్రప్రతిమానముల్ గృహామునం దెపుడుఁ గనుమాయనీయఁ డా
స్తిపరిదమంచు నెంచక పొరిఁ బొరి వేఁటకు నేగి కాన జం
తుప్రకరమ్ముఁ జంపు మన దుండగుఁ డిప్పకువఁ సహించునే?" ౧౦౩

చ. అనవుడు వేఱొకండను "నహా! యతఁ డేమి యెనర్చు, నట్టి చ
క్కనివిటుఁ డబ్బి సర్వవిధకామనులుఁ దన కున్నయప్పు డే
మని యిది గోరఁగావలయు నా యఘమ్ముఁ? వరియించినప్డు కా
దని వెనుఁదోయువారు గలరా? యిదియాతని దోసమెట్లగున్? ౧౦౪

తే. గీ. అక్కలికి భాగ్యరేఖ దానట్టిదగుట
వెలికిరాకుండెఁగాని యీవెకటితనపుఁ
బోడి యిటువంటి యతిథులఁ గూడ దింత
కేద మందదటో? నిది మన కేటికొర్తి?

చ. ఇది బయలెక్కుఁటే నిజమయేనియు నాతనిఁ బంపనేల? యు
మ్మ్రుదిత వధింపు టొప్పగును, మూర్ఖుఁడు గానియెడఁ బివేకసం
పదకలిమిఁ జేఁ గృహము పాయఁగఁజేయుఁ దే మేటి తెల్వి, కు
క్కు దినకమానునే? తనదు గ్రాసము లేఁకలు మిన్ను పెంచినఁ. ౧౦౬

చ. అనుకొన రాదుగాని పన మాతనిఁ దగ్గిన్యముఁ దిన్చనుండి, యే
మని వరియించె నంతకే సహాసగ్రిము చూచిన యిచ్చెలంగ? నే
మని సతి వీడి యీతులువ కబ్బురపుం జనవిచ్చె? వీని ని
వ్వనిత యదెట్లు చేసినను వహ్వాఁ! మెచ్చఁగవచ్చు నెమ్మెయిఁ. ౧౦౭

సీ. తను దత్తుఁగాఁ గయికొనినతల్లి "యలోపాలో" యటంచునుదుఃఖమొందుచుండ
తనకుఁ గన్నియ నిచ్చు ననఘులౌ నత్తమామలు లోన మలమలమఱుఁగుచుండ
తనుఁ గట్టికొన్న యుత్తముఁడాలు భార్య సంతతధారవృష్టి నేత్రములఁ గురియ
తనయపత్యపు టాసఁ దలకిందుగాఁ బ్రేలు పితరులెల్ల నిరాశఁ బెట్టు దిట్ట

తే. గీ. నెందుకీ ముదితొత్తుతో నిటకు నటకు
గాలిఁ దిరుగాడు నౌకయుఁగాక సారెఁ
బయనము లొనర్పుచును దన వైభవమ్మ
గుఱు తెఱుంగనివీనిఁ బోల్కఁనఁగవలయు? ౧౦౮

ఉ. మాడువులెన్ని ? పూవులనుమాళమునం దగు తోఁటలెన్ని? పై
నీడువచింపరాఁ దగని వెన్నిసిరుల్? తన కేమివచ్చె న
వ్వీడు విడఁ? విడెఁ సరయె, వెనక్కటి యాత్మపురమ్ముఁ జేరుటఁ
బూడిద! యేటికిప్పరినిఁ బోవలె నర్తన మద్దె కొంపలఁ. ౧౦౯

శా. అప్పుల్ నేయుటతప్ప వేఱొఱుఁగఁ డీయార్యేతరుం డెల్లరుఁ
బప్పుంగూడుగ ప్రెంగుచుండి రిపు డిప్పాపాత్ముఁ రా లెట్టులేఁ
దప్పుంగాక యదృష్టమే యిదియు, నీతం డింతలోనైనఁ దా
విప్పు న్నేత్రము, లున్న మట్టుకయినఁ వీక్షించి రక్షించెడిఁ." ౧౧౦

చ. అన మతీయొక్కఁ డిట్టులను "నాతని కెవ్వ రెఱుంగఁ జెప్పు వా!
ర్వినఁ డెవరెన్ని చెప్పినను వీఁడిఁ, యంతటఁ బోక చెప్పు వా
నినె వెలిఁజేయు; నయ్యతివ నేరుప దెట్టిదో! యింత పెంకెవా
నినిఁ దన ధ్యానుఁ జేసికొని నిక్కెఁడి నీర్లెడి విఱ్ఱవీఁగెడిఁ. ౧౧౧

ఉ. ఎవ్వనినేని లెక్కయిడ దెంతటి వానికి నేని మొక్కఁ దీ
క్రొవ్వడఁపఁ బలెఁ మనసుకోరిక దీఱఁగ నంచు నెంతు నేఁ
డివ్వగ చేకుఱెఁ దగినదే యిది యైన మఁతేమి లాభమా?
నవ్వెడఁగుం బొజుం గిది యథార్థమటంచుఁ బలంపఁ డింతయున్" ౧౧౨

చ. అన మఱియొక్కఁ డిట్టులను "నాచెలిజోలికిఁ బోవనేల? యీ
యనకును దానికిఁ గలసె నాక్రియఁ, దప్పు లొనర్చుఁగాక యీ
తని కవి యొప్పులేయగు, వృథా మనకేటికిఁ గంఠశోష! యే
మని "తగువార" మంచు నిది యీతనితో వచియింప నేగుటో! ౧౧౩

క. అది వేశ్య, యితఁడు విటుఁ డియ్యది తప్పెట్టులగు? భార్యలైన వనితలే
వచలంగనేర రీ దుర్మదపుం జైదముల నొరులమా టేమిటికిఁ?" ౧౧౪

క. మన మేల నిమిత్తత్వము గనవలయుఁ దీనఁ బాపగతి దాఁగదు పైఁ
జనుఁ దనయంతన యది, యయ్యసువునఁ దోడ్పడఁగరాదె? యంతపలసినఁ.

క. "ఏకట్టిను నిప్పుండిన, నాకట్టయె కాలు" నన్య మనవసరం బీ
పోకలు తగు యోగ్యులకుఁ వాక్రువ్వఁగ రాని వింత వంతేమిటికిఁ."

క. అనిమిన్న కుండి రంతటఁ జనియెఁ మటి కొన్ని నాళ్ళు చయ్యన నక్కా
మినికి వినాశనకాలమ్మును మూఁడెఁ లేనిచో సుబుద్ధి వొడమదే?

వ. ఇట్లు దినదినమ్మును గోరిక లీరికలెత్త నత్తలోదరి చిత్తమ్మున నుత్తలపాటు
దక్కి యక్కుకవి యక్కున కెక్కుడు మక్కువఁ దక్కుచు సొక్కుచు
నున్నంత నొక్కనాఁటి రేయి యథాపూర్వమ్ముగ గానాదివినోదమ్ములఁ గాల
హరణం బొనరించి నిశీథ మ్మగుటయు. ౧౧౫

చ. తన వయితుండుఁ దాను మటేఁ దక్కిన నెయ్యురుఁ గొత్త భర్తయుఁ
బెనుగది నందు నందిమిడి వేఱగు శయ్యలఁ బవ్వళించి యుం
డినయపు డెమ్మెకానిపయి డెందము నాఱుడు సాహసించి "యీ
జను లెవరేనిఁ గందు" రని చాన మదిన్ దలపోయ కొప్పుగన్.

శా. అందెల్ చప్పుడుసేయ కుండుగతి నొయ్యారమ్ముగా లేచి దీ
పిం దెల్వొందెడిదీపమార్చి గుటిచేఁ బేర్మాస్పదుం జూచి "వ
చ్చుం దన్వంగి" యటంచు మేల్కనిన యా చోరప్రియున్ జేరి యా
నందింపఁ బొడఁగాక దదీయ మగు డెందం బెంతపాషాణమో! ౧౨౦

ఉ. ఆలలియెల్లఁ దాఁగని యుదారుని స్యాలకుఁ డెంతయేని యుక్త
బాలకుఁడయ్యు లోనఁ "దన బావకు నప్పకు దూర మాటకుఁ
మూల మిదే" యటంచుఁ దలపోసె "యిదేగతినైనఁ బోయినన్
మేలగు నప్ప" కంచు మితి మీఱిన రోషముఁ ద్రోషముఁ దగఁ. ౧౨౧

ఉ. అల్లన లేచి దీపము గృహమ్మున వెల్గఁగఁ జేయునంత కా
హల్లకపాణి మున్నె తనవౌ శయనీయముఁ జేరి "యింక నే
కల్ల వచించినన్ మఱుఁగు గాదిది వీనికి స్పష్టనూయె, ఓఁ
డల్లరిసేయు" నంచు మది నల్లలనాడి దిటమ్ము గాంచియున్. ౧౨౨

వ. ఉపాయమ్మున నప్పిల్లవానిం బిలిచి మంతన మ్మగునెడకుం దీసికొనిపోయి వెల
వెలం బోవుచు దీనమ్మగు చందమ్మున మెల్లన నిట్లనుఁ. ౧౨౩

ఉ. తమ్ముఁడ! నన్ను నప్పగ నెదం దలపోయుదు, వేను నట్టి చం
దమ్మున నిన్నుఁ జూతు నొక తప్పొనరించితి నెట్లు గడ్పులోఁ
బమ్మిన పేర్మిఁ బెట్టికొని బావ యళా మ్మిఁక రక్షచేసెదో,
కమ్మవలెన్ స్వబుద్ధికృతకార్యము గాదిది మోస మయ్యోఁజూ! ౧౨౪

ఉ. ఈవిధి దాఁప నేమిగల? దేనొక నిద్దురవోయి లేచి మీ
బావయటంచు డగ్గటితిఁ బాపి యత్రం డెటు లూహ చేసెనో,
భావజు మర్మకర్మముల పాలొనరింపఁగఁ జొచ్చె నింతకున్
జీవము నీదుహస్తమున జిక్కెఁ గృతాగసురాల నెమ్మియిన్. ౧౨౫

ఉ. పాపపు నిద్రిమత్తు పొరఁబా టొనరించెను గాక లేనిచో
"రూపసి" యంచు వానిపయి రోకు జనించి స్వయంవరమ్ముగా
నావగిదిన్ బయిన్ బడితినా! యిపుడేమున నేమి లాభమా?
దీపము కొంపదీసెఁ దన తేజము నంతకె పాయనేటికిన్. ౧౨౬

మ. అది గా కెన్నివిధాలఁ జెప్పినను నీ యామూఁక దానెందు కీ
గదిలోఁ జేర్పవలెన్ ? వినండు కద! యీకర్మమ్ము నేఁడబ్బె; నాఁ
డుది యంచున్ మగవాఁ డటంచు నొకకట్టుంబాటు లేకున్న సి
గ్గది దక్కొంగలదే ? యిఁ కేమనుచు నేఁ బ్రాణమ్ముతో నుండుదున్.

చ. అరమరలేమి సిగ్గువిడి యంతయుఁ దెల్పెద నంతలోన నే
నరసితిఁ గొన్ని సంగతుల "నాయన కా" రని, యప్పుడేని యు

శ్చగితుఁడు 'పోవని' మ్మనిన సమ్మతి చెండఁగ వచ్చినా, "యిదే
దొరకెను సం" దటన్న గతి దుండగుఁ డయ్యె నిఁకేమి సేయుదుఁ? ౧౨౯

చ. ఎవరిని బట్టినఁ విడువ, రేను వచించితినేనిఁ గోపముం
దవులు, నొకప్డు చూచితివె, "ధర్మమె భార్యను వీడు?" టంచు నే
మివిలి పచించుచున్ గనిన మిక్కుటపుఁ మరియాద, వేఱు చె
ప్పనలయునే? యెఱుంగనివి భావగుణమ్ములు నీకు నున్నవే? ౧౩౦

ఉ. ఎన్ని విధాలఁజెప్పినను నించుకయుఁ విన రేమినేతు? 'నా
మె న్నను జూచుకన్నఁ గడుమేటిగఁ జూడకయున్న దుర్యశో
భ్యున్నతి మిమ్ముఁ బొందు టటులుండఁగ నెల్లరు నంతకన్నను
న్న న్ననువార' లన్న "నిను నాలుక గోసెద" నంచుఁ బైఁబడుఁ. ౧౩౧

ఉ. దగ్ధఅనుండు నీ పలుఁగుద్రాగుడుఁబోతు లజేమి చెప్పిరో?
యగ్నికి దోసమబ్బినను నబ్బెడిఁగాక వచింపఁజెల్లునే?
మగ్నిగ్ని గృహమ్ములో నిముడుమానవతీతిలకంబుపట్ల నే
యెగ్గును, నెంతకుం దగరె? హీనులుఁ గొంపలు గూల్చు కూళలుఁ. ౧౩౨

చ. నిజమగు రోసముఁ గనియు నించుగృహస్థులు వృద్ధికాము లా
ర్యజనులు చూడకున్న యటు లక్కడనే మఱుతుఁ; దురాత్ములో,
పరిజాలకు గీడునేయుటయ వర్తనమాట నసత్యమేని దా
ని జగతి కెక్కఁజేయుదురఁ; నీచులఁ జేర్చికొనంగఁ జెల్లునే? ౧౩౩

ఉ. పుట్టెడు శోకమ్ముతోఁ బతికి భోరున నాయమ యేడ్వ దాగముఁ
గట్టిన యాపెకున్న ననుఁ గాదనరాదె? యెటుల్ పచించినఁ
బట్టినపట్టు వీడ దని బావ నెఱుంగుదు కాఁడె? యింతకుఁ
గట్టిఁడిదైన మామె నటు కాఁకియనెట్టిడి నేమినేయుదుఁ! ౧౩౪

ఉ. ఆయమ మేటియై గృహమునందు సమస్తము చక్కఁబెట్టి నే
హాయిగ నాపెచాటున విహారపు భార్యగ నుండి యిర్వురఁ
బాయక కొల్వఁగాఁ బడఁతు; బానిసతోత్తు భార్యలౌదురే?
వేయికి నుండునే యనుము వీరపతివ్రత దాన నే మగుఁ. ౧౩౫

చ. పతిరత యుండెనేనియును వారవధూమణి, దానికట్టులో
పర్తిన చెడ్డుఁ, గుటుంబినికి ర్వాటు దుస్థితు "లేమి" యంటివా?

సతి గల యింటి కిక్కురణి సంఘము చేరదు; చేరెనేని యు
న్నతగుణు లుందు రం; దవగుణమ్ముల కుప్పలు ముప్పానర్పరే? ౧౩౫

చ. తనుఁ బతియన్న భ్రాంతి మెయి దగ్గఱఁ జేరిన దుర్జనుండు గా
కునికిఁ బయిం బడంగలఁడె యోగ్యుఁడు? కొండొక నాతి యెట్టిదె
నను దసతన్నిగాఁ గనఁడె? న్యాయము దుర్మతి కేలనోఁచు? నె
వ్వని నన నేల? నాదు తలవ్రాఁతకు మీఱుము నంచఁగావలెఁ. ౧౩౬

చ. అని తనవైన తెల్వి యుచి యంతయు నుట్టిపడఁగ బుత్రవ్రతాం
గనయును బోలె నీతులను గల్పనఁ జేయుచు నప్పగారిపై
ననుమతి చూపు టూహిగల యావిధమంతయుఁ జూచి వాని నె
మ్మనము గరంగి నీరయి సమంజసమై కృప దానికిట్లనున్. ౧౩౭

ఆ. నె. ఇంత చెప్పనేల? యే నేటి కాయన
తోడఁ జెప్పువాఁడ? దుడుకు చెంద
వలదు, తెల్లవాఱ వచ్చె నిదిగొంతము
పోద మధిగొ! చుక్క వొడిచె ననుడు. ౧౩౮

తే. గీ. చేతిలోఁ జేయి వేయించి చెలియుఁగొంత
యంతరంగమ్ము విశ్వాసమందఁ బోయి
యల్లఁగనుమూసి నిదిరించునదియపోలె
నభినయించుచునుండె నయ్యవసరమున. ౧౩౯

ఈ. వాఁడును "దీన నేమగునొ వామవిలోచన" కంచు లోన న
ట్లాడుచు "దాఁటుకోఁ గలిగి నంతటిదే చెలి" యఁచు మెచ్చుచున్
"గూడిక కంతరాయ మొనఁగూడునొకో" యని చింత నొందుచున్
వేడుకదక్కి "యెప్పుడిఁక వేగునొకో?" యని యెంచుచుండఁగన్. ౧౪౦

క. కాకమ్మ లఱచె, మున్నే "కోకో" యని కోళ్ళు గూసెఁ, గోకమ్మలు ను
ష్కీకలిమి విజృంభీఁగె, దివాకరుఁడుదయించెఁ దెల్వి వఱలె జగమ్ములన్. ౧౪౧

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బైన పాణిగృహీతయందుఁ
బంచమాశ్వాసము.

పాణిగృహీత

షష్ఠాశ్వాసము.

కపటహృదయాంతర్ని
ర్వ్యకలితనాదస్వరూప! బాతృత్వశ్రీ
ప్రకటితయశస్క! బాభా
సికలాజాలాభిరామ! సీతారామా!

తే. గీ. అవధరింపు మనంతరం బయ్యుదారుఁ
డించుకేని యొయ్యంగని నెప్పటట్లు
నత్తలోదటతో మాటలాడుఁగాని
యబల యొక్కింత మది సందియమునఁ బలుకు. ౨

మ. తనమర్మం బది గుర్తెఱుంగు ననుచుఁ దన్వంగి యబ్బాలునిఁ
గన, మాటాడఁ, దదగ్రమందు మసలంగా సందియం బందు; నూ
తనుఁడౌ ప్రేముడికానిమోము గని తండ్రిఁ జెంపు వేయేల? జీ
వనమే బర్వ్యగ నెంచు; దుష్కృతి దురభ్యాసంబులట్లౌఁగదా. ౩

వ. అట్టియెడ నుదారుం డచ్చెలిమిన్న చిన్నవోయిన విధమ్మున నున్న తెఱంగునకుఁ
దన కన్నులు బన్నమ్ము గన్నయట్లు చింతించుచు సంతాప మ్మగ్గలమ్మ్మగ డగ్గఱఁ
జేరి బుజ్జగించి యిట్లను. ౪

క. తెలవాఱిన మొద లెప్పుడు కలికిరొ? గానమ్మె లేక కవితయొ కృషిలో
మెలపుచుఁ గలకలలాడెడి తలఁ పేమిటి కీదినమునఁ దా వగచెడియెఁ?

ఉ. కవి యేమయ్యెను? గైతయెం దడఁగె? జోకల్ మాఱె నే మింతలోఁ?
జవి నానాఁటికి హెచ్చెనో? యుడిగెనో? చందాస్య! పద్యమ్మ్ము లె
య్యెవిధమునిఁ రచియించితే! చదువు మేదీ? చూత మరందెందు నె
ట్టివికాషమ్ములు గల్గునో? ఇడఁగుబోటీ! యింత బంతేటికిఁ?

ఉ. వచ్చిననాఁటఁగోలె నిటు వామవిలోచన! యొక్కనాఁడునుఁ
ముచ్చట దక్కఁ యుండ వరమోమయి యీఁగనియంత వంతలోఁ
జొచ్చినదానిఁబోలె నెటు చూచిన నొక్కవిధాన నుంటి; చే
పొచ్చెము లేనిదాని కిటుపోలునె? నీకు వినీలకుంతలా. 2

క. చెప్పు మది యెట్టిదైనఁ నప్పుక తీర్తు ననఁ దరుణి తడవికొనుఁగుఁ దాఁ
జెప్పఁదగిన దొం డుండమి నప్పటికిఁ బొసఁగుహేతు వది కల్పించెఁ.

క. కల్పించి మిగులనేరుపు జల్పనశక్తియును గల్గుసఖి గానఁ దగఁ
బొల్పి యది యక్కతమున దిగుల్పూనిన యదియుఁబోలెఁ గోమలి పలుకుఁ.

ఉ. మాటల కేమి లోపమగు? మానసనైకిరి మాఁఱు, గానిచో
నేటికి దాఁచి పెట్టితిరి? యేఁ గనకుండఁగ నిన్న జూఁ; బిదే
నాఁటను జూడ లే దొకట నాకును మీకు రహస్య మున్నదే?
చాటొనరింపఁగాఁ దగినసంగతి నా కడుగంగ నేటికిఁ?

క మిము నమ్మికొందె? నాచుట్టములకు దవ్వైతి నెంతటక్కరులో? కటా!
క్రమముగ నను వేఁగొక టగు కర్మమునఁజూచెదరు తప్పుగలిగెనె? చెపుఁడీ.

క. మీయాజ్ఞ మీఁతితినో? మీకాయాసకరమ్ము లైన యాఁయాకోర్కుల్
పాయక కోరితినో? ననున్నెయెరుసునఁ జూడనేల? యే లాఁతినొక్కో?

ఆ.వె. మొదలనుండి నన్ను నెద నిట్లు భావింతు
రేని యింత చింత పూనకుందుఁ;
బూవు లమ్మిచోటఁ బుడక లేగతి నమ్మి
దాన? మీరెఱుఁగని ధర్మమున్నె? 03

క. ఇఁక మిమ్ముఁ గొల్చునేహితు లకటా! నను గారవింతురా? వినరే? నా
యకుఁ డొకటి గొట్టినను మాధుకరపువాఁడొకటి గొట్ట దొరఁకొనకున్నే?

ఉ. వేరిమి దస్పుచో నిచటఁ బెండెలు వట్టుక వేర్ల నేల? యిల్
చేరుదునా, యటన్న మది చెల్లదు; పంజరమందుఁ గొన్ని నా
ళ్ళీరము దా వసింప పయిలేచి చనంగ స్వజాతి దానిపైఁ
గారము నూఁతుఁగాని తగుగారవముఁ బ్రచరించి యేలునే!

క. కొలమునకుఁ బెలి యయితిఁ బురంధ్రిహృన్మణీర్ధనైపుణి మీకుఁ
జూపుక నగుబాటు నైతిఁ దల్పాతఁకుఁ జిలుతనేయఁ దగదే? నాకుఁ." ౧౬

క. అని బుడిబుడిదుఃఖమ్మునఁ గనుఁగవ నశ్రునిపులు దొరఁగఁగఁగా గద్గదని
స్వన మొలయ మాట లాడఁగ ననున్నయవనీవిభుఁడు నోరఁ నది విరమింపఁ.

చ. "ఇది యొక హేతు వౌనె చెలి యింతటి ంతపు? బాన నేమి యు
న్నది? యడుగంగ నేల? కనకంతన యేమయునాఁడఁ? జూడు మ
య్యది యటఁ బెట్టియున్న" దని యాతఁడు తెచ్చి యొసంగునంత న
మ్మృదిత పఱింప, దించుకయు మో మటు తిప్పదు చ్యాజమూర్తియై. ౧౮

క. దాని కతఁ డెంతయేనియు లోనొగిలి తడంగనాతిలోలుండగుటఁ
"మానిని! వినుఁ వినిచెద నీనానేరము సైఁపు" మనుచు నారంభించెఁ.

క. శ్రీరస్తు చిరంజీవి యుదారునకుఁ దల్లి శోభనావాప్తిగ నా
శీరాదిపూర్వకమ్ముగ మీఱిన ప్రేమమున వాగ్రియుమే లేమనినఁ:— ౨౦

మ. కనువారెవ్వరొ నీవెఱుంగవు, నినుఁ గన్నట్టులే పెంచి పె
ద్దను గాఁజేసి గృహస్థుగాఁ జరిపి సంతానాఢ్యుఁగాఁ జూడఁజే
చునె మీతండ్రి, యభాగ్యురాల నగుటఁ జాయాపరిచ్ఛాదూరు నిఁ
గన జీవించితి నేటి కీబ్రితుకు? పార్శ్వస్థమ్ము నింపార్హమే? ౨౧

క. కడచినదానిని సారెకుఁ దడవిన లాభమ్ము గలదె? దారకు నీకుఁ
బడదయ్యెఁ; బురాకృత మియ్యెడఁ దా నట్లుండె దాని కెవ్వరు కర్తల్! ౨౨

క. ధనమును వెచ్చించితి వని మనమున దిగులొందఁ గలరె మనుమలు? దీనిఁ
దినఁగ, మనమూఁడుపొట్టలు చనకుండునె? చాఁప బిరుగఁ జదరయుఁగాదే!

క. చెప్పితిఁ జెప్పించితి నీ యొప్పమియును దెలిసికొంటి నూఱట గన లే
కిప్పు డిఁక నొకటి వ్రాసెద నప్పా! యిద్దానికైన ననుమతి గొనుమా! ౨౪

ఆ. వె. వయసు కొద్దియైనవాఁడవు గాన నీ
కిష్ట మైనకన్నె నేఁతి తెచ్చి
కొనుము పెండ్లిచేసి ధనమెల్ల మీ కిచ్చి
సంతసింతు మేను సతియుఁ గాంచి. ౨

తే. గీ. ఇంక నొకమాట భార్యయం దిష్టమింను
కయును లేదేని యీపెండ్లిగాని సుఖను
ఖాల మేమిట్లు లొచ్చట గాదుసుమ్మ
గేస్తు వగు టొక్కఁడనైనఁ గీర్తికరము. ౨౬

క. నీయిష్ట, మెట్టులేని సతీయుతుఁడవ్రు గమ్మ్ర నీకుఁ దీపి గలుగు నా
రోయువిద యంటివా, యది పాయసిదే మేము చెప్పువార మె యచట. ౨౭

క. అని వినిపించిన విని యవ్వనజాక్షియు సతనిఁ జూచి "వయసుఁ గొమరుఁ
గొనములు గలసతి యుండఁగఁ జనునే? నీ కిట్లు మమ్మ్రఁ జక్కఁ బెట్ట. ౨౮

తే.గీ. నీవు బాగుగనే యుందు నింక నాది
యెందు కీఅవ్వ? నీకు నే నెప్పుడేని
"భార్య పదలు" మటంచుఁజెప్పనుగదా, వి
వేకవంతు లెఱుంగని విధులుకలవె! ౨౯

క. అని తనమనమునఁ గలవిను వునలో యిచ్చక మొ కాని పొలఁతి తగుగతిఁ
దనకుఁ బోధించిన నాతనిమనమును గొంతకొంత దారఁ మరగెఁ. ౩౦

తే.గీ. ఉత్తరమ్మును వినిచిన యువతి దాన
గొంతశాంతించినట్టుల కుటిలుఁడతఁడు
తలఁచె, నాజలజాక్షి యట్టులనె యభిన
యించె మదినున్న తెఱఁగది యెటకుఁబోవు. ౩౧

క. ఆగతిఁ గొన్నిదినమ్ములు నేగుటయును నప్పుడేని యింతిమనము దా
బాగుపడదయ్యె దాని విరాగపుగతి గాంచి దాఁ గరము శంకితుఁడై. ౩౨

ఉ. వె. ఒద్ద నుండువారి నొక్కొక్కరిని నల్ల
నల్ల నడుగుటయును నంద మెతీఁగి
యున్నవార లైన నూరకయుండి; రె
వ్వనికి వలయు నిట్టిపాడుగొడవ! ౩౩

క. స్యాలకుని నట్లి యడుగుడు బాలకుఁ డగుకతనఁ దగినపడువున బొంకఁ
జాలక యున్నది యున్నటు లాలలన కుచేయ్యెల్ల నతనికిఁజెప్పెఁ, ౩౪

క. దానిపయి దానిదగు కవితానూనాసక్తియును సహాయముగా "నీ
బానిస తొత్తిటు చేయుటయే నిజ" మని కనలుగదుర నిటు లెప నెంచెఁ.

క. ఎవఁడేనిఁ జెప్పినను నమ్మవశము గా, దించుకయును మాయ యెఱుఁగఁ డ
య్యువిదనె యక్కఁగఁగను వీనివిషయమున దోసమెట్లు నేనూహింతుఁ ::౬

క. అని వచ్చెడికోపమ్మును దనమది మును పొఁగుకొన్న తాత్పర్యము గ్రి
క్కున క్రిందఁ గొన్ని నిముసము లనయము నితికృతివిమూఢుఁడైమాన్పడియెఁ.

ఆ. వె. ఎనిమిదేండ్లనుండి యేకశరీరమై
యున్నవన్నెలాఁడి యొక్కయింత
లోన శత్రువయ్యె, లోమాఱి వెనుకటి
చిన్నె లెన్నఁబడునె? చేటుదక్క. ౭౮

వ. అట్లు క్రూన్పడి యతండొక్కింత తడవునకుఁ దెలిసి

తే. గీ. ఎఱుఁగ కుంటిని గాని యీహీనబుద్ధి
యెల్లపుడు నిట్టిదే, దీనియెడల నిట్టి
చపలభావమ్ము గలదని సారె నొక్కి
చెప్పఁడే? మొట్టమొద లొక్కస్నేహితుండు. ౭౯

మ. అకటా! పిన్నటినాఁటి నుండియును నన్యాసక్తతఁ సుంత గా
నక పేర్మిఁ భయభక్తులఁ గొలుచుధన్యఁ మాన్య నిల్లాలి నూ
రక యీతొత్తువలఁ దగులొక్కని విచారమ్మందు మున్గంగఁజే
యు కుచేష్టఁ దగినట్లొనర్చె; నిదియే యుక్తంబు దా నెమ్మియిఁ. ౮౦

చ. ధనమును వమ్మొనర్చితిని, దల్లికి దవ్వయి తాఁగుఁబోతులం
దును నొకపద్దు కైకొని యధోగతికిఁ దగువాఁడ నైతి, నీ
యనుచితకృత్య మంతయును నక్కట! యయ్యది కాదె హేతు? వే
మనుకొన నేమి లాభ మగుఁ? నన్నియు నింతకుఁ దీఱెం బూర్తిగఁ. ౮౧

ఆ.వె. ఏ నెఱుంగనైతిఁ గాని యీదుష్టసూ
లింత కెంతమంది నిచటఁ జూచి
"ఇంతకన్న బుద్ధిహీనుఁడు లేఁ"డను
తోషము నాకు జగతి కింపెనొకొక్క. ౮౨

క. అని పశ్చాత్తాపమ్మును, గని హితులకుఁ జెప్పి రండగర్భ మగుటఁ గా
దని యటునిటునుఁ దోఁపక, తనలోఁ దా నిమిడి యయ్యుదారుం డుండఁ.

చ. కర్తిమముగ శంకఁ దక్కి యలకంజవిలోచన "నాఁకు స్యాలకుం
డమలినచిత్తుఁడే" యనుచు నాత్మ్మముదం బొకయింత గాంచుచుఁ
"రమణుఁడు తన్నుఁ జూచుటకు రా కెటు తక్కినో?" యంచుఁ గేళిస
ద్మ్రము విడి వచ్చె నచ్చెలి యుదారుఁడు చింతిలుచున్నచోటికిఁ. ౪౬

ఉ. వచ్చెనుగాని రాత్రి యొకవైఖరి స్వప్నము గాంచి యుంటచే
నచ్చపలాక్షి యందుఁగల యాత్మ్మమృతిఁ దలపోసి "నిక్కమా
టెచ్చటఁ గాని యేమొ విధి యెట్లొనరించునో" యంచు సంశయం
బిచ్చఁ జరింప నగ్నిమునఁ యొక భంగిని నిల్చె రిత్తగఁ. ౪౫

చ. నిలిచినయంత నచ్చెలికి నేత్రిము దాఁ జలియించె దానికిం
దలరక దక్షిణంపునయనంబగుటఁ మఱికొంత సందియం
బొలయఁగ "నూరకే యిటుల నుండుటయుఁ గల" దంచు దాని లో
దులుపుచు లేనితోస మలతొయ్యలి దాల్చుచు నట్లు యుండఁగఁ. ౪౬

ఉ. ఎవ్వఁడు దేనిగాలి యొకయించుక సోఁకినఁ దుగ్గిల్లి చూచు నిం
కెవ్వఁడు దేనిరాక కెదు రేగి యెడఁన్ దమిఁ గౌఁగిలించు నిం
కెవ్వఁడు భార మం చెఱుఁగ కెప్పటి కంకమునంద నిల్పు వాఁ
డవ్వగలాఁడి వచ్చుటయ యాత్మ్మ చలంపఁ దుదారుఁ డయ్యెడఁన్. ౪౭

క. అటు నిలువం బడి చింతా జటిల మృగు నతని చిత్తసరణిన్ గల దే
మిటి యొకో ? యిటు లింతటిలో మటుమటు యీతనికిఁ గల్గు మర్మ మదేమో ?

క. స్యాలకుఁడు తంపి వెళ్లెనో ? బాలకుఁ డతఁ డేటి కట్టి పని యొనరించున్
గూళ లెవరేని వానికి నీల యిడి వచింపఁ జేసి రేమో ? మరలన్. ౪౯

ఉ. ఏనొనరించుచేష్ట యది యీచినపాఁ డొకరుండె కాక యీ
వానరసేన కెట్లెఱుఁగ వచ్చు ? నెఱుంగక యేమి, పిల్లి దాఁ
గాననికన్నులన్ భయముఁ గంపము నొందుచుఁ బాలు దాగ్రివ నే
ర్గానరె ? కొంపఁ దీయటకుఁగాఁ బ్రియతించిరో యేమొ ? యీనునన్. ౫౦

చ. ఎటు దొర్కకున్ ? ధనాంగనకు నిట్టికొలమ్మ వయస్సు రూప మ
క్కటికము పేర్మి గూర్మి గలకాముకుఁ, డేటికిఁ బోతి వానితోఁ ?

గుటిలుఁడు వానికైత యది గొంతుక గోసె, దరిద్రుఁ డేటి కి
చ్చటి కరుదెంచెఁ, గూళవిధిచెద్దయము లెవ్వరి నెట్లు నేయవే ?

ఊ. హాయిగఁ బద్దెముల్ చదివినంతట వానికిఁ జిక్కెఁ గాని యీ
కోయనికోఁత దాఁ దెలిసికో గమకించెనె ? పాడుబుద్ధి, చీ !
చీ! యని యీతఁ డింక నెడఁ జేసినఁ "జాలుదు" నంచు జీవమున్
రోయక యెట్లులుండు ? సరిరోయువిదల్ ననుఁ జూచి నవ్వఁగన్. ౫౩

ఊ. 'ఎంతటిభాగ్యమే' యనుచు 'నెంతయదృష్టమె' యంచు 'నెంతబల్
వింతలె' యంచు 'నెంతపొరలేనితలంపులె' యంచు ముక్కుపై
నింతులు కేలు వెట్టికొని యెల్లపుడు న్నుతియించు నాపు నీ
వంతయె నిక్కమైనను రవంతియుఁ గూడవు జీసనస్థితుల్. ౫౪

తే.గీ. 'మురుగు కాలుపజాతిలోఁ బొడమిపలుగు
లేడ, సంసారిణులతోఁగలేడ ? కుక్క
కిందునే నేయి ?" యని మోము నెదుట నెల్ల
వారు నిందింప బ్రతికినభాగ్యమేమి. ౫౫

చ. పొడమితి నేకొలమ్మునకొ పొందితి మిక్కుటమైనభోగముల్
కడపితిఁ గాల మెల్ల వృథ గాక నుతిమ్ముల కెల్లయై చనన్
దొడిగితిఁ గట్టితిఁ గులముతొయ్యలు లెల్ల సెబా సనంగ ని
ర్వ్యోడ నిఁక నేమియైన నగు నెంతకు శాశ్వత మీశరీరముల్. ౫౬

ఊ. ఐనను నాత్మహత్య యది యంత శుభప్రద మంచు నెంచమిన్
'నాకొఱజాణచెద్దయముల నాయకుఁ గా దని నమ్మఁ జేసి నా
పైఁ నెస రిట్లు చెప్పిరో, కృపారహితుల్ కపటాత్ము, లిప్పు డ
క్కాని దురాత్ములన్ వెడలఁగా నొనరించెదఁ గాక' యం చొగిన్. ౫౭

ఊ. చిత్తము గట్టి చేసికొని చిన్నె లెటేంగినజ్ఞాన గాన లో
నుత్తలపాటు లేనిచెలియుం బలె డగ్గఱఁ జేరి వెన్కయై
యత్తలిరాకుఁబోఁడి కను లల్లనఁ జేతుల మూసె నంతలోఁ
దత్తఱమంది "యెవ్వ" రని తత్కరకంజసమాగమమ్మునన్. ౫౮

క. మెత్త వడెడి చిత్తమ్మును
నొత్తిగిలన్ జేసి, చేతు లొక్కింతన దా
నెత్తి వెలిఁ జిమ్మి "సీ! సీ! తొ
త్తా! నను ముట్టఁ బోకు తొలఁగుము" మనున్నన్.

ఆ.వె. డిల్లవోయి తనదు డొందమ్మ పటియించి
కట్టు దప్పఁ "గలలు కల్ల గావు
శకునములును గావసత్యముల్ నిజ" మని
మనసు మరల ధైర్యమునకుఁ జొనిపి. ౬౦

క. "పరకీయచందమునకున్ జొరబడితింగాని సుంతసౌమ్మ్రినఁ కై క
క్కు-రితిం బడనుగదా? యే తరుణులకున్ లేని విట్టి దశ" లని వగచున్. ౬౧

వ. అని భ్రాడువాటి యవ్వారిజాక్షి చురచురఁ జూచుచు.

ఉ. ఎప్పుడు లేనిరీతి యిది యెట్టిది? యింతటితిట్టు లిట్టు, నే
త ప్పొనరించితిఁ? వెనుక దారి యడ్డెల్లను దప్పె నింతలో
నెప్పలుగుల్ మఁఱుమి వచియించిరి? నవ్వుల కిట్టు లాడుటో?
చప్పుడు గాక యుండ నను సాగఁగఁ దోర్కిలు నుపాయమో కదా! ౬౨

తే. గీ. భార్యఁ బాలింపుమని నిన్న వచ్చియున్న
యుత్తరమ్మునఁ జిగురున నున్న యట్టి
తల్లిమాటను బాటింపఁ దలఁచుటొక్కొ?
యే నెచటికేగుదాన? ని న్నిపుడు విడిచి. ౬౩

తే. గీ. వయసు దార దోసి వచ్చినయప్పటి
నుండి నిన్నుఁ గొల్చి యొకటనైన
భేద మింత లేని ప్రేర్మి మెలంగిన
దాన, నెటకు నిపుడు తలఁగుదాన? ౬౪

తే. గీ. వంటబ్రాహ్మణుతోఁ గాని బట్టలుతుకు
వానితోఁగాని బంట్రౌతువానితోడఁ
గాని లోకమ్ముతోపాటుగా నొకింత
మలికితినొ, యెందుకింతోమొకులికిపాటు? ౬౫

ఉ. ఇంతకుఁ దప్పులేని నను నిక్కరణిఁ జనునే, తిరస్కృతన్
స్వాంత నొనర్వ? నొక్కయెడ వచ్చుటయుఁ గలుగుఁ దొసంగు; ర
వ్వంత విచారణల్ వలయునా? "యదె దున్నకు దూడ పుట్టె" న
న్నంతన "పల్పుదె" మ్మనఁగ నౌనె? భవాదృశుఁడైన మేటికిఁ; ౬౬

తే. గీ. వంటబ్రాహ్మణుతోఁ గాని బట్టలుతుకు
వానితోఁగాని బంట్రౌతువానితోడఁ
గాని లోకమ్ముతోపాటుగా నొకింత
మలికితినొ, యెందుకింతోమొకులికిపాటు? ౬౭

ఉ. ఇంతకుఁ దప్పులేని నను నిక్కరణిఁ జనునే, తిరస్కృతన్
స్వాంత నొనర్వ? నొక్కయెడ వచ్చుటయుఁ గలుగుఁ దొసంగు; ర
వ్వంత విచారణల్ వలయునా? "యదె దున్నకు దూడ పుట్టె" న
న్నంతన "పల్పుదె" మ్మనఁగ నౌనె? భవాదృశుఁడైన మేటికిఁ; ౬౮

చ. అని నిలుపోపరామి నయవాంచలసంచలదశ్రుమాలికల్
పెనఁగొని గద్గదస్వరము పేరి వచస్స్రోతి దప్పఁజేయ నా
తనిపచముల్ శిరమ్మునకుఁ దాఁకఁగ నొయ్యన వాలి యేడ్చె న
క్కనకనిభాంగి యాతనికిఁ గంటఁ డడిక్ జనియింపఁ జేయుచుక్.

క. విరిసెడికోపము పొరిఁబొరిఁ బురికొనఁగాఁ జేసికొని నపుంసకుగతి ద
త్తఅపాటు దక్కి యించుక తరలి మరలఁ బల్కి నయ్యుదారుఁడు దయ.శోక్.

క. "ఎక్కడి నీ, వెక్కడి నే, వెక్కడినమ్మికలు? వలపు లెక్కడ? కొన్నా
ళ్లక్కఅ పడి తిరిగితి మా మక్కువలన్నియును నాఁటిమాటలు చెలియా! ఓ

క. అప్పటినీవును వేఱొ, యప్పటి యానేను వేఱె యప్పటికాలం
బిప్పుడు రమ్మన వచ్చునె? యిప్పటికిక్ దగినరీతు లిప్పుడు వచ్చుక్.

ఉ. రొక్కము లేక కాదు, నిను రోసియుఁ గాదు, మఱొక్కలేమకుక్
దక్కియుఁ గాదు చెప్పెఁడ యథార్థపుసంగతి చిత్తకార్తిలోఁ
గుక్కలరీతి నొక్క వెలకోమలికై పలుమంది చేరినక్
జిక్కులనేకముల్ గలుగు ఛీ యనిపించి విరక్తి చెందితిక్."

క. అని యటు నిలువక్ జాలక చని వేఱొక్కెడకుఁ గొంత శాంతించియు న
వ్వనితక్ గుకవిక్ సహితముగనె యిలువెడలింప నెంచి కఱుకు వొడమఁగక్.

అ. వె. తగినమిత్రు నొకని దగ్గఱఁగాఁ బిల్చి
కార్య మిట్టిది యనఁగా నతండు
సంశయించి పిదపఁ జాన యున్నెడ కేగి
యిట్టులనియెఁ జిన్నయెలుఁగు దోఁప.

చ. వెలఁదిరొ! యుగ్రుఁడై యతఁడు వెల్లుచునుండెఁ దటాల్న నియ్యెడం
దొలఁగుము లేనిచోఁ గలుగు దొందర లెట్టివియేని యింకఁ బైఁ
బిలువఁగ నచ్చు, నీవపుడు పేరిమి మై నిట రాను వచ్చు; నిక్
దలఁచిన నీరు గాఁడె? యిటు తా వృథగా వెడలింప నేటికిక్.

క. అని యెన్ని చెప్పినను నవ్వనిత వినదు దానియెడల భయభక్తులతోఁ
జను నాతఁ డేమి సేయు? నెవనివళమగు? దాని నచోటు వాయఁజేయక్.

క. పదపడి లోఁకువ యగుటకుఁ గదలించెఁ గుకవి; నిల్లుగదలి చనెడియా
త్మదయితు చందమ్మునకుఁ మదిఁ దనదళకన్న నెల్లఁది మలమల మఱుఁగునఁ.

క. అటు లొక్కఁ రెండుదినములు 'కటకట' యని యెల్లరనఁగఁ గలికి యనశన
స్ఫుటకఠినోపోషణముల పటఁ గదలక యతని కరుణకై కాచునెడఁ. ౭౭

తే. గీ. కరుణ యొవయియు నాతఁ డక్కఱికి యెఱుఁగ
కుండువిధమున డాఁచి " యిట్లొంటినింట
విడుచుపిమ్మట పలసిన విడిది కిటకు
రమ్మనిన బుద్ధిగానుండు రమణి " యనుచు. ౭౮

క. లోనెంచి చాని నానానూనవిభూషణకదంబ మొకటియుఁ గొనక
మ్మానిని యిలు చేర్పించియు దానిజనని కిట్లుచార్త దా నంపించెఁ. ౭౯

క. నీకొమిరె దుర్మదంపుం బోకిళ్లకు నాకు రోఁతపుట్టెఁ " జను " మనఁ
వే కదలదు రెన్నాళ్లకు శోకించుచు లంఘనముల సుక్కుచు నుండెఁ. ౮౦

తే. గీ. దానియాస్తి యావత్తు నీదగ్గఱ కిపు
డంపితిని నీవు వచ్చి నీయాఁప్తజాతఁ
దీసికొనిపొమ్ము లేనిచో దీనిని బల
వంతముగ నిల్లు వెడలింప వలసి వచ్చు. ౮౧

క. అనుమాట వినినయంతన చని తా నవ్వేశ్యమాత జామాతను నే
ర్చినరీతి వేఁడికొని యాతని చనవుం గాన కంతఁ దనయఁ గనియుఁ. ౮౨

క. మెలమెల్లన బోధించియుఁ జలమున రానొల్ల నసెడిచానఁ బలిమిఁ
బెలికిఁ గొని చనె; నది యవ్వలఁ దనయిలు సేరి లోన వగచుచునుండెఁ. ౮౩

క. ఇదియంతయు విని " " దైవము బ్రతికించెఁ నన్ను నాదు పట్టయి" యని యు
మ్మదిత యిలుసొచ్చెఁ గవ్యపక్షదుఁ "డదియేమనునో" యనెడిశంకనెనుబడఁ

చ. కళవళమందుచుఁ వెతలఁ గందుచుఁ గుందుచు నున్నబోటి యు
ప్పల వలపుఁ మగండటకు వచ్చినయంతన తేఱిచూచి నె
ల్వాల దిగఁదార్చి యాతనిచపిఁ బడి కుల్కఁగ సాగె నద్దిరే!
వెలచెలి కబ్బునవ్విరహవేదన లీఁద నశక్య మెట్లగున్.

ఉ. "ఏమిటికై వరించితివో, యివ్వెడఁగుంగవిఁ దీరెఁగాదె! యీ
యీమువమెల్ల, నింకయిన నవ్వలి కంపక కొంప కేమటం
చీమెయి దూర్చెదే?" యనుచు వృద్ధ వెసఁదలనోరు మొత్తుకో
గోమలి తెక్కసేయకయ కూటములఁ గరఁగిం దు నక్కవిఁ. ౪౬

ఉ. ఆగతి నిర్భయంపుసుఖ మందుచు నాగజయాన లోన నా
నాగతి "నాప్రియుం డిటకు నాకయి తాఁ దనయంత వచ్చు బ
ల్లోఁగినవాఁ డెటుల్ దలఁపులో ననుఁ బాయుఁగలండు? దుర్మతుల్
వాఁగెడికూఁతలఁ విడుచువాఁడె ! యతం" డని యెంచు సారెకుఁ. ౪౭

చ. అచట నుదారుఁడుఁ దరుణికై వగఁ జెందుచు నెప్పుడేనిఁ దా
న చని వెలందిఁ జూచుటకునై మది నెంచియు నట్లుఁలెనచో
"సచివులు భృత్యులుఁ మిగులఁ జొక్కఁగ నెంతు" రటంచుఁ గొంకు "న
ప్పిచికిలగంధిసాటి పనివేలను లే" రని లోనఁ బింతిలుఁ. ౪౮

క. డోలాయమాన మగుమనితో లీలలు దక్కి యతఁడు తొయ్యలి 'ఘోటో'
లాలోకించుచుఁ గుందుచుఁ గాలమ్మును గడుప్రయుం డెఁ గళవళపడుచుఁ. ౪౯

క. ఆరీతియెల్లఁ గని యవ్వారాంగన యిటకు మరల వచ్చుట తగ దం
చారూఢి నతనిమిత్రులు వారించెడిపలను జూచువారయి కడఁకన్. ౫౦

తే.గీ. దానియప్పటివర్తనఁ దథ్యముగ నె
ఱింగి "యిప్పటికేని యీరంగులాఁడి
వాని వదలదు నీకు నీవంత యేల?
కావలసెనేనిఁ బట్టియీఁగలము మేము" ౫౧

క. అనుడు "నటులాచరించునె? వనితకుఁ బొరపాటు మొదల వచ్చెనుగా క
ప్పని బుద్ధికృతము గా" దని తనమదిలో నున్న తెఱఁ గతండు వచింపఁ.

క. వారును నొకసమయము గని యారామామణికిఁ గవికి నగుచేరిక క
న్నారంగన్ జూపంగ నుదారుని రాగాంకురము మొదటికి నశించెఁ.

క. తనతప్పిదమును బ్రియుఁడే కనులాగఁగఁ జూచుటయును గాంత యొకవిధం
బున నపుడు బొంకి నమ్మిమి ననరాని దురుక్తులెల్ల ననిపించికొనెఁ; ౫౩

చ. పదపడి యింక నాతనికృపఁ గడియించుట దుర్లభం బటం
చెదఁ దలపోసి యీస మొడలే నశియింపఁగ ధైర్యమంతయుఁ
వదలి "యిఁకేటి బెట్టుసరి! వైఖరి బొత్తిగఁదప్పెనంచు న
మ్మ్రదిత "యుపాయ మిట్టి" దని మూఁటికి నెంచి కృతప్రియత్నయై. ౯౪

మ. తనకుఁ దానయి యొక్కరేయి యతనిఁ దర్శించి దీనాస్యయై
యనుమాన మ్మొక్కయింత లేక చరణమ్ముందుఁ శిరంబుంచి, పే
ర్మి ననుఁ వేగరుణింపఁ దప్పదనుచుఁ మేలెంచు మంచుఁ వచిం
పనిదయ్యుఁ స్ఫురియింపఁ జేసి కరుణఁ బాటింపకున్నంతటఁ. ౯౫

ఉ. కుందుచు నింటికేగి దనకుఁగల తెల్వి యదెల్ల దైన్యపుం
జందమునంద చేర్చి యొక జాబిటు వాఁయఁగఁ బూనె, నద్దిరా!
చందనగంధు లొట్టి ఘనసాహస మైన నొనర్చి బొంకి నా
ఘం బిమచెయ్వులఁ నెనుకఁ దొక్కఁగఁ జేయుదు రెట్టి కుర్విద్ధునిఁ ౯౬

క. 'యమ్మారాఁవై' గారికి నమ్మినమోదాసి చరణనతముఖియై దం
డమ్ములు సారెకు మ్రొక్కుచు నిమ్మయి వాఁసిరొను మనవు లియ్యవియయ్యెఁ ౯౭

చ. ఎనిమిదియేండ్లనుండి మిము నేక్షణముఁ బెడఁబాయనైతిఁ గా
దని తమ రూరికిఁ జనినయప్పుడు కాలము లెక్కపెట్టుచుఁ
దినములు పుచ్చుదాన నిదె! దేవునిచెయ్దిని నాఱునాళ్లమం
డి నెనరుమాలి మీరు కరుణింపమి నీగతి నుంటి నొంటిగఁ. ౯౮

క. ఇఁక నుండఁజాల నాచేయు కుటిలచేష్ట లవి యెన్నియో మనమున లె
క్కకుఁ దా మెటింగి యోజించి కరుణ నిల్పఁదగు నాదుజీవము తతితోఁ. ౯౯

క. పేరేల చెప్పవలె నఁ బేర్కొనించి రిటుమీకుఁ బ్రియము గలుగునా,
రారయ కాదురోబ్ధకు ధీరత్వము గోలుపోయితిఁ జెడితి నిటుల్. ౧౦౦

క. నాకర్మమ్మునఁ గలపని యేకారణమైన నేమి, యిటు లొకపరిఁ దాఁ
జేకూరె నిక్కమిది పై శోకించితి మొదలఁ దెలివి చొప్పడదయ్యెఁ. ౧౦౧

చ. తదుపరి యెంత యేడ్చినను దాఁ "జెయి గాలినమోఁద నాకులఁ
వెదకుట వంటి దయ్యెఁ; నను వీటోడిగా గణియించి యిట్టిబె
ట్టిద మగువంతకుఁ జొనుపుటే యొకయాటుగ నెంచి వారు న
న్నది ప్రానరింపఁజేసి రెవరైనము గర్మము దాఁటుపాఱమే? ౧౦౨

క. ఈగతి నాతల వ్రాసె వృథాగతి విధి, తలఁపు మిమ్ముఁ దగులమి నొరుపై
రాగిల్లి మనఃపూర్వకభోగము గావింప లేదు పొరఁబడి చెడితిఁ. ౧౦౩

ఉ. ఏకొలఁదందుఁ బుట్టినను నిన్ని దినమ్ములనుండి మీగృహం
బేకనివాస మాట నిఁక నిప్పడుపుంగొలపుంగృహమ్మున
న్నాకుఁ బదమ్ము లాఁగవు, ధనమ్మును వద్దు మనమ్ము వద్దు నా
రాఁకకు మాతఁ డొప్పుము కరమ్ములు మోడ్చితి నేడ్చితిఁ సఖా.

చ. కడుపున కింత యన్నమును గట్టుకొనంగను బార్శీతచీరలే
నిడుఁ డిది చాలు; నాయనువు లెంతకు నీచెడుమేన నుండు న
క్కడదనుకఁ భవచ్చరణకంజములఁ గనిపెట్టుకుందు నిల్
దుడిచెదఁ బ్రక్కలఁ బఱతుఁ దొట్టటికర్మము నెంచుచుఁ బ్రియా.

ఉ. ఇచ్చక మంచు నెంచకుఁ డిఁకెన్నఁడు నన్నును గూడవద్దు పై
రచ్చను వ్రాసి యిచ్చెదను రాగి దుగానియుఁ గోరకుండ, లో
నచ్చదు నాకుఁ దల్లికిని నాథ! యెటుల్ వసియింతు నింట, నా
ముచ్చటిదొక్కటే, చిగురుమద్దిటు చెల్లఁగఁజేయు మెమ్మెయిఁ. ౧౦౬

ఉ. మీ రెటు నేయు మన్న నటు మీఅక చేసెదఁ, గన్నులార మి
మ్మారయు టొక్కటే వలయు నన్యము గోరను మీదుదాసి కీ
చేరిక నిచ్చి పాదములఁ జేర్పుఁ డదే పదివేలు; దీని నిం
కేరికిఁ జూపకే పనుపుఁ డించుకవార్త, క్షమింపుఁ డన్నియుఁ. ౧౦౭

క. ఇచ్చయొ యనిచ్చయో మీరిచ్చపలప్యాంత కిపుడ యేర్పఱుపవలెఁ
బొచ్చెమ్ము వలవ దది మీ యుచ్చరములతోడ వాసియు టభ్యర్థింతుఁ. ౧౦౮

క. అని వ్రాసియంపుటయు దానిని గని యాతండు మనసు నీ రగుటయు మా
నినిఁ దలఁచి తలఁచి తనలో ననుకొను నిక్కారణిఁ బ్రేమ మగ్గల మగుదుఁ.

మ. అకటా! యంతటిదాని కిక్కారణి దైన్యం బింత వాటిల్లునే?
వికలత్వం బవురా! నృపాంగనగతిఁ వేమంది సేవించుదా
నికి దాస్యం బుచితంబె! యెంతవగపుఁ జిత్తమ్మునఁ లేనిచో
నకి యీనీచత కొప్పునే! చెలిరో! పశ్చాత్తాప మిట్లున్నదే?

క. కానిమ్మ నిన్ను మరలఁ బూనికమైఁ గొన్న మొగముపొంతన్నె లోకుల్
"ఛీ! నింద్యుఁ" డనుచు నుమియరె? నా నేరం బేమి యిచట? నాలీమణిరో.

ఊ. నీటును గోటునుఁ దగిననేరుపు నోరుపు వన్నెచిన్నెలుఁ
దేటయుఁ దెల్వియుఁ గలుగునెయ్యపుఁదొయ్యలు లెంద జూని నీ
పాటివెలుఁదు లౌదురె? నెబాను! బళా! వహావా! వహవ్వా! నీ
మాటలసొరుతీరు గలమానిని నేను జగానఁ గానఁగా.

చ. గఱగఱలాడు గాగరలు కంగులు రంగు లెసంగు రెకలుఁ
హరువును మర్వునుందగు పయంటలు 'షూడరు' లత్తరుల్ విరుల్
గర మలరారు భూషలును గాక వెలందు లటంచుఁ గల్గిరే?
సరసిరుహాక్షి! మీకొలముచానలలో నినుఁ దక్క నొక్కెడఁ. ౧౧౩

చ. అగుదువు సోయగమ్ము గలయట్టి విలాసిని వైన నేమి, నీ
సొగసును జూపుకోపులును సుందరి! వ్యర్థము లంచుఁ జెప్పఁగాఁ
దగు; నది యేమనఁ వినుము తన్విరో! యోగ్యత లేనియప్పు డ
మ్మగువను బొందువాఁ డనఁగ మాలఁడొ? మాదిగవాఁడొ? గాఁదగుఁ. ౧౧౪

తే.గీ. ఎంతసౌందర్యముండిన నేమిఫలము
యోగ్యత యొకింతగలుగని గుణవతిమణికి?
నెన్నినగ లెట్టిహృదయేశుఁ డెట్టితళుకు
లుండినను బొట్టులేకున్న ముండయనరె?

తే.గీ. నిన్ను నిందించుకన్నను నన్ను నేన
నింద యొనరించు టది మంచిచంద మతివ!
కాన నావంటి విశ్వాసహీనుఁ డెందుఁ
గానరాఁడు జగమ్మునఁ గలికిమిన్న.

ఊ. ఎందఱనైనఁ జూచితి నికెందఱనైనను జూడనుంటి నో
నుందరి! నీదుచందమును సొంపును నింపు దలంపు నింపు నే
మందు నవారవిందవదనా! పద నాయెద నాటఁబోకు నీ
కుందగు నందకానిఁ గయికొందును నా కయి కుందనేటికిఁ.

క. అని యచ్చెలి తనయెదుటఁ గనుపట్టినభాతి దోఁపఁగాఁ బల్కెడి యా
తనిచందము గని దూతిక యను, "నయ్యా! నన్నుఁ బంపరా! యిఁకనైనఁ".

క. దానఁ దెలివొంది తన యజ్ఞానభరం బగి యెటొంగేఁగా! యని లజ్జన్
[illegible] "జను [illegible] మే నీ-తే" [illegible]

చ. అన నదియేగె, నంతవఱ కాజలజాక్షియుఁ 'బోయి దూతి ర' దనుకొను, 'లేఖ తెచ్చునొకొ ?' యంచుఁ దపించు నొసంగకుండునే ?' యని ధృతి గాంచు "వట్టియడియాసలె" యంచు నిరాశ నించు, 'డే నిని దిని ప్రాణముల్ విడుతు నే' ననుకొంచు గణించు మంచులన్. ౧౨౦

ఉ. నేర్చియొ నేరకో యిటుల నేనొనరించితిఁ దప్పు, దాన బల్ పేర్చిన యాగ్రహమ్ము మెయిఁ బ్రేమయొకింతయు లేక యింత న న్నేర్చునె ! భార్యనే, పడపుటింతిని గానె ? యిదెంత దోస మీ చర్చ యదేల ? యీతనికిఁ జచ్చి యశ మెమ్మెనఁగూర్చు టొప్పదే. ౧౨౧

క. అని కృతనిశ్చయయై విషమును సిద్ధము చేసికొని యమోఘ వ్యవసా యనిబద్ధచిత్తయై యుండునెడన్ దటి కేగి యయ్యనుంగున్ జెలియున్. ౧౨౨

క. "ప్రత్యుత్తర మీ లే" దన నత్యంతామర్ష ఘర్షితాంతరయై "ప్రా ణత్యాగమె వర మిఁక సంస్తుత్యననుగుణంపుబ్రతుకు చొప్పడనేలా ? ౧౨౩

క. మను వేశ్య లొక్కఁ గొందఱు తనువున్ విటుతోడ వీడి తద్ధయుఁ గీర్తిన్ గొని, రేను విటుని యపమతి కని, ప్రాణం బూడ్చి నుచిరయశమున్ గొందున్"

క. అని మరల మనము వెనుఁదీసిన దత్తఱపాటు దక్కఁ చెలి సంక్షేప మ్మునఁ దనయుద్యమమును నాతని కీగతి వారిసేఁ దెగువ దైవారంగన్. ౧౨౫

ఉ. "ఇంతకు మున్ను మీకు లిఖియించిన కమ్మపరికార మేను మీ చెంత భవత్పదాబ్జములసేవకునై బ్రదుకన్ దలంతు నో కాంత ! బహూక్తులేల ? యిది కష్టమొ, యిష్టమొ ? నేఁటిరాత్రికే పంతము మాని తెల్పుటది బాగని యెంచి నమస్కరించితిన్". ౧౨౬

క. అని వ్రాసి మరల నంపినఁ గనుఁగొని లోలోన నతఁడు కరుణ వొడమియున్ వెనువెంటఁ గోపఁ ముబ్బగఁ దనలో దానిట్లొకింత తల్లడ మందున్.

ఉ. చచ్చుట నిశ్చమేయగు విశాలవిలోచన, చాక యుండుఁగా కిచ్చట కెట్లు రాఁదగు? నిహీ ! యని యెల్లరు నవ్వరే ? సరే, యచ్చటులాక్షి యీపయిఁ గులాచరణం బొనరించి కాలముం బుచ్చుటకన్నఁ జచ్చుటయె పో ! కడు మేలగు నెన్నిభంగులన్. ౧౨౭

వ. అని యాడ్డానిం దలంచుకొని.

ఆ.వె. ఇపుడు చావ నేల? యింతకు మున్న చ
చ్చితివి ; నీవకాదు చెలియమిన్న !
వీఁడు నట్టివాఁడె, భేదమ్ముగల్గునే?
మనకు నెన్నఁడేని వనజనయన. ౧౨౯

ఉ. పుట్టరె, గిట్టరే? జనులు పుట్టిన నేమగుఁ? గిట్ట నేమగున్?
గట్టగువర్తనమ్ము చెడి కాపథవర్తనులైనవారి కై
ప్పట్టున సౌఖ్య ముండ, దధవా యొకపట్టునఁ గల్గుఁగాక దా
నిట్టివయా నిసీ! చెడితి వెమ్మెయి నన్ జెడఁగొట్టి తంగనా! ౧౩౦

మ. గృహిణీవర్తనమందు నీకుఁ గలరక్తిన్ గాంచి నీహేతువై
బహుదుశ్శీలము మీకొలమ్ము గుణముం బాటించు నంచేంచితిన్
మహిళారత్నమ! యన్నియున్ మృషలె నీమాటల్; సెబా సింతకున్
బహి వెట్టన్ బడి ప్రాణ మూడ్చు మనుచున్ వారిసెన్ విధాత్యం డహో. ౧౩౧

ఉ. ఏనును జీవ మూడ్చుకొఱకే ప్రయతింతునో, దాన నేమగున్?
మానిని! యాఁడుదాని కది మన్ననఁ దెచ్చెడునట్లు పూరుషుం
డేని నొసంగఁ, దెక్కరణి నిన్ విడియుండుదు? నేమొగమ్ముతో
నే నినుఁ బూర్వమున్ బలె గణింతు? ఘటింపవు రెండునుం జెలీ." ౧౩౨

క. అని యత్తుదిజాబునకును దనప్రత్యుత్తరము నిడక తరుణీమణి దూ
తిని నంపుడు దా నచ్చెలి విని యాపై నొడలు వీడ విసమున్ మెసవెన్. ౧౩౩

క. అక్కతన నత్తలోదరి మిక్కుటమగు నార్తిగూరి మృతి గనుటయు నీ
వెక్కసపువార్త విని ఏపుది నెక్కుడు చింతించె నాతఁడిది యొప్పదొకో. ౧౩౪

ఉ. అయ్యది యెట్టిదైన హృదయంబు సదా తదధీనమూగతిన్
నెయ్యమునై మెలంగు నల నీటునెడంగుబోజుంగు నేఁటి క
త్తొయ్యలి యాత్మ హేతువున దుడ్కుమెయిన్ మృతిఁజెంద నెంతగా
దయ్యమునేఁతకై వగచి తాళఁగఁ గేదఁగుందఁగావలెన్! ౧౩౫

క. పగవారల మృతికైనను దగువారల హృదయమునకుఁ దాపము దవులున్
మిగులఁ బ్రియమైన యాసోయగపుంగని కతఁడు శోకమందుట తగదే?

చ. అరసితిరే? యుదారు గతి యక్కట! యెంతకు వచ్చె! దివ్యమా?
నురిఁగె, యళంబు గంగఁబడెఁ, బొక్కపుమేని పసందడంగె, దు

ర్భరమగు పాతకం బొకటి పైఁబడె, దుఃఖముతోడిపా టహో!
గురితప్పసంత వారసతితోఁ దగునే? తగుఁగాట మేరికిఁ? ౧౩౭

వ. పదపడి యయ్యుదారుఁడును.

ఈ. దానిపత్నియెల్ల దిగఁద్రావి స్వకీయపురమ్మునఁ జేరి యా
పైని స్వభార్య దాను నొకసాటి గృహస్థులపోల్కి నుండి, ర
జ్ఞానమదెల్లఁ బోయె, భవసాగర మెందు నసార మంచు లో
లో నెఱిఁగెఁ మఱియొయ్యెడల లోలుఁడు గామియు దానఁ జేకుఱెఁ.

క. ఆపయి వేశ్య లనినఁ దద్వ్యాపృతి గలవార లనిన నత్యధికాసూ
యాపరవశుఁడై చూచు స్వలోపము లన్నియును దలఁచి లో లజ్జించుఁ.

చ. తనభయ మింత లేమిని యదాయదలౌ నలయగ్రహారములో
గనుఁగొని వానిపై ఋణము గల్గుటకుఁ మది రోసి వానినె
ల్లను వెసఁ దీర్చి తల్లి తనలక్షణముల్ గని సంతసింప నీ
తిని గనె నెల్లభంగుల నుదీర్ణయశం బనిశంబు గ్రమ్మఁగఁ. ౧౩౮

గద్య.

ఇది శ్రీకింకవీంద్రఘటాపంచానన విద్వత్కవిబాలకళానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
రచియింపఁబడిన పాణిగృహీతయందు
సర్గ్వమును

షష్ఠాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

సంపూర్ణము.

—♦ పా ణి గ్ర హీ త ♦—

శు ద్ధ ప త్ర ము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
5	5	దాఁబహీవెట్టి	దాబహీవెట్టి
23	27	మెద్ధియేని	మెద్ధియేని
30	13	దోర్గిహమూఁది	దోర్గిహమూఁది
40	2	వెఱువఁడయ్యో	వెఱువఁడయ్యో
45	13	రాఁకకయి	రాకకయి
45	18	జగదేకచుందరీ	జగదేకసుందరీ
58	27	నాఁటఁగదల్లి	నాటఁగఁదల్లి
62	2	నరువది	నఱువది
68	18	దోఁసగ	దొసఁగ
76	17	యెఱయయూర	యెయ్యూర
78	2	కావింతు”	కావింతు” ర
78	3	న్న భృతిఁ,	న్న, భృతిఁ
86	14	దరిద్రు డి	దరిద్రుఁ డి
90	19	భోరున	బోరన
93	10	జాఁ;	జా;
96	23	దీఁపం	దీపఁ
100	14	చీ	చీ
107	15	నోసంగఁ	నోసంగ

బోబ్బిలి పట్టాభిషేకము.

శ్రీరస్తు

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ బొబ్బిలి పట్టాభిషేకము

ప్రథమాశ్వాసము.

క. సిరియును సంపదయును దా
మరతంపరగా నొసంగి మనుతురెపుడు శం
కరమాధవాబ్జజులుం ద
త్తరుణులు శ్రీరామకృష్ణధరణీనాథున్.

మ. శుభవర్గోదయమై యనేకనృపతిస్తోమాత్మభూతోత్నభూ
పరిభూతాపాదకమై కరీంద్రితురగేంద్రిస్యంద నేంద్రప్రభా
రభటీపాపకమై కవీశ్వరవచఃప్రఖ్యాతికావాలమై
పరిభవాబ్దం బలరాశి సంతతసుఖపర్యాప్తావభూయిష్ఠమై.

చ. పరితిపరిభవాబ్దమిట్టులె స్వభావశుభాస్పదమై యెసంగి యీ
క్షితినలరించెనో, యిదియె కేవల మీవలె నిట్టిదయ్యెనో
గతము నెఱుంగువారలకుఁ గాక తదన్యుల కస్మదాదిపం
డితులకు నెట్లు వేద్యమగు నేటిది సాఖ్యద మెల్లభంగులన్.

చ. గతమునుగూడ నిట్టిదనఁగాఁ దగు; నేమన, బ్రహ్మాస్పష్టికిన్
క్షితిఁబ్రభవాబ్దమే మొదటఁ జెన్నెసలారెడి దయ్యె నేని యీ
గతినలరారుఁ బ్రభవమునాఁడగ్గు మంగళమాదియందు సం
గతమగు నెందునొప్పుఁగద! కర్జము లార్యులొనర్చు పట్టునన్.

క. పరిభవాబ్ద మఖిలసస్య
పరిభవాబ్దం బగుచు మిగులఁ బ్రభదైవారెఁ
బ్రభవవద్ద మఖిలమునకుఁ
బ్రభవరమున కర్థమునఁ బరిణతంబుగదా.

శ్రీబొబ్బిలిపట్టాభిషేకము

ఉ. అందు వసంతము దపను నభ్రసమాగమ మంబుజప్రభా
కందము హైమముగ గడచెఁ గంజముఖీకబరీభరోత్కరా
నందదమై యనంతరమునఁ శిశిరర్తువు తారసించెఁ జ
ల్లందన మాష్ణ్యముఁ సరితులఁ విభజించినచొప్పు చొప్పడన్.

క. రవి యుత్తరాయణమ్మునఁ
దవిలి మెలుంగందొడంగెఁ దత్కాలమరు
ద్భవగుణము రాల్చె నాకుల
నవపల్లవజాలములు గనంబడె లతలన్. ౭

ఉ. వేదకు సాదకుఁ సుఖము పెంపొడఁగూర్చుచుఁ బ్రాణికోటికిన్
ఖేదము నంతయుఁ గలుగు కృత్యము గన్పడనీక భూజనా
మోదము పూర్తిగాఁగొని ప్రభుత్వముతా శిశిరర్తువేలె మ
ర్యాదకులోఁగియే లెడి ధరాధిపతిఁ దలపింపఁజేయుచున్.

మ. భవుకంబై శిశిరర్తు విట్లలరు నప్పట్లఁ వివాహాదివై
భవముల్ వడ్డులు శోభనంబులు కృతుల్ పట్టాభిషేకమ్ములుఁ
శివవిష్ణ్వాదిమహోత్సవంబు లెలమి జ్జైనాన్నారె నేయూరిలో
నవలోకించిన సంగతప్రకృతికళ్యాణమ్ముగా నెల్లెడన్. ౯

ఉ. రాణ నిటుల్ ధరావరపురంధ్రిక చెన్నెసలారె నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణమునై; చెళపిళ్లకులుండు సత్కవి
ప్రాణము వేంకటేశకవి యాత్మగృహమ్మున నాప్తబాంధవ
శ్రేణిహితుఁ ద్వితీయసుతుఁ జేయఁదలంచె నవోపనీతుఁగన్.

క. సుతునుపనీతకి బంధు
ప్రతతిఁ బిలువంగ వారు వా రుండెడియూ
ళ్లతిముదమునఁ జని పిలిచియుఁ
గృతి వేంకటసుకవి యింటి కేతెంచి రొగిన్. ౧౧

మ. "పరమోత్కృష్టముగాఁగ బొబ్బిలిపురిఁ బట్టాభిషేకంబు మీ
రరుదేరఁ వలె రాజుగారు భవదీయాశీస్సు వాంఛించుచుం
డిరి; యేమో లిఖియించినాఁడ నని దీనిఁ మీ రుపేక్షింపకుం
డుఁడుగా" కం చొకకమ్మ యింటికడకు న్మున్వచ్చి నిల్చెఁ జెసన్.

చ. అది లిఖియించినట్టి సుగుణాత్మకుఁ డుల్మీరి రామలింగస
ద్వీదితుఁడు రాజచంద్రునకు దేశికుఁ డాంగ్లమునందు, నీని యు
భ్యుదయము గోరుచుండు పరమోత్తముఁ డీయనతోడ నేఁడు నె
మ్మరిఁగల యూహఁ దెల్పి ధృతిమై లిఖియింపఁగఁజేసెఁ బత్రికన్. ౧౩

ఉ. ఇంటికివచ్చి కమ్మఁబతియించి కవీంద్రుఁడు "రాజుగారిలో
గింటను మంత్రియింట నెనఁగెక్ సమకాలమునఁ బవెంచ్లి" యు
చంట కిదేగదా! తగు నుదాహృతి యంచు మనెక్ డలంచి రా
వంటయు మంచిగామి వినయమ్మున నిట్లు లిఖించెఁ బత్రికన్. ౧౪

ఉ. నాయెడ నేఁడుచూపిన ఘనంబగు నేర్మికి స్వస్తిగల్గుఁగా
కీయెడ మత్తనూభవునకే నుపనీతియొనర్పఁ జుట్టులక్
బాయని వేడ్కఁబిల్చితిని బార్థివ రాజ్యమహోత్సవంపు ను
శ్రీయిదియక్ గడుక్ దరిగఁజెన్నెసలారెడి నెట్లువచ్చుటల్? ౧౫

ఉ. పచ్చిన వెంటనే నెలవు పార్థివు లిచ్చుట కల్ల; యట్టిచో
పచ్చి యనుజ్ఞఁగైకొనక వారక వత్తునయేని మిక్కిలి
న్నొచ్చుకొను న్నృపాలుఁడు మనోగతినంచుఁ దలంతుదీని మీ
యిచ్చగణించి నన్ను క్షమియింపుటకే ఘటియింతు నంజలిన్. ౧౬

ఉ. ఆని వ్రాయంగను రామలింగవిబుసుం డాలేఖ భూనేతకుక్
వినిచెక్; నేఁ "డటులేల సంధియవహో! వెన్వెంటనే వారి నం
పను యత్నింతముగాక వచ్చునటులక్ వార్తయుండు" నా రామలిం
గవ వార్తెక్ జనియెక్ గవీశ్వరుఁడు శిష్యవ్రాతముల్ గొల్వఁగన్. ౧౭

ఉ. ఏ యిలుచూడ మంగళసమేధిత మై మఱి యేవితర్దియక్
గాయనగాయనీజనవికాసిత మై మఱి యేప్రతోళియక్
శ్రీయుత మై యెటంగనినఁ జేతము పల్లవితంబుగాఁగ శ్వ
శ్వేయసమూలకందమయి చెల్వొన బొబ్బిలి వోలె్చ నయ్యెడక్ ౧౮

చ. కవివరుఁ డప్పురంబెలమిఁ గన్నులపండువుగాఁగఁ జూచి "భూ
ధవు నెడఁ బోలిమానిసులు తద్దయు రక్తులుగావుటంగదా!
భవుకవిధానిధానముగ. భాసిల్లఁ ...బ్రోలిఁనలంకరించి రు: ...
త్సవమున కెల్లవారు" నని సంతసమంది నుతించె భూవరుక్: ౧౯

శ్రీబొబ్బిలిపట్టాభిషేకము

ఆ. వేదాధ్యేతలు శాస్త్రవేత్తలు జగద్విఖ్యాతులౌ సత్కవుల్
నాదబ్రహ్మము లైనగాయకులు నానాగాయనీరత్నములో
ప్రోదింగూర్చు మహోత్సవంబులు కడుం బొల్పార నయ్యుత్సవం
బానర్మమ్మగ నయ్యెఁ జూపఱులు 'పహ్వా' యంచు నగ్గింపఁగన్ 16

ఇ. పలుగతులన్ మనంబలరఁ బార్థివరాజ్యమహమ్మగాంచి య
క్కటికి సంతసించి నృపకాంతుని స్వీయకవిత్వసంపదా
కలితు నొనర్చి యాతఁ డిడు కానుకలన్ గ్రహియించి సమ్మదం
బలరఁగ వేంకటేశకవి యాత్మపురమ్మున కేగుదెచ్చెరన్. 17

ఈ. అంతట బంధువర్గములు నాప్తజనంబులు శిష్యసంతతుల్
సంతస మొప్ప వచ్చుటయుఁ జయ్యనఁదా నుపనీతుఁజేసె న
త్యంతముదమ్ముతోఁ గొమరు; నమ్మహమం దొకనాఁడు బందుగుల్
స్వాంతమునన్ హళాహళిని జల్పెడికోర్కినిదెల్పి రీగతిన్. 18

క. భవదాత్మజు నుపనయనం
బవలోకించితిమి మోద మందితిమి భవ
త్కవితామృతాప్తికై మా
చెవులూరుచు నున్న వేమి చెప్పుదు మనఘా. 19

ఉ. గద్యాలాదులలోనిమచ్చటలు వక్కాణింపఁగా వింటి మో
విద్వత్సత్కవి! మొన్న బొబ్బిలికి మీ ర్విచ్చేసినారాఁ గదా!
తద్వార్తల్ విన వేడుకయ్యెడిని స్వాంతమ్మందు మా కంచు వా
ర్ష్మద్యోగంబు వెలార్ప వెంకనయు నామోదంబు దీపింపఁగన్. 20

ఊ. వినఁదగునట్టిసత్కథయె వృచ్ఛయొనర్చితి రీరు వేడ్కమై
వినిచెదఁగాని దాని సుకవిపరీవేద్యముగాఁగఁ గావ్యముం
బొనరుపుఁడంచు నల్లపుడె బొబ్బిలి క్షోణిఁడు వచించెఁ జేయుచుం
టిని నెలలోపలన్ముగిసెడిన్ వినవచ్చు ననంతరమ్మునన్. 21

క. ఇఁక నొకమాసమితయును
నకుఁ జాలదీయగునుగాదె నాపెద్దకుమా
రకునకు నయ్యెడ మీకో
రికి సేవనేర్పుంగలాఁడ భ్రుతముగ ననుచున్, 22

ఉ. వారలు సంతసించి మది వారక వెంకనపుత్రుఁపెండిలిఁ
గోరుచు "నెప్పుడెప్పు"డనుకొం చుడివోవని వేడ్క నుండి రెం
తే రహి స్వాధికారమునఁ దేల్చి భువిఁ శిశిరర్తురాజుసా
ధారణమైన గేస్తుబలెఁ దాసురిఁగెఁ విగతాయతిస్థితిన్. 28

శా. అంతఁ వచ్చె వసంత మెల్లెడ నసేకానోకహామోదమై
కంతుం డెంతయు వింతవింతయచులఁ గల్పించి స్త్రీపుంజన
స్వాంతమ్ముల్ గఱఁగించి యాత్మ్రప్రభుతఁ సాఁగింపఁగాఁజొచ్చెనే
ప్రాంతమ్మందునఁజూచినఁ శుభము లై భాసిల్లె నాశాంతముల్. 29

ఉ. నీలగిరీంద్రిసానుగతనిర్మలశీతలతానుభూతికై
వాలాడి కోర్కిలుప్పతిలఁ బశ్చిమఖండనివాసులేగి ర
క్కాలము నాత్మ రాజ్యమునఁ గడ్వఁగఁజట్టిజమీనుదార్లు వోఁ
గా లలిమై గతానుగతికమ్మయి కన్పడె వారివర్తనల్. 30

చ. నవనవపుష్పిణుల్ లతలు నవ్యకిసాలయశాలిభూమిరు
ట్పావరములఁ స్వయంవరవివాహవిధిఁ బరిణయించెఁ దన్మహో
త్సవము మదిం దలంచుకొని స్త్రైరిణు లాత్మ్రమనోనుకూలురఁ
సవసవమై స్వయంగ్రహణసంగతులఁ దనియించి రయ్యెడన్. 31

మ. వివిధంబుల్ ఫలజాతులుఁ వివిధముల్ విం డైనపుష్పమ్ములుఁ
జవిమెచ్చం దగుతేనియల్ పఠిలసచ్చందద్రిద్యుతుల్ యామినుల్
చెవికిం పైన వనప్రియపత్రిముఖపక్ష్యాహ్వానముల్ తద్వసం
తవిభూతిఁ వెలయించెఁ జంద్రనకుభృత్సంజాతవాతమ్ములుఁ. 32

మ. విభవాఖ్యం బగువత్సరమ్మున నిటుల్ విశ్వానుకూలమ్ముగాఁ
బ్రిభవై వారె వసంతసంగతి దివారాత్రమ్ములఁ శోభన
పరిభవంబుల్ పలువాద్యముల్ ప్రవిలసద్వారాంగనామృత్యముల్
నభముఁ భూమియు నిండె వైదికులవినాశ్వాణంపు వేడ్కధ్వనుల్. 33

ఉ. అంతట వేంకటేశకవి యాత్మ్రజు పెండిలి తారసించెను
స్వాంతులు బంధుమిత్రులు మఱేగురుఁ బండితులుఁ గవులేగుదెంచి ర
త్యంతముదమ్ముతోఁ బుడమి యహ్లదమై వెలసెన్ సరాసరా నోక్కనాఁ
డంతకుఁ బూర్వమం బలెనె యాశని గోతి వారలాటలన్. 34

ఉ. కోరినయంత వెంకనయుఁ గోవిదులఁ గడుగారవించి యో
ధీరవరేణ్యులార ! భవదీయసమాదృతి కెంతయుఁ ముదం
బూరెడి నామదిఁ వినుతు నుత్తమనాయకుఁ డైనబొబ్బిలి
శ్రీరమణప్రకాండునభిషేకము నర్మిలి నాలకింపుఁడీ. 33

ఉ. భారతవర్ష మొప్పెసఁగుఁ బండితమండలి కాలవాలమై
చారుతరమ్ములౌ నదులు చక్రనిపర్వతపంక్తులఁ మహో
దారము లైనపట్టణవితానములుఁ జిరకీర్తి నొప్పుకా
సారములుఁ నిలింపులకు సైతము కన్నులపండు వౌనటఁ. 34

మ. నవవర్ష మ్ములలో విశిష్టధనధాన్యశ్రీలతోఁ గర్మభూ
మివిభాగమ్ములతో వివేకులగుభూమీపాలకశ్రేణితోఁ
గవితాధూర్వహులైనపండితులతోఁ గల్పాంతసుస్థాయివై
భవమై భారతవర్ష మొప్పెసఁగు గీర్వాణాలయపాఠ్యమై. 35

మ. ప్రతిగేహమ్మున దేవతార్చనలు శాస్త్రీపక్రియావాదముల్
కృతహోమానలధూమముల్ నిగమవాక్యోదారలౌదారకుల్
సతతాతిథ్యవిశిష్టభోజనములుఁ సంపన్నముల్ గాఁ దృణీ
కృతతద్బ్రహ్మపురందరుల్ ద్విజులు వర్తింతర్ధరామండలిఁ. 32

శా. ఛందస్సుల్ కనిపెట్టినట్టిబుధులుఁ సర్వంసహాచక్ర మె
ల్లందోర్విక్రమ మొప్పనేలిన మహాలక్ష్మీకులౌరాజులుఁ
బృందారణ్యములోనుగాఁగలుగు నుత్కృష్టంపుఁ దీర్థమ్ము ల
స్పందుల్ సర్వమతప్రవర్తకులు నిచ్చల్ వొల్చిరిచ్చోటనే. 37

క. ఈవర్ష మనందలి వి
ద్యావై భవనాగరికత లాదృతిమై నా
యీవర్షస్థులు కైకొని
ప్రావీణ్యము మెఱసిరిప్డు పరమోన్నతులై. 38

వ. ఇహసుఖమందుపట్టునసె యిందలి సంగతులఁ గ్రహించి వా
రహరహముఁ బ్రభూతసుఖ మందఁగ నేరిచిరంతెకాని భూ
ర్వహులయి పారిమార్థికపు వైభవమందఁగ నల్లవారికిఁ
దపఃక్షేత్రక్షేత్రమును దద్దగి వారికి లేదు నేటికిఁ 80

ఉ. ఇచ్చటి విప్రులేమి మఱి యిచ్చటి క్షత్రియజాతియేమి యిం
కిచ్చటి వైశ్యులేమి పయి నిచ్చటి పాపజులేమి యైహికం
బెచ్చునుఖంబుగాఁ దలఁప, నెంతకు నప్పరలోకసౌఖ్యమే
హెచ్చని తద్విరుద్ధసుఖ మేలవముఁ గొన రప్రమత్తులై. ౫౦

శా. చాతుర్వర్ణ్యము లెక్కయేమి యిచటఁ జండాలముఖ్యుల్ సుదు
ర్జాతుల్ గూడ నిహంబుకన్నఁ బరమే శ్వశ్శ్రేయసాపాదిగాఁ
జూతుర్వ్యాయును నేల? జన్మమది యిచ్చోఁబూర్వపుణ్యాప్తిసం
భూతంబౌ నని యేకవాక్యముగఁ జెప్పుం బూర్వపుఁ గ్రంథముల్. ౫౧

శా. ఈవర్షమ్మున నున్నపర్వతములం దెంతేని వింధ్యాద్రి స
ద్గ్రీవోపేతము నున్నతోన్నతమునై రాజిల్లు నమ్మేరువఁ
గ్రీవమ్మందలి యీసుచేత నిదియే కాదా! త్రిలోకమ్ములుఁ
భీవిభ్రాంతములౌ నటుల్ కలఁచి ముఁ బెంపొందె సత్యుద్ధతిన్. ౫౨

మ. అలవింధ్యాద్రికి దక్షిణాశఁగల వత్తైశ్వర్యపర్యాప్తిశో
భిలు సంస్థానము లెన్నియేని మఱి తత్పృథ్వీశసంస్థానపం
క్తులలోనొంటఁ గళింగదేశమున నెంతోకాంతిఁ జెన్నారు బొ
బ్బిలిసంస్థానము శూరతాగరిమకుఁ బేరై యశఃకందమై. ౫౩

తే.గీ. "అచటఁబుట్టిన చిగురుఁగొ మ్మ్రొనఁ జేవ"
అనుచుఁ బెద్దన మును చెప్పినట్టి విధము
బొబ్బిలిపురమ్మునకు సరిపోవుఁగాని
అతిశయోక్తి వేఱొక్కటి నతుకుపట్ల. ౫౪

ఉ. ఇంతకు హెచ్చురాఁబడికి నెంతయుఁ దావలమై చెలంగు భూ
కాంతుల రాజధానులను గంటిమికాని యొకంట నిన్ని శీ
మంతము లైనసౌధముల మన్ననకెక్కిన కోటచూడలే
దంతును భ్రాంతునుంగలదె? యన్నరపాలుని సౌధరాజికిన్. ౫౫

తే. గీ. ఆంధ్రదేశమ్మునంగల యఖిలరాజ
మణుల కోటలయందలి మాడుగు లవి
యెల్లనొకతల యిందలి వెల్ల నొక్క-
తలగ నిడి తూఁప నీవియె హెచ్చుచిలుగఁ దూఁగు. ౫౬

ఉ. అన్నియు నభ్రచుంబనసమర్థము లన్నియుఁ జిత్రచిత్ర సం
పన్నము లన్నియుఁ విమలభాకమనీయము లన్నియుఁ జమ
త్కృన్నళినాకరానిలసమృద్ధము లన్నియుఁ దన్నృపాలున
భ్యున్నతి దెల్పఁగాఁ దగిన పొల్పెసలారెడి వల్లసౌధముల్. ౫౫

చ. వెనుకటి విన్నియున్నను నవీనముగా మనరాజచంద్రుఁడే
పున మటికొన్ని సౌధములు పుణ్యయశోనిధి తండ్రిగారిపే
రున వెలయించుపూనికయి రూఢిగ వింటిమి; యేండ్లకెందుఁ దృ
ప్తిని గనరామి దెల్పుదురు పెద్దలు ; వార లసత్యవాదులే? ౫౬

ఉ. ఇప్పటి బొబ్బిలింగుటచియే యిపుడిరుచుక సంగ్రహించినే
డెప్పితి వెక్క బొబ్బిలి విశేషములం దిలకింప నొక్కనాఁ
డప్పురి తూర్పునందు నొక యర్ధపురగ్రోశముఁ బోయినార మం
దిప్పుడొ రాతికంబమొకఁ డెత్తయినట్టిది చూడనయ్యెడిన్. ౫౭

క. * వెనుకట్టి యుద్ధమునకుఁ జెం
దిన ముఖ్యాంశములు దానఁ దేటతెల్లఁగు బా
సను వ్రాయఁబడిన వున్నవి
మొనసెన్న నె జ్ఞాపకార్థము నిలిపి రదియుఁ. ౫౮

---

* ఈ స్తంభము బొబ్బిలికోటయుండు స్థలమందు గుఱుతునకుఁ గట్టింపఁబడినది. యమ్. బుస్సీని సహాయము చేసికొని విజయనగరపురాజాగా రగు విజయరామరాజుగారిచేత 1757 సం. జనవరి నెలలో సదరుకోట ముట్టడింపఁబడినది.

అప్పటిరాజాగారగు గోపాలకృష్ణ రంగారావుగారు 8 గంటలసేపు యుద్ధము చేసిన పైని తమకోటను కాపాడికొనుట అసాధ్యమనియు, మానముకన్న ప్రాణము విడుచుటే ముఖ్యమనియు తలంచి అంతఃపురస్త్రీలను పిల్లలను చిచ్చుపెట్టి చంపించి పిమ్మట యుద్ధములో తమ వీరభటులతో వీరస్వర్గమందిరి. తన ప్రభువు నందు విశ్వాసముగల తాండ్రపాపయ్య యను సరదారుఁడు రాజుమునుండి వచ్చి యాడవనాటిరాత్రి జాగరూకతగల పాహారాలను సేర్పునదాటుచు డేరాలోఁజొచ్చి విజయరామరాజుగారిని పొడిచి చంపి పగదీర్చుకొనియెను.

ఇది 1891 సం. శ్రీరాజా శ్రీవేంకటక్ష్మాపతి రంగారావుగారి వలన కల్పింపఁబడినది.

తే.గీ. దాని నిల్పినయట్టి భూజానినేటి
మేనికిఁ బితామహుండు విజ్ఞానఘనుఁడు
అంతటి ప్రయోజకుండు ధరాధిపతుల
యంసు నెందులేఁడని చెప్ప వింత మెంసు. ౪౨

ఉ. బొబ్బిలివారికిఁ మిగులఁబొంపిరివోవ్ర యశంబునిచ్చి వే
రబ్బురముఁ ఘటించునల యల్లడి యుద్ధము కారణమ్ముగాఁ
బ్రిబ్బినకఁ స్తి నన్నగరి పాడటి జాడటి కాడువాటియుఁ
దిబ్బగమాటియుఁ బ్రిథితదృశ్యములందొక దృశ్యమైతగెన్. ౪౩

చ. అది గనుఁగొన్నమాత్ర విజయావనిపాలుని దుర్నయంబు దు
ర్మదులు పరానుసైన్యముల రాయిడి దుష్టతురుష్కసైన్యరా
డదయత వెల్మశూరుల నయాంచితబాహుపరాక్రమస్ఫుర
త్కదనము నొక్కపెట్టుగను గన్నులఁగట్టిన యట్లు ప్రేలెడిన్.

శా. వీరక్షేత్రమటన్న పేరుగనుటఁ విశ్వస్తుతిఁ బొల్చుటఁ
శూరశ్రేష్ఠుల సచ్చరిత్రములచే స్తుత్యర్హమాటఁ సమి
ద్ధీరాగ్రేసరులైన నెల్మల యసృక్తేజంబుచే నానుటఁ
శ్రీరంజిల్లని తత్పరిజేశ మఖిలప్రేమాస్పదం బయ్యెడిన్. ౪౫

ఉ. ప్రాఁత యయోధ్యకుం బిదపఁబట్టణమొక్కఁ డయోధ్యపేర నే
రీతిగఁ బూర్వపేర్పడె నిరీతిక మై యటులేయిటఁ సుఖి
ఖ్యాతికిఁ గొత్తబొబ్బిలియు నాకర మై చెలువారె రావణా
రాతికుటుంబముంబలెనె రాజకుటుంబమూ నిల్చె నిచ్చోటన్.

శా. ఆసంస్థానపుఁ బ్రాక్చరిత్ర పరిథమం బాలింపుఁడామోదటఁ
శ్రీసంపన్నముగాఁగఁ బ్రస్తుతకథఁ జెల్వారవిన్పింతు స్వ
ర్వాసుల్ సైతము చోద్యమందఁగల దుర్వారప్రతాపాఢ్యుఁ డు
ర్వీసాధ్వీమణి భర్త వేంకటగిరి శ్రీనాయకుండొప్పగున్. ౪౮

ఉ. పెదరాయం డనుపేర నొప్పెసఁగు నా పృథ్వీశుఁడే రాజ్యపుం
బదవిన్ దూరపుదేశమం దెలమి సంపాదించి యచ్చో సుతుఁ
ముదమెప్పారఁగ నుంచె నీతఁడు యశఃపూర్ణుండు లింగాహ్వయుం
డుదితార్కప్రభతోడ నేలెఁ బితృవత్తోర్వీస్థలిఁ బిమ్మటన్.

చ. జనకునకుఁ జమీనెవఁడొసంగెనొ యట్టి తురుష్కభూమి పెం
పున నొకరాజకార్యమును బూని యిటఁ జనుదెంచి వేఁటఁబో
యిన యపు డాత్మజాతు నరులేఁడ్తెఱఁ బట్టుకపోవ నప్డుచే
యునదియు లేక శీఘ్రన నృపోత్తము సాయము వేఁడె వేఁడినన్. ౫౯

మ తనసేన న్నడిపించి ఖానుకొమరుఁ దద్వైరిబంధమ్మునుం
డి నిమేషమ్మునఁ దెచ్చియిచ్చుటయుఁ దద్ధీరత్వముఁ జూలనా
యన మేనోళ్లఁ గొనిస్తుతించి పూర్వమట మున్నర్పించు రాజ్యమ్ముగా
కనఘుం డింకొకకొంత యిచ్చిచనె స్వీయంబైన దేశానకున్. ౬౦

తే. గీ. అలతురుష్కునిపేరు బెబ్బులికి వాచ
కంబయి తురుష్కభాషలోఁ బ్రాలుకతన
బెబ్బులి యనంగ నొకకోట పృథివిపతియుఁ
గట్టె నాతనియెడఁ గృతజ్ఞత యెసంగ. ౬౧

తే. గీ. బెబ్బులియె నాఁడు నాఁటికి బొబ్బిలి యయి
యెల్లఁ దెసలఁ బేర్కొనఁబడెఁ; నిమ్మహీశుఁ
డాత్మజులు లేమి దత్తుఁగా నల్ల వేంక
టగిరి వంశమ్మునుండి తాను గొనెఁ గొమరు. ౬౨

ఉ. వెంగలరాయనామమున విశ్రుతుఁడౌ నలదత్తుఁ డెంతయుఁ
రంగుగ రాజ్యపాలన మరాతిభిదాభిదురంబుగా నొన
ర్చెం, గవులఁ బుధేంద్రుల భరించెఁ, జరించె జగమ్ము " వీనికీ
డుంగలదే " యటంచును గడుంగడుఁ దన్ను నుతించి ప్రొక్కఁగన్. ౬౩

చ. అతనిసుతుఁడు రంగపతి యన్నిట నన్నరనాథుకన్న ను
న్నతిఁగని రాజ్యమేలె; సుగుణంబులపోరివు తదాత్మజుండు భూ
పతి నలరించి మించెను బ్రిజల్ జయవెట్టి తనున్నుతింప స
ద్ధృతుఁ డితఁ డొప్పు రాయఁడపరంగధరారమణాభిధానుఁడై. ౬౪

తే. గీ. అతఁడు గోపాలకృష్ణరంగావనీంద్రు
దత్తుఁగాఁగొనె; నీరంగ ధరణినాథు
కాలమునయందె విజయనగరపు మేని
తోడయుద్ధపరిసక్తి పరిస్తుతమునయ్యె. ౬౫

ఈ. ఆకదనమ్మునం దతని యాప్తులు నాతఁడు సోదరుండు ని
ర్భీకుఁ డపారశౌర్యనిధి వెంగళరాయఁడు చూపినట్టియు
ద్రేకము నేఁటికిఁ సకలదోశమువారలు చెప్పికొండ్రు త
ద్వాక మె పెల్మవాతికి నపారయశక్రపదమ్మయ్యె నెల్లెడఁ.

క. గోపాలకృష్ణరంగ
క్ష్మాపతికొమరుండు నిసువ్రు గాక కష్టమవా
రాపన్ను లగుటఁ సురపురిఁ
బ్రాపించిరి పెలమవారు పటుశౌర్యమునఁ.

తే. గీ. అతఁడు వేంకటరంగరాయావనీంద్రుఁ
డల పరీక్షిత్తుబలె వృద్ధినంది తనకుఁ
గలుగుగండమ్ము లెల్లను గడచి గోల
కొండపురికేగి ఫాదుషా కొలువుఁ జొచ్చి.

ఈ. ఆయన ప్రీతి పైకొనెడి యంతకుమున్న స్వదేశ మెల్ల నా
ర్యేయుల యేల్బడింబడియెఁ; గీర్తిధనుండగు బొబ్బిలిప్రభుఁ
శ్రీయుతుఁజేసి యాంగ్లనృపశేఖరు లెంతయు గారవించి రా
ఫ్యాయితుఁగా నొనర్చె బిరుదావళు లిచ్చి నిజాముభూపుఁడున్.

తే.గీ. యుద్ధపుంజోటఁ గాకిపుడున్న ప్రాఁత
కోట క్రొత్తకోటలపేర నేఁటి వారు
వాడికొను కోటలం దల ప్రాఁతకోట
యీవిభుఁ డిటీవలను పెలయించినదియె.

ఈ. ఈయన రాజ్యకాలమున నెంతయు రాజ్యము వృద్ధిచెందె జా
తీయపుధర్మము ల్బుధనుతింగనె విప్రుల కగ్రహారముల్
శ్రీయుతముల్ సొనర్చె నుతు స్వీకృతుఁగా నొవరించె నారస
శ్రేయము లేమి రాయఁడప శ్రీనరపాలుని రావువంశజున్.

ఈ. రాయఁడపపృథ్వీభుండు తనరాజ్యపుష్టికి నేమి, స్వప్రజా
శ్రేయముపట్ల నేమి, కవిశేఖరసత్కృతికేమి, మేటిదే
వాయతనాదుల న్నిలుపునట్టి ప్రసక్తికి నేమి తండ్రి పై
చేయయి తద్దయుఁ యశమునొందె ప్రభుత్వ మొనర్చుఁజక్కఁగన్.

ఉ. ఈనరపాలుకాలమున నే కడుఁబొంపిరివోయె నాత్మసం
స్థానమునం దసంఖ్యముగ ధర్మము లయ్యవియెల్ల సత్కృపీ
శానులు పూర్వమే వినుతిసల్పి కృతుల్ గచియించి రందుచే
నేనిట విస్తరింపక గణించి స్పృశించి యుదాహరించితిన్. ౨౩

చ. అనఘుఁడితండు వైష్ణవమతాస్థ కడుఁజెలువారఁ దన్మత
స్థనియతసంగతుల్ గొనుచు ధన్యుఁడు భక్తికి నాలవాలమై
వినుతికి నెక్కఁ; నీయన వివేక మమేయము పుణ్యకీర్తిసం
జనకము వర్ణనీయగుణసంగుఁడితండు సమస్తభంగులన్. ౨౪

చ. నలుపురు పుత్రులీయునకు నల్వమొగంబులువోని యుత్తముల్
గలిగిరి వారలెల్లరును గణ్యయశుల్ సుగుణాలవాలముల్
కలికలుషాపహర్తలు జగన్నుతు లందుఁ బ్రభుత్వమూనె ను
జ్జ్వలమతి శ్వేతశైలపతి హారల కగ్రజుఁడై చెలంగుటన్. ౨౫

శా. శ్వేతాద్రిప్రభు రంగరావు ధరణిక్ శిక్షించుచుం దండ్రి సం
ప్రీతిం బూనిన ధర్మకార్యములు పేర్మిం బూర్తిఁగావించి ప్ర
ఖ్యాతిప్రాపకుఁడయ్యె రాజ్యమునకుక్ గల్పించె బల్ వృద్ధి శ్రీ
సీతారామని దేవళమ్మునకు నిచ్చెక్ వృత్తి సంపృప్తిగన్. ౨౬

ఉ. ఇతఁడనపత్యుఁడౌకతన నిద్ధచరిత్రునిఁ బీఠికాపురీ
క్షితిపతి పుత్రి దత్తునిగ స్వీకృతిఁజేసె; నతండు సర్వపం
డితహితుఁడై నిరీతిగ మనీషిహితమ్ముగ రాజ్యమేలి యం
చితమగు కీర్తిఁగైకొని ప్రసిద్ధికినెక్కె వదాన్యమూళియై. ౨౭

సీ. ధర్మాత్మఁడితఁడు సీతారామకృష్ణ రాయఁడపరంగారావటన్న పేరఁ
బరఁగి నృపోచితబహువిద్యలే కాక విప్రోచితములగు విద్యలందు
నైతము నైపుణి జనకు పర్యుత్సమ్ము కారణమ్ముగను సంగ్రహమొనర్చి
చక్కఁగా రాజ్యమ్ము శాసించి పెక్కులు ధర్మకార్యమ్ములు తగ నొనర్చి

తే.గీ. యును బురాకృతకారణమున నపత్య
భాగ్యమును నోఁచకే స్వర్గసదవిఁ జొందె;
బిదపఁ దద్భార్య తద్రాజ్య సదవి నూని
లక్ష్మి చెల్లయాంబికయేలె లక్షణముగ. ౨౮

తే.గీ. ప్రాత క్రొత్తశబ్దమ్ముల వ్యవహరింపఁ
బడెడి యారెంట రెండవ వరణమునకు
లలి మొదలుపెట్టినట్టి దీ లక్ష్మీచెల్ల
యాంబికయె యవ్వయప్పుమ్మద్ది నాత్మఁగోరి. ౬౯

తే,గీ. స్థలశిలాభోగమహిమలు దైవమునకుఁ
గాక మనుజుల కెటు లౌఁగంగనగును!
క్రొత్తకోటఁ గట్టినమీఁదఁ గొనలుసాఁగెఁ
దనదు వంశము తామరతంప రగుచు. ౭౦

చ. అటువయి నియ్యెడంబొడమి యన్యులవంశము నిల్పుపొంటె నే
గుట ఘటియించెఁ గాని తమకోసము వేఱొకచోటినుండి యి
ప్పటికి మఱొక్కఁ డియ్యెడకు వచ్చుప్రసక్తి ఘటింపలేదఁ; యి
చ్చోటుమహిమంబ యిట్టికులశోభకుఁ గారణ మెన్నిభంగులన్. ౭౧

ఉ. స్త్రీలనుగూడఁ గొందఱు పతివ్రతలొక్కొక చిక్కనందు ని
శ్చలమనీష వంశ మభివృద్ధికి రాఁదగునట్టి తంత్రముల్
పాలకసత్కుటుంబినులు పాడిగఁజేయుట మున్నచింతు మీ
శీలవతీలలామ మిటఁ జేసిన సత్కృతి కవ్వి లొచ్చుగన్. ౭౨

క. ఏమయిన నేమి వంశం
బీమెయినభివృద్ధిఁగొనుట కీమెయె మూలం
బీమెయివె యెల్లకాలం
బీమహిఁ బులవంశవృక్ష మెదిగెడుఁ గాతన్. ౭౩

ఉ. ఆగతి నేలియేలి పతియాజ్ఞయెసంగిన కారణమ్మునన్
శ్రీగణనీయ వేంకటగిరి పృథ్వీపుత్రిని దత్తుఁగాఁగఁ దా
నీగుణపేటి గైకొనియె నీయన పూర్వుల కన్నమిన్నయై
బాగుగరాజ్యమేలి బహు భంగులఁ గీర్తిగడింపఁజెదిక్కులన్. ౭౪

సీ. శ్రీయుత వేంకట శ్వేతాచలపతి రంగారాయనామఁ డీక్ష్మాపమౌళి
నెనుకటి రాజుల కినుమడిగా రాజ్య మభివృద్ధిచేసి ద్రవ్యార్జనమ్ము
సలిపి సగ్వీధాల ఒనులమెచ్చుమ్ గొని యఖిలవిద్యారహస్యము లెఱింగి
తనయుల సనయుల మనుమల ఘనమ్ముల మునిమనుమల నైతము వదమలరఁ

తే.గీ. గనియు వారల యభివృద్ధి గన్నులారఁ
గాంచి యిందఱుఁగూడ సమంచితావ
నీపతులఁజేసి తనసేర్పు భూపులెన్న
సుకవినుతిఁగనెఁ గడుఁబ్రయోజకత నలరి. ౪౫

క. ఈరాజమౌళి మఱియు మ
హారాజను బిరుదమంది యాంగ్లేయ మహా
ధీరుల గౌరవమునఁ దాఁ
బారమ్యముఁ గాంచి మించెఁ బరమోన్నతుఁడై. ౪౬

తే.గీ. తెలుఁగు 'యూనివరిసిటికిఁ' దేజుదెచ్చెఁ
దాను "పోర్చిచాన్సలరు" పదమూని నిలిచి
అంతియేగాక యద్దాని కవుల స్థూల
లక్షుఁ డీతఁడొసఁగె నొకలక్ష ధనము. ౪౭

తే.గీ. ఈయన ప్రయోజకత్వమ్ము నెన్నవశము
గాదు; కృతకృత్యుఁ డితఁడు భూకాంతులందుఁ
గొమరు తిరువువురు గలిగి రీకువలయేశు
నకు సుకవివర్ణనీయగుణగణములుతులు. ౪౮

చ. ఇరువురు యోగ్యులే యిరువు రిద్ధచరిత్రులె యిర్వురుఁ మహా
సరసులె యిర్వురుఁ గవిప్రశంసకు నర్హులె యిర్వురుఁ మహా
స్తరణులె యిర్వురుఁ గడు నుదారులె యిర్వురు రామలక్ష్మణ
స్ఫురణులె యిర్వురుం గరుణఁ బొంపిరివోయెడివారె రాసుతుల్. ౪౯

తే.గీ. అట్టి యిరువురలోన రెండవ కుమారుఁ
డైన శ్రీరామకృష్ణ రంగావనీంద్రు
నకుఁ గుమారకు లిర్వుర నొక కొమార్త
యును జనించి రత్యంతసద్వినుతగుణులు. ౫౦

తే.గీ. అందు రెండవపుత్రకు నాత్మజనకు
తమ్ముఁడగు జిటప్రోలు సంస్థానపతికి
సుగ్గి వేంకటలక్ష్మ్యరాడ్ధరణివిభున
కిడిరె పత్తుఁగ శ్రీరామకృష్ణవిభుఁడు. ౫౧

తే. గీ. ఇంక బ్రకృతంబు వివరింతు నీన్యపాలు
నన్న గా రన్నివిధముల నన్న గారి
యెలమిగల వేంకటకుమార కృష్ణరంగ
రాయ బహదూరు పస్తుతరాజ్ఞనకుఁడు. ౯౨

చ. మనకృతినేతయైన జనమాన్యచరిత్రుఁడు రామకృష్ణరం
గ నృపతియుఁ జనార్దనన్యకాంతుఁడు నాఁగఁ గుమారులిర్వురుఁ
వినయవివేకమాన్యలయి విఖ్యాతికెక్కిన కీర్తు లిర్వురుఁ
మన నృపుతండ్రి వేంకటకుమారన్యశ్రీరికిఁ గల్గి రొప్పుగఁ. ౯౩

తే. గీ. ఇట్టికొమరులఁ గూతుల నెలమిఁగాంచి
యంచితమ్ముగు సంపత్తి నధిగమించి
రాజ్యపదమూని సత్కీర్తిఁ బూజ్యభావ
మంది భగవత్పదంబున కరిగె నితఁడు. ౯౪

చ. పదపడి తాతగారు గుణభవ్యుఁడు సర్వవిధాల నేమ మొ
ప్పిదముగఁ జూచుచుండ మనపృథ్వీవిభుండు స్వకీయరాజ్యపుం
బదవిని దాల్చి భూజనులు బాగని మెచ్చ నృపోచితంబులై
పొదలెడి విద్యలందుఁ బరిపూర్ణత గాంచి రహించె నెల్లెడఁ. ౯౫

చ. నృపులకు నుండుసద్గుణములే యితనిఁ బరియించెఁ గాని త
న్నృపతుల కుండుదుర్గుణము లేవియు నీయనఁ జేరలేదు పు
ణ్యపుమహిమంబగా దె యిది! యౌవనముఁ ధన మాధిపత్యముఁ
రిపుసవివేకముఁ సఖునిరీతిగఁ జేర్చుట యెందుఁజూడమే! ౯౬

చ. అది యిట లేద; యీతఁడు పరాంగనఁ దల్లిగఁ జూచు భూపతుల్
ముదముగ నుండుఁ జే యితని ముఖ్యమనోరథ, మల్లవారి సం
పద కెదహర్షమందు; నివి పార్థివులందుఁ బ్రియత్నలభ్యముల్
సదయత దాత్మతాదిగుణ సత్తులు నీయన కుగ్గుతోడివే. ౯౭

చ. వయసునఁ బిన్నయయ్యు గుణవర్ధనీయతఁ బెద్దపెద్దలై
జయముగ రాజ్యమేలిన రసాతల నేతలకన్న మిన్నయై
స్వయముగ రాజ్యతంత్రములఁ బాలనఁజేయుచు నచ్చకీర్తి యె
ల్లయెడల నించి మించె శుభలక్షణుఁ డిన్నరపాలమౌళియున్. ౯౮

సీ. ఈనరపాలున కెల్లడేశములఁ బ్రఖ్యాతులౌ నూజివీడ్నేతలందుఁ
బొగడొందు నల తేలప్రోలి శ్రీశోభనాద్ర్యప్పరాయని కూఁతు రనఘచరిత
జటప్రోల్విభుండు లక్ష్మారాను దౌహిత్రి పతి యైన సుభద్ర పట్టమగొని
గాఁగ నిందిర యనఁగాఁ దగు నొకకూఁతు, రొక కొమరుఁడు నిప్పటికి జనించి

తే. గీ. రితని పేరు శ్రీగోపాలకృష్ణ వేంక
టయుత రంగరావని ప్రకటగతి వెలసె
భావి యుపరా జితనికి శోభనము లల్ల
గతుల సమకూర్చుఁగాక శ్రీపతి కృపాబ్ధి. ౯౯

క. ఇది బొబ్బిలి నరపాలుర
సదమలవంశక్రమంబు చదివిన విన్నన్
ముదమెసఁగు నాయువిడు సం
పదలన్ బొదలించు నృపసభల నలరించున్. ౧౦౦

ఉ. నావుడు సభ్యులిట్లని రనంత ముదమ్ము ఘటిల్లె బొబ్బిలి
శ్రీవరువంశమున్ వినికిఁజేసితి రయ్యనఘాత్ము రాజ్యసు
శ్రీవరియించునట్టి యభిషేకకథాక్రమమున్ వచించి ము
మ్మీవలరింపఁజేసి కృతకృత్యత నొందఁగదయ్య సత్కవీ! ౧౦౧

చ. అనవుడు వేంకటేశుఁ డను నార్యవరుల్ ! వినుఁడయ్య ! యిప్పుడే
వినిచెదఁగాని సూర్యుఁ డదె వే చరమాద్రికి నేగుచుండె న
య్యినునకు నర్ఘ్యమిచ్చుటకు నేగెద రిందలివారు కొంద ఱం
దున నిపు డాఁపి మీపు వినుతుల్ మటి నావుడు సభ్యులాదటన్. ౧౦౨

క. మంచిదని లేచి రంతట
నంచితగతి సూర్యుఁ డరిగె నపరాబ్ధికిఁ గా
వించిరి సంధ్యాకృత్యము
లెంచిరి ప్రకృతనరపతికి నెల్ల శుభంబుల్. ౧౦౩

గద్య. ఇది శ్రీ తిరుపతి వేంకటేశ్వర ప్రణీతంబైన శ్రీబొబ్బిలి పట్టాభిషేకం
బను మహా ప్రబంధమ్మునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీ బొబ్బిలి పట్టాభిషేకము

ద్వితీయాశ్వాసము

క. మఱుచటి యుదయమ్మున నం
దఱు స్నానాద్యుచితకృతులఁ దనరి విడిదిమం
దిరమున సభతీర్చిరి శ్రీ
నరపతి చరితంబు వెంకన వచించె నిటుల్.

ఉ. స్వస్తినృపాలసూతికిఁ బ్రశస్తతరస్తవనీయనీతికిఁ
బ్రస్తుతమాలకింపుఁడు సభాసదు లాపదృభవాబ్ధిమాగతిఁ
నిస్తులశోభనాప్తి కమనీయముగా విలసిల్లె సత్కవీం
ద్రస్తుతమౌచు మాఖము పదంపడి మాసమువచ్చెఁ జెచ్చెరఁ.

క. పదునెన్మిది వందల నలు.
వదితొమ్మిది లెక్క శాలివాహుశకమునఁ
బదియును దొమ్మిదినూర్లి
ర్వదియెన్మిది సంఖ్య హూణవత్సరమందుఁ.

ఉ. శ్రీయుతమైన ఫిబ్రవరి రెండవతేదిని ద్వాదశీమరు
న్నాయకమంత్రివాసరమునఁ సీతపక్షమునఁ మఖర్క్షమున
బాయనిరాకఁ జెన్నలరు మాసమ్మునం దగుమానమందు శ్వ
శ్రేయసమూలమైన మృగశీర్షమునఁ సితభానుఁడున్నెడఁ.

ఉ. ఉంచె ముహూర్తముఁ బ్రభునకున్నతిగోరి పురోహితుండు ని
ర్వంచితభక్తి ఖేటబలవైఖరి నారసి: మున్నె శోభనో
దంచితమైన లేఖల యథావిధిగా వెస ముద్రణంబు గా
వించి నృపాలకుం డనిచె విశ్రుతిగాంచిన యెల్లవారికిఁ

క. సుముహూర్తవార్త విని ప్రా
మముపా రెల్లరుఁ బ్రమోదమగ్నులగుచు గే
హముల కలంకృతిసేయుచు
యమితోత్సాహమునఁ బొదలి యనుకొని రిట్లుల్.

ఉ. ఈతని యోగ్యతాగరిమ మెంతయు భూజనవర్ణనీయమై
చేతము దన్పు మంచిపరిశీలన మెమ్మది సన్మనీష పొ
ఖ్యాతియెడంగుహాతూల మహంకృతిలేమి మొదల్ గొనమ్మ లీ
నేతకు వన్నె పెట్టు గణనీయుఁ డితండు నృపాలకోటిలోన్.

చ. వయసునఁ జిన్నయయ్యుఁ గవివర్ణ్యములైన గొనమ్మ లొప్పి మీల్
జయము నయ మ్మయమ్ముఁ దను సంతతముంగని కొల్వ నెంతయున్
దయయు నుచారతాగుణ మతంద్రములై తన కగ్గిమంచుఁ ద
ద్దయును మెలంగ వర్తి లెడి ధన్యుఁడు మాన్యుఁడు సర్వభంగులన్.

వ. ఇట్లు పలువిధంబుల వినుతించుచుండిరి మన నృపాలుండును దమ యనూ
చానాచారప్రకారంబున.

క. ప్రేమన్ సీతారామ
స్వామికి శుభలేఖనిచ్చి పంపెన్ సీతా
రామపురవాసునకుఁ దమ
సేమం బెల్లపుడుఁ గోరు శ్రీవాసునకున్.

క. శివకరునకు బొబ్బిలిపురి
నివసించెడి వేల్పునకు మునిగణనుతునకున్
ప్రవిమలమతి శుభలేఖన్
గువలయపతి పంపె వేణుగోపాలునకున్.

మ. ఇటు లాచారము నిర్వహించి యటుపై 'నింగ్లీషు గొర్మెంటు'కు
త్కటవిశ్వాసమెలర్ప లేఖ ననిచెన్; దర్వాత మైసూరి, క
ంతట శ్రీకేరళనేత, కాపిదప భూదారుండు తానంపె వే
కటగిర్యాఖ్యపురీనకేంద్రునకు సత్కారంబు తోరంబుగన్.

సీ. ఆమోదద బీతపురీమహారాజున కలజటపోరిలి భూతలవిభునకుఁ
డేలప్రోల్న ప్రపతికి నోలి వెంట్రుప్రగడన కేంద్రునకు విజయనగరేశు
నకు జయపుర నాథునకును గిర్ణమపూడిసేత లో నైన మన్నీల కపలఁ
దకి-న బంధుమిత్రవార్తితమునకుఁ జేరైన విద్వత్క-వీశానులకును

తే. గీ. గాయకులకు గాయనులకుఁగడుఁ బ్రియముగ
పేఱుపేఱుగ లేఖ లంపించె నోఁడు
తనదు పట్టాభిషేకంబు దశదిశలను
వ్యాప్తిగనఁజేయు కోరికి యాత్మ నొలయు. ౧౩

ఉ. ఈగతి నెల్లయెల్లలకు నీర్పఱఁగా శుభలేఖలంపి యా
భోగమహేంద్రుఁ డాత్మపురిఁబొల్పలరారెడి మేడలన్నియున్
బాగుగ నేత్రపర్వముభాతి నలంకృతి బాదుకొల్పఁగా
నాగరులైన శిల్పులకు నానతి యిచ్చె నసంతరమ్మునన్. ౧౪

సీ. కొత్త కోట నెలర్చు కొత్త మేడలు పాతకోట మేడలు నీటుగులుకఁజేసి
శ్రీవేణుగోపాలుదేవళమ్మును దానిప్రాకారమును గోపురమును జక్కఁ
గా నలంకృతిఁజేసి ఘనమగు హైనూక్-లు బాలికల్ చదివెడి పాఠశాల
భవును వలంకృతములై తొయిప్పారఁగావించి రాజధానికి బాహిరముగనున్న

తే. గీ. మేడలన్నియుఁ బొలుపుమై మెఱయునట్ల
లంకృతమ్ములు గావింపఁబొంక మెసఁగి
పాలసంద్రమ్మువలెఁ బోరిలు వరిష్ఠవిల్లెఁ
గనుఁగొనెడివారి కానంద మినుమడింప. ౧౫

సీ. ఎచటఁ జూచిన సొంపు లింపునింపెడి కాయమానముల్ అక్షీవిమానములుగ
నెటఁగన్నఁ గైలాసశృంగమ్ము దలపించు మేటిమేడల సొరు మిన్నుముట్ట
నేయెడఁ గనుఁగొన్న నింద్రిధనుస్సులో యనఁనొప్పు"నార్సు"లాహ్లాదమెసఁగ
నెందుగాంచిన లచ్చికిరవైనచెల్వు చెల్వారు తోరణపు సింగారమ్ములర

తే. గీ. నెచట నీక్షింపఁ బెండ్లియిండ్లే యటన్న
భ్రాంతిగల్పించు గేహావిభ్రమము లొలయ
శుభపరంపరాకలితమై సొబగుమీఱి
బొబ్బిలిపురమ్ము చెన్నారె నబ్బురముగ. ౧౬

మ. ఘనుఁ డాకారముగాఁగ ద్వారములు సంధానించి యందందు మే
ల్కొనకంపుంగళ లీను నక్కరములఁ గల్పించియుఁ "స్వాగతం"
బని యాకారణముం బొనర్చెఁ బ్రతివీథ్యంతఃప్రదేశములఁ
గన నేతెంచెడి వారి కందఱకు సత్కారమ్ము తోరమ్ముగన్. ౧౬

మ. తన జాత్రాభిషేకదర్శనసితాంతఃప్రీతితోఁ దేలఁ బ్రో
జననాథుండు సదారుఁడై ననుతుఁడై సపేర్ష్యుఁడై ముందుగాఁ
జనుదెంచెన్ నృపచిహ్నముల్ వొలయ నాక్ష్మాజాని మానించి యొ
య్యనఁ దోడ్తెచ్చిరి వాద్యఘోషములతో నానందసాంద్రిమ్ముగన్. ౧౭

తే. గీ. ప్రాఁతకోటనెసంగు విస్ఫీతమైన
సౌధ మతనికి విడిది నొసంగి రెలమి
ఘనుఁ డటులె వచ్చె వెంట్రుపగ్గడ నృపతియు
నటులె తోడ్తెచ్చి విడిదియు నటులె యుడిరి. ౧౮

తే. గీ. తేల పోర్లిలనృపాలుఁడి త్తెఱఁగున మును
ముందుగాఁ వచ్చి యభిషేకమునకు వచ్చు
భూపతులకెల్ల సత్కృమమ్ముగను వలయు
సత్కృతు లొనర్చునట్టి పరిసక్తినుండె. ౨౦

తే. గీ. శోభనాదర్శ్యప్పరాయుఁడీచొప్పునఁ దన
యల్లు నభిషేకమునకుఁ దోడ్తెనకతన
బంగరుకుఁ దావి యబ్బినభాతి మిగుల
నలరెఁ బట్టాభిషేకమహామహంబు. ౨౧

మ. తన పెత్తాతకుమారుఁ డాత్మజులతోఁ దత్తుక్షమారాక్తభృ
త్యనికాయమ్ములతోడ వేంకటగిరిక్ష్మాధీశుఁ డాంగ్లేయప
ర్ధనజార్జిప్రభుగౌరవార్పిత మహారాజాంకుఁ డేతెంచె స
జ్జనసంఘస్పృహణీయసద్గుణగణాంచద్భాగధేయుండొగిన్. ౨౨

మ. ఘనుఁడా భూవరుఁ డిట్లు వచ్చి యల బింఖానాఖ్యబంగాళయం
దునఁ దా డిగ్గియు విందుఁ గొంచెముగ నందుం గుడ్చి యున్నంతఁబే
ర్మినితాంతం బిగురొత్త బొబ్బిలిపురీ శ్రీనాథుఁ డాతనిఁ దో
డ్కొనిరా నేగె నశేషవైభవముతోఁ గొల్చిం గొల్చిత్తవాద్యాలతోన్. ౨౩

ఈ. నాలుగు గుఱ్ఱములఁ గడుఘనంబుగఁ బూన్చిన మంచి "సార్టు"పై
భూలలనామనోహరునిఁ బుత్రులతోఁ విడియించి ప్రేమ్మడిఁ
బోర్లికిఁ దెచ్చి యుత్సవము బో రన నేగఁగఁ జేసి సద్యశ
శ్శాలిని గోత్ర కోటగల సౌధమున న్నిలిపె న్నృపేంద్రుఁడుఁ. ౨౦

క. అది శ్రీకృష్ణమహాలుసాఁ
బొదలైడి సౌధమ్ము, దానిపాంతకు క్రోఁడే
గదగఁ బ్రాసాదు దుందుభి
మొదలగు వాద్యములు సేన ముంగల నిలిచెఁ. ౨౧

తే. గీ. మేడ పైభాగమున యందు క్రోఁడు విడియ
మఱి తృతీయచతుర్థకుమారులకును
గ్రిందిభాగము నొసఁగి రమందమున మె
సంగ వార లందుండి రభంగురమున. ౨౨

తే. గీ. మఱియు వేంకటగిరి శ్రీకుమారవిభున
కతని పెదతమ్మునకుఁ "బార్శ్వ హాలు" విడిగ
నొసఁగి రవ్వార లందుండి రెసక మెసఁగ
స్నేహసజ్జనగోష్ఠిసమేతు లగుచు. ౨౩

సీ: ఘనుఁ డినుగంటిపర్వకాశరాయనికుమా రకుఁడు వేంకటరామప్రభుఁడుఁ గూడ
వేంకటగిరిమహీవిభుల కత్యంతసన్నిహితబంధుండయి నెగడు కతనఁ
బ్రీతిచెన్నార నానేతలతోడనే చనుదెంచి-యువరాజఘునునితోడఁ
"బ్రాజ్ఞులు న"గౌరవంబొప్ప నివసించె రావు గంగాధర రామరావు

తే. గీ. నెలమి శ్రీవేంకటకుమార కృష్ణయాచ
భూపతియు నేఁగుదెంచి రీ శ్రీపతులకు
నెదురుగా రాజచిహ్నము లెల్ల నంపి
గారవించిరి పేర్మి యవ్వారిగాఁగ. ౨౪

క. తురగద్వితయముఁ బూన్చిన
కరమరుదగునట్టి మేల్ శకటమున వారిఁ
బరివేష్టింపించి పెస స
గ్రహిఁ రప్పించి రధిక గౌరవశ్రీసంగతిఁ. ౨౫

శా. సీతారాపురవిలాసనామకము నుత్క్షేమంకరంబౌ "మహల్"
చేతోమోదముగాఁగ వారి కిడి రాశ్రీమంతులచ్చోటు తా
మే తేరంగ "సిపాయి దండును" గడుఁ హృద్యమ్ములౌ వాద్యముల్
ప్రీతిఁ గౌరవభావముప్పతిలఁగాపీ తెంచె నత్యున్నతిన్. 30

మ. సకుటుంబమ్ముగ నంతఁ బీతనగరీసామ్రాజ్యధౌరంధరీ
వికచాంభోరుహలోచనావిభుఁడు దా విచ్చేసె నా క్షోని రా
కకు బల్ మోదమునంది భూవిభుఁడు డంకాలోనుగాఁగల్గు రా
జ్యకళాధాయకమైన చిహ్నములు తా నంపించె సంరంభియై. 31

క. తురగచతుష్టయయుతమై
వఱలెడి సారటున భూమివరు సుతసహితుఁ
గరమాదరమున విడియిం
చి యారేగింపుతోడఁజేర్చిరి నగరిఁ. 32

తే. గీ. నగరిదరి కేఁగునంత సేనానివహము
"బ్యాండు" వాద్యంబు తనరఁ దత్ప్రభున కుచిత
గౌరవాతిశయమ్ములు గడలుకొలిపి
మిగుల మన్నించి రానందమగణితముగ. 33

క. మఱియుఁ బోనికి నెదురుగ
మరియాద గడలుకొనంగ మహిపతి వారాం
బురహోత్తుల మేళమ్మును
మఱి కొన్ని సువాద్యములు నమర నంపించెఁ. 34

క. మఱి వీరి మహారాజికి
నరపాలుం డనిచేఁ దా "జనానామోటా"
రరుదగు నుత్సవ మలరఁగ
సిరికిఁ దగిన గౌరవంబుచేసి కడంకన్. 35

తే. గీ. ఇట్టు లెంతేని గౌరవమెలమిఁజేసి
తాను స్వయముగ రైలునొద్దకు నెదురుగఁ
జని కడుంబేర్మిఁ జూపి యసళ్కరముగ
నగరికిఁ దోడి తెచ్చె నినాణ మెసఁగ. 36

తే. గీ. లక్ష్మికి నివాసమై సర్వలక్షణముల
నలరు లక్ష్మీవిలాసమన్నట్టి మహలు
నమ్మహారాజునకు నిడి యతనిరాణి
కమ్మహలు నంటియున్న హర్మ్యమ్ము నిడిరి. 32

తే. గీ. ఈమహారాజు బొబ్బిలి కేగుదెంచు
టిదియె ప్రథమంబు గానఁ బోరిలెల్ల నిమ్మ
హీకళత్రున కెదురుగానేగి దర్శ
నంబుఁ గావించి కాంచి రానందగరిమ. 33

తే. గీ. మేరు మహామత్పురీజమిాందారుఁడైన
యలఘుఁ డల్లభానోజిరా వరుగుదెంచె
రహి విడిదిగ నొసఁగిరి "దర్బారుమహలు"
గౌరవం బెంతయేనియుఁ గడలుకొనగ. 34

మ. చెలికాన్యన్వయుఁ డైనగోపధరణీశ్రీకాంతుపుత్రుండు ని
ర్మలసత్కీర్తికరుండు వేంకటగిరిక్ష్మానేతడాహిత్రుఁడు
న్నలినాక్షాంఘ్రిసరోజభక్తుఁడు జగన్నాథప్రభుండోలిబో
బ్బిలి కేతెంచెను గారవించెఁ గడునుర్వీనేత యీభూపతిన్. 35

క. తనజనపమేనయత్తకుఁ
దనయుండగు నీనృపాలుఁ దద్దయు సమ్మా
ననమాచరించి "బౌఁహా"
లొనర విడిది యొసఁగె భూవరోత్తముఁ డెలమిన్, 36

సీ. ఘనుఁడు 'జిల్లాకలెక్టరు' సభార్యుండయిచనుదెంచె నిమ్మహోత్సవమునీడాఁ
బోలీనుశాఖలోఁ జాలపెద్దధికారి యేతెంచె నీవేడుకెలమిఁ గనఁగ
బెండి శీర్షి "నూపరింటెండెంగు నింజనీయరు" తాను వేడుకనరయవచ్చెఁ
గడఁకమై "డిస్ట్రిక్టు మెడికలాఫీసరు" భార్యతోవచ్చె వైభవమునూడ

తే. గీ. ఆంధ్రి "యూనివరసిటీ" మహాధికారి
"వైసుచాన్సలరు" పదవివఱలు మేటి
రెడ్డిగా రేగుదెంచి రరీణ కట్ట
మంచి వంశముక్తాఫలత్వాంఛితుండు. 37

తే. గీ. "రాజ మహా" లిచ్చి రవ్వారికోజ విడిది
భోజనాది సౌకర్యముల్ పొందుపఱుపఁ
జెన్న పురినుండి పిలిపించె నన్న రేంద్రుఁ
డల "బసోటాబ్రిదర్సు" బొబ్బిలికి నెలమి.

శ్రీకరంబగు పట్టాభిషేకమునకుఁ
గొంతవ్యవధి యుండంగనే కువలయాధి
పతులు నుద్యోగులును మహాపండితులును
గవులు గాయకులును బురిఁగడలుకొనిరి. ౨౨

క. ఇరువదియేడవ దగు జన
వరి తేదీనాఁడు వేఁడుస్వామి సెలవు ప
త్వరముగఁ గొన సీతారాం
పురమున కేతెంచె మేటిమోటారుపయిఁ. ౨౩

తే. గీ. దేవళము నొద్ద మోటారు దిగకమున్న
మేళతాళము లొప్పారనోలి నర్చ
కుండు శతగోపసహితుఁడై కొండొక యెదు
రుగను గోపురముదరికరిగి కడంక. ౨౪

తే. గీ. పంచశతగోపములను సమున్నతముగ
నొసఁగి "తోమాల" లొకరెండు వసుమతీశు
గళమున నలంకరించె భూకాంతుఁ డవల
స్వామి దర్శనమునకు దేవళము సొచ్చి. ౨౫

ఉ. దేవరకుఁ సభక్తిగ నతింబొనరించి "మహానుభావ! యో
దేవ! భవత్పరిభుత్వమ నదీవనభూధ్రచతుస్సముద్రము
ర్వావధికంబుగా జగమునంతయు నిండి వెలుంగు నిట్టి నీ
సేవకులండు సేనొకఁడఁజేసెడి విన్నప మాదరింపుమీ. ౨౬

చ. వెలసెడి నీదు తేజము పిపీలికఁదొట్టియు నాగజంబు, నీ
కళిగనరానిచో టొకటిగాని జగమ్మునఁ గానరాదు రా
జులనియు భృత్యులంచునియుఁజూప్పడు భేదము నీదు తేజపు.
నఁలనపు హెచుతగ్గులని పోల్కిమతుల్ విహరింతురో, ప్రభూ! ౨౭

శా. మాపూర్వుల్ భవదీయపాదముల సామాన్యాస్థమై గొల్చుటన్
నీపేర్మిన్ మిగులన్ గడించిరది భూనేతృత్వమున్ వారికిన్
ప్రాపొనట్లు ఘటించె నయ్యది యుఁ బారంపర్యతఃప్రాప్తమై
సాపాలైనది నేఁడు నీసెలవుకై నారాక విశ్వప్రిభూ. ౪౦

శా. ఈవుర్ రాజవు మేము రాజుల మటంచేమాత్రమున్ శంకలే
కేవాకుర్తిమ్ము పర్వతంబయిన యట్లే తాఁబదార్థంబగున్
దేవా! యుప్పరమాణువున్ మనకు నింతేవాసి మాసర్వమున్
గావ న్నీవ కలాఁడవెప్పటికి నాకల్పం బనలోప్పన్నతిన్. ౪౧

ఉ. ఎంత ప్రభుత్వమబ్బినమనెల్లపుడున్ భవదీయసేవయం
దంతము లేని యాదరము, నార్యుల మన్ననయందు నాస్థ, యే
వంతయు లేని జీవిత, మవంధ్యముగాని ప్రవర్తనంబు, ను
స్వాంతము నాకొనంగి ననుసాకుటకే ఘటియింతు నంజలిన్." ౪౨

వ. ఇట్లనేక ప్రకారమ్ములఁ భక్తిరసప్రచురంబుగ నద్దేవుకటాక్షంబు నర్థించిన
యనంతరంబు. ౪౩

క. పరివారదైవతమ్ముల
దరిసెన మొనరించి ముద మెడం బొదలఁగ భూ
వరుఁ డల్ల రాజ్యలక్ష్మిని
దరిసించెన్ స్వామివాకిదయితన్ ప్రీతిన్. ౪౪

శా. అమ్మా! సర్వనియంత్రితీవయని వేదాంతమ్ములం దెల్లెడన్
నమ్మన్ బల్కుట విందు వట్లగుదా నీనాథుండు మమ్మేల్పఁ జే
ర్మి మ్మన్నించునటుల్ ఘటింపుమని నీపేర్మింబు నర్థింతు రా
జ్యమ్మున్ మేను శపత్క్రపార్థుల మె సుమ్మా! రాజ్యలక్ష్మ్యంబికా! ౪౫

మ. ధరణీపాలుఁడు భక్తిలోలుఁ డిటు సీతారాములన్ వేఁడి యా
ద్ధురభక్తిన్ శతగోపతీర్థముల నెంతో నమ్రతన్ స్వీకరిం
చి రహిన్ బోసిలిరొగ్గి యాజ్ఞగొనియెన్ జేతోముదంబొప్ప స
త్వర మూర్మీయధరాధిరాజ్యపదవీపట్టాభిషేకార్థమై. ౪౬

మ. ఇటు లాచారము నిర్వహించి నృపుఁ డెంతేవేడ్కనై బొబ్బిలీ
కటకంబుం జనుదెంచు నప్పటికి నాకాశమ్మునం దెందు నే
క్కటిసంచారమొనర్చి తా నలసి యక్కాంజాతబంధుండు పి
మ్మట విశ్రాంతిని జేకొనన్ వరుణసామ్రాజ్యంబుఁ జొచ్చెన్ వెసన్. ౫౭

తే. గీ. సంజ చెన్నారె రాఁబోవు సద్విభుపయి
రాత్రి కామిని నిగిడించు రాగమనఁగఁ
గ్రిమముగా నంతఁ చమసు నల్గడలఁ బర్వె
నాపెలోనుండి యుబుకు మోహం బనంగ. ౫౮

శా. రాజల్లంత ననంతరాజ్యపదసామ్రాజ్యాభిషిక్తుండు గా
నోజన్ దిక్పతు లెత్తు నాగతులు నానోప్పారె నండంద స
ద్రాజుల్ తద్విటసద్దవీకలన నాస్థానంబు శోభిల్లె స
ద్రాజిందక్క మఱొక్కటింగలుగునే? రమ్యత్వమాస్థానికిన్. ౫౯

క. జనపరిసెల యిటు ముగియఁగ
జనుదెంచెన్ బిబ్బిపరి వెసన్ భూపతిమ
న్ననవేణుగోపదేవుని
గని యాజ్ఞను స్వీకరింపఁగా మఱి నెంచెన్. ౬౦

తే. గీ. కంఠమున వెండిముప్పులు గాళిగొలుసు
కాళ్లకును మంచి ముప్పుల కడియములును
వెండిముత్యాల బావిలీ వ్రేనులకును
వెండి బిళ్లలజూల్ మెడ వెలయనించి. ౬౧

తే. గీ. మొగముపఁ "బట్టాయ" మఱియూర్ధమున "శిరానుఁ
చంద్రవంక" లొనుగ గలసకలవిధము
లగు నలంకృతు లొనరించి నగవిరోధి
యేనుఁగుంబోని పట్టపుటేన్గు నెలమి. ౬౨

ఉ. ద్వారమునందు నిల్పి "హవుదా" పయిఁ జొప్పడఁగట్టునంత భూ
దారుఁడు స్వామిదర్శనవిధానము సెమ్మదిఁ బొదుకొల్పి యా
స్వారికి "రామమోహన" గజమ్మునయం దొగిఁ గూరుచుండె సాం
పారఁగఁ జామరల్ విసరునట్టి భటద్వయి పక్కలన్ దగన్. ౬౩

తే. గీ. పిబ్బవరి యాదినమునఁబృథివిపతియు
నబ్బురంపుంబొప్పతి తాఁబబ్బికొనఁగ
నిబ్బరంబైన వేడ్కమైఁబొబ్బలిపుర
ముబ్బ వాహ్యాళి నెడలె నోహో! యనంగ. ౬౪

సీ. వెల్లజెండాతోడనెలుఁగొందు నొకయేనుఁగాన్యపాలున కగ్రమందు నడిచె
రమణీయమగు నగారాతోత కిరనైన నాగంబు వేఱొండునడిచె నచలఁ
బవపడి నౌబత్తువొవల సింగారంపు నకలతో గజమొండునడవముండె
డంకాధ్వనులు "ధమ్మడమ్మ డ"మ్మని భ్రమోదు వారున మ్రోయఁ దర్వాతనడచె

తే. గీ. జాను మీఁదొడి వేఱుజెండాను దాల్చి
తురగమొక్కటి నడిచె నుద్ధురత బిగులు
నెగడ నొకవాజి రాజుతీరుగను నడచె
నాపయిని సాఫు నవ్వాతు లలరనడచె. ౬౫

తే. గీ. ఆపయిఁ బదాతివర్గము "బ్యాండు" నడచె
బిదపఁ "దాషా" ధ్వనులు మీఁద భేరికాస్వ
నములు శంఖిరవములు వారమృగనేత్ర
లాడు లాస్యమ్ములును బోలుపారె మిగుల. ౬౬

ఉ. పట్టపు టేన్గుగున్న కిరుప్రక్కలమేటి తుపాకులూని ఖిల్
దట్టులు జోదులుఁ మిగులదక్షులు మేల్ "సరదార్లు" ఒల్లెమల్
వట్టుకకొందఱుఁ గనులపండువుగా రజతంపువేత్రముల్
పట్టుక "చోపుదారులు" ను వైభవమొప్ప మేలంగి రయ్యెడన్. ౬౭

తే. గీ. సూర్య చంద్ర బింబమ్ములసొంపుగల్గు
రాజచిహ్నమ్ములనుదాల్చిరాజభటులు
నడచి రిర్వారు పట్టంపునాగరాజ
మునకుఁ జేరువఁ గనువారు ముదము చెందఁ. ౬౮

చ. మకరపుఁ దోరణమ్ము గరిమం జెలువారఁగ నుత్సవమ్ముతోఁ
బ్రకటతరమ్ముగా సపరివారముగా "దరబా" రనఁ బ్రసి
ద్ధికినెలవైన యమ్మహలుచేఁకువమైఁ విడి రాజు రాజవీ
థికినొగివచ్చెఁ జూపఱులు లేవనిగాఁ దనుఁగాంచుచుండఁగన్; ౬౯

ఉ. అట్లు చనుదెంచె మేఁడతనియాఫ్తులలోఁ గడుమఖ్యులైన వేం
కటగిరిరాజు నయ్యనఘుగాదిలిపుత్రులుఁ బేర్మిమీఱ నం
తట వెనువెంట నాగజరథమ్మును సొంపెసలార నెక్కి యు
ద్భటమగు నుత్సవమ్ము సెడఁబాల్గొని రారయువారు మేలనన్. ౭౦

ఉ. అవుదా యేన్గు నొయ్యారపు న్నడలతో నత్యంతమాంద్యమ్ముమై
గవిసర్ణ్యమ్మగు తీవితో నడచె వెన్కఁ దుర్వుసవాన్వర్ణ్యభూ
ధవు దాదాపున సేఁగుచుండి కిటు తద్రాజేంద్రుఁ డేతెంచె ను
త్సవ మొంతే నలరారి దైవతగృహద్వారప్రదేశానకున్. ౭౧

క. నరవరుఁడు దేవళపు గో
పురపుసమీపమున కిట్లుమొదమొదవఁగఁ దా
నరుదెంచి గజముడిగి బం
గరు గిండియలోని జలము గైకొని పిదపన్. ౭౨

ఉ. పాదక్షాళన మాచరించి యొదురై వాద్యాలతో వేదపు
న్నాదం బొప్పఁగ శంఖపుఁరవముతోఁ నవోత్సవశ్రీదగం
గాఁ దోతెంచెడి స్వామిపాదుకల నగ్రంబంద వీక్షించి యా
మోదం బొప్ప నమస్కరించి మదిలోఁ బొంగారు భక్త్యున్నతిన్. ౭౩

క. నవరత్నఖచితమగు కే
వు శతగోపమ్ము పుష్పసహితమ్ముగ భూ
ధవుఁ డొదుసార్లు గైకొని
శివకరములు మాలికలును జేకొని పిదపన్. ౭౪

తే. గీ. ఆలయములోనికరిగి యందందుఁ బొలుచు
నట్టి పరివారదేవతలందు నొక్క
రొక్కరిని వేఱువేఱుగా నక్కజంపు
భక్తి దరిసించి నుతియించెఁ బార్థివుండు. ౭౫

మ. గరుడాద్వారికిఁ ద్రొక్కి వాయుసుతు భక్తగ్రామణిన్ బేర్మిమై
మటియుఁ భక్తి నమస్కరించి పసు నమ్మాళ్వారి సేవించి స
త్వర మచ్చోటని బాసి యేఁగి యటు సీతారాము దర్శించి యా
భరణీభర్త నమస్కరించె నల రాధాక్షపుల్ జిష్ణులన్. ౭౬

క. శ్రీరామానుజు వలగొని
రారాజద్రాజ్యలక్ష్మి రహి మ్రొక్కి ధరా
ధారుండు వేణుగోపా
లారాధన పొంది నిగిన ననుపమభక్తిన్. ౭౭

తే. గీ. పూర్ణభక్తి నద్దేవుని పూజసలుపఁ
జేసి మంత్రపుష్పంబు విశేషముగ స
మర్పణ మొనర్చి యామోద మహాపుఁ డప్పుడే
ప్రనదు పట్టాభిషేకవిధావమునకు. ౭౮

తే. గీ. వినతి నంజలి ఘటియించి పెక్కుగతుల
నుతులొవర్చియు భక్తిమై నతు లొవర్చి
స్వామి ! నీకృప కల్మి నిచ్చలుపు మాకొ
లమ్మ రాజ్యమ్ము భూని చెలంగుచుండె. ౭౯

ఈ. ఎన్నఁటి కిట్టి సత్కృపయె యీభవదంఘ్రిరజోనుషక్తిసం
పన్నులమైన మాయెడలఁబొఱఁగఁజేయుము మేము మాపర్జా
భ్యున్నతి నెట్లు గోరుదుమొ పూర్తిగ నీప్రను మాకునై మహా
భ్యున్నతిఁగోరి పూజ గొనుచుండుము రావుకులాబ్ధివర్ధిలన్. ౮౦

శా. యావల్లోకము నీయధీన మిది పాల్యంబెట్లులా మొండ్లకో
దేవా ! నీదు ననుజ్ఞ గైకొనియె మాదృక్షుల్ ప్రజాపాలన
శ్రీవోఢృత్వపదమ్ముగైకొనుట నీచిల్లేశ మేమాత్రమో
మావంక బ్రసరించుటం జుమి ! ప్రజామాన్యత్వమబ్బెక బ్రభూ. ౮౧

చ. ఎఱుఁగనివారు "మేమె పరమేశులు" మంచనుకొంద్రుగాని ధీ
వరు లటు లెంచఁబోరు భగవంతుఁడె సర్వవిభుండు వానిదా
కరుణకుఁ బాత్రులై ధరణికాంతపదమ్మున కర్హులౌదు రం
చరవి ప్రజానురంజనమువం దనుర్క్తివహింతురో ప్రభూ ! ౮౨

చ. అని బహుభంగుల ఁ దనదువాత్మఁగలట్టి వివేక మెల్ల దే
వున కతిభక్తిమై వినిచి పూర్వపురాజుల యట్ల యమ్మహా
త్ముని పన భావికాజ్యపదభూర్వహణంబున కాజ్ఞయిమ్మటం
చు నతిడి యచ్చొటు న్విడుచుచోఁ గడుఁ బొంపిరిసోవు భక్తిలో ౮౩

చ. మఱియు నశేశ్వరుండు హనుమంతుని రాజతశిల్పకల్పితు
సారిది నొనర్పఁజేసి మధుసూదనుఁడొ నలశౌరికిఁ మహా
త్తరమగు పేర్మితో నొసఁగఁ దా మదినెంచియు దానిఁగూర్చి యు
త్తరువు నొసంగె నంత ఖిలదారునకుఁ బనికై కడంగఁగన్. ౭౨

తే. గీ. ఇట్లు దేవుని దర్శించి యెలమి మీఱ
యమ్ము వెడలి మహోత్సవఁ బరఁగ నీఁడు
కోటలోనికిఁ జనియె నెక్కుడు ముదమున
బిదప జరిగిన వేడుక వినుతు వినుఁడు. ౭౩

శా. అంతఁ సూర్యుఁడు లోక మెల్లెడలఁ దానాత్మీయ తేజమ్ము న
త్యంతమ్ముఁ బ్రసరింపఁజేసి తమముఁ ధ్వస్తంబు గావించి యే
కాంతం బించుక విశ్రమించుటకునై కాంక్షించుచుఁ బశ్చిమా
శాంతస్థాయిసమ్రబ్ధుఁ గృహము డాయ్దం బోయె నల్లల్లనఁ. ౭౪

ఉ. శ్రీశుని కా నిసిఁ గరుడసేవ నొనర్పఁగ నెంచి యీఁడు పృ
థ్వీశులుఁ దాను గాల్నడలనే భగవంతుని వెంటనంటి ర
జ్జాశికిఁ దుల్యమై జనపరంపర లెల్లెడ నిండె భూమి యా
కాశము నొక్కఁ జై దెసలు గ్రక్కదలఁ నినదంబు గ్రమ్మఁగన్. ౭౫

శా. శ్రీమద్వేంకటగర్యధీశ్వరుఁడుఁ దత్పృథ్వీశపుత్రుల్ మహో
ద్దామశ్రీకుఁడు తేలప్రోలి విభుఁ డుద్యత్కీర్తి సింహాద్రిరా
డ్భూమీశుండును లోనుగాఁ గలుగు భూపుల్ దోడ రాఁ గాల్నడఁ
స్వామిఁ గాంచుచు నుత్సవమ్ము నడపెఁ శ్రీమత్కాంతుఁ డుల్లాసియై. ౭౬

తే.గీ. డాలు తరవారు గొని మహీపాలుఁ డిట్లు
వేణుగోపాలదేవుని వేడుకతఁ
బాదచారియై చరియించు భావ మెంత
యేని గవివర్ణ్యమై ముదమొసఁగఁజేసె. ౭౭

సీ. నాబత్తు జెండాయు నలువొన్నగారాయు నొక గజేంద్రమ్ముపై నొప్పగులుక
బ్యాండు తాషాశంఖ పటహముల్ వీరకాహళులును బటురావముల నొనర్ప
"శ్రీచిహ్న"మెదుట్లుగాఁ జెలువారు వాద్యవిశేషముల్ శ్రుతులకుఁ చ్చెరువునింప
నేర్వక్కాంపెలు నృత్యవిన్యాసగానంపు మెఱుఁగు లొలుకఁ బ్పెడిరీతి మేలమాడ

తే.గీ. వెండి గరుడవాహనముపై వేణుగోప
బాలుఁడు సరుక్మిణీకుఁడై బయలువెడలె
భక్తియై యేఁడు బందుగుల్ బలసికొలువఁ
గనుఁగొనెడివారి కానంద మినుమడింప. ౯౦

తే.గీ. వెండి గజవాహనమ్ముపై వేడ్క మెఱయ
నెలమితోడ సీతారాముఁ డేగుదెంచెఁ
జక్రినారాయణస్వామి సర్పవాహ
నమ్మధిష్ఠించి వేంచేసె నలువుమీఱ. ౯౧

చ. ఇటు తిరువీథి లేగుతఱి నేమని చెప్పదుఁ జిచ్చుబుడ్లు ను
త్కటపు మతాబులుఁ గడునుదారములైతగు మంచుగుండ్లు నో
క్కట దివిఁ బర్వఁగా నిసి పగల్ ఫగిదిఁ వెలుఁగొందె దేవుఁ డం
తటఁ బురికేగుదెంచెను ముదంబున యేఁడును దోడ రాఁ దగన్. ౯౨

తే.గీ. తొమ్మిదిన్నఱ కుత్సవం బిమ్ముమీఱ
గుడి బయలుదేరి భూజాని కోటచుట్టు
గలుగు తిరువీథు లమ్మెయిఁ గలయఁదిరిగి
యర్ధరాత్రమ్మునకు గుడి కరుగుదెంచె. ౯౩

మ. అలదేవోత్సవముం గనుంగొనుచు "లోకారాధ్యుఁడైనట్టి తి
ర్మలనాథుండు సభార్యుఁడై నృపుని సామ్రాజ్యాభిషేకమ్మునం
దలి తాత్పర్యమునం గృపాపరతమై నాఁడట్లు వేంచేసె బొ
బ్బిలి కంచుఁ మదిఁ జూపఱుల్ వొగడి రుద్వేలప్రమోదమ్మునన్.

ఉ. దేవునిదర్శనమ్ము నరదేవునిదర్శన మొక్కమాఱె యి
ట్లైవగఁ జేకుఱెఁ బ్రజల కెక్కుడు మోదము సంఘటిల్లెఁ; నా
నావిషయాగతుల్ ఘ్రిజలు నాఁటిదినమ్మున వేనవేలుగాఁ
బ్రోవయి పట్టణంబున కపూర్వపుశోభ ఘటించి రెమ్మెయిన్. ౯౫

తే. గీ. రాజు స్వయముగఁ దగినయేర్పాటు లొప్పఁ
జేసి వీక్షించు కతనఁ గించిత్తుగూడఁ
బ్రజల కయ్యుత్సవమ్మున బాధ గలుగ
దయ్యె నెయ్యెడ శాంతియే యతిశయిల్లె. ౯౬

తే. గీ. ఉత్సవంబైన పిదప రాజోత్తముండు
కోట కేతెంచియును నిదగ్రొనక తనదు
భావిపట్టాభిషేకసంభారవిషయ
మందు నిర్మగ్నుడై కృత్య మరయుచుండె. ౯౭

ఉ. అంతటఁ గొంతసేపునకు సారవముల్ పచరించెఁ గోళ్లు సు
స్వాంతులు వృద్ధులెల్ల భగవంతునిపైఁ బదపద్యముల్ విని
శ్చింతులు పాడఁజొచ్చి రభిషేకముఁ జూడఁగ నేగుదెంచు త
త్పార్శ్వంతపుటూళ్లమానిసుల రాయిడి హెచ్చఁగఁజొచ్చె రచ్చలన్. ౯౮

చ. ఇటు తెలవారెఁ దూర్పుదెస యించుక యెఱ్ఱవడందొడంగె ని
ట్టటు మెలమెల్లఁగా నడువనయ్యెను శీతలవాతపోతముల్
బొటబొట మంచుబిందువులు భూరుహశాఖలనుండిరాలె ను
త్కటములు పక్షిరావములు కర్ణసుఖమ్మొనరించె నయ్యెడన్. ౯౯

సీ. వందిమాగధులు "జేవరకు జయంబగుఁ గా" కంచుఁ బద్దెముల్ వాకొనంగ
రాజచిహ్నము నగారా కోటద్వారాన "గణగణ"యనిమ్రోఁతగడలుకొలుప
గాయకుల్ శ్రుతిలీనగతి మేలుకొల్పుల నతిమృదువుగఁ బాడిహాయినింప
వైణికుల్ చక్కఁగా వీణలుశ్రుతిఁజేసి భూపాలరాగవిన్యాసమెఱుఁగ

తే. గీ. నృపతి శయ్యాతలము డిగి నిత్యకృత్య
ములను ముగియించి యభిషేకమునకు ముందుఁ
గాఁదగిన మంగళస్నానకార్యమునకు
సిద్ధముగనుండెఁ దన మహిషియును దాను. ౧౦౦

ఉ. రవి యుదయించె నంతటఁ గరంబును మంగళవాద్యఘోషముల్
భువియును నాకసం బలమి భోరున మ్రోయఁగ స్నానపుక్రమమహో
త్సవమునకైన వస్తుసముదాయము నాకడు లేగి తెచ్చి రు
త్సవ మది చూలవర్ణ్య మగుఁ జక్కఁగఁ జూచియె తీరఁగాపలెన్. ౧౦౧

ఉ. సానులమేళముల్ గడుఁబసందగు బ్యాండు నినాదముల్ కన
ద్ధ్వానపురస్సరమ్ములు నగారలు దాసజనప్రతానదా
సీనికరమ్ములన్ మటవిశిష్టపురోహితు లింద్ర్రగీర్వా
ణానెయు లోనుగాఁ గలుగు నీతనవస్తువు లూహరింపఁగన్. ౧౦౨

తే. గీ. నలుగు బిండియు సీకాయ నవ్యసుగభి
ళంబు గుంకుమపసపు నిలాధఫునకుఁ
బట్టమహిషీయుతునకు నభ్యంజనమ్ము
పాంఁ జేఁ బరిచారికలు తెచ్చియంటి రంత. ౧౦౩

ఉ. అంతిపురమ్ము తోఁడును యథార్హముగా నొగిఁ దానమాడి శ్రీ
మంతములుఁ బురార్జితసమర్చితముల్ శరణీతనూభవా
కాంతుని రాధికాహృదయ కాంతుని పాదుకలఁ యజింపఁ ద
త్పాంతమునం దెలర్చు నలయర్చన గేహము వంకఁ జేగుచున్. ౧౦౪

తే.గీ. అతిముదిఁ "బ్రపన్నపొడి" యనునాఖ్యఁ జేఁ బ్ర
సిద్ధమైన శ్రీచూర్ణమ్ముచేఁ దిలకము
నెలమి దిద్ది పీతాంబరములు ధరించి
పూజ "మహాలుకు" విచ్చేసె నోజమెఱయ. ౧౦౫

మ. చిరకాలమ్ముననుండి పూర్వ లెటులాశ్రీపాదుకాపూజ న
క్కఁటివైఁజేయుదు రట్లె సర్వమును వేడ్కఁ సల్పి యీపాదుకే
శ్వర ! మారాజ్యము మేము సర్వము భవచ్ఛశ్వద్దయాశీఃపరం
పరకుఁ బోఁగినవార మాజ్ఞ యిడుమా ! పట్టాభిషేకానకున్. ౧౦౬

తే. గీ. ఇట్లు పాదుకలకడ నరేశ్వరుండు
తనకు నిష్టకామ్యార్థసిద్ధిని గుఱించి
ప్రార్థనము సల్పె మఱియు నీపాదుకాచ
రితఁ మొక్కించ నిట విస్తరింతు వినుఁడు. ౧౦౭

వ. ఈ శ్రీసీతారామలయు రాధాకృష్ణులయుఁ బాదుకలు మున్ను వీరిపితా
మహుఁడైన శ్రీబృందావనక్షేత్రమునుండి సప్రయత్నముగను సభక్తికముగను
నానీతమ్ములై కోటలో గృహదేవతార్చనార్థముగ నొకమహాలులోఁ బ్రతి
ష్ఠింపఁబడి నాఁటనుండి యింతదనుకఁ బ్రతిదినమును ప్రాతస్సాయంకాలముల
యందు ధూపదీపనైవేద్యాదిపూడశోపచారవిధులచే నర్చింపఁబడుచున్న
యవి. ఇక్కతమ్మున నే యమ్మహాలునకుఁ "బూజామహా" లను నామము
నాఁటనుండియుఁ బ్రసిద్ధమ్మయ్యె, మఱియును.

క. శిరువుర సపర్యకును నో
క్కొరు వంటకు వైష్ణవపత్నికొండు లచటనుం
దురు స్మార్త లిర్వ్వరట శ్రీ
వరు గానముసేయుచుండ్రు భక్తి యొలర్పనొ. ౧౦౯

ఈ. ఇంతియకాదు శూద్రి లొకయిర్వ్వరు నొకరు లుందు, రందు శ్రీ
మంతులు బొబ్బిలీపురరమాధవులో మనరావు మోడు ల
త్యంతము భక్తితో నహరహమ్మ్మును నందుఁ బ్రిసాదతీర్థముల్
స్వాంతమెలర్పఁగొందు రిది సర్వజనస్తవనీయమాఁ గదా ! ౧౧౦

క. ప్రతి శుభకార్యమునకు ముం
దతిభక్తిని బాదుకలకునర్చాదిక మా
దృతిసలిపి కాని తత్ప్ర
త్యుతికిఁ మొదలిడరు వీరొగిఁ, వినుఁడార్యుల్ ! ౧౧౧

క. ఇది పాదుకలచరిత్రము
తదుపరి సప్తాంగవృద్ధిదమ్మగు లక్ష్మీ
హృదయేశుఁడు నారాయణు
సదమలపూజయును సలిపె శ్రీమానేత నెసక్. ౧౧౨

వ. రక్తమృత్తికచేఁ జక్కఁగా నలుకఁబడిన పవిత్రిభూమియందు శ్రీరాజ సంస్థాన పురోహితుఁడు కొటికలపూడి చినకోదండ రామయార్యుండు పరి శుద్ధతండులములచే నాచార్యబ్రహ్మమండపములు నిర్మించి యందష్టదిక్పాల కావాహనమ్మును దన్మధ్యభాగమ్మునఁ బుటపాకపరిశుద్ధనువర్ణ మయమ్మగు శ్రీలక్ష్మీనారాయణ ప్రతిమయుఁ బ్రతిష్ఠించె. ౧౧౩

క. పదివిధములౌ యోషధులును
బదివిధముల మృత్తికలును బంచవిధములౌ
సదమలపల్లవములు నఱ
పదిభూజత్వచము లచట భద్రిపఱిచియున్. ౧౧౪

క. తొమ్మిది ధాన్యమ్ములు, త
త్నమ్ములు తొమ్మిదియు, మూడుధాతు లయిదు గ

ధన్యులు దూర్వాక్షతలు ఫ
లమ్ములుఁ బుణ్యాపగాజలమ్ములు విరులున్. ౧౦౪

క. పంచామృతములు మంత్రి స
మంచితముగఁ గలశముల యుదార ముగఁ బ్రా
హ్మ్యాం
నుంచియు వస్త్రములు సము
ల్బించి పురోహితుఁడు కడు వివేచన యలరన్. ౧౦౬

క. ప్రతిమాదిశుద్ధి కావిం
చి తగఁ బ్రాణప్రతిష్ఠఁ జేసియు లక్ష్మీ
యుతు నారాయణు దిక్పా
లుతతిఁ బూజింపఁ జేసి లలి నృపవరుఁడే. ౧౦౭

తే. గీ. ఇట్లు పూజించి నరపతియెఱఁగి భావి
కార్యసంసిద్ధికై పలుగతులవేఁడి
మదిని నద్దేవు పాదపద్మములు నిలిపి
ప్రొబ్బలూకడకేగె సంభ్రమ మెలర్ప. ౧౦౮

గద్య. ఇది శ్రీ తిరుపతి వేంకటేశ్వర పణీతం బైన శ్రీ బొబ్బిలి
పట్టాభిషేకం బను మహాప్రబంధమ్మునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః.

శ్రీ బొబ్బిలి పట్టాభిషేకము

తృతీయాశ్వాసము

ము. ప్రమదోద్రేక మెలర్ప నంతట మహాపట్టాభిషేకంపుల
గ్నము దాదాపుగవచ్చె భృత్యజనసంఘంబుల్ దనుంగొల్వఁ బ
ట్టమహాపీఠ మెలర్చ 'హోలునకు' వేడ్కన్ జేఁడు దానేగె న
య్యామరేంద్రుం బురుడింపఁజేసెడి యనర్ఘాలంకృతుల్ భాసిలన్.

సీ. "న్లేడ్లు, లస్లర్లు" వాసిఁచు జవాదిబుడ్డ్లత్తరుబుడ్డు 'రా' నద్దములును
పన్నీరుబుడ్డు తివాసీలు నిల్వుటద్దములుఁ జిత్రములు జంత్రింపుఁగీలు
బొమ్మలు మెఱుఁగుదీపమ్ములు "లాంతర్లు"సారు నిండారుమేల్ తోరణము
ఛాలరఁగులకల్మి సోలిమ్రోఁ జెన్నారు డాలుద్దివారు జెండాలగములు

తే.గీ. మఱియుఁ జిత్రవిచిత్రవిస్ఫురితవివిధ
నూత్నవస్తువ్రులలర ననూనమైన
సిరికిఁ దావయి పట్టాభిషేకహర్మ్య
మల సుధర్మోపమాలబ్ధి ననుకరించె.

తే.గీ. మఱియుఁ బట్టాభిషేక సన్మంటపమున
కెదురుగా "జుల్మతీ" తోడి యేనుఁగులును
నట్టి గుఱ్ఱమ్ములును గడునంద మెసఁగఁ
బ్రాభవపు సారు మీఱి దైవారుచుండె.

క. "చెమికీ సల్మా చెతురం
జి" మెఱయు నలుకంబములను జెన్నారెడిబల్
"చెమికీ సల్మా" పని గల
"నమేన" సమక్కూర్చి మఱియుఁ "జెతురంజి" పయిన్.

క. జొదుంబరదారుమయం
బై దీవ్యత్కనకమయము నై చూపఱ కా
మోదంబు గలుగఁజేసెడి
శ్రీ దనరారు నొకమేటి సింహాసనమున్. ౩

తే.గీ. దాని చెంగట బంగారు ఁగా' నమర్ప్ఁ
బడిన పాదపీఠమ్మును గడుఁబసందు
గా నమర్చి శృంగారంబుగడలుకొల్పి
రట్టి సింహాసనపు దక్షిణాశయందు. ౪

తే. గీ. నలువురు కుమారులును దనకెలన నలర
వేంకటగిరీశ్వరుండు గోవిందయాచ
విభుఁడు గూర్చ్చఁడె దశరథప్రభుఁడె యీతఁ
డని తనుంగాంచు చూపఱు హర్షమంద. ౫

సీ. కొమరు తిర్వ్వరతోడఁగొమరారెఁ బీఠికాపురమహారాజు బల్ సిగియెలర్వ
మటియుఁ గిర్లంపూడిమహిపాలుఁడచట నేయింపుసొంపులుగుల్కఁ నెసక మెసఁగ
సిరిపురంపుఁగుమారసింహుఁడిన్నంటివంశోద్భవుం డచట నేయొఱపు మెఱసె
సంగముకలస "సెక్షబీ" జమీందారు శ్రీకృష్ణరంగరాట్ఖ్యుఁడు

తే. గీ. నచటనె తనర్చె "షేరుమహమ్మదు" పుర
పుంజమీదారును "గలెక్టరింజనీయు"
రాంధ్ర "యూనివరసిటీ" మహాధికారి
మొదలుగాఁగల మేటులు పొడలి రచట. ౬

ఈ. అంతిపురంబువారిమరియాదకు లోపమురాని పక్కి నా
చెంతనె ప్రస్తుతంపు మహిషీమణి లోనగురాణివాసపుం
గాంతల కాసనంబులు తగంగ నమర్ప్ఁబడెఁ విశుద్ధను
స్వాంతలు గూర్చుండి రటనందఱు రాణులు రాణిమోఱఁగన్. ౭

తే. గీ. మటియు సింహాసనంపు వామదిశయందుఁ
డేలఫ్రోల్ మేఁడు శోభనాద్రిపృథ్వి
"వెంట్రప్రగ్గడ" సింహాద్రిపృథ్వీపతియు
మొదలగు జమీనుదారులు వొదలి రెలమి. ౮

ఉ. మేధమెయిన్ బృహస్పతిసమీకృతుఁడౌ నలపీఠికాపురీ
నాథుని దత్తపుత్రకునినందనులం బ్రథముండు మేటి గం
గాధరరామరాయనృపకాంతుఁడు పాములపాటిఁబోఁడు పృ
థ్వీధవవామభాగమునఁదేఁకువఁజెలువారె నయ్యెడన్. ౧౧

తే. గీ. రాజమన్నారు బహదరురాజమౌళి
యును నటనె యాసనమ్మున నొప్పుమీఱి
మఱియుఁ జెలికాని గోపాలమహిపుసుతుఁడు
శ్రీజగన్నాథరా వంద రొయోజమీఱి. ౧౨

ఉ. తక్కిన రాజబంధుసముదాయముగూడ యథోచితంపుమేల్
ఫక్కిని దత్తదాసనములఁ జెలువారెను సింహపీఠికిఁ
మక్కువ సూటిదిక్కునఁ బ్రమోదముమై నృపమంత్రులుఁ యథో
ద్ధాక్కులు పండితుల్ కవులు భాసిలుచుండిరి పెద్దరైతులుఁ. ౧౩

శా. ఈరీతిఁ గమనీయశోభ కిరవై యేపారుపట్టాభిషే
కారంభంపుమహాసభాభవనమం దయ్యెప్రజల్ మోని సిం
గారంబుఁ గనుఁ దెప్పు డెప్పు డని వేడ్కల్ సేయుచున్నంత బల్
ధీరస్వాంతుఁడు ప్రస్తుతంపుఁగృపుఁ డేతెంచెఁ యథాగ్లోన్నతిఁ. ౧౪

సీ. నవరత్నఖచితసుందరకంకణమ్ములు హస్తపల్లవముల నవఘళింపఁ
బచ్చలహారమ్ము లచ్చంపుటూరిము త్తెంపుహారము లెద నింపునింపఁ
గనులకు మిఱుమిట్లు గడుఁగొల్పి హావణించు "జరమైమరపు" మేనఁజొకళింప
హీరాదిమణుల నిగారమ్మున కగారమైన "సర్పేషు" సొరలమివెలుఁగ

తే. గీ. మెఱుగి నహర్ముఖకమలంపు జిగిని దెగడు
సొగసు మొగమునఁ జిఱునగ విగురు నెఱప
హితపురోహితమంత్రిసహితుఁడ్డు రామ
కృష్ణ రంగరాయుఁడు సభకేగుదెంచె. ౧౫

ఉ. అంతకుమున్నె తల్లియగు నల్ల 'డవేజరు 'రాణిగారి య
య్యంతిపురాన కేగి యట నాయము కెక్కుడుభక్తి మ్రొక్కి "శ్రీ
మంతుఁడ వాయురున్నతిసమన్వితిమంతుఁడవై యిళమ్మ గొ
మ్మెంతయు" నరచుదీవన లశేషము నైకొనె నీఁడు పోడిగన్: ౧౬

వ. అట్లాశీర్వదించి యామె వెండియు నిట్లనియె. ౧౭

తే. గీ. నాయనా ! నీమనంబు విన్నాణమునకు
నిలయమని యే నెతింగియు నీకుఁ గొన్ని
చెప్పుఁదగు నంశములను స్పష్టీకరించి
చెప్పుచుంటిని మదిఁ బెట్టుఁ జెల్లు నివియు. ౧౮

మ. నృపతిత్వమ్ము వహించు దంట ! మది కెంతే నోరుపు న్నేరుపుఁ
గపటంబుఁ బుజుభావముఁ మృదుతయుఁ గాఠిన్యముఁ లోనుగా
నుపమాతీతము లైనమే ల్గొనము లెన్నో చెన్నుమీఱ న్వలెఁ
రిపుషడ్వర్గజయంబు ముఖ్యమగు నుర్వీనేత కెప్పట్టునఁ. ౧౯

క. అంతశ్శత్రువిజేతకు
నెంతయు బాహ్యరిపువిజయ మెల్లిదమగు ధీ
మంతు లటులౌట దీనికె
యింతగఁ బ్రాముఖ్యమిచ్చి రెఱుఁగంగఁ దగుఁ. ౨౦

తే. గీ. ఆత్మదృష్టాంతమున నృపుఁడన్నియెడలఁ
జనఁగరా దొకకొన్నిటఁ జనఁగవచ్చు
విస్తరింప సంగ్రహముగ వినుము సకల
కృతుల జాగ్రత్తనలయు నరేంద్రునకును. ౨౧

చ. మునుపలకృష్ణరాయనృపముఖ్యుని మంతిరి సింహపీఠమం
దున నెలకొల్పి యాపిదపఁదొల్లి వచింపఁగ విస్మరించిన
ట్టినయు మొకానొకం డెటు పఠింపఁగఁజేసెనో నీకు దేశికుల్
వినిచియె యుందు రెందుఁ బృథివీపతి సర్వమెఱుంగు టొప్పగున్. ౨౨

క. ఇటు తల్లిగారు నొడివిన
పటుతరమగు నీతులను నృపాలుఁడు విని పి
మ్మటఁ బరిమళ మలరారిన
పుటపాకపుఁ గనకమనఁగఁ బొలుపున మించెన్. ౨౩

సీ. పిమ్మట నల్ల "డబేదారులును సుబేదారులు" మఱి "హవల్ దారులును" "ఆ
మేదారు" లెలమి "తానేదారులును సమ్మద్దార్ణ ఖిలేదార్ణ" బార్ణగట్టి

నడువ 'సిపాయీలు' నెడనెడఁ 'దురపు సిపాయీలు' దోతేర 'బల్లెముపరు
దార్లు చోటేపరుదారులు' వివిధాయుధములు దాల్చి యథాక్రమముగ రాఁగఁ

తే.గీ. బండితులును గవీంద్రులు బందుగులును
గాయకులు కడు డగ్గఱగా మెలంగఁ
బ్రతిపదమున 'సలా' మని పలుకు 'చోపు
దారు' లగ్రభాగమ్మునఁ దనరుచుండ. 23

క. మతియు 'బయాస్కోప్పిలుముల'
నతిముఖ్యమైఁ దీయు శిల్పి లాద్యుతితోడ
బరివేష్టించుచు రా నృప
వరుం డరుగుదెంచె నల సభాస్థలి కెలమిన్. 24

క. పరిహాసకులును మాగధ
వరులును "ఫోటోలు" దీయువారును దత్త
త్పరిసరముల నరుదేరఁగఁ
బురందరుఁడు వోలె నవనిపుఁడు చనుదెంచెన్. 25

క. 'నౌబత్తు నగారా డం
కా బిగులుఁ బ్యాండు' శంఖకాహళులును భే
రీబృందమ్ములు మోగిఁగఁగ
నాబొబ్బిలినృపతి సభకు నపుడరుదెంచెన్. 26

తే.గీ. అందకత్తియలైన పణ్యాంగనలు సు
మాళముగ మేలమాడ సమంచితగతిఁ
బసపుఁ గుంకుమ మత్తరుఁ బ్లైరముల
వెంటఁ బుణ్యాంగనలు దేఁగ వెడలె విభుఁడు. 27

క. బంగారు కలశములతో
రంగారు జలమ్ముఁ బూసరములు ఫలమ్ముల్
మంగళకరమగు శీవి చె
లంగఁగ నంగనలుదే నిలాపతి వెడలెన్. 30

సీ. సరదారు రావ్వవంశభవుండు శ్రీశోభనాద్రి సూర్యారాయఁడన్వయాగ్ర్య
మాగతవీరఖడ్గాంచితహస్తుఁడై గారిదిమై మార్గమ్ముచూపుచుండ

ఘనుఁ డినుగంటి వేంకటభుజంగవిభుండు చెలికాని శోభనాచలనృపుఁడును
విచ్చుకత్తులతోడ వెరవుమైఁ జక్రరక్షకులయి యుభయపార్శ్వముల నిలువ

తే. గీ. రమణ నినుగంటి గోపాలరావును జెలి
కాని చెల్లరావును గరకలితరజత
వేత్రులై తన్ను సేవింప విభుఁడు వెడలె
నపుడు పట్టాభిషేకమండపము దరికి. ౩౦

తే. గీ. రావ్రవంశ్యుండు గోపాలరావు దాఁమె
రకులజుఁడు బుచ్చివేంకటరావు వీర
లిరువురును బార్శ్వములనుండి యెలమిఁ జామ
రములు వీఁచుచునుండిరి రాజమణికి. ౩౧

తే. గీ. మతి "హుజూరు హుమేజుదార్" సిరుగుడుకుల
భవుఁడు శ్వేతాతపత్రమ్ముఁబట్టె, రంగ
నాయకులు ముద్రికను శ్రీజనార్దననృప
వరుఁడు భూజాని యనుఁగుసోదరుఁడు పట్టె. ౩౩

ఉ. బంగరు పల్లెరమ్మున నభంగురశోభ యెలర్ప మీని య
య్యంగరమించి పట్టుకొని యోజ జనార్దనకృష్ణరంగరా
, యాంగజుఁ డేగుదేర నృపుఁ డత్యధికాంచితలీల సింహపీ
ఠాంగణసీమకుఁ మదగజాధిపయానమునఁ జనెఁ వెసఁ. ౩౪

శా. సేనాబృందము మీనిఁగాంచి వినయశ్రీ మీరమీఱంగ న
త్యానంద మ్మెసఁగఁ యథోచితపు మర్యాదాకృతుల్ సల్పఁగా
భూనాథుం డది స్వీకరించి యటుపైఁ బూజాదికం బొనృపా
స్థానస్థమ్ముగు సింహపీఠి కెలమిఁ జల్పించెఁ జల్పించియుఁ. ౩౫

తే. గీ. మూఁడుసార్లు ప్రదక్షిణము నొనరించి
సరిగ సుముహూర్తవేళకు జనవరుండు
భూరిమంగళవాద్యముల్ భోరుకలఁగ
దీవి సింహాసనమ్మధిష్ఠించె నెలమి. ౩౬

వ. అధిష్ఠించుటకు మున్న యన్నరవరుండు.

ము. వినుఁడీ నాప్రజలార ! మీయెడల నే విశ్వాసిసైయుందు మీ
రనయమ్ముఁ సుఖమందఁగల్గుటకె యేనత్యంతముఁ యత్నముఁ
బొనరింతుఁ మిము నాకుఁ బూర్వులగు మాభూపాలు రేరీతి మ
న్ననమై మన్చిరో యట్టులే మనుతు నంతఃప్రేమ దీపింపఁగఁ. 3ం

చ. ఎఱుఁగుదు ‘‘ రాజభావమున కేన్నియొ రెట్టులు సౌఖ్యదంబుగాఁ
బరగుఁ బ్రిజాత్వ ’’మన్ననుడి; పాలకవంశమునందుఁ బుట్టి భూ
భరము వహింపకుంటయును భావ్యముగామి యెఱుంగుదుఁ; క్షితీ
శ్వరపద మక్కఁతమ్మ్రనన సాధుహితమ్ముగఁ దాల్వ నొప్పితిఁ. 3ఁ

ము. గురుభావమ్మున కన్న శిష్యపదమే కూర్చఁ ముదంబంచు ను
ర్వరనెవ్వార లెఱుంగ ? రట్లెఱిఁగి భావ్యంబౌ గురుత్వంబు నె
వ్వరు వోనాడరుగా ? పరంపరగ భూపాలాన్వయస్థుండనై
నెఱవఁ భూభరణప్రయాసమునకుఁ విండైవఁ గాకుండినఁ. ౪ం

క. విగుణములయ్యు స్వకులధ
ర్మ్మగతుల్ ప్రశేయస్కరములు; మఱి యెంతగ భూ
రిగుణయుతములై యెప్పియుఁ
దగ వొగిఁ గైకొనఁగ నన్యధర్మ్మానుగతుల్. ౪ం

చ. అని భగవానుఁ డాడునుడి యార్యహితం బగుటఁ బ్రజానురం
జనమున బుద్ధి నిల్పి యిడె సజ్జనసమ్మతి సింహపీఠి నుం
డ ననుమతించుచుంటి క్షితినాథుని నన్నును మిమ్ము సృష్టిచే
సిన భగవంతుఁడే మనకు శ్రేయముఁ గూర్చుత సర్వభంగులఁ. ౪౭

క. ఈరీతి సంగ్రహమ్ముగ
భూరమణుఁడు పలికి తూర్యముఖవాద్యమ్ముల్
భోరన ప్రమోయఁగ వేడ్క ను
దారమ్ముగు సింహపీఠి నారోహించెఁ. ౪౩

శా. ఆరోహించెనొ లేదొ భూవిభుఁడు సింహాసంబు తోడ్తో క్షిరం
గీరావమ్ములు మోగిసె, భూనభము లేకీభూతముల్ గా సభా
స్తారోదంచితహస్తతాళరవముల్ దైవారె, మేల్ ‘‘బాణసం
చా ’’ రావమ్ములు మిన్నుముట్టఁ గడునుత్సాహమ్ము దీపింపఁగఁ. ౪౪

చ. పరికటితమంత్రపూతములు వారిధిపుణ్యనదీజలంబు లం
తకమును దెచ్చి బంగరుకనత్కలశంబుల నించి యుంచి యు
త్సుకతఁ దదంబువుల్ నృపతిసోమని మూర్ధమునందుఁ బంచక
వ్యకమును బ్రాహ్మణర్షభుఁ డుదంచితవైఖరి నొల్కఁజల్లినన్. ౪౫

ము. అభిషేక మ్మిటు శాస్త్రబోధితముగా నాభూమిభృచ్ఛ్రీకిఁ
బ్రభవైవారనొనర్చునంత ధరణీపాలోత్తముండుఁ మహా
ప్రభుతాశోభియునైన వేంకటగిరిస్వారాజు శ్రీబొబ్బిలి
పరిభుహస్తమ్మునసుంచె ముద్రిక సనర్థుండైనఖడ్గమ్ముతో. ౪౬

క. ముద్రిక నర్పించుటకు స
ముద్రాదిసరిత్సమేతముగ రాజ్యం బ
చ్ఛిద్రగతి నేలుకొనుము భ
వద్రాజపదంబు సుకవివర్ణ్యము గాఁగన్. ౪౭

చ. అనియును, ఖడ్గమిచ్చుటకు సర్థము దూదిపువర్గ మెన్నఁడే
నని మొనఁ దారసింపఁ దనుమాడుముకాక యటంచు నింక నా
సునికితఖడ్గ మన్వయపు శూరపరంపర తాల్చినట్టి దౌ
టను దొలివారిఁబోలి పరికటమ్ముగ నేలుమటంచుఁ దెల్పఁగన్. ౪౮

చ. అనుచుఁ బితామహాగ్రజుని యాత్మజుఁడౌ నృపమౌళి మేలి దీ
వన ధ్వనితంబుగా నొసఁగ వానికి రెంటికిఁ గూడ శాస్త్రబో
ధన కనుకూలమాగతి ముదమ్మునఁ బూజయొనర్చి రాజమం
డనుఁడు గరించి మించె నికటస్థితబంధునృపాలు రుబ్బఁగన్. ౪౯

చ. వెనుక నుదాహరించిన పవిత్రతరద్విజకన్య లా నృపేం
ద్రుని మహిషీమతల్లికి మనోహరసద్గుణవల్లికిఁ గన
త్కనకఘటమ్ములం గొని యథావిధిగా నభిషేకముఁ ముదం
బునఁ బొనరించి రందుఁగల భూపకళత్రము లోలి మేలనన్.

సీ. పరమపవిత్రులౌ బ్రహ్మచోరులకుఁ గన్యాదానములు గొన్ని యధిపుఁ డిడియెఁ
బాత్రభూతులకు విప్రస్వాములకుఁ గొన్ని భూదానములను భూభుజుఁడొసంగె
గృహవిశేషులకు నాశ్రితులకు మఱికొన్ని గృహదానములు రాజముఖుఁడిచ్చె
కలిదోషఘ్నులకు నుసంతతిశాలులకుఁ గొన్ని గోదానములు రాజగోప్తుఁడొసఁగె

తే.గీ. మొగి సువర్ణదానంబు శ్రీమూర్తిదాన
మాది పదియాఱుదానమ్ము లర్హులైన
విపరీసత్తములకుఁ బృథివీమహేంద్రుఁ
డొసఁగెఁ దనదు పట్టాభిషేకోత్సవమున. ౫౧

చ. ఆటుపయి "రామమోహన" సమాఖ్య నెసంగెడి పట్టపేన్గు కు
త్కటమగు పూజసల్పియు నుదారము "సిల్వరుమోరు" నాఁగబల్
దిటమగు పట్టపుఁగారికిఁ జేఁతపఁ బూజనొనర్చి దాని పె
ద్దమ్మట వృషపూజయుఁ రథసమర్చనముఁ బొనరించె నేర్పొగిన్. ౫౨

ఉ. ఆపయి బ్రాహ్మణోత్తము లహర్పతితేజుని బొబ్బిభూపతిం
తోఁపయమోపశోభితు నితోధికవృద్ధియుతుం బొనర్పఁగా
నోపిన మంచివాక్యముల నుచ్చతరస్వరయుక్తికల్మి ను
ద్దీపితుఁజేసి రాద్విజుల దీవనలఁ గ్రిసేయించె భూపుఁడున్. ౫౩

క. ముదమలర ద్విజులకు ఫల
పరిదానములు సలిపి యోఁ డవారిగఁ బృథ్వి
బొదలించె; నంత సోదరుఁ
డెద భక్తి యెలర్ప బ్రెమొ క్కెఁగృష్ణవిభుఁడొగిన్. ౫౪

తే. గీ. రహి జనార్దనశ్రీకృష్ణరంగరాయ
నృపతి తను బ్రెమొక్కినంత భూమిపతి యనుజు
నెక్కుడగు ప్రేమ్మి నాశీస్సులిచ్చి గార
వించి మోదాబ్ధి నోలలాడించె మతియు. ౫౫

శ్రీ. బొబ్బిలినగరికాపూర్వజన్మార్జితఫలభూత! నీకు మంగళము నృపతి!
రావుసత్కులపయోరాశి రాకాచంద్రమఃప్రాయ! నీ కిదే మంగళంబు
నుకవిపండితగేయవికళంకసద్యశఃకలితచ్చారిత్ర! మంగళము నీకు
దానధారాధౌతదశదిగ్వధూగండఫలక! నీకిదిగొ మంగళము నీకు!

తే. గీ. పరమసాధ్వీలలామకుఁ బట్టమహిషి,
కలఘుసంతానసౌభాగ్యకలిత, కఖిల
దేవతాద్విజపూజనాధీనమతికి
మంగళము మంగళము శుభమంగళంబు. ౫౭

చ. అనుచు సువాసినీజనము లారతు లెత్త నృపాలుఁ డా సువా
సినుల నుదారతాగరిమ చెన్నెసలార బహూకరించి హే
చ్చిన బహుమంగళధ్వను లశేషదిగంతము లాక్రమింప నా
సనమున నుండి "ప్రాజ్మహాలు" చయ్యన దా దయచేసెనంతటన్. ౫౭

క. ఇనుఁడు నభోమధ్యంబున
ఘనతేజశ్చటలు దెసలఁ గలయం బాఱం
గను వెలుఁగఁజొచ్చె సభ్యులు
చనిరి నిజనివాసములకు సంతసపడుచున్. ౫౮

క. ద్వైతాద్వైతవిశిష్టా
ద్వైతమతస్థులగు విప్రతతులకు, భట్ట
జ్ఞాతికి, రిక్తత్రితయ
జాతికి సంభావనల నొసంగికి పెలుచన్. ౫౯

తే. గీ. మఱియుఁ ద్రివిమతస్థులైన బ్రాహ్మణులు మొదలు
కొని యశేషజాతులకు నకుంఠితగతి
నాఁడు మొద లాఱుదినము లన్నపరిదాన
మాచరించిరి సుకవివర్ణ్యమగుకీర్తి. ౬౦

ఉ. నాఁటినిసిక్ నృపాలున కనంతముదమ్మున "మేల్ పురీవిహా
రాటనపుక్ మహోత్సవ" మటించు జనుల్ వినియుంటఁ జేసి "యీ
పాటికిఁ గ్రొంకరాదె వెస భాస్కరుఁ?" డంచు క్షణక్షణమ్మునక్
బోటులుఁ బూరుషు ల్వారి నభోమణి దూఱఁదొడంగి రీసునన్. ౬౧

చ. అది గుటితించియో యన నహస్కరుఁ డస్తగిరీడ్వనాంతసం
పదఁ గనఁ బోయెఁ రిక్కలు గ్రమమ్మునఁ దోఁపఁగనాయెఁ జందురుం
డుదయమహాద్రిశృంగమున నొప్పులుగుల్కఁ వెలుంగఁజొచ్చె న
య్యుదన లబ్ధిలీట్ప్రజల కభ్యుదయప్రదమయ్యె నేడ్తెఱన్. ౬౨

తే. గీ. "రామమోహన" మనుపేర రహి నెసంగు
నల్ల పట్టపుటేనుఁగు నెల్లగతులఁ
గడు నలంకారకలితమ్ముగా నొనర్చి
సిద్ధపఱచిరి తజ్జులౌ శిల్పివరులు. ౬౩

ఉ. చారుతరంపు వెండిపయిఁ జక్కనిబంగరుపూఁత నొప్పునం
బారిని బర్వతాభమగు పట్టపుటేనుఁగువిూఁదఁ గట్టి రం
భోరుహమిత్రుఁడో యనఁగఁ బొల్చెడి బొబ్బిలిరేఁడు దాన సిం
గారముగా నెసంగెఁ దనుగాంచి పురోజను లుల్లసిల్లఁగన్. ౬౮

చ. గజరథమందు వాద్యము లఖండగతిం జెలువార నెల్లెడం
బ్రజ లతివేలరీతి గనుపట్టఁగ నైకవిధమ్ములై ధరే
ద్విజయము దెల్పు మందుపని విన్ననువౌ నలబాణసంచసం
చు జగదతీతమై వొలయ శోభిలె నుత్సన మగ్రగణ్యమై. ౬౯

శా. భేరీవాద్యపుటేస్ల ముందు నడువన్ బృథ్వీశు నప్పట్టిపున్
గారాబంపుగజంబువెక్కఁ గడు మందంబౌగతిన్ రా మహో
దారప్రక్రియ నుత్సవం బలరె దూరాయాతనానావిధ
శ్రీరాజజ్జనవేషభాషలఁ బురశ్రీనించి రాణించఁగన్. ౭౦

ఉ. మేడలనెక్కి కొందఱును మిట్టిప్రదేశము లెక్కి కొందఱున్
గోడలనెక్కి కొందఱును గోర్కిదలిర్ప యథార్థ్వనీతిమైఁ
జూడఁదొడంగి రాన్నృపతిసూను గబోపరిసంస్థితున్ ధరా
ధ్రీడుపరిస్థితుండగు దినేందుగిఁ జూచెడిపోల్కి నయ్యెడన్. ౭౧

ఉ. రాముఁడు కృష్ణుఁడుం గలిసి రా జితఁడై జనియించెనంచుఁ ద
న్నామమె తెల్పుఁగాని సుగుణంబులలో మటి యందు నేకప
త్నీమహితవ్రితాభిగమదీక్షయెడన్ ధ్రువ మల్ల రాముఁడే
యీమహిపాలుఁ డింకొకటఁ గృష్ణుఁడుగాఁ జెలువారె నేనియున్. ౭౨

మ. అనుభావమ్ము పురమ్మునం దటుచుగా నాబాలగోపాలమున్
జనవిఖ్యాతమయాటఁ దన్నృపమణిన్ సౌందర్యరాశిన్ గనుం
గొను నారీజనమెల్లఁ దండ్రి యనుచున్ గోవిందుఁడంచున్ గనుం
గొనిరే కాని మఱొండు బుద్ధిని గనుంగోలేద యేదిక్కునన్. ౭౩

ఉ. దేవునికన్న సుందరులు దేశమునందు మఱెందునుండ ర
ద్దేవునిఁ జూచుపట్టునఁ బతివ్రితమాటటులుంత మెట్టి దు
ర్భావపుసోయగంపు నెఱతాఁగకు నేనియు బుద్ధి నన్యథా
భావము పుట్టదట్లో మనపార్థివుఁ డెంత యదృష్టవంతుఁడో!

సీ. దయకు నింతటివాని భరఁజూడనేర మీతనికి నీతఁడెసాటి యనెడివారు
జౌదార్యమునకు నీయనఘుఁజెప్పిననోట నన్యుఁజెప్పటిదోస మనెడివారు
ప్రజలకష్ట మెటింగి పాలించు ప్రభు వీతఁ డన్యులమాట కే మనెడి వారు
నరపాలకుల దుర్గుణములం దొకటిగనూడ నరయలే మితనియం దనెడివారు

తే.గీ. రాజ్య మున్నంతమాత్రన రాజుగాఁడు
రంజనయొనర్చిగద? పొందు రాజశబ్ద
మట్టియోగ్యత యితనియం దలరుకతనఁ
గాఁడు ప్రకృతకోశ మితఁడు నిక్కమనువారు. ౭౨

ఉ. మేఁకలవంటి భూప్రజలమీఁదఁ బ్రభుత్వ మొనర్చుటన్న ను
శ్రీకులకెల్ల సాధ్యమగు చెద్దియె చేతను గత్తిగల్గుటఁ
లోకుల యంతరంగములలో నిముడందగు మేఁడె మేఁడు దు
ర్వీకునిసైతమున్ బయికి దేవుఁడె యందురు భీరులౌప్రజల్. ౭౩

ఉ. అందుకె పూర్వరాజులు రహస్యమునం దమ మంచిచెడ్డలఁ
సందులు గొందులుం దిరిగి చారులచే విని మాఱువేసముల్
వొంది గ్రహించియుఁ బ్రజల పొత్తునకై ప్రయతించువార, లే
చందముచేతఁగాని ప్రజ సంతసపెట్టిన రాజె రాజగున్. ౭౪

క. సతి మనములోన నిమిడిన
చతురుఁడె చతురుండు ప్రజల స్వాంతమునం దా
వృతిగలిగింపఁ గలుగు నర
పతియే నరపతి యితర నృపతులు నృపతులే. ౭౫

ఆ.వె. ఇట్టిప్రభువు మన యదృష్టవశమ్మునఁ
దారసించె ననుచు ధన్యవాద
మెలమిఁ జేయు ప్రజల కెంతేని యానంద
మినుమడింపఁ బురము నేగె నృపతి. ౭౬

ఉ. ఈగతిఁ బట్టణంబెలమి నేగి క్రమమ్మునఁ గోటయొద్ద నా
నాగము డిగ్గి యాధరణినాథుఁడు నేవకు కేలుపూని లీ
లాగమనంబుతోఁ స్తుతికళావిదు లంచితగద్యపద్యముల్
బాగులరఁ బఠింపఁగ సభాస్థలికిఁ జనుదెంచె నేడ్తొఱవ్.

తే. గీ. అప్పటికిఁ దెల్లవారె మున్నరుణుఁ డుదయ
మందె నినుఁడును నుదయాద్రి యనెడి సింహ
పీఠముననుండి వైదికవితతి యొసఁగు
నర్ఘ్యములు గొనుచుండె నయ్యవసరమున. ౭౮

క. జనపతియు రాజబాంధవ
జనమంత్రిపురోహితాదిజనయుక్తిఁ గడుం
దనరెడి యాసభ సింహా
సనమునఁ గూర్చుండెఁ బాకశాసనుఁ డనఁగన్. ౭౯

క. ఇరువురు సేవకు లఱుడ
న్నరపతి కిరుప్రక్కలందున న్నిలిచి వెసన్
సురటీలు వీచుచుండిరి
పరమోత్కృష్టపరిభుత్వభావము మెఱయన్. ౮౦

క. పౌరినడుముల గట్టుక మేల్
తరమగు నుద్యోగులుఁ బ్రధానులు రాడ్బం
ధురబంధుజనులు వీఁక " న
జరులు " గొని నరేంద్రునెదుట సభనిలిచి రొగిన్. ౮౧

తే. గీ. వెండిబెత్తమ్ములను బూని వేడ్కఁ " జోపు
దార్లు " గద్యపద్యమ్ము లుదారఘణితిఁ
బేరొక్కనుచు దారిచూపఁగఁ బృథివిపతికి
" నజరు " లర్పించి రపుడు విన్నాణమెసఁగ. ౮౨

ఉ. ఆఱునివేడ్కమై " నజరు " లర్పణసేసెడివారిపేళ్లు శ్రీ
వారి " హుజూరు రైటరు " సభాసదులెల్ల వినన్ వచింప శ్రీ
వారికరమ్మునం దిడిరి వారు 'నజర్లు' విన్నీతిమంతులై. ౮౩

తే. గీ. అటు సమర్పించి రా జన్యునంద దృష్టి
నిల్పి వెనుకకు నడచుచు నియమితమగు
నాసనమ్ముల " నజ " రిచ్చినట్టి యెల్ల
వారుఁ గూర్చుండి రాసభవార లలర. ౮౪

ఊ. ఆదిని రాజబంధువు లనంతరమం దల "మేనెజర్లు" నా
మీఁదట "ఖిల్లెదారు" లటుమీఁదఁ "గచేరికి" ముఖ్యులై నృప
శీర్వదళుకొత్త్రాయు శుభశీలురు మేల్‌గణకుల్ "నజర్లు" భూ
మీదయితప్రకాండునకు మేలుదలంచుచు నిచ్చి రచ్చుగన్. ౯౫

ఊ. ఇచ్చుట తప్పఁ బుచ్చుకొను టెన్నఁడుగాని యెఱుంగనట్టి యా
యచ్చపురావువంశజుఁ డహార్పతితేజుఁడు కాన్కలఁ మహీ
భృచ్చతురుండు కైకొనియె నిచ్చినదానికి వేయిరెట్లు తా
నిచ్చుతలంపుతో; నదియె యేలిక నృపాలుర ధర్మమూఁ గదా! ౯౬

తే. గీ. "నజరు" లిటు "దాఖిలైన" యనంతరమునఁ
గుడికెలన రాజబంధువుల్ గూరుచుండి
రెడమకెలనఁ దక్కిన సభ్యులెల్లఁ గూరు
చుండి రిడిరి తాంబూలమ్ము లొక్కొకరికి. ౯౭

తే. గీ. పిదప "దర్బార్" నిలుపుచేసి పృథివిపతియు
రాజచిహ్నాముల్ దైవారఁ బ్రాబ్ధ్మహాలుకు
నెలమి దయచేసి విశ్రాంతినించుకంత
కైకొనియెఁ గార్యభారవిక్లాంతి తోలఁగ. ౯౮

వ. పదపడి పిబ్రవరి మూఁడవనాఁటియుదయమున నవఘుంటాపరిమితమ్ముగు
కాలమ్మున.

సీ. వేణుగోపాల "బేబీవెల్కమ్‌ఫేర్ సెంట" రన్న పేరొప్పఁ బట్టాభిషేక
మునకు స్మారకచిహ్నముగఁ జేఁడు గట్టించెఁ జంటిబిడ్డలకు మేల్ సరవిగూర్పఁ
బ్రీతిదినంబచట ముప్పదిమంది శిశువులకెలమిఁ బాలోద్యోయుటకేరుపాటు
'నరు'సౌక్ర్యరితయటఁ బెరిమతో శిశువులయారోగ్యమునుగూర్చియరయుచుండు

తే. గీ. నల్ల భవనంబు తెఱచుటకై నృపాల
వరుఁడు వేంకటగిరిమహాప్రభుసమేత
ముగఁ "గలెక్టరు" నద్దొరమగువ "సీ్ప"
"సూటరు" దొరసానియు రాఁగఁజవియె నైలమి. ౯౯

కి. నరపాలుఁ డటులేగిగరిమమై "సాటరు" దొరసానిఁగని మహాదరమెలర్పఁ
బలికె "నోసాధ్వి! బిడ్డలపోషణార్థమైయేర్పడినట్టి యీగృహము తాళ
మీవు సడల్చుటయెంతేని శ్రేయస్కరంబు" నావుడును నారమణి వెలుచ
నరపతి కభివందనం బొనర్చుఁ గడు వినయస్ఫు నెఱపి యూబీగమపుడు

తే. గీ. తెఱచె; నరపాలకుండు గప్పురపు హారఁ
మూపె కర్పించె గౌరవంబనఘలింప
నెసఁగెఁ గరతాళరవమెల్లయెడల సఘను
గలజనంబుల యామోదగరిమ దెలుప. ౯౧

సీ. సరవి నీ"యిన్ స్టలేషను"జ్ఞాపకార్థమై"హైస్కూల్"ప్రక్కమహాముదమునఁ
గట్టింపఁదలఁచిన ఘనతరంబైన "హోస్టలుకుఁ" బునాదిరా యెలమినపుడు
వేయిఁపఁగానెంచి శ్రేయుతుండగు జోఁడు సపరివారస్ఫుగఁ జక్కనటకు
నల "కలెక్టరు" మఱియాతని దొరసాని తక్కునుద్యోగులు పెక్కుమంది

తే. గీ. బలసి పెంబడి రాఁజని పరమగౌర
నఁబు చూపించి కోర "గవర్నరుకుఁ" బ్ర
తినిధిగానున్న యాదొరి ఘనుఁడు వెండి
తాపితో సున్నమును రాయి దాపె నచట. ౯౨

ఉ. అంతట భూపుఁ డాదొర కనంతముదమ్మొఘటిల్ల సమ్మద
స్వాంతముతోడఁ గప్పురపు హారముఁ గంతమునంగు వైచె; న
ల్లంతఁ గదుత్సనాగ్థము సమాగతులైన జనుల్ వెసక్ దిశా
ప్రాంతములెల్ల నిండుగతి హస్తరవంబు లొనర్చి రేపునన్. ౯౩

ఉ. తేనికిఁ బాతయుఁ గుణగరిష్ఠుఁడు శ్వేతగిరీంద్ర రంగభూ
జాని యనేకముల్ బిరుదశబ్దము లాంగ్లనృపాలరాజ్యమం
డూనిన మేటి తానొసఁగె"యూనివరీసిటి" కొక్కలక్షగో
దానము తెల్గుబాస వెసఁ దామరతంపరగా నెలర్పఁగన్. ౯౪

ఆ. వె. అట్లు లొసఁగి మఱియు నయ్యెడఁ "బోర్డిచ్చాన్స
ల" రను పదవినూని గరిమ మెఱసె
దాని "రోబ్సు" తోడఁ దనరు "ఫోటోగ్రాపు"
స్కూలుభోన నిలిపె నోలి తోఁడు. ౯౫

ఆ. వె. చాని లోకులకుఁ బ్రబర్శించుపాంతె శ్రీ
రెడ్డిగారిఁ గోర మోఁడు వేర్మ్రిఁ
గట్టమంచికులుఁడు ఘనుఁడు శ్రీ రెడ్డిగా
రట్లొనర్చి రెలమి యవఘుళింప. ౯౬

చ. పిదపఁ గళిత్రయుక్తముగఁ బేర్మిఁ "గలక్టరు" గారి గౌరవా
స్పదమగు కీర్తి "రాణ్మహలు" చక్కటికంపియుఁ జాను గోటకుఁ
బదిలముగాఁగ మోఁడు పరివార సమేతముగాఁగ నేగఁ; న
ప్పదపడి వార్ధకత్వమున భానుఁడు వేర్మిఁ గొడంగె వాయుఁడిన్. ౯౭

ఊ. ఆసమయమ్మునఁ మరల నంచితవేషముతోడ మోఁడు సిం
హాసనమెక్కఁ; మంత్రులును నాప్తులు బంధుసృపాలురుఁ యథా
వ్యాసనసంస్థితిఁ జెలఁగి; రట్టియెడఁ సుకవీంద్రులుఁ బుణ్యా
గ్రేసరులుఁ యథార్థ్యముగ మోనికి దీవనలిచ్చి రచ్చుగన్. ౯౮

ఖా. తాతా రాయఁడుశాస్త్రిగారు విబుధాధ్యక్షుండు షట్శాస్త్రిని
ష్ణాతుండుఁ విజయాఖ్యపట్టణవిశేషఖ్యాతిమత్కాశికా
ఖాతిస్నేతమహామహోత్తమత మోపాధ్యాయశబ్దాంకితుం
డీతద్రాణ్మణి కిచ్చె దీవనల నెంతేఁ బేర్మి ద్వివారఁగన్. ౯౯

చ. తిరుపతి వేంకటేశ కవిధీరులలో నొకఁడైన వేంకటే
శ్వరకవి యొక్క శ్లోకమున సర్వశుభమ్ములు సేకరించి భూ
వరునకు దీవనల్ సలిపి వాసిన తక్కిన పద్యముల్ సువి
స్తర మవకాశ మబ్బమిని "దాఖలు" చేసె నృపాలు సన్నిధిన్. ౧౦౦

— ♦ఆశీర్వచన శ్లోకము♦ —

శ్లో. శుభమస్త్వవిఘ్నమస్తు
శ్రీరస్తు చిరాయురస్తు విజయోస్తు
అస్తు ఘనధాన్యరాజ్య
మ్మేం దోవిద్యాయశఃపరిజాసిద్ధిఁ. ౧౦౧

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

సీ. ఆకెళ్ల సూర్యనారాయణశాస్త్రిగారొబ్బిలిసంస్థాన పూజ్యమాన
సారభాషాపాఠశాలా పరిధానపండితుఁడు దీవించె భూపతివతంసు;
హైస్కూలు తెలుఁగుపాధ్యాయుండుబుఱ్ఱాకులుండు శ్రీబాలకృష్ణుండుశాస్త్రి
బిరుదాంకితుండు భూవరు నాయురారోగ్యవిభవాన్వితునిగ దీవించెమఱియు

తే. గీ. వెలమవారును బొబ్బిలి వీటనలరు
జనులు 'నాఫీసరులు' రైతు లెనసి చేసి
కంత సభినందనము లిడి యులరఁజేసి
రధిపుఁ డయ్యవిగొని మోదమంది పిదప. ౧౦౨

సీ. "విభుఁడయ్య! మీరు మీ రనువైన భక్తితోనొసఁగెడి యభినందనోక్తులకును
సంతసించితిని బ్రజాహితార్థము సేను రాజ్యభారంబు నిరంతరంబు
వహియింతు మీసౌఖ్యవైభవం బది నాదునుఖమని మదిసదా చూచువాఁడ
మీరు కష్టపడంగ నారూఢి నదియెల్ల నాదు కష్టమ్మని నమ్మువాఁడ

తే. గీ. రాజశబ్దార్థమరయఁగ రాష్ట్రిజనుల
రంజనమ్మునఁ గాని సార్థకత గన ద
టంచుఁ బెద్దలు సెప్పెడి యర్థమెఱిఁగి
సర్వగతుల వర్తింతు నిస్సంశయముగ." ౧౦౩

క. ఇటు నొడివి పార్థివాలుకం
తట విజయము సేసెఁబోఁదు; తదనంతర మ
ప్పటి కానభయును ముగిసెను
దటుకున రవి యస్తమించు తఱిఁయును దరిసెన్. ౧౦౪

వ. మఱియు నానాఁడె యంత కొక్కింత యానంతరంబున.

ఉ. గాయనులందుఁ బేర్గలిగి గౌరవభాజనమౌటెకాక మే
ల్గాయకవర్గమందును జగమ్మునఁ గీర్తిఁగడించినట్టి సు
స్త్రీయల నాగరత్నము "కచేరీని" గాన మొనర్చె నెల్ల రా
ప్యాయనమంది సంతసిలి రాసభఁ బండితపామరుల్ దగన్. ౧౦౫

క. అని నొడువుచున్న వెంకనఁ
గని సభ్యులు పల్కి "రోసుకవివర! నీ చె

ప్పిన తక్కినపద్యములవి
జనపాలుని కెపుడు వినికిసలిపితివో ? మఱిన్. ౧౦౬

క. కల దింక నొక్కసందియ
మలఘులు బొబ్బిలినృపాలు రందఱకును జె
న్నలరెడి "రంగారా" వని
తిలకముగాఁ బేరితుద నదియు నెందులకో ! ౧౦౭

తే. గీ. వేంకటగిరి ప్రభులకెల్ల వెనుక నుండి
వెలయు "యాచేంద్రు" లనుమాట పేరి తుదను
దాని కొక సంపర్దాయమ్ము తనరు నది యొ
ఱుంగుదుముగాని దీనికెఱుంగ మనఘ ! ౧౦౮

క. ఈరెండు విషయములు చెప్ప
లారఁగఁ జవులూర విన్నఁగ" ననుటయుఁ గవి యు
ద్వారలఁ గనుఁగొని మది పొం
గారఁగ వచియించె నిట్లు లాద్భుతి మెఱయన్. ౧౦౯

తే. గీ. ఇందు మొదటిది క్రమముగానేను జెప్పి
చరితమున మీరడుగకున్న నెఱుకపడెడి
యంళ మేకాని మఱచినయట్టిదానిఁ
గూడ జ్ఞప్తికిఁ దెచ్చుటకు ముదమయ్యె. ౧౧౦

తే. గీ. శ్రద్ధగా విను శ్రోతలచంద మింత
యొప్పునే యని సూతునికున్నయంత
శక్తి నాకున్న లేకున్న శౌనకాది
మునుల కీరు దీటని పల్కుముదముమీఱ. ౧౧౧

క. కత మొదలువెట్టిఁ బంకజ
హితుఁ డటు లస్తంగతించునెడఁ జల్లఁగ ని
ర్జిత నాకలోకవారయు
వీత యారత్నమ్ము పాటఁ పార్థివుఁ గఱఁచెన్. ౧౧౨

తే. గీ. మంగళోదగ్రముగఁ దుదమంగళంబు
త్యాగరాయకృతిం బొడి నాగరత్న
మంత విరమించెఁ జందురుం డెంతయేని
గళలతో సత్కవియుఁ బోలెఁగ్రాలఁ దొడఁగె. ౧౧౪

గద్య. ఇది శ్రీ తిరుపతి వేంకటేశ్వర పరిణీతం బైన శ్రీ బొబ్బిలి పట్టాభిషేకం బను మహాప్రబంధమ్మునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాభ్యోనమః.

శ్రీ బొబ్బిలి పట్టాభిషేకము

చతుర్థాశ్వాసము

క. శుభమస్తు ! వినుఁడు సభ్యులు!
సభ మిట్టు లహర్నిశంబు జరుగఁగ విద్యా
పరిభయును నైశ్వర్యంపుం
బ్రభయును నొక్కొడకుఁ జేరి భరముగ నలరెన్. ౧

శా. ఈరీతి న్నరపాలచంద్రునకు నాయాగోష్ఠి సేయుంబవ
ర్ణారూఢిక్ రుణమైన తీరని గతిక్ వ్యాసంగ మెప్పారి ని
ద్రారాహిత్యమెకాదు, జగ్గికి నలబ్ధంబయ్యెఁబో ! కాల; మా
యారీతిక్ గని వేంకటేశకవి యిట్లాత్మక్ విలోకించెడిన్. ౨

చ. నృపుఁ డతిశాంతచిత్తుఁడు బరేంగితవేది మహానుభావుఁ డి
ట్లపరిమితంపు టుత్సవములందుఁ దగుల్కొని విశ్రమంబులే
క పసలు రేయు నొక్కగతిగా శ్రమసేయుచునున్నవాఁడు లే
దిపుడు కవిత్వపుక్ వినికి కిమ్మగు నయ్యవకాశ మెమ్మెయిన్. ౩

మ. మఱియుం గొన్నిదినమ్ము లున్నయెడ సమ్మానమ్ముమై సత్సభాం
తరమం దస్మదుదీరితంబగు కవిత్వమ్ముక్ వినుంగాని యా
వఱకు న్నిల్చుట కాత్మజోపనయనవ్యాపార మంగీకృతిక్
దొరకో నీ దటుగాన నేగువనికే తొల్దొల్త యత్నించెదన్. ౪

మ. ఉపనీతిక్ వెసనిప్పు డాపునెడ నెట్లోగాని వీలౌ మహా
ర్ణపు లగ్నమ్ముది చిక్కఁ; దిప్పనియు, సంధానంబు నీరెంటికిక్
సుపరీక్ష్యంబులు లగ్నముల్ తఱుచుగాఁజూపట్టు వెట్లేని యే
గుపనిక్, జూచుట కర్జ మాత్మజుని వడ్గుక్ జేయు నప్రాప్తిలో. ౫

క. తోనికి మనవిం జేసెడి
మానిసియుం గానరాఁడు మనుజేశునితోఁ
దానెంత చనవుగల్గియుఁ
బో నవసర మెఱిఁగికాని పోరాదుగదా ! ౯

క. మనకుఁ గలకార్యభర మా
దినె మనవి లిఖించి తన్ని దేశమ్మున వ
చ్చిన సంగతి నరపాలుని
మనమం దుండినను స్మృతి సమయ మిది రాఁటుతౌ. ౮

తే. గీ. ఎంతమంది దేశాధీశు లెంతమంది
రాజబంధువు లెందఱౌర్యమణు లెంద
ఱొంగిలేయఘనోద్యోగు లవుర ! యిట్టి
సందడిని తోని కెట్లు విశ్రాంతి కలుగు? ౭

చ. అని మదినెంచి తోని మది కత్తెడు నట్లుగఁ దేట తెల్లమై
పనుపడు రీతి దీర్ఘమగు పద్యము నొండు లిఖించి 'పోస్టు' లో
నిని-చి నృపాజ్ఞఁగైకొనకె నేర్పున నూరికి నేగనెంచు న
య్యనువున నీయుదంతము ధరాధిపు సన్నిధి కేగనెట్టులో. ౯

చ. జనపతి రాత్రికాలమని స్వాంతమునం దలపోయ "కొన్ను, బు
త్రుని యుపనీతి హేతువునఁ దొందరగాఁ గవివర్యుఁ డేగుటే
యనువగు నిప్పుడే పిలిచి యాయన వాగమృతంబుఁ గ్రోలి వెం
టనె సెలవిత్తుఁగా" కని తటాలునఁదాఁ గబురంపెఁ బేర్మితోఁ. ౧౦

ఉ. ఇంగితవేదియైన నృపుఁడి ట్లనురాగముఁజూప నెంతయున్
బొంగి కవీశ్వరుండు తనపుత్రుని యయ్యుపనీతికార్యపున్
సంగతి తోని నెమ్మది నెసంగుటకున్ గొనియాడి శిష్యపం
క్తిం గొని తోని దర్శన మొగిం బొసఁగింపఁగ నేగ నానిసిన్. ౧౧

క. జనపతి వేంకటగిరి నృప
తనయులు దాను నొక సభను దగఁదీరిచి యొ
య్యనఁ జంద్రశాలఁ బద్యము
లను ఘని యానందమున నలరి కడుమెచ్చెన్

తే. గీ. మెచ్చి "మామది కెంతయు మేలుగొలిపె
మీ కవిత్వప్రసక్తి మేల్మిలు! మీకు
నిచట నుండుట కవకాశ మెంతగలదో?
తెల్పుఁ" డన వేంక టేశుండు దెల్పి నిట్లు. ౦౩

క. భృగువార మ్మ్రాగాఁడు ప
యి గణింపఁగ రెండు నాళ్ళ కెక్కుడుగా నే
నిఁగ నిచట నిల్చు టదియుఁ బో
సఁగ దాత్మజు వడుగు దరికిఁ జనుదెంచె నృపా! ౦౪

తే. గీ. ఇందువారమ్ము నాఁటి కెట్లైని యేగు
నట్లనుగ్రహించినయెడ నాత్మజన్మ
వడుగు రేపనఁగా నేగ వలనుపడెడి
ననఁగ నృపుఁ డట్లె సెలవీఁగ ననుమతించె. ౦౫

ఉ. అప్పటికి న్నిశీథసమయమ్మునుగూడ నతిక్రమించె; నిం
కిప్పటి కాజ్ఞయం చడిగి యేగెఁ గవీంద్రుఁడు; హేఁడు శయ్యపై
నెప్పులు మోడ్చునంతఁ జెలరేగెను గుక్కుటరావముల్ ముదం
బొప్పఁగ వందిమాగధజనోక్తమృదూక్తులు పాంగమై తగన్. ౦౬

శా. ప్రీతఃకాలము వేఁటయాకతన భూపాలుండు తత్తద్భట
వ్రాతంబుల్ గొలువంగ దోడినృపవర్గం బుత్సుకత్వమ్ముమై
నే తేరక మఱిఁ గొంద ఱున్నతులు సత్కృత్యర్హ్యులుద్యోగులో
శ్వేతాస్యుల్ వెసఁ దోడరా నరిగె నుద్వేలాటవీభూమికిన్. ౦౭

శా. కాంతారమ్మున కట్టులేగి మృగయాకౌతూహల మ్మొప్పఁగా
జంతువ్రాతములందు నేని కెలమిన్ జంపంగ నర్హ్యమ్ములై
క్షుంతవ్యమ్ములుగాని కొన్నిటి నొగిన్ శాసించి భూపాలుఁ డ
త్యంతక్లాంతి మెయిన్ బురం బరిగె మధ్యాహ్నమ్ముగా వేగమే. ౦౮

సీ. జోల నానాఁడు సాయంకాలమందు "జింఖానబంగాళా"కుఁగరితురంగ
సేనాసమేతుఁడై భూనాథుఁ డనుఁగుభూపతులతో హితులతో స్వారివెడలి
'పోలో'యనెడి యాట పొల్పుమైనాడి పోరుల బందుగులఁగవీంద్రులను నంతి
పురముఖ్యవారల మహత్తరమైన యానంగమున మున్నితేల్పి నట్లొవరఁజేసె

శా. ఆగుట్టమ్ములజోరు నారవుతులందల్లారునాతీరు నా
యా గడ్డుందఱు లందు వార్నలుపు నాయా తావుమార్పోరు నే
లాగుక్ వర్ణనసేయనౌఁ గవుల నీ కేలా శిల్పి చిత్రింపనా?
'బాగుం బా' గని చూచి మెచ్చుటయె సంభావ్యంబు నాబుద్ధికిన్. ౨౫

ఉ. అందును బొబ్బిలి ప్రభునియాట విచిత్రపుటాట, సవ్యసా
చిం దలపించుఁ గందుకముఁ జే లగుడమ్మునఁ గొట్టునప్పు డా
చందము నడ్డదిడ్డముగఁజూచి యొకప్పుడు చెండుగొట్టు నా
చందము వర్ణనీయము లసాధ్యము లొండొక యాటకాండ్రకున్. ౨౬

చ. ఇతఁడు కృతీశ్వరుం డనియు నిట్టులు మెచ్చిన మెచ్చుచే మహో
న్నతముగ నన్ను గౌరవమునం గన వీలగు నంచునెంచి యీ
గతి నసదౌ గొన మ్మెటులొ కల్పితముం బొనరించినట్లు మీ
మతిఁ దలపోయరాదు ధృతిమంతుఁ డిటు న్నరపాలుఁ డన్నిటన్. ౨౭

ఉ. వేంకటరామరాయపృథివీవరనాటయు బొబ్బిలేంద్రుఁ డే
పొంకముఁజూపుఁ దాదృశపుఁ బొంకముఁ జూపెడు నట్టిడే, జనా
హంకృతిఁబొల్చు నశ్వములయందుఁ దదేతదధీశులుండి యే
జంకును గొంకునుం గనక సల్పిరి యాట విచిత్రపుం గతిన్. ౨౮

ఉ. ఆటలు లేవొ? తాదృశపు టాటల నాడెడి యాటకాండ్రులే
రోటు? జగమ్మునందెట నొహో! యిట నశ్వములందుఁబాటుగా
దాఁటు టెకాదు ప్రాణములుదాఁ టెడునట్టి ప్రసక్తి గూడ రా
నాట శ్రుతంబగున్; సమరమా నిది యిప్పటి నేల తెండ్లకున్. ౨౯

శా. హేలాకీలితదీర్ఘదండకరులై యిర్వాగు నబ్బంతి న
'గ్గోలుం' జూటఁగఁజేయ సాకెకును ప్రొగ్గన్నిగ్గు గుజ్జాల ను
య్యాలన్ దూఁగుచు మధ్యనాఁగుచును ఘుర్ఘ్రారంభస్సనందోఁగుచున్
'పోలో' నాడిరి రంగభూత్థితరజఃపుంజమ్మునం దోఁగుచున్. ౩౦

క. ఏడున్నఱ నిమిసమ్ములు
పోడిమిమై వాడి శ్రమము పొందిరి వోఁగా
నాడక యైదునిమేషము
లూడూడ న్నిలుచుచుండు రరిబిరి నోళ్లై. ౩౧

చ. రవి యుదయించె మిత్రములు రాజులు బందుగు లెల్లవారు రా
జవరునితో వినోదములు సల్పుచుఁ గొండొకనేపు గడ్పి ; రం
త విభుని నాంగిలేయజనతాఘనతాస్పదులోలిఁ జూచి " చూ
పులయు నేఁడు మాకు నొగి భాతులవేఁట " యటించు వేఁడఁగన్. ౪౯

మ. అలయాంగ్లేయులతోడ బంధుగులతో నానందమెప్పార బొ
బ్బిలికిం గొండొకదవ్వునన్ జితమహాధ్వీశ్రీకమై రంగరా
యలపేరన్ జెలువారు నాహ్రదము డాయంబోయి యేఁ డందు బా
తుల వేఁటాడి తటాలునం బురికిఁ దాఁ దోతెంచె నవ్వారితోన్. ౮౦

మ. పరిమదంబొప్పఁగ నాటిరేయి చవులూరన్ బెంగుళూర్నాగర
త్నము పాడన్ దగు రాజబంధువులతో నానాన్యపక్షేణితో
సుమనోవర్గముతోఁ బురీజనులతో సొంపారు నాస్థానమ
ధ్యమునన్ భూపతి సింహపీఠగతుఁడై యేలించె వాలాయమున్. ౮౧

ఉ. ఆమఱునాఁడు తోడినృపు లాదృతిపాత్రులు రాజబంధువుల్
శ్రీమెఱయంగరా నృపతిశేఖరుఁ డేగె నసేకదుర్మృగ
గ్రామసమాకులమ్మును నగమ్యధరాధరసంవృతంబు ను
ద్దామనికుంజపుంజకలితంబునునౌ వనసీమ కేడ్తెఱన్. ౮౨

క. గిరులన్ దరులన్ గిరిని
ర్ఝరులన్ వనపంక్తులన్ గరము నెమకి మృగో
త్కరముఁ బొరిఁ జంపి నృపతియుఁ
బరివారముగూడ నలసి, బడలిరి పెలుచన్. ౮౩

క. ఇటు వేఁట సలిపి రవి పడ
మటిగిరిదరి కరుగునంత మహీపాలుం డు
ద్భటభటులతోడ భూభృ
త్తటతో వెస నరుగుదెంచెఁ గటకమ్మునకున్. ౮౪

తే. గీ. ఘనుఁడు తనతండ్రియైన వేంకటకుమార
కృష్ణరంగరాయనిపేర " గెస్టుహౌసు"
నొక్కదానిని గట్టింప నూహచేసి
[illegible] ౮౫

ఉ. ఆపురి నెల్మభూవిభుల కందఱికుం దలమానికమ్ముఁ గై
యేపలరారు రావు పరమేశుల యేల్బఁడి రాజధానియై
కాఁపురమయ్యె లచ్చి కలకాపుర మైఁతికిఁ దావలమ్ముఁ నై;
ధీపరమావధుల్ మిగుల ధీరవరేణ్యులు తత్పురిద్విజుల్. ౪౨

ఉ. ఈపురిరాజులందుఁ బదియేనవ పూరుషుఁడుఁ గా నవస్థిరా
స్థాపకుఁడుఁ బరాక్రమకథాప్రథితుండగు పెద్దరాయప్ప
థ్వీపతి సచ్చరిత్రమును విన్చియె యుంటి నొకింత రాజ్యసం
స్థాపకుఁ డీతఁ డీదిశను దక్కిన పూర్వులతోఁ బనేమిటన్. ౪౩

తే. గీ. ఎంతరాజ్యమ్ము నేలిన నేమి, మనకు
'యాచ' శబ్దంబు వదలక యట్టె నిలిచె;
'సోమయాజిత్వ మార్జింప నేమి, నంబి
శబ్ద మది వీడ లే'దన్న సామ్య మిదియు. ౪౪

చ. అని మదినెంచియో యనఁగ నార్జనచేసె నితండు తూర్పునం
దున నొకరాజ్య మయ్యెడ ఘనుండలరాయపగారు పుత్రు లిం
గననరపాలునుంచి చనె నాత్మపురమ్మున; కంతమోఁద లిం
గనన్నృపమౌళి నూత్నబిరుదార్జకుఁ డై యశమంఁ దె దిక్కులన్. ౪౫

తే. గీ. బిరుద మార్జించినట్టి వివరము సర్వ
మిచటఁ బ్రస్తుతమాట మీకిపుడు వినుతు;
నే తురుష్కుని మెప్పించి యితని తండ్రి
యిటు జమిఁ గొనె నల ఖానుఁ డేపు మిగిలి. ౪౬

క. శ్రీకాకుళపట్టణమున
వీఁకఁ దనసేనతోడ విడిసి యెదోకా
ర్యాకులత నుండుతఱిఁ గొడు
కా కటకము విడిచి దూర మరిగె మృగయకై. ౪౭

తే. గీ. అట్టు లరిగి 'పళాస' యన్నట్టియూరి
కనతిదూరాన 'రంగపా' కనెడిచోటి
వేటలాడుచును రడంగ వీరుఁ డొక 'పి
తూది దారుఁ' డివ్వానిపై వైరభూని. ౪౮

ఉ. ఏయదిగాని యాత్మ నలయించిన యప్పుడు గాని నమ్మఁగా
గోయుదు; రిప్పు నేనొక తురుష్కుఁడ నయ్యు శ్వవన్మతస్థరా
మాయణగాథ నమ్మఁగలయట్టిఁడనైతి; సముద్ర మడ్డటక్
బాయని బల్ వెదుర్వొదలు బాటకు నడ్డిట నేమినేయుదున్? ౬౬

చ. అని పురపిల్లు ఖానుని దురార్తికి మిక్కిలి నొచ్చికొంచు లిం
గననరపాలుఁ "డెంతపని యవ్వనపాలుని క్రొవ్వడంచి గ్రి
క్కిన భవదాత్మజాతు నిదిగోఁ గొనివచ్చితిఁ జూడు" మంచుఁ బ
ల్కిన వీని కుందుదక్కి మన లింగనకుక్ ఘటియించె నంజలిన్. ౬౭

క. ఇచ్చటన యుండుఁ డీరని
హెచ్చరికం బలికి నృపతి యేగెక్ దన సై
న్యోచ్చయముతోడ నచ్చటి
విచ్చలవిడి త్రోవలెఱుఁగు వెరవరి యగుటన్. ౬౮

ఉ. ఏగియు "రంగవాఁక" కొక యించుక దవ్వున సేన నిల్పి భే
రీగుణ మాచరింపుట కరిందమువాఁడాజ్ఞ యొసంగె; నంతలో
రేఁగి "పితూరిదారులు" కరిం గని మోఁగెడి మొక్కలట్ల య
వ్వాఁగు మరల్పఁగాఁ దమదు వాఁగులతో నెదిరించి రేడ్డెఱున్. ౬౯

క. ఇరువాఁగున కట సమరం
బటమునటి నయ్యెక్ ధనుస్సు లంపగములు మేల్
పరశువులుఁ జంద్రహాసము
లరివిజయపుసాధనమ్మ్రులై యెసలారన్. ౭౦

తే.గి. కొంతసేపట్లు పోరి యకొక్కండమార్చ్చు
వాఁగు లిన్నరపాలుని వాఁగుచారి
కాఁగఁగా లేక సహజమైనట్టి చాటు
యుద్ధమునకుఁ గడంగి రెందో యడంగి. ౭౧

ఉ. అంతట నేని సైనికుల కయ్యపకాశము లాకళించు నే
ర్పెంతయునున్కి నయ్యెడల కేగి పలాయితులం బొనర్ప చా
వంతయు నిల్వరామి వెస నాత్మనివాసములం ద్యజించి యా
జంతువు లేగి రయ్యచలజాలవిశాలవనాళినెంబడిన్. ౭౨

ఆ.వె. "రంగవాఁక" యొద్ద రణమున నరిఁదోలి
నాదు కొమరుఁ దెచ్చి నా కొసంగి
నట్టిపనికి జ్ఞాపకార్థమ్ము రంగరా
పనెడి బిరుదుదాల్పు మవనినాథ! ౮౦

క. అని సంతోషాతిశయం
బున 'ఖానుం' డొసఁగినట్టి ముఖ్యఁపురుదు యా
చన్నపాలురలో బొబ్బిలి
జనపాలుర కెల్లఁ గులవశమ్ముగ నెగడెఁ. ౮౧

క. 'పోటుఁ గ్రామము'లను పే
ర్నాటం గోలె గడియించె నాజనపదముల్
నేఁటి కవియు నాపేరునఁ
బాటింపంబడుచునుండెఁ బండ్రిండూళ్ళుల్. ౮౨

క. మీ యడిగిన ప్రశ్నమునకు
నా యెఱిఁగిన యంతలో వినం జెప్పితి న
య్యా! యుత్తరమ్ము బొబ్బిలి
శ్రేయమ్మున కిక్కడుగుచుఁ జెలఁగుత మెపుడుఁ. ౮౩

మ. నెల వర్షమ్ములు మూఁడుగాఁ గుఱియుట న్నిండారు సస్యంపు భూ
ములతోఁ బాయని యన్నవస్త్రములతో బొల్పారు గ్రామస్థితా
ఖిలతత్తద్గృహమేధివర్గములతోఁ గీర్త్యన్నతిఁ మించి బొ
బ్బిలిరాజ్యం బధినేతకుఁ నుఖదమై పెంపారి సొంపారుతఁ. ౮౪

మ. చలనం బించుక లేని సంపదలతో సంతానసౌభాగ్యముల్
గల శుద్ధాంతముతో నితాంతవిజయాఖండప్రతాపాత్తకీ
ర్తిలతావాలములైన బందుగులతోఁ దేజస్సుతో నేఁటి బొ
బ్బిలిరాజన్యుఁ డెసంగుఁగాత నుతదోర్వీర్యప్రతాపమ్ముతోఁ. ౮౫

శా. రంగద్యాచనరేంద్రవంశమణియై రంజిల్లి యా "రంగవాఁ"
కం గీర్తిఁ గడియించి యుద్ధమున రంగారాయనామాంకితుం
డుం గల్పాంతవిభాసిరాజ్యవిభవుండుఁగాఁ బ్రీతిఁగాంచు నా
తిం గన్నఁ బురణించి శోభిలెడి దోర్లీలఁ విభుం డొప్పుతఁ. ౮౬

చ. తన పొనరించు సత్కృతులు తద్దయు భావినృపాలకోటివ
ర్తనకు నిదర్శనమ్ములయి దారినిజూపఁగ శాశ్వతమ్ముగా
ననుపఁగఁ జాలు కబ్బముల నోలిరచించు కవీంద్రు లెల్లెడ
దనపురి నుల్లసిల్ల సుహితమ్ముగ రంగనృపాలుఁ డేలుతన్. ౯౨

శా. జారుల్ చోరులు దుర్మదాంధులు దురాచారప్రచారుల్ నిరా
ధారుల్ ధీరులుగాని పాఱులు వృథాదంభవ్రతుల్ రోగులే
వారన్ ముందునకేని లేక సుఖివిభ్రాజిష్ణువౌ రాజ్యపి
స్తారం బేలుచు బొబ్బిలీంద్రుఁడు మహేంద్రశ్రీకుఁ డొప్పారుతన్. ౯౩

మ. రజనీనాథు జిగిన్ నగించు తురగవ్రాతమ్ములున్ జూప ఱి
క్కజమందంగల బల్గజమ్ములు ధరాకాశమ్మ్ము లొక్కుమ్మడిన్
బ్రిజకున్ జూపెడి మేటిసౌధముల సౌభాగ్యమ్ము శోభిల్లు వీ
రజయశ్రీకము బొబ్బిలిన్ సొబగుమీఱన్ రంగరా వేలుతన్. ౯౪

శా. పాతివ్రత్యమెలర్ప భూసతి తనుం బ్రాణమ్ము పాణమ్ముగా
పాతత్వాదృతినాదరింప బహుళాచ్ఛప్రిస్ఫురచ్చంద్రికా
జ్యోతిర్జ్యోతియశోభిశోభి యగుచున్ సూర్యగ్రిణుల్ మెచ్చఁగా
నేతద్భొబ్బిలి నేలుఁగాతఁ జిర మా యీరంగరావర్మ్రిలిన్. ౯౫

శా. ఐశ్వర్యంబది యెంతయుండినను విద్యాగోష్ఠి లేకున్న నీ
విశ్వంబుల్ దలకిర్రిందునేయఁగల నుర్వీనేతయేయైన స
ద్విశ్వాస్యత్వము లేమిఁ జూడ రతనిన్ విద్వాంసుఁ లల్లౌట వి
ద్యైశ్వర్యంబులు గూడి బొబ్బిలి నృపప్రాసాద మందుండుతన్.

మ. నిరతంబున్ దమ కోటలో నిలిపి నిర్ణిద్రాస్థ నేదేవతా
వరుపాదూద్వయి బొబ్బిలిప్రిభులు దివ్యస్వర్ణపుష్పమ్ములన్
బరిపూజింతు రతండు శ్రీహరి కృపాపర్యాప్తి శ్రీరామకృ
ష్ణరసానాథు సతీసనాథు మనుచున్ సంతానసంయుక్తునిన్.

శా. పూతమ్మైన మనమ్ములోఁ వితతమా పున్నెమ్ములోఁ విద్యను
న్యాతాచారములోఁ మహామహిమతోఁ సూర్యగ్రిణీసత్కవి
వ్రాతస్తుతసభావిభాసిసుచరిత్రస్తోత్రపాత్రమ్ముగా
నేతద్భొబ్బిలి రంగరాట్ప్రిభువరుం డేలంగ దీవించెదన్.